శ్రీః

శ్రీరామచన్ద్రపరబ్రహ్మణే నమః

బాలానందినీసహిత మగు

శ్రీమద్రామాయణము - యుద్ధకాండము

అథ ప్రథమః సర్గః

[శ్రీరాముడు హనుమంతుని ప్రశంసించి ఆతనిని కౌగలించుకొనుట. సముద్రమును దాటుట ఎట్లా అని ఆలోచించుట.]

మూ. శ్రుత్వా హనుమతో వాక్యం యథావదభిభాషితమ్,
రామః ప్రీతిసమాయుక్తో వాక్యముత్తరమబ్రవీత్. 1

ప్ర. అ. రామః=రాముడు, యథావత్=ఉన్నదున్నట్లుగా, అభిభాషితమ్=పలకబడిన, హనుమతః=హనుమంతునియొక్క, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, ప్రీతిసమాయుక్తః=ఆనందముతో కూడినవాడై, ఉత్తరమ్=ప్రత్యుత్తరరూపమైన, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. హనుమంతుడు ఉన్నదున్నట్లుగా చెప్పుచు పలికిన మాటలు విని, రాముడు సంతోషించుచు ఇట్లు పలికెను. 1

మూ. కృతం హనుమతా కార్యం సుమహద్భువి దుర్లభమ్,
మనసాపి యదన్యేన న శక్యం ధరణీతలే. 2

ప్ర. అ. హనుమతా=హనుమంతునిచేత, యత్=ఏది, ధరణీతలే=భూతలమునందు, అన్యేన=ఇతరునిచేత, మనసాపి=మనస్సుచేత గూడ, న శక్యమ్=శక్యము కాదో అట్టి, సుమహత్ =చాల గొప్పదైన, భువి=భూలోకమునందు, దుర్లభమ్=దుర్లభమైన, కార్యమ్=కార్యము, కృతమ్=చేయబడినది.

తా. ఈ భూలోకములోని ఇతరు లెవ్వరూ మనస్సుచేత కూడ చేయుజాలని భూమియందు దుర్లభమైన గొప్ప కార్యమును హనుమంతుడు చేసినాడు. 2

మూ. న హి తం పరిపశ్యామి యస్తరేత మహోదధిమ్,
అన్యత్ర గరుడాద్వాయోరన్యత్ర చ హనూమతః. 3

ప్ర. అ. గరుడాత్=గరుత్మంతునికంటె, వాయోః=వాయువుకంటె, అన్యత్ర=వేరుగా, హనూమతః=హనుమంతుని కంటె, అన్యత్ర=వేరుగా, యః=ఎవడు, మహోదధిమ్=మహాసముద్రమును, తరేత=దాటునో, తమ్=అట్టి వానిని, న పరిపశ్యామి హి=చూడను కదా!

తా. గరుత్మంతుడు, వాయువు, ఈ హనుమంతుడు తప్ప సముద్రమును దాటగలిగినవా రెవ్వరూ మరొకరు నాకు కనబడుటలేదు. 3

మూ. దేవదానవయక్షాణాం గన్ధర్వోరగరక్షసామ్,
అప్రధృష్యాం పురీం లఙ్కాం రావణేన సురక్షితామ్, 4
ప్రవిష్టః సత్త్వమాశ్రిత్య జీవన్కో నామ నిష్క్రమేత్.

ప్ర. అ. దేవదానవయక్షాణామ్=దేవతలకు, దానవులకు, యక్షులకు, గన్ధర్వోరగరక్షసామ్=గంధర్వులకు, ఉరగులకు, రాక్షసులకు, అప్రధృష్యామ్=ఎదిరింప శక్యము కానిది, రావణేన=రావణునిచేత, సురక్షితామ్=బాగుగా రక్షింపబడినది అయిన, లఙ్కాం పురీమ్=లంకాపురమును, సత్త్వమ్=బలమును, ఆశ్రిత్య=ఆశ్రయించి, ప్రవిష్టః= ప్రవేశించినవాడై, కో నామ=ఎవడు, జీవన్=జీవించుచున్నవాడై, నిష్క్రమేత్=తిరిగివచ్చును?

తా. దేవ - దానవ - యక్ష - గంధర్వ - ఉరగ - రాక్షసులలో ఎవ్వరూ కూడ ఎదిరింపరాని, రావణపాలితమైన లంకలో కేవలము తన బలముతో ప్రవేశించి ఎవడైనా ప్రాణాలతో తిరిగిరాగలడా? 4

మూ. కో విశేత్సుదురాధర్షాం రాక్షసైశ్చ సురక్షితామ్, 5
యో వీర్యబలసంపన్నో న సమః స్యాద్ధనూమతః.

ప్ర. అ. యః=ఎవడు, వీర్యబలసంపన్నః=పరాక్రమముతోను బలముతోను కూడినవాడై, .హనూమతః=హనుమంతునితో, సమః=సమానుడు, న స్యాత్=కాకుండునో, అట్టి, కః=ఎవడు, సుదురాధర్షామ్=మిక్కిలి ఎదిరింప శక్యము కానిది, రాక్షసైః=రాక్షసులచేత, సురక్షితామ్=బాగుగా రక్షింపబడినది అయిన లంకను, విశేత్=ప్రవేశించును ?

తా. ఎదిరింప శక్యము కానిది, రాక్షసులచేత బాగుగా రక్షింపబడు చున్నదీ అయిన లంకలోనికి, వీర్యబలముతో సంపన్నుడై, హనుమంతునితో సమానుడైనవాడు తప్ప మరెవ్వడు ప్రవేశింపగలడు? 5

మూ. భృత్యకార్యం హనుమతా సుగ్రీవస్య కృతం మహత్, 6

ప్ర. అః హనుమతా=హనుమంతునిచేత, విక్రమస్య=పరాక్రమమునకు, సదృశమ్ =సమానమైన, స్వబలమ్= తన బలమును, విధాయ=చేసి(చూపి), సుగ్రీవస్య=సుగ్రీవునకు, మహత్=గొప్ప, భృత్యకార్యమ్=భృత్యుని కార్యము, కృతమ్=చేయబడినది.

తా. హనుమంతుడు పరాక్రమమునకు తగిన తన బలమును ప్రదర్శించి, సుగ్రీవునకు భృత్యుడు చేయవలసిన గొప్ప కార్యమును సాధించిపెట్టినాడు.6

మూ. యో హి భృత్యో నియుక్తః సన్ భర్త్రా కర్మణి దుష్కరే, 7
కుర్యాత్తదనురాగేణ తమాహుః పురుషోత్తమమ్.

ప్ర. అ. యః=ఏ, భృత్యః=భృత్యుడు, దుష్కరే=చేయ శక్యము కాని, కర్మణి =పనియందు, భర్త్రా= ప్రభువుచేత, నియుక్తః సన్=నియమింపబడినవాడై, తత్=ఆ పనిని, అనురాగేణ=ఆసక్తితో, కుర్యాత్=చేయునో, తమ్=ఆతనిని, పురుషోత్తమమ్=పురుషులలో శ్రేష్ఠునిగా, ఆహుః=చెప్పుదురు.

తా. చేయుటకు చాల కష్టమైన పని చేయుటకు ప్రభువు నియమించగా ఆ పనిని ఆసక్తితో చేయు భృత్యుడు పురుషులలో శ్రేష్ఠుడు అని చెప్పుదురు.7

మూ. యో నియుక్తః పరం కార్యం న కుర్యాన్నృపతేః ప్రియమ్, 8
భృత్యో యుక్తః సమర్థశ్చ తమాహుర్మధ్యమం నరమ్.

ప్ర. అ. యః=ఏ, భృత్యః=భృత్యుడు, యుక్తః=బుద్ధియుక్తుడై, సమర్థః చ= సమర్థుడై ఉండి కూడ, నియుక్తః=నియోగింపబడినవాడై, నృపతేః=రాజునకు, ప్రియమ్=ఇష్టమైన, కార్యమ్=కార్యమును, పరమ్= అధికముగా, న కుర్యాత్=చేయడో, తమ్=వానిని, మధ్యమం నరమ్=మధ్యముడైన నరునిగా, ఆహుః=చెప్పుదురు.

తా. బుద్ధిమంతుడై యుండి, సమర్థుడై ఉండి కూడ ఏ భృత్యుడు రాజుకు ప్రియమైన పనిని చెప్పినదానికంటె అధికము చేయడో ఆతడు మధ్యముడైన నరు డని చెప్పుదురు. 8

మూ. నియుక్తో నృపతేః కార్యం న కుర్యాద్యః సమాహితః, 9
భృత్యో యుక్తః సమర్థశ్చ తమాహుః పురుషాధమమ్.

ప్ర. అ. నియుక్తః=నియోగించబడిన, యః=ఏ, భృత్యః=భృత్యుడు, యుక్తః=బుద్ధియుక్తుడైనను, సమర్థశ్చ=సమర్థుడైనను, నృపతేః=రాజుయొక్క, కార్యమ్=కార్యమును, సమాహితః=సావధానచిత్తుడై, న కుర్యాత్=చేయడో,

తా. ఒక కార్యమునందు నియుక్తుడైన భృత్యుడు, బుద్ధిమంతుడై ఉండి, సమర్థుడై ఉండి కూడ ప్రభువు కార్యమును శ్రద్ధగా చేయకపోయినచో వాడు పురుషులలో అధముడు అని చెప్పుదురు. 9

మూ. తన్నియోగే నియుక్తేన కృతం కృత్యం హనూమతా, 10
న చాత్మా లఘుతాం నీతః సుగ్రీవశ్చాపి తోషితః.

ప్ర. అ. తత్=ఆ కారణమువలన, నియోగే=కార్యమునందు, నియుక్తేన=నియమింపబడిన, హనూమతా=హనుమంతునిచేత, కృత్యమ్=కార్యము, కృతమ్=చేయబడినది. ఆత్మా=తాను, లఘుతామ్=లఘుత్వమును, న నీతః=పొందించబడలేదు. సుగ్రీవశ్చాపి=సుగ్రీవుడు కూడ, తోషితః=సంతోషపెట్టబడినాడు.

తా. కార్యమును చేయుటకై నియుక్తుడైన హనుమంతుడు ఆ పనిని సాధించినాడు. తనను ఏ మాత్రము తేలికపరచుకొనలేదు. సుగ్రీవునకు సంతోషము కలిగించినాడు. 10

మూ. అహం చ రఘువంశశ్చ లక్ష్మణశ్చ మహాబలః, 11
వైదేహ్యా దర్శనేనాద్య ధర్మతః పరిరక్షితాః.

ప్ర. అ. వైదేహ్యాః=సీతయొక్క, దర్శనేన=దర్శనముచేత, అద్య=ఇప్పుడు, అహం చ=నేను, రఘువంశశ్చ= రఘువంశము, మహాబలః=గొప్పబలము గల, లక్ష్మణశ్చ=లక్ష్మణుడు, ధర్మతః =ధర్మానుసారముగా, పరిరక్షితాః=రక్షింపబడినాము.

తా. హనుమంతు డిప్పుడు సీతను చూచి వచ్చి నన్ను, రఘువంశమును, మహాబలుడైన లక్ష్మణుని ధర్మానుసారము రక్షించినాడు. 11

మూ. ఇదం తు మమ దీనస్య మనో భూయః ప్రకర్షతి, 12
యదిహాస్య ప్రియాఖ్యాతుర్న కుర్మి సదృశం ప్రియమ్.

ప్ర. అ. తు=కాని, ప్రియాఖ్యాతుః=ప్రియమైన వార్తను చెప్పిన, అస్య=ఈతనికి, సదృశమ్=తగిన, ప్రియమ్=ప్రియమును, యత్ న కుర్మి=నేను చేయుటలేదు అనునది ఏది కలదో, ఇదమ్=ఇది, దీనస్య=దీనుడనైన, మమ=నాయొక్క, మనః=మనస్సును, భూయః=అధికముగా, ప్రకర్షతి=లాగుచున్నది.

తా. కాని నేను, ప్రియవార్తను చెప్పిన ఈతనికి తగు ప్రియమును

మూ. ఏష సర్వస్వభూతస్తు పరిష్వఙ్గో హనూమతః, 13
మయా కాలమిమం ప్రాప్య దత్తస్తస్య మహాత్మనః.

ప్ర. అ. మయా=నాచేత, ఇమమ్=ఈ, కాలమ్=కాలమును, ప్రాప్య=పొంది, మహాత్మనః=మహాత్ముడైన, తస్య=అట్టి, హనూమతః=హనుమంతునకు, సర్వస్వభూతః=నా సర్వస్వమైన, ఏషః పరిష్వఙ్గః=ఈ ఆలింగనము, దత్తః=ఇవ్వబడినది.

తా. అట్టి మహాత్ముడైన హనుమంతునకు, ఈ సమయమునందు నేను నా సర్వస్వమైన ఆలింగనమును ఇచ్చుచున్నాను. 13

మూ. ఇత్యుక్త్వా ప్రీతిహృష్టాఙ్గో రామస్తం పరిషస్వజే, 14
హనుమన్తం కృతాత్మానం కృతవాక్యముపాగతమ్.

ప్ర. అ. రామః=రాముడు, ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, ప్రీతిహృష్టాఙ్గః=సంతోషముతో వికసించిన శరీరము కలవాడై, కృతాత్మానమ్=వినీతమైన (అదుపులో ఉంచుకొనబడిన) బుద్ధి గలవాడు, కృతవాక్యమ్=చేయబడిన వాక్యము (ఆజ్ఞ) కలవాడు అయిన, ఉపాగతమ్=వచ్చిన, తం హనూమన్తమ్=ఆ హనుమంతుని, పరిషస్వజే=కౌగలించుకొనెను.

తా. రాము డిట్లు పలికి, సంతోషముతో శరీరము పులకించగా, వినయముతో కూడిన బుద్ధి గల తన కార్యమును పూర్తిచేసి వచ్చిన హనుమంతుని కౌగలించుకొనెను. 14

మూ. ధ్యాత్వా పునరువాచేదం వచనం రఘుసత్తమః, 15
హరీణామీశ్వరస్యాపి సుగ్రీవస్యోపశృణ్వతః.

ప్ర. అ. రఘుసత్తమః=రాముడు, ధ్యాత్వా=ఆలోచించి, హరీణామ్=వానరులయొక్క, ఈశ్వరస్య=ప్రభువైన, సుగ్రీవస్య=సుగ్రీవుడు, ఉపశృణ్వతః=వినుచుండగా, పునః=మరల, ఇదం వచనమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. రాముడు కొంచెము సేపు ఏదో ఆలోచించి, వానరప్రభువైన సుగ్రీవుడు వినుచుండగా మరల ఇట్లు పలికెను. 15

మూ. సర్వథా సుకృతం తావత్సీతాయాః పరిమార్గణమ్, 16
సాగరం తు సమాసాద్య పునర్నష్టం మనో మమ.

ప్ర. అ. సీతాయాః=సీతయొక్క, పరిమార్గణమ్=అన్వేషణము, సర్వథా=అన్ని విధముల, సుకృతమ్=బాగుగా చేయబడినది. తు=కాని,

పునః=మరల, నష్టమ్=నష్టమైనది.

తా. మీరు అన్ని విధాలా సీతాన్వేషణమును చక్కగా చేసినారు. కాని నా మనస్సు సముద్రము స్మృతికి రాగానే ఏమి చేయవలెనో తోచకుండ అయిపోవుచున్నది. 16

మూ. కథం నామ సముద్రస్య దుష్పారస్య మహామ్భసః, 17
హరయో దక్షిణం పారం గమిష్యన్తి సమాగతాః.

ప్ర. అ. సమాగతాః=కలిసి ఉన్న, హరయః=వానరులు, దుష్పారస్య=దాటశక్యము కానిది, మహామ్భసః=గొప్ప జలము గలది అయిన, సముద్రస్య=సముద్రముయొక్క, దక్షిణమ్=దక్షిణపుదైన, పారమ్=ఒడ్డును, కథమ్=ఎట్లు, గమిష్యన్తి=పొందగలరో ?

తా. ఈ వానరులందరూ కలిసి అధికమైన జలముతో అగాధమై దాటశక్యము కాని సముద్రము దక్షిణతీరమును ఎట్లు చేరగలరో! 17

మూ. యద్యప్యేష తు వృత్తాన్తో వైదేహ్యా గదితో మమ, 18
సముద్రపారగమనే హరీణాం కిమిహోత్తరమ్.

ప్ర. అ. వైదేహ్యా=సీతయొక్క, ఏషః=ఈ, వృత్తాన్తః=వృత్తాంతము, మమ=నాకు, గదితో యద్యపి=చెప్పబడినదైనను, హరీణామ్=వానరులయొక్క, సముద్రపారగమనే=సముద్రమును దాటుటయందు, ఉత్తరమ్= ఉత్తరము, కిమ్=ఏమి ?

తా. నాకు సీతావృత్తాంతము తెలిసినది. అది బాగుగానే ఉన్నది కాని ఈ సముద్రమును వానరు లెట్లు దాటగలరు అనుదానికి సమాధానమేమి ?18

మూ. ఇత్యుక్త్వా శోకసంభ్రాన్తో రామః శత్రునిబర్హణః, 19
హనూమన్తం మహాబాహుస్తతో ధ్యానముపాగమత్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ప్రథమః సర్గః

ప్ర. అ. శత్రునిబర్హణః=శత్రుసంహారకుడు, మహాబాహుః=గొప్ప బాహువులు గలవాడు అయిన, రామః=రాముడు, హనూమన్తమ్=హనుమంతుని గూర్చి, ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, శోకసంభ్రాన్తః= శోకముచేత భ్రాంతి చెందినవాడై, తతః=అటుపిమ్మట, ధ్యానమ్=ధ్యానమును, ఉపాగమత్=పొందెను.

తా. శత్రుసంహారకుడు, మహాబాహువు అయిన రాముడు హనుమంతునితో ఇట్లు పలికి శోకాక్రాంతుడై ఆలోచించసాగెను. 19

అథ ద్వితీయః సర్గః

[సుగ్రీవుడు శోకసంతప్తుడైన రామునకు ధైర్యము చెప్పుట.]

మూ. తం తు శోకపరిద్యూనం రామం దశరథాత్మజమ్,
ఉవాచ వచనం శ్రీమాన్ సుగ్రీవః శోకనాశనమ్. 1

ప్ర. అ. శ్రీమాన్=శ్రీమంతుడైన, సుగ్రీవః=సుగ్రీవుడు, శోకపరిద్యూనమ్=శోకముచేత సంతప్తుడైన, దశరథాత్మజమ్=దశరథకుమారుడైన, తమ్=ఆ, రామమ్=రామునిగూర్చి, శోకనాశనమ్=దుఃఖమును నశింపచేయు, వచనమ్=వచనమును, ఉవాచ=పలికెను.

తా. దశరథకుమారుడైన రాముడు ఆ విధముగా దుఃఖించుచుండగా శ్రీమంతుడైన సుగ్రీవుడు ఆతనితో శోకమును తొలగించు ఈ వచనము పలికెను. 1

మూ. కిం త్వయా తప్యతే వీర యథాన్యః ప్రాకృతస్తథా,
మైవం భూస్త్యజ సంతాపం కృతఘ్న ఇవ సౌహృదమ్. 2

ప్ర. అ. వీర=వీరుడా, అన్యః=ఇతరుడైన, ప్రాకృతః=సాధారణపురుషుడు, యథా=ఎట్లో, తథా=అట్లు, త్వయా=నీచేత, కిమ్=ఎందువలన, తప్యతే=దుఃఖించుట చేయబడుచున్నది ? ఏవమ్= ఇట్లు, మా భూః= అవకుము. కృతఘ్నః=కృతఘ్నుడు, సౌహృదమ్ ఇవ=స్నేహమును వలె, సంతాపమ్=తాపమును, త్యజ=విడువుము.

తా. వీరుడా ! సాధారణమానవుడు వలె ఇట్లు దుఃఖించుచున్నావేమి ? నీవు ఈ విధముగా ఉండగూడదు. కృతఘ్నుడు స్నేహమును విడిచినట్లు నీ శోకమును విడిచిపెట్టుము. 2

మూ. సంతాపస్య చ తే స్థానం న హి పశ్యామి రాఘవ,
ప్రవృత్తావుపలబ్ధాయాం జ్ఞాతే చ నిలయే రిపోః. 3

ప్ర. అ. రాఘవ=రామా ! ప్రవృత్తౌ=(సీత) వృత్తాంతము, ఉపలబ్ధాయామ్= పొందబడిన దగుచుండగా, తే=నీయొక్క, సంతాపస్య=దుఃఖమునకు, స్థానమ్=అవకాశమును, న పశ్యామి హి=చూడను కదా !

తా. రామా ! సీత వార్త తెలిసినది. శత్రువు ఎక్కడ ఉన్నాడో కూడ తెలిసినది. అందుచేత ఇంక నీవు దుఃఖించుటకు కారణ మేమీ నాకు కనబడుటలేదు. 3

మూ. మతిమాన్ శాస్త్రవిత్ప్రాజ్ఞః పణ్డితశ్చాసి రాఘవ,
త్యజేమాం ప్రాకృతాం బుద్ధిం కృతాత్మేవార్థదూషణీమ్. 4

ప్ర. అ. రాఘవ=రామా! మతిమాన్=బుద్ధిమంతుడవు, శాస్త్రవిత్=శాస్త్రముల నెరిగినవాడవు,ప్రాజ్ఞః=ఆలోచనాశక్తి గలవాడవు, పణ్డితశ్చ=నిర్ణయము చేయ సమర్థుడవు, అసి=అయిఉన్నావు. కృతాత్మా=నిగ్రహించుకొనబడిన బుద్ధి గలవాడు, అర్థదూషణీమ్=కార్యవిఘాతమును కలిగించు, బుద్ధిమ్ ఇవ=బుద్ధిని వలె, ఇమామ్=ఈ, ప్రాకృతామ్=సామాన్యమైన, బుద్ధిమ్=బుద్ధిని, త్యజ= విడువుము.

తా. రామా ! నీవు బుద్ధిమంతుడవు. శాస్త్రము తెలిసినవాడవు. ఆలోచనాశక్తి కలవాడవు. తగు నిర్ణయములు చేయగలవాడవు. అందుచేత బుద్ధిమంతుడు కార్యవిఘాతకమైన ఆలోచనలు విడచినట్లు ఈ సామాన్యపు ఆలోచనలను విడిచిపెట్టుము. 4

మూ. సముద్రం లఙ్ఘయిత్వా తు మహానక్రసమాకులమ్,
లఙ్కామారోహయిష్యామో హనిష్యామశ్చ తే రిపుమ్. 5

ప్ర. అ. మహానక్రసమాకులమ్=గొప్ప మొసళ్లతో వ్యాకులమైన, సముద్రమ్= సముద్రమును, లఙ్ఘయిత్వా=దాటి, లఙ్కామ్=లంకను, ఆరోహయిష్యామః= ఎక్కెదము. తే=నీయొక్క, రిపుమ్=శత్రువును, హనిష్యామశ్చ=చంపెదము.

తా. పెద్ద మొసళ్లతో నిండి ఉన్న సముద్రము దాటి లంకలో ప్రవేశించెదము. నీ శత్రువును సంహరించెదము. 5

మూ. నిరుత్సాహస్య దీనస్య శోకపర్యాకులాత్మనః,
సర్వార్థా వ్యవసీదన్తి వ్యసనం చాధిగచ్ఛతి. 6

ప్ర. అ. నిరుత్సాహస్య=ఉత్సాహము లేనివాడు, దీనస్య=దీనుడు, శోకపర్యాకులాత్మనః=శోకముచేత వ్యాకులమైన బుద్ధి కలవాడు అయిన పురుషునియొక్క, సర్వార్థాః=అన్ని కార్యములు, వ్యవసీదన్తి=నశించును. వ్యసనం చ=ఆపదను కూడ, అధిగచ్ఛతి=పొందును.

తా. ఉత్సాహము లేక శోకముచేత బుద్ధి వ్యాకులమై, దీనుడుగా ఉన్న పురుషుని కార్యము లన్నీ చెడిపోవును. అతడు కష్టాల పాలగును. 6

మూ. ఇమే శూరాః సమర్థాశ్చ సర్వతో హరియూథపాః,
త్వత్ప్రియార్థం కృతోత్సాహాః ప్రవేష్టుమపి పావకమ్, 7

ప్ర. అ. సర్వతః=నలువైపులందు ఉన్న, ఇమే=ఈ, హరియూథపాః= వానరసేనానాయకులు, శూరాః=శూరులు, సమర్థాశ్చ=సమర్థులు. త్వత్ప్రియార్థమ్=నీ ప్రియముకొరకు, పావకమ్=అగ్నిని, ప్రవేష్టుమ్ అపి= ప్రవేశించుటకు కూడ, కృతోత్సాహాః=చేయబడిన ఉత్సాహము కలవారు. ఏషామ్=వీరియొక్క, హర్షేణ=సంతోషముచేత, జానామి=తెలిసికొనుచున్నాను. మమ=నాయొక్క, తర్కశ్చాపి=ఊహకూడ, దృఢః=దృఢమైనది.

తా. మన చుట్టూ నిలచి ఉన్న ఈ వానరనాయకు లందరూ శూరులు, సమర్థులు. నీకు ప్రియమును చేయుటకై అగ్నిలో దుముకుటకు కూడ ఉత్సాహవంతులై ఉన్నారు. నే నీ విషయమును వీరి సంతోషమును బట్టి తెలుసుకొనుచున్నాను. నా కీ విషయమున పూర్తి నమ్మక మున్నది. 7

మూ. విక్రమేణ సమానేష్యే సీతాం హత్వా యథా రిపుమ్, 8
రావణం పాపకర్మాణం తథా త్వం కర్తుమర్హసి.

ప్ర. అ. రిపుమ్=శత్రువు, పాపకర్మాణమ్=పాపకర్మ గలవాడు అయిన, రావణమ్=రావణుని, విక్రమేణ=పరాక్రమముచేత, హత్వా=చంపి, సీతామ్=సీతను, యథా=ఎట్లు, సమానేష్యే=తీసికొని రాగలనో, తథా=అట్లు, త్వమ్=నీవు, కర్తుమ్= చేయుటకు, అర్హసి=తగి ఉన్నావు.

తా. శత్రువు, పాపకర్మలు ఆచరించువాడు అయిన రావణుని పరాక్రమముచేత చంపి, సీతను, నేను తీసికొనివచ్చుటకు తగిన ఉపాయమును ఆలోచింపుము. 8

మూ. సేతురత్ర యథా బద్ధ్యేద్యథా పశ్యేమ తాం పురీమ్, 9
తస్య రాక్షసరాజస్య తథా త్వం కురు రాఘవ.

ప్ర. అ. రాఘవ=రామా ! అత్ర=ఇక్కడ (సముద్రమునందు,) సేతుః=సేతువు, యథా=ఎట్లు, బద్ధ్యేత్=కట్టబడునో, తస్య=ఆ, రాక్షస రాజస్య=రాక్షసరాజుయొక్క, తామ్=ఆ, పురీమ్=పట్టణమును, యథా=ఎట్లు పశ్యేమ=చూచెదమో, తథా=అట్లు, త్వమ్=నీవు, కురు=చేయుము.

తా. రామా ! సముద్రముపై సేతువు కట్టి రాక్షసరాజైన ఆ రావణుని నగరమైన లంకను మనము చేరు ఉపాయము ఆలోచింపుము.9

మూ. దృష్ట్వా తాం హి పురీం లఙ్కాం త్రికూటశిఖరే స్థితామ్, 10
హతం చ రావణం యుద్ధే దర్శనాదవధారయ.

ప్ర. అ. త్రికూటశిఖరే=త్రికూటపర్వతశిఖరమునందు, స్థితామ్=

యుద్ధే=యుద్ధమునందు, దర్శనాత్=దర్శనమువలననే, రావణమ్=రావణుని, హతమ్=చంపబడినవానినిగా, అవధారయ=నిశ్చయించుము.

తా. మనము త్రికూటపర్వతశిఖరము మీద ఉన్న లంకాపురమును చూచిన పిమ్మట యుద్ధములో రావణుడు మన కంటపడిన వెంటనే అతడు మరణించగల డని నమ్ముము. 10

మూ. అబద్ధ్వా సాగరే సేతుం ఘోరే చ వరుణాలయే, 11
లఙ్కా న మర్దితుం శక్యా సేన్ద్రైరపి సురాసురైః.

ప్ర. అ. ఘోరే=భయంకరమైన, వరుణాలయే=వరుణుని నివాసమైన, సాగరే= సముద్రమునందు, సేతుమ్=సేతువును, అబద్ధ్వా=కట్టకుండగా, లఙ్కా=లంక, సేన్ద్రైః=ఇంద్రునితోకూడిన, సురాసురైః అపి=సురాసురుల చేత కూడ, మర్దితుమ్= పీడించుటకు, న శక్యా=శక్యమైనది కాదు.

తా. భయంకరము, వరుణుని నివాసస్థానమూ అయిన సాగరమునందు సేతువును బంధించకుండగా ఇంద్రసహితులైన సురాసురులు కూడ లంకను పీడింపజాలరు. 11

మూ. సేతుర్బద్ధః సముద్రే చ యావల్లఙ్కాసమీపతః, 12
సర్వం తీర్ణం చ మే సైన్యం జితమిత్యుపధారయ.
ఇమే హి సమరే వీరా హరయః కామరూపిణః. 13

ప్ర. అ. లఙ్కాసమీపతః=లంక సమీపమునందు, సముద్రే=సముద్రమునందు, యావత్=ఎంతలో, సేతుః=సేతువు, బద్ధః=కట్టబడినదో, మే=నాయొక్క, సర్వం సైన్యమ్=సమస్తమైన సైన్యము, తీర్ణమ్=దాటినదో, అంతలో, జితమ్ ఇతి=మనచే జయించబడినది అని, ఉపధారయ=నిర్ణయించుము. కామరూపిణః=స్వేచ్ఛారూపముగల, ఇమే=ఈ, హరయః=వానరులు, సమరే=యుద్ధమునందు, వీరాః హి=వీరులు.

తా. లంకాసమీపమునందు సముద్రముమీద సేతువును బంధించి నా సైన్యము అంతా దాటిన వెంటనే మనము జయించితి మనియే నమ్ముము. ఇచ్ఛానుసారము రూపములను ధరించ గలిగిన ఈ వానరులు యుద్ధములో వీరులు. 12,13

మూ. తదలం విక్లబాం బుద్ధిం రాజన్ సర్వార్థనాశనీమ్,
పురుషస్య హి లోకేఽస్మిన్ శోకః శౌర్యాపకర్షణః. 14

లకార్యములను నశింపచేయు, విక్లబామ్=వ్యాకులమైన, బుద్ధిమ్=బుద్ధిని వహించి, అలమ్=చాలును. అస్మిన్=ఈ, లోకే=లోకమునందు, పురుషస్య=పురుషునకు, శోకః=శోకము, శౌర్యాపకర్షణః=శౌర్యమును తగ్గించివేయునది.

తా. రాజా ! అందుచే సకలకార్యములను నశింపచేయు మనోవ్యాకులత్వమును విడిచిపెట్టుము. ఈ లోకములో శోకము మానవుని శౌర్యమును తగ్గించివేయును. 14

మూ. యత్తు కార్యం మనుష్యేణ శౌణ్డీర్యమవలమ్బ్యతామ్,
తదలంకరణాయైవ కర్తుర్భవతి సత్వరమ్. 15

ప్ర. అ. మనుష్యేణ=మనుష్యునిచేత, యత్=ఏ, శౌణ్డీర్యమ్=శూరత్వము, కార్యం తు=చేయదగినదో, అది, అవలమ్బ్యతామ్=అవలంబింపబడుగాక. తత్=అది, సత్వరమ్=శీఘ్రముగా, కర్తుః=కర్తకు, అలంకరణాయైవ=అలంకారము (కార్యసాధనము) కొరకే, భవతి=అగును.

తా. మనుష్యుడు చూపవలసిన శౌర్యమును అవలంబించుము. అది, దానిని చూపువానికి తప్పక కార్యసాధకము అగును. 15

మూ. అస్మిన్ కాలే మహాప్రాజ్ఞ సత్త్వమాతిష్ఠ తేజసా,
శూరాణాం హి మనుష్యాణాం త్వద్విధానాం మహాత్మనామ్,
వినష్టే వా ప్రనష్టే వా శోకః సర్వార్థనాశనః.

ప్ర. అ. మహాప్రాజ్ఞ=గొప్ప బుద్ధి కలవాడా ! అస్మిన్=ఈ, కాలే=కాలమునందు, తేజసా=తేజస్సుతో, సత్త్వమ్=బలమును, ఆతిష్ఠ=అవలంబించుము. శూరాణామ్= శూరులు, మహాత్మనామ్=మహాత్ములు అయిన, త్వద్విధానామ్=నీవంటి, మనుష్యాణామ్= మనుష్యులకు, వినష్టే వా=కనబడకుండపోయినపుడు, ప్రనష్టే వా=నశించినప్పుడు, శోకః= శోకము, సర్వార్థనాశనః=సకలప్రయోజనములను నశింపచేయునది.

తా. మహాబుద్ధిశాలి వైన ఓ ! రామా ! ఈ సమయమునందు తేజస్సుతో బలమును చూపుము. ఎవరైన కనబడకుండ పోయినపుడు గాని, నశించి నప్పుడు గాని నీవంటి శూరులు, మహాత్ములు అయిన పురుషులు శోకము చెందుట సకలకార్యములను నశింపచేయును. 16

మూ. తత్త్వం బుద్ధిమతాం శ్రేష్ఠః సర్వశాస్త్రార్థకోవిదః, 17
మద్విధైః సచివైః సార్థమరిం జేతుం సమర్హసి.

శ్రేష్ఠః=శ్రేష్ఠుడవు, సర్వశాస్త్రార్థకోవిదః=సమస్తమైన శాస్త్రవిషయములను ఎగిరినవాడవు అయిన, త్వమ్=నీవు, మద్విధైః=నావంటి, సచివైః సార్ధమ్=సహాయులతో కూడినవాడవై, అరిమ్=శత్రువును, జేతుమ్=జయించుటకు, సమర్థాసి=తగి ఉన్నావు.

తా. నీవు బుద్ధిమంతులలో శ్రేష్ఠుడవు. సమస్తమైన శాస్త్రవిషయములు తెలిసినవాడవు. అందుచేత నీవు నావంటి సహాయులతో కలిసి శత్రువును జయించుము. 17

మూ. న హి పశ్యామ్యహం కం చిత్త్రిషు లోకేషు రాఘవ, 18
గృహీతధనుషో యస్తే తిష్ఠేదభిముఖో రణే.

ప్ర. అ. రాఘవ=రామా ! రణే=యుద్ధమునందు, గృహీతధనుషః=ధరింపబడిన ధనస్సు గల, తే=నీయొక్క, అభిముఖే=అభిముఖమునందు, యః=ఎవడు, తిష్ఠేత్=నిలబడునో అట్టి, కం చిత్=ఎవనినీ, త్రిషు=మూడు, లోకేషు=లోకములయందు, అహమ్=నేను, న పశ్యామి హి=చూడనుకదా !

తా. రామా ! నీవు యుద్ధరంగములో ధనస్సు ధరించి ఉండగా నీకు ఎదురుగా నిలబడగలవాడు ఎవ్వడూ నాకు ఈ మూడు లోకములలో కూడ కనబడుటలేదు. 18

మూ. వానరేషు సమాసక్తం న తే కార్యం విపత్స్యతే, 19
అచిరాద్ద్రక్ష్యసే సీతాం తీర్త్వా సాగరమక్షయమ్.

ప్ర. అ. వానరేషు=వానరులయందు, సమాసక్తమ్=సంబంధించి ఉన్న, తే కార్యమ్=నీ కార్యము, న విపత్స్యతే=విపత్తును పొందదు. అక్షయమ్=అంతములేని, సాగరమ్= సముద్రమును, తీర్త్వా=దాటి, అచిరాత్=అచిరకాలములో, సీతామ్=సీతను, ద్రక్ష్యసే=చూడగలవు.

తా. వానరులు చేయవలసి ఉన్న నీ కార్యము ఎన్నటికినీ చెడదు. నీవు అచిరకాలములో అపారమైన సముద్రమును దాటి సీతను చూడగలవు.19

మూ. తదలం శోకమాలమ్బ్య క్రోధమాలమ్బ భూపతే, 20
నిశ్చేష్టాః క్షత్రియా మన్దాః సర్వే చణ్డస్య బిభ్యతి.

ప్ర. అ. భూపతే=రాజా ! తత్=ఆ కారణమువలన, శోకమ్=శోకమును, ఆలమ్బ్య=అవలంబించి, అలమ్=చాలును. క్రోధమ్=క్రోధమును, ఆలమ్బ= అవలంబించుము. నిశ్చేష్టాః=ప్రయత్నములేని, క్షత్రియాః=క్షత్రియులు, మన్దాః=

తా. అందుచేత, ఓ ! రాజా ! శోకమును అవలంబించకుము. శత్రువుమీద క్రోధమును చూపుము. ప్రయత్నవిహీనులైన క్షత్రియులు మందులు. శూరుడై కోపమును చూపువానికి అందరూ భయపడుచుందురు. 20

మూ. లఙ్ఘనార్థం చ ఘోరస్య సముద్రస్య నదీపతేః, 21
సహాస్మాభిరిహోపేతః సూక్ష్మబుద్ధిర్విచారయ.

ప్ర. అ. సూక్ష్మబుద్ధిః=సూక్ష్మబుద్ధి గల నీవు, ఇహ=ఇప్పుడు, అస్మాభిః సహ= మాతో కూడ, ఉపేతః=కూడినవాడవై, నదీపతేః=నదుల ప్రభువైన, ఘోరస్య=భయంకరమైన, సముద్రస్య=సముద్రముయొక్క, లఙ్ఘనార్థమ్=లంఘనము కొరకు, విచారయ= ఆలోచించుము.

తా. సూక్ష్మబుద్ధి గల నీవు ఇప్పుడు, నదులకు ప్రభువైన, భయంకరమైన సముద్రమును ఎట్లు దాటవలెనో మా అందరితో కలిసి ఆలోచించుము. 21

మూ. లఙ్ఘితే తత్ర తైః సైన్యైర్జితమిత్యేవ నిశ్చిను, 22
సర్వం తీర్ణం చ మే సైన్యం జితమిత్యవధార్యతామ్.

ప్ర. అ. తైః=ఆ, సైన్యైః=సైన్యములచేత, తత్ర=ఆ సముద్రము, లఙ్ఘితే=లంఘించబడిన దగుచుండగా, జితమిత్యేవ=జయించబడినదే (జయించుటయే) అని, నిశ్చిను=నిశ్చయించుము. మే=నాయొక్క, సర్వమ్=సమస్తమైన, సైన్యమ్=సైన్యము, తీర్ణమ్=దాటినచో, జితమితి=జయించుట అని, అవధార్యతామ్=నిశ్చయించబడుగాక.

తా. సైన్యములు ఆ సముద్రమును దాటినచో మనకు జయము వచ్చినదని నిశ్చయించుము. నా సైన్య మంతా సముద్రమును దాటినా జయము లభించిన దని నిస్సంశయముగా చెప్పవచ్చును. 22

మూ. ఇమే హి హరయః శూరాః సమరే కామరూపిణః, 23
తానరీన్విధమిష్యన్తి శిలాపాదపవృష్టిభిః.

ప్ర. అ. సమరే=యుద్ధమునందు, శూరాః=శూరులు, కామరూపిణః=స్వేచ్ఛానుసారము రూపములు ధరించువారు అయిన, ఇమే హరయః=ఈ వానరులు, శిలాపాదపవృష్టిభిః= శిలలయొక్క, వృక్షములయొక్క వర్షములచే, తాన్=ఆ, అరీన్=శత్రువులను, విధమిష్యన్తి హి=నశింపచేయగలరు కదా !

తా. ఈ వానరులందరు ఇష్టానుసారము రూపములు ధరించగలవారు. యుద్ధమునందు శూరులు. వీరు శిలలను, వృక్షములను వర్షించి శత్రువులను

మూ. కథం చిత్పరిపశ్యామి లఙ్ఘితం వరుణాలయమ్, 24
హతమిత్యేవ తం మన్యే యుద్ధే శత్రునిబర్హణ.

ప్ర. అ. శత్రునిబర్హణ=శత్రువులను నశింపచేయు ఓ ! రామా! వరుణాలయమ్= సముద్రమును, కథంచిత్=ఎటులనో, లఙ్ఘితమ్=దాటబడినదానినిగా, పరిపశ్యామి= చూచుచున్నాను. యుద్ధే=యుద్ధమునందు, తం=ఆ రావణుని, హతమిత్యేవ= చంపబడినవానినిగానే, మన్యే=తలచెదను.

తా. ఓ ! శత్రుసంహారకుడా ! ఏదో విధముగ సముద్రమును దాటివేయగలమని, యుద్ధమునందు రావణుడు చంపబడు ననీ ఊహించుచున్నాను.

మూ. కిముక్త్వా బహుధా చాపి సర్వథా విజయీ భవాన్, 25
నిమిత్తాని చ పశ్యామి మనో మే సంప్రహృష్యతి.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ద్వితీయః సర్గః.

ప్ర. అ. బహుధా=అనేకవిధములుగా, ఉక్త్వా=చెప్పి, కిమ్=ఏమి ప్రయోజనము ? సర్వథా=అన్నివిధముల, భవాన్=నీవు, విజయీ=విజయము కలవాడవు. నిమిత్తాని=మంచి నిమిత్తములను (శకునములను) కూడ, పశ్యామి=చూచుచున్నాను. మే=నాయొక్క, మనః=మనస్సు, సంప్రహృష్యతి=సంతోషించుచున్నది.

తా. ఇంక చాల మాటలు చెప్పనేల ? అన్నివిధములా నీకు విజయము లభించును. నాకు మంచి శకునములు కనబడుచున్నవి. నా మనస్సు ఉత్సాహభరితమై ఉన్నది. 25

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో ద్వితీయసర్గ సమాప్తము.

అథ తృతీయః సర్గః

[సుగ్రీవుని మాటలు వినిన పిమ్మట రాముడు లంకను గూర్చి సవివరముగా చెప్ప మని హనుమంతుని అడుగుట; ఆతడు చెప్పుట.]

మూ. సుగ్రీవస్య వచః శ్రుత్వా హేతుమత్పరమార్థవత్,
ప్రతిజగ్రాహ కాకుత్‌స్థో హనూమన్తమథాబ్రవీత్. 1

ప్ర. అ. కాకుత్‌స్థః=రాముడు, సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, హేతుమత్=హేతువులు కలది, పరమార్థవత్=గొప్ప అర్థము కలది అయిన, వచః=వచనమును, శ్రుత్వా=విని, ప్రతిజగ్రాహ=స్వీకరించెను. అథ=అటు పిమ్మట, హనూమన్తమ్=హనుమంతుని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. సుగ్రీవుడు పలికిన యుక్తియుక్తములైన మంచి అర్థము గల మాటలు విని రాముడు నీవు చెప్పినది నిజమే అని అంగీకరించెను. పిమ్మట హనుమంతునితో ఇట్లు పలికెను. 1

మూ. తపసా సేతుబన్ధేన సాగరోచ్ఛోషణేన చ,
సర్వథాపి సమర్థోఽస్మి సాగరస్యాస్య లఙ్ఘనే. 2

ప్ర. అ. తపసా=తపస్సుచేతను, సేతుబన్ధేన=సేతుబంధముచేతను, సాగరోచ్ఛోషణేన చ= సముద్రమును ఎండించుటచేతను, సర్వథాపి=అన్ని విధ ముల, అస్య సాగరస్య=ఈ సముద్రముయొక్క, లఙ్ఘనే=లంఘనమునందు, సమర్థః=సమర్థుడను, అస్మి=అయి ఉన్నాను.

తా. తపస్సుచేత గాని, సేతువును నిర్మించి గాని, సముద్రమును ఎండిపోవునట్లు చేసి గాని, అన్ని విధాలా ఈ సముద్రమును దాటుటకు నేను సమర్థుడను. 2

మూ. కతి దుర్గాణి దుర్గాయా లఙ్కాయాస్తద్బ్రవీష్వ మే,
జ్ఞాతుమిచ్ఛామి తత్సర్వం దర్శనాదివ వానర. 3

ప్ర. అ. వానర=హనుమంతుడా ! దుర్గాయాః=ప్రవేశింప కష్టమైన, లఙ్కాయాః= లంకకు, కతి=ఎన్ని, దుర్గాణి=దుర్గములు ఉన్నవో, బ్రవీష్వ=చెప్పుము. తత్=దానిని, సర్వమ్=సమస్తమును, దర్శనాదివ=చూచుటవలన వలె, జ్ఞాతుమ్=తెలిసికొనుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. హనుమంతుడా ! ప్రవేశించుటకు కష్టమైన ఆ లంకాపట్టణములో ఎన్ని దుర్గములు ఉన్నవో చెప్పుము. ఆ విషయము నంతను ప్రత్యక్షముగా

చూచి నట్లు తెలిసికొన గోరుచున్నాను. 3

మూ. బలస్య పరిమాణం చ ద్వారదుర్గక్రియామపి,
గుప్తికర్మ చ లఙ్కాయా రక్షసాం సదనాని చ. 4
యథాసుఖం యథావచ్చ లఙ్కాయామసి దృష్టవాన్,
సర్వమాచక్ష్వ తత్త్వేన సర్వథా కుశలో హ్యసి. 5

ప్ర. అ. బలస్య=సైన్యముయొక్క, పరిమాణం చ=పరిమాణమును, ద్వారదుర్గక్రియామపి=ద్వారములను, దుర్గక్రియను, లఙ్కాయాః=లంకయొక్క, గుప్తికర్మ చ=రక్షణకర్మను, రక్షసామ్=రాక్షసులయొక్క, సదనాని చ=గృహములను, యథాసుఖమ్=సుఖముగాను, యథావచ్చ=యథార్థముగాను, లఙ్కాయామ్=లంక యందు, దృష్టవాన్=చూచినవాడవు, అసి= అయిఉన్నావు. సర్వమ్=దాని నంతను, తత్త్వేన= యథార్థముగా, ఆచక్ష్వ=చెప్పుము. సర్వథా=అన్ని విధముల, కుశలః=నేర్పుగలవాడవు, అసి హి=అయి ఉన్నావు కదా !

తా. సైన్యపరిమాణమును, ద్వారముల ఏర్పాటును, దుర్గముల నిర్మాణమును, లంకలో చేసిన ఇతర రక్షణోపాయములను, రాక్షసుల గృహములను, నీవు సుఖముగా, ఉన్నవి ఉన్నట్లుగా లంకలో చూచినావు కదా? దాని నంతను విశదముగా చెప్పుము. నీవు చాల సమర్థుడవు కదా! 4,5

మూ. శ్రుత్వా రామస్య వచనం హనుమాన్ మారుతాత్మజః,
వాక్యం వాక్యవిదాం శ్రేష్ఠో రామం పునరథాబ్రవీత్. 6

ప్ర. అ. వాక్యవిదామ్=వాక్యములను ఎరిగినవారిలో, శ్రేష్ఠః=శ్రేష్ఠుడు, మారుతాత్మజః=వాయుపుత్రుడు అయిన, హనుమాన్=హనుమంతుడు, రామస్య=రామునియొక్క, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, అథ=పిమ్మట, పునః=తిరిగి, రామమ్= రాముని గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. మాటలాడుటలో మంచి నేర్పు గలవాడు, వాయుపుత్రుడు అయిన హనుమంతుడు రాముని మాటలు విని, ఆతనితో మరల ఇట్లు అనెను.

మూ. శ్రూయతాం సర్వ మాఖ్యాస్యే దుర్గకర్మవిధానతః,
గుప్తా పురీ తథా లఙ్కా రక్షితా చ యథా బలైః. 7

ప్ర.అ. లఙ్కా పురీ = లంకాపట్టణము, యథా = ఎట్లు, దుర్గకర్మవిధానతః = దుర్గకర్మల ఏర్పాటుచేత, గుప్తా = రక్షింపబడినదో, బలైః= సైన్యములచేత, యథా = ఎట్లు, రక్షితా చ = రక్షించబడినదో,

తా. దుర్గములను ఏర్పాటు చేయుట ద్వారా లంకాపట్టణము ఏ విధముగా రక్షింపబడుచున్నదో, సైన్యములచేత ఎట్లు రక్షింపబడుచున్నదో ఆ విషయము నంతా చెప్పెదను ; వినుము. 7

మూ. రాక్షసాశ్చ యథా స్నిగ్ధా రావణస్య చ తేజసా,
పరాం సమృద్ధిం లఙ్కాయాః సాగరస్య చ భీమతామ్, 8
విభాగం చ బలౌఘస్య నిర్దేశం వాహనస్య చ,
ఏవముక్త్వా కపిశ్రేష్ఠః కథయామాస తత్త్వవిత్. 9

ప్ర. అ. రాక్షసాః = రాక్షసులు, యథా = ఎట్లు, స్నిగ్ధాః=స్నేహముకలవారుగా ఉన్నారో ఆ విషయమును, రావణస్య = రావణునియొక్క, తేజసా = తేజస్సుచేత, లఙ్కాయాః=లంకయొక్క, పరామ్= ఉత్కృష్టమైన, సమృద్ధిమ్=సమృద్ధిని, సాగరస్య=సముద్రముయొక్క, భీమతామ్= భయంకరత్వమును, బలౌఘస్య=సేనాసముదాయముయొక్క, విభాగమ్ =విభాగమును, వాహనస్య=వాహనముయొక్క, నిర్దేశం చ = ఏర్పాటును, చెప్పెదను. తత్త్వవిత్=యథార్థమును ఎరిగిన, కపిశ్రేష్ఠః=వానరశ్రేష్ఠుడు, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, కథయామాస=చెప్పెను.

తా. రాక్షసుల ప్రభుభక్తి, రావణుని తేజస్సుచేత లంకలో ఉన్న గొప్ప సమృద్ధి, సముద్రము భయంకరముగా ఉండుట, సేనావిభాగములు, వాహనముల ఏర్పాట్లు, ఈ విషయములను అన్నింటినీ చెప్పెదను, అని పలికి లంకను గూర్చిన విశేషము లన్నీ ఎరిగిన హనుమంతుడు ఇట్లు పలికెను. 8,9

మూ. హృష్టప్రముదితా లఙ్కా మత్తద్విపసమాకులా,
మహతీ రథసంపూర్ణా రక్షోగణనిషేవితా. 10

ప్ర. అ. మహతీ=విశాలమైన, లఙ్కా=లంక, హృష్టప్రముదితా=సంతోషించుచున్నది, ఆనందించుచున్నది. మత్తద్విపసమాకులా=మదించిన ఏనుగులతో వ్యాకులమైనది. రథసంపూర్ణా= రథములతో నిండినది, రక్షోగణనిషేవితా=రాక్షసుల గణములచేత సేవింపబడినది.

తా. మదించిన ఏనుగులతోను, రథములతోను నిండినదై, రాక్షసగణముల నివాసముగా ఉన్న అతివిశాలమైన ఆ లంక సంతోషానందములతో ప్రకాశించుచున్నది. 10

మూ. దృఢబద్ధకవాటాని మహాపరిఘవన్తి చ,
చత్వారి విపులాన్యస్యా ద్వారాణి సుమహాన్తి చ. 11

పెద్దవైన, విపులాని= విశాలములైన, చత్వారి=నాలుగు, ద్వారాణి=ద్వారములు, దృఢబద్ధకపాటాని=దృఢముగా కట్టబడిన తలుపులుగలవి, మహాపరిఘవన్తి చ=గొప్ప పరిఘలు (గడియలు)గలవి.

తా. ఆ నగరమునకు చాల పెద్దవైన, విశాలములైన, నాలుగు ద్వారము లున్నవి. దృఢములైన వాటి తలుపులు పెద్ద గడియలతో బంధింపబడి ఉన్నవి. 11

మూ. తత్రేషూపలయన్త్రాణి బలవన్తి మహాన్తి చ,
ఆగతం ప్రతిసైన్యం తైస్తత్ర ప్రతినివార్యతే. 12

ప్ర. అ. తత్ర=అక్కడ, బలవన్తి=బలము గలవి, మహాన్తి చ=గొప్పవీ అయిన, ఇషూపలయన్త్రాణి=బాణముల శిలల యంత్రములు ఉన్నవి. తత్ర=అక్కడ, ఆగతమ్=వచ్చిన, ప్రతిసైన్యమ్=శత్రుసైన్యము, తైః=ఆ యంత్రములచేత, ప్రతి నివార్యతే=నివారించబడుచున్నది.

తా. అక్కడ పెద్ద పెద్ద, బలమైన యంత్రము లున్నవి. అవి బాణములను, శిలలను ప్రయోగించును. వాటి సాహాయ్యముతో అక్కడికి వచ్చిన శత్రుసైన్యమును నివారించుచుందురు. 12

మూ. ద్వారేషు సంస్కృతా భీమాః కాలాయసమయాః శితాః,
శతశో రచితా వీరైః శతఘ్న్యో రక్షసాం గణైః. 13

ప్ర. అ. సంస్కృతాః=సంస్కరింపబడినవి (సిద్ధముగా ఉంచబడినవి), భీమాః=భయంకరములు, కాలాయసమయాః=ఇనుపవికారమైనవి, శితాః=వాడియైనవి అయిన, శతశః=వందలకొలది, శతఘ్న్యః=శతఘ్నులు (ఒక్క యత్నములో నూరుగురిని చంపే యంత్రములు), రక్షసామ్= రాక్షసులయొక్క, గణైః=గణములతో, ద్వారేషు=ద్వారములయందు, రచితాః=రచింపబడినవి.

తా. భయంకరములు, వాడియైనవి, ఇనుముతో తయారు చేయబడినవి అయిన వందలకొలది శతఘ్నులను ఏ క్షణమునందైనను, ఉపయోగించుటకు వీలుగా సంస్కరించి, ద్వారములవద్ద అమర్చినారు. వాటిని ఉపయోగించగల అనేక రాక్షసులు గూడ అక్కడ నిలుపబడి ఉన్నారు. 13

మూ. సౌవర్ణస్తు మహాంస్తస్యాః ప్రాకారో దుష్ప్రధర్షణః,
మణివిద్రుమవైదూర్యముక్తావిరచితాన్తరః. 14

ప్ర.అ. తస్యాః=ఆ లంకయొక్క, సౌవర్ణః=బంగారువికారము, మహాన్=గొప్పది, మణివిద్రుమవైదూర్యముక్తావిరచితాన్తరః=మణులచేత, పాగ

మధ్యభాగము గల, ప్రాకారః=ప్రాకారము, దుష్ప్రధర్షణః=ఎదిరింప శక్యము కానిది.

తా. చాల పెద్దదైన ఆ నగరము బంగారము ప్రాకారమును ఎవ్వరూ ఆక్రమింపజాలరు. అది మధ్య మధ్య మణులతోను, పొగడములతోను, వైదూర్యములతోను, ముత్యములతోను అలంకరింపబడి ఉన్నది. 14

మూ. సర్వతశ్చ మహాభీమాః శీతతోయా మహాశుభాః,
అగాధా గ్రాహవత్యశ్చ పరిఖా మీనసేవితాః. 15

ప్ర. అ. సర్వతః=ఆ ప్రాకారము చుట్టూ, మహాభీమాః=చాల భయంకరములు, శీతతోయాః= చల్లని ఉదకములు గలవి, మహాశుభాః=చాల సుందరములు, అగాధాః= లోతైనవి, గ్రాహవత్యశ్చ=మొసళ్లు గలవి, మీనసేవితాః=మీనములచేత సేవింపబడినవి అయిన, పరిఖాః=పరిఖ లున్నవి.

తా. ఆ ప్రాకారముల చుట్టూ చాల భయంకరములైన అందమైన పరిఖలు ఉన్నవి. చల్లని జలముతో నిండిన ఆ పరిఖలలో మొసళ్లు, మీనములు నివసించుచుండును. 15

మూ. ద్వారేషు తాసాం చత్వారః సంక్రమాః పరమాయతాః,
యన్త్రైరుపేతా బహుభిర్మహద్భిర్గృహపంక్తిభిః. 16

ప్ర. అ. ద్వారేషు=ద్వారములయందు, పరమాయతాః=చాల పొడవైనవి, బహుభిః= అనేకములైన, యన్త్రైః=యంత్రములతోను, మహద్భిః=గొప్పవైన, గృహపంక్తిభిః= గృహముల పంక్తులతోనూ, ఉపేతాః=కూడినవి అయిన, తాసాం సంక్రమాః= వాటి వంతెనలు ఉన్నవి.

తా. ప్రాకారద్వారములకు ఎదురుగా ఆ పరిఖలమీద చాల పొడవైన నాలుగు వంతెనలు ఉన్నవి. వాటిపై అనేకమైన యంత్రములు అమర్చబడినవి; పెద్ద గృహముల పంక్తులు కూడ ఉన్నవి. 16

మూ. త్రాయన్తే సంక్రమాస్తత్ర పరసైన్యాగతే సతి,
యన్త్రైస్తైరవకీర్యన్తే పరిఖాసు సమన్తతః. 17

ప్ర. అ. తత్ర=అక్కడ, పరసైన్యాగతే సతి=శత్రుసైన్యముయొక్క ఆగమనము కలుగుచుండగా, సంక్రమాః=వంతెనలు, త్రాయన్తే=రక్షింపబడుచున్నవి. సమన్తతః=అన్ని ప్రక్కలా, పరిఖాసు=పరిఖలయందు, తైః=ఆ, యన్త్రైః=యంత్రములచేత, అవకీర్యన్తే= (బాణశిలాదులు) విమ్మబడుచున్నవి.

వైపులయందు బాణశిలాదులను వర్షించి ఆ వంతెనలను రక్షించుచుందురు.17

మూ. ఏకస్త్వకమ్ప్యో బలవాన్ సంక్రమః సుమహాదృఢః,
కాఞ్చనైర్బహుభిః స్తమ్భైర్వేదికాభిశ్చ శోభితః. 18

ప్ర.అ. కాఞ్చనైః=బంగారము వికారమైన, బహుభిః=అనేకమైన, స్తమ్భైః=స్తంభములచేతను, వేదికాభిశ్చ=వేదికలచేతను, శోభితః=ప్రకాశింపచేయబడినది, బలవాన్= బలము గలది, సుమహాదృఢః=చాల దృఢమూ అయిన, ఏకః=ఒక్క, సంక్రమస్తు= వంతెనయైతే, అకమ్ప్యః=కదల్చ శక్యము కానిది.

తా. వాటిలో ఒక వంతెన చాల బలముగా, దృఢముగా, కదల్చ శక్యము కానిదై ఉన్నది. అది అనేకమైన బంగారు స్తంభములతోను, వేదికలతోను ప్రకాశించుచుండును. 18

మూ. స్వయం ప్రకృతిమాపన్నో యుయుత్సూ రామ రావణః,
ఉత్థితశ్చాప్రమత్తశ్చ బలానామనుదర్శనే. 19

ప్ర. అ. రామ=రామా ! స్వయమ్=స్వయముగా, యుయుత్సుః=యుద్ధము చేయగోరుచున్నవాడు, ప్రకృతిమ్=స్వస్థత్వమును, ఆపన్నః=పొందినవాడు అయిన, రావణః= రావణుడు, ఉత్థితశ్చ= సిద్ధముగా ఉన్నాడు. బలానామ్= సేనలయొక్క, అనుదర్శనే= దర్శనమునందు, అప్రమత్తశ్చ=ప్రమాదము (ఏమరుపాటు)లేనివాడు.

తా. రామా! రావణుడు స్వయముగా యుద్ధము చేయుటకు సన్నద్ధుడై ఉన్నాడు. అయినను ఆతని మనస్సులో భయ మనేది లేదు. సైన్యములను పరీక్షించుటలో ఏమరిపాటు లేక ఉత్సాహవంతుడై ఉన్నాడు. 19

మూ. లఙ్కా పునర్నిరాలమ్బా దేవదుర్గా భయావహా,
నాదేయం పార్వతం వాన్యం కృత్రిమం చ చతుర్విధమ్.

ప్ర.అ. దేవదుర్గా=దేవతలకు కూడ వెళ్ల శక్యముకాని, నిరాలమ్బా=పైకి ఎక్కుటకు ఆధారము లేని, లఙ్కా పునః=లంకయైతే, భయావహా=భయమును కలిగించునది. నాదేయమ్= నదికి సంబంధించినది, పార్వతమ్=పర్వతసంబద్ధము, వాన్యమ్=వనసంబద్ధము, కృత్రిమం చ=కృత్రిమము అయిన, చతుర్విధమ్=నాలుగు విధముల దుర్గ మున్నది.

తా. ఎత్తైన పర్వతశిఖరము మీద ఉండుటచే ఆ లంకలో ప్రవేశించుటకు ఆధార మేదీ లేదు. భయంకరమైన ఆ లంకలో దేవతలు కూడ

పర్వతము ఉండుటచేత పర్వతదుర్గము, అరణ్యము ఉండుటచే వనదుర్గము, కట్టిన ప్రాకారముండుటచేత కృత్రిమదుర్గము అను నాలుగు దుర్గములు ఆ లంక చుట్టూ ఉన్నవి. 20

మూ. స్థితా పారే సముద్రస్య దూరపారస్య రాఘవ,
నౌపథశ్చాపి నాస్త్యత్ర నిరాదేశశ్చ సర్వశః. 21

ప్ర. అ. రాఘవ=రామా ! దూరపారస్య=దూరమైన అవతలి ఒడ్డు గల, సముద్రస్య= సముద్రముయొక్క, పారే=(దక్షిణ)తీరమునందు, స్థితా=ఉన్నది. అత్ర=ఇక్కడ, నౌపథశ్చ=ఓడల మార్గము కూడ, నాస్తి=లేదు. సర్వశః=అన్ని వైపులా, నిరాదేశశ్చ= వార్తాసంచారము లేనిది.

తా. రామా ! ఆ లంక అతిదూరమైన సముద్రదక్షిణతీరమునందు ఉన్నది. అక్కడికి వెళ్లుటకు నౌకామార్గము లేదు. ఏ వైపునుండీ కూడా వార్తలను పంపు అవకాశము లేదు. 21

మూ. శైలాగ్రే రచితా దుర్గా సా పూర్దేవపురోపమా,
వాజివారణసంపూర్ణా లఙ్కా పరమదుర్జయా. 22

ప్ర. అ. దుర్గా=ప్రవేశింప శక్యము కానిది, దేవపురోపమా=అమరావతితో సమానమైన, సా=ఆ, పూః=పట్టణము, శైలాగ్రే=పర్వతాగ్రమునందు, రచితా=రచింపబడినది. వాజివారణసంపూర్ణా=గుఱ్ఱములతోనూ ఏనుగులతోను నిండిన, సా=ఆ, లఙ్కా=లంక, పరమదుర్జయా=మిక్కిలి జయింప శక్యము కానిది.

తా. అమరావతితో సమానమైన ఆ లంకాపట్టణము శైలాగ్రమునందు నిర్మింపబడినది. ప్రవేశింప శక్యము కానిది. గుఱ్ఱములతోను, ఏనుగులతోను నిండిన ఆ పురమును ఎవ్వరూ జయింపజాలరు. 22

మూ. పరిఖాశ్చ శతఘ్న్యశ్చ యన్త్రాణి వివిధాని చ,
శోభయన్తి పురీం లఙ్కాం రావణస్య దురాత్మనః. 23

ప్ర. అ. దురాత్మనః=దురాత్ముడైన, రావణస్య=రావణునియొక్క, పురీమ్=పట్టణమైన, లఙ్కామ్=లంకను, పరిఖాశ్చ=పరిఖలు, శతఘ్న్యశ్చ=శతఘ్నులు, వివిధాని= అనేకవిధములైన, యన్త్రాణి చ=యంత్రములు, శోభయన్తి=ప్రకాశింపచేయుచున్నవి.

తా. దురాత్ముడైన ఆ రావణుని పట్టణమైన ఆ లంకకు పరిఖలు,

మూ. అయుతం రక్షసామత్ర పూర్వద్వారం సమాశ్రితమ్,
శూలహస్తా దురాధర్షాః సర్వే ఖడ్గాగ్రయోధినః. 24

ప్ర. అ. అత్ర=ఈ లంకాపురమునందు, రక్షసామ్=రాక్షసులయొక్క, అయుతమ్= అయుతము(పదివేలు), పూర్వద్వారమ్=తూర్పు ద్వారమును, సమాశ్రితమ్=ఆశ్రయించి ఉన్నది. సర్వే=అందరూ, శూలహస్తాః=శూలములు హస్తములందు గలవారు. దురాధర్షాః=ఎదిరింప శక్యము కానివారు. ఖడ్గాగ్రయోధినః=ఖడ్గములతో సేనాగ్రమునందు యుద్ధము చేయువారు.

తా. ఆ లంకలో పదివేలమంది రాక్షసులు తూర్పుద్వారమునందు కాపలా ఉన్నారు. వాళ్ళందరూ శూలములను హస్తములందు ధరించి ఉందురు. సేనాగ్రమునందు ఖడ్గములు ధరించి యుద్ధము చేయగలవారు. 24

మూ. నియుతం రక్షసామత్ర దక్షిణద్వారమాశ్రితమ్,
చతురఙ్గేణ సైన్యేన యోధాస్తత్రాప్యనుత్తమాః. 25

ప్ర. అ. అత్ర=ఇక్కడ, రక్షసామ్=రాక్షసులయొక్క, నియుతమ్=నియుతము(లక్ష), దక్షిణద్వారమ్=దక్షిణద్వారమును, ఆశ్రితమ్=ఆశ్రయించి ఉన్నది. తత్రాపి=అక్కడ కూడ, చతురఙ్గేణ=చతురంగమైన, సైన్యేన=సైన్యముతో కూడిన, యోధాః=యోధులు, అనుత్తమాః=చాల శ్రేష్ఠులు.

తా. లంక దక్షిణద్వారమునందు లక్షమంది రాక్షసులు కాపలా కాయుచున్నారు. చతురంగసైన్యముతో కూడి అక్కడ ఉన్న యోధులు కూడ చాల శ్రేష్ఠమైన వారు. 25

మూ. ప్రయుతం రక్షసామత్ర పశ్చిమద్వారమాశ్రితమ్,
చర్మఖడ్గధరాః సర్వే తథా సర్వాస్త్రకోవిదాః. 26

ప్ర. అ. అత్ర=ఇక్కడ, రక్షసామ్=రాక్షసులయొక్క, ప్రయుతమ్=ప్రయుతము (పది లక్షలు), పశ్చిమద్వారమ్=పశ్చిమద్వారమును, ఆశ్రితమ్=ఆశ్రయించినది. సర్వే= అందరును, చర్మఖడ్గధరాః=చర్మలను ఖడ్గములను ధరించినవారు. తథా=మరియు, సర్వాస్త్రకోవిదాః=సమస్తమైన అస్త్రములు ఎరిగినవారు.

తా. లంకలో పది లక్షలమంది రాక్షసులు పశ్చిమద్వారమునందు కాపలా కాయుచున్నారు. కత్తి, డాలు ధరించి ఉన్న ఆ రాక్షసు లందరూ అన్ని అస్త్రములయందు నైపుణ్యము గలవారు. 26

మూ. న్యర్బుదం రక్షసామత్ర ఉత్తరద్వారమాశ్రితమ్,

ప్ర. అ. అత్ర=ఇక్కడ, రక్షసామ్=రాక్షసులయొక్క, న్యర్బుదమ్=న్యర్బుదము(కోటి),. ఉత్తరద్వారమ్=ఉత్తరద్వారమును, ఆశ్రితమ్=ఆశ్రయించి ఉన్నారు. రథినః=రథము గలవారు, అశ్వవాహాశ్చ=అశ్వములు వాహనములుగా గలవారు, సుపూజితాః=బాగుగా పూజించబడిన, కులపుత్రాః=సత్కులములందు పుట్టినవారు ఉన్నారు.

తా. ఉత్తరద్వారమునందు ఒక కోటిమంది రాక్షసులు కాపలా కాయుచున్నారు. వారిలో రథికులు, అశ్వములు వాహనములుగా గలవారు, మాననీయులైన ఉత్తమకులసంజాతులు ఉన్నారు. 27

మూ. శతశోఽథ సహస్రాణి మధ్యమం స్కన్ధమాశ్రితాః,
యాతుధానా దురాధర్షాః సాగ్రకోటిశ్చ రక్షసామ్. 28

ప్ర. అ. అథ=మరియు, శతశః=వందలకొలది, సహస్రాణి=వేలు, దురాధర్షాః= ఎదిరింప శక్యముకాని, యాతుధానాః=రాక్షసులు, మధ్యమస్కన్ధమ్=మధ్యలో ఉన్న సేనానివేశమును, ఆశ్రితాః=ఆశ్రయించి ఉన్నారు. రక్షసామ్=రాక్షసులయొక్క, సాగ్రకోటిశ్చ=అగ్రముతో కూడిన (కొంచెము ఎక్కువైన) కోటి కూడ, అక్కడ ఉన్నారు.

తా. మధ్యయందున్న సేనానివేశములో వందలకొలది వేల సంఖ్యలో ఎదిరింప శక్యము కాని రాక్షసులు, కోటికి మించిన రాక్షసులు ఉన్నారు. 28

మూ. తే మయా సంక్రమా భగ్నాః పరిఖాశ్చావపూరితాః,
దగ్ధా చ నగరీ లఙ్కా ప్రాకారాశ్చావసాదితాః. 29
బలైకదేశః క్షపితో రాక్షసానాం మహాత్మనామ్.

ప్ర. అ. మయా=నాచేత, తే=ఆ, సంక్రమాః=వంతెనలు, భగ్నాః= విరుగగొట్టబడినవి. పరిఖాశ్చ=పరిఖలు కూడ, అవపూరితాః=నింపివేయబడినవి. లఙ్కా నగరీ= లంకాపట్టణము, దగ్ధా చ=కాల్చివేయబడినది. ప్రాకారాశ్చ=ప్రాకారములు కూడ, అవసాదితాః=నశింపచేయుబడినవి. మహాత్మనామ్=మహాత్ములైన, రాక్షసానామ్= రాక్షసులయొక్క, బలైకదేశః=సేనలో ఒక భాగము, క్షపితః=నశింపచేయబడినది.

తా. నేను ఆ వంతెనలను కూల్చివేసితిని. పరిఖలు నింపివేసితిని. లంకానగరమును కాల్చివేసితిని. ప్రాకారములను కూల్చివేసితిని. మహావీరులైన రాక్షసుల సైన్యములో ఒక భాగమును నశింపచేసితిని. 29

మూ. యేన కేన తు మార్గేణ తరామ వరుణాలయమ్, 30

ప్ర. అ. యేన కేన తు=ఏదో ఒక, మార్గేణ=మార్గముచేత, వరుణాలయమ్= సముద్రమును, తరామ=దాటెదము. వానరైః=వానరులచేత, లఙ్కా నగరీ=లంకానగరి, హతా ఇతి=నశింపచేయబడినదని, ఉపధార్యతామ్=నిశ్చయించబడుగక.

తా. ఏదో మార్గముచేత సముద్రమును దాటెదము. వానరులు లంకానగరమును నశింపచేసినారే అని నిశ్చయించుకొనుము. 30

మూ. అఙ్గదో ద్వివిదో మైన్దో జామ్బవాన్ పనసోఽనలః, 31
నీలః సేనాపతిశ్చైవ బలశేషేణ కిం తవ.
ప్లవమానా హి గత్వా తాం రావణస్య మహాపురీమ్. 32
సపర్వతవనాం భిత్త్వా సఖాతాం చ సతోరణామ్,
సప్రాకారాం సభవనామానయిష్యన్తి రాఘవ. 33

ప్ర. అ. రాఘవ=రామా ! బలశేషేణ=మిగిలిన సేనచేత, తవ=నీకు, కిమ్=ఏమి ప్రయోజనము? అఙ్గదః=అంగదుడు, ద్వివిదః=ద్వివిదుడు, మైన్దః=మైందుడు, జామ్బవాన్=జాంబవంతుడు, పనసః=పనసుడు, అనలః=అనలుడు, సేనాపతిః= సేనాపతియైన, నీలశ్చైవ=నీలుడు, ప్లవమానాః=ఎగురుచు, గత్వా=వెళ్లి, సపర్వతవనామ్=పర్వతములతోను, వనములతోను కూడిన, సఖాతామ్=పరిఖంతో కూడిన, సతోరణామ్=ముఖద్వారములతో కూడిన, సప్రాకారామ్=ప్రాకారములతో కూడిన, సభవనామ్=భవనములతో కూడిన, తామ్=ఆ, రావణస్య మహాపురీమ్=రావణుని మహానగరమును, భిత్త్వా=భేదించి, ఆనయిష్యన్తి=(సీతను)తీసికొని రాగలరు.

తా. రామా ! మిగిలిన సైన్యము మాట ఎందుకు ? అంగదుడు, ద్వివిదుడు, మైందుడు, జాంబవంతుడు, పనసుడు, అనలుడు, సేనాపతియైన నీలుడు ఎగురుచు వెళ్ళి పర్వతములు, వనములు, పరిఖలు, ముఖద్వారములు, ప్రాకారములు, భవనములు వీటితో కూడిన, రావణుని మహానగరమైన ఆ లంకను నశింపచేసి సీతను తీసికొని రాగలరు. 31-33

మూ. ఏవమాజ్ఞాపయ క్షిప్రం బలానాం సర్వసంగ్రహమ్,
ముహూర్తేన తు యుక్తేన ప్రస్థానమభిరోచయ. 34

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే తృతీయః సర్గః

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, బలానామ్=సేనలయొక్క, సర్వసంగ్రహమ్=సమస్తమైన సంగ్రహమును (ఒక చోట చేర్చుటను), క్షిప్రమ్=శీఘ్రముగా,

ణమును గూర్చి, అభిరోచయ=ఇష్టపడుము.

తా. వెంటనే సకలసైన్యములు కలిసి వచ్చునట్లు ఆజ్ఞాపించి మంచి ముహూర్తమునందు ప్రయాణము చేయుటకు నిశ్చయించుము. 34

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో మూడవసర్గ సమాప్తము.

అథ చతుర్థః సర్గః

[రాముడు వానరసైన్యముతో బయలుదేరి సముద్రతీరమునందు విడియుట.]

మూ. శ్రుత్వా హనుమతో వాక్యం యథావదనుపూర్వశః,
తతోఽబ్రవీన్మహాతేజా రామః సత్యపరాక్రమః. 1

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు కలవాడు, సత్యపరాక్రమః=సత్యమైన పరాక్రమము కలవాడు అయిన, రామః=రాముడు, హనుమతః=హనుమంతుని యొక్క, యథావత్= యథార్థమైన, వాక్యమ్=వాక్యమును, అనుపూర్వశః=క్రమానుసారముగా, శ్రుత్వా= విని, తతః=అటుపిమ్మట, అబ్రవీత్=పలికెను.

తా. గొప్ప తేజస్సు, సత్యమైన పరాక్రమము గల రాముడు హనుమంతుడు చెప్పిన యథార్థమైన మాటలను క్రమానుసారముగా విని ఇట్లు పలికెను. 1

మూ. యాం నివేదయసే లఙ్కాం పురీం భీమస్య రక్షసః,
క్షిప్రమేనాం మథిష్యామి సత్యమేతద్బ్రవీమి తే. 2

ప్ర. అ. భీమస్య=భయంకరుడైన, రక్షసః=రాక్షసునియొక్క, పురీమ్=పట్టణమైన, యామ్=ఏ, లఙ్కామ్=లంకను గూర్చి, నివేదయసే=తెలుపుచున్నావో, ఏనామ్=దీనిని, క్షిప్రమ్=శీఘ్రముగా, మథిష్యే=మథించగలను. ఏతత్=దీనిని, సత్యమ్= సత్యముగా, తే=నీకు, బ్రవీమి=చెప్పుచున్నాను.

తా. నీవు చెప్పిన భయంకరుడైన ఆ రాక్షసుని పట్టణమైన లంకను శీఘ్రముగా అల్లకల్లోలము చేసెదను. నీకు నిజముగా చెప్పుచున్నాను. 2

మూ. అస్మిన్ ముహూర్తే సుగ్రీవ ప్రయాణమభిరోచయ,
యుక్తో ముహూర్తో విజయః ప్రాప్తో మధ్యం దివాకరః. 3

ప్ర. అ. సుగ్రీవ=సుగ్రీవుడా! అస్మిన్ = ఈ, ముహూర్తే=ముహూర్తమునందు, ప్రయాణమ్=ప్రయాణమును గూర్చి, అభిరోచయ=ఇష్టపడుము. యుక్తః=యుక్తమైన, విజయః=విజయ మను, ముహూర్తః=ముహూర్తము. దివాకరః=సూర్యుడు, మధ్యమ్ = ఆకాశమధ్యమును, ప్రాప్తః =పొందినాడు.

తా. సుగ్రీవా! ఈ ముహూర్తమునందే ప్రయాణమును నిశ్చయింపుము. ఇది విజయ మనే తగిన ముహూర్తము. సూర్యుడు ఆకాశమధ్యమునందున్నాడు.

మూ. సీతాం హృత్వా తు తద్యాతు క్వాసౌ యాస్యతి జీవితః,
సీతా శ్రుత్వాభియావం మే ఆశామేష్యతి జీవితే, 4
జీవితాన్తేఽ మృతం స్పృష్ట్వా పీత్వా విషమివాతురః.

ప్ర. అ. తత్=ఆ రాక్షసుడు, సీతామ్=సీతను, హృత్వా=హరించి, యాతు=వెళ్లుగాక. అసౌ=ఇతడు, జీవితః=జీవించినవాడై, క్వ=ఎక్కడికి, యాస్యతి=వెళ్లగలడు? సీతా=సీత, మే =నాయొక్క, అభియానమ్ = యుద్ధప్ర యాణమును, శ్రుత్వా=విని, విషమ్=విషమును, పీత్వా= త్రాగి, ఆతురః=పీడితు డైనవాడు, జీవితాన్తే=ప్రాణాపాయసమయమునందు, అమృతమ్=అమృతమును, స్పృష్ట్వా ఇవ=స్పృశించి వలె, జీవితే=జీవితమునందు, ఆశామ్=ఆశను,యా స్యతి=పొందగలదు.

తా. ఆ రావణుడు సీతను హరించుగాక. కాని ఆతడు ప్రాణములతో ఎక్కడకు వెళ్లగలడు? నేను యుద్ధమునకై ప్రయాణమైతి నని విని సీతకు, విషము త్రాగి పీడితుడైనవానికి ప్రాణాపాయసమయమునందు అమృతమును స్పృశించుటచేత వలె , జీవితమునందు ఆశ కలుగును. 4

మూ. ఉత్తరా ఫల్గునీ హ్యద్య శ్వస్తు హస్తేన యోక్ష్యతే, 5
అభిప్రయామ సుగ్రీవ సర్వానీకసమావృతాః.

ప్ర. అ. అద్య=నేడు, ఉత్తరా ఫల్గునీ హి=ఉత్తరఫల్గుని కదా? శ్వస్తు=రేపైతే, హస్తేన=హస్తతో, యోక్ష్యతే=(చంద్రుడు) కలియ గలడు. సుగ్రీవ=సుగ్రీవుడా! సర్వానీకసమావృతాః=సమస్తమైన సైన్యములతో కూడినవారమై, అభిప్రయామ=వెళ్లుదము.

తా. నేడు ఉత్తరఫల్గునీనక్షత్రము. చంద్రుడు రేపు హస్తనక్షత్రములో ఉండును. అందుచే సుగ్రీవా ! సకలసైన్యములతో కూడి నేడే బయలుదేరెదము.

మూ. నిమిత్తాని చ పశ్యామి యాని ప్రాదుర్భవన్తి వై, 6
నిహత్య రావణం సీతామానయిష్యామి జానకీమ్. .

ప్ర. అ. యాని=ఏ, ప్రాదుర్భవన్తి=పుట్టుచున్న, నిమిత్తాని=శకునములను, పశ్యామి=చూచుచున్నానో, వాటిని పట్టి, రావణమ్=రావణుని, నిహత్య=చంపి, జానకీమ్=జనకరాజపుత్రియైన, సీతామ్=సీతను, ఆనయిష్యామి=తీసికొనిరాగలను.

తా. ఇప్పుడు ఏ శకునములు కనబడుచున్నవో వాటిని బట్టి నేను రావణుని సంహరించి సీతను తీసికొనిరాగల నని తలచుచున్నాను. 6

మూ. ఉపరిష్టాద్ధి నయనం స్ఫురమాణమిదం మమ, 7
విజయం సమనుప్రాప్తం శంసతీవ మనోరథమ్.

ప్ర. అ. ఉపరిష్టాత్=పైభాగమునందు, స్ఫురమాణమ్=అదురుచున్న, మమ=నాయొక్క, ఇదమ్=ఈ, నయనమ్=నేత్రము, మనోరథమ్=మనోరథమునకు విషయమైన (కోరబడుచున్న), విజయమ్=విజయమును, సమనుప్రాప్తమ్=వచ్చినదానినిగా, శంసతీవ=చెప్పుచున్నట్లు ఉన్నది.

తా. పైభాగమునందు అదురుచున్న నా నేత్రము నేను కోరుచున్న విజయము లభించినట్లు (లభించ నున్నట్లు) చెప్పుచున్నదా అన్నట్లు ఉన్నది.7

మూ. తతో వానరరాజేన లక్ష్మణేన సుపూజితః, 8
ఉవాచ రామో ధర్మాత్మా పునరప్యర్థకోవిదః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వానరరాజేన=సుగ్రీవునిచేతను, లక్ష్మణేన=లక్ష్మణునిచేతను, సుపూజితః=బాగుగా పూజించబడిన, ధర్మాత్మా=ధర్మాత్ముడైన, అర్థకోవిదః=కార్యములను ఎరిగిన, రామః=రాముడు, పునరపి=మరల, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట సుగ్రీవుడు, లక్ష్మణుడు రాముని మాటలను అంగీకరించి ఆతనిని పూజించిరి. ధర్మాత్ముడు, కార్యములను ఎరిగినవాడు అయిన రాముడు మరల ఇట్లనెను. 8

మూ. అగ్రే యాతు బలస్యాస్య నీలో మార్గమవేక్షితుమ్, 9
వృతః శతసహస్రేణ వానరాణాం తరస్వినామ్.

ప్ర. అ. నీలః=నీలుడు, తరస్వినామ్=బలము గల, వానరాణామ్=వానరులయొక్క, శతసహస్రేణ=లక్షతో, వృతః=కూడినవాడై, మార్గమ్=మార్గమును, అవేక్షితుమ్= చూచుటకు, అస్య=ఈ, బలస్య=సైన్యముయొక్క, అగ్రే=అగ్రమునందు, యాతు= వెళ్లుగాక.

తా. నీలుడు బలవంతులైన లక్షమంది వానరులతో కలిసి, మార్గమును చూచుటకై, ఈ సేనకు ముందు వెళ్లుగాక. 9

మూ. ఫలమూలవతా నీల శీతకాననవారిణా, 10
పథా మధుమతా చాశు సేనాం సేనాపతే నయ.

ప్ర. అ. సేనాపతే=సేనాపతివైన, నీల=నీలుడా! ఫలమూలవతా=ఫలమూలములు కలది, శీతకాననవారిణా=చల్లని అడవులు, ఉదకము కలది,

సేనామ్=సేనను, నయ=నడిపించుము.

తా. సేనాపతివైన ఓ! నీలుడా! ఈ సైన్యమును, ఫలములు, మూలములు(దుంపలు), చల్లని అడవులు, ఉదకము, తేనె ఉన్న మార్గమున శీఘ్రముగా ప్రయాణము చేయించుము. 10

మూ. దూషయేయుర్దురాత్మానః పథి మూలఫలోదకమ్, 11
రాక్షసాః పరిరక్షేథాస్తేభ్యస్త్వం నిత్యముద్యతః.

ప్ర. అ. దురాత్మానః=దురాత్ములైన, రాక్షసాః=రాక్షసులు, పథి=మార్గమునందు, మూలఫలోదకమ్=మూలములను, ఫలములను, ఉదకమును, దూషయేయుః=పాడుచేయుదురు. త్వమ్=నీవు, నిత్యమ్=ఎల్లప్పుడూ, ఉద్యతః=ఉద్యుక్తుడవై (ప్రయత్నశీలుడవై), తేభ్యః=వాళ్లనుండి, పరిరక్షేథాః=రక్షింపుము.

తా. మనము ప్రయాణము చేసే మార్గములో ఉన్న మూల-ఫల-జలములను దురాత్ములైన రాక్షసులు పాడుచేయవచ్చును. అందుచే నీవు జాగర్తతో వాళ్లనుండి మూలాదులను రక్షించుము. 11

మూ. నిమ్నేషు వనదుర్గేషు వనేషు చ వనౌకసః, 12
అభిప్లుత్యాభిపశ్యేయుః పరేషాం నిహితం బలమ్.

ప్ర. అ. వనౌకసః=వానరులు, నిమ్నేషు=పల్లములయందు, వనదుర్గేషు= వనదుర్గములయందు, వనేషు చ=వనములయందు, అభిప్లుత్య=దుమికి, పరేషామ్=శత్రువులయొక్క, నిహితమ్=అక్కడ ఉంచబడిన, బలమ్=సేనను, అభిపశ్యేయుః=చూచెదరుగాక.

తా. వానరులు పల్లపు ప్రదేశములలోను, దుర్గములైన అరణ్యములలోను, వనములలోను ప్రవేశించి అక్కడ ఎవరైనా శత్రుసైనికులు ఉన్నారా అని చూచెదరుగాక. 12

మూ. యత్తు ఫల్గు బలం కించిత్తదత్రైవోపపద్యతామ్, 13
ఏతద్ధి కృత్యం ఘోరం నో విక్రమేణ ప్రయుజ్యతామ్.

ప్ర. అ. ఫల్గు=దుర్బలమైన, యత్ కించిత్=ఏ కొంచెము, బలమ్=సేన ఉన్నదో, తత్=అది, అత్రైవ=ఇక్కడనే, ఉపపద్యతామ్=ఉండుగాక. నః=మన యొక్క, ఏతత్=ఈ, కృత్యమ్=కార్యము, ఘోరం హి=భయంకరమైనదికదా! విక్రమేణ= పరాక్రమముచేత, ప్రయుజ్యతామ్=ప్రయోగించబడుగాక.

తా. బలము లేని సైన్యము కిష్కింధలోనే ఉండిపోవుగాక. ఎందుచేత

పరాక్రమముచేత సాధింపదగినది. 13

మూ. సాగరౌఘనిభం భీమమగ్రానీకం మహాబలాః, 14
కపిసింహాః ప్రకర్షన్తు శతశోఽథ సహస్రశః.

ప్ర. అ. శతశః=వందలకొలది, అథ=మరియు, సహస్రశః=వేలకొలది, మహాబలాః= గొప్ప బలము గల, కపిసింహాః=వానరశ్రేష్ఠులు, సాగరౌఘనిభమ్=సముద్రమునందలి జలసముదాయముతో సమానమైన, భీమమ్=భయంకరమైన, అగ్రానీకమ్=ముందు నడవవలసిన సేనను, ప్రకర్షన్తు=నడిపించెదరుగాక.

తా. మహాబలవంతులైన వానరవీరులు వందలకొలది, వేలకొలది సంఘములుగా ఏర్పడి సముద్రజలసముదాయము వంటి భయంకరమైన, ముందు వెళ్లవలసిన సైన్యమును నడిపింతురు గాక. 14

మూ. గజశ్చ గిరిసంకాశో గవయశ్చ మహాబలః, 15
గవాక్షశ్చాగ్రతో యాతు గవాం దృప్త ఇవర్షభః.

ప్ర. అ. గిరిసంకాశః=పర్వతముతో సమానుడైన, గజశ్చ=గజుడు, మహాబలః=గొప్ప బలము గల, గవయశ్చ=గవయుడు, గవాక్షశ్చ=గవాక్షుడు, దృప్తః=గర్వించిన, ఋషభః=ఎద్దు, గవామ్ ఇవ=గోవుల(ఎద్దుల)ముందు వలె, అగ్రతః=ఎదుట, యాతు=వెళ్లుగాక.

తా. మదించిన ఆబోతు ఎద్దుల మందకు ముందు నడచుచు వెళ్లినట్లు, పర్వతము వంటి గజుడు, మహాబలుడైన గవయుడు, గవాక్షుడు సైన్యము ముందు నడచెదరుగాక. 15

మూ. యాతు వానరవాహిన్యా వానరః ప్లవతాం పతిః, 16
పాలయన్ దక్షిణం పార్శ్వమృషభో వానరర్షభః.

ప్ర. అ. ప్లవతాం పతిః= వానరుల నాయకుడు, వానరర్షభః=వానరశ్రేష్ఠుడు అయిన, ఋషభః వానరః =ఋషభు డను వానరుడు, వానరవాహిన్యాః =వానర సేన యొక్క, దక్షిణమ్= కుడిదైన, పార్శ్వమ్=పార్శ్వమును, పాలయన్=పాలించుచు, యాతు=వెళ్లుగాక.

తా. వానరుల నాయకుడు, వానరశ్రేష్ఠుడూ అయిన ఋషభుడు, వానరసేన కుడి పార్శ్వమును రక్షించుచు వెళ్లుగాక. 16

మూ. గన్ధహస్తీవ దుర్ధర్షస్తరస్వీ గన్ధమాదనః, 17

ప్ర. అ. గన్ధహస్తీవ=మత్తగజము వలె, దుర్ధర్షః=ఎదిరింప శక్యము కాని, తరస్వీ=బలము గల, గన్ధమాదనః=గంధమాదనుడు, వానరవాహిన్యాః=వానరసేన యొక్క, వామమ్=ఎడమదైన, పార్శ్వమ్=పార్శ్వమును, అధిష్ఠితః=అధిష్ఠించిన వాడై, యాతు=వెళ్లుగాక.

తా. మదించిన ఏనుగు వలె ఎదిరింప శక్యము కానివాడు, బలశాలి అయిన గంధమాదనుడు వానరసైన్యము ఎడమ ప్రక్కను అధిష్ఠించి (పాలించుచు) వెళ్లుగాక. 17

మూ. యాస్యామి బలమధ్యేఽహం బలౌఘమభిహర్షయన్. 18
అధిరుహ్య హనూమన్త మైరావత మివేశ్వరః.

ప్ర. అ. అహమ్ =నేను, ఈశ్వరః =దేవేంద్రుడు, ఐరావతమివ = ఐరావతమునువలె, హనూమన్తమ్ = హనుమంతుని, అధిరుహ్య =ఎక్కి, బలౌఘమ్ = సేనాసముదాయమును, అభిహర్షయన్=సంతోషపెట్టుచు, బలమధ్యే= సేన మధ్యయందు, యాస్యామి = వెళ్లగలను.

తా. నేను, దేవేంద్రుడు ఐరావతము నెక్కినట్లు హనుమంతునిమీద ఎక్కి , సేనాసముదాయమునకు ఉత్సాహమును వృద్ధి చేయుచు, సేన మధ్యలో వెళ్లెదను. 18

మూ. అఙ్గదేనైష సంయాతు లక్ష్మణశ్చాన్తకోపమః, 19
సార్వభౌమేన భూతేశో ద్రవిణాధిపతిర్యథా.

ప్ర. అ. అన్తకోపమః = యమునితో సమానుడైన, ఏషః లక్ష్మణశ్చ = ఈ లక్ష్మణుడు, భూతేశః = యక్షుల ప్రభువైన, ద్రవిణాధిపతిః = కుబేరుడు, సార్వభౌమేన యథా = సార్వభౌమ మను ఏనుగు చేత వలె, అఙ్గదేన =అంగదునిచేత, సంయాతు = వెళ్లుగాక.

తా. యక్షుల ప్రభువైన కుబేరుడు సార్వభౌమ మను దిగ్గజమును అధిష్ఠించి నట్లు యమునితో సమానుడైన ఈ లక్ష్మణుడు అంగదుని అధిరోహించి వెళ్లుగాక. 19

మూ. జామ్బవాంశ్చ సుషేణశ్చ వేగదర్శీ చ వానరః, 20
ఋక్షరాజో మహాసత్త్వః కుక్షిం రక్షన్తు తే త్రయః.

ప్ర. అ. ఋక్షరాజః = భల్లూకముల రాజు, మహాసత్త్వః = గొప్ప బలము గలవాడు అయిన, జామ్బవాంశ్చ = జాంబవంతుడు, సుషేణశ్చ=సుషేణుడు,

కుక్షిమ్ = మధ్యభాగమును, రక్షన్తు= రక్షించెదరు గాక.

తా. మహాబలవంతుడు, భల్లూకరాజు అయిన జాంబవంతుడు, సుషేణుడు, వేగవంతుడు ఈ ముగ్గురూ సేనామధ్యభాగమును రక్షించెదరుగాక.

మూ. రాఘవస్య వచః శ్రుత్వా సుగ్రీవో వాహినీపతిః, 21
వ్యాదిదేశ మహావీర్యో వానరాన్వానరర్షభః.

ప్ర. అ. రాఘవస్య =రామునియొక్క, వచః =వచనమును, శ్రుత్వా =విని, వాహినీపతిః= సర్వసేనాప్రభువు, వానరర్షభః = వానరశ్రేష్ఠుడు అయిన, మహావీర్యః =గొప్ప పరాక్రమము గల, సుగ్రీవః = సుగ్రీవుడు, వానరాన్ = వానరులను, వ్యాదిదేశ =ఆజ్ఞాపించెను.

తా. రాముని మాటలు విని, సర్వసేనాధిపతి, మహాపరాక్రమవంతుడు, వానరశ్రేష్ఠుడు అయిన సుగ్రీవుడు వానరులను, రాముడు చెప్పినట్లు చేయుటకు ఆజ్ఞాపించెను. 21

మూ. తే వానరగణాః సర్వే సముత్పత్య మహౌజసః, 22
గుహాభ్యః శిఖరేభ్యశ్చ ఆశు పుప్లువిరే తదా.

ప్ర. అ. తదా= అప్పుడు, మహౌజసః=గొప్ప వేగము గల, సర్వే = సమస్తమైన, తే= ఆ, వానరగణాః = వానరగణములు, సముత్పత్య= ఒక్కుమ్మడిగా లేచి, గుహాభ్యః= గుహలనుండి, శిఖరేభ్యశ్చ=శిఖరములనుండి, ఆశు= శీఘ్రముగా, పుప్లువిరే =ఎగిరిరి.

తా. గొప్ప తేజస్సు గల ఆ వానరు లందరూ ఒక్కుమ్మడిగా లేచి వెంటనే గుహలనుండి, శిఖరములనుండి పైకి ఎగిరిరి. 22

మూ. తతో వానరరాజేన లక్ష్మణేన చ పూజితః, 23
జగామ రామో ధర్మాత్మా ససైన్యో దక్షిణాం దిశమ్.

ప్ర. అ. తతః =అటుపిమ్మట, వానరరాజేన=సుగ్రీవునిచేత, లక్ష్మణేన చ= లక్ష్మణుని చేత, పూజితః =పూజింపబడిన, ధర్మాత్మా = ధర్మాత్ముడైన, రామః = రాముడు, ససైన్యః =సైన్యముతో కూడినవాడై, దక్షిణాం దిశమ్ = దక్షిణదిక్కును గూర్చి, జగామ=వెళ్లెను.

తా. పిమ్మట ధర్మాత్ముడైన రాముడు సుగ్రీవునిచేత, లక్ష్మణునిచేత పూజింపబడుచు దక్షిణదిక్కు వైపు ప్రయాణ మాయెను. 23

మూ. శతైః శతసహస్రైశ్చ కోటిభిశ్చాయుతైరపి, 24
వారణాభైశ్చ హరిభిర్యయౌ పరివృతస్తదా.

ప్ర. అ. తదా=అప్పుడు, వారణాభైః =ఏనుగులవంటి కాంతి గల, శతైః =వందలు, శతసహస్రైః =లక్షలు, కోటిభిశ్చ =కోట్లు, అయుతైరపి=పదివేలు, హరిభిః = వానరులచేత, పరివృతః =పరివృతుడై (చుట్టబడినవాడై) యయౌ=వెళ్లెను.

తా. అప్పుడా రాముడు వందలకొలది, పదివేలకొలది, లక్షలకొలది, కోట్లకొలది ఏనుగుల వంటి వానరులతో కూడినవాడై వెళ్లెను. 24

మూ. తం యాన్తమనుయాన్తి సా మహతీ హరివాహినీ, 25
హృష్టాః ప్రముదితాః సర్వే సుగ్రీవేణాపి పాలితాః.

ప్ర. అ. మహతీ =గొప్పదైన, సా= ఆ, హరివాహినీ = వానరసేన, యాన్తమ్ = వెళ్లుచున్న, తమ్ = ఆతనిని, అనుయాన్తి = అనుసరించి వెళ్లుచున్నదిగా(ఉండెను). సుగ్రీవేణ = సుగ్రీవునిచేత, పాలితాః = పాలించబడిన ఆ వానరులు, సర్వే =అందరూ, హృష్టాః=సంతోషించినవారై, ప్రముదితాః =చాల సంతోషించుచున్నవారై (ఉండిరి.)

తా. విశాలమైన ఆ వానరసేన ముందు వెళ్లుచున్న ఆ రాముని అనుసరించి వెళ్లెను. సుగ్రీవునిచేత పాలింపబడిన ఆ వానరు లందరు ఉత్సాహవంతులై చాల సంతోషించుచుండిరి. 25

మూ. ఆప్లవన్తః ప్లవన్తశ్చ గర్జన్తశ్చ ప్లవంగమాః, 26
క్ష్వేళన్తో వినదన్తశ్చ జగ్ముర్వై దక్షిణాం దిశమ్.

ప్ర. అ. ప్లవంగమాః =వానరులు, ప్లవన్తః = ఎగురుచు, ఆప్లవన్తః = మండలాకారముగా ఎగురుచు, గర్జన్తశ్చ = గర్జించుచు, క్ష్వేళన్తః =సింహనాదము చేయుచు, వినదన్తశ్చ = అరచుచు, దక్షిణాం దిశమ్ = దక్షిణదిక్కును గూర్చి, జగ్ముః వై = వెళ్లిరి.

తా. ఆ వానరులు ఎగురుచు, మండలాకారముగా ఎగురుచు, గర్జించుచు, సింహనాదములు చేయుచు, అరచుచు దక్షిణము వైపు వెళ్లిరి. 26

మూ. భక్షయన్తః సుగన్ధీని మధూని చ ఫలాని చ, 27
ఉద్వహన్తో మహావృక్షాన్ మఞ్జరీపుఞ్జధారిణః.

ప్ర. అ. సుగన్ధీని = మంచి వాసన గల, మధూని=తేనెలను, ఫలాని చ= ఫలములను, భక్షయన్తః =భక్షించుచు, మఞ్జరీపుఞ్జధారిణః =గుత్తుల సముదాయములను ధరించుచున్న, మహావృక్షాన్ = మహావృక్షములను, ఉద్వహన్తః =మోయుచు(వెళ్లిరి).

గుత్తుల సముదాయములతో నిండిన పెద్ద వృక్షములను మోయుచు వెళ్లిరి.27

మూ. అన్యోన్యం సహసా దృప్తా నిర్వహన్తి క్షిపన్తి చ, 28
పతన్తశ్చోత్పతన్త్యన్యే పాతయన్త్యపరే పరాన్.

ప్ర.అ. దృప్తాః =గర్వించిన ఆ వానరులు, అన్యోన్యమ్ = పరస్పరము, నిర్వహన్తి = పైకి ఎత్తి మోయుచున్నారు; సహసా = వెంటనే, క్షిపన్తి = క్రిందికి విసిరవేయుచున్నారు. అన్యే = కొందరు, పతన్తః చ=క్రిందికి దుముకుచు, ఉత్పతన్తి= ఎగురుచున్నారు. అపరే=మరి కొందరు, పరాన్ =ఇతరులను, పాతయన్తి=పడవేయుచున్నారు.

తా. గర్వించిన కొందరు వానరులు పరస్పరము పైకి ఎత్తి క్రిందికి పడవేయుచుండిరి. కొందరు క్రిందికి దుమికి పైకి ఎగురుచుండిరి. మరికొందరు ఇతరులను క్రిందికి పడద్రోయుచుండిరి. 28

మూ. రావణో నో నిహన్తవ్యః సర్వే చ రజనీచరాః, 29
ఇతి గర్జన్తి హరయో రాఘవస్య సమీపతః.

ప్ర. అ. నః = మనకు, రావణః = రావణుడు, నిహన్తవ్యః = చంపదగినవాడు. సర్వే =సమస్తమైన, రజనీచరాశ్చ = రాక్షసులు కూడ (చంప దగినవారు). ఇతి =అని, హరయః =వానరులు, రాఘవస్య =రామునియొక్క, సమీపతః = సమీపమునందు, గర్జన్తి =గర్జించుచున్నారు.

తా. రామునకు దగ్గరగా ఉన్న వానరులు మనము రావణుని, సమస్తమైన రాక్షసులను చంపవలెను అని గర్జించుచుండిరి. 29

మూ. పురస్తాదృషభో నీలో వీరః కుముద ఏవ చ, 30
పన్థానం శోధయన్తి స్మ వానరైర్బహుభిః సహ.

ప్ర. అ. ఋషభః =ఋషభుడు, నీలః = నీలుడు, వీరః = వీరుడైన, కుముద ఏవ చ= కుముదుడు, బహుభిః =అనేకులైన, వానరైః = వానరులతో కూడ, పురస్తాత్= ముందు, పన్థానమ్ = మార్గమును, శోధయన్తి స్మ =శోధించుచుండిరి.

తా. ఋషభుడు, నీలుడు, వీరుడైన కుముదుడు వారందరు వానరులతో కలిసి ముందు నడచుచు సైన్యము వచ్చే మార్గమును బాగుచేయుచుండిరి.30

మూ. మధ్యే తు రాజా సుగ్రీవో రామో లక్ష్మణ ఏవ చ, 31
బలిభిర్బహుభి ర్భీమైర్వృతాః శత్రునిబర్హణాః.

సుగ్రీవుడు, రామః = రాముడు, లక్ష్మణ ఏవ చ= లక్ష్మణుడు, బలిభిః = బలముగల, భీమైః = భయంకరులైన, బహుభిః = చాలమంది వానరులతో, వృతాః = కూడినవారై, శత్రునిబర్హణాః = శత్రువులను సంహరింపనున్నవారై (వెళ్లిరి).

తా. శత్రుసంహారకులైన వానరరాజైన సుగ్రీవుడు, రాముడు, లక్ష్మణుడు బలవంతులు, భయంకరులు అయిన వానరులతో కూడి సేనామధ్యమునందు ప్రయాణము చేసిరి. 31

మూ. హరిః శతబలిర్వీరః కోటిభిర్దశభిర్వృతః, 32
సర్వామేకో హ్యవష్టభ్య రరక్ష హరివాహినీమ్.

ప్ర. అ. దశభిః =పది, కోటిభిః = కోటులతో, వృతః= కూడిన, వీరః = వీరుడైన, శతబలిః = శతబలి అను, హరిః = వానరుడు, ఏకః =ఒక్కడే, సర్వామ్ = సమస్తమైన, హరివాహినీమ్ = వానరసేనను, అవష్టభ్య =అధిష్ఠించి, రరక్ష = రక్షించెను.

తా. పదికోట్ల వానరులతో కూడిన వీరుడైన శతబలి ఒక్కడే వానరసైన్యము నంతను అధిష్ఠించి రక్షించుచుండెను. 32

మూ. కోటీశతపరీవారః కేసరీ పనసో గజః, 33
అర్కశ్చ బహుభిః పార్శ్వమేకం తస్యాభిరక్షతి.

ప్ర. అ. కోటీశతపరీవారః =నూరు కోట్ల పరివారము గల, కేసరీ=కేసరి, పనసః = పనసుడు, గజః =గజుడు, బహుభిః =అనేక వానరులతో కూడిన, అర్కశ్చ =అర్కుడు, తస్య= దానియొక్క, ఏకమ్ =ఒక, పార్శ్వమ్ = పార్శ్వమును, అభిరక్షతి=రక్షించుచున్నాడు.

తా. నూరు కోట్ల పరివారము గల కేసరి, పనసుడు, గజుడు, చాలమంది వానరులతో కూడిన అర్కుడు ఒక సైన్యపార్శ్వమును రక్షించుచుండిరి.

మూ. సుషేణో జామ్బవాంశ్చైవ ఋక్షైర్బహుభిరావృతౌ, 34
సుగ్రీవం పురతః కృత్వా జఘనం సంరరక్షతుః.

ప్ర. అ. సుషేణః = సుషేణుడు, జామ్బవాంశ్చైవ=జాంబవంతుడు, బహుభిః = అనేకులైన, ఋక్షైః =భల్లూకములతో, ఆవృతౌ =ఆవరించబడినవారై, సుగ్రీవమ్ = సుగ్రీవుని, పురతః =ముందు, కృత్వా = ఉంచుకొని, జఘనమ్

తా. అనేకభల్లూకములతో కూడిన సుషేణజాంబవంతులు సుగ్రీవుని ఎదుట ఉంచుకొని సైన్యము వెనుకభాగమును రక్షించుచుండిరి. 34

మూ. తేషాం సేనాపతిర్వీరో నీలో వానరపుఙ్గవః, 35
సంయతశ్చరతాం శ్రేష్ఠస్తద్బలం పర్యపాలయత్.

ప్ర. అ. తేషామ్ =వారియొక్క, సేనాపతిః =సేనాపతి, వీరః =వీరుడు, వానరపుఙ్గవః =వానరశ్రేష్ఠుడు, సంయతః = ఆత్మసంయమనము కలవాడు, చరతామ్= సంచరించువారిలో, శ్రేష్ఠః =శ్రేష్ఠుడు అయిన, నీలః=నీలుడు, తత్ =ఆ, బలమ్ = సేనను, పర్యపాలయత్ =పాలించెను.

తా. ఆ వానరుల సేనాపతి, వీరుడు, వానరశ్రేష్ఠుడు, నియమవంతుడు, ప్రాణులలో శ్రేష్ఠుడు అయిన నీలుడు సైన్యమును పర్యవేక్షించుచు పాలించుచుండెను. 35

మూ. వలీముఖః ప్రజఙ్ఘశ్చ జమ్భోఽథ రభసః కపిః, 36
సర్వతశ్చ యయుర్వీరాస్త్వరయన్తః ప్లవఙ్గమాన్.

ప్ర. అ. వీరాః= వీరులైన, వలీముఖః=వలీముఖుడు, ప్రజఙ్ఘశ్చ =ప్రజంఘుడు, జమ్భః =జంభుడు, అథ=మరియు, కపిః =వానరుడైన, రభసః = రభసుడు, ప్లవఙ్గమాన్ =వానరులను, త్వరయన్తః =తొందరపెట్టుచున్నవారై, సర్వతః = అన్ని వైపులా, యయుః = వెళ్లిరి.

తా. వలీముఖుడు, ప్రజంఘుడు, జంభుడు, రభసుడు, ఈ వీరులందరు నాల్గుప్రక్కలా తిరుగుచు, వానరులను తొందరపెట్టుచు వెళ్లిరి. 36

మూ. ఏవం తే హరిశార్దూలా గచ్ఛన్తో బలదర్పితాః, 37
అపశ్యన్త గిరిశ్రేష్ఠం సహ్యం గిరిశతాయుతమ్.
సరాంసి చ సుఫుల్లాని తటాకాని వరాణి చ. 38

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, గచ్ఛన్తః =వెళ్లుచున్న, బలదర్పితాః = బలముచే గర్వించిన, తే = ఆ, హరిశార్దూలాః = వానరశ్రేష్ఠులు, గిరశతాయుతమ్ = అనేక చిన్నపర్వతములతో కూడిన, గిరిశ్రేష్ఠమ్ = పర్వతశ్రేష్ఠమైన, సహ్యమ్ = సహ్యపర్వతమును, సుఫుల్లాని = బాగా వికసించిన, సరాంసి = సరస్సులను, వరాణి = శ్రేష్ఠములైన, తటాకాని చ = చెరువులను, అపశ్యన్త = చూచిరి.

తా. బలముచేత గర్వించిన ఆ వానరశ్రేష్ఠులు ఈ విధముగా వెళ్లుచు, అనేకమైన చిన్న పర్వతములతో కూడిన, పర్వతశ్రేష్ఠమైన సహ్యపర్వతమును,

(చిన్నది తటాకము. పెద్దది సరస్సు) 37, 38

మూ. రామస్య శాసనం జ్ఞాత్వా భీమకోపస్య భీతవత్,
వర్జయన్నగరాభ్యాశాంస్తథా జనపదానపి. 39

సాగరౌఘనిభం భీమం తద్వానరబలం మహత్,
నిఃససర్ప మహాఘోరం భీమఘోషమివార్ణవమ్. 40

ప్ర. అ. సాగరౌఘనిభమ్ = సముద్రజలసముదాయముతో సమానమైన, భీమమ్= భయంకరమైన, మహత్ = గొప్పదైన, తత్ =ఆ, వానరబలమ్ = వానరసైన్యము, భీమకోపస్య = భయంకరమైన కోపము గల, రామస్య = రామునియొక్క, శాసనమ్ =ఆజ్ఞను, జ్ఞాత్వా = తెలిసికొని, భీతవత్ = భయపడినదై, నగరాభ్యాశాన్ = నగరసమీపప్రాంతములను, తథా =మరియు, జనపదానపి = గ్రామములను, వర్జయత్ = వర్జించుచు (దూరముగా విడచుచు), మహాఘోరమ్= చాల భయంకరము, మహాఘోషమ్ = గొప్ప ధ్వని గల, అర్ణవమ్ ఇవ = సముద్రము వలె, నిఃససర్ప= ప్రయాణము చేసెను.

తా. సముద్రజలసముదాయము వలె భయంకరముగా ఉన్న ఆ గొప్ప వానరసైన్యము, భయంకరమైన కోపము గల రాముని ఆజ్ఞను స్మరించుచు, భయపడి, నగర సమీపప్రాంతములను, గ్రామములను పరిహరించుచు చాల భయంకరము, భయంకరమైన ధ్వని గలదీ అయిన సముద్రము వలె ప్రయాణము చేసెను. 39, 40

మూ. తస్య దాశరథేః పార్శ్వే శూరాస్తే కపికుఞ్జరాః,
తూర్ణమాపుప్లువుః సర్వే సదశ్వా ఇవ చోదితాః. 41

ప్ర. అ. శూరాః = శూరులైన, తే = ఆ, సర్వే = సమస్తమైన, కపికుఞ్జరాః = వానరశ్రేష్ఠులు, తస్య = ఆ, దాశరథేః = రామునియొక్క, పార్శ్వే = పార్శ్వమునందు, చోదితాః = తోలబడిన, సదశ్వాః ఇవ = ఉత్తమాశ్వముల వలె, తూర్ణమ్ = శీఘ్రముగా, ఆపుప్లువుః = ఎగిరిరి.

తా. శూరులైన ఆ వానరశ్రేష్ఠు లందరూ, తోలిన ఉత్తమాశ్వముల వలె రాముని ప్రక్క శీఘ్రముగా ఎగురుచు వెళ్లిరి. 41

మూ. కపిభ్యాముహ్యమానౌ తౌ శుశుభాతే నరర్షభౌ,
మహద్భ్యామివ సంస్పృష్టౌ గ్రహాభ్యాం చన్ద్రభాస్కరౌ. 42

ప్ర. అ. కపిభ్యామ్= ఇద్దరు వానరులచేత, ఉహ్యమానౌ =

గ్రహాభ్యామ్ = గ్రహములచేత, సంస్పృష్టౌ = స్పృశింపబడిన, చన్ద్రభాస్కరౌ ఇవ = చంద్రసూర్యులు వలె, శుశుభాతే = ప్రకాశించిరి.

తా. హనుమదంగదుల భుజముల నెక్కి వెళ్లుచున్న ఆ రామలక్ష్మణులు రెండు పెద్ద గ్రహములతో కూడిన సూర్యచంద్రుల వలె ప్రకాశించిరి. 42

మూ. తతో వానరరాజేన లక్ష్మణేన సుపూజితః,
జగామ రామో ధర్మాత్మా ససైన్యో దక్షిణాం దిశమ్. 43

ప్ర. అ. తా. 23 వ శ్లోకము చూదుడు.

మూ. తమఙ్గదగతో రామం లక్ష్మణః శుభయా గిరా,
ఉవాచ పరిపూర్ణార్థం పూర్ణార్థప్రతిభానవాన్. 44

ప్ర. అ. అఙ్గదగతః = అంగదునిపై ఉన్న, పూర్ణార్థప్రతిభానవాన్ = పూర్ణమైన అర్థస్ఫూర్తి గల, లక్ష్మణః = లక్ష్మణుడు, శుభయా = శుభమైన, గిరా= వాక్కుతో, తం రామమ్ = ఆ రాముని గూర్చి, పరిపూర్ణార్థమ్=పరిపూర్ణమైన అర్థము గలుగునట్లుగా, ఉవాచ = పలికెను.

తా. పరిపూర్ణమైన అర్థజ్ఞానము గల లక్ష్మణుడు, అంగదుని భుజముపై కూర్చుండి ప్రయాణము చేయుచు, పరిపూర్ణమైన అర్థము కలుగునట్లు రామునితో శుభకరమైన మాటలు పలికెను. 44

మూ. హృతామవాప్య వైదేహీం క్షిప్రం హత్వా చ రావణమ్,
సమృద్ధార్థః సమృద్ధార్థామయోధ్యాం ప్రతియాస్యసి. 45

ప్ర. అ. రావణమ్ = రావణుని, క్షిప్రమ్ = శీఘ్రముగా, హత్వా =చంపి, హృతామ్ =అపహరింపబడిన, వైదేహీమ్ = సీతను, అవాప్య చ = పొంది, సమృద్ధార్థః = పూర్తియైన కార్యము కలవాడవై, సమృద్ధార్థామ్ = సమృద్ధముగా ఉన్న ధనము గల, అయోధ్యామ్ = అయోధ్యను గూర్చి, ప్రతియాస్యసి = వెళ్లగలవు.

తా. (నీవు) రావణుని శీఘ్రముగా సంహరించి, వానిచేత అపహరించబడిన సీతను పొంది, కృతకృత్యుడవై, ఐశ్వర్యసమృద్ధమైన అయోధ్యకు వెళ్లగలవు. 45

మూ. మహాన్తి చ నిమిత్తాని దివి భూమౌ చ రాఘవ,
శుభాని తవ పశ్యామి సర్వాణ్యేవార్థసిద్ధయే, 46
అనువాతి శివో వాయుః సేనాం మృదుహితః సుఖః.

యందును, మహాన్తి=గొప్ప, నిమిత్తాని=శకునములను, తవ = నీయొక్క, అర్థసిద్ధయే = కార్యసిద్ధికొరకు, సర్వాణి = సమస్తమైన, శుభాన్యేవ = శుభములనే, పశ్యామి = చూచుచున్నాను. శివః = మంగళకరము, హృదుహితః = మృదువు హితము , సుఖః = సుఖకరమూ అయిన, వాయుః = వాయువు, సేనామ్=సేనను, అనువాతి=అనుసరించి వీచుచున్నది.

తా. నీ కార్యసిద్ధిని సూచించు అన్ని శుభశకునములు కనబడుచున్నవి. మంగళకరము, మృదువు, హితము, సుఖకరము అయిన వాయువు సేనకు అనుకూలముగా (సేన ఏ వైపునకు వెళ్లుచున్నదో ఆ వైపునకే) వీచుచున్నది.

మూ. పూర్ణవల్గుస్వరాశ్చేమే ప్రవదన్తి మృగద్విజాః, 47
ప్రసన్నాశ్చ దిశః సర్వా విమలశ్చ దివాకరః.

ప్ర. అ. ఏతే= ఈ, మృగద్విజాః =మృగములు, పక్షులు, పూర్ణవల్గుస్వరాః = పూర్ణము మధురము అయిన స్వరము గలవై, ప్రవదన్తి = పలుకుచున్నవి. సర్వాః = సమస్తమైన , దిశశ్చ = దిక్కులు కూడ, ప్రసన్నాః = నిర్మలములైనవి. దివాకరశ్చ = సూర్యుడు కూడ, విమలః = స్వచ్ఛముగా ఉన్నాడు.

తా. ఈ మృగములు పక్షులు కూడ పూర్ణము మధురమూ అయిన స్వరముతో ధ్వని చేయుచున్నవి. దిక్కు లన్నీ ప్రసన్నములుగా ఉన్నవి. సూర్యుడు నిర్మలముగా ఉన్నాడు. 47

మూ. ఉశనా చ ప్రసన్నార్చిరను త్వాం భార్గవో గతః, 48
బ్రహ్మరాశిర్విశుద్ధశ్చ శుద్ధాశ్చ పరమర్షయః,
అర్చిష్మన్తః ప్రకాశన్తే ధ్రువం సర్వే ప్రదక్షిణమ్. 49

ప్ర. అ. భార్గవః = భృగుమహర్షి పుత్రుడైన, ఉశనా చ= శుక్రుడు కూడ, ప్రసన్నార్చిః =ప్రసన్నమైన కాంతి కలవాడై, త్వామ్ = నిన్ను, అనుగతః = అనుసరించినాడు. బ్రహ్మరాశిః = సప్తర్షిమండలము గల ధ్రువుడు, విశుద్ధః = పరిశుద్ధముగా ఉన్నాడు. సర్వే = సమస్తమైన, పరమర్షయః = మహర్షులు, శుద్ధాః = పరిశుద్ధులై, అర్చిష్మన్తః = కాంతి గలవారై, ధ్రువమ్ = ధ్రువుని, ప్రదక్షిణమ్ = ప్రదక్షిణముగా, ప్రకాశన్తే = ప్రకాశించుచున్నారు.

తా. భృగుమహర్షి పుత్రుడైన శుక్రుడు ప్రసన్నమైన కాంతితో నీకు అనుకూలముగా ఉన్నాడు. సప్తర్షిమండలముతో కూడిన ధ్రువుడు పరిశుద్ధముగా ఉన్నాడు. సప్తర్షులు అందరూ కూడ పరిశుద్ధులై, కాంతిమంతులై ధ్రువునికి ప్రదక్షిణముగా సంచరించుచు ప్రకాశించుచున్నారు. 48,49

మూ. త్రిశఙ్కుర్విమలో భాతి రాజర్షిః సపురోహితః,
పితామహః పురోఽస్మాకమిక్ష్వాకూణాం మహాత్మనామ్. 50

ప్ర. అ. అస్మాకమ్=మనయొక్క, పితామహః=పితామహుడు, మహాత్మనామ్= మహాత్ములైన, ఇక్ష్వాకూణామ్=ఇక్ష్వాకువంశీయులకు సంబంధించినవాడు, రాజర్షిః=రాజర్షి అయిన, త్రిశఙ్కుః=త్రిశంకువు, విమలః=స్వచ్ఛమైనవాడై, పురః=ఎదుట, సపురోహితః= పురోహితునితో కూడినవాడై, భాతి=ప్రకాశించుచున్నాడు.

తా. మహాత్ములైన ఇక్ష్వాకువంశీయుల వంశమునందు జన్మించినవాడూ, మన ముత్తాత, రాజర్షి అయిన త్రిశంకువు, ఎదుట, పురోహితుడైన విశ్వామిత్రునితో ప్రకాశించుచున్నాడు. 50

మూ. విమలే చ ప్రకాశేతే విశాఖే నిరుపద్రవే, 51
నక్షత్రం పరమస్మాకమిక్ష్వాకూణాం మహాత్మనామ్.

ప్ర. అ. విమలే=నిర్మలములైన, విశాఖే=విశాఖానక్షత్రములు(విశాఖానక్షత్రములో రెండు చుక్క లుండును గాన ద్వివచనము) నిరుపద్రవే=ఉపద్రవము లేనివై, ప్రకాశేతే=ప్రకాశించుచున్నవి. మహాత్మనామ్=మహాత్ములైన, అస్మాకమ్=మనయొక్క, ఇక్ష్వాకూణామ్= ఇక్ష్వాకువంశీయులైనవారియొక్క, పరమ్=శ్రేష్ఠమైన, నక్షత్రమ్=నక్షత్రము.

తా. విశాఖానక్షత్రములు ఉపద్రవ మేమీ (దుష్టగ్రహసంబంధాదికము) లేనివై నిర్మలములై ప్రకాశించుచున్నవి. ఇది మహాత్ములైన మన ఇక్ష్వాకువంశీయుల నక్షత్రము. 51

మూ. నైర్ఋతం నైర్ఋతానాం చ నక్షత్రమభిపీడ్యతే, 52
మూలో మూలవతా స్పృష్టో ధూప్యతే ధూమకేతునా.

ప్ర. అ. నైర్ఋతానామ్=రాక్షసులయొక్క, నక్షత్రమ్=నక్షత్రమైన, నైర్ఋతమ్= మూలనక్షత్రము, అభిపీడ్యతే=పీడింపబడుచున్నది. మూలవతా=మూలము గల, ధూమకేతునా= ధూమకేతువుచేత(తోకచుక్కచేత), స్పృష్టః=స్పృశింపబడినదై, మూలః=మూలనక్షత్రము, ధూప్యతే=తపింపచేయబడుచున్నది.

తా. నిర్ఋతి దేవతగా గల, రాక్షసనక్షత్రమైన మూలనక్షత్రము పీడింపబడుచున్నది. మొదలుగల (అనగా స్తంభాకారముగా ఉన్న) తోకచుక్క స్పృశించుటచే మూలనక్షత్రము తపింపచేయబడుచున్నది. 52

మూ. సర్వం చైతద్వినాశాయ రాక్షసానాముపస్థితమ్, 53
కాలే కాలగృహీతానాం నక్షత్రం గ్రహపీడితమ్.

ప్ర. అ. ఏతత్=ఇది, సర్వమ్=అంతా, రాక్షసానామ్=రాక్షసులయొక్క, వినాశాయ=వినాశముకొరకు, ఉపస్థితమ్=వచ్చినది. కాలగృహీతానామ్=మృత్యువుచేత గ్రహింపబడినవారియొక్క, నక్షత్రమ్=నక్షత్రము, కాలే=కాలమునందు, గ్రహపీడితమ్= గ్రహముచేత పీడింపబడినది అగును.

తా. మృత్యువు ఆసన్నమైనవారి నక్షత్రము గ్రహముచేత పీడించబడును కదా ! అందుచేత ఇది అంతా రాక్షసుల వినాశమునకే వచ్చినది.

వి. మిట్టమధ్యాహ్నములో లక్ష్మణునకు నక్షత్రములు కనబడుట అసంభావ్యము. అందుచేత ఈ ఐదారు శ్లోకాలు ప్రక్షిప్తములై ఉండును లేదా లక్ష్మణుడు ఊహించి చెప్పుచున్నాడని ఎట్లో సమర్థించుకొనవలెను. 53

మూ. ప్రసన్నాః సురసాశ్చాపో వనాని ఫలవన్తి చ,
ప్రవాన్తి నాధికా గన్ధా యథర్తుకుసుమా ద్రుమాః. 54

ప్ర.అ. ఆపః=ఉదకములు, ప్రసన్నాః=ప్రసన్నముగా ఉన్నవి. సురసాశ్చ=మంచి రుచి గలవి. వనాని=వనములు, ఫలవన్తి చ=ఫలములు గలవి. గన్ధాః=గంధము గల వాయువులు, అధికాః=అధికములై, న ప్రవాన్తి=వీచుటలేదు. ద్రుమాః=వృక్షములు, యథర్తుకుసుమాః=ఋతువులను అనుసరించి పుష్పములు గలవి.

తా. జలములు నిర్మలములుగా నున్నవి. వాటి రుచి బాగున్నది. వనములు ఫలములతో నిండినవి. గంధముతో నిండిన వాయువులు మందముగా వీచుచున్నవి. వృక్షములు ఋతువుల ప్రకారము పుష్పించినవి. 54

మూ. వ్యూఢాని కపిసైన్యాని ప్రకాశన్తేఽధికం ప్రభో,
దేవానామివ సైన్యాని సంగ్రామే తారకామయే, 55
ఏవమార్య సమీక్ష్యైతత్ ప్రీతో భవితుమర్హసి.

ప్ర. అ. ప్రభో = ఓ! ప్రభూ!, వ్యూఢాని = వ్యూహములుగా ఏర్పడిన, కపిసైన్యాని = వానరసైన్యములు, తారకామయే = తారకుని వధ జరిగిన, సంగ్రామే = యుద్ధమునందు, దేవానామ్ = దేవతలయొక్క, సైన్యానీవ = సైన్యములువలె, అధికమ్ = అధికముగా, ప్రకాశన్తే = ప్రకాశించుచున్నవి. ఆర్య = ఓ! పూజ్యుడా!, ఏవమ్ =ఇట్లు, ఏతత్=దీనిని, సమీక్ష్య = చూచి, ప్రీతః

తా. ఓ! ప్రభూ! వ్యూహములుగా ఏర్పడిన ఈ కపిసైన్యాలు తారకాసురుని సంహారసమయమునందు దేవతల సైన్యములు వలె అధికముగా ప్రకాశించుచున్నవి. ఆర్యా! ఈ విధముగా ఉన్న ఈ శుభశకునములను చూచి నీవు సంతోషము పొందుము. 55

మూ. ఇతి భ్రాతరమాశ్వాస్య హృష్టః సౌమిత్రిరబ్రవీత్, 56
అథావృత్య మహీం కృత్స్నాం జగామ హరివాహినీ ,
ఋక్షవానరశార్దూలైర్నఖదంష్ట్రాయుధై రపి. 57

ప్ర. అ. హృష్టః = సంతోషించిన, సౌమిత్రిః = లక్ష్మణుడు, భ్రాతరమ్ = సోదరుని, ఆశ్వాస్య = ఓదార్చి, ఇతి = ఇట్లు, అబ్రవీత్ = పలికెను. అథ = అటుపిమ్మట, హరివాహినీ = వానరసేన, నఖదంష్ట్రాయుధైః = గోళ్లు, కోరలు ఆయుధములుగా కల, ఋక్షవానరశార్దూలైః = శ్రేష్ఠులైన భల్లూకములతోను వానరులతోను, కృత్స్నామ్= సమస్తమైన, మహీమ్ = భూమిని, ఆవృత్య = కప్పి, జగామ = వెళ్ళెను.

తా. సంతోషించిన లక్ష్మణుడు సోదరుని ఓదార్చుచు పైవిధముగా పలికెను. అప్పుడు వానరసేన గోళ్ళు, కోరలు ఆయుధములుగా గల శ్రేష్ఠములైన భల్లూకములచేతను, వానరులచేతను భూమినంతను కప్పివేయుచు ప్రయాణము చేసెను. 56, 57

మూ. కరాగ్రైశ్చరణాగ్రైశ్చ వానరై రుద్ధతం రజః,
భీమమన్తర్దధే లోకం నివార్య సవితుః ప్రభామ్, 58
సపర్వతవనాకాశం దక్షిణాం హరివాహినీ,
ఛాదయన్తీ యయౌ భీమా ద్యామివామ్బుదసంతతిః. 59

ప్ర. అ. వానరైః = వానరులచేత, కరాగ్రైః = హస్తాగ్రములచేత, చరణాగ్రైశ్చ=పాదాగ్రములచేత, ఉద్ధతమ్ = ఎగురగొట్టబడిన, భీమమ్ = భయంకరమైన, రజః = పరాగము, సవితుః = సూర్యునియొక్క, ప్రభామ్ = కాంతిని, నివార్య = నివారించి, సపర్వతవనాకాశమ్ = పర్వతములతోను,వనముల తోను, ఆకాశముతోను కూడిన, లోకమ్ = లోకమును, అన్తర్దధే = కప్పివేసెను. భీమా =భయంకరమైన, హరివాహినీ = వానరసేన, అమ్బుదసంతతిః = మేఘసముదాయము, ద్యామివ = ఆకాశమునువలె, దక్షిణామ్ = దక్షిణదిక్కును, ఛాదయన్తీ = కప్పుచున్నదై, యయౌ = వెళ్ళెను.

తా. వానరులు హస్తాగ్రములచేత, పాదాగ్రములచేత ఎగురగొట్టిన

అరణ్యములతోను, ఆకాశముతోను గూడిన లోకమును కప్పివేసెను. భయంకరమైన ఆ సేన, మేఘసముదాయము ఆకాశమును కప్పినట్లు దక్షిణదిక్కును కప్పుచు వెళ్ళెను. 58.59

మూ. ఉత్తరన్త్యాశ్చ సేనాయాః సతతం బహుయోజనమ్,
నదీస్రోతాంసి సర్వాణి సస్యన్దుర్విపరీతవత్. 60

ప్ర. అ. సతతమ్=అవిచ్ఛిన్నముగా, సేనాయాః=సేన, ఉత్తరన్త్యాః=దాటుచుండగా, నదీస్రోతాంసి=నదీప్రవాహములు, బహుయోజనమ్=చాల యోజనముల దూరము, విపరీతవత్= విపరీతముగా, సస్యన్దుః=ప్రవహించినవి.

తా. సేన అవిచ్ఛిన్నముగా నదులలో దిగి వాటిని దాటుచున్నప్పుడు అవి అనేకయోజనముల దూరము వెనుకకు ప్రవహించినవి. 60

మూ. సరాంసి విమలామ్భాంసి ద్రుమాకీర్ణాంశ్చ పర్వతాన్,
సమాన్ భూమిప్రదేశాంశ్చ వనాని ఫలవన్తి చ. 61
మధ్యేన చ సమన్తాచ్చ తిర్యక్చాథ సమావిశత్.

ప్ర. అ. మహతీ=గొప్పదైన, చమూః=సేన, విమలామ్భాంసి=స్వచ్ఛమైన ఉదకము గల, సరాంసి=సరస్సులను, ద్రుమాకీర్ణాన్=వృక్షములతో నిండిన, పర్వతాంశ్చ=పర్వతములను, సమాన్=సమములైన, భూమిప్రదేశాంశ్చ=భూముల ప్రదేశములను, ఫలవన్తి=ఫలములు గల, వనాని చ =వనములను, సా=ఆ సేన, మధ్యేన=మధ్యభాగముచేతను, సమన్తాత్= నలువైపుల, తిర్యక్=అడ్డముగాను, అధశ్చ=క్రింద, అవిశత్=ప్రవేశించెను.

తా. ఆ సేన నిర్మలమైన ఉదకము గల సరస్సులు, వృక్షములతో నిండిన పర్వతములు, సమమైన ప్రదేశములు, ఫలములతో నిండిన వనములు వీటి నన్నింటిని మధ్యభాగములందు, నలువైపులనుండి, అడ్డముగాను, క్రింది భాగమునుండి ప్రవేశించినవి. 61

మూ. సమావృత్య మహీం కృత్స్నాం జగామ మహతీ చమూః. 62
తే హృష్టవదనాః సర్వే జగ్ముర్మారుతరంహసః.

ప్ర. అ. మహతీ=గొప్పదైన, చమూః=సేన, కృత్స్నామ్=సమస్తమైన, మహీమ్= భూమిని, సమావృత్య=కప్పి, జగామ=వెళ్లెను. మారుతరంహసః=వాయువువంటి వేగము గల, తే సర్వే=వాళ్ళందరూ, హృష్టవదనాః=సంతోషించిన ముఖములు గలవారై, జగ్ముః= వెళ్లిరి.

వాయువుతో సమానమైన వేగము గల ఆ వానరు లందరూ సంతోషించిన ముఖములతో వెళ్లిరి. 62

మూ. హరయో రాఘవస్యార్థే సమారోపితవిక్రమాః, 63
హర్షం వీర్యం బలోద్రేకాద్దర్శయన్తః పరస్పరమ్,
యౌవనోత్సేకజాద్దర్పాద్వివిధాంశ్చక్రురధ్వని. 64

ప్ర. అ. రాఘవస్యార్థే=రామునికొరకై, సమారోపితవిక్రమాః=ఆరోపించుకొనబడిన పరాక్రమము గల, హరయః=వానరులు, బలోద్రేకాత్=బలాధిక్యమువలన, హర్షమ్= సంతోషమును, వీర్యమ్=పరాక్రమమును, పరస్పరమ్=పరస్పరము, దర్శయన్తః= చూపించుకొనుచు, అధ్వని=మార్గమునందు, యౌవనోత్సేకజాత్=యౌవనాధిక్యమువలన కలిగిన, దర్పాత్=దర్పమువలన, వివిధాన్=అనేకవిధములైన వ్యవహారములను, చక్రుః=చేసిరి.

తా. రామకార్యసాధనము నిమిత్తము ఆ వానరులు సహజముగా లేని బలమును కూడ తెచ్చి పెట్టికొనుచు, బలాధిక్యమువలన, పరస్పరము సంతోషమును, వీర్యమును చూపుచు, యౌవనోద్రేకమువలన కలిగిన గర్వముతో మార్గమునందు అనేకచేష్టలు చేసిరి. 63, 64

మూ. తత్ర కేచిద్ద్రుతం జగ్మురుత్పేతుశ్చ తథాపరే,
కేచిత్కిలకిలాం చక్రుర్వానరా వనగోచరాః. 65

ప్ర. అ. తత్ర=అక్కడ, వనగోచరాః=వనవాసులైన, కేచిత్=కొందరు, వానరాః= వానరులు, ద్రుతమ్=శీఘ్రముగా, జగ్ముః=వెళ్లిరి. తథా=అట్లే, అపరే= మరికొందరు వానరులు, ఉత్పేతుశ్చ=పైకి ఎగిరిరి. కేచిత్=కొందరు, కిలకిలామ్=కిలకిలాధ్వనిని, చక్రుః=చేసిరి.

తా. వనములో సంచరించే ఆ వానరులలో కొందరు అక్కడ శీఘ్రముగా నడచి వెళ్లుచుండిరి. కొందరు ఎగురుచుండిరి. మరి కొందరు కిచకిచలాడుచుండిరి. 65

మూ. ప్రాస్ఫోటయంశ్చ పుచ్ఛాని సంనిజఘ్నుః పదాన్యపి,
భుజాన్విక్షిప్య శైలాంశ్చ ద్రుమానన్యే బభఞ్జిరే. 66

ప్ర. అ. పుచ్ఛాని=తోకలను, ప్రాస్ఫోటయన్=చరిచిరి(జాళించిరి). పదాని= పాదములను, సంనిజఘ్నుః అపి=నేలపై కొట్టిరి. అన్యే=మరి కొందరు, భుజాన్= భుజములను, విక్షిప్య=విసిరి, శైలాంశ్చ=శైలములను,

తా. కొందరు తోకలు గట్టిగా జాళించుచుండిరి. కొందరు నేలమీద అడుగులు గట్టిగా వేయుచుండిరి. కొందరు భుజములు విసరుచు పర్వతములను, వృక్షములను విరచుచుండిరి. 66

మూ. ఆరోహన్తశ్చ శృఙ్గాణి గిరీణాం గిరిగోచరాః,
మహానాదాన్ ప్రముఞ్చన్తి క్ష్వేడామన్యే ప్రచక్రిరే. 67

ప్ర. అ. గిరిగోచరాః=వానరులు, గిరీణామ్=పర్వతములయొక్క, శృఙ్గాణి= శిఖరములను, ఆరోహన్తశ్చ=ఎక్కుచు, మహానాదాన్=గొప్ప ధ్వనులను, ప్రముఞ్చన్తి= విడచుచుండిరి. అన్యే=మరికొందరు, క్ష్వేడామ్=సింహనాదమును, ప్రచక్రిరే=చేసిరి.

తా. కొందరు వానరులు పర్వతశిఖరములెక్కి గొప్ప ధ్వనులు చేయుచుండిరి. మరికొందరు సింహనాదములు చేయుచుండిరి. 67

మూ. ఊరువేగైశ్చ మమృదుర్లతాజాలాన్యనేకశః,
జృమ్భమాణాశ్చ విక్రాన్తా విచిక్రీడుః శిలాద్రుమైః. 68

ప్ర. అ. ఊరువేగైః= తొడలవేగములచేత, అనేకశః=అనేకముగా, లతాజాలాని=లతల సముదాయములను, మమృదుః=మర్దించిరి. జృమ్భమాణాః=అవయవములను కదల్చుచు, విక్రాన్తాః=పరాక్రమవంతులైన ఆ వానరులు, శిలాద్రుమైః=శిలలతోను వృక్షములతోను, విచిక్రీడుః=క్రీడించిరి.

తా. కొందరు తొడల వేగములచేత అనేకములైన లతాసముదాయములను నలగగొట్టుచుండిరి. మరికొందరు పరాక్రమశాలులు అవయవములను కదల్చుచు శిలలతోను, వృక్షములతోను క్రీడించుచుండిరి. 68

మూ. తతః శతసహస్రైశ్చ కోటిభిశ్చ సహస్రశః,
వానరాణాం సుఘోరాణాం శ్రీమత్పరివృతా మహీ. 69

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహీ=భూమి, సుఘోరాణామ్=చాల భయంకరులైన, వానరాణామ్=వానరులయొక్క, శతసహస్రైశ్చ=లక్షలచేతను, సహస్రశః=వేలకొలది, కోటిభిః=కోటులచేతను, శ్రీమత్=శోభాయుక్తమగు నట్లుగా, పరివృతా=వ్యాప్తమైనది.

తా. పిమ్మట భూమి అంతయు వేలకొలది, లక్షలకొలది, కోట్ల కొలది భయంకరులైన వానరులచేత కప్పబడి శోభాయుక్తముగా ఉండెను. 69

మూ. సా స్మ యాతి దివారాత్రం మహతీ హరివాహినీ,
ప్రహృష్టముదితా సేనా సుగ్రీవేణాభిపాలితా. 70

వానరాస్త్వరితా యాన్తి సర్వే యుద్ధాభినన్దినః,
ప్రమోక్షయిషవః సీతాం ముహూర్తం క్వాపి నావసన్. 71

ప్ర. అ. మహతీ=గొప్పదైన, సా హరివాహినీ=ఆ వానరసేన, దివారాత్రమ్= పగళ్లయందు రాత్రులందు, యాతి స్మ=ప్రయాణముచేయుచుండెను. సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, అభిపాలితాః=పాలింపబడిన, సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, ప్రహృష్టముదితాః=సంతోషించినవారై, ఆనందించినవారై ఉండిరి. సర్వే=అందరూ, యుద్ధాభినన్దినః=యుద్ధమును కోరుచు, త్వరితాః=తొందరపడుచున్నవారై, యాన్తి= వెళ్లుచుండిరి. సీతామ్=సీతను, ప్రమోక్షయిషవః=విడిపింప దలచిన ఆ వానరులు, క్వాపి= ఎక్కడా కూడ, ముహూర్తమ్=క్షణకాలము కూడ, నావసన్=నివసించలేదు.

తా. విశాలమైన ఆ వానరసేన రేయింబగళ్లు ప్రయాణము చేయుచునే ఉండెను. సుగ్రీవుని రక్షణలో ఉన్న ఆ వానరు లందరు ఆనందోత్సాహములతో నిండి ఉండిరి. అందరు 'యుద్ధోత్సాహముతో శీఘ్రముగా వెళ్లుచుండిరి. సీతను విడిపింప దలచుచున్న వారు ముహూర్తకాలము కూడ ఎక్కడా నిలబడలేదు.

మూ. తతః పాదపసంబాధం నానామృగసమాయుతమ్,
సహ్యపర్వతమాసాద్య వానరాస్తే సమారుహన్. 72

ప్ర. అ. తతః= అటుపిమ్మట, తే వానరాః=ఆ వానరులు, పాదపసంబాధమ్=చెట్లతో ఇరుకుగా ఉన్నది, నానామృగసమావృతమ్=అనేకవిధములైన మృగములతో కూడినది అయిన, సహ్యపర్వతమ్=సహ్యపర్వతమును, ఆసాద్య=పొంది, సమారుహన్=ఎక్కిరి.

తా. పిమ్మట ఆ వానరులు వృక్షములతో దట్టముగా ఉన్న, అనేకమృగములతో నిండిన సహ్యపర్వతము చేరి దానిమీదికి ఎక్కిరి. 72

మూ. కాననాని విచిత్రాణి నదీప్రస్రవణాని చ,
పశ్యన్నపి యయౌ రామః సహ్యస్య మలయస్య చ. 73

ప్ర. అ. రామః అపి=రాముడు కూడ, సహ్యస్య=సహ్యపర్వతముయొక్క, మలయస్య చ=మలయపర్వతముయొక్క, విచిత్రాణి=విచిత్రములైన, కాననాని=అడవులను, నదీప్రస్రవణాని చ=నదులను, సెలయేళ్లను, పశ్యన్=చూచుచు, యయౌ=వెళ్లెను.

తా. రాముడు కూడ సహ్యమలయపర్వతముల విచిత్రములైన అడవులను,

మూ. చమ్పకాంస్తిలకాంశ్చూతాన్ ప్రసేకాన్ సిన్దువారకాన్,
తినిశాన్ కరవీరాంశ్చ భజన్తి స్మ ప్లవంగమాః. 74

ప్ర. అ. ప్లవంగమాః=వానరులు, చమ్పకాన్=చంపకవృక్షములను, తిలకాన్= తిలకవృక్షములను, చూతాన్=మామిడిచెట్లను, ప్రసేకాన్=ప్రసేకవృక్ష ములను, సిన్దువారకాన్=సిందువారవృక్షములను, తినిశాన్=తినిశవృక్షములను, కరవీరాంశ్చ=కరవీరవృక్షములను, భజన్తి స్మ =సేవించుచుండిరి.

తా. వానరులు మార్గములో ఉన్న చంపక-తిలక-చూత-ప్రసేక-సిందువారక-తినిశ-కరవీర వృక్షములను సేవించిరి. (వాటి ఫలాదులను అనుభవించిరి.) 74

మూ. అశోకాంశ్చ కరఞ్జాంశ్చ ప్లక్షన్యగ్రోధపాదపాన్,
జమ్బుకామలకాన్నాగాన్ భజన్తి స్మ ప్లవఙ్గమాః. 75

ప్ర. అ. ప్లవంగమాః=వానరులు, అశోకాన్=అశోకవృక్షములను, కరఞ్జాంశ్చ= కరంజవృక్షములను, ప్లక్షన్యగ్రోధపాదపాన్=ప్లక్షవృక్షములను, మఱ్ఱిచెట్లను, జమ్బుకామలకాన్=నేరేడుచెట్లను, ఉసిరిచెట్లను, నాగాన్=నాగవృక్షములను, భజన్తి స్మ=సేవించిరి.

తా. వానరులు అశోక-కరంజ-ప్లక్ష-న్యగోధ-జంబుక-ఆమలక వృక్షములను సేవించిరి. 75

మూ. ప్రస్తరేషు చ రమ్యేషు వివిధాః కాననద్రుమాః,
వాయువేగప్రచలితాః పుష్పైరవకిరన్తి తాన్. 76

ప్ర. అ. రమ్యేషు=సుందరములైన, ప్రస్తరేషు=చరియలయందున్న, వివిధాః= అనేకవిధములైన, కాననద్రుమాః=అడవిచెట్లు, వాయువేగప్రచలితాః=వాయువేగముచేత చలించినవై, తాన్=ఆ వానరులను, పుష్పైః=పువ్వులతో, అవకిరన్తి=చల్లినవి.

తా. సుందరములైన చరియలమీద ఉన్న అరణ్యవృక్షములు వాయువేగముచేత కదలినవై ఆ వానరులమీద పుష్పములు చల్లినవి. 76

మూ. మారుతః సుఖసంస్పర్శో వాతి చన్దనశీతలః,
షట్పదైరనుకూజద్భిర్వనేషు మధుగన్ధిషు. 77

ప్ర. అ. మధుగన్ధిషు=మకరందసుగంధము గల, వనేషు=వనములయందు, అనుకూజద్భిః=ధ్వనిచేయుచున్న, షట్పదైః=తుమ్మెదలతో కూడిన, సుఖసంస్పర్శః=సుఖస్పర్శ గల, చన్దనశీతలః=చందనమువలె చల్లగా ఉన్న,

మారుతః=వాయువు, వాతి=వీచుచున్నది.

తా. మకరందము సువాసనలు గల వనములలో చందనము వలె చల్లగా ఉన్న వాయువు, ధ్వని చేయుచున్న తుమ్మెదలతో కూడినదై శరీరమునకు సుఖస్పర్శ కలిగించుచు వీచెను. 77

మూ. అధికం శైలరాజస్తు ధాతుభిస్తు విభూషితః.
ధాతుభ్యః ప్రసృతో రేణుర్వాయువేగేన ఘట్టితః. 78
సుమహద్వానరానీకం ఛాదయామాస సర్వతః.

ప్ర. అ. శైలరాజస్తు=ఆ పర్వతరాజైతే, ధాతుభిః=ధాతువులచేత, అధికమ్=అధికముగా, విభూషితః=అలంకరించబడినది. వాయువేగేన=వాయువేగముచేత, ఘట్టితః=కొట్టబడినదై, రేణుః=పరాగము, ధాతుభ్యః=ధాతువులనుండి, ప్రసృతః=ప్రసరించినదై, సుమహత్= చాల పెద్దదైన, వానరానీకమ్=వానరసేనను, సర్వతః=అన్నివైపులా, ఛాదయామాస= కప్పివేసెను.

తా. ఆ సహ్యపర్వతము గైరికాదిధాతువులతో అధికముగా ప్రకాశించుచుండెను. వాయువేగము ఆఘాతముచేత ఆ ధాతువులనుండి పరాగము ఎగిరి విశాలమైన ఆ సైన్యమును అంతటా కప్పివేసెను. 78

మూ. గిరిప్రస్థేషు రమ్యేషు సర్వతః సంప్రపుష్పితాః, 79
కేతక్యః సిన్దువారాశ్చ వాసన్త్యశ్చ మనోరమాః,
మాధవ్యో గన్ధపూర్ణాశ్చ కున్దగుల్మాశ్చ పుష్పితాః. 80
చిరిబిల్వా మధూకాశ్చ వఞ్జులా వకులాస్తథా,
రఞ్జకాస్తిలకాశ్చైవ నాగవృక్షాశ్చ పుష్పితాః. 81
చూతాః పాటలికాశ్చైవ కోవిదారాశ్చ పుష్పితాః,
ముచులిన్దార్జునాశ్చైవ శింశపాః కుటజాస్తథా. 82
ధవాః శాల్మలయశ్చైవ కోవిదారాశ్చ పుష్పితాః.
హిన్తాలాస్తినిశాశ్చైవ చూర్ణకా నీపకాస్తథా. 83
నీలాశోకాశ్చ సరలా అఙ్కోలాః పద్మకాస్తథా,
ప్రీయమాణైః ప్లవంగైస్తు సర్వే పర్యాకులీకృతాః. 84

ప్ర. అ. రమ్యేషు = రమ్యములైన, గిరిప్రస్థేషు = పర్వతముల చరియలమీద, సర్వతః = అన్ని వైపులా, సంప్రపుష్పితాః = పుష్పించిన, కేతక్యః = మొగలిడొంకలు, సిన్దువారాశ్చ = సిందువార వృక్షములు, మనోరమాః = సుందరములు, వాసన్త్యః = వసంతఋతువులో పుష్పించునవి అయిన, మాధవ్యః

నిండిన, కున్దగుల్మాశ్చ = మల్లెల డొంకలు, చిరిబిల్వాః = చిరిబిల్వములు, మధూకాశ్చ = మధూకములు, వఞ్జులాః = వంజులములు, తథా = మరియు, వకులాః = బొగడచెట్లు, రఞ్జకాః = రంజకములు, తిలకాశ్చైవ = తిలకములు, పుష్పితాః = పుష్పించిన, నాగవృక్షాశ్చ = నాగవృక్షములు, చూతాః = చూతవృక్షములు, పాటలికాశ్చైవ= పాటలిక వృక్షములు, పుష్పితాః = పుష్పించిన, కోవిదారాశ్చ =కోవిదారములు, ముచులిన్దార్జునాశ్చైవ = ముచులిందములు, మద్దిచెట్లు, శింశపాః = శింశపావృక్షములు, తథా = మరియు, కుటజాః = కొండమల్లెచెట్లు, ధవాః = ధవవృక్షములు, శాల్మలయశ్చైవ = బూరుగుచెట్లు, తథా = మరియు, రక్తాః కురవాః = ఎఱ్ఱ గోరింటచెట్లు, హింతాలాః = హింతాలములు, తినిశాశ్చైవ = తినిశములు, చూర్ణకాః = చూర్ణకములు, తథా = మరియు, నీపకాః = నీపవృక్షములు, నీలాశోకాః = నీలాశోకములు, సరలాః = సరలములు, అఙ్కోలాః = అంకోలములు, తథా = మరియు, పద్మకాః = పద్మకములు, సర్వే = అవి అన్నీ, ప్రీయమాణైః = సంతోషించుచున్న, ప్లవఙ్గైః = వానరులచేత, పర్యాకులీకృతాః = వ్యాకులము చేయబడినవి.

తా. సంతోషభరితులైన ఆ వానరులు, రమ్యములైన ఆ పర్వతము చరియలమీద ఉన్న పుష్పించిన మొగలిడొంకలను, సిందువారములను, వసంత ఋతువులో పుష్పించు మనోహరములైన మాధవీలతలను, పుష్పించి సుగంధముతో నిండిన మల్లెతీగలను, చిరిబిల్వ - మధూక - వంజుల - వకుల - రంజక - తిలక - నాగ - చూత - పాటలిక - కోవిదార - ముచులింద - అర్జున - శింశపా - కుటజ - ధవవృక్షములను, బూరుగుచెట్లను, ఎఱ్ఱగోరింటచెట్లను, హింతాల - తినిశ - చూర్ణక - నీపక - నీలాశోక - సరల- అంకోల-పద్మకములను వ్యాకులము చేసిరి. 79 - 84

మూ. వాప్యస్తస్మిన్ గిరౌ రమ్యాః పల్వలాని తథైవ చ,
చక్రవాకానుచరితాః కారణ్డవనిషేవితాః. 85
ప్లవైః క్రౌఞ్చైశ్చ సంకీర్ణా వరాహమృగసేవితాః,
ఋక్షైస్తరక్షుభిః సింహైః శార్దూలైశ్చ భయావహైః. 86
వ్యాలైశ్చ బహుభిర్భీమైః సేవ్యమానాః సమన్తతః,
పద్మైః సౌగన్ధికైః ఫుల్లైః కుముదైశ్చోత్పలైస్తథా. 87
వారిజైర్వివిధైః పుష్పై రమ్యాస్తత్ర జలాశయాః.

ప్ర. అ. తస్మిన్ = ఆ, గిరౌ = పర్వతమునందు, రమ్యాః = సుందరమైన, వాప్యః = దిగుడుబావులు, తథైవ చ=మరియు, పల్వలాని చ =

పంచరించబడినవి, కారణ్డవనిషేవితాః = కారండవపక్షులచేత సేవింపబడినవి, ప్లవైః = నీటికాకులతోను, క్రౌఞ్చైశ్చ = క్రౌంచపక్షులతోను, సంకీర్ణాః = వ్యాప్తములైనవి, వరాహమృగసేవితాః = వరాహములచేతను, లేళ్ళచేతను సేవించబడినవి, ఋక్షైః = ఎలుగుబంట్లచేతను, తరక్షుభిః = తరక్షువులచేతను, సింహైః = సింహములచేతను, భయావహైః = భయంకరములైన, శార్దూలైశ్చ = పెద్దపులులచేతను, భీమైః = భయంకరములైన, బహుభిః = అనేకమైన, వ్యాలైః = దుష్టగజములచేతను, సమన్తతః = అన్నివైపులా, సేవ్యమానాః = సేవించబడుచున్నవి, పద్మైః = పద్మములతోను, ఫుల్లైః = వికసించిన, సౌగన్ధికైః = కలువలతోను, కుముదైః = తెల్లకలువలతోను, తథా = మరియు, ఉత్పలైః = నల్లకలువలతోను, వారిజైః = నీటిలో పుట్టిన, వివిధైః = అనేకవిధములైన, పుష్పైః = పుష్పములతోను, రమ్యాః = సుందరములైన, జలాశయాః = సరస్సులు, (వ్యాకులము చేయుబడినవి.)

తా. ఆ పర్వతముమీద దిగుడుబావులు, రమ్యములైన చిన్న చెరువులు, సుందరమైన సరస్సులు ఉండెను. వాటియందు చక్రవాకములు, కారండవములు, నీటికాకులు, క్రౌంచపక్షులు విహరించుచుండెను. వరాహములు, లేళ్లు, ఎలుగుబంట్లు, చిరుతపులులు, సింహములు, భయంకరములైన పులులు, భయంకరములైన అనేకమైన దుష్టగజములు, నలుమూలలా వాటి జలమును త్రాగుచు ఆశ్రయించి ఉండెను. పద్మములు, మంచి సువాసన గల కలువలు, తెల్ల కలువలు, నల్లకలువలు, ఇంకా జలమునందు పుట్టు ఇతర పుష్పములు - వీటితో ఆ సరస్సులు నిండి యుండెను. వాటిని కూడ వానరులు వ్యాకులము చేసిరి. 85-87

మూ. తస్య సానుషు కూజన్తి నానాద్విజగణాస్తథా. 88

స్నాత్వా పీత్వోదకాన్యత్ర జలే క్రీడన్తి వానరాః,
అన్యోన్యం ప్లావయన్తి స్మ శైలమారుహ్య వానరాః. 89

ప్ర. అ. తథా = మరియు, తస్య = ఆ పర్వతముయొక్క, సానుషు = చరియలయందు, నానాద్విజగణాః = అనేకమైన పక్షిసముదాయములు, కూజన్తి = ధ్వనిచేయుచున్నవి. వానరాః = వానరులు, జలే = జలమునందు, స్నాత్వా = స్నానముచేసి, ఉదకాని = ఉదకములను, పీత్వా = త్రాగి, క్రీడన్తి = ఆడుకొనుచున్నారు. వానరాః = వానరులు, శైలమ్ = పర్వతమును, ఆరుహ్య = ఎక్కి, అన్యోన్యమ్ = పరస్పరము, ప్లావయన్తి స్మ = తడుపుకొనుచుండిరి.

తా. ఆ పర్వతము చరియలపై అనేకవిధములైన పక్షులు

క్రీడించిరి. ఆ పర్వతము నెక్కి జలములతో పరస్పరము తడుపుకొనిరి.88,89

మూ. ఫలాన్యమృతగన్ధీని మూలాని కుసుమాని చ,
బభఞ్జుర్వానరాస్తత్ర పాదపానాం మదోత్కటాః. 90

ప్ర. అ. తత్ర = అక్కడ, మదోత్కటాః = మదముచేత తీవ్రముగా ఉన్న, వానరాః = వానరులు, పాదపానామ్ = వృక్షములయొక్క, అమృతగన్ధీని = అమృతగంధము గల, ఫలాని = ఫలములను, మూలాని = మూలములను, కుసుమాని చ = పుష్పములను, బభఞ్జుః = విరచిరి.

తా. అధికమైన మదము గల ఆ వానరులు అక్కడ నున్న చెట్లనుండి అమృతము వంటి సువాసన గల ఫలములను, మూలములను, పుష్పములను కోసిరి. 90

మూ. ద్రోణమాత్రప్రమాణాని లమ్బమానాని వానరాః,
యయుః పిబన్తః స్వస్థాస్తే మధూని మధుపిఙ్గలాః. 91

ప్ర. అ. మధుపిఙ్గలాః = తేనెవలె పచ్చగా ఉన్న, తే వానరాః = ఆ వానరులు, లమ్బమానాని = వ్రేలాడుచున్న, ద్రోణమాత్రప్రమాణాని = ద్రోణము (కుంచమువంటి ఒక కొలత), మధూని = తేనెలను, పిబన్తః = త్రాగు చున్నవారై, స్వస్థాః = సంతోషవంతులై, యయుః = వెళ్లిరి.

తా. తేనె రంగు శరీరములు గల ఆ వానరులు వ్రేలాడుచున్న ద్రోణము ప్రమాణము గల తేనెలను త్రాగుచు, సంతోషించుచు వెళ్లిరి. 91

మూ. పాదపానవభఞ్జన్తో వికర్షన్త స్తథా లతాః,
విధమన్తో గిరవరాన్ ప్రయయుః ప్లవగర్షభాః. 92

ప్ర. అ. ప్లవగర్షభాః = ఆ వానరశ్రేష్ఠులు, పాదపాన్ = వృక్షములను, అవభఞ్జన్తః = విరచుచు, తథా = మరియు, లతాః = లతలను, వికర్షన్తః = లాగుచు, గిరివరాన్ = పర్వతశ్రేష్ఠములను, విధమన్తః = చిమ్మివేయుచు, ప్రయయుః = వెళ్లిరి.

తా. ఆ వానరశ్రేష్ఠులు చెట్లను విరచుచు తీగలను లాగుచు, కొండలను ఇటు అటు ఎగురగొట్టుచు వెళ్లిరి. 92

మూ. వృక్షేభ్యోఽన్యే తు కపయో నదన్తో మధుదర్పితాః,
అన్యే వృక్షాన్ ప్రపద్యన్తే ప్రపిబన్త్యపి చాపరే. 93

మధుదర్పితాః = మధువుచేత మత్తులై, వృక్షేభ్యః = వృక్షములనుండి, నదన్తః = ధ్వనిచేయుచు (వెళ్లిరి). అన్యే = మరికొందరు, వృక్షాన్ = వృక్షములను, ప్రపద్యన్తే = పొందుచుండిరి. అపరే = మరికొందరు, ప్రపిబన్తి = అధికముగా త్రాగుచుండిరి.

తా. కొందరు వానరులు మధుపానముచేత మత్తులై ధ్వని చేయుచు చెట్లనుండి వెళ్లిరి. కొందరు వృక్షములను పొందిరి. మరికొందరు అధికముగా త్రాగుచుండిరి. 93

మూ. బభూవ వసుధా తైస్తు సంపూర్ణా హరిపుఙ్గవైః,
యథా కలమకేదారైః పక్వైరివ వసున్ధరా. 94

ప్ర. అ. తైః = ఆ, హరిపుఙ్గవైః = వానరశ్రేష్ఠులతో, సంపూర్ణా = నిండిన, వసున్ధరా = భూమి, పక్వైః = పక్వములైన, కలమకేదారైః = వరిచేలతో, వసున్ధరా యథేవ = భూమి వలె, బభూవ = ఉండెను.

తా. (పచ్చని శరీరములు గల) ఆ వానరశ్రేష్ఠులతో నిండిన భూమి ముగ్గిన వరిచేలతో నిండిన భూమి వలె ఉండెను. 94

మూ. మహేన్ద్రమథ సంప్రాప్య రామో రాజీవలోచనః,
ఆరురోహ మహాబాహుః శిఖరం ద్రుమభూషితమ్. 95

ప్ర. అ. అథ = అటుపిమ్మట, రాజీవలోచనః = పద్మములవంటి నేత్రములు కలవాడు, మహాబాహుః = గొప్ప బాహువులు కలవాడు అయిన, రామః = రాముడు, మహేన్ద్రమ్ = మహేంద్ర పర్వతమును, సంప్రాప్య = పొంది, ద్రుమభూషితమ్ = వృక్షములచేత అలంకరింపబడిన, శిఖరమ్ = శిఖరమును, ఆరురోహ = ఎక్కెను.

తా. పిమ్మట పద్మములవంటి నేత్రములు గల మహాబాహువైన రాముడు మహేంద్రపర్వతమును చేరి వృక్షములచేత అలంకరించబడిన శిఖరమును ఎక్కెను. 95

మూ. తతః శిఖరమారుహ్య రామో దశరథాత్మజః,
కూర్మమీనసమాకీర్ణమపశ్యత్సలిలాకులమ్. 96

ప్ర. అ. తతః = అటుపిమ్మట, దశరథాత్మజః = దశరథకుమారుడైన, రామః = రాముడు, శిఖరమ్ = శిఖరమును, ఆరుహ్య = ఎక్కి, కూర్మమీన సమాకీర్ణమ్ = తాబేళ్లతోను, చేపలతోను వ్యాప్తమైన, సలిలాకులమ్ = నీటితో

తా. పిమ్మట దశరథకుమారుడైన రాముడు శిఖరము నెక్కి తాబేళ్లతోను, చేపలతోను వ్యాప్తమై జలముతో వ్యాకులముగా ఉన్న సముద్రమును చూచెను. 96

మూ. తే సహ్యం సమతిక్రమ్య మలయం చ మహాగిరిమ్,
ఆసేదురానుపూర్వ్యేణ సముద్రం భీమనిఃస్వనమ్. 97

ప్ర. అ. తే = వారు, సహ్యమ్ = సహ్యపర్వతమును, మహాగిరిమ్ = మహాపర్వతమైన, మలయం చ = మలయమును కూడ, సమతిక్రమ్య = దాటి, అనుపూర్వ్యేణ = క్రమముగా, భీమనిఃస్వనమ్ = భయంకరమైన ధ్వని గల, సముద్రమ్ = సముద్రమును, ఆసేదుః = పొందిరి.

తా. వారు సహ్యపర్వతమును, మలయపర్వతమును దాటి క్రమముగా, భయంకరమైన ధ్వని గల సముద్రమును సమీపించిరి. 97

మూ. అవరుహ్య జగామాశు వేలావనమనుత్తమమ్,
రామో రమయతాం శ్రేష్ఠః ససుగ్రీవః సలక్ష్మణః. 98

ప్ర. అ. ససుగ్రీవః = సుగ్రీవునితో కూడినవాడు, సలక్ష్మణః = లక్ష్మణునితో కూడినవాడు, రమయతామ్ = ఆనందింపచేయువారిలో, శ్రేష్ఠః = శ్రేష్ఠుడూ అయిన, రామః = రాముడు, అవరుహ్య = దిగి, ఆశు = శీఘ్రముగా, అనుత్తమమ్ = శ్రేష్ఠమైన, వేలావనమ్ = సముద్రతీరమునందలి వనమును గూర్చి, జగామ = వెళ్లెను.

తా. ఆనందము కలిగించువారిలో శ్రేష్ఠుడైన రాముడు సుగ్రీవలక్ష్మణ సమేతుడై ఆ పర్వతము దిగి, సముద్రతీరమునం దున్న వనమునకు వెళ్లెను.98

మూ. అథ ధౌతోపలతలాం తోయౌఘైః సహసోత్థితైః,
వేలామాసాద్య విపులాం రామో వచనమబ్రవీత్. 99

ప్ర. అ. అథ = అటుపిమ్మట, రామః = రాముడు, సహసా = శీఘ్రముగా, ఉత్థితైః = లేచిన, తోయౌఘైః = జలసముదాయములచేత, ధౌతోపలతలామ్ = కడగబడిన శిలాతలములు గల, విపులామ్ = విశాలమైన, వేలామ్ = సముద్రతీరమును, ఆసాద్య = పొంది, వచనమ్ = వచనమును, అబ్రవీత్ = పలికెను.

తా. పిమ్మట రాముడు, హటాత్తుగా లేచుచున్న ఉదకసముదాయ ములచేత (తరంగములచేత) కడిగివేయబడిన శిలలతో నిండిన సముద్రతీరమును

మూ. ఏతే వయమనుప్రాప్తాః సుగ్రీవ వరుణాలయమ్,
ఇహేదానీం విచిన్తా సా యా నః పూర్వముపస్థితా. 100

ప్ర. అ. సుగ్రీవ = సుగ్రీవుడా ! ఏతే వయమ్ = ఈ మనము, వరుణాలయమ్ = సముద్రమును, సమనుప్రాప్తాః = చేరినాము. యా = ఏది, పూర్వమ్ = పూర్వము కలిగినదో, సా = ఆ, విచిన్తా = చింత, ఇహ = ఇక్కడ, ఇదానీమ్ = ఇప్పుడు, నః = మనకు, ఉపస్థితా = వచ్చినది.

తా. సుగ్రీవా ! ఇదిగో మనము సముద్రము దగ్గరకు వచ్చినాము. మనము పూర్వ మనుకొన్న "సముద్రమును దాటుట ఎట్లా" అను చింత ఇక్కడ ఇప్పుడు వచ్చినది. 100

మూ. అతః పరమతీరోఽయం సాగరః సరితాం పతిః,
న చాయమనుపాయేన శక్యస్తరితుమర్ణవః. 101

ప్ర. అ. సరితాం పతిః = నదుల భర్తయైన, అయం సాగరః = ఈ సముద్రము, అతః పరమ్ =ఇటుపిమ్మట, అతీరః = తీరము లేనిది. అయమ్ = ఈ, అర్ణవః= సముద్రము, అనుపాయేన =ఉపాయము లేకుండగా, తరితుమ్ =దాటుటకు, న శక్యః = శక్యమైనది కాదు.

తా. నదుల భర్తయైన ఈ సముద్రమునకు ఇటుపైన తీరము లేదు. దీనిని ఉపాయముచేత గాని దాటలేము. 101

మూ. తదిహైవ నివేశోఽస్తు మన్త్రః ప్రస్తూయతామిహ,
యథేదం వానరబలం పరం పారమవాప్నుయాత్. 102

ప్ర. అ. తత్ = ఆ కారణమువలన, ఇహైవ = ఇక్కడనే, నివేశః = సేనానివేశము, అస్తు = అగుగాక. ఇదమ్ = ఈ , వానరబలమ్ = వానరసేన, యథా = ఎట్లు, పరం పారమ్ =అవతలి ఒడ్డును, అవాప్నుయాత్ = పొందునో, మన్త్రః = ఆలోచన, ఇహ = ఇక్కడ, ప్రస్తూయతామ్ = ప్రస్తావించబడుగాక.

తా. అందువలన, ఇక్కడ సైన్యము నిలచుగాక. ఈ వానరసేన అవతలి ఒడ్డు చేరు ఉపాయమును, ఇక్కడ ఆలోచించెదము. 102

మూ. ఇతీవ స మహాబాహుః సీతాహరణకర్శితః,
రామః సాగరమాసాద్య వాసమాజ్ఞాపయత్తదా. 103

ప్ర. అ. మహాబాహుః = గొప్ప బాహువులు కలవాడు, సీతాహరణ

= ఆ రాముడు, తదా = అప్పుడు, సాగరమ్ = సముద్రమును, ఆసాద్య = సమీపించి, ఇతీవ = ఈ విధముగా, వాసమ్ = నివాసమును, ఆజ్ఞాపయత్ = ఆజ్ఞాపించెను.

తా. సీతాహరణముచేత కృశించి ఉన్న మహాబాహువైన ఆ రాముడు అప్పుడు సముద్రసమీపము చేరి ఈ విధముగా "సేన ఆగవలెను" అని ఆజ్ఞాపించెను. 103

మూ. సర్వాః సేనా నివేశ్యన్తాం వేలాయాం హరిపుఙ్గవ,
సంప్రాప్తో మన్త్రకాలో నః సాగరస్యేహ లఙ్ఘనే. 104

ప్ర. అ. హరిపుఙ్గవ = సుగ్రీవా ! సర్వాః = సమస్తమైన, సేనాః = సేనలు, వేలాయామ్ = సముద్రతీరమునందు, నివేశ్యన్తామ్ = నిలుపబడుగాక. ఇహ = ఇక్కడ, సాగరస్య = సముద్రముయొక్క, లఙ్ఘనే = దాటుటవిషయమునందు, నః = మనకు, మన్త్రకాలః = ఆలోచనకు సమయము, సంప్రాప్తః = వచ్చినది.

తా. ఓ !వానరశ్రేష్ఠుడా ! సేనలను అన్నింటినీ సముద్రతీరమునందు విడిది చేయించుము. ఇక్కడ మనకు, సముద్రమును దాటుట విషయమున ఆలోచించు సమయము వచ్చినది. 104

మూ. స్వాం స్వాం సేనాం సముత్సృజ్య మా చ కశ్చిత్కుతో వ్రజేత్,
గచ్ఛన్తు వానరాః శూరా జ్ఞేయం ఛన్నం భయం చ నః. 105

ప్ర. అ. కశ్చిత్ = ఎవ్వడును, స్వాం స్వామ్ = తన తన, సేనామ్ =సేనను, సముత్సృజ్య = విడచి, కుతః = ఎటువైపూ కూడ, మా వ్రజేత్ = వెళ్లకుండుగాక. నః = మనకు, ఛన్నమ్ = రహస్యముగా ఉన్న, భయమ్ = భయము, జ్ఞేయం చ = తెలియదగినది. శూరాః = శూరులైన, వానరాః= వానరులు, గచ్ఛన్తు = వెళ్లెదరుగాక.

తా. ఎవ్వరూ తమ తమ సేనను విడచి ఎక్కడికీ వెళ్లకూడదు. ఎందుచేత ననగా మనకు రహస్యమైన భయహేతువు ఉండవచ్చును. అందుచే శూరులైన వానరులు వెళ్లి తమ తమ సైన్యములను పర్యవేక్షించుకొనుచుండవలెను.

మూ. రామస్య వచనం శ్రుత్వా సుగ్రీవః సహలక్ష్మణః,
సేనాం నివేశయత్తీరే సాగరస్య ద్రుమాయుతే. 106

ప్ర. అ. సహలక్ష్మణః = లక్ష్మణునితో కూడిన, సుగ్రీవః =

విని, సాగరస్య = సముద్రముయొక్క, ద్రుమాయుతే = వృక్షములతో కూడిన, తీరే = తీరమునందు, సేనామ్ = సేనను, నివేశయత్ = నిలిపెను.

తా. రాముని మాటలు విని సుగ్రీవలక్ష్మణులు, వృక్షములతో కూడిన సముద్రతీరమునందు సేనను విడిది చేయించిరి. 106

మూ. విరరాజ సమీపస్థం సాగరస్య చ తద్బలమ్,
మధుపాణ్డుజలః శ్రీమాన్ ద్వితీయ ఇవ సాగరః. 107

ప్ర. అ. సాగరస్య = సముద్రముయొక్క, సమీపస్థమ్ = సమీపము నందున్న, తత్ = ఆ, బలమ్ = సేన, మధుపాణ్డుజలః = తేనె వలె పచ్చని జలము గల, శ్రీమాన్ = శోభాయుక్తమైన, ద్వితీయః = రెండవ, సాగరః ఇవ = సముద్రము వలె, విరరాజ = ప్రకాశించెను.

తా. సముద్రసమీపమునం దున్న ఆ సైన్యము తేనె వలె పచ్చని రంగు గల జలముతో నిండిన రెండవ సాగరము వలె ప్రకాశించెను. 107

మూ. వేలావనముపాగమ్య తతస్తే హరిపుఙ్గవాః,
నివిష్టాశ్చ పరం పారం కాఙ్క్షమాణా మహోదధేః. 108

ప్ర. అ. తతః = అటుపిమ్మట, తే = ఆ, హరిపుఙ్గవాః = వానరశ్రేష్ఠులు, వేలావనమ్ = సముద్రతీరమునందున్న వనమును, ఉపాగమ్య = పొంది, మహోదధేః = మహాసముద్రముయొక్క, పరం పారమ్ = అవతలి ఒడ్డును, కాఙ్క్షమాణాః = కోరుచు, నివిష్టాశ్చ = నివాసముచేసిరి.

తా. పిమ్మట ఆ వానరశ్రేష్ఠులు సముద్రతీరమునందలి వనమును చేరి, ఆ మహాసముద్రము అవతలి ఒడ్డు చేరవలె నని కోరుచు అక్కడ విడిది చేసిరి. 108

మూ. తేషాం నివిశమానానాం సైన్యసంనాహనిఃస్వనః,
అన్తర్ధాయ మహానాదమర్ణవస్య ప్రశుశ్రువే. 109

ప్ర. అ. తేషామ్ = ఆ వానరులు, నివిశమానానామ్ = నివేశముచేయుచుండగా, సైన్యసంనాహనిఃస్వనః = సైన్యచలనమువలన కలిగిన ధ్వని, అర్ణవస్య = సముద్రముయొక్క, మహానాదమ్ = మహాధ్వనిని, అన్తర్ధాయ = కప్పివేసి, ప్రశుశ్రువే = వినబడెను.

తా. ఆ వానరు లందరు నివేశము చేయుచుండగా, సైన్యసంచలనము వలన పుట్టిన ధ్వని సముద్రము చేయు మహాధ్వనిని కప్పివేసి వినబడెను.

మూ. సా వానరాణాం ధ్వజినీ సుగ్రీవేణాభిపాలితా,
త్రిధా నివిష్టా మహతీ రామస్యార్థపరాభవత్. 110

ప్ర. అ. త్రిధా = మూడు విధములుగా, నివిష్టా = నివేశము చేసి ఉన్నది, సుగ్రీవేణ = సుగ్రీవునిచేత, అభిపాలితా = పాలింపబడినదీ అయిన, సా = ఆ, వానరాణామ్ = వానరులయొక్క, ధ్వజినీ = సేన, రామస్య = రామునియొక్క, అర్థపరా = కార్యమునందు ఆసక్తి కలది, అభవత్ = ఆయెను.

తా. మూడు భాగములుగా (వానరములు, గోపుచ్ఛములు భల్లూకములు అని) విభక్తమై విడిది చేసి ఉన్న, సుగ్రీవపాలితమైన ఆ వానర సేన రాముని కార్యమును పూర్తిచేయవలె నను నిశ్చయముతో ఉండెను. 110

మూ. సా మహార్ణవమాసాద్య హృష్టా వానరవాహినీ,
వాయువేగసమాధూతం పశ్యమానా మహార్ణవమ్. 111

ప్ర. అ. సా = ఆ, హరివాహినీ = వానరసేన, మహార్ణవమ్ = మహాసముద్రమును, ఆసాద్య = చేరి, వాయువేగసమాధూతమ్ = వాయువేగముచేత కదల్చబడిన, మహార్ణవమ్ = మహాసముద్రమును, పశ్యమానా = చూచుచున్నదై, హృష్టా = సంతోషించినది.

తా. ఆ వానరసేన మహాసముద్రమును చేరి, వాయువేగముచేత కదల్చబడుచున్న ఆ సముద్రమును చూచుచు సంతోషించెను. 111

మూ. దూరపారమసంబాధం రక్షోగణనిషేవితమ్,
పశ్యన్తో వరుణావాసం నిషేదుర్హరియూథపాః. 112

ప్ర. అ. దూరపారమ్ = దూరమైన అవతలి తీరము గలది, అసంబాధమ్ = విశాలమూ, రక్షోగణనిషేవితమ్ = రాక్షసులచేత సేవింపబడినది అయిన, వరుణావాసమ్ = సముద్రమును, పశ్యన్తః = చూచుచున్నవారై, హరియూథపాః = వానరసేనానాయకులు, నిషేదుః = కూర్చుండిరి.

తా. విశాలము, రాక్షసనివాసమూ అయిన ఆ సముద్రము అవతలి ఒడ్డు చాల దూరాన ఉండెను. అట్టి సముద్రమును చూచుచు వానరనాయకులు అక్కడ నిలిచిరి. 112

మూ. చణ్డనక్రగ్రాహం ఘోరం క్షపాదౌ దివసక్షయే,
హసన్తమివ ఫేనౌఘైర్నృత్యన్తమివ చోర్మిభిః. 113

భయంకరము, దివసక్షయే = సాయంకాలమునందు, క్షపాదౌ = రాత్రి ప్రారంభమునందు, ఫేనౌఘైః = నురుగుల సముదాయములచేత, హసన్తమివ = నవ్వుచున్నట్లున్నది, ఊర్మిభిః= తరంగములచేత, నృత్యన్తమివ = నాట్యము చేయుచున్నట్లున్నది అయిన సముద్రమును చూచుచుండిరి.

తా. దివసాంతమునందు, రాత్రిప్రారంభసమయమునందు, అనగా సంధ్యాకాలమునందు, క్రూరమైన మొసళ్లతో భయంకరముగా ఉన్న ఆ సముద్రము నురుగుల సముదాయములచేత నవ్వుచున్నట్లు, తరంగములచేత నృత్యము చేయుచున్నట్లు కనబడుచుండెను. 113

మూ. చన్ద్రోదయే సముద్భూతం ప్రతిచన్ద్రసమాకులమ్,
చణ్డానిలమహాగ్రాహైః కీర్ణం తిమితిమిఙ్గిలైః. 114

ప్ర. అ. చన్ద్రోదయే = చంద్రోదయసమయమునందు, సముద్భూతమ్ = పొంగుచున్నది, ప్రతిచన్ద్రసమాకులమ్ = చంద్రప్రతిబింబములచేత వ్యాకులము, చణ్డానిలమహాగ్రాహైః = తీవ్రమైన వాయువుల వంటి గొప్ప మొసళ్లతోను, తిమితిమిఙ్గిలైః= తిములతోను తిమింగిలములతోను, కీర్ణమ్ = వ్యాప్తము అయిన సముద్రమును చూచుచుండిరి.

తా. ఆ సముద్రము చంద్రోదయసమయమునందు పొంగుచుండెను. అంతటా చంద్రుని ప్రతిబింబములతో నిండి ఉండెను. తీవ్రమైన వాయువు వంటి పెద్ద మొసళ్లతోను, తిములతోను, తిమింగిలములతోను వ్యాప్తమై ఉండెను.

మూ. దీప్తభోగైరివాకీర్ణం భుజఙ్గైర్వరుణాలయమ్,
అవగాఢం మహాసత్త్వైర్నానాశైలసమాకులమ్. 115
సుదుర్గం దుర్గమార్గం తమగాధమసురాలయమ్.

ప్ర. అ. దీప్తభోగైరివ = ప్రజ్వలించుచున్న పడగలు కలవి వలె ఉన్న, భుజఙ్గైః = సర్పములచేత, ఆకీర్ణమ్ = వ్యాప్తము, వరుణాలయమ్ = వరుణుని నివాసము, మహాసత్త్వైః = గొప్ప జంతువులచేత, అవగాఢమ్ = ప్రవేశించబడినది, నానాశైలసమాకులమ్= అనేకపర్వతములతో వ్యాకులము, సుదుర్గమ్ = ప్రవేశింప శక్యము కానిది, దుర్గమార్గమ్ = ప్రవేశింప శక్యము కాని మార్గము కలది, అగాధమ్ = చాల లోతైనది, నానాశైలసమాకులమ్ = అనేకపర్వతములతో వ్యాకులముగా ఉన్నదీ అయిన సముద్రమును చూచుచుండిరి.

తా. వరుణునకు నివాసస్థానమైన ఆ సముద్రము మండుచున్న పడగలతో కూడినవా అన్నట్లున్న సర్పములతో వ్యాప్తమై ఉండెను. దానిలో

లోనికి ప్రవేశింప శక్యముకాని ఆ సముద్రపు మార్గము కూడ ప్రవేశింప శక్యము కాకుండెను. అగాధమైన ఆ సముద్రము అసురుల నివాసస్థానమై ఉండెను. 115

మూ. మకరైర్నాగభోగైశ్చ విగాఢా వాతలోలితాః, 116
ఉత్పేతుశ్చ నిపేతుశ్చ ప్రవృద్ధా జలరాశయః.

ప్ర. అ. మకరైః = మొసళ్లచేతను, నాగభోగైశ్చ = సర్పముల శరీరములచేతను, విగాఢాః = ప్రవేశింపబడిన, వాతలోలితాః = వాయువు చేత కదల్చబడిన, ప్రవృద్ధాః = వృద్ధిపొందిన, జలరాశయః = జలరాశులు, ఉత్పేతుశ్చ= ఎగిరినవి ; నిపేతుశ్చ = క్రింద బడినవి.

తా. మొసళ్లు, సర్పములు మునిగి ఉన్న జలరాశులు వాయువుచేత కదల్చబడినవై, వృద్ధి చెంది, పైకి ఎగిరి పడుచుండెను. 116

మూ. అగ్నిచూర్ణమివావిద్ధం భాస్వరామ్బుమహోరగమ్, 117
సురారినిలయం ఘోరం పాతాలవిషమం సదా.

ప్ర. అ. ఆవిద్ధమ్ = చల్లబడిన, అగ్నిచూర్ణమివ =అగ్నిచూర్ణము వలె ఉన్నది, భాస్వరామ్బుమహోరగమ్ = ప్రకాశించుచున్న ఉదకము మహాసర్పములు కలది, సదా = ఎల్లప్పుడు, సురారినిలయమ్ = రాక్షసులకు నివాసము, ఘోరమ్ = భయంకరము, పాతాలవిషమమ్ = పాతాలము వలె భయంకరము అయిన సముద్రమును చూచిరి.

తా. ఆ సముద్రము అంతటా అగ్ని చూర్ణము చల్లినట్లు (పై భాగమునందు నక్షత్రాదిప్రతిబింబముచేత) మెరయుచుండెను. ప్రకాశించుచున్న ఉదకము, మహాసర్పములు గల ఆ సముద్రము ఎల్లప్పుడు రాక్షసులకు నిలయమై పాతాళమువలె భయంకరమై ఘోరముగా ఉండెను. 117

మూ. సాగరం చామ్బరప్రఖ్యమమ్బరం సాగరోపమమ్, 118
సాగరం చామ్బరం చేతి నిర్విశేషమదృశ్యత.

ప్ర. అ. సాగరమ్ = సముద్రము, అమ్బరప్రఖ్యమ్ = ఆకాశమువలె ఉండెను. అమ్బరమ్ = ఆకాశము, సాగరోపమమ్ = సముద్రము వలె ఉండెను. సాగరం చ = సముద్రము, అమ్బరం చేతి = ఆకాశము అని, నిర్విశేషమ్ = భేదము లేకుండగా, అదృశ్యత = కనబడెను.

తా. సముద్రము ఆకాశము వలె ఉండెను. ఆకాశము సముద్రము వలె ఉండెను. సముద్రమూ, ఆకాశమూ అను భేదము లేకుండా

మూ. సంపృక్తం నభసాప్యమ్బు: సంపృక్తం చ నభోఽమ్బుసా, 119
తాదృగ్రూపే చ దృశ్యేతే తారారత్నసమాకులే.

ప్ర. అ. అమ్బు: = ఉదకము, నభసా = ఆకాశముతో, సంపృక్తమ్ = కలిసినది. తారారత్నసమాకులే = నక్షత్రములతోను రత్నములతోను వ్యాకులములైన ఆ రెండూ, తాదృగ్రూపే = ఒకదానితో ఒకటి సమానమైన రూపము గలవిగా, దృశ్యేతే = కనబడుచున్నవి.

తా. సముద్రజలము ఆకాశముతోను, ఆకాశము సముద్రజలముతోను కలిసిపోయెను. అందుచే నక్షత్రములతో నిండిన ఆకాశము, రత్నములతో నిండిన సముద్రము పరస్పరము తుల్యములై ఉండెను. 119

మూ. సముత్పతితమేఘస్య వీచిమాలాకులస్య చ, 120
విశేషో న ద్వయోరాసీత్సాగరస్యామ్బరస్య చ.

ప్ర. అ. సముత్పతితమేఘస్య = ఎగురుచున్న మేఘములు గల, సాగరస్య = సముద్రమునకు, వీచిమాలాకులస్య = తరంగపంక్తులతో వ్యాకులమైన, అమ్బరస్య చ = ఆకాశమునకు, ద్వయో: = రెండింటికీ, విశేష: = భేదము, నాసీత్ = లేకుండెను.

తా. మేఘములు ఎగురుచున్న ఆకాశమునకు, తరంగపంక్తులతో వ్యాకులమైన సముద్రమునకు, ఈ రెండింటికీ భేదము కనబడలేదు. 120

మూ. అన్యోన్యైరాహతా: సక్తా: సస్వనుర్భీమని:స్వనా:, 121
ఊర్మయ: సిన్ధురాజస్య మహాభేర్య ఇవామ్బరే.

ప్ర. అ. అన్యోన్యై: = ఒకదానితో ఒకటి, సక్తా:= కలసిన, ఆహతా: = కొట్టబడిన, భీమని:స్వనా: = భయంకరమైన ధ్వని గల, సిన్ధురాజస్య= సముద్రముయొక్క, ఊర్మయ: = తరంగములు, అమ్బరే = ఆకాశమునందు, మహాభేర్య ఇవ = పెద్ద భేరీలు వలె, సస్వను: = ధ్వనిచేసినవి.

తా. ఒకదానితో ఒకటి కలిసి కొట్టుకొనుచున్న సముద్రతరంగములు భయంకరమైన శబ్దముతో ఆకాశమునందు, పెద్ద భేరీలు వలె ధ్వనిచేయుచుండెను.

మూ. రత్నౌఘజలసంనాదం విషక్తమివ వాయునా, 122
ఉత్పతన్తమివ క్రుద్ధం యాదోగణసమాకులమ్,

దదృశుస్తే మహాత్మానో వాతాహతజలాశయమ్, 123
అనిలోద్ధూతమాకాశే ప్రలపన్త మివోర్మిభిః.

ప్ర. అ. మహాత్మానః = మహాత్ములైన, తే = ఆ వానరులు, రత్నౌఘజలసంనాదమ్ = రత్నముల సముదాయముతోను జలముతోను ధ్వని చేయుచున్నది, వాయునా = వాయువుతో, విషక్తమివ = కలసిపోయినట్లున్నది, క్రుద్ధమివ = కోపించినది వలె, ఉత్పతన్తమ్ = పైకి ఎగురుచున్నది, యాదోగణసమాకులమ్ = జలజంతువుల సముదాయముతో నిండినదీ, వాతాహత జలాశయమ్ = వాయువుచేత కొట్టబడిన జలమునకు నిలయము, ఆకాశే = ఆకాశమునందు, అనిలోద్ధూతమ్ = వాయువుచేత ఎగురగొట్టబడినది, ఊర్మిభిః = తరంగములచేత, ప్రలపన్తమ్ ఇవ = మాటలాడుచున్నట్లున్నది అయిన సముద్రమును, దదృశుః = చూచిరి.

తా. మహాత్ములైన ఆ వానరులు ఆ సముద్రమును చూచిరి. అది వాయువుతో కలిసిపోయిన ట్లుండి, రత్నాల ప్రోగుల ధ్వనులతోను, జలధ్వనులతోను నిండి, కోపించినదా అన్నట్లు పైకి ఎగురుచుండెను. జలజంతువుల సముదాయముతో నిండిన ఆ సముద్రములోని జలము వాయువుచేత కొట్టబడుచుండెను. వాయువు ఆకాశము మీదికి ఎగురగొట్టుచుండగా బయలుదేరిన తరంగములతో అది ఏమేమో మాటలాడుచున్నట్లుండెను. 122,123

మూ. తతో విస్మయమాపన్నా హరయో దదృశుః స్థితాః, 124
భ్రాన్తోర్మిజాలసంనాదం ప్రలోలమివ సాగరమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే చతుర్థః సర్గః.

ప్ర. అ. తతః = అటుపిమ్మట, స్థితాః = నిలచిన, హరయః = వానరులు, భ్రాన్తోర్మిజాలసంనాదమ్ = తిరుగుచున్న తరంగసముదాయముల ధ్వని గల, ప్రలోలమివ = కదలిపోవుచున్నదా అన్నట్లున్న, సాగరమ్ = సముద్రమును, విస్మయమ్ = ఆశ్చర్యమును, ఆపన్నాః = పొందినవారై, దదృశుః = చూచిరి.

తా. ఆ సముద్రము పైకి లేచి మెలికలు తిరుగుచున్న తరంగముల ధ్వనులతో నిండి కదలిపోవుచున్నదా అన్నట్లుండెను. ఆ వానరులందరు ఆశ్చర్యచకితులై అట్లే నిలచి ఆ సముద్రమును చూచిరి. 124

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో చతుర్థసర్గ సమాప్తము.

అథ పఞ్చమః సర్గః

[రాముడు సీతను స్మరించుచు విలపించుట.]

మూ. సా తు నీలేన విధివత్ స్వారక్షా సుసమాహితా,
సాగరస్యోత్తరే తీరే సాధు సా వినివేశితా. 1

ప్ర. అ. నీలేన=నీలునిచేత, విధివత్=నియమానుసారముగా, స్వారక్షా=బాగుగా రక్షింపబడినది, సుసమాహితా=బాగుగా కూర్చబడినదీ (సావధానము చేయబడినదీ) అయిన, సా=ప్రసిద్ధమైన, సా=ఆ సేన, సాగరస్య=సముద్రముయొక్క, ఉత్తరే తీరే= ఉత్తరతీరమునందు, సాధు=బాగుగా, వినివేశితా=నిలుపబడినది.

తా. నీలుడు యథావిధిగా సావధానము చేయుచు, బాగుగా రక్షించుచున్న ఆ సేన సముద్రము ఉత్తరతీరమునందు బాగుగా నిలుపబడెను. 1

మూ. మైన్దశ్చ ద్వివిదశ్చోభౌ తత్ర వానరపుఙ్గవౌ,
విచేరతుశ్చ తాం సేనాం రక్షార్థం సర్వతో దిశమ్. 2

ప్ర. అ. తత్ర=అక్కడ, వానరపుఙ్గవౌ=వానరశ్రేష్ఠులైన, మైన్దశ్చ=మైందుడు, ద్వివిదశ్చైవ=ద్వివిదుడు, ఉభౌ=ఇద్దరూ, రక్షార్థమ్=రక్షణము నిమిత్తము, సర్వతో దిశమ్=అన్ని దిక్కులవైపూ, తాం సేనామ్=ఆ సేనను, విచేరతుః=సంచరించిరి.

తా. వానరశ్రేష్ఠులైన మైందద్వివిదు లిద్దరూ రక్షణము నిమిత్తము ఆ సేనలో అన్ని దిక్కులందు సంచరించిరి. 2

మూ. నివిష్టాయాం తు సేనాయాం తీరే నదనదీపతేః,
పార్శ్వస్థం లక్ష్మణం దృష్ట్వా రామో వచనమబ్రవీత్. 3

ప్ర. అ. నదనదీపతేః=కొండకాలువలకు నదులకు పతియైన సముద్రముయొక్క, (పశ్చిమాభిముఖముగా ప్రవహించునది 'నదము'. పూర్వాభిముఖముగా ప్రవహించునది 'నది') తీరే= తీరమునందు, సేనాయామ్=సేన, నివిష్టాయామ్=నిలిచినదగుచుండగా, రామః=రాముడు, పార్శ్వస్థమ్=పార్శ్వమునందున్న, లక్ష్మణమ్=లక్ష్మణుని, దృష్ట్వా=చూచి, వచనమ్= వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. సముద్రతీరమునందు సైన్యము నిలచిన పిమ్మట రాముడు ప్రక్కనే ఉన్న లక్ష్మణునితో ఇట్లు పలికెను. 3

మూ. శోకశ్చ కిల కాలేన గచ్ఛతా హ్యపగచ్ఛతి,
మమ చాపశ్యతః కాన్తామహన్యహని వర్ధతే. 4

ప్ర. అ. శోకః=శోకము, గచ్ఛతా=గడచుచున్న, కాలేన=కాలముచేత, అపగచ్ఛతి కిల=తొలగిపోవునట. కాన్తామ్=ప్రియురాలిని, అపశ్యతః=చూడని, మమ చ=నాయొక్క శోకము, అహన్యహని=ప్రతిదినమునందు, వర్ధతే=వృద్ధిపొందుచున్నది.

తా. కాలము గడచుచుండగా శోకము శాంతించు నని చెప్పుదురు. కాని నా ప్రియురాలు కనబడకుండుటచేత నా శోకము రోజురోజుకు వృద్ధిచెందుచున్నది. 4

మూ. న మే దుఃఖం ప్రియా దూరే న మే దుఃఖం హృతేతి చ,
ఏతదేవానుశోచామి వయోఽస్యా హ్యతివర్తతే. 5

ప్ర. అ. ప్రియా=ప్రియురాలు, దూరే=దూరమునందున్న దని, మే=నాకు, దుఃఖమ్=దుఃఖము, న=లేదు. హృతేతి చ=హరించబడిన దని కూడ, మే=నాకు, దుఃఖమ్=దుఃఖము, న=లేదు. అస్యాః=ఈమెయొక్క, వయః=వయస్సు, అతివర్తతే హి=దాటిపోవుచున్నది కదా! ఏతదేవ=దీనినిగూర్చియే, అనుశోచామి=దుఃఖించుచున్నాను.

తా. ప్రియురాలు దూరమునందున్నందుకు నాకు దుఃఖము లేదు. ఆమె హరింపబడినందుకు నాకు దుఃఖము లేదు. ఆమె వయస్సు దాటిపోవుచున్నది. దీనిని గూర్చియే విచారించుచున్నాను. 5

మూ. వాహి వాత యతః కాన్తా తాం స్పృష్ట్వా మామపి స్పృశ,
త్వయి మే గాత్రసంస్పర్శశ్చన్ద్రే దృష్టిసమాగమః. 6

ప్ర. అ. వాత=వాయువా! కాన్తా=ప్రియురాలు, యతః=ఎటువైపున ఉన్నదో అటువైపు నుండి, వాహి=వీచుము. తామ్=ఆమెను, స్పృష్ట్వా=స్పృశించి, మామపి= నన్నుకూడ, స్పృశ=స్పృశించుము. మే=నాకు, గాత్రసంస్పర్శః=నా ప్రియురాలి గాత్రస్పర్శ, త్వయి=నీయందు లభించును. దృష్టిసమాగమః=చూపుల కలయిక, చన్ద్రే= చంద్రునియందు లభించును.

తా. ఓ! వాయువా! నా ప్రియురాలు ఉన్న వైపునుండి ఇటు వీచుము. ఆమెను స్పృశించి నన్నుకూడ స్పృశించుము. నీ ద్వారా నాకు నా ప్రియురాలి శరీరము స్పర్శ లభించును. ఆమె చూచిన చంద్రుని చూచుటచే ఆమె చూపులతో నా చూపులకు సంబంధము ఏర్పడును. 6

మూ. తన్మే దహతి గాత్రాణి విషం పీతమివాశయే,
హా నాథేతి ప్రియా సా మాం హ్రియమాణా యదబ్రవీత్. 7

ప్ర. అ. హ్రియమాణా=హరించబడుచున్న, సా ప్రియా=ఆ ప్రియురాలు,

మాట ఏది కలదో, తత్=అది, పీతమ్= త్రాగబడిన, విషమ్ ఇవ=విషము వలె, ఆశయే=నా హృదయమునందున్నదై, మే= నాయొక్క, గాత్రాణి=అవయవములను, దహతి=కాల్చివేయుచున్నది.

తా. హరించబడుచున్న సమయమునందు నా ప్రియురాలు హా! నాథా! అని విలపించి ఉండును. అది నా మనస్సులో ఉండి, త్రాగిన విషము వలె నా అవయవములను కాల్చివేయుచున్నది. 7

మూ. తద్వియోగేన్ధనవతా తచ్చిన్తావిమలార్చిషా,
రాత్రిందివం శరీరం మే దహ్యతే మదనాగ్నినా. 8

ప్ర. అ. తద్వియోగేన్ధనవతా=ఆమె వియోగ మను కట్టెలు కలది, తచ్చిన్తావిమలార్చిషా=ఆమె చింత అను నిర్మలమైన జ్వాల గలది అయిన, మదనాగ్నినా=మన్మథాగ్నిచేత, మే=నాయొక్క, శరీరమ్=శరీరము, రాత్రిందివమ్=రేయింబవళ్లు, దహ్యతే=కాల్చబడుచున్నది.

తా. ఆమె వియోగ మనే కట్టెలు, ఆమెను గూర్చిన చింత అనే తీవ్రమైన జ్వాలలు గల మన్మథాగ్ని రేయింబవళ్లు నా శరీరమును కాల్చివేయుచున్నది. 8

మూ. అవగాహ్యార్ణవం స్వప్స్యే సౌమిత్రే భవతా వినా,
ఏవం చ ప్రజ్వలన్ కామో న మాం సుప్తం జలే దహేత్. 9

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా! భవతా వినా=నీవు లేకుండగా, అర్ణవమ్=సముద్రమును, అవగాహ్య=ప్రవేశించి, స్వప్స్యే=నిద్రపోయెదను. ఏవం చ=ఈ విధముగా, జలే= జలమునందు, సుప్తమ్=నిద్రించిన, మామ్=నన్ను, ప్రజ్వలన్=ప్రజ్వలించుచున్న, కామః=కామము, న దహేత్=దహించదు.

తా. లక్ష్మణా! నీవు లేకుండగా నేనొక్కడనే ఈ సముద్రములో దిగి పండుకొనెదను. ఈ విధముగా సముద్రములో నిద్రించుచున్న నన్ను ప్రజ్వలించుచున్న కామము కాల్చకుండా ఉండునేమో! 9

మూ. బహ్వేతత్కామయానస్య శక్యమేతేన జీవితుమ్,
యదహం సా చ వామోరూరేకాం ధరణిమాశ్రితౌ. 10

ప్ర. అ. అహమ్=నేను, సా=ఆ, వామోరూః చ=సుందరములైన ఊరువులు గల సీత, ఏకామ్=ఒక్క, ధరణిమ్=భూమిని, ఆశ్రితౌ ఇతి యత్=ఆశ్రయించినాము అనునది ఏది కలదో, ఏతత్=ఇది, కామయానస్య=కామము గల నాకు, బహు=చాల ఎక్కువ. ఏతేన=దీనిచేత, జీవితుమ్=జీవించుటకు,

తా. నేను, ఆమె ఒకే భూమిమీద ఉన్నాము అనునదియే కామాతురుడనైన నాకు ఎంతో గొప్ప విషయము; దీనిచేత జీవించుటకు శక్య మగును. 10

మూ. కేదారస్యేవ కేదారః సోదకస్య నిరూదకః,
ఉపస్నేహేన జీవామి జీవన్తీం యచ్ఛృణోమి తామ్. 11

ప్ర. అ. తామ్=ఆమెను, జీవన్తీమ్=జీవించి ఉన్నదానినిగా, యత్=ఎందువలన, శృణోమి=వినుచున్నానో అందువలన, సోదకస్య=ఉదకముతో కూడిన, కేదారస్య= వరిచేనుయొక్క, ఉపస్నేహేన=తడుపుచేత, నిరూదకః=నీరు లేని, కేదారః ఇవ=వరిచేను వలె, జీవామి=జీవించుచున్నాను.

తా. ఆమె జీవించి ఉన్నదని వినుటచే, నీళ్లు లేని వరిచేను నీళ్లు ఉన్న వరిచేను, ప్రక్కన ఉండుటచే దాని తడి తగిలి జీవించినట్లు జీవించుచున్నాను.

మూ. కదా ను ఖలు సుశ్రోణీం శతపత్త్రాయతేక్షణామ్,
విజిత్య శత్రూన్ ద్రక్ష్యామి సీతాం స్ఫీతామివ శ్రియమ్. 12

ప్ర. అ. శత్రూన్=శత్రువులను, విజిత్య=జయించి, సుశ్రోణీమ్=అందమైన కటిస్థలము కలది, శతపత్రాయతేక్షణామ్=పద్మములవలె విశాలములైన నేత్రములు కలది, స్ఫీతామ్= అధికమైన, శ్రియమివ=రాజ్యలక్ష్మివలె ఉన్నది అయిన, సీతామ్=సీతను, కదా ఖలు=ఎప్పుడు, ద్రక్ష్యామి=చూచెదనో!

తా. నేను శత్రువులను జయించి, అందమైన కటిప్రదేశము, పద్మములవంటి నేత్రములు గల, సమృద్ధమైన రాజ్యలక్ష్మివలె ఉన్న సీతను ఎన్నడు చూడగలనో కదా? 12

మూ. కదా సుచారుదన్తోష్ఠం తస్యాః పద్మమివాననమ్,
ఈషదున్నామ్య పాస్యామి రసాయనమివాతురః. 13

ప్ర. అ. సుచారుదన్తోష్ఠమ్=చాల అందమైన దంతములు ఓష్ఠములు కల, పద్మమివ= పద్మమువలె ఉన్న, తస్యాః=ఆమెయొక్క, ఆననమ్=ముఖమును, ఈషత్=కొంచెము, ఉన్నామ్య=ఎత్తి, ఆతురః=రోగి, రసాయనమివ=శరీరారోగ్య సిద్ధిని కలిగించు ఔషధమునువలె, కదా=ఎప్పుడు, పాస్యామి=పానముచేసెదనో!

తా. అందమైన దంతములు, ఓష్ఠములు కల పద్మతుల్యమైన ఆమె ముఖమును కొంచెము పైకెత్తి రోగి శరీరారోగ్యవర్ధకమైన రసాయన మనే ఔషధమును త్రాగినట్లు ఎన్నడు త్రాగెదనో! 13

మూ. తౌ తస్యాః సహితౌ పీనౌ స్తనౌ తాలఫలోపమౌ,

ప్ర. అ. హసన్త్యాః=నవ్వుచున్న, తస్యాః=ఆమెయొక్క, సహితౌ=దగ్గరగా ఉన్నవి, పీనౌ=బలిసినవి, తాలఫలోపమౌ=తాలఫలములతో సమానములు, సోత్కమ్పౌ=కంపముతో కూడినవి అయిన, తౌ=ఆ, స్తనౌ=స్తనములు, మామ్=నన్ను, కదా ఖలు=ఎప్పుడు, భజిష్యతః ను=పొందగలవో కదా!

తా. దగ్గరగా కలిసి ఉన్నవి, బలిసినవి, తాలఫలముల వలె ఉన్నవి, కదలుచున్నవి అయిన ఆమె స్తనములు నా కెప్పుడు ఆనందము కలిగించునోకదా!

మూ. సా నూనమసితాపాఙ్గీ రక్షోమధ్యగతా సతీ,
మన్నాథా నాథహీనేవ త్రాతారం నాధిగచ్ఛతి. 15

ప్ర. అ. అసితాపాఙ్గీ=నల్లని నేత్రాంతములు కలది, మన్నాథా=నేను నాథుడుగా కలదీ అయిన, సా=ఆమె, రక్షోమధ్యగతా సతీ=రాక్షసుల మధ్యను పొందినదై, నూనమ్=నిశ్చయముగా, నాథహీనేవ=నాథుడు లేనిది వలె, త్రాతారమ్=రక్షకుణ్ణి, నాధిగచ్ఛతి=పొందుటలేదు.

తా. నల్లని నేత్రాంతములు గల ఆ సీత రాక్షసుల మధ్య ఉన్నదై, నాథుడనైన నేను ఉన్నను, నాథుడు లేనిది వలె రక్షకు లెవ్వరూ లేక దుఃఖించుచున్నది! 15

మూ. కథం జనకరాజస్య దుహితా మమ చ ప్రియా,
రాక్షసీమధ్యగా శేతే స్నుషా దశరథస్య చ. 16

ప్ర. అ. జనకరాజస్య=జనకమహారాజుయొక్క, దుహితా=కూతురు, మమ=నాయొక్క, ప్రియా=ప్రియురాలు, దశరథస్య=దశరథునియొక్క, స్నుషా=కోడలు అయిన ఆ సీత, రాక్షసీమధ్యగా=రాక్షసస్త్రీల మధ్యయం దున్నదై, కథమ్=ఎట్లు, శేతే= శయనించుచున్నదో!

తా. జనకమహారాజు కూతురు, నా భార్య, దశరథుని కోడలు అయిన ఆ సీత, రాక్షసస్త్రీల మధ్య ఎట్లు శయనించుచున్నదో కదా! 16

మూ. అవిక్షోభ్యాణి రక్షాంసి సా విధూయోత్పతిష్యతి,
విధూయ జలదాన్నీలాన్ శశిలేఖా శరత్స్వివ. 17

ప్ర. అ. శరత్సు=శరత్కాలమునందు, శశిలేఖా=చంద్రరేఖ, నీలాన్=నల్లనైన, జలదాన్=మేఘములను, విధూయ ఇవ=తొలగించి వలె, సా=ఆమె, అవిక్షోభ్యాణి=క్షోభింప శక్యము కాని, రక్షాంసి=రాక్షసులను, విధూయ=దూరముగా త్రోసివేసి, ఉత్పతిష్యతి= పైకి రాగలదు.

పైకి వచ్చినట్లు ఆమె క్షోభింప శక్యము కాని రాక్షసులను దూరముగా త్రోసివేసి పైకి రాగలదు. 17

మూ. స్వభావతనుకా నూనం శోకేనానశనేన చ,
భూయస్తనుతరా సీతా దేశకాలవిపర్యయాత్. 18

ప్ర. అ. స్వభావతనుకా=స్వభావముచేతనే సన్ననైన, సీతా=సీత, దేశకాలవిపర్యయాత్= దేశకాలముల వైపరీత్యమువలన, శోకేన=శోకముచేతను, అనశనేన=భుజించకపోవుటచేతను, నూనమ్=నిశ్చయముగా, భూయః=ఇంకను, తనుతరా=ఎక్కువ చిక్కి ఉండును.

తా. స్వభావముచేతనే సన్నముగా ఉండు సీత దేశకాలముల వైపరీత్యము వలన, శోకముచేతను, భుజించకపోవుటచేతను ఇంకను చిక్కిపోయి ఉండును.18

మూ. కదా ను రాక్షసేన్ద్రస్య నిధాయోరసి సాయకాన్,
సీతాం ప్రత్యాహరిష్యామి శోకముత్సృజ్య మానసమ్. 19

ప్ర. అ. రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, ఉరసి=వక్షఃస్థలమునందు, సాయకాన్= బాణములను, నిధాయ=ఉంచి, మానసమ్=మనస్సుకు సంబంధించిన, శోకమ్=శోకమును, ఉత్సృజ్య=విడచి, సీతామ్=సీతను, కదా ను=ఎప్పుడు, ప్రత్యాహరిష్యామి=తిరిగి తీసికొని వచ్చెదనో!

తా. రావణుని వక్షఃస్థలముపై బాణములను ప్రయోగించి, మనస్సులోని శోకమును తొలగించుకొని సీతను ఎప్పుడు తిరిగి తీసికొని వచ్చెదనో కదా!19

మూ. కదా ను ఖలు మే సాధ్వీ సీతా సురసుతోపమా,
సోత్కణ్ఠా కణ్ఠమాలమ్బ్య మోక్ష్యత్యానన్దజం జలమ్. 20

ప్ర. అ. సాధ్వీ=పతివ్రత, సురసుతోపమా=దేవతాస్త్రీతో సమానురాలు అయిన, సీతా= సీత, సోత్కణ్ఠా=వేడుకతో కూడినదై, మే=నాయొక్క, కణ్ఠమ్=కంఠమును, ఆలమ్బ్య=పట్టుకొని, కదా ఖలు=ఎప్పుడు, ఆనన్దజమ్=ఆనందమువలన కలిగిన, జలమ్=జలమును, మోక్ష్యతి ను=విడచునో కదా!

తా. పతివ్రత, దేవతాస్త్రీతో సమానురాలూ అయిన సీత బెంగతో నా కంఠమును కౌగలించుకొని ఆనందమువలన కలిగిన కన్నీళ్ళను ఎప్పుడు విడచునో కదా! 20

మూ. కదా శోకమిమం ఘోరం మైథిలీవిప్రయోగజమ్,
సహసా విధమిష్యామి వాసః శుద్ధేతరం యథా. 21

ప్ర. అ. మైథిలీవిప్రయోగజమ్=సీతావియోగమువలన కలిగిన, ఘోరమ్=భయంకరమైన, ఇమమ్=ఈ, శోకమ్=శోకమును, శుక్లేతరమ్=నల్లని, వాసః యథా=వస్త్రమును వలె, కదా=ఎప్పుడు, సహసా=వెంటనే, విప్రమోక్ష్యామి ను=విడువగలనో!

తా. సీతావియోగమువలన కలిగిన ఈ శోకమును, మాసిపోయిన వస్త్రమును విడచి నట్లు, వెంటనే ఎప్పుడు విడచెదనో! 21

మూ. ఏవం విలపతస్తస్య తత్ర రామస్య ధీమతః,
దినక్షయాన్మన్దవపుర్భాస్కరోఽస్తముపాగతః. 22

ప్ర. అ. ధీమతః=బుద్ధిమంతుడైన, తస్య=ఆ, రామస్య=రాముడు, తత్ర= అక్కడ, ఏవమ్=ఇట్లు, విలపతః=విలపించుచుండగా, దినక్షయాత్=దినము క్షీణించుటవలన, మన్దవపుః=మందమైన శరీరము గల, భాస్కరః=సూర్యుడు, అస్తమ్ ఉపాగతః= అస్తాద్రిని పొందెను.

తా. బుద్ధిమంతుడైన రాముడు అక్కడ ఈ విధముగా విలపించుచుండగా పగలు గడచిపోవుటచే మందమైన శరీరము గల సూర్యుడు అస్తమించెను.22

మూ. ఆశ్వాసితో లక్ష్మణేన రామః సన్ధ్యాముపాసత,
స్మరన్ కమలపత్రాక్షీం సీతాం శోకాకులీకృతః. 23

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే పఞ్చమః సర్గః.

ప్ర. అ. కమలపత్రాక్షీమ్=కమలపత్రములవంటి నేత్రములు గల, సీతామ్=సీతను, స్మరన్=స్మరించుచు, శోకాకులీకృతః=శోకముచేత వ్యాకులము చేయబడిన, రామః= రాముడు, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, ఆశ్వాసితః=ఓదార్చబడినవాడై, సన్ధ్యామ్=సంధ్యను, ఉపాసత=ఉపాసించెను.

తా. పద్మపత్రములవంటి నేత్రములు గల సీతను స్మరించుచు శోకముతో బాధపడుచున్న ఆ రాముడిని లక్ష్మణుడు ఓదార్చెను. పిదప ఆతడు సంధ్యను ఉపాసించెను. 23

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండములో పంచమసర్గ సమాప్తము.

అథ షష్ఠః సర్గః

[లంకలో రావణుడు రాక్షసులతో ఆలోచన చేయుట.]

మూ. లఙ్కాయాం తు కృతం కర్మ ఘోరం దృష్ట్వా భయావహమ్,
రాక్షసేన్ద్రో హనుమతా శక్రేణేవ మహాత్మనా, 1
అబ్రవీద్రాక్షసాన్ సర్వాన్ హ్రియా కించిదవాఙ్ముఖః.

ప్ర. అ. మహాత్మనా=మహాత్ముడైన, శక్రేణేవ=దేవేంద్రునిచేత వలె, హనుమతా= హనుమంతునిచేత, లఙ్కాయామ్=లంకయందు, కృతమ్=చేయబడిన, భయావహమ్=భయమును కలిగించు, ఘోరమ్=ఘోరమైన, కర్మ=పనిని, దృష్ట్వా=చూచి, రాక్షసేన్ద్రః= రావణుడు, హ్రియా=సిగ్గుచేత, కించిత్=కొంచెము, అవాఙ్ముఖః=క్రిందికి ముఖము గలవాడై, సర్వాన్=సమస్తమైన, రాక్షసాన్=రాక్షసులను గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. మహాత్ముడైన హనుమంతుడు, దేవేంద్రుడు వలె లంకలో చేసిన భయంకరములు, ఘోరములు అయిన కృత్యములను చూచి, రావణుడు సిగ్గుతో కొంచెము తల వంచుకొని మంత్రు లందరితో ఇట్లు పలికెను. 1

మూ. ధర్షితా చ ప్రవిష్టా చ లఙ్కా దుష్ప్రసహా పురీ, 2
తేన వానరమాత్రేణ దృష్టా సీతా చ జానకీ.

ప్ర. అ. వానరమాత్రేణ=వానరమాత్రుడైన, తేన=వానిచేత, దుష్ప్రసహా=సహింప శక్యము కాని, లఙ్కా పురీ=లంకాపట్టణము, ధర్షితా చ=ఎదిరించబడినది, ప్రవిష్టా చ= ప్రవేశించబడినది. జానకీ=జనకరాజకుమారియైన, సీతా చ=సీత కూడ, దృష్టా=చూడబడినది.

తా. ఆ వానరమాత్రుడు వచ్చి ఎదిరింప శక్యము కాని లంకానగరమును ఎదిరించి, ప్రవేశించి, జనకరాజకుమారియైన సీతను చూడగలిగినాడు! 2

మూ. ప్రాసాదో ధర్షితశ్చైత్యః ప్రవరా రాక్షసా హతాః, 3
ఆవిలా చ పురీ లఙ్కా సర్వా హనుమతా కృతా.

ప్ర. అ. హనుమతా=హనుమంతునిచేత, చైత్యః ప్రాసాదః=చైత్యప్రాసాదము, ధర్షితః= ధ్వంసముచేయబడినది. ప్రవరాః=శ్రేష్ఠులైన, రాక్షసాః=రాక్షసులు, హతాః=చంపబడినారు. సర్వా=సమస్తమైన, లఙ్కా పురీ=లంకాపట్టణము, ఆవిలా=వ్యాకులమైనదిగా, కృతా= చేయబడినది.

తా. ఆ హనుమంతుడు చైత్యప్రాసాదమును ధ్వంసము చేసినాడు. గొప్ప

రాక్షసవీరులను చంపివేసినాడు. లంకాపట్టణమునంతా వ్యాకులము చేసినాడు.3

మూ. కిం కరిష్యామి భద్రం వో కిం వా యుక్తమనన్తరమ్, 4
ఉచ్యతాం నః సమర్థం యత్కృతం చ సుకృతం భవేత్.

ప్ర. అ. వః=మీకు, భద్రమ్=మంగళ మగుగాక. కిమ్=ఏమి, కరిష్యామి= చేసెదను? అనన్తరమ్=తరువాత చేయవలసినది, కిం వా=ఏది, యుక్తమ్=యుక్తము? నః=మనకు, యత్=ఏది, సమర్థమ్=హితమో, కృతమ్=చేయబడినదై, సుకృతమ్=బాగుగా చేయబడినది, భవేత్=అగునో, అది, ఉచ్యతామ్=చెప్పబడుగాక.

తా. మీకందరికి క్షేమ మగుగాక. ఇప్పుడు నేనేమి చేయవలెను? ఏది యుక్తము? ఏది చేసినచో మంచిదిగా ఉండునో, ఏది మనకు హితమో అది చెప్పుడు. 4

మూ. మన్త్రిమూలం చ విజయం ప్రవదన్తి మనస్వినః, 5
తస్మాద్వై రోచయే మన్త్రిం రామం ప్రతి మహాబలాః.

ప్ర. అ. మహాబలాః=గొప్ప బలము గలవారలారా! విజయమ్=విజయమును, మన్త్రిమూలమ్=మంత్రమే మూలముగా కలదానినిగా, మనస్వినః=ఉత్తమమైన మనస్సు కలవారు, ప్రవదన్తి=చెప్పుదురు. తస్మాత్=ఆ కారణమువలన, రామం ప్రతి=రాముని గూర్చి, మన్త్రిమ్=ఆలోచనను, రోచయే=ఇష్టపడుచున్నాను.

తా. ఓ! మహాబలశాలులారా! మంత్రము (ఆలోచన) వలననే విజయము సిద్ధించునని పండితులు చెప్పుదురు. అందుచే రాముని విషయమున ఆలోచించవలె నని కోరుచున్నాను. 5

మూ. త్రివిధాః పురుషా లోకే ఉత్తమాధమమధ్యమాః, 6
తేషాం తు సమవేతానాం గుణదోషౌ వదామ్యహమ్.

ప్ర. అ. లోకే=లోకమునందు, ఉత్తమాధమమధ్యమాః=ఉత్తములు, మధ్యములు, అధములు అను, త్రివిధాః=మూడు విధములైన, పురుషాః=పురుషులు ఉందురు. సమవేతానామ్=కలసిన (మొత్తము), తేషామ్=వారియొక్క, గుణదోషౌ=గుణదోషములను, అహమ్=నేను, వదామి=చెప్పుచున్నాను.

తా. లోకములో ఉత్తములు, మధ్యములు, అధములు అను మూడు విధాల మనుష్యులుందురు. వారి అందరి గుణదోషములను గూర్చి చెప్పెదను.6

మూ. మన్త్రిభిర్హితసంయుక్తైః సమర్థైర్మన్త్రనిర్ణయే, 7

సహితో మన్త్రయిత్వా యః కర్మారమ్భాన్ ప్రవర్తయేత్, 8
దైవే చ కురుతే యత్నం తమాహుః పురుషోత్తమమ్.

ప్ర. అ. యః=ఎవడు, హితసంయుక్తైః=హితపరులు, మన్త్రనిర్ణయే= మంత్రమును నిర్ణయించుటయందు, సమర్థైః=సమర్థులు అయిన, మన్త్రిభిః=మంత్రులతో గాని, సమానార్థైః=సమానమైన ప్రయోజనము గల, మిత్రైర్వాపి=మిత్రులతోగాని, అధికైః= అధికులైన, బాన్ధవైర్వాపి=బంధువులతో గాని, సహితః=కూడినవాడై, మన్త్రయిత్వా= ఆలోచించి, కర్మారమ్భాన్=కార్యముల ఆరంభములను, ప్రవర్తయేత్=ప్రవర్తింపచేయునో, దైవే చ=దైవమువిషయమునందు కూడ, యత్నమ్=ప్రయత్నమును, కురుతే=చేయునో, తమ్=ఆతనిని, పురుషోత్తమమ్=పురుషులలోఉత్తమునిగా, ఆహుః=చెప్పుదురు.

తా. హితమును కోరువారు, మంత్రమును నిర్ణయించుటయందు సమర్థులూ అయిన మంత్రులతో గాని, ఒకే విధమైన ప్రయోజనము గల మిత్రులతో గాని, అధికులైన బంధువులతో గాని కలిసి ఆలోచన చేసి ఎవడు పనులను ప్రారంభించునో, దైవమును అనుకూలము చేసికొనుటకు కూడ యత్నము చేయునో ఆతడు పురుషులలో ఉత్తముడు అని చెప్పుదురు. 7, 8

మూ. ఏకోఽర్థం విమృశేదేకో ధర్మే ప్రకురుతే మనః, 9
ఏకః కార్యాణి కురుతే తమాహుర్మధ్యమం నరమ్.

ప్ర. అ. (ఎవడు) ఏకః=ఒంటరివాడై, అర్థమ్=కార్యమును గూర్చి, విమృశేత్= విమర్శించునో, ఏకః=ఒంటరివాడై, ధర్మే=ధర్మమునందు, మనః=మనస్సును, ప్రకురుతే=చేయునో, ఏకః=ఒంటరివాడై, కార్యాణి=కార్యములను, కురుతే=చేయునో, తం నరమ్=ఆ మనుష్యుని, మధ్యమమ్=మధ్యమునిగా, ఆహుః=చెప్పుచున్నారు.

తా. ఎవడు ఒంటరిగానే ఆలోచన చేయునో, ఒంటరిగానే ధర్మమును నిర్ణయించునో, ఒంటరిగానే పనులు చేయునో ఆతనిని మధ్యముడు అని అందురు. 9

మూ. గుణదోషా వనిశ్చిత్య త్యక్త్వా దైవవ్యపాశ్రయమ్, 10
కరిష్యామీతి యః కార్యముపేక్షేత్స నరాధమః.

ప్ర. అ. "వ్యక్తం దైవవ్యపాశ్రయః" అను ప్రాచ్యపాఠము బాగున్నది. యః=ఎవడు, గుణదోషా=గుణదోషములను, వ్యక్తమ్=స్పష్టముగా, వనిశ్చిత్య=నిశ్చయించక, దైవవ్యపాశ్రయః=దైవమే ఆశ్రయముగా కలవాడై, కరి

సః=అతడు, నరాధమః=నరులలో అధముడు.

తా. గుణదోషములను సరిగా నిర్ణయించకుండగా దైవము మీదనే ఆధారపడి, "చేయవచ్చునులే" అని కార్యమును ఉపేక్షించువాడు నరాధముడు. 10

మూ. యథేమే పురుషా నిత్యముత్తమాధమమధ్యమాః, 11
ఏవం మన్త్రోఽపి విజ్ఞేయ ఉత్తమాధమమధ్యమః.

ప్ర. అ. నిత్యమ్=ఎల్లప్పుడు, ఇమే=ఈ, పురుషాః=పురుషులు, యథా= ఎట్లు, ఉత్తమాధమమధ్యమాః=ఉత్తములు, అధములు, మధ్యములుగా ఉన్నారో, ఏవమ్= ఇట్లు, మన్త్రోఽపి=మంత్రము కూడ, ఉత్తమాధమమధ్యమః=ఉత్తమము, అధమము, మధ్యమము అని, విజ్ఞేయః=తెలియదగినది.

తా. పురుషులలో ఉత్తములు, మధ్యములు, అధములు ఉన్నట్లే, మంత్రములో కూడ ఉత్తమము, మధ్యమము, అధమము, అను భేదములు నిత్యము ఉన్నవి. 11

మూ. ఐకమత్యముపాగమ్య శాస్త్రదృష్టేన చక్షుషా, 12
మన్త్రిణో యత్ర నిరతాస్తమాహుర్మన్త్రిముత్తమమ్.

ప్ర. అ. మన్త్రిణః=మంత్రులు, శాస్త్రదృష్టేన=శాస్త్రమునందు చూడబడిన, చక్షుషా=దృష్టితో, ఐకమత్యమ్=ఐకమత్యమును, ఉపాగమ్య=పొంది, యత్ర= దేనియందు, నిరతాః=ఆసక్తులై ఉందురో, తమ్=ఆ, మన్త్రిమ్=మంత్రమును, ఉత్తమమ్=ఉత్తమమైనదానినిగా, ఆహుః=చెప్పుదురు.

తా. శాస్త్రములో చెప్పబడిన దృష్టిని (విధానమును) అనుసరించి, ఐకమత్యమును పొంది, మంత్రులు ఏ ఆలోచనయందు స్థిరముగా ఉందురో అది ఉత్తమము. 12

మూ. బహ్వీరపి మతీర్గత్వా మన్త్రిణామర్థనిర్ణయః, 13
పునర్యత్రైకతాం ప్రాప్తః స మన్త్రో మధ్యమః స్మృతః.

ప్ర. అ. బహ్వీః=అనేకవిధములైన, మతీః=ఆలోచనలను, గత్వాపి=పొంది నను, మన్త్రిణామ్=మంత్రులయొక్క, అర్థనిర్ణయః=కార్యనిర్ణయము, పునః=మరల, యత్ర=ఎక్కడ, ఏకతామ్=ఏకత్వమును, ప్రాప్తః=పొందినదో, సః=ఆ, మన్త్రః=ఆలో చన, మధ్యమః=మధ్యమముగా, స్మృతః=చెప్పబడినది.

తా. మొదట అభిప్రాయభేదము లున్నను మంత్రులు చేసే నిర్ణయము

మూ. అన్యోన్యమతిమాస్థాయ యత్ర సంప్రతిభాష్యతే, 14
న చైకమత్యే శ్రేయోఽస్తి మన్త్రః సోఽధమ ఉచ్యతే.

ప్ర. అ. యత్ర=దేనియందు, అన్యోన్యమతిమ్=వేరు వేరు బుద్ధిని (అభిప్రాయమును), ఆస్థాయ=అవలంబించి, సంప్రతిభాష్యతే=భాషణము చేయబడునో, ఐకమత్యే=ఐకమత్యము విషయమున, శ్రేయః=ప్రీతి, నాస్తి=లేదో, సః మన్త్రః=ఆ మంత్రము, అధమః=అధమముగా, మతః=చెప్పబడినది.

తా. ఎవరికి వారు వేరు వేరు అభిప్రాయములతో మాటలాడుచు ఐకమత్యము నందు ప్రీతిని చూపించక చేయు మంత్రము అధమము. 14

మూ. తస్మాత్సుమన్త్రితం సాధు భవన్తో మతిసత్తమాః, 15
కార్యం సంప్రతిపద్యన్తామేతత్కృత్యం మతం మమ.

ప్ర. అ. తస్మాత్=ఆ కారణమువలన, మతిసత్తమాః=ఉత్తమమైన బుద్ధి గల, భవన్తః= మీరు, సుమన్త్రితమ్=బాగుగా ఆలోచించబడిన, సాధు=మంచిదైన, కార్యమ్=కార్యమును, సంప్రతిపద్యన్తామ్=పొందెదరుగాక. ఏతత్=ఇది, మమ=నాకు, కృత్యమ్= చేయవలసినదిగా, మతమ్=ఇష్టము.

తా. అందుచే ఉత్తమమైన బుద్ధి గల మీరందరు బాగుగా ఆలోచించి ఇప్పుడు చేయవలసిన కార్యమును నిర్ణయింపుడు. దానినే నేను అంగీకరించి చేసెదను. 15

మూ. వానరాణాం హి ధీరాణాం సహస్రైః పరివారితః, 16
రామోఽభ్యేతి పురీం లఙ్కామస్మాకముపరోధకః.

ప్ర. అ. రామః=రాముడు, ధీరాణామ్=ధీరులైన, వానరాణామ్=వానరుల యొక్క, సహస్రైః=సహస్రములతో, పరివారితః=కూడినవాడై, అస్మాకమ్=మనకు, ఉపరోధకః= అడ్డుకొననున్నవాడై, లఙ్కాం పురీమ్=లంకాపట్టణమును గూర్చి, అభ్యేతి=వచ్చుచున్నాడు.

తా. రాముడు ధీరులైన వేలకొలది వానరులతో కలిసి మనలను ఎదిరించుటకై లంకాపురమునకు వచ్చుచున్నాడు. 16

మూ. తరిష్యతి చ సువ్యక్తం రాఘవః సాగరం సుఖమ్, 17
తరసా యుక్తరూపేణ సానుజః సబలానుగః.

ప్ర. అ. రాఘవః=రాముడు, యుక్తరూపేణ=తగిన, తరసా=బలముచేత, సానుజః=తమ్మునితో కూడినవాడై, సబలానుగః=సైన్యముతోను అనుచరులతోనూ

తరిష్యతి చ= దాటగలడు కూడ.

తా. రాముడు తగిన బలముచేత, తమ్మునితోను, సైన్యముతోను, ఇతరులైన అనుచరులతోను కూడినవాడై సముద్రమును సుఖముగా తప్పక దాటగలడు. 17

మూ. సముద్రముచ్ఛోషయతి వీర్యేణాన్యత్కరోతి వా, 18
తస్మిన్నేవంవిధే కార్యే విరుద్ధే వానరైః సహ,
హితం పురే చ సైన్యే చ సర్వం సంమన్త్ర్యతాం మమ. 19

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే షష్ఠః సర్గః.

ప్ర. అ. సముద్రమ్=సముద్రమును, ఉచ్ఛోషయతి=ఎండించును. వీర్యేణ= పరాక్రమముచేత, అన్యద్వా=మరొకటి ఏదైనా, కరోతి=చేయును. వానరైః సహ=వానరులతో కూడ, విరుద్ధే=విరోధముతో కూడిన, తస్మిన్=ఆ, ఏవంవిధే=ఈ విధమైన, కార్యే= కార్యమునందు, మమ=నాయొక్క, పురే=పట్టణమునందు, సైన్యే=సైన్యమునందు, హితమ్=హితమైన, సర్వమ్=సమస్తము, సంమన్త్ర్యతామ్=ఆలోచించబడుగాక.

తా. రాముడు సముద్రమును ఎండింపచేసినా చేయవచ్చును. పరాక్రమముచేత మరేమైనా చేయవచ్చును. అందుచేత వానరులతో కూడ విరోధము కలిగి ఇట్టి పరిస్థితి ఏర్పడిన ఈ సమయమునందు నా పురమునకు, సైన్యమునకు ఏది హితమో అట్టి కార్యమును ఆలోచించుడు. 18, 19

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో ఆరవసర్గ సమాప్తము.

అథ సప్తమః సర్గః

[రాక్షసులు తమ తమ బలమును ప్రకటించుచు "ఏ మాత్రము దిగులుచెంద వలసిన పని లేదు" అని రావణునకు చెప్పుట.]

మూ. ఇత్యుక్తా రాక్షసేన్ద్రేణ రాక్షసాస్తే మహాబలాః,
ఊచుః ప్రాఞ్జలయః సర్వే రావణం రాక్షసేశ్వరమ్, 1
ద్విషత్పక్షమవిజ్ఞాయ నీతిబాహ్యాస్త్వబుద్ధయః.

ప్ర. అ. రాక్షసేన్ద్రేణ=రావణునిచేత, ఇతి=ఇట్లు, ఉక్తాః=పలకబడిన, మహాబలాః=గొప్ప బలము గలవారు, నీతిబాహ్యాః=నీతికి దూరమైనవారు, అబుద్ధయః=బుద్ధివిహీనులు అయిన, తే రాక్షసాః=ఆ రాక్షసులు, సర్వే=అందరూ, ప్రాఞ్జలయః =ఎత్తబడిన దోసిళ్ళు గలవారై, ద్విషత్పక్షమ్=శత్రుపక్షమును, అవిజ్ఞాయ=తెలిసికొనక, రాక్షసేశ్వరమ్=రాక్షసరాజైన, రావణమ్=రావణుని గూర్చి, ఊచుః=పలికిరి.

తా. రాక్షసరాజైన రావణుని మాటలు విని, మహాబలశాలులు, నీతికి దూరమైనవారు, బుద్ధివిహీనులు అయిన ఆ రాక్షసు లందరు అంజలి ఘటించి శత్రువున కున్న బలాబలములు తెలియక ఆతనితో ఇట్లు పలికిరి. 1

మూ. రాజన్ పరిఘశక్త్యృష్టిశూలపట్టిశసంకులమ్, 2
సుమహన్నో బలం కస్మాద్విషాదం భజతే భవాన్.

ప్ర. అ. రాజన్=రాజా! పరిఘశక్త్యృష్టిశూలపట్టిశసంకులమ్=పరిఘలతోను, శక్తులతోను, దీర్ఘములైన దండములతోను, శూలములతోను, పట్టిశములతోను నిండిన, నః బలమ్=మన సేన, సుమహత్=చాల గొప్పది. భవాన్=నీవు కస్మాత్=ఎందువలన, విషాదమ్=దిగులుపాటును, భజతే=పొందుచున్నావు?

తా. రాజా! పరిఘలు, శక్తులు, ఋష్టులు, పట్టిశములు వీటితో నిండిన గొప్ప సైన్యము మన కున్నది. నీవు ఎందుకు దిగులు చెందెదవు? 2

మూ. త్వయా భోగవతీం గత్వా నిర్జితాః పన్నగా యుధి, 3
కైలాసశిఖరావాసీ యక్షైర్బహుభిరావృతః,
సుమహత్కదనం కృత్వా వశ్యస్తే ధనదః కృతః. 4

ప్ర. అ. త్వయా=నీచేత, భోగవతీమ్=భోగవతీనగరమును, గత్వా=వెళ్ళి, యుధి=యుద్ధమునందు, పన్నగాః=సర్పములు, నిర్జితాః=జయింపబడినవి. కైలాసశిఖరావాసీ=కైలాసశిఖమునందు నివసించువాడు, బహుభిః=అనేకులైన, యక్షైః=యక్షులతో, ఆవృతః=కూడినవాడు అయిన, ధనదః=కుబేరుడు, సుమహత్=చాల

గొప్ప, కదనమ్=యుద్ధమును, కృత్వా=చేసి, తే=నీకు, వశ్యః=లొంగినవాడుగా, కృతః=చేయబడినవాడు.

తా. నీవు పాతాళమునందున్న భోగవతీనగరమునకు వెళ్లి యుద్ధములో పన్నగులను జయించినావు. చాలమంది యక్షులతో కలిసి కైలాసపర్వతమునందు నివసించుచున్న కుబేరునితో గొప్ప యుద్ధముచేసి ఆతనిని లొంగదీసుకొన్నావు.

మూ. స మహేశ్వరసఖ్యేన శ్లాఘమానస్త్వయా విభో,
నిర్జితః సమరే రోషాల్లోకపాలో మహాబలః. 5

ప్ర. అ. విభో=ఓ! ప్రభూ! మహేశ్వరసఖ్యేన=మహేశ్వరునితో స్నేహముచేత, శ్లాఘమానః=శ్లాఘించుకొనుచున్న, మహాబలః=గొప్ప బలము గల, లోకపాలః=లోకపాలుడైన, సః=ఆ కుబేరుడు, త్వయా=నీచేత, రోషాత్=కోపమువలన, సమరే=యుద్ధమునందు, నిర్జితః=జయించబడినవాడు.

తా. ఓ! ప్రభూ! మహేశ్వరుని స్నేహితుడ నని గర్వపడుచున్న మహాబలుడు, లోకపాలుడూ అయిన ఆ కుబేరునిపై కోపించి నీవు యుద్ధములో ఓడించినావు. 5

మూ. వినిపాత్య చ యక్షౌఘాన్విక్షోభ్య వినిగృహ్య చ,
త్వయా కైలాసశిఖరాద్విమానమిదమాహృతమ్. 6

ప్ర. అ. యక్షౌఘాన్=యక్షుల సముదాయములను, వినిపాత్య=పడగొట్టి, విక్షోభ్య=క్షోభింపచేసి, వినిగృహ్య చ=బంధించి, త్వయా=నీచేత, కైలాసశిఖరాత్=కైలాస శిఖరమునుండి, ఇదమ్=ఈ, విమానమ్=విమానము, ఆహృతమ్=తీసికొనిరాబడినది.

తా. నీవు యక్షుల సముదాయములను పడగొట్టి, క్షోభింపచేసి, కొందరిని బంధించి కైలాసపర్వతశిఖరమునుండి (అలకాపట్టణమునుండి) ఈ విమానము తీసికొనివచ్చినావు. 6

మూ. మయేన దానవేన్ద్రేణ త్వద్భయాత్సఖ్యమిచ్ఛతా,
దుహితా తవ భార్యార్థే దత్తా రాక్షసపుఙ్గవ. 7

ప్ర. అ. రాక్షసపుఙ్గవ=ఓ! రాక్షసశ్రేష్ఠుడా! త్వద్భయాత్=నీనుండి భయమువలన, సఖ్యమ్=స్నేహమును, ఇచ్ఛతా=కోరుచున్న, దానవేన్ద్రేణ=దానవుల ప్రభువైన, మయేన =మయునిచేత, దుహితా=పుత్రిక, తవ=నీకు, భార్యార్థే=భార్యగా, దత్తా= ఇవ్వబడినది.

తన కుమార్తెయైన మండోదరిని నీకు ఇచ్చి వివాహము చేసినాడు. 7

మూ. దానవేన్ద్రో మహాబాహో వీర్యోత్సిక్తో దురాసదః,
విగృహ్య వశమానీతః కుమ్భీనస్యాః సుఖావహః. 8

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా! వీర్యోత్సిక్తః=పరాక్రమముచేత గర్వించినవాడు, దురాసదః=ఎదిరింపశక్యము కానివాడు, కుమ్భీనస్యాః=కుంభీనసియొక్క, సుఖావహః=సుఖముకలిగించువాడు (భర్త) అయిన, దానవేన్ద్రః=దానవరాజు, విగృహ్య=విరోధము చేసి, వశమ్=వశమును, ఆనీతః=పొందింపబడినాడు.

తా. ఓ! మహాబాహూ! దానవుల ప్రభువు, పరాక్రమముచేత గర్వించినవాడు, ఎదిరింప శక్యము కానివాడు, నీ సోదరియైన కుంభీనసి భర్తా అయిన మధువును యుద్ధము చేసి ఓడించితివి. 8

మూ. నిర్జితాస్తే మహాబాహో నాగా గత్వా రసాతలమ్,
వాసుకిస్తక్షకః శఙ్ఖో జటీ చ వశమాహృతాః. 9

ప్ర. అ. మహాబాహో=ఓ! మహాబాహూ! రసాతలమ్=రసాతలమును గూర్చి, గత్వా=వెళ్ళి, తే=నీకు, (నీచేత), నాగాః=నాగులు, నిర్జితాః=జయింపబడినారు. వాసుకిః=వాసుకి, తక్షకః=తక్షకుడు, శఙ్ఖః=శంఖుడు, జటీ చ=జటి, వశమ్=వశమును, ఆహృతాః=పొందింపబడిరి.

తా. ఓ! మహాబాహూ! నీవు రసాతలమునకు వెళ్ళి నాగులను జయించితివి. వాసుకిని, తక్షకుని, శంఖుని, జటిని వశము చేసికొంటివి. 9

మూ. అక్షయా బలవన్తశ్చ శూరా లబ్ధవరాః పునః,
త్వయా సంవత్సరం యుద్ధ్వా సమరే దానవా విభో. 10
స్వబలం సముపాశ్రిత్య నీతా వశమరిన్దమ,
మాయాశ్చాధిగతాస్తత్ర బహ్వ్యో వై రాక్షసాధిప. 11

ప్ర. అ. అరిన్దమ=శత్రుసంహారకుడా! రాక్షసాధిప=రాక్షసరాజా! విభో=ఓ! ప్రభూ! త్వయా=నీచేత, సంవత్సరమ్=సంవత్సరకాలము, యుద్ధ్వా=యుద్ధముచేసి, అక్షయాః=నాశనము లేనివారు, బలవన్తశ్చ=బలము కలవారు, శూరాః=శూరులు, పునః=మరియు, లబ్ధవరాః=పొందబడిన వరములు కలవారు అయిన, దానవాః=దానవులు, స్వబలమ్=తన బలమును, సముపాశ్రిత్య=ఆశ్రయించి, సమరే=యుద్ధమునందు, వశం నీతాః=వశము చేసికొనబడినారు. తత్ర=అక్కడ, బహ్వ్యః=అనేకమైన, మాయాశ్చ=మాయలు కూడ, అధిగతాః=పొందబడినవి.

తా. శత్రుసంహారకుడవు, రాక్షసరాజువు అయిన ఓ! ప్రభూ! నీవు

సంవత్సరకాలము యుద్ధము చేసి, స్వబలముచేత శూరులైన కాలకేయు లను దానవులను జయించితివి. ఆ దానవులు బ్రహ్మవలన వరములు పొంది చూర్ణము చేసినను మరల పుట్టు శక్తి కలవారగుటచే క్షయము లేనివారు. మహాబలవంతులు. అట్టివారిని కూడ యుద్ధములో స్వబలముచేత లొంగదీసికొని వాళ్లనుండి అనేక మాయలను నేర్చుకొంటివి. 10,11

మూ. శూరాశ్చ బలవన్తశ్చ వరుణస్య సుతా రణే,
నిర్జితాస్తే మహాభాగ చతుర్విధబలానుగాః. 12

ప్ర. అ. మహాభాగ=మహాభాగ్యవంతుడా! శూరాశ్చ=శూరులు, బలవన్తశ్చ= బలము గలవారు, చతుర్విధబలానుగాః=నాలుగు విధములైన సైన్య ములు అనుచరులుగా గల, వరుణస్య=వరుణునియొక్క, సుతాః=కుమారులు, రణే=యుద్ధమునందు, తే=నీకు (నీచేత), నిర్జితాః=జయింపబడిరి.

తా. ఓ! మహాభాగ్యవంతుడా! నాలుగు విధములైన సైన్యముగల, శూరులు, బలవంతులు అయిన వరుణుని పుత్రులను నీవు రణములో జయించితివి. 12

మూ. మృత్యుదణ్డమహాగ్రాహం శాల్మలీద్రుమమణ్డితమ్,
కాలపాశమహావీచిం యమకింకరపన్నగమ్. 13
మహాజ్వరేణ దుర్ధర్షం యమలోకమహార్ణవమ్,
అవగాహ్య త్వయా రాజన్యమస్య బలసాగరమ్. 14
జయశ్చ విపులః ప్రాప్తో మృత్యుశ్చ ప్రతిషేధితః,
సుయుద్ధేన చ తే సర్వే లోకాస్తత్ర సుతోషితాః. 15

ప్ర. అ. రాజన్=రాజా ! మృత్యుదణ్డమహాగ్రాహమ్=యమదండ మనే పెద్ద మొసలి గలది, శాల్మలీద్రుమమణ్డితమ్=బూరుగుచెట్టు ఆకారము గల ముళ్ళతో నిండిన ఆయుధవిశేషములచేత అలంకరించబడినది, కాల పాశమహావీచిమ్=యమపాశమనే గొప్పతరంగము కలది, యమకింకరపన్నగమ్= యమకింకరులనే సర్పములు కలది, మహాజ్వరేణ=మహాజ్వరము ఉండుటచేత, దుర్ధర్షమ్=ఎదిరింప శక్యము కానిది అయిన, యమలోకమహార్ణవమ్=యమలోక మనే మహాసముద్రమును, యమస్య=యమునియొక్క, బలసాగరమ్=సేనాసముద్ర మును, అవగాహ్య=ప్రవేశించి, త్వయా=నీచేత, విపులః=గొప్ప, జయశ్చ=జయము, ప్రాప్తః=పొందబడినది. మృత్యుశ్చ=మృత్యువు, ప్రతిషేధితః=ఓడింపబడినాడు. తత్ర=అక్కడ, తే=నీయొక్క, సుయుద్ధేన=మంచి యుద్ధముచేత, సర్వే=సమస్త

తా. రాజా! నీవు యమలోక మనే మహాసముద్రమును, యముని సైన్య మను సాగరమును ప్రవేశించి గొప్ప విజయమును సాధించి యముని పారిపోవు నట్లు చేసినావు. ఆ సముద్రము యమదండ మను పెద్ద మొసలితోను, శాల్మలీవృక్షాకారములో ఉన్న ముళ్లతో నిండిన ఆయుధములతోను, కాలపాశ మను పెద్ద తరంగములతోను, యమభటు లను సర్పములతోను భయంకరమై అక్కడ మహాజ్వరదేవత ఉండుటచే ఎదిరింప శక్యము కానిదై ఉండెను. అక్కడ నీవు చేసిన గొప్ప యుద్ధమును చూచి జనులందరు చాల సంతోషించిరి. 13-15

మూ. క్షత్రియైర్బహుభిర్వీరైః శక్రతుల్యపరాక్రమైః,
ఆసీద్వసుమతీ పూర్ణా మహద్భిరివ పాదపైః. 16

ప్ర. అ. వసుమతీ=భూమి, వీరైః=వీరులు, శక్రతుల్యపరాక్రమైః=దేవేంద్రునితో సమానమైన పరాక్రమము కలవారు అయిన, బహుభిః=అనేకులైన, క్షత్రియైః=క్షత్రియులతో, మహద్భిః=గొప్ప, పాదపైరివ=వృక్షములతో వలె, పూర్ణా=నిండినది, ఆసీత్=ఆయెను.

తా. ఈ భూమిమీద అంతటా, వృక్షములు వ్యాపించి ఉన్నట్లు, వీరులు, ఇంద్రునితో సమానమైన పరాక్రమము కలవారు అయిన అనేకక్షత్రియులు వ్యాపించి ఉండెడివారు. 16

మూ. తేషాం వీర్యగుణోత్సాహైర్న సమో రాఘవో రణే,
ప్రసహ్య తే త్వయా రాజన్ హతాః సమరదుర్జయాః. 17

ప్ర. అ. రాజన్=రాజా! రాఘవః=రాముడు, రణే=యుద్ధమునందు, వీర్యగుణోత్సాహైః=వీర్యముచేతను, గుణములచేతను, ఉత్సాహముచేతను, తేషామ్=వారికి, సమః=సమానుడు, న=కాదు. సమరదుర్జయాః=యుద్ధములో జయింప శక్యముకాని, తే=ఆ క్షత్రియులు, త్వయా=నీచేత, ప్రసహ్య=బలాత్కరించి, హతాః=చంపబడినారు.

తా. రాజా! యుద్ధములో వారు చూపిన వీర్యము, గుణములు, ఉత్సాహము వాటిని పట్టి వారికి రాముడు సాటిరాడు. యుద్ధములో జయింప శక్యము కాని అట్టి క్షత్రియులను కూడ నీవు ఎదిరించి చంపివేసినావు. 17

మూ. తిష్ఠ వా కిం మహారాజ శ్రమేణ తవ వానరాన్,
అయమేకో మహారాజ ఇన్ద్రజిత్ క్షపయిష్యతి. 18

ప్ర. అ. మహారాజ=మహారాజా! వా=లేదా, తిష్ఠ=నీవు ఉండుము. తవ=నీకు, శ్రమేణ=శ్రమచేత, కిమ్=ఎందుకు ? మహారాజ=ఓ! మహారాజా!

క్షపయిష్యతి= నశింపచేయగలదు.

తా. మహారాజా! నీకు శ్రమ ఎందుకు? నీవు ఉండుము. ఈ వానరుల నందరినీ ఈ ఇంద్రజిత్తు ఒక్కడే నశింపచేయగలదు. 18

మూ. అనేన హి మహారాజ మాహేశ్వరమనుత్తమమ్,
ఇష్ట్వా యజ్ఞం వరో లబ్ధో లోకే పరమదుర్లభః. 19

ప్ర. అ. మహారాజ=మహారాజా! మాహేశ్వరమ్=మహేశ్వరుడు దేవతగా గల, అనుత్తమమ్=చాల ఉత్తమమైన, యజ్ఞమ్=యజ్ఞమును, ఇష్ట్వా=చేసి, అనేన= వీనిచేత, లోకే=లోకమునందు, పరమదుర్లభః=మిక్కిలి దుర్లభమైన, వరః=వరము, లబ్ధః హి=పొందబడినదికదా?

తా. మహారాజా! ఈ ఇంద్రజిత్తు మహేశ్వరుడు దేవతగా గల చాల శ్రేష్ఠమైన యజ్ఞము చేసి లోకములో ఇతరుల కెవ్వరికి లభించని వరమును పొందినాడు. 19

మూ. శక్తితోమరమీనం చ వినికీర్ణాన్త్రశైవలమ్,
గజకచ్ఛపసంబాధమశ్వమణ్డూకసంకులమ్. 20
రుద్రాదిత్యమహాగ్రాహం మరుద్వసుమహోరగమ్,
రథాశ్వగజతోయౌఘం పదాతిపులినం మహత్. 21
అనేన హి సమాసాద్య దేవానాం బలసాగరమ్,
గృహీతో దైవతపతిర్లఙ్కాం చాపి ప్రవేశితః. 22

ప్ర. అ. అనేన=వీనిచేత, శక్తితోమరమీనం చ=శక్తులు తోమరములు అను మీనములు గలది, వినికీర్ణాన్త్రశైవలమ్=ఇటు అటు చిమ్మి వేయబడిన ప్రేగు లను నాచు గలది, గజకచ్ఛపసంబాధమ్=ఏనుగు లను తాబేళ్లతో వ్యాకులము, అశ్వమణ్డూకసంకులమ్=గుఱ్ఱము లను కప్పలతో వ్యాప్తము, రుద్రాదిత్యమహాగ్రాహమ్=ఏకాదశరుద్రులు, ద్వాదశాదిత్యులు అను పెద్ద మొసళ్లు గలది, మరుద్వసుమహోరగమ్=సప్తమరుత్తులు అష్టవసువులు అను మహాసర్పములు కలది, రథాశ్వగజతోయౌఘమ్=రథములు, అశ్వములు, గజములు అను జలసముదాయము గలది, పదాతిపులినమ్=కాలిబంటు లను ఇసుక తిన్నెలు కలది అయిన, దేవానామ్ =దేవతలయొక్క, మహత్=గొప్ప, బలసాగరమ్=సేనాసముద్రమును, సమాసాద్య=పొంది, దైవతపతిః= దేవేంద్రుడు, గృహీతః=గ్రహింపబడినాడు. లఙ్కామ్=లంకను, ప్రవేశితశ్చాపి= ప్రవేశపెట్టబడినాడు.

తా. ఈ ఇంద్రజిత్తు దేవతల సైన్య మను సముద్రములో ప్రవేశించి,

తోమరములు అను మీనములతోను, చిందరవందరగా పడి యున్న ప్రేగులు అను నాచుతోను నిండి, ఏనుగు లను తాబేళ్లతో ఇరుకుగా ఉండెను. దానిలో అశ్వము లను కప్పలు ఎగురుచుండెను. ఏకాదశరుద్రులు, ద్వాదశాదిత్యులు అను పెద్ద మొసళ్లతోను, సప్తమరుత్తులు, అష్టవసువులు అను మహాసర్పములతోను భయంకరముగా ఉండెను. కాలిబంటు లనే ఇసుకతిన్నెలు గల ఆ సముద్రము రథములు, అశ్వములు, గజములు అను జలముతో నిండి ఉండెను. 20-22

మూ. పితామహనియోగాచ్చ ముక్తః శమ్బరవృత్రహా,
గతస్త్రివిష్టపం రాజన్ సర్వదేవనమస్కృతః. 23

ప్ర. అ. రాజన్=రాజా! సర్వదేవనమస్కృతః=సమస్తదేవతలచేత నమస్కరించబడిన, శమ్బరవృత్రహా=శంబరవృత్రాసురులను చంపిన ఆ దేవేంద్రుడు, పితామహనిదేశాత్=బ్రహ్మదేవుని ఆజ్ఞవలన, ముక్తః=విడవబడినవాడై, త్రివిష్టపమ్=స్వర్గమును గూర్చి, గతః=వెళ్లినాడు.

తా. రాజా! సకలదేవతలచేతను నమస్కరించబడిన, వృత్రశంబరాసుర సంహారకుడైన ఆ దేవేంద్రుణ్ణి బ్రహ్మదేవుని ఆజ్ఞచే నీ కుమారుడు విడువగా ఆతడు స్వర్గలోకమునకు వెళ్లినాడు. 23

మూ. తమేవ త్వం మహారాజ విసృజేన్ద్రజితం సుతమ్,
యావద్వానరసేనాం తాం సరామాం నయతి క్షయమ్. 24

ప్ర. అ. మహారాజ=మహారాజా! త్వమ్=నీవు, సుతమ్=కుమారుడైన, తమ్=ఆ, ఇన్ద్రజితమేవ=ఇంద్రజిత్తునే, విసృజ=పంపుము. సరామామ్= రామునితో కూడిన, తామ్=ఆ, వానరసేనామ్=వానరసేనను, క్షయమ్=క్షయమును, యావత్ నయతి=పొందించగలదు.

తా. మహారాజా! నీ కుమారుడైన ఆ ఇంద్రజిత్తును పంపిన చాలును. అతడే రామునితో సహా ఆ వానరసేనను నశింపచేయగలడు. 24

మూ. రాజన్నాపదయుక్తేయమాగతా ప్రాకృతాజ్జనాత్,
హృది నైవ త్వయా కార్యా త్వం వధిష్యసి రాఘవమ్. 25

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే షష్ఠమః సర్గః.

ప్ర. అ. రాజన్=రాజా! అయుక్తా=తగని, ఇయమ్=ఈ, ఆపత్=ఆపద, ప్రాకృతాత్=సామాన్యుడైన, జనాత్=జనునినుండి, ఆగతా=వచ్చినది. త్వయా=నీచేత, హృది=హృదయమునందు, నైవ కార్యా=చేయదగినది కాదు. త్వమ్=నీవు, రాఘవమ్=రాముని, వధిష్యసి=చంపగలవు.

తా. రాజా! నీకు రాకూడని ఈ ఆపద సామాన్యమానవుని నుండి వచ్చినది. దీనిని నీవు మనస్సులో పెట్టుకొనకుము. నీవు రాముణ్ణి చంపివేయగలవు. 25

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో ఏడవసర్గ సమాప్తము.

అథ అష్టమః సర్గః

[ప్రహస్తాదులు తమ బలమును ప్రశంసించుకొనుచు "రామాదులను చంపివేసెదము" అని చెప్పి రావణునకు ధైర్యము చెప్పుట.]

మూ. తతో నీలామ్బుదప్రఖ్యః ప్రహస్తో నామ రాక్షసః,
అబ్రవీత్ప్రాఞ్జలిర్వాక్యం శూరః సేనాపతిస్తదా. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శూరః=శూరుడు, సేనాపతిః=సేనాపతి, నీలామ్బుదప్రఖ్యః=నల్లని మేఘముతో సమానుడు అయిన, ప్రహస్తో నామ=ప్రహస్తుడను పేరు గల, రాక్షసః=రాక్షసుడు, ప్రాఞ్జలిః=కట్టబడిన దోసిలి కలవాడై, తదా=అప్పుడు, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట నల్లని మేఘముతో సమానుడు, శూరుడు, సేనాపతీ అయిన ప్రహస్తుడనే రాక్షసుడు అప్పుడు చేతులు జోడించి ఇట్లు పలికెను.1

మూ. దేవదానవగన్ధర్వాః పిశాచపతగోరగాః,
సర్వే ధర్షయితుం శక్యాః కిం పునర్మానవౌ రణే. 2

ప్ర. అ. దేవదానవగన్ధర్వాః=దేవతలు దానవులు గంధర్వులు, పిశాచపతగోరగాః=పిశాచులు పక్షులు సర్పములు, సర్వే=అందరూ, రణే=యుద్ధమునందు, ధర్షయితుమ్=ఎదిరించుటకు, శక్యాః=శక్యమైనవారు. మానవౌ=ఇద్దరు మానవులు, కిం పునః=చెప్పనేల ?

తా. నీవు యుద్ధములో దేవతలను, దానవులను, గంధర్వులను, పిశాచములను, పక్షులను, సర్పములను అందరినీ ఎదిరించగలవు; ఇద్దరు మానవుల మాట చెప్పవలెనా ? 2

మూ. సర్వే ప్రమత్తా విశ్వస్తా వఞ్చితాః స్మ హనూమతా,
న హి మే జీవతో గచ్ఛేజ్జీవన్ స వనగోచరః. 3

ప్ర. అ. ప్రమత్తాః=ఏమరిపాటు చెంది ఉన్నవారము, విశ్వస్తాః=విశ్వాసము కలవారము అయిన, సర్వే=మనమందరము, హనూమతా=హనుమంతునిచేత, వఞ్చితాః స్మ= వంచింపబడితిమి. మే=నేను, జీవతః=జీవించి ఉండగా, సః=ఆ, వనగోచరః= వానరుడు, జీవన్=జీవించినవాడై, న గచ్ఛేత్ హి=వెళ్లడు కదా ?

తా. మన మందరము ఎవరేమి చేయగలరులే అను నమ్మకముతో ఏమరిపాటు చెంది ఉన్నప్పుడు హనుమంతుడు మనల నందరిని మోసము చేసినాడు. అట్లు కానిచో నేను జీవించి ఉండగా ఆ వానరుడు ప్రాణాలతో

తిరిగి వెళ్లగలుగునా ? 3

మూ. సర్వాం సాగరపర్యన్తాం సశైలవనకాననామ్,
కరోమ్యవానరాం భూమిమాజ్ఞాపయతు మాం భవాన్. 4

ప్ర. అ. సాగరపర్యన్తామ్=సముద్రమువరకు ఉన్న, సశైలవనకాననామ్=శైలములతోను, అడవులతోను కూడిన, సర్వామ్=సమస్తమైన, భూమిమ్=భూమిని, అవానరామ్=వానరులు లేనిదానినిగా, కరోమి=చేయుదును. భవాన్=నీవు, మామ్=నన్ను, ఆజ్ఞాపయతు= ఆజ్ఞాపించెదవుగాక.

తా. సముద్రపర్యంతమైన ఈ భూమియందు, పర్వతములమీదా అడవులలోను ఒక్క వానరుడు కూడ లేకుండ చేసెదను; నీ వాజ్ఞాపింపుము.4

మూ. రక్షాం చైవ విధాస్యామి వానరాద్రజనీచర,
నాగమిష్యతి తే దుఃఖం కించిదాత్మాపరాధజమ్. 5

ప్ర. అ. రజనీచర=ఓ ! రావణా ! వానరాత్=వానరునినుండి, రక్షాం చైవ=రక్షను కూడ, విధాస్యామి=చేసెదను. తే=నీకు, ఆత్మాపరాధజమ్=నీ అపరాధమువలన కలిగిన, దుఃఖమ్=దుఃఖము, కించిత్=కొంచెము కూడ, నాగమిష్యతి=రాదు.

తా. రాక్షసరాజా ! సుగ్రీవాదులనుండి ఆపద కలుగకుండా నేను రక్షణమునకు ఏర్పాట్లు చేసెదను. నీవు చేసిన సీతాపహరణరూపమైన అపరాధమువలన నీకేమీ దుఃఖము రాకుండ చూచెదను. 5

మూ. అబ్రవీత్తం సుసంక్రుద్ధో దుర్ముఖో నామ రాక్షసః,
ఇదం న క్షమణీయం హి సర్వేషాం నః ప్రధర్షణమ్. 6

ప్ర. అ. దుర్ముఖో నామ=దుర్ముఖు డను, రాక్షసః=రాక్షసుడు, సుసంక్రుద్ధః= చాలా కోపించినవాడై, తమ్=ఆతనిని గూర్చి, అబ్రవీత్=పలికెను. నః=మనకు, సర్వేషామ్=అందరికీ, ఇదమ్=ఈ, ప్రధర్షణమ్=ఎదిరించుట, న క్షమణీయం హి= సహించతగినది కాదు కదా.

తా. దుర్ముఖు డను రాక్షసుడు చాల కోపముతో రావణునితో ఇట్లనెను. ఆ వానరుడు మనల కందరికీ చేసిన ఈ అవమానము సహించరానిది. 6

మూ. అయం పరిభవో భూయః పురస్యాన్తఃపురస్య చ,
శ్రీమతో రాక్షసేన్ద్రస్య వానరేన్ద్రప్రధర్షణమ్. 7

ప్ర. అ. పురస్య=పట్టణముయొక్క, అన్తఃపురస్య చ=అంతఃపురము

సేన్ద్రస్య=రాక్షసేంద్రునియొక్క, వానరేన్ద్రప్రధర్షణమ్=సుగ్రీవునిచేత ప్రధర్షణము, భూయః=ఇంకను, సహింపరానిది.

తా. లంకాపురమునకు, అంతఃపురమునకు హనుమంతుడు చేసిన ఈ పరాభవము, సుగ్రీవుడు శ్రీమంతుడైన రావణుని ఎదిరించుచు వచ్చుట - ఇవి ఇంకను సహించరానివి. 7

మూ. అస్మిన్ ముహూర్తే గత్వైకో నివర్తిష్యామి వానరాన్,
ప్రవిష్టాన్ సాగరం భీమమమ్బరం వా రసాతలమ్. 8

ప్ర. అ. అస్మిన్=ఈ, ముహూర్తే=ముహూర్తమునందు, ఏకః=ఒక్కడనే, గత్వా=వెళ్లి, సాగరమ్=సముద్రమును గాని, భీమమ్=భయంకరమైన, రసాతలమ్=పాతాళమును గాని, అమ్బరం వా=ఆకాశమును గాని,ప్రవిష్టాన్=ప్రవేశించిన, వానరాన్= వానరులను, నివర్తిష్యామి=నివర్తింపచేసెదను.

తా. ఈ క్షణమునందే బయలుదేరి వెళ్లి నేను వానరులను వాళ్లు సముద్రములో ప్రవేశించినా, భయంకరమైన పాతాళమునకు వెళ్లినా, ఆకాశములోనికి ఎగిరినా మరల్చెదను (చంపివేసెదను). 8

మూ. తతోఽబ్రవీత్సుసంక్రుద్ధో వజ్రదంష్ట్రో మహాబలః,
ప్రగృహ్య పరిఘం ఘోరం మాంసశోణితరూషితమ్. 9

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాబలః=గొప్ప బలము గల, వజ్రదంష్ట్రః= వజ్రదంష్ట్రుడు, సుసంక్రుద్ధః=చాల కోపించినవాడై, మాంసశోణితరూషితమ్=మాంసముచేతను, రక్తముచేతను రూషితమైన, ఘోరమ్=భయంకరమైన, పరిఘమ్=పరిఘను, ప్రగృహ్య= గ్రహించి, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట గొప్ప బలము గల వజ్రదంష్ట్రుడు మాంసము, రక్తము పూసి ఉన్న భయంకరమైన పరిఘను గ్రహించి చాల కోపముతో ఇట్లు పలికెను.

మూ. కిం నో హనుమతా కార్యం కృపణేన తపస్వినా,
రామే తిష్ఠతి దుర్ధర్షే సుగ్రీవేఽపి సలక్ష్మణే. 10

ప్ర. అ. దుర్ధర్షే=ఎదిరింప శక్యముగాని, రామే=రాముడు, సలక్ష్మణే=లక్ష్మణునితో కూడిన, సుగ్రీవేఽపి=సుగ్రీవుడు, తిష్ఠతి=ఉండగా, కృపణేన=దీనుడు, తపస్వినా=జాలిపడదగినవాడు అయిన, హనుమతా=హనుమంతునితో, నః=మనకు, కార్యమ్=పని, కిమ్=ఏమి ఉన్నది ?

తా. ఎదిరింప శక్యము కాని రాముడు, సుగ్రీవుడు, లక్ష్మణుడు

ఆయిన హనుమంతునితో మన కేమి పని ? 10

మూ. అద్య రామం ససుగ్రీవం పరిఘేణ సలక్ష్మణమ్,
ఆగమిష్యామి హత్వైకో విక్షోభ్య హరివాహినీమ్. 11

ప్ర. అ. అద్య=ఇప్పుడు, ఏకః=ఒక్కడనే, పరిఘేణ=పరిఘచేత, ససుగ్రీవమ్= సుగ్రీవునితో కూడిన, సలక్ష్మణమ్=లక్ష్మణునితో కూడిన, రామమ్=రాముణ్ణి, హత్వా= చంపి, హరివాహినీమ్=వానరసైన్యమును, విక్షోభ్య=క్షోభింపచేసి, ఆగమిష్యామి=వచ్చెదను.

తా. ఇప్పుడు నేనొక్కడనే వెళ్లి పరిఘతో రామలక్ష్మణసుగ్రీవులను వధించి వానరసేనను క్షోభింపచేసి వచ్చెదను. 11

మూ. ఇదం మమాపరం వాక్యం శృణు రాజన్యదీచ్ఛసి,
ఉపాయకుశలో హ్యేవ జయేచ్ఛత్రూనతన్ద్రితః. 12

ప్ర. అ. రాజన్=రాజా! యది ఇచ్ఛసి=నీవు ఇష్టపడినట్లయితే, మమ=నాయొక్క, అపరమ్=మరియొక, ఇదం వాక్యమ్=ఈ వాక్యమును, శృణు=వినుము. ఉపాయకుశలః ఏవ=ఉపాయములయందు నేర్పరియే, అతన్ద్రితః=అలసత్వము లేనివాడై, శత్రూన్= శత్రువులను, జయేత్ హి=జయించును కదా !

తా. రాజా ! నీవు ఇష్టపడితే నేను మరొక మాట చెప్పెదను వినుము. ఉపాయములయందు నేర్పు కలవాడు మాత్రమే అలసత్వము (సోమరితనము) లేనివాడై శత్రువులను జయించగలుగును. 12

మూ. కామరూపధరాః శూరాః సుభీమా భీమదర్శనాః,
రాక్షసా వా సహస్రాణి రాక్షసాధిప నిశ్చితాః, 13
కాకుత్స్థముపసంగమ్య బిభ్రతో మానుషం వపుః,
సర్వే హ్యసంభ్రమా భూత్వా బ్రువన్తు రఘుసత్తమమ్. 14

ప్ర. అ. రాక్షసాధిప=రాక్షసరాజా ! కామరూపధరాః=స్వేచ్ఛానుసారము రూపము ధరించగల, శూరాః=శూరులైన, సుభీమాః=చాల భయంకరులైన, భీమదర్శనాః=భయంకరమైన దర్శనము గల, సహస్రాణి=వేలకొలది, రాక్షసాః=రాక్షసులు, నిశ్చితాః=నిశ్చయింపబడినవారై (లేదా నిశ్చితమైన బుద్ధి గలవారై), మానుషమ్=మనుష్యసంబంధమైన, వపుః=శరీరమును, బిభ్రతః=ధరించుచున్నవారై, కాకుత్స్థమ్=రాముని, ఉపసంగమ్య=సమీపించి, సర్వే=అందరూ, అసంభ్రమాః= సంభ్రమము (కంగారు) లేనివారై, రఘుసత్తమమ్=రామునిగూర్చి,

తా. ఓ ! రాక్షసరాజా ! స్వేచ్ఛానుసారము రూపములను ధరించగల వారు, శూరులు, చాల భయంకరులు, చూచువారికి భయము కలిగించువారు, దృఢనిశ్చయవంతులు అయిన వేలకొలది రాక్షసులు మనుష్యరూపము ధరించి అందరూ రాముని వద్దకు వెళ్లి ఏ మాత్రము కంగారుపడక ఆతనితో ఇట్లు పలుకవలెను. 13, 14

మూ. ప్రేషితా భరతేనైవ భ్రాత్రా తవ యవీయసా,
స హి సేనాం సముత్థాప్య క్షిప్రమేవోపయాస్యతి. 15

ప్ర. అ. తవ=నీయొక్క, యవీయసా=చిన్న, భ్రాత్రా=సోదరుడైన, భరతేనైవ= భరతునిచేత, ప్రేషితాః=పంపబడితిమి. సః=అతడు, సేనామ్=సేనను, సముత్థాప్య= సిద్ధముచేసి, క్షిప్రమేవ=శీఘ్రముగానే, ఉపస్థాస్యతి=సమీపించగలడు.

తా. మమ్ము నీ తమ్ముడైన భరతుడు పంపినాడు. అతడు సైన్యమును సిద్ధము చేసికొని వచ్చుచున్నాడు. 15

మూ. తతో వయమితస్తూర్ణం శూలశక్తిగదాధరాః,
చాపబాణాసిహస్తాశ్చ త్వరితాస్తత్ర యామహే. 16

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వయమ్=మేము, శూలశక్తిగదా ధరాః=శూలములను, శక్తులను, గదలను ధరించినవారమై, చాపబాణాసిహ స్తాశ్చ=ధనస్సులు, బాణములు, ఖడ్గములు హస్తములయందు కలవారమై, ఇతః=ఇక్కడినుండి, తూర్ణమ్=శీఘ్రముగా, తత్ర=అక్కడికి, త్వరితాః=తొందరప డుచున్నవారమై, యామహే=వెళ్లెదము.

తా. పిదప మేము శీఘ్రముగా శూలములు, శక్తులు, గదలు, ధనుర్బాణములు, ఖడ్గములు ధరించి, తొందరపడుచు అక్కడికి వెళ్లెదము.16

మూ. ఆకాశే గణశః స్థిత్వా హత్వా తాం హరివాహినీమ్,
అశ్మశస్త్రమహావృష్ట్యా ప్రాపయామ యమక్షయమ్. 17

ప్ర. అ. ఆకాశే=ఆకాశమునందు, గణశః=గుంపులుగా, స్థిత్వా=ఉండి, తామ్=ఆ, హరివాహినీమ్=వానరసేనను, అశ్మశస్త్రమహావృష్ట్యా=రాళ్లయొక్క, ఆయుధములయొక్క, గొప్పవర్షముచేత, హత్వా=కొట్టి, యమక్షయమ్=యమలో కమును, ప్రాపయామ=పొందించెదము.

తా. ఆకాశములో గుంపులు గుంపులుగా నిలచి ఆ వానరసేనపై రాళ్లను, ఆయుధములను కురిపించి కొట్టి యమలోకమునకు పంపివేసెదము.

మూ. ఏవం చేదుపసర్పేతామనయం రామలక్ష్మణౌ,
అవశ్యమపనీతేన జహతామేవ జీవితమ్. 18

ప్ర. అ. రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, ఏవమ్=ఇట్లు, అనయమ్=వంచనను, ఉపసర్పేతాం యది=పొందినట్లయితే, అవశ్యమేవ=తప్పక, అపనీతేన=ఈ తప్పుడుదారిపట్టించుటచేత, జీవితమ్=జీవితమును, జహతామేవ=విడచెదరు.

తా. రామలక్ష్మణులు ఈ విధముగా మనము చేసిన వంచనలో చిక్కుకొన్నచో తప్పక ఈ వంచనచేత జీవితమును విడవగలరు. 18

మూ. కౌమ్భకర్ణిస్తతో వీరో నికుమ్భో నామ వీర్యవాన్,
అబ్రవీత్పరమక్రుద్ధో రావణం లోకరావణమ్. 19

ప్ర. అ. తతః=అటుపిమ్మట, కౌమ్భకర్ణిః=కుంభకర్ణుని కుమారుడు, వీరః= వీరుడు, వీర్యవాన్=పరాక్రమవంతుడు అయిన, నికుమ్భో నామ=నికుంభుడనువాడు, పరమక్రుద్ధః=చాల కోపించినవాడై, లోకరావణమ్=లోకములను మొరపెట్టించిన, రావణమ్= రావణుని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. వీరుడు, పరాక్రమవంతుడు అయిన నికుంభు డను కుంభకర్ణుని కుమారుడు చాల కోపించి, లోకములను మొరపెట్టించిన రావణునితో ఇట్లు పలికెను. 19

మూ. సర్వే భవన్తస్తిష్ఠన్తు మహారాజేన సంగతాః,
అహమేకో హనిష్యామి రాఘవం సహలక్ష్మణమ్, 20
సుగ్రీవం సహనూమన్తం సర్వాంశ్చైవాత్ర వానరాన్.

ప్ర. అ. భవన్తః=మీరు, సర్వే=అందరూ, మహారాజేన=మహారాజుతో, సంగతాః=కూడినవారై, తిష్ఠన్తు=ఉందురు గాక. అహమ్=నేను, ఏకః=ఒక్కడనే, సహలక్ష్మణమ్=లక్ష్మణునితో కూడిన, రాఘవమ్=రాముణ్ణి, సహనూమన్తమ్= హనుమంతునితో కూడిన, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, సర్వాన్=సమస్తమైన, వానరాంశ్చైవ= వానరులను, అత్ర=ఇక్కడ, హనిష్యామి=చంపగలను.

తా. మహారాజు, మీరందరూ అట్లే ఉండండి. నే నొక్కడనే వెళ్లి రామలక్ష్మణులను, సుగ్రీవహనుమంతులను వానరులను అందరిని చంపివేసెదను.

మూ. తతో వజ్రహనుర్నామ రాక్షసః పర్వతోపమః, 21
క్రుద్ధః పరిలిహన్ సృక్కాం జిహ్వయా వాక్యమబ్రవీత్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పర్వతోపమః=పర్వతముతో సమానుడైన,

నవాడై, జిహ్వయా=నాలుకతో, సృక్కామ్=చెలివిని, పరిలిహన్=నాకుచు, వాక్యమ్= వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట వజ్రహనువు అను పర్వతము వంటి ఆకారము గల రాక్షసుడు నాలుకతో చెలివెలు నాకుచు, కోపముతో ఇట్లు పలికెను. 21

మూ. స్వైరం కుర్వన్తు కర్మాణి భవన్తో విగతజ్వరాః. 22
ఏకో౽హం భక్షయిష్యామి తాం సర్వాం హరివాహినీమ్,
స్వస్థాః క్రీడన్తు నిశ్చిన్తాః పిబన్తు మధు వారుణమ్. 23

ప్ర. అ. భవన్తః=మీరు, విగతజ్వరాః=పోయిన చింత గలవారై, స్వైరమ్=స్వేచ్ఛగా, కర్మాణి=కర్మలను, కుర్వన్తు=చేయుదురుగాక. స్వస్థాః=స్వస్థులై, క్రీడన్తు= క్రీడించెదరుగాక. నిశ్చిన్తాః=చింతలేనివారై, వారుణం మధు=మద్యమును, పిబన్తు=త్రాగెదరుగాక. అహమ్=నేను, ఏకః=ఒక్కడనే, తామ్=ఆ, సర్వామ్=సమస్తమైన, హరివాహినీమ్=వానరసేనను, భక్షయిష్యామి=భక్షించెదను.

తా. మీరందరు ఏ చింతా లేనివారై నిర్భయముగా మీ పనులు చేసికొనుడు. స్వస్థులై క్రీడించుడు. నిశ్చింతులై మద్యపానము చేయుడు. నేను ఒక్కడనే ఆ వానరసైన్యము నంతను భక్షించెదను (చంపెదను). 22, 23

మూ. అహమేకో వధిష్యామి సుగ్రీవం సహలక్ష్మణమ్,
సాఙ్గదం చ హనూమన్తం సర్వాంశ్చైవాత్ర వానరాన్. 24

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే౽ష్టమః సర్గః.

ప్ర. అ. అత్ర=ఇక్కడ, అహమ్=నేను, ఏకః=ఒక్కడనే, సహలక్ష్మణమ్= లక్ష్మణునితో కూడిన, సుగ్రీవమ్=సుగ్రీవుని, సాఙ్గదమ్=అంగదునితో కూడిన, హనూమన్తమ్=హనుమంతుని, సర్వాన్=సమస్తమైన, వానరాంశ్చ=వానరులను, వధిష్యామి= చంపగలను.

తా. ఇప్పుడు నేను ఒక్కడనే లక్ష్మణసుగ్రీవులను, హనుమంతుని, అంగదుని, సమస్తవానరులను చంపివేసెదను. 24

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో అష్టమసర్గ సమాప్తము.

అథ నవమః సర్గః

[సగర్వముగా మాటలాడుచున్న ఆ రాక్షసులను వారించి విభీషణుడు నీతి వాక్యములు చెప్పుటకు ప్రారంభించుట, రావణుడు తన గృహములో ప్రవేశించుట.]

మూ. తతో నికుమ్భో రభసః సూర్యశత్రుర్మహాబలః,
సుప్తఘ్నో యజ్ఞకోపశ్చ మహాపార్శ్వమహోదరౌ. 1
అగ్నికేతుశ్చ దుర్ధర్షో రశ్మికేతుశ్చ రాక్షసాః,
ఇన్ద్రశత్రుశ్చ బలవాంస్తతో వై రావణాత్మజః. 2
ప్రహస్తోఽథ విరూపాక్షో వజ్రదంష్ట్రో మహాబలః,
ధూమ్రాక్షోఽథ నికుమ్భశ్చ దుర్ముఖశ్చైవ రాక్షసః. 3
పరిఘాన్ పట్టిశాన్ శూలాన్ ప్రాసాన్ శక్తిపరశ్వథాన్,
చాపాని చ సుబాణాని ఖడ్గాంశ్చ విపులామ్బుభాన్. 4
ప్రగృహ్య పరమక్రుద్ధాః సముత్పత్య చ రాక్షసాః,
అబ్రువన్ రావణం సర్వే ప్రదీప్తా ఇవ తేజసా. 5

ప్ర. అ. తతః=అటుపిమ్మట, నికుమ్భః=నికుంభుడు, రభసః=రభసుడు, మహాబలః=గొప్ప బలము గల, సూర్యశత్రుః=సూర్యశత్రువు, సుప్తఘ్నః=సుప్తఘ్నుడు, యజ్ఞకోపశ్చ=యజ్ఞకోపుడు, మహాపార్శ్వమహోదరౌ=మహాపార్శ్వమహోదరులు, దుర్ధర్షః=ఎదిరింప శక్యము కాని, అగ్నికేతుశ్చ=అగ్నికేతువు, రశ్మికేతుశ్చ=రశ్మికేతువు అను, రాక్షసాః=రాక్షసులు, తతః=అటుపిమ్మట, బలవాన్=బలవంతుడు, రావణాత్మజః=రావణుని పుత్రుడు అయిన, మహాబలః=గొప్ప బలము గల, వజ్రదంష్ట్రః=వజ్రదంష్ట్రుడు, ధూమ్రాక్షః=ధూమ్రాక్షుడు, అథ=మరియు, నికుమ్భశ్చ=నికుంభుడు, దుర్ముఖశ్చైవ=దుర్ముఖు డను, రాక్షసః=రాక్షసుడు, పట్టిశాన్=పట్టిశములను, పరిఘాన్=పరిఘలను, శూలాన్=శూలములను, ప్రాసాన్=ప్రాసములను, శక్తిపరశ్వథాన్=శక్తులను గండ్రగొడ్డళ్ళను, సుబాణాని=మంచి బాణములు గల, చాపాని=ధనస్సులను, విపులామ్బుభాన్= విశాలమైన నీటివంటి కాంతి గల, ఖడ్గాంశ్చ=ఖడ్గములను, ప్రగృహ్య= గ్రహించి, పరమక్రుద్ధాః=చాల కోపించినవారై, తేజసా=తేజస్సుచేత, ప్రదీప్తాః ఇవ= ప్రజ్వలించుచున్నవారు వలె ఉన్న, సర్వే=సమస్తమైన, రాక్షసాః=రాక్షసులు, సముత్పత్య= లేచి, రావణమ్=రావణునిగూర్చి, అబ్రువన్=పలికిరి.

తా. అటుపిమ్మట తేజస్సుతో మండుచున్నారా అన్నట్లున్న నికుంభుడు, రభసుడు, మహాబలవంతుడైన సూర్యశత్రువు, సుప్తఘ్నుడు, యజ్ఞకోపుడు, మహాపార్శ్వమహోదరులు, ఎదిరింప శక్యము కాని దుర్ధర్షుడు, రశ్మికేతువు,

రావణకుమారుడైన బలవంతుడైన ఇంద్రజిత్తు, ప్రహస్తుడు, విరూపాక్షుడు, గొప్ప బలముగల వజ్రదంష్ట్రుడు, ధూమ్రాక్షుడు, నికుంభుడు, దుర్ముఖుడు అను ఈ రాక్షసు లందరు పరిఘలు, పట్టిశములు, శూలములు, ప్రాసములు, శక్తులు, గండ్రగొడ్డళ్లు, మంచి బాణములు గల ధనస్సులు, లోతైన నీటి రంగు గల ఖడ్గములు ధరించి లేచి రావణునితో ఇట్లు పలికిరి. 1-5

మూ. అద్య రామం వధిష్యామః సుగ్రీవం సహలక్ష్మణమ్,
కృపణం చ హనూమన్తం లఙ్కా యేన ప్రధర్షితా. 6

ప్ర. అ. రామమ్=రాముణ్ణి, సహలక్ష్మణమ్=లక్ష్మణునితో కూడిన, సుగ్రీవం చ= సుగ్రీవుణ్ణి, యేన=ఎవనిచేత, లఙ్కా=లంక, ప్రధర్షితా=ఎదిరించబడినదో అట్టి, కృపణమ్=దీనుడైన, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, అద్య=ఇప్పుడే, వధిష్యామః= చంపగలము.

తా. రామలక్ష్మణసుగ్రీవులను, లంకను పాడుచేసిన దీనుడైన ఆ హనుమంతుణ్ణి ఇప్పుడే చంపివేసెదము. 6

మూ. తాన్ గృహీతాయుధాన్ సర్వాన్వారయిత్వా విభీషణః,
అబ్రవీత్ప్రాఞ్జలిర్వాక్యం పునః ప్రత్యుపవేశ్య తాన్. 7

ప్ర. అ. విభీషణః=విభీషణుడు, గృహీతాయుధాన్=గ్రహింపబడిన ఆయుధములు గల, తాన్ సర్వాన్=వాళ్లనందరినీ, వారయిత్వా=వారించి, తాన్=వాళ్లను, ప్రత్యుపవేశ్య= తిరిగి కూర్చుండబెట్టి, ప్రాఞ్జలిః=కట్టబడిన దోసిలి కలవాడై, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. విభీషణుడు, ఆయుధములు ధరించి లేచిన ఆ రాక్షసుల నందరినీ నివారించి, వాళ్లను మరల కూర్చుండునట్లు చేసి అంజలి ఘటించి ఇట్లు పలికెను. 7

మూ. అప్యుపాయైస్త్రిభిస్తాత యోఽర్థః ప్రాప్తుం న శక్యతే,
తస్య విక్రమకాలాంస్తాన్యుక్తానాహుర్మనీషిణః. 8

ప్ర. అ. తాత=తండ్రీ ! యః=ఏ, అర్థః=కార్యము, త్రిభిః=మూడు, ఉపాయైరపి=ఉపాయములచేత కూడ, ప్రాప్తుమ్=పొందుటకు, న శక్యతే=శక్యము కాదో, తస్య=ఆ కార్యమునకు, విక్రమకాలాన్=విక్రమమునకు కాలములను, యుక్తాన్= యుక్తమైన వాటినిగా, మనీషిణః=బుద్ధిమంతులు, ఆహుః= చెప్పుదురు.

తా. (ఇంద్రజిత్తుతో కాని మరొక మంత్రితో కాని ఈ మాట

మూడింటిచేత సాధించజాలనప్పుడే పరాక్రమమును చూపుటకు తగిన కాల మని బుద్ధిమంతులు చెప్పుదురు. 8

మూ. ప్రమత్తేష్వభియుక్తేషు దైవేన ప్రహతేషు చ,
విక్రమాస్తాత సిధ్యన్తి పరీక్ష్య విధినా కృతాః. 9

ప్ర. అ. తాత=తండ్రీ ! ప్రమత్తేషు=ఏమరిపాటు చెంది ఉన్నవారి విషయమునందు, అభియుక్తేషు=మరొక శత్రువుచేత ఆక్రమింపబడినవారియందు, దైవేన=దైవముచేత, ప్రహతేషు చ=కొట్టబడినవారియందు, పరీక్ష్య=పరీక్షించి, విధినా=శాస్త్రముచేత, కృతాః= చేయబడిన, విక్రమాః=పరాక్రమములు, సిధ్యన్తి=సిద్ధించును.

తా. నాయనా ! ఏమరి ఉన్నవారు, మరొక శత్రువుచేత ఆక్రమించబడినవారు, దైవము ప్రతికూలముగా ఉన్నవారు - వీరి విషయమున బాగుగా పరీక్షించి శాస్త్రానుసారముగా పరాక్రమమును ఉపయోగించినచో అది సఫల మగును. 9

మూ. అప్రమత్తం కథం తం తు విజిగీషుం బలే స్థితమ్,
జితరోషం దురాధర్షం తం ధర్షయితు మిచ్ఛథ. 10

ప్ర. అ. అప్రమత్తమ్=ఏమరుపాటు లేనివాడు, విజిగీషుమ్=జయింప కోరిక గలవాడు, బలే=బలమునందు, స్థితమ్=ఉన్నవాడు, జితరోషమ్=జయించ బడిన రోషము గలవాడు, దురాధర్షమ్=ఎదిరింప శక్యము కానివాడు అయిన, తమ్=ప్రసిద్ధుడైన, తమ్=ఆ రాముణ్ణి, కథమ్=ఎట్లు, ధర్షయితుమ్=ఎదిరించుటకు, ఇచ్ఛథ=కోరుచున్నారు?

తా. ఆ రాముడు బలవంతుడై, ఏ మాత్రము ఏమరుపాటు లేక, జయించవలె నను కోరికతో ఉన్నాడు. కోపమును జయించినవాడు, ఎదిరింప శక్యము కానివాడు అయిన ఆ రాముణ్ణి ఎట్లు ఎదిరించగల మని అనుకొను చున్నారు? 10

మూ. సముద్రం లఙ్ఘయిత్వా తు ఘోరం నదనదీపతిమ్,
గతిం హనూమతో లోకే కో విద్యాత్తర్కయేత వా. 11

ప్ర. అ. నదనదీపతిమ్=నదములకు నదులకు పతియైన, ఘోరమ్=భయంకరమైన, సముద్రమ్=సముద్రమును, లఙ్ఘయిత్వా=దాటి, హనుమతః=హనుమంతునియొక్క, గతిమ్=గమనమును, లోకే=లోకమునందు, కః=ఎవడు,

తా. (పశ్చిమముఖముగా ప్రవహించే) నదములకు (పూర్వాభిముఖముగా ప్రవహించే) నదులకు పతియైన సముద్రమును దాటి వచ్చి హనుమంతుడు తిరిగి వెళ్లిపోయినా డనగా దీనిని ఎవరైన తెలిసికొనగలరా? ఊహించగలరా ?11

మూ. బలాన్యపరిమేయాని వీర్యాణి చ నిశాచరాః,
పరేషాం సహసావజ్ఞా న కర్తవ్యా కథంచన. 12

ప్ర. అ. నిశాచరాః=రాక్షసులారా ! పరేషామ్=శత్రువులయొక్క, బలాని=సైన్యములు, వీర్యాణి చ=పరాక్రమములు, అపరిమేయాని=కొలవ శక్యము కానివి. కథంచన=ఏ విధముగాను కూడ, సహసా=శీఘ్రముగా, అవజ్ఞా=అవమానము, న కర్తవ్యా= చేయదగినది కాదు.

తా. రాక్షసులారా ! శత్రువుల సైన్యములు, పరాక్రమములు కూడ ఇంత అని చెప్ప శక్యము కానివి. అందుచే ఏ విధముగాను కూడ ఆలోచన లేకుండగా వారి విషయమున అనాదరము చూపకూడదు. 12

మూ. కిం చ రాక్షసరాజస్య రామేణాపకృతం పురా,
ఆజహార జనస్థానాద్యస్య భార్యాం యశస్వినః. 13

ప్ర. అ. యశస్వినః=కీర్తిమంతుడైన, యస్య=ఏ రామునియొక్క, భార్యామ్= భార్యను, జనస్థానాత్=జనస్థానమునుండి, ఆజహార=తీసికొనివచ్చెనో, రామేణ=ఆ రామునిచేత, పురా=పూర్వము, రాక్షసరాజస్య=రాక్షసరాజుకు, కిమ్=ఏమి, అపకృతమ్=అపకారము చేయబడినది ?

తా. ఈ రాక్షసరాజు కీర్తిమంతుడైన రాముని భార్యను జనస్థానము నుండి అపహరించినాడు కదా! అట్లు చేయుటకు రాముడు పూర్వమేమైన అపకారము చేసినాడా? 13

మూ. ఖరో యద్యతివృత్తస్తు స రామేణ హతో రణే,
అవశ్యం ప్రాణినా ప్రాణా రక్షితవ్యా యథాబలమ్. 14

ప్ర. అ. అతివృత్తః=అధికమైన ప్రవర్తన గల, ఖరః=ఖరుడు, రణే=యుద్ధమునందు, రామేణ=రామునిచేత, హతః యది=చంపబడినట్లయితే, ప్రాణినా=ప్రాణిచేత, యథాబలమ్=బలానుసారముగా, ప్రాణాః=ప్రాణములు, అవశ్యమ్=తప్పక, రక్షితవ్యాః=రక్షింపదగినవికదా ?

తా. మితిమీరి ప్రవర్తించిన ఖరుణ్ణి రాముడు యుద్ధములో చంపినా డనగా అందులో తప్పేమి ? ఏ ప్రాణియైనా తన బలము ననుసరించి

మూ. ఏతన్నిమిత్తం వైదేహీభయం నః సుమహద్భవేత్,
ఆహృతా సా పరిత్యాజ్యా కలహార్థే కృతేన కిమ్. 15

ప్ర. అ. ఏతన్నిమిత్తమ్=ఇందునిమిత్తమై, నః=మనకు, సుమహత్=చాల గొప్పదైన, వైదేహీభయమ్=సీతవలన భయము, భవేత్=అగును. ఆహృతా=తీసికొనిరాబడిన, సా= ఆమె, పరిత్యాజ్యా=విడువదగినది. కలహార్థే=కలహముకొరకు, కృతేన=చేయుటచేత, కిమ్= ఏమి ప్రయోజనము ?

తా. అందుచేత మనకు సీతవలన గొప్ప భయము కలుగును. తీసికొనివచ్చిన ఆమెను మరల వెనుకకు పంపివేయవలెను. కలహమునకు మూలమైన కార్యములను చేసి ఏమి ప్రయోజనము ? 15

మూ. న తు క్షమం వీర్యవతా తేన ధర్మానువర్తినా,
వైరం నిరర్థకం కర్తుం దీయతామస్య మైథిలీ. 16

ప్ర. అ. వీర్యవతా=పరాక్రమవంతుడు, ధర్మానువర్తినా=ధర్మమును అనుసరించుచున్నవాడు అయిన, తేన=ఆ రామునితో, నిరర్థకమ్=వ్యర్థముగా, వైరమ్=వైరమును, కర్తుమ్= చేయుటకు, న తు క్షమమ్=శక్యమైనది (యుక్తము) కాదు. మైథిలీ=సీత, అస్య=ఈతనికి, దీయతామ్=ఇచ్చివేయబడుగాక.

తా. పరాక్రమవంతుడు, ధర్మమును అనుసరించువాడు అయిన రామునితో వ్యర్థముగా వైరము పెట్టుకొనుట మంచిది కాదు. సీతను ఆతనికి ఇచ్చివేయవలెను. 16

మూ. యావన్న సగజాం సాశ్వాం బహురత్నసమాకులామ్,
పురీం దారయతే బాణైర్దీయతామస్య మైథిలీ. 17

ప్ర. అ. సగజామ్=గజములతో కూడినది, సాశ్వామ్=అశ్వములతో కూడినది, బహురత్నసమాకులామ్=అనేకరత్నములతో, (శ్రేష్ఠవస్తువులతో)నిండినది అయిన, పురీమ్=లంకను, బాణైః=బాణములచేత, యావత్=ఎంతలో, న దారయతే=చీల్చివేయడో అంతలో, అస్య= ఇతనికి, మైథిలీ=సీత, దీయతామ్=ఇవ్వ బడుగాక.

తా. గజములతోను, అశ్వములతోను, అనేకరత్నములతోను నిండి ఉన్న ఈ లంకాపట్టణము, రాముడు బాణములచేత చీల్చివేయకముందే సీతను ఆతనికి అర్పించుట మంచిది. 17

మూ. యావత్సుఘోరా మహతీ దుర్ధర్షా హరివాహినీ,

ప్ర. అ. సుఘోరా=చాల భయంకరము, దుర్ధర్షా=ఎదిరింప శక్యము కానిది, మహతీ=గొప్పది అయిన, హరివాహినీ=వానరసేన, యావత్=ఎంతలో, నః=మన యొక్క, లఙ్కామ్=లంకను, నావస్కన్దతి=ఆక్రమించదో, తావత్=అంతలో, సీతా=సీత, ప్రదీయతామ్=ఇవ్వబడుగాక.

తా. చాల భయంకరము, ఎదిరింప శక్యము కానిదీ అయిన గొప్ప వానరసేన మన లంకను ఆక్రమించుటకు పూర్వమే సీతను ఇచ్చివేయవలెను.18

మూ. వినశ్యేద్ధి పురీ లఙ్కా శూరాః సర్వే చ రాక్షసాః,
రామస్య దయితా పత్నీ న స్వయం యది దీయతే. 19

ప్ర. అ. రామస్య=రామునియొక్క, దయితా=ప్రియురాలైన,పత్నీ=భార్య, స్వయమ్= స్వయముగా, న దీయతే యది=ఇవ్వబడనిచో, లఙ్కా పురీ=లంకాపురము, వినశ్యేత్ హి= నశించును కదా ? సర్వే=సమస్తమైన, రాక్షసాశ్చ=రాక్షసులుకూడ, నశించెదరు.

తా. రాముని ప్రియభార్యయైన సీతను ఆతనికి స్వయముగా తీసికొనివెళ్లి అప్పగించనిచో ఈ లంకాపురము, రాక్షసులందరూ కూడ నశించగలరు. 19

మూ. ప్రసాదయే త్వాం బన్ధుత్వాత్కురుష్వ వచనం మమ,
హితం తథ్యం త్వహం బ్రూమి దీయతామస్య మైథిలీ. 20

ప్ర. అ. బన్ధుత్వాత్=బంధుత్వమువలన, త్వామ్=నిన్ను, ప్రసాదయే= అనుగ్రహింపచేసికొనుచున్నాను. మమ=నాయొక్క, వచనమ్=వచనమును, కురుష్వ= చేయుము. అహమ్=నేను, హితమ్=హితము, తథ్యం తు=సత్యము అయిన మాటనే, బ్రూమి=చెప్పుచున్నాను. అస్య=ఈతనికి, మైథిలీ=సీత, దీయతామ్=ఇవ్వబడుగాక.

తా. నేను బంధువు నగుటచేత బ్రతిమాలుచున్నాను. నా మాట వినుము. నేను హితము, సత్యము అయిన మాట చెప్పుచున్నాను. రామునకు సీతను ఇచ్చివేయుము. 20

మూ. పురా శరత్సూర్యమరీచిసంనిభాన్
నవాగ్రపుఙ్ఖాన్ సుదృఢాన్నృపాత్మజః,
సృజత్యమోఘాన్విశిఖాన్వధాయ తే
ప్రదీయతాం దాశరథాయ మైథిలీ. 21

ప్ర. అ. నృపాత్మజః=రాజకుమారుడైన రాముడు, శరత్సూర్యమరీచిసంని

లైన అగ్రములు, పొన్నులు కలవి, సుదృఢాన్=చాల దృఢములు, అమోఘాన్=వ్యర్థము కానివి అయిన, విశిఖాన్=బాణములను, తే=నీయొక్క, వధాయ=వధకొరకు, పురా సృజతి=విడువగలదు. మైథిలీ=సీత, దాశరథాయ=రామునకు, ప్రదీయ తామ్=ఇవ్వబడుగాక.

తా. రాముడు నిన్ను చంపుటకై శరత్కాలసూర్యుని కిరణములతో సమానములు, నూతనములైన కొనలు పొన్నులు కలవి, చాల దృఢములు, వ్యర్థము కానివి అయిన శరములను విడువగలడు. అంతకు ముందుగానే రామునకు సీతను ఇచ్చి వేయుము. 21

మూ. త్యజాశు కోపం సుఖధర్మనాశనం
భజస్వ ధర్మం రతికీర్తివర్ధనమ్,
ప్రసీద జీవేమ సపుత్రబాన్ధవాః
ప్రదీయతాం దాశరథాయ మైథిలీ. 22

ప్ర. అ. సుఖధర్మనాశనమ్=సుఖమును ధర్మమును నశింపచేయు, కోపమ్=కోపమును, ఆశు=శీఘ్రముగా, త్యజ=విడువుము. రతికీర్తివర్ధనమ్=ఆనందమును కీర్తిని వృద్ధిపొందించు, ధర్మమ్=ధర్మమును, భజస్వ=సేవించుము. ప్రసీద=అను గ్రహించుము. సపుత్రబాన్ధవాః=పుత్రులతోను బంధువులతోను కూడినవారమై, జీవేమ=జీవించెదము. మైథిలీ=సీత, దాశరథాయ=రామునకు, ప్రదీయతామ్=ఇవ్వ బడుగాక.

తా. సుఖమును ధర్మమును నశింపచేయు కోపమును వెంటనే విడిచిపెట్టి ఆనందమును, కీర్తిని వృద్ధిపొందించు ధర్మమును సేవించుము. అనుగ్రహించుము. మన మందరము పుత్రులతోను, బంధువులతోను కలిసి సుఖముగా జీవించుదము. రామునకు సీతను ఇచ్చివేయుము. 22

మూ. విభీషణవచః శ్రుత్వా రావణో రాక్షసేశ్వరః,
విసర్జయిత్వా తాన్ సర్వాన్ ప్రవివేశ స్వకం గృహమ్. 23

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే నవమః సర్గః.

ప్ర. అ. రాక్షసేశ్వరః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, విభీషణ వచః=విభీషణుని వచనమును, శ్రుత్వా=విని, తాన్=వాళ్ళను, సర్వాన్=అందరిని, విసర్జయిత్వా= విడిచి, స్వకమ్=తనసంబంధమైన, గృహమ్=గృహమును, ప్రవి వేశ=ప్రవేశించెను.

తా. రాక్షసరాజైన రావణుడు విభీషణుని మాటలు విన్న పిమ్మట ఆ రాక్షసుల నందరినీ పంపివేసి ఇంటిలోనికి వెళ్ళిపోయెను. 23

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో
తొమ్మిదవ సర్గ సమాప్తము.

అథ దశమః సర్గః

[విభీషణుడు అన్నగారి ఇంటికి వెళ్ళి, చెడ్డ శకునములను గూర్చి చెప్పుచు మరల ఆతనికి ఉపదేశించుట.]

మూ. తతః ప్రత్యుషసి ప్రాప్తే ప్రాప్తధర్మార్థనిశ్చయః,
రాక్షసాధిపతేర్వేశ్మ భీమకర్మా విభీషణః. 1

ప్ర.అ. తతః=అటుపిమ్మట, ప్రాప్తధర్మార్థనిశ్చయః=పొందబడిన ధర్మార్థముల నిశ్చయముగల, భీమకర్మా=భయంకరమైన కర్మ గల, విభీషణః=విభీషణుడు, ప్రత్యుషసి= ప్రాతఃకాలము, ప్రాప్తే=వచ్చినదగుచుండగా, రాక్షసాధిపతేః=రావణునియొక్క, వేశ్మ= గృహమును, (ప్రవివేశ=ప్రవేశించెను.)

తా. పిమ్మట ధర్మార్థముల విషయమునందు స్థిరమైన నిశ్చయము గలవాడు, భయంకరమైన కర్మ కలవాడు అయిన విభీషణుడు ప్రాతఃకాలమునందు రావణుని గృహమునకు వెళ్లెను. 1

మూ. శైలాగ్రచయసంకాశం శైలశృఙ్గమివోన్నతమ్,
సువిభక్తమహాకక్ష్యం మహాజనపరిగ్రహమ్. 2

ప్ర.అ. శైలాగ్రచయసంకాశమ్=పర్వతశిఖరముల సముదాయముతో సమానము, శైలశృఙ్గమివ=పర్వతశిఖరమువలె, ఉన్నతమ్=ఉన్నతము, సువిభక్తమహాకక్ష్యమ్=బాగుగా విభజించబడిన విశాలములైన గదులు కలది, మహాజనపరిగ్రహమ్=మహాజనులచేత గ్రహింపబడినది (అయిన గృహమును ప్రవేశించెను).

తా. ఆ గృహము పర్వతశిఖరముల సముదాయము వలె ఉండెను. పర్వతశిఖరమువలె ఎత్తుగా ఉండెను. ఆ గృహములోని గదులన్నీ చక్కగా వేరు వేరుగా ఉండెను. గొప్ప పండితులు అక్కడ నివసించుచుండిరి. 2

మూ. మతిమద్భిర్మహామాత్రైరనురక్తైరధిష్ఠితమ్,
రాక్షసైరాప్తపర్యాప్తైః సర్వతః పరిరక్షితమ్. 3

ప్ర.అ. మతిమద్భిః=బుద్ధిమంతులైన, అనురక్తైః=అనురాగవంతులైన, మహామాత్రైః= ప్రధానులచేత, అధిష్ఠితమ్=అధిష్ఠింపబడినది, ఆప్తపర్యాప్తైః=ఆప్తులు సమర్థులు అయిన, రాక్షసైః=రాక్షసులచేత, సర్వతః=అన్నివైపులా, పరిరక్షితమ్=రక్షింపబడినది (అయిన గృహమును ప్రవేశించెను).

తా. ఆ గృహమునందు, మహాబుద్ధిమంతులు, అనురాగవంతులు అయిన ప్రధానులు నివసించుచుండిరి. ఆప్తులు, సమర్థులు అయిన రాక్షసులు అంతటా దానిని రక్షించుచుండిరి. 3

మూ. మత్తమాతఙ్గనిఃశ్వాసైర్వ్యాకులీకృతమారుతమ్,
శఙ్ఖఘోషమహాఘోషం తూర్యసంబాధవాదితమ్. 4

ప్ర.అ. మత్తమాతఙ్గనిఃశ్వాసైః=మదించిన ఏనుగుల నిట్టూర్పులచేత, వ్యాకులీకృతమారుతమ్=వ్యాకులము చేయబడిన వాయువు గలది, శఙ్ఖఘోషమహాఘోషమ్=శంఖధ్వనులచేత గొప్ప ఘోష గలది, తూర్యసంబాధవాదితమ్=తూర్యముల సముదాయముచేత ధ్వనింపచేయబడినది అయిన (గృహమును ప్రవేశించెను)

తా. మదించిన గజముల నిఃశ్వాసములచేత అక్కడ గాలి వ్యాకులముగా చేయబడుచుండెను. శంఖఘోషములతోను, అనేకతూర్యముల ధ్వనులతోను మారుమ్రోగుచుండెను. 4

మూ. ప్రమదాజనసంబాధం ప్రజల్పితమహాపథమ్,
తప్తకాఞ్చననిర్యూహం భూషణోత్తమభూషితమ్. 5

ప్ర.అ. ప్రమదాజనసంబాధమ్=స్త్రీజనముతో కిక్కిరిసి ఉన్నది, ప్రజల్పితమహాపథమ్= మాటలాడుకొనుచున్న విశాలమార్గములు గలది, తప్తకాఞ్చననిర్యూహమ్=శుద్ధమైన బంగారము వికారమైన బురుజులు గలది, భూషణోత్తమభూషితమ్=ఉత్తమములైన అలంకారములచేత అలంకరించబడినది (అయిన గృహమును ప్రవేశించెను).

తా. ఆ గృహము స్త్రీజనముతో కిక్కిరిసి ఉండెను. విశాలములైన మార్గములయందు జనుల సంభాషణ కోలాహలము వినబడుచుండెను. బంగారు బురుజులతోను, ఉత్తమములైన అలంకారములతోను, అలంకరింపబడి ఉండెను.5

మూ. గన్ధర్వాణామివావాసమాలయం మరుతామివ,
రత్నసంచయసంబాధం భవనం భోగినామివ. 6

ప్ర.అ. గన్ధర్వాణామ్=గంధర్వులయొక్క, ఆవాసమ్ ఇవ=గృహమువలె ఉన్నదీ, మరుతామ్=మరుత్తుల, ఆలయమ్ ఇవ=భవనము వలె ఉన్నది, రత్నసంచయసంబాధమ్= రత్నముల సముదాయముతో నిండినది, భోగినామ్=సర్పములయొక్క, భవనమ్ ఇవ=భవనము వలె ఉన్నది (అయిన గృహమును ప్రవేశించెను).

తా. ఆ రావణభవనము గంధర్వుల గృహమువలె, మరుత్తుల గృహము వలె, రత్నముల సముదాయముతో నిండి ఉండుటచే (పాతాళములోని) సర్పముల గృహము వలె ఉండెను. 6

మూ. తం మహాభ్రమివాదిత్యస్తేజోవిస్తృతరశ్మిమాన్,
అగ్రజస్యాలయం వీరః ప్రవివేశ మహాద్యుతిః. 7

ప్ర.అ. మహాద్యుతిః=గొప్ప కాంతి గల, వీరః=వీరుడైన విభీషణుడు, తేజో విస్తృతరశ్మిమాన్=తేజస్సుతో విస్తృతమైన కిరణములు గల, ఆదిత్యః=సూర్యుడు, మహాభ్రమివ=మహామేఘమును వలె, అగ్రజస్య=అన్నయైన రావణునియొక్క, తమ్ ఆలయమ్=ఆ గృహమును, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. గొప్ప కాంతి గల వీరుడైన ఆ విభీషణుడు తేజస్సుతో నిండిన కిరణములు గల సూర్యుడు మహామేఘమును ప్రవేశించినట్లు, అన్నయైన రావణుని గృహమును ప్రవేశించెను. 7

మూ. పుణ్యాన్ పుణ్యాహఘోషాంశ్చ వేదవిద్భిరుదాహృతాన్,
శుశ్రావ సుమహాతేజా భ్రాతుర్విజయసంశ్రితాన్. 8

ప్ర.అ. సుమహాతేజాః=చాల గొప్ప తేజస్సు గల ఆ విభీషణుడు, భ్రాతుః=సోదరునియొక్క, విజయసంశ్రితాన్=విజయమునకు సంబంధించిన, వేద విద్భిః=వేదవేత్తలచేత, ఉదాహృతాన్=పలకబడిన, పుణ్యాన్=పుణ్యములైన, పుణ్యాహఘోషాన్=పుణ్యాహమంత్రములను, శుశ్రావ చ= వినెను కూడ.

తా. మహాతేజఃశాలియైన ఆ విభీషణుడు అక్కడ తన సోదరుని విజయమును గూర్చి వేదవేత్తలు చదువుచున్న పవిత్రములైన పుణ్యాహమంత్రములను వినెను. 8

మూ. పూజితాన్ దధిపాత్రైశ్చ సర్పిర్భిః సుమనోక్షతైః,
మన్త్రవేదవిదో విప్రాన్ దదర్శ స మహాబలః. 9

ప్ర.అ. మహాబలః=గొప్ప బలము గల, సః=అతడు, దధిపాత్రైశ్చ= పెరుగు నింపిన పాత్రలచేతను, సర్పిర్భిః=నేతులచేతను, సుమనోక్షతైః=పుష్పములచే తను, అక్షతలచేతను, పూజితాన్=పూజింపబడిన, మన్త్రవేదవిదః=మంత్రములను బ్రాహ్మణములను ఎరిగిన, విప్రాన్= బ్రాహ్మణులను, దదర్శ=చూచెను.

తా. మహాబలశాలియైన ఆ విభీషణుడు అక్కడ దధిపాత్రలు, నెయ్యి, పుష్పములు, అక్షతలు సమర్పించి పూజింపబడుచున్న, మంత్రములలోను బ్రాహ్మణములలోను ప్రవీణులైన, బ్రాహ్మణులను చూచెను.

వి. వేదములో ఒక భాగమునకు, మంత్రము లని, ఒక భాగమునకు బ్రాహ్మణము లని పేర్లు. యజ్ఞాదులు చేయునప్పుడు చదువునవి మంత్రములు. ఈ యజ్ఞమును ఈ ఫలము నిమిత్తము చేయవలెను ఇత్యాదివిధమున కర్మలను విధించేవి బ్రాహ్మణములు. 9

మూ. స పూజ్యమానో రక్షోభిర్దీప్యమానం స్వతేజసా,
ఆసనస్థం మహాబాహుర్దదర్శ ధనదానుజమ్. 10

ప్ర.అ. రక్షోభిః=రాక్షసులచేత, పూజ్యమానః=పూజింపబడుచున్న, మహా బాహుః= గొప్ప బాహువులు గల, సః=ఆ విభీషణుడు, స్వతేజసా=తన తేజస్సుతో, దీప్యమానమ్= ప్రకాశించుచున్న, ఆసనస్థమ్=ఆసనముమీద ఉన్న, ధనదానుజమ్=కుబేరుని తమ్ముడైన రావణుని, వవన్దే=నమస్కరించెను.

తా. మహాబాహువైన ఆ విభీషణుడు రాక్షసులచేత పూజింపబడుచు లోపల ప్రవేశించి, తన సహజతేజస్సుతో ప్రకాశించుచు, ఆసనాసీనుడై ఉన్న రావణునకు నమస్కరించెను. 10

మూ. స రాజదృష్టిసంపన్నమాసనం హేమభూషితమ్,
జగామ సముదాచారం ప్రయుజ్యాచారకోవిదః. 11

ప్ర.అ. ఆచారకోవిదః=ఆచారమును ఎరిగిన, సః=అతడు, సము దాచారమ్="జయ" శబ్దమును ప్రయోగించుట మొదలైన ఆచారమును, ప్రయుజ్య=ప్రయోగించి, రాజదృష్టిసంపన్నమ్= రాజుయొక్క దృష్టిచేత సమకూర్చబ డిన, హేమభూషితమ్=బంగారముచేత అలంకరింపబడిన, ఆసనమ్= ఆసనమును, జగామ=పొందెను.

తా. ఏ సమయములో ఎట్లు ప్రవర్తించవలెనో తెలిసిన ఆ విభీషణుడు, రాజదర్శనసమయమునందు అనుసరించవలసిన ఆచారమును ("జయ విజ యీభవ" ఇత్యాది శబ్దములు పలుకుట మొదలైనదానిని) పాటించి, మహారాజైన రావణుడు కనుసంజ్ఞచేసి చూపిన బంగారు ఆసనముపై కూర్చుండెను. 11

మూ. స రావణం మహాత్మానం విజనే మన్త్రిసంనిధౌ,
ఉవాచ హితమత్యర్థం వచనం హేతునిశ్చితమ్. 12

ప్ర.అ. సః=అతడు, విజనే=ఇతరజనులు లేని, మన్త్రిసంనిధౌ=మంత్రుల సంనిధియందు, మహాత్మానమ్=మహాత్ముడైన, రావణమ్=రావణుని గూర్చి, హేతుని శ్చితమ్=హేతువులచేత నిశ్చయింపబడినది, అత్యర్థమ్=మిక్కిలి, హితమ్=హితము అయిన, వచనమ్=వచనమును, ఉవాచ=పలికెను.

తా. ఇతరజనులు ఎవ్వరూ లేక మంత్రులు మాత్రమే ఉన్న ప్రదేశములో, ఆ విభీషణుడు మహాత్ముడైన రావణునితో, హేతువులచేత నిశ్చితము, మిక్కిలి హితము అయిన వచనమును పలికెను. 12

మూ. ప్రసాద్య భ్రాతరం జ్యేష్ఠం సాన్త్వేనోపస్థితక్రమః,
దేశకాలార్థసంవాది దృష్టలోకపరావరః. 13

ప్ర.అ. దృష్టలోకపరావరః=చూడబడిన లోకమునందు మంచిచెడ్డలు గల

ప్రసాద్య=అనుగ్రహింపచేసికొని, ఉపస్థితక్రమః=అనుసరింపబడిన క్రమముకలవాడై, దేశకాలార్థసంవాది=దేశమునకు, కాలమునకు ప్రయోజనమునకు అనుగుణమైన వాక్యమును పలికెను.

తా. లోకములోని మంచి చెడ్డలను ఎరిగిన ఆ విభీషణుడు మంచి మాటలతో అన్నగారిని అనుగ్రహింప చేసికొని, దేశకాలప్రయోజనములకు అనుగుణమైన వాక్యమును పలికెను. 13

మూ. యదా ప్రభృతి వైదేహీ సంప్రాప్తేహ పరంతప,
తదా ప్రభృతి దృశ్యన్తే నిమిత్తాన్యశుభాని నః. 14

ప్ర.అ. పరంతప=ఓ ! శత్రుసంహారకుడా ! వైదేహీ=సీత, యదా ప్రభృతి= ఎప్పటినుండి, ఇహ=ఇక్కడికి, సంప్రాప్తా=వచ్చినదో, తదా ప్రభృతి=అది మొదలు, నః=మనకు, అశుభాని=అశుభములైన, నిమిత్తాని=శకునములు, దృశ్యన్తే= చూడబడుచున్నవి.

తా. ఓ ! శత్రుసంహారకా ! సీత వచ్చినది మొదలు ఇక్కడ మనకు అశుభమును సూచించు శకునములు కనబడుచున్నవి. 14

మూ. సస్ఫులిఙ్గః సధూమార్చిః సధూమకలుషోదయః,
మన్త్రసంధుక్షితోఽప్యగ్నిర్న సమ్యగభివర్ధతే. 15

ప్ర.అ. మన్త్రసంధుక్షితః అపి=మంత్రముల సముదాయముతో హోమము చేయబడినదైనను, అగ్నిః=అగ్ని, సస్ఫులిఙ్గః=స్ఫులింగములతో కూడినదై (పైకి ఎగురు అగ్నికణములు స్ఫులింగములు) , సధూమార్చిః=ధూమముతో కూడిన జ్వాలలు కలదై, సధూమకలుషోదయః=ధూమముతో కలిసి కలుషముగా ఉన్న పుట్టుక కలదై, సమ్యక్=బాగుగా, నాభివర్ధతే=వృద్ధిపొందుటలేదు.

తా. మంత్రములతో యథావిధిగా హోమము చేసినను అగ్ని బాగుగా ప్రజ్వలించుటలేదు. ఎక్కువగా స్ఫులింగములు ఎగురుచున్నవి. జ్వాలతో ధూమము కలియుచున్నది. అగ్నిపుట్టునప్పుడే ధూమముతో కలిసి పుట్టుటచే ప్రకాశహీనముగా ఉంటూన్నది. 15

మూ. అగ్నిష్ఠేష్వగ్నిశాలాసు తథా బ్రహ్మస్థలీషు చ,
సరీసృపాణి దృశ్యన్తే హవ్యేషు చ పిపీలికాః. 16

ప్ర.అ. అగ్నిష్ఠేషు=అగ్ని ఉండు వంటఇల్లు మొదలైన వాటియందు, అగ్నిశాలాసు=అగ్నిశాలలయందు, తథా=మరియు, బ్రహ్మస్థలీషు చ=వేదాధ్యయనస్థలముల యందు, సరీసృపాణి=సర్పములు, దృశ్యన్తే=చూడబడుచున్నవి.
హవ్యేషు=హవ్యములయందు, పిపీలికాః=చీమలు, కనబడుచున్నవి.

తా. వంటఇండ్లలోను, అగ్నిగృహములలోను, వేదాధ్యయనశాలలలోను సర్పములు కనబడుచున్నవి. హోమము చేయు నెయ్యి, పాయసము మొదలైన వాటిలో చీమలు కనబడుచున్నవి. 16

మూ. గవాం పయాంసి స్కన్నాని విమదా వరకుఞ్జరాః,
దీనమశ్వాః ప్రహేషన్తే న చ గ్రాసాభినన్దినః. 17

ప్ర.అ. గవామ్=గోవులయొక్క, పయాంసి=పాలు, స్కన్నాని=విరిగిపోవుచున్నది. వరకుఞ్జరాః=శ్రేష్ఠమైన ఏనుగులు, విమదాః=మదము లేకుండా ఉన్నవి. అశ్వాః= గుఱ్ఱములు, దీనమ్=దీనముగా, ప్రహేషన్తే=సకిలించుచున్నవి. గ్రాసాభినన్దినః= పచ్చగడ్డిని అభినందించుచున్నవి, న చ=కాదు.

తా. ఆవుల పాలు విరిగిపోవుచున్నవి. ఉత్తమమైన ఏనుగులు కూడ మదము లేకుండా ఉన్నవి. గుఱ్ఱములు దీనముగా సకిలించుచు పచ్చగడ్డియందు ఆసక్తి చూపుట లేదు. 17

మూ. ఖరోష్ట్రాశ్వతరా రాజన్భిన్నరోమాః స్రవన్తి చ,
న స్వభావేఽవతిష్ఠన్తే విధానైరపి చిన్తితాః. 18

ప్ర.అ. రాజన్=రాజా ! ఖరోష్ట్రాశ్వతరాః =గాడిదలు, ఒంటెలు, కంచరిగాడిదలు, భిన్నరోమాః =ఊడిపోయిన రోమములు గలవై, స్రవన్తి చ=కన్నీళ్లు కార్చుచున్నవి. విధానైః=శాస్త్రోక్తపద్ధతులచేత, చిన్తితాః అపి=చికిత్స చేయబడినవైనను, స్వభావే= స్వభావమునందు, న అవతిష్ఠన్తే= ఉండుట లేదు.

తా. గాడిదలు, ఒంటెలు, కంచరిగాడిదలు రోమములు ఊడిపోయి కన్నీళ్లు కార్చుచున్నవి. యథాశాస్త్రముగా చికిత్స చేసినను స్వాస్థ్యమును పొందుటలేదు. 18

మూ. వాయసాః సంఘశః క్రూరా వ్యాహరన్తి సమన్తతః,
సమవేతాశ్చ దృశ్యన్తే విమానాగ్రేషు సంఘశః. 19

ప్ర.అ. క్రూరాః=క్రూరములైన, వాయసాః=కాకులు, సంఘశః=గుంపులుగా, సమన్తతః=అంతటా, వ్యాహరన్తి=అరచుచున్నవి. విమానాగ్రేషు=గృహాగ్రములయందు, సంఘశః=గుంపులుగా, సమవేతాః=కూడుచున్నవిగా, దృశ్యన్తే=కనబడుచున్నవి.

తా. క్రూరములైన కాకులు గుంపులుగా గుంపులుగా చేరి అరచుచున్నవి. గుంపులుగా కలిసి ఇండ్ల పైభాగములందు కూర్చుంటున్నవి.19

మూ. గృధ్రాశ్చ పరిలీయన్తే పురీముపరి పిణ్డితాః,
[illegible] 20

ప్ర.అ. గృధ్రాశ్చ=గ్రద్దలు, పురీముపరి=పట్టణముపైన, పరిపిణ్డితాః= మండలాకారమున తిరుగుచు, పరిలీయన్తే=అణుగుచున్నవి(వాలుచున్నవి). శివాః=నక్కలు, ద్వే సంధ్యే=రెండు సంధ్యలను, ఉపపన్నాః=సమీపించినవై, అశివమ్=అమంగళముగా, వ్యాహరన్తి=కూయుచున్నవి.

తా. గ్రద్దలు పట్టణముమీద మండలాకారముగా తిరుగుచు వ్రాలుచున్నవి. రెండు సంధ్యాకాలములయందు నక్కలు నగరసమీపము చేరి అమంగళముగా కూయుచున్నవి. 20

మూ. క్రవ్యాదానాం మృగాణాం చ పురీద్వారేషు సఙ్ఘశః,
శ్రూయన్తే విపులా ఘోషాః సవిస్ఫూర్జితనిఃస్వనాః. 21

ప్ర.అ. పురీద్వారేషు=పట్టణము ద్వారములయందు, సంఘశః=గుంపులుగా ఏర్పడిన, క్రవ్యాదానామ్=మాంసమును భక్షించు, మృగాణామ్=మృగములయొక్క, సవిస్ఫూర్జితనిఃస్వనాః=పిడుగు చప్పుడు వంటి ధ్వని గల, విపులాః=అధికమైన, ఘోషాః= అరపులు, శ్రూయన్తే=వినబడుచున్నవి.

తా. మాంసాహారు లైన. క్రూరమృగములు గుంపులు గుంపులుగా నగరద్వారముల వద్ద చేరి పిడుగు చప్పుళ్ల వంటి అత్యధికమైన ధ్వనులు చేయుచున్నవి. 21

మూ. తదేవం ప్రస్తుతే కార్యే ప్రాయశ్చిత్తమిదం క్షమమ్,
రోచయే వీర వైదేహీ రాఘవాయ ప్రదీయతామ్. 22

ప్ర.అ. వీర=వీరుడా ! తత్=ఆకారణమువలన, ఏవమ్=ఈ విధముగా, ప్రస్తుతే=ప్రస్తుతమైన, కార్యే=దుష్టనిమిత్తములకు పరిహారము చేసికొనుట అను కార్యమునందు, ఇదమ్=దీనిని, క్షమమ్=తగిన, ప్రాయశ్చిత్తమ్=ప్రాయశ్చిత్తమునుగా, రోచయే= ఇష్టపడుచున్నాను. వైదేహీ=సీత, రాఘవాయ=రామునకు, ప్రదీయతామ్=ఇవ్వబడుగాక.

తా. ఓ ! వీరుడా ! ఈ విధముగా దుష్టనిమిత్తములు కనబడుటచేత వాటికి పరిహారము చేయవలసి ఉన్నది గాన రామునకు సీతను ఇచ్చివేయుటయే తగిన పరిహార మని నేను తలచుచున్నాను. 22

మూ. ఇదం చ యది వా మోహాల్లోభాద్వా వ్యాహృతం మయా,
తత్రాపి చ మహారాజ న దోషం కర్తుమర్హసి. 23

ప్ర.అ. మహారాజ=ఓ !మహారాజా ! ఇదమ్=ఇది, మయా=నాచేత, మోహాద్వా= మోహము వల్లనైనా, లోభాద్వా=లోభమువల్లనైనా, వ్యాహృతం యది=పలుకబడినట్లయితే, తత్రాపి=దాని విషయమునందు కూడ, దోషమ్=దోష

మును, కర్తుమ్=చేయుటకు (తలచుటకు), నార్హసి=తగవు.

తా. మహారాజా ! నే నీ మాటలు అజ్ఞానమువలనగాని, లోభము (మన మందరము సుఖముగా ఉండవలెనను కోరిక) వలనగాని పలుకుచున్నను నీవు మరొక విధముగా భావింపకుము (కోపింపకుము). 23

మూ. అయం హి దోషః సర్వస్య జనస్యాస్యోపలక్ష్యతే,
రక్షసాం రాక్షసీనాం చ పురస్యాన్తఃపురస్య చ. 24

ప్ర.అ. అయమ్=ఈ, దోషః=దుర్నిమిత్తము, రక్షసామ్=రాక్షసులకు, రాక్షసీనాం చ=రాక్షసస్త్రీలకు, పురస్య=పట్టణమునకు, అన్తఃపురస్య చ=అంతః పురమునకు, అస్య=ఈ, సర్వస్య=సమస్తమైన, జనస్య=జనమునకు, ఉపలక్ష్యతే హి= కనబడుచున్నది కదా.

తా. ఈ దుర్నిమిత్తములు నాకు మాత్రమే కాదు; రాక్షసులకు, రాక్షసస్త్రీలకు, పట్టణమునకు, అంతఃపురమునకు, ఇక్కడ ఉన్న అందరికీ కనబడుచున్నవి. 24

మూ. ప్రాపణే చాస్య మన్త్రస్య నివృత్తాః సర్వమన్త్రిణః,
అవశ్యం చ మయా వాచ్యం యద్దృష్టమథవా శ్రుతమ్. 25
సంవిధాయ యథాన్యాయం తద్భవాన్ కర్తుమర్హతి.

ప్ర.అ. అస్య=ఈ, మన్త్రస్య=ఆలోచనయొక్క, ప్రాపణే=పొందించు టయందు, సర్వమన్త్రిణః=అందరు మంత్రులూ, నివృత్తాః=నివర్తించినారు. యత్=ఏది, దృష్టమ్=చూడబడినదో, అథవా=లేక, శ్రుతమ్=వినబడినదో, అది, మయా=నాచేత, అవశ్యమ్=తప్పక, వాచ్యమ్=చెప్పదగినది. తత్=ఆ కారణమువ లన, భవాన్=నీవు, యథాన్యాయమ్=న్యాయానుసారముగా, సంవిధాయ=ఏర్పరచి, కర్తుమ్=చేయుటకు, అర్హతి=తగి ఉన్నావు.

తా. ఈ విషయమును నీకు చెప్పుటకు మంత్రు లందరూ సందే హించుచున్నారు. నేను చూచినది, విన్నది తప్పక నీకు చెప్పవలెను గాన చెప్పుచున్నాను. అందుచేత నీవు న్యాయానుసారముగా ఏమి చేయవలెనో అది చేయుము. 25

మూ. ఇతి స్వమన్త్రిణాం మధ్యే భ్రాతా భ్రాతరమూచివాన్, 26
రావణం రక్షసాం శ్రేష్ఠం పథ్యమేతద్విభీషణః.

ప్ర.అ. భ్రాతా=సోదరుడైన, విభీషణః=విభీషణుడు, స్వమన్త్రిణామ్=తన మంత్రుల మధ్యయందున్న, భ్రాతరమ్=సోదరుడైన, రక్షసాం శ్రేష్ఠమ్=రాక్షసులలో శ్రేష్ఠుడైన, రావణమ్=రావణుని గూర్చి, ఇతి=ఈ విధముగా, పథ్యమ్=హితమైన

ఏతత్=ఈ వాక్యమును, ఊచివాన్=పలికినాడు.

తా. సోదరుడైన విభీషణుడు మంత్రుల మధ్యనున్న రాక్షసశ్రేష్ఠుడు, సోదరుడు అయిన రావణునితో ఈ విధముగా హితమైన వాక్యము పలికెను.26

మూ. హితం మహార్థం మృదు హేతుసంహితం
వ్యతీతకాలాయతిసంప్రతిక్షమమ్,
నిశమ్య తద్వాక్యముపస్థితజ్వరః
ప్రసజ్గవానుత్తరమేత దబ్రవీత్. 27

ప్ర.అ. ప్రసజ్గవాన్=రామునితో వైరమునందు ఆసక్తి గల ఆ రావణుడు, హితమ్=హితము, మహార్థమ్=గొప్ప అర్థము గలది, మృదు=మృదువు, హేతు సంహితమ్=హేతువులతో కూడినది, వ్యతీతకాలాయతిసంప్రతిక్షమమ్=గడిచిన కాలమునందు, రాబోవు కాలమునందు, ఈ కాలమునందు కూడ తగినది అయిన, తత్=ఆ, వాక్యమ్=వాక్యమును, నిశమ్య=విని, ఉపస్థితజ్వరః=కలిగిన కోపము గలవాడై, ఏతత్=ఈ, ఉత్తరమ్=ఉత్తరమును, అబ్రవీత్=పలికెను.

తా. రామునితో విరోధము పెట్టుకొనుటయందే ఆసక్తి గల ఆ రావణుడు హితము, గొప్ప అర్థము గలది, మృదువు, హేతువులతో కూడినది, భూత-వర్తమాన-భవిష్యత్కాలములలో తగినది అయిన అతని మాట విని, కోపించి ఈ విధముగా సమాధానము చెప్పెను. 27

మూ. భయం న పశ్యామి కుతశ్చిదప్యహం
న రాఘవః ప్రాప్స్యతి జాతు మైథిలీమ్,
సురైః సహేన్ద్రైరపి సంగరే కథం
మమాగ్రతః స్థాస్యతి లక్ష్మణాగ్రజః. 28

ప్ర.అ. అహమ్ = నేను, కుతశ్చిదపి=ఎవనినుండీ కూడ, భయమ్ = భయమును, న పశ్యామి=చూడను. రాఘవః=రాముడు, జాతు=ఎన్నడును, మైథిలీమ్=సీతను, న ప్రాప్స్యతి=పొందదు. సహేన్ద్రైః=ఇంద్రునితో కూడిన, సురైరపి=దేవతలతో కలిపి వచ్చినను, లక్ష్మణాగ్రజః=రాముడు, సంగరే=యుద్ధమునందు, మమ=నాయొక్క, అగ్రతః= ఎదుట,కథమ్=ఎట్లు, స్థాస్యతి=నిలువ గలడు ?

తా. భయమునకు కారణ మేమీ నాకు కనబడుట లేదు. రాముడు ఏనాటికీ సీతను పొందజాలడు. ఇంద్రాదిదేవతలతో కలిసి వచ్చినను రాముడు యుద్ధములో నా ఎదుట నిలువగలడా ? 28

మూ. ఇత్యేవముక్త్వా సురసైన్యనాశనో
మహాబలః సంయతి చణ్డవిక్రమః,
దశాననో భ్రాతరమాప్తవాదినం
విసర్జయామాస తదా విభీషణమ్. 29

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే దశమః సర్గః.

ప్ర.అ. సురసైన్యనాశనః = దేవతల సైన్యమును నశింపచేయువాడు, మహాబలః = గొప్ప బలము గలవాడు, సంయతి = యుద్ధమునందు, చణ్డవిక్రమః = తీవ్రమైన పరాక్రమము గలవాడు అయిన, దశాననః = రావణుడు, ఇత్యేవమ్ = ఇట్లు, ఉక్త్వా = పలికి, ఆప్తవాదినమ్ = హితమును చెప్పుచున్న, విభీషణమ్ = విభీషణుని, తదా = అప్పుడు, విసర్జయామాస = పంపివేసెను.

తా. దేవతాసైన్యమును నశింపజేసినవాడు, మహాబలము కలవాడు, యుద్ధములో తీవ్రమైన పరాక్రమము కలవాడు అయిన రావణుడు ఇట్లు పలికి, తనకు హితమును బోధించుచున్న విభీషణుని పంపివేసెను. 29

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో దశమసర్గ సమాప్తము.

అథ ఏకాదశః సర్గః

[రావణుడు మరల మంత్రగృహమునకు వెళ్లుట; మంత్రులు, విభీషణుడు కూడ అక్కడికి వెళ్లుట.]

మూ. స బభూవ కృశో రాజా మైథిలీకామమోహితః,
అసమ్మానాచ్చ సుహృదాం పాపః పాపేన కర్మణా. 1

ప్ర. అ. మైథిలీకామమోహితః=సీతయందు కామముచేత మోహితుడైన, సః=ఆ, పాపః=పాపాత్ముడైన, రాజా=రాక్షసరాజు, సుహృదామ్=మంచి హృదయము కలవారియొక్క, అసమ్మానాచ్చ =సన్మానము లేకపోవుట వలనను, పాపేన=పాపమైన, కర్మణా=కర్మచేతను, కృశః=కృశించినవాడు, బభూవ=ఆయెను.

తా. సీతయందు కామముచేత మోహింపబడిన పాపాత్ముడైన ఆ రావణుడు మంచి హృదయము గల విభీషణాదులను అవమానించుటచేతను, పాపకర్మచేతను కృశించిపోయెను. 1

మూ. అతీతసమయే కాలే తస్మిన్వై యుధి రావణః,
అమాత్యైశ్చ సుహృద్భిశ్చ ప్రాప్తకాలమమన్యత. 2

ప్ర. అ. రావణః=రావణుడు, తస్మిన్=ఆ, అతీతసమయే=సమయము మించిపోయిన, కాలే=కాలమునందు, అమాత్యైశ్చ=మంత్రులతోను, సుహృద్భిశ్చ= మిత్రులతోను, యుధి=యుద్ధమునందు, ప్రాప్తకాలమ్= కాలమునకు తగిన విషయమును, అమన్యత=ఆలోచించెను.

తా.సమయము మించిపోయిన ఆ కాలమునందు రావణుడు మంత్రులతోను, మిత్రులతోను కలిపి యుద్ధములో చేయదగిన దానిని గూర్చి ఆలోచించెను.

2

మూ. స హేమజాలవితతం మణివిద్రుమభూషితమ్,
ఉపగమ్య వినీతాశ్వమారురోహ మహారథమ్. 3

ప్ర. అ. సః=అతడు, హేమజాలవితతమ్=బంగారు వలచేత కప్పబడిన, మణివిద్రుమభూషితమ్=మణులచేతను, పొగడములచేతను అలంకరించబడిన, వినీతాశ్వమ్=శిక్షితములైన గుఱ్ఱములు గల, మహారథమ్ = గొప్ప రథమును, ఉపగమ్య=సమీపించి, ఆరురోహ=ఎక్కెను.

తా. అతడు బంగారు వల కప్పిన, మణులతోను పొగడములతోను

అలంకరించబడిన, శిక్షితములైన గుఱ్ఱములు గల గొప్ప రథమును సమీపించి దానిపై ఎక్కెను. 3

మూ. తమాస్థాయ రథశ్రేష్ఠం మహామేఘసమస్వనమ్,
ప్రయయౌ రక్షసాం శ్రేష్ఠో దశగ్రీవః సభాం ప్రతి. 4

ప్ర. అ. రక్షసామ్=రాక్షసులలో, శ్రేష్ఠః=శ్రేష్ఠుడైన, దశగ్రీవః=రావణుడు, మహామేఘసమస్వనమ్=గొప్ప మేఘముతో సమానమైన ధ్వనిగల, తమ్=ఆ, రథశ్రేష్ఠమ్=శ్రేష్ఠమైన రథమును, ఆస్థాయ=అధిష్ఠించి, సభాం ప్రతి= సభను గూర్చి, ప్రయయౌ=వెళ్లెను.

తా. రాక్షసులలో శ్రేష్ఠుడైన ఆ రావణుడు మహామేఘముతో సమానమైన ధ్వని గల ఆ రథశ్రేష్ఠమును ఎక్కి సభకు వెళ్లెను. 4

మూ. అసిచర్మధరా యోధాః సర్వాయుధధరాస్తతః,
రాక్షసా రాక్షసేన్ద్రస్య పురస్తాత్సంప్రతస్థిరే. 5

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అసిచర్మధరాః=ఖడ్గములను డాలులను ధరించిన, యోధాః=యోధులు, సర్వాయుధధరాః=సమస్త ఆయుధములను ధరించిన, రాక్షసాః=రాక్షసులు, రాక్షసేన్ద్రస్య=ఆ రాక్షసరాజుయొక్క, పురస్తాత్=ముందు, సంప్రతస్థిరే = ప్రయాణమైరి.

తా.అటుపిమ్మట కత్తులు, డాలులు ధరించిన యోధులు, సమస్తమైన ఆయుధములు ధరించిన రాక్షసులు ఆ రావణుని ముందు బయులుదేరిరి. 5

మూ. నానావికృతవేషాశ్చ నానాభూషణభూషితాః,
పార్శ్వతః పృష్ఠతశ్చైనం పరివార్య యయుస్తదా. 6

ప్ర. అ. నానావికృతవేషాశ్చ=అనేకవిధములైన విశేషముగా ధరించిన వేషములు గలవారు, నానాభరణభూషితాః= అనేకవిధములైన అలంకారములచేత అలంకరింపబడినవారు అయిన రాక్షసులు, తదా=అప్పుడు, ఏనమ్=వీనిని, పార్శ్వతః= పార్శ్వములయందు, పృష్ఠతశ్చైవ=వెనుకభాగమునందు, పరివార్య=చుట్టుముట్టి, యయుః=వెళ్లిరి.

తా. విశిష్టరూపములో ఉన్న అనేకవిధములైన వేషములు ధరించి అనేకవిధములైన అలంకారములచేత అలంకరించబడిన రాక్షసులు ఆ రావణుని పార్శ్వభాగములయందు, వెనుక భాగమునందు నడచి వెళ్లిరి. 6

మూ. రథైశ్చాతిరథాః శీఘ్రం మత్తైశ్చ వరవారణైః,

ప్ర. అ. అతిరథాః=అతిరథులైన రాక్షసులు, రథైః=రథములచేతను, మత్తైః=మదించిన, వరవారణైః= శ్రేష్ఠములైన ఏనుగులచేతను, ఆక్రీడద్భిః=క్రీడించుచున్న, వాజిభిశ్చ=అశ్వములచేతను, దశగ్రీవమ్=రావణుని, శీఘ్రమ్=శీఘ్రముగా, అనూత్పేతుః=అనుసరించి వెళ్లిరి.

తా. అతిరథులైన రాక్షసులు రథములను, మదించిన శ్రేష్ఠములైన గజములను, క్రీడించుచున్న అశ్వములను ఎక్కి శీఘ్రముగా రావణుని వెంట వెళ్లిరి. 7

మూ. గదాపరిఘహస్తాశ్చ శక్తితోమరపాణయః,
పరశ్వధధరాశ్చాన్యే తథాన్యే శూలపాణయః. 8

ప్ర. అ. గదాపరిఘహస్తాశ్చ=గదలు, పరిఘలు హస్తములందు కలవారు, శక్తితోమరపాణయః=శక్తులు, తోమరములు హస్తములందు గలవారు, పరశ్వధధరాః=గండ్రగొడ్డళ్లు ధరించిన, అన్యే=మరికొందరు, శూలపాణయః=శూలములు హస్తములందు గల, అన్యే చ=మరికొందరు (అనుసరించి వెళ్లిరి).

తా. కొందరు గదలను, పరిఘలను ధరించిరి. కొందరు శక్తులు, తోమరములు ధరించిరి. కొందరు గండ్రగొడ్డళ్లు ధరించిరి. మరికొందరు శూలములు ధరించిరి. 8

మూ. తతస్తూర్యసహస్రాణాం సంజజ్ఞే నిఃస్వనో మహాన్,
తుములః శఙ్ఖశబ్దశ్చ సభాం గచ్ఛతి రావణే. 9

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రావణే=రావణుడు, సభామ్=సభను గూర్చి, గచ్ఛతి=వెళ్లుచుండగా, తూర్యసహస్రాణామ్=వేలకొలది వాద్యములయొక్క, మహాన్=గొప్పదైన, నిఃస్వనః=ధ్వని, తుములః=వ్యాకులమైన, శఙ్ఖశబ్దశ్చ=శంఖధ్వని, సంజజ్ఞే=పుట్టెను.

తా. పిమ్మట రావణుడు సభాభవనమునకు వెళ్లుచున్న సమయమునందు వేలకొలది వాద్యముల ధ్వని, వ్యాకులమైన శంఖధ్వని బయలుదేరెను. 9

మూ. స నేమిఘోషేణ మహాన్సహసాభివినాదయన్,
రాజమార్గం శ్రియా జుష్టం ప్రతిపేదే మహారథః. 10

ప్ర. అ. మహాన్=గొప్పదైన, సః=ఆ, మహారథః=మహారథము, నేమిఘోషేణ=చక్రాగ్రముల ధ్వనిచేత, అభినినాదయన్=ధ్వనింపచేయుచు, శ్రియా=శోభచేత, జుష్టమ్=పొందబడిన, రాజమార్గమ్=రాజమార్గమును, సహసా=శీఘ్రముగా, ప్రతిపేదే=పొందెను.

తా. ఆ మహారథము చక్రాంతముల ధ్వనిచేత ధ్వనింపచేయుచు శీఘ్రముగా సుందరమైన రాజమార్గమును ప్రవేశించెను. 10

మూ. విమలం చాతపత్రం చ ప్రగృహీతమశోభత,
పాణ్డురం రాక్షసేన్ద్రస్య పూర్ణస్తారాధిపో యథా. 11

ప్ర. అ. రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, విమలమ్=నిర్మలము, పాణ్డురమ్=తెల్లనిది అయిన, ప్రగృహీతమ్= గ్రహించబడిన, ఆతపత్రమ్=గొడుగు, పూర్ణః=పూర్ణముగా ఉన్న, తారాధిపో యథా=చంద్రుడు వలె, అశోభత= ప్రకాశించెను.

తా. రావణుని శిరస్సుమీద పట్టిన, నిర్మలముగా తెల్లగా ఉన్న ఛత్రము పూర్ణచంద్రుడు వలె ప్రకాశించెను. 11

మూ. హేమమఞ్జరిగర్భే చ శుద్ధస్ఫటికవిగ్రహే,
చామరవ్యజనే తస్య రేజతుః సవ్యదక్షిణే. 12

ప్ర. అ. హేమమఞ్జరిగర్భే=బంగారు సూత్రములు గర్భమునందు గల, శుద్ధస్ఫటికవిగ్రహే=శుద్ధమైన స్ఫటికమువంటి ఆకారము గల, చామరవ్యజనే= చమరీమృగమునకు సంబంధించిన వింజామరలు, తస్య= ఆతనియొక్క, సవ్యదక్షిణే=సవ్యదక్షిణపార్శ్వములయందు, రేజతుః=ప్రకాశించినవి.

తా. ఆతని కుడి ఎడమ ప్రక్కలయందు, మధ్య మధ్య బంగారు సూత్రములు గల, పరిశుద్ధమైన స్ఫటికముతో సమానమైన ఆకారముగల చామరములు ప్రకాశించుచుండెను. 12

మూ. తే కృతాఞ్జలయః సర్వే రథస్థం పృథివీస్థితాః,
రాక్షసా రాక్షసశ్రేష్ఠం శిరోభిస్తం వవన్దిరే. 13

ప్ర. అ. పృథివీస్థితాః=నేలమీద ఉన్న, సర్వే=సమస్తమైన, తే రాక్షసాః= ఆ రాక్షసులు, కృతాఞ్జలయః= చేయబడిన దోసిళ్లు గలవారై, రథస్థమ్=రథముమీద ఉన్న, రాక్షసశ్రేష్ఠమ్=రాక్షసులలో శ్రేష్ఠుడైన, తమ్=అతనిని, శిరోభిః=శిరస్సులచేత, వవన్దిరే=నమస్కరించిరి.

తా. నేలమీద నిలచిఉన్న ఆ రాక్షసులందరు రథముమీద నున్న ఆ రాక్షసశ్రేష్ఠునకు తలలు వంచి అంజలి ఘటించి నమస్కరించిరి. 13

మూ. రాక్షసైః స్తూయమానః సన్ జయాశీర్భిరరిందమః,

ప్ర. అ. తదా=అప్పుడు, అరిందమః=శత్రువులను పీడించువాడు, మహాతేజాః=గొప్ప తేజస్సు కలవాడు అయిన రావణుడు, రాక్షసైః=రాక్షసులచేత, జయాశీర్భిః=జయ శబ్దములతో కూడిన ఆశీర్వాదవాక్యములతో, స్తూయమానః=స్తుతింప బడుచు, విరచితామ్=ఏర్పరుపబడిన, సభామ్=సభను, ఆససాద=సమీపించెను.

తా. శత్రుసంహారకుడు,మహాతేజఃశాలీ అయిన రావణుడు రాక్షసులచేత "జయ విజయీ భవ" అను ఆశీర్వాదవాక్యములతో స్తుతింపబడుచు, అప్పుడు, ఏర్పరచిన సభను సమీపించెను. 14

మూ. సువర్ణరజతాస్తీర్ణాం విశుద్ధస్ఫటికాన్తరామ్,
విరాజమానో వపుషా రుక్మపట్టోత్తరచ్ఛదామ్. 15
తాం పిశాచశతైః షడ్భిరభిగుప్తాం సదాప్రభామ్,
ప్రవివేశ మహాతేజాః సుకృతాం విశ్వకర్మణా. 16

ప్ర. అ. వపుషా = దేహముతో, విరాజమానః=ప్రకాశించుచున్న, మహాతేజాః=గొప్ప తేజస్సు గల రావణుడు, సువర్ణరజతాస్తీర్ణామ్=బంగారము చేతను, వెండిచేతను చుట్టూ కప్పబడినది, విశుద్ధస్ఫటికాన్తరామ్= పరిశుద్ధమైన స్ఫటికమాణిక్యవికారమైన మధ్యభాగము గలది, రుక్మపట్టోత్తరచ్ఛదామ్=బంగారు వస్త్రము పై ఆస్తరణముగా గలది, షడ్భిః=ఆరు, పిశాచశతైః=పిశాచముల వందలచేత, అభిగుప్తామ్=రక్షించబడినది, సదాప్రభామ్=ఎల్లప్పుడు కాంతి గలది, విశ్వకర్మణా=విశ్వకర్మచేత, సుకృతామ్=చక్కగా నిర్మించబడినది అయిన, తామ్= ఆ సభను, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. ఆ సభాభవనము ప్రాంతభాగములయందు బంగారముచేత, వెండిచేత కప్పబడి మధ్యభాగమున స్ఫటికమాణిక్యములు పొదగబడి ఉండెను. దాని పైభాగమున బంగారువస్త్రము కప్పబడెను. నిత్యము ప్రకాశించుచున్న ఆ సభను ఆరువందల పిశాచములు రక్షించుచుండెను. విశ్వకర్మ చక్కగా నిర్మించిన ఆ సభను మహాతేజఃశాలి, ప్రకాశించుచున్న శరీరము కలవాడు అయిన ఆ రావణుడు ప్రవేశించెను. 15, 16

మూ. తస్యాం స వైదూర్యమయం ప్రియకాజినసంవృతమ్,
మహత్సోపాశ్రయం భేజే రావణః పరమాసనమ్. 17

ప్ర. అ. సః=ఆ, రావణః=రావణుడు, తస్యామ్=ఆ సభయందు, వైదూర్యమయమ్= వైదూర్యమాణిక్యవికారము, ప్రియకాజినసంవృతమ్=ప్రియకమృగముయొక్క చర్మముచేత కప్పబడినది, సోపాశ్రయమ్=దిండులతో కూడినది అయిన, మహత్=గొప్పదైన, పరమాసనమ్=శ్రేష్ఠమైన ఆసనమును, భేజే=పొందెను.

తా. రావణుడు ఆ సభలో వైదూర్యమాణిక్యవికారమైన శ్రేష్ఠమైన ఆసనముపై కూర్చుండెను. ప్రియకమృగాజినము కప్పిన ఆ ఆసనముమీద దిండులు అమర్చబడి ఉండెను. 17

మూ. తతః శశాసేశ్వరవద్దూతాన్ లఘుపరాక్రమాన్,
సమానయత మే క్షిప్రమిహైతాన్ రాక్షసానితి. 18
కృత్యమస్తి మహజ్జానే కర్తవ్యమితి శత్రుభిః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, లఘుపరాక్రమాన్=శీఘ్రమైన గమనము గల, దూతాన్=దూతలను, ఈశ్వరవత్=ప్రభువువలె, (ప్రభువుగా), మహత్=గొప్పదైన, కృత్యమ్=కృత్యము, అస్తి=ఉన్నది. శత్రుభిః= శత్రువులచేత, కర్తవ్యమ్ ఇతి=చేయదగినది అని, జానే=ఎరుగుదును; ఏతాన్=ఈ, రాక్షసాన్=రాక్షసులను, క్షిప్రమ్=శీఘ్రముగా, మే=నాకు, ఇహ=ఇక్కడికి, సమానయత=తీసికొనిరండి, ఇతి=అని, శశాస=ఆజ్ఞాపించెను.

తా. పిమ్మట రావణుడు రాజాధికారము చూపుచు "గొప్ప కార్యము ఉన్నది; శత్రువులు ఏమి చేయనున్నారో తెలిసినది. అందుచేత రాక్షసులనందరిని శీఘ్రముగా నావద్దకు ఇక్కడికి తీసికొనిరండు" అని శీఘ్రముగా వెళ్లు దూతలను ఆజ్ఞాపించెను. 18

మూ. రాక్షసాస్తద్వచః శ్రుత్వా లఙ్కాయాం పరిచక్రముః, 19
అనుగేహమవస్థాయ విహారశయనేషు చ,
ఉద్యానేషు చ రక్షాంసి చోదయన్తో హ్యభీతవత్. 20

ప్ర. అ. రాక్షసాః=రాక్షసులు, తద్వచః=అతని వచనమును, శ్రుత్వా= విని, విహారశయనేషు= విహరించుప్రదేశములందు, శయనములందు, ఉద్యానేషు చ=ఉద్యానములందు, అవస్థాయ=ఉండి విహరించుచున్న, రక్షాంసి=రాక్షసులను, చోదయన్తః=ప్రేరేపించుచు, అభీతవత్=భయములేనివారై, లఙ్కాయామ్=లంకలో, అనుగేహమ్=ప్రతిగృహమును, పరిచక్రముః=వెళ్లిరి.

తా. రాక్షసులాతని మాటలు విని విహారస్థానములలోను, శయనములపైన, ఉద్యానములలోను విహరించుచున్న రాక్షసుల నందరిని ప్రేరేపించుచు, భయపడక లంకలోని ఇంటింటికి వెళ్లిరి. 19, 20

మూ. తే రథాన్ రుచిరానేకే దృప్తానేకే దృఢాన్ హయాన్,
నాగానేకేఽధిరురుహుర్జగ్ముశ్చైకే పదాతయః. 21

ప్ర. అ. తే=ఆ రాక్షసులు, ఏకే=కొందరు, రుచిరాన్=సుందరములైన,

హయాన్=గుఱ్ఱములను, ఏకే=కొందరు, నాగాన్=ఏనుగులను, అధిరురుహుః=ఎక్కిరి. ఏకే=కొందరు, పదాతయః=నడచువారై, జగ్ముః=వెళ్లిరి.

తా. ఆ రాక్షసులలో కొందరు అందమైన రథములను ఎక్కిరి. కొందరు గర్వించి బలముగల గుఱ్ఱములను ఎక్కిరి. కొందరు ఏనుగులను ఎక్కిరి. కొందరు కాలినడకచేత వెళ్లిరి. 21

మూ. సా పురీ పరమాకీర్ణా రథకుఞ్జరవాజిభిః,
సంపతద్భిర్విరురుచే గరుత్మద్భిరివామ్బరమ్. 22

ప్ర. అ. సంపతద్భిః=శీఘ్రముగా వచ్చుచున్న, రథకుఞ్జరవాజిభిః=రథములచేత, ఏనుగులచేత, గుఱ్ఱములచేత, పరమాకీర్ణా=అధికముగా వ్యాప్తమైన, సా పురీ=ఆ పట్టణము, గరుత్మద్భిః=పక్షులచేత, అమ్బరమివ=ఆకాశమువలె, విరురుచే=ప్రకాశించెను.

తా. శీఘ్రముగా వచ్చుచున్న రథములచేత, ఏనుగులచేత, గుఱ్ఱములచేత, పూర్తిగా వ్యాపింపబడిన ఆ నగరము పక్షులతో నిండిన ఆకాశము వలె ప్రకాశించెను. 22

మూ. తే వాహనాన్యవస్థాప్య యానాని వివిధాని చ,
సభాం పద్భిః ప్రవివిశుః సింహా గిరిగుహామివ. 23

ప్ర. అ. తే=వాళ్లు, వాహనాని=గజాదివాహనములను, వివిధాని=అనేకవిధములైన, యానాని చ= రథాధియానములను, అవస్థాప్య=నిలపి, సింహాః=సింహములు, గిరిగుహామివ=పర్వతగుహను వలె, సభామ్=సభను, పద్భిః=పాదములచేత, ప్రవివిశుః=ప్రవేశించిరి.

తా. ఆ రాక్షసులు రథగజాదివాహనములను నిలిపి, సింహములు పర్వతగుహలో ప్రవేశించినట్లు ఆ సభలోనికి పాదచారులై ప్రవేశించిరి. 23

మూ. రాజ్ఞః పాదౌ గృహీత్వా తు రాజ్ఞా తే ప్రతిపూజితాః,
పీఠేష్వన్యే బృసీష్వన్యే భూమౌ కేచిదుపావిశన్. 24

ప్ర. అ. తే=వాళ్లు, రాజ్ఞః=రాజుయొక్క, పాదౌ=పాదములను, గృహీత్వా=గ్రహించి, రాజ్ఞా= రాజుచేత, ప్రతిపూజితాః=పూజింపబడినవారై, అన్యే=కొందరు, పీఠేషు=ఆసనములయందు, అన్యే=కొందరు, బృసీషు=ఆస్తరణములమీద, కేచిత్=కొందరు, భూమౌ=నేలమీద, ఉపావిశన్=కూర్చుండిరి.

తా. వాళ్లు రాజుకు పాదాభివందనము చేసిరి. రాజుచే అభినందింపబడి కొందరు ఆసనములమీద, కొందరు ఆస్తరణములమీద, మరికొందరు నేలమీద

కూర్చుండిరి. 24

మూ. తే సమేత్య సభాయాం వై రాక్షసా రాజశాసనాత్,
యథార్హముపతస్థుస్తే రావణం రాక్షసాధిపమ్. 25

ప్ర. అ. తే రాక్షసాః=ఆ రాక్షసులు, రాజశాసనాత్=రాజాజ్ఞవలన, సభాయామ్=సభయందు, సమేత్య=చేరి, తే=వారు, రాక్షసాధిపమ్=రాక్షసరాజైన, రావణమ్=రావణుని, యథార్హమ్=తగు విధముగా, ఉపతస్థుః= సమీపించిరి.

తా. ఆ రాక్షసులు రాజాజ్ఞానుసారము సభలో చేరి రాక్షసరాజైన రావణుని తగు విధముగా సమీపించిరి. 25

మూ. మన్త్రిణశ్చ యథాముఖ్యా నిశ్చితార్థేషు పణ్డితాః,
అమాత్యాశ్చ గుణోపేతాః సర్వజ్ఞా బుద్ధిదర్శనాః. 26
సమీయుస్తత్ర శతశః శూరాశ్చ బహవస్తథా,
సభాయాం హేమవర్ణాయాం సర్వార్థస్య సుఖాయ వై. 27

ప్ర. అ. నిశ్చితార్థేషు=నిశ్చయింపబడిన కార్యములయందు, పణ్డితాః=పండితులైన, మన్త్రిణశ్చ=మంత్రులు, గుణోపేతాః=గుణములతో కూడిన, సర్వజ్ఞాః=అన్నియు తెలిసిన, బుద్ధిదర్శనాః=బుద్ధియే దర్శనసాధనముగా గల, అమాత్యాశ్చ=అమాత్యులు, తథా=మరియు, శతశః=వందలకొలది, బహవః=అనేకులైన, శూరాః=శూరులు, తత్ర= అక్కడ, హేమవర్ణాయామ్=బంగారు వర్ణము గల, సభాయామ్=సభ యందు, సర్వార్థస్య= సమస్తకార్యముయొక్క, సుఖాయ వై=సుఖముకొరకు, యథాముఖ్యాః=ముఖ్యుల క్రమమును అనుసరించినవారై, సమీయుః=చేరిరి.

తా. నిర్ణయించిన కార్యములను ఆచరించుటయందు పండితులైన మంత్రులు, సద్గుణవంతులు, అన్నీ తెలిసినవారు, బుద్ధిబలముచేత చూడగలిగిన వారు అయిన అమాత్యులు, వందలకొలది ఎందరో శూరులు సకల కార్యమును సుఖముగా నిర్ణయించుటకై అక్కడ బంగారువర్ణము గల సభకు వారి వారి అధికారక్రమమును పాటించుచు వచ్చి చేరిరి. 26, 27

మూ. తతో మహాత్మా విపులం సుయుగ్యం
రథం వరం హేమవిచిత్రితాఙ్గమ్,
శుభం సమాస్థాయ యయౌ యశస్వీ
విభీషణః సంసదమగ్రజస్య. 28

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాత్మా=మహాత్ముడైన, యశస్వీ=కీర్తి

గలది, హేమవిచిత్రితాఙ్గమ్=బంగారముచేత చిత్రవర్ణము కలదిగా చేయబడిన అవయవములు (ఆ యా భాగములు) కలది, శుభమ్=మంగళప్రదము అయిన, వరమ్=శ్రేష్ఠమైన, రథమ్=రథమును, ఆస్థాయ=అధిష్ఠించి, అగ్రజస్య=అన్నగారి యొక్క, సంసదమ్=సభను గూర్చి, యయౌ=వెళ్లెను.

తా. పిమ్మట, కీర్తిశాలీ, మహాత్ముడు అయిన విభీషణుడు విశాలము, మంచి గుఱ్ఱములు కట్టినది, బంగారముచేత విచిత్రమైన ఆ యా భాగములు కలది, మంగళప్రదము శ్రేష్ఠము అయిన రథమునెక్కి అన్నగారి సభకు వెళ్లెను.

మూ. స పూర్వజాయావరజః శశంస
నామాథ పశ్చాచ్చరణౌ వవన్దే,
శుకః ప్రహస్తశ్చ తథైవ తేభ్యో
దదౌ యథార్హం పృథగాసనాని. 29

ప్ర. అ. అథ=అటుపిమ్మట, సః=ఆ, అవరజః=తమ్ముడు, పూర్వజాయ=అన్నగారికి, నామ=తనపేరును, శశంస=చెప్పెను. పశ్చాత్=పిమ్మట, చరణౌ=పాదములను, వవన్దే=నమస్కరించెను. శుకః=శుకుడు, ప్రహస్తశ్చ=ప్రహస్తుడూ కూడ, తథైవ=అట్లే (నమస్కరించిరి). తేభ్యః=వారికి, యథార్హమ్=తగువిధముగా, ఆసనాని=ఆసనములను, పృథక్=వేరువేరుగా, దదౌ=ఇచ్చెను.

తా. తమ్ముడైన విభీషణుడు అన్నగారికి తన పేరు చెప్పుచు పాదాభివందనము చేసెను. శుకుడు, ప్రహస్తుడూ కూడ అట్లే చేసిరి. అప్పుడా రావణుడు వారందరికి యోగ్యతానుసారముగా వేరు వేరు ఆసనములను చూపి కూర్చుండు డని ఆజ్ఞాపించెను. 29

మూ. సువర్ణనానామణిభూషణానాం
సువాససాం సంసది రాక్షసానామ్,
తేషాం పరార్ధ్యాగురుచన్దనానాం
స్రజాం చ గన్ధాః ప్రవవుః సమన్తాత్. 30

ప్ర. అ. సంసది=సభయందు, సువర్ణనానామణిభూషణానామ్=బంగారముతోను అనేకవిధములైన మణులతోను చేసిన అలంకారములు గలవారు, సువాససామ్=మంచి వస్త్రములు గలవారు అయిన, తేషాం రాక్షసానామ్=ఆ రాక్షసులయొక్క, పరార్ధ్యాగురుచన్దనానామ్=శ్రేష్ఠమైన అగురుయొక్క చందనము యొక్క, స్రజాం చ=పుష్పమాలలయొక్క, గన్ధాః=సువాసనలు, సమన్తాత్=అంతటా, ప్రవవుః=వీచినవి.

తా. అనేకవిధములైన మణులు పొదిగిన బంగారు అలంకారములు

మంచి వస్త్రములు ధరించి ఆ సభకు వచ్చిన రాక్షసుల శ్రేష్ఠమైన అగురువు, చందనము సువాసనలు పుష్పమాలల సువాసనలు అంతటా వీచినవి. 30

మూ. న చుక్రుశుర్నానృతమాహ కశ్చి
త్సభాసదో నాపి జజల్పురుచ్చైః,
సంసిద్ధార్థాః సర్వ ఏవోగ్రవీర్యా
భర్తుః సర్వే దదృశుశ్చాననం తే. 31

ప్ర. అ. సభాసదః=సభలో ఉన్నవారు, న చుక్రుశుః=గట్టిగా అరవలేదు. కశ్చిత్=ఒక్కడును, అనృతమ్= అసత్యమును, నాహ=పలకలేదు. ఉచ్చైః=గట్టిగా, న జజల్పుః అపి=మాటలాడలేదు. సర్వే=వారందరూ, సంసిద్ధార్థాః=సిద్ధమైన కార్యము గలవారు, ఉగ్రవీర్యాః=ఉగ్రమైన పరాక్రమము గలవారు. తే సర్వే=వారందరూ, భర్తుః=ప్రభువుయొక్క, ఆననమ్=ముఖమును, దదృశుః=చూచిరి.

తా. ఆ సభాసదులలో ఏ ఒక్కరూ గట్టిగా మాటలాడుట గాని, అరచుట గాని చేయులేదు. అసత్యము పలుకలేదు. అందరూ కార్యములను సాధించినవారే. అందరూ భయంకరమైన పరాక్రమము కలవారే. అందరూ ప్రభువు ముఖము చూచుచు కూర్చుండిరి. 31

మూ. స రావణః శస్త్రభృతాం మనస్వినాం
మహాబలానాం సమితౌ మనస్వీ,
తస్యాం సభాయాం ప్రభయా చకాశే
మధ్యే వసూనామివ వజ్రహస్తః. 32

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ఏకాదశః సర్గః.

ప్ర. అ. తస్యామ్=ఆ, సభాయామ్=సభయందు, మనస్వీ=ఉత్తమమైన మనస్సు గల (ఆత్మాభిమానముగల), సః రావణః=ఆ రావణుడు, శస్త్రభృతామ్=ఆయుధములను ధరించిన, మనస్వినామ్= ఆత్మాభిమానవంతులైన, మహాబలానామ్=గొప్ప బలము గల ఆ రాక్షసులయొక్క, సమితౌ=సముదాయమునందు, వసూనామ్=వసువులయొక్క, మధ్యే=మధ్యయందు, వజ్రహస్తః ఇవ=దేవేంద్రుడు వలె, ప్రభయా=కాంతిచేత, చకాశే=ప్రకాశించెను.

తా. ఆత్మాభిమానవంతుడైన ఆ రావణుడు ఆ సభలో, ఆయుధములను ధరించిన ఆత్మాభిమానవంతులైన, మహాబలశాలులైన ఆ రాక్షసుల సమూహములో వసువుల మధ్య దేవేంద్రుడు వలె కాంతితో ప్రకాశించెను. 32

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో పదకొండవసర్గ సమాప్తము.

అథ ద్వాదశః సర్గః

[నగరరక్షణాదికమునకు తగు సంవిధానము చేయవలె నని, నిద్రనుండి లేచిన కుంభకర్ణునకు ఈ వృత్తాంతము నంతా చెప్పవలె ననీ రావణుడు ప్రహస్తుని ఆదేశించుట.]

మూ. స తాం పరిషదం కృత్స్నాం సమీక్ష్య సమితింజయః,
ప్రబోధయామాస తదా ప్రహస్తం వాహినీపతిమ్. 1

ప్ర. అ. తదా=అప్పుడు, సమితింజయః=యుద్ధములో జయించు, సః=ఆ రావణుడు, కృత్స్నామ్= సమస్తమైన, తాం పరిషదమ్=ఆ పరిషత్తును, దృష్ట్వా=చూచి, తదా=అప్పుడు, వాహినీపతిమ్=సేనాపతియైన, ప్రహస్తమ్=ప్రహస్తుని, ప్రబోధయామాస=తెలిపెను (ఆజ్ఞాపించెను).

తా. అప్పుడు యుద్ధములలో విజయమును పొందు ఆ రావణుడు ఆ పరిషత్తును అంతా చూచి, సేనాపతియైన ప్రహస్తుని ఇట్లు ఆజ్ఞాపించెను.1

మూ. సేనాపతే యథా తే స్యుః కృతవిద్యాశ్చతుర్విధాః,
యోధా నగరరక్షాయాం తథా వ్యాదేష్టుమర్హసి. 2

ప్ర. అ. సేనాపతే=సేనాపతీ ! చతుర్విధాః=నాలుగువిధములైన, కృతవిద్యాః=చేయబడిన, (నేర్పబడిన) విద్య గల, తే=ఆ,యోధాః=యోధులు, నగరరక్షాయామ్=నగరముయొక్క రక్షణమునందు, యథా=ఎట్లు, స్యుః= ఉందురో, తథా=అట్లు, వ్యాదేష్టుమ్=ఆజ్ఞాపించుటకు, అర్హసి=తగి ఉన్నావు.

తా. సేనాపతీ ! సుశిక్షితులైన ఆ చతుర్విధయోధులు, (చతురంగ సైన్యమునకు సంబంధించిన యోధులు) నగరరక్షయందు జాగరూకులై ఉండువట్లు ఆజ్ఞాపింపుము. 2

మూ. స ప్రహస్తః ప్రతీతాత్మా చికీర్షన్ రాజశాసనమ్,
వినిక్షిపద్ బలం సర్వం బహిరన్తశ్చ మన్దిరే. 3

ప్ర. అ. ప్రతీతాత్మా=సావధానచిత్తుడైన, సః=ఆ, ప్రహస్తః=ప్రహస్తుడు, రాజశాసనమ్=రాజాజ్ఞను, చికీర్షన్=చేయగోరుచున్నవాడై, మన్దిరే=గృహమునందు, బహిః=వెలుపల, అన్తశ్చ=లోపల, సర్వమ్= సమస్తమైన, బలమ్=సైన్యమును, వినిక్షిపత్=ఉంచెను.

తా. సావధానచిత్తుడైన ప్రహస్తుడు రాజాజ్ఞ ప్రకారము, గృహము వెలుపల, లోపల కూడ సైన్యము నంతనూ ఉంచెను. 3

మూ. తతో వినిక్షిప్య బలం సర్వం నగరగుప్తయే,
ప్రహస్తః ప్రముఖే రాజ్ఞో నిషసాద జగాద చ. 4

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ప్రహస్తః=ప్రహస్తుడు, సర్వమ్=సమస్తమైన, బలమ్=సేనను, నగరగుప్తయే=నగరరక్షణముకొరకు, వినిక్షిప్య=ఉంచి, రాజ్ఞః=రాజుయొక్క, ప్రముఖే=ఎదుట, నిషసాద= కూర్చుండెను. జగాద చ=పలికెను కూడ.

తా. పిమ్మట ప్రహస్తుడు సైన్యమునంతను నగరరక్షణముకొరకై నిలిపి రాజు ఎదుట కూర్చుండి ఇట్లు పలికెను. 4

మూ. విహితం బహిరన్తశ్చ బలం బలవతస్తవ,
కురుష్వావిమనాః క్షిప్రం యదభిప్రేతమస్తి తే. 5

ప్ర. అ. బలవతః=బలవంతుడైన, తవ=నీయొక్క, బలమ్=సైన్యము, బహిః=వెలుపల, అన్తశ్చ=లోపలా, విహితమ్=ఏర్పరుపబడినది. అవిమనాః=వికారము లేని మనస్సు కలవాడవై, తే=నీకు, యత్=ఏది, అభిప్రేతమ్= ఇష్టము, అస్తి=ఉన్నదో దానిని, క్షిప్రమ్=శీఘ్రముగా, కురుష్వ=చేయుము.

తా. బలవంతుడవైన నీ సైన్యమును లోపల వెలుపలా కూడ నిలిపితిని. ఇప్పుడు ఏ విచారమూ లేనివాడవై నీ కిష్టమైన పనిని చేయుము.5

మూ. ప్రహస్తస్య వచః శ్రుత్వా రాజా రాజ్యహితైషిణః,
సుఖేప్సుః సుహృదాం మధ్యే వ్యాజహార స రావణః. 6

ప్ర. అ. రాజా=రాజైన, సః=ఆ, రావణః=రావణుడు, రాజ్యహితైషిణః=రాజ్యముయొక్క హితమును కోరు, ప్రహస్తస్య=ప్రహస్తునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, సుఖేప్సుః=సుఖమును పొంద దలచినవాడై, సుహృదామ్=మిత్రులయొక్క, మధ్యే=మధ్యయందు, వ్యాజహార=పలికెను.

తా. రాక్షసరాజైన ఆ రావణుడు రాజ్యము హితమును కోరు ప్రహస్తుని మాటలు విని సుఖమును పొందగోరుచున్నవాడై, మిత్రుల మధ్య ఇట్లు పలికెను. 6

మూ. ప్రియాప్రియే సుఖం దుఃఖం లాభాలాభే హితాహితే,
ధర్మకామార్థకృచ్ఛ్రేషు యూయమర్హథ వేదితుమ్. 7

ప్ర. అ. యూయమ్=మీరు, ధర్మకామార్థకృచ్ఛ్రేషు=ధర్మమునకు, కామమునకు, అర్థమునకు సంబంధించిన కష్టములయందు, ప్రియాప్రియే=ప్రియమును

నష్టమును, హితాహితే=హితమును అహితమును, వేదితుమ్=తెలిసికొనుటకు,అ ర్హథ=తగి ఉన్నారు.

తా. ధర్మార్థకామములకు సంబంధించిన కష్టము లేర్పడినపుడు ఏది ప్రియమో ఏది అప్రియమో, ఏది సుఖమో ఏది దుఃఖమో, ఏది లాభమో ఏది నష్టమో, ఏది హితమో ఏది అహితమో మీరు బాగుగా నిర్ణయింపగలరు. 7

మూ. సర్వకృత్యాని యుష్మాభిః సమారబ్ధాని సర్వదా,
మన్త్రికర్మనియుక్తాని న జాతు విఫలాని మే. 8

ప్ర. అ. సర్వదా=ఎల్లప్పుడు, యుష్మాభిః=మీచేత, సమారబ్ధాని=ప్రారంభిం చబడిన, మన్త్రికర్మనియుక్తాని=ఆలోచనాపూర్వకముగా చేయబడిన, మే=నాయొక్క, సర్వకృత్యాని= సమస్తకృత్యములు, జాతు=ఎన్నడును, న విఫలాని=విఫలములు కాలేదు.

తా. ఎల్లప్పుడు మీరు ప్రారంభించి ఆలోచనాపూర్వకముగా నిర్వహించిన నా కార్యము లేవీ ఎన్నడూ వ్యర్థము కాలేదు. 8

మూ. ససోమగ్రహనక్షత్రైర్మరుద్భిరివ వాసవః,
భవద్భిరహమత్యర్థం వృతః శ్రియమవాప్నుయామ్ . 9

ప్ర. అ. ససోమగ్రహనక్షత్రైః=చంద్రునితోను, గ్రహములతోను, నక్షత్రముల తోను కూడిన, మరుద్భిః=దేవతలతో, వాసవః ఇవ=దేవేంద్రుడు వలె, భవద్భిః=మీతో, వృతః= కూడిన, అహమ్=నేను, అత్యర్థమ్=మిక్కిలి, శ్రియమ్=ఐశ్వర్యమును, అవాప్నుయామ్=పొందెదను.

తా. చంద్రగ్రహనక్షత్రములు, ఇతరదేవతలు చుట్టూ ఉన్న దేవేంద్రుడు వలె, మీరందరూ చుట్టూ ఉన్న నేను మిక్కిలి ఐశ్వర్యమును పొందగలను. 9

మూ. అహం తు ఖలు సర్వాన్వః సమర్థయితుముద్యతః,
కుమ్భకర్ణస్య తు స్వప్నాన్నేమమర్థమచోదయమ్. 10

ప్ర. అ. అహమ్=నేను, వః=మిమ్ములను, సర్వాన్=అందరినీ, సమ ర్థయితుమ్=గుర్తుచేయుటకు, ఉద్యతః=ఉద్యుక్తుడను. కుమ్భకర్ణస్య తు= కుంభకర్ణునకైతే, స్వప్నాత్=నిద్రవలన, ఇమమ్=ఈ, అర్థమ్=విషయమును, న అచోదయమ్=తెలుపలేదు.

తా. నేను మీకందరికీ మరల గుర్తుచేయుటకు ప్రయత్నించుచున్నాను. కుంభకర్ణునకు మాత్రము అతడు నిద్రలో ఉండుటచేత పూర్వము ఈ విషయమును తెలుపలేదు. 10

మూ. అయం హి సుప్తః షణ్మాసాన్ కుమ్భకర్ణో మహాబలః,
సర్వశస్త్రభృతాం ముఖ్యః స ఇదానీం సముత్థితః. 11

ప్ర. అ. సర్వశస్త్రభృతామ్=సమస్తమైన శస్త్రధారులలో, ముఖ్యః=ముఖ్యుడైన, అయమ్=ఈ, మహాబలః=గొప్ప బలముగల, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, షట్ మాసాన్=ఆరు మాసములను, సుప్తః హి=నిద్రించినాడు కదా! సః=అతడు, ఇదానీమ్=ఇప్పుడు, సముత్థితః=లేచినాడు.

తా. గొప్ప బలము గలవాడు, ఆయుధములను పట్టిన వీరులందరిలో ముఖ్యుడు అయిన కుంభకర్ణుడు ఆరు మాసములు నిద్రించి ఇప్పుడు లేచి ఉన్నాడు. 11

మూ. ఇయం చ దణ్డకారణ్యాద్రామస్య మహిషీ ప్రియా,
రక్షోభిశ్చరితోద్దేశాదానీతా జనకాత్మజా. 12

ప్ర. అ. రామస్య=రామునియొక్క, ప్రియా=ప్రియురాలైన, మహిషీ=భార్యయైన, ఇయమ్=ఈ, జనకాత్మజా=సీత, రక్షోభిః=రాక్షసులచేత, చరితోద్దేశాత్=సంచరించబడిన ప్రదేశము గల, దణ్డకారణ్యాత్=దండకారణ్యమునుండి, ఆనీతా=తీసుకొని రాబడినది.

తా. రాముని ప్రియురాలైన భార్యయైన సీతను రాక్షసులు సంచరించు దండకారణ్యమునుండి తీసికొని వచ్చితిని. 12

మూ. సా మే న శయ్యామారోఢుమిచ్ఛత్యలసగామినీ,
త్రిషు లోకేషు చాన్యా మే న సీతాసదృశీ మతా. 13

ప్ర. అ. అలసగామినీ=మందముగా నడుచు, సా=ఆమె, మే=నాయొక్క, శయ్యామ్=శయ్యను, ఆరోఢుమ్=ఎక్కుటకు, న ఇచ్ఛతి=ఇచ్ఛయించుటలేదు. త్రిషు= మూడు, లోకేషు=లోకములలో, అన్యా=మరియొక స్త్రీ, సీతాసదృశీ=సీతతో సమానురాలుగా, మే=నాకు, న మతా=అంగీకరింపతగినది కాదు.

తా. మందగామిని యైన ఆ సీత నా శయనమును ఎక్కుటకు అంగీకరించుట లేదు. ఈ మూడులోకాలలోను సీతతో సమానురాలు మరొక స్త్రీ ఉన్నదని నేను భావించను. 13

మూ. తనుమధ్యా పృథుశ్రోణీ శరదిన్దునిభాననా,
హేమబిమ్బనిభా సౌమ్యా మాయేవ మయనిర్మితా. 14

ప్ర. అ. తనుమధ్యా=సన్నని నడుముగలది, పృథుశ్రోణీ=పెద్దవైన పిరు

దులు గలది, శరదిన్దునిభాననా=శరత్కాలచంద్రునితో సమానమైన ముఖము గలది, హేమబిమ్బనిభా=బంగారు ప్రతిమతో సమానురాలు, సౌమ్యా=సౌమ్యురాలు, మయనిర్మితా=మయునిచేత నిర్మింపబడిన, మాయేవ=మాయవలె ఉన్నది.

తా. ఆమె నడుము సన్ననిది. కటిప్రదేశము విశాలము. ముఖము శరత్కాలచంద్రుని వలె ఉన్నది. బంగారు ప్రతిమ వలె ఉన్న ఆమె మయుడు నిర్మించిన మాయ వలె ఉన్నది. 14

మూ. సులోహితతలౌ శ్లక్ష్ణౌ చరణౌ సుప్రతిష్ఠితౌ,
దృష్ట్వా తామ్రనఖౌ తస్యా దీప్యతే మే శరీరజః. 15

ప్ర. అ. సులోహితతలౌ=బాగా ఎఱ్ఱనైన అడుగు భాగములు గలవి, శ్లక్ష్ణౌ=మృదువుగా ఉన్నవి, సుప్రతిష్ఠితౌ=బాగుగా నేలమీద ఆనునవి, తామ్రనఖౌ=ఎఱ్ఱని గోళ్లు గలవి అయిన, తస్యాః=ఆమెయొక్క, చరణౌ=పాదములను, దృష్ట్వా=చూచి, మే= నాయొక్క, శరీరజః=మన్మథుడు, దీప్యతే=వృద్ధిపొందుచున్నాడు.

తా. మృదువైన ఆమె పాదముల అడుగు భాగములు చాలా ఎఱ్ఱగా ఉన్నవి. నేలపై చక్కగా ఆను ఆ పాదముల గోళ్లు ఎఱ్ఱగా ఉన్నవి. అట్టి పాదములను చూచి నా కామము వృద్ధిపొందుచున్నది. 15

మూ. హుతాగ్నిరర్చిఃసంకాశామేనాం సౌరీమివ ప్రభామ్,
ఉన్నసం విమలం వల్గు వదనం చారులోచనమ్, 16
పశ్యంస్తదవశస్తస్యాః కామస్య వశమేయివాన్.

ప్ర. అ. హుతాగ్నిరర్చిఃసంకాశామ్=హోమము చేయబడిన అగ్నియొక్క జ్వాలతో సమానురాలైన, సౌరీమ్=సూర్యసంబంధమైన, ప్రభామివ=కాంతివలె ఉన్న, ఏనామ్=ఈమెను, ఉన్నసమ్=ఎత్తైన ముక్కు గల, విమలమ్=నిర్మలమైన, వల్గు=సుందరమైన, చారులోచనమ్=అందమైన నేత్రములుగల, తస్యాః=ఆమె యొక్క, తత్=ఆ, వదనమ్= ముఖమును, పశ్యన్=చూచుచు, అవశః=నావశములో లేనివాడనై, కామస్య= కామముయొక్క, వశమ్=వశమును, ఏయివాన్=పొందితిని.

తా. హోమము చేసినప్పుడు బయలుదేరిన అగ్నిజ్వాల వలె, సూర్య కిరణమువలె ఉన్న ఈమెను, ఎత్తైన ముక్కుతో, అందమైన నేత్రములతో సుందరముగా నిర్మలముగా ఉన్న ఈమె ముఖమును చూడగానే కామమునకు వశుడను అయినాను. 16

మూ. క్రోధహర్షసమావేవ దుర్ధర్షకరణేవ చ, 17
శోకసంతాపనితేవ కామేవ కలుషీకృతః.

ప్ర. అ. క్రోధహర్షసమానేన=క్రోధమునందు, సంతోషమునందు సమానము, దుర్వర్ణకరణేన చ=చెడ్డవర్ణమును కలిగించునది, శోకసంతాపని త్యేన=శోకసమయమునందు, సంతాపము కలిగిన సమయమునందూ కూడ నిత్యము అయిన, కామేన=కామముచేత, కలుషీకృతః=కలుషము చేయబడితిని.

తా. ఈ కామము నన్ను క్రోధసమయమునందు, సంతోషసమయ మునందు, శోకసమయమునందు, సంతాపసమయమునందు కూడ సమముగా నిత్యమూ వెంటాడుచున్నది. అట్టి కామముతో నిండి ఉన్నాను 17

మూ. సా తు సంవత్సరం కాలం మామయాచత భామినీ. 18
ప్రతీక్షమాణా భర్తారం రామమాయతలోచనా,
తన్మయా చారునేత్రాయాః ప్రతిజ్ఞాతం వచః శుభమ్. 19
శ్రాన్తోఽహం సతతం కామాద్యాతో హయ ఇవాధ్వని.

ప్ర. అ. భర్తారమ్=భర్తయైన, రామమ్=రాముణ్ణి, ప్రతీక్షమాణా= ఎదురుచూచుచున్న, ఆయతలోచనా=విశాలములైన నేత్రములు గల, సా=ఆ, భామినీ=సీత, మామ్=నన్ను, సంవత్సరం కాలమ్=సంవత్సరకాలమును, అయా చత=కోరెను. మయా=నాచేత, చారునేత్రాయాః=సుందరములైన నేత్రములు గల ఆమెయొక్క, శుభమ్= శుభమైన, తత్=ఆ, వచః=వచనము, ప్రతిజ్ఞాతమ్=అంగీక రింపబడినది. సతతమ్= అవిచ్ఛిన్నముగా, అధ్వని=మార్గమునందు, యాతః=వెళ్ళిన, హయః ఇవ= గుఱ్ఱము వలె, అహమ్=నేను, కామాత్=కామమువలన, శ్రాన్తః= అలసిపోయినాను.

తా. విశాలనేత్రియైన ఆ సీత భర్తకొరకై ఎదురుచూచుచు, ఒక సంవత్సరము కాలము ఇమ్మని నన్ను కోరినది. సుందరములైన నేత్రములు గల ఆమె శుభవచనమును నేను అంగీకరించితిని. ఆగకుండా పరుగెత్తిన గుఱ్ఱమువలె నేను కామమువలన చాల అలసిపోయి ఉన్నాను.

వి. ఈ శ్లోకము సీత చరిత్రకు చాలా విరుద్ధముగా ఉన్నది. సభ్యులను తప్పుదారి పట్టించుటకు, రావణుడు తానే ఇచ్చిన గడువును సీత అడుగగా ఇచ్చినట్లు చెప్పినాడని సమర్థించుకొనవలెను. ఇంత స్పష్టంగా తన దురుద్దేశ్యమును నిర్భయముగా పైకి చెప్పినవానికి ఆ రాక్షసులకు భయపడవలసిన పని ఏమున్నది ? ఏమైనా ఈ శ్లోకము చాల అసంగతము. వాస్తవానికి ఈ ఘట్టంలో ప్రాచ్యపాఠానికి, దాక్షిణాత్యపాఠానికి చాలా భేదము ఉన్నది. రావణుడు మొదట మంత్రులతో మంత్రణములు చేసినట్లు, విభీషణుడు చేసిన ఉపదేశమును వినకుండా వెళిపోయినట్లు, మరల విభీషణుడు రావణుని ఇంటికి

వెళ్లి దుఃశకునాదులను వర్ణించి చెప్పి ఆతనికి మరల ఉపదేశించినట్లు, రెండవసారి పురములోని రాక్షసు లందరిని సభకు పిలిపించి రావణుడు వారికి విషయమును తెలిపినట్లు, కుంభకర్ణుడు కూడ సభకు వచ్చినట్లు, ఈ పాఠములో ఉన్నది. కాని ప్రాచ్యపాఠములో రావణుడు ఒకేసారి మంతనాలు జరిపినట్లున్నది. విభీషణుడు చేసిన దుఃశకునవర్ణనాదికము, రావణుని సభాగమనవర్ణనము, సీతవిషయమై రావణుడు తన కామమును వ్యక్తీకరించుచు పలికిన ఈ మాటలు, కుంభకర్ణుని మాటలు, విభీషణుని ఉపదేశ మున్న 14వ సర్గ, ఇంద్రజిత్తుకు విభీషణునికీ మధ్యసంవాదము- ఇవి ప్రాచ్యపాఠములో లేవు. రావణుడు మంత్రుల సభలో రాజధర్మాలను గూర్చి దీర్ఘముగా ఉపన్యసించి తాపసుడుగా ఉండవలసిన రాముడు భార్యాసహితుడై ఉండుట, రాక్షసులను చంపుట అను అధర్మకార్యములు చేసినాడు గావ తాను సీతను అపహరించవలసివచ్చిన దని దోష మంతా రామునిదే అన్నట్లు చెప్పెను. ఇతర మంత్రులు ఆతవిని సమర్థించుదురు. "ఏదో విధముగా రావణుని మనస్సు మార్చుము" అని తల్లి కోరి ఉండుటచే విభీషణుడు మూడునాలుగు పర్యాయములు ఆ పరిషత్తులోనే రావణునికి ఉపదేశించును. చివరికి రావణుడు కోపముతో కత్తి తీసి విభీషణున్ని కాలితో తన్ని ఆసనమునుండి క్రిందికి పడద్రోసి చంపుటకు ప్రయత్నించగా ప్రహస్తుడు నివారించును. అప్పుడు విభీషణుడు రాముని శరణుపొందును. రెండవ సమావేశంలో పౌరులను పిలిపించినట్లు దాక్షిణాత్యపాఠములో ఉన్నదిగాని ఒక్క పౌరుడు కూడ మాటలాడినట్లు లేదు. అందుచేతను ఇంకా కొన్ని కారణాలచేతను ప్రాచ్యపాఠము బాగున్నట్లు తోచుచున్నది. 18,19

మూ. కథం సాగరమక్షోభ్యం తరిష్యన్తి వనౌకసః, 20
బహుసత్త్వసమాకీర్ణం తౌ వా దశరథాత్మజౌ.

ప్ర. అ. అక్షోభ్యమ్=క్షోభింప శక్యము కాని, బహుసత్త్వసమాకీర్ణమ్=అనేక మృగములతో నిండిన, సాగరమ్=సముద్రమును, వనౌకసః=వానరులు కాని, తౌ=ఆ, దశరథాత్మజౌ వా=రామలక్ష్మణులు కాని, కథమ్=ఎట్లు, తరిష్యన్తి=దాటగలరు ?

తా. అనేక జంతువులతో వ్యాప్తమైన క్షోభింప శక్యము కాని సముద్రమును వానరులు కాని, ఆ రామలక్ష్మణులు కాని ఎట్లు దాటగలరు ? 20

మూ. అథవా కపినైకేవ కృతం నః కదనం మహత్, 21
దుర్జ్ఞేయాః కార్యగతయో బ్రూత యస్య యథామతి.

ప్ర. అ. అథవా=లేదా, ఏకేన=ఒక, కపినా=వానరునిచేత, నః=

మనయొక్క, మహత్=గొప్ప, కదనమ్=హింస, కృతమ్=చేయబడినది. కార్య గతయః=కార్యముల గతులు, దుర్జ్ఞేయాః=తెలియ శక్యము కానివి. యస్య=ఎవనికి, యథామతి=బుద్ధిని అనుసరించి, ఏది తోచునో దానిని, బ్రూత=చెప్పుడు.

తా. లేదా, ఒక్క వానరుడు వచ్చి మనకు చాల నష్టము చేసినాడు. అందుచేత, ఎప్పు డేమి జరుగునో తెలిసికొనుట కష్టము. మీ మీ బుద్ధి ననుసరించి ఏమి చేయవలెనో చెప్పుడు. 21

మూ. మానుషాన్నో భయం నాస్తి తథాపి తు విమృశ్యతామ్, 22
తదా దేవాసురే యుద్ధే యుష్మాభిః సహితో ఽజయమ్,
తే మే భవన్తశ్చ తథా సుగ్రీవప్రముఖాన్ హరీన్. 23
పరే పారే సముద్రస్య పురస్కృత్య నృపాత్మజౌ,
సీతాయాః పదవీం ప్రాప్య సంప్రాప్తౌ వరుణాలయమ్. 24

ప్ర. అ. మానుషాత్=మనుష్యునివలన, నః=మనకు, భయమ్=భయము, నాస్తి =లేదు. తథాపి=అయినను, విమృశ్యతామ్=విమర్శింపబడుగాక. తదా=అప్పుడు, దేవాసురే యుద్ధే=దేవాసురయుద్ధమునందు, యుష్మాభిః=మీతో, సహితః=కూడిన వాడనై, అజయమ్=జయించితిని. మే=నాకు సంబంధించిన, తే=ఆ, భవన్తశ్చ=మీరు కూడ, తథా=అట్లు జయించితిరి. నృపాత్మజౌ=రాజ కుమారులైన రామలక్ష్మణులు, సీతాయాః= సీతయొక్క, పదవీమ్=స్థానమును, ప్రాప్య=పొంది (తెలిసికొని), సుగ్రీవప్రముఖాన్= సుగ్రీవుడు మొదలైన, హరీన్=వానరులను, పురస్కృత్య=ముందు ఉంచుకొని, సముద్రస్య=సముద్రముయొక్క, పరే పారే=అవతలి ఒడ్డున, వరుణాలయమ్= సముద్రమును, సంప్రాప్తౌ=పొందినారు.

తా. మనుష్యునివలన మనకేమీ భయము లేదు. అయినను మీరు ఆలోచించండి. పూర్వము నేను మీతో కలిసి దేవాసురయుద్ధములో దేవతలను జయించినాను. మీరు కూడ జయించినారు. రామలక్ష్మణులు సీత జాడ తెలిసికొని సుగ్రీవాదివానరులతో కలిసి సముద్రము అవతలితీరమునందు, సముద్ర సమీపమునకు వచ్చినారు. 22 - 24

మూ. అదేయా చ యథా సీతా వధ్యౌ దశరథాత్మజౌ,
భవద్భిర్మన్త్ర్యతాం మన్త్రః సునీతం చాభిధీయతామ్. 25

ప్ర. అ. యథా=ఎట్లు, సీతా=సీత, అదేయా=ఇవ్వదగనిదో (ఇవ్వవలసి ఉండదో), దశరథాత్మజౌ=రామలక్ష్మణులు, వధ్యౌ చ=చంపదగినవారో, (ఆ విధముగా), భవద్భిః= మీచేత, మన్త్రః=ఆలోచన, మన్త్ర్యతామ్=చేయబడుగాక.

తా. సీతను ఇవ్వకుండగా ఎట్లు ఉండగలమో, రామలక్ష్మణులను ఎట్లు చంపగలమో బాగుగా ఆలోచించి చెప్పుడు. 25

మూ. న హి శక్తిం ప్రపశ్యామి జగత్యన్యస్య కస్యచిత్,
సాగరం వానరైస్తీర్త్వా నిశ్చయేన జయో మమ. 26

ప్ర. అ. వానరైః=వానరులతో కలిసి, సాగరమ్=సముద్రమును, తీర్త్వా=దాటి (వచ్చుటకు), అన్యస్య=ఇతరునకు, కస్యచిత్=ఎవనికీ, శక్తిమ్=శక్తిని, న ప్రపశ్యామి=చూడను. మమ=నాకు, జయః=జయము, నిశ్చయేన=నిశ్చయముచేత కలుగును.

తా. రాక్షసులు తప్ప మరెవ్వడు వానరులతో కలిసి సముద్రము దాటి రాజాలడు. అందుచేత నాకే జయము తప్పక లభించగలదు. 26

మూ. తస్య కామపరీతస్య నిశమ్య పరిదేవితమ్,
కుమ్భకర్ణః ప్రచుక్రోధ వచనం చేదమబ్రవీత్. 27

ప్ర. అ. కామపరీతస్య=కామముతో నిండిన, తస్య=ఆతనియొక్క, పరిదేవితమ్= ఏడ్పును (ఏడ్పువలె ఉన్న అసంబద్ధప్రలాపమును), నిశమ్య=విని, కుమ్భకర్ణః= కుంభకర్ణుడు, ప్రచుక్రోధ=కోపించెను. ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రవీత్ చ=పలికెను కూడ.

తా. కామార్తుడైన ఆ రావణుని అసంబద్ధప్రలాపమును విని కుంభకర్ణుడు కోపించి ఇట్లు పలికెను. 27

మూ. యదా తు రామస్య సలక్ష్మణస్య
ప్రసహ్య సీతా ఖలు సా ఇహాఽహృతా,
సకృత్సమీక్ష్యైవ సునిశ్చితం తదా
భజేత చిత్తం యమునేవ యామునమ్. 28

ప్ర. అ. సలక్ష్మణస్య=లక్ష్మణునితో కూడిన, రామస్య=రామునియొక్క, సీతా=సీత, ప్రసహ్య=బలాత్కారపూర్వకముగా, యదా=ఎప్పుడు, ఇహ=ఇక్కడికి, ఆహృతా=తీసికొనిరాబడినదో, తదా=అప్పుడే, సకృత్=ఒక్కమారు, సమీక్ష్యైవ=పరిశీలించి చేసి ఉన్నచో, చిత్తమ్=చిత్తము, యమునా=యమున, యామునమివ=యమునా హ్రదమును వలె, సునిశ్చితమ్=మంచి నిశ్చయమును, భజేత=పొంది ఉండెడిది.

తా. రాముని భార్యయైన సీతను బలాత్కారపూర్వకముగా ఇక్కడికి తీసికొనివచ్చినప్పుడే నీవు బాగుగా ఆలోచించి ఉన్నచో చిత్తము యమున

యమునాహ్రదములో చేరినట్లు, ఒక నిర్ణయమును పొంది ఉండెడిది.

వి.ఈ శ్లోకానికి సమన్వయం సరిగా కుదురుట లేదు. కుంభకర్ణుడు సభలో ఉన్నట్లు గాని, అతడు మాటలాడినట్లు గాని ప్రాచ్యపాఠములో లేదని వెనుక చూచి ఉన్నాము. 28

మూ. సర్వమేతన్మహారాజ కృతమప్రతిమం తవ,
విధీయేత సహాస్మాభిరాదావేవాస్య కర్మణః. 29

ప్ర. అ. మహారాజ=మహారాజా ! అస్య=ఈ, కర్మణః=సీతా హరణరూపమైన కర్మయొక్క, ఆదావేవ=ప్రారంభమునందే, ఏతత్=ఈ, సర్వమ్=సమస్తమైన, కృతమ్= మంత్రణరూపమైన కార్యము, తవ=నీకు (నీచేత), అస్మాభిః సహ=మాతోకూడ, విధీయేత యది=చేయబడిఉన్నట్లయితే, అప్రతిమమ్=సాటిలేనిదిగా ఉండెడిది.

తా. మహారాజా ! నీవు సీతాహరణము చేయుటకు పూర్వమే ఈ మంత్రణమును మాతో కలిసి చేసి ఉన్నచో బాగుండెడిది. 29

మూ. న్యాయేన రాజకార్యాణి యః కరోతి దశానన,
న స సంతప్యతే పశ్చాన్నిశ్చితార్థమతిర్నృపః. 30

ప్ర. అ. దశానన=రావణా ! యః=ఏ, నృపః=రాజు, న్యాయేన= న్యాయముచేత, నిశ్చితార్థమతిః=నిశ్చితమైన కార్యము గల బుద్ధిగలవాడై, రాజకార్యాణి= రాజకార్యములను, కరోతి=చేయునో, సః=అతడు, పశ్చాత్=పిమ్మట, న సంతప్యతే=సంతాపము చెందడు.

తా. రావణా !ఏ రాజు కార్యములను న్యాయానుసారముగా నిశ్చయించుకొని చేయునో అతనికి పశ్చాత్తాపము చెందవలసిన పని ఉండదు.

మూ. అనుపాయేన కర్మాణి విపరీతాని యాని చ,
క్రియమాణాని దుష్యన్తి హవీంష్యప్రయతేష్వివ. 31

ప్ర. అ. అనుపాయేన=ఉపాయము లేకుండగా, క్రియమాణాని=చేయ బడుచున్న, విపరీతాని=విపరీతమైన, కర్మాణి=కర్మలు, అప్రయతే=నియమము లేనివారియందు, హవీంషీవ=హవిస్సులు వలె, దుష్యన్తి=చెడిపోవును.

తా. ఉపాయమును ఆలోచించకుండగా చేసిన కర్మలు విపరీతములైన, అశుచియైనవారు ఇచ్చు హవిస్సుల వలె చెడిపోవును. 31

మూ. యః పశ్చాత్పూర్వకార్యాణి కర్మాణ్యభిచికీర్షతి,
పూర్వం చాపరకర్యాణి న స వేద నయానయౌ. 32

ప్ర. అ. యః=ఎవడు, పూర్వకార్యాణి=ముందు చేయవలసిన, కర్మాణి= కర్మలను, పశ్చాత్=తరువాత, అపరకర్యాణి=తరువాత చేయవలసిన పనులను, పూర్వం చ= ముందుగాను, చికీర్షతి=చేయుదలచునో, సః=అతడు, నయానయౌ=నీతిని నీతికానిదానిని, న వేద=ఎరుగడు.

తా. నీతి ఏదో, నీతి కానిది ఏదో తెలియనివాడే ముందు చేయవలసిన పనులు తరువాత, తరువాత చేయవలసిన పనులు ముందు చేయుచుండును.

మూ. చపలస్య తు కృత్యేషు ప్రసమీక్ష్యాధికం బలమ్,
ఛిద్రమన్యే ప్రపద్యన్తే క్రౌఞ్చస్య ఖమివ ద్విజాః. 33

ప్ర. అ. అధికమ్=అధికమైన, బలమ్=బలమును, ప్రసమీక్ష్య=చూచుకొని, కృత్యేషు=కార్యములందు, చపలస్య=చపలుడైనవానియొక్క, ఛిద్రమ్=ఛిద్రమును, క్రౌఞ్చస్య=క్రౌంచపక్షియొక్క, ఖమ్=ఛిద్రమును, ద్విజాః ఇవ=పక్షులు వలె, ప్రపద్యన్తే=పొందుదురు.

తా. అధికమైన బల మున్నది కదా అని కార్యములను చాపల్యముతో చేయువాని ఛిద్రములను (వానిలోని లోపములను)కుమారస్వామి క్రౌంచపర్వతమునకు చేసిన రంధ్రము ద్వారా పక్షులు ప్రయాణము చేసి ఈ మూలనుండి ఆ మూలకు వెళ్లినట్లు ఇతరులు గ్రహించి తద్వారా లాభమును పొందుదురు. 33

మూ. త్వయేదం మహదారబ్ధం కార్య మప్రతిచిన్తితమ్,
దిష్ట్యా త్వాం నావధీద్రామో విషమిశ్రమివామృతమ్. 34

ప్ర. అ. త్వయా=నీచేత, అప్రతిచిన్తితమ్=బాగుగా ఆలోచించబడని, ఇదమ్=ఈ, మహత్=గొప్ప, కార్యమ్=కార్యము, ఆరబ్ధమ్=ప్రారంభించబడినది. విషమిశ్రమ్= విషముతో కలిసిన, అమిషమ్ ఇవ=మాంసమువలె, రామః=రాముడు, త్వామ్= నిన్ను, దిష్ట్యా=దైవవశముచేత, నావధీత్=చంపలేదు.

తా. నీవు సరిగా ఆలోచించకుండగా ఈ గొప్ప కార్యమును ప్రారంభించినావు. విషము కలిసిన మాంసము వలె రాముడు, నీ అదృష్టము కొలది నిన్ను చంపలేదు. 34

మూ. తస్మాత్త్వయా సమారబ్ధం కర్మ హ్యప్రతిమం పరైః,
అహం సమీకరిష్యామి హత్వా శత్రూం స్తవానఘ. 35

ప్ర. అ. అనఘ=దోషములు లేనివాడా ! తస్మాత్=ఆ కారణమువలన, త్వయా= నీచేత, పరైః=శత్రువులతో, సమారబ్ధమ్=ప్రారంభించ బడిన, అప్రతిమమ్=సాటిలేని, కర్మ=పనిని, అహమ్=నేను, తవ=నీయొక్క, శత్రూన్=శత్రువులను, హత్వా=చంపి, సమీకరిష్యామి=సమముగా ఉండునట్లు చేసెదను.

తా. దోషరహితుడవైన రావణా ! అందుచే నీవు శత్రువుల విషయమునందు ప్రారంభించిన ఈ గొప్ప కార్యమును, నేను ఆ శత్రువులను చంపి పరిచేసెదను. 35

మూ. అహముత్పాదయిష్యామి శత్రూంస్తవ నిశాచర,
యది శక్రవివస్వన్తౌ యది పావకమారుతౌ, 36
తావహం యోధయిష్యామి కుబేరవరుణావపి.

ప్ర. అ. నిశాచర=రాక్షసా ! అహమ్=నేను,తవ=నీయొక్క, శత్రూన్= శత్రువులను, ఉత్పాదయిష్యామి=నశింపచేసెదను. శక్రవివస్వన్తౌ=దేవేంద్రుడు సూర్యుడు అయినా, పావకమారుతౌ=అగ్ని వాయువూ అయినా, కుబేరవ రుణావపి=కుబేరుడూ వరుణుడూ అయినా, తౌ=వారిని, అహమ్=నేను, యోధయిష్యామి=యుద్ధము చేయించెదను.

తా. రావణా ! నీ శత్రువులను నేను నశింపచేసెదను. ఆ శత్రువులు ఇంద్రసూర్యులైనా, అగ్నివాయువులైనా, కుబేరవరుణులైనా వారితో యుద్ధము చేసెదను. 36

మూ. గిరిమాత్రశరీరస్య మహాపరిఘయోధినః, 37
నర్దతస్తీక్ష్ణదంష్ట్రస్య బిభీయాద్వై పురన్దరః.

ప్ర. అ. గిరిమాత్రశరీరస్య=పర్వతప్రమాణమైన శరీరము కలవాడను, మహాపరిఘయోధినః= గొప్ప పరిఘతో యుద్ధము చేయుచున్నవాడను, తీక్ష్ణదం ష్ట్రస్య=తీక్ష్ణములైన కోరలు కలవాడను, నర్దతః=ధ్వని చేయుచున్నవాడను అయిన నాకు, పురన్దరః=దేవేంద్రుడు కూడ, బిభీయాత్ వై=భయపడును కదా.

తా. పర్వతము వంటి శరీరము, తీక్ష్ణమైన కోరలు గల నేను గొప్ప పరిఘను ధరించి యుద్ధము చేయుచు గర్జించుచుండగా దేవేంద్రుడు కూడ భయపడును కదా ! 37

మూ. పువర్మాం సద్వితీయేన శరేణ నిహనిష్యతి, 38
తతోఽహం తస్య పాస్యామి రుధిరం కామమాశ్వస.

ముతో, మామ్= నన్ను, పునః=మరల, నిహనిష్యతి=కొట్టగలడు. తతః=అంతకంటె పూర్వమే, తస్య=వానియొక్క, రుధిరమ్=రక్తమును, పాస్యామి=త్రాగెదను. కామమ్=మిక్కిలి, ఆశ్వస=ఊరడిల్లుము.

తా. రాముడు నన్నొక బాణముతో కొట్టి మరల రెండవ బాణము ప్రయోగించుటకు పూర్వమే ఆతని రక్తమును త్రాగివేసెదను. నీవు నిర్భయముగా ఉండుము. 38

మూ. వధేన వై దాశరథేః సుఖావహం
జయం తవాహర్తుమహం యతిష్యే,
హత్వా చ రామం సహ లక్ష్మణేన
ఖాదామి సర్వాన్ హరియూథముఖ్యాన్. 39

ప్ర. అ. దాశరథేః=రామునియొక్క, వధేన=వధచేత, తవ=నీకు, సుఖావహమ్=సుఖమును కలిగించు, జయమ్=జయమును, ఆహర్తుమ్=సంపాదించుటకు, అహమ్=నేను, యతిష్యే=ప్రయత్నించెదను. లక్ష్మణేన సహ=లక్ష్మణునితో కూడా, రామమ్=రాముణ్ణి, హత్వా=చంపి, సర్వాన్=సమస్తమైన, హరియూథముఖ్యాన్=వానరనాయకులను, ఖాదామి=తినెదను.

తా. రాముణ్ణి చంపివేసి నీకు సుఖమును కలిగించు జయమును సంపాదించిపెట్టుటకు ప్రయత్నించెదను. రామలక్ష్మణులను చంపిన పిమ్మట వానరనాయకుల నందరిని తినివేసెదను. 39

మూ. రమస్వ కామం పిబ చాగ్ర్యవారుణీం
కురుష్వ కార్యాణి హితాని విజ్వరః,
మయా తు రామే గమితే యమక్షయం
చిరాయ సీతా వశగా భవిష్యతి. 40

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ద్వాదశః సర్గః.

ప్ర. అ. కామమ్=స్వేచ్ఛగా, రమస్వ=క్రీడించుము. అగ్ర్యవారుణీమ్=శ్రేష్ఠమైన మద్యమును, పిబ=త్రాగుము. విజ్వరః= పోయిన మనోవ్యథకలవాడవై, హితాని=హితములైన, కార్యాణి=కార్యములను, కురుష్వ=చేయుము. రామే=రాముడు, మయా=నాచేత, యమక్షయమ్= యముని గృహమును, గమితే=పొందింపబడినవాడగుచుండగా, సీతా=సీత, చిరాయ= చిరకాలమునకు, వశగా=వశము చెందునది. భవిష్యతి=కాగలదు.

తా. స్వేచ్ఛగా క్రీడించుము. శ్రేష్ఠమైన మద్యమును సేవించుము. ఏ భయమూ లేనివాడవై హితములైన కార్యములు చేసికొనుము. నేను రాముణ్ణి

చంపివేసిన పిమ్మట సీత చాల కాలము నీ వశురాలై ఉండును. 40

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో పండ్రెండవ సర్గ సమాప్తము.

అథ త్రయోదశః సర్గః

[సీతను బలాత్కారముగా అనుభవించుము అని మహాపార్శ్వుడు చెప్పగా, బ్రహ్మశాప ముండుటచే అట్లు చేయజాలను అని చెప్పుచు రావణుడు తన పరాక్రమమును ప్రశంసించుకొనుట.]

మూ. రావణం క్రుద్ధమాజ్ఞాయ మహాపార్శ్వో మహాబలః,
ముహూర్త మనుసంచిన్త్య ప్రాఞ్జలిర్వాక్య మబ్రవీత్. 1

ప్ర. అ. రావణమ్=రావణుని, క్రుద్ధమ్=కోపించినవానినిగా, ఆజ్ఞాయ= తెలిసికొని, మహాబలః=గొప్ప బలము గల, మహాపార్శ్వః=మహాపార్శ్వుడు, ముహూర్తమ్=ముహూర్తకాలము, అనుసంచిన్త్య=ఆలోచించి, ప్రాఞ్జలిః=కట్టబడిన దోసిలి కలవాడై, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. కుంభకర్ణుని మాటలకు రావణునకు కోపము వచ్చినట్లు గ్రహించి గొప్ప బలము గల మహాపార్శ్వుడు కొంచెము సేపు ఆలోచించి, అంజలి ఘటించుచు ఇట్లు పలికెను. 1

మూ. యః ఖల్వపి వనం ప్రాప్య మృగవ్యాలనిషేవితమ్,
న పిబేన్మధు సంప్రాప్య స నరో బాలిశో ధ్రువమ్. 2

ప్ర. అ. యః నరః=ఏ నరుడు, మృగవ్యాలనిషేవితమ్=మృగములచేతను దుష్టగజములచేతను సేవింపబడిన, వనమ్=వనమును, ప్రాప్య=పొంది, మధు= మద్యమును (తేనెను), సంప్రాప్య=పొంది, న పిబేత్=త్రాగడో, సః= అతడు, ధ్రువమ్=నిశ్చయముగా, బాలిశః=మూఢుడు.

తా. క్రూరమృగములతో వ్యాప్తమై ప్రవేశింప శక్యము కాని అరణ్యములో ప్రవేశించి మధువును పొందిన పిమ్మట కూడ ఆ మధువును త్రాగనివాడు మూఢుడు. 2

మూ. ఈశ్వరస్యేశ్వరః కోఽస్తి తవ శత్రునిబర్హణ,
రమస్వ సహ వైదేహ్యా శత్రూనాక్రమ్య మూర్ధసు. 3

ప్ర. అ. శత్రునిబర్హణ=శత్రువినాశకుడా ! ఈశ్వరస్య=సర్వసమర్థుడవైన, తవ=నీకు, ఈశ్వరః=ఈశ్వరుడు (ప్రభువు), కః=ఎవడు, అస్తి=ఉన్నాడు ? శత్రూన్=శత్రువులను, మూర్ధసు=శిరస్సులమీద, ఆక్రమ్య=ఆక్రమించి, వైదేహ్యా సహ=సీతతో కూడ, రమస్వ=క్రీడింపుము.

తా. ఓ ! శత్రువినాశకుడా ! సర్వసమర్థుడవైన నీకు ప్రభువు ఎవరు? నీవు శత్రువుల శిరస్సులపై పాదముంచి సీతతో కూడ క్రీడింపుము.3

మూ. బలాత్కుక్కుటవృత్తేన ప్రవర్తస్వ మహాబల,
అక్రమ్యాక్రమ్య సీతాం వై తాం భుఙ్క్ష్వ చ రమస్వ చ. 4

ప్ర. అ. మహాబల=గొప్ప బలము కలవాడా ! బలాత్=బలాత్కారమువలన, కుక్కుటవృత్తేన=కోడియొక్క పద్ధతిలో (కోడిపుంజ కోడిపెట్టను బలాత్కరించినట్లు), ప్రవర్తస్వ=ప్రవర్తించుము. తాం సీతామ్=ఆ సీతను, అక్రమ్య అక్రమ్య=అక్రమించి అక్రమించి, భుఙ్క్ష్వ=అనుభవించుము. రమస్వ చ=ఆనందించుము.

తా. ఓ ! మహాబలుడా ! కోడిపుంజ ప్రవర్తించినట్లు ప్రవర్తించి, సీతను బలాత్కారముచేత అక్రమించి అక్రమించి, అనుభవించుము; ఆనందించుము.4

మూ. లబ్ధకామస్య తే పశ్చాదాగమిష్యతి కిం భయమ్,
ప్రాప్తమప్రాప్తకాలం వా సర్వం ప్రతివిధాస్యతే. 5

ప్ర. అ. లబ్ధకామస్య=పొందబడిన కోరిక గల, తే=నీకు, పశ్చాత్=పిదప, కిం భయమ్=ఏమి భయము, ఆగమిష్యతి=రాగలదు? ప్రాప్తమ్=వచ్చినది గాని, అప్రాప్తకాలమ్=ఇంకను రానిదిగాని, సర్వమ్=సమస్తమూ, ప్రతివిధాస్యతే=ప్రతిక్రియ చేయబడగలదు.

తా. నీ కోరిక తీరిన తరువాత ఇంక నీకేమి భయము? అటుపైన ఏమైన అపాయము వచ్చినచో దానికి, రానున్నదానికి ప్రతిక్రియ చేసుకొందము. 5

మూ. కుమ్భకర్ణః సహాస్మాభిరిన్ద్రజిచ్చ మహాబలః,
ప్రతిషేధయితుం శక్తౌ సవజ్రమపి వజ్రిణమ్. 6

ప్ర. అ. అస్మాభిః సహ=మాతో కూడ, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, మహాబలః=గొప్పబలము గల, ఇన్ద్రజిత్ చ=ఇన్ద్రజిత్తూ, సవజ్రమ్=వజ్రాయుధముతో కూడిన, వజ్రిణమ్ అపి=ఇంద్రుని కూడ, ప్రతిషేధయితుమ్= అడ్డుకొనుటకు, శక్తౌ=సమర్థులు.

తా. కుంభకర్ణుడు, మహాబలశాలియైన ఇంద్రజిత్తు మాతో కలిసి వజ్రాయుధమును ధరించిన ఇంద్రునికూడ ఎదిరించగలరు. 6

మూ. ఉపప్రదానం సాన్త్వం వా భేదం వా కుశలైః కృతమ్,
సమతిక్రమ్య దణ్డేన సిద్ధిమర్థేషు రోచయే. 7

ప్ర.అ. కుశలైః=కార్యములందు నేర్పుగలవారిచేత, కృతమ్=చేయబడిన, ఉపప్రదానమ్=దానమును గాని, సాన్త్వం వా=సామోపాయమును గాని, భేదం

వా=భేదోపాయమును గాని, సమతిక్రమ్య=దాటి (విడచి), అర్థేషు=కార్యముల విషయమునందు, దణ్డేన=దండముచేత, సిద్ధిమ్=కార్యసిద్ధిని, రోచయే=ఇష్టపడు చున్నాను.

తా. కార్యములను సాధించుటకై కొందరు బుద్ధిమంతులు దానమును గాని, సామమును గాని, భేదమును గాని. ప్రయోగించుచుందురు. ఆ మూడింటిచేత కాక దండముచేతనే కార్యము సాధించుట నా కిష్టము. 7

మూ. ఇహ ప్రాప్తాన్వయం సర్వాన్ శత్రూంస్తవ మహాబల,
వశే శస్త్రప్రతాపేన కరిష్యామో న సంశయః. 8

ప్ర. అ. మహాబల=గొప్ప బలము గలవాడా ! వయమ్=మేము, ఇహ=ఇక్కడికి, ప్రాప్తాన్=వచ్చిన, తవ= నీయొక్క, సర్వాన్=సమస్తమైన, శత్రూన్=శత్రువులను, శస్త్రప్రతాపేన=ఆయుధముల ప్రతాపముచేత, వశే=వశమునందు, కరిష్యామః=చేసెదము. సంశయః=సంశయము, న=లేదు.

తా. ఓ ! మహాబలుడా ! వచ్చిన నీ శత్రువుల నందరినీ మేము ఆయుధబలముచేత వశముచేసికొనగలము; సంశయము లేదు. 8

మూ. ఏవముక్తస్తదా రాజా మహాపార్శ్వేన రావణః,
తస్య సంపూజయన్వాక్యమిదం వచనమబ్రవీత్. 9

ప్ర. అ. తదా=అప్పుడు, మహాపార్శ్వేన=మహాపార్శ్వునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, రాజా=రాజైన, రావణః=రావణుడు, తస్య=వానియొక్క, వాక్యమ్=వాక్యమును, సంపూజయన్=పూజించుచు, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. రాక్షసరాజైన రావణుడు మహాపార్శ్వుని మాటలు విని, మెచ్చుకొనుచు ఇట్లు పలికెను. 9

మూ. మహాపార్శ్వ నిబోధ త్వం రహస్యం కించిదాత్మనః,
చిరవృత్తం తదాఖ్యాస్యే యదవాప్తం పురా మయా. 10

ప్ర. అ. మహాపార్శ్వ=మహాపార్శ్వుడా ! ఆత్మనః=నాయొక్క, కించిత్=ఒకానొక, రహస్యమ్= రహస్యమును, నిబోధ=తెలిసికొనుము. పురా=పూర్వము, మయా=నాచేత, యత్=ఏది, అవాప్తమ్=పొందబడినదో, చిరవృత్తమ్=చిరకాలము క్రితము జరిగిన, తత్=దానిని, ఆఖ్యాస్యే=చెప్పెదను.

తా. మహాపార్శ్వుడా ! నాకు సంబంధించిన ఒక రహస్యమును తెలిసికొనుము. పూర్వము చాలకాలము క్రితము జరిగిన, నాకు జరిగిన

విషయమును చెప్పెదను. 10

మూ. పితామహస్య భవనం గచ్ఛన్తీం పుఞ్జికస్థలామ్,
చక్షుస్సార్యమాణామద్రాక్షమాకాశేఽగ్నిశిఖామివ. 11

ప్ర. అ. పితామహస్య=బ్రహ్మదేవునియొక్క, భవనమ్=గృహమును గూర్చి, గచ్ఛన్తీమ్=వెళ్లుచున్నది, ఆకాశే=ఆకాశమునందు, చక్షుస్సార్యమాణామ్= నక్కి నక్కి పోవుచున్నది, అగ్నిశిఖామివ=అగ్నిశిఖ వలె ఉన్నదీ అయిన, పుఞ్జికస్థలామ్=పుంజికస్థలను, అద్రాక్షమ్=చూచితిని.

తా. అగ్నిశిఖ వలె ప్రకాశించుచున్న పుంజికస్థల అను అప్సరస్త్రీ నన్ను చూచి భయపడి నక్కి నక్కి బ్రహ్మదేవుని గృహమునకు ఆకాశమార్గమున వెళ్లుచుండగా చూచితిని. 11

మూ. సా ప్రసహ్య మయా భుక్తా కృతా వివసనా తతః,
స్వయంభూభవనం ప్రాప్తా లోలితా నలినీ యథా. 12

ప్ర. అ. వివసనా=వస్త్రరహితురాలుగా, కృతా=చేయబడిన, సా=ఆమె, మయా=నాచేత, ప్రసహ్య=బలాత్కరించి, భుక్తా=అనుభవింపబడినది. తతః=అటు పిమ్మట, లోలితా=నలిపివేయబడిన, నలినీ యథా=పద్మలత వలె, స్వయంభూభ వనమ్=బ్రహ్మదేవుని గృహమును గూర్చి, గతా=వెళ్లినది.

తా. నేను ఆమెను వివస్త్రను చేసి బలాత్కారముగా అనుభవించితిని. పిదప ఆమె నలిపివేసిన పద్మలత వలె బ్రహ్మదేవుని గృహమునకు వెళ్లినది.12

మూ. తచ్చ తస్య తదా మన్యే జ్ఞాతమాసీన్మహాత్మనః,
అథ సంకుపితో వేధా మామిదం వాక్యమబ్రవీత్. 13

ప్ర. అ. తదా=అప్పుడు, తచ్చ=అది, మహాత్మనః=మహాత్ముడైన, తస్య=ఆ బ్రహ్మదేవునకు, జ్ఞాతమ్= తెలియబడినది, ఆసీత్=ఆయెను అని, మన్యే=తలచెదను. అథ=అటుపిమ్మట, సంకుపితః=కోపించిన, వేధాః=బ్రహ్మదేవుడు, మామ్=నన్ను గూర్చి, ఇదమ్=ఈ, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. అప్పు డా విషయము మహాత్ముడైన బ్రహ్మదేవునకు తెలిసినదని అనుకొనుచున్నాను. అందుచేతనే ఆ బ్రహ్మదేవుడు కోపించి, నాతో ఇట్లు పలికెను. 13

మూ. అద్యప్రభృతి యామన్యాం బలాన్నారీం గమిష్యసి,
తదా తే శతధా మూర్ధా ఫలిష్యతి న సంశయః. 14

ప్ర. అ. అద్యప్రభృతి=నేడు మొదలుకొని, అన్యామ్=ఇతరురాలైన, యామ్=ఎవ్వరైనా, నారీమ్=స్త్రీని, గమిష్యసి=పొందగలవో, తదా=అప్పుడు, తే=నీ యొక్క, మూర్ధా=శిరస్సు, శతధా=నూరుగా, ఫలిష్యతి= బ్రద్దలవగలదు; సంశయః=సంశయము, న=లేదు.

తా. ఈనాడు మొదలు నీవెవరైన పరస్త్రీని బలాత్కారముగా పొందినట్లయితే నీ శిరస్సు నూరు ముక్కలుగా బ్రద్దలగును; సందేహము లేదు. 14

మూ. ఇత్యహం తస్య శాపస్య భీతః ప్రసభమేవ తామ్,
నారోహయే బలాత్సీతాం వైదేహీం శయనే శుభే. 15

ప్ర. అ. ఇతి=ఈ విధముగా, తస్య=అతని, శాపస్య=శాపమునకు, భీతః=భయపడినవాడనై, అహమ్=నేను, వైదేహీమ్=విదేహరాజపుత్రియైన, తాం సీతామ్=ఆ సీతను, ప్రసభమేవ=తొందరగా, బలాత్=బలాత్కారమువలన, శుభే=సుందరమైన, శయనే=శయనమునందు, నారోహయే=ఎక్కించుటలేదు.

తా. నేను ఈ విధముగా బ్రహ్మ ఇచ్చిన శాపమునకు భయపడి సీతను హటాత్తుగా బలాత్కరించి నా సుందరమైన శయనముపైకి ఎక్కించుటలేదు.

మూ. సాగరస్యేవ మే వేగో మారుతస్యేవ మే గతిః,
నైతద్దాశరథిర్వేద హ్యాసాదయతి తేన మామ్. 16

ప్ర. అ. మే=నాయొక్క, వేగః=వేగము, సాగరస్యేవ=సాగరముయొక్క వేగము వంటిది. మే=నాయొక్క, గతిః=గమనము, మారుతస్యేవ=వాయువుయొక్క గమనము వంటిది. ఏతద్=దీనిని, దాశరథిః=రాముడు, న వేద= ఎరుగడు. తేన=ఆ కారణముచేత, మామ్=నన్ను, ఆసాదయతి హి=సమీపించుచున్నాడు గదా !

తా. నా వేగము సముద్రవేగము వంటిది. నా గమనము వాయుగమనము వంటిది. రాముడు ఈ విషయమును ఎరుగక పోవుటచేత నామీదికి వచ్చుచున్నాడు. 16

మూ. కో హి సింహమివాసీనం సుప్తం గిరిగుహాశయే,
క్రుద్ధం మృత్యుమివాఽసీనం సంబోధయితుమిచ్ఛతి. 17

ప్ర. అ. గిరిగుహాశయే=పర్వతగుహాప్రదేశమునందు, ఆసీనమ్=కూర్చొని ఉన్న, సుప్తమ్=నిద్రించుచున్న, సింహమ్ ఇవ=సింహమును వలె, ఆసీనమ్=కూర్చొని ఉన్న, క్రుద్ధమ్=కోపించిన, మృత్యుమ్ ఇవ= మృత్యువువలె ఉన్నవానిని, కో

హి=ఎవడు, సంబోధయితుమ్=లేపుటకు, ఇచ్ఛతి=కోరును.

తా. అట్లు కానిచో పర్వతగుహలో నిద్రించుచున్న సింహమును వలె, కోపించి కూర్చున్న మృత్యువును వలె నన్ను లేపుటకు ఎవడు ప్రయత్నించును?

మూ. న మత్తో నిర్గతాన్ బాణాన్ ద్విజిహ్వాన్ పన్నగానివ,
రామః పశ్యతి సంగ్రామే తేన మామభిగచ్ఛతి. 18

ప్ర. అ. రామః=రాముడు, మత్తః=నానుండి, నిర్గతాన్=బయలుదేరిన, ద్విజిహ్వాన్=రెండు నాలుకలు గల, పన్నగానివ=సర్పములు వలె ఉన్న, బాణాన్=బాణములను, సంగ్రామే=యుద్ధమునందు, న పశ్యతి=చూడలేదు. తేన=ఆ కారణముచేతనే, మామ్=నన్ను, అభిగచ్ఛతి=ఎదిరించి వచ్చుచున్నాడు.

తా. యుద్ధములో నేను ప్రయోగించిన, రెండు నాల్కల సర్పముల వలె ఉన్న బాణములను రాముడు చూడలేదు. అందుచేతనే నన్ను ఎదిరించుటకై వచ్చుచున్నాడు ! 18

మూ. క్షిప్రం వజ్రసమైర్బాణైః శతధా కార్ముకచ్యుతైః,
రామమాదీపయిష్యామి ఉల్కాభిరివ కుఞ్జరమ్. 19

ప్ర. అ. శతధా=వందల సంఖ్యలో, కార్ముకచ్యుతైః=ధనస్సునుండి బయలుదేరిన, వజ్రసమైః= వజ్రముతో సమానమైన, బాణైః=బాణములచేత, రామమ్=రాముణ్ణి, ఉల్కాభిః=కొరవులచేత, కుఞ్జరమ్ ఇవ= ఏనుగును వలె, క్షిప్రమ్=శీఘ్రముగా, ఆదీపయిష్యామి=ప్రజ్వలింపచేసెదను.

తా. వందల సంఖ్యలో ధనస్సునుండి బయలుదేరిన బాణములచేత, రాముణ్ణి, కొరవులచేత ఏనుగును పీడించినట్లు శీఘ్రముగా పీడించెదను. 19

మూ. తచ్చాస్య బలమాదాస్యే బలేన మహతా వృతః,
ఉదితః సవితా కాలే నక్షత్రాణాం ప్రభామివ. 20

ప్ర. అ. మహతా=గొప్పదైన, బలేన=సైన్యముతో, వృతః=కూడిన వాడనై, కాలే=ప్రాతఃకాలమునందు, ఉదితః=ఉదయించిన, సవితా=సూర్యుడు, నక్షత్రాణామ్=నక్షత్రములయొక్క, ప్రభామివ=కాంతిని వలె, అస్య= వీనియొక్క, తత్=ఆ, బలమ్=బలమును, ఆదాస్యే=గ్రహించెదను (అణచివేసెదను).

తా. ప్రాతఃకాలమునందు ఉదయించిన సూర్యుడు నక్షత్రముల కాంతిని అణచివేసినట్లు, నేను, సైన్యముతో కూడినవాడనై అతని బలమును అణచివేసెదను. 20

మూ. వ వాపవేవాపి పహస్రచక్షుషా
యుధాప్మి శక్యో వరుణేవ వా పువః,
మయా త్వియం బాహుబలేవ విర్జితా
పురా పురీ వైశ్రవణేవ పాలితా. 21

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే త్రయోదశః పర్గః.

ప్ర. అ. పహస్రచక్షుషా=వేయి నేత్రములు గల, వాపవేనాపి=దేవేంద్రుని చేత నైనను, వరుణేవ వా పునః=వరుణుని చేతనైనను, యుధా=యుద్ధముచేత, న శక్యః అప్మి=శక్యమైనవాడను కాను. పురా=పూర్వము, వైశ్రవణేన=కుబేరుని చేత, పాలితా=పాలించబడిన, ఇయం పురీ=ఈ పట్టణము, మయా=నాచేత, బాహుబలేన= బాహుబలముచేత, నిర్జితా=జయింపబడినది.

తా. వేయి నేత్రములు గల దేవేంద్రుడు గాని, వరుణుడు గాని యుద్ధము చేపి నన్ను గెలువజాలరు. పూర్వము కుబేరుడు పాలించిన ఈ లంకాపురమును నేను బాహుబలముచేత జయించినాను. 21

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో పదమూడవ సర్గ సమాప్తము.

అథ చతుర్దశః సర్గః

[రామబాణములు రాక్షసుల శిరస్సులను ఖండించుటకు పూర్వమే సీతను రామునకు ఇచ్చివేయుము అని విభీషణుడు రావణునకు ఉపదేశించుట.]

మూ. నిశాచరేన్ద్రస్య నిశమ్య వాక్యం
స కుమ్భకర్ణస్య చ గర్జితాని,
విభీషణో రాక్షసరాజముఖ్య
మువాచ వాక్యం హితమర్థయుక్తమ్. 1

ప్ర. అ. సః విభీషణః=ఆ విభీషణుడు, నిశాచరేన్ద్రస్య=రాక్షసరాజుయొక్క, వాక్యమ్= వాక్యమును, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, గర్జితాని=గర్జనములను, నిశమ్య=విని, హితమ్=హితము, అర్థయుక్తమ్=అర్థముతో కూడినది అయిన, వాక్యమ్= వాక్యమును, రాక్షసరాజముఖ్యమ్=రాక్షసరాజశ్రేష్ఠుడైన ఆ రావణుని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. రావణుని మాటలను, కుంభకర్ణుని గర్జితములను విని విభీషణుడు రావణునితో హితము, మంచి అర్థము కలది అయిన వాక్యమును పలికెను. 1

మూ. వృతో హి బాహ్వన్తరభోగరాశి
శ్చిన్తావిషః సుస్మితతీక్ష్ణదంష్ట్రః,
పఞ్చాఙ్గులీపఞ్చశిరోఽతికాయః
సీతామహాహిస్తవ కేన రాజన్. 2

ప్ర. అ. రాజన్=రాజా ! బాహ్వన్తరభోగరాశిః=వక్షఃస్థలమను పడగలవైశాల్యము గలది, చిన్తావిషః=చింత అను విషము గలది, సుస్మితతీక్ష్ణదంష్ట్రః=మంచి చిరునవ్వు అను తీక్ష్ణములైన కోరలు గలది, పఞ్చాఙ్గులీపఞ్చశిరోఽతికాయః=ఐదు వ్రేళ్లు అను ఐదు శిరస్సులు, విశాలమైన శరీరము కలది అయిన, సీతామహాహిః=సీత అను గొప్ప సర్పము, కేన=ఎవనిచేత, తవ=నీకు, వృతః=చుట్టబడినది.

తా. రాజా ! సీత అను ఈ మహాసర్పాన్ని నీ మెడకు చుట్టబెట్టినవాడు ఎవడు ? దీనికి వక్షఃస్థలమే పడగల విశాలప్రదేశము. చింతయే విషము. చిరునవ్వే కోరలు. ఐదు వ్రేళ్లే ఐదు తలలు. దీని శరీరము చాల పెద్దది. 2

మూ. యావన్న లఙ్కాం సమభిద్రవన్తి
వలీముఖాః పర్వతకూటమాత్రాః,

దంష్ట్రాయుధాశ్చైవ నఖాయుధాశ్చ
ప్రదీయతాం దాశరథాయ మైథిలీ. 3

ప్ర. అ. పర్వతకూటమాత్రాః=పర్వతశిఖరముల ప్రమాణము కలవారు, దంష్ట్రాయుధాః= కోరలే ఆయుధములుగా కలవారు, నఖాయుధాశ్చ=నఖములే ఆయుధములుగా కలవారు అయిన, వలీముఖాః=వానరులు, యావత్=ఎంతలో, లఙ్కామ్=లంకనుగూర్చి, న సమభిద్రవన్తి= శీఘ్రముగా రారో అంతలో, దాశరథాయ=రామునకు, మైథిలీ=సీత, ప్రదీయతామ్= ఇవ్వబడుగాక.

తా. కోరలు, గోళ్లు ఆయుధములుగా ఉపయోగించు పర్వతశిఖరప్రమాణవంతులైన వానరులు లంకను చుట్టుముట్టక ముందే సీతను రామునకు ఇచ్చివేయుము. 3

మూ. యావన్న గృహ్ణన్తి శిరాంసి బాణా
రామేరితా రాక్షసపుఙ్గవానామ్,
వజ్రోపమా వాయుసమానవేగాః
ప్రదీయతాం దాశరథాయ మైథిలీ. 4

ప్ర. అ. వజ్రోపమాః=వజ్రముతో సమానములు, వాయుసమానవేగాః=వాయువుతో సమానమైన వేగము గలవి అయిన, రామేరితాః=రామునిచేత ప్రేరేపింపబడిన, బాణాః=బాణములు, రాక్షసపుఙ్గవానామ్=రాక్షసశ్రేష్ఠులయొక్క, శిరాంసి=శిరస్సులను, యావత్=ఎంతలో, న గృహ్ణన్తి=గ్రహించవో, అంతలో, మైథిలీ=సీత, దాశరథాయ=రామునకు, ప్రదీయతామ్=ఇవ్వబడుగాక.

తా. వజ్రసమానములైనవి, వాయువు వంటి వేగము గలవి అయిన రాముడు ప్రయోగించిన బాణములు రాక్షసవీరుల శిరస్సులను ఛేదించుటకు ముందే సీతను రామునకు ఇచ్చివేయుము. 4

మూ. న కుమ్భకర్ణేన్ద్రజితౌ చ రాజం
స్తథా మహాపార్శ్వమహోదరౌ వా,
నికుమ్భకుమ్భౌ చ తథాతికాయః
స్థాతుం సమర్థా యుధి రాఘవస్య. 5

ప్ర. అ. రాజన్=రాజా ! కుమ్భకర్ణేన్ద్రజితౌ=కుంభకర్ణుడు గాని ఇంద్రజిత్తు గాని, తథా=మరియు, మహాపార్శ్వమహోదరౌ వా=మహాపార్శ్వుడు గాని మహోదరుడు గాని, నికుమ్భకుమ్భౌ=నికుంభుడు గాని కుంభుడు గాని, తథా=మరియు, అతికాయః= అతికాయుడు కాని, యుధి=యుద్ధమునందు, రాఘవస్య=రామునియెదుట, స్థాతుమ్= నిలచుటకు, సమర్థాః=సమర్థులు, న=కారు.

తా. రాజా ! కుంభకర్ణుడు, ఇంద్రజిత్తు, మహాపార్శ్వుడు, మహోదరుడు, నికుంభుడు, కుంభుడు, అతికాయుడు - వీరిలో ఏ ఒక్కడూ కూడ యుద్ధములో రాముని ఎదుట నిలువజాలడు. 5

మూ. జీవంస్తు రామస్య న మోక్ష్యసే త్వం
గుప్తః సవిత్రాప్యథవా మరుద్భిః,
న వాసవస్యాఙ్కగతో న మృత్యో
ర్నభో న పాతాలమనుప్రవిష్టః. 6

ప్ర. అ. త్వమ్=నీవు, సవిత్రా=సూర్యునిచేత, అథవా=లేక, మరుద్భిః=మరుత్తులచేత, గుప్తః=రక్షింపబడినను, జీవన్=జీవించిఉండగా, రామస్య=రామునకు (రామునిచేత), న మోక్ష్యసే=విడువబడవు. వాసవస్య=దేవేంద్రునియొక్క, అఙ్కగతః= సమీపమును పొందినను, న=విడువబడవు. మృత్యోః=యముని సమీపమునందున్నను, న=విడువబడవు. నభః=ఆకాశమును, పాతాలమ్=పాతాలమును, అనుప్రవిష్టః= ప్రవేశించినను, న=విడువబడవు.

తా. నిన్ను సూర్యుడు గాని, మరుత్తులు గాని రక్షించుచున్నను, నీవు దేవేంద్రునివద్దకు గాని, యమునివద్దకు గాని వెళ్లి వారి రక్షణము కోరినను, ఆకాశమును, పాతాలమును ప్రవేశించినను నిన్ను రాముడు ప్రాణములతో విడువడు. 6

మూ. నిశమ్య వాక్యం తు విభీషణస్య
తతః ప్రహస్తో వచనం బభాషే,
న నో భయం విద్మ న దైవతేభ్యో
న దానవేభ్యోఽప్యథవా కదాచిత్. 7

ప్ర. అ. విభీషణస్య=విభీషణునియొక్క, వాక్యమ్=వాక్యమును, నిశమ్య=విని, తతః=అటుపిమ్మట, ప్రహస్తః=ప్రహస్తుడు, వచనమ్=వచనమును, బభాషే= పలికెను. నః=మాకు, భయమ్=భయమును, న విద్మ=ఎరుగము. దైవతేభ్యః= దేవతలనుండి, న=ఎరుగము. అథవా=లేదా, దానవేభ్యః=దానవులనుండి, కదాచిత్=ఎన్నడూ, న=ఎరుగము.

తా. విభీషణుని మాటలు విని ప్రహస్తుడు పలికెను. "మాకు భయమనేది తెలియదు. మాకు దేవతలవలన గాని, దానవులవలన గాని ఎన్నడూ భయము లేదు." 7

మూ. న యక్షగన్ధర్వమహోరగేభ్యో
భయం న సంఖ్యే పతగోరగేభ్యః,

కథం ను రామాద్భవితా భయం నో
నరేన్ద్రపుత్రాత్సమరే కదాచిత్. 8

ప్ర. అ. యక్షగన్ధర్వమహోరగేభ్యః=యక్షులనుండి, గంధర్వులనుండి, మహాసర్పములనుండి, సంఖ్యే=యుద్ధమునందు, భయమ్=భయము, న=లేదు. పతగోరగేభ్యః= పక్షులనుండి సర్పములనుండి, న=లేదు. నరేంద్రపుత్రాత్=రాజ కుమారుడైన, రామాత్= రామునినుండి, నః=మాకు, కదాచిత్=ఎన్నడైనా, సమరే=యుద్ధమునందు, భయమ్=భయము, కథమ్=ఎట్లు, భవితా=ఉండగలదు?

తా. మాకు యుద్ధములో గంధర్వులనుండి గాని, మహోరగులనుండి గాని, పక్షులనుండి గాని, ఉరగులనుండి గాని భయము లేదు. అట్టి మాకు రాజకుమారుడైన రామునినుండి, యుద్ధములో ఎన్నడైనా భయ ముందునా? 8

మూ. ప్రహస్తవాక్యం త్వహితం నిశమ్య
విభీషణో రాజహితానుకాఙ్క్షీ,
తతో మహార్థం వచనం బభాషే
ధర్మార్థకామేషు నివిష్టబుద్ధిః. 9

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాజహితానుకాఙ్క్షీ=రాజుయొక్క హితమును కోరుచున్నవాడు, ధర్మార్థకామేషు=ధర్మార్థకామములయందు, నివిష్ట బుద్ధిః=స్థిరముగా ఉంచబడిన బుద్ధి కలవాడు అయిన, విభీషణః=విభీషణుడు, అహితమ్=హితముకాని, ప్రహస్తవాక్యమ్=ప్రహస్తుని వాక్యమును, నిశమ్య=విని, మహార్థమ్=గొప్ప అర్థము గల, వచనమ్=వచనమును, బభాషే=పలికెను.

తా. ధర్మార్థకామముల విషయమునందు స్థిరమైన బుద్ధి గలవాడు, రాజ హితమును కోరువాడు అయిన విభీషణుడు, ప్రహస్తుని హితముకాని మాటలు విని ఇట్లు మంచి అర్థము గల వాక్యమును పలికెను. 9

మూ. ప్రహస్త రాజా చ మహోదరశ్చ
త్వం కుమ్భకర్ణశ్చ యథార్థజాతమ్,
బ్రవీత రామం ప్రతి తన్న శక్యం
యథా గతిః స్వర్గమధర్మబుద్ధేః. 10

ప్ర. అ. ప్రహస్త=ప్రహస్తుడా ! రాజా చ=రాజూ, మహోదరశ్చ= మహోదరుడు, త్వమ్=నీవు, కుమ్భకర్ణశ్చ=కుంభకర్ణుడూ, రామం ప్రతి=రాముణ్ణి గూర్చి, అర్థజాతమ్=విషయసముదాయమును, యథా=ఎట్లు, బ్రవీత=చెప్పుచు న్నారో, తత్=అది, అధర్మబుద్ధేః=అధర్మబుద్ధి కలవానికి, స్వర్గమ్=స్వర్గమును గూర్చి, గతిః=గమనము, యథా=ఎట్లో, ఆట్లే, న శక్యమ్=శక్యము కాదు.

తా. ప్రహస్తుడా ! రాముని విషయములో మన రాజూ, మహోదరుడూ, నీవు, కుంభకర్ణుడూ చెప్పిన విధముగా చేయుట, అధర్మశీలునికి స్వర్గమునకు వెళ్లుట ఎట్లు శక్యము కాదో అట్లు శక్యము కాదు. 10

మూ. వధస్తు రామస్య మయా త్వయా చ
ప్రహస్త సర్వైరపి రాక్షసైర్వా,
కథం భవేదర్థవిశారదస్య
మహార్ణవం తర్తు మివాప్లవస్య. 11

ప్ర. అ. ప్రహస్త=ప్రహస్తుడా ! మయా=నాచేత గాని, త్వయా చ=నీ చేత గాని, సర్వైః=సమస్తమైన, రాక్షసైర్వా=రాక్షసులచేత గాని, అర్థవిశారదస్య=కార్యములయందు నేర్పు గల, రామస్య=రామునియొక్క, వధః=వధ, అప్లవస్య=నావ లేనివానికి, మహార్ణవమ్=మహాసముద్రమును, తర్తుమ్ ఇవ=దాటుటకు వలె, కథమ్=ఎట్లు, భవేత్=శక్యమగును ?

తా. ప్రహస్తా ! కార్యములలో నేర్పు గల రాముణ్ణి చంపుట అనునది నాకు గాని, నీకు గాని, రాక్షసులందరికీ గాని, నావ లేనివానికి సముద్రమును దాటుట వలె, ఎట్లు శక్య మగును ? 11

మూ. ధర్మప్రధానస్య మహారథస్య
ఇక్ష్వాకువంశప్రభవస్య రాజ్ఞః,
పురోఽస్య దేవాశ్చ తథావిధస్య
కృత్యేషు శక్తస్య భవన్తి మూఢాః. 12

ప్ర. అ. ధర్మప్రధానస్య=ధర్మమే ప్రధానముగా కలవాడు, మహారథస్య=మహారథుడు, ఇక్ష్వాకువంశప్రభవస్య=ఇక్ష్వాకువంశమునందు పుట్టినవాడు, కృత్యేషు=కార్యములయందు, శక్తస్య=సమర్థుడు, తథావిధస్య=అట్టివాడు అయిన, రాజ్ఞః=రాజైన, అస్య=ఈ రామునియొక్క, పురః=ముందు, దేవాశ్చ=దేవతలు కూడ, మూఢాః=మూఢులు, భవన్తి=అగుదురు.

తా. ఇక్ష్వాకువంశమునందు జనించిన రాజైన రాముడు ధర్మమునే అనుసరించువాడు. కార్యములలో సమర్థుడు. అట్టి రాముని సమక్షమునందు దేవతలు కూడ ఏమీ చేయజాలక మూఢులై నిలచెదరు. 12

మూ. తీక్ష్ణా న తావత్తవ కఙ్కపత్రా
దురాసదా రాఘవవిప్రముక్తాః,
భిత్త్వా శరీరం ప్రవిశన్తి బాణాః
ప్రహస్త తేనైవ వికత్థసే త్వమ్. 13

ప్ర. అ. ప్రహస్త=ప్రహస్తుడా ! తీక్ష్ణాః=తీక్ష్ణములు, కఙ్క పత్రాః=గ్రద్దల రెక్కలు గలవి, దురాసదాః=సమీపింప శక్యము కానివి, రాఘవవిప్రముక్తాః=రామునిచేత విడువబడినవి అయిన, బాణాః=బాణములు, తవ=నీయొక్క, శరీరమ్=శరీరమును, భిత్త్వా=భేదించి, న ప్రవిశన్తి తావత్=ప్రవేశించలేదు; తేనైవ=ఆ కారణముచేతనే, త్వమ్= నీవు, వికత్థసే=బడాయి చెప్పచున్నావు.

తా. ప్రహస్తుడా ! గ్రద్దరెక్కలు కట్టిన, తీక్ష్ణములైన, ఎదిరింప శక్యము కాని రామబాణములు నీ శరీరము ఇంకా భేదించ లేదు; అందుచేతనే నీవు ఇట్లు బడాయి చెప్పచున్నావు. 13

మూ. భిత్త్వా న తావత్ప్రవిశన్తి కాయం
ప్రాణాన్తకాస్తేఽశనితుల్యవేగాః,
శితాః శరా రాఘవవిప్రముక్తాః
ప్రహస్త తేనైవ వికత్థసే త్వమ్. 14

ప్ర. అ. ప్రహస్త=ప్రహస్తుడా ! రాఘవవిప్రముక్తాః=రామునిచేత ప్రయోగింపబడిన, ప్రాణాన్తకాః=ప్రాణములను తొలగించు, అశనితుల్యవేగాః=వజ్రముతో సమానమైన వేగము గల, శితాః=వాడి యైన, శరాః=బాణములు, తే=నీయొక్క, కాయమ్= శరీరమును, భిత్త్వా=భేదించి, న తావత్ ప్రవిశన్తి=ప్రవేశించుటలేదు; తేనైవ= ఆ కారణముచేతనే, త్వమ్=నీవు, వికత్థసే=బడాయిచెప్పచున్నావు.

తా. ప్రహస్తుడా ! రాముడు విడిచిన, వజ్రముతో సమానమైన వేగము గల, వాడియైన, ప్రాణాంతకములైన బాణములు నీ శరీరమును భేదించి ప్రవేశించలేదు; అందుచేతనే నీ విట్లు బడాయి చెప్పచున్నావు. 14

మూ. న రావణో నాతిబలస్త్రిశీర్షో
న కుమ్భకర్ణస్య సుతో నికుమ్భః,
న చేన్ద్రజిద్దాశరథిం ప్రసోఢుం
త్వం వా రణే శక్రసమం సమర్థః. 15

ప్ర. అ. శక్రసమమ్=దేవేంద్రునితో సమానుడైన, దాశరథిమ్=రాముణ్ణి, రణే=యుద్ధమునందు, సోఢుమ్=సహించుటకు, రావణః=రావణుడు, న సమర్థః= సమర్థుడుకాడు. అతిబలః=గొప్ప బలము గల, త్రిశీర్షః=త్రిశీర్షుడు, న=కాడు. కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, సుతః=కుమారుడైన, నికుమ్భః=నికుంభుడు, న=కాడు. ఇంద్రజిత్=ఇంద్రజిత్తు కూడ, న=సమర్థుడుకాడు. త్వం వా=నీవైనను కాదు.

తా. దేవేంద్రునితో సమానుడైన రాముణ్ణి యుద్ధములో ఎదిరించి నిలచుటకు రావణుడు గాని, గొప్ప బలము గల త్రిశీర్షుడు గాని, కుంభకర్ణుని పుత్రుడైన నికుంభుడు గాని, ఇంద్రజిత్తు గాని, నీవు గాని సమర్థులు కారు.

మూ. దేవాన్తకో వాపి నరాన్తకో వా
తథాతికాయోఽతిరథో మహాత్మా,
అకమ్పనశ్చాద్రిసమానసారః
స్థాతుం న శక్తా యుధి రాఘవస్య. 16

ప్ర. అ. దేవాన్తకో వాపి=దేవాంతకుడైనా, నరాన్తకో వా=నరాంతకుడైనా, తథా= మరియు, అతిరథః=అతిరథుడు, మహాత్మా=మహాత్ముడు అయిన, అతికాయః= అతికాయుడైనా, అద్రిసమానసారః=పర్వతముతో సమానమైన సారము గల, అకమ్పనశ్చ= అకంపనుడైనా, రాఘవస్య=రామునియొక్క, యుధి=యుద్ధమునందు, స్థాతుమ్= నిలచుటకు, న శక్తాః=సమర్థులు కారు.

తా. దేవాంతకుడు గాని, నరాంతకుడు గాని, మహాత్ముడూ అతిరథుడూ అయిన అతికాయుడు గాని, పర్వతమువంటి సారము గల అకంపనుడు గాని యుద్ధములో రాముని ఎదుట నిలువజాలరు. 16

మూ. అయం చ రాజా వ్యసనాభిభూతో
మిత్రైరమిత్రప్రతిమైర్భవద్భిః,
అన్వాస్యతే రాక్షసనాశనార్థే
తీక్ష్ణః ప్రకృత్యా హ్యసమీక్ష్యకారీ. 17

ప్ర. అ. వ్యసనాభిభూతః=దుర్వ్యసనములచేత తిరస్కరించబడినవాడు, ప్రకృత్యా= స్వభావముచేత, తీక్ష్ణః=తీక్ష్ణుడు, అసమీక్ష్యకారీ=ఆలోచించకుండగా పనులు చేసేవాడు అయిన, అయం రాజా=ఈ రాజు, అమిత్రప్రతిమైః=శత్రువులవంటివారైన, మిత్రైః=మిత్రులైన, భవద్భిః=మీచేత, రాక్షసనాశనార్థే=రాక్షసుల నాశనము కొరకే, అన్వాస్యతే= అనుసరించబడుచున్నాడు.

తా. ఈ రాజు వ్యసనాలకు లోనైనవాడు. తీక్ష్ణస్వభావము గలవాడు. ఆలోచించకుండా పనులు చేసే అలవాటు కలవాడు. అట్టి ఈ రాజు ఏమి చేసినా మీరందరూ మిత్రులే అయినా అమిత్రులవలె తలలూపుచున్నారు. ఇది రాక్షసవినాశానికే దారితీయనున్నది. 17

మూ. అనన్తభోగేన సహస్రమూర్ధ్నా

బలాత్పరిక్షిప్తమిమం భవన్తో
రాజానముత్ క్షిప్య విమోచయన్తు. 18

ప్ర. అ. అనన్తభోగేన=అనంతమైన శరీరము కలది, సహస్ర మూర్ధ్నా=వేయిశిరస్సులు కలది, మహాబలేన=గొప్ప బలము కలదీ అయిన, భీమేన=భయంకరమైన, నాగేన=సర్పముచేత, బలాత్=బలాత్కారముగా, పరి క్షిప్తమ్=చుట్టుకొనబడిన, ఇమం రాజానమ్=ఈ రాజును, భవన్తః=మీరు, ఉత్ క్షిప్య=పైకిలేపి, విమోచయన్తు=విడిపించెదరుగాక.

తా. ఈ రాజును పెద్ద శరీరము, వేయిపడగలు గల గొప్ప బలము గల భయంకరమైన సర్పము బలవంతముగా పెనవేసికొని ఉన్నది. అట్టి ఈ రాజును మీరు పైకి లేవదీసి విడిపించండి. 18

మూ. యావద్ధి కేశగ్రహణాత్సుహృద్భిః
సమేత్య సర్వైః పరిపూర్ణకామైః,
నిగృహ్య రాజా పరిరక్షితవ్యో
భూతైర్యథా భీమబలైర్గృహీతః. 19

ప్ర. అ. పరిపూర్ణకామైః=పూర్ణమైన కోరికలు గల, సర్వైః=సమస్తమైన, సుహృద్భిః=స్నేహితులచేత, సమేత్య=కలిసి, రాజా=రాజు, భీమబలైః= భయంకర మైన బలము గల, భూతైః=భూతములచేత, గృహీతః యథా=గ్రహింపబడినవాడు వలె, కేశగ్రహణాత్ యావత్=జుట్టుపట్టుట వరకు కూడ చేసి, నిగృహ్య=నిగ్రహించి, పరిరక్షితవ్యః హి=రక్షింపదగినవాడు కదా.

తా. రాజువల్ల అన్ని కోరికలు పొందుచున్న స్నేహితు లందరూ కలిసి, భయంకరమైన బలము గల భూతములచేత ఆవహించబడినవానిని రక్షించి నట్లు, రాజును జుట్టుపట్టియైనా బలాత్కారపూర్వకముగా నిగ్రహించి రక్షించవలెను. 19

మూ. సువారిణా రాఘవసాగరేణ
ప్రచ్ఛాద్యమానస్తరసా భవద్భిః,
యుక్తస్త్వయం తారయితుం సమేత్య
కాకుత్థ్సపాతాలముఖే పతన్సః. 20

ప్ర. అ. సువారిణా=మంచి ఉదకము గల, రాఘవసాగరేణ=రాము

డనే సముద్రముచేత, తరసా=బలముచేత, ప్రచ్ఛాద్యమానః=కప్పబడుచున్న, కాకుత్స్థ పాతాలముఖే= రాముడనే పాతాలముఖమునందు, పతన్=పడుచున్న, సః అయమ్=ఈ రావణుడు, భవద్భిః=మీచేత, సమేత్య=కలిసి, తారయితుమ్=దాటించుటకు, యుక్తః= తగినవాడు.

తా. మన రాజును అత్యధికమైన జలము గల రాము డనే సముద్రము బలవంతముగా కప్పివేయుచున్నది. ఇతడు రాముడనే పాతాళము ముఖములో పడిపోవుచున్నాడు. అట్టి ఈతనిని మీరందరూ కలిసి దాటించవలెను. 20

మూ. ఇదం పురస్యాస్య సరాక్షసస్య
రాజ్ఞశ్చ పథ్యం ససుహృజ్జనస్య,
సమ్యగ్ఘి వాక్యం స్వమతం బ్రవీమి
నరేన్ద్రపుత్రాయ దదాతు మైథిలీమ్. 21

ప్ర. అ. సరాక్షసస్య=రాక్షసులతో కూడిన, అస్య=ఈ, పురస్య=పురమునకు, ససుహృజ్జనస్య=మిత్రులతో కూడిన, రాజ్ఞశ్చ=రాజుకు, పథ్యమ్=హితమైన, స్వమతమ్=నాకు ఇష్టమైన, ఇదం వాక్యమ్=ఈ వాక్యమును, సమ్యక్=బాగుగా, బ్రవీమి హి=చెప్పుచున్నాను కదా. నరేన్ద్రపుత్రాయ=రామునకు, మైథిలీమ్=సీతను, దదాతు=ఇచ్చివేయుగాక.

తా. ఈ పట్టణమునకు, ఇందు నివసించు రాక్షసులకు, రాజుకు, ఆతని మిత్రులకు హితమైన, నాకు ఇష్టమైన ఈ వాక్యమును చెప్పుచున్నాను - రామునకు సీతను ఇచ్చివేయుగాక. 21

మూ. పరస్య వీర్యం స్వబలం చ బుద్ధ్వా
స్థానం క్షయం చైవ తథైవ వృద్ధిమ్,
తథా స్వపక్షే ప్యనుమృశ్య బుద్ధ్యా
వదేత్ క్షమం స్వామిహితం స మన్త్రీ. 22

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే చతుర్దశః సర్గః.

ప్ర. అ. పరస్య=శత్రువుయొక్క, వీర్యమ్=వీర్యమును, స్వబలం చ=తన బలమును, బుద్ధ్వా=తెలిసికొని, తథా=అట్లే, స్వపక్షే=తన పక్షమునందు, స్థానమ్=స్థితిని, క్షయం చైవ=క్షయమును, తథైవ=మరియు, వృద్ధిమ్=వృద్ధిని, బుద్ధ్యా=బుద్ధిచేత, అనుమృశ్య=ఆలోచించి, క్షమమ్=తగిన విధముగా, స్వామిహితమ్=

తా. శత్రువుల బలమును తన బలమును తెలిసికొని, తన పక్షమునందున్న స్థితిని, అభివృద్ధిని, నష్టమును బుద్ధిచేత పరిశీలించి యుక్తమైన విధముగా ప్రభువునకు హితమైన విషయమును ఉపదేశించువాడే ఉత్తముడైన మంత్రి.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో పదునాల్గవ సర్గ సమాప్తము.

అథ పఞ్చదశః సర్గః

[ఇంద్రజిత్తు విభీషణుని మాటలను అధిక్షేపించుట, విభీషణుడు ఆతనికి సమాధానము చెప్పుచూ రాముని అనుగ్రహము సంపాదించుటయే యుక్తమని బోధించుట.]

మూ. బృహస్పతేస్తుల్యమతేర్వచస్త
న్నిశమ్య యత్నేన విభీషణస్య,
తతో మహాత్మా వచనం బభాషే
తత్రేన్ద్రజిన్నైరృతయూథముఖ్యః. 1

ప్ర. అ. బృహస్పతేః=బృహస్పతికి, తుల్యమతేః=సమానమైన బుద్ధి గల, విభీషణస్య= విభీషణునియొక్క, తత్=ఆ, వచః=వచనమును, యత్నేన=ప్రయత్నముతో, నిశమ్య=విని, తతః=అటుపిమ్మట, మహాత్మా=గొప్ప బుద్ధి గలవాడు, నైరృతయూథముఖ్యః= రాక్షససేనలో ప్రధానుడైన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, తత్ర=అక్కడ, వచనమ్=వచనమును, బభాషే=పలికెను.

తా. బృహస్పతితో సమానమైన బుద్ధి గల విభీషణుడు పలికిన ఆ మాటలు శ్రద్ధగా విని, మహాబుద్ధిశాలి, రాక్షససైన్యములో ప్రధానుడూ అయిన ఇంద్రజిత్తు ఇట్లు పలికెను. 1

మూ. కిం నామ తే తాత కనిష్ఠ వాక్య
మనర్థకం వై బహుభీతవచ్చ,
అస్మిన్ కులే యోఽపి భవేన్న జాతః
సోఽపీదృశం నైవ వదేన్న కుర్యాత్. 2

ప్ర. అ. కనిష్ఠతాత=పినతండ్రీ ! కిం నామ=ఇది ఏమిటి ! తే=నీయొక్క, వాక్యమ్=వాక్యము, అనర్థకమ్=అర్థరహితమైనది. బహుభీతవచ్చ=చాల భయముతో కూడినట్లున్నది. యః=ఎవడు, అస్మిన్=ఈ, కులే=కులమునందు, జాతః= పుట్టినవాడు, న భవేత్=కాడో, సోపి=అతడు కూడ, ఈదృశమ్=ఇట్టి వాక్యమును, నైవ వదేత్=పలకడు. న కుర్యాత్=చేయడు.

తా. పినతండ్రీ ! ఏమిది ! నీవు అర్థరహితముగాను పిరికితనముతోను మాటలాడుచున్నావు ! మన కులములో పుట్టనివాడు కూడ, సామాన్యకులములో పుట్టినవాడు కూడ ఇట్లు మాటలాడడు; ఇట్లు చేయడు. 2

మూ. సత్త్వేన వీర్యేణ పరాక్రమేణ
ధైర్యేణ శౌర్యేణ చ తేజసా చ,

ఏకః కులేఽస్మిన్ పురుషో విముక్తో
విభీషణస్తాతకనిష్ఠ ఏషః. 3

ప్ర. అ. అస్మిన్=ఈ, కులే=కులమునందు, ఏషః=ఈ, తాతకనిష్ఠః=మా తండ్రిగారి తమ్ముడైన, విభీషణః=విభీషణుడు, ఏకః=ఒక్కడే, సత్త్వేన=బలముచేతను, వీర్యేణ=వీర్యముచేతను, పరాక్రమేణ=పరాక్రమముచేతను, ధైర్యేణ=ధైర్యముచేతను, శౌర్యేణ=శౌర్యముచేతను, తేజసా చ=తేజస్సుచేతను, విముక్తః=విడువబడిన, పురుషః= పురుషుడు.

తా. మన కులములో బలము, వీర్యము, పరాక్రమము, ధైర్యము, శౌర్యము లేని వ్యక్తి మా తండ్రిగారి తమ్ముడైన ఈ విభీషణుడు ఒక్కడే. 3

మూ. కిం నామ తౌ మానుషరాజపుత్రౌ
అస్మాకమేకేన హి రాక్షసేన,
సుప్రాకృతేనాపి నిహన్తుమేతౌ
శక్యౌ కుతో భీషయసే స్మ భీరో ! 4

ప్ర. అ. తౌ=ఆ, మానుషరాజపుత్రౌ=మనుష్యులైన రాజకుమారులు, కిం నామ= ఎంత? ఏతౌ=వీరు, అస్మాకమ్=మనలో, సుప్రాకృతేనాపి=చాల సామాన్యుడైనను, ఏకేన=ఒక, రాక్షసేన=రాక్షసునిచేత, నిహన్తుమ్=చంపుటకు, శక్యౌ=శక్యమైనవారు. భీరో=పిరికివాడా ! కుతః=ఎందుకు, భీషయసే=భయపెట్టుచున్నావు ?

తా. ఓ ! పిరికివాడా ! మనుష్యమాత్రులైన ఆ రాజపుత్రు లనగా ఎంత? మనలో సామాన్యుడైన ఒక్క రాక్షసుడు కూడ వాళ్లను చంపివేయగలడు. ఎందుకు ఇట్లు భయపెట్టుచున్నావు? 4

మూ. త్రిలోకనాథో నను దేవరాజః
శక్రో మయా భూమితలే నివిష్టః,
భయార్పితాశ్చాపి దిశః ప్రపన్నాః
సర్వే తదా దేవగణాః సమగ్రాః. 5

ప్ర. అ. తదా=అప్పుడు (పూర్వము), త్రిలోకనాథః=మూడు లోకములకు ప్రభువైన, శక్రః=సమర్థుడైన, దేవరాజః=దేవేంద్రుడు, మయా=నాచేత, భూమితలే=నేలమీద, నివిష్టః=పడవేయబడినాడు. సర్వే=సమస్తమైన, దేవగణాః=దేవగణములు, భయార్పితాశ్చాపి=భయమునకు సమర్పించబడినవారు(భయపెట్టబడినారు). సమగ్రాః=అందరూ, దిశః=దిక్కులను, ప్రపన్నాః=పొందినారు.

తా. మూడు లోకములకు ప్రభువు, సమర్థుడూ అయిన దేవేంద్రుని

నేను పూర్వము నేలపై పడవేసితిని. దేవతలందరు భయాక్రాంతులై దిక్కులు పట్టి పారిపోయిరి. 5

మూ. ఐరావతో విస్వరమున్నదన్ స
విపాతితో భూమితలే మయా తు,
వికృష్య దన్తౌ తు మయా ప్రసహ్య
విత్రాసితా దేవగణాః సమగ్రాః. 6

ప్ర. అ. విస్వరమ్=వికృతస్వరము కలుగునట్లుగా, ఉన్నదన్=ధ్వనిచేయు చున్న, సః= ఆ, ఐరావతః=ఐరావతము, మయా=నాచేత, భూమితలే=నేలమీద, విపాతితః= పడవేయబడినది. ప్రసహ్య=బలాత్కరించి, దన్తౌ=దంతములను, వికృష్య=ఊడబెరికి, మయా=నాచేత, సమగ్రాః=సమస్తమైన, దేవగణాః=దేవతాస ముదాయములు, విత్రాసితాః=భయపెట్టబడినారు.

తా. నేను వికృతస్వరముతో అరచుచున్న ఐరావతమును నేలపై పడవేసి, బలాత్కారముగా దాని దంతములు ఊడబెరికి దేవతాగణముల నన్నింటినీ భయపెట్టితిని. 6

మూ. సోఽహం సురాణామపి దర్పహన్తా
దైత్యోత్తమానామపి శోకకర్తా,
కథం నరేన్ద్రాత్మజయోర్న శక్తో
మనుష్యయోః ప్రాకృతయోః సువీర్యః. 7

ప్ర. అ. సురాణామపి=దేవతలయొక్క కూడా, దర్పహన్తా=గర్వమును తొలగించిన, దైత్యోత్తమానామపి=దైత్యులలో శ్రేష్ఠులైన వారికి కూడ, శోక కర్తా=శోకమును చేసిన, సువీర్యః=గొప్ప పరాక్రమము గల, సః అహమ్=అట్టి నేను, ప్రాకృతయోః= సామాన్యులైన, మనుష్యయోః=మనుష్యులైన, నరేన్ద్రాత్మ జయోః=రాజకుమారుల విషయమున, కథమ్=ఎట్లు, న శక్తః=సమర్థుడను కాను?

తా. నేను దేవతల గర్వము కూడ అడచితిని. ఉత్తములైన దైత్యులకు కూడ శోకము కలిగించితిని. అట్టి మహాపరాక్రమవంతుడనైన నేను సామాన్యమానవులైన ఆ రాజకుమారులను ఓడించజాలనా? 7

మూ. అథేన్ద్రకల్పస్య దురాసదస్య
మహౌజసస్తద్వచనం నిశమ్య,
తతో మహార్థం వచనం బభాషే
విభీషణః శస్త్రభృతాం వరిష్ఠః. 8

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ఇన్ద్రకల్పస్య=ఇంద్రునితో సమానుడు, దురాసదస్య= ఎదిరింప శక్యము కానివాడు, మహౌజసః=గొప్ప తేజస్సు కలవాడు అయిన ఆ ఇంద్రజిత్తుయొక్క, తత్ వచనమ్=ఆ వచనమును, నిశమ్య=విని, శస్త్రభృతామ్=ఆయుధమును ధరించువారిలో, వరిష్ఠః=శ్రేష్ఠుడైన, విభీషణః=విభీషణుడు, తతః=పిమ్మట, మహార్థమ్=గొప్ప అర్థము గల, వచనమ్=వచనమును, బభాషే=పలికెను.

తా. శస్త్రధారులలో శ్రేష్ఠుడైన ఆ విభీషణుడు ఇంద్రునితో సమానుడు, ఎదిరింప శక్యము కానివాడు, గొప్ప తేజస్సు కలవాడు అయిన ఇంద్రజిత్తు మాటలు విని పిమ్మట గొప్ప అర్థము గల వచనమును పలికెను. 8

మూ. న తాత మన్త్రే తవ నిశ్చయోఽస్తి
బాలస్త్వమద్యాప్యవిపక్వబుద్ధిః,
తస్మాత్త్వయాప్యాత్మవినాశనాయ
వచోఽర్థహీనం బహు విప్రలప్తమ్. 9

ప్ర. అ. తాత=నాయనా ! తవ=నీకు, మన్త్రే=ఆలోచనయందు, నిశ్చయః= నిశ్చయము, నాస్తి=లేదు. బాలః=బాలుడవైన, త్వమ్=నీవు, అద్యాపి=ఇంకను, అవిపక్వబుద్ధిః=పక్వము కాని బుద్ధి కలవాడవు. తస్మాత్=ఆ కారణమువలననే, త్వయాపి= నీచేత కూడ, ఆత్మవినాశనాయ=ఆత్మనాశనముకొరకే, అర్థహీనమ్=అర్థములేని, బహు= అత్యధికమైన, వచః=వచనము, విప్రలప్తమ్=ప్రేలబడినది.

తా. నాయనా ! నీవింకా చిన్నవాడవు. బుద్ధిపరిపాకము లేనివాడవు. మంత్రణము విషయమున నీకు నిశ్చయము లేదు. అందుచేతనే నీవు ఆత్మవినాశమునకు హేతువైన అర్థములేని మాట లేవేవో ప్రేలినావు. 9

మూ. పుత్రప్రవాదేన తు రావణస్య
త్వమిన్ద్రజిన్మిత్రముఖోఽపి శత్రుః,
యస్యేదృశం రాఘవతో వినాశం
నిశమ్య మోహాదనుమన్యసే త్వమ్. 10

ప్ర. అ. ఇన్ద్రజిత్=ఓ ! ఇంద్రజిత్తూ ! రాఘవతః=రాముని నుండి, యస్య=ఏ రావణునియొక్క, ఈదృశమ్=ఇట్టి, వినాశమ్=వినాశమును, నిశమ్య=విని, మోహాత్= అజ్ఞానమువలన, త్వమ్=నీవు, అనుమన్యసే=అంగీకరించుచున్నావో, రావణస్య=అట్టి రావణునియొక్క, పుత్రప్రవాదేన=పుత్రుడనే మిషచేత, మిత్రముఖః=మిత్రుడను ముఖముగల, శత్రుః=శత్రువు, అపి=అయి

ఉన్నావు.

తా. ఓ ! ఇంద్రజిత్తూ ! రామునినుండి రావణునకు కలుగనున్న వినాశమును గూర్చి విని కూడ నీవు దానికి అంగీకరించుచున్నావు. అందుచేత నీవు రావణుని కుమారుడను పేరుతో మిత్రుడుగా కనబడు శాత్రవుడవు. 10

మూ. త్వమేవ వధ్యశ్చ సుదుర్మతిశ్చ
స చాపి వధ్యో య ఇహానయత్త్వామ్,
బాలం దృఢం సాహసికం చ యోఽద్య
ప్రావేశయన్మన్త్రికృతాం సమీపమ్. 11

ప్ర. అ. త్వమేవ=నీవే, వధ్యశ్చ=చంపదగినవాడవు. బాలమ్=బాలుడవు, దృఢమ్=మిక్కిలి, సుసాహసికమ్=సాహసముచేయువాడవు అయిన, త్వామ్=నిన్ను, యః=ఎవడు, ఇహ=ఇక్కడికి, ఆనయత్=తీసికొనివచ్చెనో, మన్త్రికృతామ్= ఆలోచనచేయువారియొక్క, సమీపమ్=సమీపమును, అద్య=ఇప్పుడు, ప్రావేశయత్= ప్రవేశపెట్టెనో, సుదుర్మతిః=చాల దుష్టబుద్ధి గల, సః చ=అతడు కూడ, వధ్యః= చంపదగినవాడు.

తా. నీవు చంపదగినవాడవు. బాలుడవు, ఎక్కువ సాహసము చేయువాడవు అయిన నిన్ను ఇప్పుడు ఇక్కడికి తీసికొనివచ్చి మంత్రణము చేయువారి వద్ద కూర్చుండబెట్టిన దుష్టబుద్ధి కల అతడెవడో వాడు కూడ చంపదగినవాడు. 11

మూ. మూఢోఽప్రగల్భోఽవినయోపపన్న
స్తీక్ష్ణస్వభావోఽల్పమతిర్దురాత్మా,
మూర్ఖస్త్వమత్యన్తసుదుర్మతిశ్చ
త్వమిన్ద్రజిద్బాలతయా బ్రవీషి. 12

ప్ర. అ. ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తూ ! త్వమ్=నీవు, మూఢః=మూఢుడవు. అప్రగల్భః=తెలివితక్కువవాడవు. అవినయోపపన్నః=వినయము లేనివాడవు. తీక్ష్ణస్వభావః= తీక్ష్ణమైన స్వభావము కలవాడవు. అల్పమతిః=అల్పమైన బుద్ధి కలవాడవు. దురాత్మా= దుష్టబుద్ధికలవాడవు. మూర్ఖః=మూర్ఖుడవు. అత్యన్తసుదుర్మతిశ్చ=చాల చెడ్డబుద్ధి కలవాడవు. త్వమ్=నీవు, బాలతయా=బాలుడవగుటచేత, బ్రవీషి=ఇట్లు పలుకుచున్నావు.

తా. ఓ ! ఇంద్రజిత్తూ ! నీవు మూఢుడవు; తెలివితక్కువవాడవు; వినయము లేనివాడవు; నీ స్వభావము చాల తీక్ష్ణమైనది; అల్పమైన

తెలియకపోవుటచేత ఇట్లు మాట్లాడుచున్నావు. 12

మూ. కో బ్రహ్మదణ్డప్రతిమప్రకాశా
వర్చిష్మతః కాలనికాశరూపాన్,
సహేత బాణాన్యమదణ్డకల్పా
న్సమక్షముక్తాన్యుధి రాఘవేణ. 13

ప్ర. అ. యుధి=యుద్ధమునందు, రాఘవేణ=రామునిచేత, సమక్షము క్తాన్=ఎదుట విడవబడినవి, బ్రహ్మదణ్డప్రతిమప్రకాశాన్=బ్రహ్మదండమువంటి కాంతి గలవి, అర్చిష్మతః= కిరణములు గలవి, కాలనికాశరూపాన్=యమునితో సమానమైన రూపము గలవి, యమదణ్డకల్పాన్= యమదండమువంటివి అయిన, బాణాన్=బాణములను, కః=ఎవడు, సహేత=సహించును ?

తా. రాముని బాణములు బ్రహ్మదండమువంటి ప్రకాశము గలవి. కిరణ ములతో ప్రకాశించునవి. మృత్యుదేవతతో సమానములు. యమదండములవంటివి. అట్టి బాణములను రాముడు యుద్ధములో ఎదుట నిలచి ప్రయోగించుచుండగా వాటిని ఎవడు సహించగలడు ? 13

మూ. ధనాని రత్నాని సుభూషణాని
వాసాంసి దివ్యాని మణీంశ్చ చిత్రాన్,
సీతాం చ రామాయ నివేద్య దేవీం
వసేమ రాజన్నిహ వీతశోకాః. 14

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే పఞ్చదశః సర్గః.

ప్ర. అ. రాజన్=రాజా ! ధనాని=ధనములను, రత్నాని=రత్నములను, సుభూషణాని=మంచి భూషణములను, దివ్యాని=శ్రేష్ఠమైన, వాసాంసి=వస్త్రము లను, చిత్రాన్=చిత్రములైన, మణీంశ్చ=మణులను, సీతాం దేవీం చ=సీతాదేవిని, రామాయ= రామునికి, నివేద్య=సమర్పించి, ఇహ=ఇక్కడ, వీతశోకాః=పోయిన శోకము గలవారమై, వసేమ=వసించుదము.

తా. రాజా ! ధనములను, రత్నములను, అలంకారములను, శ్రేష్ఠమైన వస్త్రములను, చిత్రములైన మణులను, సీతాదేవిని రామునకు సమర్పించి మనమందరము సుఖముగా నివసించెదము. 14

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో పదునైదవసర్గ సమాప్తము.

అథ షోడశః సర్గః

[రావణుడు విభీషణుని తిరస్కరించుట. విభీషణుడు ఆతని విడచి వెళ్ళిపోవుటకు బయలుదేరుట.]

మూ. సునివిష్టం హితం వాక్యముక్తవన్తం విభీషణమ్,
అబ్రవీత్పరుషం వాక్యం రావణః కాలచోదితః. 1

ప్ర. అ. సునివిష్టమ్=బాగా స్థిరముగా ఉన్నవాడు, హితమ్=హితమైన, వాక్యమ్= వాక్యమును, ఉక్తవన్తమ్=పలికినవాడు అయిన, విభీషణమ్=విభీషణుని గూర్చి, రావణః= రావణుడు, కాలచోదితః=కాలముచేత ప్రేరితుడై, పరుషమ్=పరుషమైన, వాక్యమ్= వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. చాల స్థిరమైన ఆలోచనతో హితమైన వాక్యము పలికిన ఆ విభీషణునితో, రావణుడు కాలముచేత ప్రేరేపించబడినవాడై పరుషమైన వాక్యమును పలికెను. 1

మూ. వసేత్సహ సపత్నేన క్రుద్ధేనాశీవిషేణ చ,
న తు మిత్రప్రవాదేన సంవసేచ్ఛత్రుణా సహ. 2

ప్ర. అ. సపత్నేన సహ=శత్రువుతో కూడ, వసేత్=నివసించవచ్చును. క్రుద్ధేన= కోపించిన, ఆశీవిషేణ చ=సర్పముతో కూడ, నివసించవచ్చును. మిత్రప్రవాదేన=మిత్రుడ నని చెప్పికొను, శత్రుణా సహ తు=శత్రువుతో కూడ అయితే, న సంవసేత్=నివసింప శక్యము కాదు. 2

తా. శత్రువుతోను, కోపించిన సర్పముతోను కలిసి నివసించవచ్చు నేమో కాని మిత్రుడ నని చెప్పుకొను శత్రువుతో మాత్రము నివసింప శక్యము కాదు. 2

మూ. జానామి శీలం జ్ఞాతీనాం సర్వలోకేషు రాక్షస,
హృష్యన్తి వ్యసనేష్వేతే జ్ఞాతీనాం జ్ఞాతయః సదా. 3

ప్ర. అ. రాక్షస=రాక్షసుడా ! సర్వలోకేషు=సమస్తలోకముల యందు, జ్ఞాతీనామ్= జ్ఞాతులయొక్క, శీలమ్=శీలమును, జానామి=ఎరుగుదును. ఏతే=ఈ, జ్ఞాతయః=జ్ఞాతులు, సదా=ఎల్లప్పుడూ, జ్ఞాతీనామ్=జ్ఞాతులయొక్క, వ్యసనేషు=ఆపదలయందు, హృష్యన్తి=సంతోషించుచుందురు.

తా. రాక్షసుడా ! అన్ని లోకాలలోను జ్ఞాతుల స్వభావ మెట్లుండునో నాకు తెలియును. ఈ జ్ఞాతులు ఎల్లప్పుడూ, తమ జ్ఞాతులకు ఆపదలు

వచ్చినప్పుడు సంతోషించుచుందురు. 3

మూ. ప్రధానం సాధకం వైద్యం ధర్మశీలం చ రాక్షస,
జ్ఞాతయో హ్యవమన్యన్తే శూరం పరిభవన్తి చ. 4

ప్ర. అ. రాక్షస=రాక్షసుడా ! జ్ఞాతయః=జ్ఞాతులు, ప్రధానమ్=ప్రధానుడు, సాధకమ్=కార్యసాధకుడు, వైద్యమ్=విద్యావంతుడు, ధర్మశీలం చ=ధర్మస్వభావము గలవాడు, శూరమ్=శూరుడూ అయిన జ్ఞాతిని, అవమన్యన్తే హి=అవమానింతురు గదా ! పరిభవన్తి చ=తిరస్కరింతురు కూడ.

తా. రాక్షసుడా ! జ్ఞాతులు ప్రధానుడు, కార్యసాధకుడు, విద్యావంతుడు, ధర్మస్వభావము కలవాడు, శూరుడు అయిన జ్ఞాతిని చిన్నగా చూచుచు తిరస్కరించుచుందురు. 4

మూ. నిత్యమన్యోన్యసంహృష్టా వ్యసనేష్వాతతాయినః,
ప్రచ్ఛన్నహృదయా ఘోరా జ్ఞాతయస్తు భయావహాః. 5

ప్ర. అ. వ్యసనేషు=ఆపదలలో, నిత్యమ్=ఎల్లప్పుడు, అన్యోన్యసంహృష్టాః= పరస్పరము (చెప్పకొని) సంతోషించువారు, ఆతతాయినః=ద్రోహముచేయువారు, ప్రచ్ఛన్నహృదయాః=దాచబడిన హృదయములు కలవారు, ఘోరాః=క్రూరులు అయిన, జ్ఞాతయః=జ్ఞాతులు, భయావహాః=భయము కలిగించువారు.

తా. క్రూరులైన జ్ఞాతులు తమ హృదయములలోని భావములను దాచుకొని ద్రోహచింత కలవారై, భయంకరులై, తమ జ్ఞాతికి ఆపద వచ్చినప్పుడు ఒకరితో ఒకరు చెప్పకొని నిత్యము సంతోషించుచుందురు. 5

మూ. శ్రూయన్తే హస్తిభిర్గీతాః శ్లోకాః పద్మవనే పురా,
పాశహస్తాన్నరాన్ దృష్ట్వా శృణుష్వ గదతో మమ. 6

ప్ర. అ. పురా=పూర్వము, పద్మవనే=పద్మవనమునందు, పాశహస్తాన్= పాశములు హస్తములందు గల, నరాన్=నరులను, దృష్ట్వా=చూచి, హస్తిభిః= ఏనుగులచేత, గీతాః=చెప్పబడిన, శ్లోకాః=శ్లోకములు, శ్రూయన్తే=వినబడుచున్నవి. గదతః=చెప్పచున్న, మమ=నాకు, శృణుష్వ=వినుము.

తా. పూర్వము పద్మవనములో పాశములు చేతులలో ఉంచుకొని వచ్చిన మనుష్యులను చూచి ఏనుగులు పలికిన శ్లోకములు ప్రసిద్ధముగా వినవచ్చుచున్నవి; చెప్పెదను; వినుము. 6

మూ. వాగ్నిర్నావ్యాని శస్త్రాణి న నః పాశా భయావహాః,
ఘోరాః స్వార్థప్రయుక్తాస్తు జ్ఞాతయో నో భయావహాః. 7

ప్ర. అ. నః=మనకు, అగ్నిః=అగ్ని, న=భయము కలిగించునది కాదు. అన్యాని=ఇతరములైన, శస్త్రాణి=ఆయుధములు, న=కావు. పాశాః=పాశములు, భయావహాః=భయము కలిగించునవి, న=కాదు. ఘోరాః=క్రూరులైన, స్వార్థ ప్రయుక్తాః=స్వార్థముచేత ప్రేరేపింపబడిన, జ్ఞాతయః=జ్ఞాతులు, నః=మనకు, భయావహాః=భయము కలిగించువారు.

తా. మనకు అగ్నివలన గాని, ఇతరశస్త్రములవలన గాని, పాశములవలన గాని భయము లేదు. స్వార్థముతో ప్రవర్తించు క్రూరులైన జ్ఞాతులవల్లనే మనకు భయము. 7

మూ. ఉపాయమేతే వక్ష్యన్తి గ్రహణే నాత్ర సంశయః,
కృత్స్నాద్ భయాద్ జ్ఞాతిభయం సుకష్టం విదితం హి నః. 8

ప్ర. అ. ఏతే=ఈ జ్ఞాతులు, గ్రహణే=మనలను పట్టుకొనుట యందు, ఉపాయమ్= ఉపాయమును, వక్ష్యన్తి=చెప్పగలరు. అత్ర=దీనియందు, సంశయః=సంశయము, న=లేదు. కృత్స్నాత్=సమస్తమైన, భయాత్=భయము కంటె, జ్ఞాతిభయమ్= జ్ఞాతులవలన భయము, నః=మనకు, సుకష్టమ్=చాల కష్టమైనదిగా, విదితమ్=ప్రసిద్ధము.

తా. ఈ జ్ఞాతులు, మనలను ఎట్లు పట్టుకొనవలెనో ఉపాయమును చెప్పగలరు; సందేహము లేదు. మనకు అన్ని భయములకంటె ఈ జ్ఞాతిభయమే చాల గొప్పది. 8

మూ. విద్యతే గోషు సంపన్నం విద్యతే జ్ఞాతితో భయమ్,
విద్యతే స్త్రీషు చాపల్యం విద్యతే బ్రాహ్మణే తపః. 9

ప్ర. అ. గోషు=గోవులయందు, సంపన్నమ్=సంపత్తి, విద్యతే=ఉన్నది. జ్ఞాతితః=జ్ఞాతివలన, భయమ్=భయము, విద్యతే=ఉన్నది. స్త్రీషు=స్త్రీలలో, చాపల్యమ్=చపలత్వము, విద్యతే=ఉన్నది. బ్రాహ్మణే=బ్రాహ్మణునియందు, తపః=తపస్సు, విద్యతే=ఉన్నది.

తా. గోవులలో సంపద ఉన్నది. జ్ఞాతులనుండి భయ మున్నది. స్త్రీలలో చాపల్యము ఉన్నది. బ్రాహ్మణునియందు తపస్సు ఉన్నది. 9

మూ. తతో నేష్టమిదం సౌమ్య యదహం లోకసత్కృతః,
ఐశ్వర్యమభిజాతశ్చ రిపూణాం మూర్ధ్ని చ స్థితః. 10

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! తతః=ఆ కారణమువలన, అహమ్=నేను, లోకసత్కృతః=లోకములయందు పూజింపబడినవాడను; ఐశ్వర్యమ్=అధికారమును

అభిజాతః చ=పొందినాను; రిపూణామ్=శత్రువులయొక్క, మూర్ధ్ని=శిరస్సునందు, స్థితః చ=ఉన్నాను; ఇతి యత్=అనునది ఏది గలదో, ఇదమ్=ఇది, న ఇష్టమ్=(నీకు) ఇష్టము కాదు.

తా. సౌమ్యుడా ! అందుచేతనే నేను ఈ విధముగా లోకములలో గౌరవింపబడుటను, ఐశ్వర్యసంపన్నుడను అగుటను, శత్రువులను అణగద్రొక్కి ఉండుటను నీవు చూడలేకున్నావు. 10

మూ. యథా పుష్కరపత్రేషు పతితాస్తోయబిన్దవః,
న శ్లేషమభిగచ్ఛన్తి తథానార్యేషు సౌహృదమ్. 11

ప్ర. అ. పుష్కరపత్రేషు=తామరాకులయందు, పతితాః=పడిన, తోయబిన్దవః= జలబిందువులు, యథా=ఎట్లు, శ్లేషమ్=సంబంధమును, న అభిగచ్ఛన్తి=పొందవో, అనార్యేషు=అనార్యులయందు, సౌహృదమ్=స్నేహము, తథా=అట్లే.

తా. తామరాకుమీద పడిన జలబిందువులు ఏ విధముగా ఆకులతో దగ్గరగా కలియవో, చెడ్డవారితో స్నేహము కూడ అట్లే. 11

మూ. యథా శరది మేఘానాం సిఞ్చతామపి గర్జతామ్,
న భవత్యమ్బుసంక్లేదస్తథానార్యేషు సౌహృదమ్. 12

ప్ర. అ. శరది=శరత్కాలమునందు, గర్జతామపి=గర్జించుచున్నను, సిఞ్చతామ్=వర్షించు, మేఘానామ్=మేఘములయొక్క, అమ్బుసంక్లేదః=నీటితో తడుపుట, యథా=ఎట్లు, న భవతి=కాదో, అనార్యేషు=చెడ్డవారియందు, సౌహృదమ్=స్నేహము,తథా=అట్లే.

తా. శరత్కాలమునందు మేఘములు ఎంత గర్జించినను అవి వర్షించగా జలముతో తడుపుట (అనగా అవి వర్షించుట, జలముచేత భూమి తడియుట అనునవి) ఎట్లు జరుగదో చెడ్డవారితో స్నేహము కూడ అట్టిదే.12

మూ. యథా మధుకరస్తర్షాద్రసం విన్దన్న తిష్ఠతి,
తథా త్వమపి తత్రైవ తథానార్యేషు సౌహృదమ్. 13

ప్ర. అ. యథా=ఎట్లు, రసమ్=రసమును, విన్దన్=పొందుచున్న, మధుకరః=తుమ్మెద, తర్షాత్=ఆసక్తి వలన, న తిష్ఠతి=ఉండదో, త్వమపి=నీవు కూడ, తథా= అట్లు, తత్రైవ=రామునియందే ఉన్నావు. అనార్యేషు=చెడ్డవారియందు, సౌహృదమ్=స్నేహము, తథా=అట్లే.

తా. మకరందమును త్రాగుచున్నను తుమ్మెద ఆ పుష్పమునందు

నిలవక, ఇంకను కావలె నను ఆసక్తివలన మరొక పుష్పము వద్దకు పోవును. నీవును అట్లే శత్రుపక్షము వహించుచున్నావు. అనార్యులతో స్నేహము ఇట్లే ఉండును. 13

మూ. యథా మధుకరస్తర్షాత్కాశపుష్పం పిబన్నపి,
రసమత్ర న విన్దేత తథానార్యేషు సౌహృదమ్. 14

ప్ర. అ. మధుకరః=తుమ్మెద, తర్షాత్=ఆసక్తివలన, కాశపుష్పమ్=రెల్లు పూవును, పిబన్నపి=త్రాగుచున్నను, అత్ర=దీనియందు, రసమ్=రసమును, యథా=ఎట్లు, న విన్దేత=పొందదో, అనార్యేషు=అనార్యులయందు, సౌహృదమ్=స్నేహము, తథా= అట్లే.

తా. తుమ్మెద అత్యాసక్తితో రెల్లుపూవుపై వాలి మకరందమును త్రాగ ప్రయత్నించినా దానికి రసమేమీ ఎట్లు లభించదో అనార్యులతో స్నేహము కూడ అట్లే ఉండును. 14

మూ. యథా పూర్వం గజః స్నాత్వా గృహ్య హస్తేన వై రజః,
దూషయత్యాత్మనో దేహం తథానార్యేషు సౌహృదమ్. 15

ప్ర.అ. గజః=ఏనుగు, పూర్వమ్=ముందు, స్నాత్వా=స్నానముచేసి, హస్తేన=తొండముతో, రజః=పరాగమును, గృహ్య=గ్రహించి, ఆత్మనః=తనయొక్క, దేహమ్=దేహమును, యథా=ఎట్లు, దూషయతి=దూషించునో, అనార్యేషు=చెడ్డ వారియందు, సౌహృదమ్=స్నేహము, తథా=అట్లే.

తా. ఏనుగు ముందు స్నానము చేసి పైకి వచ్చి తొండముతో బూడిద తీసికొని తన శరీరము మీద చల్లుకొనును. ఆ గజము చేసిన స్నానము ఎట్లు నిష్ఫలమో అనార్యులతో స్నేహము కూడ అట్లే నిష్ఫలము. 15

మూ. యోఽన్యస్త్వేవంవిధం బ్రూయాద్వాక్యమేతన్నిశాచర,
అస్మిన్ముహూర్తే న భవేత్త్వాం తు ధిక్కులపాంసన. 16

ప్ర. అ. నిశాచర=రాక్షసుడా ! అన్యః=ఇతరుడైన, యః=ఎవడు, ఏవంవి ధమ్=ఈ విధముగా, ఏతత్=ఈ, వాక్యమ్=వాక్యమును, బ్రూయాత్=పలుకునో, వాడు, అస్మిన్=ఈ, ముహూర్తే=ముహూర్తమునందు, న భవేత్=ఉండెడివాడు కాదు. కులపాంసన=కులమును చెరచినవాడా! త్వాం తు=నిన్ను గూర్చి, ధిక్=నింద అగుగాక.

తా. ఓ ! రాక్షసుడా ! మరొకడెవ్వడైనా ఈ విధముగా మాటలాడి ఉన్నచో ఈ ముహూర్తమునందే వానిని లేకుండ చేసెడివాడను. ఛీ ! కులమును చెరచినవాడా ! 16

మూ. ఇత్యుక్తః పరుషం వాక్యం న్యాయవాదీ విభీషణః,
ఉత్పపాత గదాపాణిశ్చతుర్భిః సహ రాక్షసైః. 17

ప్ర.అ. ఇతి=ఇట్లు, పరుషమ్=పరుషమైన, వాక్యమ్=వాక్యమును, ఉక్తః=పల కబడిన, న్యాయవాదీ=న్యాయమును పలుకు, విభీషణః=విభీషణుడు, గదాపాణిః=గద హస్తమునందు కలవాడై, చతుర్భిః=నలుగురు, రాక్షసైః సహ=రాక్షసులతో కూడ, ఉత్పపాత=(ఆకాశములోనికి) ఎగిరెను.

తా. రావణుడు ఈ విధముగా పరుషవాక్యములు పలుకగా, న్యాయమునే పలుకు స్వభావము గల విభీషణుడు గద ధరించి ఆకాశములోనికి ఎగిరెను. ఆతనితో నలుగురు రాక్షసులు కూడ ఎగిరిరి. 17

మూ. అబ్రవీచ్చ తదా వాక్యం జాతక్రోధో విభీషణః,
అన్తరిక్షగతః శ్రీమాన్ భ్రాతరం రాక్షసాధిపమ్. 18

ప్ర. అ. జాతక్రోధః=పుట్టిన క్రోధము గల, శ్రీమాన్=శ్రీమంతుడైన, విభీషణః=విభీషణుడు, అన్తరిక్షగతః=ఆకాశమును పొందినవాడై, తదా=అప్పుడు, భ్రాతరమ్=సోదరుడైన, రాక్షసాధిపమ్=రాక్షసరాజును గూర్చి, అబ్రవీచ్చ=పలికెను కూడ.

తా. అప్పుడు కోపించిన శ్రీమంతుడైన విభీషణుడు ఆకాశములో నిలచి సోదరుడైన రావణునితో ఇట్లు పలికెను. 18

మూ. స త్వం భ్రాతాపి మే రాజన్ బ్రూహి మాం యద్యదిచ్ఛసి,
జ్యేష్ఠో మాన్యః పితృసమో న చ ధర్మపథే స్థితః. 19
ఇదం హి పరుషం వాక్యం న క్షమామ్యగ్రజస్య తే.

ప్ర. అ. రాజన్=రాజా ! సః త్వమ్=అట్టి నీవు, మే=నాకు, భ్రాతా=సోదరుడవు, అపి=అయి ఉన్నావు. యద్యత్=ఏమేమి, ఇచ్ఛసి=కోరుచున్నావో, దానిని, మామ్=నన్ను గూర్చి, బ్రూహి=పలుకుము. జ్యేష్ఠః=అన్నగారు, పితృసమః=తండ్రితో సమానుడు. ధర్మపథే=ధర్మమార్గమునందు, న చ స్థితః= లేకపోయినను, మాన్యః=గౌరవించదగినవాడు. అగ్రజస్య=అన్నవే అయినను, తే=నీయొక్క, ఇదమ్=ఈ, పరుషమ్=పరుషమైన, వాక్యం తు=వాక్యమునైతే, న క్షమామి=సహించను.

తా. రాజా ! నీవు నా అన్నవు. నీ కిష్టము వచ్చినట్లు అనుము. అన్నగారు తండ్రివంటివాడు. ధర్మమార్గములో లేకున్నా గౌరవింపవలసినవాడే. కాని, నీవు అన్నవే అయినా, ఈ పరుషవాక్యములను సహించజాలను. 19

మూ. సునీతం హితకామేన వాక్యముక్తం దశానన, 20
న గృహ్ణన్త్యకృతాత్మానః కాలస్య వశమాగతాః.

ప్ర.అ. దశానన=రావణా ! కాలస్య=కాలమునకు, వశమ్=వశమును, ఆగతాః=పొందిన, అకృతాత్మానః=శిక్షితముకాని మనస్సు కలవారు, హితకామేన=హితమునందు కోరిక గలవానిచేత, ఉక్తమ్=పలకబడిన, సునీతమ్=బాగుగా నిశ్చయింపబడిన, హితమ్=హితమైన, వాక్యమ్=వాక్యమును, న గృహ్ణన్తి=గ్రహించరు.

తా. రావణా ! మనస్సును అదుపులో ఉంచుకొననివాళ్లు కాలమునకు లొంగిపోయినవారై, హితమును కోరి, బాగా నిర్ణయించి చెప్పిన మాటలు వినరు.

మూ. సులభాః పురుషా రాజన్ సతతం ప్రియవాదినః, 21
అప్రియస్య చ పథ్యస్య వక్తా శ్రోతా చ దుర్లభః.

ప్ర. అ. రాజన్=రాజా ! సతతమ్=ఎల్లప్పుడూ, ప్రియవాదినః=ఇష్టమైన మాటలు పలుకు, పురుషాః=పురుషులు, సులభాః=సులభులు. అప్రియస్య=ప్రియము కాని, పథ్యస్య=హితమునకు(ను), వక్తా=చెప్పువాడు, శ్రోతా చ=వినేవాడు కూడ, దుర్లభః=దుర్లభుడు.

తా. రాజా ! ఎల్లప్పుడూ ఇష్టమైన మాటలే చెప్పే పురుషులు అనాయాసముగా లభించుదురు. కాని, ప్రియము కాకపోయినను హితమైన (భవిష్యత్తులో సత్ఫలితమును ఇచ్చే) మాటలు చెప్పేవారు అరుదు. అట్టివారు ఉన్నను వినేవారు అరుదు. 21

మూ. బద్ధం కాలస్య పాశేన సర్వభూతాపహారిణః, 22
న నశ్యన్తముపేక్షే త్వాం ప్రదీప్తం శరణం యథా.

ప్ర. అ. సర్వభూతాపహారిణః=సకలప్రాణులను అపహరించు, కాలస్య=కాలునియొక్క, పాశేన=పాశముచేత, బద్ధమ్=కట్టబడిన, నశ్యన్తమ్=నశించుచున్న, త్వామ్=నిన్ను, ప్రదీప్తమ్=మండిపోవుచున్న, శరణం యథా=గృహమును వలె, న ఉపేక్షే=ఉపేక్షించజాలను.

తా. సకలప్రాణులను సంహరించే కాలుని పాశములచే కట్టబడి నీవు నశించి పోవుచుండగా, మండిపోవుచున్న ఇంటిని ఎట్లు ఉపేక్షించజాలనో అట్లే ఉపేక్షించజాలను. 22

మూ. దీప్తపావకసంకాశైః శితైః కాఞ్చనభూషణైః, 23
న త్వామిచ్ఛామ్యహం ద్రష్టుం రామేణ నిహతం శరైః.

కాఞ్చనభూషణైః=బంగారము అలంకారముగా గలవీ అయిన, శితైః=వాడియైన, శరైః=బాణములచేత, రామేణ=రామునిచేత, నిహతమ్=చంపబడిన, త్వామ్=నిన్ను, ద్రష్టుమ్=చూచుటకు, న ఇచ్ఛామి=కోరను.

తా. రాముడు నిన్ను మండుచున్న అగ్నివలె ఉన్న, బంగారు అలంకారములు గల వాడియైన బాణములతో చంపుచుండగా చూడజాలను.23

మూ. శూరాశ్చ బలవన్తశ్చ కృతాస్త్రాశ్చ నరా రణే, 24
కాలాభిపన్నాః సీదన్తి యథా వాలుకసేతవః.

ప్ర. అ. శూరాః=శూరులు, బలవన్తశ్చ=బలవంతులు, కృతాస్త్రాశ్చ=నేర్వబడిన అస్త్రములు కలవారు అయిన, నరాః=నరులు, కాలాభిపన్నాః=కాలముచేత ఆక్రమింపబడినవారై, వాలుకసేతవః యథా=ఇసుకతో కట్టిన ఆనకట్టలు వలె, సీదన్తి=నశింతురు.

తా. శూరులు, బలవంతులు, అస్త్రనిపుణులు అయిన నరులు కూడ కాలము వచ్చినప్పుడు, ఇసుకతో కట్టిన ఆనకట్టలవలె, యుద్ధములో నశింతురు.24

మూ. తన్మర్షయతు యచ్చోక్తం గురుత్వాద్ధితమిచ్ఛతా, 25
ఆత్మానం సర్వథా రక్ష పురీం చేమాం సరాక్షసామ్,
స్వస్తి తేఽస్తు గమిష్యామి సుఖీ భవ మయా వినా. 26

ప్ర. అ. గురుత్వాత్=అన్న నగుటవలన, హితమ్=హితమును, ఇచ్ఛతా=కోరుచున్న నాచేత, యత్=ఏది, ఉక్తమ్=పలకబడినదో, తత్=దానిని, మర్షయతు=సహించెదవుగాక. ఆత్మానమ్=తనను, సరాక్షసామ్=రాక్షసులతో కూడిన, ఇమామ్=ఈ, పురీం చ=పట్టణమును, సర్వథా=అన్ని విధములా, రక్ష=రక్షించుకొనుము. తే =నీకు, స్వస్తి=మంగళము, అస్తు=అగుగాక. గమిష్యామి=వెళ్లెదను. మయా వినా=నేను లేకుండగా, సుఖీ=సుఖవంతుడవు, భవ=అగుము.

తా. నీవు అన్నవగుటచే నీ హితమును కోరి నేను చెప్పిన మాటలు క్షమింపుము. నిన్ను, రాక్షసులను, ఈ నగరమును అన్ని విధాలా రక్షించుకొనుము. నీకు క్షేమమగుగాక. నేను వెళ్లిపోవుచున్నాను. నేను లేకుండా సుఖముగా ఉండుము. 25, 26

మూ. నివార్యమాణస్య మయా హితైషిణా
న రోచతే తే వచనం నిశాచర,
పరీతకాలే హి గతాయుషో నరా
హితం న గృహ్ణన్తి సుహృద్భిరీరితమ్. 27

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే షోడశః సర్గః.

ప్ర. అ. నిశాచర=రాక్షసుడా ! హితైషిణా=హితమును కోరుచున్న, మయా=నాచేత, నివార్యమాణస్య=నివారించబడుచున్న, తే=నీకు, వచనమ్=నా వచనము, న రోచతే=ఇష్టమగుటలేదు. పరీతకాలే=విపరీతకాలమునందు, గతాయుషః=పోయిన ఆయుర్దాయము గల, నరాః=నరులు, సుహృద్భిః= స్నేహితులచేత, ఈరితమ్=పలకబడిన, హితమ్=హితమును, న గృహ్ణన్తి హి= గ్రహించరు కదా !

తా. రావణా ! నీ హితమును కోరి నేను చెప్పిన మాటలు నీకు నచ్చుటలేదు. విపరీతకాలమునందు, ఆయువు మూడిన నరులు మిత్రులు చెప్పిన హితమును అంగీకరించరు. 27

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో పదునారవసర్గ సమాప్తము.

అథ సప్తదశః సర్గః

[విభీషణుడు రాముణ్ణి ఆశ్రయించుటకు వెళ్లుట; ఆతనికి ఆశ్రయము ఇచ్చు విషయమును గూర్చి రాముడు మంత్రులతో ఆలోచించుట]

మూ. ఇత్యుక్త్వా పరుషం వాక్యం రావణం రావణానుజః,
ఆజగామ ముహూర్తేన యత్ర రామః సలక్ష్మణః. 1

ప్ర.అ. రావణానుజః=విభీషణుడు, రావణమ్=రావణుని గూర్చి, ఇతి=ఇట్లు, పరుషమ్=పరుషమైన, వాక్యమ్=వాక్యమును, ఉక్త్వా=పలికి, సలక్ష్మణః=లక్ష్మణునితో కూడిన, రామః=రాముడు, యత్ర=ఎక్కడ ఉన్నాడో అక్కడికి, ముహూర్తేన=ముహూర్తకాలములో, ఆజగామ=వచ్చెను.

తా. విభీషణుడు రావణునితో ఇట్లు పరుషములైన మాటలు పలికి ముహూర్తకాలములో, లక్ష్మణసహితుడైన రాము డున్న చోటికి వచ్చెను. 1

మూ. తం మేరుశిఖరాకారం దీప్తామివ శతహ్రదామ్,
గగనస్థం మహీస్థాస్తే దదృశు ర్వానరాధిపాః. 2

ప్ర.అ. మహీస్థాః=భూమిపై ఉన్న, తే=ఆ, వానరాధిపాః=వానరనాయకులు, మేరుశిఖరాకారమ్=మేరుపర్వతశిఖరమువంటి ఆకారము గలవాడు, దీప్తామ్=ప్రజ్వరించుచున్న, శతహ్రదామ్ ఇవ=మెరుపువలె ఉన్నవాడు అయిన, గగనస్థమ్=ఆకాశమునందున్న, తమ్=ఆతనిని, దదృశుః=చూచిరి.

తా. మేరుశిఖరము వలె, ప్రకాశించుచున్న మెరుపువలె ఆకాశములో ఉన్న ఆ విభీషణుని నేలమీద ఉన్న వానరనాయకులు చూచిరి. 2

మూ. తే చాప్యనుచరాస్తస్య చత్వారో భీమవిక్రమాః,
తేఽపి వర్మాయుధోపేతా భూషణోత్తమభూషితాః. 3

ప్ర.అ. తస్య=ఆతనియొక్క, భీమవిక్రమాః=భయంకరమైన పరాక్రమము గల, చత్వారః=నలుగురు, తే=ఆ, అనుచరాః అపి=అనుచరులు కూడ, ఉండిరి. తేపి= వారుకూడ, వర్మాయుధోపేతాః=కవచములతోను ఆయుధములతోను కూడినవారు. భూషణోత్తమభూషితాః=శ్రేష్ఠములైన అలంకారములచేత అలంకరించబడినవారు.

తా. భయంకరమైన పరాక్రమము గల ఆతని నలుగురు అనుచరులు కూడ కవచములను ఆయుధములను ధరించి, ఉత్తమభూషణములను అలంకరించుకొని ఉండిరి. 3

మూ. స చ మేఘాచలప్రఖ్యో వజ్రాయుధసమప్రభః,
వరాయుధధరో వీరో దివ్యాభరణభూషితః. 4

ప్ర. అ. మేఘాచలప్రఖ్యః=మేఘము వలె పర్వతము వలె ఉన్న, వజ్రాయుధసమప్రభః= వజ్రాయుధముతో సమానమైన కాంతి గల, వీరః=వీరుడైన, స చ=ఆతడు కూడ, వరాయుధధరః=శ్రేష్ఠములైన ఆయుధములను ధరించినవాడై, దివ్యాభరణభూషితః=దివ్యములైన ఆభరణములచేత అలంకృతుడై ఉండెను.

తా. మేఘముతోను పర్వతముతోను సమానుడు, వజ్రాయుధము వంటి కాంతి గలవాడు అయిన, వీరుడైన ఆ విభీషణుడు కూడ శ్రేష్ఠములైన ఆయుధములు ధరించి దివ్యాభరణములచేత అలంకృతుడై ఉండెను. 4

మూ. తమాత్మపఞ్చమం దృష్ట్వా సుగ్రీవో వానరాధిపః,
వానరైః సహ దుర్ధర్షశ్చిన్తయామాస వీర్యవాన్. 5

ప్ర. అ. దుర్ధర్షః=ఎదిరింప శక్యము కానివాడు, వీర్యవాన్=పరాక్రమవంతుడు, వానరాధిపః=వానరప్రభువూ అయిన, సుగ్రీవః=సుగ్రీవుడు, ఆత్మపఞ్చమమ్=తాను ఐదవవాడుగా గల, తమ్=ఆతనిని, దృష్ట్వా=చూచి, వానరైః సహ=వానరులతో కూడ, చిన్తయామాస=ఆలోచించెను.

తా. ఎదిరింప శక్యము కానివాడు, వానరప్రభువు, పరాక్రమవంతుడు అయిన సుగ్రీవుడు, నలుగురు రాక్షసులతో కలిసి వచ్చుటచే తాను ఐదవవాడుగా ఉన్న ఆ విభీషణుని చూచి (విభీషణుణ్ణి ఆ నలుగురు రాక్షసులను చూచి)వానరులతో ఆలోచించెను. 5

మూ. చిన్తయిత్వా ముహూర్తం తు వానరాంస్తానువాచ హ,
హనుమత్ప్రముఖాన్ సర్వానిదం వచనముత్తమమ్. 6

ప్ర. అ. ముహూర్తమ్=ముహూర్తకాలమును, చిన్తయిత్వా=ఆలోచించి, హనుమత్ప్రముఖాన్=హనుమంతుడు మొదలైన, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన, వానరాన్= వానరులను గూర్చి, ఉత్తమమ్=ఉత్తమమైన, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, ఉవాచ హ=పలికెను.

తా. ఆతడు ముహూర్తకాలము ఆలోచించి, హనుమంతుడు మొదలైన ఆ వానరు లందరితో ఈ విధముగా ఉత్తమమైన వచనము పలికెను. 6

మూ. ఏష సర్వాయుధోపేతశ్చతుర్భిః సహ రాక్షసైః,
రాక్షసోఽభ్యేతి పశ్యధ్వమస్మాన్ హన్తుం న సంశయః. 7

ఏషః రాక్షసః=ఈ రాక్షసుడు, చతుర్భిః రాక్షసైః సహ=నలుగురు రాక్షసులతో కూడ, అభ్యేతి=వచ్చుచున్నాడు; పశ్యధ్వమ్=చూడుడు. అస్మాన్=మనలను, హన్తుమ్=చంపుటకే వచ్చుచున్నాడు. సంశయః=సంశయము, న=లేదు.

తా. ఈ రాక్షసు డెవడో అన్ని ఆయుధములు ధరించి, నలుగురు రాక్షసులతో కూడ వచ్చుచున్నాడు; చూడుడు. మనలను చంపుటకే వచ్చుచున్నాడు. సందేహము లేదు. 7

మూ. సుగ్రీవస్య వచః శ్రుత్వా సర్వే తే వానరోత్తమాః,
శాలానుద్యమ్య శైలాంశ్చ ఇదం వచనమబ్రువన్. 8

ప్ర. అ. సర్వే=సమస్తమైన, తే=ఆ, వానరోత్తమాః=వానరశ్రేష్ఠులు, సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, శాలాన్=శా(సా)ల వృక్షములను, శైలాంశ్చ=పర్వతములను, ఉద్యమ్య=ఎత్తి, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రువన్=పలికిరి.

తా. ఆ వానరోత్తము లందరూ సుగ్రీవుని మాటలు విని, మద్దిచెట్లను, పర్వతములను ఎత్తి ఇట్లు పలికిరి. 8

మూ. శీఘ్రం వ్యాదిశ నో రాజన్ వధాయైషాం దురాత్మనామ్,
నిపతన్తి హతా యావద్ధరణ్యామల్పచేతనాః. 9

ప్ర. అ. రాజన్=రాజా ! దురాత్మనామ్=దురాత్ములైన, ఏషామ్=వీరియొక్క, వధాయ=వధకొరకు, శీఘ్రమ్=శీఘ్రముగా, వ్యాదిశ=ఆజ్ఞాపించుము. అల్పచేతనాః=అల్పమైన బుద్ధి గల వీళ్ళు, హతాః=చంపబడినవారై, ధరణ్యామ్=నేలమీద, నిపతన్తి యావత్=పడగలరు.

తా. రాజా ! ఈ దురాత్ములను చంపుటకు వెంటనే మాకు ఆజ్ఞ ఇమ్ము. ఈ మందబుద్ధులు మాచే చంపబడినవారై నేలమీద పడగలరు. 9

మూ. తేషాం సంభాషమాణానామన్యోన్యం స విభీషణః,
ఉత్తరం తీరమాసాద్య ఖస్థ ఏవ వ్యతిష్ఠత. 10

ప్ర. అ. సః విభీషణః=ఆ విభీషణుడు, ఉత్తరమ్=అవతలిదైన, తీరమ్=తీరమును, ఆసాద్య=పొంది, తేషామ్=ఆ వానరులు, అన్యోన్యమ్=పరస్పరము, సంభాషమాణానామ్=మాటలాడుకొనుచుండగా, ఖస్థః ఏవ=ఖస్థుడగుచునే, వ్యతిష్ఠత=ఉండెను.

తా. సముద్రము అవతలి ఒడ్డు చేరిన విభీషణుడు ఆ వానరులు పరస్పరము మాటలాడుకొనుచుండగా, కంగారుపడకుండ ఆకాశమునందు నిలచి

ఉండెను. 10

మూ. స ఉవాచ మహాప్రాజ్ఞః స్వరేణ మహతా మహాన్,
సుగ్రీవం తాంశ్చ సంప్రేక్ష్య ఖస్థ ఏవ విభీషణః. 11

ప్ర. అ. మహాప్రాజ్ఞః=గొప్ప బుద్ధిమంతుడు, మహాన్=గొప్పవాడు అయిన, సః విభీషణః=ఆ విభీషణుడు, సుగ్రీవమ్=సుగ్రీవుని, తాంశ్చ=ఆ వానరులను, సంప్రేక్ష్య=చూచి, ఖస్థః ఏవ=ఆకాశమునందే ఉన్నవాడై, మహతా=గొప్పదైన, స్వరేణ=స్వరముతో, ఉవాచ=పలికెను.

తా. మహాబుద్ధిమంతుడు, గొప్పవాడు అయిన ఆ విభీషణుడు సుగ్రీవుణ్ణీ, ఆ వానరులను చూచి, ఆకాశమునందే నిలచి, పెద్ద కంఠస్వరముతో ఇట్లనెను.

మూ. రావణో నామ దుర్వృత్తో రాక్షసో రాక్షసేశ్వరః,
తస్యాహమనుజో భ్రాతా విభీషణ ఇతి శ్రుతః. 12

ప్ర. అ. రావణో నామ=రావణు డను పేరు గల, దుర్వృత్తః=చెడ్డ నడవడిక గల, రాక్షసేశ్వరః=రాక్షసప్రభువైన, రాక్షసః=రాక్షసుడు ఉన్నాడు. అహమ్=నేను, తస్య=అతనియొక్క, అనుజః భ్రాతా=తమ్ముడను; విభీషణః ఇతి=విభీషణుడు అని, శ్రుతః=ప్రసిద్ధుడను.

తా. రాక్షసులకు ప్రభువు, చెడ్డ నడవడిక గలవాడు అయిన రావణు డను రాక్షసు డున్నాడు. విభీషణు డను పేరు గల నేను వాని తమ్ముడను.12

మూ. తేన సీతా జనస్థానాద్ధృతా హత్వా జటాయుషమ్,
రుద్ధా చ వివశా దీనా రాక్షసీభిః సురక్షితా. 13

ప్ర. అ. తేన=వానిచేత, జటాయుషమ్=జటాయువును, హత్వా=చంపి, సీతా= సీత, జనస్థానాత్=జనస్థానమునుండి, హృతా=హరింపబడినది. రుద్ధా=బంధింపబడినదై, వివశా=వివశురాలై, (తన అధీనములో లేనిదై), దీనా=దీనురాలైన ఆమె, రాక్షసీభిః=రాక్షసస్త్రీలచేత, సురక్షితా=బాగుగా రక్షింపబడినది.

తా. అతడు జటాయువును చంపి సీతను జనస్థానమునుండి తీసికొనివచ్చి, వివశురాలై, దీనురాలై ఉన్న ఆమెను బంధించినాడు. ఆమెను రాక్షసస్త్రీలు రక్షించుచున్నారు. 13

మూ. తమహం హేతుభిర్వాక్యైర్వివిధైశ్చ వ్యదర్శయమ్,
సాధు నిర్యాత్యతాం సీతా రామాయేతి పునః పునః. 14

ప్ర. అ. సీతా=సీత, సాధు=బాగుగా, రామాయ=రామునకు, నిర్యాత్యతామ్=తిరిగి ఇచ్చివేయబడుగాక, ఇతి=అని, పునః పునః=మాటిమాటికి, తమ్=అతనిని, అహమ్=నేను, హేతుభిః=యుక్తులచేతను, వివిధైః=అనేకవిధములైన, వాక్యైః=వాక్యములచేతను, పునః పునః=మాటిమాటికి, న్యదర్శయమ్=బోధించితిని.

తా. సీతను చక్కగా రామునకు ఇచ్చివేయు మని నేను యుక్తియుక్తములైన మాటలు అనేకవిధముల చెప్పి, మాటిమాటికి అతనికి బోధించితిని. 14

మూ. స చ న ప్రతిజగ్రాహ రావణః కాలచోదితః,
ఉచ్యమానం హితం వాక్యం విపరీత ఇవౌషధమ్. 15

ప్ర. అ. సః రావణః=ఆ రావణుడు, కాలచోదితః=కాలముచేత ప్రేరేపింపబడినవాడై, ఉచ్యమానమ్=చెప్పబడుచున్న, హితమ్=హితమైన, వాక్యమ్=వాక్యమును, విపరీతః= విపరీతబుద్ధి కలవాడు, ఔషధమ్ ఇవ=ఔషధమును వలె, న ప్రతిజగ్రాహ=స్వీకరించలేదు.

తా. ఆ రావణుడు కాలముచేత ప్రేరేపించబడుటచే, నేను చెప్పిన హితవాక్యమును, ఆయుస్సు మూడిన విపరీతబుద్ధి గలవాడు ఔషధమును వలె, అంగీకరించలేదు. 15

మూ. సోఽహం పరుషితస్తేన దాసవచ్చావమానితః,
త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ రాఘవం శరణం గతః. 16

ప్ర. అ. తేన=వానిచేత, పరుషితః=పరుషముగా మాటలాడబడినవాడనై, దాసవత్= దాసుడు వలె, అవమానితః=అవమానించబడిన, సః అహమ్=అట్టి నేను, పుత్రాంశ్చ= పుత్రులను, దారాంశ్చ=భార్యను, త్యక్త్వా=విడచి, రాఘవమ్=రాముణ్ణి, శరణం గతః=శరణు పొందినాను.

తా. అతడు పరుషవాక్యములు పలికి నన్ను బానిసను అవమానించినట్లు అవమానించినాడు. అందుచేత నేను భార్యాపుత్రాదులను విడచి వచ్చి రాముణ్ణి శరణు పొందుచున్నాను. 16

మూ. నివేదయత మాం క్షిప్రం రాఘవాయ మహాత్మనే,
సర్వలోకశరణ్యాయ విభీషణముపస్థితమ్. 17

ప్ర. అ. మహాత్మనే=మహాత్ముడు, సర్వలోకశరణ్యాయ=సకలలోకములకు రక్షకుడు అయిన, రాఘవాయ=రామునకు, విభీషణమ్=విభీషణు డను పేరుగల, మామ్=నన్ను, ఉపస్థితమ్=వచ్చినవానినిగా, క్షిప్రమ్=శీఘ్రముగా, నివేదయత=తెలుపుడు.

తా. విభీషణు డను పేరు గల నేను వచ్చినట్లుగా మహాత్ముడు, సకలలోకములను రక్షించువాడు అయిన రామునకు శీఘ్రముగా తెలుపుడు. 17

మూ. ఏతత్తు వచనం శ్రుత్వా సుగ్రీవో లఘువిక్రమః,
లక్ష్మణస్యాగ్రతో రామం సంరబ్ధమిదమబ్రవీత్. 18

ప్ర. అ. లఘువిక్రమః=శీఘ్రమైన పరాక్రమము గల, సుగ్రీవః=సుగ్రీవుడు, ఏతత్=ఈ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, అగ్రతః=ఎదుట, రామమ్=రాముని గూర్చి, సంరబ్ధతరమ్=ఎక్కువ తొందరగా, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. శీఘ్రమైన పరాక్రమము గల సుగ్రీవుడు ఈ మాటలు విని, లక్ష్మణుని సమక్షమునందు రామునితో, చాల కంగారుగా ఇట్లు పలికెను. 18

మూ. ప్రవిష్టః శత్రుసైన్యం హి ప్రాప్తః శత్రురతర్కితః,
నిహన్యాదన్తరం లబ్ధ్వా ఉలూకో వాయసానివ. 19

ప్ర. అ. అతర్కితః=ఊహించబడనివాడై, ప్రాప్తః=వచ్చిన, శత్రుసైన్యమ్=శత్రుసైన్యమును, ప్రాప్తః=పొందిన, శత్రుః=శత్రువు, అన్తరమ్=అవకాశమును, లబ్ధ్వా=పొంది, ఉలూకః=గుడ్లగూబ, వాయసానివ=కాకులను వలె, నిహన్యాత్=చంపును.

తా. ఊహించకుండగా వచ్చి శత్రుసైన్యములో ప్రవేశించిన శత్రువు, అవకాశము దొరకగానే గుడ్లగూబ కాకులను చంపి నట్లు చంపివేయును. 19

మూ. మన్త్రే వ్యూహే నయే చారే యుక్తో భవితుమర్హసి,
వానరాణాం చ భద్రం తే పరేషాం చ పరంతప. 20

ప్ర. అ. పరంతప=శత్రుసంహారకుడా ! వానరాణాం చ=వానరులయొక్క, పరేషాం చ= శత్రువులయొక్క, మంత్రే=ఆలోచనయందు, వ్యూహే=వ్యూహమునందు, నయే=నీతియందు, చారే=గూఢచారి(రుల)యందు, యుక్తః=సావధానచిత్తుడవుగా, భవితుమ్=అగుటకు, అర్హసి=తగి ఉన్నావు. తే=నీకు, భద్రమ్=మంగళమగుగాక.

తా. ఓ ! శత్రువినాశకా ! వానరులకు లాభకరమైన మంత్రమునందు, వ్యూహమునందు, నీతియందు, గూఢచారిప్రయోగమునందు సావధానచిత్తుడవై, పరులు ప్రయోగించు మంత్ర - వ్యూహ - నీతి - గూఢచారి ప్రయోగాదులయందు కూడ అప్రమత్తుడవై ఉండుము. నీకు భద్రము కలుగుగాక. 20

మూ. అన్తర్ధానగతా హ్యేతే రాక్షసాః కామరూపిణః,
శూరాశ్చ నికృతిజ్ఞాశ్చ తేషాం జాతు న విశ్వసేత్. 21

ప్ర. అ. ఏతే రాక్షసాః=ఈ రాక్షసులు, కామరూపిణః=స్వేచ్ఛానుసారము రూపములు గలవారు. అన్తర్ధానగతాః=అంతర్ధానము పొందగలవారు, శూరాః=శూరులు, నికృతిజ్ఞాశ్చ=కపటోపాయములు తెలిసినవారు. తేషామ్=వారికి, జాతు=ఎన్నడును, న విశ్వసేత్=విశ్వసించగూడదు.

తా. ఈ రాక్షసులు అంతర్ధానము పొందగలవారు. ఇష్టమైన రూపము ధరించ గలవారు. శూరులు. కపటోపాయములు తెలిసినవారు. వారిని ఎన్నడూ నమ్మకూడదు. 21

మూ. ప్రణిధీ రాక్షసేన్ద్రస్య రావణస్య భవేదయమ్,
అనుప్రవిశ్య సోఽస్మాసు భేదం కుర్యాన్న సంశయః. 22

ప్ర. అ. అయమ్=ఇతడు, రాక్షసేన్ద్రస్య=రాక్షసరాజైన, రావణస్య=రావణుని యొక్క, ప్రణిధిః=గూఢచారి, భవేత్=కావచ్చును. సః=అట్టి ఇతడు, అనుప్రవిశ్య=లోపల ప్రవేశించి, అస్మాసు=మనలో, భేదమ్=భేదమును, కుర్యాత్=చేయును; సంశయః=సంశయము న=లేదు.

తా. ఇతడు రాక్షసరాజైన రావణుని గూఢచారియై ఉండును. ఇతడు మన మధ్య ప్రవేశించి, మనలో భేదమును కలిగించును; సందేహము లేదు. 22

మూ. అథవా స్వయమేవైష ఛిద్రమాసాద్య బుద్ధిమాన్,
అనుప్రవిశ్య విశ్వస్తే కదాచిత్ప్రహరేదపి. 23

ప్ర. అ. అథవా=లేదా, బుద్ధిమాన్=బుద్ధిమంతుడైన, ఏషః=ఇతడు, స్వయమేవ=స్వయముగానే, ఛిద్రమ్=ఛిద్రమును, (ఏదైన లోపమును) ఆసాద్య=పొంది (తెలిసికొని), అనుప్రవిశ్య=లోనప్రవేశించి, విశ్వస్తే=విశ్వాసము చెందిన నీయందు, ప్రహరేదపి కదాచిత్= కొట్టవచ్చును కూడ.

తా. లేదా బుద్ధిమంతుడైన ఇతడే స్వయముగా మనలోని లోపములు తెలిసికొని, ప్రవేశించి, విశ్వాసముతో ఉన్న నీపైన దెబ్బ తీయవచ్చును. 23

మూ. మిత్రాటవీబలం చైవ మౌలభృత్యబలం తథా,
సర్వమేతద్బలం గ్రాహ్యం వర్జయిత్వా ద్విషద్బలమ్. 24

ప్ర. అ. మిత్రాటవీబలం చైవ=మిత్రుల సైన్యము, అడవులలో ఉండేవారి సైన్యము, తథా= మరియు, మౌలభృత్యబలమ్=మౌలమైన (అనగా వంశక్రమానుసారముగా వచ్చుచున్న) సైన్యము, తాత్కాలికముగా భృతి నిచ్చి ఏర్పాటు చేసుకొను సైన్యము, ఏతత్=ఈ, సర్వమ్=సమస్తమైన, బలమ్=సైన్యము

ద్విషద్బలమ్=శత్రుసైన్యమును, వర్జయిత్వా=విడచి, గ్రాహ్యమ్=గ్రహించదగినది.

తా. శత్రువుల సైన్యము తప్ప, మిత్రుల సైన్యమును, ఆటవికుల సైన్యమును, పరంపరాగతమైన సైన్యమును, తాత్కాలికభృతి నిర్ణయించి కూర్చుకొన్న సైన్యమును, ఈ అన్ని విధముల సైన్యమును కూడ గ్రహించవచ్చును. 24

మూ. ప్రకృత్యా రాక్షసో హ్యేష భ్రాతామిత్రస్య వై ప్రభో,
ఆగతశ్చ రిపోః సాక్షాత్కథమస్మింశ్చ విశ్వసేత్. 25

ప్ర. అ. ప్రభో=ఓ ! ప్రభూ ! ఏషః=ఇతడు, ప్రకృత్యా=స్వభావముచేత, రాక్షసో హి=రాక్షసుడు కదా ! అమిత్రస్య=శత్రువుయొక్క, భ్రాతా=సోదరుడు. సాక్షాత్= సాక్షాత్తు, రిపోః=శత్రువునుండి, ఆగతః=వచ్చినాడు. అస్మిన్=వీనియందు, కథమ్= ఎట్లు, విశ్వసేత్=విశ్వసించవలెను.

తా. ఓ ! ప్రభూ ! ఇతడు సహజముగానే రాక్షసుడు. శత్రువునకు సోదరుడు. సాక్షాత్తూ శత్రువుదగ్గరనుండి వచ్చుచున్నాడు. ఇతనిని విశ్వసించుట ఎట్లు ? 25

మూ. రావణస్యానుజో భ్రాతా విభీషణ ఇతి శ్రుతః,
చతుర్భిః సహ రక్షోభిర్భవన్తం శరణం గతః. 26

ప్ర. అ. విభీషణః ఇతి=విభీషణుడు అని, శ్రుతః=ప్రసిద్ధుడైన, రావణస్య=రావణునియొక్క, అనుజః భ్రాతా=తమ్ముడు, చతుర్భిః=నలుగురు, రక్షోభిః సహ=రాక్షసులతో కూడ, భవన్తమ్=నిన్ను, శరణమ్=శరణమును, గతః=పొందినాడు.

తా. విభీషణు డను పేరు గల రావణుని తమ్ముడు నలుగురు రాక్షసులతో కూడ వచ్చి నిన్ను శరణు పొందుచున్నాడు.

వి. కొందరు వ్యాఖ్యాతల ప్రకారము ఈ శ్లోకము "మన్త్రే వ్యూహే" ఇత్యాది శ్లోకము(20) తరువాత ఉన్నది. 26

మూ. రావణేన ప్రణిహితం తమవేహి విభీషణమ్,
తస్యాహం నిగ్రహం మన్యే క్షమం క్షమవతాం వర. 27

ప్ర. అ. క్షమవతామ్=ఓర్పు కలవారిలో, వర=శ్రేష్ఠుడా ! తమ్=ఆ, విభీషణమ్=విభీషణుని, రావణేన=రావణునిచేత, ప్రణిహితమ్=పంపబడినవానినిగా, అవేహి= తెలిసికొనుము. తస్య=వానియొక్క, నిగ్రహమ్=నిగ్రహించుటను(బంధమును) క్షమమ్=తగినదానినిగా, అహమ్=నేను, మన్యే=తలచుచున్నాను.

తా. ఓర్పు కలవారిలో శ్రేష్ఠుడైన రామా ! రావణుడే ఆ విభీషణుని

మూ. రాక్షసో జిహ్మయా బుద్ధ్యా సందిష్టోఽయ మిహాగతః,
ప్రహర్తుం మాయయా ఛన్నో విశ్వస్తే త్వయి చానఘ. 28

ప్ర.అ. అనఘ=దోషము లేనివాడా ! అయమ్=ఈ, రాక్షసః=రాక్షసుడు, జిహ్మయా=కుటిలమైన, బుద్ధ్యా=బుద్ధిచేత, సందిష్టః=పంపబడినవాడై, మాయయా=మాయచేత, ఛన్నః=కప్పబడినవాడై, విశ్వస్తే=విశ్వసించిన, త్వయి=నీయందు, ప్రహర్తుమ్=కొట్టుటకు, ఇహ=ఇక్కడికి, ఆగతః=వచ్చినాడు.

తా. దోషరహితుడవైన రామా ! కుటిలమైన ఆలోచనలతో (రావణుడు) పంపగా ఈ రాక్షసుడు, విశ్వాసము చెందిన నీయందు, మాయాబలము చేత రహస్యముగా దెబ్బతీయుటకై వచ్చినాడు. 28

మూ. వధ్యతామేష తీవ్రేణ దణ్డేన సచివైః సహ,
రావణస్య నృశంసస్య భ్రాతా హ్యేష విభీషణః. 29

ప్ర. అ. ఏషః=ఇతడు, సచివైః=సహ మంత్రులతోకూడ, తీవ్రేణ=తీవ్రమైన, దణ్డేన=దండనము చేత, వధ్యతామ్=చంపబడుగాక. ఏషః విభీషణః=ఈ విభీషణుడు, నృశంసస్య=క్రూరుడైన, రావణస్య=రావణునియొక్క, భ్రాతా హి=సోదరుడు కదా !

తా. ఈ విభీషణుడు క్రూరుడైన రావణుని సోదరుడు. అందుచే ఈతనిని, ఈతని మంత్రులను కూడ తీవ్రమైన దండన మిచ్చి చంపించివేయుము. 29

మూ. ఏవముక్త్వా తు తం రామం సంరబ్ధో వాహినీపతిః,
వాక్యజ్ఞో వాక్యకుశలం తతో మౌనముపాగమత్. 30

ప్ర. అ. వాహినీపతిః=సేనానాయకుడు, వాక్యజ్ఞః=వాక్యములను ఎరిగినవాడు అయిన సుగ్రీవుడు, సంరబ్ధః=తొందరపడుచున్నవాడై, వాక్యకుశలమ్=మాటలలో నేర్పరియైన, తం రామమ్=ఆ రాముని గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, తతః=అటుపిమ్మట, మౌనమ్=మౌనమును, ఉపాగమత్=పొందెను.

తా. ఎట్లు మాటలాడవలెనో తెలిసిన, సేనానాయకుడైన సుగ్రీవుడు, మాటలలో నేర్పరియైన ఆ రామునితో, కంగారు పడుచు ఇట్లు పలికి మౌనము వహించెను. 30

మూ. సుగ్రీవస్య తు తద్వాక్యం శ్రుత్వా రామో మహాబలః,
సమీపస్థానువాచేదం హనుమత్ప్రముఖాన్ కపీన్. 31

సుగ్రీవునియొక్క, తత్=ఆ, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, సమీపస్థాన్= సమీపమునందున్న, హనుమత్ప్రముఖాన్=హనుమంతుడు మొదలైన, కపీన్=కపులను గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. మహాబలశాలియైన రాముడు సుగ్రీవుడు పలికిన ఆ మాటలు విని, దగ్గర ఉన్న, హనుమంతుడు మొదలైన వానరులతో ఇట్లు పలికెను. 31

మూ. యదుక్తం కపిరాజేన రావణావరజం ప్రతి,
వాక్యం హేతుమదత్యర్థం భవద్భిరపి చ శ్రుతమ్. 32

ప్ర. అ. రావణావరజం ప్రతి=విభీషణుని గూర్చి, కపిరాజేన=సుగ్రీవునిచేత, అత్యర్థమ్=మిక్కిలి, హేతుమత్=హేతువులు కల, యత్=ఏ, వాక్యమ్=వాక్యము, ఉక్తమ్=పలకబడినదో అది, భవద్భిరపి=మీచేత కూడ, శ్రుతమ్=వినబడినది.

తా. విభీషణుని విషయములో సుగ్రీవుడు పలికిన, మంచి యుక్తులతో కూడిన మాటలు మీరు కూడ విన్నారు కదా ? 32

మూ. సుహృదామర్థకృచ్ఛ్రేషు యుక్తం బుద్ధిమతా సదా,
సమర్థేనోపసందేష్టుం శాశ్వతీం భూతిమిచ్ఛతా. 33

ప్ర. అ. శాశ్వతీమ్=శాశ్వతమైన, భూతిమ్=ఐశ్వర్యమును, ఇచ్ఛతా=కోరుచున్న, సమర్థేన=సమర్థుడైన, బుద్ధిమతా=బుద్ధిమంతునిచేత, సదా=ఎల్లప్పుడు, సుహృదామ్=స్నేహితులయొక్క, అర్థకృచ్ఛ్రేషు=కార్యములకు సంబంధించిన, కష్టములయందు, ఉపదేష్టుమ్=ఉపదేశించుటకు, యుక్తమ్=యుక్తము.

తా. శాశ్వతమైన అభివృద్ధిని కోరు సమర్థుడైన బుద్ధిమంతుడు, మిత్రులకు కార్యములలో కష్టము లేర్పడినప్పుడు ఉపదేశించుట యుక్తము. అందుచేత మీ మీ అభిప్రాయములను చెప్పుడు. 33

మూ. ఇత్యేవం పరిపృష్టాస్తే స్వం స్వం మతమతన్ద్రితాః,
సోపచారం తదా రామమూచుః ప్రియచికీర్షవః. 34

ప్ర. అ. తదా=అప్పుడు, ఇత్యేవమ్=ఇట్లు, పరిపృష్టాః=అడగబడిన, తే= వాళ్ళు, అతన్ద్రితాః=అలసత్వము లేనివారై, ప్రియచికీర్షవః=ప్రియమును చేయగోరుచున్నవారై, సోపచారమ్=ఉపచారపూర్వకముగా, స్వం స్వమ్=తమ తమ, మతమ్== అభిప్రాయమును, రామమ్=రాముణ్ణి గూర్చి, ఊచుః=పలికిరి.

తా. రామునిచేత ఈ విధముగా ప్రశ్నింపబడిన ఆ వానరులు అలసత్వము లేనివారై రామునకు ప్రియము చేయవలె నను కోరికతో తమ తమ అభిప్రాయములను ఉపచారపూర్వకముగా ఇట్లు చెప్పిరి. 34

మూ. అజ్ఞాతం నాస్తి తే కించిత్త్రిషు లోకేషు రాఘవ,
ఆత్మానం పూజయన్ రామ పృచ్ఛస్యస్మాన్ సుహృత్తయా. 35

ప్ర. అ. రాఘవ=రామా ! త్రిషు=మూడు, లోకేషు=లోకములయందు, తే=నీకు, అజ్ఞాతమ్=తెలియబడనిది, కిం చిత్=ఏదీ, నాస్తి=లేదు. ఆత్మానమ్=తనను, పూజయన్=పూజించుకొనుచు, సుహృత్తయా=స్నేహభావముతో, అస్మాన్=మమ్ములను, పృచ్ఛసి=అడుగుచున్నావు.

తా. రామా ! ఈ మూడు లోకములలో నీకు తెలియనిది లేదు. అయినను మేము నీ స్నేహితులముగాన మమ్ములను అడుగుచున్నావు. ఆ విధముగా నీ గౌరవమును పెంపొందించుకొనుచున్నావు. 35

మూ. త్వం హి సత్యవ్రతః శూరో ధార్మికో దృఢవిక్రమః,
పరీక్ష్యకారీ స్మృతిమాన్నిసృష్టాత్మా సుహృత్సు చ. 36

ప్ర. అ. త్వమ్=నీవు, సత్యవ్రతః=సత్యమునందు నియమము కలవాడవు. శూరః=శూరుడవు. ధార్మికః=ధర్మాత్ముడవు. దృఢవిక్రమః=దృఢమైన పరాక్రమము కలవాడవు. పరీక్ష్యకారీ=పరీక్షించి పనులు చేయువాడవు. స్మృతిమాన్=స్మృతి కలవాడవు. సుహృత్సు= స్నేహితులయందు, నిసృష్టాత్మా చ=సమర్పించబడిన ఆత్మకలవాడవు.

తా. నీవు సత్యవ్రతుడవు. శూరుడవు. ధర్మాత్ముడవు. దృఢమైన పరాక్రమము కలవాడవు. పరీక్షించి పనులు చేయువాడవు. విషయములను బాగుగా స్మరించువాడవు. తనను తానుగా స్నేహితులకు అధీనము చేసికొన్నవాడవు.

మూ. తస్మాదేకైకశస్తావద్బ్రువన్తు సచివాస్తవ,
హేతుతో మతిసంపన్నాః సమర్థాశ్చ పునస్తథా. 37

ప్ర. అ. తస్మాత్=ఆ కారణమువలన, మతిసంపన్నాః=బుద్ధిమంతులు, తథా= మరియు, సమర్థాశ్చ పునః=సమర్థులూ అయిన, తవ సచివాః=నీ మంత్రులు, ఏకైకశః= ఒక్కరొక్కరు, హేతుతః=హేతుపూర్వకముగా, బ్రువన్తు తావత్=చెప్పుదురు గాక.

తా. అందువలన బుద్ధిమంతులు, సమర్థులూ అయిన నీ మంత్రులు తగిన యుక్తులు చూపుచు ఒక్కరొక్కరుగా మాటలాడెదరు. 37

మూ. ఇత్యుక్తే రాఘవాయాథ మతిమానఙ్గదోఽగ్రతః,
విభీషణపరీక్షార్థమువాచ వచనం హరిః. 38

ప్ర. అ. ఇతి=ఇట్లు, ఉక్తే=చెప్పబడగా, అథ=అటుపిమ్మట, హరిః=వాన

రుడైన, మతిమాన్=బుద్ధిమంతుడైన, అఙ్గదః=అంగదుడు, రాఘవాయ=రామునకు, అగ్రతః=ముందుగా, విభీషణపరీక్షార్థమ్=విభీషణుని పరీక్ష కొరకు, వచనమ్=వచనమును, ఉవాచ=పలికెను.

తా. ఆ వానరు లట్లు పలికిన పిమ్మట బుద్ధిమంతుడైన అంగదుడు ముందుగా "విభీషణుని పరీక్షించవలెను" అని రామునితో పలికెను. 38

మూ. శత్రోః సకాశాత్సంప్రాప్తః సర్వథా తర్క్య ఏవ హి,
విశ్వాసనీయః సహసా న కర్తవ్యో విభీషణః. 39

ప్ర. అ. శత్రోః=శత్రువుయొక్క, సకాశాత్=సమీపమునుండి, సంప్రాప్తః=వచ్చిన, విభీషణః=విభీషణుడు, సర్వథా=అన్ని విధములా, తర్క్యః ఏవ హి=సందేహించదగినవాడే కదా ? సహసా=వెంటనే, విశ్వాసనీయః=విశ్వసించదగినవాడుగా, న కర్తవ్యః=చేయదగినవాడు కాడు.

తా. విభీషణుడు శత్రువు దగ్గరనుండి వచ్చినవాడు. అన్ని విధాలా సందేహించదగినవాడే. అందుచేత తొందరపడి ఆతనిని విశ్వాసపాత్రునిగా చేయకూడదు. 39

మూ. ఛాదయిత్వాత్మభావం హి చరన్తి శఠబుద్ధయః,
ప్రహరన్తి చ రన్ధ్రేషు సోఽనర్థః సుమహాన్ భవేత్. 40

ప్ర. అ. శఠబుద్ధయః=కుటిలబుద్ధి గలవారు, ఆత్మభావమ్=తమ మనోభావమును, ఛాదయిత్వా=కప్పి, చరన్తి హి=సంచరించుచుందురు. రన్ధ్రేషు=రంధ్రములయందు, ప్రహరన్తి చ=కొట్టుచుందురు. సః=అది, మహాన్=గొప్ప, అనర్థః=అనర్థముగా, భవేత్=అగును.

తా. కుటిలమైన బుద్ధి గలవారు తమ మనస్సులోని భావములను పైకి తెలియనీయకుండా ప్రవర్తించుచు అవకాశము వచ్చినప్పుడు దెబ్బతీయుదురు. అది గొప్ప అనర్థమును కలిగించును. 40

మూ. అర్థానర్థౌ వినిశ్చిత్య వ్యవసాయం భజేత హ,
గుణతః సంగ్రహం కుర్యాద్దోషతస్తు విసర్జయేత్. 41

ప్ర. అ. అర్థానర్థౌ=అర్థమును అనర్థమును, వినిశ్చిత్య=నిశ్చయించి, వ్యవసాయమ్=ఉద్యమమును, భజేత=సేవించవలెను (చేయవలెను). గుణతః=గుణములవలన, సంగ్రహమ్= గ్రహణమును, కుర్యాత్=చేయవలెను. దోషతస్తు=దోషమువల్లనైతే, విసర్జయేత్=విడువవలెను.

తా. లాభనష్టములను నిశ్చయించుకొని ప్రయత్నమును ఆరంభించవలెను.

గుణములున్నచో స్వీకరించవలెను; దోషము లున్నచో విడువవలెను. 41

మూ. యది దోషో మహాంస్తస్మింస్త్యజ్యతామవిశఙ్కితమ్,
గుణావ్వాపి బహూన్ జ్ఞాత్వా సంగ్రహః క్రియతాం నృప. 42

ప్ర. అ. నృప=రాజా ! తస్మిన్=అతనియందు, మహాన్=గొప్ప, దోషః యది= దోషమున్నచో, అవిశఙ్కితమ్=నిఃసంశయముగా, త్యజ్యతామ్=విడువబడు గాక. బహూన్=అధికమైన, గుణాన్=గుణములను, జ్ఞాత్వా వాపి=తెలిసికొన్నచో, సంగ్రహః=స్వీకారము, క్రియతామ్=చేయబడుగాక.

తా. ఈ విభీషణునిలో అధికముగా దోషమున్నచో నిఃసంశయముగా ఇతనిని విడిచివేయవలెను. అట్లు కాక చాలా గుణములున్నచో స్వీకరించవలెను. 42

మూ. శరభస్త్వథ నిశ్చిత్య సార్థం వచన మబ్రవీత్,
క్షిప్రమస్మిన్నరవ్యాఘ్ర చారః ప్రతివిధీయతామ్. 43

ప్ర. అ. అథ=అటు పిమ్మట, శరభస్తు=శరభుడైతే, నిశ్చిత్య=నిశ్చయించి, సార్థమ్=అర్థముతో కూడిన, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను. నర వ్యాఘ్ర= పురుషశ్రేష్ఠుడా ! అస్మిన్=ఈతని విషయమై, క్షిప్రమ్=శీఘ్రముగా, చారః=గూఢచారి, ప్రతివిధీయతామ్=ఏర్పరుపబడుగాక.

తా. శరభుడు బాగుగా ఆలోచించి అర్థయుక్తమైన వాక్యము పలికెను. నరులలో శ్రేష్ఠుడవైన రామా ! ఈతని పరీక్షించుటకై వెంటనే గూఢచారిని పంపవలెను. 43

మూ. ప్రణిధాయ హి చారేణ యథావత్ సూక్ష్మబుద్ధినా,
పరీక్ష్య చ తతః కార్యో యథాన్యాయం పరిగ్రహః. 44

ప్ర.అ. ప్రణిధాయ=గూఢచారిని పంపి, సూక్ష్మబుద్ధినా=సూక్ష్మమైన బుద్ధిగల, గూఢచారేణ=గూఢచారిచేత, యథావత్=తగువిధముగా, పరీక్ష్య చ=పరీక్షించి, తతః=అటుపిమ్మట, యథాన్యాయమ్=న్యాయానుసారముగా, పరిగ్రహః=స్వీకారము, కార్యః=చేయదగినది.

తా. గూఢచారిని పంపి, సూక్ష్మబుద్ధి గల ఆ గూఢచారిచేత బాగా పరీక్షించి అటుపిమ్మట న్యాయానుసారము ఇతనిని స్వీకరించవచ్చును; లేదా విడువవచ్చును. 44

మూ. జామ్బవాం స్త్వథ సంప్రేక్ష్య శాస్త్రబుద్ధ్యా విచక్షణః,
వాక్యం విజ్ఞాపయామాస గుణవద్దోషవర్జితమ్. 45

ప్ర.అ. అథ=అటుపిమ్మట, విచక్షణః=నేర్పరియైన, జామ్బవాంస్తు=జాంబవంతుడైతే, శాస్త్రబుద్ధ్యా=శాస్త్రబుద్ధితో, సంప్రేక్ష్య=చూచి, గుణవత్=గుణములుగలది, దోషవర్జితమ్=దోషములతో శూన్యము అయిన, వాక్యమ్=వాక్యమును, విజ్ఞాపయామాస= తెలిపెను.

తా. పిమ్మట నేర్పరియైన జాంబవంతుడు ఆ విషయము నంతమ శాస్త్రీయ దృష్టితో పరిశీలించి, గుణములు గలది, దోషములు లేనిది అయిన వాక్యము పలికెను. 45

మూ. బద్ధవైరాచ్చ పాపాచ్చ రాక్షసేన్ద్రాద్విభీషణః
అదేశకాలే సంప్రాప్తః సర్వథా శఙ్క్యతామయమ్. 46

ప్ర.అ. విభీషణః=విభీషణుడు, బద్ధవైరాచ్చ=కట్టబడిన వైరము గలవాడు, పాపాత్= పాపాత్ముడూ అయిన, రాక్షసేన్ద్రాత్=రాక్షసరాజునుండి, అదేశకాలే=తగని దేశమునందూ కాలమునందూ, సంప్రాప్తః=వచ్చినాడు. అయమ్=ఇతడు, సర్వథా=అన్ని విధములా, శఙ్క్యతామ్=శంకింపబడుగాక.

తా. ఈ విభీషణుడు నీతో వైరము కట్టిన పాపాత్ముడైన రావణుని వద్దనుంచి దేశము కాని దేశమునకు, కాలము కాని కాలమునందు వచ్చినాడు. ఇతనిని గూర్చి అన్ని విధాలా శంకించవలసి ఉన్నది. 46

మూ. తతో మైన్దస్తు సంప్రేక్ష్య నయాపనయకోవిదః,
వాక్యం వచనసంపన్నో బభాషే హేతుమత్తరమ్. 47

ప్ర.అ. తతః=అటుపిమ్మట, నయాపనయకోవిదః=నీతిని నీతివిరుద్ధమైనదానిని ఎరిగినవాడు, వచనసంపన్నః=వచనములందు సమృద్ధుడు అయిన, మైన్దస్తు=మైందుడు, సంప్రేక్ష్య= ఆలోచించి, హేతుమత్తరమ్=అధికముగా హేతువులు గల, వాక్యమ్=వాక్యమును, బభాషే= పలికెను.

తా. పిమ్మట, ఏది నీతియో ఏది కాదో తెలిసినవాడు మంచి వచననైపుణ్యము గలవాడు అయిన మైందుడు ఆలోచించి, మంచి హేతువులను చూపించు వాక్యము పలికెను. 47

మూ. అనుజో నామ తస్యైష రావణస్య విభీషణః,
పృచ్ఛ్యతాం మధురేణాయం శనైర్నరపతీశ్వర. 48

ప్ర.అ. నరపతీశ్వర=రాజాధిరాజా !, ఏషః=ఈ, విభీషణః=విభీషణుడు, తస్య=ఆ, రావణస్య=రావణునియొక్క, అనుజో నామ=తమ్ముడు కదా. అయమ్=ఇతడు, మధురేణ=మధురమైన వాక్యముచేత, శనైః=మెల్లగా, పృచ్ఛ్య

తా. ఓ ! రాజాధిరాజా ! ఈ విభీషణుడు ఆ రావణుని తమ్ముడు కదా. ఇతనిని మధురమైన మాటలతో మెల్లగా ప్రశ్నించుట మంచిది. 48

మూ. భావమస్య తు విజ్ఞాయ తత్త్వతస్త్వం కరిష్యసి,
యది దుష్టో న దుష్టో వా బుద్ధిపూర్వం నరర్షభ. 49

ప్ర.అ. నరర్షభ=నరులలో శ్రేష్ఠుడా ! అస్య=వీనియొక్క, భావమ్=భావమును, తత్త్వతః=యథార్థముగా, విజ్ఞాయ=తెలిసికొని, దుష్టో యది=దుష్టుడో, న దుష్టో వా=దుష్టుడు కాడో, బుద్ధిపూర్వమ్=జ్ఞానము పూర్వమునందు కలుగునట్లుగా, త్వమ్= నీవు, కరిష్యసి=చేయగలవు.

తా. నరులలో శ్రేష్ఠుడవైన ఓ ! రామా ! ఇతని అభిప్రాయ మేమో యథార్థముగా తెలిసికొని, ఇతడు దుష్టుడా, కాడా అను విషయము కూడ గ్రహించిన పిమ్మట నీవు తగు విధముగా చేయవచ్చును. 49

మూ. అథ సంస్కారసంపన్నో హనుమాన్ సచివోత్తమః,
ఉవాచ వచనం శ్లక్ష్ణమర్థవన్మధురం లఘు. 50

ప్ర.అ. అథ=అటుపిమ్మట, సంస్కారసంపన్నః=వివిధశాస్త్రములను అభ్యసించుటచేత కలిగిన సంస్కారముతో సంపన్నుడు, సచివోత్తమః=మంత్రులలో శ్రేష్ఠుడు అయిన, హనుమాన్= హనుమంతుడు, శ్లక్ష్ణమ్=మృదువు, అర్థవత్=అర్థము గలది, మధురమ్=మధురము, లఘు=అల్పమూ అయిన, వచనమ్=వచనమును, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట వివిధశాస్త్రముల అభ్యాసముచేత కలిగిన సంస్కారము గలవాడు, మంత్రులలో ఉత్తముడు అయిన హనుమంతుడు మృదువు, మంచి అర్థము గలది, మధురము, లఘువు అయిన వచనమును పలికెను. 50

మూ. న భవన్తం మతిశ్రేష్ఠం సమర్థం వదతాం వరమ్,
అతిశాయయితుం శక్తో బృహస్పతిరపి బ్రువన్. 51

ప్ర.అ. బృహస్పతిరపి=బృహస్పతి కూడ, బ్రువన్=మాటలాడుచు, మతిశ్రేష్ఠమ్= బుద్ధిచేత శ్రేష్ఠుడవు, సమర్థమ్=సమర్థుడవు, వదతామ్=మాటలాడువారిలో, వరమ్= ఉత్తముడవూ అయిన, భవన్తమ్=నిన్ను, అతిశాయయితుమ్=అతిశయించుటకు, న శక్తః= సమర్థుడు కాడు.

తా. నీవు బుద్ధిచేత గొప్పవాడవు; సమర్థుడవు; మాటలాడువారిలో ఉత్తముడవు. అట్టి నిన్ను బృహస్పతి కూడ మాటలాడి అతిశయించజాలడు.51

మూ. న వాదాన్నాపి సంఘర్షాన్నాధిక్యాన్న చ కామతః,
వక్ష్యామి వచనం రాజన్యథార్థం రామ గౌరవాత్. 52

ప్ర.అ. రాజన్=రాజా ! రామ=రామా ! వాదాత్=వాదమువలన, వచనమ్= వచనమును, న(వక్ష్యామి)=చెప్పను. సంఘర్షాదపి=పోటీవలన కూడ, న=చెప్పను. ఆధిక్యాత్=ఆధిక్యమువలన, న=చెప్పను. కామతః చ=కామమువలన కూడ, న= చెప్పను. గౌరవాత్=గౌరవమువలన, యథార్థమ్=యథార్థమైన వచనమును, వక్ష్యామి= చెప్పెదను.

తా. రాజా ! రామా ! నేను కేవలము వాదమునిమిత్తము గాని, ఇతరమంత్రులతో పోటీపడుటచేత గాని, వారికంటె అధికుడ నని గాని, నా ఇష్టానుసారముగా గాని చెప్పుట లేదు. కేవలము నాపై నీవుంచిన గౌరవమును పట్టి (లేదా నీపై నాకున్న గౌరవమును బట్టి) ఏది యథార్థమని నాకు తోచినచో అది చెప్పెదను.

52

మూ. అర్థానర్థనిమిత్తం హి యదుక్తం సచివైస్తవ,
తత్ర దోషం ప్రపశ్యామి క్రియా న హ్యుపపద్యతే. 53

ప్ర.అ. తవ=నీయొక్క, సచివైః=మంత్రులచేత, అర్థానర్థనిమిత్తమ్=అర్థానర్థముల నిర్ణయములకొరకు, యత్=ఏది, ఉక్తమ్=చెప్పబడినదో, తత్ర=దానియందు, దోషమ్= దోషమును, ప్రపశ్యామి=చూచుచున్నాను. క్రియా=పరీక్షచేయుట, న ఉపపద్యతే హి= కుదరదు కదా.

తా. విభీషణునివలన కలుగు లాభనష్టములను పరీక్షించవలెనని నీ మంత్రులైన అంగదాదులు చెప్పినారు. కాని దానిలో నాకు దోషము కనబడుచున్నది. ఎందుచేత ననగా అట్లు చేయుటకు తగిన విధానము కుదరదు.
53

మూ. ఋతే నియోగాత్సామర్థ్యమవబోద్ధుం న శక్యతే,
సహసా వినియోగో హి దోషవాన్ప్రతిభాతి మే. 54

ప్ర.అ. నియోగాత్ ఋతే=ఏదైన కార్యమునందు నియమించకుండగా, సామర్థ్యమ్= సామర్థ్యము, అవబోద్ధుమ్=తెలిసికొనుటకు, న శక్యతే=శక్యము కాదు. సహసా= శీఘ్రముగా, వినియోగః=నియమించుట, దోషవాన్=దోషము కలదిగా, మే=నాకు, ప్రతిభాతి=తోచుచున్నది.

తా. విభీషణుని ఏదైన ఒక కార్యమునందు నియమించకుండగా అతని సామర్థ్యము తెలిసికొనుట శక్యము కాదు. క్రొత్తవానిని వెంటనే ఒక కార్యములో నియమించుట మంచిది కాదని నా అభిప్రాయము. 54

మూ. చారప్రణిహితం యుక్తం యదుక్తం సచివైస్తవ,
అర్థస్యాసంభవాత్తత్ర కారణం నోపపద్యతే. 55

ప్ర.అ. తవ=నీయొక్క, సచివైః=మంత్రులచేత, యత్=ఏ, చారప్రణిహితమ్= గూఢచారులను పంపుట, యుక్తమ్=యుక్తమైనదిగా, ఉక్తమ్=చెప్పబడినదో, తత్ర=ఆ విషయమున, అర్థస్య=కార్యముయొక్క, అసంభవాత్=అసంభవమువలన, కారణమ్= ఉపాయము, నోపపద్యతే=కుదరదు.

తా. గూఢచారులను పంపవలె నని నీ మంత్రులు కొందరు చెప్పినారు. ఎదుట నిలచి ఉన్నవాని రహస్యములను గూఢచారుల ద్వారా తెలిసికొనుట అనునది అసంభవము గాన ఆ ఉపాయము కూడ కుదరదు. 55

మూ. అదేశకాలే సంప్రాప్త ఇత్యయం యద్విభీషణః,
వివక్షా తత్ర మేఽ స్తీయం తాం నిబోధ యథామతి. 56

ప్ర.అ. అయం విభీషణః=ఈ విభీషణుడు, అదేశకాలే=దేశము కానిదానియందు, కాలము కానిదానియందు, సంప్రాప్తః ఇతి యత్=వచ్చినాడు అనునది ఏది గలదో, తత్ర=ఆ విషయమునందు, మే=నాకు, యథామతి=బుద్ధ్యనుసారముగా, ఇయం వివక్షా=ఈ చెప్పవలెనను ఇచ్ఛ, అస్తి=ఉన్నది. తామ్=దానిని, నిబోధ=తెలిసికొనుము.

తా. విభీషణుడు దేశము కాని దేశమునందు, కాలము కాని కాలమునందు వచ్చినా డని చెప్పినారు కదా ? ఆ విషయమునందు నా బుద్ధి ననుసరించి నేను చెప్పవలెనని కోరుచున్నాను; వినుము. 56

మూ. ఏష దేశశ్చ కాలశ్చ భవతీహ యథా తథా,
పురుషాత్పురుషం ప్రాప్య తథా దోషగుణావపి. 57

ప్ర. అ.(ఈ శ్లోకానికి సమన్వయం సరిగా కుదురుట లేదు. దీని పూర్వార్థాన్ని 56వ శ్లోకంతోను, ఉత్తరార్థాన్ని 58వ శ్లోకంతోను కలిపి పూర్వవ్యాఖ్యాతలు వ్యాఖ్యానించినారు గాని అది సంతృప్తికరంగా లేదు.) ఏషః=ఇది, ఇహ=ఇక్కడ, దేశశ్చ=దేశము, కాలశ్చ=కాలము, యథా=ఎట్లో, తథా= అట్లు, నా వివక్ష ఉన్నది అని వెనుకటి శ్లోకముతో అన్వయము. పురుషాత్=దుష్టపురుషుడైన రావణునుండి, పురుషమ్=ఉత్తమపురుషుడవైన నిన్ను, ప్రాప్య=పొంది (మనసా నిశ్చయించి), తథా=అట్లు, గుణదోషావపి=గుణదోషములను కూడ, ప్రాప్య=పొంది, "ఇతడు నిన్ను చేరుట యుక్తమే" అని ఉత్తరశ్లోకముతో అన్వయము. "పురుషాత్పురుషం ప్రాప్య" ఇత్యాదిశ్లోకార్థానికి అర్థం సరిగా లేదు.

ప్రాచ్యపాఠంలో దీని ఉత్తరార్ధం - "పురుషం పురుషం ప్రాప్య గుణదోషౌ యథా తథా" అని ఉన్నది. దీని అర్థము ఇట్లు చెప్పవచ్చును. పురుషం పురుషమ్=వేరు వేరు పురుషుని, ప్రాప్య=పొంది, గుణదోషౌ=గుణదోషములు,

యథా=ఎట్లో, తథా=అట్లే, ఇహ=ఇక్కడ, (ప్రస్తుతవిషయమునందు), ఏషః=ఇది, దేశశ్చ=దేశముగాను, కాలశ్చ=కాలముగాను, యథా తథా=ఏదో విధముగా, భవతి=అగును.

తా. ఒకొక్క పురుషుని చేరి గుణము దోషము గాను దోషము గుణముగాను, అగును. అట్లే ఈ ప్రస్తుతవిషయమునందు ఇదే తగిన దేశము, కాలము అని ఏదో విధముగ, అనగా స్థితిని పట్టి నిరూపించవచ్చును. 57

మూ. దౌరాత్మ్యం రావణే దృష్ట్వా విక్రమం చ తథా త్వయి,
యుక్తమాగమనం హ్యత్ర సదృశం తస్య బుద్ధితః. 58

ప్ర.అ. రావణే=రావణునియందు, దౌరాత్మ్యమ్=దుష్టత్వమును, తథా=మరియు, త్వయి=నీయందు, విక్రమం చ=పరాక్రమమును, దృష్ట్వా=చూచి, అత్ర=ఈ కాలమునందు, ఈ ప్రదేశమునందు, ఆగమనమ్=వచ్చుట, యుక్తం హి=యుక్తము కదా ? తస్య=వానియొక్క, బుద్ధితః=బుద్ధికి, సదృశమ్=తగినది.

తా. రావణుని దుష్టత్వమునూ, నీ పరాక్రమమునూ చూచి, ఈ కాలమునందు, ఈ దేశమునందు అతడు వచ్చుట యుక్తమే కదా ? ఇది అతని బుద్ధికి తగినట్లున్నది. 58

మూ. అజ్ఞాతరూపైః పురుషైః స రాజన్ పృచ్ఛ్యతామితి,
యదుక్తమత్ర మే ప్రేక్షా కాచిదస్తి సమీక్షితా. 59

ప్ర.అ. రాజన్=ఓ ! రాజా ! అజ్ఞాతరూపైః=తెలియబడని రూపము గల, పురుషైః= పురుషులచేత, సః=అతడు, పృచ్ఛ్యతామ్ ఇతి=అడగబడు గాక అని, యత్=ఏ వాక్యము, ఉక్తమ్=చెప్పబడినదో, అత్ర=ఈ విషయమునందు, సమీక్షితా=చూడబడిన, మే= నాయొక్క, కాచిత్=ఒకానొక, ప్రేక్షా=ఆలోచన, అస్తి=ఉన్నది.

తా. రాజా ! అతడు తెలుసుకొనజాలని పురుషులను పంపి అతనిని ప్రశ్నించవలెనని కొందరు చెప్పినారు కదా ? ఆ విషయమున నేను పరీక్షించగా కలిగిన అభిప్రాయ మొకటి ఉన్నది. 59

మూ. పృచ్ఛ్యమానో విశఙ్కేత సహసా బుద్ధిమాన్వచః,
తత్ర మిత్రం ప్రదుష్యేత మిథ్యాపృష్టం సుఖాగతమ్. 60

ప్ర.అ. సహసా=శీఘ్రముగా, పృచ్ఛ్యమానః=అడగబడుచున్న, బుద్ధిమాన్= బుద్ధిమంతుడు, వచః=వచనమును, విశఙ్కేత=శంకించును. తత్ర=అట్టి సంద ర్భమునందు, సుఖాగతమ్=అనాయాసముగా లభించిన, మిత్రమ్=మిత్రుడు, మిథ్యాపృష్టమ్=కపటముతో ప్రశ్నింపబడినవాడై, ప్రదుష్యేత=చెడిపోవును.

తా. ఒక బుద్ధిమంతుని దగ్గరకు హటాత్తుగా వెళ్లి ప్రశ్నించగానే అతడు ప్రశ్నించువాని మాటలను శంకించును. అట్టి సందర్భాలలో అప్రయత్నముగా లభించిన మిత్రుణ్ణి వంచనపూర్వకముగా ప్రశ్నించుటచే ఆ మిత్రుడు విముఖుడై పోవును. 60

మూ. అశక్యం సహసా రాజన్ భావో బోద్ధుం పరస్య వై,
అన్తరేణ స్వరైర్భిన్నైర్నైపుణ్యం పశ్యతాం భృశమ్. 61

ప్ర.అ. రాజన్=రాజా ! భిన్నైః=వేరువేరైన, స్వరైః=స్వరములచేత, పశ్యతామ్= చూచువారియొక్క, భృశమ్=మిక్కిలి, నైపుణ్యం వినా=నైపుణ్యము లేకుండగా, పరస్య= ఇతరునియొక్క, భావః=భావము, సహసా=శీఘ్రముగా, బోద్ధుమ్=తెలిసికొనుటకు, అశక్యమ్=శక్యము కాదు.

తా. రాజా ! ఎదుటివాని మాటలలోని స్వరమును పట్టి తెలిసికొనక లిగినవారికి ఎంతో నేర్పు ఉంటే తప్ప ఎదుటివాని భావమును శీఘ్రముగా తెలిసికొనుట శక్యము కాదు. 61

మూ. న త్వస్య బ్రువతో జాతు లక్ష్యతే దుష్టభావతా,
ప్రసన్నం వదనం చాపి తస్మాన్మే నాస్తి సంశయః. 62

ప్ర.అ. బ్రువతః=మాటలాడుచున్న, అస్య=ఈతనియొక్క, దుష్టభావతా=దుష్టమైన భావము కలిగి ఉండుట, జాతు=ఎన్నడును (ఏ క్షణమునందును), న దృశ్యతే=చూడబడుటలేదు. వదనం చాపి=ముఖము కూడా, ప్రసన్నమ్=ప్రసన్నముగా ఉన్నది. తస్మాత్=ఆ కారణమువలన, మే=నాకు, సంశయః=సంశయము, నాస్తి=లేదు.

తా. ఈతడు మాటలాడుచున్నప్పుడు దుష్టమైన భావమేదీ ఉన్నట్లు ఒక్కమారు కూడ కనబడుటలేదు. ఇతని ముఖము కూడ ప్రసన్నముగా ఉన్నది. అందుచేత నాకు ఇతని విషయమునందు సంశయము లేదు. 62

మూ. అశఙ్కితమతిః స్వస్థో న శఠః పరిసర్పతి,
న చాస్య దుష్టా వాగస్తి తస్మాన్మే నాస్తి సంశయః. 63

ప్ర.అ. శఠః=కపటబుద్ధి గలవాడు, అశఙ్కితమతిః=శంకించని మతి గలవాడై, స్వస్థః= స్వస్థుడై, న పరిసర్పతి=సమీపించదు. అస్య=ఇతనియొక్క, వాక్ చ=వాక్కు కూడ, దుష్టా=దుష్టమైనదిగా, నాస్తి=లేదు. తస్మాత్=ఆ కారణమువలన, మే=నాకు, సంశయః=సంశయము, నాస్తి=లేదు.

తా. కపటబుద్ధి కలవాడు ఎట్టి శంకా లేక స్వస్థుడై దగ్గరకు రాడు. ఈతని మాటలలో దోషము కూడ లేదు. అందుచే నాకు సంశయము లేదు. 63

మూ. ఆకారశ్ఛాద్యమానోఽపి న శక్యో వినిగూహితుమ్,
బలాద్ధి వివృణోత్యేవ భావమన్తర్గతం నృణామ్. 64

ప్ర.అ. ఆకారః=ఆకారము, ఛాద్యమానోఽపి=కప్పబడుచున్నదైనను, విని గూహితుమ్= దాచుటకు, న శక్యః=శక్యము గాదు. అన్తర్గతమ్=లోపలనున్న, నృణామ్= మానవులయొక్క, భావమ్=భావమును, బలాత్=బలమువలన, వివృణోత్యేవ=తప్పక వివరించును.

తా. ఎంత కప్పికొన్నను ఆకారమును దాచుట శక్యము కాదు. అది మానవుల మనస్సులో ఉన్న భావమును బలాత్కారముగా ప్రకటించితీరును. 64

మూ. దేశకాలోపపన్నం చ కార్యం కార్యవిదాం వర,
సఫలం కురుతే క్షిప్రం ప్రయోగేణాభిసంహితమ్. 65

ప్ర.అ. కార్యవిదామ్=కార్యవేత్తలలో, వర=శ్రేష్ఠుడా ! దేశకాలోపపన్నం చ= దేశకాలములకు అనుగుణమైన, కార్యమ్=కార్యము, క్షిప్రమ్=శీఘ్రముగా, ప్రయోగేణ=ప్రయోగముతో, అభిసంహితమ్=కూర్చబడినదై, సఫలమ్=సఫలునిగా, కురుతే=చేయును.

తా. కార్యములను ఎరిగిన వారిలో శ్రేష్ఠుడవైన రామా ! దేశమునకు కాలమునకు అనుగుణముగా ఉన్న, అనగా దేశము కాలము అనుకూలముగా ఉన్న, కార్యమును వెంటనే ప్రయోగముతో కూర్చినచో, అనగా వెంటనే ఆచరించినచో, అది కర్తకు ఫలమును ఇచ్చును. (దేశకాలములు అనుకూలముగా ఉన్నాయని తెలిసికొని ఇతడు వెంటనే కార్యాచరణమునకు ఉద్యుక్తుడైనా డని భావము.)65

మూ. ఉద్యోగం తవ సంప్రేక్ష్య మిథ్యావృత్తం చ రావణమ్,
వాలినం చ హతం శ్రుత్వా సుగ్రీవం చాభిషేచితమ్, 66
రాజ్యం ప్రార్థయమానస్తు బుద్ధిపూర్వమిహాగతః,
ఏతావత్తు పురస్కృత్య విద్యతే తస్య సంగ్రహః. 67

ప్ర.అ. తవ=నీయొక్క, ఉద్యోగమ్=ప్రయత్నమును, సంప్రేక్ష్య=చూచి, రావణమ్= రావణుణ్ణి, మిథ్యావృత్తమ్=చెడ్డ ప్రవృత్తి గలవానినిగా చూచి, వాలినమ్=వాలిని, హతమ్= చంపబడినవానినిగాను, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, అభిషేచితమ్=అభిషేకించబడినవానినిగాను, శ్రుత్వా=విని, రాజ్యమ్=రాజ్యమును, ప్రార్థయమానస్తు=కోరుచున్నవాడై, బుద్ధిపూర్వమ్=బుద్ధిపూర్వకముగా, ఇహ=ఇక్కడికి, ఆగతః=వచ్చినాడు. ఏతావత్తు= ఇంతమాత్రమునే, పురస్కృత్య=పురస్కరించుకొని, తస్య=వానియొక్క, సంగ్రహః= స్వీకరణము, విద్యతే=ఉన్నది.

తా. నీవు ఉద్యమశీలుడ వను విషయమును, రావణుని దుష్ప్రవృత్తి

చూచి, వాలి చంపబడినట్లు, సుగ్రీవుడు రాజ్యాభిషిక్తుడై నట్లు విని, రాక్షసరాజ్యమును పొందవలెనను కోరికతో ఆలోచనాపూర్వకముగానే ఇతడు ఇక్కడికి వచ్చినాడు. ఈ ఒక్క విషయమును పట్టి కూడ ఈతనిని స్వీకరించుట యుక్తము. 66, 67

మూ. యథాశక్తి మయోక్తం తు రాక్షసస్యార్జవం ప్రతి,
ప్రమాణం త్వం హి శేషస్య శ్రుత్వా బుద్ధిమతాం వర. 68
ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే సప్తదశః సర్గః.

ప్ర.అ. బుద్ధిమతామ్=బుద్ధిమంతులలో, వర=శ్రేష్ఠుడవైన ఓ ! రామా !, రాక్షసస్య= ఈ రాక్షసునియొక్క, ఆర్జవం ప్రతి=ఋజుత్వమును గూర్చి, మయా=నాచేత, యథాశక్తి= శక్త్యనుసారముగా, ఉక్తమ్=చెప్పబడినది. శ్రుత్వా=విని, శేషస్య=మిగిలినదానికి, త్వమ్=నీవు, ప్రమాణం హి=ప్రమాణము కదా.

తా. బుద్ధిమంతులలో శ్రేష్ఠుడవైన ఓ ! రామా ! ఈ రాక్షసుడు ఋజుస్వభావము కలవాడే అను విషయమును గూర్చి యథాశక్తిగా చెప్పినాను. వినిన పిమ్మట మిగిలిన కార్యము ఎట్లు చేయవలెనో నిర్ణయించుటకు నీవే ప్రమాణము. 68

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో పదిహేడవ సర్గ సమాప్తము.

అథ అష్టాదశః సర్గః

[విభీషణుని స్నేహమును అంగీకరించుటయే యుక్త మని రాముడు తన నిర్ణయమును తెలుపుట.]

మూ. అథ రామః ప్రసన్నాత్మా శ్రుత్వా వాయుసుతస్య హ,
ప్రత్యభాషత దుర్ధర్షః శ్రుతవానాత్మని స్థితమ్. 1

ప్ర.అ. అథ=అటుపిమ్మట, దుర్ధర్షః=ఎదిరింప శక్యము కానివాడు, శ్రుతవాన్= శాస్త్రజ్ఞానము కలవాడు అయిన, రామః=రాముడు, వాయుసుతస్య=హనుమంతుని వాక్యమును, శ్రుత్వా=విని, ప్రసన్నాత్మా=ప్రసన్నమైన మనస్సు గలవాడై, ఆత్మని=తన మనస్సులో, స్థితమ్=ఉన్న విషయమును, ప్రత్యభాషత=పలికెను.

తా. పిమ్మట ఎదిరింప శక్యము కానివాడు, శాస్త్రాధ్యయనసంపన్నుడు అయిన రాముడు హనుమంతుని మాటలు విని సంతోషించి తన మనస్సులో ఉన్న అభిప్రాయమును చెప్పెను. 1

మూ. మమాపి చ వివక్షాస్తి కాచిత్ప్రతి విభీషణమ్,
శ్రోతుమిచ్ఛామి తత్సర్వం భవద్భిః శ్రేయసి స్థితైః. 2

ప్ర.అ. విభీషణం ప్రతి=విభీషణుని గూర్చి, మమాపి=నాకు కూడ, కాచిత్=ఒక, వివక్షా=చెప్పవలెనను కోరిక, అస్తి=ఉన్నది. శ్రేయసి=శ్రేయస్సునందు, స్థితైః=ఉన్న, భవద్భిః=మీచేత, తత్=దానిని, సర్వమ్=అంతను, శ్రోతుమ్=వినుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. విభీషణుని గూర్చి నేను కూడ చెప్పవలెనని అనుకొనుచున్నాను. మన శ్రేయస్సును కోరు మీరందరు వినుడు. 2

మూ. మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయం కథంచన,
దోషో యద్యపి తస్య స్యాత్సతామేతదగర్హితమ్. 3

ప్ర.అ. మిత్రభావేన=స్నేహభావముతో, సంప్రాప్తమ్=వచ్చినవానిని, తస్య=వానియొక్క, దోషః=దోషము, స్యాత్ యద్యపి=ఉన్నను, కథంచన=ఏవిధము గానూ కూడ, న త్యజేయమ్=విడువను. ఏతత్=ఇది, సతామ్=సత్పురుషులకు, అగర్హితమ్= నిందింపబడనిది.

తా. నేను మిత్రుడనని చెప్పకొనుచు వచ్చినవానిని, వానిలో దోషమున్నను నేను విడువను. ఇట్లు చేసినయెడలనే సత్పురుషులు నిందింప కుండా ఉందురు.

మూ. సుగ్రీవస్త్వథ తద్వాక్యమాభాష్య చ విమృశ్య చ,
తతః శుభతరం వాక్యమువాచ హరిపుఙ్గవః. 4

ప్ర.అ. అథ=అనంతరము, హరిపుఙ్గవః=వానరశ్రేష్ఠుడైన, సుగ్రీవః=సుగ్రీవుడు, తద్వాక్యమ్=ఆ రాముని వాక్యమును, ఆభాష్య చ =అనువదించి, విమృశ్య చ=విమర్శించి, తతః=అటుపిమ్మట, శుభతరమ్=మిక్కిలి శుభమైన, వాక్యమ్=వాక్యమును, ఉవాచ హ=పలికెను.

తా. పిమ్మట వానరరాజైన సుగ్రీవుడు ఆ రాముని మాటలు అనువదించి, బాగుగా ఆలోచించి, మరల మిక్కిలి శుభకరమైన వాక్యమును పలికెను. 4

మూ. సుదుష్టో వాప్యదుష్టో వా కిమేష రజనీచరః,
ఈదృశం వ్యసనం ప్రాప్తం భ్రాతరం యః పరిత్యజేత్, 5
కో నామ స భవేత్తస్య యమేష న పరిత్యజేత్.

ప్ర.అ. ఏషః=ఈ, రజనీచరః=రాక్షసుడు, సుదుష్టో వా=చాల దుష్టుడైనా, అదుష్టో వా=దుష్టుడు కాకపోయినా, కిమ్=ఏమి ? యః=ఎవడు, ఈదృశమ్=ఇట్టి, వ్యసనమ్=ఆపదను, ప్రాప్తమ్=పొందిన, భ్రాతరమ్=సోదరుని, పరిత్యజేత్=విడచివేయునో, తస్య=అట్టివానికి, ఏషః=ఇతడు, యమ్=ఎవనిని, న పరిత్యజేత్=విడువడో, సః=అట్టివాడు, కో నామ=ఎవడు, భవేత్=ఉండును ?

తా. ఈ రాక్షసుడు దుష్టుడు అయినా, కాకపోయినా మనకెందుకు ? ఇట్టి ఆపదలో ఉన్న సోదరునే విడిచిపెట్టిన వానికి విడవదగని వాడంటూ ఎవడైనా ఉండునా ! 5

మూ. వానరాధిపతేర్వాక్యం శ్రుత్వా సర్వానుదీక్ష్య తు, 6
ఈషదుత్స్మయమానస్తు లక్ష్మణం పుణ్యలక్షణమ్,
ఇతి హోవాచ కాకుత్స్థో వాక్యం సత్యపరాక్రమః. 7

ప్ర.అ. సత్యపరాక్రమః=సత్యమైన పరాక్రమము గల, కాకుత్స్థః=రాముడు, వానరాధిపతేః=సుగ్రీవునియొక్క, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, సర్వాన్=అందరినీ, ఉదీక్ష్య తు=చూచి, ఈషత్=కొంచెము, ఉత్స్మయమానః=నవ్వుచు, పుణ్యలక్షణమ్=పుణ్యమైన లక్షణములు గల, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, ఇతి=ఇట్లు, వాక్యమ్=వాక్యమును, ఉవాచ హ=పలికెను.

తా. సత్యమైన పరాక్రమము గల రాముడు సుగ్రీవుని మాటలు విని, అందరినీ చూచుచు, చిరునవ్వు నవ్వుచూ పుణ్యమైన లక్షణములు గల లక్ష్మణునితో ఇట్లు పలికెను. 6-7

మూ. అనధీత్య చ శాస్త్రాణి వృద్ధాననుపసేవ్య చ,
న శక్యమీదృశం వక్తుం యదువాచ హరీశ్వరః. 8

ప్ర.అ. హరీశ్వరః=సుగ్రీవుడు, యత్=ఏ వాక్యమును, ఉవాచ హ=పలికెనో, ఈదృశమ్=ఇట్టి వాక్యమును, వక్తుమ్=పలుకుటకు, శాస్త్రాణి=శాస్త్రములను, అనధీత్య=చదవకుండగా, వృద్ధాన్=పెద్దలను, అనుపసేవ్య చ=సేవించకుండగా, న - శక్యమ్=శక్యముకాదు.

తా. సుగ్రీవుడు పలికిన ఈ మాటలను, శాస్త్రములు చదువనివారు పెద్దల సేవ చేయనివారు మాటలాడజాలరు. 8

మూ. అస్తి సూక్ష్మతరం కించిద్యదత్ర ప్రతిభాతి మా,
ప్రత్యక్షం లౌకికం చాపి వర్తతే సర్వరాజసు. 9

ప్ర.అ. యత్=ఏది, సర్వరాజసు=సమస్తరాజులయందు, ప్రత్యక్షమ్=ప్రత్యక్షముగా, వర్తతే=ఉన్నదో, లౌకికం చాపి=లోకప్రసిద్ధమో, అట్టి, సూక్ష్మతరమ్=మిక్కిలి సూక్ష్మమైన, కించిత్=ఒకానొకటి, అస్తి=ఉన్నది; అత్ర=ఇక్కడ, మా=నన్ను గూర్చి, ప్రతిభాతి= తోచుచున్నది.

తా. ఇక్కడ మిక్కిలి సూక్ష్మమైన ఒక విషయ మున్నట్లు నాకు తోచుచున్నది. ఇది రాజుల కందరికి స్పష్టముగా తెలిసినది, లోకప్రసిద్ధమూ కూడ. 9

మూ. అమిత్రాస్తత్కులీనాశ్చ ప్రాతిదేశ్యాశ్చ కీర్తితాః,
వ్యసనేషు ప్రహర్తారస్తస్మాదయమిహాగతః. 10

ప్ర.అ. తత్కులీనాశ్చ=ఆ కులమునకు చెందినవాళ్లు, ప్రాతిదేశ్యాశ్చ=సరిహద్దులోని దేశములో ఉన్నవాళ్లు, అమిత్రాః=శత్రువులనీ, వ్యసనేషు=ఆపత్సమయములయందు, ప్రహర్తారః=దెబ్బతీయువారనీ, కీర్తితాః=చెప్పబడినారు. తస్మాత్=ఆ కారణమువలననే, అయమ్=ఇతడు, ఇహ=ఇక్కడికి, ఆగతః=వచ్చినాడు.

తా. ఒకే కులమునకు చెందినవాళ్లు, ప్రక్కనే ఉన్న దేశములో ఉన్నవాళ్లు శత్రువు లనీ, ఆపదలలో దెబ్బతీయుచుందు రనీ పెద్దలు చెప్పుదురు. అందుచేతనే ఇతడు ఇక్కడికి వచ్చినాడు. 10

మూ. అపాపాస్తత్కులీనాశ్చ మానయన్తి స్వకాన్ హితాన్,
ఏష ప్రాయో నరేన్ద్రాణాం శఙ్కనీయస్తు శోభనః. 11

ప్ర.అ. అపాపాః=పాపాత్ములు కాని, తత్కులీనాః=ఆ కులమునకే చెందిన

తురు. ప్రాయః=సాధారణముగా, నరేన్ద్రాణామ్=రాజులకు, శోభనః=ఉత్తముడైన, ఏషః=ఈ వ్యక్తి కూడ, శఙ్కనీయః=శంకింపదగినవాడే.

తా. ఆ కులమునకే చెందినవారైనను దుష్టులు కానివాళ్లు తమ హితులను గౌరవించుచుందురు. కాని రాజులు సాధారణముగా మంచివానిని కూడ శంకించుచుందురు. (ఇతడు మంచివాడే అయినను రావణుడు ఈతనిని శంకించినాడు.) 11

మూ. యస్తు దోషస్త్వయా ప్రోక్తో హ్యాదానేఽరిబలస్య చ,
తత్ర తే కీర్తయిష్యామి యథాశాస్త్రమిదం శృణు. 12

ప్ర.అ. అరిబలస్య=శత్రుసైన్యముయొక్క, ఆదానే=స్వీకరించుటయందు, యః=ఏ, దోషః=దోషము, త్వయా=నీచేత, ప్రోక్తః=చెప్పబడినదో, తత్ర= ఆ విషయమునందు, తే=నీకు, యథాశాస్త్రమ్=శాస్త్రానుసారముగా, కీర్తయిష్యామి= చెప్పెదను. ఇదమ్=దీనిని, శృణు=వినుము.

తా. శత్రువు దగ్గరనుండి వచ్చినవాళ్ళను స్వీకరించుటలో ఏ దోష మున్నదని నీవు చెప్పినావో ఆ విషయమునందు యథాశాస్త్రముగా చెప్పెదను వినుము. 12

మూ. న వయం తత్కులీనాశ్చ రాజ్యకాంక్షీ చ రాక్షసః,
పణ్డితా హి భవిష్యన్తి తస్మాద్గ్రాహ్యో విభీషణః. 13

ప్ర.అ. వయమ్=మనము, తత్కులీనాః చ=ఆతని కులమునకు చెంది నవారము, న= కాము. రాక్షసః=రాక్షసుడు, రాజ్యకాంక్షీ చ=రాజ్యమును కోరుచున్నాడు. (ఈ రాక్షసులు కూడ), పణ్డితాః=పండితులుగా, భవి ష్యన్తి=అగుదురు కదా. తస్మాత్=ఆ కారణమువలన, విభీషణః=విభీషణుడు, గ్రాహ్యః=గ్రహింపదగినవాడు.

తా. మనము ఈతని కులమునకు చెందినవారము కాము. అందుచేత అతనికి మనతో సహజశత్రుత్వ మేదీ లేదు. ఈ విభీషణునికి రాజ్యమునందు కోరిక ఉన్నది. రాక్షసుడే కదా బుద్ధివిహీనుడై ఉండును అని అనుటకు కూడ వీలులేదు; ఎందుచేత ననగా వాళ్లల్లో కూడ పండితులు (బుద్ధిమంతులు) ఉండవచ్చును. అందుచేత విభీషణుడు మిత్రుడుగా గ్రహింపదగినవాడే. 13

మూ. అవ్యగ్రాశ్చ ప్రహృష్టాశ్చ న భవిష్యన్తి సంగతాః,
ప్రణాదశ్చ మహానేష తతోఽస్య భయమాగతమ్, 14
ఇతి భేదం గమిష్యన్తి తస్మాద్గ్రాహ్యో విభీషణః.

ప్ర.అ. (జ్ఞాతులు) అవ్యగ్రాశ్చ=భయము లేనివారు గాను, ప్రహృష్టాశ్చ=సంతోషించినవారుగాను, సంగతాః=కలిసి ఉన్నవారుగాను, న భవిష్యన్తి=కారు. ఇతి=ఈ కారణమువలన, భేదమ్=భేదమును, గమిష్యన్తి=పొందగలరు. అతః=కావుననే, అస్య= వీనికి, భయమ్=భయము, ఆగతమ్=వచ్చినది. ఏషః=ఈ, ప్రణాదశ్చ=ధ్వని కూడ, మహాన్=గొప్పది. తస్మాత్=ఆ కారణమువలన, విభీషణః=విభీషణుడు, గ్రాహ్యః= గ్రహింపదగినవాడు.

తా. జ్ఞాతు లెవ్వరూ భయము లేక, సంతోషముతో కలిసి మెలిసి ఉండజాలరు. అందుచేతనే వాళ్లు విడిపోవుచుందురు. ఇతనికి రావణునినుండి భయము వచ్చి ఉండును. అందువలననే ఈతని ధ్వని చాల అధికముగా ఉన్నది. 14

మూ. న సర్వే భ్రాతరస్తాత భవన్తి భరతోపమాః, 15
మద్విధా వా పితుః పుత్రాః సుహృదో వా భవద్విధాః.

ప్ర.అ. తాత=వాయువా ! సర్వే=సమస్తమైన, భ్రాతరః=సోదరులు, భరతోపమాః=భరతునితో సమానులుగా, న భవన్తి=ఉండరు. పితుః=తండ్రికి, మద్విధాః=నావంటి, పుత్రాః=పుత్రులు, (ఉండరు). భవద్విధాః=నీవంటి, సుహృదో వా=స్నేహితులు గాని (ఉండరు).

తా. వాయువా ! అందరు సోదరులూ భరతునివంటివారే ఉండరు. తండ్రుల కుమారులందరూ నావంటివాళ్లే ఉండరు. స్నేహితులందరూ నీవంటివారే ఉండరు.

15

మూ. ఏవముక్తస్తు రామేణ సుగ్రీవః సహలక్ష్మణః, 16
ఉత్థాయేదం మహాప్రాజ్ఞః ప్రణతో వాక్యమబ్రవీత్.

ప్ర.అ. రామేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, మహాప్రాజ్ఞః=గొప్ప బుద్ధిమంతుడైన, సహలక్ష్మణః=లక్ష్మణునితో కూడిన, సుగ్రీవః= సుగ్రీవుడు, ఉత్థాయ=లేచి, ప్రణతః=నమస్కరించుచున్నవాడై, ఇదమ్=ఈ, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. మహాబుద్ధిశాలియైన లక్ష్మణసహితుడైన సుగ్రీవుడు రాముని మాటలు విని, లేచి, నమస్కరించుచు ఇట్లు పలికెను. 16

మూ. రావణేన ప్రణిహితం తమవేహి నిశాచరమ్, 17
తస్యాహం నిగ్రహం మన్యే క్షమం క్షమవతాం వర.

నిశాచరమ్= రాక్షసుని, రావణేన=రావణునిచేత, ప్రణిహితమ్=పంపబడినవాని నిగా, అవేహి= తెలుసుకొనుము. తస్య=వానియొక్క, నిగ్రహమ్=నిగ్రహమును, క్షమమ్=తగినదానినిగా, మన్యే=తలచుచున్నాను.

తా. ఓరిమి కలవారిలో శ్రేష్ఠుడైన రామా ! ఆ రాక్షసుణ్ణి రావణుడే గూఢచారిగా పంపి యుండును అను విషయమును గ్రహించుము. అందుచేత అతనిని నిగ్రహించుటయే యుక్తమని తలచెదను. 17

మూ. రాక్షసో జిహ్మయా బుద్ధ్యా సందిష్టోఽయ మిహాగతః, 18
ప్రహర్తుం త్వయి విశ్వస్తే విశ్వస్తే మయి వానఘ.
లక్ష్మణే వా మహాబాహో స బధ్యః సచివైః సహ, 19
రావణస్య నృశంసస్య భ్రాతా హ్యేష విభీషణః.

ప్ర.అ. అనఘ=దోషములు లేనివాడా ! మహాబాహో=గొప్పబాహువులు గలవాడా ! అయం రాక్షసః=ఈ రాక్షసుడు, విశ్వస్తే=విశ్వాసము పొందిన, త్వయి=నీయందు గాని, విశ్వస్తే=విశ్వాసము చెందిన, మయి వా=నాయందు గాని, లక్ష్మణే వా=లక్ష్మణునియందు గాని, ప్రహర్తుమ్=కొట్టుటకు, సందిష్టః=పంపబడిన వాడై, జిహ్మయా=వక్రమైన, బుద్ధ్యా=బుద్ధితో, ఇహ=ఇక్కడికి, ఆగతః=వచ్చినాడు. సః=అతడు, సచివైః సహ=మంత్రులతో కూడ, బధ్యః=బంధింపతగినవాడు. విభీషణః= విభీషణుడు, నృశంసస్య=క్రూరుడైన, రావణస్య=రావణునియొక్క, భ్రాతా హి=సోదరుడు కదా ?

తా. దోషములు లేనివాడవు, గొప్పబాహువులు గలవాడవు అయిన ఓ ! రామా ! ఈ రాక్షసుడు రావణుడు పంపగా, విశ్వాసముతో కూడిన నిన్ను గాని, నన్ను గాని, లక్ష్మణుని గాని చంపుటకై వక్రబుద్ధితో ఇక్కడికి వచ్చినాడు. ఈ విభీషణుడు క్రూరుడైన రావణుని సోదరుడు కదా ? అందుచేత ఇతనిని, ఇతని మంత్రులను కూడ బంధించవలెను. 18, 19

మూ. ఏవముక్త్వా రఘుశ్రేష్ఠం సుగ్రీవో వాహినీపతిః, 19
వాక్యజ్ఞో వాక్యకుశలం తతో మౌనముపాగమత్.

ప్ర.అ. వాక్యజ్ఞః=మాటలను ఎరిగిన, వాహినీపతిః=సేనాపతియైన, సుగ్రీవః= సుగ్రీవుడు, వాక్యకుశలమ్=మాటలలో నేర్పరియైన, రఘుశ్రేష్ఠమ్=రాముని గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, తతః=అటు పిమ్మట, మౌనమ్=మౌనమును, ఉపాగమత్=పొందెను.

తా. ఎట్లు మాటలాడవలెనో తెలిసిన సేనానాయకుడైన సుగ్రీవుడు మాటలలో నేర్పరియైన రామునితో ఇట్లు పలికి మౌనము వహించెను. 19

మూ. స సుగ్రీవస్య తద్వాక్యం రామః శ్రుత్వా విమృశ్య చ, 20
తతః శుభతరం వాక్యమువాచ హరిపుఙ్గవమ్.

ప్ర.అ. సః రామః=ఆ రాముడు, సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, తత్ వాక్యమ్= ఆ వాక్యమును, శ్రుత్వా=విని, విమృశ్య చ=ఆలోచించి, తతః=అటు పిమ్మట, హరిపుఙ్గవమ్=సుగ్రీవుని గూర్చి, శుభతరమ్=ఎక్కువ శుభమైన, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. రాముడు సుగ్రీవుని మాటలు విని బాగుగా ఆలోచించి అతనితో ఎక్కువ శుభమైన వాక్యమును పలికెను. 20

మూ. సుదుష్టో వా ప్యదుష్టో వా కిమేష రజనీచరః, 21
సూక్ష్మమప్యహితం కర్తుం మమాశక్తః కథంచన.

ప్ర.అ. ఏషః=ఈ, రజనీచరః=రాక్షసుడు, సుదుష్టో వా=చాలా దుష్టుడైనను, అదుష్టో వా=దుష్టుడు కాకపోయినను, కిమ్=ఏమి ? మమ=నాకు, కథంచన=ఏ విధముగాను కూడా, సూక్ష్మమ్=సూక్ష్మమైన, అహితమపి=అహితమును కూడ, కర్తుమ్= చేయుటకు, అశక్తః=సమర్థుడు కాదు.

తా. ఈ రాక్షసుడు చాలా దుష్టుడైనా, కాకపోయినా ఏమీ భయములేదు. ఇతడు ఏ విధముగాను కూడ నాకు ఏ మాత్రము అపకారము చేయజాలడు. 21

మూ. పిశాచాన్దానవాన్యక్షాన్ పృథివ్యాం చైవ రాక్షసాన్, 22
అఙ్గుల్యగ్రేణ తాన్ హన్యామిచ్ఛన్ హరిగణేశ్వర.

ప్ర. అ. హరిగణేశ్వర=వానరగణములకు రాజువైన సుగ్రీవా! ఇచ్ఛన్=కోరిన నేను, పృథివ్యామ్=భూమిమీద ఉన్న, తాన్=ఆ, పిశాచాన్=పిశాచములను, దానవాన్= దానవులను, యక్షాన్=యక్షులను, రాక్షసాన్ చైవ=రాక్షసులను, అఙ్గుల్యగ్రేణ=వ్రేలి కొనచేత, హన్యామ్=సంహరింతును.

తా. సుగ్రీవా ! నేను తలచుకొన్నచో ఈ భూమిమీద ఉన్న పిశాచములను, దానవులను, యక్షులను, రాక్షసులను కూడ వ్రేలికొనతో చంపగలను. 22

మూ. శ్రూయతే హి కపోతేన శత్రుః శరణమాగతః, 23
అర్చితశ్చ యథాన్యాయం స్వైశ్చ మాంసైర్నిమన్త్రితః.

ప్ర.అ. కపోతేన=పావురముచేత, శరణమ్=శరణమును, ఆగతః=పొందిన, శత్రుః=శత్రువు, యథాన్యాయమ్=న్యాయానుసారముగా, అర్చితశ్చ=పూజింపబ

పిలువబడినాడు అని, శ్రూయతే హి=వినబడుచున్నది గదా !

తా. పావురము శరణుజొచ్చిన శత్రువును న్యాయానుసారముగా పూజించి వానికి తన మాంసమును ఆహారముగా పెట్టిన దని వినుచున్నాము కదా ? 23

మూ. స హి తం ప్రతిజగ్రాహ భార్యాహన్తారమాగతమ్, 24
కపోతో వానరశ్రేష్ఠ కిం పునర్మద్విధో జనః.

ప్ర. అ. వానరశ్రేష్ఠ=వానరులలో శ్రేష్ఠుడా ! సః కపోతః=ఆ పావురము, ఆగతమ్= వచ్చిన, భార్యాహన్తారమ్=భార్యను చంపిన, తమ్=వానిని, ప్రతిజగ్రాహ హి=అతిథిగా అంగీకరించెను కదా ? మద్విధః=నావంటి, జనః=జనుడు, కిం పునః=చెప్పనేల.

తా. సుగ్రీవుడా ! తన భార్యను చంపిన ఆ శత్రువు ఇంటికి వచ్చినప్పుడు ఆ పావురము వానిని అతిథిగా స్వీకరించెను కదా ? అదే అట్లు చేసినప్పుడు నావంటి వాని మాట చెప్పవలెనా? 24

మూ. ఋషేః కణ్వస్య పుత్రేణ కణ్డునా పరమర్షిణా, 25
శృణు గాథా పురా గీతా ధర్మిష్ఠా సత్యవాదినా.

ప్ర. అ. పురా=పూర్వము, కణ్వస్య ఋషేః=కణ్వు డను ఋషియొక్క, పుత్రేణ= పుత్రుడు, సత్యవాదినా=సత్యము పలుకువాడు, పరమర్షిణా=గొప్ప ఋషీ అయిన, కణ్డునా=కండువుచేత, ధర్మిష్ఠా=ధర్మముతో కూడిన, గాథా=గాథ (శ్లోకము), గీతా=గానము చేయబడినది. శృణు=వినుము.

తా. కణ్వమహర్షి పుత్రుడు, సత్యమును పలుకువాడు, అయిన కండువను మహర్షి పూర్వము ధర్మసమ్మతమైన గాథలు గానము చేసినాడు (చెప్పినాడు). వాటిని వినుము. 25

మూ. బద్ధాఞ్జలిపుటం దీనం యాచన్తం శరణాగతమ్, 26
న హన్యాదానృశంస్యార్థమపి శత్రుం పరంతప.

ప్ర. అ. పరంతప=శత్రువులను పీడించు రాజా ! బద్ధాఞ్జలిపుటమ్=కట్ట బడిన దోసిలి కలవాడు, దీనమ్=దీనుడు, యాచన్తమ్=యాచించుచున్నవాడు, శరణాగతమ్=శరణుచెందినవాడు అయిన, శత్రుమ్ అపి=శత్రువును కూడ, ఆనృశంస్యార్థమ్=క్రూరత్వము లేకుండుటకై, న హన్యాత్=చంపకూడదు.

తా. శత్రుసంహారకుడవైన ఓ ! రాజా ! అంజలి ఘటించి, దీనుడై
ప్రార్థించుచు శరణుజొచ్చిన శత్రువును కూడ, తనకు క్రూరుడను అపకీర్తి

రాకూడదు అనుకొనువాడు చంపకూడదు. 26

మూ. ఆర్తో వా యది వా దృప్తః పరేషాం శరణం గతః, 27
అరిః ప్రాణాన్ పరిత్యజ్య రక్షితవ్యః కృతాత్మనా.

ప్ర. అ. కృతాత్మనా=సుశిక్షితమైన మనస్సు గలవానిచేత, పరేషామ్=ఇతరులయొక్క, శరణమ్=శరణమును, గతః=పొందిన, అరిః=శత్రువు, ఆర్తో వా=పీడితుడైనా, యది వా=లేక, దృప్తః=గర్వించినా, ప్రాణాన్=ప్రాణములను, పరిత్యజ్య=విడచి, రక్షితవ్యః=రక్షించదగినవాడు.

తా. ఇతరులను శరణుజొచ్చిన శత్రువు ఆర్తుడైనా, గర్వితుడైనా, వానిని, ఉత్తమమైన మనస్సు గలవాడు తన ప్రాణములనైనా ఇచ్చి రక్షించవలెను. 27

మూ. స చేద్భయాద్వా మోహాద్వా కామాద్వాపి న రక్షతి, 28
స్వయా శక్త్యా యథాన్యాయం తత్పాపం లోకగర్హితమ్.

ప్ర. అ. సః=అతడు, భయాద్వా=భయమువలన గాని, మోహాద్వా=అజ్ఞానము వలనగాని, కామాద్వాపి=కోరికచేత గాని, స్వయా=తన సంబంధమైన, శక్త్యా=శక్తిచేత, యథాన్యాయమ్=న్యాయానుసారముగా, న రక్షతి చేత్=రక్షింపకపోయినచో, తత్=అది, లోకగర్హితమ్=లోకమునందు నిందితమైన, పాపమ్=పాపము.

తా. శరణు పొందబడినవాడు శరణుజొచ్చిన వానిని భయమువలన గాని, అజ్ఞానమువలన గాని, ఏదైన కోరికవలన గాని న్యాయానుసారముగా స్వశక్తి చేత రక్షింపకపోయినచో అతడు లోకమునందు నిందితమైన పాపము చేసిన వాడగును. 28

మూ. వినష్టః పశ్యతస్తస్య రక్షిణః శరణం గతః, 29
ఆదాయ సుకృతం తస్య సర్వం గచ్ఛేదరక్షితః.

ప్ర. అ. శరణమ్=శరణమును, గతః=పొందినవాడై, అరక్షితః=రక్షింపబడక, తస్య= ఆ, రక్షిణః=రక్షకుడు, పశ్యతః=చూచుచుండగా, వినష్టః=నశించినవాడు, తస్య= వానియొక్క, సర్వమ్=సమస్తమైన, సుకృతమ్=పుణ్యమును, ఆదాయ=గ్రహించి, గచ్ఛేత్=వెళ్లును.

తా. శరణుజొచ్చినవాడు, రక్షింపబడకుండగా ఆ రక్షింపగలవాడు చూచుచుండగానే మరణించినచో ఆతడు వాని పుణ్యము నంతను తీసికొనిపోవును.

మూ. ఏవం దోషో మహానత్ర ప్రపన్నానామరక్షణే, 30
అస్వర్గ్యం చాయశస్యం చ బలవీర్యవినాశనమ్.

రక్షించకపోవుటయందు, ఏవమ్=ఇట్లు, మహాన్=గొప్ప, దోషః=దోషమున్నది. అస్వర్గమ్=స్వర్గమును ఇవ్వనిది. అయశస్యం చ=యశస్సును ఇవ్వనిది. బలవీర్య వినాశనమ్= బలమును వీర్యమును నశింపచేయునది.

తా. శరణుపొందిన వారిని రక్షించక పోవుటలో ఇట్టి గొప్ప దోషమున్నది. ఇది స్వర్గమును చెరచును; అపకీర్తి నిచ్చును. బలమును వీర్యమును నశింపచేయును.

మూ. కరిష్యామి యథార్థం తు కణ్డోర్వచనముత్తమమ్, 31
ధర్మిష్ఠం చ యశస్యం చ స్వర్గ్యం స్యాత్తు ఫలోదయమ్.

ప్ర. అ. కణ్డోః=కందువుయొక్క, ఉత్తమమ్=ఉత్తమమైన, వచనమ్=వచనమును, యథార్థమ్=యథార్థమైన దానినిగా, కరిష్యామి=చేయగలను. ధర్మిష్ఠమ్=ధర్మసమ్మతము, యశస్యమ్= కీర్తిని ఇచ్చునది, స్వర్గ్యమ్=స్వర్గము నిచ్చునది, ఫలోదయమ్=ఫలమును వృద్ధి పొందించునది, స్యాత్=అగును.

తా. కందువు చెప్పిన ఉత్తమమైన పై వచనమును యథార్థము చేసెదను. అట్లు చేయుట ధర్మసమ్మతము. కీర్తిని పెంచును. స్వర్గము నిచ్చును. సత్ఫలమును వృద్ధి చేయును. 31

మూ. సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే, 32
అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ.

ప్ర. అ. సకృదేవ=ఒక్కమాటే, ప్రపన్నాయ=శరణుజొచ్చినవాడై, తవ=నీవాడను, అస్మి=అయి ఉన్నాను, ఇతి=అని, యాచతే=ప్రార్థించుచున్నవానికి, సర్వభూతేభ్యః= సకలప్రాణులనుండీ, అభయమ్=అభయమును, దదామి=ఇచ్చుచున్నాను; ఏతత్=ఇది, మమ=నాయొక్క, వ్రతమ్=వ్రతము.

తా. ఎవ్వడైన వచ్చి నేను నీవాడను అని చెప్పుచు ఒక్క మాటు నన్ను శరణుపొందిన చాలును; వానికి సకలప్రాణులనుండి అభయము నిచ్చెదను. ఇది నా వ్రతము. 32

మూ. ఆనయైనం హరిశ్రేష్ఠ దత్తమస్యాభయం మయా, 33
విభీషణో వా సుగ్రీవ యది వా రావణః స్వయమ్.

ప్ర. అ. హరిశ్రేష్ఠ=వానరులలో శ్రేష్ఠుడైన, సుగ్రీవ=సుగ్రీవుడా ! విభీషణో వా= విభీషణుడైనా, యది వా=లేక, స్వయమ్=స్వయముగా, రావణః=రావణుడే అయినా, అస్య=వీనికి, మయా=నాచేత, అభయమ్=అభయము, దత్తమ్=ఇవ్వబడినది. ఏనమ్=ఇతనిని, ఆనయ=తీసికొని రమ్ము.

తా. వానరశ్రేష్ఠుడవైన సుగ్రీవా ! ఆ వచ్చినవాడు విభీషణుడైనా

లేదా సాక్షాత్తు రావణుడే అయినా ఇతనిని తీసికొని రమ్ము. నేను ఇతనికి అభయము ఇచ్చినాను. 33

మూ. రామస్య తు వచః శ్రుత్వా సుగ్రీవః ప్లవగేశ్వరః, 34
ప్రత్యభాషత కాకుత్థ్సం సౌహార్దేనాభిపూరితః.

ప్ర. అ. ప్లవగేశ్వరః=వానరప్రభువైన, సుగ్రివః=సుగ్రీవుడు, రామస్య=రామునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, సౌహార్దేన=స్నేహముతో, అభిపూరితః=నింపబడినవాడై, కాకుత్థ్సమ్=రాముణ్ణి గూర్చి, ప్రత్యభాషత=తిరిగి పలికెను.

తా. వానరరాజైన సుగ్రీవుడు రాముని మాటలు విని, స్నేహభావముతో నిండిన మనస్సుతో రామునితో ఇట్లు పలికెను. 34

మూ. కిమత్ర చిత్రం ధర్మజ్ఞ లోకనాథశిఖామణే, 35
యత్త్వమార్యం ప్రభాషేథాః సత్త్వవాన్ సత్పథే స్థితః.

ప్ర. అ. ధర్మజ్ఞ=ధర్మములు ఎరిగిన వాడా ! లోకనాథశిఖామణే=లోకమునకు ప్రభువులైన వారిలో శిరోమణి యైనవాడా ! సత్త్వవాన్=బలవంతుడవు, సత్పథే= ఉత్తమమార్గమునందు, స్థితః=ఉన్నవాడవు అయిన, త్వమ్=నీవు, ఆర్యమ్=పూజ్యమైన వాక్యమును, ప్రభాషేథాః ఇతి యత్=మాటలాడుదువు అనునది ఏది కలదో, అత్ర= దీనియందు, చిత్రమ్=ఆశ్చర్యమ్, కిమ్=ఏమి ?

తా. ధర్మములు తెలిసినవాడా ! లోకములను పరిపాలించువారిలో శిరోమణి యైనవాడా ! మహాబలశాలివి, ఉత్తమమార్గమునందు ప్రవర్తించువాడవు అయిన నీవు ఈ విధముగా పూజించదగిన మాటలు మాటలాడుచున్నా వన్నచో దీనిలో ఆశ్చర్యము ఏ మున్నది ! 35

మూ. మమ చాప్యన్తరాత్మాయం శుద్ధం వేత్తి విభీషణమ్, 36
అనుమానాచ్చ భావాచ్చ సర్వతః సుపరీక్షితః.

ప్ర. అ. మమ=నాయొక్క, అయమ్=ఈ, అన్తరాత్మా చ=అంతరాత్మ కూడ, విభీషణమ్=విభీషణుని, శుద్ధమ్=పరిశుద్ధునిగా, వేత్తి=తెలిసికొనుచున్నది. అనుమానాత్ చ=ఊహవలనను, భావాత్=భావమువలనను, సర్వతః=అన్ని వైపులనుండి, సుపరీక్షితః= బాగా పరీక్షింపబడినాడు.

తా. ఈ విభీషణుడు మంచివాడే అని నా అంతరాత్మ కూడ చెప్పుచున్నది. ఊహను పట్టి, ఈతనిలో కనబదు భావమును పట్టి అన్ని

మూ. తస్మాత్ క్షిప్రం సహాస్మాభిస్తుల్యో భవతు రాఘవ, 37
విభీషణో మహాప్రాజ్ఞః సఖిత్వం చాభ్యుపైతు నః.

ప్ర. అ. రాఘవ=రామా ! తస్మాత్=ఆ కారణమువలన, మహాప్రాజ్ఞః=గొప్ప బుద్ధి గల, విభీషణః=విభీషణుడు, క్షిప్రమ్=శీఘ్రముగా, అస్మాభిః సహ=మాతోకూడ, తుల్యః=సమానుడు, భవతు=అగుగాక. నః=మనకు, సఖిత్వం చ= మిత్రత్వమును కూడ, అభ్యుపైతు=పొందుగాక.

తా. రామా ! అందువలన గొప్ప బుద్ధిగల ఈ విభీషణుడు శీఘ్రముగా మాతో సమానుడై మనకు మిత్రు డగుగాక. 37

మూ. తతస్తు సుగ్రీవవచో నిశమ్యత
ద్ధరీశ్వరేణాభిహితం నరేశ్వరః,
విభీషణేనాశు జగామ సంగమం
పతత్త్రిరాజేన యథా పురందరః. 38

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే అష్టాదశః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, నరేశ్వరః=నరుల ప్రభువైన రాముడు, తత్=ఆ, సుగ్రీవవచః=సుగ్రీవుని వాక్యమును, నిశమ్య=విని, పురందరః=దేవేంద్రుడు, పతత్త్రిరాజేన యథా=గరుత్మంతునితో వలె, విభీషణేన=విభీషణునితో, ఆశు=శీఘ్రముగా, హరీశ్వరేణ=సుగ్రీవునిచేత, అభిహితమ్=చెప్పబడిన, సంగమమ్=సమాగమమును, జగామ=పొందెను.

తా. పిమ్మట రాజైన రాముడు సుగ్రీవుని మాటలు విని, అతడు చెప్పిన విధముగా, వెంటనే దేవేంద్రుడు గరుత్మంతునితో కలిసి నట్లు విభీషణునితో కలిసెను. 38

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో పదునెనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకోనవింశః సర్గః

[ఆకాశమునుండి దిగివచ్చి విభీషణుడు రాముని పాదములను శరణు జొచ్చుట; రాముడు ప్రశ్నించగా అతడు రావణునకున్న బలమును గూర్చి చెప్పుట; రాముడు "నేను రావణుని చంపెదను" అని ప్రతిజ్ఞ చేసి విభీషణుని లంకారాజ్యమునందు అభిషిక్తుని జేయుట; విభీషణుని అభిప్రాయము ప్రకారము రాముడు సముద్రుని సాహాయ్యము కోరుచు దీక్షబూని సముద్రతటముపై కూర్చుండుట.]

మూ. రాఘవేణాభయే దత్తే సంనతో రావణానుజః,
విభీషణో మహాప్రాజ్ఞో భూమిం సమవలోకయత్. 1

ప్ర. అ. రాఘవేణ=రామునిచేత, అభయే=అభయము, దత్తే=ఇవ్వబడినదగుచుండగా, రావణానుజః=రావణుని తమ్ముడైన, మహాప్రాజ్ఞః=గొప్ప బుద్ధి గల, విభీషణః= విభీషణుడు, సంనతః=వంగినవాడై, భూమిమ్=భూమిని, సమవలోకయత్=చూచెను.

తా. రాముడు అభయ మిచ్చిన పిమ్మట, రావణుని తమ్ముడు, మహాబుద్ధిమంతుడూ అయిన విభీషణుడు క్రిందికి వంగి భూమిని చూచెను. 1

మూ. ఖాత్సపాతావనిం హృష్టో భక్తైరనుచరైః సహ,
స తు రామస్య ధర్మాత్మా నిపపాత విభీషణః. 2

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడైన, సః=ఆ, విభీషణః= విభీషణుడు, హృష్టః=సంతోషించినవాడై, ఖాత్=ఆకాశమునుండి, భక్తైః=భక్తులైన, అనుచరైః సహ= అనుచరులతో కూడ, అవనిమ్=భూమిని గూర్చి, పపాత=దిగెను. రామస్య=రాముని సమీపమునందు, నిపపాత=పడెను (నేలను ముట్టెను).

తా. ధర్మాత్ముడైన విభీషణుడు సంతోషించుచు భక్తులైన అనుచరులతో కూడ ఆకాశమునుండి దిగి రాముని దగ్గర నేలను స్పృశించెను. 2

మూ. పాదయోర్నిపపాతాథ చతుర్భిః సహ రాక్షసైః,
అబ్రవీచ్చ తదా వాక్యం రామం ప్రతి విభీషణః. 3
ధర్మయుక్తం చ యుక్తం చ సాంప్రతం సంప్రహర్షణమ్.

ప్ర. అ. అథ =అటుపిమ్మట, విభీషణః=విభీషణుడు, చతుర్భిః=నలుగురు, రాక్షసైః సహ=రాక్షసులతో కూడ, పాదయోః=పాదములమీద, నిపపాత=పడెను. రామం ప్రతి= రాముణ్ణి గూర్చి, ధర్మయుక్తమ్=ధర్మముతో కూడినది, యుక్తం చ=యుక్తియుక్తము, సాంప్రతమ్=తగినది, సంప్రహర్షణమ్=ఆనందింపచేయునది అయిన, వాక్యమ్=వాక్యము, అబ్రవీచ్చ=పలికెను కూడ.

తా. విభీషణుడు అటుపిమ్మట నలుగురు రాక్షసులతో కలిసి రాముని పాదములపై పడి, ఆతనితో ధర్మసంమతము, యుక్తియుక్తము, తగినది, ఆనందకరము అయిన వాక్యమును పలికెను. 3

మూ. అనుజో రావణస్యాహం తేన చాస్మ్యవమానితః, 4
భవన్తం సర్వభూతానాం శరణ్యం శరణం గతః.

ప్ర. అ. అహమ్=నేను, రావణస్య=రావణునియొక్క, అనుజః=తమ్ముడను. తేన=వానిచేత, అవమానితశ్చ=అవమానింపబడితిని. సర్వభూతానామ్=సకల భూతములకు, శరణ్యమ్=రక్షకుడవైన, భవన్తమ్=నిన్ను, శరణం గతః=శరణు పొందినాను.

తా. నేను రావణుని తమ్ముడను. ఆతనిచేత అవమానింపబడినాను. సకలప్రాణులకు రక్షకుడవైన నిన్ను శరణు పొందినాను. 4

మూ. పరిత్యక్తా మయా లఙ్కా మిత్రాణి చ ధనాని చ, 5
భవద్గతం హి మే రాజ్యం జీవితం చ సుఖాని చ.

ప్ర. అ. మయా=నాచేత, లఙ్కా=లంక, పరిత్యక్తా=విడువబడినది. మిత్రాణి చ=స్నేహితులు, ధనాని చ=ధనములూ కూడ (విడువబడినవి). మే=నాయొక్క, రాజ్యమ్=రాజ్యము, భవద్గతం హి=నీపై ఆధారపడి ఉన్నది. జీవితమ్=నా జీవితము, సుఖాని చ= సుఖములూ కూడ నీపై ఆధారపడి ఉన్నది.

తా. నేను లంకను, మిత్రులను, ధనములను పరిత్యజించి వచ్చినాను. నా రాజ్యము, జీవితము, సుఖములూ కూడ నీపై ఆధారపడి ఉన్నవి. 5

మూ. తస్య తద్వచనం శ్రుత్వా రామో వచనమబ్రవీత్, 6
వచసా సాన్త్వయిత్వైనం లోచనాభ్యాం పిబన్నివ,
ఆఖ్యాహి మమ తత్త్వేన రాక్షసానాం బలాబలమ్. 7

ప్ర. అ. రామః=రాముడు, తస్య=వానియొక్క, తత్ వచనమ్=ఆ వచనమును, శ్రుత్వా=విని, వచసా=వాక్కుచేత, ఏనమ్=వీనిని, సాన్త్వయిత్వా=ఓదార్చి, లోచనాభ్యామ్=నేత్రములతో, పిబన్నివ=త్రాగుచున్నవాడు వలె, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను. రాక్షసానామ్=రాక్షసులయొక్క, బలాబలమ్=బలాబలములను, మమ=నాకు, తత్త్వేన=యథార్థముగా, ఆఖ్యాహి=చెప్పుము.

తా. రాముడు ఆతని మాటలు విని నేత్రములతో త్రాగుచున్నాడా అనట్లు ప్రేమపూర్వకముగా చూచుచు, మాటలతో ఓదార్చి, ఇట్లు పలికెను.

"రాక్షసుల బలాబలములను గూర్చి నాకు యథార్థముగా చెప్పుము." 6, 7

మూ. ఏవముక్తం తదా రక్షో రామేణాక్లిష్టకర్మణా,
రావణస్య బలం సర్వమాఖ్యాతుముపచక్రమే. 8

ప్ర. అ. తదా=అప్పుడు, అక్లిష్టకర్మణా=క్లేశములేని కర్మలు గల, రామేణ= రామునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తమ్=పలకబడిన, రక్షః=రాక్షసుడు, రావణస్య= రావణునియొక్క, సర్వమ్=సమస్తమైన, బలమ్=బలమును గూర్చి, ఆఖ్యాతుమ్=చెప్పుటకు, ఉపచక్రమే=ప్రారంభించెను.

తా. శ్రమపడకుండగా కార్యములు సాధించు రాముడు ఇట్లు ప్రశ్నించగా ఆ విభీషణుడు అప్పుడు రావణున కున్న బలమును గూర్చి పూర్తిగా చెప్పుటకు ఇట్లు ప్రారంభించెను. 8

మూ. అవధ్యః సర్వభూతానాం గన్ధర్వోరగపక్షిణామ్,
రాజపుత్ర దశగ్రీవో వరదానాత్స్వయంభువః. 9

ప్ర.అ. రాజపుత్ర=రాజకుమారా ! స్వయంభువః=బ్రహ్మయొక్క, వరదానాత్= వరదానమువలన, దశగ్రీవః=రావణుడు, గన్ధర్వోరగపక్షిణామ్=గంధర్వులకు, ఉరగులకు, పక్షులకు, సర్వభూతానామ్=సకలప్రాణులకు, అవధ్యః=చంప శక్యము కానివాడు.

తా. దశరథరాజపుత్రుడవైన, రామా ! బ్రహ్మ వరము లిచ్చిఉండుటచే, రావణుని గంధర్వులు గాని, ఉరగులు గాని, పక్షులు గాని, మరి ఏ ప్రాణులు గాని చంపజాలవు. 9

మూ. రావణానన్తరో భ్రాతా మమ జ్యేష్ఠశ్చ వీర్యవాన్,
కుమ్భకర్ణో మహాతేజాః శక్రప్రతిబలో యుధి. 10

ప్ర. అ. రావణానన్తరః=రావణునికి తరవాతివాడైన, భ్రాతా=సోదరుడు, మమ= నాకు, జ్యేష్ఠశ్చ=అన్నగారు, వీర్యవాన్=పరాక్రమవంతుడు, మహాతేజాః=గొప్ప తేజస్సు గలవాడు అయిన, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, యుధి=యుద్ధమునందు, శక్రప్రతిబలః=దేవేంద్రుని ఎదిరించు బలము గలవాడు.

తా. రావణుని తరువాతి వాడైన సోదరుడు, నాకంటె పెద్దవాడు, గొప్ప పరాక్రమము, తేజస్సు గలవాడు అయిన కుంభకర్ణుడు యుద్ధములో దేవేంద్రుని ఎదిరించగలిగిన బలము కలవాడు. 10

మూ. రామ సేనాపతిస్తస్య ప్రహస్తో యది తే శ్రుతః,
కైలాసే యేన సమరే మణిభద్రః పరాజితః. 11

ప్ర.అ. రామ=రామా ! యేన=ఎవనిచేత, కైలాసే=కైలాసమునందు, సమరే=యుద్ధమునందు, మణిభద్రః=మణిభద్రుడు, పరాజితః=ఓడించబడినాడో అట్టి, తస్య సేనాపతిః=అతని సేనాపతియైన, ప్రహస్తః=ప్రహస్తుడు, తే=నీకు, శ్రుతః యది= వినబడి ఉన్నాడా !

తా. రామా ! అతని సేనాపతియైన ప్రహస్తుని గూర్చి నీవు విని ఉందువు. అతడు కైలాసపర్వతముమీద జరిగిన యుద్ధములో మణిభద్రుణ్ణి ఓడించినాడు. 11

మూ. బద్ధగోధాఙ్గులిత్రశ్చ అవధ్యకవచో యుధి,
ధనురాదాయ యస్తిష్ఠన్నదృశ్యో భవతీన్ద్రజిత్. 12

ప్ర. అ. యః=ఏ, ఇంద్రజిత్=ఇంద్రజిత్తు ఉన్నాడో అతడు, బద్ధగోధాఙ్గులిత్రశ్చ= కట్టుకొనబడిన గోధ (చేతికి వారి దెబ్బ తగలకుండగా కట్టుకొనిన ఉడుము చర్మము), వ్రేళ్ల కవచములు గలవాడై, అవధ్యకవచః=భేదింప శక్యము కాని కవచము గలవాడై, ధనుః=ధనుస్సును, ఆదాయ=ధరించి, యుధి=యుద్ధమునందు, తిష్ఠన్=నిలచుచు, అదృశ్యః= కనబడనివాడు, భవతి=అగును.

తా. ఇంద్రజిత్తు యుద్ధములో గోధను వ్రేళ్ల తొడుగులను కట్టుకొని, భేదింప శక్యము కాని కవచమును తొడిగికొని, ధనస్సు ధరించి యుద్ధములో నిలబడినచో అతడు ఇతరులకు కనబడడు. 12

మూ. సంగ్రామే సుమహద్వ్యూహే తర్పయిత్వా హుతాశనమ్,
అన్తర్ధానగతః శ్రీమానిన్ద్రజిద్ధన్తి రాఘవ. 13

ప్ర. అ. రాఘవ=రామా ! శ్రీమాన్=శ్రీమంతుడైన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, హుతాశనమ్=అగ్నిని, తర్పయిత్వా=తృప్తిపొందించి, అన్తర్ధానగతః=అంతర్ధానము పొందినవాడై, సుమహద్వ్యూహే= చాల గొప్పదైన సేనావ్యూహము గల, సంగ్రామే= యుద్ధరంగమునందు, హన్తి=చంపును.

తా. రామా ! శ్రీమంతుడైన ఇంద్రజిత్తు అగ్నిని హోమములచే తృప్తిపొందించి అంతర్ధానము చెంది, గొప్ప సేనావ్యూహములు గల యుద్ధములో శత్రువులను సంహరించును. 13

మూ. మహోదరమహాపార్శ్వౌ రాక్షసశ్చాప్యకమ్పనః,
అనీకపాస్తు తస్యైతే లోకపాలసమా యుధి. 14

ప్ర. అ. మహోదరమహాపార్శ్వౌ=మహోదరమహాపార్శ్వులు, అకమ్పనః=అకంపను డను, రాక్షసశ్చ=రాక్షసుడు, యుధి=యుద్ధమునందు, లోకపాలసమాః=లోకపాలులతో సమానులైన, ఏతే=వీరు, తస్య=వానియొక్క,

అనీకపాః=సేనానాయకులు.

తా. లోకపాలురతో సమానులైన మహోదరమహాపార్శ్వులు, అకంపనుడు అను ముగ్గురూ యుద్ధములో ఇతని సేనానాయకులు. 14

మూ. దశకోటిసహస్రాణి రక్షసాం కామరూపిణామ్,
మాంసశోణితభక్ష్యాణాం లఙ్కాపురనివాసినామ్. 15

ప్ర. అ. కామరూపిణామ్=స్వేచ్ఛారూపము గలవారు, మాంసశోణితభక్ష్యాణామ్=మాంసము, రక్తము ఆహారముగా గలవారు, లఙ్కాపురనివాసినామ్=లంకాపురమునందు నివసించువారు అయిన, రక్షసామ్=రాక్షసులయొక్క, దశకోటి సహస్రాణి=పదివేల కోట్లు ఉన్నవి.

తా. లంకాపురములో స్వేచ్ఛగా రూపములను ధరించ గల, రక్త మాంసములు భుజించు పదివేల కోట్లమంది రాక్షసులు నివసించుచున్నారు. 15

మూ. స తైస్తు సహితో రాజా లోకపాలానయోధయత్
సహ దేవైస్తు తే భగ్నా రావణేన దురాత్మనా. 16

ప్ర. అ. సః=అ, రాజా=రాక్షసరాజు, తైః=ఆ రాక్షసులతో, సహితః= కూడినవాడై, లోకపాలాన్=లోకపాలురను, అయోధయత్=యుద్ధముచేయించెను. తే= ఆ లోకపాలకులు, దేవైః సహ=దేవతలతో కూడ, దురాత్మనా=దురాత్ముడైన, రావణేన= రావణునిచేత, భగ్నాః=ఓడించబడినారు.

తా. రావణుడు ఆ రాక్షసులతో వెళ్లి లోకపాలురతో యుద్ధము చేసెను. ఆ లోకపాలురు, ఇతరదేవతలూ కూడ దురాత్ముడైన ఆ రావణుని చేతిలో ఓడిపోయిరి. 16

మూ. విభీషణస్య తు వచస్తచ్ఛ్రుత్వా రఘుసత్తమః,
అన్వీక్ష్య మనసా సర్వమిదం వచనమబ్రవీత్. 17

ప్ర. అ. రఘుసత్తమః=రాముడు, విభీషణస్య=విభీషణునియొక్క, తత్=అ, వచః=వచనమును, శ్రుత్వా=విని, సర్వమ్=సమస్తమును, మనసా=మనస్సుచేత, అన్వీక్ష్య=పరిశీలించి, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. రాముడు విభీషణుని మాటలు విని, ఆ విషయము నంతా మనసా పరిశీలించి ఇట్లు పలికెను. 17

మూ. యాని కర్మాపదానాని రావణస్య విభీషణ,

ప్ర. అ. విభీషణ=విభీషణుడా ! రావణస్య=రావణునియొక్క, యాని=ఏ, కర్మాపదానాని=శౌర్యముతో చేసిన పనులు, ఆఖ్యాతాని=చెప్పబడినవో, తాని=వాటిని, తత్త్వేన=యథార్థముగా, అహమ్=నేను, అవగచ్ఛామి హి=తెలిసికొనుచున్నాను కదా.

తా. విభీషణా ! రావణుడు శౌర్యముతో పూర్వము చేసిన పనులను గూర్చి నీవు చెప్పితివి. వాటిని బాగుగా అర్థము చేసికొన్నాను. 18

మూ. అహం హత్వా దశగ్రీవం సప్రహస్తం సహాత్మజమ్,
రాజానం త్వాం కరిష్యామి సత్యమేతచ్ఛృణోతు మే. 19

ప్ర. అ. అహమ్=నేను, సప్రహస్తమ్=ప్రహస్తునితో కూడిన, సహాత్మజమ్=కుమారునితో కూడిన, దశగ్రీవమ్=రావణుని, హత్వా=చంపి, త్వామ్=నిన్ను, రాజానమ్=రాజునుగా, కరిష్యామి=చేసెదను. మే=నాయొక్క, ఏతత్=ఈ, సత్యమ్=సత్యమైన మాటను, శృణోతు=వినెదవుగాక.

తా. నేను రావణుని, ప్రహస్తుని, ఇంద్రజిత్తును చంపి నిన్ను రాజును చేసెదను. నేను నిజముగా చెప్పుచున్న మాట వినుము. 19

మూ. రసాతలం వా ప్రవిశేత్పాతాలం వాపి రావణః,
పితామహసకాశం వా న మే జీవన్విమోక్ష్యతే. 20

ప్ర. అ. రావణః=రావణుడు, రసాతలమ్=రసాతలమును గాని, పాతాలం వాపి= పాతాలమును గాని, ప్రవిశేత్=ప్రవేశించుగాక. పితామహసకాశం వా=బ్రహ్మదేవుని సమీపమును గాని (చేరుగాక). జీవన్=జీవించి, మే=నాకు (నానుండి) న విమోక్ష్యతే= విడువబడడు.

తా. రావణుడు రసాతలములో ప్రవేశించినా, పాతాళములో ప్రవేశించినా, బ్రహ్మదేవుని లోకమునకు వెళ్లినా నేను అతనిని ప్రాణాలతో విడువను. 20

మూ. అహత్వా రావణం సంఖ్యే సపుత్రజనబాన్ధవమ్,
అయోధ్యాం న ప్రవేక్ష్యామి త్రిభిస్తైర్భ్రాతృభిః శపే. 21

ప్ర. అ. సపుత్రజనబాన్ధవమ్=పుత్రులతోను, పరివారముతోను, బంధువులతోను కూడిన, రావణమ్=రావణుని, సంఖ్యే=యుద్ధమునందు, అహత్వా=చంపకుండగా, అయోధ్యామ్=అయోధ్యను, న ప్రవేక్ష్యామి=ప్రవేశించను. తైః=ఆ, త్రిభిః= ముగ్గురు, భ్రాతృభిః=సోదరులతో, శపే=ఒట్టుపెట్టుచున్నాను.

తా. యుద్ధములో రావణుని వాని పుత్రపరివారబంధువులతో సహా

చంపకుండా అయోధ్యలో ప్రవేశించను. నా ముగ్గురు సోదరులమీద ఒట్టు పెట్టి చెప్పుచున్నాను. 21

మూ. శ్రుత్వా తు వచనం తస్య రామస్యాక్లిష్టకర్మణః,
శిరసా వన్ద్య ధర్మాత్మా వక్తుమేవ ప్రచక్రమే. 22

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడైన విభీషణుడు, అక్లిష్టకర్మణః=శ్రమ లేని పనులు గల, తస్య రామస్య=ఆ రామునియొక్క, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, శిరసా=శిరస్సుచేత, ఆవన్ద్య=నమస్కరించి, వక్తుమేవ=చెప్పుటకే, ప్రచక్రమే= ఉపక్రమించెను.

తా. ధర్మాత్ముడైన విభీషణుడు శ్రమపడకుండగా పనులు సాధించు ఆ రాముని మాటలు విని, తల వంచి నమస్కరించి మాటలాడుటకు ఉపక్రమించెను.

మూ. రాక్షసానాం వధే సాహ్యం లఙ్కాయాశ్చ ప్రధర్షణే,
కరిష్యామి యథాప్రాణం ప్రవేక్ష్యామి చ వాహినీమ్. 23

ప్ర.అ. లఙ్కాయాః=లంకయొక్క, ప్రధర్షణే=ఎదిరించుటయందు, రాక్షసానామ్= రాక్షసులయొక్క, వధే=వధయందు, సాహ్యమ్=సాహాయ్యమును, కరిష్యామి= చేయుగలను. యథాప్రాణమ్=నా శక్తిని అనుసరించి, వాహినీమ్=సేనను, ప్రవేక్ష్యామి చ = ప్రవేశించెదను కూడ.

తా. లంకను ముట్టడించి రాక్షసులను చంపుటకు సహాయము చేసెదను. నా శక్తిని అనుసరించి, శత్రుసైన్యములో ప్రవేశించి యుద్ధము కూడ చేసెదను.

మూ. ఇతి బ్రువాణం రామస్తు పరిష్వజ్య విభీషణమ్,
అబ్రవీల్లక్ష్మణం ప్రీతః సముద్రాజ్జలమానయ. 24

ప్ర. అ. రామస్తు=రాముడైతే, ప్రీతః=సంతోషించినవాడై, ఇతి=ఇట్లు, బ్రువాణమ్=పలుకుచున్న, విభీషణమ్=విభీషణుని, పరిష్వజ్య=కౌగలించుకొని, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, అబ్రవీత్=పలికెను. సముద్రాత్=సముద్రమునుండి, జలమ్= జలమును, ఆనయ=తీసికొనిరమ్ము.

తా. రాముడు సంతోషించి, ఈ విధముగా పలుకుచున్న విభీషణుని కౌగిలించుకొని లక్ష్మణునితో ఇట్లు పలికెను. "సముద్రమునుండి జలము తీసికొనిరమ్ము." 24

మూ. తేన చేమం మహాప్రాజ్ఞమభిషిఞ్చ విభీషణమ్,

రాజానం రక్షసాం క్షిప్రం ప్రసన్నే మయి మానద. 25

ప్ర. అ. మానద=గౌరవమును ఇచ్చువాడా ! మయి=నేను, ప్రసన్నే=ప్రసన్నుడ నగుచుండగా, మహాప్రాజ్ఞమ్=గొప్ప బుద్ధి గల, ఇమమ్=ఈ, విభీషణమ్= విభీషణుని, రక్షసామ్=రాక్షసులయొక్క, రాజానమ్=రాజునుగా, క్షిప్రమ్=శీఘ్రముగా, తేన=ఆ జలముతో, అభిషిఞ్చ=అభిషేకించుము.

తా. ఇతరుల గౌరవమును పెంచు ఓ ! లక్ష్మణా ! మహాబుద్ధిశాలియైన ఈ విభీషణుణ్ణి ఆ జలముతో, రాక్షసరాజునుగా వెంటనే అభిషేకించుము; నేను సంతోషించెదను. 25

మూ. ఏవముక్తస్తు సౌమిత్రిరభ్యషిఞ్చద్విభీషణమ్,
మధ్యే వానరముఖ్యానాం రాజానం రాజశాసనాత్. 26

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలుకబడిన, సౌమిత్రిః=లక్ష్మణుడు, వానరముఖ్యానామ్=వానరనాయకులయొక్క, మధ్యే=మధ్యయందు, రాజశాసనాత్= రాజుయొక్క ఆజ్ఞ వలన, విభీషణమ్=విభీషణుణ్ణి, రాజానమ్=రాజునుగా, అభ్యషిఞ్చత్=అభిషేకించెను.

తా. లక్ష్మణుడు రాముని మాటలు విని, వానరనాయకుల మధ్య, రాముని ఆజ్ఞ ప్రకారము ఆ విభీషణుని రాక్షసరాజునుగా అభిషిక్తుని చేసెను. 26

మూ. తం ప్రసాదం తు రామస్య దృష్ట్వా సద్యః ప్లవఙ్గమాః,
ప్రచుక్రుశుర్మహాత్మానం సాధు సాధ్వితి చాబ్రువన్. 27

ప్ర. అ. ప్లవఙ్గమాః=వానరులు, రామస్య=రామునియొక్క, తమ్=ఆ, సద్యః=వెంటనే, ప్రసాదమ్=అనుగ్రహమును, దృష్ట్వా=చూచి, ప్రచుక్రుశుః= బిగ్గరగా అరచిరి. మహాత్మానమ్=మహాత్ముడైన రాముణ్ణి గూర్చి, సాధు సాధు=బాగు బాగు అని, అబ్రువన్ చ=పలికిరి కూడా.

తా. వానరులు రాముడు వెంటనే చూపిన అనుగ్రహమును చూచి సంతోషముతో ధ్వని చేయుచు "బాగు బాగు" అని ఆ మహాత్ముడైన రాముణ్ణి ప్రశంసించిరి. 27

మూ. అబ్రవీచ్చ హనూమాంశ్చ సుగ్రీవశ్చ విభీషణమ్,
కథం సాగరమక్షోభ్యం తరేమ వరుణాలయమ్. 28
సైన్యైః పరివృతాః సర్వే వానరాణాం మహౌజసామ్.

ప్ర. అ. హనూమాంశ్చ=హనుమంతుడు, విభీషణమ్=విభీషణుని గూర్చి,

అబ్రవీత్= పలికెను. సుగ్రీవశ్చ=సుగ్రీవుడు కూడ పలికెను. సర్వే=మన మందరమూ, మహౌజసామ్= గొప్ప తేజస్సు గల, వానరాణామ్=వానరుల యొక్క, సైన్యైః=సైన్యములతో, పరివృతాః= కూడినవారమై, అక్షోభ్యమ్=క్షోభింప శక్యము కాని, వరుణాలయమ్=వరుణునకు నివాసమైన, సాగరమ్=సముద్రమును, కథమ్=ఎట్లు, తరేమ=దాటెదము ?

తా. హనుమంతుడు సుగ్రీవుడు - "గొప్ప తేజస్సు గల ఈ వానరులతో కలిసి మన మందరము, క్షోభింప శక్యము కాని, వరుణదేవనివాసస్థానమైన సముద్రమును దాటుట ఎట్లు ?" అని విభీషణుని అడిగిరి. 28

మూ. ఉపాయైరభిగచ్ఛామ యథా నదనదీపతిమ్, 29
తరేమ తరసా సర్వే ససైన్యా వరుణాలయమ్.

ప్ర. అ. నదనదీపతిమ్=నదములకు నదులకు భర్తయైన, వరుణాలయమ్=సముద్రమును, ససైన్యాః=సైన్యముతో కూడిన, సర్వే=అందరమూ, తరసా=బలము చేత, యథా= ఎట్లు, తరేమ=దాటుదుమో అట్లు, ఉపాయైః=ఉపాయములచేత, అభిగచ్ఛామ= చేరుదము.

తా. పశ్చిమాభిముఖముగా ప్రవహించే నదాలకు, పూర్వాభిముఖముగా ప్రవహించే నదులకు పతియైన ఈ సముద్రమును సైన్యసహితులమైన మన మందరము బలముతో దాటుటకై ఉపాయములతో సమీపించెదము. అట్టి ఉపాయములు చెప్పుము. 29

మూ. ఏవముక్తస్తు ధర్మాత్మా ప్రత్యువాచ విభీషణః, 30
సముద్రం రాఘవో రాజా శరణం గన్తుమర్హతి.

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, ధర్మాత్మా=ధర్మాత్ముడైన, విభీషణః=విభీషణుడు, ప్రత్యువాచ=తిరిగి పలికెను. రాజా=రాజైన, రాఘవః= రాముడు, సముద్రమ్=సముద్రమును, శరణమ్=శరణమును, గన్తుమ్= పొందుటకు, అర్హతి=తగి ఉన్నాడు.

తా. ధర్మాత్ముడైన విభీషణుడు వారి మాటలు విని ఇట్లు పలికెను. "రాజైన రాముడు సముద్రమును శరణుపొందుట మంచిది." 30

మూ. ఖనితః సగరేణాయమప్రమేయో మహోదధిః, 31
కర్తుమర్హతి రామస్య జ్ఞాతేః కార్యం మహోదధిః.

ప్ర. అ. అప్రమేయః=ఇంత అని కొలవ శక్యము కాని, అయమ్=ఈ, మహోదధిః= మహాసముద్రము, సగరేణ=సగరునిచేత, ఖనితః=తవ్వించబడినాడు.

కార్యమ్= కార్యమును, కర్తుమ్=చేయుటకు, అర్హతి=తగి ఉన్నాడు.

తా. "తెలియ శక్యము కాని ప్రమాణము గల ఈ మహాసముద్రమును రాముని పూర్వికుడైన సగరుడు త్రవ్వించినాడు. అందుచేత ఇతడు బంధువైన రాముని కార్యమును చేయగలడు." 31

మూ. ఏవం విభీషణేనోక్తో రాక్షసేన విపశ్చితా, 32
ఆజగామాథ సుగ్రీవో యత్ర రామః సలక్ష్మణః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, విపశ్చితా=విద్వాంసుడైన, రాక్షసేన=రాక్షసుడైన, విభీషణేన=విభీషణునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, సుగ్రీవః=సుగ్రీవుడు, సలక్ష్మణః= లక్ష్మణునితో కూడిన, రామః=రాముడు, యత్ర=ఎక్కడ ఉన్నాడో అక్కడికి, ఆజగామ= వచ్చెను.

తా. పిమ్మట, సుగ్రీవుడు పండితుడైన విభీషణుని మాటలు విని రామలక్ష్మణులున్న చోటికి వచ్చెను. 32

మూ. తతశ్చాఖ్యాతుమారేభే విభీషణవచః శుభమ్, 33
సుగ్రీవో విపులగ్రీవః సాగరస్యోపవేశనమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, విపులగ్రీవః=విశాలమైన కంఠము గల, సుగ్రీవః= సుగ్రీవుడు, శుభమ్=శుభమైన, విభీషణవచః=విభీషణుని వచనమును, సాగరస్య= సముద్రముయొక్క, ఉపవేశనమ్=ఉపాసనమును, ఆఖ్యాతుమ్=చెప్పుటకు, ఆరేభే= ప్రారంభించెను.

తా. పిదప విశాలమైన కంఠము గల సుగ్రీవుడు విభీషణుడు చెప్పిన శుభమైన వచనమును, రాముడు సాగరమును ఉపాసించవలె నను విషయమును చెప్పెను. 33

మూ. ప్రకృత్యా ధర్మశీలస్య రామస్యాప్యస్యరోచత. 34
స లక్ష్మణం మహాతేజాః సుగ్రీవం చ హరీశ్వరమ్,
సత్క్రియార్థం క్రియాదక్షం స్మితపూర్వమభాషత. 35

ప్ర. అ. ప్రకృత్యా=స్వభావముచేత, ధర్మశీలస్య=ధర్మశీలుడైన, అస్య రామస్యాపి= ఈ రామునకు కూడ, అరోచత=ఇష్టమాయెను. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, సః= ఆ రాముడు, లక్ష్మణమ్=లక్ష్మణుని, క్రియాదక్షమ్=పనులలో నేర్పరియైన, హరీశ్వరమ్= వానరరాజైన, సుగ్రీవం చ=సుగ్రీవుని గూర్చి, సత్క్రియార్థమ్=విభీషణుని మాటను గౌరవించుటకు, స్మితపూర్వమ్=చిరునవ్వు పూర్వమునందు కలుగునట్లుగా, అభాషత=పలికెను.

తా. సహజముగా ధర్మస్వభావుడైన రామునకు కూడ అది నచ్చెను. మహాతేజఃశాలియైన ఆ రాముడు విభీషణుని మాటలు ఆదరించుచు, లక్ష్మణునితోను, పనులలో సమర్థుడు, వానరప్రభువూ అయిన సుగ్రీవునితోను, చిరునవ్వు నవ్వుచు ఇట్లనెను. 34, 35

మూ. విభీషణస్య మన్త్రోఽయం మమ లక్ష్మణ రోచతే,
సుగ్రీవః పణ్డితో నిత్యం భవాన్మన్త్రవిచక్షణః, 36
ఉభాభ్యాం సంప్రధార్యార్థం రోచతే యత్తదుచ్యతామ్.

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా ! విభీషణస్య=విభీషణునియొక్క, అయం మన్త్రః=ఈ ఆలోచన, మమ=నాకు, రోచతే=ఇష్టమగుచున్నది. సుగ్రీవః=సుగ్రీవుడు, పణ్డితః=పండితుడు. భవాన్=నీవు, నిత్యమ్=ఎల్లప్పుడు, మన్త్రవిశారదః=ఆలోచనలలో సమర్థుడవు. ఉభాభ్యామ్=మీ ఇద్దరిచేత, అర్థమ్=విషయమును, సంప్రధార్య=నిశ్చయించి, యత్=ఏది, రోచతే=ఇష్టమగు చున్నదో, తత్=అది, ఉచ్యతామ్=చెప్పబడుగాక.

తా. లక్ష్మణా ! విభీషణుని ఈ ఆలోచన నాకు నచ్చినది. సుగ్రీవుడు పండితుడు. నీవు ఎల్లప్పుడు ఆలోచనలలో సమర్థుడవు. మీరిద్దరూ నిర్ణయించి, మీ కేది ఇష్టమో చెప్పుడు. 36

మూ. ఏవముక్తౌ తతో వీరావుభౌ సుగ్రీవలక్ష్మణౌ, 37
సముదాచారసంయుక్తమిదం వచనమూచతుః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ఏవమ్=ఇట్లు, ఉక్తౌ=పలకబడిన, వీరౌ= వీరులైన, సుగ్రీవలక్ష్మణౌ=సుగ్రీవలక్ష్మణులు, ఉభౌ=ఇద్దరూ, సముదాచారసం యుక్తమ్= ఆదరముతో కూడిన (ఎవరితో ఏ సమయమున ఎట్లు ప్రవర్తించవలెనో అట్లు ప్రవర్తించుట "సముదాచారము") ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, ఊచతుః=పలికిరి.

తా. వీరులైన రామలక్ష్మణు లిద్దరూ రాముని మాటలు విని వినయపూర్వకముగా ఇట్లు పలికిరి. 37

మూ. కిమర్థం నౌ నరవ్యాఘ్ర న రోచిష్యతి రాఘవ, 38
విభీషణేన యత్ప్రోక్తమస్మిన్ కాలే సుఖావహమ్.

ప్ర. అ. నరవ్యాఘ్ర=నరులలో శ్రేష్ఠుడవైన, రాఘవ=రామా ! అస్మిన్=ఈ, కాలే=కాలమునందు, సుఖావహమ్=సుఖమును కలిగించు, యత్=ఏది, విభీషణేన= విభీషణుని చేత, ఉక్తమ్=పలకబడినదో, అది, నౌ=మాకు, కిమర్థమ్=ఎందుకు, న రోచిష్యతి=ఇష్టము కాదు ?

తా. నరులలో శ్రేష్ఠుడవైన ఓ ! రామా ! ఈ సమయమునందు సుఖమును కలిగించు (ఇప్పుడు అనుకూలమైన) విభీషణుని వాక్యము మాకు మాత్రము ఇష్టము కాకుండునా ? 38

మూ. అబద్ధ్వా సాగరే సేతుం ఘోరేఽస్మిన్ వరుణాలయే, 39
లఙ్కా నాసాదితుం శక్యా సేన్ద్రైరపి సురాసురైః.

ప్ర. అ. ఘోరే=భయంకరమైన, వరుణాలయే=వరుణుని నివాసమైన, అస్మిన్ సాగరే= ఈ సముద్రమునందు, సేతుమ్=సేతువును, అబద్ధ్వా=బంధించ కుండగా, లఙ్కా=లంక, సేన్ద్రైః=ఇంద్రునితో కూడిన, సురాసురైరపి=సురులచేతను, అసురులచేతను కూడ, ఆసాదితుమ్=పొందుటకు, న శక్యా=శక్యము కాదు.

తా. వరుణదేవుని నివాసస్థానమైన ఈ భయంకరసముద్రము మీద సేతువును కట్టకుండగా ఇంద్రునితో కూడిన సురాసురులు కూడ లంకలో ప్రవేశింపజాలరు. 39

మూ. విభీషణస్య శూరస్య యథార్థం క్రియతాం వచః. 40
అలం కాలాత్యయం కృత్వా సాగరాయ నియుజ్యతామ్,
యథా సైన్యేన గచ్ఛామ పురీం రావణపాలితామ్. 41

ప్ర. అ. శూరస్య=శూరుడైన, విభీషణస్య=విభీషణునియొక్క, వచః=వచనము, యథార్థమ్=యథార్థముగా, క్రియతామ్=చేయబడుగాక. కాలా త్యయమ్=కాలము గడుపుటను, కృత్వా=చేసి, అలమ్=చాలును. రావణపాలి తామ్=రావణుని చేత పాలింపబడిన, పురీమ్=లంకాపురిని గూర్చి, యథా=ఎట్లు, సైన్యేన=సైన్యముతో, గచ్ఛామ=వెళ్ళుదుమో అట్లు, సాగరాయ=సముద్రమునకు, నియుజ్యతామ్=ఆజ్ఞ ఇవ్వబడుగాక.

తా. శూరుడైన విభీషణుడు చెప్పినట్లు చేయుము. ఆలస్యము చేయవద్దు. సైన్యముతో లంకాపురిలో ప్రవేశించుటకు వీలు కల్పించుటకై సముద్రుని ఆదేశించుము. 40, 41

మూ. ఏవముక్తః కుశాస్తీర్ణే తీరే నదనదీపతేః,
సంవివేశ తదా రామో వేద్యామివ హుతాశనః. 42

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాండే ఏకోనవింశః సర్గః.

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, రామః=రాముడు, తదా= అప్పుడు, నదనదీపతేః=సముద్రముయొక్క, కుశాస్తీర్ణే=కుశలచేత పరవ బడిన, తీరే= తీరమునందు, హుతాశనః=అగ్ని, వేద్యామివ=వేదియందు వలె,

సంవివేశ=శయనించెను.

తా. రాముడు వారి మాటలు విని సముద్రతీరమునందు కుశలు పరచుకొని వాటిపై వేదిలో అగ్నివలె శయనించెను. 42

"బాలానందిని " అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో పందొమ్మిదవ సర్గ సమాప్తము.

అథ వింశః సర్గః

[శార్దూలుడు చెప్పగా రావణుడు శుకుణ్ణి సుగ్రీవునివద్దకు దూతగా పంపుట; వానరు లాతనిని పీడించుట; రాముని అనుగ్రహముచేత ఆతడు ఆ ఆపదనుండి బైటపడుట; సుగ్రీవుడు రావణునకు ప్రత్యుత్తరమును ఇచ్చుట; మరల వానరులు ఆతనిని బంధించి పీడించుచుండగా రాముడు వారించుట.]

మూ. తతో వివిష్టాం ధ్వజినీం సుగ్రీవేణాభిపాలితామ్,
దదర్శ రాక్షసోఽభ్యేత్య శార్దూలో నామ వీర్యవాన్. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, శార్దూలో నామ=శార్దూలు డనే, రాక్షసః=రాక్షసుడు, అభ్యేత్య=వచ్చి, నివిష్టామ్=వ్యూహము లుగా ఏర్పరచబడిన, సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, అభిపాలితామ్= పాలింపబడిన, ధ్వజినీమ్=సేనను, దదర్శ=చూచెను.

తా. పిమ్మట పరాక్రమవంతుడైన శార్దూలు డను రాక్షసుడు వచ్చి వ్యూహములుగా నిలుపబడి సుగ్రీవునిచేత పాలింపబడుచున్న వానరసైన్యమును చూచెను. 1

మూ. చారో రాక్షసరాజస్య రావణస్య దురాత్మనః,
తాం దృష్ట్వా సర్వతోఽవ్యగ్రం ప్రతిగమ్య స రాక్షసః, 2
ఆవిశ్య లఙ్కాం వేగేన రాజానమిదమబ్రవీత్.

ప్ర. అ. దురాత్మనః=దుర్బుద్ధియైన, రాక్షసరాజస్య=రాక్షసుల రాజైన, రావణస్య=రావణునియొక్క, చారః=గూఢచారియైన, సః రాక్షసః=ఆ రాక్షసుడు, అవ్యగ్రః=కంగారులేనివాడై, తామ్=ఆ సేనను, సర్వతః= అన్ని వైపులా, దృష్ట్వా=చూచి, ప్రతిగమ్య=తిరిగి వెళ్ళి, వేగేన=వేగముతో, లఙ్కామ్=లం కను, ఆవిశ్య=ప్రవేశించి, రాజానమ్=రాజును గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. దుర్మార్గుడు, రాక్షసరాజు అయిన రావణుని గూఢచారియైన ఆ రాక్షసుడు ఆ సేన నంతనూ జాగర్తగా చూచి వేగముగా లంకకు తిరిగి వెళ్ళి రావణునితో ఇట్లు పలికెను. 2

మూ. ఏష వై వానరర్క్షౌఘో లఙ్కాం సమభివర్తతే, 3
అగాధశ్చాప్రమేయశ్చ ద్వితీయ ఇవ సాగరః.

ప్ర. అ. ద్వితీయః=రెండవ, సాగరః ఇవ=సముద్రము వలె, అగాధశ్చ=చాల లోతైనది, అప్రమేయశ్చ=లెక్క కట్ట శక్యము కానిది అయిన, ఏషః=ఈ, వానరర్క్షా

ఘః=వానరులయొక్క, భల్లూకములయొక్క సముదాయము, లఙ్కామ్=లంకను, సమభివర్తతే=సమీపించి ఉన్నది.

తా. అగాధము, ఇంత అని నిర్ణయింప శక్యముకానిది అయిన ఈ వానరుల సేన, భల్లూకముల సేన రెండవ సముద్రము వలె లంకను సమీపించి ఉన్నది. 3

మూ. పుత్రౌ దశరథస్యేమౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ, 4
ఉత్తమౌ రూపసంపన్నౌ సీతాయాః పదమాగతౌ,
ఏతౌ సాగరమాసాద్య సంనివిష్టౌ మహాద్యుతీ. 5

ప్ర. అ. దశరథస్య=దశరథునియొక్క, పుత్రౌ=పుత్రులు, ఉత్తమౌ=ఉత్తములు, రూపసంపన్నౌ=మంచి రూపముతో కూడినవారు, మహాద్యుతీ=గొప్ప కాంతి గలవారు, భ్రాతరౌ=సోదరులూ అయిన, ఇమౌ=ఈ, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, సీతాయాః=సీతయొక్క, పదమ్=స్థానమును, ఆగతౌ=పొందినవారై, సాగరమ్= సముద్రమును, ఆసాద్య=సమీపించి, సంనివిష్టౌ=నిలచి ఉన్నారు.

తా. ఉత్తములు, మంచి రూపము గలవారు, గొప్ప కాంతి గలవారు, దశరథకుమారులు, సోదరులూ అయిన ఈ రామలక్ష్మణులు సీత ఉన్న స్థానమును తెలిసికొని సముద్రసమీపమున నిలచి ఉన్నారు. 4, 5

మూ. బలం చాకాశమావృత్య సర్వతో దశయోజనమ్,
తత్త్వభూతం మహారాజ క్షిప్రం వేదితుమర్హసి. 6

ప్ర. అ. మహారాజ=మహారాజా ! బలం చ=సైన్యము కూడ, సర్వతః=అన్ని వైపులా, దశయోజనమ్=పది యోజనములు, ఆయతమ్=పొడవైన, ఆకాశమ్=అవకాశమును, ఆవృత్య=ఆవరించి ఉన్నది. తత్త్వభూతమ్=యథార్థమైన ఈ విషయమును, క్షిప్రమ్=శీఘ్రముగా, వేదితుమ్=తెలిసికొనుటకు, అర్హసి=తగిఉన్నావు.

తా. వానరసైన్యము కూడ అన్ని ప్రక్కలా పది యోజనములు విశాలమైన అవకాశమును ఆక్రమించుకొని విడిసి ఉన్నది. మహారాజా ! నీవీ సత్యమును వెంటనే గ్రహించవలెను. 6

మూ. తవ దూతా మహారాజ క్షిప్రమర్హన్తి వేదితుమ్,
ఉపప్రదానం సాన్త్వం వా భేదో వాత్ర ప్రయుజ్యతామ్. 7

ప్ర. అ. మహారాజ=మహారాజా ! తవ=నీయొక్క, దూతాః=దూతలు, క్షిప్రమ్=శీఘ్రముగా, వేదితుమ్= తెలిసికొనుటకొరకు, అర్హన్తి=తగి ఉన్నారు,

ఉపప్రదానమ్=దానముకాని, సాన్త్వం వా=సామోపాయము కాని, భేదో వా=భేదోపాయము గాని, అత్ర=ఈ విషయమున, ప్రయుజ్యతామ్=ప్రయోగించబడుగాక.

తా. మహారాజా ! నీ మరికొందరు దూతలు కూడ వెంటనే వెళ్లి తెలిసికొనుట మంచిది. ఈ విషయమునందు దానోపాయమును గాని, సామోపాయమును గాని, భేదోపాయమును గాని ప్రయోగింపుము. (దండమునకు అవకాశమే లేదు). 7

మూ. శార్దూలస్య వచః శ్రుత్వా రావణో రాక్షసేశ్వరః,
ఉవాచ సహసా వ్యగ్రః సంప్రధార్యార్థమాత్మనః, 8
శుకం నామ తదా రక్షో వాక్యమర్థవిదాం వరమ్.

ప్ర. అ. రాక్షసేశ్వరః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, శార్దూలస్య=శార్దూలునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, సహసా=వెంటనే, వ్యగ్రః=కంగారు పడుచున్నవాడై, ఆత్మనః=తనయొక్క, అర్థమ్= ప్రయోజనమును, సంప్రధార్య=నిశ్చయించుకొని, తదా=అప్పుడు, అర్థవిదామ్=కార్యవేత్తలలో, వరమ్=శ్రేష్ఠుడైన, శుకం నామ=శుకు డను పేరు గల, రక్షః=రాక్షసుని గూర్చి, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. రాక్షసరాజైన రావణుడు శార్దూలుని మాట విని, కంగారుపడుచు, వెంటనే తన ప్రయోజనమును నిశ్చయించుకొని, విషయములను తెలిసికొనగలవారిలో శ్రేష్ఠుడైన శుకు డను రాక్షసునితో ఇట్లు పలికెను. 8

మూ. సుగ్రీవం బ్రూహి గత్వాశు రాజానం వచనాన్మమ, 9
యథాసందేశమక్లీబం శ్లక్ష్ణయా పరయా గిరా.

ప్ర. అ. రాజానమ్=రాజైన, సుగ్రీవమ్=సుగ్రీవుని గూర్చి, ఆశు=శీఘ్రముగా, గత్వా=వెళ్ళి, మమ= నాయొక్క, వచనాత్=వచనమువలన, యథాసందేశమ్=నా సందేశమును అనుసరించి, పరయా=శ్రేష్ఠమైన, శ్లక్ష్ణయా=మృదువైన, గిరా=వాక్కుతో, అక్లీబమ్=నిర్భయముగా, బ్రూహి=చెప్పుము.

తా. నీవు వెంటనే వానరరాజైన సుగ్రీవుని వద్దకు వెళ్లి నా సందేశము తూ. చా. తప్పకుండా మధురములు, ఉత్తమములు అయిన మాటలతో నిర్భయముగా నా మాటగా ఇట్లు చెప్పుము. 9

మూ. త్వం వై మహారాజ కులప్రసూతో
మహాబలశ్చర్క్షరజఃసుతశ్చ,
న కశ్చనార్థస్తవ నాస్త్యనర్థ
స్తథాపి మే భ్రాతృసమో హరీశ. 10

ప్ర. అ. మహారాజ=మహారాజా ! త్వమ్=నీవు, కులప్రసూతః వై=ఉత్తమకులమునందు పుట్టినవాడవు గదా. మహాబలశ్చ=గొప్ప బలముగలవాడవు. ఋక్షరజఃసుతశ్చ=ఋక్షరజస్సు కుమారుడవు. తవ=నీకు, అర్థః=ప్రయోజనము, కశ్చన=ఏదీ, నాస్తి=లేదు. అనర్థః=అనర్థము కూడ, న=లేదు. హరీశ=వానరరాజా! తథాపి=అట్లయినను, మే=నాకు, భ్రాతృసమః=సోదరునితో సమానుడవు.

తా. మహారాజా ! నీవు ఉత్తమకులములో పుట్టినావు. మహాబలవంతుడవు. ఋక్షరజస్సు కుమారుడవు. నీకీ యుద్ధమువలన ఏ లాభము లేదు; నష్టమూ లేదు. కాని ఓ ! వానరరాజా ! నీవు నాకు సోదరుని వంటివాడవు. 10

మూ. అహం యద్యహరం భార్యాం రాజపుత్రస్య ధీమతః,
కిం తత్ర తవ సుగ్రీవ కిష్కిన్ధాం ప్రతి గమ్యతామ్. 11

ప్ర. అ. సుగ్రీవ=సుగ్రీవుడా ! ధీమతః=బుద్ధిమంతుడైన, రాజపుత్రస్య=రాజకుమారునియొక్క, భార్యామ్=భార్యను, అహమ్=నేను, అహరం యది=హరించినట్లయితే, తత్ర=దాని విషయమునందు, తవ=నీకు, కిమ్=ఏమి ? కిష్కిన్ధాం ప్రతి=కిష్కింధను గూర్చి, గమ్యతామ్=వెళ్లెదవుగాక.

తా. సుగ్రీవా ! నేను ధీమంతుడైన రాముని భార్యను హరించినచో దానితో నీకేమి సంబంధము ? నీవు తిరిగి కిష్కింధకు పొమ్ము. 11

మూ. న హీయం హరిభిర్లఙ్కా ప్రాప్తుం శక్యా కథం చన,
దేవైరపి సగన్ధర్వైః కిం పునర్నరవానరైః. 12

ప్ర. అ. ఇయం లఙ్కా=ఈ లంక, హరిభిః=వానరులచేత, కథం చన=ఏ విధముగానూ కూడ, ప్రాప్తుమ్=పొందుటకు, న శక్యా హి=శక్యము కాదు గదా? సగన్ధర్వైః=గంధర్వులతో కూడిన, దేవైరపి=దేవతలచేత కూడ, శక్యముకాదు. నరవానరైః=నరులచేతను, వానరులచేతను, కిం పునః=చెప్పనేల ?

తా. వానరులు ఏ విధముగానూ కూడ లంకలో ప్రవేశింపజాలరు. దేవతలు, గంధర్వులూ కూడ ప్రవేశింపజాలని లంకలో నరులు, వానరులు ప్రవేశింపజాలరని వేరే చెప్పవలెనా ? 12

మూ. స తదా రాక్షసేన్ద్రేణ సందిష్టో రజనీచరః,
శుకో విహంగమో భూత్వా తూర్ణమాప్లుత్య చామ్బరమ్. 13

ప్ర. అ. తదా=అప్పుడు, రాక్షసేన్ద్రేణ=రావణునిచేత, సందిష్టః=సం

భూత్వా=అయి, అమ్బరమ్=ఆకాశమును, తూర్ణమ్= శీఘ్రముగా, అప్లుత్య చ=ఎగిరి (వెళ్లెను).

తా. రావణుడు పంపిన ఆ రాక్షసుడైన శుకుడు అప్పుడు పక్షిరూపము ధరించి శీఘ్రముగా ఆకాశములోనికి ఎగిరి వెళ్ళెను. 13

మూ. స గత్వా దూరమధ్వానముపర్యుపరి సాగరమ్,
సంస్థితో హ్యమ్బరే వాక్యం సుగ్రీవ మిదమబ్రవీత్. 14

ప్ర. అ. సః=ఆ శుకుడు, ఉపర్యుపరి సాగరమ్=సముద్రానికి పైన పైన, దూరమ్=దూరమైన, అధ్వానమ్=మార్గమును, గత్వా=వెళ్ళి, అమ్బరే=ఆకాశమునందు, సంస్థితః=ఉన్నవాడై, సుగ్రీవమ్=సుగ్రీవుని గూర్చి, ఇదమ్=ఈ, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. ఆ శుకుడు సముద్రము పైపైననే చాల దూరము వెళ్ళి, ఆకాశమునందే నిలచి సుగ్రీవునితో ఇట్లు పలికెను. 14

మూ. సర్వముక్తం యథాదిష్టం రావణేన దురాత్మనా,
తత్ప్రాపయన్తం వచనం తూర్ణమాప్లుత్య వానరాః, 15
ప్రాపద్యన్త తదా క్షిప్రం లోప్తుం హన్తుం చ ముష్టిభిః.

ప్ర. అ. దురాత్మనా=దురాత్ముడైన, రావణేన=రావణునిచేత, యథా= ఎట్లు, ఆదిష్టమ్=ఆదేశింపబడినదో, అట్లు, సర్వమ్=సమస్తము, ఉక్తమ్=చెప్పబడినది. తత్=ఆ, వచనమ్=వచనమును, ప్రాపయన్తమ్=పొందించుచున్న వానిని, వానరాః=వానరులు, అప్లుత్య=పైకి ఎగిరి, తదా=అప్పుడు, క్షిప్రమ్=శీఘ్రముగా, లోప్తుమ్=రెక్కలు ఊడదీయుటకు, ముష్టిభిః=పిడికిళ్లచేత, హన్తుం చ=కొట్టుటకు, ప్రాపద్యన్త=పొందిరి.

తా. శుకుడు దురాత్ముడైన రావణుడు చెప్పిన దంతా చెప్పెను. ఆతడు ఆ మాటలు చెప్పుచుండగా వానరులు పైకి ఎగిరి వెంటనే వాని రెక్కలు ఊడబెరుకుటకు, పిడికిళ్ళతో కొట్టుటకు వాని దగ్గరకు వెళ్లిరి. 15

మూ. సర్వైః ప్లవఙ్గైః ప్రసభం నిగృహీతో నిశాచరః, 16
గగనాద్భూతలే చాశు ప్రతిగృహ్యావతారితః.

ప్ర. అ. సర్వైః=సమస్తమైన, ప్లవఙ్గైః=వానరులచేత, ప్రసభమ్=బలాత్కారముగా, నిగృహీతః= నిగ్రహించబడిన, నిశాచరః=రాక్షసుడు, ఆశు=వెంటనే, ప్రతిగృహ్య=పట్టుకొని, గగనాత్=ఆకాశమునుండి, భూతలే=నేలమీద, అవతారితః= దింపబడినాడు.

తా. ఆ వానరులందరూ బలాత్కారముగా ఆ రాక్షసుని నిగ్రహించి వెంటనే వానిని పట్టుకొని ఆకాశమునుండి భూమిమీదకు దింపిరి. 16

మూ. వానరైః పీడ్యమానస్తు శుకో వచనమబ్రవీత్, 17
న దూతాన్ ఘ్నన్తి కాకుత్థ్స వార్యన్తాం సాధు వానరాః.

ప్ర. అ. వానరైః=వానరులచేత, పీడ్యమానః=పీడింపబడుచున్న, శుకః= శుకుడు, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను. కాకుత్థ్స=రామా ! దూతాన్=దూతలను, న ఘ్నన్తి=చంపరు. వానరాః=వానరులు, సాధు=బాగుగా, వార్యన్తామ్=నివారింపబడుదురుగాక.

తా. వానరులు అట్లు పీడించుచుండగా శుకు డిట్లు పలికెను. "రామా! ఎవ్వరూ దూతలను చంపరు. అందుచేత వానరులను నివారించుము."

మూ. యస్తు హిత్వా మతం భర్తుః స్వమతం సంప్రభాషతే, 18
అనుక్తవాదీ దూతః సన్ స దూతో వధమర్హతి.

ప్ర. అ. యః=ఎవడు, భర్తుః=ప్రభువుయొక్క, మతమ్=అభిప్రాయమును, హిత్వా=విడచి, స్వమతమ్= తన మతమును, సంప్రభాషతే=మాటలాడునో, దూతః సన్=దూత అయి ఉండి, అనుక్తవాదీ=ప్రభువుచేత చెప్పబడనిదానిని చెప్పు, సః దూతః=ఆ దూత, వధమ్=వధను, అర్హతి=తగి ఉన్నాడు.

తా. "ఏ దూత ప్రభువు అభిప్రాయమును కాక తన అభిప్రాయమును చెప్పునో దూత అయి ఉండి తన ప్రభువు చెప్పనిదానిని చెప్పు ఆ దూత చంపదగినవాడు." 18

మూ. శుకస్య వచనం రామః శ్రుత్వా తు పరిదేవితమ్, 19
ఉవాచ మా వధిష్టేతి ఘ్నతః శాఖామృగర్షభాన్.

ప్ర. అ. రామః=రాముడు, శుకస్య=శుకునియొక్క, వచనమ్=వచనమును, పరిదేవితమ్=ఏడ్పును, శ్రుత్వా=విని, ఘ్నతః=కొట్టుచున్న, శాఖామృగర్షభాన్=వానర శ్రేష్ఠులను గూర్చి, మా వధిష్ట=చంపకండి, ఇతి=అని, ఉవాచ=పలికెను.

తా. రాముడు శుకుని మాటలను, ఏడ్పును విని, ఆతనిని కొట్టుచున్న వానరశ్రేష్ఠులతో "వానిని చంపకుడు" అని పలికెను. 19

మూ. స చ పత్రలఘుర్భూత్వా హరిభిర్దర్శితేఽభయే, 20
అన్తరిక్షే స్థితో భూత్వా పునర్వచన మబ్రవీత్.

ప్ర. అ. సః చ=ఆతడు, హరిభిః=వానరులచేత,

దర్శితే=చూపబడినదగుచుండగా, పత్రలఘుః=తేలికైన రెక్కలు గలవాడు, భూత్వా=అయి, అన్తరిక్షే=ఆకాశమునందు, స్థితః=నిలచినవాడు, భూత్వా=అయి, పునః=మరల, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. వానరులనుండి భయము లేదని గ్రహించిన పిమ్మట ఆతడు తేలికయైన రెక్కలతో ఆకాశముపై నిలచి మరల ఇట్లు పలికెను. 20

మూ. సుగ్రీవ సత్త్వసంపన్న మహాబలపరాక్రమ, 21
కిం మయా ఖలు వక్తవ్యో రావణో లోకరావణః.

ప్ర. అ. సత్త్వసంపన్న=ధైర్యసంపన్నుడవు, మహాబలపరాక్రమ=గొప్ప బలపరాక్రమములు కలవాడవు అయిన, సుగ్రీవ=సుగ్రీవుడా ! లోకరావణః=లోకములను ఏడ్పించు, రావణః= రావణుడు, మయా=నాచేత, కిమ్=ఏమి, వక్తవ్యః=చెప్పదగినవాడు?

తా. ధైర్యశాలివీ, మహాబలపరాక్రమములు గలవాడవూ అయిన ఓ ! సుగ్రీవా ! లోకములను పీడించి ఏడ్పించు రావణునితో నేనేమి సమాధానము చెప్పవలెను ? 21

మూ. స ఏవముక్తః ప్లవగాధిపస్తదా
ప్లవఙ్గమానామృషభో మహాబలః,
ఉవాచ వాక్యం రజనీచరస్య
చారం శుకం శుద్ధ మదీనసత్త్వః. 22

ప్ర. అ. తదా=అప్పుడు, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, మహాబలః= గొప్ప బలము గల, ప్లవగానామ్ అధిపః=వానరరాజైన, సః=ఆ సుగ్రీవుడు, అదీనసత్త్వః=దీనముకాని మనస్సుకలవాడై, రజనీచరస్య=రావణునియొక్క, చారమ్=గూఢచారి, శుద్ధమ్=పరిశుద్ధుడూ అయిన, శుకమ్=శుకుణ్ణి గూర్చి, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. అప్పుడు మహాబలవంతుడు, వానరశ్రేష్ఠుడూ అయిన ఆ వానరరాజు ఆ మాటలు విని, రావణుని దూతయైన పరిశుద్ధుడైన శుకునితో నిర్భయముగా ఇట్లు పలికెను. 22

మూ. న మేఽపి మిత్రం న తథానుకమ్ప్యో
న చోపకర్తాపి న మే ప్రియోఽపి,
అరిశ్చ రామస్య సహానుబన్ధ
స్తతోఽపి వాలీవ వధార వధః. 23

ప్ర. అ. వధార్హ=వధకు తగినవాడా ! మే=నాయొక్క, మిత్రమ్=స్నేహితుడవు, న అపి=కావు. తథా=మరియు, అనుకమ్ప్యః=జాలిచూపవలసినవాడవు, న=కావు. ఉపకర్తా చ=ఉపకారము చేసేవాడవు కూడ, న అపి=కావు. మే=నాకు, ప్రియః= ఇష్టుడవు, న అపి=కావు. రామస్య=రామునియొక్క, అరిః=శత్రువుగా ఉన్నావు. తతః=ఆ కారణమువలన, వాలీవ=వాలి వలె, సహసమ్బన్ధః=పరివారముతో కూడిన నీవు, వధ్యః=చంపదగినవాడవు, అపి=అయి ఉన్నావు.

తా. చంపుటకు తగిన ఓ ! రావణా ! నీవు నాకు మిత్రుడవు కావు. జాలి చూపదగినవాడవు కావు. నాకు ఉపకారము చేసినవాడవు కావు. నాకు ఇష్టుడవు కావు. రామునితో విరోధము పెట్టుకొన్నావు. అందుచేత వాలి వలె నీవు కూడ నీ పరివారముతో కూడ చంపదగినవాడవే. 23

మూ. నిహన్మ్యహం త్వాం ససుతం సబన్ధుం
సజ్ఞాతివర్గం రజనీచరేశ,
లఙ్కాం చ సర్వాం మహతా బలేన
సర్వైః కరిష్యామి సమేత్య భస్మ. 24

ప్ర. అ. రజనీచరేశ=రాక్షసరాజా ! ససుతమ్=కుమారులతో కూడిన, సబన్ధుమ్= బంధువులతో కూడిన, సజ్ఞాతివర్గమ్=జ్ఞాతివర్గముతో కూడిన, త్వామ్=నిన్ను, అహమ్=నేను, నిహన్మి=చంపుచున్నాను (చంపగలను). మహతా=గొప్ప, బలేన=సేనతో, సమేత్య=కలిసి, సర్వామ్=సమస్తమైన, లఙ్కామ్=లంకను, సర్వైః=అందరితోను, భస్మ=భస్మనుగా, కరిష్యామి=చేయగలను.

తా. రావణుడా ! నేను నిన్ను, నీ కుమారులను, బంధువులను, జ్ఞాతులను, చంపివేసెదను. గొప్ప సైన్యముతో కలిసి వచ్చి లంకనూ, లంకానివాసుల నందరిని కూడ భస్మము చేసెదను. 24

మూ. న మోక్ష్యసే రావణ రాఘవస్య
సర్వైః సహేన్ద్రైరపి మూఢ గుప్తః,
అన్తర్హితః సూర్యపథం గతోఽపి,
తథైవ పాతాలమనుప్రవిష్టః. 25
గిరీశపాదామ్బుజసంగతో వా
హతోఽపి రామేణ సహామజస్త్వమ్. 26

ప్ర. అ. రావణ=రావణా ! మూఢ=ఓ ! మూఢుడా !

వాడవైనను, అన్తర్హితః=అంతర్ధానము చెందినను, సూర్యపథమ్=సూర్యమార్గమును, గతో వా=పొందినవాడవైనను, తథైవ=అట్లే, పాతాలమ్=పాతాలమును, అనుప్రవిష్టః=ప్రవేశించినవాడవైనను, గిరీశపాదామ్బుజసంగతో వా=శివుని పాదపద్మములతో కలిపి ఉన్నవాడ వైనను, రాఘవస్య=రామునకు(నిచేత), న మోక్ష్యసే= విడవబడవు. సహానుజః=తమ్మునితో కూడిన, త్వమ్=నీవు, రామేణ=రామునిచేత, హతః=చంపబడినవాడవు, అపి=అయి ఉన్నావు(చంపబడగలవు).

తా. ఓ !మూఢుడవైన రావణా ! ఇంద్రుడు ఇతరదేవతలందరూ కలిపి నిన్ను రక్షించినా నీవు అంతర్ధానము పొందినా, సూర్యమండలములోనికి గాని, పాతాళమునకు గాని వెళ్లినా, ఈశ్వరుని పాదపద్మముల దగ్గరకు చేరినా రాముడు నిన్ను విడిచిపెట్టడు. నిన్ను, నీ తమ్ముని కూడ రాముడు చంపివేసినట్లే. 25, 26

మూ. తస్య తే త్రిషు లోకేషు న పిశాచం న రాక్షసమ్,
త్రాతారమనుపశ్యామి న గన్ధర్వం న చాసురమ్. 27

ప్ర. అ. తస్య=అట్టి, తే=నీకు, త్రాతారమ్=రక్షకుని, త్రిషు లోకేషు= మూడులోకములయందు, న అనుపశ్యామి=చూడను. పిశాచమ్=పిశాచమును, న= చూడను. రాక్షసమ్=రాక్షసుణ్ణి, న=చూడను. గన్ధర్వమ్=గంధర్వుణ్ణి, న=చూడను. అసురం చ=అసురుణ్ణి కూడ, న=చూడను.

తా. అట్టి నిన్ను రక్షించేవాడు ఈ మూడు లోకములలో వాకెవ్వడూ కనబడుటలేదు. పిశాచము గాని, రాక్షసుడు గాని, గంధర్వుడు గాని, అసురుడు గాని నిన్ను రక్షించజాలడు. 27

మూ. అవధీస్త్వం జరావృద్ధం గృధ్రరాజం జటాయుషమ్,
కిం ను తే రామసాంనిధ్యే సకాశే లక్ష్మణస్య చ, 28
హృతా సీతా విశాలాక్షీ యాం త్వం గృహ్య న బుధ్యసే.

ప్ర. అ. త్వమ్=నీవు, జరావృద్ధమ్=ముసలితనముచేత వృద్ధుడైన, గృధ్రరాజమ్= గృధ్రరాజైన, జటాయుషమ్=జటాయువును, అవధీః=చంపితివి. త్వమ్=నీవు, యామ్=ఏ సీతను, గృహ్య=గ్రహించి, న బుధ్యసే=తెలిసికొనుటలేదో, అట్టి, విశాలాక్షీ=విశాలములైన నేత్రములు గల, సీతా=సీత, రామసాంనిధ్యే=రాముని సంనిధియందు, లక్ష్మణస్య చ=లక్ష్మణునియొక్క, సకాశే=సంనిధియందు, తే=నీకు(నీచేత), కిం ను=ఎందువలన, న హృతా=హరింపబడలేదు.

తా. నీవు ముసలివాడైన గృధ్రరాజు, జటాయువును చంపినావు, నీవు

ఏ సీతను అపహరించి నీ మహాపరాధమును తెలిసికొనజాలకున్నావో అట్టి విశాలాక్షి యైన సీతను నీవు రాముడు, లక్ష్మణుడు దగ్గర ఉండగా ఎందుకు అపహరించలేదు ? 28

మూ. మహాబలం మహాత్మానం దురాధర్షం సురైరపి, 29
న బుధ్యసే రఘుశ్రేష్ఠం యస్తే ప్రాణాన్ హరిష్యతి.

ప్ర. అ. యః=ఏ రాముడు, తే=నీయొక్క, ప్రాణాన్=ప్రాణములను, హరిష్యతి=హరించగలడో, అట్టి, మహాబలమ్=గొప్ప బలము గలవాడు, మహాత్మానమ్= మహాత్ముడు, సురైరపి=దేవతలచేత కూడ, దురాధర్షమ్=ఎదిరింప శక్యము కానివాడు అయిన, రఘుశ్రేష్ఠమ్=రాముణ్ణి, న బుధ్యసే=తెలిసికొనకున్నావు. 29

తా. మహాబలశాలి, మహాత్ముడు, దేవతలచేత కూడ ఎదిరింప శక్యము కానివాడు అయిన రాము డనగా ఎట్టివాడో నీకు తెలియుటలేదు. ఆతడు నీ ప్రాణాలను హరించనున్నాడు. 29

మూ. తతోఽబ్రవీద్వాలిసుతోఽప్యఙ్గదో హరిసత్తమః, 30
నాయం దూతో మహాప్రాజ్ఞ చారకః ప్రతిభాతి మే.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వాలిసుతః=వాలికుమారుడైన, హరిసత్తమః= వానరశ్రేష్ఠుడైన, అంగదః=అంగదుడు, అబ్రవీత్=పలికెను. మహాప్రాజ్ఞ=గొప్ప బుద్ధి కలవాడా ! అయమ్=ఇతడు, దూతః=దూత, న=కాదు. చారకః=గూఢచారిగా, మే=నాకు, ప్రతిభాతి=తోచుచున్నాడు.

తా. అప్పుడు వానరశ్రేష్ఠుడు, వాలిపుత్రుడూ అయిన అంగదుడు ఇట్లు పలికెను. "గొప్ప బుద్ధిగల వానరరాజా ! ఇతడు దూత కాదు; గూఢచారిగా నాకు తోచుచున్నాడు." 30

మూ. తులితం హి బలం సర్వమనేన తవ తిష్ఠతా, 31
గృహ్యతాం మాగమల్లఙ్కామేతద్ధి మమ రోచతే.

ప్ర. అ. తిష్ఠతా=నిలచి ఉన్న, అనేన=వీనిచేత, సర్వమ్=సమస్త మైన, బలమ్= సైన్యము, తులితమ్ హి=అంచనా వేయబడినది కదా ? గృహ్యతామ్=పట్టు కొనబడుగాక. లఙ్కామ్=లంకను గూర్చి, మా గమత్=వెళ్ళకపోవుగాక. ఏతత్=ఇదే, మమ=నాకు, రోచతే=ఇష్ట మగుచున్నది.

తా. "ఇత డిక్కడ నిలబడి నీ సైన్యము నంతనూ అంచనా వేసినాడు.

అభిప్రాయము." 31

మూ. తతో రాజ్ఞా సమాదిష్టాః సముత్పత్య వలీముఖాః, 32
జగృహుశ్చ బబన్ధుశ్చ విలపన్తమనాథవత్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాజ్ఞా=రాజుచేత, సమాదిష్టాః=ఆజ్ఞాపించ బడిన, వలీముఖాః=వానరులు, సముత్పత్య=ఎగిరి, అనాథవత్=అనాథుడు వలె, విలపన్తమ్= విలపించుచున్న వానిని, జగృహుశ్చ=పట్టుకొనిరి. బబన్ధుశ్చ=బంధించిరి కూడ.

తా. అప్పుడు సుగ్రీవుడు ఆజ్ఞాపించగా వానరులు ఎగిరి రక్షకుడు లేక విలపించుచున్న ఆతనిని పట్టుకొని బంధించిరి. 32

మూ. శుకస్తు వానరైశ్చణ్డైస్తత్ర తైః సంప్రపీడితః, 33
వ్యాచుక్రోశ మహాత్మానం రామం దశరథాత్మజమ్.

ప్ర. అ. తత్ర=అక్కడ, చణ్డైః=తీవ్రస్వభావము గల, తైః వానరైః=ఆ వానరులచేత, సంప్రపీడితః=పీడింపబడిన, శుకస్తు=శుకుడైతే, మహాత్మానమ్=మహాత్ముడు, దశరథాత్మజమ్=దశరథకుమారుడు అయిన, రామమ్=రాముణ్ణిగూర్చి, వ్యాచుక్రోశ= అరచెను.

తా. తీవ్రస్వభావము గల ఆ వానరులు పీడించగా ఆ శుకుడు దశరథపుత్రుడు మహాత్ముడు అయిన రాముణ్ణి గూర్చి అరచెను. 33

మూ. లుప్యేతే మే బలాత్పక్షౌ భిద్యేతే మే తథాక్షిణీ. 34
యాం చ రాత్రిం మరిష్యామి జాయే రాత్రిం చ యామహమ్,
ఏతస్మిన్నన్తరే కాలే యన్మయా చాశుభం కృతమ్, 35
సర్వం తదుపపద్యేథా జహ్యాం చేద్యది జీవితమ్.

ప్ర. అ. మే=నాయొక్క, పక్షౌ=రెక్కలు, బలాత్=బలాత్కారముగా, లుప్యేతే= పీకివేయబడుచున్నవి. తథా=మరియు, మే అక్షిణీ=నేత్రములు, భిద్యేతే=బద్దలై పోవుచున్నవి. అహమ్=నేను, యాం చ=ఏ, రాత్రిమ్=రాత్రిని(రాత్రియందు), జాయే=పుట్టుదునో (పుట్టితినో), యాం చ రాత్రిమ్=ఏ రాత్రిని, మరిష్యామి=చచ్చెదనో, ఏతస్మిన్=ఈ, అన్తరే కాలే=మధ్యకాలమునందు, మయా=నాచేత, యత్=ఏ, అశుభమ్=పాపము, కృతమ్=చేయబడినదో, తత్ సర్వమ్=దాని నంతనూ, జీవితమ్=జీవితమును, జహ్యాం చేద్యది=విడచినట్లయితే, ఉపపద్యేథాః=పొందెదవు.

తా. నా రెక్కలు ఊడబెరికి వేయుచున్నారు. నా కన్ను పేలిపోవుచున్నవి

నేను మరణించినట్లయితే నేను పుట్టిన రాత్రి (నాడు)మొదలు చచ్చే రోజు వరకు చేసిన పాపము లన్నీ నీకే సంక్రమించును. 34, 35

మూ. నాఘాతయత్తదా రామః శ్రుత్వా తత్పరిదేవితమ్,
వానరానబ్రవీద్రామో ముచ్యతాం దూత ఆగతః. 36

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే వింశః సర్గః.

ప్ర. అ. తదా=అప్పుడు, రామః=రాముడు, తత్=ఆ, పరిదేవితమ్=ఏడ్పును, శ్రుత్వా=విని, నాఘాతయత్=చంపించలేదు. రామః=రాముడు, దూతః=దూతగా, ఆగతః=వచ్చిన ఇతడు, ముచ్యతామ్=విడువబడుగాక అని, వానరాన్=వానరులను గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. అప్పుడు రాముడా ఏడ్పు విని "దూతగా వచ్చిన వానిని చంపకుడు" అని పలికి వానరు లాతనిని చంపకుండే టట్లు చేసెను. 36

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఇరువదవ సర్గ సమాప్తము.

అథ ఏకవింశః సర్గః

[తాను ప్రార్థించినను సముద్రము మార్గ మివ్వకపోవుటచే రాముడు కోపించి బాణసంధానము చేయగా సముద్రము క్షోభ చెందుట.]

మూ. తతః సాగరవేలాయాం దర్భానాస్తీర్య రాఘవః,
అఞ్జలిం ప్రాఙ్ముఖః కృత్వా ప్రతిశిశ్యే మహోదధేః, 1
బాహుం భుజఙ్గభోగాభముపధాయారిసూదనః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అరిసూదనః=శత్రువినాశకుడైన, రాఘవః=రాముడు, సాగరవేలాయామ్=సముద్రతీరమునందు, దర్భాన్=దర్భలను, ఆస్తీర్య=పరచి, మహోదధేః=మహాసముద్రమునకు, అఞ్జలిమ్=దోసిలిని, కృత్వా=చేసి, ప్రాఙ్ముఖః=తూర్పువైపు ముఖము గలవాడై, భుజఙ్గభోగాభమ్=సర్పశరీరముతో సమానమైన, బాహుమ్= బాహువును, ఉపధాయ=తలగడగా ఉంచుకొని, ప్రతిశిశ్యే=శయనించెను.

తా. పిమ్మట శత్రువినాశకుడైన రాముడు సముద్రతీరమునందు దర్భలు పరచుకొని సముద్రమునకు నమస్కరించి, సర్పశరీరము వలె ఉన్న బాహువును తలగడగా ఉంచుకొని శయనించెను. 1

మూ. మణికాఞ్చనకేయూరముక్తాప్రవరభూషణైః, 2
భుజైః పరమనారీణామభిమృష్టమనేకధా. 3

ప్ర. అ. (ఇది మొదలు 9 వ శ్లోకం చివరివరకు ఒకే అన్వయము. ద్వితీయాంతము లన్నీ 'భుజమ్' అనుదానికి విశేషణములు). మణికాఞ్చనకేయూరముక్తాప్రవరభూషణైః=మణులు పొదిగిన బంగారు బాహుపురులు, శ్రేష్ఠములైన ముత్యములు అలంకారములుగా గల, పరమనారీణామ్= ఉత్తమస్త్రీలయొక్క, భుజైః=భుజములచేత, అనేకధా=అనేకవిధములుగా, అభిమృష్టమ్= స్పృశించబడిన (బాహువును) తలగడగా చేసికొని శయనించెను.

తా. రాముని బాహువును పూర్వము మణులు పొదిగిన బంగారు దండకడియాలు, శ్రేష్ఠములైన ముత్యములు అలంకారముగా గల ఉత్తమస్త్రీల భుజములు అనేకవిధముల స్పృశించినవి.

వి. దీనిని బట్టి రామునకు సీత కాక మరికొందరు భార్యలున్నా రని చెప్పవలసిన పనిలేదు. కౌసల్య మొదలైన తల్లులు లేదా రాజపరిచారికలు స్పృశించిన భుజ మని అర్థము. ప్రాచ్యపాఠంలో "రాముడు దర్భలపై శయనించెను" అని మాత్రమే ఉన్నది. ఈ వర్ణనలు ఏవీ లేవు. 2,3

మూ. చన్దనాగురుభిశ్చైవ పురస్తాదధిసేవితమ్,
బాలసూర్యప్రకాశైశ్చ చన్దనైరుపశోభితమ్. 4

ప్ర. అ. పురస్తాత్=పూర్వము, చన్దనాగురుభిశ్చైవ=చందనముచేతను అగురువుచేతను, అధిసేవితమ్=సేవించబడినది, బాలసూర్యప్రకాశైః=బాలసూర్యుని వంటి కాంతి గల, చన్దనైః= ఎఱ్ఱని మంచి గంధముచేత, ఉపశోభితమ్=శోభింపబడిన (భుజమును ....)

తా. పూర్వము ఆ భుజమునకు తెల్లని చందనము, అగురువు బాలసూర్యుని వంటి కాంతి గల చందనము పూయబడుచుండెడిది. 4

మూ. శయనే చోత్తమాఙ్గేన సీతాయాః శోభితం పురా,
తక్షకస్యేవ సంభోగం గఙ్గాజలనిషేవితమ్. 5

ప్ర. అ. పురా=పూర్వము, శయనే=శయనమునందు, సీతాయాః=సీత యొక్క, ఉత్తమాఙ్గేన=శిరస్సుచేత, శోభితమ్=శోభింపచేయబడినది, గఙ్గాజలనిషేవితమ్=గంగాజలముచేత సేవించబడిన, తక్షకస్య=తక్షకునియొక్క, సంభోగమివ=శరీరము వలె ఉన్నది (అయిన భుజమును ... ...)

తా. పూర్వము శయ్యమీద సీత శిరస్సు ఈ భుజముమీద ఉండెడిది. అది గంగాజలములో మునిగిన తక్షకుని శరీరము వలె ఉండెను. 5

మూ. సంయుగే యుగసంకాశం శత్రూణాం శోకవర్ధనమ్,
సుహృదాం నన్దనం దీర్ఘం సాగరాన్తవ్యపాశ్రయమ్. 6

ప్ర. అ. దీర్ఘమ్=దీర్ఘము, యుగసంకాశమ్=కాడితో సమానము, సంయుగే= యుద్ధమునందు, శత్రూణామ్=శత్రువులయొక్క, శోకవర్ధనమ్=శోకమును వృద్ధిపొందించునది, సుహృదామ్=స్నేహితులకు, నన్దనమ్=ఆనందము కలిగించేది, సాగరాన్తవ్యపాశ్రయమ్=సాగరము అంతమునందు గల భూమండలమునకు ఆశ్రయము (అయిన భుజమును ... ...)

తా. కాడి వలె దీర్ఘమైన ఆ భుజము యుద్ధములో శత్రువుల శోకమును వృద్ధిపొందించునది, మిత్రులకు ఆనందము కలిగించునది, భూమండలమున కంతకు ఆశ్రయ మైనది. 6

మూ. అస్యతా చ పునః సవ్యం జ్యాఘాతవిగతత్వచమ్,
దక్షిణో దక్షిణం బాహుం మహాపరిఘసంనిభమ్, 7
గోసహస్రప్రదాతారం హ్యుపధాయ భుజం మహత్,
అద్య మే మరణం వాథ తరణం సాగరస్య వా. 8

ఇతి రామో ధృతిం కృత్వా మహాబాహుర్మహోదధిమ్,
అధిశిశ్యే చ విధివత్ప్రయతోఽత్ర స్థితో మునిః. 9

ప్ర. అ. మహాబాహుః=గొప్పబాహువులుగల, దక్షిణః=సమర్థుడైన, రామః= రాముడు, అస్యతా=బాణములను విడుచుచున్న ధనస్సుచేత, జ్యాఘాతవిగలత్త్వచమ్=నారి దెబ్బలచేత పోయిన (కాయలు కాచిన) చర్మ గల, సవ్యమ్=ఎడమదైన, బాహుమ్=బాహువును, మహాపరిఘసంనిభమ్=గొప్ప పరిఘతో సమానమైన, గోసహస్రప్రదాతారమ్=గోవుల సహస్రములను ఇచ్చిన, మహత్=గొప్పదైన, దక్షిణమ్=కుడిదైన, భుజమ్=భుజమును, ఉపధాయ=తలగడగా పెట్టుకొని, అద్య=ఇప్పుడు, మే=నాకు, సాగరస్య= సముద్రముయొక్క, తరణం వా=దాటుటయైనా, మరణం వా=మరణమైనా (జరగవలెను), ఇతి=అని, ధృతిమ్=ధైర్యమును (నిర్ణయమును), కృత్వా=చేసి, అత్ర=ఇక్కడ, విధివత్=యథాశాస్త్రముగా, ప్రయతః=నియమవంతుడై, మునిః=మునిగా, స్థితః= ఉన్నవాడై, మహోదధిమ్=మహాసముద్రమును, అధిశిశ్యే=అధిష్ఠించి శయనించెను.

తా. సమర్థుడు, మహాబాహువు అయిన రాముడు బాణములు విడుచుచున్న ధనస్సుచేత చర్మమీద కాయలు కాయునట్లు చేయబడిన ఎడమదైన బాహువును, మహాపరిఘతో(కోట గడియతో) సమానము, వేలకొలది గోవులు దానము చేసినది అయిన కుడిభుజమును తలగడగా పెట్టుకొని, "నేను సముద్రమును దాటనైనా దాటవలెను, లేదా మరణించవలెను" అని దృఢముగా సంకల్పించి, యథాశాస్త్రముగా నియమము పాటించుచు, మౌనియై, సముద్రము దగ్గర శయనించెను.

వి. ఈ శ్లోకాల సమన్వయము శ్రమపడి కుదర్చ వలసి ఉన్నది. ఇవేవీ ప్రాచ్యపాఠములో లేవని పైన చెప్పినాము. సవ్యముగా బాణములు విడచుటచే కుడిచేతి చర్మ కాయలు కాసిన దని కొందరు వ్యాఖ్యాతలు చెప్పగా ఒకమారు ఎడమ భుజము, మరొకమారు కుడి భుజము తలగడగా పెట్టుకొనె నని మరికొందరు వ్యాఖ్యాతలు వ్రాసిరి. మొత్తము చెయ్యికి బాహువు అని పేరు. మోచేతి పైభాగము భుజము. అందుచేత "దక్షిణం బాహుం భుజమ్" అనగా కుడిబాహువుకు చెందిన భుజమును అని అర్థము అని కొందరు వ్యాఖ్యానించిరి. 'అస్యతా' అనుదానికి 'ధనుషా' అధ్యాహారము చేసి "బాణములను విడచుచున్న ధనస్సుచేత" అని మేము అర్థము చెప్పినాము. ఎడమ చేతితో ధనస్సు పట్టి ఎడమవైపు బాణములు వదలినప్పుడు వారి దెబ్బ ఎడమచేతికే తగులును గాని కుడిచేతికి తగలదుకదా అని ఇట్లు చెప్పబడినది. ఏమైనా ఉన్నదాని కేదో అర్థము చెప్పడమే ఇది. 7-9

మూ. తస్య రామస్య సుప్తస్య కుశాస్తీర్ణే మహీతలే,
నియమాదప్రమత్తస్య నిశాస్తిస్రో౽తిచక్రముః. 10

ప్ర. అ. నియమాత్=నియమమునుండి, అప్రమత్తస్య=ఏమరుపాటు చెందని, తస్య=ఆ, రామస్య=రాముడు, కుశాస్తీర్ణే=దర్భలచేత పరవబడిన, మహీతలే=నేలమీద, సుప్తస్య=నిద్రపోవుచుండగా (శయనించి ఉండగా), తిస్రః=మూడు, నిశాః=రాత్రులు, అతిచక్రముః=అతిక్రమించినవి.

తా. నియమమును పాటించుచు రాముడు దర్భలు పరచిన నేలమీద శయనించి ఉండగా మూడు రాత్రులు గడచిపోయినవి. 10

మూ. స త్రిరాత్రోషితస్తత్ర నయజ్ఞో ధర్మవత్సలః,
ఉపాసత తదా రామః సాగరం సరితాం పతిమ్. 11

ప్ర. అ. తదా=అప్పుడు, తత్ర=అక్కడ, నయజ్ఞః=నీతిని ఎరిగినవాడు, ధర్మవత్సలః=ధర్మమునందు ఆసక్తి కలవాడు అయిన, రామః=రాముడు, త్రిరాత్రోషితః= మూడు దివసములు ఉన్నవాడై, సరితాం పతిమ్=నదుల భర్తయైన, సాగరమ్=సముద్రమును, ఉపాసత=ఉపాసించెను.

తా. నీతి తెలిసినవాడు, ధర్మమునందు ఆసక్తి కలవాడు అయిన రాముడు అక్కడ మూడు దినములు శయనించి నదుల భర్తయైన సముద్రుని ఉపాసించెను. 11

మూ. న చ దర్శయతే రూపం మన్దో రామస్య సాగరః,
ప్రయతేనాపి రామేణ యథార్హమభిపూజితః. 12

ప్ర. అ. ప్రయతేన=నియమవంతుడైన, రామేణ=రామునిచేత, యథార్హమ్=యథావిధిగా, అభిపూజితః అపి=పూజింపబడినను, మన్దః=మూఢుడైన, సాగరః=సముద్రుడు, రామస్య=రామునకు, రూపమ్=రూపమును, న చ దర్శయతే=చూపలేదు.

తా. ఆ విధముగా రాముడు నియమవంతుడై యథావిధిగా పూజించినను మూఢుడైన సముద్రుడు ఆతనికి ప్రత్యక్షము కాలేదు. 12

మూ. సముద్రస్య తతః క్రుద్ధో రామో రక్తాన్తలోచనః,
సమీపస్థమువాచేదం లక్ష్మణం శుభలక్షణమ్. 13

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సముద్రస్య=సముద్రమునకు, క్రుద్ధః=కోపించిన, రక్తాన్తలోచనః=ఎఱ్ఱని కొనలు గల నేత్రములు గల, రామః=రాముడు, సమీపస్థమ్= సమీపమునందున్న, శుభలక్షణమ్=శుభమైన లక్షణములు గల,

లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట కొనలయందు ఎఱ్ఱగా ఉండు నేత్రములు గల రాముడు సముద్రము మీద కోపించి దగ్గరనే ఉన్న, శుభలక్షణములు గల లక్ష్మణునితో ఇట్లనెను. 13

మూ. అవలేపః సముద్రస్య న దర్శయతి యః స్వయమ్,
ప్రశమశ్చ క్షమా చైవ ఆర్జవం ప్రియవాదితా, 14
అసామర్థ్యఫలా హ్యేతే నిర్గుణేషు సతాం గుణాః.

ప్ర. అ. యః=ఏ సముద్రుడు, స్వయమ్=తాను (తనను), న దర్శయతి= చూపుటలేదో, సముద్రస్య=అట్టి ఈ సముద్రునకు, అవలేపః=ఎంత గర్వము! ప్రశమశ్చైవ= శాంతి, క్షమా చైవ=ఓర్పు, ఆర్జవమ్=ఋజుత్వము, ప్రియవాదితా=ప్రియముగా మాటలాడుట, ఏతే=ఈ, సతామ్=సత్పురుషులయొక్క, గుణాః=గుణములు, నిర్గుణేషు= గుణములు లేనివారియందు, అసామర్థ్యఫలాః హి=అసామర్థ్యమే ఫలము కలవి కదా ?

తా. ఈ సముద్రము ప్రత్యక్ష మగుట లేదు; ఎంత గర్వము ! సత్పురుషులలో ఉన్న శాంతి, ఓర్పు, ఋజుత్వము, ప్రియముగా మాటలాడుట అను ఈ గుణములను గుణములు లేనివారు సామర్థ్యము లేకపోవుటనుగా పరిగణించుచుందురు. 14

మూ. ఆత్మప్రశంసినం దుష్టం ధృష్టం విపరిధావకమ్, 15
సర్వత్రోత్సృష్టదణ్డం చ లోకః సత్కురుతే నరమ్.

ప్ర. అ. లోకః=లోకము, ఆత్మప్రశంసినమ్=ఆత్మస్తుతిచేసుకొనువాడు, దుష్టమ్= దుష్టుడు, ధృష్టమ్=ధార్ష్ట్యవంతుడు, విపరిధావినమ్=పరుగులెత్తేవాడు, సర్వత్ర= అంతటా, ఉత్సృష్టదణ్డం చ=విడవబడిన (విధించబడిన) దండము కలవాడు అయిన, నరమ్= మానవుణ్ణి, సత్కురుతే=సత్కరించును.

తా. ఈ లోకము, ఆత్మస్తుతి చేసికొనేవాడు, దుష్టుడు, ధార్ష్ట్యము కలవాడు, ఇటూ అటూ పరుగులెత్తేవాడు, అందరిపైన దండప్రయోగము చేసేవాడూ అయిన మానవుణ్ణి సత్కరించును. 15

మూ. న సామ్నా శక్యతే కీర్తిర్న సామ్నా శక్యతే యశః, 16
ప్రాప్తుం లక్ష్మణ లోకేఽస్మిన్ జయో వా రణమూర్ధని.

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా ! అస్మిన్=ఈ, లోకే=లోకమునందు, సామ్నా= సామముచేత, కీర్తిః=కీర్తి, ప్రాప్తుమ్=పొందుటకు, న శక్యతే=శక్యము

కాదు. యశః=యశస్సు, న=శక్యము కాదు. రణమూర్ధని=యుద్ధాగ్రమునందు, జయో వా=జయము గాని, న=శక్యము కాదు.

తా. లక్ష్మణా ! ఈ లోకములో సామముచేత కీర్తి గాని, యశస్సు గాని, యుద్ధభూమిలో విజయము గాని పొంద శక్యము కాదు.

వి. దేశాంతరములలో కూడ ఖ్యాతి కీర్తి. స్వదేశమునందు మాత్రమే ఖ్యాతి యశస్సు(తిలకవ్యాఖ్య). 16

మూ. అద్య మద్బాణనిర్భగ్నైర్మకరైర్మకరాలయమ్, 17
నిరుద్ధతోయం సౌమిత్రే ప్లవద్భిః పశ్య సర్వతః.

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా ! అద్య=ఇప్పుడు, మద్బాణనిర్భగ్నైః=నా బాణములచేత బ్రద్దలుకొట్టబడిన, ప్లవద్భిః=తేలుచున్న, మకరైః=మొసళ్లచేత, సర్వతః=అంతటా, నిరుద్ధతోయమ్=అడ్డుకొనబడిన ఉదకము గల, మకరాలయమ్=సముద్రమును, పశ్య=చూడుము.

తా. లక్ష్మణా ! ఈ సముద్రజలమునందు అంతటా నా బాణములచేత ఛేదించబడిన మొసళ్ళు తేలుచు నీటిని అడ్డుకొనేటట్లు చేసెదను; చూడుము.

మూ. భోగినాం పశ్య భోగాని మయా భిన్నాని లక్ష్మణ, 18
మహాభోగాని మత్స్యానాం కరిణాం చ కరానిహ.

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా ! మయా=నాచేత, భిన్నాని=బ్రద్దలుకొట్టబడిన, భోగినామ్=సర్పములయొక్క, భోగాని=శరీరములను, మత్స్యానామ్=మత్స్యములయొక్క, మహాభోగాని=గొప్ప శరీరములను, కరిణామ్=ఏనుగులయొక్క, కరాన్=తొండములను, ఇహ=ఇక్కడ, పశ్య=చూడుము.

తా. లక్ష్మణా ! ఈ సముద్రములోని సర్పముల శరీరములను, మత్స్యముల విశాలములైన దేహములను, నీటి ఏనుగుల తొండములను ఖండించివేసెదను; చూడుము. 18

మూ. సశఙ్ఖశుక్తికాజాలం సమీనమకరం తథా, 19
అద్య యుద్ధేన మహతా సముద్రం పరిశోషయే.

ప్ర. అ. సశఙ్ఖశుక్తికాజాలమ్=శంఖములతోను ముత్యపుచిప్పల సముదాయముతోను కూడిన, తథా=మరియు, సమీనమకరమ్=చేపలతోను మొసళ్ళతోను కూడిన, సముద్రమ్=సముద్రమును, అద్య=ఇప్పుడు, మహతా=గొప్పదైన, యుద్ధేన=యుద్ధముచేత, పరిశోషయే=ఎండించెదను.

తా. శంఖములతో ముత్యపుచిప్పలతో మీనములతో మకరములతో

నిండిన ఈ సముద్రమును వీటి అన్నింటితో సహా, మహాయుద్ధములో ఎండింపచేసెదను. 19

మూ. క్షమయా హి సమాయుక్తం మామయం మకరాలయః, 20
అసమర్థం విజానాతి ధిక్ క్షమామీదృశే జనే.

ప్ర. అ. క్షమయా=ఓర్పుతో, సమాయుక్తమ్=కూడిన, మామ్=నన్ను, అయమ్=ఈ, మకరాలయః=సముద్రుడు, అసమర్థమ్=అసమర్థునిగా, విజానాతి=తెలుసుకొనుచున్నాడు. ఈదృశే=ఇట్టి, జనే=జనుని విషయమునందు, క్షమామ్=ఓర్పును గూర్చి, ధిక్=నింద అగుగాక.

తా. ఓర్పు గల నన్ను చూచి ఈ సముద్రుడు అసమర్థుడని అనుకొనుచున్నాడు. ఇట్టివాని విషయమునందు ఓర్పు చూపించుట ఎంత తప్పు ! 20

మూ. న దర్శయతి సామ్నా మే సాగరో రూపమాత్మనః, 21
చాపమానయ సౌమిత్రే శరాంశ్చాశీవిషోపమాన్,
సముద్రం శోషయిష్యామి పద్భ్యాం యాన్తు ప్లవఙ్గమాః. 22

ప్ర. అ. సాగరః=సముద్రుడు, సామ్నా=సామోపాయముచేత, మే=నాకు, ఆత్మానమ్=తనను, న దర్శయతి=చూపుటలేదు. సౌమిత్రే=లక్ష్మణా ! చాపమ్=ధనస్సును, ఆశీవిషోపమాన్=సర్పములవంటి, శరాంశ్చ=బాణములను, ఆనయ=తీసికొనిరమ్ము, సముద్రమ్=ఈ సముద్రుణ్ణి, శోషయిష్యామి=ఎండింపచేసెదను. ప్లవఙ్గమాః=వానరులు, పద్భ్యామ్=పాదములచేత, యాన్తు=వెళ్లెదరు గాక.

తా. ఈ సముద్రుడు బ్రతిమాలుచున్న నాకు ప్రత్యక్ష మగుటలేదు. లక్ష్మణా ! ధనస్సునూ, సర్పములవంటి బాణములనూ తీసికొనిరమ్ము. ఈ సముద్రమును ఎండింపచేసెదను. వానరులు నడచి దాటగలరు. 21, 22

మూ. అద్యాక్షోభ్యమపి క్రుద్ధః క్షోభయిష్యామి సాగరమ్,
వేలాసు కృతమర్యాదం సహస్రోర్మిసమాకులమ్. 23
నిర్మర్యాదం కరిష్యామి సాయకైర్వరుణాలయమ్,
మహార్ణవం క్షోభయిష్యే మహాదానవసంకులమ్. 24

ప్ర. అ. క్రుద్ధః=కోపించిన నేను, అద్య=ఇప్పుడు, అక్షోభ్యమపి=క్షోభింప శక్యము కానిదైనను, సాగరమ్=సముద్రమును, క్షోభయిష్యామి=క్షోభింపచేసెదను. వేలాసు=తీరములయందు, కృతమర్యాదమ్=చేయబడిన కట్టుబాటుకలది, సహస్రోర్మి

సముద్రమును, నిర్మర్యాదమ్=పరిహద్దులు లేనిదానినిగా, సాయకైః=బాణముల చేత, కరిష్యామి=చేయగలను. మహాదానవసంకులమ్=గొప్ప దానవులతో వ్యాప్తమైన, మహార్ణవమ్=మహాసముద్రమును, క్షోభయిష్యే=క్షోభపెట్టెదను.

తా. ఇపుడు కోపించిన నేను క్షోభింప శక్యముకానిదైనను ఈ సముద్రమును క్షోభింపచేసెదను. తీరములయందు కట్టుబాటును పాటించుచు తీరములను దాటకుండా ఉన్న, వేలకొలది తరంగములతో వ్యాకులమైన ఈ సముద్రమును బాణములచే తీరమును దాటునట్లు చేసెదను. మహాదానవులతో నిండిన ఈ మహార్ణవమును క్షోభింపచేసెదను. 23, 24

మూ. ఏవముక్త్వా ధనుష్పాణిః క్రోధవిస్ఫారితేక్షణః,
బభూవ రామో దుర్ధర్షో యుగాన్తాగ్నిరివ జ్వలన్. 25

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, ధనుష్పాణిః=ధనస్సు హస్తమునందు గల, క్రోధవిస్ఫారితేక్షణః=క్రోధముచేత, పెద్దవిగా చేయబడిన నేత్రములు గల, రామః=రాముడు, జ్వలన్=ప్రజ్వలించుచున్న, యుగాన్తాగ్నిరివ=ప్రళయకాలాగ్ని వలె, దుర్ధర్షః=ఎదిరింప శక్యము కానివాడు, బభూవ=ఆయెను.

తా. రాముడు ఇట్లు పలికి, ధనస్సు చేతిలో ధరించి, క్రోధముచేత, కండ్లు పెద్దవి చేసి, ప్రజ్వలించుచున్న ప్రళయకాలాగ్ని వలె చూడ శక్యము కానివాడై ఉండెను. 25

మూ. సంపీడ్య చ ధనుర్ఘోరం కమ్పయిత్వా శరైర్జగత్,
ముమోచ విశిఖానుగ్రాన్వజ్రానివ శతక్రతుః. 26

ప్ర. అ. ఘోరమ్=భయంకరమైన, ధనుః=ధనస్సును, సంపీడ్య చ=పీడించి, శరైః=బాణములచేత, జగత్=జగత్తును, కమ్పయిత్వా=కంపింప చేసి, శతక్రతుః=దేవేంద్రుడు, వజ్రానివ=వజ్రములను వలె, ఉగ్రాన్=ఉగ్రములైన, విశిఖాన్=బాణములను,ముమోచ=విడచెను.

తా. భయంకరమైన ధనస్సును దృఢముగా పట్టుకొని, బాణములచేత జగత్తును కంపింపచేయుచు, దేవేంద్రుడు వజ్రాయుధమును ప్రయోగించినట్లు ఉగ్రములైన బాణములను ప్రయోగించెను. 26

మూ. తే జ్వలన్తో మహావేగాస్తేజసా సాయకోత్తమాః,
ప్రవిశన్తి సముద్రస్య జలం విత్రస్తపన్నగమ్. 27

ప్ర. అ. తేజసా=తేజస్సుచేత, జ్వలన్తః=ప్రజ్వలించుచున్న, మహా

విత్రస్తపన్నగమ్=భయపడుచున్న సర్పములు కలుగునట్లుగా, సముద్రస్య=సముద్ర ముయొక్క, జలమ్=జలమును, ప్రవిశన్తి=ప్రవేశించుచున్నవి.

తా. తేజస్సుతో మండుచున్న, మహావేగము గల ఆ శ్రేష్ఠమైన బాణములు సర్పములు భయపడునట్లుగా సముద్రజలములోనికి ప్రవేశించినవి. 27

మూ. తోయవేగః సముద్రస్య సమీనమకరో మహాన్,
స బభూవ మహాఘోరః సమారుతరవస్తథా. 28

ప్ర. అ. సముద్రస్య=సముద్రముయొక్క, సమీనమకరః=మీనములతోను, మకరములతోను కూడిన, తథా=మరియు, సమారుతరవః=వాయుధ్వనితో కూడిన, మహాన్=గొప్పదైన, సః=ఆ, తోయవేగః=జలవేగము, మహాఘోరః=చాల ఘోరముగా, బభూవ=అయెను.

తా. అప్పుడు మీనముల ధ్వనితోను, మకరముల ధ్వనితోను, వాయుధ్వనితోను కూడి ఆ సముద్రజలవేగము చాల భయంకరముగా ఉండెను.

మూ. మహోర్మిజాలచలితః శఙ్ఖజాలసమావృతః,
సధూమః పరివృత్తోర్మిః సహసాసీన్మహోదధిః. 29

ప్ర. అ. సహసా=వెంటనే, మహోదధిః=మహాసముద్రము, మహోర్మిజాలచలితః=గొప్ప తరంగముల సముదాయముచేత చలించినదిగాను, శఙ్ఖజాలసమావృతః=శంఖముల సముదాయముచేత కప్పబడినదిగాను, సధూమః=ధూమముతో కూడినదిగాను, పరివృత్తోర్మిః=దొర్లుచున్న తరంగములు కలదిగాను, ఆసీత్=అయెను.

తా. వెంటనే ఆ సముద్రమునందు పెద్ద పెద్ద తరంగములు వెడలెను. సముద్రమంతా శంఖములు చెదరుచుండెను. తరంగములు తిరిగి పోవుచుండెను. ధూమము వెడలెను. 29

మూ. వ్యథితాః పన్నగాశ్చాసన్దీప్తాస్యా దీప్తలోచనాః,
దానవాశ్చ మహావీర్యాః పాతాలతలవాసినః. 30

ప్ర. అ. దీప్తాస్యాః=ప్రజ్వలించుచున్న ముఖములు గలవి, దీప్తలోచనాః=ప్రజ్వలించుచున్న నేత్రములు కలవి అయిన, పన్నగాః=సర్పములు, పాతాళతలవాసినః=పాతాలమునందు నివసించు, మహావీర్యాః=గొప్ప పరాక్రమము గల, దానవాశ్చ=దానవులు, వ్యథితాః=వ్యథచెందినవి, ఆసన్=అయినవి.

తా. ప్రజ్వలించుచున్న ముఖములు, నేత్రములు గల సర్పములు,

గొప్ప పరాక్రమము గల పాతాళమునందు నివసించు దానవులు వ్యథ చెందెను. 30

మూ. ఊర్మయః సిన్ధురాజస్య సనక్రమకరాస్తథా,
విన్ధ్యమన్దరసంకాశాః సముత్పేతుః సహస్రశః. 31

ప్ర. అ. తథా=మరియు, సిన్ధురాజస్య=సముద్రముయొక్క, సనక్రమకరాః=చిన్న మొసళ్లతోను, పెద్ద మొసళ్లతోను కూడిన, విన్ధ్యమన్దరసంకాశాః=వింధ్య పర్వతముతోను, మందరపర్వతముతోను సమానములైన, ఊర్మయః=తరంగములు, సహస్రశః=వేలకొలది, సముత్పేతుః=ఎగిరినవి.

తా. వింధ్యపర్వతము వలె మందరపర్వతము వలె పెద్దవైన వేలకొలది తరంగములు నక్రములతోను, మకరములతోను, సముద్రమునుండి పైకి ఎగిరినవి.

మూ. ఆఘూర్ణితతరఙ్గౌఘః సంభ్రాన్తోరగరాక్షసః,
ఉద్వర్తితమహాగ్రాహః సఘోషో వరుణాలయః. 32

ప్ర. అ. ఆఘూర్ణితతరఙ్గౌఘః=త్రిప్పివేయబడిన తరంగసముదాయము కలది, సంభ్రాన్తోరగరాక్షసః=భయపడిన ఉరగులు, రాక్షసులు కలది, ఉద్వర్తితమహాగ్రాహః=త్రిప్పివేయబడిన గొప్ప మొసళ్లు గలది అయిన, వరుణాలయః=సముద్రము, సఘోషః=ఘోషముతో కూడినది అయ్యెను.

తా. మహాధ్వనితో నిండిన ఆ సముద్రములో తరంగసముదాయములు తిరిగి పోయెను. ఉరగులు, రాక్షసులు భయపడిరి. పెద్ద జలజంతువులు క్రిందికి మీదికి తిరిగిపోవుచుండెను. 32

మూ. తతస్తు తం రాఘవ ముగ్రవేగం
ప్రకర్షమాణం ధనురప్రమేయమ్,
సౌమిత్రిరుత్పత్య వినిఃశ్వసన్తం
మామేతి చోక్త్వా ధనురాలలమ్బే. 33

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సౌమిత్రిః=లక్ష్మణుడు, ఉత్పత్య=ఎగిరి (శీఘ్రముగా వెళ్లి), ఉగ్రవేగమ్=ఉగ్రమైన వేగము గలవాడు, అప్రమేయమ్=సాటిలేని, ధనుః=ధనస్సును, ప్రకర్షమాణమ్=లాగుచున్నవాడు, వినిఃశ్వసన్తమ్=నిట్టూర్చుచున్న వాడు అయిన, రాఘవమ్=రాముని గూర్చి, మా మా ఇతి=వద్దు వద్దు అని, ఉక్త్వా=పలికి, ధనుః=ధనస్సును, ఆలలమ్బే=పట్టుకొనెను.

తా. అప్పుడు లక్ష్మణుడు శీఘ్రముగా వెళ్లి, ఉగ్రమైన వేగము గల

వద్దు" అని పలుకుచు ఆ ధనస్సును పట్టుకొనెను. 33

మూ. ఏతద్వినాపి హ్యుదధేస్తవార్య
సంపత్స్యతే వీరతమస్య కార్యమ్,
భవద్విధాః క్రోధవశం న యాన్తి
దీర్ఘం భవాన్పశ్యతు సాధువృత్తమ్. 34

ప్ర. అ. ఉదధేః=సముద్రముయొక్క, ఏతత్ వినాపి=వినాశనము లేకపోయినను, అద్య=ఇప్పుడు, వీరతమస్య=మహావీరుడవైన, తవ=నీయొక్క, కార్యమ్=కార్యము, సంపత్స్యతే=సంపన్నముకాగలదు. భవద్విధాః= నీవంటివాళ్లు, క్రోధవశమ్=కోపవశమును, న యాన్తి=పొందరు. భవాన్=నీవు, దీర్ఘమ్=దీర్ఘమైన, సాధువృత్తమ్=సత్పురుషుల చరితమును, పశ్యతు=చూచెదవుగాక.

తా. ఈ విధముగా సముద్రమును నశింపచేయకపోయినను మహావీరుడవైన నీ కార్యము ఇప్పుడు సిద్ధింపచేసికొనవచ్చును. నీవంటివాళ్లు క్రోధముకు వశులు కాదు కదా. అతిప్రాచీనకాలమునుంచీ వచ్చుచున్న సత్పురుషుల ప్రవృత్తిని నీవు దృష్టిలో ఉంచుకొనుము. 34

మూ. అన్తర్హితైశ్చాపి తథాన్తరిక్షే
బ్రహ్మర్షిభిశ్చైవ సురర్షిభిశ్చ,
శబ్దః కృతః కష్టమితి బ్రువద్భి
ర్మా మేతి చోక్త్వా మహతా స్వరేణ. 35

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ఏకవింశః సర్గః.

ప్ర. అ. అన్తరిక్షే=ఆకాశమునందు, అన్తర్హితైః=అంతర్ధానము చెందిన, కష్టమ్ ఇతి=కష్టము అని, బ్రువద్భిః=పలుకుచున్న, బ్రహ్మర్షిభిశ్చైవ=బ్రహ్మర్షులచేతను, సురర్షిభిశ్చ=దేవర్షులచేతను, మహతా=గొప్ప, స్వరేణ=స్వరముచేత, మా మా ఇతి="వద్దు వద్దు" అని, ఉక్త్వా=పలికి, శబ్దః=శబ్దము, కృతః=చేయబడినది.

తా. బ్రహ్మర్షులు, దేవర్షులు ఆకాశములో అంతర్హితులై ఉండి, "వద్దు వద్దు"అని గట్టిగా అరచుచు, "ఎంత కష్టము" అని పలికిరి.

వి. గోవిందరాజవ్యాఖ్యానుసారము ఈ చివరి రెండు శ్లోకాలు ప్రక్షిప్తములు. 35

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో ఇరవైయొకటవ సర్గ సమాప్తము.

అథ ద్వావింశః సర్గః

[సముద్రుని అనుమతిచేత నీలుడు నూరుయోజనముల సేతువును నిర్మింపగా రాముడు సైన్యసహితుడై సముద్రము దాటి అక్కడ సేనను నిలుపుట.]

మూ. అథోవాచ రఘుశ్రేష్ఠః సాగరం దారుణం వచః,
అద్య త్వాం శోషయిష్యామి సపాతాలం మహార్ణవ. 1

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రఘుశ్రేష్ఠః=రాముడు, సాగరమ్=సముద్రమును గూర్చి, దారుణమ్=దారుణమైన, వచః=వచనమును, ఉవాచ=పలికెను. మహార్ణవ=ఓ ! సముద్రమా ! అద్య=ఇప్పుడు, సపాతాలమ్=పాతాళముతో కూడిన, త్వామ్=నిన్ను, శోషయిష్యామి=ఎండింపచేసెదను.

తా. పిమ్మట రాముడు సముద్రముతో భయంకరమైన మాటను పలికెను. "సముద్రమా ! పాతాళముతో సహా నిన్ను ఇప్పుడు ఎండింపజేసెదను."

మూ. శరనిర్దగ్ధతోయస్య పరిశుష్కస్య సాగర,
మయా నిహతసత్త్వస్య పాంసురుత్పద్యతే మహాన్. 2

ప్ర. అ. సాగర=సముద్రమా ! మయా=నాచేత, శరనిర్దగ్ధతోయస్య=బాణము చేత కాల్చబడిన ఉదకము గల, పరిశుష్కస్య=ఎండిపోయిన, నిహతసత్త్వస్య=చంపబడిన జంతువులు గల నీయొక్క, మహాన్=గొప్పదైన, పాంసుః=పరాగము, ఉత్పద్యతే=పుట్టును.

తా. సముద్రమా ! నేను బాణములచేత నీ ఉదకమును కాల్చివేసి జంతువులను చంపివేసెదను. అప్పుడు నీనుండి గొప్ప పరాగము బయలుదేరును.

మూ. మత్కార్ముకవిసృష్టేన శరవర్షేణ సాగర,
పరం తీరం గమిష్యన్తి పద్భిరేవ ప్లవఙ్గమాః. 3

ప్ర. అ. సాగర=ఓ ! సముద్రుడా ! మత్కార్ముకవిసృష్టేన=నా ధనస్సుచేత విడువబడిన, శరవర్షేణ=బాణవర్షముచేత, ప్లవఙ్గమాః=వానరులు, పద్భిరేవ=పాదములచేతనే, పరం తీరమ్=అవతలి ఒడ్డును గూర్చి, గమిష్యన్తి=వెళ్లగలరు.

తా. సముద్రుడా ! నేను ధనస్సు నుండి బాణవర్షము కురిపించెదను. వానరులు దాని సాహాయ్యముతో కాలినడకనే అవతలి ఒడ్డుకు వెళ్లగలరు.

మూ. విచిన్వన్నాభిజానాసి పౌరుషం వాపి విక్రమమ్,
దానవాలయ సంతాపం మత్తో నామ గమిష్యసి. 4

ప్ర. అ. దానవాలయ=దానవులకు నివాసస్థానమైన ఓ ! సముద్రుడా ! విచిన్వన్=అన్వేషించుచున్నవాడవై, పౌరుషమ్=పౌరుషమును, నాభిజానాపి=గుర్తించుటలేదు. విక్రమమపి=పరాక్రమమునుకూడ, న=గుర్తించుటలేదు. మత్తః=నావలన, సంతాపమ్=సంతాపమును, గమిష్యపి నామ=పొందగలవు.

తా. సముద్రుడా ! నీవు పరిశీలించి కూడ నా పౌరుషమును, పరాక్రమమును గుర్తింపజాలకున్నావు. నావలన ఇప్పుడు సంతాపము పొందగలవు.

మూ. బ్రాహ్మేణాస్త్రేణ సంయోజ్య బ్రహ్మదణ్డనిభం శరమ్,
సంయోజ్య ధనుషి శ్రేష్ఠే విచకర్ష మహాబలః. 5

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల రాముడు, బ్రహ్మదణ్డనిభమ్=బ్రహ్మదండముతో సమానమైన, శరమ్=బాణమును, బ్రాహ్మేణ అస్త్రేణ=బ్రహ్మాస్త్రముతో, సంయోజ్య=కూర్చి, శ్రేష్ఠే=శ్రేష్ఠమైన, ధనుషి=ధనస్సునందు, సంయోజ్య=చేర్చి, విచకర్ష=లాగెను.

తా. మహాబలశాలియైన రాముడు బ్రహ్మదండము వలె ఉన్న బాణముపై బ్రహ్మాస్త్రమును కూర్చి, దానిని శ్రేష్ఠమైన ధనస్సుమీద సంధించి లాగెను. 5

మూ. తస్మిన్వికృష్టే సహసా రాఘవేణ శరాసనే,
రోదసీ సంపఫాలేవ పర్వతాశ్చ చకమ్పిరే. 6

ప్ర. అ. తస్మిన్=ఆ, శరాసనే=ధనస్సు, రాఘవేణ=రామునిచేత, వికృష్టే=లాగబడిన దగుచుండగా, సహసా=వెంటనే, రోదసీ=భూమ్యాకాశములు, సంపఫాలేవ=బద్దలైనట్లు అయ్యెను. పర్వతాశ్చ=పర్వతములు కూడ, చకమ్పిరే=కంపించినవి.

తా. రాము డా ధనస్సును లాగగానే వెంటనే భూమ్యాకాశములు బద్దలైనట్లు అయెను. పర్వతములు కంపించెను. 6

మూ. తమశ్చ లోకమావవ్రే దిశశ్చ న చకాశిరే,
ప్రతిచుక్షుభిరే చాశు సరాంసి సరితస్తదా. 7

ప్ర. అ. తదా=అప్పుడు, తమశ్చ=చీకటి, లోకమ్=లోకమును, ఆవవ్రే=కప్పెను. దిశశ్చ=దిక్కులు, న చకాశిరే=ప్రకాశించలేదు. సరాంసి=సరస్సులు, సరితః=నదులు, ఆశు=వెంటనే, ప్రతిచుక్షుభిరే=క్షోభ చెందినవి.

తా. లోక మంతా చీకటి కమ్మెను. దిక్కులు ప్రకాశించలేదు. సరస్సులు, నదులు క్షోభించెను. 7

మూ. తిర్యక్ చ సహ నక్షత్రైః సంగతౌ చన్ద్రభాస్కరౌ,
భాస్కరాంశుభిరాదీప్తం తమసా చ సమావృతమ్. 8
ప్రచకాశే తదాకాశముల్కాశతవిదీపితమ్,
అన్తరిక్షాచ్చ నిర్ఘాతా నిర్జగ్మురతులస్వనాః. 9

ప్ర. అ. చన్ద్రభాస్కరౌ=చంద్రసూర్యులు, నక్షత్రైః సహ=నక్షత్రములతో కూడ, తిర్యక్=అడ్డముగా, సంగతౌ=కలిసిరి. భాస్కరాంశుభిః=సూర్యుని కిరణములచేత, ఆదీప్తమ్=కొంచెము ప్రకాశింపచేయబడిన, తమసా చ=చీకటిచేత కూడ, సమావృతమ్=కప్పబడిన, తత్=ఆ, ఆకాశమ్=ఆకాశము, ఉల్కాశత విదీపితమ్=వందలకొలది ఉల్కలచేత (తోకచుక్కలచేత)మండింపచేయబడినదై, ప్రచకాశే=ప్రకాశించెను. అన్తరిక్షాత్=ఆకాశమునుండి, అతులస్వనాః=సాటి లేని ధ్వని గల, నిర్ఘాతాః=వాయుసంఘర్షములు, నిర్జగ్ముః=బయలుదేరినవి.

తా. చంద్రసూర్యులు నక్షత్రములు గమనము తప్పి, అడ్డముగా నడచుచు కలిసెను. ఆకాశము సూర్యకిరణములచేత కొంచెమే ప్రకాశింపచేయబడినదై, అధికముగా తమస్సుచే ఆవరింపబడి, మండుచున్న వందలకొలది ఉల్కలతో ప్రకాశించెను. ఆకాశమునుండి పెద్ద ధ్వనితో వాయుసంఘర్షములు బయలుదేరెను.

వి. శిరస్సు దగ్గర పెద్దదిగా ఉండి క్రమక్రమంగా తోక వలె సన్నముగా ఏర్పడే అగ్నిపిండానికి 'ఉల్క' అని పేరు. గాలి గాలితో సంఘర్షము చెందగా ఏర్పడు దీర్ఘమైన అధికమైన ధ్వని "నిర్ఘాతము." 8, 9

మూ. వపుఃప్రకర్షేణ వవుర్దివ్యమారుతపఙ్క్తయః,
బభఞ్జ చ తదా వృక్షాన్ జలదానుద్వహన్ ముహుః. 10

ప్ర. అ. దివ్యమారుతపఙ్క్తయః=దివ్యములైన (ఆకాశమునందున్న), వాయుపంక్తులు, వపుఃప్రకర్షేణ=శరీరాధిక్యముతో, వవుః=వీచినవి. తదా=అప్పుడు, (వాయువు) జలదాన్=మేఘములను, ఉద్వహన్=వహించుచు, ముహుః=మాటి మాటికి, వృక్షాన్=వృక్షములను, బభఞ్జ చ=విరచెను.

తా. అప్పుడు ఆకాశము పైభాగమునందు ఒకదానిపై ఒకటి చొప్పున ఉండే పరివాహము మొదలైన ఏడు వాయుస్కంధములు చాల వేగముతో వీచినవి. ఆ సమయమునందు వాయువు మేఘములను చిమ్మివేయుచు వృక్షములను విరుగగొట్టెను. 10

మూ. ఆరుజంశ్చైవ శైలాగ్రాన్ శిఖరాణి బభఞ్జ చ,
దివి చ స్మ మహావేగాః సంహతాః సమహాస్వనాః. 11
ముముచుర్ద్యోతమానాగ్నీంస్తే మహాశనయస్తదా,

ప్ర. అ. (వాయువు) శైలాగ్రాన్=పర్వతాగ్రములను, ఆరుజన్ చ=పీడించుచు, శిఖరాణి=శిఖరములను, బభఞ్జ చ=విరచెను. మహావేగాః=మహావేగము గల వాయువులు, దివి=ఆకాశమునందు, సంహతాః=కలిసినవై, సమహాస్వనాః=గొప్ప ధ్వనితో కూడినవై, వైద్యుతాన్=విద్యుత్తుకు సంబంధించిన, అగ్నీన్=అగ్నులను, ముముచుః=విడచినవి. తదా=అప్పుడు, తే=ఆ వైద్యుతాగ్నులు, మహాశనయః=గొప్ప పిడుగులుగా అయినవి.

తా. వాయువు శైలాగ్రములను పీడించుచు శిఖరములను విరచెను. మహావేగము గల వాయువులు ఆకాశమునందు కలిసినవై గొప్ప ధ్వనితో కూడి విద్యుత్తుకు సంబంధించిన అగ్నులను విడచెను. ఆ అగ్నులు పిడుగులుగా మారెను. 11

మూ. యాని భూతాని దృశ్యాని చుక్రుశుశ్చాశనేః సమమ్, 12
అదృశ్యాని చ భూతాని ముముచుర్భైరవస్వనమ్,
శిశ్యిరే చాభిభూతాని సంత్రస్తాన్యుద్విజన్తి చ, 13
సంప్రవివ్యథిరే చాపి న చ సస్పన్దిరే భయాత్.

ప్ర. అ. దృశ్యాని=కనబడు, యాని=ఏ, భూతాని=ప్రాణులు గలవో అవి, అశనేః సమమ్=పిడుగుకు సమముగా, చుక్రుశుః=అరచినవి. అదృశ్యాని=కనబడని, భూతాని చ=భూతములు కూడ, భైరవస్వనమ్=భయంకరధ్వనిని, ముముచుః=విడచినవి. అభిభూతాని=తిరస్కరింపబడినవై, సంత్రస్తాని=భయపడినవై, ఉద్విజన్తి చ=దుఃఖించుచు, శిశ్యిరే చ=శయనించినవి. సంప్రవివ్యథిరే చాపి=ఎక్కువ వ్యథ చెందినవి. భయాత్=భయమువలన, న చ సస్పన్దిరే=కదలలేదు.

తా. కంటికి కనబడే ప్రాణులు పిడుగులతో పాటు బిగ్గరగా అరచెను. కనబడని పిశాచాదులు కూడ భయంకరమైన ధ్వని చేసెను. (ప్రాణులు) పిడుగులచేత పీడింపబడి భయముతో, ఉద్వేగముతో పండుకొనెను. చాల వ్యథ చెంది భయమువలన కదలకుండ పడి ఉండెను. 12, 13

మూ. సహభూతైః సతోయోర్మిః సనాగః సహరాక్షసః, 14
సహసాభూత్తతో వేగాద్భీమవేగో మహోదధిః,
యోజనం వ్యతిచక్రామ వేలామన్యత్ర సంప్లవాత్. 15

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సతోయోర్మిః=ఉదకముతోను తరంగములతోను కూడిన, సహభూతైః=ప్రాణులతో కూడిన, సనాగః=నాగములతోకూడిన, సహరాక్షసః=రాక్షసులతో కూడిన, మహోదధిః=మహాసముద్రము, సహసా=శీఘ్రముగా,

సంప్లవాత్=జలమునిండుటవలన, అన్యత్ర=మరియొకవైపున, వేలామ్=(సముద్ర) తీరమును, యోజనమ్=యోజనదూరము, వ్యతిచక్రామ=దాటెను.

తా. అప్పుడు జలముతోను, తరంగముతోను నిండినది, ప్రాణులతోను, నాగములతోను, రాక్షసులతోను కూడినది అయిన మహాసముద్రము హటాత్తుగా భయంకరవేగము గలదిగా అయి, ఆ వేగముచేత నీరు ముంచెత్తుకొని రాగా అవతలి వైపున ఉన్న తీరమును యోజనము దూరము దాటెను. రాముడు లున్న వైపునుండి ఒక యోజనము లోపలికి పోయెను. 14, 15

మూ. తం తథా సమతిక్రాన్తం నాతిచక్రామ రాఘవః,
సముద్ధతమమిత్రఘ్నో రామో నదనదీపతిమ్. 16

ప్ర. అ. రాఘవః=రఘువంశసంజాతుడైన, అమిత్రఘ్నః=శత్రుసంహార కుడైన, రామః=రాముడు, తథా=అట్లు, సమతిక్రాన్తమ్=దూరముగా వెళ్లిన, సముద్ధతమ్= ఉద్ధతుడైన, తమ్=ఆ, నదనదీపతిమ్=సముద్రమును, నాతిచ క్రామ=అతిక్రమించలేదు. (పారిపోవుచున్న వానిపై బాణప్రయోగము చేయుట అను ధర్మాతిక్రమమును చేయలేదు.)

తా. రఘువంశసంజాతుడు, శత్రువినాశకుడు అయిన రాముడు ఆ విధముగా దూరమునకు తొలగిన ఆ దృప్తుడైన సముద్రుని విషయమున బాణప్రయోగము చేసి ధర్మాతిక్రమము చేయలేదు. 16

మూ. తతో మధ్యాత్సముద్రస్య సాగరః స్వయముత్థితః,
ఉదయం హి మహాశైలాన్మేరోరివ దివాకరః. 17

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహామేరోః=మహామేరుపర్వతము నుండి, ఉదయం= ఉదయమును గూర్చి, దివాకరః ఇవ=సూర్యుడు వలె, సాగరః=సముద్రుడు, సముద్రస్య= సముద్రముయొక్క, మధ్యాత్=మధ్యనుండి, స్వయమ్=స్వయముగా, ఉత్థితః=లేచినాడు.

తా. అప్పుడు సముద్రమునుండి సముద్రుడు, మేరుపర్వతము నుండి సూర్యుడు ఉదయించి నట్లు స్వయముగా ఆవిర్భవించెను. 17

మూ. పన్నగైః సహ దీప్తాస్యైః సముద్రః ప్రత్యదృశ్యత,
స్నిగ్ధవైదూర్యసంకాశో జామ్బూనదవిభూషణః. 18

ప్ర. అ. స్నిగ్ధవైదూర్యసంకాశః=నున్నని వైదూర్యమాణిక్యముతో సమా నుడు, జామ్బూనదవిభూషణః=బంగారు అలంకారములు కలవాడు అయిన,

సహ=సర్పములతోకూడ, ప్రత్యదృశ్యత=కనబడెను.

తా. సున్నగా ఉన్న వైదూర్యమణి వలె ఉన్న ఆ సముద్రుడు బంగారు అలంకారములు ధరించి, మండుచున్న ముఖములు గల సర్పములతో కలిసి వచ్చి కనబడెను. 18

మూ. రక్తమాల్యామ్బరధరః పద్మపత్రనిభేక్షణః,
సర్వపుష్పమయీం దివ్యాం శిరసా ధారయన్ స్రజమ్. 19
జాతరూపమయైశ్చైవ తపనీయవిభూషణైః,
ఆత్మజానాం చ రత్నానాం భూషితో భూషణోత్తమైః. 20
ధాతుభిర్మణ్డితః శైలో వివిధైర్హిమవానివ,
ఏకావలీమధ్యగతం తరలం పాణ్డరప్రభమ్ 21
విపులేనోరసా బిభ్రత్కౌస్తుభస్య సహోదరమ్,
ఆఘూర్ణితతరఙ్గౌఘః కాలికానిలసంకులః. 22
గఙ్గాసిన్ధుప్రధానాభిరాపగాభిః సమావృతః,
దేవతానాం సరూపాభిర్నానారూపాభిరీశ్వరః. 23
సాగరః సముపక్రమ్య పూర్వమామన్త్ర్య వీర్యవాన్,
అబ్రవీత్ప్రాఞ్జలిర్వాక్యం రాఘవం శరపాణినమ్. 24

ప్ర. అ. రక్త మాల్యామ్బరధరః=రక్తమాలలను, రక్తములు పొదిగిన వస్త్రమును ధరించినవాడు, పద్మపత్రనిభేక్షణః=పద్మపత్రములతో సమానమైన నేత్రములు గలవాడు, శిరసా=శిరస్సుచేత, సర్వపుష్పమయీమ్=సమస్తపుష్పవికారమైన, దివ్యామ్=దివ్యమైన, స్రజమ్=మాలను, ధారయన్=ధరించుచున్నవాడు, జాతరూపమయైశ్చైవ=బంగారువికారములైన, తపనీయవిభూషణైః=బంగారుఅలంకారములచేతను, ఆత్మజానామ్=తననుండి పుట్టిన, రత్నానామ్=రత్నములయొక్క, భూషణోత్తమైః=శ్రేష్ఠమైన భూషణములచేతను, భూషితః=అలంకరించబడినవాడు, వివిధైః=అనేకవిధములైన, ధాతుభిః=ధాతువులచేత, మణ్డితః=అలంకరించబడిన, హిమవాన్ శైలః ఇవ= హిమత్పర్వతము వలె ఉన్నవాడు, ఏకావలీమధ్యగతమ్=ఒంటిపేటగొలుసు మధ్యయందున్న, పాణ్డరప్రభమ్=తెల్లని కాంతి గల, కౌస్తుభస్య సహోదరమ్=కౌస్తుభమునకు సహోదరుడైన, తరలమ్= మధ్యమణిని, విపులేన=విశాలమైన, ఉరసా=వక్షస్థలముచేత, బిభ్రత్=ధరించుచున్నవాడు, ఆఘూర్ణితతరఙ్గౌఘః=తిరుగునట్లు చేయబడిన తరంగసముదాయము గలవాడు, కాలికానిలసంకులః=మేఘవాయువుచేత వ్యాకులుడు, దేవతానామ్=దేవతలకు, సరూపాభిః=సమానరూపము గల, నానారూపాభిః=అనేకవిధములైన రూపములుగల,

సమావృతః=కూడినవాడు, ఈశ్వరః=నదుల ప్రభువు, వీర్యవాన్=పరాక్రమవంతుడు అయిన, సాగరః=సముద్రుడు, సముపక్రమ్య=సమీపించి, పూర్వమ్=ముందుగా, ఆమన్త్ర్య=రామా ! అని పిలచి, ప్రాఞ్జలిః=కట్టబడిన దోసిలి కలవాడై, శరపాణిమ్= బాణము హస్తమునందు గల, రాఘవమ్=రాముని గూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. పద్మము రేకుల వంటి నేత్రములు గల ఆ సముద్రుడు రత్నహారములు, రత్నములు పొదిగిన వస్త్రములు ధరించి శిరస్సుపై అన్ని పువ్వులు (లేదా పూర్తిగా పువ్వులతోనే) గుచ్చిన మాలను అలంకరించుకొనెను. బంగారముతో చేసిన అలంకారములు, మెరుగు బంగారము అమర్చిన అలంకారములు, తనలోనే పుట్టిన రత్నములతో కూడిన అలంకారములు ధరించి అనేకవిధములైన ధాతువులతో అలంకరించబడిన హిమవత్పర్వతము వలె ఉండెను. ఏకావలిమధ్యయందు దున్న కౌస్తుభమణికి జతయైన తెల్లని మణిని విశాలమైన వక్షఃస్థలముపై ధరించెను. సముద్రుడు లేచివచ్చునప్పుడు సముద్రము మేఘవాయువులచేత వ్యాకులమై ఉండెను. తరంగములు క్రిందికి మీదికి ఎగురుచుండెను. దేవతాస్త్రీలతో సమానమైన వివిధరూపములు ధరించి గంగాసింధునదులు మొదలైన నదులు ఆతని వెనుక వచ్చిరి. అట్టి సముద్రుడు అంజలి ఘటించి రామా ! అని పిలచుచు, ధనస్సు ధరించి ఉన్న రామునితో ఇట్లు పలికెను. 19-24

మూ. పృథివీ వాయురాకాశమాపోజ్యోతిశ్చ రాఘవ, 25
స్వభావే సౌమ్య తిష్ఠన్తి శాశ్వతం మార్గమాశ్రితాః.

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడవైన, రాఘవ=రామా ! పృథివీ=భూమి, వాయుః= వాయువు, ఆకాశమ్=ఆకాశము, ఆపః=జలము, జ్యోతిశ్చ=అగ్ని, శాశ్వతమ్= శాశ్వతమైన, మార్గమ్=మార్గమును, ఆశ్రితాః=ఆశ్రయించినవై, స్వభావే= స్వభావమునందు, తిష్ఠన్తి=ఉండును.

తా. సౌమ్యుడవైన రామా ! భూమి, వాయువు, ఆకాశము, జలము, అగ్ని ఇవి శాశ్వతమైన మార్గమును అనుసరించి తమకు ఏది స్వభావమో దానిని దాటకుండా ఉండును. 25

మూ. తత్స్వభావో మమాప్యేష యదగాధోఽహమప్లవః,
వికారస్తు భవేద్గాధ ఏతత్తే ప్రవదామ్యహమ్. 26

ప్ర. అ. తత్=ఆ కారణమువలన, అహమ్=నేను, అగాధః=చాల లోతైనవాడను, అప్లవః ఇతి యత్=దాట శక్యముకానివాడను అనునది ఏది గలదో, ఏషః=ఇది, మమాపి= నాయొక్క, స్వభావః=స్వభావము. గాధః తు=లోతులేనివా

ప్రవదామి=చెప్పుచున్నాను. .

తా. నేను లోతుగా దాటశక్యము కాకుండ ఉండుట అనేది నా స్వభావము. లోతు లేనివాడ నైనచో అది నా స్వభావమునకు విరుద్ధము. ఈ విషయమును నీకు చెప్పుచున్నాను; వినుము. 26

మూ. వ కామాన్న చ లోభాద్వా వ భయాత్పార్థివాత్మజ,
రాగాన్నక్రాకులజలం స్తమ్భయేయం కథంచవ. 27

ప్ర. అ. పార్థివాత్మజ=రాజకుమారా ! నక్రాకులజలమ్=మొసళ్లతో వ్యాకులమైన జలమును, కామాత్=కామమువలన, కథంచన=ఏ విధముగాను, న స్తమ్భయేయమ్= స్తంభింపచేయను. లోభాద్వా=లోభమువలన గాని, స్తంభింప చేయను. భయాత్=భయమువలన, న=స్తంభింపచేయను. రాగాత్=ప్రేమవలన కూడ స్తంభింపచేయను.

తా. రాజకుమారా ! మొసళ్లతో వ్యాకులముగా ఉందు జలముమ నేనెన్నడూ ఏదైన కోరికవలన గాని, లోభమువలన గాని, భయమువలన గావి, ప్రేమవలవ గావి స్తంభింపచేయను. 27

ము. విధాస్యే యేవ గన్తాపి విషహిష్యే హ్యహం తథా,
వ గ్రాహా విధమిష్యన్తి యావత్సేవా తరిష్యతి, 28
హరీణాం తరణే రామ కరిష్యామి యథాస్థలమ్.

ప్ర. అ. రామ=రామా ! అహమ్=నేను, యేన=దేనిచేత, గన్తాపి=వెళ్లగ లవో, తథా=అట్లు, విధాస్యే=చేసెదను. హరీణామ్=వానరులయొక్క, తరణే= దాటుటయందు, స్థలమ్=స్థలమును, యథా=ఎట్లు, కరిష్యామి=చేసెదనో, తథా= అట్లు, విషహిష్యే=సహించగలను. సేవా=సేన, యావత్=ఎంతవరకు, తరిష్యతి= దాటునో అంతవరకు, గ్రాహాః=మొసళ్లు, వ విధమిష్యన్తి=కొట్టవు.

తా. రామా ! నీవు దాటుటకు వీలగునట్లుగా ఏర్పాటు చేసెదను. వానరులు దాటుటకు నేను స్థలమును ఏర్పరచి సహించి ఉందును. సేవ దాటువరకు జలజంతువులు అపకారము చేయకుందునట్లు చేసెదను. 28

మూ. తమబ్రవీత్తదా రామః శృణు మే వరుణాలయ, 29
అమోఘోఽయం మహాబాణః కస్మిన్ దేశే విపాత్యతామ్.

ప్ర. అ. తదా=అప్పుడు, రామః=రాముదు, తమ్=ఆ సముద్రుని గూర్చి, అబ్రవీత్=పలికెను. వరుణాలయ = సముద్రమా ! మే=నాకు, శృణు=వినుము. అమోఘః=వ్యర్థముకావి, అయమ్=ఈ, మహాబాణః=గొప్పబాణము, కస్మిన్= ఏ, దేశే=దేశమునందు, నిపాత్యతామ్=పడవేయబడునాక

తా. అప్పుడు రాముడు ఆతనితో ఇట్లు పలికెను. "సముద్రుడా ! నేను చెప్పు మాట వినుము. నా ఈ బాణము వ్యర్థ మగుటకు వీలులేదు. దీనిని ఎక్కడ ప్రయోగింతును ?". 29

మూ. రామస్య వచనం శ్రుత్వా తం చ దృష్ట్వా మహాశరమ్, 30
మహోదధిర్మహాతేజా రాఘవం వాక్యమబ్రవీత్.

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, మహోదధిః=మహాసముద్రము, రామస్య= రామునియొక్క, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, తమ్=ఆ, మహాశరమ్= గొప్పబాణమును, దృష్ట్వా చ=చూచి, రాఘవమ్=రాముని గూర్చి, వాక్యమ్= వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. గొప్ప తేజస్సు గల ఆ సముద్రుడు రాముని మాటలు విని, ఆ గొప్పదైన బాణమును కూడ చూచి రామునితో ఇట్లు పలికెను. 30

మూ. ఉత్తరేణావకాశోఽస్తి కశ్చిత్పుణ్యతరో మమ, 31
ద్రుమకుల్య ఇతి ఖ్యాతో లోకే ఖ్యాతో యథా భవాన్.

ప్ర. అ. భవాన్=నీవు, యథా=ఎట్లు, లోకే=లోకమునందు, ఖ్యాతః= ప్రసిద్ధుడవో అట్లే, ద్రుమకుల్యః ఇతి=ద్రుమకుల్యము అని, ఖ్యాతః=ప్రసిద్ధమైన, పుణ్యతరః=మిక్కిలి పవిత్రమైన, కశ్చిత్=ఒక, అవకాశః=ప్రదేశము, మమ=నాకు, ఉత్తరేణ=ఉత్తరముగా, అస్తి=ఉన్నది.

తా. నాకు ఉత్తరముగా ఒక పవిత్రమైన స్థానమున్నది. నీవు లోకములో ప్రసిద్ధి పొంది నట్లు అది "ద్రుమకుల్యము" అని ప్రసిద్ధము. 31

మూ. ఉగ్రదర్శనకర్మాణో బహవస్తత్ర దస్యవః,
ఆభీరప్రముఖాః పాపాః పిబన్తి సలిలం మమ. 32

ప్ర. అ. తత్ర=అక్కడ, ఉగ్రదర్శనకర్మాణః=ఉగ్రమైన దర్శనము కర్మలు గల, పాపాః=పాపాత్ములైన, ఆభీరప్రముఖాః=ఆభీరులు మొదలైన, బహవః=అనేకులు, దస్యవః= దస్యువులు, మమ=నాయొక్క, సలిలమ్=ఉదకమును, పిబన్తి త్రాగుచున్నారు.

తా. అక్కడ చూచుటకు భయంకరులు, ఉగ్రమైన పనులు చేయువారు, పాపాత్ములు అయిన ఆభీరులు మొదలైన దస్యువులు నా జలము త్రాగుచున్నారు.

మూ. తైర్న తత్స్పర్శనం పాపం సహేయం పాపకర్మభిః, 33
అమోఘః క్రియతాం రామ తత్ర తేషు శరోత్తమః.

పాపాత్ములచేత, తత్=ఆ, ప్పర్శనమ్=స్పర్శనమును, న సహేయమ్=సహించను. శరోత్తమః=ఈ బాణశ్రేష్ఠము, తత్ర=అక్కడ, తేషు=వాళ్లయందు, అమోఘః= వ్యర్థము కానిదిగా, క్రియతామ్=చేయబడుగాక.

తా. రామా ! పాపాత్ములైన వాళ్లు చేసే ఆ పాపమైన స్పర్శను సహించలేకున్నాను. ఈ శ్రేష్ఠమైన బాణమును ఆ ప్రదేశమున, వాళ్ల మీద ప్రయోగించి అమోఘ మగునట్లు చేయుము. 33

మూ. తస్య తద్వచనం శ్రుత్వా సాగరస్య మహాత్మనః, 34
ముమోచ తం శరం దీప్తం పరం సాగరదర్శనాత్.

ప్ర. అ. మహాత్మనః=మహాత్ముడైన, తస్య సాగరస్య=ఆ సముద్రునియొక్క, తత్ వచనమ్=ఆ వచనమును, శ్రుత్వా=విని, సాగరదర్శనాత్=సాగరముయొక్క చూపుటవలన, దీప్తమ్=ప్రజ్వలించుచున్న, పరమ్=శ్రేష్ఠమైన, తం శరమ్=ఆ బాణమును, ముమోచ=విడచెను.

తా. రాముడు మహాత్ముడైన ఆ సముద్రుని మాటలు విని, ఆ సముద్రుడు వ్రేలితో చూపగా, ప్రజ్వలించుచున్న శ్రేష్ఠమైన ఆ బాణమును విడచెను. 34

మూ. తేన తన్మరుకాన్తారం పృథివ్యాం కిల విశ్రుతమ్, 35
నిపాతితః శరో యత్ర వజ్రాశనిసమప్రభః.

ప్ర. . అ. తేన=ఆ రామునిచేత, వజ్రాశనిసమప్రభః=వజ్రముతోను, పిడుగుతోను సమానమైన కాంతి గల, శరః=బాణము, యత్ర=ఎచ్చట, నిపాతితః=పడవేయబడినదో, తత్=అది, పృథివ్యామ్=భూమియందు, మరుకాన్తా రమ్=మరుకాంతారముగా, (ఎడారియైన అడవిగా) విశ్రుతం కిల=ప్రసిద్ధమైనది.

తా. రాముడు వజ్రముతోను, పిడుగుతోను సమానమైన కాంతి గల ఆ బాణమును ప్రయోగించిన స్థానము, భూమియందు (అంతకు పూర్వము) మరుకాంతార మను పేరుతో ప్రసిద్ధిచెందినది.. 35

మూ. ననాద చ తదా తత్ర వసుధా శల్యపీడితా, 36
తస్మాద్బాణముఖాత్తోయముత్పపాత రసాతలాత్.

ప్ర. అ. తదా=అప్పుడు, తత్ర=అక్కడ, శల్యపీడితా=బాణశల్యము చేత పీడించబడిన, వసుధా=భూమి, ననాద=ధ్వనిచేసెను. తస్మాత్=ఆ, బాణముఖాత్= బాణముయొక్క ముఖమునుండి, రసాతలాత్=పాతాళమునుండి, తోయమ్=జలము, ఉత్పపాత=పైకి ఎగిరెను.

తా. రాముడు ప్రయోగించిన బాణము ...

భూమినుండి గొప్ప ధ్వని బయలుదేరెను. బాణము ఛేదించిన ఆ ప్రదేశమునందు పాతాళమునుండి జలము పైకి ఎగిరి వచ్చెను. 36

మూ. స బభూవ తదా కూపో వ్రణ ఇత్యేవ విశ్రుతః, 37
సతతం చోత్థితం తోయం సముద్రస్యేవ దృశ్యతే.

ప్ర. అ. తదా=అప్పుడు, సః=ఆ, కూపః=కూపము, వ్రణః ఇత్యేవ=వ్రణము అని, విశ్రుతః=ప్రసిద్ధము, బభూవ=ఆయెను. సముద్రస్యేవ=సముద్రముయొక్క జలము వలె, తోయమ్=జలము, సతతమ్=ఎల్లప్పుడు, ఉత్థితమ్=పైకి లేచుచున్నదై, దృశ్యతే= చూడబడుచున్నది .

తా. అప్పుడు ఏర్పడిన ఆ కూపమునకు వ్రణము అని ప్రసిద్ధి కలిగెను. దానినుండి సముద్రమునుండి వలె, జలము అవిచ్ఛన్నముగా వచ్చుచుండును.37

మూ. అవదారణశబ్దశ్చ దారుణః సమపద్యత, 38
తస్మాత్తద్బాణపాతేన అపః కుక్షిష్వశోషయత్.

ప్ర. అ. తస్మాత్=ఆ ప్రదేశమునుండి, దారుణః=భయంకరమైన, అవదారణశబ్దః= చీల్చుటవలన కలిగిన ధ్వని, సమపద్యత=పుట్టెను. (రాముడు) తద్బాణపాతేన=ఆ బాణమును ప్రయోగించుటచేత, కుక్షిషు=జలస్థానములయందు, అపః=ఉదకమును, అశోషయత్=ఎండింపచేసెను.

తా. ఆ ప్రదేశమునందు బాణము పడి చీల్చుటవలన గొప్ప ధ్వని కలిగెను. రాముడు ఈ విధముగా బాణమును ప్రయోగించి అక్కడ ఆ దస్యువులు ఉపయోగించిన కూపతటాకాదులలోని ఉదకము ఎండిపోవు నట్లు చేసెను. 38

మూ. విఖ్యాతం త్రిషు లోకేషు మరుకాన్తారమేవ చ, 39
శోషయిత్వా తు తం కుక్షిం రామో దశరథాత్మజః,
వరం తస్మై దదౌ విద్వాన్మరవేఽమరవిక్రమః. 40

ప్ర. అ. మరుకాన్తారమ్=మరుకాంతారము, త్రిషు=మూడు, లోకేషు= లోకములయందు, విఖ్యాతమ్=ప్రసిద్ధమైనది. దశరథాత్మజః=దశరథకుమారుడు, విద్వాన్= పండితుడు, అమరవిక్రమః=దేవతలవంటి పరాక్రమము కలవాడు అయిన, రామః=రాముడు, తమ్=ఆ, కుక్షిమ్=కుక్షిని, శోషయిత్వా=ఎండింపచేసి, తస్మై మరవే=ఆ మరుకాంతారమునకు, వరమ్=వరమును, దదౌ=ఇచ్చెను .

తా. ఆ మరుకాంతారము మూడు లోకములలో ప్రసిద్ధి చెందెను. దశరథకుమారుడు, విద్వాంసుడు, దేవతలవంటి పరాక్రమము కలవాడు అయిన

రాముడు అక్కడ ఉన్న కూపతటాకాదులను ఎండింపచేసి ఆ మరుకాంతారమునకు వర మిచ్చెను. 39,40

మూ. పశవ్యశ్చాల్పరోగశ్చ ఫలమూలరసాయుతః,
బహుస్నేహో బహుక్షీరః సుగన్ధిర్వివిధౌషధిః. 41
ఏవమేతైర్గుణైర్యుక్తో బహుభిః సంయుతో మరుః,
రామస్య వరదానాచ్చ శివః పన్థా బభూవ హ. 42

ప్ర. అ. మరుః=ఆ మరుకాంతారము, రామస్య=రామునియొక్క, వరదానాత్= వరదానమువలన, పశవ్యశ్చ=పశువులకు అనుకూలముగాను, అల్ప రోగశ్చ=అల్పమైన రోగములు గలదిగను, ఫలమూలరసాయుతః=ఫలములతోను, మూలములతోను, రసములతోను కూడినది గాను, బహుస్నేహః=అధికమైన నెయ్యి గలదిగాను, బహుక్షీరః=అధికమైన క్షీరము గలదిగాను, సుగన్ధిః= మంచి గంధముగల దిగాను, వివిధౌషధిః=అనేకవిధములైన ఓషధులు గలదిగాను (అయ్యెను). ఏవమ్= ఈ విధముగా, యుక్తః=తగినదై, ఏతైః=ఈ, గుణైః=గుణములతో, సంయుతః= కూడినదై, శివః=మంగళకరమైన, పన్థాః=మార్గముగా, బభూవ=ఆయెను.

తా. రాముడు వరము విచ్చుటచేత ఆ మరుకాంతారము పశువులు నివసించుటకు యోగ్యము అయ్యెను. అక్కడ రోగములు నశించెను. ఫలములు, మూలములు, రసము (తేనె), నెయ్యి, పాలు సమృద్ధిగా లభించెను. ఆ ప్రదేశమంతా అనేకవిధములైన ఓషధులతో సువాసనలు నిండి ఉండెను. ఈ విధముగ అనేకములైన ఉత్తమలక్షణములతో ఆ మరుప్రదేశము మంగళకరమైన మార్గముగా ఏర్పడెను. 41,42

మూ. తస్మిన్ దగ్ధే తదా కుక్షౌ సముద్రః సరితాం పతిః,
రాఘవం సర్వశాస్త్రజ్ఞమిదం వచనమబ్రవీత్. 43

ప్ర. అ. తదా=అప్పుడు, తస్మిన్=ఆ, కుక్షౌ=కుక్షి, దగ్ధే= కాల్చ బడినదగుచుండగా, సరితాం పతిః=నదుల భర్తయైన, సముద్రః=సముద్రము, సర్వశాస్త్రజ్ఞమ్=సకల శాస్త్రములు తెలిసిన, రాఘవమ్=రాముని గూర్చి, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. అప్పుడు ఆ కుక్షి దగ్ధమైన పిమ్మట నదీపతియైన సముద్రుడు సర్వశాస్త్రములూ తెలిసిన రామునితో ఇట్లు పలికెను. 43

మూ. అయం సౌమ్య నలో నామ తనయో విశ్వకర్మణః,
పిత్రా దత్తవరః శ్రీమాన్ ప్రతిమో విశ్వకర్మణః. 44

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! శ్రీమాన్=శ్రీమంతుడైన నలో

నామ=నలుడను పేరు గల, అయమ్=ఇతడు, విశ్వకర్మణః=విశ్వకర్మయొక్క, తనయః=పుత్రుడు. పిత్రా= తండ్రిచేత, దత్తవరః=ఇవ్వబడిన వరము గలవాడు. విశ్వకర్మణః=విశ్వకర్మకు, ప్రతిమః= సమానుడు.

తా. ఓ ! సౌమ్యుడా ! ఈ నలుడు విశ్వకర్మ కుమారుడు. శ్రీమంతుడైన ఇతనికి తండ్రి వరముల నిచ్చి ఉన్నాడు. ఇతడు విశ్వకర్మతో సమానుడు44

మూ. ఏష సేతుం మహోత్సాహః కరోతు మయి వానరః,
తమహం ధారయిష్యామి యథాహ్యేష పితా తథా. 45

ప్ర. అ. మహోత్సాహః=గొప్ప ఉత్సాహము గల, ఏషః వానరః=ఈ వానరుడు, మయి=నాయందు, సేతుమ్=సేతువును, కరోతు=చేయుగాక. తమ్=దానిని, అహమ్=నేను, ధారయిష్యామి=ధరించెదను. పితా=తండ్రి, యథా=ఎట్లో, ఏషః=ఇతడు, తథా=అట్లే.

తా. మహోత్సాహవంతుడైన ఈ వానరుడు నామీద సేతువును నిర్మించుగాక. నేను దానిని ధరించెదను. నాకు ఇతని తండ్రి ఎంతో ఇతడు కూడ అంతే. 45

మూ. ఏవముక్త్వోదధిర్నష్టః సముత్థాయ నలస్తదా,
అబ్రవీద్వానరశ్రేష్ఠో వాక్యం రామం మహాబలమ్. 46

ప్ర. అ. ఉదధిః=సముద్రుడు, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, నష్టః= అంతర్ధానము చెందెను. తదా=అప్పుడు, వానరశ్రేష్ఠః=వానరశ్రేష్ఠుడైన, నలః=నలుడు, సముత్థాయ= లేచి, మహాబలమ్=గొప్ప బలము గల, రామమ్=రాముణ్ణి గూర్చి, వాక్యమ్= వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. సముద్రుడు ఇట్లు పలికి అంతర్ధానము చెందెను. అప్పుడు వానరశ్రేష్ఠుడైన నలుడు లేచి మహాబలశాలియైన రామునితో ఇట్లు పలికెను.46

మూ. అహం సేతుం కరిష్యామి విస్తీర్ణే మకరాలయే,
పితుః సామర్థ్యమాస్థాయ తత్త్వమాహ మహోదధిః. 47

ప్ర. అ. అహమ్=నేను, పితుః=తండ్రియొక్క, సామర్థ్యమ్=సామర్థ్యమును, ఆస్థితః=అవలంబించినవాడనై, విస్తీర్ణే=విస్తీర్ణమైన, మకరాలయే=సముద్రమునందు, సేతుమ్=సేతువును, కరిష్యామి=చేయగలను. మహోదధిః=మహాసముద్రము, తత్త్వమ్=యథార్థమును, ఆహ=చెప్పెను.

తా. సముద్రుడు చెప్పినది నిజమే. నేను నా తండ్రి సామర్థ్యముచేత (ఆశీర్బలముచేత) విశాలమైన ఈ సముద్రముమీద సేతువును నిర్మించెదను.47

మూ. అసౌ తు సాగరో భీమః సేతుకర్మదిదృక్షయా,
దదౌ దణ్డభయాద్గాధం రాఘవాయ మహోదధిః. 48

ప్ర. అ. భీమః=భయంకరమైన, అసౌ=ఈ, సాగరః= సగరపుత్రులచేత వృద్ధిపొందింపబడిన, మహోదధిః=మహాసముద్రము, దణ్డభయాత్= దండభయమువలననే, సేతుకర్మదిదృక్షయా=సేతుకర్మను చూడవలె నను ఇచ్ఛచేత, రాఘవాయ=రామునకు, గాధమ్=మెరకను (లోతులేకపోవుటను) దదౌ=ఇచ్చెను.

తా. భయంకరమైన మహాసముద్రుడు, సగరపుత్రులచేత వృద్ధిపొందింపబడినను, కృతజ్ఞతాభావము లేక, దండమువలన భయముచేత సేతువును చూడదలచి రామునకు లోతు లేకపోవుటను చూపినాడు. 48

మూ. మమ మాతుర్వరో దత్తో మన్దరే విశ్వకర్మణా,
మయా తు సదృశః పుత్రస్తవ దేవి భవిష్యతి. 49

ప్ర. అ. మన్దరే=మందరపర్వతమునందు, విశ్వకర్మణా=విశ్వకర్మచేత, దేవి=దేవీ! తవ=నీకు, మయా=నాతో, సదృశః=సమానుడైన, పుత్రః=పుత్రుడు, భవిష్యతి=పుట్టగలడు అని, మమ మాతుః=నా తల్లికి, వరః=వరము, దత్తః= ఇవ్వబడినది.

తా. విశ్వకర్మ పూర్వము మందరపర్వతముమీద నా తల్లికి - "ఓ ! దేవీ ! నీకు నాతో సమానుడైన పుత్రుడు పుట్టును" అని వరము ఇచ్చెను.49

మూ. ఔరసస్తస్య పుత్రోఽహం సదృశో విశ్వకర్మణా,
స్మారితోఽస్మ్యహమేతేన తత్త్వమాహ మహోదధిః, 50
న చాప్యహమనుక్తో వః ప్రబ్రూయామాత్మనో గుణాన్.

ప్ర. అ. అహమ్=నేను, తస్య=ఆ విశ్వకర్మయొక్క, ఔరసః పుత్రః=ఔరసపుత్రుడను. విశ్వకర్మణా=విశ్వకర్మతో, సదృశః=సమానుడను. ఏతేన=ఈ సముద్రునిచేత, స్మారితః అస్మి=గుర్తుచేయబడితిని. మహోదధిః=మహాసముద్రుడు, తత్త్వమ్= యథార్థమును, ఆహ=పలికెను. అనుక్తః=అడగబడని వాడనై, అహమ్=నేను, ఆత్మనః=నాయొక్క, గుణాన్=గుణములను, వః=మీకు, న ప్రబ్రూయామ్=చెప్పను.

తా. నేను విశ్వకర్మ ఔరసపుత్రుడను. ఆతనితో సమానుడను. ఈ సముద్రుడు చెప్పగా స్మరణమునకు వచ్చినది. ఈతడు చెప్పినది యథార్థమే. మీరు అడుగకుండగా చెప్పుట మంచిది కాదని నా గుణములను గూర్చి చెప్పకొనలేదు.

వి. "స్మారితో ‒ మహోదధిః" అను పాదము గోవిందరాజుల పాఠములో లేదు. లేకపోవుటయే యుక్తము. 50

మూ. సమర్థశ్చాప్యహం సేతుం కర్తుం వై వరుణాలయే, 51
తస్మాదద్యైవ బధ్నన్తు సేతుం వానరపుఙ్గవాః.

ప్ర. అ. అహమ్=నేను, వరుణాలయే=సముద్రమునందు, సేతుమ్=సేతువును, కర్తుమ్=చేయుటకు, సమర్థశ్చాపి=సమర్థుడను. తస్మాత్=ఆ కారణమువలన, వానరపుఙ్గవాః=వానరశ్రేష్ఠులు, అద్యైవ=ఇప్పుడే, సేతుమ్=సేతువును, బధ్నన్తు=కట్టెదరుగాక.

తా. సముద్రముమీద సేతువును కట్ట సామర్థ్యము నాకున్నది. అందుచేత వానరవీరు లందరు ఇప్పుడే సేతువును కట్టుటకు ప్రయత్నము ప్రారంభించెదరుగాక. 51

మూ. తతో విసృష్టా రామేణ సర్వతో హరిపుఙ్గవాః, 52
అభ్యుత్పేతుర్మహారణ్యం హృష్టాః శతసహస్రశః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రామేణ=రామునిచేత, విసృష్టాః=పంపబడిన, హరిపుఙ్గవాః=వానరశ్రేష్ఠులు, హృష్టాః=సంతోషించినవారై, శతసహస్రశః=వందల కొలది వేలకొలది, మహారణ్యమ్=మహారణ్యమును గూర్చి, సర్వతః=అన్ని వైపులా, అభ్యుత్పేతుః= ఎగిరిరి.

తా. అప్పుడు రాముడు పంపగా వందలకొలది వేలకొలది వానరవీరులు సంతోషించుచు అన్ని వైపులనుండీ మహారణ్యమువైపు ఎగిరి వెళ్లిరి. 52

మూ. తే నగాన్నగసంకాశాః శాఖామృగగణర్షభాః, 53
బభఞ్జుః పాదపాంస్తత్ర ప్రచకర్షుశ్చ సాగరమ్.

ప్ర. అ. నగసంకాశాః=పర్వతముల వంటి, తే=ఆ, శాఖామృగగణర్షభాః=వానరసేనానాయకులు, తత్ర=అక్కడ, నగాన్=పర్వతములను, పాదపాన్=వృక్షములను, బభఞ్జుః=విరచిరి. సాగరమ్=సముద్రమును గూర్చి, ప్రచకర్షుశ్చ=లాగిరి.

తా. పర్వతములవంటి దేహములు గల ఆ వానరసేనానాయకులు పర్వతములను, వృక్షములను విరచి, వాటిని సముద్రము దగ్గరకు లాగికొనివచ్చిరి.

మూ. తే సాలైశ్చాశ్వకర్ణైశ్చ ధవైర్వంశైశ్చ వానరాః, 54
కుటజైరర్జునైస్తాలై స్తిలకైస్తినిశై రపి,
బిల్వకైః సప్తపర్ణైశ్చ కర్ణికారైశ్చ పుష్పితైః, 55
చూతైశ్చాశోకవృక్షైశ్చ సాగరం సమపూరయన్.

ప్ర. అ. తే వానరాః=ఆ వానరులు, సాలైశ్చ=సాలవృక్షములచేతను, అశ్వకర్ణైశ్చ=మద్దిచెట్లచేతను, ధవైః=ధవవృక్షములచేతను, వంశైశ్చ=వెదుళ్ళచేతను, కుటజైః=కుటజవృక్షముల చేతను, అర్జునైః=అర్జునవృక్షములచేతను, తాలైః=తాటిచెట్లచేతను, తిలకైః=తిలకవృక్షములచేతను, తినిశైరపి=తినిశవృక్షములచేతను, బిల్వకైః=మారేడు చెట్లచేతను, సప్తపర్ణైశ్చ=ఏడాకుల అరటిచెట్ల చేతను, పుష్పితైః=పుష్పించిన, కర్ణికారైః=కర్ణికారవృక్షములచేతను, చూతైశ్చ=మామిడిచెట్లచేతను, అశోకవృక్షైశ్చ=అశోకవృక్షముల చేతను, సాగరమ్=సముద్రమును, పర్యపూరయన్=నింపిరి.

తా. ఆ వానరులు సాల - అశ్వకర్ణ - ధవవృక్షములచేత, వెదుళ్లచేత, కుటజ - అర్జున - తాల - తిలక - తినిశవృక్షములచేత, మారేడు చెట్లచేత, ఏడాకుల అరటిచెట్లచేత, పుష్పించిన కర్ణికారవృక్షములచేత, చూతవృక్షములచేత, అశోక వృక్షములచేత సముద్రమును నింపివేసిరి. 54, 55

మూ. సమూలాంశ్చ విమూలాంశ్చ పాదపాన్ హరిసత్తమాః,
ఇన్ద్రకేతూనివోద్యమ్య ప్రజహ్రుర్వానరాస్తరూన్. 56

ప్ర. అ. హరిసత్తమాః=వానరులలో శ్రేష్ఠులైన, వానరాః=వానరులు, సమూలాన్ చ=మొదళ్ళతో కూడినవి, విమూలాన్ చ=మొదళ్లు లేనివీ అయిన, పాదపాన్=వృక్షములను, ఇన్ద్రకేతూనివ=ఇంద్రధ్వజములను వలె, ఉద్యమ్య=ఎత్తి, ప్రజహ్రుః=తీసికొనివెళ్ళిరి.

తా. ఆ వానరశ్రేష్ఠులు కొన్ని చెట్లను మొదళ్లతో సహాను, మరికొన్నింటిని మొదళ్లు లేకుండగాను, ఇంద్రధ్వజములను వలె పైకి ఎత్తి తీసికొనివెళ్లిరి. 56

మూ. తాలాన్ దాడిమగుల్మాంశ్చ నారికేలవిభీతకాన్, 57
కరీరాన్ బకులాన్నిమ్బాన్ సమాజహ్రురితస్తతః.

ప్ర. అ. తాలాన్=తాటిచెట్లను, దాడిమగుల్మాంశ్చ=దానిమ్మచెట్ల పొదలను, నారికేలవిభీతకాన్=కొబ్బరిచెట్లను, విభీతకవృక్షములను, కరీరాన్=కరీరవృక్షములను, బకులాన్= పొగడచెట్లను, నిమ్బాన్=వేపచెట్లను, ఇతస్తతః=ఇక్కడినుండి అక్కడినుండి, సమాజహ్రుః= తీసికొనివచ్చిరి.

తా. వాళ్లు ఆ యా ప్రాంతములనుండి తాటి చెట్లు, పొదలవలె ఉన్న దానిమ్మ చెట్లు, కొబ్బరి చెట్లు, విభీతకవృక్షములు, కరీర - వకుల - నింబవృక్షములు తీసికొనివచ్చిరి. 57

మూ. హస్తిమాత్రాన్ మహాకాయాః పాషాణాంశ్చ మహాబలాః, 58
పర్వతాంశ్చ సముత్పాట్య యన్త్రైః పరివహన్తి చ.

ప్ర. అ. మహాకాయాః=పెద్ద శరీరములు గలవారు, మహాబలాః=గొప్ప బలము గలవారు అయిన ఆ వానరులు, హస్తిమాత్రాన్=ఏనుగంత ప్రమాణము గల, పాషాణాన్=రాళ్లను, పర్వతాంశ్చ=పర్వతములను, సముత్పాట్య=పీకి, యన్త్రైః=యంత్రములచేత, పరివహన్తి చ=మోయుచున్నారు.

తా. పెద్ద శరీరములు, గొప్ప బలము గల ఆ వానరులు ఏనుగంత ప్రమాణము గల రాళ్లను, పర్వతములను పెకలించి, యంత్రములద్వారా తీసికొని వచ్చిరి. 58

మూ. ప్రక్షిప్యమాణైరచలైః సహసా జలముద్ధృతమ్, 59
సముత్ససర్ప చాకాశమవాసర్పత్తతః పునః.

ప్ర. అ. సహసా=హటాత్తుగా, ప్రక్షిప్యమాణైః=విసరబడుచున్న, అచలైః=పర్వతములచేత, ఉద్ధృతమ్=ఎగరగొట్టబడిన, జలమ్=జలము, ఆకాశమ్= ఆకాశమునుగూర్చి, సముత్ససర్ప=వ్యాపించెను. తతః=అక్కడినుండి, పునః=మరల, అవాసర్పత్=వ్యాపించెను.

తా. పర్వతములను హటాత్తుగా పడవేయుటచే లేచిన నీరు ఆకాశమునకు వ్యాపించి మరల అక్కడినుండి ఇటు అటు వ్యాపించెను. 59

మూ. సముద్రం క్షోభయామాసుర్నిపతన్తః సమన్తతః, 60
సూత్రాణ్యన్యే ప్రగృహ్ణన్తి హ్యాయతం శతయోజనమ్.

ప్ర. అ. సమన్తతః=అన్నివైపులా, నిపతన్తః=పడుచున్న పర్వతములు, సముద్రమ్=సముద్రమును, క్షోభయామాసుః=క్షోభపెట్టినవి. అన్యే=మరికొందరు, శతయోజనమ్= నూరు యోజనములు, ఆయతమ్=పొడవుగా, సూత్రాణి=దారములను, ప్రగృహ్ణన్తి= పట్టుచున్నారు.

తా. అన్ని వైపులా పడుచున్న ఆ పర్వతములు సముద్రమును క్షోభింపచేసినవి. కొందరు నూరు యోజనముల దూరము కూడ కొలత దారములను పట్టుకొనుచుండిరి. 60

మూ. నలశ్చక్రే మహాసేతుం మధ్యే నదనదీపతేః, 61
స తదా క్రియతే సేతుర్వానరైర్ఘోరకర్మభిః.

ప్ర. అ. నలః=నలుడు, నదనదీపతేః=నదములకు నదులకు భర్తయైన సముద్రముయొక్క, మధ్యే=మధ్యయందు, మహాసేతుమ్=గొప్ప సేతువును, చక్రే=చేసెను. తదా= అప్పుడు, ఘోరకర్మభిః=ఘోరమైన కర్మ గల, వానరైః=వానరులచేత, సేతుః=సేతువు, క్రియతే=చేయబడుచున్నది.

తా. నలుడు సముద్రమధ్యమునందు గొప్ప సేతువును కట్టెను. అప్పుడు భయంకరమైన కర్మలు చేయు వానరులు సేతువును నిర్మించిరి. 61

మూ. దణ్డానన్యే ప్రగృహ్ణన్తి విచిన్వన్తి తథాపరే, 62
వానరైః శతశస్తత్ర రామస్యాజ్ఞాపురఃసరైః,
మేఘాభైః పర్వతాభైశ్చ తృణైః కాష్ఠైర్బబన్ధిరే. 63

ప్ర. అ. అన్యే=కొందరు వానరులు, దణ్డాన్=దండములను, ప్రగృహ్ణన్తి=గ్రహించుచున్నారు. తథా=మరియు, అపరే=మరికొందరు, విచిన్వన్తి=శిలాదులను ప్రోగుచేయుచున్నారు. రామస్య=రామునియొక్క, ఆజ్ఞాపురఃసరైః=అజ్ఞ పురః సరముగా గల, శతశః=వందలకొలది, మేఘాభైః=మేఘములవంటి కాంతి గల, పర్వతాభైశ్చ=పర్వతమువంటి కాంతి గల, వానరైః=వానరులచేత, తృణైః=తృణములచేత, కాష్ఠైశ్చ= కఱ్ఱలచేత, (సేతుభాగములు) బబన్ధిరే=కట్టబడినవి.

తా. కొందరు వానరులు సూత్రములు కట్టిన దండములను పట్టుకొనుచుండిరి. కొందరు రాళ్లు మొదలైనవాటిని ఏరుచుండిరి. మేఘముల వలె, పర్వతముల వలె ఉన్న వందలకొలది వానరులు రాముని ఆజ్ఞను అనుసరించుచు తృణములచేత, కఱ్ఱలచేత సేతువుకు సంబంధించిన కొన్ని భాగములను కట్టుచుండిరి. 62,63

మూ. పుష్పితాగ్రైశ్చ తరుభిః సేతుం బధ్నన్తి వానరాః,
పాషాణాంశ్చ గిరిప్రఖ్యాన్ గిరీణాం శిఖరాణి చ. 64
దృశ్యన్తే పరిధావన్తో గృహ్య దానవసంనిభాః.

ప్ర. అ. వానరాః=వానరులు, పుష్పితాగ్రైః=పుష్పించిన అగ్రభాగములు గల, తరుభిః=వృక్షములచేత, సేతుమ్=సేతువును, బధ్నన్తి=కట్టుచుండిరి. దానవసంనిభాః= దానవులతో సమానులైన కొందరు, గిరిప్రఖ్యాన్=పర్వతములవంటి, పాషాణాంశ్చ=రాళ్లను, గిరీణామ్=పర్వతములయొక్క, శిఖరాణి చ=శిఖరములను, గృహ్య=గ్రహించి, పరిధావన్తః=పరుగెత్తుచున్నవారై, దృశ్యన్తే=కనబడుచుండిరి.

తా. వానరులు, పుష్పించిన అగ్రభాగములు గల వృక్షములతో సేతువును కట్టుచుండిరి. దానవుల వంటి కొందరు వానరులు పర్వతములవంటి శిలలను, పర్వతశిఖరములను పట్టుకొని ఇటు అటు పరుగెత్తుచు కనబడుచుండిరి. 64

మూ. శిలానాం క్షిప్యమాణానాం శైలానాం తత్ర పాత్యతామ్, 65
బభూవ తుములః శబ్ద స్తదా తస్మిన్ మహోదధౌ.

ప్ర. అ. తస్మిన్=ఆ, మహోదధౌ=మహాసముద్రమునందు, క్షిప్యమా

ణానామ్= విసరబడుచున్న, శిలానామ్=శిలలయొక్క, తత్ర=అక్కడ, పాత్య తామ్=పడవేయబడుచున్న, శైలానామ్=పర్వతములయొక్క, తుములః=వ్యాకుల మైన, శబ్దః=ధ్వని, తదా= అప్పుడు, బభూవ=అయెను.

తా. అప్పుడు ఆ మహోదధిలో శిలలను దూరమునుండి విసిరివేయుచుం డగా, పర్వతములను పడవేయుచుండగా చాల అధికమైన ధ్వని బయలుదేరెను. 65

మూ. కృతాని ప్రథమేనాహ్నా యోజనాని చతుర్దశ, 66
ప్రహృష్టైర్గజసంకాశైస్త్వరమాణైః ప్లవఙ్గమైః.

ప్ర. అ. ప్రహృష్టైః=సంతోషించిన, గజసంకాశైః=ఏనుగులతో సమాను లైన, త్వరమాణైః=తొందరపడుచున్న, ప్లవఙ్గమైః=వానరులచేత, ప్రథమేన=మొదటి, అహ్నా=దివసముచేత, చతుర్దశ=పదునాలుగు, యోజనాని=యోజనములు, కృతాని= చేయబడినవి.

తా. తొందరపడుచున్న ఉత్సాహవంతులైన, ఏనుగులతో సమానులైన వానరులు మొదటి దివసమునందు పదునాలుగు యోజనముల సేతువు నిర్మించిరి. 66

మూ. ద్వితీయేన తథైవాహ్నా యోజనాని తు వింశతిః, 67
కృతాని ప్లవగైస్తూర్ణం భీమకాయైర్మహాబలైః.

ప్ర. అ. తథైవ=అట్లే, భీమకాయైః=భయంకరమైన శరీరములు గల, మహాబలైః= గొప్ప బలము గల, ప్లవగైః=వానరులచేత, తూర్ణమ్=శీఘ్రముగా, ద్వితీయేన=రెండవ, అహ్నా=దివసముచేత, వింశతిః=ఇరువది, యోజనాని=యోజ నములు, కృతాని= చేయబడినవి.

తా. అదే విధముగా రెండవ రోజున భయంకరమైన దేహములు గల మహాబలవంతులైన వానరులు ఇరువది యోజనముల సేతువు నిర్మించిరి. 67

మూ. అహ్నా తృతీయేన తథా యోజనాని తు సాగరే, 68
త్వరమాణైర్మహాకాయైరేకవింశతిరేవ చ.

ప్ర. అ. తథా=అట్లే, త్వరమాణైః=తొందరపడుచున్న, మహాకాయైః=పెద్ద దేహములు గల వానరులచేత, తృతీయేన=మూడవ, అహ్నా=దివసముచేత, సాగరే= సముద్రమునందు, ఏకవింశతిరేవ చ=ఇరువదియొక్క, యోజనాని=యోజనములు, నిర్మించబడినవి.

తా. అట్లే మూడవ రోజున పెద్ద దేహములు గల ఆ వానరులు తొందరపడుచూ సముద్రములో ఇరువదియొక్క యోజనముల సేతువు నిర్మించిరి.

మూ. చతుర్థేన తథా చాహ్నా ద్వావింశతిరథాపి వా, 69
యోజనాని మహావేగైః కృతాని త్వరితైస్తతః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహావేగైః=గొప్ప వేగము గల, త్వరితైః= తొందరపడుచున్న వానరులచేత, అథాపి వా=మరియు, చతుర్థేన=నాల్గవ, అహ్నా= దివసముచేత, ద్వావింశతిః=ఇరువదిరెండు, యోజనాని=యోజనములు, కృతాని=చేయబడినవి.

తా. పిమ్మట మహావేగవంతులైన ఆ వానరులు తొందరపడుచు నాల్గవ రోజున ఇంకను ఇరువదిరెండు యోజనముల సేతువు కట్టిరి. 69

మూ. పఞ్చమేన తథా చాహ్నా ప్లవగైః క్షిప్రకారిభిః, 70
యోజనాని త్రయోవింశత్సువేలమధికృత్య వై.

ప్ర. అ. తథా=అట్లే, పఞ్చమేన=ఐదవ, అహ్నా=దివసముచేత, క్షిప్రకారిభిః= శీఘ్రముగా చేయు, ప్లవగైః=వానరులచేత, సువేలమ్ అధికృత్య=(అవతలి) సముద్ర తీరమును గూర్చి, త్రయోవింశత్=ముప్పదిమూడు, యోజనాని=యోజనములు, నిర్మించబడినవి.

తా. అట్లే శీఘ్రముగా కార్యములు చేయు వానరులు ఐదవ రోజున సముద్రపు అవతలి ఒడ్డు చేరు నట్లు ఇరువదిమూడు యోజనముల సేతువు కట్టిరి. 70

మూ. స వానరవరః శ్రీమాన్ విశ్వకర్మాత్మజో బలీ, 71
బబన్ధ సాగరే సేతుం యథా చాస్య తథా పితా.

ప్ర. అ. వానరవరః=వానరులలో శ్రేష్ఠుడు, శ్రీమాన్=శోభగలవాడు, విశ్వకర్మాత్మజః=విశ్వకర్మ కుమారుడు, బలీ=బలవంతుడు అయిన, సః=ఆ నలుడు, అస్య=వానియొక్క, పితా=తండ్రి, యథా=ఎట్లో, తథా= అట్లే, సాగరే=సముద్రమునందు, సేతుమ్=సేతువును, బబన్ధ=కట్టెను.

తా. వానరులలో శ్రేష్ఠుడు, విశ్వకర్మ కుమారుడు, బలవంతుడు, శ్రీమంతుడు అయిన ఆ నలుడు తన తండ్రి ఎట్లు కట్టి ఉండేవాడో అట్లే సముద్రము మీద సేతువు బంధించెను. 71

మూ. స నలేన కృతః సేతుః సాగరే మకరాలయే, 72
శుశుభే సుభగః శ్రీమాన్ స్వాతీపథ ఇవామ్బరే.

ప్ర. అ. మకరాలయే=మొసళ్ళకు నివాసస్థానమైన, సాగరే=సము ద్రమునందు, నలేన=నలునిచేత, కృతః=నిర్మించబడిన, సుభగః=సుందరమైన, శ్రీమాన్=శోభాయుకమైన, సః సేతుః=ఆ సేతువు, అమ్బరే=ఆకాశమునందు,

స్వాతిపథ ఇవ=స్వాతిమార్గమువలె (ఆకాశమునందు ప్రకాశవంతముగా కనబడు నక్షత్రమార్గము వలె), శుశుభే=ప్రకాశించెను.

తా. మొసళ్లకు నివాసస్థానమైన ఆ సముద్రము మీద నలుడు నిర్మించిన అందమైన, శోభాయుక్తమైన ఆ సేతువు ఆకాశమునందు కనబడు నక్షత్రమార్గము వలె కనుబడెను. 72

మూ. తతో దేవాః సగన్ధర్వాః సిద్ధాశ్చ పరమర్షయః, 73
ఆగమ్య గగనే తస్థుర్ద్రష్టుకామాస్తదద్భుతమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సగన్ధర్వాః=గంధర్వులతో కూడిన, దేవాః=దేవతలు, సిద్ధాశ్చ=సిద్ధులు, పరమర్షయః=మహర్షులు, తత్=ఆ, అద్భుతమ్=ఆశ్చర్యకరమైన దానిని, ద్రష్టుకామాః=చూచుటకు కోరిక గలవారై, ఆగమ్య=వచ్చి, గగనే=ఆకాశమునందు, తస్థుః=నిలచిరి.

తా. అప్పుడు దేవతలు, గంధర్వులు, సిద్ధులు, మహర్షులు ఆ అద్భుతమైన సేతువును చూడవలె నను కోరికతో వచ్చి ఆకాశమునందు నిలచిరి. 73

మూ. దశయోజనవిస్తీర్ణం శతయోజన మాయతమ్, 74
దదృశుర్దేవగన్ధర్వా నలసేతుం సుదుష్కరమ్.

ప్ర. అ. దేవగన్ధర్వాః=దేవతలు, గంధర్వులు, దశయోజనవిస్తీర్ణమ్=పది యోజనములు వెడల్పు, శతయోజనమ్=నూరు యోజనములు, ఆయతమ్=పొడవు అయిన, సుదుష్కరమ్=నిర్మించుటకు చాల కష్టమైన, నలసేతుమ్=నలుని సేతువును, దదృశుః=చూచిరి.

తా. నలుడు నిర్మించిన ఆ సేతువు పది యోజనముల వెడల్పు, నూరు యోజనముల పొడవు ఉండెను. నిర్మించుటకు చాల కష్టమైన ఆ సేతువును దేవతలు, గంధర్వులు చూచిరి. 74

మూ. ఆప్లవన్తః ప్లవన్తశ్చ గర్జన్తశ్చ ప్లవంగమాః, 75
తదచిన్త్యమసహ్యం చ హ్యద్భుతం లోమహర్షణమ్,
దదృశుః సర్వభూతాని సాగరే సేతుబన్ధనమ్. 76

ప్ర. అ. ప్లవంగమాః=వానరులు, ఆప్లవన్తః=దూరముగా దుముకుచూ, ప్లవన్తశ్చ=దగ్గరగా దుముకుచు, గర్జన్తశ్చ=గర్జించుచు (సంతోషించిరి). సర్వభూతాని=సకల భూతములు, అచిన్త్యమ్=ఊహింప శక్యము కానిది, అసహ్యం చ=సహింప శక్యము కానిది, అద్భుతమ్=ఆశ్చర్యకరము, రోమహర్షణమ్=రోమాంచము కలిగించునది అయిన, సాగరే=సముద్రమునందు, తత్ సేతుబన్ధనమ్=ఆ సేతుబంధనమును, దదృశుః=చూచిరి.

తా. వానరులలో కొందరు సంతోషాతిశయముతో చాల ఎత్తుగా దుముకుచుండిరి. కొందరు తక్కువ ఎత్తు దుముకుచుండిరి. కొందరు గర్జించుచుండిరి. ఊహించుటకు శక్యము కానిది, ఇతరు లెవ్వరు ప్రయత్నించుటకు కూడ శక్యము కానిది, ఆశ్చర్యకరము, రోమాంచము కలిగించునది అయిన, సాగరమునందు నిర్మించిన ఆ సేతుబంధమును సకలభూతములు చూచినవి.

మూ. తాని కోటిసహస్రాణి వానరాణాం మహౌజసామ్,
బధ్నన్తః సాగరే సేతుం జగ్ముః పారం మహోదధేః. 77

ప్ర. అ. మహౌజసామ్=గొప్ప తేజస్సు గల, వానరాణామ్=వానరుల యొక్క, తాని=ఆ, కోటిసహస్రాణి=వెయ్యి కోట్లు, సాగరే=సముద్రమునందు, సేతుమ్=సేతువును, బధ్నన్తః=కట్టుచున్నవై, మహోదధేః=మహాసముద్రముయొక్క, పారమ్=అవతలి ఒడ్డును, జగ్ముః=పొందినవి.

తా. గొప్ప తేజస్సు గల ఆ వెయ్యి కోట్ల వానరులు సముద్రముమీద సేతువును నిర్మించుచునే సముద్రము అవతలి ఒడ్డు చేరిరి. 77

మూ. విశాలః సుకృతః శ్రీమాన్ సుభూమిః సుసమాహితః,
అశోభత మహాన్ సేతుః సీమన్త ఇవ సాగరే. 78

ప్ర. అ. విశాలః=విశాలము, సుకృతః=బాగా నిర్మించబడినది, శ్రీమాన్=శోభాయుక్తము, సుభూమిః=మంచి భూమి గలది, సుసమాహితః=బాగా చదునుచేయ బడినది అయిన, మహాన్=గొప్పదైన, సేతుః=సేతువు, సాగరే=సముద్రమునందు, సీమన్త ఇవ=పాపిడి వలె, అశోభత=ప్రకాశించెను.

తా. సముద్రముమీద విశాలముగా, అందముగా నిర్మించి, చక్కని భూమితో చదును చేసి ఉన్న ఆ సేతువు సముద్రములో పాపిడి వలె ఉండెను. 78

మూ. తతః పారే సముద్రస్య గదాపాణిర్విభీషణః,
పరేషామభియానార్థ మతిష్ఠత్సచివైః సహ. 79

ప్ర. అ. తతః=అటుపిమ్మట, విభీషణః=విభీషణుడు, గదాపాణిః=గద హస్తమునందు కలవాడై, పరేషామ్=శత్రువులయొక్క, అభియానార్థమ్=ముట్టడించుట కొరకు, సచివైః సహ=మంత్రులతో కూడ, సముద్రస్య=సముద్రముయొక్క, పారే=తీరమునందు, అతిష్ఠత్=నిలబడెను.

తా. పిమ్మట విభీషణుడు తన అనుచరులతో కూడ, గదాధారియై శత్రువులను ముట్టడించుటకై సముద్రము అవతలి ఒడ్డుపై నిలచెను. 79

మూ. సుగ్రీవస్తు తతః ప్రాహ రామం సత్యపరాక్రమమ్,
హనుమన్తం త్వమారోహ అఙ్గదం త్వథ లక్ష్మణః. 80
అయం హి విపులో వీర సాగరో మకరాలయః,
వైహాయసౌ యువామేతౌ వానరౌ ధారయిష్యతః. 81

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సుగ్రీవస్తు=సుగ్రీవుడు, సత్యపరాక్రమమ్=సత్యమైన పరాక్రమముగల, రామమ్=రాముణ్ణి గూర్చి, ప్రాహ=పలికెను. వీర=వీరుడా! మకరాలయః=మకరములకు నివాసమైన, అయమ్= ఈ, సాగరః=సముద్రము, విపులః హి=విశాలమైనది కదా. త్వమ్=నీవు, హనూమన్తమ్=హనుమంతుని, ఆరోహ=ఎక్కుము. అథ=మరియు, లక్ష్మణః=లక్ష్మణుడు, అఙ్గదమ్=అంగదుని ఎక్కుగాక. ఏతౌ=ఈ, వానరౌ=వానరులు, వైహాయసౌ=ఆకాశముపై ఎగురుచు, యువామ్=మిమ్ములను నిద్దరినీ, ధారయిష్యతః=ధరించగలరు.

తా. పిమ్మట సుగ్రీవుడు సత్యమైన పరాక్రమము గల రామునితో ఇట్లు పలికెను. ఓ ! వీరుడా ! మొసళ్లకు నివాసస్థానమైన ఈ సముద్రము చాల విశాలముగా ఉన్నది కదా. నీవు హనుమంతుని భుజముపైన ఎక్కుము. లక్ష్మణుడు అంగదుని భుజముపైన ఎక్కును. వీరిద్దరూ మిమ్ములను ఆకాశమార్గమున తీసికొనివెళ్లగలరు. 80, 81

మూ. అగ్రతస్తస్య సైన్యస్య శ్రీమాన్ రామః సలక్ష్మణః,
జగామ ధన్వీ ధర్మాత్మా సుగ్రీవేణ సమన్వితః. 82

ప్ర. అ. సలక్ష్మణః=లక్ష్మణసహితుడు, శ్రీమాన్=శ్రీమంతుడు, ధర్మాత్మా=ధర్మాత్ముడూ అయిన, రామః=రాముడు, సుగ్రీవేణ=సుగ్రీవునితో, సమన్వితః=కూడినవాడై, ధన్వీ=ధనుర్ధరుడై, తస్య సైన్యస్య=ఆ సైన్యముయొక్క, అగ్రతః=ఎదుట, జగామ=వెళ్లెను.

తా. శ్రీమంతుడు, ధర్మాత్ముడు అయిన రాముడు ధనస్సు చేత ధరించి, లక్ష్మణసుగ్రీవులతో కలిసి ఆ సైన్యము ముందు భాగమున వెళ్లెను.

మూ. అన్యే మధ్యేన గచ్ఛన్తి పార్శ్వతోఽన్యే ప్లవంగమాః,
సలిలం ప్రపతన్త్యన్యే మార్గమన్యే ప్రపేదిరే, 83
కేచిద్వైహాయసగతాః సుపర్ణా ఇవ పుప్లువుః.

ప్ర. అ. అన్యే=కొందరు, ప్లవంగమాః=వానరులు, మధ్యేన=సేతువు మధ్యముచేత, గచ్ఛన్తి=వెళ్లిరి. అన్యే=మరికొందరు, పార్శ్వతః=ప్రక్కలయందు వెళ్లిరి. అన్యే=మరికొందరు, సలిలమ్=ఉదకమును, ప్రపతన్తి=పడుచుండిరి. అన్యే=కొందరు, మార్గమ్=మార్గమును, ప్రపేదిరే=పొందిరి. కేచిత్=కొందరు

వైహాయసగతాః=ఆకాశమును పొందినవారై, సుపర్ణాః ఇవ=గరుత్మంతుని వలె, పుప్లువుః=ఎగిరిరి.

తా. ఆ వానరులలో కొందరు సేతుమధ్యమునందు నడిచి వెళ్లగా, కొందరు ప్రక్కలయందు నడచి వెళ్లిరి. కొందరు కావలె నని నీటిలో దుముకుచుండిరి. కొందరు నీటిలో పడి లేచి సరియైన మార్గమును చేరుచుండిరి. కొందరు ఆకాశమార్గమునందు గరుత్మంతుడు వలె ఎగిరి వెళ్లిరి.

మూ. ఘోషేణ మహతా ఘోషం సాగరస్య సముచ్ఛ్రితమ్, 84
భీమమన్తర్దధే భీమా తరన్తీ హరివాహినీ.

ప్ర. అ. తరన్తీ=దాటుచున్న, భీమా=భయంకరమైన, హరివాహినీ=వానర సేన, మహతా=గొప్పదైన, ఘోషేణ=ఘోషముచేత, సముచ్ఛ్రితమ్=అత్యధికమైన, భీమమ్=భయంకరమైన, సాగరస్య=సముద్రముయొక్క, ఘోషమ్=ధ్వనిని, అన్త ర్దధే=కప్పివేసెను.

తా. దాటుచున్న, భయంకరమైన ఆ వానరసైన్యము గొప్ప ధ్వనిచేత, అత్యధికము, భయంకరము అయిన సముద్రధ్వనిని కప్పివేసెను. 84

మూ. వానరాణాం హి సా తీర్ణా వాహినీ నలసేతునా, 85
తీరే నివివిశే రాజ్ఞా బహుమూలఫలోదకే.

ప్ర. అ. నలసేతునా=నలుని సేతువుచేత, తీర్ణా=దాటిన, వానరాణామ్= వానరులయొక్క, సా=ఆ, వాహినీ=సేన, రాజ్ఞా=సుగ్రీవునిచేత, బహుమూలఫలో దకే=అధికమైన మూలములు, ఫలములు ఉదకము గల, తీరే=తీరమునందు, నివివిశే=నివేశింపచేయబడెను.

తా. నలుడు నిర్మించిన సేతువు మీదుగా సముద్రమును దాటిన ఆ వానరసేనను రాజైన సుగ్రీవుడు అధికమైన మూలములు, ఫలములు, ఉదకము గల తీరమునందు నిలిపెను. 85

మూ. తదద్భుతం రాఘవకర్మ దుష్కరం
సమీక్ష్య దేవాః సహ సిద్ధచారణైః,
ఉపేత్య రామం సహసా మహర్షిభి
స్తమభ్యషిఞ్చన్ సుశుభైర్జలైః పృథక్. 86

ప్ర. అ. దేవాః=దేవతలు, సిద్ధచారణైః=సిద్ధులతోను చారణులతోను, మహర్షిభిః సహ=మహర్షులతోను, అద్భుతమ్=ఆశ్చర్యకరమైన, దుష్కరమ్=చేయ శక్యము కాని, తత్=ఆ, రాఘవకర్మ=రాముని పనిని, సమీక్ష్య=చూచి, సహసా=

వెంటనే, రామమ్=రాముణ్ణి, ఉపేత్య=సమీపించి, సుశుభైః=చాల పవిత్రములైన, జలైః=జలములలో, పృథక్=వేరువేరుగా, తమ్=ఆ రాముణ్ణి, అభ్యషిఞ్చన్=అభిషేకించిరి.

తా. ఆశ్చర్యకరము, ఇతరు లెవ్వరూ చేయజాలనిదీ అయిన రాముడు చేసిన ఆ పని చూచి దేవతలు, సిద్ధులు, చారణులు, మహర్షులు వచ్చి సంతోషసూచకముగా రామునిమీద, వేరువేరుగా పవిత్రమైన జలమును చల్లిరి.

మూ. జయస్వ శత్రూన్నరదేవ మేదినీం
ససాగరాం పాలయ శాశ్వతీః సమాః,
ఇతీవ రామం నరదేవసత్కృతం
శుభైర్వచోభిర్వివిధై రపూజయన్. 87

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ద్వావింశః సర్గః.

ప్ర. అ. నరదేవ=మహారాజా ! శత్రూన్=శత్రువులను, జయస్వ=జయించుము. ససాగరామ్=సాగరముతో కూడిన, మేదినీమ్=భూమిని, శాశ్వతీః=శాశ్వతమైన, సమాః=సంవత్సరములను, పాలయ=పాలించుము. ఇతీవ=ఇట్లు, నరదేవసత్కృతమ్=రాజులచేత సత్కరింపబడిన, రామమ్=రాముణ్ణి, శుభైః=మంగళకరములైన, వివిధైః=అనేకవిధములైన, వచోభిః=వచనములచేత, అపూజయన్=పూజించిరి.

తా. "మహారాజా ! నీవు శత్రువులను జయించి అనేకసంవత్సరములు సముద్రముతో సహా భూమండలము నంతను పాలించుము" అని పలుకుచు ఆ దేవగంధర్వాదులు సకలరాజులచేత ఆదరింపబడిన ఆ రాముణ్ణి పూజించిరి.87

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండములో ఇరువది రెండవ సర్గ సమాప్తము.

అథ త్రయోవింశః సర్గః

[రాముడు లోకవినాశసూచకములైన శకునములు లక్ష్మణునకు చూపుట, లంకపై ఆక్రమణము చేయుట.]

మూ. నిమిత్తాని నిమిత్తజ్ఞో దృష్ట్వా లక్ష్మణపూర్వజః,
సౌమిత్రిం సంపరిష్వజ్య ఇదం వచనమబ్రవీత్. 1

ప్ర. అ. నిమిత్తజ్ఞః=నిమిత్తములను (శకునములను)ఎరిగిన, లక్ష్మణపూర్వజః=రాముడు, నిమిత్తాని=నిమిత్తములను, దృష్ట్వా=చూచి, సౌమిత్రిమ్=లక్ష్మణుని, సంపరిష్వజ్య=కౌగలించుకొని, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను:

తా. శుభాశుభనిమిత్తముల ఫలములు తెలిసిన రాముడు నిమిత్తములను చూచి లక్ష్మణుని కౌగలించుకొని ఇట్లు పలికెను. 1

మూ. పరిగృహ్యోదకం శీతం వనాని ఫలవన్తి చ,
బలౌఘం సంవిభజ్యేమం వ్యూహ్య తిష్ఠేమ లక్ష్మణ. 2

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా ! శీతమ్=చల్లని, ఉదకమ్=ఉదకమును, ఫలవన్తి=ఫలములు గల, వనాని చ=వనములను, పరిగృహ్య=(నివాసముకొరకు) స్వీకరించి, ఇదమ్=ఈ, బలౌఘమ్=సేనాసముదాయమును, సంవిభజ్య=విభజించి, వ్యూహ్య=వ్యూహములుగా చేసి, తిష్ఠేమ=నిలచెదము.

తా. లక్ష్మణా ! చల్లని జలము ఉన్న, ఫలములు గల వనములను నివాసముకొరకై స్వీకరించి, ఈ సేనాసముదాయమును విభజించి వ్యూహములుగా చేసి నిలచెదము. 2

మూ. లోకక్షయకరం భీమం భయం పశ్యామ్యుపస్థితమ్,
ప్రబర్హణం ప్రవీరాణామృక్షవానరరక్షసామ్. 3

ప్ర. అ. లోకక్షయకరమ్=లోకక్షయము చేసేదీ, భీమమ్=భయంకరము, ప్రవీరాణామ్=వీరులైన, ఋక్షవానరరక్షసామ్=భల్లూకములకు వానరులకు రాక్షసులకు, ప్రబర్హణమ్=నాశకమూ అయిన, భయమ్=భయమును, ఉపస్థితమ్=వచ్చినదానినిగా, పశ్యామి=చూచుచున్నాను.

తా. లోకక్షయమునకూ వీరులైన భల్లూకములను, వానరులను, రాక్షసులను నశింపచేయుటకు కారణమైన భయంకరమైన ఆపద వచ్చినట్లు కనబడుచున్నది.

మూ. వాతాశ్చ కలుషా వాన్తి కమ్పతే చ వసున్ధరా,
పర్వతాగ్రాణి వేపన్తే పతన్తి చ మహీరుహాః. 4

ప్ర. అ. వాతాః=వాయువులు, కలుషాః=కలుషములై, వాన్తి=వీచుచున్నవి. వసుంధరా చ=భూమికూడ, కమ్పతే=కంపించుచున్నది. పర్వతాగ్రాణి=పర్వతముల అగ్రములు, వేపన్తే=వణకుచున్నవి. మహీరుహాః=వృక్షములు, పతన్తి చ=పడుచున్నవి.

తా. వాయువులు ధూళితో నిండి వీచుచున్నవి. భూమి కంపించుచున్నది. పర్వతముల శిఖరములు వణుకుచున్నవి. చెట్లు పడిపోవుచున్నవి. 4

మూ. మేఘాః క్రవ్యాదసంకాశాః పరుషాః పరుషస్వనాః,
క్రూరాః క్రూరం ప్రవర్షన్తి మిశ్రం శోణితబిన్దుభిః. 5

ప్ర. అ. క్రవ్యాదసంకాశాః=రాక్షసులతో సమానములు, పరుషాః=పరుషములు, పరుషస్వనాః=పరుషమైన ధ్వని కలవి అయిన, క్రూరాః= క్రూరములైన, మేఘాః=మేఘములు, క్రూరమ్=క్రూరముగాను, శోణితబిన్దుభిః=రక్తబిందువులతో, మిశ్రమ్=మిశ్రముగాను, ప్రవర్షన్తి=వర్షించుచున్నవి.

తా. రాక్షసులవలె భయంకరములు, క్రూరములు అయిన మేఘములు పరుషమైన ధ్వనితో రక్తబిందువులతో కలిపిన ఉదకమును భయము కలుగునట్లు వర్షించుచున్నవి. 5

మూ. రక్తచన్దనసంకాశా సన్ధ్యా పరమదారుణా,
జ్వలతః ప్రపతత్యేతదాదిత్యాదగ్నిమణ్డలమ్. 6

ప్ర. అ. రక్తచన్దనసంకాశా=ఎఱ్ఱని చందనముతో సమానమైన, సన్ధ్యా= సంధ్య, పరమదారుణా=చాల భయంకరముగా ఉన్నది. జ్వలతః=ప్రజ్వలించుచున్న, ఆదిత్యాత్=సూర్యునినుండి, ఏతత్=ఈ, అగ్నిమణ్డలమ్=అగ్నిమండలము, ప్రపతతి=పడుచున్నది.

తా. సంధ్య ఎఱ్ఱని చందనము వలె ఎఱ్ఱగా చాల భయంకరముగా ఉన్నది. మండుచున్న సూర్యమండలమునుండి అగ్నిపిండములు రాలుచున్నవి.6

మూ. దీనా దీనస్వరాః క్రూరాః సర్వతో మృగపక్షిణః,
ప్రత్యాదిత్యం వినర్దన్తి జనయన్తో మహద్భయమ్. 7

ప్ర. అ. సర్వతః=అన్ని వైపులా, క్రూరాః మృగాః=క్రూరమృగములు, దీనాః=దీనములై, దీనస్వరాః=దీనస్వరము గలవై, మహత్=గొప్ప, భయమ్= భయమును, జనయన్తః=పుట్టించుచు, ప్రత్యాదిత్యమ్=సూర్యునకు ఎదురుగా, వినర్దన్తి=అరచుచున్నవి.

తా. చుట్టుప్రక్కల నున్న క్రూరమృగములు దీనములై చాల భయము కలుగునట్లుగా, సూర్యుని వైపు తిరిగి దీనస్వరముతో అరచుచున్నవి. 7

మూ. రజన్యామప్రకాశస్తు సంతాపయతి చన్ద్రమాః,
కృష్ణరక్తాంశుపర్యన్తో లోకక్షయ ఇవోదితః. 8

ప్ర. అ. లోకక్షయే=ప్రళయకాలమునందు, ఉదిత ఇవ=ఉదయించినవాడు వలె ఉన్న, కృష్ణరక్తాంశుపర్యన్తః=నల్లగాను, ఎఱ్ఱగాను ఉన్న ప్రాంతభాగములు గల, చన్ద్రమాః=చంద్రుడు, రజన్యామ్=రాత్రియందు, అప్రకాశః=ప్రకాశము లేనివాడై, సంతాపయతి=తాపమును కలిగించుచున్నాడు.

తా. ప్రళయకాలమునందు ఉదయించినవాడు వలె ఉన్న చంద్రుడు ప్రాంతములందు నల్లగాను ఎఱ్ఱగాను ఉండి, రాత్రి ప్రకాశవిహీనుడై మనస్సుకు భయము కలిగించుచున్నాడు. 8

మూ. హ్రస్వో రూక్షోఽప్రశస్తశ్చ పరివేషస్తు లోహితః,
ఆదిత్యే విమలే నీలం లక్ష్మ లక్ష్మణ దృశ్యతే. 9

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా ! విమలే=నిర్మలమైన, ఆదిత్యే=సూర్యునియందు, హ్రస్వః=చిన్నది, రూక్షః=క్రూరము, అప్రశస్తః=ప్రశస్తముగానిది, లోహితః=ఎఱ్ఱనిది అయిన, పరివేషః=గూడు, నీలమ్=నల్లని, లక్ష్మ=మచ్చ, దృశ్యతే కనబడుచున్నది.

తా. లక్ష్మణా ! నిర్మలమైన సూర్యమండలము చుట్టూ, చిన్నది, క్రూరము, అప్రశస్తమూ అయిన ఎఱ్ఱని గూడు, ఆ మండలము మధ్య నల్లని మచ్చ కనబడుచున్నవి. 9

మూ. రజసా మహతా చాపి నక్షత్రాణి హతాని చ,
యుగాన్తమివ లోకానాం పశ్య శంసన్తి లక్ష్మణ. 10

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా ! మహతా=గొప్ప, రజసా=పరాగముచేత, హతాని=కొట్టబడిన, నక్షత్రాణి= నక్షత్రములు, లోకానామ్=లోకములయొక్క, యుగాన్తమ్=ప్రళయమును, శంసన్తీవ=చెప్పుచున్నట్లు ఉన్నవి. పశ్య=చూడుము.

తా. లక్ష్మణా ! నక్షత్రములు గొప్ప పరాగముచేత కప్పబడినవై లోకములకు ప్రళయము రానున్నదని చెప్పుచున్నవా అన్నట్లు ఉన్నవి, చూడుము.

మూ. కాకాః శ్యేనాస్తథా నీచా గృధ్రాః పరిపతన్తి చ,
శివాశ్చాప్యశుభాన్నాదాన్నదన్తి సుమహాభయాన్. 11

ప్ర. అ. కాకాః=కాకులు, శ్యేనాః=డేగలు, తథా=మరియు, గృధ్రాః=గ

ద్దలు, నీచాః=క్రిందుగా ఉన్నవై, పరిపతన్తి=ఎగురుచున్నవి. శివాశ్చాపి=నక్కలు కూడ, మహాభయాన్=చాల భయంకరములైన, అశుభాన్=అమంగళకరములైన, వాదాన్=ధ్వనులను, వదన్తి=ధ్వనిచేయుచున్నవి.

తా. కాకులు, డేగలు, గ్రద్దలు క్రిందుగా ఎగురుచున్నవి. నక్కలు చాం భయము కలుగునట్లు అమంగళకరమైన కూతలు కూయుచున్నవి. 11

మూ. శైలైః శూలైశ్చ ఖడ్గైశ్చ విముక్తైః కపిరాక్షసైః,
భవిష్యత్యావృతా భూమిర్మాంసశోణితకర్దమా. 12

ప్ర. అ. కపిరాక్షసైః=వానరులచేత, రాక్షసులచేత, విముక్తైః=విడువబడిన, శైలైః=పర్వతములచేత, శూలైశ్చ=శూలములచేత, ఖడ్గైశ్చ=ఖడ్గములచేత, మాంసశోణితకర్దమా=మాంసము రక్తము బురదగా గల, భూమిః=భూమి, ఆవృతా=కప్పబడినది, భవిష్యతి=కాగలదు.

తా. వానరులు రాక్షసులు విడచిన పర్వతములతోను, శూలములతోను, ఖడ్గములతోను వ్యాప్తమైన భూమి మాంసరక్తముల బురదతో నిండిపోగలదు.12

మూ. క్షిప్రమద్యైవ దుర్ధర్షాం పురీం రావణపాలితామ్,
అభియామ జవేనైవ సర్వైర్హరిభిరావృతాః. 13

ప్ర. అ. సర్వైః=సమస్తమైన, హరిభిః=వానరులతో, ఆవృతాః=కూడినవారమై, అద్యైవ=ఇపుడే, క్షిప్రమ్= శీఘ్రముగా, జవేనైవ=వేగముతో, రావణపాలితామ్=రావణునిచేత పాలించబడిన, పురీమ్=పట్టణమును, అభియామ= ముట్టడించెదము.

తా. మనము ఇప్పుడే సమస్తమైన వానరులతో కలిసి శీఘ్రముగా, వేగముగా, రావణుడు పాలించుచున్న ఈ లంకను ముట్టడించెదము. 13

మూ. ఇత్యేవముక్త్వా ధన్వీ స రామః సంగ్రామధర్షణః,
ప్రతస్థే పురతో రామో లఙ్కామభిముఖో విభుః. 14

ప్ర. అ. రామః=మనోహరుడు, సంగ్రామధర్షణః=యుద్ధములయందు శత్రువులను ఎదిరించువాడు, విభుః=ప్రభువు అయిన, రామః=రాముడు, ఇత్యేవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, ధన్వీ=ధనుర్ధరుడై, పురతః=ఎదుట, లఙ్కామ్=లంకను గూర్చి, అభిముఖః=అభిముఖుడై, ప్రతస్థే=ప్రయాణ మాయెను.

తా. లోకాభిరాముడు, యుద్ధములో శత్రువులను ఎదిరించువాడు, ప్రభువు అయిన రాముడు ఇట్లు పలికి ధనస్సు ధరించి, లంకాభిముఖుడై, ముందుగా ప్రయాణ మాయెను. 14

మూ. సవిభీషణసుగ్రీవాః సర్వే తే వానరర్షభాః,
ప్రతస్థిరే వినర్దన్తో ధృతానాం ద్విషతాం వధే. 15

ప్ర. అ. సవిభీషణసుగ్రీవాః=విభీషణునితోను సుగ్రీవునితోను కూడిన, సర్వే=సమస్తమైన, తే=ఆ, వానరర్షభాః=వానరశ్రేష్ఠులు, వినర్దన్తః=ధ్వనిచేయుచు, ధృతానామ్=ధైర్యవంతులైన, ద్విషతామ్=శత్రువులయొక్క, వధే=వధకొరకు, ప్రతస్థిరే=ప్రయాణమైరి.

తా. విభీషణసుగ్రీవులతో కూడిన వానరులందరూ సింహనాదములు చేయుచు, ధైర్యవంతులైన శత్రువులను వధించుటకై బయలుదేరిరి. 15

మూ. రాఘవస్య ప్రియార్థం తు సుతరాం వీర్యశాలినామ్,
హరీణాం కర్మచేష్టాభి స్తుతోష రఘునన్దనః. 16

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే త్రయోవింశః సర్గః.

ప్ర. అ. సుతరామ్=మిక్కిలి, వీర్యశాలినామ్=పరాక్రమవంతులైన, హరీణామ్= వానరులయొక్క, రాఘవస్య=రామునియొక్క, ప్రియార్థమ్=ప్రియముకొరకు, కర్మచేష్టాభిః=పనులచేతను, చేష్టలచేతను, రఘునన్దనః=రాముడు, తుతోష=సంతోషించెను.

తా. గొప్ప పరాక్రమవంతులైన వానరులు తనకు సంతోషము గలిగించుటకై చేయు పనులు, చేష్టలు చూచి రాముడు సంతోషించెను. 16

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఇరువదిమూడవసర్గ సమాప్తము.

అథ చతుర్వింశః సర్గః

[రాముడు లంక శోభను వర్ణించుచు సేనను వ్యూహములుగా నిలుపుమని లక్ష్మణుని ఆదేశించుట; అంతవరకు బంధింపబడి ఉన్న శుకుణ్ణి విడువగా అతడు వెళ్లి రావణునకు రాముని సైన్యశక్తిని గూర్చి వర్ణించి చెప్పుట; రావణుడు తన బలమును పొగడుకొనుట.]

మూ. సా వీరసమితీ రాజ్ఞా విరరాజ వ్యవస్థితా,
శశినా శుభనక్షత్రా పౌర్ణమాసీవ శారదీ. 1

ప్ర. అ. వ్యవస్థితా=వ్యూహములు చేసి నిలచి ఉన్న, సా=ఆ, వీరసమితిః=వీరులైన వానరుల సముదాయము, రాజ్ఞా=రామునితో, శుభనక్షత్రా=అందమైన నక్షత్రములు గల, శారదీ=శరత్కాలసంబంధమైన, పౌర్ణమాసీ=పౌర్ణమి, శశినా ఇవ=చంద్రునితో వలె, విరరాజ=ప్రకాశించెను.

తా. వ్యూహములు తీర్చి నిలచిన ఆ వానరసేన రాజైన రామునితో, సుందరములైన నక్షత్రములు గల శరత్కాలపూర్ణిమ చంద్రునితో వలె ప్రకాశించెను.

మూ. ప్రచచాల చ వేగేన త్రస్తా చైవ వసున్ధరా,
పీడ్యమానా బలౌఘేన తేన సాగరవర్చసా. 2

ప్ర. అ. సాగరవర్చసా=సముద్రము వంటి తేజస్సు గల, తేన=ఆ, బలౌఘేన= సేనాసముదాయముచేత, పీడ్యమానా=పీడింపబడుచున్న, వసున్ధరా=భూమి, వేగేన=ఆ సేనావేగముచేత, త్రస్తా=భయపడినదై, ప్రచచాల=చలించెను.

తా. సముద్రమువంటి ఆ సేనాప్రవాహముచేత పీడింపబడిన భూమి, ఆ వేగమునకు భయపడి చలించెను. 2

మూ. తతః శుశ్రువురాక్రుష్టం లఙ్కాయాః కాననౌకసః,
భేరీమృదఙ్గసంఘుష్టం తుములం రోమహర్షణమ్. 3

ప్ర. అ. తతః=అటుపిమ్మట, కాననౌకసః=వానరులు, లఙ్కాయాః=లంక యొక్క, ఆక్రుష్టమ్=ధ్వనిని, తుములమ్=వ్యాకులము, రోమహర్షణమ్=రోమాంచము కలిగించునది అయిన, భేరీమృదఙ్గసంఘుష్టమ్=భేరీలయొక్క మృదంగముల యొక్క ధ్వనిని, శుశ్రువుః=వినిరి.

తా. పిమ్మట ఆ వానరులకు లంకనుండి వ్యాకులము రోమాంచమును కలిగించునదీ అయిన సైనికుల సింహనాదము, భేరీమృదంగముల ధ్వని

వినబడెను. 3

మూ. బభూవుస్తేన ఘోషేణ సంహృష్టా హరియూథపాః,
అమృష్యమాణాస్తం ఘోషం వినేదుర్ఘోషవత్తరమ్. 4

ప్ర. అ. హరియూథపాః=వానరసేనానాయకులు, తేన=ఆ, ఘోషేణ=ధ్వని చేత, సంహృష్టాః=సంతోషించినవారు, బభూవుః=అయిరి. తమ్=ఆ, ఘోషమ్=ధ్వనిని, అమృష్యమాణాః=సహించనివారై, ఘోషవత్తరమ్=ఇంకా అధిక మైన ఘోష కలుగువట్లుగా, వినేదుః =ధ్వని చేసిరి.

తా. వానరనాయకులు ఆ ధ్వనిని విని చాలా సంతోషించిరి. ఆ ధ్వనిని సహించక అంతకంటె ఎక్కువగా ధ్వని చేసిరి. 4

మూ. రాక్షసాస్తం ప్లవఙ్గానాం శుశ్రువుస్తేఽపి గర్జితమ్,
నర్దతామివ దృప్తానాం మేఘానామమ్బరే స్వనమ్. 5

ప్ర. అ. తే=ఆ, రాక్షసాః అపి=రాక్షసులు కూడ, దృప్తానామ్=గర్వించిన, ప్లవఙ్గానామ్=వానరులయొక్క, అమ్బరే=ఆకాశమునందు, నర్దతామ్=ధ్వనిచేయు చున్న, మేఘానామ్=మేఘములయొక్క, స్వనమ్ ఇవ=ధ్వని వలె ఉన్న, గర్జితమ్=గర్జనమును, శుశ్రువుః=వినిరి.

తా. మదించిన ఆ వానరుల గర్జనము ఆకాశమునందు ఉరుముచున్న మేఘముల ధ్వనివలె ఉండెను. అట్టి గర్జనమును రాక్షసులు కూడ వినిరి. 5

మూ. దృష్ట్వా దాశరథిర్లఙ్కాం చిత్రధ్వజపతాకినీమ్,
జగామ మనసా సీతాం దూయమానేన చేతసా. 6

ప్ర. అ. దాశరథిః=రాముడు, చిత్రధ్వజపతాకినీమ్=చిత్రములైన ధ్వజములు పతాకలు గల, (చిహ్నము ఉన్నది ధ్వజము; వస్త్రము మాత్రమే ఉన్నది పతాక అని గోవిందరాజ వ్యాఖ్య), లఙ్కామ్=లంకను, దృష్ట్వా=చూచి, దూయమానేన=బాధ పడుచున్న, చేతసా= చిత్తముతో, సీతామ్=సీతనుగూర్చి, మనసా=మనస్సుచేత, జగామ=వెళ్లెను.

తా. విచిత్రములైన ధ్వజములతోను, పతాకలతోను ప్రకాశించుచున్న ఆ లంకాపట్టణమును చూచి రాముడు దుఃఖించుచున్న మనస్సుతో సీతను స్మరించెను. 6

మూ. అత్ర సా మృగశాబాక్షీ రావణేనోపరుధ్యతే,
అభిభూతా గ్రహేణేవ లోహితాఙ్గేన రోహిణీ. 7

ప్ర. అ. మృగశాబాక్షీ=లేడిపిల్ల కండ్లవంటి కళ్ళు గల, సా=ఆ సీత, లోహితాఙ్గేన= ఎఱ్ఱని శరీరము గల, గ్రహేణ=గ్రహముచేత, అభిభూతా=ఆక్రమించబడిన, రోహిణీవ= రోహిణి వలె, రావణేన=రావణునిచేత, అత్ర=ఇక్కడ, ఉపరుధ్యతే=బంధింపబడి ఉన్నది.

తా. అంగారకగ్రహముచేత ఆక్రమింపబడిన రోహిణి వలె, లేడి కళ్ల వంటి కళ్లు గల ఆ సీత రావణునిచేత ఈ నగరమునందే బంధింపబడి ఉన్నది కదా! 7

మూ. దీర్ఘముష్ణం చ నిఃశ్వస్య సముద్వీక్ష్య చ లక్ష్మణమ్,
ఉవాచ వచనం వీరస్తత్కాలహితమాత్మనః. 8

ప్ర. అ. వీరః=వీరుడైన రాముడు, దీర్ఘమ్=దీర్ఘముగాను, ఉష్ణం చ=వేడిగాను, నిఃశ్వస్య=నిట్టూర్చి, లక్ష్మణమ్=లక్ష్మణుని, సముద్వీక్ష్య చ=చూచి, ఆత్మనః=తనకు, తత్కాలహితమ్=ఆ సమయమునందు హితమైన, వచనమ్=వచనమును, ఉవాచ=పలికెను.

తా. వీరుడైన రాముడు దీర్ఘముగా, వేడిగా నిట్టూర్చి, లక్ష్మణుని చూచి, తనకు ఆ సమయమునందు హితమైన వాక్యము పలికెను. 8

మూ. అభిఖన్తీమివాకాశముత్థితాం పశ్య లక్ష్మణ,
మనసేవ కృతాం లఙ్కాం నగాగ్రే విశ్వకర్మణా. 9

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా! విశ్వకర్మణా=విశ్వకర్మచేత, నగాగ్రే=పర్వతాగ్రమునందు, మనసా=మనస్సుచేత, కృతామ్ ఇవ=నిర్మింపబడినదా అన్నట్లున్న, ఉత్థితామ్=పైకిలేచి ఉన్న, ఆకాశమ్=ఆకాశమును, అభిఖన్తీమ్=ఒరయుచున్న, లఙ్కామ్=లంకను, పశ్య= చూడుము.

తా. లక్ష్మణా! పర్వతాగ్రముమీద విశ్వకర్మ మనస్సుచేత నిర్మించినాడా అన్నట్లు ఉన్నది ఈ ఎత్తైన లంకాపట్టణము. ఆకాశమును ఒరయుచున్నట్లున్నది. చూడుము. 9

మూ. విమానైర్బహుభిర్లఙ్కా సంకీర్ణా రచితా పురా,
విష్ణోః పదమివాకాశం ఛాదితం పాణ్డుభిర్ఘనైః. 10

ప్ర. అ. పురా=పూర్వము, రచితా=నిర్మింపబడిన, లఙ్కా=లంక, బహుభిః= అనేకములైన, విమానైః=ఏడంతస్తుల గృహములచేత, కీర్ణా=వ్యాప్తమైనది. విష్ణోః= విష్ణువుయొక్క, పదమ్=స్థానమైన, ఆకాశమ్=ఆకాశమును, పాణ్డుభిః=తెల్లని, ఘనైః=మేఘములచేత, ఛాదితమ్ ఇవ=కప్పబడినట్లున్నది.

తా. పూర్వము నిర్మింపబడిన ఈ లంకాపట్టణము అత్యున్నతములైన భవనములతో నిండియుండుటచేత ఆకాశమంతా తెల్లని మేఘాలతో కప్పబడినట్లు ఉన్నది. 10

మూ. పుష్పితైః శోభితా లఙ్కా వనైశ్చిత్రరథోపమైః,
నానాపతగసంఘుష్టఫలపుష్పోపగైః శుభైః. 11

ప్ర. అ. లఙ్కా=లంక, నానాపతగసంఘుష్టఫలపుష్పోపగైః=అనేకవిధములైన పక్షుల ధ్వనులతోను ఫలరూపములైన పుష్పములు గల మల్లిక మొదలైన వాటితోను కూడిన, శుభైః=సుందరమైన, పుష్పితైః=పుష్పించిన, చిత్రరథోపమైః=చిత్రరథోద్యానముతో సమానమైన, వనైః= ఉద్యానవనములచేత, శోభితా=శోభింపచేయబడినది.

తా. ఈ లంక అనేకవిధములైన పక్షుల ధ్వనులతోను, పుష్పములే ఫలములుగా గల మల్లికాదిలతలతోను కూడిన, పుష్పించిన, సుందరములైన, చిత్రరథోద్యానముతో పోల్చదగిన ఉద్యానములతో ప్రకాశించుచున్నది. 11

మూ. పశ్య మత్తవిహఙ్గాని ప్రలీనభ్రమరాణి చ,
కోకిలాకులఖణ్డాని దోధవీతి శివోఽనిలః. 12

ప్ర. అ. శివః=పవిత్రమైన, అనిలః=వాయువు, మత్తవిహఙ్గాని=మదించిన పక్షులు గలవి, ప్రలీనభ్రమరాణి చ=అణగి యున్న తుమ్మెదలు గలవి అయిన, కోకిలాకులఖణ్డాని=కోకిలలతో వ్యాకులమైన వనఖండములను, దోధవీతి=కదల్చుచున్నది. పశ్య=చూడుము.

తా. ఈ ఉద్యానవనప్రాంతములలోని పక్షులు మదించి ఉన్నవి. తుమ్మెదలు పుష్పములలో అణిగి ఉన్నవి. కోకిలధ్వనులు అంతటా వ్యాపించుచున్నవి. అట్టి ఈ ఉద్యానములను మంగళకరమైన మందవాయువు కదల్చుచున్నది. 12

మూ. ఇతి దాశరథీ రామో లక్ష్మణం సమభాషత,
బలం చ తత్ర విభజచ్ఛాస్త్రదృష్టేన కర్మణా. 13

ప్ర. అ. దాశరథిః=దశరథకుమారుడైన, రామః=రాముడు, ఇతి=ఇట్లు, లక్ష్మణమ్=లక్ష్మణునిగూర్చి, సమభాషత=పలికెను. తత్ర=అక్కడ, శాస్త్రదృష్టేన= శాస్త్రమునందు చూడబడిన, కర్మణా=విధానముచేత, బలం=సేనను, విభజచ్చ= వ్యూహముగా చేసి నిలిపెను కూడ.

తా. దశరథకుమారుడైన రాముడు లక్ష్మణునితో ఇట్లు పలికి, శాస్త్రోక్త విధానమున (గరుడవ్యూహాకారమున) సేనానివేశము చేసెను. 13

మూ. శశాస కపిసేనాం తాం బలాదాదాయ వీర్యవాన్,
అఙ్గదః సహ నీలేన తిష్ఠేదురసి దుర్జయః. 14

ప్ర. అ. శశాస=ఈ విధముగా శాసించెను. వీర్యవాన్=వీర్యవంతుడు, దుర్జయః= జయింపశక్యము కానివాడు అయిన, అఙ్గదః=అంగదుడు, బలాత్=సైన్యమునుండి, తామ్= ఈ, కపిసేనామ్=తన వానరసేనను, ఆదాయ=తీసికొని, నీలేన సహ=నీలునితో కూడ, ఉరసి=వక్షఃస్థలభాగమునందు, తిష్ఠేత్=నిలచుగాక.

తా. రాము డీ విధముగా సేనానాయకాదులను శాసించెను. "పరాక్రమవంతుడు, జయింపశక్యము కానివాడు అయిన అంగదుడు ఈ సైన్యమునుండి తనకు చెందిన సేనాభాగమును తీసికొని నీలునితో గరుడాకారములో ఉన్న ఈ వ్యూహము వక్షస్థలమువందు విలబడవలెను." 14

మూ. తిష్ఠేద్వానరవాహిన్యా వానరౌఘసమావృతః,
ఆశ్రితో దక్షిణం పార్శ్వమృషభో నామ వానరః. 15

ప్ర. అ. ఋషభో నామ=ఋషభు డను పేరు గల, వానరః=వానరుడు, వానరౌఘసమావృతః=వానరుల సముదాయముతో కూడినవాడై, వానరవాహిన్యాః=వానరసేనయొక్క, దక్షిణమ్=కుడి, పార్శ్వమ్=పార్శ్వమును, ఆశ్రితః=ఆశ్రయించినవాడై, తిష్ఠేత్= ఉండుగాక.

తా. ఋషభుడు వానరుల సముదాయముతో కూడి వానరసేన కుడి పార్శ్వమువందు ఉండుగాక. 15

మూ. గన్ధహస్తీవ దుర్ధర్షస్తరస్వీ గన్ధమాదనః,
తిష్ఠేద్వానరవాహిన్యాః సవ్యం పక్షమధిష్ఠితః. 16

ప్ర. అ. గన్ధహస్తీవ=మదగజము వలె, దుర్ధర్షః=ఎదిరింప శక్యము కాని, తరస్వీ= బలవంతుడైన, గన్ధమాదనః=గంధమాదనుడు, వానరవాహిన్యాః=వానరసేనయొక్క, సవ్యం పక్షమ్=ఎడమపార్శ్వమును, అధిష్ఠితః=అధిష్ఠించినవాడై, తిష్ఠేత్=ఉండుగాక.

తా. మదగజము వలె ఎదిరింప శక్యము కాని, బలశాలియైన గంధమాదనుడు వానరసేన ఎడమపార్శ్వమువందు విలచుగాక. 16

మూ. మూర్ధ్ని స్థాస్యామ్యహం యత్తో లక్ష్మణేన సమన్వితః,
జామ్బవాంశ్చ సుషేణశ్చ వేగదర్శీ చ వానరః, 17
ఋక్షముఖ్యా మహాత్మానః కుక్షిం రక్షన్తు తే త్రయః.

ప్ర. అ. అహమ్=నేను, లక్ష్మణేన=లక్ష్మణునితో, సమన్వితః=కూడినవాడనై, యత్తః=సన్నద్ధుడనై, మూర్ధ్ని=శిరోభాగమునందు, స్థాస్యామి=నిలచెదను. జామ్బవాంశ్చ=జాంబవంతుడు, సుషేణశ్చ=సుషేణుడు, వానరః=వానరుడైన, వేగదర్శీ చ=వేగదర్శి, మహాత్మానః=మహాత్ములైన, తే=ఆ, త్రయః=ముగ్గురు, ఋక్షముఖ్యాః=భల్లూకశ్రేష్ఠులు, కుక్షిమ్=కుక్షిప్రదేశమును, రక్షన్తు=రక్షించెదరుగాక.

తా. నేను లక్ష్మణునితో కలిసి యుద్ధసన్నద్ధుడనై శిరఃస్థానమునందు నిలచెదను. జాంబవంతుడు, సుషేణుడు, వేగదర్శి - మహాత్ములైన ఈ ముగ్గురు భల్లూకనాయకులు కుక్షిప్రదేశమును రక్షించెదరుగాక. 17

మూ. జఘనం కపిసేనాయాః కపిరాజోఽభిరక్షతు, 18
పశ్చార్ధమివ లోకస్య ప్రచేతాస్తేజసా వృతః.

ప్ర. అ. తేజసా=తేజస్సుతో, వృతః=కూడిన, ప్రచేతాః=వరుణుడు, లోకస్య=లోకముయొక్క, పశ్చార్ధమివ=పశ్చిమభాగమును వలె, కపిరాజః=సుగ్రీవుడు, కపిసేనాయాః=వానరసేనయొక్క, జఘనమ్=జఘన (పుచ్ఛ) భాగమును, అభిరక్షతు= రక్షించుగాక.

తా. తేజస్సుతో కూడిన వరుణుడు పశ్చిమదిక్కును రక్షించునట్లు సుగ్రీవుడు వానరసేన పుచ్ఛభాగమును రక్షించుగాక. 18

మూ. సువిభక్తమహావ్యూహా మహావానరరక్షితా, 19
అనీకినీ సా విబభౌ యథా ద్యౌః సాభ్రసంప్లవా.

ప్ర. అ. సువిభక్తమహావ్యూహా=బాగుగా విభజించబడిన గొప్ప వ్యూహములు గలది, మహావానరరక్షితా=గొప్ప వానరులచేత రక్షింపబడినది అయిన, సా అనీకినీ=ఆ సేన, సాభ్రసంప్లవా= మేఘముల సంచారముతో కూడిన, ద్యౌః ఇవ=ఆకాశమువలె, విబభౌ=ప్రకాశించెను.

తా. వ్యూహరూపమున చక్కగా విభజించి మహావానరులు రక్షించుచున్న ఆ సేన మేఘములు సంచరించుచున్న ఆకాశము వలె ప్రకాశించెను. 19

మూ. ప్రగృహ్య గిరిశృఙ్గాణి మహతశ్చ మహీరుహాన్, 20
ఆసేదుర్వానరా లఙ్కాం విమర్దయిషవో రణే.

ప్ర. అ. వానరాః=వానరులు, గిరిశృఙ్గాణి=పర్వతశిఖరములను, మహతః=గొప్ప, మహీరుహాన్=వృక్షములను, ప్రగృహ్య=గ్రహించి, రణే=యుద్ధమునందు, విమర్దయిషవః=మర్దించ గోరుచున్నవారై, లఙ్కామ్=లంకను, ఆసేదుః=పొందిరి.

తా. వానరులు యుద్ధములో రాక్షసులను (లేదా లంకను) మర్దించవలె నను కోరికతో పర్వత శిఖరములను, పెద్ద వృక్షములను గ్రహించి లంకను చేరిరి. 20

మూ. శిఖరైర్వికిరామైనాం లఙ్కాం ముష్టిభిరేవ వా, 21
ఇతి స్మ దధిరే సర్వే మనాంసి హరిపుఙ్గవాః.

ప్ర. అ. ఏనామ్=ఈ, లఙ్కామ్=లంకను, శిఖరైః=శిఖరములచేత గాని, ముష్టిభిరేవ వా=పిడికిళ్ళచేత గాని, వికిరామ=చిమ్మెదము, ఇతి=అని, సర్వే=సమస్తమైన, హరిపుఙ్గవాః=వానరశ్రేష్ఠులు, మనాంసి=మనస్సులను, దధిరే స్మ=ధరించిరి.

తా. "ఈ లంకాపట్టణముపై పర్వతశిఖరములను విసిరెదము; లేదా పిడికిళ్ళతో బ్రద్దలు కొట్టెదము" అని ఆ వానరవీరులు మనస్సులలో నిశ్చయించుకొనిరి. 21

మూ. తతో రామో మహాతేజాః సుగ్రీవ మిదమబ్రవీత్,
సువిభక్తాని సైన్యాని శుక ఏష విముచ్యతామ్. 22

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రామః=రాముడు, సుగ్రీవమ్=సుగ్రీవునిగూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను. సైన్యాని= సైన్యములు, సువిభక్తాని=బాగుగ విభజింపబడినవి. ఏషః=ఈ, శుకః=శుకుడు, విముచ్యతామ్=విడువబడుగాక.

తా. పిమ్మట మహాతేజశ్శాలియైన రాముడు సుగ్రీవునితో ఇట్లు పలికెను. "సైన్యములను వ్యూహరూపమున నిలుపుట పూర్తియైనది గాన శుకుణ్ణి విడిపింపుము." 22

మూ. రామస్య తు వచః శ్రుత్వా వానరేన్ద్రో మహాబలః, 23
మోచయామాస తం దూతం శుకం రామస్య శాసనాత్.

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, వానరేన్ద్రః=సుగ్రీవుడు, రామస్య= రామునియొక్క, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, రామస్య=రాము నియొక్క, శాసనాత్=ఆజ్ఞవలన, తం దూతమ్=ఆ దూతయైన, శుకమ్=శుకుణ్ణి, మోచయామాస=విడిపించెను.

తా. గొప్ప బలము గల సుగ్రీవుడు రాముని మాట విని, అతని ఆజ్ఞానుసారము దూతయైన శుకుణ్ణి విడిపించెను. 23

మూ. మోచితో రామవాక్యేన వానరైశ్చ నిపీడితః,
శుకః పరమసంత్రస్తో రక్షోధిపముపాగమత్. 24

ప్ర. అ. వానరైః=వానరులచేత, నిపీడితః=పీడించబడినవాడు, రామవాక్యేన=రాముని వాక్యముచేత, మోచితః=విడిపింపబడినవాడు అయిన, శుకః=శుకుడు, పరమసంత్రస్తః=చాలా భయపడినవాడై, రక్షోధిపమ్=రావణుని, ఉపాగమత్=చేరెను.

తా. వానరులచేత పీడితుడై రామునిచేత విడిపింపబడిన ఆ శుకుడు చాల భయపడుచు రావణునివద్దకు వెళ్ళెను. 24

మూ. రావణః ప్రహసన్నేవ శుకం వాక్యమువాచ హ, 25
కిమిమౌ తే సితౌ పక్షౌ లూనపక్షశ్చ దృశ్యసే,
కచ్చిన్నానేకచిత్తానాం తేషాం త్వం వశమాగతః. 26

ప్ర. అ. రావణః=రావణుడు, ప్రహసన్నేవ=నవ్వుచు, శుకమ్=శుకుని గూర్చి, వాక్యమ్=వాక్యమును, ఉవాచ హ=పలికెను. తే=నీయొక్క, ఇమౌ=ఈ, పక్షౌ=రెక్కలు, సితౌ కిమ్=కట్టబడినవా ? లూనపక్షశ్చ=నరికివేయబడిన, రెక్కలు గలవాడవుగ కూడ, దృశ్యసే=కనబడుచున్నావు. త్వమ్=నీవు, అనేకచిత్తానామ్=అనేకవిధములైన మనస్సులు గల, తేషామ్=వారియొక్క, వశమ్=వశమును, న ఆగతః కచ్చిత్=పొందలేదు గదా!

తా. అతని వికృతరూపము చూచి రావణుడు నవ్వుచు ఇట్లు పలికెను. "నీ రెక్కలను కట్టివేసినారా ? నీ రెక్కలు ఊడిపోయినట్లు కూడ కనబడుచున్నవి. నీవు అనేకవిధములైన ఆలోచనలు చేయు శత్రువుల చేతిలో చిక్కలేదు కదా?" 25, 26

మూ. తతస్స భయసంవిగ్న స్తదా రాజ్ఞాభిచోదితః,
వచనం ప్రత్యువాచేదం రాక్షసాధిపముత్తమమ్. 27
సాగరస్యోత్తరే తీరేఽబ్రవం తే వచనం తథా,
యథాసందేశమక్లిష్టం సాన్త్వయన్ శ్లక్ష్ణయా గిరా. 28

ప్ర. అ. తతః=పిమ్మట, భయసంవిగ్నః=భయముచే భ్రాంతిని పొందిన, సః=ఆ శుకుడు, తదా=అప్పుడు, రాజ్ఞా=రాక్షసరాజగు రావణునిచే, అభిచోదితః=ప్రేరితుడై, రాక్షసాధిపమ్=రావణుని గూర్చి, ఉత్తమమ్=ఉత్తమమైన, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, ప్రత్యువాచ=తిరిగి పలికెను. సాగరస్య=సముద్రముయొక్క, ఉత్తరే తీరే=ఉత్తరపు ఒడ్డునందు, శ్లక్ష్ణయా=మృదువైన,

గిరా=వాక్కుతో, సాన్త్వయన్=బ్రతిమాలుచు, యథాసందేశమ్=సందేశానుసార ముగా, అక్లిష్టమ్=దోషములు లేకుండా, తే=నీయొక్క, వచనమ్=వచనమును, తథా=అట్లు, అబ్రవమ్=పలికితిని.

తా. ఆతడు రావణునకు చక్కగా ప్రత్యుత్తర మిచ్చెను — "నేను సముద్రము ఆవతలి తీరము చేరి, నీ సందేశము ప్రకారము మృదువైన మాటలతో బ్రతిమాలుకొనుచు, దోషము లేవీ లేని విధమున, నీ మాటలు యథాతథముగా చెప్పితిని." 27, 28

మూ. క్రుద్ధైస్తైరహముత్ప్లుత్య దృష్టమాత్రః ప్లవఙ్గమైః,
గృహీతోఽస్మ్యపి చారబ్ధో హన్తుం లోప్తుం చ ముష్టిభిః. 29

ప్ర. అ. దృష్టమాత్రః=చూడబడిన, అహమ్=నేను, క్రుద్ధైః=కోపించిన, తైః ప్లవఙ్గమైః=వానరులచేత, ఉత్ప్లుత్య=ఎగిరి, గృహీతః అస్మి=గ్రహింపబడితిని. అపి చ=మరియు, ముష్టిభిః=పిడికిళ్లచేత, హన్తుమ్=కొట్టుటకు, లోప్తుం చ= పీకివేయుటకు, ఆరబ్ధః=ప్రారంభింపబడితిని.

తా. నన్ను చూడగానే ఆ వానరులు కోపముతో పైకి ఎగిరి నన్ను పట్టుకొని పిడికిళ్ళతో కొట్టుట, నా రెక్కలు పీకుట ప్రారంభించిరి. 29

మూ. న తే సంభాషితుం శక్యాః సంప్రశ్నోఽత్ర న విద్యతే,
ప్రకృత్యా కోపనాస్తీక్ష్ణా వానరా రాక్షసాధిప. 30

ప్ర. అ. రాక్షసాధిప=రాక్షసరాజా! తే=ఆ వానరులు, సంభా షితుమ్=మాటలాడుటకు, న శక్యాః=శక్యమైనవారు కాదు. అత్ర=వారి విషయమున, సంప్రశ్నః=ప్రశ్నించుట, న విద్యతే=లేదు. వానరాః= వానరులు, ప్రకృత్యా=స్వభావముచేత, కోపనాః=కోపము గలవారు; తీక్ష్ణాః=తీవ్రమైనవారు.

తా. మహారాజా! ఆ వానరులతో మాటలాడుట శక్యముకాదు. వారిని ప్రశ్నించే అవకాశమే లేదు. వాళ్ళు కోపస్వభావులు; తీక్ష్ణమైనవారు. 30

మూ. స చ హన్తా విరాధస్య కబన్ధస్య ఖరస్య చ,
సుగ్రీవసహితో రామః సీతాయాః పదమాగతః. 31

ప్ర. అ. విరాధస్య=విరాధునకు, కబన్ధస్య=కబంధునకు, ఖరస్య చ=ఖరు నకు, హన్తా=సంహారకుడైన, సః రామః=ఆ రాముడు, సుగ్రీవసహితః=సుగ్రీవునితో కూడినవాడై, సీతాయాః=సీతయొక్క, పదమ్=స్థానమును, ఆగతః=పొందినాడు.

తా. విరాధుణ్ణి, కబంధుణ్ణి, ఖరుణ్ణి చంపిన ఆ రాముడు సుగ్రీవునితో కూడ సీత ఉన్న ప్రదేశమునకు వచ్చి ఉన్నాడు. 31

మూ. స కృత్వా సాగరే సేతుం తీర్త్వా చ లవణోదధిమ్,
ఏష రక్షాంసి నిర్ధూయ ధన్వీ తిష్ఠతి రాఘవః. 32

ప్ర. అ. ఏషః=అట్టి ఈ, రాఘవః=రాముడు, సాగరే=సాగరమునందు, సేతుమ్=సేతువును, కృత్వా=నిర్మించి, లవణోదధిమ్=లవణసముద్రమును, తీర్త్వా చ=దాటి, రక్షాంసి=రాక్షసులను, నిర్ధూయ=తృణీకరించి, ధన్వీ=ధనుర్ధనుడై, తిష్ఠతి=నిలచి ఉన్నాడు.

తా. అట్టి ఈ రాముడు సాగరముమీద సేతువు నిర్మించి, లవణసముద్రమును దాటి, రాక్షసులను ఎగురగొట్టి (తృణీకరించి) ధనస్సు చేత బూని నిలచి ఉన్నాడు! 32

మూ. ఋక్షవానరసంఘానామనీకాని సహస్రశః,
గిరిమేఘనికాశానాం ఛాదయన్తి వసున్ధరామ్. 33

ప్ర. అ. గిరిమేఘనికాశానామ్=పర్వతములతోను, మేఘములతోను సమానులైన, ఋక్షవానరసంఘానామ్=భల్లూకములయొక్క, వానరులయొక్క సంఘములయొక్క, సహస్రశః= వేలకొలది, అనీకాని=సేనలు, వసున్ధరామ్=భూమిని, ఛాదయన్తి=కప్పుచున్నవి.

తా. పర్వతములవలె, మేఘముల వలె ఉన్న భల్లూకముల, వానరుల సముదాయములచే ఏర్పడిన, వేలకొలది అనీకములు (సేనావిభాగములు) భూతలమును కప్పివేసి ఉన్నవి. 33

మూ. రాక్షసానాం బలౌఘస్య వానరేన్ద్రబలస్య చ,
నైతయోర్విద్యతే సంధిర్దేవదానవయోరివ. 34

ప్ర. అ. రాక్షసానాం=రాక్షసులయొక్క, బలౌఘస్య=సైన్యమునకు, వానరేన్ద్రబలస్య చ=వానరనాయకుల సైన్యమునకు, ఏతయోః=ఈ రెండింటికి, దేవదానవయోరివ=దేవదానవులకు వలె, సంధిః=సంధి, న విద్యతే=లేదు.

తా. రాక్షసుల సైన్యము, వానరుల సైన్యము, ఈ రెండు సైన్యములకు మధ్య దేవదానవుల మధ్యవలె సంధి అనేది ఉండదు. 34

మూ. పురా ప్రాకారమాయాన్తి క్షిప్రమేకతరం కురు,
సీతాం వాస్మై ప్రయచ్ఛాశు యుద్ధం వాపి ప్రదీయతామ్. 35

ప్ర. అ. ప్రాకారమ్=ప్రాకారమును గూర్చి, పురా ఆయాన్తి=రాగలరు. క్షిప్రమ్=శీఘ్రముగా, ఏకతరమ్=ఒక పనిని, కురు=చేయుము. అస్మై=ఈ రామునకు, ఆశు=వెంటనే, సీతామ్=సీతను, ప్రయచ్ఛ వా=ఇవ్వనైనా ఇమ్ము,

యుద్ధం వాపి=యుద్ధమైనా, ప్రదీయతామ్=ఇవ్వబడుగాక !

తా. ఆ వానరులు ప్రాకారము దగ్గరికి రాగలరు. అందుచేత వెంటనే రామునకు సీతనైనా ఇచ్చివేయుము; లేదా యుద్ధమైనా ఇమ్ము (చేయుము). శీఘ్రముగా ఏదో ఒకటి చేయుము. 35

మూ. శుకస్య వచనం శ్రుత్వా రావణో వాక్య మబ్రవీత్,
రోషసంరక్తనయనో నిర్దహన్నివ చక్షుషా. 36

ప్ర. అ. రావణః=రావణుడు, శుకస్య=శుకునియొక్క, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, రోషసంరక్తనయనః=రోషముచేత ఎఱ్ఱనైన నేత్రములు గలవాడై, చక్షుషా= నేత్రముచేత, నిర్దహన్నివ=కాల్చివేయుచున్నవాడు వలె, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్= పలికెను.

తా. శుకుని మాటలు విని రావణుడు, రోషముచేత కండ్లు ఎఱ్ఱబడగా చూపులతో ఆతనిని కాల్చివేయుచున్నాడా అన్నట్లు చూచుచు వాక్యము పలికెను.

మూ. యది మాం ప్రతియుధ్యేరన్ దేవగన్ధర్వదానవాః,
నైవ సీతాం ప్రదాస్యామి సర్వలోకభయాదపి. 37

ప్ర. అ. దేవగన్ధర్వదానవాః=దేవతలు, గంధర్వులు, దానవులు, మామ్=నన్ను, ప్రతియుధ్యేరన్నపి=ఎదిరించి యుద్ధము చేసినను, సర్వలోకభయాదపి=సకలలోకములనుండి భయము కలిగిననూ గూడ, సీతామ్=సీతను, నైవ ప్రదాస్యామి=ఇవ్వను.

తా. నాకు సర్వలోకములనుండి భయము కలిగినను, దేవతలు, గంధర్వులు, దానవులు నాకు ఎదురుగా నిలచి యుద్ధము చేసినను సీతను ఇవ్వను. 37

మూ. కదా సమభిధావన్తి మామకా రాఘవం శరాః,
వసన్తే పుష్పితం మత్తా భ్రమరా ఇవ పాదపమ్. 38

ప్ర. అ. మామకాః=నాకు సంబంధించిన, శరాః=బాణములు, రాఘవమ్= రాముణ్ణి గూర్చి, వసన్తే=వసంతఋతువునందు, పుష్పితమ్=పుష్పించిన, పాదపమ్= వృక్షమునుగూర్చి, మత్తాః=మదించిన, భ్రమరాః ఇవ=తుమ్మెదలు వలె, కదా=ఎప్పుడు, సమభిధావన్తి=శీఘ్రముగా వెళ్లునో కదా ?

తా. వసంతఋతువులో మదించిన తుమ్మెదలు పుష్పించిన వృక్షము మీదికి శీఘ్రముగ వెళ్ళినట్లు నా బాణములు రాముని మీదికి శీఘ్రముగా ఎప్పుడు వెళ్లి పడునో కదా! 38

మూ. కదా శోణితదిగ్ధాఙ్గం దీప్తైః కార్ముకవిచ్యుతైః,
శరైరాదీపయిష్యామి ఉల్కాభిరివ కుఞ్జరమ్. 39

ప్ర. అ. శోణితదిగ్ధాఙ్గమ్=రక్తముచేత పూయబడిన శరీరము గల ఆ రాముణ్ణి, కార్ముకవిచ్యుతైః=ధనస్సునుండి బయలుదేరిన, దీప్తైః=ప్రజ్వలించుచున్న, శరైః=బాణములచేత, కుఞ్జరమ్= ఏనుగును, ఉల్కాభిరివ=కొరవులచేత వలె, కదా=ఎన్నడు, ఆదీపయిష్యామి=మండింపచేసెదనో !

తా. ఏనుగుల మీద కొరవులు విసిరి పీడించినట్లు ధనస్సునుండి బయల్వెడలిన ప్రజ్వలించుచున్న బాణములచేత, రక్తముతో తడిసిన దేహముగల ఆ రాముణ్ణి ఏనాడు పీడించెదనో కదా ! 39

మూ. తచ్చాస్య బలమాదాస్యే బలేన మహతా వృతః,
జ్యోతిషామివ సర్వేషాం ప్రభాముద్యన్దివాకరః. 40

ప్ర. అ. ఉద్యన్=ఉదయించుచున్న, దివాకరః=సూర్యుడు, సర్వేషామ్=సమస్తమైన, జ్యోతిషామ్= నక్షత్రములయొక్క, ప్రభామివ=కాంతిని వలె, మహతా=గొప్ప, బలేన=సేనతో, వృతః=కూడినవాడనై, అస్య= ఇతనియొక్క, తత్=ఆ, బలమ్=బలమును, ఆదాస్యే=గ్రహించగలను.

తా. ఉదయించుచున్న సూర్యుడు సమస్తనక్షత్రముల కాంతిని హరించినట్లు, నేను గొప్ప సైన్యముతో కూడి అతని సైన్యమునంతను (లేదా బలమును) అణచివేసెదను. 40

మూ. సాగరస్యేవ మే వేగో మారుతస్యేవ మే బలమ్, 41
న చ దాశరథిర్వేద తేన మాం యోద్ధుమిచ్ఛతి.

ప్ర. అ. మే=నాయొక్క, వేగః=వేగము, సాగరస్యేవ=సముద్రముయొక్క వేగమువంటిది. మే=నాయొక్క, బలమ్=బలము, మారుతస్యేవ=వాయువుయొక్క బలమువంటిది. దాశరథిః=రాముడు, న చ వేద=ఎరుగడు. తేన=ఆ కారణముచేతనే, మామ్=నన్ను, యోద్ధుమ్=యుద్ధము చేయుటకు, ఇచ్ఛతి=కోరుచున్నాడు.

తా. నా వేగము సముద్రవేగము వంటిది. నా బలము వాయుబలమువంటిది. రామునకు ఈ విషయము తెలియదు. అందుచేతనే నాతో యుద్ధానికి వచ్చుచున్నాడు. 41

మూ. న మే తూణీశయాన్ బాణాన్ సవిషానివ పన్నగాన్,
రామః పశ్యతి సంగ్రామే తేన మాం యోద్ధుమిచ్ఛతి. 42

ప్ర. అ. సవిషాన్=విషముతో కూడిన, పన్నగానివ=సర్పములవంటి, తూణీ శయాన్=అంబులపొదిలో ఉన్న, మే బాణాన్=నా బాణములను, రామః=రాముడు, సంగ్రామే=యుద్ధమునందు, న పశ్యతి=చూడలేదు. తేన=ఆ కారణముచేతనే, మామ్=నన్ను, యోద్ధుమ్=యుద్ధముచేయుటకు, ఇచ్ఛతి=కోరుచున్నాడు.

తా. నా అంబులపొదిలోని, విషముతో కూడిన పాములవంటి బాణాలను రాము డెన్నడూ యుద్ధములో చూడలేదు; అందుచేతనే నాతో యుద్ధము చేయాలని కోరుచున్నాడు. 42

మూ. న జానాతి పురా వీర్యం మమ యుద్ధే స రాఘవః,
మమ చాపమయీం వీణాం శరకోణైః ప్రవాదితామ్. 43
జ్యాశబ్దతుములాం ఘోరామార్తగీతమహాస్వనామ్,
నారాచతలసంనాదాం తాం మమాహితవాహినీమ్. 44
అవగాహ్య మహారఙ్గం వాదయిష్యామ్యహం రణే.

ప్ర. అ. సః రాఘవః=ఆ రాముడు, పురా=పూర్వము, యుద్ధే=యుద్ధమునందు, మమ=నాయొక్క, వీర్యమ్=పరాక్రమమును, న జానాతి=ఎరుగడు. అహమ్=నేను, రణే=యుద్ధమునందు, తామ్=ఆ, మమ= నాయొక్క, అహితవాహినీమ్=శత్రువుల సేన అనే, మహారఙ్గమ్=గొప్ప రంగస్థలమును, అవగాహ్య=ప్రవేశించి, శరకోణైః=శరము లను కోణములచేత (వైణికుల వ్రేలికి తొడుగుకొను లోహమయమైన తొడుగు), ప్రవాదితామ్=మ్రోగించబడినది, జ్యాశబ్దతుములామ్=వారియొక్క శబ్దముచేత వ్యాకులము, ఘోరామ్=భయంకరము, ఆర్తగీతమహాస్వనామ్=పీడితుల ఏడ్పు లనే గొప్ప ధ్వని కలదీ, నారాచతలసంనాదామ్= నారాచబాణముల క్రింది భాగముల ధ్వని కలదీ అయిన, చాపమయీమ్=ధనస్సు అనే , మమ=నాయొక్క, వీణామ్=వీణను, వాదయిష్యామి=వాయించెదను.

తా. ఆ రాముడు పూర్వమెన్నడూ యుద్ధములో నా పరాక్రమమును చవి చూడలేదు. నేను యుద్ధమునందు శత్రుసేన అనే మహారంగములో ప్రవేశించి బాణము లనే కోణముచేత మ్రోగింపబడిన నారి చేయు ధ్వనులతో వ్యాకులము, భయంకరము, దీనాలాపముల ధ్వనులతో నిండినది, నారాచబాణముల మొదళ్ల ధ్వనులతో కూడినది అయిన నా ధనస్సు అనే వీణను వాయించెదను.43, 44

మూ. న వాసవేనాపి సహస్రచక్షుషా
యుద్ధేఽస్మి శక్యో వరుణేన వా స్వయమ్,
యమేన వా ధర్షయితుం శరాగ్నినా
మహాహవే వైశ్రవణేన వా స్వయమ్. 45

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే చతుర్వింశః సర్గః.

ప్ర. అ. సహస్రచక్షుషా=వెయ్యి నేత్రములు గల, వాసవేనాపి=దేవేంద్రునిచేత గాని, స్వయమ్=స్వయముగా, వరుణేనాపి=వరుణునిచేత గాని, యుద్ధే=యుద్ధమునందు, యమేన వా=యమునిచేత గాని, మహాహవే=గొప్ప యుద్ధమునందు, స్వయమ్=స్వయముగా, వైశ్రవణేన వా=కుబేరునిచేత గాని, శరాగ్నినా=బాణాగ్నిచేత, ధర్షయితుమ్=ఎదిరించుటకు, శక్యః=శక్యమైనవాడను, న=కాను.

తా. వేయి నేత్రము లున్న దేవేంద్రుడు గాని, సాక్షాత్తు వరుణుడు గాని, యుముడు గాని, సాక్షాత్తు కుబేరుడు గాని నన్ను మహాయుద్ధములో బాణాగ్నితో ఎదుర్కొనజాలరు. 45

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఇరువదినాల్గవసర్గ సమాప్తము.

అథ పఞ్చవింశః సర్గః

[రావణుడు శుకసారణులను గూఢచారులుగా వానరసేనలోనికి పంపుట; విభీషణుడు వాళ్ళను గుర్తించి పట్టుకొనుట; రాముని అనుగ్రహముచేత విడువబడి వాళ్లు రాముని సందేశముతో లంకకు వెళ్లి రావణునికి ఉపదేశించుట.]

మూ. సబలే సాగరం తీర్ణే రామే దశరథాత్మజే,
అమాత్యౌ రావణః శ్రీమానబ్రవీచ్ఛుకసారణౌ. 1

ప్ర. అ. సబలే=సైన్యముతో కూడిన, దశరథాత్మజే=దశరథపుత్రుడైన, రామే=రాముడు, సాగరమ్= సముద్రమును, తీర్ణే=దాటినవాడగుచుండగా, శ్రీమాన్=శ్రీమంతుడైన, రావణః=రావణుడు, అమాత్యౌ=మంత్రులైన, శుకసారణౌ=శుకసారణులను గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. దశరథకుమారుడైన రాముడు సైన్యముతో సముద్రము దాటిన పిమ్మట శ్రీమంతుడైన రావణుడు మంత్రులైన శుకసారణులతో ఇట్లు పలికెను.

వి. వెనుక చెప్పిన శుకుడు ఈ శుకుడు వేరని వ్యాఖ్యాతలు వ్రాసిరి. నిజానికి వెనుకటి సర్గలలో ఉన్న శుకవృత్తాంతము ప్రక్షిప్త మని తోచును. రావణుడు ప్రత్యక్షముగా (రహస్యముగా గాక) సుగ్రీవునికి ఆ విధముగా సందేశము పంపడము, అతడు తిరిగి వచ్చిన పిమ్మట రావణుడు తన పరాక్రమమును వర్ణించుకొనుచు రామునితో యుద్ధము ఎప్పుడు చేయుదునా అన్నట్లు మాటలాడడము, ధనస్సు అనే వీణ వాయిస్తూ యుద్ధరంగమనే సంగీతరంగంలో దిగెదను అని చెప్పుట రూపకప్రయోగము, ఇదంతా అసంగతముగానే ఉన్నది. ఆ శుకవృత్తాంతము ప్రాచ్యపాఠములో లేదు. 1

మూ. సమగ్రం సాగరం తీర్ణం దుస్తరం వానరం బలమ్,
అభూతపూర్వం రామేణ సాగరే సేతుబన్ధనమ్. 2

ప్ర. అ. సమగ్రమ్=సమస్తమైన, వానరమ్=వానరుల సంబంధమైన, బలమ్=సేన, దుస్తరమ్=దాట శక్యము కాని, సాగరమ్=సముద్రమును, తీర్ణమ్=దాటినది. రామేణ=రామునిచేత, సాగరే=సముద్రమునందు, అభూతపూర్వమ్=పూర్వమెన్నడూ లేని, సేతుబన్ధనమ్=సేతుబంధనము (చేయబడినది).

తా. వానరసైన్య మంతా దాట శక్యము కాని సాగరమును దాటినది. రాముడు సాగరము మీద పూర్వ మెన్నడూ ఎవ్వరూ చేయని సేతునిర్మాణము చేసినాడు. 2

మూ. సాగరే సేతుబన్ధం తం న శ్రద్దధ్యాం కథంచన,
అవశ్యం చాపి సంఖ్యేయం తన్మయా వానరం బలమ్. 3

ప్ర. అ. సాగరే=సముద్రముమీద, తమ్=ఆ, సేతుబన్ధమ్=సేతుబంధ మును, కథంచన=ఏ విధముగానూ కూడ, న శ్రద్దధ్యామ్=నమ్మను. తత్=ఆ, వానరం బలమ్=వానరసేన, మయా=నాచేత, అవశ్యమ్=తప్పకుండగా, సంఖ్యేయం చ=లెక్కపెట్టదగినది కూడ.

తా. రాముడు సముద్రము మీద సేతుబంధము చేసినా డను విషయమును నేను ఏ విధముగానూ నమ్మలేకున్నాను. ఆ వానరసైన్య మెంత ఉన్నదో లెక్కపెట్టవలసి కూడ ఉన్నది. 3

మూ. భవన్తౌ వానరం సైన్యం ప్రవిశ్యానుపలక్షితౌ,
పరిమాణం చ వీర్యం చ యే చ ముఖ్యాః ప్లవంగమాః. 4
మన్త్రిణో యే చ రామస్య సుగ్రీవస్య చ సంగతాః,
యే పూర్వ మభివర్తన్తే యే చ శూరాః ప్లవఙ్గమాః. 5
స చ సేతుర్యథా బద్ధః సాగరే సలిలార్ణవే,
నివేశం చ యథా తేషాం వానరాణాం మహాత్మనామ్. 6
రామస్య వ్యవసాయం చ వీర్యం ప్రహరణాని చ,
లక్ష్మణస్య చ వీరస్య తత్త్వతో జ్ఞాతుమర్హథః. 7

ప్ర. అ. భవన్తౌ=మీరిద్దరూ, అనుపలక్షితౌ=చూడబడనివారై, వానరమ్= వానరుల సంబంధమైన, సైన్యమ్=సైన్యమును, ప్రవిశ్య=ప్రవేశించి, పరిమాణం చ=సేనాపరిమాణమును, వీర్యం చ=పరాక్రమమును, యే=ఏ, ప్లవఙ్గమాః=వాన రులు, ముఖ్యాః=ముఖ్యులో, రామస్య=రామునియొక్క, సుగ్రీవస్య చ=సుగ్రీవుని యొక్క, యే=ఏ, మన్త్రిణః=మంత్రులు, సంగతాః=కలిసి వచ్చినారో, యే=ఎ వరు, పూర్వమ్=ముందుగా, అభివర్తన్తే=ఉన్నారో, యే=ఏ, ప్లవఙ్గమాః=వానరులు, శూరాః=శూరులో, సలిలార్ణవే=జలపూర్ణమైన, సాగరే=సాగరముమీద, సః=ఆ, సేతుః=సేతువు, యథా=ఎట్లు, బద్ధః=కట్టబడినదో, మహాత్మనామ్=మహాత్ములైన, తేషాం వానరాణామ్=ఆ వానరులయొక్క, నివేశమ్=నివేశమును, యథా=ఎట్లు చేసెనో, రామస్య=రామునియొక్క, వ్యవసాయం చ=ఉద్యమమును, వీర్యమ్=ప రాక్రమమును, ప్రహరణాని చ=ఆయుధములను, వీరస్య=వీరుడైన, లక్ష్మణస్య చ=లక్ష్మణుని ఉద్యమమును ఆయుధములను, తత్త్వతః=యథార్థముగా, జ్ఞాతుమ్=తెలిసికొనుటకు, అర్హథః=తగి ఉన్నారు.

తా. మీరిద్దరూ ఎవరికీ తెలియకుండగా వానరసైన్యములో ప్రవేశించి ఆ సైన్యము ఎంత ఉన్నదో, దాని బలము ఎట్టిదో, దానిలో ముఖ్యులైన వానరులు ఎవరో, సముద్రముమీద ఆ సేతువును ఎట్లు నిర్మించినారో, మహాత్ములైన ఆ వానరులను ఎట్లు నిలిపినారో, రామసుగ్రీవులతో కలిసి పని చేయుచున్న

మంత్రులు ఎవరో, శూరులైన ఏ వానరులు సైన్యానికి ముందు ఉన్నారో, రామలక్ష్మణుల ఉద్యమము ఎట్లు ఉన్నదో, వారివద్ద ఏ ఆయుధములు ఉన్నవో యథార్థముగా తెలిసికొని రండు. 4 - 7

మూ. కశ్చ సేనాపతిస్తేషాం వానరాణాం మహాత్మనామ్,
తచ్చ జ్ఞాత్వా యథాతత్త్వం శీఘ్రమాగన్తుమర్హథః. 8

ప్ర. అ. మహాత్మనామ్=మహాత్ములైన, తేషామ్=ఆ, వానరాణామ్=వానరులయొక్క, సేనాపతిః=సేనాపతి, కః=ఎవడు. తచ్చ=దానిని కూడ, యథాతత్త్వమ్=యథార్థముగా, జ్ఞాత్వా=తెలిసికొని, శీఘ్రమ్=శీఘ్రముగా, ఆగన్తుమ్=వచ్చుటకు, అర్హథః=తగి ఉన్నారు.

తా. మహాత్ములైన ఆ వానరుల సేనాపతి ఎవడు ? ఆ విషయము కూడ తెలిసికొని శీఘ్రముగా రండు. 8

మూ. ఇతి ప్రతిసమాదిష్టౌ రాక్షసౌ శుకసారణౌ,
హరిరూపధరౌ వీరౌ ప్రవిష్టౌ వానరం బలమ్. 9

ప్ర. అ. ఇతి=ఇట్లు, ప్రతిసమాదిష్టౌ=ఆజ్ఞాపించబడిన, వీరౌ=వీరులైన, శుకసారణౌ=శుకసారణు లను, రాక్షసౌ=రాక్షసులు, హరిరూపధరౌ=వానరరూపము ధరించినవారై, వానరమ్=వానరుల సంబంధమైన, బలమ్=సేనను, ప్రవిష్టౌ=ప్రవేశించిరి.

తా. రావణుడు ఈ విధముగా ఆజ్ఞాపించగా, వీరులైన శుకసారణు లను రాక్షసులు వానరరూపము ధరించి వానరసైన్యములో ప్రవేశించిరి. 9

మూ. తతస్తద్వానరం సైన్యమచిన్త్యం లోమహర్షణమ్,
సంఖ్యాతుం నాధ్యగచ్ఛేతాం తదా తౌ శుకసారణౌ. 10

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తౌ=ఆ, శుకసారణౌ=శుకసారణులు, అచిన్త్యమ్=ఊహించ శక్యము కాని, లోమహర్షణమ్=రోమాంచమును కలిగించు, తత్=ఆ, వానరమ్=వానరుల సంబంధమైన, సైన్యమ్=సైన్యమును, సంఖ్యాతుమ్=లెక్కపెట్టుటకు, తదా=అప్పుడు, నాధ్యగచ్ఛేతామ్=పొందలేదు (సమర్థులు కాలేదు).

తా. అప్పుడు ఆ శుకసారణులు ఊహింప శక్యము కాని, రోమాంచ జనకమైన ఆ వానరసైన్యమును లెక్కింపజాలకపోయిరి. 10

మూ. తత్స్థితం పర్వతాగ్రేషు నిర్ఝరేషు గుహాసు చ,
సముద్రేషు చ తీరేషు వనేషూపవనేషు చ. 11

తరమాణం చ తీర్ణం చ తర్తుకామం చ సర్వశః,
నివిష్టం నివిశచ్చైవ భీమనాదం మహాబలమ్, 12
తద్బలార్ణవమక్షోభ్యం దదృశాతే నిశాచరౌ.

ప్ర. అ. పర్వతాగ్రేషు=పర్వతశిఖరములయందు, నిర్ఝరేషు=సెలయేళ్లయందు, గుహాసు చ=గుహలలోను, సముద్రస్య=సముద్రముయొక్క, తీరేషు=తీరప్రదేశములయందు, వనేషు=వనములయందు, ఉపవనేషు చ= ఉద్యానములయందు, స్థితమ్=ఉన్నదీ, తరమాణమ్=దాటుచున్నది, తీర్ణం చ=దాటినది, తర్తుకామం చ=దాట గోరుచున్నది, సర్వశః=అన్ని వైపులా, నివిష్టమ్=నిలుపబడినది, నివిశచ్చైవ=నిలుచుచున్నది, భీమనాదమ్=భయంకరమైన ధ్వని గలది, మహాబలమ్=గొప్ప బలము గలది, అక్షోభ్యమ్=క్షోభింప శక్యము కానిది అయిన, తద్బలార్ణవమ్=ఆ సేనాసముద్రమును, నిశాచరౌ=రాక్షసులు, దదృశాతే=చూచిరి.

తా. ఆ సైన్యము పర్వతశిఖరములమీదా, కొండకాలువలలోను, గుహలలోను, సముద్రతీరప్రదేశములలోను, వనములలోను, ఉద్యానములలోను ఉండెను. కొంత సేన దాటగా మరికొంత సేన దాటుచుండెను. మరికొంత సేన దాటుటకు ప్రయత్నించుచుండెను. భయంకరమైన ధ్వని చేయుచున్న, గొప్ప బలము గల ఆ సేనలో కొంత భాగము ఒక పద్ధతి ప్రకారము నిలుపబడి ఉండెను. ఒక భాగము నిలుపబడుచుండెను. క్షోభింప శక్యము కాని అట్టి సేనాసముద్రమును ఆ రాక్షసు లిద్దరూ చూచిరి. 11, 12

మూ. తౌ దదర్శ మహాతేజాః ప్రతిచ్ఛన్నౌ విభీషణః, 13
ఆచచక్షే స రామాయ గృహీత్వా శుకసారణౌ.

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, విభీషణః=విభీషణుడు, ప్రతిచ్ఛన్నౌ=మరొక రూపముచేత కప్పబడిన, తౌ=వాళ్లిద్దరినీ, దదర్శ=చూచెను. సః=అతడు, శుకసారణౌ=శుకసారణులను, గృహీత్వా=గ్రహించి, రామాయ=రామునకు, ఆచచక్షే=చెప్పెను.

తా. గొప్ప తేజస్సు గల విభీషణుడు రూపాంతరములో ఉన్న శుకసారణులను ఇద్దరినీ చూచి, పట్టుకొని రామునకు చెప్పెను. 13

మూ. తస్యైతౌ రాక్షసేన్ద్రస్య మన్త్రిణౌ శుకసారణౌ, 14
లఙ్కాయాః సమనుప్రాప్తౌ చారౌ పరపురంజయ.

ప్ర. అ. పరపురంజయ=శత్రుపురములను జయించువాడా ! తస్య=ఆ, రాక్షసేన్ద్రస్య=రాక్షసరాజుయొక్క, మన్త్రిణౌ=మంత్రులైన, ఏతౌ=ఈ, శుకసారణౌ=శుకసారణులు, చారౌ=గూఢచారులుగా, లఙ్కాయాః=లంకనుండి, సమను

ప్రాప్తౌ=వచ్చినారు.

తా. శత్రుపురములను నశింపచేయు రామా ! వీళ్లిద్దరూ రావణుని మంత్రులైన శుకసారణులు. లంకనుండి గూఢచారులుగా వచ్చినారు. 14

మూ. తౌ దృష్ట్వా వ్యథితౌ రామం నిరాశౌ జీవితే తథా, 15
కృతాఞ్జలిపుటౌ భీతౌ వచనం చేదమూచతుః.

ప్ర. అ. తౌ=వాళ్లిద్దరూ, రామమ్=రాముణ్ణి, దృష్ట్వా=చూచి, వ్యథితౌ=వ్యథచెందినవారై, తథా=మరియు, జీవితే=జీవితమునందు, నిరాశౌ=ఆశ లేనివారై, భీతౌ=భయపడినవారై, కృతాఞ్జలిపుటౌ=చేయబడిన దోసిళ్లు కలవారై, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, ఊచతుః=పలికిరి.

తా. ఆ రాక్షసులిద్దరూ రాముణ్ణి చూచి భయపడి బాధపడుచున్నవారై జీవితముపై నిరాశ చెంది చేతులు జోడించి ఇట్లు పలికిరి. 15

మూ. ఆవామిహాగతౌ సౌమ్య రావణప్రహితావుభౌ, 16
పరిజ్ఞాతుం బలం సర్వం తదిదం రఘునన్దన.

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! రఘునన్దన=రామా ! ఆవామ్=మేమిద్దరమూ, రావణప్రహితౌ=రావణునిచేత పంపబడినవారమై, తత్=ఆ, ఇదమ్=ఈ, సర్వమ్=సమస్తమైన, బలమ్=సైన్యమును, పరిజ్ఞాతుమ్=తెలిసికొనుటకు, ఇహ=ఇక్కడికి, ఆగతౌ=వచ్చినాము.

తా. సౌమ్యుడవైన రామా ! మేము, రావణుడు పంపగా ఈ సైన్యము నంతనూ పరీక్షించి తెలిసికొనుటకు వచ్చినాము. 16

మూ. తయోస్తద్వచనం శ్రుత్వా రామో దశరథాత్మజః, 17
అబ్రవీత్ప్రహసన్వాక్యం సర్వభూతహితే రతః.

ప్ర. అ. దశరథాత్మజః=దశరథుని కుమారుడు, సర్వభూతహితే=సమస్తభూతముల హితమునందు, రతః=ఆసక్తుడు అయిన, రామః=రాముడు, తయోః=వారిద్దరియొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, ప్రహసన్=నవ్వుచు, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. సకలప్రాణుల హితమునందు ఆసక్తి గల దశరథకుమారుడైన రాముడు ఆ ఇద్దరి మాటలు విని నవ్వుచు ఇట్లు పలికెను. 17

మూ. యది దృష్టం బలం సర్వం వయం వా సుసమీక్షితాః, 18

ప్ర. అ. సర్వమ్=సమస్తమైన, బలమ్=సేన, దృష్టం యది=చూడబడినదా? వయమ్=మేము, సుసమీక్షితాః వా=బాగుగా చూడబడినామా ? యథోక్తమ్=చెప్పబడిన విధముగా, కార్యమ్=కార్యము, కృతం వా=చేయబడినదా? ఛన్దతః=స్వేచ్ఛగా, ప్రతిగమ్యతామ్=తిరిగి వెళ్లబడుగాక.

తా. మీరు సైన్యమునంతనీ చూచినారా ? మమ్ములను కూడ బాగుగా చూచినారా? మీ ప్రభువు ఆదేశించినట్లు పని పూర్తిచేసుకున్నారా? మీ పనులు పూర్తి అయినచో ఇంక స్వేచ్ఛగా తిరిగి వెళ్లవచ్చును. 18

మూ. అథ కించిదదృష్టం వా భూయస్తద్ద్రష్టుమర్హథః, 19
విభీషణో వా కార్త్స్న్యేన పునః సందర్శయిష్యతి.

ప్ర. అ. అథ=లేదా, కించిత్=ఏదైనా, అదృష్టం వా=చూడబడకపోయినా, తత్=దానిని, భూయః=మరల, ద్రష్టుమ్=చూచుటకు, అర్హథః=తగి ఉన్నారు. వా=లేదా, విభీషణః=విభీషణుడు, కార్త్స్న్యేన=పూర్తిగా, పునః=మరల, సందర్శయిష్యతి=చూపగలడు.

తా. ఇంకా ఏమైనా చూడకుండా మిగిలిపోయినచో దానిని మరల చూడవచ్చును. కావలసినచో విభీషణుడు అంతా మీకు పూర్తిగా మరల చూపించగలడు. 19

మూ. న చేదం గ్రహణం ప్రాప్య భేతవ్యం జీవితం ప్రతి, 20
న్యస్తశస్త్రౌ గృహీతౌ చ న దూతౌ వధమర్హతః.

ప్ర. అ. ఇదమ్=ఈ, గ్రహణమ్=గ్రహణమును, ప్రాప్య=పొంది, జీవితం ప్రతి=జీవితమును గూర్చి, న భేతవ్యమ్=భయపడవలసిన పని లేదు. న్యస్తశస్త్రౌ=విడువబడిన ఆయుధములు గల, గృహీతౌ=పట్టుకొనబడిన, దూతౌ=దూతలు, వధమ్=వధను, న అర్హతః=తగరు.

తా. ఈ విధముగా పట్టుబడినందుకు జీవితమును గూర్చి భయపడవలసిన పని లేదు. ఆయుధములు లేని పట్టుబడ్డ దూతలను చంపగూడదు గదా ?

మూ. ప్రచ్ఛన్నౌ చ విముఞ్చేమౌ చారౌ రాత్రించరావుభౌ, 21
శత్రుపక్షస్య సతతం విభీషణ వికర్షిణౌ.

ప్ర. అ. విభీషణ=విభీషణా ! సతతం=ఎల్లప్పుడు, శత్రుపక్షస్య=శత్రు పక్షమునకు, వికర్షిణౌ=లాగేవారైన (బాధించు), ప్రచ్ఛన్నౌ=మారువేషముచేత కప్పబడిన, చారౌ=గూఢచారులైన, ఉభౌ=ఇద్దరు, రాత్రించరౌ=రాక్షసులను,

తా. విభీషణా ! ఎల్లప్పుడు శత్రుపక్షమువారిని పీడించుటకై ప్రయత్నించు, ప్రచ్ఛన్నరూపములో గూఢచారులుగా వచ్చిన ఈ రాక్షసుల విద్దరినీ విడిచి పెట్టుము. 21

మూ. ప్రవిశ్య వగరీం లఙ్కాం భవద్భ్యాం ధనదానుజః, 22
వక్తవ్యో రక్షసాం రాజా యథోక్తం వచనం మమ.

ప్ర. అ. లఙ్కాం నగరీమ్=లంకానగరమును, ప్రవిశ్య=ప్రవేశించి, రక్షసామ్=రాక్షసులయొక్క, రాజా=రాజైన, ధనదానుజః=కుబేరుని తమ్ముడైన రావణుడు, భవద్భ్యామ్=మీచేత, మమ వచనమ్=నా వచనము, యథోక్తమ్=చెప్పినట్లు, వక్తవ్యః=చెప్పదగినవాడు.

తా. మీరిద్దరు లంకకు వెళ్లి రాక్షసరాజైన రావణునితో నా మాటలు చెప్పినవి చెప్పినట్లుగా చెప్పుడు. 22

మూ. యద్బలం త్వం పమాశ్రిత్య సీతాం మే హృతవావసి, 23
తద్దర్శయ యథాకామం పసైన్యః పహబాన్ధవః.

ప్ర. అ. యత్=ఏ, బలమ్=బలమును, పమాశ్రిత్య=ఆశ్రయించి, మే=నాయొక్క, సీతామ్=సీతను, హృతవాన్ అపి=హరించినావో, తత్=ఆ బలమును, పసైన్యః=సైన్యపహితుడవై, పహబాన్ధవః=బంధుపహితుడవై, యథాకామమ్=నీ ఇష్టము వచ్చినట్లు, దర్శయ=చూపుము.

తా. నీవు ఏ బలమును చూచుకొని నా సీతను అపహరించినావో ఆ బలమును నీ సైన్యముతోను, బంధువులతోను కలిసి వచ్చి, నీ ఇష్టము వచ్చినట్లు చూపుము. 23

మూ. శ్వః కాల్యే వగరీం లఙ్కాం పప్రాకారాం పతోరణామ్, 24
రక్షసాం చ బలం పశ్య శరైర్విధ్వంపితం మయా.

ప్ర. అ. శ్వః=రేపు, కాల్యే=ప్రాతఃకాలమునందు, మయా=నాచేత, శరైః=బాణములచేత, విధ్వంపితమ్=నశింపచేయబడిన, రక్షసామ్=రాక్షసులయొక్క, బలమ్= సైన్యమును, పప్రాకారామ్=ప్రాకారములతో కూడిన, పతోరణామ్=ముఖద్వారములతో కూడిన, లఙ్కాం నగరీమ్=లంకానగరమును, పశ్య=చూడుము.

తా. రేపు ప్రాతఃకాలమునందే ప్రాకారములతోను, ముఖద్వారములతోను కూడిన నీ లంకానగరమును, రాక్షససైన్యమును, బాణములచేత

నశింపచేయనున్నాను; చూచుకొనుము. 24

మూ. క్రోధం భీమమహం మోక్ష్యే ససైన్యే త్వయి రావణ, 25
శ్వః కాల్యే వజ్రవాన్వజ్రం దానవేష్వివ వాసవః.

ప్ర. అ. రావణ=రావణా ! శ్వః=రేపు, కాల్యే=ప్రాతఃకాలమునందు, వజ్రవాన్=వజ్రాయుధము గల, వాసవః=దేవేంద్రుడు, దానవేషు=దానవుల యందు, వజ్రమ్ ఇవ= వజ్రమును వలె, ససైన్యే=సైన్యముతో కూడిన, త్వయి=నీపై, భీమమ్=భయంకరమైన, క్రోధమ్=క్రోధమును, అహమ్=నేను, మోక్ష్యామి=విడచెదను.

తా. రావణా ! నేను రేపు ప్రాతఃకాలమునందే వజ్రమును ధరించిన దేవేంద్రుడు దానవులపై వజ్రమును విడచినట్లు సైన్యసహితుడవైన నీపై నా భయంకరమైన క్రోధమును విడచెదను. 25

మూ. ఇతి ప్రతిసమాదిష్టౌ రాక్షసౌ శుకసారణౌ, 26
జయేతి ప్రతినన్ద్యైనం రాఘవం ధర్మవత్సలమ్,
ఆగమ్య నగరీం లఙ్కామబ్రూతాం రాక్షసాధిపమ్. 27

ప్ర. అ. ఇతి=ఇట్లు, ప్రతిసమాదిష్టౌ=ఆజ్ఞాపించబడిన, రాక్షసౌ=రాక్షసులైన, శుకసారణౌ=శుకసారణులు, ధర్మవత్సలమ్=ధర్మమునందు ఆసక్తి గల, ఏనమ్=ఈ, రాఘవమ్=రాముని, జయ=జయించుము, ఇతి=అని, ప్రతినన్ద్య=అభినందించి, లఙ్కాం నగరీమ్=లంకాపట్టణమును, ఆగమ్య=పొంది, రాక్షసాధిపమ్=రావణుని గూర్చి, అబ్రూతామ్=పలికిరి.

తా. రామునిచేత ఈ విధముగా ఆజ్ఞాపించబడిన శుకసారణులు ధర్మమునందు ప్రేమ గల రాముణ్ణి "జయ విజయీ భవ" అని అభినందించి, లంక చేరి రావణునితో ఇట్లు పలికిరి. 26,27

మూ. విభీషణగృహీతౌ తు వధార్థం రాక్షసేశ్వర,
దృష్ట్వా ధర్మాత్మనా ముక్తౌ రామేణామితతేజసా. 28

ప్ర. అ. రాక్షసేశ్వర=రాక్షసరాజా ! వధార్థమ్=వధనిమిత్తమై, విభీషణగృహీతౌ=విభీషణునిచేత గ్రహించబడిన మేము, ధర్మాత్మనా=ధర్మాత్ముడు, అమితతేజసా=గొప్ప తేజస్సు గలవాడు అయిన, రామేణ=రామునిచేత, దృష్ట్వా=చూచి, ముక్తౌ=విడువబడినాము.

తా. రాక్షసరాజా ! విభీషణుడు మమ్ములను పట్టుకొని చంపబోగా

మూ. ఏకస్థానగతా యత్ర చత్వారః పురుషర్షభాః,
లోకపాలసమాః శూరాః కృతాస్త్రా దృఢవిక్రమాః. 29
రామో దాశరథిః శ్రీమాన్ లక్ష్మణశ్చ విభీషణః,
సుగ్రీవశ్చ మహాతేజా మహేన్ద్రసమవిక్రమః. 30
ఏతే శక్తాః పురీం లఙ్కాం సప్రాకారాం సతోరణామ్,
ఉత్పాట్య సంక్రామయితుం సర్వే తిష్ఠన్తు వానరాః. 31

ప్ర. అ. లోకపాలసమాః=లోకపాలులతో సమానులు, శూరాః=శూరులు, కృతాస్త్రాః=చేయబడిన (నేర్వబడిన) అస్త్రములు గలవారు, దృఢవిక్రమాః=దృఢమైన పరాక్రమము గలవారు అయిన, దాశరథిః=దశరథకుమారుడైన, రామః=రాముడు, శ్రీమాన్=శ్రీమంతుడైన, లక్ష్మణః=లక్ష్మణుడు, విభీషణః=విభీషణుడు, మహాతేజాః=గొప్పతేజస్సు గల, మహేన్ద్రసమవిక్రమః=మహేంద్రునితో సమానమైన పరాక్రమము గల, సుగ్రీవశ్చ=సుగ్రీవుడు, చత్వారః=నలుగురు, పురుషర్షభాః=పురుషశ్రేష్ఠులు, యత్ర=ఎక్కడ, ఏకస్థానగతాః=ఒకే స్థానమునందు ఉన్నారో, ఏతే=వీరు, సప్రాకారామ్=ప్రాకారములతో కూడిన, సతోరణామ్=ముఖద్వారములతో కూడిన, లఙ్కాం పురీమ్=లంకాపట్టణమును, ఉత్పాట్య= పెల్లగించి, సంక్రామయితుమ్=మరొక చోట చేర్చుటకు, శక్తాః=సమర్థులు. సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, తిష్ఠన్తు=ఉందురుగాక.

తా. దశరథకుమారుడైన రాముడు, శ్రీమంతుడైన లక్ష్మణుడు, విభీషణుడు, మహాతేజఃశాలి, మహేంద్రునితో సమానమైన పరాక్రమము గలవాడు అయిన సుగ్రీవుడు, లోకపాలులతో సమానులు, శూరులు, అస్త్రములందు నిపుణులు, దృఢమైన పరాక్రమము గలవారు అయిన ఈ నలుగురు పురుషశ్రేష్ఠులు కలిసినచో ఈ లంకాపట్టణమును ప్రాకారముఖద్వారాదులతో సహా పీకివేసి మరొక చోటకు తీసికొనిపోవుటకు సమర్థులు. మిగిలిన వానరుల మాట అటుండనిమ్ము. 29 - 31

మూ. యాదృశం తద్ధి రామస్య రూపం ప్రహరణాని చ,
వధిష్యతి పురీం లఙ్కామేకస్తిష్ఠన్తు తే త్రయః. 32

ప్ర. అ. రామస్య=రామునియొక్క, తత్=ఆ, రూపమ్=రూపము, యాదృశమ్= ఎట్టిదో, ప్రహరణాని చ=ఆయుధములు ఎట్టివో , (వాటిని పట్టి చూడగా), ఏకః=అతడొక్కడే, లఙ్కాం పురీమ్=లంకాపట్టణమును, వధిష్యతి=సంహరించగలడు, తే త్రయః=వారు ముగురూ, తిష్ఠన్తు=ఉందురుగాక

తా. మిగిలిన ముగ్గురితో కూడ పని లేదు. రాముని ఆ ఆకారము, ఆ యుధములు ఎట్టివనగా ఆత డొక్కడే లంకాపట్టణమును నశింపచేయగలడు.

మూ. రామలక్ష్మణగుప్తా సా సుగ్రీవేణ చ వాహినీ,
బభూవ దుర్ధర్షతరా సర్వైరపి సురాసురైః. 33

ప్ర. అ. రామలక్ష్మణగుప్తా=రామలక్ష్మణులచేత రక్షింపబడినది, సుగ్రీవేణ చ=సుగ్రీవునిచేత కూడ రక్షింపబడినది అయిన, సా వాహినీ=ఆ సేన, సర్వైః=సమస్తమైన, సురాసురైః అపి=దేవతలచేతను అసురులచేతను కూడ, దుర్ధర్షతరా=ఏమాత్రము ఎదిరింప శక్యము కానిదిగా, బభూవ=ఉండెను (ఉన్నది).

తా. రామలక్ష్మణులచేతను, సుగ్రీవునిచేతను రక్షింపబడుచున్న ఆ సేనను సమస్తమైన సురాసురులు కలిసి వచ్చినను ఎదిరించజాలరు. 33

మూ. ప్రహృష్టయోధా ధ్వజినీ మహాత్మనాం
వనౌకసాం సంప్రతి యోద్ధుమిచ్ఛతామ్,
అలం విరోధేన శమో విధీయతాం
ప్రదీయతాం దాశరథాయ మైథిలీ. 34

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే పఞ్చవింశః సర్గః.

ప్ర. అ. సంప్రతి=ఇప్పుడు, యోద్ధుమ్=యుద్ధముచేయుటకు, ఇచ్ఛతామ్=కోరుచున్న, మహాత్మనామ్=మహాత్ములైన, వనౌకసామ్=వానరులయొక్క, ధ్వజినీ=సేన, ప్రహృష్టయోధా=సంతోషించుచున్న యోధులు గలది. విరోధేన=విరోధముచేత, అలమ్=చాలును. శమః=శాంతి, విధీయతామ్=చేయబడుగాక. మైథిలీ=సీత, దాశరథాయ= రామునకు, ప్రదీయతామ్=ఇవ్వబడుగాక.

తా. ఇప్పుడే యుద్ధము చేయుటకు సిద్ధముగా ఉన్న మహాత్ములైన వానరుల సేనలోని యోధులందరూ ఉత్సాహముతో ఉన్నారు. విరోధమును విడిచి సంధి చేసికొనుము. సీతను రామునకు తిరిగి ఇచ్చివేయుము. 34

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు యుద్ధకాండలో ఇరువదిఐదవ సర్గ సమాప్తము.

అథ షడ్వింశః సర్గః

[సారణుని మాటలు విని రావణుడు వానరసైన్యమును చూచుటకై ప్రాసాదముపైకి ఎక్కుట; సారణుడు ఆ యా వానరులను చూపుచు వారి బలపరాక్రమాదులను వర్ణించి చెప్పుట.]

మూ. తద్వచః తథ్యమక్లీబం సారణేనాభిభాషితమ్,
నిశమ్య రావణో రాజా పర్యభాషత సారణమ్. 1

ప్ర. అ. సారణేన=సారణునిచేత, అభిభాషితమ్=పలకబడిన, తథ్యమ్=సత్యము, అక్లీబమ్=పిరికితనము లేని, తత్=ఆ, వచః=వచనమును, నిశమ్య=విని, రాజా=రాజైన, రావణః=రావణుడు, సారణమ్=సారణుని గూర్చి, పర్యభాషత=పలికెను.

తా. సారణుడు పలికిన యథార్థములైన, పిరికితనములేని ఆ మాటలు విని రాజైన రావణుడు సారణునితో ఇట్లు పలికెను. 1

మూ. యది మామభియుఞ్జీరన్ దేవగన్ధర్వదానవాః,
నైవ సీతామహం దద్యాం సర్వలోకభయాదపి. 2

ప్ర. అ. దేవగన్ధర్వదానవాః=దేవతలు, గంధర్వులు, దానవులు, మామ్=నన్ను, అభియుఞ్జీరన్ యది= ఎదుర్కొన్నను, సర్వలోకభయాదపి=సమస్తలోకములనుండి భయము వచ్చినను, అహమ్=నేను, సీతామ్=సీతను, నైవ దాస్యామి=ఇవ్వను.

తా. దేవతలు, గంధర్వులు, దానవులు నన్ను ఎదిరించినను, సమస్తలోకములనుండి భయము వచ్చినను నేను సీతను ఇవ్వను. 2

మూ. త్వం తు సౌమ్య పరిత్రస్తో హరిభిః పీడితో భృశమ్,
ప్రతిప్రదానమద్యైవ సీతాయాః సాధు మన్యసే. 3

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా ! హరిభిః=వానరులచేత, భృశమ్=మిక్కిలి, పీడితః=పీడింపబడినవాడవై, పరిత్రస్తః=భయపడి ఉన్న, త్వం తు=నీవైతే, అద్యైవ=ఇప్పుడే, సీతాయాః=సీతయొక్క, ప్రతిప్రదానమ్=తిరిగి ఇచ్చివేయుటను, సాధు=మంచిదానినిగా, మన్యసే=తలచుచున్నావు.

తా. సౌమ్యుడా ! నిన్ను వానరులు బాగా పీడించుటచేత భయపడి నీవు ఇప్పుడే సీతను ఇచ్చివేయుట మంచి దని తలచుచున్నావు. 3

మూ. కో హి నామ సపత్నో మాం సమరే జేతుమర్హతి,
ఇత్యుక్త్వా పరుషం వాక్యం రావణో రాక్షసాధిపః. 4
ఆరురోహ తతః శ్రీమాన్ ప్రాసాదం హిమపాణ్డురమ్,
బహుతాలసముత్సేధం రావణో౽థ దిదృక్షయా. 5

ప్ర. అ. మామ్=నన్ను, సమరే=యుద్ధమునందు, కః=ఏ, సపత్నః=శత్రువు, జేతుమ్=జయించుటకు, అర్హతి=తగి ఉన్నాడు ? రాక్షసాధిపః=రాక్షసుల ప్రభువు, రావణః=(లోకములను) ఏడ్పించువాడు అయిన, శ్రీమాన్=శ్రీమంతుడైన, రావణః= రావణుడు, ఇతి=ఇట్లు, పరుషమ్=పరుషమైన, వాక్యమ్=వాక్యమును, ఉక్త్వా=పలికి, తతః=అక్కడినుండి (లేచి), అథ=అటుపిమ్మట, దిదృక్షయా=చూడవలె నను ఇచ్ఛచేత, హిమపాణ్డురమ్=మంచువలె తెల్లగా నున్న, బహుతాలసముత్సేధమ్=ఎన్నో తాటిచెట్ల ఎత్తు గల, ప్రాసాదమ్=ప్రాసాదమును, ఆరురోహ=ఎక్కెను.

తా. "నన్ను యుద్ధములో ఏ శత్రువు ఓడించగలడు ?" రాక్షసుల ప్రభువు, లోకములను ఏడిపించినవాడు, శ్రీమంతుడు అయిన రావణుడు ఈ విధముగా పరుషమైన వాక్యము పలికి పిమ్మట వానరసైన్యమును చూడవలె నను అభిలాషతో మంచు వలె తెల్లగా ఉన్న ఎన్నో తాటిచెట్లు ఎత్తు గల ప్రాసాదమును ఎక్కెను. 4, 5

మూ. తాభ్యాం చరాభ్యాం సహితో రావణః క్రోధమూర్ఛితః,
పశ్యమానః సముద్రం తం పర్వతాంశ్చ వనాని చ, 6
దదర్శ పృథివీదేశం సుసంపూర్ణం ప్లవఙ్గమైః.

ప్ర. అ. తాభ్యామ్=ఆ, చరాభ్యామ్=గూఢచారులతో, సహితః=కూడినవాడై, రావణః=రావణుడు, క్రోధమూర్ఛితః=క్రోధముతో నిండినవాడై, తం సముద్రమ్=ఆ సముద్రమును, పర్వతాంశ్చ=పర్వతములను, వనాని చ=వనములను, పశ్యమానః=చూచుచు, ప్లవఙ్గమైః=వానరులతో, సుసంపూర్ణమ్=పూర్తిగా నిండి ఉన్న, పృథివీదేశమ్=భూమిని, దదర్శ=చూచెను.

తా. క్రోధముతో నిండిన ఆ రావణుడు ఆ గూఢచారు లిద్దరితో కలిసి సముద్రమును, పర్వతములను, వనములను చూచుచు, ఆ భూమి అంతా వానరులతో నిండి ఉన్నట్లు గమనించెను. 6

మూ. తదపారమసహ్యం చ వానరాణాం మహాబలమ్, 7
ఆలోక్య రావణో రాజా పరిపప్రచ్ఛ సారణమ్.

ప్ర. అ. రాజా=రాజైన, రావణః=రావణుడు, వానరాణామ్=వానరు
లయొక్క, అపారమ్=అంతము లేని, అసహ్యం చ=సహించ శక్యము కాని,

తత్=ఆ, మహాబలమ్=గొప్ప సేనను, ఆలోక్య=చూచి, సారణమ్=సారణుని, పరిపప్రచ్ఛ=అడిగెను.

తా. రాజైన రావణుడు అనంతము, సహింప శక్యము కానిది అయిన ఆ వానరసేనను చూచి సారణుణ్ణి ప్రశ్నించెను. 7

మూ. ఏషాం కే వానరా ముఖ్యాః కే శూరాః కే మహాబలాః, 8
కే పూర్వమభివర్తన్తే మహోత్సాహాః సమన్తతః.

ప్ర. అ. ఏషామ్=వీళ్లలో, కే=ఏ, వానరాః=వానరులు, ముఖ్యాః=ముఖ్యులు? కే=ఎవరు, శూరాః=శూరులు ? కే=ఎవరు, మహాబలాః=గొప్ప బలము గలవారు? మహోత్సాహాః=గొప్ప ఉత్సాహము గల, కే=ఎవరు, సమన్తతః=అంతటా, పూర్వమ్=ముందు, అభివర్తన్తే=ఉందురు?

తా. ఈ వానరులలో ముఖ్యులు ఎవరు ? శూరులు ఎవరు ? మహాబలవంతులు ఎవరు ? గొప్ప ఉత్సాహముతో యుద్ధములో అన్ని చోట్ల ముందుకు వచ్చువాళ్లు ఎవరు ? 8

మూ. కేషాం శృణోతి సుగ్రీవః కే వా యూథపయూథపాః, 9
సారణాచక్ష్వ మే సర్వం కింప్రభావాః ప్లవంగమాః.

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, కేషామ్=ఎవరికి, శృణోతి=వినును? యూథపయూథపాః=యూథనాయకుల నాయకులు (కొందరు సైనికుల సముదాయమునకు 'యూథము' అని పేరు), కే వా=ఎవరు ? ప్లవంగమాః=వానరులు, కింప్రభావాః=ఏమి ప్రభావము గలవారు ? సారణ=సారణుడా ! సర్వమ్=సమస్తమును, మే=నాకు, ఆచక్ష్వ=చెప్పుము.

తా. సుగ్రీవుడు ఎవరి మాట వినును ? యూథనాయకుల నాయకులు ఎవరు ? ఈ వానరుల ప్రభావ మెట్టిది ? సారణుడా ! ఈ విషయము నంతా నాకు చెప్పుము. 9

మూ. సారణో రాక్షసేన్ద్రస్య వచనం పరిపృచ్ఛతః, 10
ఆబభాషేఽథ ముఖ్యజ్ఞో ముఖ్యాంస్తత్ర వనౌకసః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ముఖ్యజ్ఞః=వానరముఖ్యులను గూర్చి ఎరిగిన, సారణః=సారణుడు, పరిపృచ్ఛతః=అడుగుచున్న, రాక్షసేన్ద్రస్య=రావణునకు, తత్ర=వాళ్లలో, ముఖ్యాన్=ముఖ్యులైన, వనౌకసః=వానరులను గూర్చి, వచనమ్=వచనమును, ఆబభాషే=పలికెను.

గూర్చి తెలిసిన సారణుడు ఆ వానరముఖ్యులను గూర్చి ఇట్లు చెప్పెను. 10

మూ. ఏష యోఽభిముఖో లఙ్కాం నర్దంస్తిష్ఠతి వానరః, 11
యూథపానాం సహస్రేణ శతేన పరివారితః,
యస్య ఘోషేణ మహతా సప్రాకారా సతోరణా, 12
లఙ్కా ప్రతిహతా సర్వా సశైలవనకాననా,
సర్వశాఖామృగేన్ద్రస్య సుగ్రీవస్య మహాత్మనః, 13
బలాగ్రే తిష్ఠతే వీరో నీలో నామైష యూథపః.

ప్ర. అ. యస్య=ఎవనియొక్క, మహతా=గొప్పదైన, ఘోషేణ=ఘోషము చేత, సప్రాకారా=ప్రాకారముతో కూడిన, సతోరణా=ముఖద్వారములతో కూడిన, సశైలవనకాననా=పర్వతములతోను, చిన్న అడవులతోను, పెద్ద అడవుల తోను కూడిన, సర్వా=సమస్తమైన, లఙ్కా=లంక, ప్రతిహతా=కొట్టబడినదో, యూథపానామ్=యూథనాయకులయొక్క, సహస్రేణ=సహస్రముతోను, శతేన=శ తములోను, పరివారితః=చుట్టబడిన, యః=ఏ, ఏషః=ఈ, వానరః=వానరుడు, లఙ్కామ్ అభిముఖః=లంకకు అభిముఖుడై, నర్దన్=ధ్వనిచేయుచు, తిష్ఠతి=ఉన్నాడో, ఏషః=ఇతడు, నీలో నామ=నీలు డను, వీరః=వీరుడైన, యూథపః=సేనానాయ కుడు. సర్వశాఖామృగేన్ద్రస్య=సమస్తవానరులకు ప్రభువైన, మహాత్మనః=మహాత్ముడైన, సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, బలాగ్రే=సేనాగ్రమునందు, తిష్ఠతే=నిలచి ఉన్నాడు.

తా. ఏ వానరుడు లక్షమంది వానరనాయకులు చుట్టూ ఉండగా, లంకాభిముఖుడై అరచుచున్నాడో, ఎవని గొప్ప ధ్వనిచేత ప్రాకారములతోను, ముఖద్వారములతోను, శైలములతోను, వనములతోను, అరణ్యములతోను కూడిన లంక ప్రతిధ్వనించుచున్నదో అతడు నీలు డను పేరు గల వీరుడైన వానరసేనా నాయకుడు. అతడు సమస్తమైన వానరులకు ప్రభువైన మహాత్ముడైన సుగ్రీవుని సైన్యము ముందు నిలచి ఉన్నాడు. 11 - 13

మూ. బాహూ ప్రగృహ్య యః పద్భ్యాం మహీం గచ్ఛతి వీర్యవాన్, 14
లఙ్కామభిముఖః కోపాదభీక్ష్ణం చ విజృమ్భతే,
గిరిశృఙ్గప్రతీకాశః పద్మకిఞ్జల్కసంనిభః, 15
స్ఫోటయత్యతిసంరబ్ధో లాఙ్గూలం చ పునః పునః,
యస్య లాఙ్గూలశబ్దేన స్వనన్తి ప్రదిశో దశ, 16
ఏష నానరరాజేన సుగ్రీవేణాభిషేచితః,
యువరాజోఽఙ్గదో నామ త్వామాహ్వయతి సంయుగే. 17

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన, యః=ఎవడు, బాహూ=బాహు

వులను, ప్రగృహ్య=పట్టుకొని (పైకి ఎత్తి లేదా చేతులు కట్టుకొని నిలచి), పద్భ్యామ్=పాదములచేత, మహీమ్=భూమిని, గచ్ఛతి=పొందుచున్నాడో, లఙ్కామ్ అభిముఖః=లంకకు అభిముఖుడై, కోపాత్=కోపమువలన, అభీక్ష్ణమ్=మిక్కిలి, విజృమ్భతే=విజృంభించుచున్నాడో, గిరిశృఙ్గప్రతీకాశః=పర్వతశిఖరముతో సమానుడు, పద్మకింజల్కసంనిభః= పద్మముల కింజల్కములతో సమానుడైన ఎవడు, అతిసంరబ్ధః=మిక్కిలి కోపించినవాడై, పునః పునః=మాటిమాటికి, లాఙ్గూలమ్=తోకను, స్ఫోటయతి=కదల్చి చప్పుడు చేయుచున్నాడో, యస్య=ఎవనియొక్క, లాఙ్గూలశబ్దేన=తోకయొక్క శబ్దముచేత, దశ=పది, ప్రదిశః=దిక్కులు, స్వనన్తి=ధ్వని చేయుచున్నవో, ఏషః=ఇతడు, వానరరాజేన=వానరరాజైన, సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, అభిషేచితః=అభిషేకించబడిన, అఙ్గదో నామ=అంగదు డను పేరు గల, యువరాజః=యువరాజు. త్వామ్=నిన్ను, సంయుగే=యుద్ధమునందు, ఆహ్వయతి=పిలచుచున్నాడు.

తా. పద్మము కింజల్కముల వంటి శరీరచ్ఛాయ గల ఆ పర్వతశిఖరము వలె ఉన్న పరాక్రమవంతుడైన వానరుడు చేతులు పైకి ఎత్తి పాదాలతో నేలపై నడచుచు లంక వైపు తిరిగి కోపముతో మిక్కిలి విజృంభించుచున్నాడు. చాల కోపముతో మాటిమాటికి తోకను విదల్చుచు ధ్వని చేయుచున్నాడు. అతడు తోక కదల్చి చేసిన శబ్దము పది దిక్కులందు వ్యాపించుచున్నది. అతడు సుగ్రీవునిచే యౌవరాజ్యమునందు అభిషిక్తుడైన యువరాజు, అంగదుడు. అతడు నిన్ను యుద్ధానికి పిలచుచున్నాడు. 14 - 17

మూ. వాలినః సదృశః పుత్రః సుగ్రీవస్య సదా ప్రియః,
రాఘవార్థే పరాక్రాన్తః శక్రార్థే వరుణో యథా. 18

ప్ర. అ. వాలినః=వాలికి, సదృశః=తగిన, పుత్రః=పుత్రుడు, సదా=ఎల్లప్పుడు, సుగ్రీవస్య=సుగ్రీవునకు, ప్రియః=ఇష్టుడూ అయిన ఈ అంగదుడు, శక్రార్థే=దేవేంద్రుని నిమిత్తము, వరుణో యథా=వరుణుడు వలె, రాఘవార్థే=రాముని నిమిత్తమై, పరాక్రాన్తః=పరాక్రమించినాడు.

తా. ఈ అంగదుడు వాలికి తగిన పుత్రుడు. ఎల్లప్పుడు సుగ్రీవునకు ప్రేమపాత్రుడు. దేవేంద్రునికోసమై వరుణుడు పరాక్రమించి నట్లు రామునికోసమై పరాక్రమించుచున్నాడు. 18

మూ. ఏతస్య సా మతిః సర్వా యద్దృష్టా జనకాత్మజా,
హనూమతా వేగవతా రాఘవస్య హితైషిణా. 19

ప్ర. అ. రాఘవస్య=రామునియొక్క, హితైషిణా=హితమును కోరువాడైన, వేగవతా=వేగవంతుడైన, హనూమతా=హనుమంతునిచేత, జనకాత్మజా=సీత, దృష్టా ఇతి యత్=చూడబడినది అను మాట, ఏతి కలదో, సా సర్వా= ...

ఏతస్య=వీనియొక్క, మతిః=బుద్ధి.

తా. రాముని హితమును కోరు వేగవంతుడైన హనుమంతుడు సీతను చూచినాడనగా ఇది అంతా ఈతని బుద్ధిబలముచేతనే. 19

మూ. బహూని వానరేన్ద్రాణామేష యూథాని వీర్యవాన్,
పరిగృహ్యాభియాతి త్వాం స్వేనానీకేన మర్దితుమ్. 20

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన, ఏషః=ఈ అంగదుడు, వానరేన్ద్రాణామ్=వానరశ్రేష్ఠులయొక్క, బహూని=అనేకమైన, యూథాని=సముదాయములను, పరిగృహ్య=తీసికొని, త్వామ్=నిన్ను, స్వేన=తనసంబంధమైన, అనీకేన=సేనచేత, మర్దితుమ్=మర్దించుటకు, అభియాతి=నీకు ఎదురుగా వచ్చుచున్నాడు.

తా. పరాక్రమవంతుడైన ఈ అంగదుడు వానరనాయకుల అనేక సముదాయములను తన వెంట తీసికొని, నిన్ను తన సేనచేత మర్దించుటకై వచ్చుచున్నాడు. 20

మూ. అనువాలిసుతస్యాపి బలేన మహతా వృతః,
వీరస్తిష్ఠతి సంగ్రామే సేతుహేతురయం నలః. 21

ప్ర. అ. అనువాలిసుతస్య=వాలికుమారుణ్ణి అనుసరించి, మహతా=గొప్ప, బలేన=సేనతో, వృతః=కూడిన, సంగ్రామే=యుద్ధమునందు, వీరః=వీరుడైన, సేతుహేతుః=సేతువుకు కారణమైన, అయమ్=ఈ, నలః=నలుడు, తిష్ఠతి=నిలచి ఉన్నాడు.

తా. యుద్ధములో మహావీరుడైన ఈ నలుడు అంగదుని వెనుకనే గొప్ప సైన్యముతో నిలిచి ఉన్నాడు. సేతువును నిర్మించినది ఇతడే. 21

మూ. యే తు విష్టభ్య గాత్రాణి క్ష్వేడయన్తి నదన్తి చ,
ఉత్థాయ చ విజృమ్భన్తే క్రోధేన హరిపుఙ్గవాః. 22
ఏతే దుష్ప్రసహా ఘోరాశ్చణ్డాశ్చణ్డపరాక్రమాః,
అష్టౌ శతసహస్రాణి దశకోటిశతాని చ. 23
య ఏనమనుగచ్ఛన్తి వీరాశ్చన్దనవాసినః,
ఏషైవాశంసతే లఙ్కాం స్వేనానీకేన మర్దితుమ్. 24

ప్ర. అ. యే=ఏ, హరిపుఙ్గవాః=వానరశ్రేష్ఠులు, గాత్రాణి=దేహములను, విష్టభ్య=బిగింపచేసి, క్ష్వేడయన్తి= సింహనాదముచేయుచున్నారో, నదన్తి చ=ధ్వని చేయుచున్నారో, క్రోధేన=కోపముతో, ఉత్థాయ=లేచి, విజృమ్భన్తే=విజృంభించు చున్నారో, చన్దనవాసినః=చందనవనమునందు నివసించుచున్న, అష్టౌ=ఎనిమిది,

శతసహస్రాణి=లక్షలు, దశకోటిశతాని చ=పది వందల కోట్లు, యే=ఏ, వీరాః=వీరులు, ఏనమ్=ఇతనిని, అనుగచ్ఛన్తి= అనుసరించుచున్నారో, ఏతే=వీరు, దుష్ప్రసహాః= సహింప శక్యము కానివారు, ఘోరాః=భయంకరులు, చణ్డాః=తీవ్రమైనవారు, చణ్డపరాక్రమాః=తీవ్రమైన పరాక్రమము గలవారు. ఏషైవ=ఇతడే, స్వేన=తన సంబంధమైన, అనీకేన=సేనచేత, లఙ్కామ్=లంకను, మర్దితుమ్=మర్దించుటకు, ఆశంసతే=కోరుచున్నాడు.

తా.చందనవనములో నివసించే వెయ్యి కోట్ల ఎనిమిదిలక్షల ఆ వానరశ్రేష్ఠులు శరీరములు బిగబట్టి, సింహనాదము చేయుచు, గర్జించుచున్నారు. కోపముతో లేచి విజృంభించుచున్నారు. ఈ నలుణ్ణి అనుసరించి ఉన్న ఈ వానరవీరులందరూ సహింప శక్యము కానివారు; భయంకరులు; తీవ్రమైన పరాక్రమము గలవారు; ఈ సైన్యము సహాయముతో ఈ నలుడే లంకను మర్దించుటకు అభిలషించుచున్నాడు. 22 - 24

మూ. శ్వేతో రజతసంకాశశ్చపలో భీమవిక్రమః,
బుద్ధిమాన్వానరః శూరస్త్రిషు లోకేషు విశ్రుతః. 25
తూర్ణం సుగ్రీవమాగత్య పునర్గచ్ఛతి సత్వరః,
విభజన్వానరీం సేనామనీకాని ప్రహర్షయన్. 26

ప్ర. అ. రజతసంకాశః=వెండితో సమానమైనవాడు, చపలః=చపలస్వభావుడు, భీమవిక్రమః=భయంకరమైన పరాక్రమము గలవాడు, బుద్ధిమాన్=బుద్ధిమంతుడు, శూరః=శూరుడు, త్రిషు లోకేషు=మూడు లోకములయందు, విశ్రుతః=ప్రసిద్ధుడు అయిన, శ్వేతః=శ్వేతు డను, వానరః=వానరుడు, తూర్ణమ్= శీఘ్రముగా, సుగ్రీవమ్= సుగ్రీవుణ్ణి గూర్చి, ఆగత్య=వచ్చి, వానరీమ్=వానరసంబంధమైన, సేనామ్=సేనను, విభజన్=విభజించుచు, అనీకాని=సైన్యములను, ప్రహర్షయన్=సంతోషపెట్టుచు, సత్వరః=తొందరతో కూడినవాడై, పునః=మరల, గచ్ఛతి=వెళ్లుచున్నాడు.

తా. వెండివంటి తెల్లని శరీరచ్ఛాయ గలవాడు, చపలుడు, భయంకరమైన పరాక్రమము గలవాడు, బుద్ధిమంతుడు, శూరుడు, మూడు లోకములలో ప్రసిద్ధుడు అయిన శ్వేతు డను వానరుడు తొందరగా సుగ్రీవుని వద్దకు వెళ్లి, మధ్యనుండి వెళ్లుటచేత వానరసేనలను పాయలుగా చీల్చివేయుచు, సైనికులకు సంతోషము కలిగించుచు మరల తన స్థానమునకు వెళ్లుచున్నాడు. 25, 26

మూ. యః పురా గోమతీతీరే రమ్యం పర్యేతి పర్వతమ్,
[illegible] 27

తత్ర రాజ్యం ప్రశాస్త్యేష కుముదో నామ యూథపః,
యోఽసౌ శతసహస్రాణి సహర్షం పరికర్షతి. 28
యస్య వాలా బహువ్యామా దీర్ఘలాఙ్గూలమాశ్రితాః,
తామ్రాః పీతాః సితాః శ్వేతాః ప్రకీర్ణా ఘోరదర్శనాః. 29
అదీనో వానరశ్చణ్డః సంగ్రామమభికాఙ్క్షతి,
ఏషైవాశంసతే లఙ్కాం స్వేనానీకేన మర్దితుమ్. 30

ప్ర. అ. యః=ఎవడు, పురా=పూర్వము, గోమతీతీరే=గోమతీతీరమునందు, నామ్నా=పేరుచేత, సంరోచనో నామ=సంరోచన మను ప్రసిద్ధి గల, నానానగయుతః=అనేక విధములైన వృక్షములతో కూడిన, గిరిః=పర్వతమున్నది. అట్టి, రమ్యమ్=రమ్య మను నామాంతరము గల, పర్వతమ్=పర్వతమును, పర్యేతి=పొందుచుండెడివాడో, ఏషః=ఈ, కుముదో నామ=కుముదు డను పేరు గల, యూథపః=సేనానాయకుడు, తత్ర=అక్కడ, రాజ్యమ్=రాజ్యమును, ప్రశాస్తి=పాలించుచున్నాడు. యః=ఎవ్వడు, శతసహస్రాణి=లక్షలను, సహర్షమ్=సంతోషపూర్వకముగా, పరికర్షతి=లాగుచున్నాడో (తనవెనుక తీసికొని వచ్చుచున్నాడో), యస్య= ఎవనియొక్క, దీర్ఘలాఙ్గూలమ్=దీర్ఘమైన తోకను, ఆశ్రితాః=ఆశ్రయించి యున్న, వాలాః=వెంట్రుకలు, బహువ్యామాః=చాల బారల పొడవైనవో, తామ్రాః= ఎఱ్ఱగాను, పీతాః=పచ్చగాను, సితాః=తెల్లగాను, శ్వేతాః=చాల తెల్లగాను ఉన్న, ప్రకీర్ణాః=వ్యాపించిన రోమములు, ఘోరదర్శనాః=ఘోరమైన దర్శనము గలవో అట్టి, అదీనః=దీనుడు కానివాడు, చణ్డః=తీవ్రమైనవాడు అయిన, వానరః=వానరుడు, సఙ్గ్రామమ్=యుద్ధమును, అభికాఙ్క్షతి=కోరుచున్నాడు. ఏషైవ=ఇతడే, స్వేన=తన సంబంధమైన, అనీకేన=సేనచేత, లఙ్కామ్=లంకను, మర్దితుమ్=మర్దించుటకు, ఆశంసతే=కోరుచున్నాడు.

తా. గోమతీతీరమునందు రమ్య మను పర్వత మున్నది. అనేకవిధములైన వృక్షములతో నిండిన ఆ పర్వతమునకు సంరోచన మని కూడ పేరు. కుముదు డను ఈ సేనానాయకుడు పూర్వము ఆ పర్వతప్రాంతమునందు సంచరించేవాడు. అక్కడ రాజ్యము చేసేవాడు. ఇతడు లక్షలకొలది వానరుల నాయకుడుగా ఉన్నాడు. చాల పొడవైన ఆతని తోకమీద ఉన్న రోమములు ఎఱ్ఱగా, పచ్చగా, తెల్లగా, చాల తెల్లగా, ఉండి ఎగురుచు, ఎన్నో బారల పొడవు గలవై చూచుటకు భయంకరముగా ఉన్నవి. దైన్యము లేనివాడు, తీవ్రస్వభావము గలవాడు అయిన ఈ వానరుడు యుద్ధమును కోరుచున్నాడు. ఈతడే తన సేనతో లంకను మర్దించవలె నని అభిలషించుచున్నాడు. 27 - 30

మూ. యస్త్వేష సింహసంకాశః కపిలో దీర్ఘకేసరః,
విభృతః ప్రేక్షతే లఙ్కాం దిధక్షన్నివ చక్షుషా, 31
విన్ధ్యం కృష్ణగిరిం సహ్యం పర్వతం చ సుదర్శనమ్,
రాజన్సతతమధ్యాస్తే స రమ్భో నామ యూథపః. 32
శతం శతసహస్రాణాం త్రింశచ్చ హరిపుఙ్గవాః,
యం యాన్తం వానరా ఘోరాశ్చణ్డాశ్చణ్డపరాక్రమాః, 33
పరివార్యానుగచ్ఛన్తి లఙ్కాం మర్దితుమోజసా.

ప్ర. అ. రాజన్=రాజా ! సింహసంకాశః=సింహముతో సమానుడు, కపిలః=కపిలవర్ణము గలవాడు, దీర్ఘకేసరః=దీర్ఘమైన జూలు కలవాడు అయిన, యః=ఎవ్వడు, నిభృతః=ఏకాగ్రచిత్తుడై, చక్షుషా=నేత్రముచేత, దిధక్షన్నివ=కాల్చదలుచుకొన్నవాడువలె, లఙ్కామ్=లంకను, ప్రేక్షతే=చూచుచున్నాడో, శతసహస్రాణామ్=లక్షలయొక్క, శతమ్=శతము, త్రింశచ్చ=ముప్పదీ, హరిపుఙ్గవాః=వానరులలో శ్రేష్ఠులు, ఘోరాః=భయంకరులు, చణ్డపరాక్రమాః=తీవ్రమైన పరాక్రమము గలవారు అయిన, వానరాః=వానరులు, యాన్తమ్=వెళ్లుచున్న, యమ్=ఎవనిని, పరివార్య=చుట్టి, ఓజసా=తేజస్సుచేత, లఙ్కామ్=లంకను, మర్దితుమ్=మర్దించుటకు, అనుగచ్ఛన్తి=అనుసరించి వెళ్లుచున్నారో, సః=అతడు, రమ్భో నామ=రంభు డను పేరు గల, యూథపః=సేనానాయకుడు. విన్ధ్యమ్=వింధ్యపర్వతమును, కృష్ణగిరిమ్=కృష్ణగిరిని, సహ్యం పర్వతమ్=సహ్యపర్వతమును, సుదర్శనమ్=సుదర్శనపర్వతమును, సతతమ్=ఎల్లప్పుడూ, అధ్యాస్తే=అధిష్ఠించి ఉండును.

తా. రాజా ! కపిలవర్ణము (చామని చాయ) పొడవైన జూలు కలిగి సింహము వలె ఉన్న ఇతడు రంభు డను సేనానాయకుడు. అక్కడ నిశ్చలముగా నిలబడి చూపులతో కాల్చివేయనున్నాడా అన్నట్లు లంక వైపే చూచుచున్నాడు. ఇతడు ఎల్లప్పుడు వింధ్య - కృష్ణగిరి - సహ్య - సుదర్శన పర్వతములపై నివసించుచుండును. వానరులలో శ్రేష్ఠులు, భయంకరులు, తీవ్రమైన పరాక్రమము గలవారు అయిన నూటముప్పది లక్షల వానరులు ఈతని వెంట, లంకను తమ తేజస్సుచేత నశింపచేయుటకు వచ్చుచున్నారు. 31-33

మూ. యస్తు కర్ణౌ వివృణుతే జృమ్భతే చ పునః పునః, 34
న తు సంవిజతే మృత్యోర్న చ యుద్ధాత్ ప్రధావతి,
ప్రకమ్పతే చ రోషేణ తిర్యక్చ పునరీక్షతే, 35
పశ్యన్ లాఙ్గూలమపి చ క్ష్వేడతేష మహాబలః,

మహౌజసా వీతభయో రమ్యం సాల్వేయపర్వతమ్. 36
రాజన్సతతమధ్యాస్తే శరభో నామ యూథపః.

ప్ర. అ. రాజన్=రాజా! యః తు=ఎవడు, కర్ణౌ=చెవులను, వివృణుతే=కదుపుచున్నాడో, పునః పునః=మాటిమాటికి, జృమ్భతే చ=ఆవులించుచున్నాడో, మృత్యోః=మృత్యువునుండి, న తు సంవిజతే=భయపడుటలేదో, యుద్ధాత్=యుద్ధమునుండి, న చ ప్రధావతి=పరుగెత్తుటలేదో, రోషేణ=కోపముచేత, ప్రకమ్పతే చ=కదులుచున్నాడో, పునః=మరల, తిర్యక్=అడ్డముగా, ఈక్షతే=చూచుచున్నాడో, లాఙ్గూలమ్=తోకను, పశ్యన్=చూచుచు, క్ష్వేళతే=సింహనాదము చేయుచున్నాడో, మహాబలః=గొప్ప బలము గల, ఏషః=ఇతడు, శరభో నామ=శరభు డను పేరు గల, యూథపః=సేనానాయకుడు. మహౌజసా=గొప్ప తేజస్సుతో, వీతభయః=పోయిన భయము కలవాడై, సతతమ్=ఎల్లప్పుడు, రమ్యమ్=రమ్యమైన, సాల్వేయం పర్వతమ్=సాల్వేయపర్వతమును, అధ్యాస్తే=అధిష్ఠించి ఉన్నాడు.

తా. మహారాజా! అక్కడ ఒక సేనానాయకుడు చెవులు కదుపుచు మాటిమాటికి ఆవులించుచున్నాడు. మృత్యువునుండి భయపడుటలేదు. యుద్ధభూమినుండి పారిపోడు. కోపముతో వణికిపోవుచు మరల అడ్డముగా చూచుచున్నాడు. తోక చూచుకొనుచు సింహనాదము చేయుచున్నాడు. మహాబలశాలియైన ఇతడు శరభుడు. తేజస్సుచేత, ఏ మాత్రము భయము లేనివాడై, ఎల్లప్పుడు రమ్యమైన సాల్వేయపర్వతముమీద నివసించుచున్నాడు. 34-36

మూ. ఏతస్య బలినః సర్వే విహారా నామ యూథపాః,
రాజన్ శతసహస్రాణి చత్వారింశత్తథైవ చ. 37

ప్ర. అ. రాజన్=రాజా ! ఏతస్య=ఇతనియొక్క, శతసహస్రాణి=నూరువేలు, తథైవ చ=మరియు, చత్వారింశత్=నలుబది వేలు, సర్వే=సమస్తమైన, విహారాః నామ=విహారు లను పేరు గల, యూథపాః=సేనానాయకులు, బలినః=బలవంతులు.

తా. రాజా ! ఈతని విహారు లను పేరు గల ఒక లక్ష నలుబదివేలమంది సేనానాయకులు అందరు చాల బలము గలవారు. 37

మూ. యస్తు మేఘ ఇవాకాశం మహానావృత్య తిష్ఠతి, 38
మధ్యే వానరవీరాణాం సురాణామివ వాసవః,
భేరీణామివ సంనాదో యస్యైవ శ్రూయతే మహాన్, 39
ఘోషః శాఖామృగేన్ద్రాణాం సఙ్గ్రామమభికాఙ్క్షతామ్.

ఏష పర్వతమధ్యాస్తే పారియాత్రమనుత్తమమ్, 40
యుద్ధే దుష్ప్రసహో నిత్యం పనసో నామ యూథపః.

ప్ర. అ. యః=ఎవడు, మహాన్=గొప్ప, మేఘ ఇవ=మేఘము వలె, ఆకాశమ్=ఆకాశమును, ఆవృత్య=కప్పి, సురాణామ్=దేవతలమధ్య, వాసవః ఇవ=దేవేంద్రుడు వలె, వానరవీరాణామ్=వానరవీరులయొక్క, మధ్యే=మధ్యయందు, తిష్ఠతి=ఉన్నాడో, సఙ్గ్రామమ్=యుద్ధమును, అభికాఙ్క్షతామ్=కోరుచున్న, యస్యైవ=ఎవనియొక్క, శాఖామృగేన్ద్రాణామ్=వానరులయొక్క, మహాన్=గొప్పదైన, ఘోషః=ధ్వని, భేరీణామ్=భేరీలయొక్క, సంనాదః ఇవ=ధ్వని వలె, శ్రూయతే=వినబడుచున్నదో, ఏషః=ఇతడు, నిత్యమ్=ఎల్లప్పుడు, యుద్ధే=యుద్ధమునందు, దుష్ప్రసహః=సహింప శక్యము కాని, పనసో నామ=పనసు డను, యూథపః=సేనానాయకుడు. అనుత్తమమ్=శ్రేష్ఠమైన, పారియాత్రమ్=పారియాత్రపర్వతమును, అధ్యాస్తే=అధిష్ఠించి ఉన్నాడు.

తా. దేవతలమధ్య మన్న దేవేంద్రుడు వలె వానరుల మధ్య ఉన్న ఎవడు పెద్ద మేఘము ఆకాశమును ఆవరించి నట్లు ఆవరించినాడో, యుద్ధమును కోరుచున్న ఎవని సైనికులైన వానరుల ధ్వని భేరీధ్వని వలె వినబడుచున్నదో, అతడు నిత్యము యుద్ధమునందు సహింప శక్యము కాని పనసు డను సేనానాయకుడు. అతడు పారియాత్ర మను ఉత్తమమైన పర్వతముమీద నివసించుచున్నాడు. 38-40

మూ. ఏవం శతసహస్రాణాం శతార్ధం పర్యుపాసతే, 41
యూథపా యూథపశ్రేష్ఠం యేషాం యూథాని భాగశః.

ప్ర. అ. యేషామ్=ఎవరియొక్క, యూథాని=యూథములు, భాగశః=భాగములుగా ఉన్నవో అట్టి, శతసహస్రాణామ్=వందవేలయొక్క, శతార్ధమ్=అర్ధశతము, యూథపశ్రేష్ఠమ్= సేనానాయకులలో శ్రేష్ఠుడైన, ఏనమ్=వీనిని, పర్యుపాసతే=సేవించుచున్నారు.

తా.వేరు వేరు యూథములుగా ఏర్పరుపబడిన ఏభైలక్షల సేనానాయకులు సేనానాయకులలో శ్రేష్ఠుడైన ఇతనిని సేవించుచున్నారు. 41

మూ. యస్తు భీమాం ప్రవల్గన్తీం చమూం తిష్ఠతి శోభయన్, 42
స్థితాం తీరే సముద్రస్య ద్వితీయ ఇవ సాగరః,
ఏష దర్దురసంకాశో వినతో నామ యూథపః, 43
పిబంశ్చరతి యో వేణాం నదీనాముత్తమాం నదీమ్,
షష్టిః శతసహస్రాణి బలమస్య ప్లవంగమాః, 44

ప్ర. అ. యః=ఎవడు, సముద్రస్య=సముద్రముయొక్క, తీరే=తీరము వందు, ద్వితీయః=రెండవ, సాగరః ఇవ=సాగరము వలె, స్థితామ్=ఉన్న, భీమామ్=భయంకరమైన, ప్రవల్గన్తీమ్=కదులుచున్న, చమూమ్=సేనను, శోభయన్=ప్రకాశింపచేయుచు, తిష్ఠతి=ఉన్నడో, ఏషః=ఇతడు, దర్దురసంకాశః=దర్దురపర్వతముతో సమానుడైన, వినతో నామ=వినతు డను, యూథపః=సేనానాయకుడు. యః=ఎవడు, నదీనామ్=నదులలో, ఉత్తమామ్=ఉత్తమమైన, వేణామ్=వేణ అను, నదీమ్=నదిని, పిబన్=త్రాగుచు, చరతి=సంచరించుచున్నాడో. షష్టిః=అరువది, శతసహస్రాణి=లక్షలు, ప్లవంగమాః=వానరులు, అస్య=వీనియొక్క, బలమ్=సేన.

తా. సముద్రతీరమునందు రెండవ సముద్రము వలె ఉన్న భయంకరమైన, కదలుచున్న సేనను ప్రకాశింపచేయుచు దర్దురపర్వతము వలె ఉన్న ఇతడు వినతు డను సేనానాయకుడు. ఇతడు నదులలో ఉత్తమమైన కృష్ణవేణానది జలమును త్రాగుచు సంచరించుచున్నాడు. ఇతని సైన్యములో అరువది లక్షల మంది వానరులు ఉన్నారు.

వి. "వేణామ్"కు బదులు గోవిందరాజు "పర్ణాసామ్" అను పాఠము ఇచ్చినాడు. ఆ నది ఎక్కడనున్నదో తెలియదు. వేణానది మన కృష్ణానది కావచ్చును. కృష్ణానదికి "కృష్ణవేణ్ణా" "కృష్ణవేణా" అను పేర్లు ప్రాచీనగ్రంథాలలో ఉన్నవి. 42 - 44

మూ. త్వామాహ్వయతి యుద్ధాయ క్రథనో నామ వానరః,
విక్రాన్తా బలవన్తశ్చ యథా యూథాని భాగశః. 45

ప్ర. అ. విక్రాన్తాః=పరాక్రమవంతులు, బలవన్తశ్చ=బలవంతులు అయిన వానరులు, యూథాని=వానరుల యూథములు, యథా=ఎట్లు, భాగశః=వేరు వేరు భాగములుగా ఉన్నారో (వేరు భాగములుగా ఉండునట్లు చేసి), క్రథనో నామ=క్రథను డను పేరు గల, వానరః=వానరుడు, త్వామ్=నిన్ను, యుద్ధాయ=యుద్ధము కొరకు, ఆహ్వయతి=పిలచుచున్నాడు.

తా. క్రథను డను వానరుడు విక్రమవంతులు బలవంతులు అయిన వానరులను, వానరయూథములను వేరువేరుగా ఎవరు ఉండవలసిన చోట వారిని ఉంచి నిన్ను యుద్ధము కొరకు పిలచుచున్నాడు. 45

మూ. యస్తు గైరికవర్ణాభం వపుః పుష్యతి వానరః,
అవమత్య సదా సర్వాన్వానరాన్ బలదర్పితః, 46
గవయో నామ తేజస్వీ త్వాం క్రోధాదభివర్తతే.

ప్ర. అ. యః=ఏ, వానరః=నానరుడు, గైరికవర్ణాభమ్=గైరికధాతువు రంగువంటి కాంతి గల, వపుః=శరీరమును, పుష్యతి=పోషించుచున్నాడో

సదా=ఎల్లప్పుడు, బలదర్పితః=బలము చేత దర్పితుడైన, తేజస్వీ=తేజఃశాలియైన, గవయో నామ=గవయు డను ఆ వానరుడు, సర్వాన్=సమస్తమైన, వానరాన్=వానరులను, అవమత్య=అవమానించి, క్రోధాత్=కోపమువలన, త్వామ్ అభివర్తతే=ఎదిరించుటకై వచ్చుచున్నాడు.

తా. గైరికధాతువువర్ణము వంటి శరీరచ్ఛాయతో ప్రకాశించుచున్న ఆ వానరుడు తేజఃశాలియైన గవయుడు. ఎల్లప్పుడు బలముచేత గర్వితుడైన ఇతడు వానరుల నందరినీ కాదని తానే నిన్ను ఎదిరించుటకు వచ్చుచున్నాడు. 46

మూ. ఏనం శతసహస్రాణి సప్తతిః పర్యుపాసతే,
ఏషైవాశంసతే లఙ్కాం స్వేనానీకేన మర్దితుమ్. 47

ప్ర. అ. ఏనమ్=ఇతనిని, సప్తతిః=డెబ్బది, శతసహస్రాణి=లక్షలు, పర్యుపాసతే=సేవించుచున్నారు. ఏషైవ=ఇతడే, స్వేన=తన సంబంధమైన, అనీకేన=సేనచేత, లఙ్కామ్=లంకను, మర్దితుమ్=మర్దించుటకు, ఆశంసతే=కోరుచున్నాడు.

తా. ఈ గవయుణ్ణి డెబ్బదిలక్షల మంది వానరులు సేవించుచున్నారు. ఇతడే తన సైన్యముతో లంకను మర్దించుటకు కోరుచున్నాడు. 47

మూ. ఏతే దుష్ప్రసహా వీరా యేషాం సంఖ్యా న విద్యతే,
యూథపా యూథపశ్రేష్ఠాస్తేషాం యూథాని భాగశః. 48

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే షడ్వింశః సర్గః.

ప్ర.అ. యేషామ్=ఎవరికి, సంఖ్యా=సంఖ్య, న విద్యతే=లేదో, ఏతే=ఈ, వీరాః=వీరులైన, యూథపాః=యూథనాయకులు, యూథపశ్రేష్ఠాః=యూథనాయకులలో శ్రేష్ఠులు, దుష్ప్రసహాః=సహింప శక్యముకానివారు. తేషామ్=వారియొక్క, యూథాని=యూథములు, భాగశః=వేరు వేరుగా ఉన్నవి.

తా. వీరులైన ఈ యూథనాయకులు, యూథనాయకులలో శ్రేష్ఠులైన వానరులు ఎదిరింప శక్యముకానివారు. వీరిని లెక్కపెట్టుట కష్టము. వీరు వేరు వేరుగా యూథములుగా విభజింపబడి ఉన్నారు.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు యుద్ధకాండములో ఇరువదియారవ సర్గ సమాప్తము.

అథ సప్తవింశః సర్గః

[సారణుడు ఆ యా వానరవీరుల పేర్లు చెప్పుచు వారి పరాక్రమమును వర్ణించుట.]

మూ. తాంస్తు తే సంప్రవక్ష్యామి ప్రేక్షమాణస్య యూథపాన్,
రాఘవార్థే పరాక్రాన్తా యే రక్షన్తి న జీవితమ్. 1

ప్ర. అ. రాఘవార్థే=రామునినిమిత్తమై, పరాక్రాన్తాః=పరాక్రమించిన, యే=ఎవరు, జీవితమ్=తమ జీవితమును, న రక్షన్తి=రక్షించుకొనరో, తాన్=ఆ, యూథపాన్=యూథనాయకులను గూర్చి, ప్రేక్షమాణస్య=చూచుచున్న, తే=నీకు, ప్రవక్ష్యామి=చెప్పెదను.

తా. రాముని నిమిత్తమై పరాక్రమము చూపుచు తమ జీవితమును గూర్చి కూడ లక్ష్యము లేని ఆ యూథనాయకులను గూర్చి నీకు చెప్పెదను; వారిని చూడుము. 1

మూ. స్నిగ్ధా యస్య బహువ్యామా బాలా లాఙ్గూలమాశ్రితాః,
తామ్రాః పీతాః సితాః శ్వేతాః ప్రకీర్ణా ఘోరకర్మణః, 2
ప్రగృహీతాః ప్రకాశన్తే సూర్యస్యేవ మరీచయః,
పృథివ్యాం చానుకృష్యన్తే హరో నామైష వానరః. 3

ప్ర. అ. ఘోరకర్మణః=భయంకరమైన పనులు గల, యస్య=ఎవనియొక్క, లాఙ్గూలమ్=తోకను, ఆశ్రితాః=ఆశ్రయించిన, బహువ్యామాః=చాల బారల పొడవైన, స్నిగ్ధాః=మెత్తని, తామ్రాః=ఎఱ్ఱని, పీతాః=పచ్చని, సితాః=తెల్లని, శ్వేతాః=బాగా తెల్లని, ప్రకీర్ణాః=పలచగా ఉన్న, బాలాః=రోమములు, సూర్యస్య=సూర్యుని యొక్క, ప్రగృహీతాః=పట్టుకొనబడిన (ప్రోగుచేయబడిన), మరీచయః ఇవ=కిరణ ములు వలె, ప్రకాశన్తే=ప్రకాశించుచున్నవో, పృథివ్యామ్=నేలమీద, అనుకృష్యన్తే చ=లాగబడుచున్నవో, ఏషః=ఇతడు, హరో నామ=హరు డను పేరు గల, వానరః=వానరుడు.

తా. భయంకరములైన పనులు చేయు ఎవని తోకమీద నున్నగాను, ఎఱ్ఱగాను, పచ్చగాను, తెల్లగాను, బాగా తెల్లగాను ఉన్న బారెడేసి పల్చని రోమములు ప్రోగుచేసిన సూర్యకిరణముల వలె ఉన్నవో, నేలమీద కూడ ఈడ్చుకొని పోవుచున్నవో అతడు హరుడు అను వానరుడు. 2, 3

మూ. యం పృష్ఠతోఽనుగచ్ఛన్తి శతశోఽథ సహస్రశః,
వృక్షానుద్యమ్య సహసా లఙ్కారోహణతత్పరాః, 4
యూథపా హరిరాజస్య కింకరాః సముపస్థితాః.

అ. ప్ర. సముపస్థితాః=సమీపించి ఉన్న, హరిరాజస్య=సుగ్రీవునియొక్క, కింకరాః=కింకరులైన, శతశః= వందలకొలది, అథ=మరియు, సహస్రశః=వేలకొలది, యూథపాః=సేనానాయకులు, వృక్షాన్=వృక్షములను, ఉద్యమ్య=ఎత్తి, సహసా= వెంటనే, లఙ్కారోహణతత్పరాః=లంకను ఎక్కుట యందు ఆసక్తి గలవారై, యమ్= ఎవనిని, పృష్ఠతః=వెనుక, అనుగచ్ఛన్తి=అనుసరించుచున్నారో.

తా. సుగ్రీవుని కింకరులై, ఆతని ఆజ్ఞప్రకారము వచ్చిన వందలకొలది, వేలకొలది యూథనాయకులు లంకను ఆక్రమించవలె నను ఉత్సాహముతో వృక్షములను ఎత్తి ఈతని వెనుకనే వచ్చుచున్నారు. 4

మూ. నీలానివ మహామేఘాంస్తిష్ఠతో యాంస్తు పశ్యసి, 5
అసితాఞ్జనసంకాశాన్ యుద్ధే సత్యపరాక్రమాన్,
అసంఖ్యేయాననిర్దేశ్యాన్పరం పారమివోదధేః. 6
పర్వతేషు చ యే కేచిద్విషయేషు నదీషు చ,
ఏతే త్వామభివర్తన్తే రాజన్నృక్షాః సుదారుణాః. 7

అ. ప్ర. రాజన్=రాజా ! నీలాన్=నల్లని, మహామేఘానివ=గొప్ప మేఘములు వలె, తిష్ఠతః=ఉన్నవారు, అసితాఞ్జనసంకాశాన్=నల్లని కాటుకతో సమానులు, యుద్ధే=యుద్ధమునందు, సత్యపరాక్రమాన్=సత్యమైన పరాక్రమము గలవారు, అసంఖ్యేయాన్=లెక్కింప శక్యముకాని వారు, ఉదధేః=సముద్రముయొక్క, పరమ్=మరియొక, పారమివ=తీరమువలె, అనిర్దేశ్యాన్=స్పష్టముగా చూపశక్యము కాని వారు అయిన, యాన్ తు= ఎవరిని, పశ్యసి=చూచుచున్నావో, యే కేచిత్=ఏ కొందరు, పర్వతేషు=పర్వతములయందు, విషయేషు=దేశములయందు, నదీషు చ=నదులయందు నివసించుచుందురో, ఏతే=ఈ, సుదారుణాః=చాలా భయంకరులైన, ఋక్షాః=భల్లూకములు, త్వామ్=నిన్ను గూర్చి, అభివర్తన్తే=ఎదురుగా వచ్చుచున్నారు.

తా. రాజా ! నల్లని పెద్ద మేఘముల వలె, నల్లని కాటుకవలె కనబడుచున్న వాళ్లు భల్లూకములు. వీళ్లు యుద్ధమునందు సత్యమైన పరాక్రమముగలవారు. లెక్కింపశక్యము కానివారు. మరియొక సముద్రతీరము వలె ఇందరు అని చూప శక్యము కానివారు. వీరిలో కొందరు పర్వతములమీదా, కొందరు సమతలపు దేశాలలోను, మరికొందరు నదులలోను నివసించుచుందురు. చాల

మూ. ఏషాం మధ్యే స్థితో రాజన్ భీమాక్షో భీమదర్శనః,
పర్జన్య ఇవ జీమూతైః సమన్తాత్పరివారితః. 8
ఋక్షవన్తం గిరిశ్రేష్ఠమధ్యాస్తే నర్మదాం పిబన్,
సర్వర్క్షాణామధిపతిర్ధూమ్రో నామైష యూథపః. 9

ప్ర. అ. రాజన్=రాజా ! ఏషామ్=వీళ్లయొక్క, మధ్యే=మధ్యయందు, స్థితః=ఉన్నవాడు, భీమాక్షః=భయంకరములైన నేత్రములు గలవాడు, భయదర్శనః=భయంకరమైన దర్శనము గలవాడు, జీమూతైః=మేఘములచేత, పర్జన్యః ఇవ=పర్జన్యుడు (వర్షాధిష్ఠానదేవత) వలె, సమన్తాత్=అంతటా, పరివారితః= చుట్టబడినవాడు అయిన, ఏషః=ఇతడు, సర్వర్క్షాణామ్=సకలభల్లూకములకు, అధిపతిః=ప్రభువైన, ధూమ్రః నామ=ధూమ్రు డను పేరు గల, యూథపః=సేనా నాయకుడు, నర్మదామ్=నర్మదను, పిబన్=త్రాగుచు, గిరిశ్రేష్ఠమ్= పర్వతశ్రేష్ఠమైన, ఋక్షవన్తమ్=ఋక్షవత్పర్వతమును, అధ్యాస్తే=అధిష్ఠించి ఉండును.

తా. మహారాజా ! వీళ్లమధ్యలో భయంకరమైన నేత్రములతో, చూచువారికి భయము కలిగించుచు చుట్టూ నల్లని మేఘము లున్న పర్జన్యుడు వలె ఉన్నవాడు, ధూమ్రు డను పేరు గల సకలభల్లూకములకు ప్రభువైన సేనానాయకుడు. ఇతడు నర్మదాజలముమ త్రాగుచు పర్వతశ్రేష్ఠమైన ఋక్షవంతముమీద ఉండును. 8,9

మూ. యవీయానస్య తు భ్రాతా పశ్యైనం పర్వతోపమమ్,
భ్రాత్రా సమానో రూపేణ విశిష్టశ్చ పరాక్రమే. 10
స ఏష జామ్బవాన్నామ మహాయూథపయూథపః,
ప్రక్రాన్తో గురువర్తీ చ సంప్రహారేష్వమర్షణః. 11

ప్ర. అ. పర్వతోపమమ్=పర్వతముతో సమానుడైన, ఏనమ్=వీనిని, పశ్య=చూడుము; ఇతడు, అస్య=వీనియొక్క, యవీయాన్=చిన్నవాడైన, భ్రాతా=సోదరుడు, రూపేణ=రూపముచేత, భ్రాత్రా=సోదరునితో, సమానః=సమానుడు. పరాక్రమే=పరాక్రమమునందు, విశిష్టః=అధికుడు, స ఏషః=అట్టి ఇతడు, మహాయూథపయూథపః=మహాయూథనాయకుల యూథమునకు నాయకుడు; జామ్బవాన్నామ=జాంబవంతు డను పేరు గలవాడు. ప్రక్రాన్తః=పరాక్రమించువాడు. గురువర్తీ చ=పెద్దలను అనుసరించువాడు, సంప్రహారేషు=యుద్ధములయందు, అమర్షణః=శత్రువులను సహించనివాడు.

తా. పర్వతముతో సమానుడైన అతనిని చూడుము. అతడు ధూమ్రుని తమ్ముడు. రూపమునందు సోదరునితో సమానుడు. కాని పరాక్రమమునందు

ఇతని పేరు జాంబవంతుడు. ఇతడు పరాక్రమవంతుడు. పెద్దల విషయమున వినయము గలవాడు. యుద్ధములో ఎదుటివారిని సహించడు. 10, 11

మూ. ఏతేన సాహ్యం తు మహత్ కృతం శక్రస్య ధీమతా,
దేవాసురే జామ్బవతా లబ్ధాశ్చ బహవో వరాః. 12

ప్ర. అ. ధీమతా=బుద్ధిమంతుడైన, ఏతేన=ఈ, జామ్బవతా=జాంబవంతుని చేత, దేవాసురే=దేవాసుర యుద్ధమునందు, శక్రస్య=దేవేంద్రునకు, మహత్=గొప్ప, సాహ్యమ్=సాహాయ్యము, కృతమ్=చేయబడినది. బహవః=అనేకమైన, వరాశ్చ=వరములు కూడ, లబ్ధాః=పొందబడినవి.

తా. ధీమంతుడైన ఈ జాంబవంతుడు దేవాసురయుద్ధమునందు దేవేంద్రునకు గొప్ప సాహాయ్యము చేసి అనేకవరములు కూడ పొందినాడు.12

మూ. ఆరుహ్య పర్వతాగ్రేభ్యో మహాభ్రవిపులాః శిలాః,
ముఞ్చన్తి విపులాకారా న మృత్యోరుద్విజన్తి చ. 13
రాక్షసానాం చ సదృశాః పిశాచానాం చ రోమశాః,
ఏతస్య సైన్యా బహవో విచరన్త్యమితౌజసః. 14

ప్ర. అ. రాక్షసానామ్=రాక్షసులకు, పిశాచానాం చ=పిశాచములకు, సదృశాః=సమానమైన, రోమశాః= రోమములతో నిండిన, అమితౌజసః=అనంతమైన తేజస్సు గల, బహవః=అనేకులైన, ఏతస్య=ఇతనియొక్క, విపులాకారాః=పెద్ద ఆకారములు గల, సైన్యాః=సైన్యమునకు సంబంధించిన యోధులు, ఆరుహ్య=ఎక్కి, పర్వతాగ్రేభ్యః= పర్వతముల పైభాగములనుండి, మహాభ్రవిపులాః=పెద్దమేఘముల వలె విశాలములైన, శిలాః=శిలలను, ముఞ్చన్తి=విడచుచుందురు. మృత్యోః=మృత్యువునుండి, న ఉద్విజన్తి=భయపడరు. విచరన్తి=సంచరించుచుందురు.

తా. పెద్ద శరీరములు గలవారు, రాక్షసులతోను, పిశాచములతోను సమానులు, రోమములతో నిండినవారు, గొప్ప తేజస్సు గలవారు అయిన ఈతని సైనికులు సంచరించుచు పర్వతములపైకి ఎక్కి అక్కడినుండి పెద్ద మేఘములవంటి శిలలను క్రిందికి త్రోయుచుందురు. మృత్యువుకు భయపడరు.

మూ. యమేనమభిసంరబ్ధం ప్లవమానమివ స్థితమ్,
ప్రేక్షన్తే వానరాః సర్వే స్థితం యూథపయూథపమ్. 15
ఏష రాజన్ సహస్రాక్షం పర్యుపాస్తే హరీశ్వరః,
బలేన బలసంయుక్తో దమ్భో నామైష యూథపః. 16

ప్ర. అ. రాజన్=రాజా ! సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు,

వలె, స్థితమ్=ఉన్నవాడు, యూథపయూథపమ్=యూథనాయకుల యూథమునకు నాయకుడుగా, స్థితమ్=ఉన్నవాడు అయిన, యమ్=ఏ, ఏనమ్=వీనిని, ప్రేక్షన్తే=చూచుచున్నారో, బలసంయుక్తః=సేనతో కూడిన, ఏషః=ఈ, హరీశ్వరః=వానరనాయకుడు, బలేన=బలముచేత, సహస్రాక్షమ్=ఇంద్రుని, పర్యుపాస్తే=సేవించుచుండును. ఏషః=ఇతడు, దమ్భో నామ=దంభుడను, యూథపః=సేనానాయకుడు.

తా. మహారాజా ! అక్కడ ఎక్కువ కోపముతోను తొందరతోను ఎగురుచున్నట్లుగా ఆ వానరనాయకుణ్ణి వానరులందరూ చూచుచున్నారు. అతడు యూథనాయకుల యూథమునకు నాయకుడైన దంభు డను సేనానాయకుడు. సైన్యముతో కూడిన ఇతడు బలముచేత దేవేంద్రునికి కూడ సాహాయ్యము చేయుచుండును. 15, 16

మూ. యః స్థితం యోజనే శైలం గచ్ఛన్ పార్శ్వేన సేవతే,
ఊర్ధ్వం తథైవ కాయేన గతః ప్రాప్నోతి యోజనమ్. 17
యస్మాత్తు పరమం రూపం చతుష్పాత్సు న విద్యతే,
శ్రుతః సంనాదనో నామ వానరాణాం పితామహః. 18
యేన యుద్ధం పురా దత్తం రణే శక్రస్య ధీమతా,
పరాజయశ్చ న ప్రాప్తః సోఽయం యూథపయూథపః. 19

ప్ర. అ. యః=ఎవడు, యోజనే=యోజనము దూరమునందు, స్థితమ్=ఉన్న, శైలమ్=పర్వతమును, పార్శ్వేన=పార్శ్వముచేత, సేవతే=సేవించుచున్నాడో, తథైవ=మరియు, కాయేన=దేహముచేత, ఊర్ధ్వమ్=పైవైపు, గతః=వెళ్లినవాడై, యోజనమ్=యోజనమును, ప్రాప్నోతి=పొందుచున్నాడో, యస్మాత్=ఎవనికంటె, పరమమ్=పెద్దదైన, రూపమ్=రూపము, చతుష్పాత్సు=నాలుగుకాళ్ల జంతువులయందు, న విద్యతే=లేదో, ధీమతా=బుద్ధిమంతుడైన, యేన=ఎవనిచేత, పురా=పూర్వము, రణే=యుద్ధరంగమునందు, శక్రస్య=దేవేంద్రునకు, యుద్ధమ్=యుద్ధము, దత్తమ్=ఇవ్వబడినదో, పరాజయః=పరాజయము, న ప్రాప్తః=పొందబడలేదో, సః=అట్టి, అయమ్=ఇతడు, యూథపః=యూథనాయకుల యూథమునకు నాయకుడు, వానరాణామ్=వానరులయొక్క, పితామహః=పితామహుడు అయిన, సంనాదనో నామ=సంనాదనుడు అను పేరు గల, శ్రుతః=ప్రసిద్ధుడైన వానరుడు.

తా. యోజనము దూరములో ఉన్న ఆ పర్వతమునకు పార్శ్వభాగముచేత ఆనుకొని యోజనము ఎత్తైన దేహముతో ఉన్నవాడు వానరుల పితామహుడైన సంనాదను డను యూథనాయకుల యూథమునకు నాయకుడు. చతుష్పాదజంతువులలో ఇతని దేహమునకు మించిన దేహము దేనికీ ఉండదు. ధీమంతుడైన ఇతడు పూర్వము రణరంగములో దేవేంద్రునితో కూడ యుద్ధము

చేసి పరాజయమును పొందలేదు. 17 - 19

మూ. యస్య విక్రమమాణస్య శక్రస్యేవ పరాక్రమః,
ఏష గన్ధర్వకన్యాయాముత్పన్నః కృష్ణవర్త్మనా, 20
తత్ర దేవాసురే యుద్ధే సాహ్యార్థం త్రిదివౌకసామ్.

ప్ర. అ. విక్రమమాణస్య=పరాక్రమించుచున్న, యస్య=ఎవనియొక్క, పరాక్రమః=పరాక్రమము, శక్రస్యేవ=ఇంద్రుని పరాక్రమము వంటిదో, ఏషః=ఈ సంనాదనుడు, గన్ధర్వకన్యాయామ్=గంధర్వకన్యయందు, కృష్ణవర్త్మనా=అగ్నిచేత, తదా=అప్పుడు, దేవాసురే యుద్ధే=దేవాసురయుద్ధమునందు, త్రిదివౌకసామ్=దేవతలయొక్క, సాహ్యార్థమ్=సాహాయ్యము కొరకు, ఉత్పన్నః=పుట్టినాడు.

తా. పరాక్రమించుచున్న ఇతని పరాక్రమము దేవేంద్రుని పరాక్రమము వంటిది. ఇతడు గంధర్వకన్యయందు అగ్నివలన పుట్టినాడు.

మూ. యత్ర వైశ్రవణో రాజా జమ్బూముపనిషేవతే, 21
యో రాజా పర్వతేన్ద్రాణాం బహుకింనరసేవినామ్,
విహారసుఖదో నిత్యం భ్రాతుస్తే రాక్షసాధిప. 22
తత్రైష రమతే శ్రీమాన్ బలవాన్వానరోత్తమః,
యుద్ధేష్వకత్థనో నిత్యం క్రథనో నామ యూథపః. 23

ప్ర. అ. రాక్షసాధిప=రాక్షసరాజా ! వైశ్రవణః=విశ్రవసుని కుమారుడైన, రాజా=కుబేరుడు, యత్ర=ఏ పర్వతమునందు, జమ్బూమ్=జంబూవృక్షమును, ఉపనిషేవతే=సేవించునో, యః=ఏ పర్వతము, బహుకింనరసేవినామ్=అనేకులైన కింనరులను సేవించు, పర్వతేన్ద్రాణామ్=పర్వతశ్రేష్ఠములయొక్క, రాజా=రాజో, తే భ్రాతుః=నీ సోదరునకు, నిత్యమ్=ఎల్లప్పుడూ, విహారసుఖదః=విహరించు సుఖమును ఇచ్చునదో, తత్ర=ఆ పర్వతముమీద, శ్రీమాన్=శ్రీమంతుడు, బలవాన్=బలవంతుడు, వానరోత్తమః=వానరశ్రేష్ఠుడు, యుద్ధేషు=యుద్ధములయందు, అకత్థనః=బడాయి చెప్పుకొనని వాడు అయిన, ఏషః=ఈ, క్రథనో నామ=క్రథను డను పేరు గల, యూథపః=యూథనాయకుడు, నిత్యమ్=నిత్యము, రమతే=క్రీడించును.

తా. రాక్షసరాజా ! శ్రీమంతుడు, బలవంతుడు, యుద్ధములలో బడాయిని చెప్పుకొననివాడు, వానరశ్రేష్ఠుడు అయిన క్రథను డను పేరు గల ఈ యూథనాయకుడు, ఏ పర్వతముమీద కుబేరుడు జంబూవృక్షమును చేరి విహరించుచుండునో, ఏది అనేక కింనరులకు నివాసస్థానములైన పర్వతరాజులకు రాజో, ఏది నీ సోదరుడైన కుబేరునకు విహారసుఖము నిచ్చునో ఆ శైలపర్వతముమీద నిత్యము విహరించుచుండును. 21-23

మూ. వృతః కోటిసహస్రేణ హరీణాం సమవస్థితః,
ఏషైవాశంసతే లఙ్కాం స్వేనానీకేన మర్దితుమ్. 24

ప్ర. అ. హరీణామ్=వానరులయొక్క, కోటిసహస్రేణ=వేయి కోట్లచేత, వృతః=కూడినవాడై, స్థితః=ఉన్న, ఏషైవ= ఇతడే, స్వేన=తనసంబంధమైన, అనీకేన=సేనచేత, లఙ్కామ్=లంకను, మర్దితుమ్=మర్దించుటకు, ఆశంసతే=కోరుచున్నాడు.

తా. వెయ్యి కోట్ల వానరులతో కూడి నిలచి ఉన్న ఈతడే తన సైన్యముచేత లంకను మర్దించవలె నని కోరుచున్నాడు. 24

మూ. యో గఙ్గామనుపర్యేతి త్రాసయన్ గజయూథపాన్,
హస్తినాం వానరాణాం చ పూర్వవైరమనుస్మరన్. 25
ఏష యూథపతిర్నేతా గర్జన్ గిరిగుహాశయః,
గజాన్ రోధయతే వన్యానారుజంశ్చ మహీరుహాన్. 26

ప్ర. అ. హస్తినామ్=ఏనుగులయొక్క, వానరాణాం చ=వానరులయొక్క, పూర్వవైరమ్=వెనుకటి వైరమును, అనుస్మరన్=స్మరించుచు, యః=ఎవడు, గజయూథపాన్=గజయూథనాయకులను, త్రాసయన్=భయపెట్టుచు, గఙ్గామ్=గంగను, అనుపర్యేతి=అనుసరించి సంచరించుచుండునో, యూథపతిః=యూథములకు ప్రభువు, నేతా= నాయకుడు, గర్జన్=గర్జించుచున్నవాడు అయిన, ఏషః=ఈ ప్రమాథి, గిరిగుహాశయః=పర్వతగుహయందున్నవాడై, మహీరుహాన్=వృక్షములను, ఆరుజంశ్చ=పీడించుచు, వన్యాన్=వనమునకు సంబంధించిన, గజాన్=ఏనుగులను, రోధయతే=అడ్డుకొనుచుండెను.

తా. వానరయూథములకు ప్రభువు, నాయకుడూ, అయిన గర్జించుచున్న ఈ ప్రమాథి ఏనుగులకు వానరులకు మధ్య ఉన్న పూర్వవైరమును స్మరించుచు గజయూథనాయకులను భయపెట్టుచు గంగాప్రాంతమునందు నివసించుచుండెను. పర్వతగుహలలో నివసించుచు, వృక్షములను పీడించుచు వనగజములను అడ్డుకొనుచుండెను. 25, 26

మూ. హరీణాం వాహినీముఖ్యో నదీం హైమవతీమను,
ఉశీరబీజమాశ్రిత్య మన్దరం పర్వతోత్తమమ్, 27
రమతే వానరశ్రేష్ఠో దివి శక్ర ఇవ స్వయమ్.

ప్ర. అ. హరీణామ్=వానరులయొక్క, వాహినీముఖ్యః=సేనకు ముఖ్యుడైన, వానరశ్రేష్ఠః=ఈ వానరశ్రేష్ఠుడు, హైమవతీమ్=హిమవత్పర్వతమునకు సంబంధిం

చిన, నదీమ్ అను=గంగానదిని అనుసరించి, ఉశీరబీజమ్= ఉశీరబీజపర్వతమును, పర్వతోత్తమమ్=పర్వతములలో ఉత్తమమైన, మన్దరమ్=మందరమును, ఆశ్రిత్య=ఆశ్రయించి, దివి=స్వర్గమునందు, స్వయమ్=స్వయముగా, శక్రః ఇవ=దేవేంద్రుడు వలె, రమతే=ఆనందించుచుండును.

తా. వానరసేనావాయకుడైన ఈ వానరశ్రేష్ఠుడు గంగానదీప్రాంతము నందు ఉశీరబీజపర్వతమును, పర్వతశ్రేష్ఠమైన మందరపర్వతమును ఆశ్రయించి సాక్షాత్తు స్వర్గములో దేవేంద్రుడు వలె ఆనందముతో నివసించుచుండును.27

మూ. ఏవం శతపహస్రాణాం పహస్రమభివర్తతే, 28
వీర్యవిక్రమదృప్తావాం వర్ధతాం బాహుశాలివామ్.

ప్ర. అ. వీర్యవిక్రమదృప్తానామ్=బలముచేత, పరాక్రమముచేత గర్వించిన, నర్దతామ్=గర్జించుచున్న, బాహుశాలినామ్=బాహువులతో ప్రకాశించుచున్న, శతస హస్రాణామ్=లక్షమంది వానరులయొక్క, సహస్రమ్=సహస్రము, ఏనమ్=వీనిని, అభివర్తతే=అనుసరించి ఉన్నది.

తా. శక్తిచేత పరాక్రమముచేత గర్వించినవారు, బాహుబలము గలవారు, గర్జించుచున్నవారు అయిన వేయిలక్షలమంది వానరులు ఈతని వెంట ఉన్నారు.

మూ. ప ఏష నేతా చైతేషాం వావరాణాం మహాత్మవామ్, 29
ప ఏష దుర్ధరో రాజవ్ ప్రమాథీ వామ యూథపః.

ప్ర. అ. సః ఏషః=అట్టి ఇతడు, ఏతేషామ్=ఈ, మహాత్మనామ్=మహాత్ములైన, వానరాణామ్=వానరులయొక్క, నేతా=నాయకుడు. రాజన్=రాజా, సః ఏషః=అట్టి ఇతడు, దుర్ధరః=ఎదిరింప శక్యము కాని, ప్రమాథీ నామ= ప్రమాథి అను పేరు గల, యూథపః=యూథనాయకుడు.

తా. మహారాజా ! ఇతడు మహాత్ములైన వానరులకు నాయకుడు, ఎదిరింప శక్యము కానివాడు అయిన ప్రమాథి అను యూథనాయకుడు. 29

మూ. వాతేవేవోద్ధతం మేఘం యమేవమమపశ్యసి, 30
అనీకమపి పంరబ్ధం వావరాణాం తరస్వివామ్,

ఉద్ధూతమరుణాభాపం పవవేవ పమన్తతః. 31
వివర్తమావం బహుశో యత్ర తద్బహులం రజః.

ప్ర. అ. వాతేన=గాలిచేత, ఉద్ధతమ్=ఎగురగొట్టబడిన, మేఘమివ= మేఘమును వలె, యమ్=ఏ, ఏనమ్=వీనిని, సమనుపశ్యసి=చూచుచున్నావో

(అతడే ప్రమాథి). యత్ర=ఎక్కడ, పవనేన=వాయువుచేత, సమన్తతః=అంతటా, ఉద్ధూతమ్=ఎగురగొట్టబడిన, అరుణాభాసమ్=ఎఱ్ఱని కాంతి గల, బహుశః=అనేకవిధములు, వివర్తమానమ్= తిరుగుచున్న, బహులమ్=అధికమైన, రజః=పరాగమున్నదో, (అక్కడ) తరస్వినామ్=వేగవంతులైన, వానరాణామ్= వానరులయొక్క, సంరబ్ధమ్=తొందరగల, అనీకమపి=సైన్యము కూడ ఉన్నది. (అది ఈ ప్రమాథి సైన్యమే).

తా. గాలికి ఎగురుచున్న మేఘము వలె కనబడుచున్న అతడే ప్రమాథి. ఆ ప్రాంతమునందు గాలిచేత ఎగురగొట్టబడి అంతటా వ్యాపించిన ఎఱ్ఱని అధికమైన పరాగము అనేకవిధములుగా తిరుగుచున్నది. అక్కడ ఉన్న బలశాలులైన వానరుల విజృంభించుచున్న సైన్యము ఈ ప్రమాథిసైన్యమే.30, 31

మూ. ఏతేఽసితముఖా ఘోరా గోలాఙ్గూలా మహాబలాః, 32
శతం శతసహస్రాణి దృష్ట్వా వై సేతుబన్ధనమ్,
గోలాఙ్గూలం మహారాజ గవాక్షం నామ యూథపమ్, 33
పరివార్యాభినర్దన్తే లఙ్కాం మర్దితుమోజసా.

ప్ర. అ. మహారాజ=మహారాజా ! అసితముఖాః=నల్లని ముఖములు గల, ఘోరాః=భయంకరులైన, మహాబలాః=గొప్ప బలము గల, శతమ్=నూరు, శతసహస్రాణి=లక్షల, గోలాఙ్గూలాః=గోలాంగూలములు (కొండముచ్చులు), సేతుబన్ధనమ్=సేతుబంధనమును, దృష్ట్వా=చూచి (సేతువును దాటివచ్చి), యూథపమ్=యూథనాయకుడైన, గవాక్షం నామ=గవాక్షుడు అను పేరు గల, గోలాఙ్గూలమ్=గోలాంగూలుని, పరివార్య=చుట్టుకొని, ఓజసా=తేజస్సుచేత, లఙ్కామ్=లంకను, మర్దితుమ్=మర్దించుటకు, అభినర్దన్తే=ధ్వనిచేయుచున్నారు.

తా. మహారాజా ! నల్లని ముఖములు గల భయంకరులైన వందలక్షలమంది గోలాంగూలులు సేతువును దాటి వచ్చి తమ యూథములకు నాయకుడైన గవాక్షు డను గోలాంగూలుని చుట్టూ నిలచి, బలముతో లంకను మర్దించుటకై సింహనాదము చేయుచున్నారు. 32, 33

మూ. భ్రమరాచరితా యత్ర సర్వకాలఫలద్రుమాః, 34
యం సూర్యస్తుల్యవర్ణాభమనుపర్యేతి పర్వతమ్,
యస్య భాసా సదా భాన్తి తద్వర్ణా మృగపక్షిణః. 35
యస్య ప్రస్థం మహాత్మానో న త్యజన్తి మహర్షయః,
సర్వకామఫలా వృక్షాః సర్వే ఫలసమన్వితాః. 36
మధూని చ మహార్హాణి యస్మిన్ పర్వతసత్తమే,

తత్రైష రమతే రాజన్ రమ్యే కాఞ్చనపర్వతే, 37
ముఖ్యో వానరముఖ్యానాం కేసరీ నామ యూథపః.

ప్ర. అ. రాజన్=మహారాజా ! యత్ర=దేనియందు, సర్వకాలఫలద్రుమాః= సర్వకాలములయందు ఫలముల నిచ్చు వృక్షములు, భ్రమరారచితాః=తుమ్మెదలచేత వ్యాప్తములైనవో, తుల్యవర్ణాభమ్=తనతో సమానమైన వర్ణమూ కాంతీ గల, యమ్=దేనిని, సూర్యః=సూర్యుడు, అనుపర్యేతి=ప్రదక్షిణము చేయునో, యస్య=దేనియొక్క, భాసా=కాంతిచేత, మృగపక్షిణః=మృగములు పక్షులు, సదా=ఎల్లప్పుడు, తద్వర్ణాః=దాని వర్ణము గలవై, భాన్తి=ప్రకాశించుచున్నవో, మహాత్మానః=మహాత్ములైన, మహర్షయః=మహర్షులు, యస్య=దేనియొక్క, ప్రస్థమ్=చరియను, న త్యజన్తి=విడువరో, సర్వే=సమస్తమైన, సర్వకామఫలాః=సమస్తకామములను ఇచ్చు, వృక్షాః=వృక్షములు, ఫలసమన్వితాః=ఫలములతో కూడి ఉందునో, యస్మిన్=ఏ, పర్వతసత్తమే=పర్వతశ్రేష్ఠమునందు, మధూని=మధువులు, మహార్హాణి=చాల శ్రేష్ఠమైనవో, తత్ర=అట్టి, రమ్యే=రమ్యమైన, కాఞ్చనపర్వతే=మేరుపర్వతమునందు, వానరముఖ్యానామ్=వానరనాయకులలో, ముఖ్యః=ముఖ్యుడైన, ఏషః=ఈ, కేసరీ నామ=కేసరి అను పేరు గల, యూథపః=సేనానాయకుడు, రమతే=విహరించుచుందును.

తా. మహారాజా! వానరనాయకులలో ముఖ్యుడైన, కేసరి అను ఈ వానరసేనానాయకుడు, ఏ పర్వతము మీద ఉన్న, అన్ని కాలములయందు ఫలముల నిచ్చే వృక్షములు తుమ్మెదలతో నిండి ఉందునో, సూర్యుడు తన వంటి వర్ణమూ, కాంతీ గల దేనికి ప్రదక్షిణము చేయుచుండునో, దేని కాంతిచేత అక్కడనున్న మృగములు పక్షులు ఎల్లప్పుడు బంగారు కాంతితో ప్రకాశించుచుండునో, మహాత్ములైన మహర్షులు దేని చరియలను విడువరో, దేని మీద అన్ని కోరికలను తీర్చు వృక్షములన్నీ ఫలములతో నిండి ఉందునో, ఏ పర్వతశ్రేష్ఠమునందు మధువులు చాల శ్రేష్ఠమైనవో, అట్టి రమ్యమైన మేరుపర్వతము మీద నివసించును. 34 - 37

మూ. షష్టిర్గిరిసహస్రాణి రమ్యాః కాఞ్చనపర్వతాః. 38
తేషాం మధ్యే గిరివరస్త్వమివానఘ రక్షసామ్,
తత్రైతే కపిలాః శ్వేతాస్తామ్రాస్యా మధుపిఙ్గలాః. 39
నివసన్త్యన్తిమగిరౌ తీక్ష్ణదంష్ట్రా నఖాయుధాః,
సింహా ఇవ చతుర్దంష్ట్రా వ్యాఘ్రా ఇవ దురాసదాః. 40
సర్వే వైశ్వానరసమా జ్వలదాశీవిషోపమాః,
సుదీర్ఘాఞ్చితలాఙ్గూలా మత్తమాతఙ్గసన్నిభాః. 41

వృత్తపిఙ్గలనేత్రా హి మహాభీమగతిస్వనాః, 42
మర్దయన్తీవ తే సర్వే తస్థుర్లఙ్కాం సమీక్ష్య తే.

ప్ర.అ. అనఘ=దోషములు లేని మహారాజా ! రమ్యాః=రమ్యములైన, కాఞ్చనపర్వతాః=బంగారు పర్వతములైన, షష్టిః=అరువది, గిరిసహస్రాణి=వెయ్యి గిరులు ఉన్నవి. రక్షసామ్=రాక్షసుల మధ్యయందు, త్వమివ=నీవు వలె, తేషామ్=ఆ పర్వతముల, మధ్యే=మధ్యయందు, గిరవరః=పర్వతశ్రేష్ఠ మున్నది. తత్ర=దాని యందు, తత్ర=అక్కడ, అన్తిమగిరౌ=చివరి పర్వతమునందు, కపిలాః=కపిలవర్ణము గలవారు, శ్వేతాః= తెల్లనివాళ్లు, తామ్రాస్యాః=ఎఱ్ఱని ముఖములు గలవాళ్లు, మధుపిఙ్గలాః=తేనె వలె పింగళవర్ణము గలవారు, తీక్ష్ణదంష్ట్రాః=తీక్ష్ణమైన కోరలు గలవారు, నఖాయుధాః=గోళ్లు ఆయుధములుగా గలవారు, సింహా ఇవ=సింహ ముల వలె, చతుర్దంష్ట్రాః=నాలుగు కోరలు గలవారు, వ్యాఘ్రాః ఇవ=పెద్దపులుల వలె, దురాసదాః=సమీపింప శక్యము కానివారు, సర్వే=అందరూ, వైశ్వానర సమాః=అగ్నితో సమానులు, జ్వలదాశీవిషోపమాః=ప్రజ్వలించుచున్న సర్పములతో సమానులు, సుదీర్ఘాఞ్చితలాఙ్గూలాః=బాగా పొడవైన అందమైన తోకలు గలవారు, మత్తమాతఙ్గసన్నిభాః=మదించిన ఏనుగులతో సమానులు, మహాపర్వతసంకాశాః= మహాపర్వతములతో సమానులు, మహాజీమూతనిఃస్వనాః=గొప్ప మేఘములవంటి ధ్వని గలవారు, వృత్తపిఙ్గలనేత్రాః=గుండ్రని, పచ్చని నేత్రములు గలవారు, మహాభీమగతిస్వనాః=చాల భయంకరమైన గమనము, ధ్వని గలవారు అయిన, ఏతే=ఈ వానరులు, నివసన్తి=నివసించుచున్నారు. సర్వే=అందరు, తస్థుః=ఇక్కడ నిలబడి ఉన్నారు. తే=వారు, తే=నీయొక్క, లఙ్కామ్= లంకను, సమీక్ష్య=చూచి, మర్దయన్తీవ=మర్దించుచున్నట్లు ఉన్నారు.

తా. ఆ మేరుపర్వతప్రాంతమునందు అరువదివేల బంగారుపర్వతము లున్నవి. దోషరహితుడవైన ఓ ! మహారాజా ! వాటిమధ్య, రాక్షసులమధ్య నీవు వలె, ఒక పర్వతశ్రేష్ఠ మున్నది. చివరి పర్వతముమీద ఈ వానరులు నివసించుచుందురు. వీరిలో కొందరు నల్లగాను, కొందరు తెల్లగాను, ఎఱ్ఱని ముఖములతోను, తేనె రంగులోను ఉందురు. వీళ్లు తీక్ష్ణములైన కోరలు గలవారు; గోళ్లే వీళ్లకు ఆయుధములు. సింహముల వలె నాలుగేసి దంతములు గల వీళ్లు వ్యాఘ్రముల వలె సమీపింప శక్యము కానివారు. అందరు కూడ అగ్నితో సమానులు; ప్రజ్వలించుచున్న సర్పములతో సమానులు. మదించిన ఏనుగులతో సమానులైన వీరి తోకలు చాల దీర్ఘముగా, అందముగా ఉండును. పెద్ద పర్వతముల వంటి ఆకారములు గల ఈ వానరులు పెద్ద మేఘముల వలె గర్జించుచుందురు. వీళ్ల నేత్రములు గుండ్రముగా, పచ్చగా ఉండును. వీరి గమనము ధ్వనీ కూడ చాల భయంకరము. వీళు లంకాసమీపమునందు నిలిచి

చూపులతో నీ లంకాపట్టణమును మర్దించుచున్నారా అన్నట్లు ఉన్నారు. 38-42

మూ. ఏష చైషామధిపతిర్మధ్యే తిష్ఠతి వీర్యవాన్, 43
జయార్థీ నిత్యమాదిత్యముపతిష్ఠతి బుద్ధిమాన్,
నామ్నా పృథివ్యాం విఖ్యాతో రాజన్ శతబలీతి యః, 44
ఏషైవాశంసతే లజ్కాం స్వేనానీకేన మర్దితుమ్.

ప్ర.అ. రాజన్=రాజా ! యః=ఎవడు, నామ్నా=పేరుచేత, శతబలీతి=శతబలి అని, పృథివ్యామ్=భూమియందు, విఖ్యాతః=ప్రసిద్ధుడో, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, ఏషామ్=ఈ వానరులయొక్క, అధిపతిః=అధిపతియైన, ఏషః=ఇతడు, మధ్యే= మధ్యయందు, తిష్ఠతి=ఉన్నాడు. బుద్ధిమాన్=బుద్ధిమంతుడైన ఇతడు, జయార్థీ= జయమును కోరుచు, నిత్యమ్=ఎల్లప్పుడు, ఆదిత్యమ్=సూర్యుణ్ణి, ఉపతిష్ఠతే= సేవించుచుండును. ఏషైవ=ఇతడే, స్వేన=తన సంబంధమైన, అనీకేన=సేనచేత, లజ్కామ్= లంకను, మర్దితుమ్=మర్దించుటకు, ఆశంసతే=కోరుచున్నాడు.

తా. మహారాజా ! శతబలి అను పేరుతో భూమియందు ప్రసిద్ధుడు, వానరుల నాయకుడు, అయిన ఇతడు వీరి మధ్య నిలబడి ఉన్నాడు. ఇతడు జయమును సంపాదింప గోరుచు నిత్యము సూర్యుని పూజించుచుండును. ఈత డొక్కడే తన సైన్యముతో కలిసి వచ్చి లంకను మర్దించవలె నని అభిలషించుచున్నాడు. 43, 44

మూ. విక్రాన్తో బలవాన్ శూరః పౌరుషే స్వే వ్యవస్థితః, 45
రామప్రియార్థం ప్రాణానాం దయాం న కురుతే హరిః.

ప్ర. అ. విక్రాన్తః=పరాక్రమవంతుడు, బలవాన్=బలవంతుడు, శూరః=శూరుడు, స్వే=తన సంబంధమైన, పౌరుషే=పౌరుషమునందు, వ్యవస్థితః=నిలచినవాడు అయిన, హరిః=ఈ వానరుడు, రామప్రియార్థమ్=రామునకు ప్రియము చేయుటకు, ప్రాణానామ్=ప్రాణములయొక్క, దయామ్=దయను, న కురుతే=చేయడు.

తా. పరాక్రమవంతుడు, బలవంతుడు, శూరుడు, తన పురుషకారమునందే నమ్మకము గలవాడు అయిన ఈ శతబలి రామునకు ప్రియమును చేయుటకై తన ప్రాణములను కూడ లెక్కచేయడు. 45

మూ. గజో గవాక్షో గవయో నలో నీలశ్చ వానరః, 46
ఏకైకమేవ యోధానాం కోటిభిర్దశభిర్వృతః.

ప్ర.అ. గజః=గజుడు, గవాక్షః=గవాక్షుడు, గవయః=గవయుడు, నలః=

నలుడు, నీలః వానరశ్చ=నీలు డను వానరుడు, ఏకైకమేవ=ఒక్కొక్కరిచొప్పున, యోధానామ్=యోధులయొక్క, కోటిభిః=కోటులతో, వృతః=కూడినవాడు.

తా. గజుడు, గవాక్షుడు, గవయుడు, నలుడు, నీలుడు, ఒక్కొక్కడు క్రోట్లకొలది యోధులతో కూడి ఉన్నాడు. 46

మూ. తథాన్యే వానరశ్రేష్ఠా విన్ధ్యపర్వతవాసినః,
న శక్యన్తే బహుత్వాత్తు సంఖ్యాతుం లఘువిక్రమాః. 47

ప్ర.అ. తథా=మరియు, విన్ధ్యపర్వతవాసినః=వింధ్యపర్వతమునందు నివసించు, అన్యే= ఇతరులైన, లఘువిక్రమాః=శీఘ్రమైన విక్రమము గల, వానరశ్రేష్ఠాః=వానరశ్రేష్ఠులు, బహుత్వాత్=అధికసంఖ్య లగుటచేత, సంఖ్యాతుమ్=లెక్కపెట్టుటకు, న శక్యన్తే= శక్యమైనవారు కారు.

తా. శీఘ్రముగా పరాక్రమమును చూపగలిగిన వింధ్యపర్వతవాసులైన వానరులు ఇంకా ఎందరో ఉన్నారు. వాళ్లు చాలమంది ఉండుటచేత లెక్కపెట్టుటకు శక్యముకాదు. 47

మూ. సర్వే మహారాజ మహాప్రభావాః
సర్వే మహాశైలవికాశకాయాః,
సర్వే సమర్థాః పృథివీం క్షణేన
కర్తుం ప్రవిధ్వస్తవికీర్ణశైలామ్. 48

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే సప్తవింశః సర్గః.

ప్ర.అ. మహారాజ=ఓ! మహారాజా! సర్వే=అందరూ, మహాప్రభావాః=గొప్ప ప్రభావము కలవారు. సర్వే=అందరు, మహాశైలనికాశకాయాః=మహాపర్వతములతో సమానమైన దేహము గలవారు. సర్వే=అందరూ, క్షణేన=క్షణకాలముచేత, పృథివీమ్=భూమిని, ప్రవిధ్వస్తవికీర్ణశైలామ్=ధ్వంసము చేయబడిన ఇటు నటూ చిమ్మివేయబడిన పర్వతములు కలదానినిగా, కర్తుమ్=చేయుటకు, సమర్థాః=సమర్థులు.

తా. మహారాజా! ఈ వానరులలో అందరూ గొప్ప ప్రభావముగలవారే. అందరూ పెద్ద పర్వతములతో సమానమైన దేహములు గలవారే. క్షణకాలములో ఈ భూమిపై ఉన్న పర్వతముల నన్నింటిని ధ్వంసము చేసి చెల్లాచెదరు చేయుటకు అందరూ సమర్థులే. 48

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఇరువదిఏడవ సర్గ సమాప్తము.

అథ అష్టావింశః సర్గః

[సుగ్రీవుని మంత్రులు, మైందద్వివిదులు, హనుమంతుడు, రామలక్ష్మ ణులు, విభీషణుడు, సుగ్రీవుడు - వీరందరిని గూర్చి చెప్పి శుకుడు వానరసైన్యము సంఖ్యను చెప్పుట.]

మూ. సారణస్య వచః శ్రుత్వా రావణం రాక్షసాధిపమ్,
బలమాదిశ్య తత్సర్వం శుకో వాక్యమథాబ్రవీత్. 1

ప్ర. అ. అథ=అటు పిమ్మట, శుకః=శుకుడు, సారణస్య=సార ణునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, తత్=ఆ, సర్వమ్=సమస్తమైన, బలమ్=సేనను, ఆదిశ్య=చూపి, రాక్షసాధిపమ్=రాక్షసుల ప్రభువైన, రావణమ్=రావణుని గూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. సారణుడు తన మాటలు పూర్తి చేసిన పిమ్మట శుకుడు ఆ సమస్తసైన్యమును జూపుచు రాక్షసరాజైన రావణునితో ఇట్లు పలికెను. 1

మూ. స్థితాన్పశ్యసి యానేతాన్ మత్తానివ మహాద్విపాన్,
న్యగ్రోధానివ గాఙ్గేయాన్ సాలాన్ హైమవతానివ. 2
ఏతే దుష్ప్రసహా రాజన్ బలినః కామరూపిణః,
దైత్యదానవసంకాశా యుద్ధే దేవపరాక్రమాః. 3

ప్ర.అ. రాజన్=రాజా ! మత్తాన్=మదించిన, మహాద్విపానివ=గొప్ప ఏను గులను వలె, గాఙ్గేయాన్=గంగకు సంబంధించిన, న్యగ్రోధానివ=మఱ్ఱిచెట్లను వలె, హైమవతాన్=హిమవత్పర్వతమునకు సంబంధించిన, సాలానివ=సాలవృక్షములను వలె, స్థితాన్=నిలచి ఉన్న, యాన్=ఏ, ఏతాన్=వీళ్లను, పశ్యసి=చూచుచున్నావో, ఏతే=వీరు, దుష్ప్రసహాః=సహించ శక్యము కానివారు, బలినః=బలవంతులు, కామరూపిణః=కామరూపము గలవారు, దైత్యదానవసంకాశాః=దైత్యులతోను దాన వులతోను సమానులు. యుద్ధే=యుద్ధమువందు, దేవపరాక్రమాః= దేవతలవంటి పరాక్రమము కలవారు.

తా. మహారాజా ! మదించిన మహాగజముల వలె, గంగాతీరమునందున్న మఱ్ఱిచెట్ల వలె, హిమవత్పర్వతముమీద ఉన్న మద్దిచెట్ల వలె నిలచి మనకు కనబడుచున్న ఈ వానరు లందరూ ఎదిరింప శక్యము కానివారు. బలవంతులు. స్వేచ్ఛానుసారము రూపములు ధరించగలవారు. దైత్యులతోను, దానవులతోను సమానులు. యుద్ధములో దేవతలవంటి పరాక్రమము గలవారు. 2, 3

మూ. ఏషాం కోటిసహస్రాణి నవ పఞ్చ చ సప్త చ,
తథా శఙ్ఖసహస్రాణి తథా వృన్దశతాని చ. 4

ప్ర. అ. ఏషామ్=వీళ్ళయొక్క, నవ=తొమ్మిది, పఞ్చ చ=ఐదు, సప్త చ=ఏడు (ఇరువదియొక్క), కోటిసహస్రాణి=కోట్ల సహస్రములు, తథా=మరియు, శఙ్కుసహస్రాణి=శంకువుల సహస్రములు, తథా=మరియు, వృన్దశతాని చ=వృందముల శతములు ఉన్నవి.

తా. ఇరవైయొక్క కోట్ల మంది వానరులు, వెయ్యి శంకువుల వానరులు, నూరు వృందముల వానరులు ఉన్నారు. 4

మూ. ఏతే సుగ్రీవసచివాః కిష్కిన్ధానిలయాః సదా,
హరయో దేవగన్ధర్వైరుత్పన్నాః కామరూపిణః. 5

ప్ర. అ. దేవగన్ధర్వైః=దేవతలచేతను, గంధర్వుల చేతను, ఉత్పన్నాః=పుట్టిన, కామరూపిణః= కామరూపము గల, సుగ్రీవసచివాః=సుగ్రీవునకు సచివులైన, ఏతే=ఈ వానరులు, సదా=ఎల్లప్పుడూ, కిష్కిన్ధానిలయాః=కిష్కింధ నివాసముగా గలవారు.

తా. దేవతలకు గంధర్వులకూ పుట్టిన, స్వేచ్ఛానుసారముగా రూపములు ధరించగలిగిన, సుగ్రీవసచివులైన ఈ వానరులు ఎల్లప్పుడు కిష్కింధలో నివసించుచుందురు. 5

మూ. యౌ తౌ పశ్యసి తిష్ఠన్తౌ సమానౌ దేవరూపిణౌ,
మైన్దశ్చ ద్వివిదశ్చైవ తాభ్యాం నాస్తి సమో యుధి. 6

ప్ర. అ. తిష్ఠన్తౌ=నిలచి ఉన్న, దేవరూపిణౌ=దేవతలవంటి రూపము గల, సమానౌ=సమానులైన, యౌ=ఎవరిని, పశ్యసి=చూచుచున్నావో, తౌ=వారు, మైన్దశ్చ=మైందుడు, ద్వివిదశ్చైవ=ద్వివిదుడు. యుధి=యుద్ధమునందు, తాభ్యామ్=వారిద్దరితో, సమః=సమానమైనవాడు, నాస్తి=లేడు.

తా. దేవతలవంటి ఆకారము గల, ఒకరితో ఒకరికి చాలా పోలికలు ఉన్న ఇద్దరు అక్కడ నిలబడి యున్నారు కదా; వాళ్లు - మైందద్వివిదులు. యుద్ధములో వాళ్లతో సమానుడు లేడు. 6

మూ. బ్రహ్మణా సమనుజ్ఞాతావమృతప్రాశినావుభౌ,
ఆశంసేతే యథా లఙ్కామేతౌ మర్దితుమోజసా. 7

ప్ర. అ. బ్రహ్మణా=బ్రహ్మదేవునిచేత, సమనుజ్ఞాతౌ=అనుజ్ఞ ఇవ్వబడినవారై, అమృతప్రాశినౌ=అమృతమును భుజించిన, ఏతౌ=ఈ, ఉభౌ=ఇద్దరు, ఓజసా=తేజస్సుచేత, లఙ్కామ్=లంకను, మర్దితుమ్=మర్దించుటకు, ఆశంసేతే యథా=కోరుచున్నటువారు.

తా. బ్రహ్మదేవుని అనుమతిచేత అమృతమును త్రాగిన ఆ ఇద్దరూ తమ తేజస్సుచేత లంకను మర్దించుటకు ఉద్యుక్తులైనట్లు కనబడుచున్నారు. 7

మూ. యం తు పశ్యసి తిష్ఠన్తం ప్రభిన్నమివ కుఞ్జరమ్,
యో బలాత్ క్షోభయేత్ క్రుద్ధః సముద్రమపి వానరః. 8
ఏషోఽభిగన్తా లఙ్కాయా వైదేహ్యాస్తవ చ ప్రభో,
ఏనం పశ్య పురా దృష్టం వానరం పునరాగతమ్. 9

ప్ర. అ. ప్రభో=మహారాజా ! ప్రభిన్నమ్=మదము కారుచున్న, కుఞ్జరమ్ ఇవ=ఏనుగు వలె, తిష్ఠన్తమ్=నిలచి ఉన్న, యమ్=ఎవనిని, పశ్యసి=చూచుచున్నావో, క్రుద్ధః=కోపించిన, యః=ఏ, వానరః=వానరుడు, సముద్రమపి=సముద్రమును కూడ, క్షోభయేత్=క్షోభపెట్టునో, ఏషః=ఇతడు, లఙ్కాయాః=లంకకు, వైదేహ్యాః=సీతకు, తవ చ=నీకు, అభిగన్తా=సమీపమును పొందినవాడు. పురా=పూర్వము, దృష్టమ్=చూడబడిన, పునః=మరల, ఆగతమ్=వచ్చిన, ఏనమ్=వీనిని, పశ్య=చూడుము.

తా. మహారాజా ! మదోదకము స్రవించుచున్న ఏనుగు వలె ఏ వానరుడు అక్కడ నిలచి యున్నాడో, ఎవడు కోపించినచో సముద్రమును కూడ క్షోభింపచేయగలడో అతడు లంకకు వచ్చి, సీతను నిన్నూ కూడ చూచిన వానరుడు. పూర్వము చూచిన ఈ వానరుడే మరల వచ్చినాడు. 8, 9

మూ. జ్యేష్ఠః కేసరిణః పుత్రో వాతాత్మజ ఇతి శ్రుతః,
హనూమానితి విఖ్యాతో లఙ్ఘితో యేన సాగరః. 10

ప్ర. అ. యేన=ఎవనిచేత, సాగరః=సముద్రము, లఙ్ఘితః=దాటబడినదో, అట్టి ఇతడు, కేసరిణః=కేసరియొక్క, జ్యేష్ఠః=పెద్దవాడైన, పుత్రః=పుత్రుడు. వాతాత్మజః ఇతి=వాయుకుమారుడు అని, శ్రుతః=ప్రసిద్ధుడు. హనూమానితి=హనుమంతుడు అని, విఖ్యాతః=ప్రసిద్ధుడు.

తా. సముద్రమును లంఘించిన, హనుమంతు డను పేరు గల ఇతడు కేసరికి జ్యేష్ఠపుత్రుడు. వాయుపుత్రుడని ప్రసిద్ధి చెందినవాడు. 10

మూ. కామరూపో హరిశ్రేష్ఠో బలరూపసమన్వితః,
అనివార్యగతిశ్చైవ యథా సతతగః ప్రభుః. 11

ప్ర. అ. హరిశ్రేష్ఠః=వానరశ్రేష్ఠుడైన ఇతడు, కామరూపః=కామరూపము గలవాడు. బలరూపసమన్వితః=గొప్పబలముతోను మంచి ఆకారముతోను, కూడినవాడు. సతతగః=ఎల్లప్పుడు వడిచే, ప్రభుః యథా=దేవుడు వలె, (వాయుదేవుడు వలె), అనివార్యగతిశ్చైవ=నివారింప శక్యము కాని గమనము గలవాడు.

తా. కోరిన రూపము ధరించ గలిగిన ఈ వానరశ్రేష్ఠుడు గొప్ప బలము, ఆకారమూ గలవాడు. వాయువు వలె అడ్డులేని గమనము గలవాడు.11

మూ. ఉద్యన్తం భాస్కరం దృష్ట్వా బాలః కిల బుభుక్షితః,
త్రియోజనసహస్రం తు అధ్వానమవతీర్య హి. 12
ఆదిత్యమాహరిష్యామి న మే క్షుత్ప్రతియాస్యతి,
ఇతి నిశ్చిత్య మనసా పుప్లువే బలదర్పితః. 13

ప్ర.అ. బాలః=బాలుడుగా ఉన్న ఈ హనుమంతుడు, బుభుక్షితః=ఆకలి కొన్నవాడై, ఉద్యన్తమ్=ఉదయించుచున్న, భాస్కరమ్=సూర్యుణ్ణి, దృష్ట్వా=చూచి, త్రియోజనసహస్రమ్=మూడు వేల యోజనముల, అధ్వానమ్=మార్గమును, అవ తీర్య=దిగి (ఆకాశముపై ఎగిరి), మే=నాయొక్క, క్షుత్=ఆకలి, న ప్రతియా స్యతి=(ఫలాదులచేత) తగ్గదు. ఆదిత్యమ్=సూర్యుణ్ణి, ఆహరిష్యామి=గ్రహించెదను, ఇతి=అని, మనసా=మనస్సుచేత, నిశ్చిత్య=నిశ్చయించి, బలదర్పితః=బలముచేత గర్వించినవాడై, పుప్లువే కిల=ఎగిరెనట.

తా. బాలుడుగా ఉన్న ఈ హనుమంతుడు ఆకలిగొని "ఫలాదులచేత నా ఆకలి శాంతించదు, ఆహారముగా సూర్యుణ్ణి గ్రహించెదను" అని మనస్సులో నిర్ణయించుకొని ఆకాశముమీద మూడువేల యోజనములు ఎగిరి, బలముచేత దర్పితుడై సూర్యుని వైపు వెళ్లెనట. 12, 13

మూ. అనాధృష్యతమం దేవమపి దేవర్షిరాక్షసైః,
అనాసాద్యైవ పతితో భాస్కరోదయనే గిరౌ. 14

ప్ర. అ. దేవర్షిరాక్షసైరపి=దేవతలచేతను, ఋషులచేతను, రాక్షసులచేతను కూడ, అనాధృష్యతమమ్=మిక్కిలి ఎదిరింప శక్యముకాని, దేవమ్=సూర్యుణ్ణి, అనాసాద్యైవ=చేరకుండగానే, భాస్కరోదయనే=సూర్యుడు ఉదయించు, గిరౌ= పర్వతమునందు, పతితః=పడినాడు.

తా. దేవతలు, ఋషులు, రాక్షసులూ కూడ ఏ మాత్రము ఎదిరించలేని ఆ సూర్యుని దగ్గరకు చేరకుండగానే సూర్యోదయపర్వతముపై పడిపోయెను.14

మూ. పతితస్య కపేరస్య హనురేకా శిలాతలే,
కించిద్భగ్నా దృఢహనుర్నామైష తేన వై. 15

ప్ర. అ. శిలాతలే=రాతిమీద, పతితస్య=పడిపోయిన, అస్య=ఈ, కపేః=వానరునియొక్క, ఏకా=ఒక, హనుః=గడ్డము, కించిత్=కొంచెము, భగ్నా= విరిగినది. తేన=ఆకారణముచేత, దృఢహనుః=దృఢమైన గడ్డముగల, ఏషః=ఇతడు, హనూమాన్="హనుమంతుడు" అని పేరుబడినవాడు.

తా.ఇతడు ఒక రాతిమీద పడిపోగా ఇతని గడ్డమునకు ఒక ప్రక్క కొంచెము దెబ్బ తగిలెను. అందుచేత, దృఢమైన గడ్డముగల ఈతనికి హనుమంతుడను పేరు వచ్చినది. 15

మూ. సత్యమాగమయోగేన మమైష విదితో హరిః,
నాస్య శక్యం బలం రూపం ప్రభావో వానుభాషితమ్. 16

ప్ర. అ.ఏషః=ఈ, హరిః=వానరుడు, మమ=నాకు, సత్యమ్=సత్యముగా, ఆగమయోగేన=ఆప్తుల వాక్యముయొక్క సంబంధముచేత, విదితః=తెలియబడినాడు. అస్య=వీనియొక్క, బలమ్=బలము గాని, రూపమ్=రూపము గాని, ప్రభావో వా=ప్రభావము గాని, అనుభాషితమ్=వర్ణించి చెప్పుటకు, న శక్యమ్=శక్యము కాదు.

తా. ఈ వానరుని గూర్చిన యథార్థవృత్తాంతము నాకు ఆప్తుల మాటల ద్వారా తెలిసినది. ఇతని బలము గాని, రూపము గాని, ప్రభావము గాని, పూర్తిగా వర్ణించి చెప్పుటకు శక్యము కాదు. 16

మూ. ఏష ఆశంసతే లఙ్కామేకో మథితుమోజసా,
యేన జాజ్వల్యతేఽసౌ వై ధూమకేతుస్తవాద్య వై, 17
లఙ్కాయాం నిహితశ్చాపి కథం విస్మరసే కపిమ్.

ప్ర. అ. ఏషః=ఇతడు, ఏకః=ఒక్కడే, ఓజసా=తేజస్సుచేత, లఙ్కామ్=లంకను, మథితుమ్=మథించుటకు, ఆశంసతే=కోరుచున్నాడు. తవ=నీయొక్క, లఙ్కాయామ్=లంకయందు, యేన=ఎవనిచేత, నిహితః=ఉంచబడిన, అసౌ= ఈ, ధూమకేతుః=అగ్ని, అద్య వై=ఇప్పటికి కూడా, జాజ్వల్యతే=మండుచున్నదో, కపిమ్=అట్టి వానరుణ్ణి, కథమ్= ఎట్లు, విస్మరసే=మరచుచున్నావు.

తా. ఈత డొక్కడే తన తేజస్సుతో, లంకను మథించుటకు కోరుచున్నాడు. నీ లంకాపట్టణములో ఈతడు అంటించిన అగ్ని ఇంకా మండుచునే ఉన్నది. అట్టి ఈ వానరుని ఎట్లు మరచిపోయినావు? 17

మూ. యశ్చైషోఽనన్తరః శూరః శ్యామః పద్మనిభేక్షణః, 18
ఇక్ష్వాకూణామతిరథో లోకే విశ్రుతపౌరుషః,
యస్మిన్న చలతే ధర్మో యో ధర్మం నాతివర్తతే. 19
యో బ్రాహ్మమస్త్రం వేదాంశ్చ వేద వేదవిదాం వరః,
యో భిన్ద్యాద్గగనం బాణైర్మేదినీం వాపి దారయేత్. 20

యస్య భార్యా జనస్థానాత్సీతా చాపి హృతా త్వయా. 21
స ఏష రామస్త్వాం రాజన్ యోద్ధుం సమభివర్తతే.

ప్ర.అ. రాజన్=రాజా ! శ్యామః=నీలవర్ణమువాడు, పద్మనిభేక్షణః=పద్మములతో సమానమైన నేత్రములు గలవాడు అయిన, యః ఏషః=ఏ ఇతడు, అనన్తరః=హనుమంతుని ప్రక్కనే ఉన్నాడో, యస్మిన్=ఎవనియందు, ధర్మః=ధర్మము, న చలతే=చలించదో, యః=ఎవడు, ధర్మమ్=ధర్మమును, నాతివర్తతే=అతిక్రమించడో, వేదవిదామ్=వేదవేత్తలలో, వరః=శ్రేష్ఠుడైన, యః=ఎవడు, బ్రాహ్మమ్ అస్త్రమ్=బ్రహ్మాస్త్రమును, వేదాంశ్చ=వేదములను, వేద=ఎరుగునో, యః=ఎవడు, బాణైః=బాణములచేత, గగనమ్= ఆకాశమును, భిన్ద్యాత్=భేదించునో, మేదినీం చాపి=భూమిని కూడ, దారయేత్=చీల్చునో, యస్య=ఎవనియొక్క, క్రోధః=క్రోధము, మృత్యోరివ=మృత్యువుయొక్క క్రోధమువంటిదో, పరాక్రమః=పరాక్రమము, శక్రస్యేవ=ఇంద్రుని పరాక్రమము వంటిదో, యస్య=ఎవనియొక్క, భార్యా=భార్యయైన, సీతా=సీత, త్వయా=నీచేత, జనస్థానాత్=జనస్థానమునుండి, హృతా=హరించబడినదో, ఇక్ష్వాకూణామ్= ఇక్ష్వాకువంశీయులలో, అతిరథః=అతిరథుడు, లోకే=లోకమునందు, విశ్రుతపౌరుషః= ప్రసిద్ధమైన పౌరుషము గలవాడు అయిన, సః=అట్టి, ఏషః=ఈ, రామః=రాముడు, యోద్ధుమ్=యుద్ధముచేయుటకు, త్వామ్=నిన్ను, అభివర్తతే=సమీపించి ఉన్నాడు.

తా. మహారాజా ! హనుమంతునకు దగ్గరగా ఉన్న నీలదేహచ్ఛాయ గలవాడు, పద్మముతో సమానమైన నేత్రములు గలవాడు అయిన శూరుడు రాముడు. ఇతడు ఇక్ష్వాకువంశీయులలో అతిరథుడు. లోకములో ప్రసిద్ధమైన పౌరుషము గలవాడు. అతని నుండి ధర్మమెన్నడు చలించదు. అతడు ధర్మమునుండి చలించదు. వేదవేత్తలలో శ్రేష్ఠుడైన అతడు బ్రహ్మాస్త్రమును వేదములను ఎరిగినవాడు. బాణములచేత ఆకాశమును బద్దలు కొట్టగలడు. భూమిని చీల్చివేయగలడు. అతని క్రోధము మృత్యువు క్రోధమువంటిది. అతని పరాక్రమము ఇంద్రుని పరాక్రమము వంటిది. అతని భార్యయైన సీతనే నీవు జనస్థానమునుండి హరించి తీసికొని వచ్చినావు. అట్టి ఈ రాముడు నీతో యుద్ధము చేయుటకు ఎదురుచూచుచున్నాడు. 18-21

మూ. యస్యైష దక్షిణే పార్శ్వే శుద్ధజామ్బూనదప్రభః, 22
విశాలవక్షాస్తామ్రాక్షో నీలకుఞ్చితమూర్ధజః,
ఏషో హి లక్ష్మణో నామ భ్రాతుః ప్రియహితే రతః, 23
నయే యుద్ధే చ కుశలః సర్వశస్త్రభృతాం వరః.

ప్ర.అ. యస్య=ఏ రామునియొక్క, దక్షిణే పార్శ్వే=కుడిప్రక్కన,

ఏషః=ఈ, శుద్ధజామ్బూనదప్రభః=శుద్ధమైన బంగారమువంటి కాంతి గలవాడు, విశాలవక్షాః=విశాలమైన వక్షఃస్థలము గలవాడు, తామ్రాక్షః=ఎఱ్ఱని నేత్రములు గలవాడు, నీలకుఞ్చితమూర్ధజః= నల్లని వంగిన కేశములు గలవాడు ఉన్నాడో, ఏషః=ఇతడు, లక్ష్మణో నామ=లక్ష్మణు డను పేరు గలవాడు. భ్రాతుః=సోదరునియొక్క, ప్రియహితే=ప్రియమునందు హితమునందు, రతః= ఆసక్తిగలవాడు. నయే=నీతియందు, యుద్ధే చ=యుద్ధమునందు, కుశలః=నేర్పరి. సర్వశస్త్రభృతామ్=సమస్తమైన ఆయుధధారులలో, వరః=శ్రేష్ఠుడు.

తా. పరిశుద్ధమైన బంగారము వంటి వర్ణము, విశాలమైన వక్షఃస్థలము, ఎఱ్ఱని నేత్రములు, నల్లని వంకరజుట్టు కలిగి, ఆ రాముని ప్రక్కనే ఉన్నవాడు లక్ష్మణుడు. ఇతడు తన సోదరునకు ప్రియమును, హితమును చేయుటకు ఆసక్తి గలవాడు. సకల ఆయుధధారులలో శ్రేష్ఠుడైన ఇతడు నీతియందు, యుద్ధమునందూ కూడ సమర్థుడు. 22, 23

మూ. అమర్షీ దుర్జయో జేతా విక్రాన్తో బుద్ధిమాన్ బలీ, 24
రామస్య దక్షిణో బాహుర్నిత్యం ప్రాణో బహిశ్చరః.

ప్ర.అ. అమర్షీ=కోపము గలవాడు, దుర్జయః=జయింప శక్యము కానివాడు, జేతా= జయించువాడు, బుద్ధిమాన్=బుద్ధిమంతుడు, బలీ=గొప్పబలము గలవాడు, నిత్యమ్= ఎల్లప్పుడు, రామస్య=రామునియొక్క, దక్షిణః బాహుః=కుడి చెయ్యి, బహిశ్చరః=బైట సంచరించు, ప్రాణః=(రాముని) ప్రాణము.

తా. ఈ లక్ష్మణుడు కోపస్వభావము గలవాడు, జయింప శక్యము కానివాడు, జయము సంపాదించువాడు, బుద్ధిమంతుడు, బలవంతుడు, నిత్యము రామునకు కుడిచేయి వంటి వాడు, బైట సంచరించు ప్రాణమువంటి వాడు.

మూ. న హ్యేష రాఘవస్యార్థే జీవితం పరిరక్షతి, 25
ఏషైవాశంసతే యుద్ధే నిహన్తుం సర్వరాక్షసాన్.

ప్ర. అ. ఏషః=ఇతడు, రాఘవస్యార్థే=రాముని నిమిత్తము, జీవితమ్=జీవితమును, న పరిరక్షతి హి=రక్షించడు కదా ! ఏషైవ=ఇతడే, యుద్ధే=యుద్ధమునందు, సర్వరాక్షసాన్=అందరు రాక్షసులను, నిహన్తుమ్=చంపుటకు, ఆశంసతే=కోరుచున్నాడు.

తా. రామునకు సహాయము చేయవలసి వచ్చినప్పుడు ఇతడు తన ప్రాణములను కూడ రక్షించుకొనడు. ఇతడే యుద్ధములో రాక్షసుల నందరిని చంపుటకు ఉత్సాహము చూపుచున్నాడు. 25

మూ. యస్తు సవ్యమసౌ పక్షం రామస్యాశ్రిత్య తిష్ఠతి, 26
రక్షోగణపరిక్షిప్తో రాజా హ్యేష విభీషణః.

ప్ర. అ. అసౌ=ఈ, యః తు=ఎవ్వడు, రామస్య=రామునియొక్క, సవ్యమ్=ఎడమదైన, పక్షమ్=పార్శ్వమును, ఆశ్రిత్య=ఆశ్రయించి, తిష్ఠతి=ఉన్నాడో, రక్షోగణపరిక్షిప్తః=రాక్షసుల గణముచేత చుట్టువారుకొనబడిన, ఏషః=ఇతడు, రాజా=రాజైన, విభీషణః=విభీషణుడు.

తా. రాముని ఎడమప్రక్క నలుగురు రాక్షసుల మధ్య ఉన్నవాడు రాజైన విభీషణుడు. 26

మూ. శ్రీమతా రాజరాజేన లఙ్కాయామభిషేచితః, 27
త్వామేవ ప్రతిసంరబ్ధో యుద్ధాయైషోఽభివర్తతే.

ప్ర. అ. శ్రీమతా=శ్రీమంతుడైన, రాజరాజేన=రాజులకు రాజైన రామునిచేత, లఙ్కాయామ్=లంకయందు, అభిషేచితః=అభిషేకము చేయబడిన, ఏషః=ఇతడు, త్వామేవ=నిన్ను గూర్చియే, ప్రతిసంరబ్ధః= కోపముతో కూడినవాడై, యుద్ధాయ=యుద్ధముకొరకు, అభివర్తతే=ఎదురుగా ఉన్నాడు.

తా. రాజాధిరాజైన శ్రీమంతుడైన రామునిచేత లంకారాజ్యమునకు రాజుగా అభిషిక్తుడైన ఇతడు నిన్నుగూర్చి చాల కోపము చూపుచు యుద్ధము చేయుటకై నిలచినాడు. 27

మూ. యం తు పశ్యసి తిష్ఠన్తం మధ్యే గిరిమివాచలమ్, 28
సర్వశాఖామృగేన్ద్రాణాం భర్తారమమితౌజసమ్,
తేజసా యశసా బుద్ధ్యా బలేనాభిజనేన చ. 29
యః కపీనతిబభ్రాజ హిమవానివ పర్వతః,
కిష్కిన్ధాం యః సమధ్యాస్తే గుహాం సగహనద్రుమామ్. 30
దుర్గాం పర్వతదుర్గస్థాం ప్రధానైః సహ యూథపైః,
యస్యైషా కాఞ్చనీ మాలా శోభతే శతపుష్కరా. 31
కాన్తా దేవమనుష్యాణాం యస్యాం లక్ష్మీః ప్రతిష్ఠితా,
ఏతాం మాలాం చ తారాం చ కపిరాజ్యం చ శాశ్వతమ్, 32
సుగ్రీవో వాలినం హత్వా రామేణ ప్రతిపాదితః.

ప్ర. అ. సర్వశాఖామృగేన్ద్రాణామ్=సమస్తమైన వానరనాయకులకు, భర్తారమ్=ప్రభువు, అమితౌజసమ్=అనంతమైన తేజస్సు కలవాడు, మధ్యే=వానరుల మధ్యయందు, తిష్ఠన్తమ్=నిలిచి యున్నవాడు అయిన, యమ్=ఎవనిని, అచలమ్=చలించని, గిరిమివ=పర్వతమును వలె, పశ్యసి=చూచుచున్నావో, యః=ఎవడు, హిమవాన్ పర్వతః ఇవ=హిమవత్పర్వతము వలె, తేజసా=తేజస్సుచేతను, యశసా=కీర్తిచేతను, బుద్ధ్యా=బుద్ధిచేతను, బలేన=బలముచేతను,

అభిజనేన=సద్వంశముచేతను, కపీన్=ఇతరవానరులను, అతిబభ్రాజ=అతిశయించి ప్రకాశించెనో (ప్రకాశించుచున్నాడో), యః=ఎవడు, సగహనద్రుమామ్=అడవులతోను వృక్షములతోను కూడిన, దుర్గామ్=ప్రవేశింప శక్యము కాని, పర్వతదుర్గమ్యామ్=పర్వతములచేత ప్రవేశింప శక్యము కాని, గుహామ్=గుహయైన, కిష్కిన్ధామ్=కిష్కింధను, ప్రధానైః=ప్రధానులైన, యూథపైః సహ=సేనానాయకులతో కూడ, సమధ్యాస్తే=అధిష్ఠించి ఉన్నాడో, యస్యామ్=దేనియందు, దేవమనుష్యాణామ్=దేవతలయొక్క మనుష్యులయొక్క, లక్ష్మీః=లక్ష్మి, ప్రతిష్ఠితా= ఉంచబడినదో అట్టి, కాన్తా=మనోహరమైన, శతపుష్కరా=నూరు పద్మములు గల, కాఞ్చనీ=బంగారము వికారమైన, ఏషా=ఈ, యస్య=ఎవనియొక్క, మాలా=మాల, శోభతే=ప్రకాశించుచున్నదో, సుగ్రీవః=అట్టి సుగ్రీవుడు, రామేణ=రామునిచేత, వాలినమ్=వాలిని, హత్వా=చంపి, ఏతామ్=ఈ, మాలామ్=మాలను, తారాం చ=తారను, శాశ్వతమ్=స్థిరమైన, కపిరాజ్యం చ=వానరరాజ్యమును, ప్రతిపాదితః= పొందింపబడినాడు.

తా. ఆ వానరుల మధ్య కదల్చుటకు శక్యము కాని పర్వతము వలె నిలబడి ఉన్నవాడు సకలవానరనాయకులకు ప్రభువు, గొప్ప తేజస్సు కలవాడు అయిన సుగ్రీవుడు. హిమవత్పర్వతము, ఇతరపర్వతములను అతిశయించినట్లు ఇతడు తేజస్సుచేత, యశస్సుచేత, బుద్ధిచేత, బలముచేత, వంశముచేత ఇతరవానరులను అతిశయించి ఉన్నాడు. ఇతడు ప్రధానులైన సేనానాయకులతో కలిసి అరణ్యములతోను, వృక్షములతోను నిండినది, పర్వతములపై ఉండుటచేత ప్రవేశించుటకు శక్యముకానిది, ప్రాకారాదిదుర్గములు గలది అయిన కిష్కింధ అను గుహలో నివసించుచున్నాడు. వంద పద్మములు గల మనోహరమైన ఏ బంగారు మాలయందు దేవతల లక్ష్మి, మనుష్యుల లక్ష్మి నిక్షిప్తమై ఉన్నదో అట్టి మాలను ధరించి ఉన్నాడు. రాముడు వాలిని చంపి ఈతనికి ఈ మాలను, తారను, శాశ్వతమైన వానరరాజ్యమును ఇచ్చినాడు. 28-32

మూ. శతం శతసహస్రాణాం కోటిమాహుర్మనీషిణః, 33
శతం కోటిసహస్రాణ । శఙ్కురిత్యభిధీయతే.

ప్ర. అ. మనీషిణః=బుద్ధిమంతులు, శతసహస్రాణామ్=వందవేల (లక్షలు) యొక్క, శతమ్=శతమును, కోటిమ్=కోటినిగా, ఆహుః=చెప్పుచున్నారు. కోటిస హస్రాణామ్=వెయ్యి కోట్లయొక్క, శతమ్=శతము, శఙ్కుః ఇతి=శంకువు అని, అభిధీయతే=చెప్పబడుచున్నది.

తా. వందలక్షలు ఒక కోటి అని పండితులు చెప్పుదురు. లక్ష కోట్లు ఒక శంకువు. 33

మూ. శతం శఙ్ఖసహస్రాణాం మహాశఙ్ఖరితి స్మృతః, 34
మహాశఙ్ఖసహస్రాణాం శతం వృన్దమిహోచ్యతే,
శతం వృన్దసహస్రాణాం మహావృన్దమితి స్మృతమ్. 35
మహావృన్దసహస్రాణాం శతం పద్మమిహోచ్యతే,
శతం పద్మసహస్రాణాం మహాపద్మమితి స్మృతమ్. 36
మహాపద్మసహస్రాణాం శతం ఖర్వమిహోచ్యతే,
శతం ఖర్వసహస్రాణాం మహాఖర్వమితి స్మృతమ్. 37
మహాఖర్వసహస్రాణాం సముద్రమభిధీయతే,
శతం సముద్రసాహస్రమోఘ ఇత్యభిధీయతే. 38
శతమోఘసహస్రాణాం మహౌఘ ఇతి విశ్రుతః.

ప్ర. అ. శఙ్ఖసహస్రాణామ్=వేయి శంకువులయొక్క, శతమ్=శతము, మహాశఙ్ఖః ఇతి=మహాశంకువు అని, స్మృతః=చెప్పబడినది. మహాశఙ్ఖసహస్రాణామ్=వేయి మహాశంకువుల, శతమ్=శతము, వృన్దమ్=వృందము అని, ఇహ=ఇక్కడ, ఉచ్యతే=చెప్పబడుచున్నది. వృన్దసహస్రాణామ్=వేయి వృందముల, శతమ్=శతము, మహావృన్దమ్ ఇతి=మహావృందము అని, స్మృతమ్=చెప్పబడినది. మహావృన్దసహస్రాణామ్=వెయ్యి మహావృందముల, శతమ్=శతము, పద్మమ్=పద్మముగా, ఇహ=ఇక్కడ, ఉచ్యతే=చెప్పబడుచున్నది. పద్మసహస్రాణామ్=వెయ్యి పద్మముల, శతమ్=శతము, మహాపద్మమితి=మహాపద్మము అని, స్మృతమ్=చెప్పబడినది. మహాపద్మసహస్రాణామ్=వెయ్యి మహాపద్మముల, శతమ్=శతము, ఖర్వమ్=ఖర్వముగా, ఇహ=ఇక్కడ, ఉచ్యతే=చెప్పబడుచున్నది. ఖర్వసహస్రాణామ్=వెయ్యి ఖర్వముల, శతమ్=శతము, మహాఖర్వమ్ ఇతి=మహాఖర్వము అని, స్మృతమ్=చెప్పబడినది. మహాఖర్వసహస్రాణామ్=వెయ్యి మహాఖర్వముల శతము, సముద్రమ్=సముద్రముగా, అభిధీయతే=చెప్పబడుచున్నది. శతమ్=నూరు, సముద్రసాహస్రమ్=సహస్ర సముద్రముల సముదాయము, ఓఘః ఇతి=ఓఘము అని, అభిధీయతే=చెప్పబడుచున్నది. ఓఘసహస్రాణామ్=వెయ్యి ఓఘముల, శతమ్=శతము, మహౌఘః ఇతి=మహౌఘము అని, విశ్రుతః=ప్రసిద్ధము.

తా. వెయ్యి శంకువులు మహాశంకువు. వెయ్యి మహాశంకువులు వృందము. వెయ్యి వృందములు మహావృందము. వెయ్యి మహావృందములు పద్మము. వెయ్యి పద్మములు మహాపద్మము. వెయ్యి మహాపద్మములు ఖర్వము. వెయ్యి ఖర్వములు మహాఖర్వము. వెయ్యి మహాఖర్వములు సముద్రము. వెయ్యి సముద్రములు ఓఘము. వెయ్యి ఓఘములు మహౌఘము. 34 - 38

మూ. ఏవం కోటిసహస్రేణ శఙ్కూనాం చ శతేన చ, 39
మహాశఙ్కుసహస్రేణ తథా వృన్దశతేన చ,
మహావృన్దసహస్రేణ తథా పద్మశతేన చ. 40
మహాపద్మసహస్రేణ తథా ఖర్వశతేన చ,
సముద్రేణ చ తేనైవ మహౌఘేన తథైవ చ. 41
ఏష కోటిమహౌఘేన సముద్రసదృశేన చ,
విభీషణేన వీరేణ సచివైః పరివారితః. 42
సుగ్రీవో వానరేన్ద్రస్త్వాం యుద్ధార్థమనువర్తతే,
మహాబలవృతో నిత్యం మహాబలపరాక్రమః. 43

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, కోటిసహస్రేణ=వెయ్యి కోట్లతోను, శఙ్కూనామ్=శంకువులయొక్క, శతేన చ= శతముతోను, మహాశఙ్కుసహస్రేణ=వెయ్యి మహాశంకువులతోను, తథా=మరియు, వృన్దశతేన చ=నూరు వృందములతోను, మహావృన్దసహస్రేణ=వెయ్యి మహావృందములతోను, తథా=మరియు, పద్మశతేన చ=నూరు పద్మములతోను, మహాపద్మసహస్రేణ=వెయ్యి మహాపద్మములతోను, తథా=మరియు, ఖర్వశతేన=నూరు ఖర్వములతోను, తేనైవ=అదే సంఖ్య గల, అనగా నూరు, సముద్రేణ=సముద్రముతోను, తథైవ చ=మరియు, మహౌఘేన=మహౌఘముతోను, కోటిమహౌఘేన=కోటి మహౌఘములతోను, సముద్రసదృశేన చ=సముద్రముతో సమానమైన వానరసైన్యముతోను, వీరేణ=వీరుడైన, విభీషణేన=విభీషణునితోను, సచివైః=మంత్రులతోను, పరివారితః= కూడిన, మహాబలపరాక్రమః=గొప్ప బలపరాక్రమములు గల, నిత్యమ్=ఎల్లప్పుడు, మహాబలవృతః=గొప్ప సైన్యముతో కూడిన, వానరేన్ద్రః=వానరరాజైన, ఏషః సుగ్రీవః=ఈ సుగ్రీవుడు, త్వామ్=నిన్ను, యుద్ధార్థమ్= యుద్ధము కొరకు, అనువర్తతే=సమీపించి ఉన్నాడు.

తా. గొప్ప బలపరాక్రమములు కలవాడు, నిత్యమూ గొప్ప సైన్యముతో కూడినవాడు, వానరరాజు అయిన సుగ్రీవుడు వీరుడైన విభీషణునితోను, మంత్రులతోను కూడి యుద్ధము నిమిత్తము నీ మీదకు వచ్చుచున్నాడు. ఈతని వెంట వెయ్యి కోట్లు, నూరు శంకువులు, వెయ్యి మహాశంకువులు, నూరు వృందములు, వెయ్యి మహావృందములు, నూరు పద్మములు, వెయ్యి పద్మములు, నూరు ఖర్వములు, నూరు సముద్రములు, మహౌఘము, కోటి మహౌఘములు సంఖ్య గల సముద్రముతో సమానమైన వానరసైన్యము ఉన్నది.

మూ. ఇమాం మహారాజ సమీక్ష్య వాహినీ

తతః ప్రయత్నః పరమో విధీయతాం
యథా జయః స్యాన్న పరైః పరాభవః. 44

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే అష్టావింశః సర్గః.

ప్ర. అ.మహారాజ=మహారాజా ! ప్రజ్వలితగ్రహోపమామ్=ప్రజ్వలించుచున్న గ్రహములతో సమానమైన, ఉపస్థితామ్=వచ్చి ఉన్న, ఇమామ్=ఈ, వాహినీమ్=సేనను, సమీక్ష్య=చూచి, తతః=అటుపిమ్మట, జయః=జయము, యథా=ఎట్లు, స్యాత్=కలుగునో, పరైః=పరులచేత, పరాభవః=పరాభవము, న=కలుగదో, అట్లు, పరమః=గొప్పదైన, ప్రయత్నః=ప్రయత్నము, విధీయతామ్=చేయబడుగాక.

తా. మహారాజా ! ప్రజ్వలించుచున్న గ్రహములతో సమానమైన, వచ్చి ఉన్న ఈ వానరసేనను చూచి, మనకు జయము కలుగునట్లు పరులనుండి పరాభవము కలుగకుండునట్లు చేయుము. 44

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఇరువదిఎనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకోనత్రింశః సర్గః

[రావణుడు శుకసారణులను నిందించి వాళ్లను సభనుండి పంపివేయుట; ఆతడు గూఢచారులను పంపగా రాముని అనుగ్రహముచేత వాళ్లు వానరుల బాధనుండి బైటపడి లంకకు తిరిగి వచ్చుట.]

మూ. శుకేన తు సమాదిష్టాన్ దృష్ట్వా స హరియూథపాన్,
లక్ష్మణం చ మహావీర్యం భుజం రామస్య దక్షిణమ్. 1
సమీపస్థం చ రామస్య భ్రాతరం చ విభీషణమ్,
సర్వవానరరాజం చ సుగ్రీవం భీమవిక్రమమ్. 2
అఙ్గదం చాపి బలినం వజ్రహస్తాత్మజాత్మజమ్,
హనూమన్తం చ విక్రాన్తం జామ్బవన్తం చ దుర్జయమ్. 3
సుషేణం కుముదం నీలం నలం చ ప్లవగర్షభమ్,
గజం గవాక్షం శరభం మైన్దం చ ద్వివిదం తథా. 4
కించిదావిగ్నహృదయో జాతక్రోధశ్చ రావణః,
భర్త్సయామాస తౌ వీరౌ కథాన్తే శుకసారణౌ. 5

ప్ర. అ. సః రావణః=ఆ రావణుడు, శుకేన=శుకునిచేత, సమాదిష్టాన్=చూప బడిన, హరియూథపాన్=వానరసేనా నాయకులను, రామస్య=రామునియొక్క, దక్షిణం భుజమ్=కుడి భుజమైన, మహావీర్యమ్=గొప్ప పరాక్రమము గల, లక్ష్మణం చ=లక్ష్మణుణ్ణి, రామస్య= రామునియొక్క, సమీపస్థమ్=సమీపమునందున్న, భ్రాత రమ్=తన సోదరుడైన, విభీషణమ్=విభీషణుణ్ణి, సర్వవానరరాజమ్=సమస్తమైన వానరుల ప్రభువైన, భీమవిక్రమమ్=భయంకరమైన పరాక్రమము గల, సుగ్రీవం చ=సుగ్రీవుణ్ణి, బలినమ్=బలవంతుడు, వజ్రహస్తాత్మజాత్మజమ్=ఇంద్రుని కుమారుని కుమారుడు అయిన, అఙ్గదం చాపి=అంగదుణ్ణి, విక్రాన్తమ్= పరాక్ర మించిన, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, దుర్జయమ్=జయింప శక్యము కాని, జామ్బవన్తమ్=జాంబవంతుణ్ణి, సుషేణమ్=సుషేణుణ్ణి, కుముదమ్=కుముదుణ్ణి, నీలమ్=నీలుణ్ణి, ప్లవగర్షభమ్=వానరశ్రేష్ఠుడైన, నలం చ=నలుణ్ణి, గజమ్=గజుణ్ణి, గవాక్షమ్=గవాక్షుణ్ణి, శరభమ్=శరభుణ్ణి, మైన్దమ్=మైందుణ్ణి, తథా=మరియు, ద్వివి దమ్=ద్వివిదుణ్ణి, దృష్ట్వా=చూచి, కించిత్=కొంచెము, ఆవిగ్నహృదయః=దిగులు చెందిన హృదయము గలవాడై, జాతక్రోధశ్చ=పుట్టిన కోపము కూడ కల వాడై, కథాన్తే=మాటలు పూర్తియైన పిమ్మట, వీరౌ=వీరులైన, తౌ=ఆ, శుకసారణౌ=శుకసారణులను, భర్త్సయామాస=భయపెట్టెను(నిందించెను).

రా. రావణుడు శుకునిచేత చూపబడిన రాముని కుడిభుజము

వంటివాడు, మహాపరాక్రమశాలీ అయిన లక్ష్మణుణ్ణి, రాముని దగ్గరనే ఉన్న తన సోదరుడైన విభీషణుణ్ణి, సమస్తవానరులకు రాజైన భయంకరమైన పరాక్రమము గల సుగ్రీవుణ్ణి, బలవంతుడు, వాలికుమారుడూ అయిన అంగదుణ్ణి, పరాక్రమశాలియైన హనుమంతుణ్ణి, జయింప శక్యము కాని జాంబవంతుణ్ణి, సుషేణ-కుముద-నీల-నల-గజ-గవాక్ష-శరభ-మైంద-ద్వివిదులను చూచి కొంచెము మనస్సులో దిగులు చెంది, కోపముతో మాటల చివర వీరులైన ఆ శుకసారణులను భయపెట్టెను. 1 - 5

మూ. అధోముఖౌ తౌ ప్రణతావబ్రవీచ్ఛుకసారణౌ,
రోషగద్గదయా వాచా సంరబ్ధం పరుషం తథా. 6

ప్ర. అ. అధోముఖౌ=క్రిందికి ముఖములు గల, ప్రణతౌ=నమస్కరించిన, తౌ=ఆ, శుకసారణౌ=శుకసారణులను గూర్చి, రోషగద్గదయా=కోపముచేత గద్గదమైన, వాచా= వాక్కుతో, సంరబ్ధమ్=కోపముగాను, తథా=మరియు, పరుషమ్=పరుషముగాను, అబ్రవీత్=పలికెను.

తా. నమస్కరించి తలలు క్రిందికి వంచి నిలచిన ఆ శుకసారణులతో రోషముచేత గద్గదమైన వాక్కుతో, తొందరగా పరుషముగా ఇట్లు పలికెను. 6

మూ. న తావత్సదృశం నామ సచివైరుపజీవిభిః,
విప్రియం నృపతేర్వక్తుం నిగ్రహే ప్రగ్రహే ప్రభోః. 7

ప్ర. అ. ఉపజీవిభిః=ఆశ్రయించి జీవించే, సచివైః=సచివులచేత, నిగ్రహే=నిగ్రహించుటయందు, ప్రగ్రహే=అనుగ్రహించుటయందు, ప్రభోః=సమర్థుడైన, నృపతేః=రాజునకు, విప్రియమ్=ప్రియము కానిదానిని, వక్తుమ్=చెప్పుటకు, సదృశమ్=తగినది, న తావత్ నామ=కాదు.

తా. ప్రభువును ఆశ్రయించి జీవించే అనుచరులు నిగ్రహానుగ్రహ సమర్థుడైన రాజు ఎదుట ఆతనికి అప్రియమైన మాటలు చెప్పుట యుక్తము కాదు. 7

మూ. రిపూణాం ప్రతికూలానాం యుద్ధార్థమభివర్తతామ్,
ఉభాభ్యాం సదృశం నామ వక్తుమప్రస్తవే స్తవమ్. 8

ప్ర. అ. అప్రస్తవే=ప్రసంగము లేనప్పుడు, ఉభాభ్యామ్=మీ ఇద్దరిచేత, ప్రతికూలానామ్= ప్రతికూలులు, యుద్ధార్థమ్=యుద్ధముకొరకు, అభివర్తతామ్=వచ్చుచున్నవారు అయిన, రిపూణామ్=శత్రువులయొక్క, స్తవమ్=ప్రశంసను, వక్తుమ్=చెప్పుటకు, సదృశం నామ=తగినదేనా ?

యుద్ధమునకై వచ్చిన ప్రతికూలులైన శత్రువులను స్తుతించుచు మాటలాడుట యుక్తమా ? 8

మూ. ఆచార్యా గురవో వృద్ధా వృథా వాం పర్యుపాసితాః,
పారం యద్రాజశాస్త్రాణామనుజీవ్యం న గృహ్యతే. 9

ప్ర. అ. యత్=ఏ కారణమువలన, రాజశాస్త్రాణామ్=రాజశాస్త్రములం యొక్క, అనుజీవ్యమ్=అనుసరింపదగిన, పారమ్=సారము, న గృహ్యతే=గ్రహిం చబడుటలేదో అందువలన, వామ్=మీ ఇద్దరికీ, ఆచార్యాః=ఆచార్యులు, గురవః=గురువులు, వృద్ధాః=పెద్దవాళ్లు, వృథా=వ్యర్థముగా, పర్యుపాసితాః=సేవిం చబడినారు.

తా. మీరిద్దరూ చేసిన ఆచార్యుల, గురువుల, వృద్ధుల సేవ వ్యర్థము; ఎందుచేతననగా మీరు గ్రహించవలసిన రాజనీతిశాస్త్రముల సారమును గ్రహించలేదు. 9

మూ. గృహీతో వా న విజ్ఞాతో భారోఽజ్ఞానస్య వాహ్యతే,
ఈదృశైః సచివైర్యుక్తో మూర్ఖైర్దిష్ట్యా ధరామ్యహమ్. 10

ప్ర. అ. గృహీతః=గ్రహింపబడినను, న విజ్ఞాతో వా=తెలియబడలేదా ? అజ్ఞానస్య= అజ్ఞానముయొక్క, భారః=భారము, వాహ్యతే వా=ధరింపబడుచున్నదా? మూర్ఖైః= మూర్ఖులైన, ఈదృశైః=ఇట్టి, సచివైః=సచివులతో, యుక్తః=కూడిన, అహమ్= నేను, దిష్ట్యా=దైవవశముచేత, ధరామి=జీవించి ఉన్నాను.

తా. లేదా శాస్త్రములను గ్రహించి కూడ మీరు అర్థముచేసికొనలేదా ! లేదా అజ్ఞానభారమును మోయుచున్నారా ? మూర్ఖులైన ఇలాంటి సచివులతో నేను జీవించి ఉన్నా ననగా అది కేవలము అదృష్టమే. 10

మూ. కిం ను మృత్యోర్భయం నాస్తి మాం వక్తుం పరుషం వచః,
యస్య మే శాసతో జిహ్వా ప్రయచ్ఛతి శుభాశుభమ్. 11

ప్ర. అ. శాసతః=శాసించుచున్న, యస్య మే=ఏ నాయొక్క, జిహ్వా=జిహ్వాయే, శుభాశుభమ్=శుభాశుభములను, ప్రయచ్ఛతి=ఇచ్చునో, మామ్=అట్టి నన్నుగూర్చి, పరుషమ్=పరుషమైన, వచః=వచనమును, వక్తుమ్=పలుకుటకు, మృత్యోః= మృత్యువునుండి, భయమ్=భయము, నాస్తి కిం ను=లేదా ?

తా. నాలుక కదిపినంతమాత్రముచేతనే (మాటమాత్రము చేతనే) శుభాశుభములను ఇవ్వగలిగిన శాసకుడనైన నా ఎదుట ఇట్టి పరుషవాక్యమును

మూ. అప్యేవ దహనం స్పృష్ట్వా వనే తిష్ఠన్తి పాదపాః,
రాజదణ్డపరామృష్టాస్తిష్ఠన్తే నాపరాధినః. 12

ప్ర. అ. పాదపాః=వృక్షములు, దహనమ్=అగ్నిని, స్పృష్ట్వా అప్యేవ=స్పృశించికూడా, వనే=వనమునందు, తిష్ఠన్తి=ఉండును. రాజదణ్డపరామృష్టాః=రాజదండముచేత స్పృశింపబడిన, అపరాధినః=అపరాధులు, న తిష్ఠన్తే=ఉండరు.

తా. వనములో అగ్నిస్పర్శ కలిగినను వృక్షములు జీవించవచ్చునేమో గాని రాజదండముచేత స్పృశింపబడిన అపరాధులు మాత్రము జీవించరు. 12

మూ. హన్యామహం త్విమౌ పాపౌ శత్రుపక్షప్రశంసినౌ,
యది పూర్వోపకారైర్మే క్రోధో న మృదుతాం వ్రజేత్. 13

ప్ర. అ. పూర్వోపకారైః=పూర్వము (వీళ్లు) చేసిన ఉపకారములచేత, మే=నాయొక్క, క్రోధః=క్రోధము, మృదుతామ్=మృదుత్వమును, న వ్రజేత్ యది=పొంది ఉండక పోయినట్లయితే, అహమ్=నేను, శత్రుపక్షప్రశంసినౌ=శత్రుపక్షమును ప్రశంసించుచున్న, ఇమౌ పాపౌ= ఈ పాపాత్ములను, హన్యామ్=చంపి ఉండెడివాడను.

తా. వీళ్లు నాకు పూర్వము చేసిన ఉపకారములచేత నా కోపము తగ్గి ఉండకపోయినచో నేను శత్రుపక్షమును ప్రశంసించుచున్న ఈ పాపాత్ములను చంపి ఉండెడివాడను. 13

మూ. అపధ్వంసత నశ్యధ్వం సంనికర్షాదితో మమ,
న హి వాం హన్తుమిచ్ఛామి స్మరామ్యుపకృతాని వామ్. 14
హతావేవ కృతఘ్నౌ ద్వౌ మయి స్నేహపరాఙ్ముఖౌ.

ప్ర. అ. మమ=నాయొక్క, ఇతః=ఈ, సంనికర్షాత్=సన్నిధినుండి, అపధ్వంసత=తొలగిపొండి; నశ్యధ్వమ్=కనబడకండి. వామ్=మీ ఇద్దరియొక్క, ఉపకృతాని=ఉపకారములను, స్మరామి=స్మరించుచున్నాను. వామ్=మిమ్ములను, హన్తుమ్=చంపుటకు, న ఇచ్ఛామి=ఇచ్ఛయించుటలేదు. మయి=నాయందు, స్నేహపరాఙ్ముఖౌ=స్నేహమునందు పరాఙ్ముఖులైన, కృతఘ్నౌ=కృతఘ్నులైన, ద్వౌ=మీరిద్దరు, హతావేవ=చంపబడినవారే.

తా. నా ఎదుటినుండి దూరముగా పొండి; కనబడకండి. మీరు పూర్వము చేసిన ఉపకారములను స్మరించుటచేత మిమ్ములను చంపుటలేదు. నా మీద స్నేహము లేని కృతఘ్నులైన మీ ఇద్దరూ చచ్చినట్లే. 14

మూ. ఏవముక్తౌ తు సవ్రీడౌ తౌ దృష్ట్వా శుకసారణౌ, 15
రావణం జయశబ్దేన ప్రతినన్ద్యాభినిఃసృతౌ.

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తౌ=పలకబడిన, తౌ శుకసారణౌ=ఆ శుకసారణులు, సవ్రీడౌ=సిగ్గుతో కూడినవారై, రావణమ్=రావణుని, దృష్ట్వా=చూచి, జయశబ్దేన= జయశబ్దముచేత, ప్రతినన్ద్య=అభినందించి, నిఃసృతౌ=వెళ్ళిపోయినారు.

తా. రావణునిచేత ఈ విధముగా నిందింపబడిన శుకసారణులు సిగ్గుపడుచు రావణుని చూచి జయశబ్దము పలికి వెళ్లిపోయిరి. 15

మూ. అబ్రవీచ్చ దశగ్రీవః సమీపస్థం మహోదరమ్, 16
ఉపస్థాపయ మే శీఘ్రం చారాన్నితి నిశాచరః.

ప్ర. అ. నిశాచరః=రాక్షసుడైన, దశగ్రీవః=రావణుడు, శీఘ్రమ్=శీఘ్రముగా, చారాన్=గూఢచారులను, మే=నాకు, ఉపస్థాపయ=తీసికొనిరమ్ము అని, సమీపస్థమ్=సమీపమునందున్న, మహోదరమ్=మహోదరుని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. రావణుడు దగ్గరనే ఉన్న మహోదరునితో - "గూఢచారులను వెంటనే నావద్దకు తీసికొని రమ్ము" అని పలికెను. 16

మూ. మహోదరస్తథోక్తస్తు శీఘ్రమాజ్ఞాపయచ్చరాన్. 17
తతశ్చారాః సంత్వరితాః ప్రాప్తాః పార్థివశాసనాత్,
ఉపస్థితాః ప్రాఞ్జలయో వర్ధయిత్వా జయాశిషః. 18

ప్ర. అ. తథా=అట్లు, ఉక్తః=పలకబడిన, మహోదరః=మహోదరుడు, శీఘ్రమ్=శీఘ్రముగా, చరాన్=గూఢచారులను, ఆజ్ఞాపయత్=ఆజ్ఞాపించెను. తతః=అటుపిమ్మట, పార్థివశాసనాత్=రాజాజ్ఞవలన, సంత్వరితాః=తొందరపడుచున్నవారై, ప్రాప్తాః=వచ్చిన, చారాః=గూఢచారులు, ప్రాఞ్జలయః=కట్టబడిన దోసిళ్లు గలవారై, జయాశిషః=జయాశీర్వాదములను, వర్ధయిత్వా=వృద్ధిపొందించి, ఉపస్థితాః=సమీపించిరి.

తా. మహోదరుడు వెంటనే గూఢచారులను ఆజ్ఞాపించెను. పిమ్మట గూఢచారులు రాజాజ్ఞచేత తొందరగా వచ్చి, అంజలి ఘటించి, "జయ విజయీభవ" అను ఆశీర్వాదవాక్యము పలుకుచు సమీపించిరి. 17-18

మూ. తానబ్రవీత్తతో వాక్యం రావణో రాక్షసాధిపః, 19
చరాన్ ప్రాత్యయికాన్ శూరాన్ధీరాన్విగతసాధ్వసాన్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాక్షసాధిపః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, ప్రాత్యయికాన్=విశ్వాసపాత్రులు, శూరాన్=శూరులు, ధీరాన్=ధీరులు, విగతసాధ్వసాన్=పోయిన భయము గలవారు అయిన, తాన్ చరాన్=ఆ గూఢచారులను గూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట రాక్షసరాజైన రావణుడు విశ్వాసపాత్రులు, శూరులు, ధీరులు, భయము లేని వారు అయిన ఆ గూఢచారులతో ఇట్లు పలికెను.19

మూ. ఇతో గచ్ఛత రామస్య వ్యవసాయం పరీక్షితుమ్, 20
మన్త్రేష్వభ్యన్తరా యేఽస్య ప్రీత్యా తేన సమాగతాః.

ప్ర. అ. రామస్య=రామునియొక్క, వ్యవసాయమ్=ప్రయత్నమును, అస్య=వీనికి, యే=ఎవరు, మన్త్రేషు=ఆలోచనలయందు, అభ్యన్తరాః=అంతరంగికులో, ప్రీత్యా=ప్రేమతో, తేన=వానితో, సమాగతాః=కలిసినారో, పరీక్షితుమ్=పరీక్షించుటకు, ఇతః=ఇక్కడినుండి, గచ్ఛత=వెళ్లండి.

తా. రాముడు ఎట్టి ప్రయత్నములు చేయుచున్నాడో, ఆతనికి ఆలోచనలలో ఎవరు అంతరంగికులో, ప్రేమచేత ఎవరు ఆతని పక్షమునందు ఉన్నారో పరీక్షించుటకై ఇక్కడినుండి బయలుదేరి వెళ్లుడు. 20

మూ. కథం స్వపితి జాగర్తి కిమద్య చ కరిష్యతి, 21
విజ్ఞాయ నిపుణం సర్వమాగన్తవ్యమశేషతః.

ప్ర. అ. కథమ్=ఎట్లు, స్వపితి=నిద్రపోవుచున్నాడు ? జాగర్తి=మేలుకొనుచున్నాడు ? అద్య=ఇప్పుడు, కిమ్=ఏమి, కరిష్యతి=చేయగలడు ? సర్వమ్=సమస్తములను, అశేషతః=పూర్తిగా, నిపుణమ్=నేర్పుగా, విజ్ఞాయ=తెలిసికొని, ఆగన్తవ్యమ్=రాదగి ఉన్నది.

తా. రాముడు ఎట్లు నిద్రపోవుచున్నాడో, ఎట్లు మేలుకొనుచున్నాడో, ఇప్పుడు ఏమి చేయనున్నాడో అన్ని విషయములు పూర్తిగా నేర్పుతో తెలిసికొని రావలెను. 21

మూ. చారేణ విదితః శత్రుః పణ్డితైర్వసుధాధిపైః, 22
యుద్ధే స్వల్పేన యత్నేన సమాసాద్య నిరస్యతే.

ప్ర. అ. పణ్డితైః=బుద్ధిమంతులైన, వసుధాధిపైః=రాజులచేత, చారేణ=గూఢచారి ద్వారా, విదితః=తెలుసుకొనబడిన, శత్రుః=శత్రువు, యుద్ధే=యుద్ధమునందు, సమాసాద్య=పొంది, స్వల్పేన=స్వల్పమైన, యత్నేన=ప్రయత్నముచేత, నిరస్యతే=ఓడింపబడును.

తా. బుద్ధిమంతులైన రాజులు చారుల ద్వారా శత్రువును గూర్చి తెలుసుకొన్నచో ఆతనిని యుద్ధములో స్వల్పప్రయత్నముచేతనే ఓడించవచ్చును.

మూ. చారాస్తు తే తథేత్యుక్త్వా ప్రహృష్టా రాక్షసేశ్వరమ్, 23
శార్దూలముగతః కృత్వా తతశ్చక్రుః ప్రదక్షిణమ్.

ప్ర. అ. తే=ఆ, చారాస్తు=గూఢచారులైతే, ప్రహృష్టాః=సంతోషించిన వారై, తథేతి=అట్లే అని, ఉక్త్వా=పలికి, శార్దూలమ్=శార్దూలుని, అగ్రతః=ఎదుట, కృత్వా=ఉంచుకొని, రాక్షసేశ్వరమ్=రావణుని, ప్రదక్షిణమ్=ప్రదక్షిణము, చక్రుః=చేసిరి.

తా. ఆ గూఢచారులు సంతోషించుచు అట్లే చేసెదము అని పలికి శార్దూలుణ్ణి ముందు ఉంచుకొని ఆ రాక్షసరాజుకు ప్రదక్షిణము చేసిరి. 23

మూ. తతస్తం తు మహాత్మానం చారా రాక్షససత్తమమ్, 24
కృత్వా ప్రదక్షిణం జగ్ముర్యత్ర రామః సలక్ష్మణః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, చారాః=గూఢచారులు, మహాత్మానమ్=మహాత్ముడైన, తమ్=ఆ, రాక్షససత్తమమ్=రాక్షసశ్రేష్ఠుని, ప్రదక్షిణం కృత్వా=ప్రదక్షిణము చేసి, సలక్ష్మణః=లక్ష్మణసహితుడైన, రామః=రాముడు, యత్ర=ఎక్కడ ఉన్నాడో అక్కడికి, జగ్ముః=వెళ్లిరి.

తా. పిమ్మట ఆ గూఢచారులు మహాత్ముడైన ఆ రాక్షసాధిపతికి ప్రదక్షిణ నమస్కారములు చేసి లక్ష్మణసహితుడైన రాముడున్న ప్రదేశమునకు వెళ్లిరి. 24

మూ. తే సువేలస్య శైలస్య సమీపే రామలక్ష్మణౌ, 25
ప్రచ్ఛన్నా దదృశుర్గత్వా ససుగ్రీవవిభీషణౌ.

ప్ర. అ. తే=వాళ్లు, గత్వా=వెళ్లి, ప్రచ్ఛన్నాః=దాగిఉన్నవారై, సువేలస్య శైలస్య=సువేలపర్వతముయొక్క, సమీపే=సమీపమునందు, ససుగ్రీవవిభీషణౌ=సుగ్రీవవిభీషణులతో కూడిన, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను, దదృశుః=చూచిరి.

తా. వాళ్లు రహస్యముగా వెళ్లి సువేలపర్వతముదగ్గర సుగ్రీవవిభీషణులతో కలిసి ఉన్న రామలక్ష్మణులను చూచిరి. 25

మూ. ప్రేక్షమాణాశ్చమూం తాం చ బభూవుర్భయవిహ్వలాః, 26
తే తు ధర్మాత్మనా దృష్టా రాక్షసేన్ద్రేణ రాక్షసాః.

ప్ర. అ. తే రాక్షసాః=ఆ రాక్షసులు, తాం చమూమ్=ఆ సేనను, ప్రేక్షమాణాః= చూచుచున్నవారై, భయవిహ్వలాః=భయముచేత వ్యాకులులు, బభూవుః=అయిరి. ధర్మాత్మనా=ధర్మాత్ముడైన, రాక్షసేన్ద్రేణ=రాక్షసప్రభువైన విభీషణునిచేత, దృష్టాః=చూడబడిరి.

తా. ఆ రాక్షసులు ఆ సైన్యమును చూడగానే భయముచేత వ్యాకులులైరి.
[illegible] 26

మూ. విభీషణేన తత్రస్థా నిగృహీతా యదృచ్ఛయా, 27
శార్దూలో గ్రాహితస్త్వేకః పాపోఽయమితి రాక్షసః.

ప్ర. అ. యదృచ్ఛయా=దైవవశముచేత, తత్రస్థాః=అక్కడ ఉన్న రాక్షసులు, విభీషణేన=విభీషణునిచేత, నిగృహీతాః=నిగ్రహింపబడిరి (భయపెట్టబడిరి). అయమ్=ఈ, రాక్షసః=రాక్షసుడు, పాపః=పాపాత్ముడు, ఇతి=అని, ఏకః=ఒక్క, శార్దూలః తు=శార్దూలుడైతే, గ్రాహితః=పట్టింపబడెను.

తా. దైవవశముచేత విభీషణుని దగ్గరకు వెళ్లిన వాళ్లను విభీషణుడు భయపెట్టి "ఈ రాక్షసుడు పాపాత్ముడు" అని చెప్పి శార్దూలుణ్ణి బంధింపచేసెను.

మూ. మోక్షితః సోఽపి రామేణ వధ్యమానః ప్లవఙ్గమైః, 28
అనృశంసేన రామేణ మోక్షితా రాక్షసాః పరే.

ప్ర. అ. ప్లవఙ్గమైః=వానరులచేత, వధ్యమానః=చంపబడుచున్న, సోఽపి=ఆ శార్దూలుడు కూడ, రామేణ=రామునిచేత, మోచితః=విడిపింపబడినాడు. పరే=ఇతరులైన, రాక్షసాః=రాక్షసులు, అనృశంసేన=క్రూరుడు కాని, రామేణ=రామునిచేత, మోక్షితాః=విడిపింపబడిరి.

తా. శార్దూలుణ్ణి వానరులు చంపుచుండగా రాముడు విడిపించెను. క్రూరస్వభావము లేని ఆ రాముడు ఇతర రాక్షసులను కూడ విడిపించెను.28

మూ. వానరైరర్దితాస్తే తు విక్రాన్తైర్లఘువిక్రమైః, 29
పునర్లఙ్కామనుప్రాప్తాః శ్వసన్తో నష్టచేతసః.

ప్ర. అ. విక్రాన్తైః=పరాక్రమించిన, లఘువిక్రమైః=శీఘ్రవిక్రమము గల, వానరైః= వానరులచేత, అర్దితాః=పీడింపబడిన, తే=ఆ రాక్షసులు, నష్టచేతసః=నష్టమైన చిత్తము గలవారై, శ్వసన్తః=నిట్టూర్పుచున్నవారై, పునః=మరల, లఙ్కామ్=లంకను, అనుప్రాప్తాః=చేరిరి.

తా. తేలికగా పనులుచేయు ఆ వానరులు పరాక్రమించి ఆ రాక్షసులను పీడించగా వాళ్లు నష్టమైన మనస్సులతో (స్పృహ కోల్పోయి) నిట్టూర్పుచు మరల లంక చేరిరి. 29

మూ. తతో దశగ్రీవముపస్థితాస్తే
చారా బహిర్నిత్యచరా నిశాచరాః,
గిరేః సువేలస్య సమీపవాసినం
న్యవేదయన్రామబలం మహాబలాః. 30

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాండే ఏకోనత్రింశః సర్గః.

ప్ర. అ. చారాః=గూఢచారులు, బహిః=వెలుపల, నిత్యచరాః=నిత్యము సంచరించువారు, మహాబలాః=గొప్ప బలము కలవారు అయిన, తే=ఆ, నిశాచరాః=రాక్షసులు, తతః=ఆటుపిమ్మట, దశగ్రీవమ్=రావణుని, ఉపస్థితాః=సమీపించినవారై, రామబలమ్=రాముని సైన్యమును, సువేలస్య=సువేలపర్వతముయొక్క, సమీపవాసినమ్=సమీపమునందున్నదానినిగా, న్యవేదయన్=తెలిపిరి.

తా. గూఢచారులుగా ఎల్లప్పుడూ బైట తిరుగుచుండు మహాబలవంతులైన ఆ రాక్షసులు రావణుని వద్దకు వెళ్లి రాముని సైన్యము సువేలపర్వతము దగ్గర ఉన్నది అని తెలిపిరి. 30

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు యుద్ధకాండలో ఇరువదితొమ్మిదవ సర్గ సమాప్తము.

అథ త్రింశః సర్గః

[శార్దూలుడు వానరసైన్యములో ఉన్న ప్రముఖవీరులను గూర్చి రావణునకు చెప్పుట.]

మూ. తతస్తమక్షోభ్యబలం లఙ్కాధిపతయే చరాః,
సువేలే రాఘవం శైలే నివిష్టం ప్రత్యవేదయన్. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, చరాః=గూఢచారులు, అక్షోభ్యబలమ్=క్షోభింప శక్యము కాని సైన్యము గల, తమ్=ఆ, రాఘవమ్=రాముణ్ణి, సువేలే శైలే=సువేల పర్వతమునందు, నివిష్టమ్=నిలిచి ఉన్న వానినిగా, లఙ్కాధిపతయే=రావణునకు, ప్రత్యవేదయన్=తెలిపిరి.

తా. పిమ్మట ఆ గూఢచారులు "క్షోభింప శక్యము కాని సైన్యముతో రాముడు సువేలపర్వతముమీద నిలచి ఉన్నాడు" అని రావణునకు తెలిపిరి.1

మూ. చారాణాం రావణః శ్రుత్వా ప్రాప్తం రామం మహాబలమ్,
జాతోద్వేగోఽభవత్కించిచ్ఛార్దూలం వాక్యమబ్రవీత్. 2

ప్ర. అ. రావణః=రావణుడు, మహాబలమ్=గొప్ప బలము గల, రామమ్=రాముణ్ణి, ప్రాప్తమ్=వచ్చినవానినిగా, చారాణామ్=చారులకు, శ్రుత్వా=విని, కించిత్=కొంచెము, జాతోద్వేగః=పుట్టిన దిగులుకలవాడు, అభవత్=ఆయెను. శార్దూలమ్=శార్దూలుని గూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. మహాబలశాలియైన రాముడు వచ్చి ఉన్నాడని గూఢచారులనుండి వినగానే రావణునకు కొంచెము దిగులు పుట్టెను. అతడు శార్దూలునితో ఇట్లు పలికెను. 2

మూ. అయథావచ్చ తే వర్ణో దీనశ్చాసి నిశాచర,
నాసి కచ్చిదమిత్రాణాం క్రుద్ధానాం వశమాగతః. 3

ప్ర. అ.నిశాచర=ఓ ! రాక్షసుడా ! తే=నీయొక్క, వర్ణః=రంగు, అయథావత్ చ=ఉండవలసినట్లు కాకుండ ఉన్నది. దీనశ్చ=దీనుడవుగా కూడ, అసి=అయి ఉన్నావు. క్రుద్ధానామ్=కోపించిన, అమిత్రాణామ్=శత్రువులకు, వశమ్=వశమును, న ఆగతః కచ్చిత్=పొందలేదు గదా !

తా.శార్దూలా ! నీ శరీరచ్ఛాయ మామూలుగా లేదు. దీనుడవుగా కూడ కనబడుచున్నావు. కోపించిన శత్రువులకు నీవు పట్టుబడలేదు కదా !3

మూ. ఇతి తేనానుశిష్టస్తు వాచం మన్దముదీరయత్,
తదా రాక్షసశార్దూలం శార్దూలో భయవిహ్వలః. 4

ప్ర. అ. ఇతి=ఇట్లు, తేన=అతనిచేత, అనుశిష్టః=అడగబడిన, భయవిహ్వలః=భయముచేత వ్యాకులుడైన, శార్దూలః=శార్దూలుడు, తదా=అప్పుడు, రాక్షసశార్దూలమ్=ఆ రాక్షసశ్రేష్ఠునిగూర్చి, మన్దమ్=మందముగా, వాచమ్=వాక్యమును, ఉదీరయత్=పలికెను.

తా. రావణుడు ఈ విధముగా ప్రశ్నింపగా భయముచేత వ్యాకులుడై ఉన్న ఆ శార్దూలుడు మెల్లగా ఆతనితో ఇట్లనెను. 4

మూ. న తే చారయితుం శక్యా రాజన్వానరపుఙ్గవాః,
విక్రాన్తా బలవన్తశ్చ రాఘవేణ చ రక్షితాః. 5

ప్ర. అ. రాజన్=రాజా ! విక్రాన్తాః=విక్రమించినవారు, బలవన్తశ్చ=బలవంతులు, రాఘవేణ=రామునిచేత, రక్షితాః చ=రక్షింపబడినవారూ అయిన, తే=ఆ, వానరపుఙ్గవాః=వానరశ్రేష్ఠులు, చారయితుమ్=గూఢచారుల ద్వారా పరీక్షించుటకు, న శక్యాః=శక్యమైనవారు కాదు.

తా. రాజా ! విక్రమవంతులు, బలవంతులు, రాముని రక్షణలో కూడ ఉన్నవారూ అయిన ఆ వానరశ్రేష్ఠులను గూఢచారులద్వారా పరీక్షించుట శక్యము కాదు. 5

మూ. నాపి సంభాషితుం శక్యాః సంప్రశ్నోఽత్ర న లభ్యతే,
సర్వతో రక్ష్యతే పన్థా వానరైః పర్వతోపమైః. 6

ప్ర. అ. సంభాషితుమపి=మాటలాడుటకు కూడ, న శక్యాః=శక్యమైనవారు కాదు. అత్ర=వీళ్ల విషయమునందు, సంప్రశ్నః=ప్రశ్నించుట, న విద్యతే=లేదు. పన్థాః=మార్గము, సర్వతః=అంతటా, పర్వతోపమైః=పర్వతములతో సమానులైన, వానరైః=వానరులచేత, రక్ష్యతే=రక్షింపబడుచున్నది.

తా. వాళ్లతో మాటలాడుటకు కూడ శక్యము కాదు. వాళ్ళను ప్రశ్నించే అవకాశమే లేదు. పర్వతములవంటి వానరులు మార్గమునంతను అన్ని వైపులా రక్షించుచున్నారు. 6

మూ. ప్రవిష్టమాత్రే జ్ఞాతోఽహం బలే తస్మిన్నచారితే,
బలాద్గృహీతో రక్షోభిర్బహుధాస్మి విచారితః. 7

ప్ర. అ. తస్మిన్=ఆ, బలే=సేన, ప్రవిష్టమాత్రే=ప్రవేశించబడగానే, అచా

సుల చేత, బలాత్=బలాత్కారముగా, గృహీతః=గ్రహించబడితిని. బహుధా=అనేక విధముల, విచారితః=విచారింపబడినవాడను, అస్మి=అయితిని.

తా. నేను సైన్యములో ప్రవేశించగానే, ఇంకను సైన్యమును పరీక్షించ కుండగానే, నన్ను వాళ్లు గుర్తించిరి. విభీషణుని అమాత్యులైన రాక్షసులు నన్ను బలాత్కారముగా పట్టుకొనిరి. నన్ను వాళ్లు అనేక విధముల పరీక్షించిరి. 7

మూ. జానుభిర్ముష్టిభిర్దన్తై స్తలైశ్చాభిహతో భృశమ్,
పరిణీతోఽస్మి హరిభిర్బలమధ్యే అమర్షణైః. 8

ప్ర. అ. జానుభిః=మోకాళ్లచేతను, ముష్టిభిః=పిడికిళ్లచేతను, దన్తైః=దంతములచేతను, తలైశ్చ=అరచేతులచేతను, భృశమ్=మిక్కిలి, అభిహతః=కొట్టబడినవాడనై, అమర్షణైః=కోపము గల, హరిభిః=వానరులచేత, బలమధ్యే=సైన్యమధ్యమునందు, పరిణీతః=త్రిప్పబడినవాడను, అస్మి=అయితిని.

తా. కోపముతో ఆ వానరులు నన్ను మోకాళ్లతోను, పిడికిళ్లతోను, దంతములతోను, అరచేతులతోను మిక్కిలి పీడించి సైన్యము మధ్య ఊరేగించిరి.

మూ. పరిణీయ చ సర్వత్ర నీతోఽహం రామసంసది,
రుధిరాదిగ్ధసర్వాఙ్గో విహ్వలశ్చలితేన్ద్రియః. 9

ప్ర. అ. రుధిరాదిగ్ధసర్వాఙ్గః=రక్తముచేత పూయబడిన సమస్తశరీరము గల, విహ్వలః=వ్యాకులుడనైన, చలితేన్ద్రియః=చలించిన ఇంద్రియములు గల, అహమ్=నేను, సర్వత్ర=అంతటా, పరిణీయ=త్రిప్పి, రామసంసది=రాముని సభలో, నీతః=తీసికొని వెళ్లబడితిని.

తా. వాళ్లు ఆ విధముగా నన్ను ఊరేగించి రాముని దగ్గరకు తీసికొనివెళ్లిరి. నా శరీరమంతా రక్తముతో పూయబడి ఉండెను. వ్యాకులుడనైన నా ఇంద్రియములు చలించిపోయెను. 9

మూ. హరిభిర్వధ్యమానశ్చ యాచమానః కృతాఞ్జలిః,
రాఘవేణ పరిత్రాతో జీవామి చ యదృచ్ఛయా. 10

ప్ర. అ. హరిభిః=వానరులచేత, వధ్యమానః=చంపబడుచు, కృతాఞ్జలిః=కట్టబడిన దోసిలి కలవాడనై, యాచమానః=యాచించుచున్న నేను, రాఘవేణ=రామునిచేత, పరిత్రాతః=రక్షింపబడితిని. యదృచ్ఛయా=దైవవశముచేత, జీవామి చ=జీవించి ఉన్నాను.

తా. వానరులు ఆ విధముగా నన్ను పీడించుచుండగా నేను అంజలి ఘటించి రాముని ప్రార్థించితిని. రాముడు నన్ను రక్షించుటచేత ఎట్లులనో

జీవించి ఉన్నాను. 10

మూ. ఏష శైలైః శిలాభిస్తు పూరయిత్వా మహార్ణవమ్,
ద్వారమాశ్రిత్య లఙ్కాయా రామస్తిష్ఠతి సాయుధః. 11

ప్ర. అ. ఏషః=ఈ, రామః=రాముడు, శైలైః=పర్వతములచేతను, శిలాభిశ్చ=శిలలచేతను, మహార్ణవమ్=మహాసముద్రమును, పూరయిత్వా=నింపి, సాయుధః=ఆయుధములతో కూడినవాడై, లఙ్కాయాః=లంకయొక్క, ద్వారమ్=ద్వారమును, ఆశిత్య=ఆశ్రయించి, తిష్ఠతి=ఉన్నాడు.

తా. ఈ రాముడు శిలలచేత, పర్వతములచేత సముద్రమును నింపి ఆయుధములను ధరించి లంక ద్వారమువద్ద ఉన్నాడు. 11

మూ. గరుడవ్యూహ మస్థాయ సర్వతో హరిభిర్వృతః,
మాం విసృజ్య మహాతేజా లఙ్కామేవాభివర్తతే. 12

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల రాముడు, మామ్=నన్ను, విసృజ్య=విడచి, హరిభిః=వానరులచేత, గరుడవ్యూహమ్=గరుడవ్యూహమును, ఆస్థాయ=అవలంబించి, సర్వతః=అన్ని వైపులా, వృతః=కూడినవాడై, లఙ్కామేవ=లంకను గూర్చియే, అభివర్తతే=వచ్చుచున్నాడు.

తా. రాముడు నన్ను విడచిపెట్టివేసి, గరుడవ్యూహముగా ఏర్పడిన వానరులు నలువైపులా కూడా అనుసరించుచుండగా లంకవైపే వచ్చుచున్నాడు.

మూ. పురా ప్రాకారమాయాతి క్షిప్రమేకతరం కురు,
సీతాం వాపి ప్రయచ్ఛాశు యుద్ధం వాపి ప్రదీయతామ్. 13

ప్ర. అ. ప్రాకారమ్=ప్రాకారమును గూర్చి, పురా ఆయాతి=రాగలడు. క్షిప్రమ్=శీఘ్రముగా, ఏకతరమ్=ఏదో ఒక కార్యమును, కురు=చేయుము. ఆశు=శీఘ్రముగా, సీతాం వా=సీతనైనా, ప్రయచ్ఛ=ఇమ్ము. యుద్ధం వాపి=యుద్ధమైనా, ప్రదీయతామ్=ఇవ్వబడుగాక.

తా. రాముడు ప్రాకారము వరకూ వచ్చేలోగా ఏదో ఒకటి చేయుము. వెంటనే సీతనైనా ఇచ్చివేయుము, లేదా యుద్ధము చేయుము. 13

మూ. మనసా తత్తదా ప్రేక్ష్య తచ్ఛ్రుత్వా రాక్షసాధిపః,
శార్దూలం సుమహద్వాక్యమథోవాచ స రావణః. 14

ప్ర. అ. రాక్షసాధిపః=రాక్షసరాజైన, సః=ఆ, రావణః=రావణుడు,

తత్=దానిని, ప్రేక్ష్య=చూచి, అథ=అటుపిమ్మట, శార్దూలమ్=శార్దూలుణ్ణి గూర్చి, సుమహత్=చాల గొప్పదైన, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. రాక్షసాధిపుడైన ఆ రావణుడు ఆ వాక్యమును విని, మనస్సుచేత ఆ పరిస్థితిని ఊహించుకొని శార్దూలునితో ఇట్లు పలికెను. 14

మూ. యది మాం ప్రతియుధ్యన్తే దేవగన్ధర్వదానవాః,
నైవ సీతాం ప్రదాస్యామి సర్వలోకభయాదపి. 15

ప్ర. అ.24 వ సర్గ 36వ శ్లోకము చూడుడు.

మూ. ఏవముక్త్వా మహాతేజా రావణః పునరబ్రవీత్,
చరితా భవతా సేనా కేఽత్ర శూరాః ప్లవఙ్గమాః. 16

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రావణః=రావణుడు, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, పునః=మరల, అబ్రవీత్=పలికెను. భవతా=నీచేత, సేనా=సేన, చరితా=సంచరించబడినది కదా ? అత్ర=దీనియందు, శూరాః=శూరులైన, ప్లవఙ్గమాః=వానరులు, కే=ఎవరు ?

తా. మహాతేజశ్శాలియైన రావణుడు ఇట్లు పలికి మరల ఇట్లనెను- "నీవు వానరసైన్యమును పరీక్షించితివికదా ? ఈ సైన్యములో శూరులైన వానరులు ఎవరు ?" 16

మూ. కింప్రభాః కీదృశాః సౌమ్య వానరా యే దురాసదాః,
కస్య పుత్రాశ్చ పౌత్రాశ్చ తత్త్వమాఖ్యాహి సువ్రత. 17

ప్ర. అ. సువ్రత=మంచి నియమములు కలవాడా ! సౌమ్య=సౌమ్యుడా! దురాసదాః=ఎదిరింప శక్యము కాని, యే=ఏ, వానరాః=వానరులు గలరో వారు, కింప్రభాః=ఎట్టి కాంతి గలవారు ? కీదృశాః=ఎట్టివారు ? కస్య=ఎవనియొక్క, పుత్రాః=పుత్రులు ? పౌత్రాశ్చ=పౌత్రులు?, తత్=దానిని, త్వమ్=నీవు, ఆఖ్యాహి=చెప్పుము.

తా. "సద్గుణవంతుడవైన ఓ ! సౌమ్యుడా ! ఎదిరింప శక్యము కాని ఏ వానరులున్నారో వాళ్లు ఎట్టి కాంతి గలవారు ? ఎట్టివారు ? ఎవరి పుత్రులు ? ఎవరి పౌత్రులు ? ఏ ఏ విషయము చెప్పుము." 17

మూ. తథాత్ర ప్రతిపత్స్యామి జ్ఞాత్వా తేషాం బలాబలమ్,
అవశ్యం ఖలు సంఖ్యానం కర్తవ్యం యుద్ధ మిచ్ఛతామ్. 18

ప్ర. అ. తేషామ్=వారియొక్క, బలాబలమ్=బలాబలమును, జ్ఞాత్వా=తెలిసికొని, అత్ర=ఈ విషయమునందు, తథా=అట్లు, ప్రతిపత్స్యామి=ఆలోచించెదను.

యుద్ధమ్=యుద్ధమును, ఇచ్ఛతామ్=కోరుచున్నవారియొక్క, సంఖ్యానమ్= లెక్క పెట్టుట, అవశ్యమ్=తప్పకుండగా, కర్తవ్యం ఖలు=చేయదగినది కదా ?

తా. "వాళ్ల బలాబలములను తెలిసికొని ఏమి చేయవలెనో నిర్ణయించెదను. యుద్ధమునకై వచ్చినవారిని తప్పక లెక్కపెట్టవలెను కదా ?" 18

మూ. అథైవముక్తః శార్దూలో రావణేనోత్తమశ్చరః,
ఇదం వచనమారేభే వక్తుం రావణసంనిధౌ. 19

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రావణేన=రావణునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, ఉత్తమః చరః=ఉత్తమగూఢచారియైన, శార్దూలః=శార్దూలుడు, రావణసంనిధౌ=రావణుని సమీపమునందు, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, వక్తుమ్=చెప్పుటకు, ఆరేభే=ప్రారంభించెను.

తా. ఉత్తమగూఢచారియైన శార్దూలుడు రావణుని మాటలు విని, ఆతని సమక్షమున ఇట్లు పలుకుటకు ఉపక్రమించెను. 19

మూ. అథర్క్షరజసః పుత్రో యుధి రాజా దురాసదః,
గద్గదస్యాథ పుత్రోఽత్ర జామ్బవానితి విశ్రుతః. 20

ప్ర. అ. అథ=ప్రత్యుత్తరము ప్రారంభింపబడుచున్నది. (అతడు) ఋక్షరజసః =ఋక్షరజస్సుయొక్క, పుత్రః=పుత్రుడు, యుధి=యుద్ధమునందు, దురాసదః= ఎదిరింప శక్యము కానివాడు అయిన, రాజా=వానరరాజు, అత్ర=ఇక్కడ, గద్గదస్య= గద్గదునియొక్క, పుత్రః=పుత్రుడైన, జామ్బవానితి=జాంబవంతుడు అని, విశ్రుతః= ప్రసిద్ధుడైన వీరుడు ఉన్నాడు.

తా. ఇతడు ఋక్షరజస్సు పుత్రుడు, యుద్ధములో జయింప శక్యము కానివాడు అయిన సుగ్రీవుడు. గద్గదుని పుత్రుడు ప్రసిద్ధుడు అయిన జాంబవంతుడు ఇక్కడ ఉన్నాడు. 20

మూ. గద్గదస్యైవ పుత్రోఽన్యో గురుపుత్రః శతక్రతోః,
కదనం యస్య పుత్రేణ కృతమేకేన రక్షసామ్. 21

ప్ర. అ. అన్యః=ఈ మరియొకడు, గద్గదస్యైవ=గద్గదునియొక్కయే, పుత్రః=పుత్రుడైన ధూమ్రుడు. (ఇతడు) శతక్రతోః=ఇంద్రునియొక్క, గురుపుత్రః=గురువైన బృహస్పతియొక్క కుమారుడైన కేసరి. యస్య=ఎవనియొక్క పుత్రేణ=పుత్రుడైన హనుమంతునిచేత, ఏకేన=ఒక్కనిచేతనే, రక్షసామ్=రాక్షసుల యొక్క, కదనమ్=నాశనము, కృతమ్=చేయబడినదో.

తా. ఇతడు గద్గదుని మరియొక కుమారుడైన ధూమ్రుడు. ఇతడు

బృహస్పతి పుత్రుడైన కేసరి. ఈ కేసరి పుత్రుడైన హనుమంతుడే ఒంటరిగా రాక్షసులను సంహరించినాడు. 21

మూ. సుషేణశ్చాత్ర ధర్మాత్మా పుత్రో ధర్మస్య వీర్యవాన్,
సౌమ్యః సోమాత్మజశ్చాత్ర రాజన్ దధిముఖః కపిః. 22

ప్ర. అ. రాజన్=రాజా ! ధర్మస్య=యమునియొక్క, పుత్రః=పుత్రుడు, వీర్యవాన్=పరాక్రమవంతుడు, ధర్మాత్మా=ధర్మాత్ముడు అయిన, సుషేణశ్చ=సుషేణుడు కూడ, అత్ర=ఇక్కడ ఉన్నాడు. సోమాత్మజః=చంద్రుని కుమారుడు, సౌమ్యః=సౌమ్యుడు అయిన, దధిముఖః కపిః=దధిముఖు డను వానరుడు, అత్ర=ఇక్కడ ఉన్నాడు.

తా. రాజా ! యమధర్మరాజు కుమారుడు, ధర్మాత్ముడు, పరాక్రమవంతుడు అయిన సుషేణుడు, చంద్రుని కుమారుడు, సౌమ్యుడు అయిన దధిముఖుడు ఇక్కడ ఉన్నారు. 22

మూ. సుముఖో దుర్ముఖశ్చైవ వేగదర్శీ చ వానరః,
మృత్యుర్వానరరూపేణ నూనం సృష్టః స్వయంభువా. 23

ప్ర. అ. సుముఖః=సుముఖుడు, దుర్ముఖశ్చైవ=దుర్ముఖుడు, వేగదర్శీ చ=వేగదర్శి అను, వానరః=వానరుడు, నూనమ్=నిశ్చయముగా, స్వయంభువా=బ్రహ్మదేవునిచేత, వానరరూపేణ=వానరరూపముచేత, సృష్టః=సృష్టించబడిన, మృత్యుః=మృత్యువు.

తా. సుముఖుడు, దుర్ముఖుడు, వేగదర్శి అను ఈ వానరులు బ్రహ్మదేవుడు వానరరూపములో సృజించిన మృత్యువే. (లేదా మృత్యుదేవత కుమారులు). 23

మూ. పుత్రో హుతవహస్యాత్ర నీలః సేనాపతిః స్వయమ్,
అనిలస్య తు పుత్రోఽత్ర హనూమానితి విశ్రుతః. 24

ప్ర. అ. హుతవహస్య=అగ్నియొక్క, పుత్రః=పుత్రుడు, స్వయమ్=స్వయముగా, సేనాపతిః=సేనాపతియైన, నీలః=నీలుడు, అత్ర=ఇక్కడ ఉన్నాడు. హనూమానితి=హనుమంతుడు అని, విశ్రుతః=ప్రసిద్ధుడైన, అనిలస్య పుత్రః=వాయుపుత్రుడు, అత్ర=ఇక్కడ ఉన్నాడు.

తా. స్వయముగా సేనాధిపతిగా ఉన్న అగ్నిసుతుడైన నీలుడు,

హనుమంతుడని ప్రసిద్ధి చెందిన వాయుకుమారుడు ఇక్కడ ఉన్నారు. 24

మూ. వప్తా శక్రస్య దుర్ధర్షో బలవానఙ్గదో యువా,
మైన్దశ్చ ద్వివిద శ్చోభౌ బలినావశ్విసంభవౌ. 25
పుత్రా వైవస్వతస్యాథ పఞ్చ కాలాన్తకోపమాః,
గజో గవాక్షో గవయః శరభో గన్ధమాదనః. 26
దశ వానరకోట్యశ్చ శూరాణాం యుద్ధకాఙ్క్షిణామ్,
శ్రీమతాం దేవపుత్రాణాం శేషం నాఖ్యాతుముత్సహే. 27

ప్ర. అ. శక్రస్య=దేవేంద్రునియొక్క, వప్తా=మనమడు, దుర్ధర్షః=ఎదిరింప శక్యముకాని, బలవాన్=బలవంతుడు, యువా=యువకుడు అయిన, అఙ్గదః=అంగదుడు, అశ్విసంభవౌ=అశ్వినీదేవతలవలన పుట్టిన, బలినౌ=బలవంతులైన, మైన్దశ్చ=మైందుడు, ద్వివిదశ్చ=ద్వివిదుడు అను, ఉభౌ=ఇద్దరు, అథ=మరియు, వైవస్వతస్య= యమునియొక్క, పుత్రాః=పుత్రులైన, కాలాన్తకోపమాః=ప్రళయకాలమునందలి యమునితో సమానులైన, గజః=గజుడు, గవాక్షః=గవాక్షుడు, గవయః=గవయుడు, శరభః= శరభుడు, గన్ధమాదనః=గంధమాదనుడు అను, పఞ్చ=ఐదుగురు, శూరాణామ్=శూరులు, యుద్ధకాఙ్క్షిణామ్=యుద్ధమును కోరుచున్నవారు అయిన, వానరకోట్యశ్చ=వానరుల కోటులు, దశ=పది, (ఇక్కడ ఉన్నారు.) శ్రీమతామ్=శ్రీమంతులైన, దేవపుత్రాణామ్=దేవతల పుత్రులయొక్క, శేషమ్=శేషమును, ఆఖ్యాతుమ్=చెప్పుటకు, న ఉత్సహే=సమర్థుడను కాను.

తా. దేవేంద్రుని పౌత్రుడు, ఎదిరింప శక్యము కానివాడు, బలవంతుడు, యువకుడు అయిన అంగదుడు, అశ్వినీదేవతల కుమారులైన మైందద్వివిదులు, గజుడు, గవాక్షుడు, గవయుడు, శరభుడు, గంధమాదనుడు అను ప్రళయకాల మృత్యుదేవతతో సమానులైన యముని పుత్రులు ఐదుగురు, యుద్ధముచేయుటకై ఉత్సాహపడుచున్న శూరులైన కోట్లకొలది వానరులు ఇక్కడ ఉన్నారు. ఇంక మిగిలిన శ్రీమంతులైన దేవపుత్రులను గూర్చి నేను చెప్పజాలను. 25-27

మూ. పుత్రో దశరథస్యైష సింహసంహననో యువా,
దూషణో నిహతో యేన ఖరశ్చ త్రిశిరాస్తథా. 28

ప్ర. అ. సింహసంహననః= సింహమువంటి అవయవసంనివేశము గల, ఏషః=ఈ, యువా= యువకుడు, దశరథస్య=దశరథునియొక్క, పుత్రః=పుత్రుడు; యేన=ఎవనిచేత, దూషణః=దూషణుడు, నిహతః=చంపబడినాడో, ఖరశ్చ=ఖరుడు, తథా=మరియు, త్రిశిరాః=త్రిశిరస్కుడు(చంపబడిరో).

ఈ యువకుడు, దూషణుణ్ణీ, ఖరుణ్ణీ, త్రిశిరస్కుణ్ణీ చంపిన, దశరథకుమారుడైన రాముడు. 28

మూ. నాస్తి రామస్య సదృశో విక్రమే భువి కశ్చన,
విరాధో నిహతో యేన కబన్ధశ్చాన్తకోపమః 29

ప్ర. అ. యేన=ఎవనిచేత, విరాధః=విరాధుడు, నిహతః=చంపబడినాడో, అన్తకోపమః=యమునితో సమానుడైన, కబన్ధశ్చ=కబంధుడు కూడ(చంపబడినాడో) అట్టి, రామస్య=రామునకు, విక్రమే=పరాక్రమమునందు, సదృశః=సమానుడు, కశ్చన= ఎవ్వడూ, భువి=భూమియందు, నాస్తి=లేడు.

తా. విరాధుణ్ణీ, యమునివంటి కబంధుణ్ణీ చంపిన రామునివంటి పరాక్రమము గలవాడు ఎవడూ ఈ లోకములో లేడు. 29

మూ. వక్తుం న శక్తో రామస్య గుణాన్ కశ్చిన్నరః క్షితౌ,
జనస్థానగతా యేన తావన్తో రాక్షసా హతాః. 30

ప్ర. అ. యేన=ఎవనిచేత, జనస్థానగతాః=జనస్థానములో ఉన్న, తావన్తః=అంతమంది, రాక్షసాః=రాక్షసులు, హతాః=చంపబడినారో, రామస్య=అట్టి రామునియొక్క, గుణాన్=గుణములను, వక్తుమ్=చెప్పుటకు, నరః=మనుష్యుడు, కశ్చిత్=ఎవ్వడూ, క్షితౌ=భూమియందు, న శక్తః=సమర్థుడు కాడు.

తా. జనస్థానములో ఉన్న అందరు రాక్షసులను చంపిన రాముని గుణములను చెప్పగలిగినవా డెవ్వడూ ఈ లోకములో లేడు. 30

మూ. లక్ష్మణశ్చాత్ర ధర్మాత్మా మాతఙ్గానామివర్షభః,
యస్య బాణపథం ప్రాప్య న జీవేదపి వాసవః. 31

ప్ర. అ. యస్య=ఎవనియొక్క, బాణపథమ్=బాణమార్గమును, ప్రాప్య=పొంది, వాసవః అపి=దేవేంద్రుడు కూడ, న జీవేత్=జీవించడో అట్టి, ధర్మాత్మా=ధర్మాత్ముడు, మాతఙ్గానామ్=ఏనుగులలో, ఋషభః ఇవ=శ్రేష్ఠమైన ఏనుగ వంటి, లక్ష్మణశ్చ=లక్ష్మణుడు కూడ, అత్ర=ఇక్కడ ఉన్నాడు.

తా. ఎవని బాణముల దారిలోనికి వచ్చినచో దేవేంద్రుడు కూడ జీవించజాలడో, అట్టి ధర్మాత్ముడైన శ్రేష్ఠమైన గజము వలె ఉన్న లక్ష్మణుడు కూడ ఇక్కడ ఉన్నాడు. 31

మూ. శ్వేతో జ్యోతిర్ముఖశ్చాత్ర భాస్కరస్యాత్మసంభవౌ,
వరుణస్య చ పుత్రోఽన్యః హేమకూటః ప్లవఙ్గమః. 32
విశ్వకర్మసుతో వీరో నలః ప్లవగసత్తమః,
విక్రాన్తో వేగవానత్ర వసుపుత్రః సుదుర్ధరః. 33

ప్ర. అ. భాస్కరస్య=సూర్యునియొక్క, ఆత్మసంభవౌ=కుమారులైన, శ్వేతః=శ్వేతుడు, జ్యోతిర్ముఖశ్చ=జ్యోతిర్ముఖుడు, వరుణస్య=వరుణునియొక్క, అన్యః పుత్రః=మరియొక కుమారుడైన, హేమకూటః=హేమకూటు డను, ప్లవఙ్గమః=వానరుడు, విశ్వకర్మసుతః= విశ్వకర్మ కుమారుడు, వీరః=వీరుడు, ప్లవగసత్తమః=వానరశ్రేష్ఠుడూ అయిన, నలః= నలుడు, విక్రాన్తః=పరాక్రమముగ లవాడు, వేగవాన్=వేగవంతుడు, వసుపుత్రః=వసువుల పుత్రుడైన, సః=అ, దుర్ధరః=దుర్ధరుడు, అత్ర=ఇక్కడ ఉన్నారు.

తా. సూర్యుని కుమారులైన శ్వేత-జ్యోతిర్ముఖులు, వరుణుని కుమారుడైన హేమకూటుడు, విశ్వకర్మ కుమారుడు, వీరుడూ అయిన నీలు డను వానరశ్రేష్ఠుడు, వసువుల కుమారుడు, విక్రమము కలవాడు, వేగవంతుడు అయిన దుర్ధరుడు ఇక్కడ ఉన్నారు. 32, 33

మూ. రాక్షసానాం వరిష్ఠశ్చ తవ భ్రాతా విభీషణః,
ప్రతిగృహ్య పురీం లఙ్కాం రాఘవస్య హితే రతః. 34

ప్ర. అ. రాక్షసానామ్=రాక్షసులలో, వరిష్ఠశ్చ=శ్రేష్ఠుడు, తవ=నీయొక్క, భ్రాతా=సోదరుడూ అయిన, విభీషణః=విభీషణుడు, రాఘవస్య=రామునియొక్క, హితే=హితమునందు, రతః=ఆసక్తుడై, లఙ్కాం పురీమ్=లంకాపట్టణమును, ప్రతిగృహ్య= ముట్టడించి (ఉన్నాడు).

తా. రాక్షసులలో శ్రేష్ఠుడు, నీ సోదరుడూ అయిన విభీషణుడు రాముని హితమును కోరుచు లంకను ముట్టడించి నిలచి ఉన్నాడు. 34

మూ. ఇతి సర్వం సమాఖ్యాతం తవేదం వానరం బలమ్,
సువేలేఽధిష్ఠితం శైలే శేషకార్యే భవాన్ గతిః. 35

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే త్రింశః సర్గః.

ప్ర. అ. ఇతి=ఈవిధముగా, సువేలే శైలే=సువేలపర్వతమునందు, అధిష్ఠితమ్=నిలచి ఉన్న, ఇదమ్=ఈ, సర్వమ్=సమస్తమైన, వానరం బలమ్=వానరసైన్యము, తవ= నీకు, సమాఖ్యాతమ్=వర్ణించి చెప్పబడినది. శేషకార్యే=మిగిలిన కార్యమునందు, భవాన్=నీవే, గతిః=గతి.

తా. సువేలపర్వతమునందున్న వానరసైన్యము నంతనూ గూర్చి నీకు వర్ణించి చెప్పినాను. ఇటుపై ఏమి చేయవలెనో నీవే నిర్ణయించవలెను. 35

*"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ముప్పదవ సర్గ సమాప్తము.*

అథ ఏకత్రింశః సర్గః

[రావణుడు రాముని మాయాశిరస్సు చేయించి తీసికొనివచ్చి సీతకు చూపి ఆమెకు దుఃఖము కలిగించుట.]

మూ. తతస్తమక్షోభ్యబలం లఙ్కాయాం నృపతేశ్చరాః,
సువేలే రాఘవం శైలే నివిష్టం ప్రత్యవేదయన్. 1

ప్ర. అ.తతః=అటుపిమ్మట, నృపతేః=రాజుయొక్క, చరాః=గూఢచారులు, అక్షోభ్యబలమ్=క్షోభింప శక్యముకాని సేవగల, తం రాఘవమ్=ఆ రాముణ్ణి, లఙ్కాయామ్= లంకయందు, సువేలే శైలే=సువేలపర్వతమునందు, నివిష్టమ్=నిలిచి ఉన్నవానినిగా, ప్రత్యవేదయన్=తెలిపిరి.

తా. పిమ్మట, క్షోభింప శక్యముకాని సైన్యము గల రాముడు లంకలో, సువేలపర్వతముమీద నిలచి ఉన్నట్లు రావణుని గూఢచారులు అతనికి తెలిపిరి.

మూ. చారాణాం రావణః శ్రుత్వా ప్రాప్తం రామం మహాబలమ్,
జాతోద్వేగోఽభవత్కించిత్సచివానిదమబ్రవీత్. 2

ప్ర. అ.రావణః=రావణుడు, మహాబలమ్=గొప్ప సైన్యము గల, రామమ్=రాముణ్ణి, ప్రాప్తమ్=వచ్చినవానినిగా, చారాణామ్=గూఢచారులనుండి, శ్రుత్వా=విని, కించిత్=కొంచెము, జాతోద్వేగః=పుట్టిన బెదురు కలవాడై, సచివాన్=అనుచరులను గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. రాముడు గొప్ప సైన్యముతో వచ్చి ఉన్నా డని రావణుడు గూఢచారుల ద్వారా తెలిసికొని, కొంచెము దిగులుచెంది అనుచరులతో ఇట్లనెను.

మూ. మన్త్రిణః శీఘ్రమాయాన్తు సర్వే వై సుసమాహితాః,
అయం నో మన్త్రకాలో హి సంప్రాప్త ఇతి రాక్షసాః. 3

ప్ర. అ. నః=మాకు, అయమ్=ఈ, మన్త్రకాలః=ఆలోచించు సమయము, సంప్రాప్తః ఇతి=వచ్చినది గాన, మన్త్రిణః=మంత్రులైన, రాక్షసాః=రాక్షసులు, సర్వే=అందరూ, సుసమాహితాః=బాగా సావధానచిత్తులై, శీఘ్రమ్=శీఘ్రముగా, ఆయాన్తు= వచ్చెదరు గాక.

తా. మాకు ఆలోచన చేయు సమయము వచ్చినది. అందుచేత మంత్రులైన రాక్షసు లందరు సావధానచిత్తులై వెంటనే వచ్చెదరుగాక. 3

మూ. తస్య తచ్ఛాసనం శ్రుత్వా మన్త్రిణోఽభ్యాగమన్ ద్రుతమ్,
తతః స మన్త్రయామాస రాక్షసైః సచివైః సహ. 4

ప్ర. అ. తస్య=ఆతనియొక్క, తత్=ఆ, శాసనమ్=శాసనమును, శ్రుత్వా=విని, మన్త్రిణః=మంత్రులు, ద్రుతమ్=శీఘ్రముగా, అభ్యాగమన్=వచ్చిరి. తతః= అటుపిమ్మట, సః=ఆతడు, రాక్షసైః=రాక్షసులైన, సచివైః సహ=మంత్రులతో కూడ, మన్త్రయామాస=ఆలోచించెను.

తా. ఆతని ఆజ్ఞ ప్రకారము మంత్రులు శీఘ్రముగా వచ్చిరి. పిమ్మట ఆతడు సచివులైన రాక్షసులతో ఆలోచన చేసెను. 4

మూ. మన్త్రయిత్వా తు దుర్ధర్షః క్షమం యత్తదనన్తరమ్,
విసర్జయిత్వా సచివాన్ ప్రవివేశ స్వమాలయమ్. 5.

ప్ర. అ. దుర్ధర్షః=ఎదిరింప శక్యముకాని ఆతడు, అనన్తరమ్=అనంతరము, యత్= ఏది, క్షమమ్=తగినదో, తత్=దానిని, మన్త్రయిత్వా=ఆలోచించి, సచివాన్= మంత్రులను, విసర్జయిత్వా=పంపివేసి, స్వమ్=తన, ఆలయమ్=గృహమును, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. ఎదిరింప శక్యముకాని ఆ రావణుడు, తరువాత చేయవలసినదానిని గూర్చి ఆలోచించి, ఆ మంత్రులను పంపివేసి, తన ఇంటిలో ప్రవేశించెను.

మూ. తతో రాక్షసమాదాయ విద్యుజ్జిహ్వం మహాబలమ్,
మాయావిదం మహామాయః ప్రావిశద్యత్ర మైథిలీ. 6

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహామాయః=గొప్ప మాయ గల ఆ రావణుడు, మహాబలమ్=గొప్ప బలము గల, మాయావిదమ్=మాయలు ఎరిగిన, విద్యుజ్జిహ్వమ్= విద్యుజ్జిహ్వుణ్ణి, ఆదాయ=తీసికొని, మైథిలీ=సీత, యత్ర=ఎక్కడ ఉన్నదో ఆ ప్రదేశమును, ప్రావిశత్=ప్రవేశించెను.

తా. పిమ్మట, గొప్ప మాయలు గల ఆ రావణుడు మాయలు తెలిసిన, మహాబలవంతుడైన విద్యుజ్జిహ్వుని వెంటబెట్టుకొని సీత ఉన్న చోటుకు వెళ్లెను.

మూ. విద్యుజ్జిహ్వం చ మాయాజ్ఞమబ్రవీద్రాక్షసాధిపః,
మోహయిష్యావహే సీతాం మాయయా జనకాత్మజామ్. 7

ప్ర. అ.రాక్షసాధిపః=రావణుడు, మాయాజ్ఞమ్=మాయలు ఎరిగిన, విద్యుజ్జిహ్వమ్=విద్యుజ్జిహ్వుని గూర్చి, అబ్రవీత్ చ=పలికెను కూడ. జనకాత్మజామ్=జనకుని కుమార్తెయైన, సీతామ్=సీతను, మాయయా=మాయచేత, మోహయిష్యావహే=మోహింపచేసెదము.

తా. రావణుడు మాయలు తెలిసిన ఆ విద్యుజ్జిహ్వునితో ఇట్లు పలికెను. "జనకుని కుమార్తెయైన సీతను మాయచేత మోహింపచేసెదము." 7

మూ. శిరో మాయామయం గృహ్య రాఘవస్య నిశాచర,
మాం త్వం సముపతిష్ఠస్వ మహచ్చ సశరం ధనుః. 8

ప్ర. అ.నిశాచర=ఓ ! రాక్షసుడా ! రాఘవస్య=రామునియొక్క, మాయా మయమ్= మాయావికారమైన, శిరః=శిరస్సును, సశరమ్=బాణముతో కూడిన, మహత్=గొప్పదైన, ధనుః చ=ధనస్సునూ, గృహ్య=గ్రహించి, మామ్=నన్ను, త్వమ్=నీవు, సముపతిష్ఠస్వ=సమీపించుము.

తా. "ఓ ! రాక్షసుడా ! రాముని శిరస్సును, ఆతని ధనుర్బాణములను మాయచేత నిర్మించి, నావద్దకు తీసికొని రమ్ము." 8

మూ. ఏవముక్త స్తథేత్యాహ విద్యుజ్జిహ్వో నిశాచరః,
దర్శయామాస తాం మాయాం సుప్రయుక్తాం స రావణే, 9
తస్య తుష్టోఽభవద్రాజా ప్రదదౌ చ విభూషణమ్.

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, నిశాచరః=రాక్షసుడైన, విద్యుజ్జిహ్వః=విద్యుజ్జిహ్వుడు, తథేతి="అట్లే"అని, ఆహ=పలికెను. సుప్రయుక్తామ్=బాగా ప్రయోగించబడిన, తాం మాయామ్=ఆ మాయను, సః=ఆతడు, రావణే=రావణునియందు, దర్శయామాస=చూపెను. రాజా=రాజు, తస్య=వానికి, తుష్టః=సంతోషించినవాడు, అభవత్=ఆయెను. విభూషణమ్= అలంకారమును, ప్రదదే చ=ఇచ్చెను కూడ.

తా. రావణుని మాటలు విని విద్యుజ్జిహ్వుడు "అట్లే చేసెదను" అని పలికి తాను బాగుగా చేసిన ఆ మాయను రావణునకు చూపెను. రావణుడు సంతోషించి ఆతనికి ఒక ఆభరణమును బహూకరించెను. 9

మూ. అశోకవనికాయాం చ సీతాదర్శనలాలసః, 10
నైరృతానామధిపతిః సంవివేశ మహాబలః.

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, నైరృతానామ్ అధిపతిః=రాక్షసరాజు, సీతాదర్శనలాలసః=సీతను చూచుటయందు ఆసక్తి కలవాడై, అశోకవనికాయామ్=అశోకవనమునందు, సంవివేశ=ప్రవేశించెను.

తా. గొప్ప బలము గల ఆ రావణుడు సీతను చూడవలె నను కోరికతో అశోకవనములో ప్రవేశించెను. 10

మూ. తతో దీనామదైన్యార్హాం దదర్శ ధనదానుజః, 11
అధోముఖీం శోకపరాముపవిష్టాం మహీతలే,
భర్తారమేవ ధ్యాయన్తీమశోకవనికాం గతామ్. 12

ప్ర. అ. తతః=అటు పిమ్మట, ధనదానుజః=కుబేరుని తమ్ముడైన రావణుడు, దీనామ్= దీనురాలు, అదైన్యార్హామ్=దైన్యమునకు తగనిది, అధోముఖీమ్=క్రిందికి ముఖము గలది, శోకపరామ్=శోకమునకు వశురాలు, అశోకవనికామ్=అశోకవనమును, గతామ్= పొందినది, మహీతలే=నేలమీద, ఉపవిష్టామ్=కూర్చున్నది, భర్తారమేవ=భర్తనే, ధ్యాయన్తీమ్=ధ్యానించుచున్నది అయిన, సీతను, దదర్శ=చూచెను.

తా. పిమ్మట ఆ రావణుడు అశోకవనములో నేలపై కూర్చొని ఉన్న దీనురాలైన సీతను చూచెను. దైన్యమునకు తగని ఆమె శోకాక్రాంతురాలై, ముఖము క్రిందికి వ్రాల్చి కూర్చుండి భర్తను మాత్రమే ధ్యానించుచుండెను.

మూ. ఉపాస్యమానాం ఘోరాభీ రాక్షసీభిరదూరతః,
ఉపసృత్య తతః సీతాం ప్రహర్షం నామ కీర్తయన్, 13
ఇదం చ వచనం ధృష్టమువాచ జనకాత్మజామ్.

ప్ర. అ. తతః=అటు పిమ్మట, అదూరతః=సమీపమునందు, ఘోరాభిః= భయంకరలైన, రాక్షసీభిః=రాక్షసస్త్రీలచేత, ఉపాస్యమానామ్=దగ్గర కూర్చొని రక్షింపబడుచున్న, సీతామ్= సీతను, ఉపసృత్య=సమీపించి, ప్రహర్షం నామ=ఏదో ఆనందకరమైన విషయ మన్నట్లు, కీర్తయన్=చెప్పుచు, జనకాత్మజామ్=సీతను గూర్చి, ధృష్టమ్=ధార్ష్ట్యముతో కూడిన, ఇదం వచనమ్=ఈ వచనమును, ఉవాచ=పలికెను.

తా. భయంకరముగా ఉన్న రాక్షసస్త్రీలు సీత సమీపమునందే కుర్చుండి ఆమెను రక్షించుచుండిరి. అట్టి సీతను సమీపించి రావణుడు సంతోషవార్త చెప్పుచున్నట్లు మాటలాడుచు ధార్ష్ట్యముతో కూడిన మాటలు పలికెను. 13

మూ. సాన్త్వ్యమానా మయా భద్రే యమాశ్రిత్య విమన్యసే,
ఖరహన్తా స తే భర్తా రాఘవః సమరే హతః. 14

ప్ర. అ. భద్రే=మంగళప్రదురాలా ! మయా=నాచేత, సాన్త్వ్యమానా= బ్రతిమాలుకొనబడుచున్న నీవు, యమ్=ఎవనిని, ఆశ్రిత్య=ఆశ్రయించి, విమన్యసే= అనాదరము చేయుచున్నావో, సః=అ, తే భర్తా=నీ భర్తయైన, ఖరహన్తా=ఖరుణ్ణి సంహరించిన, రాఘవః=రాముడు, సమరే=యుద్ధమునందు, హతః=చంపబడినాడు.

తా.ఓ ! సీతా ! నేను ఎంత బ్రతిమాలినను ఎవని అండ చూచుకొని నీవు నన్ను అనాదరము చేసినావో, ఆ ఖరసంహారకుడైన, నీ భర్త, రాముడు

మూ. ఛిన్నం తే సర్వథా మూలం దర్పశ్చ విహతో మయా,
వ్యసనేనాత్మనః సీతే మమ భార్యా భవిష్యసి. 15

ప్ర. అ. సీతే=సీతా ! సర్వథా=అన్నివిధములా, మయా=నాచేత, తే మూలమ్=నీ మొదలు, ఛిన్నమ్=ఛేదింపబడినది. దర్పశ్చ=దర్పము కూడ, విహతః=కొట్టబడినది. ఆత్మనః=నీయొక్క, వ్యసనేన=దుఃఖముచేత, మమ=నాయొక్క, భార్యా=భార్యవుగా, భవిష్యసి=కాగలవు.

తా. సీతా ! అన్ని విధాలా నీ మూలమును ఛేదించి నీ గర్వమును అణచివేసినాను. ఈ విధముగా వ్యసనములో చిక్కుకున్న నీవు నా భార్యవు అగుము. 15

మూ. విసృజైతాం మతిం మూఢే కిం మృతేన కరిష్యసి,
భవస్వ భద్రే భార్యాణాం సర్వాసామీశ్వరీ మమ. 16

ప్ర. అ. మూఢే=మూఢురాలా ! ఏతామ్=ఈ, మతిమ్=బుద్ధిని, విసృజ= విడువుము. మృతేన=చచ్చినవానితో, కిం కరిష్యసి=ఏమి చేసెదవు? భద్రే=మంగళప్రదురాలా ! మమ=నాయొక్క, సర్వాసామ్=సమస్తమైన, భార్యాణామ్=భార్యల యొక్క, ఈశ్వరీ=అధిపతివి, భవ=అగుము.

తా. మూఢురాలా ! ఇంక తెలివి తక్కువ ఆలోచనలు వదిలిపెట్టుము. చచ్చినవానితో ఏమి చేసెదవు ? ఓ ! మంగళప్రదురాలా ! నా అందరి భార్యలమీదా ఆధిపత్యము పొందుము. 16

మూ. అల్పపుణ్యే నివృత్తార్థే మూఢే పణ్డితమానిని,
శృణు భర్తృవధం సీతే ఘోరం వృత్రవధం యథా. 17

ప్ర. అ. అల్పపుణ్యే=అల్పమైన పుణ్యము గలదానా ! నివృత్తార్థే=విఫలమైన ప్రయోజనము గలదానా ! మూఢే=మూఢురాలా ! పణ్డితమానిని=పండితురాలవని భావించేదానా ! సీతే=సీతా ! వృత్రవధం యథా=వృత్రాసురవధ వలె, ఘోరమ్=భయంకరమైన, భర్తృవధమ్=భర్తయొక్క వధను గూర్చి, శృణు=వినుము.

తా. అల్పపుణ్యము గలదానా! విఫలమైన కోరిక గలదానా ! మూఢురాలా ! పండితురాలవనే అభిమానము గలదానా ! సీతా ! భయంకరమైన వృత్రాసురవధవంటి నీ భర్త వధను గూర్చి వినుము. 17

మూ. సమాయాతః సముద్రాన్తం హన్తుం మాం కిల రాఘవః,
వానరేన్ద్రప్రణీతేన బలేన మహతా వృతః. 18

ప్ర. అ.రాఘవః=రాముడు, వానరేన్ద్రప్రణీతేన=సుగ్రీవునిచేత నడుపబడిన, మహతా=గొప్ప, బలేన=సైన్యముతో, వృతః=కూడినవాడై, మామ్=నన్ను, హన్తుమ్=చంపుటకు, సముద్రాన్తమ్=సముద్రసమీపమునుగూర్చి, సమాయాతః కిల= వచ్చినాడట.

తా. రాముడు సుగ్రీవునిచేత నడుపబడిన గొప్ప సైన్యముతో కూడి నన్ను చంపుటకై సముద్రము దాకా వచ్చినాడట. 18

మూ. సంనివిష్టః సముద్రస్య పీడ్య తీరమథోత్తరమ్, 19
బలేన మహతా రామో వ్రజత్యస్తం దివాకరే.

ప్ర. అ. అథ=ఆటుపిమ్మట, దివాకరే=సూర్యుడు, అస్తమ్=అస్తాద్రిని, వ్రజతి సతి=పొందుచుండగా, రామః=రాముడు, మహతా=గొప్పదైన, బలేన=సేనతో, సముద్రస్య=సముద్రముయొక్క, ఉత్తరమ్=ఉత్తరమైన, తీరమ్=తీరమును, పీడ్య=పీడించి, సంనివిష్టః=నిలిచినాడు.

తా. పిమ్మట రాముడు సూర్యాస్తమయసమయమునందు గొప్ప సైన్యముతో సముద్రతీరమును పీడించి విడిదిచేసి ఉండెను. 19

మూ. అథాధ్వని పరిశ్రాన్తమర్ధరాత్రే స్థితం బలమ్, 20
సుఖసుప్తం సమాసాద్య చరితం ప్రథమం చరైః.

ప్ర. అ.అథ=ఆటుపిమ్మట, అధ్వని=మార్గమునందు, పరిశ్రాన్తమ్=అలసిన, అర్ధరాత్రే=అర్ధరాత్రి సమయమునందు, సుఖసుప్తమ్=సుఖముగా నిద్రించుచు, స్థితమ్=ఉన్న, బలమ్=సైన్యము, ప్రథమమ్=ముందుగా, సమాసాద్య=సమీపించి, చరైః=గూఢచారుల చేత, చరితమ్=పరీక్షింపబడినది.

తా. మార్గమునందు బాగా అలసి అర్ధరాత్రియందు నిద్రించి ఉన్న ఆ సైన్యమును ముందుగా నా గూఢచారులు బాగుగా పరీక్షించిరి. 20

మూ. తత్ప్రహస్తప్రణీతేన బలేన మహతా మమ, 21
బలమస్య హతం రాత్రౌ యత్ర రామః సలక్ష్మణః.

ప్ర. అ. సలక్ష్మణః=లక్ష్మణునితో కూడిన, రామః=రాముడు, యత్ర=ఎక్కడ ఉన్నాడో అక్కడ, ప్రహస్తప్రణీతేన=ప్రహస్తునిచేత తీసికొని వెళ్లబడిన, మహతా=గొప్పదైన, మమ బలేన=నా సేనచేత, అస్య=ఈ రామునియొక్క, బలమ్=సేన, రాత్రౌ=రాత్రియందు, హతమ్=చంపబడినది.

తా. ప్రహస్తునిచేత నడిపింపబడిన నా గొప్ప సైన్యము రామలక్ష్మణులు ఉన్న ప్రదేశమునందే, రాత్రియందు రాముని గొప్ప సైన్యమును చంపివేసెను. 21

మూ. పట్టిశాన్ పరిఘాంశ్చక్రాన్యృష్టీర్దణ్డాన్మహాయుధాన్, 22
బాణజాలాని శూలాని భాస్వరాన్ కూటముద్గరాన్.
యష్టీశ్చ తోమరాన్ ప్రాసాంశ్చక్రాణి ముసలాని చ, 23
ఉద్యమ్యోద్యమ్య రక్షోభిర్వానరేషు నిపాతితాః.

ప్ర. అ. పట్టిశాన్=పట్టిశములను, పరిఘాన్=పరిఘలను, చక్రాన్=చిన్న చక్రములను, ఋష్టీః=ఋష్టులను, దణ్డాన్=దండములను, మహాయుధాన్=గొప్ప ఆయుధములను, బాణజాలాని=బాణముల సముదాయములను, శూలాని=శూలములను, భాస్వరాన్= ప్రకాశించుచున్న, కూటముద్గరాన్=మేకు లున్న గదలను, యష్టీశ్చ=కర్రలను, తోమరాన్=తోమరములను, ప్రాసాన్=ప్రాసలను, చక్రాణి= పెద్ద చక్రములను, ముసలాని చ= ముసలములను, ఉద్యమ్య ఉద్యమ్య=ఎత్తి ఎత్తి, రక్షోభిః=రాక్షసులచేత, వానరేషు= వానరుల మీద, నిపాతితాః=పడవేయబడినవి.

తా. రాక్షసులు పట్టిశములు, పరిఘలు, చిన్న చక్రములు, పెద్ద చక్రములు, ఋష్టులు, దండములు, గొప్ప ఇతర ఆయుధములు, బాణములు, శూలములు, మెరయుచున్న ముద్గరములు, యష్టులు, తోమరములు, ప్రాసలు, ముసలములు ఎత్తి ఎత్తి వానరులమీద పడవేసి వాళ్లను సంహరించిరి.22, 23

మూ. అథ సుప్తస్య రామస్య ప్రహస్తేన ప్రమాథినా, 24
అసక్తం కృతహస్తేన శిరశ్ఛిన్నం మహాసినా.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ప్రమాథినా=హింసించేవాడైన, కృతహస్తేన=చేయబడిన హస్తము గల (మంచి నేర్పు గల), ప్రహస్తేన=ప్రహస్తునిచేత, మహాసినా=గొప్ప ఖడ్గముచేత, సుప్తస్య=నిద్రపోవుచున్న, రామస్య=రామునియొక్క, శిరః=శిరస్సు, అసక్తమ్= అడ్డము లేకుండగా, ఛిన్నమ్=ఛేదించబడినది.

తా. పిమ్మట, హింసించే స్వభావము గలవాడు, మంచి నేర్పరి అయిన ప్రహస్తుడు నిద్రపోవుచున్న రాముని శిరస్సును గొప్ప ఖడ్గముచేత, ఎట్టి అడ్డంకులు లేకుండగా, నరికివేసెను. 24

మూ. విభీషణః సముత్పత్య నిగృహీతో యదృచ్ఛయా, 25
దిశం ప్రవ్రాజితః సైన్యైర్లక్ష్మణః ప్లవగైః సహ.

ప్ర. అ. యదృచ్ఛయా=దైవవశముచేత, విభీషణః=విభీషణుడు, సముత్పత్య=పైకి ఎగిరి, నిగృహీతః=నిగ్రహింపబడినాడు. లక్ష్మణః=లక్ష్మణుడు, ప్లవగైః సహ=వానరులతో కూడ, దిశమ్=దిక్కును గూర్చి, ప్రవ్రాజితః=పారిపోవునట్లు చేయబడినాడు.

తా. దైవవశముచేత రాక్షసులు ఎగిరి ఆక్రమించి విభీషణుని కూడ పట్టుకొనిరి. లక్ష్మణుడు ఇతరవానరులతో కూడ దిక్కులు పట్టి పారిపోయినాడు.

మూ. సుగ్రీవో గ్రీవయా సీతే భగ్నయా ప్లవగాధిపః, 26
నిరస్తహనుకః శేతే హనుమాన్ రాక్షసై ర్హతః.

ప్ర. అ. సీతే=సీతా ! ప్లవగాధిపః=వానరరాజైన, సుగ్రీవః=సుగ్రీవుడు, భగ్నయా=విరిగిన, గ్రీవయా=కంఠముతో, హనుమాన్=హనుమంతుడు, రాక్షసైః=రాక్షసులచేత, నిరస్తహనుకః=తొలగించబడిన గడ్డముకలవాడై, హతః=చంపబడి, శేతే= శయనించినాడు.

తా. సీతా ! వానరరాజైన సుగ్రీవుని కంఠమును రాక్షసులు విరచివేసిరి. హనుమంతుని గడ్డమును పగులగొట్టి చంపిరి. 26

మూ. జామ్బవానథ జానుభ్యాముత్పతన్నిహతో యుధి, 27
పట్టిశైర్బహుభిశ్ఛిన్నో నికృత్తః పాదపో యథా.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, జానుభ్యామ్=మోకాళ్ళతో, ఉత్పతన్=పైకి ఎగురుచున్న, జామ్బవాన్=జాంబవంతుడు, యుధి=యుద్ధమునందు, నిహతః=చంపబడినాడు. బహుభిః=అనేకమైన, పట్టిశైః=పట్టిశములచేత, ఛిన్నః=ఛేదింపబడినవాడై, పాదపో యథా=వృక్షము వలె, ఛిన్నః=ఛేదించబడినాడు.

తా. యుద్ధములో మోకాళ్లమీద పైకి లేచిన జాంబవంతుడు చంపబడినాడు. అనేకమైన పట్టిశములచేత భేదింపబడి వృక్షము వలె క్రింద పడగొట్టబడినాడు. 27

మూ. మైన్దశ్చ ద్వివిదశ్చోభౌ తౌ వానరవరర్షభౌ, 28
నిఃశ్వసన్తౌ రుదన్తౌ చ రుధిరేణ పరీవృతౌ,
అసినా వ్యాయతౌ ఛిన్నౌ మధ్యే హ్యరినిషూదనౌ. 29

ప్ర. అ. వ్యాయతౌ=పొడవైనవారు, అరినిషూదనౌ=శత్రువులను నశింపచేసేవారు అయిన, మైన్దశ్చ=మైందుడు, ద్వివిదశ్చ=ద్వివిదుడు అను, ఉభౌ=ఇద్దరు, వానరర్షభౌ= వానరశ్రేష్ఠులు, నిఃశ్వసన్తౌ=నిట్టూర్చుచు, రుదన్తౌ=ఏడ్చుచు, రుధిరేణ=రక్తముచేత, పరీవృతౌ=కూడినవారై, అసినా=ఖడ్గముచేత, మధ్యే=నడుమునందు, ఛిన్నౌ= ఛేదించబడిరి.

తా. ఎత్తైన శరీరములు గలవారు, శత్రువినాశకులు అయిన మైందద్వివిదులను వానరశ్రేష్ఠులు, నిట్టూర్చుచు, రక్తముతో తడిసి, ఏడ్చుచుండగా నడుముల వద్దను నరకబడిరి. 28, 29

మూ. అనుష్వనతి మేదిన్యాం పనసః పనసో యథా, 30
నారాచైర్బహుభిశ్ఛిన్నః శేతే దర్యాం దరీముఖః.
కుముదస్తు మహాతేజా విష్కూజన్ సాయకైర్హతః. 31

ప్ర. అ. పనసో యథా=పనసపండు వంటి, పనసః=పనసుడు, మేదిన్యామ్=నేలమీద, అనుష్వనతి=అరచుచున్నాడు. దరీముఖః=దరీముఖుడు, బహుభిః=అనేకమైన, నారాచైః=నారాచబాణములచేత, ఛిన్నః=ఛేదించబడినవాడై, దర్యామ్=గుహలో, శేతే= శయనించుచున్నాడు. విష్కూజన్=అరచుచున్న, మహా తేజాః=గొప్ప తేజస్సు గల, కుముదస్తు=కుముదుడైతే, సాయకైః=బాణములచేత, హతః=చంపబడినాడు.

తా. పనసుడు కోసిన పనసచెట్టు వలె నేలపై బడి ఏడ్చుచున్నాడు. దరీముఖుడు అనేక నారాచబాణములచేత ఛేదింపబడి గుహలో పడి ఉన్నాడు. గొప్ప తేజస్సు గల కుముదుడు అరచుచుండగా బాణములచేత చంపబడినాడు.

మూ. అఙ్గదో బహుభిశ్ఛిన్నః శరైరాసాద్య రాక్షసైః,
పరితో రుధిరోద్గారీ క్షితౌ నిపతితాఙ్గదః. 32

ప్ర. అ. పరితః=అంతటా, రుధిరోద్గారీ=రక్తమును స్రవించుచున్న, క్షితౌ=నేలమీద, నిపతితాఙ్గదః=పడిన బాహుపురులు గల, అఙ్గదః=అంగదుడు, రాక్షసైః=రాక్షసులచేత, ఆసాద్య=సమీపించి, బహుభిః=అనేకమైన, శరైః=శరములచేత, ఛిన్నః=ఛేదించబడినాడు.

తా. రాక్షసులు చేరి అనేకబాణములచేత ఛేదించగా అంగదుడు, తన అంగదములు నేలమీద పడిపోగా, రక్తమును స్రవించుచు పడి ఉన్నాడు. 32

మూ. హరయో మథితా నాగైరథ జాలైస్తథాపరే,
శయానా మృదితాస్తత్ర వాయువేగైరివామ్బుదాః. 33

ప్ర. అ. తత్ర=అక్కడ, శయానాః=శయనించి ఉన్న, అపరే=ఇతరులైన, హరయః=వానరులు, నాగైః=ఏనుగులచేతను, తథా=మరియు, రథజాలైః=రథసముదాయములచేతను, వాయువేగైః=వాయువేగములచేత, అమ్బుదాః ఇవ=మేఘములు వలె, మృదితాః= మర్దించబడినారు.

తా. అక్కడ నిద్రపోవుచున్న ఇతరవానరులను ఏనుగులు, రథములు, మేఘములను వాయువేగములు వలె మర్దించినవి. 33

మూ. ప్రసృతాశ్చ పరే త్రస్తాః హన్యమానా జఘన్యతః,
అనుద్రుతాస్తు రక్షోభిః సింహైరివ మహాద్విపాః. 34

ప్ర. అ. పరే=ఇతరులు, జఘన్యతః=వెనుకనుండి, హన్యమానాః= చంపబడుచున్నవారై, సింహైః=సింహములచేత, మహాద్విపాః ఇవ=గొప్ప ఏనుగులు వలె, రక్షోభిః=రాక్షసులచేత, అనుద్రుతాః=తరమబడుచున్నవారై, త్రస్తాః=భయపడినవారై, ప్రసృతాః=పారిపోయిరి.

తా. మరికొందరు వానరులు, ఏనుగులను సింహములు వలె రాక్షసులు వెనుకనుండి తరుముతూ వచ్చి కొట్టుచుండగా భయపడి పారిపోయిరి. 34

మూ. సాగరే పతితాః కేచిత్కేచిద్గగనమాశ్రితాః,
ఋక్షా వృక్షానుపారూఢా వానరైర్వ్యతిమిశ్రితాః. 35

ప్ర. అ. కేచిత్=కొందరు, సాగరే=సముద్రమునందు, పతితాః=పడిపోయిరి. కేచిత్=కొందరు, గగనమ్=ఆకాశమును, ఆశ్రితాః=ఆశ్రయించివారు. ఋక్షాః= భల్లూకములు, వానరైః=వానరులతో, వ్యతిమిశ్రితాః=కలిసినవారై, వృక్షాన్= వృక్షములను, ఉపారూఢాః=ఎక్కినవి.

తా. కొందరు వానరులు సముద్రములో పడిపోగా మరి కొందరు ఆకాశముమీదికి ఎగిరిపోయిరి. కొందరు వానరులు, భల్లూకములు చెట్లపైకి ఎక్కినవి. 35

మూ. సాగరస్య చ తీరేషు శైలేషు చ వనేషు చ,
పిఙ్గలాస్తే విరూపాక్షై రాక్షసైర్బహవో హతాః. 36

ప్ర. అ. తే=ఆ, బహవః=అనేకమైన, పిఙ్గలాః=వానరులు, సాగరస్య= సముద్రముయొక్క, తీరేషు=తీరములయందు, శైలేషు చ=శైలములయందు, వనేషు చ= వనములయందు, విరూపాక్షైః=వికృతములైన నేత్రములు గల, రాక్షసైః=రాక్షసుల చేత, హతాః=చంపబడినారు.

తా. చాలమంది వానరులను వికృతములైన నేత్రములు గల రాక్షసులు సముద్రతీరప్రదేశములయందు, పర్వతములయందు, వనములందు చంపివేసిరి.36

మూ. ఏవం తవ హతో భర్తా ససైన్యో మమ సేనయా,
క్షతజార్ద్రం రజోధ్వస్తమిదం చాస్యాహృతం శిరః. 37

ప్ర. అ. ఏవమ్=ఈ విధముగా, ససైన్యః=సైన్యముతో కూడిన, తవ=నీయొక్క, భర్తా=భర్త, మమ సేనయా=నా సేనచేత, హతః=చంపబడినాడు. అస్య=వీనియొక్క, క్షతజార్ద్రమ్=రక్తముచేత తడిగా ఉన్న, రజోధ్వస్తమ్=పరాగముచేత పాడైన, ఇదమ్=ఈ, శిరః=శిరస్సు, ఆహృతమ్=తీసికొనిరాబడినది.

చంపివేసినది. రక్తముతో తడిసిన ఆతని శిరస్సు తీసికొనివచ్చితిని. 37

మూ. తతః పరమదుర్ధర్షో రావణో రాక్షసేశ్వరః,
సీతాయాముపశృణ్వత్యాం రాక్షసీమిద మబ్రవీత్. 38

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పరమదుర్ధర్షః=మిక్కిలి ఎదిరింప శక్యముకాని, రాక్షసేశ్వరః=రాక్షసప్రభువైన, రావణః=రావణుడు, సీతాయామ్=సీత, ఉపశృణ్వత్యామ్=వినుచుండగా, రాక్షసీమ్=రాక్షసస్త్రీని గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్= పలికెను.

తా. పిమ్మట ఎదిరింప శక్యముకాని, రాక్షసప్రభువైన రావణుడు సీత వినుచుండగా ఒక రాక్షసితో ఇట్లు పలికెను. 38

మూ. రాక్షసం క్రూరకర్మాణం విద్యుజ్జిహ్వం సమానయ,
యేన తద్రాఘవశిరః సఙ్గ్రామాత్స్వయమాహృతమ్. 39

ప్ర. అ. యేన=ఎవనిచేత, తత్=ఆ, రాఘవశిరః=రాముని శిరస్సు, సఙ్గ్రామాత్=యుద్ధమునుండి, స్వయమ్=స్వయముగా, ఆహృతమ్=తీసికొనిరాబడినదో అట్టి, క్రూరకర్మాణమ్=క్రూరమైన కర్మ గల, రాక్షసమ్=రాక్షసుడైన, విద్యుజ్జిహ్వమ్= విద్యుజ్జిహ్వుని, సమానయ=తీసికొనిరమ్ము.

తా. క్రూరకర్మ లాచరించు రాక్షసుడైన ఏ విద్యుజ్జిహ్వుడు రాముని శిరస్సును యుద్ధరంగమునుండి స్వయముగా తీసికొని వచ్చినాడో ఆతనిని ఇక్కడికి తీసికొనిరమ్ము. 39

మూ. విద్యుజ్జిహ్వ స్తదా గృహ్య శిరస్తత్సశరాసనమ్,
ప్రణామం శిరసా కృత్వా రావణస్యాగ్రతః స్థితః. 40

ప్ర. అ. తదా=అప్పుడు, విద్యుజ్జిహ్వః=విద్యుజ్జిహ్వుడు, సశరాసనమ్=ధనస్సుతో కూడిన, తత్ శిరః=ఆ శిరస్సును, గృహ్య=గ్రహించి, శిరసా=శిరస్సుచేత, ప్రణామమ్=నమస్కారమును, కృత్వా=చేసి, రావణస్య=రావణునియొక్క, అగ్రతః=ఎదుట, స్థితః=నిలచెను.

తా. అప్పుడు విద్యుజ్జిహ్వుడు ఆ శిరస్సును, ధనస్సును తీసికొనివచ్చి, తల వంచి నమస్కరించి రావణుని ఎదుట నిలచెను. 40

మూ. తమబ్రవీత్తతో రాజా రావణో రాక్షసం స్థితమ్,
విద్యుజ్జిహ్వం మహాజిహ్వం సమీపపరివర్తినమ్. 41

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాజా=రాజైన, రావణః=రావణుడు, మహాజిహ్వమ్=పెద్ద నాలుక గలవాడు, సమీపపరివర్తినమ్=సమీపమునం దుండు

వాడు అయిన, స్థితమ్=నిలచిన, రాక్షసమ్=రాక్షసుడైన, తం విద్యుజ్జిహ్వమ్=ఆ విద్యుజిహ్వుని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట రాజైన రావణుడు తన దగ్గర సంచరించువాడు (అంతరంగికసేవకుడు), పెద్ద నాలుక గలవాడు, రాక్షసుడూ అయిన అక్కడ నిలచి ఉన్న విద్యుజ్జిహ్వునితో ఇట్లు పలికెను. 41

మూ. అగ్రతః కురు సీతాయాః శీఘ్రం దాశరథేః శిరః,
అవస్థాం పశ్చిమాం భర్తుః కృపణా సాధు పశ్యతు. 42

ప్ర. అ. దాశరథేః=రామునియొక్క, శిరః=శిరస్సును, శీఘ్రమ్=శీఘ్రముగా, సీతాయాః=సీతయొక్క, అగ్రతః=ఎదుట, కురు=ఉంచుము. కృపణా=దీనురాలైన ఈమె, భర్తుః=భర్తయొక్క, పశ్చిమామ్=చివరిదైన, అవస్థామ్=అవస్థను, సాధు= బాగుగా, పశ్యతు=చూచుగాక.

తా. రాముని శిరస్సును శీఘ్రముగా సీత ఎదుట ఉంచుము. దీనురాలైన ఈమె భర్తకు కలిగిన అంత్యావస్థను బాగా చూచుగాక. 42

మూ. ఏవముక్తం తు తద్రక్షః శిరస్తత్ప్రియదర్శనమ్,
ఉపనిక్షిప్య సీతాయాః క్షిప్రమన్తరధీయత. 43

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తమ్=పలకబడిన, తత్ రక్షః=ఆ రాక్షసుడు, ప్రియదర్శనమ్=ప్రియమైన దర్శనము గల, తత్=ఆ, శిరః=శిరస్సును, సీతాయాః= సీతయొక్క, ఉపనిక్షిప్య=సమీపమునందు ఉంచి, క్షిప్రమ్=శీఘ్రముగా, అన్తరధీయత= అంతర్ధానము చెందెను.

తా. రావణుని మాటలు విని ఆ రాక్షసుడు చూచుటకు అందముగా ఉన్న ఆ శిరస్సును సీత దగ్గర ఉంచి, వెంటనే అంతర్ధానము చెందెను. 43

మూ. రావణశ్చాపి చిక్షేప భాస్వరం కార్ముకం మహత్,
త్రిషు లోకేషు విఖ్యాతం రామస్యైతదితి బ్రువన్. 44

ప్ర. అ. రావణశ్చాపి=రావణుడు, ఏతత్=ఇది, రామస్య=రాముని యొక్క, త్రిషు లోకేషు=మూడు లోకములయందు, విఖ్యాతమ్=ప్రసిద్ధమైన ధనస్సు, ఇతి= అని, బ్రువన్=పలుకుచు, భాస్వరమ్=ప్రకాశించుచున్న, మహత్=గొప్పదైన, కార్ముకమ్=ధనస్సును, చిక్షేప= (సీత ముందు) విసిరెను.

తా. "ఇది మూడు లోకములలో ప్రసిద్ధమైన రాముని ధనస్సు" అని పలుకుచు రావణుడు ప్రకాశించుచున్న ఆ ధనస్సును సీత ఎదుటకు విసిరెను. 44

మూ. ఇదం తత్తవ రామస్య కార్ముకం జ్యాసమావృతమ్,
ఇహ ప్రహస్తేనానీతం తం హత్వా నిశి మానుషమ్. 45

ప్ర. అ. ఇదమ్=ఇది, తవ రామస్య=నీ రామునియొక్క, జ్యాసమావృతమ్=నారితో కూడిన, తత్=ఆ, కార్ముకమ్=ధనస్సు, నిశి=రాత్రియందు, తమ్=ఆ, మానుషమ్=మనుష్యుణ్ణి, హత్వా=చంపి, ఇహ=ఇక్కడికి, ప్రహస్తేన=ప్రహస్తుని చేత, ఆనీతమ్=తీసికొని రాబడినది.

తా. నారి కట్టిన నీ రాముని ధనస్సు ఇదే. రాత్రి ఆ మానవుణ్ణి చంపివేసి ప్రహస్తుడు ఇక్కడికి తీసికొని వచ్చినాడు. 45

మూ. స విద్యుజ్జిహ్వేన సహైవ తచ్ఛిరో
ధనుశ్చ భూమౌ వినికీర్య రావణః,
విదేహరాజస్య సుతాం యశస్వినీం
తతోఽబ్రవీత్తాం భవ మే వశానుగా. 46

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ఏకత్రింశః సర్గః.

ప్ర. అ. విద్యుజ్జిహ్వేన సహైవ=విద్యుజ్జిహ్వునితో కూడిన, సః రావణః=ఆ రావణుడు, తత్=ఆ, శిరః=శిరస్సును, ధనుశ్చ=ధనస్సును, భూమౌ=నేలమీద, వినికీర్య=పడవేసి, తతః=అటుపిమ్మట, విదేహరాజస్య=జనకమహారాజుయొక్క, సుతామ్=కుమార్తెయైన, యశస్వినీమ్=కీర్తిగల, తామ్=సీతను గూర్చి, మే=నాయొక్క, వశానుగా=వశమును చెందినదానవు, భవ=అగుము అని, అబ్రవీత్=పలికెను.

తా. విద్యుజ్జిహ్వునితో కూడిన ఆ రావణుడు రాముని శిరస్సును, ధనస్సును జనకరాజపుత్రి, కీర్తిమంతురాలు అయిన సీత ఎదుట పడవేసి "నీవు నాకు వశురాలవు అగుము" అని ఆమెతో పలికెను. 46

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ముప్పదియొకటవ సర్గ సమాప్తము.

అథ ద్వాత్రింశః సర్గః

[రాముని శిరస్సును ధనస్సును చూచి సీత విలపించుట; ఇంతలో ఎవరో దూత వచ్చి ఏమో చెప్పగా రావణుడు అక్కడినుండి వెళ్లిపోవుట.]

మూ. సా సీతా తచ్ఛిరో దృష్ట్వా తచ్చ కార్ముకముత్తమమ్,
సుగ్రీవప్రతిసంసర్గమాఖ్యాతం చ హనూమతా. 1
నయనే ముఖవర్ణం చ భర్తుస్తత్సదృశం ముఖమ్,
కేశాన్ కేశాన్తదేశం చ తం చ చూడామణిం శుభమ్. 2
ఏతైః సర్వైరభిజ్ఞానైరభిజ్ఞాయ సుదుఃఖితా,
విజగర్హే చ కైకేయీం క్రోశన్తీ కురరీ యథా. 3

ప్ర. అ. సా సీతా=ఆ సీత, తత్=ఆ, శిరః=శిరస్సును, ఉత్తమమ్=ఉత్తమమైన, తత్=ఆ, కార్ముకం చ=ధనస్సును, హనూమతా=హనుమంతునిచేత, ఆఖ్యాతమ్=చెప్పబడిన, సుగ్రీవప్రతిసంసర్గమ్=సుగ్రీవునితో సంబంధమును, నయనే=నేత్రములను, ముఖవర్ణం చ=ముఖముయొక్క వర్ణమును, భర్తుః=భర్తయొక్క, సదృశమ్=సమానమైన, తత్=ఆ, ముఖమ్=ముఖమును, కేశాన్=కేశములను, కేశాన్తదేశం చ=లలాటమును, తమ్=ఆ, శుభమ్=సుందరమైన, చూడామణిం చ= చూడామణిని, దృష్ట్వా=చూచి, ఏతైః=ఈ, సర్వైః=సమస్తమైన, అభిజ్ఞానైః=గుర్తులచేత, అభిజ్ఞాయ=గుర్తించి, సుదుఃఖితా=చాలా దుఃఖించినదై, కురరీ యథా=గోరింక వలె, క్రోశన్తీ=అరచుచున్నదై, కైకేయీమ్=కైకేయిని, విజగర్హే చ=నిందించెను.

తా. సీత ఆ శిరస్సును, ఉత్తమమైన ఆ ధనస్సును చూచెను. పూర్వము హనుమంతుడు చెప్పిన రామసుగ్రీవుల సఖ్యమును స్మరించి ఆ సుగ్రీవాదుల విషయమే ఈ రావణుడు చెప్పుచుండుట గమనించెను. భర్త నేత్రములు, ముఖము, ముఖవర్ణము, కేశములు, లలాటప్రదేశము, సుందరమైన చూడామణి మొదలైన గుర్తులచేత ఆ శిరస్సు రామునిదే అని గుర్తించి దుఃఖాక్రాంతురాలై గోరింక వలె ఏడ్చుచు ఈ ఆపదకు కారణమైన కైకేయిని నిందించెను. 1-3

మూ. సకామా భవ కైకేయి హతోఽయం కులనన్దనః,
కులముత్సాదితం సర్వం త్వయా కలహశీలయా. 4

ప్ర. అ. కైకేయి=కైకేయీ! సకామా=తీరిన కోరికగలదానవు, భవ=అగుము. కులనన్దనః=కులమునకు ఆనందము కలిగించు,

అయమ్=ఈ రాముడు, హతః= చంపబడినాడు. కలహశీలయా=కలహస్వభావము గల, త్వయా=నీచేత, సర్వమ్=సమస్తమైన, కులమ్=కులము, ఉత్సాదితమ్=నశింపచేయబడినది.

తా. కైకేయీ ! నీ కోరిక తీరినది. వంశమును ఆనందింపచేయు ఈ రాముడు చంపబడినాడు. కలహశీలురాలైన నీవు కులము వంతను నశింపచేసినావు.

మూ. ఆర్యేణ కిం న కైకేయ్యాః కృతం రామేణ విప్రియమ్,
యన్మయా చీరవసనం దత్త్వా ప్రవ్రాజితో వనమ్. 5

ప్ర. అ. ఆర్యేణ=పూజ్యుడైన, రామేణ=రామునిచేత, కైకేయ్యాః=కైకేయికి, కిమ్=ఏ, విప్రియమ్=అపకారము, కృతం న=చేయబడినది ? యత్=ఎందువలన, చీరవసనమ్=నారచీరను, దత్త్వా=ఇచ్చి, మయా=నాతో కూడ, వనమ్=వనమునుగూర్చి, ప్రవ్రాజితః=పంపివేయబడినాడు.

తా. పూజ్యుడైన ఈ రామునకు నారచీరలు ఇచ్చి నాతో కూడ అరణ్యమునకు పంపివేసినావు కదా; ఈతడు నీ కేమి అపకారము చేసినాడు ?

మూ. ఏవముక్త్వా తు వైదేహీ వేపమానా తపస్వినీ,
జగామ జగతీం బాలా ఛిన్నా తు కదలీ యథా. 6

ప్ర. అ. తపస్వినీ=దీనురాలు, బాలా=చిన్న వయస్సులో ఉన్నది అయిన, వైదేహీ=సీత, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, వేపమానా=వణకుచు, ఛిన్నా=ఛేదించబడిన, కదలీ యథా=అరటిచెట్టు వలె, జగతీమ్=భూమిని, జగామ=పొందెను.

తా. బాల, దీనురాలు అయిన ఆ సీత ఇట్లు పలుకుచు, వణకిపోవుచు, తెగగొట్టిన అరటిచెట్టు వలె నేలమీద పడిపోయెను. 6

మూ. సా ముహూర్తాత్సమాశ్వాస్య పరిలభ్యాథ చేతనామ్,
తచ్ఛిరః సముపాస్థాయ విలలాపాయతేక్షణా. 7

ప్ర. అ. ఆయతేక్షణా=దీర్ఘమైన నేత్రములు గల, సా=ఆమె, అథ=అటు పిమ్మట, ముహూర్తాత్=ముహూర్తకాలమున, సమాశ్వాస్య=ఊరడిల్లి, చేతనామ్=చేతనను, పరిలభ్య=పొంది, తత్=ఆ, శిరః=శిరస్సును, సముపాస్థాయ=సమీపించి, విలలాప=విలపించెను.

తా. విశాలమైన నేత్రములు గల ఆ సీత ముహూర్తకాలంలో ఊరడిల్లి, స్పృహ చెంది, ఆ శిరస్సు దగ్గరకు వెళ్ళి విలపించెను. 7

మూ. హా హతాస్మి మహాబాహో వీరవ్రత మమవ్రత,
ఇమాం తే పశ్చిమావస్థాం గతాస్మి విధవా కృతా. 8

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! వీరవ్రతమ్=వీరుల వ్రతమును, అనువ్రత=అనుసరించి ఉన్నవాడా ! హా=అయ్యో! హతాస్మి=చంప బడితిని. తే= నీయొక్క, ఇమామ్=ఈ, పశ్చిమావస్థామ్=చివరి అవస్థను, గతా అస్మి=చూచినదానను అయితిని. విధవా=విధవనుగా, కృతా=చేయబడితిని.

తా. అయ్యో గొప్ప బాహువులు గలవాడా ! వీరుల వ్రతమును పరిపాలించువాడా ! నేను చచ్చితిని ! నీ చివరి అవస్థను చూడవలసివచ్చినది! విధవను అయితిని ! 8

మూ. ప్రథమం మరణం నార్యా భర్తుర్వైగుణ్యముచ్యతే,
సువృత్తః సాధువృత్తాయాః సంవృత్తస్త్వం మమాగ్రతః. 9

ప్ర. అ. ప్రథమమ్=ముందుగా, భర్తుః=భర్తయొక్క, మరణమ్=మర ణము, నార్యాః=స్త్రీయొక్క, వైగుణ్యమ్=దోషముగా, ఉచ్యతే=చెప్పబడుచున్నది. సువృత్తః=మంచి వృత్తము గల, త్వమ్=నీవు, సాధువృత్తాయాః=చక్కగా జీవించి ఉన్న, మమ=నాకు, అగ్రతః=ముందు, సంవృత్తః=మరణించినావు.

తా. భార్య దోషమువలననే భర్త ముందు మరణించు నని చెప్పదురు. మంచి నడవడిక గల నీవు నేనింకా జీవించి ఉండగానే, నాకంటె ముందు మరణించినావు. 9

మూ. మహద్దుఃఖం ప్రపన్నాయా మగ్నాయాః శోకసాగరే,
యోఽపి మాముద్యతస్త్రాతుం సోఽపి త్వం వినిపాతితః. 10

ప్ర. అ. మహత్=గొప్ప, దుఃఖమ్=దుఃఖమును, ప్రపన్నాయాః=పొందిన నేను, శోకసాగరే= శోకసముద్రమునందు, మగ్నాయాః=మునిగి యుండగా, యః=ఏ, త్వమ్=నీవు, త్రాతుం=రక్షించుటకొరకు, ఉద్యతః=ఉద్యమించినావో, సోఽపి=అట్టి నీవు కూడ, వినిపాతితః=పడగొట్టబడినావు!

తా. గొప్ప దుఃఖమును పొంది శోకసాగరములో మునిగి ఉన్న నన్ను రక్షించుటకై ప్రయత్నించిన నీవు చంపబడితివి కదా! 10

మూ. సా శ్వశ్రూర్మమ కౌసల్యా త్వయా పుత్రేణ రాఘవ,
వత్సేనేవ యథా ధేనుర్వివత్సా వత్సలా కృతా. 11

ప్ర. అ. రాఘవ=రామా ! మమ=నాయొక్క, శ్వశ్రూః=అత్తయైన, సా కౌసల్యా=ఆ కౌసల్య, వత్సలా=ప్రేమగల, ధేనుః యథా=ఆవు వలె, పుత్రేణ=పుత్రు డవైన, త్వయా=నీచేత, వత్సేనేవ=లేగదూడచేత వలె, వివత్సా=పుత్రహీనురాలుగా, కృతా=చేయబడినది.

నా అత్త కౌసల్యకు, ఆ ఆవుకు లేగదూడ లేకుండ చేసినట్లు, పుత్రుడవైన నీవు లేకుండ చేసినారు. 11

మూ. ఉద్దిష్టం దీర్ఘమాయుష్తే దైవజ్ఞైరపి రాఘవ,
అనృతం వచనం తేషామల్పాయురసి రాఘవ. 12

ప్ర. అ. రాఘవ=రామా ! దైవజ్ఞైరపి=జ్యోతిష్కులచేత కూడా, తే=నీ యొక్క, ఆయుః=ఆయుర్దాయము, దీర్ఘమ్=దీర్ఘమైనదిగా, ఉద్దిష్టమ్=చెప్పబడినది. రాఘవ=రామా ! తేషామ్=వారియొక్క, వచనమ్=వచనము, అనృతమ్=అసత్యము. అల్పాయుః=అల్పాయుర్దాయవంతుడవు, అసి=అయితివి.

తా. రామా ! నీవు దీర్ఘాయుర్దాయము కలవాడ వని జ్యోతిష్కులు కూడ చెప్పినారు. కాని వాళ్ల మాట అసత్యమైనది. నీవు అల్పాయుర్దాయవంతుడవు అయినావు. 12

మూ. అథవా నశ్యతి ప్రజ్ఞా ప్రాజ్ఞస్యాపి సతస్తవ,
పచత్యేనం యథా కాలో భూతానాం ప్రభవో హ్యయమ్. 13

ప్ర. అ. అథవా=లేదా, ప్రాజ్ఞస్యాపి సతః=బుద్ధిమంతుడవైనను, తవ=నీయొక్క, ప్రజ్ఞా=బుద్ధి, నశ్యతి=నశించినది. యథా=ఎట్లు, భూతానామ్=భూతములకు, ప్రభవః=కారణమైన, అయమ్=ఈ, కాలః=కాలము, ఏనమ్=ఈ నిన్ను, పచతి=పక్వమగునట్లు చేయునో (చేసినదో).

తా. లేదా చాల బుద్ధిమంతుడవే అయినను నీ బుద్ధి నశించి ఉండును; అందుచేతనే నీవు నిద్రావశుడవై మృతిచెందితివి. సకలభూతములకు కారణమైన కాలము నిన్ను కూడ కర్మవిపాకము పొందించినది! 13

మూ. అదృష్టం మృత్యుమాపన్నః కస్మాత్త్వం నయశాస్త్రవిత్,
వ్యసనానాముపాయజ్ఞః కుశలో హ్యసి వర్జనే. 14

ప్ర. అ. నయశాస్త్రవిత్=నీతిశాస్త్రమును ఎరిగిన, త్వమ్=నీవు, కస్మాత్=ఎందువలన, అదృష్టమ్=చూడబడని (తెలియబడని), మృత్యుమ్=మృత్యువును, ఆపన్నః= పొందినావు ? ఉపాయజ్ఞః=ఉపాయములను ఎరిగిన నీవు, వ్యసనానామ్=వ్యసనములయొక్క, వర్జనే=విడచుటయందు, కుశలః=నేర్పరివి, అసి హి=అయి ఉన్నావు కదా ?

తా. నీతిశాస్త్రము బాగా తెలిసిన నీవు తెలియకుండా (నిద్రలో) ఎట్లు మృత్యువు పొందినావు ! ఉపాయములు ఎరిగిన నీవు కష్టములను దాటుటకు సమర్థుడవు కదా ? 14

మూ. తథా త్వం సంపరిష్వజ్య రౌద్రయాతినృశంసయా,
కాలరాత్ర్యా మమాచ్ఛిద్య హృతః కమలలోచన. 15

ప్ర. అ. కమలలోచన=పద్మములవంటి నేత్రములు కలవాడా ! అతినృశంసయా=చాలా క్రూరురాలు, రౌద్రయా=భయంకరురాలు అయిన, కాలరాత్ర్యా=కాలరాత్రిచేత, తథా=ఆ విధముగా, సంపరిష్వజ్య=కౌగలించుకొని, మమ=నానుండి, ఆచ్ఛిద్య=లాగికొని, హృతః=హరించబడినావు !

తా. పద్మములవంటి నేత్రములు గల ఓ రామా ! భయంకరురాలు, చాల క్రూరురాలూ అయిన కాళరాత్రి (మృత్యుదేవత) నిన్ను ఆ విధముగా కౌగలించుకొని నానుండి లాగికొనిపోయినది ! 15

మూ. ఇహ శేషే మహాబాహో మాం విహాయ తపస్వినీమ్,
ప్రియామివ సమాశ్లిష్య పృథివీం పురుషర్షభ. 16

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! పురుషర్షభ=పురుషశ్రేష్ఠుడా! తపస్వినీమ్=దీనురాలనైన, మామ్=నన్ను, విహాయ=విడచి, పృథివీమ్=భూమిని, ప్రియామివ=ప్రియురాలిని వలె, సమాశ్లిష్య=కౌగలించుకొని, ఇహ=ఇక్కడ, శేషే= శయనించి ఉన్నావు.

తా. గొప్ప బాహువులు గల ఓ ! పురుషశ్రేష్ఠుడా ! నన్ను విడచి, భూమిని ప్రియురాలినివలె కౌగలించుకొని ఇక్కడ శయనించి ఉన్నావు. 16

మూ. అర్చితం సతతం యత్నాద్గన్ధమాల్యైర్మయా తవ,
ఇదం తే మత్ప్రియం వీర ధనుః కాఞ్చనభూషితమ్. 17

ప్ర. అ. వీర=వీరుడా ! ఇదమ్=ఇది, మయా=నాతో కూడ, తవ=నీకు (నీచేత), సతతమ్=ఎల్లప్పుడు, యత్నాత్=ప్రయత్నమువలన, గన్ధమాల్యైః= గంధములతోను, మాలలతోను, అర్చితమ్=పూజింపబడిన, మత్ప్రియమ్=నాకిష్టమైన, కాఞ్చనభూషితమ్=బంగారముచేత అలంకరింపబడిన, తే=నీయొక్క, ధనుః=ధనస్సు.

తా. వీరుడా ! ఇది బంగారము చేత అలంకరింపబడినది, నాకు ఇష్టమూ అయిన నీ ధనస్సు. దానిని నీవు నాతో కలిసి ఎల్లప్పుడు గంధముతోను, పుష్పమాలలతోనూ పూజించుచుండెడివాడవు. 17

మూ. పిత్రా దశరథేన త్వం శ్వశురేణ మమానఘ,
సర్వైశ్చ పితృభిః సార్ధం నూనం స్వర్గే సమాగతః. 18

ప్ర. అ. అనఘ=దోషములు లేనివాడా ! త్వమ్=నీవు, మమ=నాయొక్క,

సమస్తమైన, పితృభిః సార్ధమ్=పితృదేవతలతోను, మానమ్=నిశ్చయముగా, స్వర్గే=స్వర్గమునందు, సమాగతః=కలిసినావు.

తా. దోషములు లేవి రామా ! నీవు స్వర్గమునందు నా మామగారు నీ తండ్రీ అయిన దశరథునితోను, అందరు పితృదేవతలతోను కలిసికొని ఉందువు.

మూ. దివి నక్షత్రభూతం చ మహత్కర్మ కృతం తథా,
పుణ్యం రాజర్షివంశం త్వమాత్మనః సముపేక్షసే. 19

ప్ర. అ. దివి=స్వర్గమునందు, నక్షత్రభూతమ్=నక్షత్రమైన, తథా=మరియు, మహత్=గొప్పదైన, కర్మ=కర్మ, కృతమ్=చేయబడినది. త్వమ్=నీవు, ఆత్మనః=తన యొక్క, పుణ్యమ్=పుణ్యమైన, రాజర్షివంశమ్=రాజర్షివంశమును, సముపేక్షసే=ఉపేక్షించుచున్నావు.

తా. నీవు స్వర్గలోకము నంతను నక్షత్రమువలె ప్రకాశింపజేయు గొప్ప కర్మ చేసినావు. నీవు పుణ్యమైన నీ రాజర్షివంశమును ఉపేక్షించి వెళ్లిపోయినావు.

మూ. కిం మాం న ప్రేక్షసే రాజన్ కిం వా న ప్రతిభాషసే,
బాలాం బాలేన సంప్రాప్తాం భార్యాం మాం సహచారిణీమ్. 20

ప్ర. అ. రాజన్=రాజా ! బాలేన=బాలుడవైన నీచేత, బాలామ్=బాలగా, సంప్రాప్తామ్=పొందబడిన, సహచారిణీమ్=నీతో కూడా ఉండు, భార్యామ్=భార్యనైన, మామ్=నన్ను, కిమ్=ఎందువలన, న ప్రేక్షసే=చూచుటలేదు ? మామ్=నన్ను గూర్చి, కిం వా=ఎందువలన, న ప్రతిభాషసే=బదులుచెప్పుట లేదు ?

తా. రాజా ! బాలుడుగా ఉన్న నీవు బాలురాలనై ఉండగా నన్ను భార్యగా స్వీకరించితివి. నీతో కూడ ఉండే నన్ను ఎందుకు చూచుటలేదు ? ఎందువలన బదులు చెప్పుట లేదు ? 20

మూ. సంశ్రుతం గృహ్ణతా పాణిం చరిష్యామీతి యత్త్వయా,
స్మర తన్నామ కాకుత్స్థ నయ మామపి దుఃఖితామ్. 21

ప్ర. అ. కాకుత్స్థ=రామా ! పాణిమ్=హస్తమును, గృహ్ణతా=గ్రహించుచున్న, త్వయా=నీచేత, చరిష్యామి ఇతి=నీతో ధర్మాచరణము చేయుదును అని, యత్=ఏది, సంశ్రుతమ్=ప్రతిజ్ఞ చేయబడినదో, తత్=దానిని, స్మర నామ=స్మరించుము. దుఃఖితామ్=దుఃఖితురాలనైన, మామపి=నన్ను కూడ, నయ=తీసికొని వెళ్లుము.

తా. రామా ! వివాహసమయమునందు నీవు చేసిన 'నీతో కలిసియే సంచరించెదను, ధర్మాచరణాదికము చేసెదను' అను ప్రతిజ్ఞను స్మరించుము

దుఃఖితురాలనైన నన్ను కూడా తీసికొని వెళ్లుము. 21

మూ. కస్మాన్మామపహాయ త్వం గతో గతిమతాం వర,
అస్మాల్లోకాదముం లోకం త్యక్త్వా మామపి దుఃఖితామ్. 22

ప్ర. అ. గతిమతామ్=ప్రాణులలో, వర=శ్రేష్ఠుడా ! త్వమ్=నీవు, మామ్=నన్ను, అపహాయ=విడచి, కస్మాత్=ఏ కారణమువలన, గతః=వెళ్లిపోయి నావు ? దుఃఖితామ్=దుఃఖితురాలనైన, మామపి=నన్ను కూడ, త్యక్త్వా=విడచి, అస్మాత్=ఈ, లోకాత్=లోకమునుండి, అముమ్=ఆ, లోకమ్=లోకమును గూర్చి, వెళ్లినావు ?

తా. సకలజీవులలో శ్రేష్ఠుడవైన రామా ! నన్ను విడచి నీవు ఎందుకు వెళ్లిపోయినావు ? దుఃఖించుచున్నను నన్ను విడచి ఈ లోకమునుండి పరలోకమునకు ఎందుకు వెళ్లిపోయినావు ? 22

మూ. కల్యాణై రుచిరం గాత్రం పరిష్వక్తం మయైవ తు,
క్రవ్యాదైస్తచ్ఛరీరం తు నూనం విపరికృష్యతే. 23

ప్ర. అ. కల్యాణైః=మంగళకరములైన అలంకారాదులచేత, రుచిరమ్=సుంద రమైన, గాత్రమ్=శరీరము, మయైవ=నాచేతనే, పరిష్వక్తమ్=కౌగలించుకొనబడినది. తత్=ఆ, శరీరమ్=శరీరము, నూనమ్=నిశ్చితముగా, క్రవ్యాదైః=క్రూరమృగముల చేత, విపరికృష్యతే=లాగబడుచున్నది.

తా. మంగళప్రదములైన అలంకారాదులచేత అలంకరింపబడిన ఏ శరీరమును నేను కౌగలించుకొనుచుండేదానినో ఆ శరీరమునే మాంసభక్షకములైన మృగములు భక్షించుచున్నవి కదా ! 23

మూ. అగ్నిష్టోమాదిభిర్యజ్ఞైరిష్టవానాప్తదక్షిణైః,
అగ్నిహోత్రేణ సంస్కారం కేన త్వం న తు లప్స్యసే. 24

ప్ర. అ. ఆప్తదక్షిణైః=పరిపూర్ణమైన దక్షిణలు గల, అగ్నిష్టోమాదిభిః=అగ్ని ష్టోమము మొదలైన, యజ్ఞైః=యజ్ఞములచేత, ఇష్టవాన్=యాగముచేసినవాడవై, త్వమ్=నీవు, అగ్నిహోత్రేణ=యజ్ఞియాగ్నిచేత, సంస్కారమ్=సంస్కారమును, కేన=ఏ కారణముచేత, న తు లప్స్యసే=పొందవు ?

తా. ముందు ముందు పరిపూర్ణదక్షిణలు ఇచ్చిన అగ్నిష్టోమాదియాగములు చేసి యజ్ఞియాగ్ని చేత సంస్కారము పొందవలసిన నీవు అట్టి సంస్కారమును పొందకుండా మరణించినావేమి ? 24

మూ. ప్రవ్రజ్యాముపపన్నానాం త్రయాణామేకమాగతమ్,
పరిప్రేక్ష్యతి కౌసల్యా లక్ష్మణం శోకలాలసా. 25

ప్ర. అ. శోకలాలసా=శోకముచేత వ్యాకులురాలైన, కౌసల్యా=కౌసల్య, ప్రవ్రజ్యామ్=ప్రవాసమును, ఉపపన్నానామ్=పొందిన, త్రయాణామ్=ముగ్గురిలో, ఆగతమ్=తిరిగి వచ్చిన, ఏకమ్=ఒక్క, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, పరిప్రేక్ష్యతి=చూడ గలదు.

తా. దుఃఖాక్రాంతురాలైన కౌసల్య ప్రవాసమునకు వెళ్లిన ముగ్గురిలో తిరిగి వచ్చిన ఒక్క లక్ష్మణుణ్ణి మాత్రమే చూడగలదు. 25

మూ. స తస్యాః పరిపృచ్ఛన్త్యా వధం మిత్రబలస్య తే,
తవ చాఖ్యాస్యతే నూనం నిశాయాం రాక్షసైర్వధమ్. 26

ప్ర. అ. సః=అతడు, పరిపృచ్ఛన్త్యాః=ప్రశ్నించుచున్న, తస్యాః=ఆమెకు, నిశాయామ్=రాత్రియందు, రాక్షసైః=రాక్షసులచేత, తే మిత్రబలస్య=నీ మిత్రసే నయొక్క, వధమ్=వధను, తవ=నీయొక్క, వధం చ=వధను, నూనమ్=తప్పక, ఆఖ్యాస్యతే=చెప్పగలడు.

తా. ఆతడు కౌసల్య అడుగగా రాత్రియందు రాక్షసులు నీ మిత్రసైన్యమును, నిన్ను వధించినా రని తప్పక చెప్పను. 26

మూ. సా త్వాం సుప్తం హతం శ్రుత్వా మాం చ రక్షోగృహం గతామ్,
హృదయేనావదీర్ణేన న భవిష్యతి రాఘవ. 27

ప్ర. అ. రాఘవ=రామా ! సా=ఆమె, త్వామ్=నిన్ను, సుప్తమ్=నిద్రించి ఉండగా, హతమ్=చంపబడినవానినిగాను, మామ్=నన్ను, రక్షోగృహమ్=రాక్షసగృ హమును, గతామ్=పొందిన దానినిగాను, శ్రుత్వా=విని, అవదీర్ణేన=బ్రద్దలైపోయిన, హృదయేన=హృదయముతో, న భవిష్యతి=ఉండదు.

తా. రామా ! నీవు నిద్రించుచుండగా చంపబడినట్లు, నేను రాక్షసగృహములో ఉన్నట్లు వినగానే గుండె బ్రద్దలైపోయి ఆమె జీవించదు.27

మూ. మమ హేతోరనార్యాయా అనఘః పార్థివాత్మజః,
రామః సాగరముత్తీర్య వీర్యవాన్ గోష్పదే హతః. 28

ప్ర. అ. అనఘః=దోషములు లేనివాడు, పార్థివాత్మజః=రాజకుమారుడు, వీర్యవాన్==పరాక్రమవంతుడు అయిన, రామః=రాముడు, అనార్యాయాః=చెడ్డ దానవైన, మమ=నాయొక్క, హేతోః=హేతువువలన, సాగరమ్=సముద్రమును, ఉత్తీర్య=దాటి, గోష్పదే=ఆవుకాలిగుంటలో, హతః=చంపబడినాడు.

తా. దోషములు లేనివాడు, రాజకుమారుడు, పరాక్రమవంతుడు అయిన రాముడు చెడ్డదానవైన నా నిమిత్తమై సముద్రమును దాటి గోష్పదములో

మరణించినాడు. 28

మూ. అహం దాశరథేనోఢా మోహాత్స్వకులపాంసనీ,
ఆర్యపుత్రస్య రామస్య భార్యా మృత్యురజాయత. 29

ప్ర. అ. స్వకులపాంసనీ=నా కులమును అపవిత్రము చేసిన, అహమ్=నేను, దాశరథేన=రామునిచేత, మోహాత్=అజ్ఞానమువలన, ఊఢా=వివాహముచేసికొనబడితిని. ఆర్యపుత్రస్య=ఆర్యపుత్రుడైన, రామస్య=రామునకు, భార్యా=భార్యయే, మృత్యుః=మృత్యువుగా, అజాయత=అయినది.

తా. దశరథకుమారుడైన రాముడు నా కులమునే అపవిత్రము చేసిన నన్ను వివాహమాడినాడు ! ఆర్యపుత్రుడైన రామునకు భార్యయే మృత్యుదేవత అయినది.

మూ. నూనమన్యాం మయా జాతిం వారితం దానముత్తమమ్,
యాహమద్యేహ శోచామి భార్యా సర్వాతిథేరపి. 30

ప్ర. అ. సర్వాతిథేః=అందరూ అతిథులుగా గల రామునియొక్క, భార్యాపి=భార్యనైనను, యా=ఏ, అహమ్=నేను, ఇహ=ఇక్కడ, అద్య=ఇప్పుడు, శోచామి=దుఃఖించుచున్నానో, మయా=అట్టి నాచేత, అన్యామ్=మరియొక్క, జాతిమ్=జన్మను (యందు), ఉత్తమమ్=ఉత్తమమైన, దానమ్=దానము, వారితమ్=నివారింపబడినది. నూనమ్=నిశ్చయము.

తా. అతిథుల నందరినీ సత్కరించు రాముని భార్యనై ఉండి కూడ నేను ఇక్కడ, ఇప్పుడు ఈ విధముగా దుఃఖించుచున్నా ననగా నేను నిజముగా, పూర్వజన్మలో, ఎవరో చేయుచున్న ఉత్తమమైన కన్యాదానమునకు అడ్డుతగిలి ఉందును. 30

మూ. సాధు ఘాతయ మాం క్షిప్రం రామస్యోపరి రావణ,
సమానయ పతిం పత్న్యా కురు కల్యాణముత్తమమ్. 31

ప్ర. అ. రావణ=రావణుడా ! క్షిప్రమ్=శీఘ్రముగా, మామ్=నన్ను, రామస్య=రామునియొక్క, ఉపరి=పైన, సాధు=బాగుగా, ఘాతయ=చంపించుము. పతిమ్=భర్తను, పత్న్యా=భార్యతో, సమానయ=కలుపుము. ఉత్తమమ్=ఉత్తమమైన, కల్యాణమ్=మంగళప్రదమైన కార్యమును, కురు=చేయుము.

తా. రావణుడా ! నన్ను కూడా వెంటనే రామునిపై పడవేయించి చంపించుము. భర్తను భార్యతో కలిపి ఉత్తమమైన పుణ్యకార్యము చేయుము.

మూ. శిరసా మే శిరశ్చాస్య కాయం కాయేన యోజయ,
రావణానుగమిష్యామి గతిం భర్తుర్మహాత్మనః. 32

రామునియొక్క, శిరః=శిరస్సును, కాయేన=శరీరముతో, కాయమ్=శరీరమును, యోజయ=చేర్పించుము. మహాత్మనః=మహాత్ముడైన, భర్తుః=భర్తయొక్క, గతిమ్=గతిని, అనుగమిష్యామి=అనుసరించెదను.

తా. రావణుడా ! రాముని శిరస్సును నా శిరస్సుతోను, అతని శరీరమును నా శరీరముతోను కలుపుము. మహాత్ముడైన భర్తను అనుసరించి వెళ్లెదను. 32

మూ. ఇతీవ దుఃఖసంతప్తా విలలాపాయతేక్షణా,
భర్తుః శిరో ధనుస్తత్ర సమీక్ష్య చ పునః పునః. 33

ప్ర. అ. ఆయతేక్షణా=విశాలములైన నేత్రములు గల సీత, భర్తుః=భర్త యొక్క, శిరః= శిరస్సును, ధనుశ్చైవ=ధనస్సును, పునః పునః=మాటిమాటికి, సమీక్ష్య=చూచి, దుఃఖసంతప్తా=దుఃఖముచేత తపింపచేయబడినదై, ఇతీవ=ఇట్లు, విలలాప=విలపించెను.

తా. విశాలములైన నేత్రములు గల సీత భర్త శిరస్సును ధనస్సును మాటిమాటికి చూచుచు, దుఃఖాక్రాంతురాలై ఈ విధముగా విలపించెను. 33

మూ. ఏవం లాలప్యమానాయాం సీతాయాం తత్ర రాక్షసః,
అభిచక్రామ భర్తారమనీకస్థః కృతాఞ్జలిః. 34

ప్ర. అ. సీతాయామ్=సీత, ఏవమ్=ఇట్లు, లాలప్యమానాయామ్=విలపించుచుండగా, తత్ర=అక్కడికి, అనీకస్థః=కాపలాకాసే యుద్ధభటుడైన, రాక్షసః=రాక్షసుడు, కృతాఞ్జలిః=చేయబడిన దోసిలి కలవాడై, భర్తారమ్=ప్రభువును, అభిచక్రామ= సమీపించెను.

తా. సీత ఈ విధముగా విలపించుచుండగా ద్వారమువద్ద నుండు సాయుధభటుడైన ఒక రాక్షసుడు, నమస్కరించుచు అక్కడకి ప్రభువువద్దకు వచ్చెను. 34

మూ. విజయస్వార్యపుత్రేతి సోఽభివాద్య ప్రసాద్య చ,
న్యవేదయదనుప్రాప్తం ప్రహస్తం వాహినీపతిమ్. 35

ప్ర. అ. సః=అతడు, ఆర్యపుత్ర=పూజ్యుని కుమారుడవైన మహారాజా! విజయస్వ=జయించుము, ఇతి=అని, అభివాద్య=అభివాదనము చేసి, ప్రసాద్య చ= అనుగ్రహింపచేసికొని, వాహినీపతిమ్=సేనాపతియైన, ప్రహస్తమ్=ప్రహస్తుణ్ణి, అనుప్రాప్తమ్=వచ్చినవానినిగా, న్యవేదయత్=తెలిపెను.

తా. అతడు "మహారాజా ! జయము పొందుము ! (

ఉండుము)" అని అభివాదనము చేసి, అనుగ్రహింపచేసికొని సేనాపతియైన ప్రహస్తుడు వచ్చినట్లు తెలిపెను. 35

మూ. అమాత్యైః సహితః సర్వైః ప్రహస్తస్త్వాముపస్థితః,
తేన దర్శనకామేన అహం ప్రస్థాపితః ప్రభో. 36

ప్ర. అ. ప్రభో=ఓ ! ప్రభూ ! సర్వైః=సమస్తమైన, అమాత్యైః=మంత్రులతో, సహితః=కూడినవాడై, ప్రహస్తః=ప్రహస్తుడు, త్వామ్=నిన్ను, ఉపస్థితః=సమీపించినాడు. దర్శనకామేన=దర్శనమునందు కోరిక గల, తేన=వానిచేత, అహమ్=నేను, ప్రస్థాపితః=పంపబడితిని.

తా. మహారాజా ! మంత్రులందరితో కలిసి ప్రహస్తుడు వచ్చినాడు. నీ దర్శనము కోరుచు అతడు నన్ను పంపినాడు. 36

మూ. నూనమస్తి మహారాజ రాజభావాత్ క్షమాన్విత,
కించిదాత్యయికం కార్యం తేషాం త్వం దర్శనం కురు. 37

ప్ర. అ. మహారాజ=మహారాజా ! క్షమాన్విత=ఓర్పుతో కూడినవాడా! రాజభావాత్= రాజత్వమువలన, కించిత్=ఒకానొక, ఆత్యయికమ్=తొందరగల, కార్యమ్=కార్యము, అస్తి=ఉన్నది. నూనమ్=నిశ్చయము. త్వమ్=నీవు, తేషామ్=వారియొక్క, దర్శనమ్=దర్శనమును, కురు=చేయుము.

తా. ఓర్పు గల ఓ ! మహారాజా ! రాజ్యమునకు సంబంధించిన ఏదో ఒక తొందరగా చూడదగిన కార్యము ఉన్నది. అందుచేత నీవు వారి దర్శనము చేయుము. 37

మూ. ఏతచ్ఛ్రుత్వా దశగ్రీవో రాక్షసప్రతివేదితమ్,
అశోకవనికాం త్యక్త్వా మన్త్రిణాం దర్శనం యయౌ. 38

ప్ర. అ.దశగ్రీవః=రావణుడు, ఏతత్=ఈ, రాక్షసప్రతివేదితమ్=రాక్షసుని వచనమును, శ్రుత్వా=విని, అశోకవనికామ్=అశోకవనమును, త్యక్త్వా=విడచి, మన్త్రిణామ్= మంత్రులయొక్క, దర్శనమ్=దర్శనమును, యయౌ=పొందెను.

తా. రావణుడు ఆ రాక్షసుడు చెప్పిన మాటలు విని అశోకవనమును విడచి మంత్రులను చూచుటకై వెళ్ళెను. 38

మూ. స తు సర్వం సమర్థ్యైవ మన్త్రిభిః కృత్యమాత్మనః,
సభాం ప్రవిశ్య విదధే విదిత్వా రామవిక్రమమ్. 39

సర్వమ్= సమస్తమైన, కృత్యమ్=చేయదగిన పనిని, సమర్థ్యైవ=నిర్ణయించి, సభామ్=సభను, ప్రవిశ్య=ప్రవేశించి, రామవిక్రమమ్=రాముని పరాక్రమమును, విదిత్వా=తెలిసికొని, విదధే=చేయదగిన కార్యము చేసెను.

తా. అతడు మంత్రులతో ఆలోచించి తాను చేయవలసిన కృత్యమును నిర్ణయించి, సభలో ప్రవేశించి రాముని పరాక్రమమును గూర్చి తెలిసికొని, అప్పుడు చేయదగిన కార్యములు చేసెను. 39

మూ. అన్తర్ధానం తు తచ్ఛీర్షం తచ్చ కార్ముకముత్తమమ్,
జగామ రావణస్యైవ నిర్యాణసమనన్తరమ్. 40

ప్ర. అ. రావణస్య=రావణునియొక్క, నిర్యాణసమనన్తరమేవ=వెళ్ళిన వెంటనే, తత్ శీర్షమ్= ఆ శిరస్సు, ఉత్తమమ్=ఉత్తమమైన, తత్ కార్ముకం చ=ఆ ధనస్సు, అన్తర్ధానమ్= అంతర్ధానమును, జగామ=పొందెను.

తా. రావణుడు వెళ్ళిపోయిన వెంటనే ఆ శిరస్సు, ఉత్తమమైన ఆ ధనస్సు అంతర్ధానమును పొందెను. 40

మూ. రాక్షసేన్ద్రస్తు తైః సార్ధం మన్త్రిభిర్భీమవిక్రమైః,
సమర్థయామాస తదా రామకార్యవినిశ్చయమ్. 41

ప్ర. అ. రాక్షసేన్ద్రస్తు=రావణుడు, భీమవిక్రమైః=భయంకరమైన పరాక్రమము గల, మన్త్రిభిః=మంత్రులతో కూడ, తదా=అప్పుడు, రామకార్యవినిశ్చయమ్=రాముని కార్యముయొక్క నిశ్చయమును, సమర్థయామాస=నిర్ణయించెను.

తా. అప్పుడు రావణుడు, భయంకరమైన పరాక్రమము గల మంత్రులతో కూడ రామునితో యుద్ధమునకు సంబంధించిన కార్యముల విషయమున నిర్ణయములు చేసెను. 41

మూ. అవిదూరస్థితాన్సర్వాన్ బలాధ్యక్షాన్ హితైషిణః,
అబ్రవీత్కాలసదృశో రావణో రాక్షసాధిపః. 42

ప్ర. అ. కాలసదృశః=యమునితో సమానుడు, రాక్షసాధిపః=రాక్షసరాజు అయిన, రావణః=రావణుడు, అవిదూరస్థితాన్=సమీపమునందున్న, హితైషిణః=తన హితమును కోరు, సర్వాన్=సమస్తమైన, బలాధ్యక్షాన్=సేనాధ్యక్షులను, అబ్రవీత్=పలికెను.

తా. యమునితో సమానుడైన రాక్షసరాజైన రావణుడు దగ్గరనే ఉన్న, తన హితమును కోరు సేనాధిపతులందరితో ఇట్లు పలికెను. 42

మూ. శీఘ్రం భేరీనినాదేన స్ఫుటం కోణాహతేన మే,
సమానయధ్వం సైన్యాని వక్తవ్యం చ న కారణమ్. 43

ప్ర. అ. స్ఫుటమ్=స్ఫుటముగా, కోణాహతేన=దండముచేత కొట్టబడిన, భేరీనినాదేన= భేరీధ్వనిచేత, మే=నాయొక్క, సైన్యాని=సైన్యములను, సమానయధ్వమ్=తీసికొనిరండి. కారణమ్=కారణము, న చ వక్తవ్యమ్=చెప్పదగినది కాదు.

తా. దండముతో గట్టిగా భేరీలు మ్రోగించి నా సైన్యములను అన్నింటినీ తీసికొని రండి. వారికి ఎందుకు పిలచుచున్నామో చెప్పవద్దు. 43

మూ. తతస్తథేతి ప్రతిగృహ్య తద్వచ
స్తదైవ దూతాః సహసా మహద్బలమ్,
సమానయంశ్చైవ సమాగతం చ
న్యవేదయన్ భర్తరి యుద్ధకాఙ్క్షిణి. 44

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ద్వాత్రింశః సర్గః.

ప్ర. అ.తతః=అటుపిమ్మట, దూతాః=దూతలు, తద్వచః=అతని వచనమును, తథా ఇతి=అటులనే అని, ప్రతిగృహ్య=స్వీకరించి, సహసా=వెంటనే, తదైవ=అప్పుడే, మహత్=గొప్పదైన, బలమ్=సైన్యమును, సమానయన్=తీసికొని వచ్చిరి. సమాగతమ్= వచ్చినదానినిగా, యుద్ధకాఙ్క్షిణి=యుద్ధమును కోరుచున్న, భర్తరి=ప్రభువునందు, న్యవేదయన్=తెలిపిరి.

తా. పిమ్మట ఆ దూతలు రావణుని ఆజ్ఞప్రకారము అప్పుడే, శీఘ్రముగా గొప్ప సైన్యమును తీసికొని వచ్చి, సైన్యము వచ్చిన దని యుద్ధము కోరుచున్న ఆ రావణునకు తెలిపిరి. 44

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ముప్పదిరెండవ సర్గ సమాప్తము.

అథ త్రయస్త్రింశః సర్గః

["ఇది రాముని శిరస్సు కాదు, రావణుడు మాయచేత కల్పించినది" అని చెప్పి సరమ సీతను ఓదార్చుట. "రాముడు సముద్రము దాటి వచ్చినాడు. అతడు జయించుట తథ్యము" అని కూడ ఆమె చెప్పుట.]

మూ. సీతాం తు మోహితాం దృష్ట్వా సరమా నామ రాక్షసీ,
ఆససాదాథ వైదేహీం ప్రియాం ప్రణయినీ సఖీ. 1

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ప్రణయినీ=ప్రేమగల, సఖీ=సఖురాలైన, సరమా= సరమ అను, రాక్షసీ=రాక్షసస్త్రీ, మోహితామ్=మోహితురాలైన, సీతామ్=సీతను, దృష్ట్వా=చూచి, ప్రియామ్=ఇష్టురాలైన, వైదేహీమ్=సీతను, ఆససాద=సమీపించెను.

తా. అప్పుడు సీతకు ప్రియసఖురాలైన సరమ సీత మోహితురాలై ఉండుట చూచి, ఇష్టురాలైన ఆమె దగ్గరకు వెళ్ళెను. 1

మూ. మోహితాం రాక్షసేన్ద్రేణ సీతాం పరమదుఃఖితామ్,
ఆశ్వాసయామాస తదా సరమా మృదుభాషిణీ. 2

ప్ర. అ. తదా=అప్పుడు, మృదుభాషిణీ=మృదువుగా మాటలాడు, సరమా=సరమ, రాక్షసేన్ద్రేణ=రావణునిచేత, మోహితామ్=మోహపెట్టబడిన, పరమదుఃఖితామ్=మిక్కిలి దుఃఖించుచున్న, సీతామ్=సీతను, ఆశ్వాసయామాస=ఓదార్చెను.

తా. మృదువుగా మాటలాడు సరమ సీతను సమీపించి, రావణుడు మాయచేత మోసముజేయగా మిక్కిలి దుఃఖించుచున్న ఆమెను ఓదార్చెను.2

మూ. సా హి తత్ర కృతా మిత్రం సీతయా రక్ష్యమాణయా,
రక్షన్తీ రావణాదిష్టా సానుక్రోశా దృఢవ్రతా. 3

ప్ర. అ. రావణాదిష్టా=రావణునిచేత ఆజ్ఞాపించబడినదై, రక్షన్తీ= (సీతను) రక్షించుచున్నది, సానుక్రోశా=జాలిగలది, దృఢవ్రతా=దృఢమైన నియమములు కలది అయిన, సా=ఆమె, తత్ర=అక్కడ, రక్ష్యమాణయా=రక్షింపబడుచున్న, సీతయా=సీతచేత, మిత్రమ్= మిత్రురాలుగా, కృతా హి=చేసికొనబడినది కదా.

తా. రావణునిచే సీతను రక్షించుటకై నియమింపబడిన, జాలిగుండెగల మంచి నియమవంతురాలైన ఆ సరమను ఆమె రక్షణలో ఉన్న సీత తన స్నేహితురాలిగా చేసికొని ఉండెను. 3

మూ. సా దదర్శ సఖీ సీతాం సరమా నష్టచేతనామ్,
ఉపావృత్త్యోత్థితాం ధ్వస్తాం బడబామివ పాంసుషు. 4

ప్ర. అ. సఖీ=సఖురాలైన, సా=ఆ, సరమా=సరమ, నష్టచేతనామ్=నశించిన జ్ఞానము కలది, పాంసుషు=పరాగములయందు, ఉపావృత్త్య=దొర్లి, ఉత్థితామ్= లేచిన, ధ్వస్తామ్=పరాగముచేత కప్పబడిన, బడబామివ=ఆడగుఱ్ఱము వలె ఉన్న, సీతామ్=సీతను, దదర్శ=చూచెను.

తా. సఖురాలైన సరమ స్పృహ తప్పి పడి ఉన్న సీతను చూచెను. ఆమె పరాగములో దొర్లి లేచిన, పరాగముచేత కప్పబడిన ఆడగుఱ్ఱమువలె ఉండెను. 4

మూ. తాం సమాశ్వాసయామాస సఖీ స్నేహేన సువ్రతామ్,
సమాశ్వసిహి వైదేహి మా భూత్తే మనసో వ్యథా. 5

ప్ర. అ.సఖీ=సఖురాలైన సరమ, సువ్రతామ్=ఉత్తమమైన నియమములు గల, తామ్= ఆ సీతను, స్నేహేన=ప్రీతితో, సమాశ్వాసయామాస=ఓదార్చెను. వైదేహి=సీతా ! సమాశ్వసిహి=ఊరడిల్లుము. తే=నీయొక్క, మనసః=మనస్సునకు, వ్యథా=వ్యథ, మా భూత్=కలుగకపోవుగాక.

తా. సఖురాలైన ఆ సరమ ఉత్తమవ్రతము గల సీతను ప్రేమతో ఓదార్చెను. "ఓ ! సీతా ! ఊరడిల్లుము. మనస్సులో వ్యథ చెందకుము." 5

మూ. ఉక్తా యద్రావణేన త్వం ప్రత్యుక్తశ్చ స్వయం త్వయా,
సఖీస్నేహేన తద్భీరు మయా సర్వం ప్రతిశ్రుతమ్. 6
లీనయా గగనే శూన్యే భయముత్సృజ్య రావణాత్,
తవ హేతోర్విశాలాక్షి న హి మే రావణాద్భయమ్. 7

ప్ర. అ. భీరు=భయస్వభావము కలదానా ! త్వమ్=నీవు, రావణేన=రావణునిచేత, యత్=ఏది, ఉక్తా=పలకబడితివో, త్వయా=నీచేత, స్వయమ్=స్వయముగా, ప్రత్యుక్తశ్చ=తిరిగి పలకబడినాడో, తత్ సర్వమ్=అది అంతా, శూన్యే=శూన్యమైన, గగనే=ఆకాశమునందు, లీనయా=దాగి ఉన్న, మయా=నాచేత, సఖీస్నేహేన=సఖియైన నీమీద నున్న స్నేహముచేత, రావణాత్=రావణునుండి, భయమ్=భయమును, ఉత్సృజ్య= విడచి, ప్రతిశ్రుతమ్=వినబడినది. విశాలాక్షి=విశాలములైన నేత్రములు గలదానా ! తవ హేతోః=నీ నిమిత్తమై, మే=నాకు, రావణాత్=రావణునివలన, భయమ్=భయము, న హి=లేదుకదా ?

పలికిన మాటలు అవి అన్నీ నేను నీపై ఉన్న స్నేహముచేత రావణుని నుండి భయపడక, శూన్యమైన ఆకాశప్రదేశములో దాగి ఉండి విన్నాను. విశాలమైన నేత్రములు గల ఓ ! సీతా ! నీయందున్న స్నేహభావముచే నేను రావణునకు ఏ మాత్రము భయపడుట లేదు. 6, 7

మూ. స సంభ్రాన్తశ్చ నిష్క్రాన్తో యత్కృతే రాక్షసేశ్వరః,
తత్ర మే విదితం సర్వమభినిష్క్రమ్య మైథిలి. 8

ప్ర. అ. మైథిలి=సీతా ! సః రాక్షసేశ్వరః=ఆ రావణుడు, యత్కృతే=దేనినిమిత్తమై, సంభ్రాన్తః=తొందర పడుచున్నవాడై, నిష్క్రాన్తః=వెళ్లి పోయినాడో, తత్ర= దానివిషయమునందు, సర్వమ్=అంతా, అభినిష్క్రమ్య=బైటకు వెళ్లి, మే=నాకు, విదితమ్=తెలిసినది.

తా. సీతా ! రావణుడు తొందరగా ఎందుకు వెళ్లిపోయినాడో ఆ విషయము నంతా నేను బైటకు వెళ్లి తెలిసికొంటిని. 8

మూ. న శక్యం సౌప్తికం కర్తుం రామస్య విదితాత్మనః,
వధశ్చ పురుషవ్యాఘ్రే తస్మిన్నైవోపపద్యతే. 9

ప్ర. అ. విదితాత్మనః=ప్రసిద్ధమైన బుద్ధి గల, రామస్య=రాముని విషయమున, సౌప్తికమ్=నిద్రలో ఆక్రమణము, కర్తుమ్=చేయుటకు, న శక్యమ్=శక్యము కాదు. పురుషవ్యాఘ్రే=పురుషశ్రేష్ఠుడైన, తస్మిన్=ఆతని విషయమునందు, వధశ్చ=వధ కూడ, నైవ ఉపపద్యతే=ఉపపన్నము (కుదిరేది) కాదు.

తా. ప్రసిద్ధమైన బుద్ధి గల రాముని విషయమున ఎవరూ నిద్రలో ఆక్రమణము చేయజాలరు. పురుషశ్రేష్ఠుడైన ఆతనిని చంపుట అనునది అసంభావ్యము. 9

మూ. న త్వేవం వానరా హన్తుం శక్యాః పాదపయోధినః,
సురా దేవర్షభేణేవ రామేణ హి సురక్షితాః. 10

ప్ర. అ.సురర్షభేణ=దేవతలలో శ్రేష్ఠుడైన ఇంద్రునిచేత, సురాః ఇవ=దేవతలు వలె, రామేణ=రామునిచేత, సురక్షితాః=బాగుగా రక్షింపబడిన, పాదపయోధినః=వృక్షములతో యుద్ధము చేయు, వానరాః=వానరులు, ఏవమ్=ఈ విధముగా, హన్తుమ్=చంపుటకు, న శక్యాః=శక్యమైన వారు కాదు.

తా. దేవేంద్రునిచేత దేవతల వలె రామునిచేత రక్షింపబడుచున్న, వృక్షములతో యుద్ధము చేయు వానరులను కూడ ఆ విధముగా చంపుట శక్యము కాదు. 10

మూ. దీర్ఘవృత్తభుజః శ్రీమాన్మహోరస్కః ప్రతాపవాన్,
ధన్వీ సంహననోపేతో ధర్మాత్మా భువి విశ్రుతః. 11
విక్రాన్తో రక్షితా నిత్య మాత్మనశ్చ పరస్య చ,
లక్ష్మణేన సహ భ్రాత్రా కులీనో నయశాస్త్రవిత్. 12
హన్తా పరబలౌఘానామచిన్త్యబలపౌరుషః,
న హతో రాఘవః శ్రీమాన్ సీతే శత్రునిబర్హణః. 13

ప్ర. అ. సీతే=సీతా ! దీర్ఘవృత్తభుజః=పొడవైన గుండ్రనైన భుజములు కలవాడు, శ్రీమాన్=శోభకలవాడు, మహోరస్కః=గొప్ప వక్షస్థలము గలవాడు, ప్రతాపవాన్=ప్రతాపము కలవాడు, ధన్వీ=ధనస్సు కలవాడు, సంహననోపేతః=చక్కని అవయవనిర్మాణము (స్థితి) కలవాడు, ధర్మాత్మా=ధర్మాత్ముడు, భువి=భూమియందు, విశ్రుతః=ప్రసిద్ధుడు, విక్రాన్తః=పరాక్రమము చూపువాడు, నిత్యమ్=ఎల్లప్పుడు, ఆత్మనశ్చ=తనకు, పరస్య చ=ఇతరులకు కూడ, రక్షితా=రక్షకుడు, భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన=లక్ష్మణునితో కూడి ఉన్నవాడు, కులీనః=మంచి కులమునందు పుట్టినవాడు, నయశాస్త్రవిత్=నీతి శాస్త్రమును ఎరిగినవాడు, పరబలౌఘానామ్=శత్రుసైన్యసముదాయములకు, హన్తా=చంపువాడు, అచిన్త్యబలపౌరుషః=ఊహింప శక్యము కాని బలము పౌరుషము కలవాడు, శ్రీమాన్=శ్రీమంతుడు, శత్రునిబర్హణః=శత్రువులను చంపువాడు అయిన, రాఘవః=రాముడు, న హతః= చంపబడలేదు.

తా. సీతా ! పొడవుగా, గుండ్రగా ఉన్న భుజములు, విశాలమైన వక్షస్థలము గల గొప్ప శోభ గల రాముడు ప్రతాపవంతుడు, ధనుర్ధరుడు, అందమైన అవయవముల కూర్పుగలవాడు, ధర్మాత్ముడు, భూమియందు ప్రసిద్ధుడు, పరాక్రమవంతుడు, నిత్యము తనను ఇతరులను కూడా రక్షించువాడు, సోదరుడైన లక్ష్మణునితో కలిసి ఉండేవాడు, మంచి కులమునందు పుట్టినవాడు, నీతి శాస్త్రపారంగతుడు, శత్రువుల సేనా సముదాయములను సంహరించువాడు, ఊహింపశక్యము కాని బలము పౌరుషము గలవాడు, శత్రుసంహారకుడు, అట్టి రాముడు చంపబడలేదు. జీవించియే ఉన్నాడు. 11-13

మూ. అయుక్తబుద్ధికృత్యేన సర్వభూతవిరోధినా,
ఇహ ప్రయుక్తా రౌద్రేణ మాయా మాయావినా త్వయి. 14

ప్ర. అ. అయుక్తబుద్ధికృత్యేన=అయుక్తమైన బుద్ధీ, పనులూ గలవాడు, సర్వభూతవిరోధినా=సమస్తప్రాణులకు, శత్రువు, రౌద్రేణ=భయంకరుడు, మాయావినా=మాయాస్వభావము గలవాడు అయిన రావణునిచేత, ఇహ=ఇక్కడ,

తా. పెద్ద ఆలోచనలతో పెద్ద పనులు చేయుచు సమస్తప్రాణులను ద్వేషించు మాయావి యైన, భయంకరుడైన రావణుడు నీ విషయమున ఇక్కడ మాయ ప్రయోగించినాడు. 14

మూ. శోకస్తే విగతః సర్వకల్యాణం త్వాముపస్థితమ్,
ధ్రువం త్వాం భజతే లక్ష్మీః ప్రియం తే భవతి శృణు. 15

ప్ర. అ. తే=నీయొక్క, శోకః=దుఃఖము, విగతః=తొలగిపోయినది. సర్వకల్యాణమ్=సమస్తమైన కల్యాణము, త్వామ్=నిన్ను, ఉపస్థితమ్=చేరినది. లక్ష్మీః=లక్ష్మి, ధ్రువమ్=నిశ్చయముగా, త్వామ్=నన్ను, భజతే= సేవించుచున్నది. తే=నీకు, ప్రియమ్=ప్రియము, భవతి=అగుచున్నది. శృణు=వినుము.

తా. నీ దుఃఖ మంతా తొలగిపోయినది. నీకు మంగళము లభించ మన్నది. నిశ్చయముగా నిన్ను లక్ష్మి పొందును. నీకు ప్రియము జరుగును. వినుము. 15

మూ. ఉత్తీర్య సాగరం రామః సహ వానరసేనయా,
సంనివిష్టః సముద్రస్య తీరమాసాద్య దక్షిణమ్. 16

ప్ర. అ. రామః=రాముడు, వానరసేనయా సహ=వానరసేనతో కూడ, సాగరమ్=సాగరమును, ఉత్తీర్య=దాటి, సముద్రస్య=సముద్రముయొక్క, దక్షిణం తీరమ్=దక్షిణతీరమును, ఆసాద్య=చేరి, సంనివిష్టః=విడిసి ఉన్నాడు.

తా. రాముడు వానరసైన్యముతో సముద్రమును దాటి సముద్రము దక్షిణతీరము చేరి విడిసి ఉన్నాడు. 16

మూ. దృష్టో మే పరిపూర్ణార్థః కాకుత్స్థః సహ లక్ష్మణః,
సహితైః సాగరాన్తస్థైర్బలైస్తిష్ఠతి రక్షితః. 17

ప్ర. అ. పరిపూర్ణార్థః=సిద్ధించిన ప్రయోజనము గల, సహల క్ష్మణః=లక్ష్మణునితో కూడిన, కాకుత్స్థః=రాముడు, మే=నాకు, దృష్టః= చూడబడినాడు. సాగరాన్తస్థైః=సముద్రము సమీపమునందున్న, సహితైః=కలిసి ఉన్న, బలైః=సేనలచేత, రక్షితః=రక్షింపబడినవాడై, తిష్ఠతి=ఉన్నాడు.

తా. సిద్ధించిన ప్రయత్నము గల లక్ష్మణసహితుడైన రాముణ్ణి నేను చూచినాను. ఒక్కచోట కలిసి సముద్రసమీపమునందున్న సైన్యములచేత రక్షింపబడుచు అక్కడ ఉన్నాడు. 17

మూ. అనేన ప్రేషితా యే చ రాక్షసా లఘువిక్రమాః,
[illegible] 18

ప్ర. అ. అనేన=వీనిచేత, యే=ఏ, లఘువిక్రమాః=శీఘ్రగమనము గల, రాక్షసాః=రాక్షసులు, ప్రేషితాః=పంపబడినారో, తైః=వాళ్ళచేత, రాఘవః= రాముడు, తీర్ణః ఇత్యేవమ్=దాటినాడు అని, ప్రవృత్తిః=వార్త, ఇహ=ఇక్కడికి, ఆహృతా=తీసికొనిరాబడినది.

తా. రావణుడు శీఘ్రముగా వెళ్లగల రాక్షసులను పంపినాడు. వాళ్ళందరూ రాముడు సముద్రమును దాటినా డని వార్త తీసికొనివచ్చినారు.

మూ. స తాం శ్రుత్వా విశాలాక్షి ప్రవృత్తిం రాక్షసాధిపః,
ఏష మన్త్రయతే సర్వైః సచివైః సహ రావణః. 19

ప్ర. అ. విశాలాక్షి=విశాలమైన నేత్రములు గలదానా ! రాక్షసాధిపః=రాక్షసరాజైన, సః ఏషః=అట్టి ఈ, రావణః=రావణుడు, తామ్=ఆ, ప్రవృత్తిమ్=వార్తను, శ్రుత్వా=విని, సచివైః సహ=మంత్రులతో కూడ, మన్త్రయతే=ఆలోచించుచున్నాడు.

తా. విశాలనేత్రములుగల ఓ ! సీతా ! రాక్షసరాజైన ఈ రావణుడు ఆ వార్త విని మంత్రులతో కూడ మంతనములు చేయుచున్నాడు. 19

మూ. ఇతి బ్రువాణా సరమా రాక్షసీ సీతయా సహ,
సర్వోద్యోగేన సైన్యానాం శబ్దం శుశ్రావ భైరవమ్. 20

ప్ర. అ. ఇతి=ఇట్లు, సీతయా సహ=సీతతో కూడ, బ్రువాణా=పలుకుచున్న, రాక్షసీ=రాక్షసియైన, సరమా=సరమ, సైన్యానామ్ =సైన్యములయొక్క, సర్వోద్యోగేన=ఒక్కుమ్మడి ఉద్యమముచేత, భైరవమ్=భయంకరమైన, శబ్దమ్=శబ్దమును, శుశ్రావ=వినెను.

తా. సీతతో కూడ సరమ ఇట్లు మాటలాడుచుండగా, సైనికు లందరు ఒక్కుమ్మడి సన్నద్ధు లగుటచేత ఏర్పడిన భయంకరమైన శబ్దము వినబడెను.20

మూ. దణ్డనిర్ఘాతవాదిన్యాః శ్రుత్వా భేర్యా మహాస్వనమ్,
ఉవాచ సరమా సీతామిదం మధురభాషిణీ. 21

ప్ర. అ. మధురభాషిణీ=మధురముగా మాటలాడు, సరమా=సరమ, దణ్డనిర్ఘాతవాదిన్యాః=దండముయొక్క ప్రహారముచేత ధ్వని చేయుచున్న, భేర్యాః=భేరియొక్క, మహాస్వనమ్=మహాధ్వనిని, శ్రుత్వా=విని, సీతామ్ =సీతనుగూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. మధురముగా మాటలాడు సరమ దండముతో గట్టిగా కొట్టుటచేత ధ్వని చేయుచున్న భేరిచే ... ధ్వని విని సీతతో ఇట్లు పలికెను. 21

మూ. సంనాహజననీ హ్యేషా భైరవా భీరు భేరికా,
భేరీనాదం చ గమ్భీరం శృణు తోయదనిఃస్వనమ్. 22

ప్ర. అ. భీరు=భయస్వభావము కలదానా ! భైరవా=భయంకరమైన, ఏషా=ఈ, భేరికా =భేరీ, సంనాహజననీ హి=సంనాహమును (సిద్ధమగుటను) కలిగించునది కదా. తోయదనిఃస్వనమ్=మేఘధ్వనివంటి ధ్వని గల, గమ్భీరమ్=గంభీరమైన, భేరీనాదం చ=భేరీధ్వనిని కూడ, శృణు=వినుము.

తా. భయస్వభావము గల సీతా ! భయంకరమైన ఈ భేరీధ్వని యోధులు యుద్ధమునకు సిద్ధ మగుటకై చేయునది. మేఘధ్వని వంటి ధ్వని గల, గంభీరమైన ఈ భేరీనాదమును వినుము. 22

మూ. కల్ప్యన్తే మత్తమాతఙ్గా యుజ్యన్తే రథవాజినః,
దృశ్యన్తే తురగారూఢాః ప్రాసహస్తాః సహస్రశః. 23

ప్ర. అ. మత్తమాతఙ్గాః=మదించిన ఏనుగులు, కల్ప్యన్తే=ఏర్పరుపబడుచున్నవి. రథవాజినః=రథముల గుఱ్ఱములు, యుజ్యన్తే=కట్టబడుచున్నవి. సహస్రశః=వేలకొలది, ప్రాసహస్తాః=ప్రాసలు హస్తములందు గల, తురగారూఢాః=గుఱ్ఱములను ఎక్కినవాళ్లు, దృశ్యన్తే=కనబడుచున్నారు.

తా. మదించిన ఏనుగులను సిద్ధము చేయుచున్నారు. రథములకు గుఱ్ఱములు కట్టబడుచున్నవి. ప్రాసలు ధరించిన వేలకొలది భటులు అశ్వములను ఎక్కి కనబడుచున్నారు. 23

మూ. తత్ర తత్ర చ సన్నద్ధాః సంపతన్తి సహస్రశః,
ఆపూర్యన్తే రాజమార్గాః సైన్యైరద్భుతదర్శనైః, 24
వేగవద్భిర్నదద్భిశ్చ తోయౌఘైరివ సాగరః.

ప్ర. అ. సహస్రశః=వేలకొలది, సంనద్ధాః=యుద్ధమునకు సిద్ధముగా ఉన్న (గుఱ్ఱములు ఎక్కిన) యోధులు, తత్ర తత్ర చ=అక్కడక్కడ, సంపతన్తి=శీఘ్రముగా వచ్చుచున్నారు. అద్భుతదర్శనైః=ఆశ్చర్యకరమైన దర్శనము గల, సైన్యైః=సైన్యములచేత, వేగవద్భిః=వేగము గల, నదద్భిః చ=ధ్వని చేయుచున్న, తోయౌఘైః=జలసముదాయములచేత, సాగరః ఇవ=సముద్రము వలె, రాజమార్గాః=రాజమార్గములు, ఆపూర్యన్తే=నింపబడుచున్నవి.

తా. వేలకొలది అశ్వయోధులు యుద్ధసంనద్ధులై ఆ యా ప్రదేశములలో శీఘ్రముగా వచ్చి చేరుచున్నారు. వేగము గల, ధ్వని చేయుచున్న జలప్రవాహములచేత సముద్రము వలె చూచుటకు ఆశ్చర్యము కలిగించు సైన్యములచేత, రాజమార్గములు నింపబడుచున్నవి. 24

మూ. శస్త్రాణాం చ ప్రసన్నానాం చర్మణాం వర్మణాం తథా, 25
రథవాజిగజానాం చ రాక్షసేన్ద్రానుయాయినామ్,
సంభ్రమో రక్షసామేష హృషితానాం తరస్వినామ్. 26
ప్రభాం విసృజతాం పశ్య నానావర్ణసముత్థితామ్,
వనం నిర్దహతో ఘర్మే యథా రూపం విభావసోః. 27

ప్ర. అ. ఘర్మే=గ్రీష్మమునందు, వనమ్=వనమును, నిర్దహతః=కాల్చు చున్న, విభావసోః=అగ్నియొక్క, రూపం యథా=రూపము వలె ఉన్న, నానావర్ణసముత్థితామ్=అనేకవిధములైన రంగుల చేత ఏర్పడిన, ప్రభామ్=కాంతిని, విసృజతామ్=ప్రసరింపచేయుచున్న, ప్రసన్నానామ్=పరిశుభ్రముగా ఉన్న, శస్త్రాణామ్=ఆయుధములయొక్క, చర్మణామ్=చర్మలయొక్క, తథా=మరియు, వర్మణామ్=కవచములయొక్క, రాక్షసేన్ద్రానుయాయినామ్=రావణుని అనుసరించు, రథవాజిగజానాం చ=రథ అశ్వ గజములయొక్క, హృషితానామ్=ఉత్సాహవంతులైన, తరస్వినామ్=బలముగల, రక్షసామ్=రాక్షసులయొక్క, ఏషః=ఇది, సంభ్రమః=తొందర, పశ్య=చూడుము.

తా.నిర్మలముగా ఉన్న ఆయుధములు, డాలులు, కవచములు, రావణుని అనుసరించు రథములు, అశ్వములు, గజములు, ఉత్సాహముతో కూడిన బలవంతులైన రాక్షసులు అనేకవిధములైన రంగులతో కూడిన కాంతిని ప్రసరింపచేయుచు తొందరలో ఉన్నారు. ఈ కాంతి గ్రీష్మర్తువునందు వనమును కాల్చుచున్న అగ్నిరూపము వలె ఉన్నది. చూడుము. 25 - 27

మూ. ఘణ్టానాం శృణు నిర్ఘోషం రథానాం శృణు నిఃస్వనమ్,
హయానాం హ్రేషమాణానాం శృణు తూర్యధ్వనిం యథా. 28
ఉద్యతాయుధహస్తానాం రాక్షసేన్ద్రానుయాయినామ్,
సంభ్రమో రక్షసామేష తుములో రోమహర్షణః. 29

ప్ర. అ. ఘణ్టానామ్=(ఏనుగుల) గంటలయొక్క, నిర్ఘోషమ్=ధ్వనిని, శృణు=వినుము. రథానామ్=రథములయొక్క, నిఃస్వనమ్=ధ్వనిని, శృణు=వినుము. హ్రేషమాణానామ్=సకిలించుచున్న, హయానామ్ =గుఱ్ఱములయొక్క (ధ్వనిని), తూర్యధ్వనిం యథా=తూర్యధ్వనిని వలె, శృణు=వినుము. ఏషః=ఇది, ఉద్యతాయుధహస్తానామ్=ఎత్తబడిన ఆయుధములు హస్తములందు గల, రాక్షసేన్ద్రానుయాయినామ్=రావణుని అనుసరించు, రక్షసామ్=రాక్షసులయొక్క, తుములః=వ్యాకులము, రోమహర్షణః=రోమాంచమును కలిగించునదీ అయిన, సంభ్రమః=తొందర.

ధ్వని, వాద్యముల ధ్వని వినవచ్చుచున్నది. వినుము. రావణుని అనుసరించు రాక్షసులు ఆయుధములు ధరించి చేయుచున్న ఈ వ్యాకులముగా నున్న సంభ్రమము రోమాంచము కలిగించేదిగా ఉన్నది. 28, 29

మూ. శ్రీస్త్వాం భజతి శోకఘ్నీ రక్షసాం భయమాగతమ్,
రామః కమలపత్రాక్షోఽదైత్యానామివ వాసవః. 30
అవజిత్య జితక్రోధ స్తమచిన్త్యపరాక్రమః,
రావణం సమరే హత్వా భర్తా త్వాధిగమిష్యతి. 31

ప్ర. అ. శోకఘ్నీ=శోకమును నశింపచేయు, శ్రీః=లక్ష్మి, త్వామ్=నిన్ను, భజతి=సేవించుచున్నది. రక్షసామ్=రాక్షసులకు, భయమ్=భయము, ఆగతమ్=వచ్చినది. అదైత్యానామ్=దేవతలలో, వాసవః ఇవ=దేవేంద్రుని వంటి, కమలపత్రాక్షః=కమలపత్రముల వంటి నేత్రములు గల, భర్తా=నీ భర్తయైన, జితక్రోధః=జయించబడిన క్రోధము గల, అచిన్త్యపరాక్రమః=ఊహింప శక్యము కాని పరాక్రమముగల, రామః=రాముడు, తం రావణమ్=ఆ రావణుని, సమరే=యుద్ధమునందు, హత్వా=చంపి, త్వా=నిన్ను, అధిగమిష్యతి=పొందగలడు.

తా. శోకమును నశింపచేయు సంపద నిన్ను చేరగలదు. రాక్షసులకు ముప్పు వచ్చినది. దేవతలలో దేవేంద్రునివంటివాడు, కమలపత్రములవంటి నేత్రములు కలవాడు, జయించబడిన క్రోధము కలవాడు, ఊహింపశక్యము కాని పరాక్రమము గలవాడు, నీ భర్త అయిన, రాముడు ఆ రావణుణ్ణి యుద్ధములో జయించి నిన్ను పొందగలడు. 30, 31

మూ. విక్రమిష్యతి రక్షస్సు భర్తా తే సహలక్ష్మణః,
యథా శత్రుషు శత్రుఘ్నో విష్ణునా సహ వాసవః. 32

ప్ర. అ. సహ లక్ష్మణః=లక్ష్మణునితో కూడిన, తే భర్తా=నీ భర్త, శత్రుఘ్నః=శత్రువులను సంహరించు, విష్ణునా సహ=విష్ణువుతో కూడిన, వాసవః=దేవేంద్రుడు, శత్రుషు యథా=శత్రువులయందు వలె, రక్షస్సు=రాక్షసులయందు, విక్రమిష్యతి=పరాక్రమించగలడు.

తా. విష్ణుసహితుడైన శత్రుసంహారకుడైన దేవేంద్రుడు శత్రువులయందు వలె, లక్ష్మణసహితుడైన నీ భర్త రాక్షసులయందు పరాక్రమము చూపగలడు.

మూ. ఆగతస్య హి రామస్య క్షిప్రమఙ్కాగతాం సతీమ్,
అహం ద్రక్ష్యామి సిద్ధార్థాం త్వాం శత్రౌ వినిపాతితే. 33

సిద్ధార్థామ్=సిద్ధించిన ప్రయోజనము గల, త్వామ్=నిన్ను, ఆగతస్య=వచ్చిన, రామస్య=రామునియొక్క, అఙ్కాగతాం సతీమ్=అంకమును చేరి యుండగా, క్షిప్రమ్=శీఘ్రముగా, అహమ్=నేను, ద్రక్ష్యామి=చూడగలను.

తా. శత్రువు చంపబడిన పిమ్మట కోరిక తీరినదానవై నీవు నీ వద్దకు వచ్చిన రాముని సమీపమునం దుండగా శీఘ్రముగా చూడగలను. 33

మూ. అస్రాణ్యానన్దజాని త్వం వర్తయిష్యసి జానకి,
సమాగమ్య పరిష్వక్తా తస్యోరసి మహోరసః. 34

ప్ర. అ. జానకి=జానకీ ! సమాగమ్య=(రాముణ్ణి)చేరి, పరిష్వక్తా=కౌగలించుకొనబడినదానవై, మహోరసః=గొప్ప వక్షఃస్థలము గల, తస్య=ఆ రామునియొక్క, ఉరసి=వక్షఃస్థలమునందు, ఆనన్దజాని =ఆనందమువలన కలిగిన, అస్రాణి=కన్నీళ్లను, వర్తయిష్యసి=ప్రవర్తింపచేయుగలవు.

తా. ఓ ! సీతా ! నీవు భర్తను చేరి విశాలమైన వక్షఃస్థలము గల ఆ రాముని వక్షఃస్థలముమీద ఆనందాశ్రువులను రాల్చగలవు. 34

మూ. అచిరాన్మోక్ష్యతే సీతే దేవి తే జఘనం గతామ్,
ధృతామేకాం బహూన్మాసాన్వేణీం రామో మహాబలః. 35

ప్ర. అ. సీతే=సీతా ! దేవి=ఓ ! దేవీ ! మహాబలః=గొప్ప బలము గల, రామః=రాముడు, బహూన్=అనేకమైన, మాసాన్=మాసములను, ధృతామ్=ధరింపబడిన, తే=నీయొక్క, జఘనమ్=జఘనమును, గతామ్=పొందిన, ఏకాం వేణీమ్=ఒంటి జడను, అచిరాత్=అచిరకాలములో, మోక్ష్యతే=విప్పగలడు.

తా. ఓ సీతాదేవీ ! మహాబలశాలియైన రాముడు, నీవు చాలా మాసముల నుండి ధరించుచున్న, నీ కటిప్రదేశమువరకు వ్రేలాడుచున్న ఒంటిజడను కొద్ది దివసములలో విప్పగలడు. 35

మూ. తస్య దృష్ట్వా ముఖం దేవి పూర్ణచన్ద్రమివోదితమ్,
మోక్ష్యసే శోకజం వారి నిర్మోకమివ పన్నగీ. 36

ప్ర. అ. దేవి=దేవీ ! తస్య=ఆ రామునియొక్క, ఉదితమ్=ఉదయించిన, పూర్ణచన్ద్రమ్ ఇవ=పూర్ణచంద్రుడు వలె ఉన్న, ముఖమ్=ముఖమును, దృష్ట్వా=చూచి, పన్నగీ=ఆడసర్పము, నిర్మోకమివ=కుబుసమును వలె, శోకజమ్=శోకమువలన కలిగిన, వారి=ఉదకమును, మోక్ష్యసే=విడువగలవు.

తా. ఓ ! దేవీ ! ఆ రాముని ఉదయించిన పూర్ణచంద్రునివంటి

కలిగిన కన్నీటిని విడువగలవు. 36

మూ. రావణం సమరే హత్వా న చిరాదేవ మైథిలి,
త్వయా సమగ్రః ప్రియయా సుఖార్హో లప్స్యతే సుఖమ్. 37

ప్ర. అ. మైథిలి=సీతా, సుఖార్హః=సుఖమునకు తగిన రాముడు, నచి రాదేవ=కొంచెము కాలములోనే, సమరే=యుద్ధమునందు, రావణమ్=రావణుని, హత్వా=చంపి, ప్రియయా=ప్రియురాలైన, త్వయా=నీతో, సమగ్రః=కూడినవాడై, సుఖమ్=సుఖమును, లప్స్యతే=పొందగలడు.

తా. సుఖములకు తగిన రాముడు కొంచెము కాలములోనే యుద్ధములో రావణుణ్ణి సంహరించి, ప్రియురాలైన నీతో కూడినవాడై, సుఖము పొందగలడు.

మూ. సభాజితా త్వం రామేణ మోదిష్యసి మహాత్మనా,
సువర్షేణ సమాయుక్తా యథా సస్యేవ మేదినీ. 38

ప్ర. అ. త్వమ్ =నీవు, సువర్షేణ = మంచి వర్షముతో, సమాయుక్తా = కూడిన, మేదినీ =భూమి, సస్యేన యథా =సస్యముచేత వలె, మహాత్మనా = మహాత్ముడైన, రామేణ =రామునిచేత, సభాజితా =ఆదరించబడినదానవై, మోదిష్యసి = ఆనందించగలవు.

తా. మంచి వర్షములు పడగా సస్యముతో కూడిన భూమి వలె నీవు మహాత్ముడైన రామునితో కూడినదానవై సంతోషించగలవు. 38

మూ. గిరివరమభితో వివర్తమానో
హయ ఇవ మణ్డలమాశు యః కరోతి,
తమిహ శరణమభ్యుపైహి దేవి
దివసకరం ప్రభవో హ్యయం ప్రజానామ్. 39

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే త్రయస్త్రింశః సర్గః.

ప్ర. అ. దేవి=ఓ ! దేవీ ! యః=ఏ సూర్యుడు, గిరివరమ్ అభితః=పర్వతశ్రేష్ఠమైన మేరువు చుట్టూ, వివర్తమానః=తిరుగుచు, హయః ఇవ=గుఱ్ఱమువలె, ఆశు=శీఘ్రముగా, మణ్డలమ్=మండలముగా తిరుగుటను, కరోతి=చేయుచుండునో, తమ్=అట్టి, దివసకరమ్=సూర్యుణ్ణి, ఇహ=ఇప్పుడు, శరణమ్=శరణును, అభ్యుపైహి=పొందుము. అయమ్=ఇతడు, ప్రజానామ్=ప్రజలకు, ప్రభవః హి=కారణము కదా.

తా. ఓ ! సీతాదేవీ ! గుఱ్ఱము మండలాకారముగా తిరిగినట్లు

సూర్యుణ్ణి శరణు పొందుము. ఈ సూర్యుడే ప్రజలకు కారణము కదా? 35

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ముప్పదిమూడవ సర్గ సమాప్తము.

అథ చతుస్త్రింశః సర్గః

[సీత కోరగా సరమ రావణుడు ఏమి చేయుచున్నాడో తెలిసికొని వచ్చి సీతకు చెప్పుట.]

మూ. అథ తాం జాతసంతాపాం తేన వాక్యేన మోదితామ్,
సరమా హ్లాదయామాస మహీం దగ్ధామివామ్భసా. 1

ప్ర. అ. అథ=అటుపిమ్మట, జాతసంతాపామ్=పుట్టిన దుఃఖము కలది, తేన వాక్యేన=ఆ మాటచేత, మోదితామ్=సంతోషపెట్టబడినది అయిన, తామ్=ఆ సీతను, సరమా=సరమ, దగ్ధామ్=కాల్చబడిన, మహీమ్=భూమిని, అమ్భసా ఇవ=నీటిచేత వలె, సమాహ్లాదయామాస=సంతోషపెట్టెను.

తా. చాలా దుఃఖితురాలై ఆ మాటలచేత సంతోషించిన సీతను సరమ, ఎండకు బాగా కాలి ఉన్న భూమిని నీటితో తడిపి నట్లు ఇట్లు పలికి ఆనందింపచేసెను. 1

మూ. తతస్తస్యా హితం సఖ్యాశ్చికీర్షన్తీ సఖీ వచః,
ఉవాచ కాలే కాలజ్ఞా స్మితపూర్వాభిభాషిణీ. 2

ప్ర. అ. తతః=అటుపిమ్మట, కాలజ్ఞా=కాలమును ఎరిగినది, స్మితపూర్వాభిభాషిణీ=చిరునవ్వు పూర్వమునందు కలుగునట్లుగా మాటలాడునది, సఖీ=సఖురాలు అయిన ఆ సరమ, సఖ్యాః=సఖురాలైన, తస్యాః=ఆ సీతకు, హితమ్=హితమును, చికీర్షన్తీ=చేయుదలచినదై, కాలే=ఆ సమయమునందు, వచః=వచనమును, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట ఎప్పుడు ఏమి చేయవలెనో ఎరిగిన, చిరునవ్వుతో మాటలాడు ఆ సరమ సఖురాలైన ఆ సీతకు హితమును చేయవలె నను కోరికతో ఆ సమయమునందు ఇట్లు పలికెను. 2

మూ. ఉత్సహేయమహం గత్వా త్వద్వాక్య మసితేక్షణే,
నివేద్య కుశలం రామే ప్రతిచ్ఛన్నా నివర్తితుమ్. 3

ప్ర. అ. అసితేక్షణే=నల్లని నేత్రములు గలదానా! అహమ్=నేను, ప్రతిచ్ఛన్నా=కప్పబడినదానినై, గత్వా=వెళ్లి, త్వద్వాక్యమ్=నీ వాక్యమును, కుశలమ్=నీ క్షేమమును, రామే=రామునియందు, నివేద్య=తెలిపి, నివర్తితుమ్=తిరిగి వచ్చుటకు, ఉత్సహేయమ్=సమర్థురాలను అయి ఉన్నాను.

తా. నల్లని నేత్రములు గల ఓ ! సీతా ! ఎవరికి కనబడకుండా వెళ్లి,

నీ వార్తను, క్షేమమును రామునకు తెలిపి తిరిగి రాగలను. 3

మూ. న హి మే క్రమమాణాయా నిరాలమ్బే విహాయసి,
సమర్థో గతిమన్వేతుం పవనో గరుడోఽపి వా. 4

ప్ర. అ. నిరాలమ్బే=ఆధారము లేని, విహాయసి=ఆకాశమునందు, క్రమమాణాయాః=సంచరించుచున్న, మే=నాయొక్క, గతిమ్=గమనమును, అన్వేతుమ్=అనుసరించుటకు, పవనః=వాయువు గాని, గరుడోఽపి వా=గరుత్మంతుడు గాని, న సమర్థః=సమర్థుడు కాదు.

తా. ఏ ఆధారమూ లేని ఆకాశములో ప్రయాణము చేయుచున్న నన్ను వాయువు గాని, గరుత్మంతుడు గాని అనుసరింపజాలదు. 4

మూ. ఏవం బ్రువాణాం తాం సీతా సరమామిద మబ్రవీత్,
మధురం శ్లక్ష్ణయా వాచా పూర్వశోకాభిపన్నయా. 5

ప్ర. అ. సీతా=సీత, ఏవమ్=ఇట్లు, బ్రువాణామ్=పలుకుచున్న, తాం సరమామ్=ఆ సరమను గూర్చి, పూర్వశోకాభిపన్నయా=మొదటి శోకముతో కూడిన, శ్లక్ష్ణయా=మృదువైన, వాచా=వాక్కుతో, మధురమ్=మధురముగా, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. సీత ఈ విధముగా పలుకుచున్న సరమతో వెనుకటి శోకముతో కలిసి ఉన్న, మృదువైన వాక్కుతో మధురముగా ఇట్లు పలికెను. 5

మూ. సమర్థా గగనం గన్తుమపి చ త్వం రసాతలమ్,
అవగచ్ఛామ్యకర్తవ్యం కర్తవ్యం తే మదన్తరే. 6

ప్ర. అ. త్వమ్=నీవు, గగనమ్=ఆకాశమును గూర్చి, అపిచ=మరియు, రసాతలమ్=పాతాళమును గూర్చి, గన్తుమ్=వెళ్ళుటకు, సమర్థా=సమర్థురాలవు. అకర్తవ్యమ్=చేయ శక్యము కానిది కూడ, మదన్తరే=నా నిమిత్తమై, తే=నీకు, కర్తవ్యమ్=చేయదగినదే అని, అవగచ్ఛామి=ఎరుగుదును.

తా. నీవు ఆకాశములోనికి పాతాళమునకు వెళ్లగలవు. ఎంతో కష్టమైన కార్యమును కూడ నా నిమిత్తమై చేసెద వని నాకు తెలియును. 6

మూ. మత్ప్రియం యది కర్తవ్యం యది బుద్ధిః స్థిరా తవ,
జ్ఞాతుమిచ్ఛామి తం గత్వా కిం కరోతీతి రావణః. 7

ప్ర. అ. మత్ప్రియమ్=నాకు ప్రియము, కర్తవ్యం యది= చేయదగినట్ల

రావణుడు, కిం కరోతీతి=ఏమి చేయుచున్నాడు అని, తమ్=వానిని గూర్చి, గత్వా= వెళ్లి, జ్ఞాతుమ్=తెలిసికొనుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. నాకు ప్రియమైన పని చేయవలె నని నీకు స్థిరమైన నిశ్చయము ఉన్నచో నీవు వెళ్లి రావణుడు ఏమి చేయుచున్నాడో తెలిసికొని రావలె నని కోరుచున్నాను. 7

మూ. స హి మాయాబలః క్రూరో రావణః శత్రురావణః,
మాం మోహయతి దుష్టాత్మా పీతమాత్రేవ వారుణీ. 8

ప్ర. అ.మాయాబలః=మాయాబలము గల, శత్రురావణః=శత్రువులను ఏడ్పించు, క్రూరః=క్రూరుడైన, దుష్టాత్మా=దుష్టబుద్ధియైన, సః రావణః=ఆ రావణుడు, పీతమాత్రా=త్రాగబడిన, వారుణీవ=మద్యము వలె, మామ్=నన్ను, మోహయతి= మోహింపచేయుచున్నాడు.

తా. మాయాబలము కలవాడు, క్రూరుడు, శత్రువులను ఏడిపించువాడు, దుష్టబుద్ధీ అయిన రావణుడు త్రాగిన వెంటనే మద్యము మోహింపచేసి నట్లు నన్ను మోహింప చేయుచున్నాడు. 8

మూ. తర్జాపయతి మాం నిత్యం భర్త్సాపయతి చాసకృత్,
రాక్షసీభిః సుఘోరాభిర్యా మాం రక్షన్తి నిత్యశః. 9

ప్ర. అ. యాః=ఏ రాక్షసస్త్రీలు, మామ్=నన్ను, నిత్యశః=ఎల్లప్పుడు, రక్షన్తి=రక్షించుచున్నారో, అట్టి, సుఘోరాభిః=చాలా భయంకరలైన, రాక్షసీభిః= రాక్షసస్త్రీలచేత, మామ్=నన్ను, అసకృత్=మాటిమాటికి, నిత్యమ్=నిత్యమూ, తర్జాపయతి=చేష్టలచేత భయపెట్టించుచున్నాడు. భర్త్సాపయతి=మాటలచేత భయ పెట్టించుచున్నాడు.

తా. నిత్యమూ, నాకు కాపలా కాయుచున్న చాల భయంకరలైన రాక్షసస్త్రీలచేత, ఇతడు నన్ను నిత్యమూ, మాటి మాటికీ చేష్టలచేతను మాటలచేతను భయపెట్టించుచున్నాడు. 9

మూ. ఉద్విగ్నా శఙ్కితా చాస్మి న స్వస్థం చ మనో మమ,
తద్భయాచ్చాహముద్విగ్నా అశోకవనికాం గతా. 10

ప్ర. అ. అహమ్=నేను, ఉద్విగ్నా=దిగులు చెందినదానను, శఙ్కితా చ= శంకించినదానను, అస్మి=అయి ఉన్నాను. మమ=నాయొక్క, మనః=మనస్సు, న స్వస్థమ్=స్వస్థముగా లేదు. అహమ్=నేను, అశోకవనికామ్=అశోకవనమును,

చెంది ఉన్నాను.

తా. నేను దిగులు చెంది శంకితురాలనై ఉన్నాను. నా మనస్సు కూడ స్వస్థముగా లేదు. అశోకవనములో ఉన్న నేను ఆతనికి భయపడుచు దిగులుచెంది ఉన్నాను. 10

మూ. యది నామ కథా తస్య నిశ్చితం వాపి యద్భవేత్,
నివేదయేథాః సర్వం తత్పరో మే స్యాదనుగ్రహః. 11

ప్ర. అ. తస్య=వానియొక్క, కథా=వృత్తాంతము, యది నామ= ఉన్నచో, యత్=ఏది, నిశ్చితం వాపి=నిశ్చితమైనది, భవేత్=అగునో, తత్ సర్వమ్=దానిని అంతను, నివేదయేథాః=నీవు తెలిపినచో, తత్=అది, మే=నాయొక్క, పరః= గొప్పదైన, అనుగ్రహః=అనుగ్రహము, స్యాత్=అగును.

తా. ఆతనికి సంబంధించిన వృత్తాంతము ఏదైన ఉన్నచో, నిశ్చితమైన విషయ మేదైన ఉన్నచో దానినంతను నీవు తెలిపినచో నా విషయమున గొప్ప అనుగ్రహము చూపినదానవు అగుదువు. 11

మూ. సాప్యేవం బ్రువతీం సీతాం సరమా మృదుభాషిణీ,
ఉవాచ వదనం తస్యాః స్పృశన్తీ బాష్పవిక్లబమ్. 12

ప్ర. అ. మృదుభాషిణీ=మృదువుగా మాటలాడు, సా=ఆ, సరమాపి= సరమ కూడ, ఏవమ్=ఇట్లు, బ్రువతీమ్=పలుకుచున్న, సీతామ్=సీతను గూర్చి, తస్యాః=ఆమెయొక్క, బాష్పవిక్లబమ్=కన్నీటిచేత వ్యాకులమైన, వదనమ్=ముఖమును, స్పృశన్తీ=స్పృశించుచున్నదై, ఉవాచ=పలికెను.

తా. మృదువుగా మాటలాడు ఆ సరమ కూడ కన్నీటితో వ్యాకులమైన ఆ సీత ముఖమును తుడుచుచు, ఆ విధముగా పలుకుచున్న ఆమెతో ఇట్లనెను. 12

మూ. ఏష తే యద్యభిప్రాయస్తస్మాద్గచ్ఛామి జానకి,
గృహ్య శత్రోరభిప్రాయముపావర్తామి మైథిలి. 13

ప్ర. అ. జానకి=ఓ ! సీతా ! ఏషః=ఇది, తే=నీయొక్క, అభిప్రాయః యది =అభిప్రాయ మైనచో, తస్మాత్=ఆ కారణమువలన, గచ్ఛామి=వెళ్లుచున్నాను. మైథిలి= సీతా ! శత్రోః=శత్రువుయొక్క, అభిప్రాయమ్=అభిప్రాయమును, గృహ్య= గ్రహించి, ఉపావర్తామి=తిరిగి వచ్చెదను.

తా. ఓ ! జానకి ! నీ అభిప్రాయ మిట్లు ఉన్నచో నేను వెళ్లెదను.

మూ. ఏవముక్త్వా తతో గత్వా సమీపం తస్య రక్షసః,
శుశ్రావ కథితం తస్య రావణస్య సమన్త్రిణః. 14

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, తతః=అటుపిమ్మట, తస్య రక్షసః=ఆ రాక్షసునియొక్క, సమీపమ్= సమీపమును గూర్చి, గత్వా=వెళ్లి, సమన్త్రిణః=మంత్రులతో కూడిన, తస్య=ఆ, రావణస్య=రావణునియొక్క, కథితమ్ = సంభాషణమును, శుశ్రావ=వినెను.

తా. ఆమె ఇట్లు పలికి, ఆ రాక్షసుని సమీపమునకు వెళ్ళి మంత్రులతో కూడిన ఆ రావణుని సంభాషణమును వినెను. 14

మూ. సా శ్రుత్వా నిశ్చయం తస్య నిశ్చయజ్ఞా దురాత్మనః,
పునరేవాగమత్ క్షిప్రమశోకవనికాం శుభామ్. 15

ప్ర. అ. నిశ్చయజ్ఞా=నిశ్చయమును ఎరిగిన, సా=ఆమె, దురాత్మనః= దురాత్ముడైన, తస్య=ఆ రావణునియొక్క, నిశ్చయమ్=నిశ్చయమును, శ్రుత్వా= విని, క్షిప్రమ్=శీఘ్రముగా, పునరేవ=మరల, శుభామ్=సుందరమైన, అశోకవనికామ్ =అశోకవనమునుగూర్చి, అగమత్=వచ్చెను.

తా. కార్యనిర్ణయములను తెలిసికొనుట సమర్థురాలైన ఆ పరమ దురాత్ముడైన ఆ రావణుని నిశ్చయమును గూర్చి విని, శీఘ్రముగా అశోకవనమునకు తిరిగి వచ్చెను. 15

మూ. సా ప్రవిష్టా తతస్తత్ర దదర్శ జనకాత్మజామ్,
ప్రతీక్షమాణాం స్వామేవ భ్రష్టపద్మామివ శ్రియమ్. 16

ప్ర. అ. ప్రవిష్టా=ప్రవేశించిన, సా=ఆమె, తత్ర=అక్కడ, స్వామేవ= తననే, ప్రతీక్షమాణామ్=నిరీక్షించుచున్నది, భ్రష్టపద్మామ్ =జారిపోయిన పద్మములు గల, శ్రియమ్ ఇవ =లక్ష్మి వలె ఉన్న, జనకాత్మజామ్=సీతను, దదర్శ=చూచెను.

తా. ఆమె అశోకవనములో ప్రవేశించి పద్మములు లేని లక్ష్మి వలె ఉన్న సీతను చూచెను. ఆమె పరమకోపమే నిరీక్షించుచుండెను. 16

మూ. తాం తు సీతా పునః ప్రాప్తాం పరమాం ప్రియభాషిణీమ్,
పరిష్వజ్య చ సుస్నిగ్ధం దదౌ చ స్వయమాసనమ్. 17

ప్ర. అ. సీతా=సీత, పునః=మరల, ప్రాప్తామ్=వచ్చిన, ప్రియభాషిణీమ్= ప్రియముగా మాటలాడు, పరమామ్=పరమను, సుస్నిగ్ధమ్=స్నేహపూర్వకముగా, పరిష్వజ్య=కౌగలించుకొని, స్వయమ్=స్వయముగా, ఆసనమ్=ఆసనమును, దదౌ

తా. తిరిగి వచ్చిన, మృదుభాషిణి యైన ఆ సరమను సీత స్నేహపూర్వకముగా కౌగలించుకొని స్వయముగా ఆసన మిచ్చెను. 17

మూ. ఇహాసీనా సుఖం సర్వమాఖ్యాహి మమ తత్త్వతః,
క్రూరస్య నిశ్చయం తస్య రావణస్య దురాత్మనః. 18

ప్ర. అ. ఇహ=ఇక్కడ, సుఖమ్=సుఖముగా, ఆసీనా=కూర్చున్నదా వనై, క్రూరస్య=క్రూరుడైన, దురాత్మనః=దుష్టబుద్ధి గల, తస్య రావణస్య=ఆ రావణునియొక్క, నిశ్చయమ్=నిశ్చయమును, సర్వమ్=సర్వమును, మమ=నాకు, తత్త్వతః=యథార్థముగా, ఆఖ్యాహి=చెప్పుము.

తా. నీవు ఈ ఆసనముమీద సుఖముగా కూర్చుండి క్రూరుడు, దురాత్ముడూ అయిన ఆ రావణుని నిశ్చయము నంతను యథార్థముగా చెప్పుము. 18

మూ. ఏవముక్తా తు సరమా సీతయా వేపమానయా,
కథితం సర్వమాచష్ట రావణస్య సమన్త్రిణః. 19

ప్ర. అ. వేపమానయా=వణకిపోవుచున్న, సీతయా=సీతచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తా=పలకబడిన, సరమా=సరమ, సమన్త్రిణః=మంత్రులతో కూడిన, రావణస్య=రావణునియొక్క, సర్వమ్=సమస్తమైన, కథితమ్=సంభాషణమును, ఆచష్ట=చెప్పెను.

తా. భయముతో వణకిపోవుచున్న సీత ఈ విధముగా ప్రశ్నించగా, సరమ మంత్రిసహితుడైన రావణుని సంభాషణము నంతను చెప్పెను. 19

మూ. జనన్యా రాక్షసేన్ద్రో వై త్వన్మోక్షార్థం బృహద్వచః,
అవిద్ధేన చ వైదేహి మన్త్రివృద్ధేన చోదితః. 20

ప్ర. అ. వైదేహి=సీతా ! త్వన్మోక్షార్థమ్=నిన్ను విడచుట కొరకు, రాక్షసేన్ద్రః=రావణుడు, జనన్యా=తల్లి చేతను, మన్త్రివృద్ధేన=మంత్రులలో వృద్ధుడైన, అవిద్ధేన=అవిద్ధునిచేతను, బృహత్=గొప్పదైన, వచః=వచనమును, ఉదితః=పలకబడినాడు.

తా. సీతా ! నిన్ను విడువవలసిన దని రావణునితో అతని తల్లియైన కైకసి, మంత్రులలో వృద్ధుడైన అవిద్ధుడు ఉత్తమమైన మాటలు పలికిరి. 20

మూ. దీయతామభిసత్కృత్య మనుజేన్ద్రాయ మైథిలీ,
నిదర్శనం తే పర్యాప్తం జనస్థానే యదద్భుతమ్. 21

ప్ర. అ. మనుజేన్ద్రాయ=మానవుల ప్రభువైన రామునికొరకు, అభిసత్కృత్య= సత్కరించి, మైథిలీ =సీత, దీయతామ్=ఇవ్వబడుగాక. జన స్థానే=జనస్థానమునందు, యత్=ఏ, అద్భుతమ్=ఆశ్చర్యకరమైన విషయము జరిగినదో అది, తే=నీకు, పర్యాప్తమ్=సరిపోవునంత, నిదర్శనమ్=నిదర్శనము.

తా. మానవుల ప్రభువైన రామునకు సత్కారపూర్వకముగా సీతను ఇచ్చివేయుము. జనస్థానములో జరిగిన ఆశ్చర్యకరమైన విషయము రాముడెంతటి వాడో తెలుపుటకు సరిపడిన నిదర్శనము కదా ? 21

మూ. లఙ్ఘనం చ సముద్రస్య దర్శనం చ హనూమతః,
వధం చ రక్షసాం యుద్ధే కః కుర్యాన్మానుషో భువి. 22

ప్ర. అ. హనూమతః=హనుమంతునియొక్క, సముద్రస్య=సముద్రము యొక్క, లఙ్ఘనమ్=దాటుట, దర్శనం చ=సీతను చూచుట కూడ, (తగు నిదర్శనము). మానుషః=మనుష్యుడు, కః=ఎవడు, భువి=ఈ భూలోక ములో, యుద్ధే=యుద్ధమునందు, రక్షసామ్=రాక్షసులయొక్క, వధం చ=వధను, కుర్యాత్=చేయును?

తా. హనుమంతుడు సముద్రమును లంఘించుట, సీతను చూచుట కూడ గొప్ప నిదర్శనములే. ఈ భూలోకములో ఏ మానవుడు యుద్ధములో రాక్షసులను చంపగలడు ? 22

మూ. ఏవం స మన్త్రివృద్ధైశ్చ మాత్రా చ బహు బోధితః,
న త్వాముత్సహతే మోక్తుమర్థమర్థపరో యథా. 23

ప్ర. అ. మన్త్రివృద్ధైశ్చ=వృద్ధులైన మంత్రులచేతను, మాత్రా చ=తల్లి చేతను, ఏవమ్=ఇట్లు, బహు=అధికముగా, బోధితః=ప్రేరేపింపబడిన, సః=అతడు, అర్థపరః=ధనమునందు ఆసక్తికలవాడు, అర్థమివ=ధనమును వలె, త్వామ్= నిన్ను, మోక్తుమ్=విడచుటకు, న ఉత్సహతే=ఇచ్ఛయించుట లేదు.

తా. వృద్ధులైన మంత్రులు, తల్లి ఈ విధముగా ఎంత బోధించినను ఆ రావణుడు ధనమునందు ఆసక్తి గల లోభి ధనమును ఎట్లు విడువజాలడో అట్లే నిన్ను విడువజాలకున్నాడు. 23

మూ. నోత్సహత్యమృతో మోక్తుం యుద్ధే త్వామితి మైథిలి,
సామాత్యస్య నృశంసస్య నిశ్చయో హ్యేష వర్తతే. 24

ప్ర. అ. మైథిలి=సీతా ! యుద్ధే=యుద్ధమునందు, అమృతః=చావనివాడై, త్వామ్=నిన్ను, మోక్తుమ్=విడచుటకు, నోత్సహతి=ఇచ్ఛయించుట లేదు, ఇతి

=ఈ విధముగా ఏషః=ఇది, సామాత్యస్య=మంత్రులతో కూడిన, నృశంసస్య=క్రూరుడైన ఆ రావణునియొక్క, నిశ్చయః=నిశ్చయము, వర్తతే=ఉన్నది.

తా. సీతా ! అతడు యుద్ధములో మరణించకుండగా నిన్ను విడచుటకు ఇష్టపడుటలేదు. ఇది మంత్రిసహితుడైన ఆ క్రూరుని నిశ్చయము. 24

మూ. తదేషా సుస్థిరా బుద్ధిర్మృత్యులోభాదుపస్థితా,
భయాన్న శక్తస్త్వాం మోక్తు మనిరస్తః స సంయుగే, 25
రాక్షసానాం చ సర్వేషా మాత్మనశ్చ వధేన హి.

ప్ర. అ. తత్=ఆ కారణమువలన, మృత్యులోభాత్=మృత్యువునందు ఆసక్తి వలన, ఏషా=ఈ, సుస్థిరా=చాల స్థిరమైన, బుద్ధిః=బుద్ధి, ఉపస్థితా=వచ్చినది. సః=అతడు, సంయుగే=యుద్ధమునందు, సర్వేషామ్=సమస్తమైన, రాక్షసానామ్=రాక్షసులయొక్క, ఆత్మనశ్చ=తనయొక్క, వధేన=వధచేత, అనిరస్తః=ఓడింపబడనివాడై, భయాత్=భయమువలన, త్వామ్= నిన్ను, మోక్తుమ్=విడచుటకు, న శక్తః=సమర్థుడు కాడు.

తా. ఈ విధముగా అతనికి ఈ స్థిరమైన, ఆలోచన మృత్యువుకొరకే కలిగినది. అతడు యుద్ధములో సమస్తమైన రాక్షసులతో కలిసి మరణించిన తరువాత నిన్ను విడుచును గాని భయపడి విడచుటకు సిద్ధముగా లేడు. 25

మూ. నిహత్య రావణం సంఖ్యే సర్వథా నిశితైః శరైః, 26
ప్రతినేష్యతి రామస్త్వామయోధ్యామసితేక్షణే.

ప్ర. అ. అసితేక్షణే=నల్లని నేత్రములు గల సీతా ! రామః=రాముడు, సంఖ్యే= యుద్ధమునందు, నిశితైః=వాడియైన, శరైః=బాణములచేత, రావణమ్=రావణుని, నిహత్య=చంపి, త్వామ్=నిన్ను, సర్వథా=అన్ని విధములా, అయోధ్యామ్=అయోధ్యను గూర్చి, ప్రతినేష్యతి=తిరిగి తీసికొని వెళ్లగలడు.

తా. నల్లని నేత్రములుగల ఓ ! సీతా ! రాముడు వాడియైన బాణాలచేత రావణుణ్ణి యుద్ధములో చంపి తప్పక నిన్ను అయోధ్యకు తిరిగి తీసుకుని వెళ్లగలడు. 26

మూ. ఏతస్మిన్నన్తరే శబ్దో భేరీశబ్దసమాకులః, 27
శ్రుతో వై సర్వసైన్యానాం కమ్పయన్ ధరణీతలమ్.

ప్ర. అ. ఏతస్మిన్ అన్తరే=ఈ మధ్యలో, సర్వసైన్యానామ్=సమస్తమైన సైన్యములయొక్క, భేరీశబ్దసమాకులః=భేరీశబ్దముచేత వ్యాకులమైన,

వై=వినబడినది.

తా. ఇంతలో భూమిని కంపింపచేయుచు, సమస్తసైన్యముల ధ్వని భేరీధ్వనితో కలిపి వినవచ్చెను. 27

మూ. శ్రుత్వా తు తం వానరసైన్యనాదం
లఙ్కాగతా రాక్షసరాజభృత్యాః,
హతౌజసో దైన్యపరీతచేష్టాః
శ్రేయో న పశ్యన్తి నృపస్య దోషాత్. 28

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే చతుస్త్రింశః సర్గః

ప్ర. అ. తమ్=ఆ, వానరసైన్యనాదమ్=వానరసైన్యముయొక్క ధ్వనిని, శ్రుత్వా=విని, లఙ్కాగతాః=లంకలో ఉన్న, రాక్షసరాజభృత్యాః=రావణుని భృత్యులు, హతౌజసః= నశింపచేయబడిన తేజస్సు కలవారై, దైన్యపరీతచేష్టాః=దైన్యముతో నిండిన చేష్టగలవారై, నృపస్య= రాజుయొక్క, దోషాత్=దోషమువలన, శ్రేయః=శ్రేయస్సును, న పశ్యన్తి=చూడలేదు.

తా. ఆ వానరసేనాశబ్దమును వినగానే లంకలో ఉన్న, రావణుని పరిపాలనలో ఉన్న ప్రజల తేజస్సు నశించెను. దైన్యముచేత వాళ్ల చేష్టలన్నీ కుంటుపడెను. ఈ విధముగా రాజు చేసిన అపరాధమునకు ఫలితముగా వాళ్లు శ్రేయస్సును కోల్పోయిరి. 28

"బాలానందిని' అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ముప్పదినాల్గవసర్గ సమాప్తము.

అథ పఞ్చత్రింశః సర్గః

[మాల్యవంతుడు లంకలో కనబడుచున్న దుశ్శకునములను గూర్చి వర్ణించి చెప్పి రామునితో సంధి చేసికొను మని రావణునకు బోధించుట.]

మూ. తేన శఙ్ఖవిమిశ్రేణ భేరీశబ్దేన నాదినా,
ఉపయాతి మహాబాహూ రామః పరపురంజయః. 1

ప్ర. అ. మహాబాహుః=గొప్ప బాహువులు గల, పరపురంజయః=శత్రుపురములను జయించు, రామః=రాముడు, శఙ్ఖవిమిశ్రేణ=శంఖధ్వనితో కూడిన, నాదినా=గొప్ప నాదముగల, భేరీశబ్దేన=భేరీల శబ్దముతో, ఉపయాతి=వచ్చుచున్నాడు.

తా. శంఖధ్వనితో కూడిన గొప్ప నాదము గల భేరీధ్వనితో శత్రుపురములను జయించువాడు, మహాబాహువు అయిన రాముడు వచ్చెను. 1

మూ. తం నినాదం నిశమ్యాథ రావణో రాక్షసేశ్వరః,
ముహూర్తం ధ్యానమాస్థాయ సచివానభ్యుదైక్షత. 2

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రాక్షసేశ్వరః=రాక్షసప్రభువైన, రావణః=రావణుడు, తమ్=ఆ, నినాదమ్=ధ్వనిని, నిశమ్య=విని, ముహూర్తమ్=ముహూర్తకాలము, ధ్యానమ్=ధ్యానమును, ఆస్థాయ=అవలంబించి, సచివాన్=మంత్రులను, అభ్యుదైక్షత= చూచెను.

తా. రాక్షసరాజైన రావణుడు అప్పుడు ఆ ధ్వనిని విని, ముహూర్తకాలము ఏదో ఆలోచించి, మంత్రుల వైపు చూచెను. 2

మూ. అథ తాన్సచివాంస్తత్ర సర్వానాభాష్య రావణః,
సభాం సంనాదయన్ సర్వామిత్యువాచ మహాబలః, 3
జగత్సంతాపనః క్రూరో గర్హయన్ రాక్షసేశ్వరః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మహాబలః=గొప్ప బలముగల, జగత్సంతాపనః= జగత్తును పీడించువాడు, క్రూరః=క్రూరుడు, రాక్షసేశ్వరః=రాక్షసరాజు అయిన, రావణః= రావణుడు, తత్ర=అక్కడ, సర్వాన్=సమస్తమైన, సచివాన్=మంత్రులను, ఆభాష్య= పలకరించి, సర్వామ్=సమస్తమైన, సభామ్=సభను, సంనాదయన్=ధ్వనింపచేయుచు, గర్హయన్=నిందించుచు, ఇతి=ఇట్లు, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట మహాబలశాలి, జగత్తును పీడించువాడు, క్రూరుడు, రాక్షసరాజు అయిన రావణుడు అక్కడ ఉన్న మంత్రులందరిని పలకరించి, నిందించుచు సభ అంతా మారుమ్రోగునట్లు ఇట్లు పలికెను. 3

మూ. తరణం సాగరస్యాస్య విక్రమం బలపౌరుషమ్, 4
యదుక్తవన్తో రామస్య భవన్తస్తన్మయా శ్రుతమ్.

ప్ర. అ. భవన్తః=మీరు, రామస్య=రామునియొక్క, యత్=ఏ, అస్య సాగరస్య=ఈ సముద్రముయొక్క, తరణమ్=దాటుటను, విక్రమమ్= పరాక్రమమును, బలపౌరుషమ్=బలమును, పౌరుషమును, ఉక్తవన్తః=చెప్పినారో, తత్=అది, మయా=నాచేత, శ్రుతమ్=వినబడినది.

తా. రాముడు సముద్రమును దాటిన విషయమును, అతని పరాక్రమము, బలము, పౌరుషము — వీటి విషయమును మీరు చెప్పగా వింటిని. 4

మూ. భవతశ్చాప్యహం వేద్మి యుద్ధే సత్యపరాక్రమాన్, 5
తూష్ణీకానీక్షతోఽన్యోన్యం విదిత్వా రామవిక్రమమ్.

ప్ర. అ. యుద్ధే=యుద్ధమునందు, సత్యపరాక్రమాన్=సత్యమైన పరాక్రమముగలవారు, రామవిక్రమమ్=రాముని పరాక్రమమును, విదిత్వా=తెలిసికొని, తూష్ణీకాన్=ఊరికే ఉన్న, అన్యోన్యమ్=పరస్పరము, ఈక్షతః=చూచుచున్న, భవతశ్చాపి=మిమ్ములను కూడ, అహమ్=నేను, వేద్మి=ఎరుగుదును.

తా. యుద్ధమునందు సత్యమైన పరాక్రమము గల మీరు రాముని పరాక్రమము తెలిసికొని, ఏమీ చేయకుండా, ఒకరి మొగము ఒకరు చూచుకొనుచు కూర్చొని ఉన్నా రను విషయము కూడ నాకు తెలియును. 5

మూ. తతస్తు సుమహాప్రాజ్ఞో మాల్యవాన్నామ రాక్షసః, 6
రావణస్య వచః శ్రుత్వా ఇతి మాతామహోఽబ్రవీత్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సుమహాప్రాజ్ఞః=చాల బుద్ధిమంతుడు, మాతామహః=మాతామహుడు అయిన, మాల్యవాన్ నామ=మాల్యవంతు డను, రాక్షసః= రాక్షసుడు, రావణస్య=రావణునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, ఇతి= ఇట్లు, అబ్రవీత్=పలికెను.

తా. రావణుని మాటలు విని, గొప్ప బుద్ధి గలవాడు, అతని మాతామహుడూ అయిన మాల్యవంతు డను రాక్షసుడు ఇట్లు పలికెను. 6

మూ. విద్యాస్వభివినీతో యో రాజా రాజన్నయానుగః, 7
స శాస్తి చిరమైశ్వర్యమరీంశ్చ కురుతే వశే.

ప్ర. అ. రాజన్=రాజా ! యః=ఏ, రాజా=రాజు, విద్యాసు=విద్యలయందు, అభివినీతః=బాగుగా శిక్షణము ఇవ్వబడినవాడో, నయానుగః=నీతిని అనుసరించువాడో, సః=అతడు, చిరమ్=చిరకాలము, ఐశ్వర్యమ్=ఐశ్వర్యమును, శాస్తి=పాలించును

అరీంశ్చ=శత్రువులను కూడ, వశే=వశమునందు, కురుతే=చేసికొనును.

తా. రాజా! విద్యలు బాగుగా అభ్యసించి నీతిమార్గమును అనుసరించు రాజు చిరకాలము ఐశ్వర్యమును పాలించును. శత్రువులను వశములో ఉంచుకొనగలుగును. 7

మూ. సంధధానో హి కాలేన విగృహ్ణంశ్చారిభిః సహ, 8
స్వపక్షే వర్ధనం కుర్వన్మహదైశ్వర్యమశ్నుతే.

ప్ర. అ. కాలేన=కాలముచేత, అరిభిః=శత్రువులతో కూడ, సంధధానః=సంధి చేసికొనువాడు, విగృహ్ణన్ చ=విరోధము చేయువాడు అయిన రాజు, స్వపక్షే=తన పక్షమునందు, వర్ధనమ్=వృద్ధిని, కుర్వన్=చేయుచు, మహత్=గొప్ప, ఐశ్వర్యమ్=ఐశ్వర్యమును, అశ్నుతే=పొందును.

తా. సమయానుసారముగా శత్రువులతో సంధి చేసుకొనువాడు, వారితో విరోధము పెట్టుకొనువాడు అయిన రాజు తన పక్షమునకు అభివృద్ధిని చేకూర్చుకొనుచు గొప్ప ఐశ్వర్యమును పొందును. 8

మూ. హీయమానేన కర్తవ్యో రాజ్ఞా సంధిః సమేన చ, 9
న శత్రుమవమన్యేత జ్యాయాన్ కుర్వీత విగ్రహమ్.

ప్ర. అ. హీయమానేన=తగ్గిపోయినవాడు గాని, సమేన చ=సమముగా ఉన్నవాడు గాని అయిన, రాజ్ఞా=రాజుచేత, సంధిః=సంధి, కర్తవ్యః=చేయదగినది. శత్రుమ్= శత్రువును, న అవమన్యేత=అవమానించకూడదు. జ్యాయాన్=గొప్ప వాడు, విగ్రహమ్= విరోధమును, కుర్వీత=చేయవలెను.

తా. రాజు, తాను శత్రువుకంటె దుర్బలుడుగా గాని, సమబలము కలవాడుగా గాని ఉన్నప్పుడు అతనితో సంధి చేసికొనవలెను. శత్రువుకంటె ఎక్కువ బలముగా ఉన్నప్పుడు విరోధము కొనసాగించవలెను. 9

మూ. తన్మహ్యం రోచతే సంధిః సహ రామేణ రావణ, 10
యదర్థమభియుక్తోఽసి సీతా తస్మై ప్రదీయతామ్.

ప్ర. అ. రావణ=ఓ ! రావణా ! తత్=ఆ కారణమువలన, రామేణ సహ=రామునితో కూడ, సంధిః=సంధి, మహ్యమ్=నాకు, రోచతే=ఇష్టమగుచున్నది. యదర్థమ్=ఏ సీత నిమిత్తము, అభియుక్తః అసి=ఎదిరింపబడుచున్నావో, సీతా=ఆ సీత, తస్మై=వానికి, ప్రదీయతామ్=ఇవ్వబడుగాక.

తా. రావణా ! అందువలన నీవు రామునితో సంధి చేసికొనుట నాకు ఇష్టము. ఏ సీత కోసమై రాముడు నీ మీద దండెత్తి వచ్చినాడో ఆ సీతను

ఆతనికి ఇచ్చివేయుము. 10

మూ. తస్య దేవర్షయః సర్వే గన్ధర్వాశ్చ జయైషిణః, 11
విరోధం మా గమస్తేన సన్ధిస్తే తేన రోచతామ్.

ప్ర. అ. సర్వే=సమస్తమైన, దేవర్షయః=దేవతలు, ఋషులు, గన్ధర్వాశ్చ=గంధర్వులు, తస్య=ఆ రామునియొక్క, జయైషిణః=జయమును కోరువారు. తేన= వానితో, విరోధమ్=విరోధమును, మా గమః=పొందకుము. తే=నీకు, తేన= వానితో, సంధిః=సంధి, రోచతామ్=ఇష్టమగుగాక.

తా. దేవతలు, ఋషులు, గంధర్వులు, వీరందరూ ఆ రామునకే జయము కలుగవలెనని కోరుచున్నారు. ఆ రామునితో విరోధము చేయకుము. ఆతనితో సంధి చేసికొనుటకు నీవు ఇష్టపడుము. 11

మూ. అసృజద్భగవాన్పక్షౌ ద్వావేవ హి పితామహః, 12
సురాణా మసురాణాం చ ధర్మాధర్మౌ తదాశ్రయౌ.

ప్ర. అ. భగవాన్=భగవంతుడైన, పితామహః=బ్రహ్మదేవుడు, సురాణాం చ= దేవతలయొక్క, అసురాణాం చ=అసురులయొక్క, ద్వౌ=రెండు, పక్షౌ ఏవ=పక్షములనే, అసృజత్=సృష్టించెను. ధర్మాధర్మౌ=ధర్మాధర్మములు, తదాశ్రయౌ=ఆ రెండు పక్షములే ఆశ్రయములుగా గలవి.

తా. భగవంతుడైన బ్రహ్మదేవుడు సురుల పక్షము, అసురుల పక్షము అని రెండు పక్షములనే సృజించెను. సురులు ధర్మమును, అసురులు అధర్మమును ఆశ్రయించి ఉందురు. 12

మూ. ధర్మో హి శ్రూయతే పక్ష అమరాణాం మహాత్మనామ్, 13
అధర్మో రక్షసాం పక్షో హ్యసురాణాం చ రాక్షస.

ప్ర. అ. రాక్షస=రావణా! ధర్మః=ధర్మము, మహాత్మనామ్=మహాత్ములైన, అమరాణామ్=దేవతలయొక్క, పక్షః=పక్షముగా, శ్రూయతే=వినబడుచున్నది. అధర్మః= అధర్మము, రక్షసామ్=రాక్షసులయొక్క, అసురాణాం చ=అసురుల యొక్క, పక్షః హి= పక్షము కదా.

తా. రావణా! ధర్మము మహాత్ములైన దేవతల పక్ష మని, అధర్మము రాక్షసుల, అసురుల పక్షము అని వినబడుచున్నది. 13

మూ. ధర్మో వై గ్రసతేఽధర్మం యదా కృత మభూద్యుగమ్, 14
అధర్మో గ్రసతే ధర్మం తదా తిష్యః ప్రవర్తతే.

ప్ర. అ. ధర్మః=ధర్మము, యదా=ఎప్పుడు, అధర్మమ్=అధర్మ

మును, గ్రసతే=మ్రింగి వేయునో అప్పుడు, కృతం యుగమ్=కృతయుగము, అభూత్=ఆయెను. అధర్మః=అధర్మము, ధర్మమ్=ధర్మమును, గ్రసతే=ఎప్పుడు మ్రింగివేయునో, తదా=అప్పుడు, తిష్యః=కలియుగము, ప్రవర్తతే=ప్రవర్తించును.

తా. ధర్మము అధర్మమును అణగద్రొక్కినప్పుడు కృతయుగము ఆవిర్భవించును. అధర్మము ధర్మమును ఆక్రమించినప్పుడు కలియుగము ప్రవర్తించును. 14

మూ. తత్త్వయా చరతా లోకాన్ ధర్మోఽపి నిహతో మహాన్, 15
అధర్మః ప్రగృహీతశ్చ తేనాస్మద్బలినః పరే.

ప్ర. అ. తత్=ఆ కారణమువలన, లోకాన్=లోకములను, చరతా=సంచరించుచున్న, త్వయా=నీచేత, మహాన్=గొప్పదైన, ధర్మోఽపి=ధర్మము కూడ, నిహతః= పీడింపబడినది. అధర్మః=అధర్మము, ప్రగృహీతశ్చ=గ్రహింపబడినది కూడ. తేన=ఆ కారణముచేతనే, పరే=శత్రువులు, అస్మత్=మనకంటె, బలినః=బలవంతులు.

తా. నీవు లోకములలో సంచరించుచు గొప్ప ధర్మమును నశింపచేసితివి. అధర్మమును కూడ స్వీకరించితివి. అందుచేతనే శత్రువులు మనకంటె బలముగా ఉన్నారు. 15

మూ. స ప్రమాదాత్ప్రవృద్ధస్తేఽధర్మో హి గ్రసతే హి నః, 16
వివర్ధయతి పక్షం చ సురాణాం సురభావనః.

ప్ర. అ. తే=నీయొక్క, ప్రమాదాత్=పొరబాటువలన, ప్రవృద్ధః=వృద్ధిచెందిన, సః=ఆ, అధర్మః=అధర్మము, నః=మనలను, గ్రసతే హి=మ్రింగివేయుచున్నది గదా. సురభావనః=సురులకు అనుకూలమై, సురాణామ్=సురులయొక్క, పక్షమ్=పక్షమును, వివర్ధయతి చ=వృద్ధి పొందించుచున్నది.

తా. నీవు చేసిన పొరబాటువలన వృద్ధి పొందిన ఆ అధర్మము మనలను మ్రింగివేయుచున్నది. సురులకు అనుకూలమై వాళ్ల పక్షమును వృద్ధిపొందించుచున్నది. 16

మూ. విషయేషు ప్రసక్తేన యత్కించిత్కారిణా త్వయా, 17
ఋషీణామగ్నికల్పానాముద్వేగో జనితో మహాన్.

ప్ర. అ. విషయేషు=భోగములయందు, ప్రసక్తేన=ఆసక్తుడవైన, యత్కించిత్కారిణా=ఏమేమో చేయుచున్న, త్వయా=నీచేత, అగ్నికల్పానామ్=అగ్నితో సమానులైన, ఋషీణామ్=ఋషులకు, మహాన్=గొప్ప, ఉద్వేగః=భయము, జనితః=పుట్టించబ

డినది.

తా. భోగములయందు ఆసక్తుడవై ఇష్టము వచ్చినట్లు ప్రవర్తించిన నీవు అగ్నితో సమానులైన ఋషులకు గొప్ప భయము కలిగించితివి. 17

మూ. తేషాం ప్రభావో దుర్ధర్షః ప్రదీప్త ఇవ పావకః. 18
తపసా భావితాత్మానో ధర్మస్యానుగ్రహే రతాః,
ముఖ్యైర్యజ్ఞైర్యజన్త్యేతే తైస్తైర్యత్తే ద్విజాతయః. 19
జుహ్వత్యగ్నీంశ్చ విధివద్వేదాంశ్చోచ్చైరధీయతే,
అభిభూయ చ రక్షాంసి బ్రహ్మఘోషానుదైరయన్, 20
దిశో విప్రద్రుతాః సర్వే స్తనయిత్నురివోష్ణగే.

ప్ర. అ. తేషామ్=ఆ ఋషులయొక్క, ప్రభావః=ప్రభావము, ప్రదీప్తః=మండుచున్న, పావకః ఇవ=అగ్ని వలె, దుర్ధర్షః=ఎదిరింప శక్యము కానిది. తపసా=తపస్సుచేత, భావితాత్మానః=పరిశుద్ధము చేయబడిన మనస్సులు గల, ధర్మస్య=ధర్మముయొక్క, అనుగ్రహే=అనుగ్రహమునందు, రతాః=ఆసక్తులైన, ఏతే=అట్టి ఈ, ద్విజాతయః=ద్విజులు, తైస్తైః=ఆ యా, ముఖ్యైః=ముఖ్యములైన, యజ్ఞైః=యజ్ఞములచేత, యత్=ఏకారణమువలన, యజన్తి=దేవతలను పూజించుచుందురో, అగ్నీంశ్చ= అగ్నులను, జుహ్వతి=హోమము చేయుచుందురో, విధివత్=యథాశాస్త్రముగా, వేదాన్=వేదములను, ఉచ్చైః=బిగ్గరగా, అధీయతే=చదువుచుందురో, రక్షాంసి= రాక్షసులను, అభిభూయ=తిరస్కరించి, బ్రహ్మఘోషాన్=బ్రహ్మఘోషములను, ఉదైరయన్= ఉచ్చరించిరో, అందువలన, సర్వే=రాక్షసు లందరూ, ఉష్ణగే=గ్రీష్మమునందు, స్తనయిత్నుః ఇవ=మేఘమువలె, దిశః=దిక్కులను గూర్చి, విప్రద్రుతాః=పారిపోయిరి.

తా. ప్రజ్వలించుచున్న అగ్ని వలె ఋషీశ్వరుల ప్రభావము ఎదిరింప శక్యము కానిది. ఈ ఋషుల మనస్సులు తపస్సుచేత పవిత్రమైనవి. వీరు ధర్మమును అభివృద్ధిచెందించుటయందు ఆసక్తి కలవారు. ఈ ద్విజులు ముఖ్యములైన యజ్ఞములు చేయుచు, అగ్నులలో హోమము చేయుచు, యథావిధిగా వేదములను బిగ్గరగా పఠించుచు, రాక్షసులను తిరస్కరించి వేదఘోషములను చేయుగా, ఆ రాక్షసులందరూ, గ్రీష్మమునందు మేఘములు వలె పారిపోవుచుందురు.18-20

మూ. ఋషీణామగ్నికల్పానామగ్నిహోత్రసముత్థితః, 21
ఆదత్తే రక్షసాం తేజో ధూమో వ్యాప్య దిశో దశ.

ప్ర. అ. అగ్నికల్పానామ్=అగ్నితో సమానులైన, ఋషీణామ్=ఋషుల యొక్క, అగ్నిహోత్రసముత్థితః=అగ్నిహోత్రములనుండి పైకి లేచిన, ధూమః=ధూమము,

దశ=పది, దిశః=దిక్కులను, వ్యాప్య=వ్యాపించి, రక్షసామ్=రాక్షసులయొక్క, తేజః= తేజస్సును, ఆదత్తే=గ్రహించును.

తా. అగ్నితో సమానులైన ఋషీశ్వరుల అగ్నిహోత్రములనుండి లేచిన ధూమము నాలుగుదిక్కులయందు వ్యాపించి, రాక్షసుల తేజస్సును హరించును.

మూ. తేషు తేషు చ దేశేషు పుణ్యేష్వవధృతవ్రతైః, 22
చర్యమాణం తపస్తీవ్రం సంతాపయతి రాక్షసాన్.

ప్ర. అ. పుణ్యేష్వవధృతవ్రతైః=పుణ్యమైన యజ్ఞములయందు ధరింపబడిన నియమములు గల ఋషులు చేత, తేషు తేషు=ఆ యా, దేశేషు=దేశముల యందు, చర్యమాణమ్= ఆచరించబడుచున్న, తీవ్రమ్=తీవ్రమైన, తపః=తపస్సు, రాక్షసాన్=రాక్షసులను, సంతాపయతి=తపింపచేయును.

తా. పవిత్రములైన యజ్ఞములు చేయుటకై నియమము అవలంబించి, ఆ యా దేశములలో ఈ ఋషులు చేయు తీవ్రమైన తపస్సు రాక్షసులను తపింపచేయును. 22

మూ. దేవదానవయక్షేభ్యో గృహీతశ్చ వరస్త్వయా, 23
మనుష్యా వానరా ఋక్షా గోలాఙ్గూలా మహాబలాః,
బలవన్త ఇహాగమ్య గర్జన్తి దృఢవిక్రమాః. 24

ప్ర. అ. త్వయా=నీచేత, దేవదానవయక్షేభ్యః=దేవతలవలన, దానవులవ లన, యక్షులవలన, వరః=వరము, గృహీతః=గ్రహించబడినది. బలవన్తః=బలము గల, దృఢవిక్రమాః= దృఢమైన పరాక్రమము గల, మహాబలాః=గొప్ప బలము గల, మనుష్యాః=మనుష్యులు, వానరాః=వానరులు, ఋక్షాః=భల్లూకములు, గోలాఙ్గూలాః=గోలాంగూలములు, ఇహ=ఇచటికి, ఆగమ్య=వచ్చి, గర్జన్తి=గర్జించు చున్నారు.

తా. దేవ - దానవ - యక్షులనుండి భయము లేకుండునట్లు నీవు వరము తీసికొంటివి. కాని ఇప్పుడు గొప్ప బలము, దృఢమైన పరాక్రమము గల మనుష్యులు, వానరులు, భల్లూకములు, గోలాంగూలములు వచ్చి గర్జించుచున్నారు. 23, 24

మూ. ఉత్పాతాన్ వివిధాన్ దృష్ట్వా ఘోరాన్బహువిధాంస్తథా,
వినాశమనుపశ్యామి సర్వేషాం రక్షసామహమ్. 25

ప్ర. అ. వివిధాన్=అనేకవిధములైన, ఉత్పాతాన్=ఉత్పాతములను (చెడ్డశ

ములను, దృష్ట్వా=చూచి, అహమ్=నేను, సర్వేషామ్=సమస్తమైన, రక్షసామ్=రాక్షసులయొక్క, వినాశమ్=వినాశమును, అనుపశ్యామి=ఊహించుచున్నాను.

తా. నాకు అనేకవిధములైన ఉత్పాతములు, బహువిధములైన ఘోరవిషయములు కనబడుచున్నవి. అందుచే రాక్షసు లందరికీ వినాశము రానున్నదని భావించుచున్నాను. 25

మూ. ఖరాభిస్తనితా ఘోరా మేఘాః ప్రతిభయంకరాః,
శోణితేనాభివర్షన్తి లఙ్కాముష్ణేన సర్వతః. 26

ప్ర. అ. ఖరాభిస్తనితాః=పరుషమైన గర్జనము గల, ఘోరాః=వికృతరూపములు గల, ప్రతిభయంకరాః=భయంకరములైన, మేఘాః=మేఘములు, లఙ్కామ్=లంకను, సర్వతః=అంతటా, ఉష్ణేన=వెచ్చని, శోణితేన=రక్తముచేత, అభివర్షన్తి= వర్షించుచున్నవి.

తా. వికృతములైన ఆకారములతో పరుషముగా గర్జించుచున్న భయంకరములైన మేఘములు లంకయందు అంతటా వెచ్చని రక్తము వర్షించుచున్నవి.

మూ. రుదతాం వాహనానాం చ ప్రపతన్త్యశ్రుబిన్దవః,
రజోధ్వస్తా వివర్ణాశ్చ న ప్రభాన్తి యథాపురమ్. 27

ప్ర. అ. రుదతామ్=ఏడ్చుచున్న, వాహనానామ్=గజాశ్వాదులయొక్క, అశ్రుబిన్దవః=కన్నీటి బిందువులు, ప్రపతన్తి=పడుచున్నవి. (దిక్కులు లేదా అశ్వాదులు) రజోధ్వస్తాః= పరాగము చేత పాడుపడినవై, వివర్ణాః=వికృతవర్ణములు గలవై, యథాపురమ్=పూర్వమునందు వలె, న ప్రభాన్తి=ప్రకాశించుట లేదు.

తా. గజాశ్వాదివాహనములు ఏడ్చుచు కన్నీటి బిందువులు కార్చుచున్నవి. ఆ గజాశ్వాదులు దుమ్ము కొట్టుకొని చెడిన వర్ణము గలవై పూర్వము వలె ప్రకాశించుట లేదు. 27

మూ. వ్యాలా గోమాయవో గృధ్రా వాశ్యన్తి చ సుభైరవమ్,
ప్రవిశ్య లఙ్కామారామే సమవాయాంశ్చ కుర్వతే. 28

ప్ర. అ. వ్యాలాః=మాంసమును భక్షించు క్రూరమృగములు, గోమాయవః=నక్కలు, గృధ్రాః=గ్రద్దలు, సుభైరవమ్=చాల భయంకరముగా, వాశ్యన్తి=ధ్వని చేయుచున్నవి. లఙ్కామ్=లంకను, ప్రవిశ్య=ప్రవేశించి, ఆరామే=ఉద్యానమునందు, సమవాయాన్ చ=సంఘములను కూడ, కుర్వతే=చేయుచున్నవి.

తా. మాంసము తినే క్రూరమృగములు, నక్కలు, గ్రద్దలు చాల భయంకరముగా అరచుచున్నవి. అవి లంకలో ప్రవేశించి ఉద్యానములో

గుంపులుగా ఏర్పడుచున్నవి. 28

మూ. కాలికాః పాణ్డురైర్దన్తైః ప్రహసన్త్యగ్రతః స్థితాః,
స్త్రియః స్వప్నేషు ముష్ణన్త్యో గృహాణి ప్రతిభాష్య చ. 29

ప్ర. అ. కాలికాః=నల్లని, స్త్రియః=స్త్రీలు, స్వప్నేషు=స్వప్నములయందు, ప్రతిభాష్య=ప్రతికూలముగా మాటలాడుచు, గృహాణి=గృహములను, ముష్ణన్త్యః=దొంగిలించుచు, అగ్రతః=ఎదుట, స్థితాః=నిలబడినవారై, పాణ్డురైః=తెల్లని, దన్తైః=దంతములతో, ప్రహసన్తి=నవ్వుచున్నారు.

తా. నల్లని ఆకారము గల స్త్రీలు ప్రతికూలముగా మాటలాడుచు, ఇళ్లను దోచుకొనుచు, ఎదురుగా నిలబడి తెల్లని పళ్లు కనబడేటట్లు నవ్వుచున్నట్లుగా స్వప్నములలో కనబడుచున్నారు. 29

మూ. గృహాణాం బలికర్మాణి శ్వానః పర్యుపభుఞ్జతే,
ఖరా గోషు ప్రజాయన్తే మూషకా నకులేషు చ. 30

ప్ర. అ. గృహాణామ్=గృహములయొక్క, బలికర్మాణి=దేవతాబలులుగా వేసిన అన్నాదులను, శ్వానః=కుక్కలు, పర్యుపభుఞ్జతే=తినుచున్నవి. గోషు=ఆవులలో, ఖరాః= గాడిదలు, ప్రజాయన్తే=పుట్టుచున్నవి. నకులేషు=ముంగిసలయందు, మూషకాః చ= ఎలుకలు పుట్టుచున్నవి.

తా. దేవతలకొరకు వేసిన కాకులు మొదలైనవి తినవలసిన బలులను కుక్కలు తినుచున్నవి. ఆవులకు గాడిదలు, ముంగిసలకు ఎలుకలు పుట్టుచున్నవి.

మూ. మార్జారా ద్వీపిభిః సార్ధం సూకరాః శునకైః సహ,
కింనరా రాక్షసైశ్చాపి సమేయుర్మానుషైః సహ. 31

ప్ర. అ. మార్జారాః=పిల్లులు, ద్వీపిభిః సార్ధమ్=పులులతోను, సూకరాః=పందులు, శునకైః సహ=కుక్కలతోను, కింనరాః=కింనరులు, రాక్షసైశ్చాపి=రాక్షసులతోను, (రాక్షసులు) మానుషైః సహ=మనుష్యులతోను, సమేయుః=కలిసినారు.

తా. పిల్లులు పులులతోను, పందులు కుక్కలతోను, కింనరులు రాక్షసులతోను, రాక్షసులు మనుష్యులతోను కలియుచున్నట్లు కనబడుచున్నది.31

మూ. పాణ్డురా రక్తపాదాశ్చ విహగాః కాలచోదితాః,
రాక్షసానాం వినాశాయ కపోతా విచరన్తి చ. 32

అయిన, కపోతాః=పావురము లను, విహగాః=పక్షులు, కాలచోదితాః=కాలముచేత ప్రేరేపింపబడినవై, రాక్షసానామ్=రాక్షసులయొక్క, వినాశాయ=వినాశముకొరకు, విచరన్తి= సంచరించుచున్నవి.

తా. ఎఱ్ఱని పాదములు గల తెల్లని పావురములు, కాలముచేత ప్రేరేపింపబడినవై, రాక్షసుల వినాశమును సూచించుచు సంచరించుచున్నవి.32

మూ. వీచీకూచీతి వాశన్తః శారికా వేశ్మసు స్థితాః,
పతన్తి గ్రథితాశ్చాపి నిర్జితాః కలహైషిభిః. 33

ప్ర. అ. వేశ్మసు=ఇళ్లలో, స్థితాః=ఉన్న, శారికాః=గోరింకలు, కలహైషిభిః= కలహమును కోరుచున్న పక్షులచేత, నిర్జితాః=జయింపబడినవై, వీచీకూచీతి=వీచీ కూచీ అని, వాశన్తః=అరచుచు, గ్రథితాశ్చాపి=సముదాయముగా ఏర్పడినవై, పతన్తి=పడుచున్నవి.

తా. ఇళ్లల్లో ఉన్న గోరింకలు కలహించే ఇతరపక్షులచేత జయింపబడి, కిచకిచలాడుచు, చుట్టబెట్టుకొని నేలమీద పడుచున్నవి. 33

మూ. పక్షిణశ్చ మృగాః సర్వే ప్రత్యాదిత్యం రుదన్తి తే,
కరాలో వికటో ముణ్డః పరుషః కృష్ణపిఙ్గలః. 34
కాలో గృహాణి సర్వేషాం కాలే కాలేష్వవేక్షతే,
ఏతాన్యన్యాని దుష్టాని నిమిత్తాన్యుత్పతన్తి చ. 35

ప్ర. అ. పక్షిణః=పక్షులు, తే=ఆ, సర్వే=సమస్తమైన, మృగాః= మృగ ములు, ప్రత్యాదిత్యమ్=సూర్యునకు ఎదురుగా, రుదన్తి=ఏడ్చుచున్నవి. కరాలః= భయంకరుడు, వికటః=వికృతమైన ఆకారము కలవాడు, ముణ్డః=జుట్టులేనివాడు, పరుషః=క్రూరుడు, కృష్ణపిఙ్గలః=నల్లగా ధూమ్రవర్ణముతో ఉన్నవాడు అయిన, కాలః=మృత్యువు, కాలే కాలే=సాయంప్రాతఃకాలములయందు, సర్వేషామ్=అంద రియొక్క, గృహాణి=గృహములను, అన్వవేక్షతే=చూచుచున్నాడు. ఏతాని=ఇవి, అన్యాని= ఇతరములైన, దుష్టాని నిమిత్తాని చ=దుష్టశకునములు, ఉత్పతన్తి=బయ లుదేరుచున్నవి.

తా. అన్ని పక్షులు, మృగములు సూర్యుని వైపు తిరిగి ఏడ్చుచున్నవి. భయంకరుడు వికృతమైన ఆకారము గలవాడు, బోడితలవాడు, క్రూరుడు, నల్లగా ధూమ్రవర్ణముతో ఉన్నవాడు అయిన కాలుడు (మృత్యుదేవత) ప్రాతఃసాయంకాల సంధ్యాసమయములయందు అందరి ఇండ్లలోనికి చూచుచున్నాడు. ఇవే కాక, ఇంకా

మరికొన్ని దుష్టశకునములు కూడ కనబడుచున్నవి. 34, 35

మూ. విష్ణుం మన్యామహే రామం మానుషం రూపమాస్థితమ్,
న హి మానుషమాత్రోఽసౌ రాఘవో దృఢవిక్రమః. 36
యేన బద్ధః సముద్రే చ సేతుః స పరమాద్భుతః,
కురుష్వ నరరాజేన సంధిం రామేణ రావణ. 37
జ్ఞాత్వావధార్య కర్మాణి క్రియతామాయతిక్షమమ్.

ప్ర. అ. రామమ్=రాముణ్ణి, మానుషమ్=మనుష్యసంబంధమైన, రూపమ్=రూపమును, ఆస్థితమ్=ధరించిన, విష్ణుమ్=విష్ణువుగా, మన్యామహే= తలచుచున్నాము. దృఢవిక్రమః=దృఢమైన పరాక్రమము గల, అసౌ=ఈ, రాఘవః= రాముడు, మానుషమాత్రః=మనుష్యమాత్రుడు, న హి=కాదు గదా? యేన=ఏ రాముని చేత, సముద్రే=సముద్రమునందు, పరమాద్భుతః=మిక్కిలి ఆశ్చర్యకరమైన, సః= ఆ, సేతుః=సేతువు, బద్ధః=కట్టబడినదో. రావణ=రావణా ! నరరాజేన= నరులరాజైన, రామేణ=రామునితో, సంధిమ్=సంధిని, కురుష్వ=చేయుము. కర్మాణి=పనులను, జ్ఞాత్వా=తెలిసికొని, అవధార్య=నిశ్చయించి, ఆయతిక్షమమ్=భవిష్యత్తుకు తగినది, క్రియతామ్=చేయబడుగాక.

తా. రాముడు మనుష్యరూపము ధరించిన విష్ణువే అని తలచుచున్నాము. సముద్రముమీద చాల అద్భుతమైన సేతువును నిర్మించిన, దృఢపరాక్రమవంతుడైన ఈ రాముడు మనుష్యమాత్రుడు కాడు. రావణా ! నరుల రాజైన రామునితో సంధి చేసికొనుము. చేయవలసిన పనులు తెలిసికొని, నిర్ణయించుకొని, భవిష్యత్తులో శ్రేయస్కరమైన పని చేయుము.

36,37 శ్లోకాలు ప్రక్షిప్తాలు; గోవిందరాజాదులు వ్యాఖ్యానించలేదు. 36, 37

మూ. ఇదం వచస్తస్య నిగద్య మాల్యవాన్
పరీక్ష్య రక్షోధిపతేర్మనః పునః,
అనుత్తమేషూత్తమపౌరుషో బలీ
బభూవ తూష్ణీం సమవేక్ష్య రావణమ్. 38

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే పఞ్చత్రింశః సర్గః.

ప్ర. అ. అనుత్తమేషు=శ్రేష్ఠులైన మంత్రులలో, ఉత్తమపౌరుషః=ఉత్తమమైన పౌరుషము గల, బలీ=బలవంతుడైన, మాల్యవాన్=మాల్యవంతుడు, తస్య=వానికి, ఇదం వచః=ఈ వచనమును, నిగద్య=పలికి, పునః=మరల, రక్షోధి

సమవేక్ష్య=చూచి, తూష్ణీం బభూవ=మౌనముగా ఉండెను.

రా. శ్రేష్ఠులైనవారిలో ఉత్తమమైన పౌరుషము, బలము గల మాల్యవంతుడు వానితో ఇట్లు పలికి, ఆతని ముఖవర్ణాదులచే ఆతని భావము కనిపెట్టి, ఆతని వైపు మరల ఒక మారు చూచి మౌనముగా కూర్చుండెను. 38

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ముప్పదియైదవ సర్గ సమాప్తము.

అథ షట్త్రింశః సర్గః

[రావణుడు మాల్యవంతుని ఉపదేశము తిరస్కరించి, నగరద్వారరక్షణము నకై మంత్రులను నియోగించి గృహములోనికి వెళ్లుట.]

మూ. తత్తు మాల్యవతో వాక్యం హితముక్తం దశాననః,
న మర్షయతి దుష్టాత్మా కాలస్య వశమాగతః. 1

ప్ర. అ. దుష్టాత్మా=దుష్టబుద్ధి గల, దశాననః=రావణుడు, కాలస్య=కాలముయొక్క, వశమ్=వశమును, ఆగతః=పొందినవాడై, మాల్య వతః=మాల్యవంతునియొక్క, ఉక్తమ్=చెప్పబడిన, తత్=ఆ, వాక్యమ్=వాక్యమును, న మర్షయతి=సహించలేదు.

తా. దుర్బుద్ధియైన రావణుడు కాలమునకు వశుడై, మాల్యవంతుడు పలికిన ఆ హితవచనమును సహించలేదు. 1

మూ. స బద్ధ్వా భ్రుకుటిం వక్త్రే క్రోధస్య వశమాగతః,
అమర్షాత్పరివృత్తాక్షో మాల్యవన్త మథాబ్రవీత్. 2

ప్ర. అ. సః=అతడు, క్రోధస్య=క్రోధమునకు, వశమ్=వశమును, ఆగతః=పొందినవాడై, వక్త్రే=ముఖమువందు, భ్రుకుటిమ్=భ్రుకుటిని, బద్ధ్వా=కట్టి, అమర్షాత్=కోపమువలన, పరివృత్తాక్షః=తిరిగిపోయిన కళ్లు కలవాడై, అథ=అటు పిమ్మట, మాల్యవన్తమ్=మాల్యవంతుని గూర్చి, అబ్రవీత్ =పలికెను.

తా. ఆ రావణుడు కోపమునకు వశుడై, కనుబొమ్మలు విరిచి, కోపము చేత తిరిగిపోవుచున్న నేత్రములతో మాల్యవంతునితో ఇట్లు పలికెను.2

మూ. హితబుద్ధ్యా యదహితం వచః పరుషముచ్యతే,
పరపక్షం ప్రవిశ్యైవ నైతచ్ఛ్రోత్రగతం మమ. 3

ప్ర. అ. పరపక్షమ్=శత్రుపక్షమును, ప్రవిశ్యైవ=ప్రవేశించి, హిత బుద్ధ్యా=హిత మను బుద్ధిచేత, యత్=ఏ, పరుషమ్=పరుషమైన, అహి తమ్=హితము కాని, వచః=వచనము, ఉచ్యతే=చెప్పబడుచున్నదో, ఏతత్=ఇది, మమ=నాకు, శ్రోత్రగతమ్=చెవికి ఎక్కినది, న=కాదు.

తా. శత్రువుల పక్షములో చేరి, హిత మని చెప్పుచు, పరుషముగా పలికిన అహితవచనము నా చెవికి ఎక్కదు. 3

మూ. మానుషం కృపణం రామమేకం శాఖామృగాశ్రయమ్,
సమర్థం మన్యసే కేన త్యక్తం పిత్రా వనాశ్రయమ్. 4

ప్ర. అ. మానుషమ్=మనుష్యుడు, కృపణమ్=దీనుడు, ఏకమ్=ఒంటరి వాడు, శాఖామృగాశ్రయమ్=వానరులు ఆశ్రయముగా గలవాడు, పిత్రా =తండ్రిచేత, త్యక్తమ్=విడువబడినవాడు, వనాశ్రయమ్=వనము ఆశ్రయముగా గలవాడు అయిన, రామమ్=రాముణ్ణి, సమర్థమ్=సమర్థుణ్ణిగా, కేన=ఏ కారణముచేత, మన్యసే=తల చుచున్నావు ?

తా. రాముడు మానవమాత్రుడు; దీనుడు; ఒంటరివాడు; వానరులను ఆశ్రయించినవాడు; తండ్రి విడిచివేయగా అడవులలో తిరుగుచున్నవాడు. అట్టి రాముడు సమర్థు డని ఎట్లు అనుకొనుచున్నావు? 4

మూ. రక్షసామీశ్వరం మాం చ దేవానాం చ భయంకరమ్,
హీనం మాం మన్యసే కేన అహీనం సర్వవిక్రమైః. 5

ప్ర. అ. రక్షసామ్=రాక్షసులకు, ఈశ్వరమ్=ప్రభువును, దేవానాం చ=దేవతలకు, భయంకరమ్=భయము కలిగించువాడను అయిన, మామ్= నన్ను, సర్వవిక్రమైః=సమస్తపరాక్రమములతో, అహీనమ్=పరిపూర్ణుడనైన, మామ్=నన్ను, హీనమ్=తక్కువవానిగా, కేన=ఏ కారణముచేత, మన్యసే=తలచుచున్నావు ?

తా. రాక్షసులకు ప్రభువును, దేవతలకు కూడ భయంకరుడను అయిన నన్ను, అన్నివిధముల పరాక్రమములతో పరిపూర్ణుడనైన నన్ను, తక్కువవానినిగా ఎందుకు అనుకొనుచున్నావు ? 5

మూ. వీరద్వేషేణ వా శఙ్కే పక్షపాతేన వా రిపోః,
త్వయాహం పరుషాణ్యుక్తో మమ ప్రోత్సాహనేన వా. 6

ప్ర. అ. వీరద్వేషేణ=వీరునియందు ద్వేషముచేత గాని, రిపోః=శత్రువు యొక్క, పక్షపాతేన వా=పక్షపాతముచేత గాని, మమ=నాయొక్క, ప్రోత్సాహనేన వా=ప్రోత్సహించుటచేత గాని, అహమ్=నేను, త్వయా =నీచేత, పరుషాణి=పరు షవాక్యములను, ఉక్తః=పలకబడితిని అని, శఙ్కే =ఊహించుచున్నాను.

తా. సజాతీయుడైన వీరుని విషయములో అసూయచేతనో, శత్రువుమీద పక్షపాతముచేతనో, నేను ఏమీ అనకుండా ఉండుటచేతనో నీవు ఈ విధముగా నాతో పరుషముగా మాటలాడినా వని అనుకొనుచున్నాను. 6

మూ. ప్రభవన్తం పదస్థం హి పరుషం కోఽభిభాషతే,
పణ్డితః శాస్త్రతత్త్వజ్ఞో వినా ప్రోత్సాహనేన వా. 7

ప్ర. అ. శాస్త్రతత్త్వజ్ఞః=శాస్త్రతత్త్వము తెలిసిన, పండితః =పండితుడు,

ర్థుడైన, పదస్థమ్=అధికారములో ఉన్నవానిని గూర్చి, పరుషమ్=పరుషమును, అభిభాషతే=పలుకును ?

తా. ఎవరో వెనుక ఉండి ప్రోత్సహించకపోయినచో, శాస్త్రతత్త్వము తెలిసిన పండితుడు ఎవడైనా సమర్థుడైన అధికారములో ఉన్నవానితో ఈ విధముగా పరుషముగా మాటలాడునా ? 7

మూ. ఆనీయ చ వనాత్సీతాం పద్మహీనామివ శ్రియమ్,
కిమర్థం ప్రతిదాస్యామి రాఘవస్య భయాదహమ్. 8

ప్ర. అ. పద్మహీనామ్=పద్మములు లేని, శ్రియమ్ ఇవ=లక్ష్మివలె ఉన్న, సీతామ్=సీతను, వనాత్=వనమునుండి, ఆనీయ=తీసికొనివచ్చి, అహమ్=నేను, రాఘవస్య=రామునియొక్క, భయాత్=భయమువలన, కిమర్థమ్=ఎందుకు, ప్రతి దాస్యామి=ఇచ్చెదను ?

తా. చేతిలో పద్మములు లేని లక్ష్మి వంటి సీతను వనమునుండి తీసికొని వచ్చి నేను రామునికి భయపడి ఎందుకు తిరిగి ఇచ్చివేయవలెను ? 8

మూ. వృతం వానరకోటీభిః ససుగ్రీవం సలక్ష్మణమ్,
పశ్య కైశ్చిదహోభిశ్చ రాఘవం నిహతం మయా. 9

ప్ర. అ. కైశ్చిత్=కొన్ని, అహోభిః=దినములచేత (లో), మయా =నాచేత, నిహతమ్=చంపబడిన, వానరకోటీభిః=వానరకోట్లతో, వృతమ్ =కూడిన, ససుగ్రీవమ్=సుగ్రీవునితో కూడిన, సలక్ష్మణమ్=లక్ష్మణునితో కూడిన, రాఘ వమ్=రాముణ్ణి, పశ్య=చూడుము.

తా. కొన్ని రోజులలో నేను కోట్లకొలది వానరులతోను, సుగ్రీవునితోను, లక్ష్మణునితోను కూడిన రాముణ్ణి చంపివేసెదను; చూడుము. 9

మూ. ద్వన్ద్వే యస్య న తిష్ఠన్తి దైవతాన్యపి సంయుగే,
స కస్మాద్రావణో యుద్ధే భయమాహారయిష్యతి. 10

ప్ర. అ. దైవతాన్యపి=దేవతలు కూడ, సంయుగే=యుద్ధము నందు, యస్య=ఎవనికి, ద్వన్ద్వే=ద్వంద్వయుద్ధమునందు, న తిష్ఠన్తి=నిలబడరో, సః=ఆ, రావణః=రావణుడు, యుద్ధే=యుద్ధమునందు, కస్మాత్=ఎందువలన, భయమ్=భయమును, ఆహారయిష్యతి=తెచ్చుకొనగలడు ?

నిలువజాలరో అట్టి రావణుడు యుద్ధములో ఎట్లు భయపడును ? 10

మూ. ద్విధా భజ్యేయమప్యేవం న నమేయం తు కస్య చిత్,
ఏష మే పహజో దోషః ప్వభావో దురతిక్రమః. 11

ప్ర. అ. ద్విధా=రెండుగా, భజ్యేయమపి=విరిగిపోనైన విరిగిపోవుదును. ఏవమ్=ఈ విధముగా, కస్య చిత్=ఎవనికీ, న నమేయమ్=వంగను. ఏషః=ఇది, మే=నాయొక్క, పహజః=పహజమైన, దోషః=దోషము. ప్వభావః=ప్వభావము, దురతిక్రమః=దాట శక్యము కానిది.

తా. నేను రెండు ముక్కలుగా విరిగిపోనైనా విరిగిపోవుదునుగాని ఎవ్వరికీ వంగను. ఇది నాలోని పహజమైన దోషము. ప్వభావము దాట శక్యము కానిది. 11

మూ. యది తావత్పముద్రే తు పేతుర్బద్ధో యదృచ్ఛయా,
రామేణ విస్మయః కోఽత్ర యేన మే భయమాగతమ్. 12

ప్ర. అ. రామేణ=రామునిచేత, యదృచ్ఛయా=దైవవశముచేత, పముద్రే=పముద్రమునందు, పేతుః=పేతువు, బద్ధః యది తావత్=కట్టబడిన దైనను, అత్ర=దీనియందు, యేన=దేనిచేత, మే=నాకు, భయమ్=భయము, ఆగతమ్=వచ్చినదో, అట్టి, విస్మయః=ఆశ్చర్యము, కః=ఏమి ?

తా. దైవవశముచేత రాముడు పముద్రముమీద పేతువును కట్టినంతమాత్రాన నేను భయపడవలసి నంత ఆశ్చర్య మేమి ఉన్నది ? 12

మూ. ప తు తీర్త్వార్ణవం రామః పహ వానరపేనయా,
ప్రతిజానామి తే పత్యం న జీవన్ ప్రతియాప్యతి. 13

ప్ర. అ. పః రాఘవః=ఆ రాముడు, వానరపేనయా పహ=వానరపేనతో కూడ, అర్ణవమ్=పముద్రమును, తీర్త్వా=దాటి, జీవన్=జీవించినవాడై, న ప్రతియాప్యతి=తిరిగి వెళ్లడు; తే=నీకు, పత్యమ్=పత్యముగా, ప్రతిజానామి =ప్రతిజ్ఞ చేయుచున్నాను.

తా. వానరపేనతో పముద్రము దాటి వచ్చిన రాముడు ప్రాణాలతో తిరిగి వెళ్ళడు; నీకు ప్రతిజ్ఞ చేసి పత్యమును చెప్పుచున్నాను. 13

మూ. ఇతి బ్రువాణం పంరబ్ధం రుష్టం విజ్ఞాయ రావణమ్,
వ్రీడితో మాల్యవాన్వాక్యం నోత్తరం ప్రత్యపద్యత. 14

బ్రువాణమ్=పలుకుచున్న, రావణమ్=రావణుణ్ణి, రుష్టమ్=కోపించినవానినిగా, విజ్ఞాయ=తెలిసికొని, మాల్యవాన్=మాల్యవంతుడు, వ్రీడితః=సిగ్గుపడినవాడై, ఉత్త రమ్=ఉత్తరరూపమైన, వాక్యమ్=వాక్యమును, న ప్రత్యపద్యత=పొందలేదు.

తా. ఈ విధముగా తొందరపాటుతో మాటలాడుచున్న రావణుడు కోపించి ఉన్నాడని తెలిసికొని, మాల్యవంతుడు సిగ్గుపడి, ప్రత్యుత్తరమేమీ చెప్పలేదు. 14

మూ. జయాశిషా తు రాజానం వర్ధయిత్వా యథోచితమ్,
మాల్యవానభ్యనుజ్ఞాతో జగామ స్వం నివేశనమ్. 15

ప్ర. అ. మాల్యవాన్=మాల్యవంతుడు, రాజానమ్=రాజును, జయా శిషా="జయ విజయీ భవ" అను ఆశీస్సుచేత, యథోచితమ్=తగు విధముగా, వర్ధయిత్వా=వృద్ధి పొందించి, అభ్యనుజ్ఞాతః=అనుజ్ఞ ఇవ్వబడినవాడై, స్వమ్=తన సంబంధమైన, నివేశనమ్=గృహమును గూర్చి, జగామ=వెళ్లెను.

తా. మాల్యవంతుడు జయాశీర్వాదములను ప్రయోగించి రాజును అభినందించి అతని అనుజ్ఞ తీసికొని తన గృహమునకు వెళ్లిపోయెను. 15

మూ. రావణస్తు సహామాత్యో మన్త్రయిత్వా విమృశ్య చ,
లఙ్కాయాస్తు తదా గుప్తిం కారయామాస రాక్షసః. 16

ప్ర. అ. రాక్షసః=రాక్షసుడైన, రావణస్తు=రావణుడైతే, సహా మాత్యః=మంత్రులతో కూడినవాడై, మన్త్రయిత్వా=ఆలోచించి, విమృశ్య=నిశ్చ యించి, తదా=అప్పుడు, లఙ్కాయాః=లంకయొక్క, గుప్తిమ్=రక్షణను, కారయామాస =చేయించెను.

తా. అప్పుడు రావణుడు మంత్రులతో ఆలోచించి, కర్తవ్యమును నిర్ణయించి, లంకకు రక్షణను ఏర్పరచెను. 16

మూ. వ్యాదిదేశ చ పూర్వస్యాం ప్రహస్తం ద్వారి రాక్షసమ్,
దక్షిణస్యాం మహావీర్యౌ మహాపార్శ్వమహోదరౌ. 17
పశ్చిమాయామథ ద్వారి పుత్రమిన్ద్రజితం తదా,
వ్యాదిదేశ మహామాయం రాక్షసైర్బహుభిర్వృతమ్. 18

ప్ర. అ. పూర్వస్యాం ద్వారి=తూర్పుద్వారమునందు, ప్రహస్తమ్ =ప్రహస్తుడను, రాక్షసమ్=రాక్షసుని, వ్యాదిదేశ=నియమించెను. దక్షిణస్యామ్ =దక్షిణద్వారమునందు, మహావీర్యౌ=గొప్ప పరాక్రమము గల, మహాపార్శ్వ మహోదరౌ=మహాపార్శ్వమహోదరులను, వ్యాదిదేశ=నియమించెను. అథ

మహామాయమ్ =గొప్ప మాయలు గల, బహుభిః=అనేకులైన, రాక్షసైః =రాక్షసులతో, వృతమ్=కూడిన, పుత్రమ్=పుత్రుడైన, ఇన్ద్రజితమ్=ఇంద్రజిత్తును, వ్యాదిదేశ =నియమించెను.

తా. తూర్పుద్వారమునందు ప్రహస్తుణ్ణి, దక్షిణద్వారమునందు గొప్ప బలముగల మహోదరమహాపార్శ్వులను, పశ్చిమద్వారమునందు గొప్ప మాయలు తెలిసిన చాలామంది రాక్షసులతో కూడిన తన పుత్రుడైన ఇంద్రజిత్తును నిలిపెను. 17, 18

మూ. ఉత్తరస్యాం పురద్వారి వ్యాదిశ్య శుకసారణౌ,
స్వయం తత్ర గమిష్యామి మన్త్రిణస్తామువాచ హ. 19

ప్ర. అ. ఉత్తరస్యామ్=ఉత్తరపుదైన, పురద్వారి=నగరద్వారమునందు, శుకసారణౌ=శుకసారణులను, వ్యాదిశ్య=నియమించి, స్వయమ్=స్వయముగా, తత్ర=అక్కడికి, గమిష్యామి=వెళ్లెదను అని, తాన్=ఆ, మన్త్రిణః=మంత్రులను గూర్చి, ఉవాచ హ=పలికెను.

తా. ఉత్తరద్వారమునందు, శుకసారణులను నియమించి, "నేను కూడ అక్కడికి వెళ్ళెదను" అని ఆ మంత్రులతో చెప్పెను. 19

మూ. రాక్షసం తు విరూపాక్షం మహావీర్యపరాక్రమమ్,
మధ్యమేఽస్థాపయద్గుల్మే బహుభిః సహ రాక్షసైః. 20

ప్ర. అ. మహావీర్యపరాక్రమమ్=గొప్ప వీర్యము పరాక్రమము గల, విరూపాక్షమ్=విరూపాక్షుడను, రాక్షసమ్=రాక్షసుణ్ణి, బహుభిః=చాలామంది, రాక్షసైః సహ=రాక్షసులతో కూడ, మధ్యమే=మధ్యయందున్న, గుల్మే=సేనానివేశమునందు, అస్థాపయత్=నిలిపెను.

తా. గొప్ప వీర్యపరాక్రమములు గల విరూపాక్షుడను రాక్షసుని, అనేకులైన ఇతరరాక్షసులతో కూడ సేనామధ్యభాగమునందు నిలిపెను. 20

మూ. ఏవం విధానం లఙ్కాయాం కృత్వా రాక్షసపుఙ్గవః,
కృతకృత్య మివాత్మానం మన్యతే కాలచోదితః. 21

ప్ర. అ. రాక్షసపుఙ్గవః=ఆ రాక్షసశ్రేష్ఠుడు, లఙ్కాయామ్=లంకయందు, ఏవమ్=ఇట్లు, విధానమ్=ఏర్పాటును, కృత్వా=చేసి, కాలచోదితః=కాలముచేత ప్రేరితుడై, ఆత్మానమ్=తనను, కృతకృత్యమివ=కృతకృత్యుని వలె, మన్యతే=తలచుచున్నాడు.

దాపురించుటచే కృతకృత్యు డైనట్లు భావించుచుండెను. 21

మూ. విసర్జయామాస తతః స మన్త్రిణో
విధానమాజ్ఞాప్య పురస్య పుష్కలమ్,
జయాశిషా మన్త్రిగణేన పూజితో
వివేశ సోఽన్తఃపురమృద్ధిమన్మహత్. 22

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే షట్త్రింశః సర్గః.

ప్ర. అ. సః=అతడు, పురస్య=పట్టణముయొక్క, పుష్కలమ్=పరిపూర్ణమైన, విధానమ్=ఏర్పాటును, ఆజ్ఞాప్య=ఆజ్ఞాపించి, తతః=అటు పిమ్మట, మన్త్రిణః=మంత్రులను, విసర్జయామాస=విడిచిపెట్టెను. మన్త్రిగణేన=మంత్రుల గణముచేత, జయాశిషా=జయాశీర్వాదము చేత, పూజితః=పూజింపబడినవాడై, సః=అతడు, ఋద్ధిమత్=సమృద్ధి గల, మహత్=గొప్పదైన, అన్తఃపురమ్=అంతఃపురమును, వివేశ=ప్రవేశించెను.

తా. రావణుడు ఈ విధముగా నగరరక్షణమునకు పూర్తిగా ఏర్పాట్లు చేసి, మంత్రులు వెళ్లుటకు అనుమతి ఇచ్చి, ఆ మంత్రులందరు జయాశీర్వాదము చేసి వెళ్లిపోయిన పిమ్మట ఐశ్వర్యసమృద్ధమైన అంతఃపురములో ప్రవేశించెను.22

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ముప్పదిఆరవ సర్గ సమాప్తము.

అథ సప్తత్రింశః సర్గః

[లంకారక్షణమునకై రావణుడు చేసిన ఏర్పాట్లను గూర్చి విభీషణుడు రామునకు చెప్పుట. లంకాద్వారములను ఆక్రమింపుడని రాముడు వానరసేనానాయకులను ఆదేశించుట.]

మూ. నరవానరరాజానౌ స తు వాయుసుతః కపిః,
జామ్బవానృక్షరాజశ్చ రాక్షసశ్చ విభీషణః. 1
అఙ్గదో వాలిపుత్రశ్చ సౌమిత్రిః శరభః కపిః,
సుషేణః సహదాయాదో మైన్దో ద్వివిద ఏవ చ. 2
గజో గవాక్షః కుముదో నలోఽథ పనసస్తథా,
అమిత్రవిషయం ప్రాప్తాః సమవేతాః సమర్థయన్. 3

ప్ర. అ. నరవానరరాజానౌ=నరుల రాజైన రాముడు, వానరరాజైన సుగ్రీవుడు, వాయుసుతః=వాయుకుమారుడైన, సః కపిః=ఆ హనుమంతుడు, ఋక్షరాజః=భల్లూకముల రాజైన, జామ్బవాన్=జాంబవంతుడు, రాక్షసః=రాక్షసుడైన, విభీషణః=విభీషణుడు, వాలిపుత్రః=వాలిపుత్రుడైన, అఙ్గదః=అంగదుడు, సౌమిత్రిః=లక్ష్మణుడు, శరభః కపిః=శరభు డను వానరుడు, సహదాయాదః=బంధువులతో కూడిన, సుషేణః=సుషేణుడు, మైన్దః=మైందుడు, ద్వివిద ఏవ చ=ద్వివిదుడు, గజః=గజుడు, అథ=మరియు, గవాక్షః=గవాక్షుడు, కుముదః=కుముదుడు, తథా=మరియు, నలః=నలుడు, అథ=మరియు, పనసః=పనసుడు, అమిత్రవిషయమ్=శత్రుదేశమును, ప్రాప్తాః=పొందినవారై, సమవేతాః=ఒక చోట చేరినవారై, సమర్థయన్=ఆలోచించిరి.

తా. శత్రుదేశములో ప్రవేశించిన రామసుగ్రీవులు, హనుమంతుడు, ఋక్షముల రాజైన జాంబవంతుడు, విభీషణుడు, వాలి పుత్రుడైన అంగదుడు, లక్ష్మణుడు, శరభుడు, పరివారసహితుడైన సుషేణుడు, మైందుడు, ద్వివిదుడు, గజుడు, గవాక్షుడు, కుముదుడు, నలుడు, పనసుడు - వీరందరు కలిసి ఆలోచించిరి. 1 - 3

మూ. ఇయం సా లక్ష్యతే లఙ్కా పురీ రావణపాలితా,
సాసురోరగగన్ధర్వైరమరైరపి దుర్జయా. 4

ప్ర. అ. రావణపాలితా=రావణునిచేత పాలింపబడిన, సాసురోరగగన్ధర్వైః=అసురులతోను, ఉరగులతోను, గంధర్వులతోను కూడిన, అమరైరపి=దేవతల చేత కూడ, దుర్జయా=జయింప శక్యము కాని, సా=ఆ, ఇయమ్=ఈ, లఙ్కా పురీ=లంకాపట్టణము, లక్ష్యతే=చూడబడుచున్నది.

తా. రావణునిచేత పాలింపబడుచు అసురులచేత గాని, ఉరగుల చేత గాని, గంధర్వులచేత గాని, దేవతలచేత గాని జయింప శక్యము గాని ఆ లంకాపట్టణము ఇదే; ఎదుట కనబడుచున్నది. 4

మూ. కార్యసిద్ధిం పురస్కృత్య మన్త్రయధ్వం వినిర్ణయే,
నిత్యం సంనిహితో హ్యత్ర రావణో రాక్షసాధిపః. 5

ప్ర. అ. కార్యసిద్ధిమ్=కార్యసిద్ధిని, పురస్కృత్య=పురస్కరించుకొని, వినిర్ణయే=నిర్ణయము విషయమునందు, మన్త్రయధ్వమ్=ఆలోచించుడు. అత్ర=ఇక్కడ, రాక్షసాధిపః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, నిత్యమ్=నిత్యము, సంనిహితః హి=ఉండునుగదా.

తా. రాక్షసుల ప్రభువైన రావణుడు నిత్యము ఈ నగరమునందే ఉండును. అందుచేత మనము తలపెట్టిన కార్యము ఎట్లు సిద్ధించునో నిర్ణయించుటకు ఆలోచన చేయుడు. 5

మూ. అథ తేషు బ్రువాణేషు రావణావరజోఽబ్రవీత్,
వాక్యమగ్రామ్యపదవత్పుష్కలార్థం విభీషణః. 6

ప్ర. అ. అథ=అటుపిమ్మట, తేషు=వాళ్లు, బ్రువాణేషు=ఇట్లు మాట్లాడుచుండగా, రావణావరజః=రావణుని తమ్ముడైన, విభీషణః=విభీషణుడు, అగ్రామ్యపదవత్=గ్రామ్యపదములు లేని, పుష్కలార్థమ్=పూర్ణమైన అర్థము గల, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. వాళ్లందరు ఇట్లు అనుకొనుచుండగా రావణుని తమ్ముడైన విభీషణుడు గ్రామ్యములైన పదములు లేని, పరిపూర్ణార్థము గల వాక్యము పలికెను. 6

మూ. అనలః పనసశ్చైవ సంపాతిః ప్రమతిస్తథా,
గత్వా లఙ్కాం మమామాత్యాః పురీం పునరిహాగతాః. 7

ప్ర. అ. మమ=నాయొక్క, అమాత్యాః=మంత్రులైన, అనలః=అనలుడు, పనసశ్చైవ=పనసుడు, సంపాతిః=సంపాతి, తథా=మరియు, ప్రమతిః= ప్రమతి అనువారు, లఙ్కాం పురీమ్=లంకాపట్టణమును గూర్చి, గత్వా=వెళ్లి, పునః=మరల, ఇహ=ఇక్కడికి, ఆగతాః=వచ్చినారు.

తా. నా మంత్రులైన అనలుడు, పనసుడు, సంపాతి, ప్రమతి లంకకు

మూ. భూత్వా శకునయః సర్వే ప్రవిష్టాశ్చ రిపోర్బలమ్,
విధానం విహితం యచ్చ తద్దృష్ట్వా సముపస్థితాః. 8

ప్ర. అ. సర్వే=వాళ్లందరూ, శకునయః=పక్షులుగా, భూత్వా=అయి, రిపోః=శత్రువుయొక్క, బలమ్=సైన్యమును, ప్రవిష్టాః=ప్రవేశించినారు. యత్=ఏ, విధానమ్=ఏర్పాటు, విహితమ్=చేయబడినదో, తత్=దానిని, దృష్ట్వా=చూచి, సముపస్థితాః=వచ్చినారు.

తా. వాళ్లందరూ పక్షిరూపములు ధరించి శత్రుసైన్యములో ప్రవేశించి, శత్రువులు చేసికొనిన ఏర్పాటు లన్నీ చూచి వచ్చినారు. 8

మూ. సంవిధానం యథాహుస్తే రావణస్య దురాత్మనః,
రామ తద్బ్రువతః సర్వం యాథాతథ్యేన మే శృణు. 9

ప్ర. అ. రామ=రామా ! తే =వాళ్లు, దురాత్మనః=దుష్టబుద్ధియైన, రావణస్య=రావణునియొక్క, సంవిధానమ్=ఏర్పాటును, యథా=ఎట్లు, ఆహుః=చెప్పుచున్నారో, సర్వమ్=దానినంతనూ, యాథాతథ్యేన=యథార్థముగా, బ్రువతః=చెప్పుచున్న, మే=నానుండి, శృణు=వినుము.

తా. రామా ! దురాత్ముడైన రావణుడు చేసిన ఏర్పాట్లను గూర్చి వాళ్లు చెప్పిన విషయము నంతా నేను ఉన్నదున్నట్లు చెప్పుచున్నాను; వినుము.9

మూ. పూర్వం ప్రహస్తః ప్రబలో ద్వారమాసాద్య తిష్ఠతి,
దక్షిణం చ మహావీర్యౌ మహాపార్శ్వమహోదరౌ. 10

ప్ర. అ. ప్రబలః=గొప్ప బలము గల, ప్రహస్తః=ప్రహస్తుడు, పూర్వం ద్వారమ్=తూర్పు ద్వారమును, ఆసాద్య=పొంది, తిష్ఠతి=ఉన్నాడు. మహావీర్యౌ=గొప్ప పరాక్రమము గల, మహాపార్శ్వమహోదరౌ=మహాపార్శ్వమహోదరులు, దక్షిణం చ=దక్షిణద్వారమును (పొంది ఉన్నారు).

తా. గొప్ప పరాక్రమము గల ప్రహస్తుడు తూర్పుద్వారము వద్ద, మహాపరాక్రమవంతులైన మహాపార్శ్వమహోదరులు దక్షిణద్వారమువద్ద ఉన్నారు.

మూ. ఇన్ద్రజిత్పశ్చిమం ద్వారం రాక్షసైర్బహుభిర్వృతః,
పట్టిశాసిధనుష్మద్భిః శూలముద్గరపాణిభిః, 11
నానాప్రహరణైః శూరైరావృతో రావణాత్మజః.

ప్ర. అ. రావణాత్మజః=రావణుని కుమారుడైన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, పట్టిశాసిధనుష్మద్భిః=పట్టిశములు, ఖడ్గములు, ధనస్సులు గల, శూలముద్గరపా

రాక్షసైః=రాక్షసులతో, వృతః=కూడినవాడై, నానాప్రహరణైః=అనేకవిధములైన ఆయుధములు గల, శూరైః=శూరులతో, ఆవృతః=కూడినవాడై, పశ్చిమం ద్వారమ్=పశ్చిమద్వారమును (చేరి ఉన్నాడు).

తా. రావణకుమారుడైన ఇంద్రజిత్తు పట్టిశములు, ఖడ్గములు, ధనస్సులు, శూలములు, ముద్గరములు ధరించిన చాలమంది రాక్షసులతోను, అనేకవిధములైన ఆయుధములు ధరించిన శూరులతోను కూడి పశ్చిమద్వారమునం దున్నాడు.11

మూ. రాక్షసానాం సహస్రైస్తు బహుభిః శస్త్రపాణిభిః, 12
యుక్తః పరమసంవిగ్నో రాక్షసైః సహ మన్త్రవిత్,
ఉత్తరం నగరద్వారం రావణః స్వయమాస్థితః. 13

ప్ర. అ. మన్త్రవిత్=ఆలోచనలు ఎరిగిన, రావణః=రావణుడు, శస్త్రపాణిభిః= శస్త్రములు హస్తములయందు గల, రాక్షసానామ్=రాక్షసుల యొక్క, బహుభిః=అనేకమైన, సహస్రైః=సహస్రములతో, యుక్తః=కూడినవాడై, రాక్షసైః=రాక్షసులతో కూడ, పరమసంవిగ్నః=మిక్కిలి దిగులు చెందినవాడై, ఉత్తరమ్=ఉత్తరమైన, నగరద్వారమ్= నగరద్వారమును, స్వయమ్=స్వయముగా, ఆస్థితః=అధిష్ఠించి ఉన్నాడు.

తా. ఆలోచనలో నేర్పరియైన రావణుడు ఆయుధములు ధరించిన వేలకొలది రాక్షసులతో కూడి స్వయముగా ఉత్తరద్వారమువద్ద ఉన్నాడు. ఆతడు రాక్షసులూ కూడ దిగులుచెంది ఉన్నారు. . 12, 13

మూ. విరూపాక్షస్తు మహతా శూలఖడ్గధనుష్మతా,
బలేన రాక్షసైః సార్ధం మధ్యమం గుల్మమాశ్రితః. 14

ప్ర. అ. విరూపాక్షస్తు=విరూపాక్షుడు, శూలఖడ్గధనుష్మతా=శూలములు, ఖడ్గములు, ధనస్సులు గల, మహతా=గొప్పదైన, బలేన=సేనతో, రాక్షసైః సార్ధమ్=రాక్షసులతో కూడ, మధ్యమం గుల్మమ్=మధ్యయందున్న సేనానివేశ మును, ఆశ్రితః=ఆశ్రయించి ఉన్నాడు.

తా. విరూపాక్షుడు శూలములు, ఖడ్గములు, ధనస్సులు ధరించిన గొప్ప సైన్యముతో, చాలమంది రాక్షసులతో సేనామధ్యమునందు ఉన్నాడు. 14

మూ. ఏతానేవంవిధాన్ గుల్మాన్ లఙ్కాయాం సముదీక్ష్య తే,
మామకా మన్త్రిణః సర్వే శీఘ్రం పునరిహాగతాః. 15

ప్ర. అ. మామకాః=నా సంబంధమైన, సర్వే=సమస్తమైన, తే మన్త్రిణః=ఆ మంత్రులు, ఏవంవిధాన్=ఈ విధములైన, ఏతాన్=ఈ, గుల్మాన్=సేనానివేశ

పునః= మరల, ఇహ=ఇక్కడికి, ఆగతాః=వచ్చినారు.

తా. నా మంత్రులందరు లంకకు వెళ్లి అక్కడ ఉన్న ఈ సేనానివేశములను చూచి మరల వచ్చినారు. 15

మూ. గజానాం దశసాహస్రం రథానామయుతం తథా,
హయానామయుతే ద్వే చ సాగ్రా కోటిశ్చ రక్షసామ్. 16
విక్రాన్తా బలవన్తశ్చ సంయుగేష్వాతతాయినః,
ఇష్టా రాక్షసరాజస్య నిత్యమేతే నిశాచరాః. 17

ప్ర. అ. గజానామ్=గజములయొక్క, దశసాహస్రమ్=పదివేలు, తథా=మరియు, రథానామ్=రథములయొక్క, అయుతమ్=అయుతము, హయానామ్=అశ్వములయొక్క, ద్వే=రెండు, అయుతే=అయుతములు, రక్షసామ్=రాక్షసులయొక్క, సాగ్రా= కొంచెము అధికమైన, కోటిశ్చ=కోటియు, సంయుగేషు=యుద్ధములయందు, విక్రాన్తాః= పరాక్రమముగలవారు, బలవన్తశ్చ=బలముగలవారు, ఆతతాయినః=క్రూరులు, ఏతే=ఈ, నిశాచరాః=రాక్షసులు, నిత్యమ్=ఎల్లప్పుడు, రాక్షసరాజస్య=రావణునకు, ఇష్టాః= ఇష్టులు.

తా. యుద్ధములలో పరాక్రమము చూపువారు, బలవంతులు, క్రూరులు అయిన పదివేలమంది గజములను అధిష్ఠించు యోధులు, పదివేలమంది రథికులు, రెండువేలమంది ఆశ్వికులు, కోటికి మించిన పదాతులైన రాక్షసులు వీళ్లందరూ రావణునకు ఇష్టులైన వారు. 16, 17

మూ. ఏకస్యైవాత్ర యుద్ధార్థే రాక్షసస్య విశాంపతే,
పరీవారః సహస్రాణాం సహస్రముపతిష్ఠతే. 18

ప్ర. అ. విశాంపతే=రాజా ! అత్ర=ఈ రాక్షసులలో, ఏకస్య=ఒక్క, రాక్షసస్య= రాక్షసునకు, యుద్ధార్థే=యుద్ధమునిమిత్తము, సహస్రాణామ్=వేలయొక్క, సహస్రమ్= సహస్రము, పరీవారః=పరివారము, ఉపతిష్ఠతే=చేరి ఉండును.

తా. రామా ! యుద్ధమునందు ఈ రాక్షసులలో ఒక్కొక్కనికి పది లక్షలమంది పరివారముగా వచ్చి ఉందురు. 18

మూ. ఏతాం ప్రవృత్తిం లఙ్కాయాం మన్త్రిప్రోక్తాం విభీషణః,
ఏవముక్త్వా మహాబాహూ రాక్షసాంస్తానదర్శయత్. 19

ప్ర. అ. మహాబాహుః=గొప్ప బాహువులు గల, విభీషణః=విభీషణుడు, మన్త్రిప్రోక్తామ్=మంత్రులచేత చెప్పబడిన, లఙ్కాయామ్=లంకయందు,
ఏతామ్=ఈ, ప్రవృత్తిమ్=వార్తను, ఏవమ్=ఈ విధముగా, ఉక్త్వా=పలికి, తాన్=ఆ

రాక్షసాన్=రాక్షసులను, అదర్శయత్=చూపెను.

తా. మహాబాహువైన విభీషణుడు తన మంత్రులు తీసికొనివచ్చిన లంకకు సంబంధించిన ఈ వార్తను ఈ విధముగా చెప్పి ఆ రాక్షసులను (మంత్రులను) చూపెను. 19

మూ. లఙ్కాయాం సచివైః సర్వం రామాయ ప్రత్యవేదయత్,
రామం కమలపత్రాక్షమిదముత్తరమబ్రవీత్, 20
రావణావరజః శ్రీమాన్ రామప్రియచికీర్షయా.

ప్ర. అ. శ్రీమాన్=శ్రీమంతుడైన, రావణావరజః=విభీషణుడు, లఙ్కాయామ్= లంకయందు, సర్వమ్=వృత్తాంతమును అంతను, సచివైః=మంత్రులచేత, రామాయ= రామునికొరకు, ప్రత్యవేదయత్=తెలియపరచెను. కమలపత్రాక్షమ్=కమలపత్రములవంటి నేత్రములు గల, రామమ్=రాముణ్ణిగూర్చి, రామప్రియచికీర్షయా=రామునికి ప్రియము చేయవలెనను కోరికతో, ఇదమ్=ఈ, ఉత్తరమ్=తరువాతి వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. శ్రీమంతుడైన విభీషణుడు రామునకు లంకలోని వార్తలను తన మంత్రులచేత కూడ చెప్పించి కమలపత్రాక్షుడైన ఆ రామునితో ఆతనికి ప్రియము చేయవలెనను కోరికతో, మరల ఇట్లనెను. 20

మూ. కుబేరం తు యదా రామ రావణః ప్రత్యయుధ్యత, 21
షష్టిః శతసహస్రాణి తదా నిర్యాన్తి రక్షసామ్,
పరాక్రమేణ వీర్యేణ తేజసా సత్త్వగౌరవాత్, 22
సదృశా హ్యత్ర దర్పేణ రావణస్య మహాత్మనః.

ప్ర. అ. రామ=రామా ! రావణః=రావణుడు, యదా=ఎప్పుడు, కుబేరమ్= కుబేరుణ్ణి, ప్రత్యయుధ్యత=ఎదిరించి యుద్ధము చేసెనో, తదా=అప్పుడు, రక్షసామ్=రాక్షసులయొక్క, షష్టిః=అరువది, శతసహస్రాణి=లక్షలు, నిర్యాన్తి=బయలు దేరినవి. పరాక్రమేణ=పరాక్రమముచేత, వీర్యేణ=వీర్యముచేత, తేజసా=తేజస్సుచేత, సత్త్వగౌరవాత్=బలాతిశయమువలన, దర్పేణ=గర్వముచేత, అత్ర=యుద్ధమునందు, దురాత్మనః=దుర్మాత్ముడైన, రావణస్య=రావణునకు, సదృశాః=తగినవారు.

తా. రామా ! రావణుడు కుబేరునితో యుద్ధమునకై వెళ్లినప్పుడు ఆతనితో అరవైలక్షలమంది రాక్షసులు వెళ్లిరి. వాళ్లందరూ కూడ పరాక్రమముచేత,

తగినవారు. 21, 22

మూ. అత్ర మన్యుర్న కర్తవ్యో రోషయే త్వాం న భీషయే, 23
సమర్థో హ్యపి వీర్యేణ సురాణామపి విగ్రహే.

ప్ర. అ. అత్ర=ఈ విషయమునందు, మన్యుః=కోపము, న కర్తవ్యః=చేయ దగినది కాదు. త్వామ్=నిన్ను, రోషయే=కోపము కలవానిని చేయుచున్నాను. న భీషయే= భయపెట్టుట లేదు. వీర్యేణ=పరాక్రమముచేత, సురాణామ్=దేవ తలయొక్క, విగ్రహేఽపి= నిగ్రహమునందు కూడ, సమర్థః=సమర్థుడవు, అపి హి=అయి ఉన్నావు కదా.

తా. నేను శత్రుబలమును వర్ణించుచున్నందుకు కోపించకుము. నీకు శత్రువులపై కోపము తెప్పించుటకు ఇది చెప్పినాను కాని భయపెట్టుటకు కాదు. నీవు పరాక్రమముచేత దేవతలను కూడ జయించుటకు సమర్థుడవు కదా. 23

మూ. తద్భవాంశ్చతురఙ్గేణ బలేన మహతా వృతమ్, 24
వ్యూహ్యేదం వానరానీకం నిర్మథిష్యతి రావణమ్.

ప్ర. అ. తత్=అ కారణమువలన, భవాన్=నీవు, ఇదమ్=ఈ, వానరానీకమ్= వానరసైన్యమును, వ్యూహ్య=వ్యూహములుగా నిలిపి, చతురఙ్గేణ బలేన=చతురంగసైన్యముతో, వృతమ్=కూడిన, రావణమ్=రావణుని, నిర్మథి ష్యతి=మథించగలవు.

తా. అందుచేత నీవు ఈ వానరసేనను వ్యూహములుగా నిలిపి చతురంగసైన్యముతో కూడిన రావణుని మథించగలవు. 24

మూ. రావణావరజే వాక్యమేవం బ్రువతి రాఘవః, 25
శత్రూణాం ప్రతిఘాతార్థమిదం వచనమబ్రవీత్.

ప్ర. అ. రావణావరజే=విభీషణుడు, ఇతి=ఇట్లు, వాక్యమ్=వాక్యమును, బ్రువతి సతి=పలుకుచుండగా, రాఘవః=రాముడు, శత్రూణామ్=శత్రువులయొక్క, ప్రతిఘాతార్థమ్=కొట్టుటకొరకు, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రవీత్= పలికెను.

తా. విభీషణు డిట్లు చెప్పుచుండగా విని రాముడు శత్రువులను ఎదుర్కొనుటకొరకు ఇట్లు పలికెను. 25

మూ. పూర్వద్వారే తు లఙ్కాయా నీలో వానరపుఙ్గవః, 26

ప్ర. అ. లఙ్కాయాః=లంకయొక్క, పూర్వద్వారే=తూర్పుద్వారమునందు, వానరపుఙ్గవః=వానరశ్రేష్ఠుడైన, నీలః=నీలుడు, బహుభిః=చాలమంది, వానరైః= వానరులతో, వృతః=కూడినవాడై, ప్రహస్తప్రతియోద్ధా=ప్రహస్తుణ్ణి ఎదిరించి యుద్ధము చేయువాడు, స్యాత్=అగుగాక.

తా. వానరశ్రేష్ఠుడైన నీలుడు చాలమంది వానరులతో కలిసి లంక తూర్పుద్వారమునందు ప్రహస్తుణ్ణి ఎదుర్కొనవలెను. 26

మూ. అఙ్గదో వాలిపుత్రస్తు బలేన మహతా వృతః, 27
దక్షిణే బాధతాం ద్వారే మహాపార్శ్వమహోదరౌ.

ప్ర. అ. వాలిపుత్రః=వాలిపుత్రుడైన, అఙ్గదః=అంగదుడు, మహతా=గొప్పదైన, బలేన=సేనతో, వృతః=కూడినవాడై, దక్షిణే ద్వారే=దక్షిణద్వారమునందు, మహాపార్శ్వమహోదరౌ=మహాపార్శ్వమహోదరులను, బాధతామ్=బాధించుగాక.

తా. వాలిపుత్రుడైన అంగదుడు గొప్ప సైన్యముతో కూడి దక్షిణద్వారమునందు మహాపార్శ్వమహోదరులను బాధించవలెను. 27

మూ. హనుమాన్పశ్చిమద్వారం నిష్పీడ్య పవనాత్మజః, 28
ప్రవిశత్వప్రమేయాత్మా బహుభిః కపిభిర్వృతః.

ప్ర. అ. పవనాత్మజః=వాయుపుత్రుడు, అప్రమేయాత్మా=ఇంత అని చెప్ప శక్యము కాని బుద్ధిగలవాడు అయిన, హనుమాన్=హనుమంతుడు, బహుభిః=అనేకులైన, కపిభిః= వానరులతో, వృతః=కూడినవాడై, పశ్చిమద్వారమ్=పశ్చిమద్వారమును, నిష్పీడ్య=పీడించి, ప్రవిశతు=ప్రవేశించుగాక.

తా. వాయుపుత్రుడు, అప్రమేయమైన బుద్ధిబలము గలవాడు అయిన హనుమంతుడు చాలమంది వానరులతో కూడి పశ్చిమద్వారమును పీడించి లంకలో ప్రవేశించుగాక. 28

మూ. దైత్యదానవసంఘానామృషీణాం చ మహాత్మనామ్, 29
విప్రకారప్రియః క్షుద్రో వరదానబలాన్వితః.
పరిక్రమతి యః సర్వాన్లోకాన్సంతాపయన్ ప్రజాః, 30
తస్యాహం రాక్షసేన్ద్రస్య స్వయమేవ వధే ధృతః.
ఉత్తరం నగరద్వారమహం సౌమిత్రిణా సహ, 31
నిపీడ్యాభిప్రవేక్ష్యామి సబలో యత్ర రావణః.

ప్ర. అ. దైత్యదానవసంఘానామ్=దైత్యదానవుల సముదాయములకు,

యుట ఇష్టముగా గలవాడు, క్షుద్రః=నీచుడు, వరదానబలాన్వితః=వరదానబలముతో కూడినవాడు అయిన, యః= ఎవడు, ప్రజాః=ప్రజలను, సంతాపయన్=పీడించుచూ, సర్వాన్=సమస్తమైన, లోకాన్=లోకములను, పరిక్రామతి=సంచరించుచుండునో, తస్య=అట్టి, రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, వధే=వధయందు, అహమ్=నేను, స్వయమేవ= స్వయముగానే, ధృతః=నిశ్చయము కలవాడనై ఉన్నాను. అహమ్=నేను, సౌమిత్రిణా సహ=లక్ష్మణునితో కూడ, సబలః=సైన్యముతో కూడిన, రావణః=రావణుడు, యత్ర=ఎక్కడ ఉన్నాడో, ఉత్తరం నగరద్వారమ్=ఉత్తరనగరద్వారమును, నిపీడ్య=పీడించి, అభిప్రవేక్ష్యామి= ప్రవేశించెదను.

తా. దైత్యులను, దానవులను, మహాత్ములైన ఋషులను పీడించుటయందు ఆనందము కలవాడు, వరదానము వలన కలిగిన బలము కలవాడు, నీచుడు, సర్వలోకములలో సంచరించుచు అక్కడి ప్రజలను పీడించువాడు అయిన రావణుని నేనే స్వయముగా చంపవలె నని దృఢనిశ్చయము చేసితిని. అందుచే నేను లక్ష్మణసమేతుడనై సైన్యముతో కూడిన రావణుడు ఉన్న ఉత్తరద్వారమును పీడించి లంకలో ప్రవేశించెదను. 29-31

మూ. వానరేన్ద్రశ్చ బలవానృక్షరాజశ్చ వీర్యవాన్, 32
రాక్షసేన్ద్రానుజశ్చైవ గుల్మే భవతు మధ్యమే.

ప్ర. అ. బలవాన్=బలవంతుడైన, వానరేన్ద్రశ్చ=సుగ్రీవుడు, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, ఋక్షరాజశ్చ=జాంబవంతుడు, రాక్షసేన్ద్రానుజశ్చైవ=విభీషణుడు, మధ్యమే=మధ్యమమైన, గుల్మే=సైన్యమునందు, భవతు=ఉండుగాక.

తా. బలవంతుడైన సుగ్రీవుడు, వీర్యవంతుడైన జాంబవంతుడు, విభీషణుడు మధ్యయం దున్న సైన్యములో ఉందురుగాక. 32

మూ. న చైవ మానుషం రూపం కార్యం హరిభిరాహవే, 33
ఏషా భవతు నః సంజ్ఞా యుద్ధేఽస్మిన్ వానరే బలే.

ప్ర. అ. ఆహవే=యుద్ధమునందు, హరిభిః=వానరులచేత, మానుషం=మనుజసంబంధమైన, రూపమ్=రూపము, న చైవ కార్యమ్=చేయదగినది కాదు. అస్మిన్=ఈ, యుద్ధే=యుద్ధమునందు, వానరే=వానరులసంబంధమైన, బలే=సైన్యమునందు, ఏషా= ఇది, నః=మనకు, సంజ్ఞా=గుర్తు, భవతు=అగుగాక.

తా. యుద్ధములో వానరు లెవ్వరూ మనుష్యరూపము ధరించకూడదు. ఈ యుద్ధములో వానరసైన్యమునందు మనకు ఇదే గుర్తు. 33

మూ. వానరా ఏవ నశ్చిహ్నం స్వజనేఽస్మిన్ భవిష్యతి, 34
వయం తు మానుషేణైవ సప్త యోత్స్యామహే పరాన్.
అహమేష సహ భ్రాత్రా లక్ష్మణేన మహౌజసా, 35
ఆత్మనా పఞ్చమశ్చాయం సఖా మమ విభీషణః.

ప్ర. అ. అస్మిన్=ఈ, స్వజనే=స్వజనమునందు, వానరాః ఏవ=వానరులే, నః= మనకు, చిహ్నమ్=చిహ్నముగా, భవిష్యతి=కాగలదు. మహౌజసా=గొప్ప తేజస్సు గల, భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన=లక్ష్మణునితో కూడిన, ఏషః=ఈ, అహమ్=నేను, ఆత్మనా=తనచేత, పఞ్చమః=ఐదవవాడైన, మమ సఖా=నా మిత్రుడైన, అయమ్=ఈ, విభీషణః=విభీషణుడు, వయమ్=మేము, సప్త=ఏడుగురము, మానుషేణైవ= మనుష్యరూపముతోనే, పరాన్=శత్రువులను, యోత్స్యామహే=యుద్ధముచేసెదము.

తా. మనవారిలో అందరూ వానరులుగా ఉండుటయే గుర్తు కాగలదు. గొప్పతేజస్సు గల నా సోదరుడైన లక్ష్మణుడు, నేను, విభీషణుడు, ఆతని నలుగురు మంత్రులు మేము ఏడుగురమూ మనుష్యరూపముతోనే శత్రువులతో యుద్ధము చేసెదము.

వి. ఇక్కడ చెప్పిన దానిని బట్టి రాక్షసుల ఆకారము కూడ మనుష్యుల ఆకారమువలెనే ఉండునని తెలియుచున్నది అని తిలకవ్యాఖ్యానకారుడు చెప్పె కతకవ్యాఖ్యానకారుడు మాత్రం రాక్షసుల రూపములు వేరుగానే ఉన్నను విభీషణాదులు యుద్ధములో మనుష్యరూపము ధరించవలెనని రాముని అభిప్రాయము అని వ్రాసినా డని చెప్పినాడు. కాని ఇతరస్థలములలో ఉన్న వర్ణనలు, మానవులైన రామసీతాదులను చూచి శూర్పణఖాదశకంఠాదులు కామవశంవదులగుట, గజతురగాదిచతురంగబలోపయోగము మొదలైన వాటిని పట్టి తిలకవ్యాఖ్యానకారుడు చెప్పినదే యుక్త మని తోచుచున్నది. రాక్షసులకు ఇతరరూపములను ధరించుశక్తి ఉండవచ్చును. వానరులకు కూడ అట్టి శక్తి ఉన్నట్లు అనేకస్థలములలో వర్ణింపబడినది. 35

మూ. స రామః కృత్యసిద్ధ్యర్థ మేవముక్త్వా విభీషణమ్, 36
సువేలారోహణే బుద్ధిం చకార మతిమాన్ ప్రభుః,
రమణీయతరం దృష్ట్వా సువేలస్య గిరేస్తటమ్. 37

ప్ర. అ. మతిమాన్=బుద్ధిమంతుడు, ప్రభుః=ప్రభువు అయిన, సః రామః=ఆ రాముడు, విభీషణమ్=విభీషణుని గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, సువేలస్య గిరేః=సువేలపర్వతముయొక్క, రమణీయతరమ్=మిక్కిలి సుందరమైన,

రకు, సువేలారోహణే=సువేలపర్వతమును ఎక్కుటయందు, బుద్ధిమ్=బుద్ధిని, చకార=చేసెను.

తా. బుద్ధిమంతుడు, ప్రభువూ అయిన రాముడు విభీషణునితో ఇట్లు పలికి, అందమైన సువేలపర్వతము చరియను చూచి కార్యసిద్ధికొరకై, అనగా లంకను బాగుగా పరిశీలించి చూచుటకై, సువేలపర్వతమును ఎక్కవలెనని అనుకొనెను. 36, 37

మూ. తతస్తు రామో మహతా బలేన
ప్రచ్ఛాద్య సర్వాం పృథివీం మహాత్మా,
ప్రహృష్టరూపోఽభిజగామ లఙ్కాం
కృత్వా మతిం సోఽరివధే మహాత్మా. 38

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే సప్తత్రింశః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాత్మా=గొప్ప బుద్ధి గల, మహాత్మా=గొప్ప ధైర్యము గల, రామః=రాముడు, మహతా=గొప్పదైన, బలేన=సేనచేత, సర్వామ్=సమస్తమైన, పృథివీమ్=భూమిని, ప్రచ్ఛాద్య=కప్పి, ప్రహృష్టరూపః=మిక్కిలి సంతోషించినవాడై, అరివధే=శత్రువధయందు, మతిమ్=బుద్ధిని, కృత్వా=చేసి, లఙ్కామ్=లంకను గూర్చి, అభిజగామ=వెళ్లెను.

తా. గొప్ప బుద్ధి, ధైర్యము గల రాముడు గొప్ప సైన్యముచేత భూమి నంతను కప్పివేసి చాల సంతోషించుచు, శత్రువధ చేయ సంకల్పించి లంకవైపు వెళ్లెను.

వి. ఈ శ్లోకములో రాబోయే విషయాన్ని సంగ్రహించడం గాని, చెప్పిన విషయాన్ని అనువదించడం గాని, ఒక ప్రకరణసమాప్తి కాని లేదు. అందుచే కొంతమంది భ్రాంతిచేత ఈ శ్లోకం ప్రక్షిప్తం చేసి సర్గసమాప్తి చేసినారు అని కతకవ్యాఖ్యానంలో చెప్పబడినట్లు తిలకవ్యాఖ్యానము చెప్పుచున్నది. అది యుక్తమే. మహాత్మా అను పదాన్ని రెండు మారు ప్రయోగించి చేసిన పద్యరచనయే రచయిత రచనాకౌశలాన్ని సూచిస్తున్నది. 38

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ముప్పదియేడవ సర్గ సమాప్తము.

అథ అష్టాత్రింశః సర్గః

[రామలక్ష్మణులు వానరముఖ్యులతో కలసి సువేలపర్వతము నధిరోహించుట.]

మూ. స తు కృత్వా సువేలస్య మతిమారోహణం ప్రతి,
లక్ష్మణానుగతో రామః సుగ్రీవమిద మబ్రవీత్. 1
విభీషణం చ ధర్మజ్ఞమనురక్తం నిశాచరమ్,
మన్త్రజ్ఞం చ విధిజ్ఞం చ శ్లక్ష్ణయా పరయా గిరా. 2

ప్ర. అ. లక్ష్మణానుగతః=లక్ష్మణునిచేత అనుసరించబడిన, సః రామః=ఆ రాముడు, సువేలస్య=సువేలాద్రియొక్క, ఆరోహణం ప్రతి=ఎక్కుటను గూర్చి, మతిమ్=బుద్ధిని, కృత్వా=చేసి, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, ధర్మజ్ఞమ్=ధర్మము నెరిగిన, అనురక్తమ్=అనురక్తుడైన, నిశాచరమ్=రాక్షసుడైన, మన్త్రజ్ఞమ్=ఆలోచనలను తెలిసిన, విధిజ్ఞమ్=శాస్త్రవిధి నెరిగిన, విభీషణం చ=విభీషణుణ్ణి గూర్చి, శ్లక్ష్ణయా=మృదువైన, పరయా= గొప్పదైన, గిరా=వాక్కుతో, ఇదమ్=దీనిని, అబ్రవీత్=పలికెను.

తా. లక్ష్మణునితో కూడిన రాముడు సువేలపర్వతము నెక్కుటకు నిశ్చయించి, సుగ్రీవునితోను, తనయందు దనురక్తుడు, ధర్మములు, ఆలోచన, శాస్త్రమూ తెలిసినవాడూ అయిన విభీషణునితోను మృదు వాక్కుతో ఇట్లు పలికెను. 1,2

మూ. సువేలం సాధు శైలేన్ద్రమిమం ధాతుశతైశ్చితమ్,
అధ్యారోహామహే సర్వే వత్స్యామోఽత్ర నిశామిమామ్. 3

ప్ర. అ. ధాతుశతైః=వందలకొలది ధాతువులతో, చితమ్=వ్యాప్తమైన, ఇమమ్=ఈ, సువేలం శైలేన్ద్రమ్=సువేల మను పర్వతశ్రేష్ఠమును, సాధు=బాగుగా, అధ్యారోహామహే= ఎక్కెదము. సర్వే=మనమందరము, ఇమామ్=ఈ, నిశామ్=రాత్రిని, అత్ర=దీనిపైన, వత్స్యామహే=నివసించెదము.

తా. వందలకొలది ధాతువులతో వ్యాప్తమైన ఈ శ్రేష్ఠపర్వతమైన సువేలమును ఎక్కెదము. ఈ రాత్రి దీనిపై నివసించెదము. 3

మూ. లఙ్కాం చాలోకయిష్యామో నిలయం తస్య రక్షసః,
యేన మే మరణాన్తాయ హృతా భార్యా దురాత్మనా. 4
యేన ధర్మో న విజ్ఞాతో న వృత్తం న కులం తథా,
రాక్షస్యా నీచయా బుద్ధ్యా యేన తద్గర్హితం కృతమ్. 5

ప్ర. అ. దురాత్మనా=దుష్టబుద్ధి గల, యేన=ఎవనిచేత, మరణాన్తాయ=మర

ణమనే ఫలముకొరకు, మే భార్యా=నా భార్య, హృతా=హరించబడినదో, యేన=ఎవనిచేత, ధర్మః= ధర్మము, న విజ్ఞాతః=తెలియబడలేదో, వృత్తమ్=సచ్చరిత్రము, న=తెలియబడలేదో, తథా=మరియు, కులమ్=కులము, న=తెలియబడలేదో, యేన=ఎవనిచేత, నీచయా=నీచమైన, రాక్షస్యా బుద్ధ్యా=రాక్షసబుద్ధిచేత, గర్హితమ్=నిందితమైన, తత్= ఆ కార్యము, కృతమ్=చేయబడినదో, తస్య రక్షసః=ఆ రాక్షసునియొక్క, నిలయమ్= స్థానమైన, లఙ్కామ్=లంకను, ఆలోకయిష్యామః చ=చూచెదము కూడ.

తా. దురాత్ముడైన ఏ రావణుడు తన చావు కోసమే నా భార్యను అపహరించినాడో, ఎవడు ధర్మమును సచ్చరితమును కులమును చూడకుండగా నీచమైన రాక్షసబుద్ధితో ఇట్టి నీచకార్యము చేసినాడో ఆ రావణుని నివాసమైన లంకను చూచెదము. 4, 5

మూ. తస్మిన్ మే వర్తతే రోషః కీర్తితే రాక్షసాధమే,
యస్యాపరాధాన్నీచస్య వధం ద్రక్ష్యామి రక్షసామ్. 6

ప్ర. అ. నీచస్య=నీచుడైన, యస్య=ఎవనియొక్క, అపరాధాత్=అపరాధమువలన, రక్షసామ్=రాక్షసులయొక్క, వధమ్=వధను, ద్రక్ష్యామి=చూచెదనో, తస్మిన్=అట్టి, రాక్షసాధమే=రాక్షసాధముడు, కీర్తితే సతి=చెప్పబడగానే, మే=నాయొక్క, రోషః= కోపము, వర్తతే=వృద్ధిపొందుచున్నది.

తా. ఆ రాక్షసాధముని పేరు వినగానే నాకు కోపము కలుగుచున్నది. ఆ నీచుని అపరాధమునకు ఫలితముగా సకల రాక్షసులను చంపగలను.

వి. ఈ శ్లోకము, దీని తరువాతి శ్లోకము కూడ కొన్ని ప్రతులలో లేవు. ఇవి రాముడు పలకవలసిన మాటలు వలె కూడ లేవు. 6

మూ. ఏకో హి కురుతే పాపం కాలపాశవశం గతః,
నీచేనాత్మాపచారేణ కులం తేన వినశ్యతి. 7

ప్ర. అ. ఏకః=ఒకడు, కాలపాశవశమ్=కాలపాశమునకు వశమును, గతః=పొందినవాడై, పాపమ్=పాపమును, కురుతే హి=చేయును గదా ? నీచేన=నీచుడైన, తేన=వానిచేత, ఆత్మాపచారేణ=తన అపచారముచేత, కులమ్=కులము, వినశ్యతి= నశించును.

తా. ఒక నీచుడు కాలపాశమునకు వశుడై పాపము చేయగా ఆతడు చేసిన అపచారమునకు ఫలితముగా కులము నశించును. 7

మూ. ఏవం సంమన్త్రయన్నేవ సక్రోధో రావణం ప్రతి,
రామః సువేలమాసాద్య చిత్రసానుముపారుహత్. 8

ప్ర. అ. రావణం ప్రతి=రావణుని గూర్చి, సక్రోధః=కోపముతో కూడిన, రామః= రాముడు, ఏవమ్=ఇట్లు, సంమన్త్రయన్నేవ=ఆలోచించుచునే, చిత్రసానుమ్=చిత్రమైన శిఖరములు గల, సువేలమ్=సువేలపర్వతమును, ఆసాద్య=సమీపించి, ఉపారుహత్=ఎక్కెను.

తా. రావణునియందు కోపము గల రాముడు ఈ విధముగా మాట్లాడుచునే విచిత్రమైన చరియలు గల సువేలపర్వతమును సమీపించి దానిపైకి ఎక్కెను. 8

మూ. పృష్ఠతో లక్ష్మణశ్చైన మన్వగచ్ఛత్సమాహితః,
సశరం చాపముద్యమ్య సుమహద్విక్రమే రతః, 9
తమన్వారోహత్సుగ్రీవః సామాత్యః సవిభీషణః.

ప్ర. అ. విక్రమే=పరాక్రమమునందు, రతః=ఆసక్తుడైన, లక్ష్మణశ్చ=లక్ష్మణుడు కూడ, సమాహితః=సావధానచిత్తుడై, సశరమ్=బాణముతో కూడిన, సుమహత్=చాల గొప్పదైన, చాపమ్=ధనస్సును, ఉద్యమ్య=ఎత్తి, ఏవమ్=ఈ రాముణ్ణి, పృష్ఠతః=వెనుక, అన్వగచ్ఛత్=అనుసరించి వెళ్లెను. సామాత్యః=మంత్రులతో కూడిన, సవిభీషణః=విభీషణునితో కూడిన, సుగ్రీవః=సుగ్రీవుడు, తమ్=ఆతనిని, అన్వారోహత్=అనుసరించి ఎక్కెను.

తా. పరాక్రమవంతుడైన లక్ష్మణుడు బాణముతో కూడిన గొప్ప ధనస్సును సిద్ధముగా ఉంచుకొని, సావధానచిత్తుడై, రాముని వెనుక వెళ్లెను. ఆతని వెనుక సుగ్రీవుడు, ఆతని మంత్రులు, విభీషణుడు వెళ్లిరి. 9

మూ. హనుమానఙ్గదో నీలో మైన్దో ద్వివిద ఏవ చ, 10
గజో గవాక్షో గవయః శరభో గన్ధమాదనః,
పనసః కుముదశ్చైవ హరో రమ్భశ్చ యూథపః. 11
జామ్బవాంశ్చ సుషేణశ్చ ఋషభశ్చ మహామతిః,
దుర్ముఖశ్చ మహాతేజాస్తథా శతబలిః కపిః. 12
ఏతే చాన్యే చ బహవో వానరాః శీఘ్రగామినః,
తే వాయువేగప్రవణాస్తం గిరిం గిరిచారిణః 13
అధ్యారోహన్త శతశః సువేలం యత్ర రాఘవః.

(కొందరు వ్యాఖ్యాతల ప్రకారం 10, 11, 12 శ్లోకాలు, తరువాత శ్లోకార్ధం ప్రక్షిప్తాలు)

ప్ర. అ. హనుమాన్=హనుమంతుడు, అఙ్గదః=అంగదుడు, నీలః=నీలుడు,

గవయః=గవయుడు, శరభః=శరభుడు, గన్ధమాదనః=గంధమాదనుడు, పనసః=పనసుడు, కుముదశ్చైవ=కుముదుడు, హరః=హరుడు, యూథపః=సేనానాయకుడైన, రమ్భశ్చ=రంభుడు, జామ్బవాంశ్చ=జాంబవంతుడు, సుషేణశ్చ=సుషేణుడు, మహామతిః=గొప్ప బుద్ధిగల, ఋషభశ్చ=ఋషభుడు, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, దుర్ముఖశ్చ=దుర్ముఖుడు, కపిః=వానరుడైన, శతబలిః=శతబలి, ఏతే చ=వీళ్లు, శీఘ్రగామినః=శీఘ్రముగా వెళ్ళే, గిరిచారిణః=పర్వతములమీద సంచరించు, వాయువేగప్రవణాః=వాయువేగమువంటి వేగము గల, తే=ఆ, వానరాః=వానరులు, శతశః=వందలకొలది, రాఘవః=రాముడు, యత్ర=ఎక్కడ నున్నాడో, తమ్=ఆ, సువేలం గిరిమ్= సువేలపర్వతమును, అధ్యారోహన్త=ఎక్కిరి.

తా. హనుమంతుడు, అంగదుడు, నీలుడు, మైందుడు, ద్వివిదుడు, గజుడు, గవాక్షుడు, గవయుడు, శరభుడు, గంధమాదనుడు, పనసుడు, కుముదుడు, హరుడు, రంభుడు, జాంబవంతుడు, సుషేణుడు, ఋషభుడు, దుర్ముఖుడు, శతబలి మొదలైన ఇంకా ఎందరో వాయువేగము వంటి వేగము గల, పర్వతసంచారులైన వందలకొలది వానరులు రాముడు ఎక్కిన ఆ సువేలపర్వతముపైకి ఎక్కిరి.10-13

మూ. తే త్వదీర్ఘేణ కాలేవ గిరిమారుహ్య సర్వతః, 14
దదృశుః శిఖరే తస్య విషక్తామివ ఖే పురీమ్.

ప్ర. అ. తే తు=వాళ్లు, అదీర్ఘేణ=దీర్ఘము కాని, కాలేన=కాలముచేత, సర్వతః=నలువైపుల, గిరిమ్=పర్వతమును, ఆరుహ్య=ఎక్కి, తస్య=దానియొక్క, శిఖరే= శిఖరమునందు, ఖే=ఆకాశమునందు, విషక్తామివ=వ్రేలాడుచున్నదా అన్నట్లున్న, పురీమ్= పట్టణమును, దదృశుః=చూచిరి.

తా. వారందరూ శీఘ్రముగా నలు వైపులనుండి ఆ పర్వతమునెక్కి దాని శిఖరముమీద ఆకాశములో వ్రేలాడుచున్నదా అన్నట్లు ఉన్న లంకాపట్టణమును చూచిరి. 14

మూ. తాం శుభాం ప్రవరద్వారాం ప్రాకారవరశోభితామ్, 15
లఙ్కాం రాక్షససంపూర్ణాం దదృశుర్హరియూథపాః.

ప్ర. అ. హరియూథపాః=వానరసేనానాయకులు, ప్రవరద్వారామ్=శ్రేష్ఠమైన ద్వారములు కలది, ప్రాకారవరశోభితామ్=శ్రేష్ఠమైన ప్రాకారముచేత ప్రకాశింపచేయబడినది, రాక్షససంపూర్ణామ్= రాక్షసులతో నిండినదీ అయిన, శుభామ్=సుందరమైన, తాం లఙ్కామ్=ఆ లంకను, దదృశుః= చూచిరి.

తా. ఆ వానరనాయకులు శ్రేష్ఠమైన ద్వారములతోనూ, ఉత్తమమైన ప్రాకారముతోను ప్రకాశించుచున్న, రాక్షసులతో నిండిన ఆ సుందరమైన లంకాపట్టణమును చూచిరి. 15

మూ. ప్రాకారవరసంస్థైశ్చ తథా నీలైశ్చ రాక్షసైః, 16
దదృశుస్తే హరిశ్రేష్ఠాః ప్రాకారమపరం కృతమ్.

ప్ర. అ. ప్రాకారవరసంస్థైః=శ్రేష్ఠమైన ప్రాకారముపై ఉన్న, తథా=మరియు, నీలైశ్చ= నల్లగా ఉన్న, రాక్షసైః=రాక్షసులచేత, కృతమ్=చేయబడిన, అపరమ్=మరియొక, ప్రాకారమ్=ప్రాకారమును, తే=ఆ, హరిశ్రేష్ఠాః=వానరశ్రేష్ఠులు, దదృశుః= చూచిరి.

తా. నల్లని దేహచ్ఛాయ గల రాక్షసులు ప్రాకారముమీద ఎక్కి వరుసగా నిలబడి ఉండుటచే మరొక ప్రాకారము నిర్మించబడినదా అన్నట్లుండుటను ఆ వానరశ్రేష్ఠులు చూచిరి. 16

మూ. తే దృష్ట్వా వానరాః సర్వే రాక్షసాన్ యుద్ధకాంక్షిణః, 17
ముముచుర్వివిధాన్నాదాంస్తస్య రామస్య పశ్యతః.

ప్ర. అ. సర్వే=సమస్తమైన, తే వానరాః=ఆ వానరులు, యుద్ధకాంక్షిణః= యుద్ధమును కోరుచున్న, రాక్షసాన్=రాక్షసులను, దృష్ట్వా=చూచి, తస్య=ఆ, రామస్య=రాముడు, పశ్యతః=చూచుచుండగా, వివిధాన్=అనేకవిధములైన, నాదాన్= ధ్వనులను, ముముచుః=విడిచిరి.

తా. ఆ వానరులు యుద్ధమును కోరుచున్న ఆ రాక్షసులను చూచి రాముడు చూచుచుండగా అనేకవిధములైన ధ్వనులు చేసిరి. 17

మూ. తతోఽస్తమగమత్సూర్యః సంధ్యయా ప్రతిరఞ్జితః 18
పూర్ణచన్ద్రప్రదీప్తా చ క్షపా సమతివర్తత.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సూర్యః=సూర్యుడు, సంధ్యయా=సంధ్యచేత, ప్రతిరఞ్జితః=పూయబడినవాడై, అస్తమ్ అగమత్=అస్తమించెను. పూర్ణచన్ద్రప్రదీప్తా= పూర్ణచంద్రునిచేత ప్రకాశింపచేయబడిన, క్షపా చ=రాత్రి కూడ, సమతివర్తత=వచ్చెను.

తా. అప్పుడు సంధ్యచేత ఎఱ్ఱనైన సూర్యుడు అస్తమించెను. పూర్ణచంద్రునిచేత ప్రకాశింప చేయబడిన రాత్రి వచ్చెను. 18

మూ. తతః స రామో హరివాహినీపతి
ర్విభీషణేన ప్రతినన్ద్య సత్కృతః,
సలక్ష్మణో యూథపయూథసంయుతః
సువేలపృష్ఠే న్యవసద్యథాసుఖమ్. 19

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సలక్ష్మణః=లక్ష్మణునితో కూడిన, సః=ఆ, రామః=రాముడు, యూథపయూథసంయుతః=సేనానాయకుల సముదాయముతో కూడిన, హరివాహినీపతిః=వానరసేనానాయకుడైన సుగ్రీవుడు, విభీషణేన=విభీషణుని చేత, ప్రతినన్ద్య= అభినందించి, సత్కృతః=సత్కరింపబడినవాడై, సువేలపృష్ఠే=సువేల పర్వతముపైన, యథాసుఖమ్=సుఖముగా, న్యవసత్=నివసించెను.

తా. పిమ్మట ఆ రాముడు, లక్ష్మణుడు, సేనానాయకుల సముదాయముతో కూడిన వానరసేనాధిపతియైన సుగ్రీవుడు విభీషణునిచేత అభినందించి సత్కరింపబడినవారై ఆ సువేలపర్వతము పైభాగమున సుఖముగా ఉండిరి. 19

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో ముప్పదియెనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకోనచత్వారింశః సర్గః

[రాముడు, వానరులు సువేలపర్వతము శిఖరమునుండి లంకను చూచుట.]

మూ. తాం రాత్రిముషితాస్తత్ర సువేలే హరియూథపాః,
లఙ్కాయాం దదృశుర్వీరా వనాన్యుపవనాని చ. 1

ప్ర. అ. వీరాః=వీరులైన, హరియూథపాః=వానరసేనానాయకులు, తత్ర=ఆ, సువేలే=సువేలపర్వతమునందు, తామ్=ఆ, రాత్రిమ్=రాత్రిని, ఉషితాః=ఉన్నవారై, లఙ్కాయామ్=లంకయందు, వనాని=వనములను, ఉపవనాని చ=ఉద్యానములను, దదృశుః=చూచిరి.

తా. వీరులైన వానరసేనానాయకులు ఆ రాత్రి ఆ సువేలపర్వతముమీద ఉండి, లంకలోని వనములను, ఉద్యానములను చూచిరి. 1

మూ. సమసౌమ్యాని రమ్యాణి విశాలాన్యాయతాని చ,
దృష్టిరమ్యాణి తే దృష్ట్వా బభూవుర్జాతవిస్మయాః. 2

ప్ర. అ. తే=వారు, సమసౌమ్యాని=సమములుగాను అందముగాను ఉన్నవి, రమ్యాణి=రమ్యములు, విశాలాని=విశాలములు, ఆయతాని చ=దీర్ఘములు, దృష్టిరమ్యాణి= దృష్టికి సుందరములు అయిన ఆ వనోద్యానములను, దృష్ట్వా=చూచి, జాతవిస్మయాః=పుట్టిన ఆశ్చర్యము కలవారు, బభూవుః=అయిరి.

తా. ఆ వనములు, ఉద్యానములు కూడ సమముగా హెచ్చు తగ్గులు లేని విధమున పెరిగి విశాలముగాను, దీర్ఘముగాను, అందముగాను ఉండెను. చూచుటకు రమ్యమైన వాటిని చూచి ఆ వానరులు ఆశ్చర్యపడిరి. 2

మూ. చమ్పకాశోకవకులశాలతాలసమాకులా,
తమాలవనసఞ్ఛన్నా నాగమాలాసమావృతా. 3
హిన్తాలైరర్జునైర్నీపైః సప్తపర్ణైః సుపుష్పితైః,
తిలకైః కర్ణికారైశ్చ పాటలైశ్చ సమన్తతః. 4
శుశుభే పుష్పితాగ్రైశ్చ లతాపరిగతద్రుమైః,
లఙ్కా బహువిధైర్దివ్యైర్యథేన్ద్రస్యామరావతీ, 5
విచిత్రకుసుమోపేతై రక్తకోమలపల్లవైః,
శాద్వలైశ్చ తథా నీలైశ్చిత్రాభిర్వనరాజిభిః. 6

ప్ర. అ. చమ్పకాశోకవకుల శాలతాలసమాకులా=చంపక-అశోకవృక్షములతోను, బొగడచెట్లతోను, తాటిచెట్లతోను వ్యాకులము, తమాలవనసఞ్ఛన్నా=తమాల-

పనస వృక్షములచేత కప్పబడినది, నాగమాలాసమావృతా=నాగవృక్షముల పంక్తిచేత కప్పబడినది. అయిన, లఙ్కా=లంక, సమన్తతః=అంతటా, హింతాలైః=హింతాలవృక్షములతో, అర్జునైః=అర్జునవృక్షములతో, నీపైః= నీపవృక్షములతో, సుపుష్పితైః=బాగుగా పుష్పించిన, సప్తపర్ణైః=ఏడాకుల అరటిచెట్లతో, తిలకైః=తిలకవృక్షములతో, కర్ణికారైశ్చ=కర్ణికారములతో, పాటలైః=పాటలవృక్షములతో, పుష్పితాగ్రైః=పుష్పించిన అగ్రభాగములు గల, లతాపరిగతద్రుమైః=లతలతో కూడిన వృక్షములతోను, విచిత్రకుసుమోపేతైః=విచిత్రములైన పుష్పములతో కూడిన, రక్తకోమలపల్లవైః=ఎఱ్ఱని మృదువైన చిగుళ్ళు గల, దివ్యైః=దివ్యములైన, బహువిధైః=అనేకవిధములైన ఇతర వృక్షములతోను, తథా=మరియు, నీలైః=నల్లని, శాద్వలైః=పచ్చికబయళ్లతోను, చిత్రాభిః= చిత్రములైన, వనరాజిభిః=వనపంక్తులతోను, ఇన్ద్రస్య=ఇంద్రునియొక్క, అమరావతీ ఇవ= అమరావతి వలె, శుశుభే=ప్రకాశించెను.

తా. ఆ లంక చంపక - అశోక - వకుల - తాల - సాల - తమాల - పనస - నాగవృక్షముల చేత కప్పబడి ఉండెను. అంతటా కూడ హింతాల-అర్జున-నీపవృక్షములతోను, బాగా పుష్పించిన ఏడాకుల అరటిచెట్లతోను, విచిత్రములైన పుష్పములు, ఎఱ్ఱని మృదువైన చిగుళ్లు గల అనేక ఇతర వృక్షములతోను, అగ్రభాగములయందు పుష్పములతో నిండిన, లతలచేత చుట్టబడిన వృక్షములతోను ఇంద్రుని అమరావతి వలె ప్రకాశించుచుండెను. 3 - 6

మూ. గన్ధాఢ్యాన్యతిరమ్యాణి పుష్పాణి చ ఫలాని చ,
ధారయన్త్యగమాస్తత్ర భూషణానీవ మానవాః. 7

ప్ర. అ. తత్ర=అక్కడ, అగమాః=వృక్షములు, గన్ధాఢ్యాని=సుగంధముతో నిండిన, అతిరమ్యాణి=చాల రమ్యమైన, పుష్పాణి చ=పుష్పములను, ఫలాని చ=ఫలములను, మానవాః=మానవులు, భూషణానీవ=భూషణములను వలె, ధారయన్తి=ధరించుచున్నవి.

తా. అక్కడ ఉన్న వృక్షములు సువాసనతో కూడిన, చాల రమ్యములైన పుష్పములను, ఫలములను మానవులు అలంకారములు ధరించినట్లు ధరించెను.7

మూ. తచ్చైత్రరథసంకాశం 'మనోజ్ఞం నన్దనోపమమ్,
వనం సర్వర్తుకం రమ్యం శుశుభే షట్పదాయుతమ్. 8

ప్ర. అ. చైత్రరథసంకాశమ్=చైత్రరథముతో సమానము, మనోజ్ఞమ్=మనోహరము, నన్దనోపమమ్=నందనవనముతో సమానము, సర్వర్తుకమ్=అన్ని ఋతువులు కలది, షట్పదాయుతమ్=తుమ్మెదలతో కూడినది అయిన, తత్=ఆ, వనమ్=వనము,

తా. అన్ని ఋతువులకు సంబంధించి పుష్పఫలాదులతో నిండినదై, తుమ్మెదలతో కూడిన ఆ వనము చైత్రరథము వలె, నందనవనము వలె మనోహరముగా ఉండెను. 8

మూ. దాత్యూహకోయష్టిభకైర్నృత్యమానైశ్చ బర్హిణైః,
రుతం పరభృతానాం చ శుశ్రువే వననిర్ఝరే. 9

ప్ర. అ. వననిర్ఝరే=వనమునందలి జలప్రవాహమునందు, దాత్యూహకోయష్టిభకైః= దాత్యూహములు, కోయష్టిభకములు అను జలపక్షులచేత చేయబడిన ధ్వని, నృత్యమానైః=నాట్యము చేయుచున్న, బర్హిణైః=నెమళ్లచేత చేయబడు ధ్వని, పరభృతానామ్=కోకిలలయొక్క, రుతమ్ చ=ధ్వని, శుశ్రువే=వినబడెను.

తా. వనమునందలి జలప్రవాహమునందు దాత్యూహములు, కోయష్టిభకములు అను పక్షుల ధ్వని, నృత్యము చేయుచున్న నెమళ్ల ధ్వని, కోకిలల ధ్వని వినబడెను. 9

మూ. నిత్యమత్తవిహంగాని భ్రమరాచరితాని చ,
కోకిలాకులషణ్డాని విహంగాభిరుతాని చ. 10
భృఙ్గరాజాభిగీతాని కురరస్వనితాని చ,
కోణాలకవిఘుష్టాని సారసాభిరుతాని చ. 11
వివిశుస్తే తతస్తాని వనాన్యుపవనాని చ,
హృష్టాః ప్రముదితా వీరా హరయః కామరూపిణః. 12

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తే=ఆ, హృష్టాః=సంతోషించి, ప్రముదితాః= ఆనందించిన, వీరాః=వీరులైన, కామరూపిణః=కామరూపముగల, హరయః=వానరులు, నిత్యమత్తవిహంగాని=నిత్యమూ మదించిన పక్షులు కలవి, భ్రమరాచరితాని చ=తుమ్మెదలచేత సంచరించబడినవి, కోకిలాకులషణ్డాని=కోకిలలచేత వ్యాకులములైన వృక్షముల సముదాయములు గలవి, విహంగాభిరుతాని చ=పక్షుల ధ్వనులు కలవి, భృఙ్గరాజాభిగీతాని=తుమ్మెదల గీతములు కలవి, కురరస్వనితాని చ=గోరింకల ధ్వనులు గలవి, కోణాలకవిఘుష్టాని=ఖంజనపక్షుల ధ్వనులు గలవి, సారసాభిరుతాని=సారసధ్వనులు గలవి అయిన, తాని=ఆ, వనాని=వనములను, ఉపవనాని చ=ఉద్యానములను, వివిశుః=ప్రవేశించిరి.

తా. ఆ వనములలోను, ఉద్యానములలోను ఉన్న పక్షులు నిత్యము మదించి ఉండెను. అంతటా తుమ్మెదలు ఎగురుచుండెను. వృక్షసముదాయములు కోకిలలతో వ్యాకులములై ఉండెను. పక్షుల ధ్వనులు, తుమ్మెదల గీతములు,

వ్యాపించి ఉండెను. సంతోషానందములతో కూడిన వీరులైన ఆ కామరూపము గల వానరులు ఆ వనములలోను, ఉద్యానములలోను ప్రవేశించిరి.10 - 12

మూ. తేషాం ప్రవిశతాం తత్ర వానరాణాం మహౌజసామ్,
పుష్పసంసర్గసురభిర్వవౌ ఘ్రాణసుఖోఽనిలః. 13

ప్ర. అ. మహౌజసామ్=గొప్ప తేజస్సు గల, తేషామ్=ఆ, వానరాణామ్= వానరులు, తత్ర=అక్కడ, ప్రవిశతామ్=ప్రవేశించుచుండగా, పుష్పసంసర్గసురభిః= పుష్పముల సంబంధముచేత పరిమళముతో కూడిన, ఘ్రాణసుఖః=ముక్కుకు సుఖకరమైన, అనిలః= వాయువు, వవౌ=వీచెను.

తా. గొప్ప తేజస్సు గల ఆ వానరులు ప్రవేశించుచుండగా, పుష్పముల సంపర్కముచేత పరిమళించుచున్న, ఘ్రాణేంద్రియమునకు సుఖకరమైన వాయువు వీచెను. 13

మూ. అన్యే తు హరివీరాణాం యూథాన్నిష్క్రమ్య యూథపాః,
సుగ్రీవేణాభ్యనుజ్ఞాతా లఙ్కాం జగ్ముః పతాకినీమ్. 14

ప్ర. అ. అన్యే=మరికొందరు, యూథపాః తు=సేనానాయకులైతే, హరి వీరాణామ్= వానరవీరులయొక్క, యూథాత్=గుంపునుండి, నిష్క్రమ్య=బైటకు వచ్చి, సుగ్రీవేణ= సుగ్రీవునిచేత, అభ్యనుజ్ఞాతాః=అనుజ్ఞ ఇవ్వబడినవారై, పతాకి నీమ్=పతాకలు గల, లఙ్కామ్=లంకను గూర్చి, జగ్ముః=వెళ్లిరి.

తా. కొందరు వానరులు వానరసైన్యమునుండి బైటకు వచ్చి సుగ్రీవుని అనుజ్ఞతో పతాకలతో శోభించుచున్న లంకకు వెళ్లిరి. 14

మూ. విత్రాసయన్తో విహగాన్ గ్లాపయన్తో మృగద్విపాన్,
కమ్పయన్తశ్చ తాం లఙ్కాం స్వైర్నాదైర్నదతాం వరాః. 15

ప్ర. అ. నదతామ్=ధ్వనిచేయువారిలో, వరాః=శ్రేష్ఠులైన ఆ వానరులు, విహగాన్= పక్షులను, విత్రాసయన్తః=భయపడునట్లు చేయుచు, మృగ ద్విపాన్=మృగములను ఏనుగులను, గ్లాపయన్తః=దీనములగునట్లు చేయుచు, స్వైః=తమ సంబంధమైన, నాదైః=ధ్వనులచేత, తామ్=ఆ, లఙ్కామ్=లంకను, కమ్పయన్తశ్చ=కంపింపచేయుచు (వెళ్లిరి).

తా. ధ్వని చేయువారిలో గొప్పవారైన ఈ వానరులు పక్షులను భయపెట్టుచు, మృగములకు, ఏనుగులకు భయము పుట్టించుచు, తమ ధ్వనులచేత ఆ లంకను కంపింపచేయుచు వెళ్లిరి. 15

మూ. కుర్వన్తస్తే మహావేగా మహీం చరణపీడితామ్,
రజశ్చ సహసైవోర్ధ్వం జగామ చరణోత్థితమ్. 16

ప్ర. అ. మహావేగాః=గొప్పవేగము గల, తే=ఆ వానరులు, మహీమ్=భూమిని, చరణపీడితామ్=పాదములచేత పీడించబడినదానినిగా, కుర్వన్తః=చేయుచు (వెళ్లిరి). చరణోత్థితమ్=పాదములచేత లేచిన, రజశ్చ=పరాగము, సహసైవ=శీఘ్రముగా, ఊర్ధ్వమ్=పైకి, జగామ=వెళ్లెను.

తా. గొప్ప వేగము గల ఆ వానరులు భూమిని తమ పాదములచేత పీడించుచు వెళ్లిరి. వాళ్ల పాదాలచేత పైకి లేచిన పరాగము వెంటనే ఎత్తుగా ఎగిరెను. 16

మూ. ఋక్షాః సింహాశ్చ మహిషా వారణాశ్చ మృగాః ఖగాః,
తేన శబ్దేన విత్రస్తా జగ్ముర్భీతా దిశో దశ. 17

ప్ర. అ. తేన=ఆ, శబ్దేన=శబ్దముచేత, విత్రస్తాః=భయపడిన, ఋక్షాః= భల్లూకములు, సింహాశ్చ=సింహములు, మహిషాః=దున్నపోతులు, వారణాశ్చ= ఏనుగులు, మృగాః=లేళ్లు, ఖగాః=పక్షులు, విత్రస్తాః=ఉలికిపడినవై, భీతాః= భయపడినవై, దశ=పది, దిశః=దిక్కులను గూర్చి, జగ్ముః=వెళ్లినవి.

తా. ఆ శబ్దమునకు ఉలికిపడి భయపడిన ఎలుగుబంట్లు, సింహములు, మహిషములు, ఏనుగులు, మృగములు, పక్షులు పది దిక్కులకు పారిపోయినవి. 17

మూ. శిఖరం తు త్రికూటస్య ప్రాంశు చైకం దివిస్పృశమ్,
సమన్తాత్పుష్పసంఛన్నం మహారజతసంనిభమ్. 18
శతయోజనవిస్తీర్ణం విమలం చారుదర్శనమ్,
శ్లక్ష్ణం శ్రీమన్మహచ్చైవ దుష్ప్రాపం శకునైరపి, 19
మనసాపి దురారోహం కిం పునః కర్మణా జనైః.

ప్ర. అ. సమన్తాత్=అంతటా, పుష్పసంఛన్నమ్=పుష్పములచేత కప్పబడినది, మహారజతసంనిభమ్=బంగారముతో సమానము, శతయోజనవిస్తీర్ణమ్=నూరు యోజనముల విస్తారము కలది, విమలమ్=నిర్మలము, చారుదర్శనమ్=అందమైన దర్శనము గలది, శ్లక్ష్ణమ్=సుందరము, శ్రీమత్=శోభాయుక్తము, మహచ్చైవ=గొప్పది, శకునైరపి=పక్షులచేత గూడ, దుష్ప్రాపమ్=పొందశక్యము కానిది, జనైః=జనులచేత, మనసాపి=మనస్సుచేత కూడ, దురారోహమ్=ఎక్కుటకు శక్యము కానిది, కర్మణా=పనిచేత (నడకచేత), కిం పునః=చెప్పనేల ? అట్టి, ప్రాంశు=ఉన్నతము, దివిస్పృశమ్=ఆకాశమును స్పృశించునది, ఏకమ్=ఒక, త్రికూటస్య శిఖరమ్=త్రికూటపర్వతముయొక్క శిఖరము, ఉన్నది.

ఉన్నది. బంగారము వంటి ఆ శిఖరము నలుప్రక్కల పుష్పవృక్షములచేత కప్పబడి, నూరుయోజనముల విస్తారముతో నిర్మలముగా, చూచుటకు అందముగా ఉన్నది. శోభాయుక్తము, సుందరము అయిన ఈ మహాశిఖరమును పక్షులు కూడ ఎక్కుట చాల కష్టము. జనులు దీనిని మనస్సుచేత కూడ ఎక్కజాలరు. ఇంక నడిచి ఎక్కజాలరని వేరే చెప్పవలెనా ? 18, 19

మూ. నివిష్టా తత్ర శిఖరే లఙ్కా రావణపాలితా, 20
దశయోజనవిస్తీర్ణా వింశద్యోజనమాయతా.

ప్ర. అ. తత్ర=ఆ, శిఖరే=శిఖరమునందు, రావణపాలితా=రావణునిచేత పాలింపబడిన, దశయోజనవిస్తీర్ణా=పది యోజనముల వైశాల్యముగల, వింశద్యోజనమ్=ఇరువది యోజనములు, ఆయతా=దీర్ఘమైన, లఙ్కా=లంక, నివిష్టా=ఏర్పరుపబడి ఉన్నది.

తా. పది యోజనముల విస్తారము, ఇరవై యోజనముల పొడవు గల రావణపాలితమైన లంక ఆ శిఖరముమీద ఉన్నది. 20

మూ. సా పురీ గోపురైరుచ్చైః పాణ్డురామ్బుదసంనిభైః,
కాఞ్చనేన చ శాలేన రాజతేన చ శోభతే. 21

ప్ర. అ. సా=ఆ, పురీ=లంక, ఉచ్చైః=ఉన్నతములైన, పాణ్డురామ్బుదసంనిభైః= తెల్లని మేఘములతో సమానములైన, గోపురైః=గోపురములతోను, కాఞ్చనేన=బంగారమువికారమైన, రాజతేన చ=వెండివికారమైన, శాలేన=ప్రాకారములోను,శోభతే= ప్రకాశించుచున్నది.

తా. ఆ లంక తెల్లని మేఘముల వంటి ఉన్నతములైన గోపురములతోను, బంగారు ప్రాకారములోను, వెండి ప్రాకారములోను శోభించుచుండెను. 21

మూ. ప్రాసాదైశ్చ విమానైశ్చ లఙ్కా పరమభూషితా,
ఘనైరివాతపాపాయే మధ్యమం వైష్ణవం పదమ్. 22

ప్ర. అ. ప్రాసాదైశ్చ=ధనికుల గృహములచేతను, విమానైశ్చ=విమానములచేతను, పరమభూషితా=బాగుగా అలంకరించబడిన, లఙ్కా=లంక, ఆతపాపాయే=వర్షర్తువునందు, ఘనైః=మేఘములతో, మధ్యమమ్=మధ్యమునందున్న, వైష్ణవం పదమ్ ఇవ= విష్ణుస్థానము వలె, త్రివిక్రమావతారములో రెండవపాదన్యాసమును విష్ణువు ఆకాశమునందుంచుటచే మధ్యమవైష్ణవపద మనగా ఆకాశమని అర్థము (ఉండెను).

తా. పెద్ద భవనములచేత, విమానములచేత (అందమైన గృహములచేత)

ఉండెను. 22

మూ. తప్యాం స్తమ్భపహస్రేణ ప్రాపాదః పమలంకృతః,
కైలాపశిఖరాకారో దృశ్యతే ఖమివోల్లిఖవ్. 23
చైత్యః ప రాక్షసేన్ద్రాప్య బభూవ పురభూషణమ్,
బలేవ రక్షపాం విత్యం యః పమగ్రేణ రక్ష్యతే. 24

ప్ర. అ. యస్యామ్=ఏ లంకాపురియందు, యః=ఏది, నిత్యమ్=ఎల్లప్పుడు, రక్షసామ్=రాక్షసులయొక్క, పమగ్రేణ=సంపూర్ణమైన, బలేన=సైన్యముచేత, రక్ష్యతే= రక్షింపబడుచున్నదో, స్తమ్భసహస్రేణ=వెయ్యి స్తంభములచేత, సమలంకృతః=అలంకరించబడిన, కైలాసశిఖరాకారః=కైలాసపర్వతశిఖరముయొక్క ఆకారము వంటి ఆకారము గల, చైత్యః ప్రాసాదః= చైత్యప్రాసాదము, ఖమ్=ఆకాశమును, ఉల్లిఖన్నివ=వ్రాయుచున్నది వలె, దృశ్యతే= చూడబడుచున్నదో, సః=అది, రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, పురభూషణమ్= పట్టణమునకు అలంకారముగా, బభూవ=ఉండెను.

తా. అక్కడ వెయ్యి స్తంభములచేత అలంకరింపబడిన చైత్యప్రాసాదము రావణుని నగరమునకు అలంకారముగా ఉండెను. అది కైలాసశిఖరము వలె ఆకాశమును ఒరయుచుండెను. దానిని నిత్యము పూర్తి రాక్షససేన రక్షించుచుండెను. 23, 24

మూ. మవోజ్ఞాం కాఞ్చవవతీం పర్వతైరుపశోభితామ్,
వావాధాతువిచిత్రైశ్చ ఉద్యావైరుపశోభితామ్. 25
వావావిహగపంఘుష్టాం వావామృగవిషేవితామ్,
వావాకుసుమపంపవ్నాం వావారాక్షపసేవితామ్. 26
తాం పమృద్ధాం పమృద్ధార్థాం లక్ష్మీవాల్లక్ష్మణాగ్రజః,
రావణప్య పురీం రామో దదర్శ పహ వావరైః. 27

ప్ర. అ. లక్ష్మీవాన్=శోభగలవాడు, లక్ష్మణాగ్రజః=లక్ష్మణుని అన్నగారు అయిన, రామః=రాముడు, మనోజ్ఞామ్=మనోహరము, కాఞ్చనవతీమ్=బంగారము కలది, నానాధాతువిచిత్రైః=అనేకవిధములైన ధాతువులతో విచిత్రములైన, పర్వతైః=పర్వతములచేత, ఉపశోభితామ్=ప్రకాశింపచేయబడినది, ఉద్యానైః=ఉద్యానములచేత, ఉపశోభితామ్=ప్రకాశింపచేయబడినది, నానావిహగసంఘుష్టామ్=అనేకవిధములైన పక్షులచేత ధ్వనింపచేయబడినది, నానామృగనిషేవితామ్=అనేకవిధములైన మృగములచేత సేవించబడినది, నానాకుసుమసంపన్నామ్=అనేకవిధములైన పుష్ప

సమృద్ధామ్=ఐశ్వర్యసంపన్నము, సమృద్ధార్థామ్=సమృద్ధమైన ధనము కలదీ అయిన, తామ్=ఆ, రావణస్య పురీమ్=రావణుని పట్టణమైన లంకను, వానరైః సహ=వానరులతో కూడినవాడై, దదర్శ=చూచెను.

తా. మనోహరమైన ఆ లంక బంగారముతో నిండి యుండెను. అనేకవిధములైన ధాతువులతో విచిత్రవర్ణము గల పర్వతములతోను, ఉద్యానవనములతోను ప్రకాశించుచుండెను. అనేకవిధములైన పక్షుల ధ్వనులతో నిండిన ఆ నగరములో అనేకవిధములైన మృగములు నివసించుచుండెను. అనేకవిధములైన పుష్పములతో నిండిన ఆ నగరములో అనేకవిధముల రాక్షసులు నివసించుచుండిరి. ఐశ్వర్యసమృద్ధమై, సమృద్ధమైన ధనము గల ఆ నగరము శోభాసంపన్నుడైన రాముడు వానరులు చూచిరి. 25, 27

మూ. తాం మహాగృహసంబాధాం దృష్ట్వా లక్ష్మణపూర్వజః,
నగరీం త్రిదివప్రఖ్యాం విస్మయం ప్రాప వీర్యవాన్. 28

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన, లక్ష్మణపూర్వజః=రాముడు, మహాగృహసంబాధామ్=గొప్ప గృహములచేత ఇరుకుగా ఉన్న, త్రిదివప్రఖ్యామ్=స్వర్గమువలె ఉన్న, తామ్=ఆ, నగరీమ్=పట్టణమును, దృష్ట్వా=చూచి, విస్మయమ్=ఆశ్చర్యమును, ప్రాప=పొందెను.

తా. పరాక్రమవంతుడైన రాముడు గొప్ప భవనములతో ఇరుకుగా ఉన్న, స్వర్గతుల్యమైన ఆ నగరమును చూచి ఆశ్చర్యము పొందెను. 28

మూ. తాం రత్నపూర్ణాం బహుసంవిధానాం
ప్రాసాదమాలాభిరలంకృతాం చ,
పురీం మహాయన్త్రకవాటముఖ్యాం
దదర్శ రామో మహతా బలేన. 29

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ఏకోనచత్వారింశః సర్గః

ప్ర. అ. మహతా=గొప్ప, బలేన=సైన్యముతో కూడిన, రామః=రాముడు, రత్నపూర్ణామ్=రత్నములతో నిండినది, బహుసంవిధానామ్=అనేకమైన ఏర్పాట్లు గలది, ప్రాసాదమాలాభిః=ప్రాసాదముల పంక్తులచేత, అలంకృతాం చ=అలంకరింపబడినది, మహాయన్త్రకవాటముఖ్యామ్=గొప్ప యంత్రములతో కూడిన శ్రేష్ఠమైన తలుపులు గలది, మహతా=గొప్ప, బలేన=సేనతో కూడినది అయిన, తామ్=ఆ, పురీమ్=పట్టణమును, దదర్శ=చూచెను.

తా. అనేకములైన శ్రేష్ఠవస్తువులతో నిండిన ఆ నగరములో అనేకవిధములైన ఏర్పాటు చేయబడెను. ప్రాసాదముల పంక్తులచే అలంకరింపబడిన ఆ

మహానగరమునందలి తలుపులకు పెద్ద పెద్ద యంత్రములు అమర్చబడి ఉండెను. అంతటా సైన్యము ఆ నగరమును రక్షించుచుండెను. అట్టి లంకానగరమును రాముడు చూచెను. 29

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ముప్పైతొమ్మిదవ సర్గ సమాప్తము.

అథ చత్వారింశః సర్గః

[సుగ్రీవరావణుల మల్లయుద్ధము.]

మూ. తతో రామః సువేలాగ్రం యోజనద్వయమణ్డలమ్,
ఉపారోహత్ససుగ్రీవో హరియూథైః సమన్వితః. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ససుగ్రీవః=సుగ్రీవునితో కూడిన, హరియూథపైః=వానరసేనానాయకులతో, సమన్వితః=కూడిన, రామః=రాముడు, యోజనద్వయమణ్డలమ్=రెండు యోజనముల విస్తారము గల, సువేలాగ్రమ్=సువేలపర్వతాగ్రమును, ఉపారోహత్=ఎక్కెను.

తా. పిమ్మట రాముడు సుగ్రీవునితోను, వానరసేనానాయకులతోను కలిసి వెళ్లి రెండు యోజనముల మండలాకారమైన విశాలప్రదేశము గల సువేలపర్వతమును ఎక్కెను. 1

మూ. స్థిత్వా ముహూర్తం తత్రైవ దిశో దశ విలోకయన్,
త్రికూటశిఖరే రమ్యే నిర్మితాం విశ్వకర్మణా, 2
దదర్శ లఙ్కాం సున్యస్తాం రమ్యకాననశోభితామ్.

ప్ర. అ. ముహూర్తమ్=ముహూర్తకాలము, తత్రైవ=అక్కడనే, స్థిత్వా=ఉండి, దశ=పది, దిశః=దిక్కులను, విలోకయన్=చూచుచు, రమ్యే=రమ్యమైన, త్రికూటశిఖరే=త్రికూటపర్వతముశిఖరముపైన, విశ్వకర్మణా=విశ్వకర్మచేత, నిర్మితామ్=నిర్మింపబడిన, సున్యస్తామ్=బాగుగా ఏర్పరుపబడిన, రమ్యకాననశోభితామ్=సుందరములైన వనములతో శోభించుచున్న, లఙ్కామ్=లంకను, దదర్శ=చూచెను.

తా. రాముడు అక్కడ ముహూర్తకాలము ఉండి పది దిక్కులను చూచుచు, రమ్యమైన త్రికూటపర్వతశిఖరముపైన విశ్వకర్మ మంచి ఏర్పాటులతో నిర్మించిన, అందమైన వనములతో ప్రకాశించుచున్న లంకను చూచెను. 2

మూ. తస్యాం గోపురశృఙ్గస్థం రాక్షసేన్ద్రం దురాసదమ్, 3
శ్వేతచామరపర్యన్తం విజయచ్ఛత్రశోభితమ్,
రక్తచన్దనసంలిప్తం రక్తాభరణభూషితమ్, 4
నీలజీమూతసంకాశం హేమసంఛాదితామ్బరమ్,
ఐరావతవిషాణాగ్రైరుత్కృష్టకిణవక్షసమ్. 5
శశలోహితరాగేణ సంవీతం రక్తవాససా,
సన్ధ్యాతపేన సంఛన్నం మేఘరాశిమివామ్బరే. 6

ప్ర. అ. తస్యామ్=ఆ లంకయందు, గోపురశృఙ్గస్థమ్=గోపురాగ్రమునందు ఉన్నవాడు, దురాసదమ్=ఎదిరింప శక్యము కానివాడు, శ్వేతచామరపర్యన్తమ్=తెల్లని వింజామరలు పార్శ్వములందు గలవాడు, విజయచ్ఛత్రశోభితమ్=విజయసూచకమైన ఛత్రముచేత శోభింపచేయబడినవాడు, రక్తచన్దనసంలిప్తమ్=ఎఱ్ఱని మంచి గంధముచేత పూయబడినవాడు, రక్తాభరణభూషితమ్=ఎఱ్ఱని అలంకారములచే అలంకరింపబడినవాడు, నీలజీమూతసంకాశమ్=నల్లని మేఘముతో సమానుడు, హేమసంఛాదితామ్బరమ్=బంగారముచేత కప్పబడిన వస్త్రము గలవాడు, ఐరావతవిషాణాగ్రైః=ఐరావతముయొక్క దంతముల అగ్రభాగములచేత, ఉత్కృష్టకిణవక్షసమ్=గీయుటచేత గట్టిగా అయిన గాయము వక్షఃస్థలమునందు గలవాడు, శశలోహితరాగేణ=చెవులపిల్లి రక్తము వంటి ఎరుపు గల, రక్తవాససా=ఎఱ్ఱని వస్త్రముచేత, సంవీతమ్=చుట్టబడి ఉన్నవాడు, సంధ్యాతపేన=సంధ్యాకాలమునందలి ఎండచేత, సంఛన్నమ్=కప్పబడిన, అమ్బరే=ఆకాశమునందున్న, మేఘరాశిమ్ ఇవ=మేఘరాశి వలె ఉన్నవాడు అయిన, రాక్షసేన్ద్రమ్=రాక్షసరాజైన రావణుని (చూచెను).

తా. జయింప శక్యము కానివాడైన, రాక్షసరాజు రావణుడు ఆ నగరమునందు గోపురాగ్రమునందు కూర్చొని యుండగా రాము డాతనిని చూచెను. ఆ రావణుని రెండు పార్శ్వములందు తెల్లని వింజామరలు, తలపై విజయచ్ఛత్రము శోభించుచుండెను. నల్లని మేఘము వలె ఉన్న ఆతడు ఎఱ్ఱని చందనము పూసికొని ఎఱ్ఱని అలంకారములు ధరించెను. ఆతని వస్త్రముమీద బంగారు రచనలు ఉండెను. ఐరావతము దంతము దెబ్బలు తగిలి ఆతని వక్షఃస్థలముమీద కాయలు కాచెను. చెవులపిల్లి రక్తము వంటి ఎఱ్ఱని వస్త్రము ధరించి ఉండుటచేత ఆతడు సాయంకాలపు ఎండ వ్యాపించిన మేఘరాశి వలె కనబడుచుండెను. 3 - 6

మూ. పశ్యతాం వానరేన్ద్రాణాం రాఘవస్యాపి పశ్యతః,
దర్శనాద్రాక్షసేన్ద్రస్య సుగ్రీవః సహసోత్థితః. 7

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, దర్శనాత్=చూచుటవలన, వానరేన్ద్రాణామ్=వానరనాయకులు, పశ్యతామ్=చూచుచుండగా, రాఘవస్యాపి=రాముడు కూడ, పశ్యతః=చూచుచుండగా, సహసా=వెంటనే, ఉత్థితః=లేచినాడు.

తా. రావణుణ్ణి చూడగానే సుగ్రీవుడు, వానరనాయకు లందరూ చూచుచుండగా, రాముడు కూడా చూచుచుండగా హటాత్తుగా పైకి లేచెను.

మూ. క్రోధవేగేన సంయుక్తః సత్త్వేన చ బలేన చ,

ప్ర. అ. క్రోధవేగేన=కోపవేగముతోను, సత్త్వేన చ=ధైర్యముతోను, బలేన చ=బలముతోను, సంయుక్తః=కూడిన ఆతడు, అథ=అటుపిమ్మట, అచలాగ్రాత్=పర్వతాగ్రమునుండి, ఉత్థాయ=లేచి, గోపురస్థలే=గోపురము ప్రదేశమునందు, పుప్లువే=ఎగిరెను.

తా. ధైర్యబలసంపన్నుడైన ఆ సుగ్రీవుడు క్రోధావేశముతో పర్వతాగ్రమునుండి పైకి ఎగిరి గోపురమువైపు దుమికెను. 8

మూ. స్థిత్వా ముహూర్తం సంప్రేక్ష్య నిర్భయేనాన్తరాత్మనా,
తృణీకృత్య చ తద్రక్షః సోఽబ్రవీత్పరుషం వచః. 9

ప్ర. అ. సః=ఆతడు, ముహూర్తమ్=క్షణకాలము, స్థిత్వా=నిలచి, సంప్రేక్ష్య=చూచి, నిర్భయేన=భయములేని, అన్తరాత్మనా=మనస్సుతో, తత్=ఆ, రక్షః=రాక్షసుని, తృణీకృత్య=తృణముగా పరిగణించి, పరుషమ్=పరుషమైన, వచః=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. ఆతడు క్షణకాలము నిలచి పరిశీలించి చూచి నిర్భయమైన మనస్సుతో ఆ రాక్షసుణ్ణి గడ్డిపరక వలె చూచుచు పరుషమైన వచనమును పలికెను. 9

మూ. లోకనాథస్య రామస్య సఖా దాసోఽస్మి రాక్షస,
న మయా మోక్ష్యసేఽద్య త్వం పార్థివేన్ద్రస్య తేజసా. 10

ప్ర. అ. రాక్షస=రాక్షసుడా ! లోకనాథస్య=లోకముల నాథుడైన, రామస్య=రామునియొక్క, సఖా=స్నేహితుడను, దాసః=దాసుడను, అస్మి=అయి ఉన్నాను. త్వమ్=నీవు, అద్య=ఇప్పుడు, పార్థివేన్ద్రస్య=రామునియొక్క, తేజసా=తేజస్సుచేత, మయా=నాచేత, న మోక్ష్యసే=విడువబడవు.

తా. రాక్షసుడా ! నేను సమస్తలోకముల ప్రభువైన రాముని మిత్రుడను; ఆతని దాసుడను. ఇప్పుడు ఆ రాముని తేజస్సుచేత నేను నిన్ను విడువను. 10

మూ. ఇత్యుక్త్వా సహసోత్పత్య పుప్లువే తస్య చోపరి,
ఆకృష్య ముకుటం చిత్రం పాతయామాస తద్భువి. 11

ప్ర. అ. ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, సహసా=శీఘ్రముగా, ఉత్పత్య=ఎగిరి, తస్య=వానియొక్క, ఉపరి=పైన, పుప్లువే=దుమికెను. చిత్రమ్=చిత్రమైన, ముకుటమ్=కిరీటమును, ఆకృష్య=లాగి, తత్=దానిని, భువి=నేలమీద, పాతయామాస=పడవేసెను.

గల కిరీటమును లాగి క్రింద పడవేసెను. 11

మూ. సమీక్ష్య తూర్ణమాయాన్తం బభాషే తం నిశాచరః,
సుగ్రీవస్త్వం పరోక్షే మే హీనగ్రీవో భవిష్యసి. 12

ప్ర. అ. నిశాచరః=రావణుడు, తూర్ణమ్=శీఘ్రముగా, ఆయాన్తమ్=వచ్చు చున్న, తమ్=ఆతనిని, సమీక్ష్య=చూచి, బభాషే=పలికెను. త్వమ్=నీవు, మే=నాయొక్క, పరోక్షే=పరోక్షమునందు, సుగ్రీవః=సుగ్రీవుడవు (మంచి కంఠము గలవాడవు). హీనగ్రీవః=పోయిన కంఠము కలవాడవుగా, భవిష్యసి=కాగలవు.

తా. శీఘ్రముగా వచ్చుచున్న ఆ సుగ్రీవుని చూచి రావణు డిట్లు పలికెను. "నీవు నా ఎదుటికి రానంతవరకు సుగ్రీవుడవే కాని ఇప్పుడు హీనగ్రీవుడవు కాగలవు." 12

మూ. ఇత్యుక్త్వోత్థాయ తం క్షిప్రం బాహుభ్యామాక్షిపత్తలే,
కన్దువత్స సముత్థాయ బాహుభ్యామాక్షిపద్ధరిః. 13

ప్ర. అ. ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, ఉత్థాయ=లేచి, బాహుభ్యామ్=బాహు వులతో, తమ్=వానిని, క్షిప్రమ్=శీఘ్రముగా, తలే=నేలమీద, ఆక్షిపత్=పడద్రోసెను. సః=ఆ, హరిః=వానరుడు, కన్దువత్=బంతి వలె, సముత్థాయ=లేచి, బాహు భ్యామ్=బాహువులతో, ఆక్షిపత్=క్రిందికి పడవేసెను.

తా. ఇట్లు పలికి రావణుడు సుగ్రీవుణ్ణి బాహువులతో పట్టి క్రింద పడవేసెను. సుగ్రీవుడు బంతి వలె లేచి చేతులతో రావణుణ్ణి క్రిందికి పడవేసెను. 13

మూ. పరస్పరం స్వేదవిదిగ్ధగాత్రౌ
పరస్పరం శోణితరక్తదేహౌ,
పరస్పరం శ్లిష్టనిరుద్ధచేష్టౌ
పరస్పరం శాల్మలికింశుకావివ. 14

ముష్టిప్రహారైశ్చ తలప్రహారై
రరత్నిఘాతైశ్చ కరాగ్రఘాతైః,
తౌ చక్రతుర్యుద్ధమసహ్యరూపం
మహాబలౌ రాక్షసవానరేన్ద్రౌ. 15

ప్ర. అ. పరస్పరమ్=పరస్పరము, స్వేదవిదిగ్ధగాత్రౌ=చెమటచేత పూయబడిన దేహము కలవారు, పరస్పరమ్=పరస్పరము, శోణితరక్తదేహౌ=రక్త

ఆశ్లేషముచేత నిరోధించబడిన చేష్టలు గలవారు, పరస్పరమ్=పరస్పరము, శాల్మలి కింశుకావివ=పుష్పించిన శాల్మలీ - కింశుక వృక్షముల వలె ఉన్న, మహాబలౌ=గొప్ప బలము గల, తౌ=ఆ, రాక్షసవానరేన్ద్రౌ=రావణసుగ్రీవులు, ముష్టిప్రహారైశ్చ=పిడికిళ్ల దెబ్బలతోను, తలప్రహారైః=అరచేతుల దెబ్బలతోను, అరత్నిఘాతైః చ=అరత్నుల దెబ్బలతోను, కరాగ్రఘాతైః=హస్తాగ్రముల దెబ్బలతోను, అసహ్యరూపమ్=సహింప శక్యముకాని, యుద్ధమ్=యుద్ధమును, చక్రతుః=చేసిరి.

తా. మహాబలవంతులైన ఆ రావణసుగ్రీవు లిద్దరూ పరస్పరము చెమట కారుచున్న దేహములు కలవారై, పరస్పరము రక్తముచేత ఎఱ్ఱనైన దేహములు కలవారై, పరస్పరము గట్టిగా అదిమి పట్టుకొనుటచేత నిరోధింపబడిన చేష్టలు కలవారై, పరస్పరము పుష్పించిన శాల్మలీవృక్షము కింశుకవృక్షమూ వలె ఉన్నవారై, పిడికిళ్ళతోను, అరచేతులతోను, అరత్నులతోను, హస్తాగ్రములతోను కొట్టుకొనుచు సహింప శక్యము కాని యుద్ధము చేసిరి.

వి. 'అరత్ని' అనగా మోచేయి మొదట చిటికిన వ్రేలు ముడవకుండా పట్టిన పిడికిలి చివరివరకు ఉన్న పొడవు అని అర్థము. అది కొలతలకు ఉపయోగించును గాని ఇలా కొట్టుకోవడానికి ఎలా ఉపయోగపడుతుందో తెలియదు. "ప్రకోష్ఠే విస్తృతకరే హస్తః, ముష్ట్యా తు బద్ధయా, సరత్నిః స్యాదరత్నిస్తు నిష్కనిష్ఠేన ముష్టినా" అని అమరుడు. అరచేయి చాపగా మోచేతినుండి నడుమవ్రేలు చివరివరకు ఉన్న పొడవు "హస్తము" మూర. పిడికిలి బిగించగా దాని చివరవరకు ఉన్న పొడవు "రత్ని". పిడికిలి బిగించి చిటికెన వ్రేలు చాపగా ఉన్న పొడవు "అరత్ని" అని దీని అర్థము. ఇంక "ముష్టి" 'తలము' 'అరత్ని' అన్నీ అయిపోయిన తరువాత "కరాగ్రఘాతము" అనగా ఏమో తెలియుటలేదు. అట్లే 'పరస్పర' శబ్దప్రయోగము కూడ సరిగా లేదు. "పరస్పరము కొట్టుకొనుట" ఇత్యాదిప్రయోగము ఉండునుగాని, "పరస్పరము చెమటపట్టుట" అని అనుట ఉండదు. "పరస్పరమ్" అనే ద్వితీయాంతశబ్దము కర్మవాచకముగానే ఉపయోగింపబడుతుంది.

రావణుడు ఆ యా ప్రాకారద్వారములను రక్షించుటకై మంచి ఏర్పాట్లు చేసినట్లు, రాముడు ఆ యా ద్వారములను ముట్టడించుటకై వానరులను నియోగించినట్లు వెనుక చెప్పబడినది. సువేలపర్వతముమీద నుంచి రావణుడు అంత దగ్గరగా సుగ్రీవునకు కనబడుటగాని, అతడు రాజధర్మమును విస్మరించి ఒక్కమారుగా అతనిమీదికి దుమికి యుద్ధము చేయుటగాని, వీరిద్దరూ ఇలా మల్లయుద్ధం చేస్తూండగా రావణుని రక్షకభటులు చూస్తూ ఉండడం గాని ఇవన్నీ అసంభావ్యమైన విషయాలు. సుగ్రీవునికి ఆవేశం కలిగినదో లేదో గాని ఎవరో ఒక బుద్ధిశాలికి రచనావేశం కలిగి ఈ సర్గ ఇక్కడ చేర్చి ఉంటాడు. శ్లోకాల

పనిలేదు. అందుచేతనే ఈ సర్గ ప్రాచ్యపాఠంలో లేదు.

వానరసైనికులు లంకాద్వారములను ఛేదించుకొని లంకలో ప్రవేశించనంపి ఉండగా రామునితో పాటు సువేలపర్వతం ఎక్కిన కొందరు వానరులు సుగ్రీవుని అనుమతితో లంకలో ప్రవేశించి నట్లు వెనుకటి సర్గలో చెప్పినది కూడ అసంగతమే. 15

మూ. కృత్వా నియుద్ధం భృశముగ్రవేగౌ
కాలం చిరం గోపురవేదిమధ్యే,
ఉత్క్షిప్య చోత్క్షిప్య వినమ్య దేహౌ
పాదక్రమాద్గోపురవేదిలగ్నౌ. 16

ప్ర. అ. భృశమ్=మిక్కిలి, ఉగ్రవేగౌ=ఉగ్రమైన వేగము గల వాళ్లిద్దరూ, చిరం కాలమ్=చిరకాలము, గోపురవేదిమధ్యే=గోపురము వేది మధ్యయందు, నియుద్ధమ్=బాహుయుద్ధమును, కృత్వా=చేసి, దేహౌ=దేహములను, ఉత్క్షిప్య ఉత్క్షిప్య=ఎత్తి ఎత్తి, వినమ్య=వంచి, పాదక్రమాత్=పాదముల క్రమమువలన, గోపురవేదిలగ్నౌ=గోపురము వేదియందు నిలచిరి.

తా. చాల తీవ్రమైన వేగము గల ఆ రావణసుగ్రీవులు గోపురము వేది మధ్యయందు చాల సేపు బాహుయుద్ధము చేసి శరీరములను ఎత్తి ఎత్తి వంచి, పాదక్రమముచేత (క్రమముగా నడచుకొనుచు) గోపురవేదియందు నిలచిరి. 16

మూ. అన్యోన్యమాపీడ్య విలగ్నదేహౌ
తౌ పేతతుః సాలనిఖాతమధ్యే,
ఉత్పేతతుర్భూమితలం స్పృశన్తౌ
స్థిత్వా ముహూర్తం త్వభినిఃశ్వసన్తౌ. 17

ప్ర. అ. తౌ=వాళ్ళిద్దరూ, అన్యోన్యమ్=పరస్పరమును, ఆపీడ్య=పీడించి, విలగ్నదేహౌ=దగ్గరగా కలిసిన దేహములు కలవారై, సాలనిఖాతమధ్యే=ప్రాకారమునకు పరిఖకు మధ్యయందు, నిపేతతుః=పడిరి. ముహూర్తమ్=ముహూర్తకాలము, అభినిఃశ్వసన్తౌ=నిట్టూర్చుచు, స్థిత్వా=ఉండి, స్పృశన్తౌ=స్పృశించుచున్నవారై, భూమి తలమ్=భూమిని గూర్చి, ఉత్పేతతుః=ఎగిరిరి.

తా. వాళ్ళు ఒకరి నొకరు గట్టిగా అదిమి పట్టి, దగ్గరగా ఉన్న దేహములు కలవారై ప్రాకారమునకు, పరిఖకు మధ్యయందు పడిరి. ముహూర్తకాలము నిట్టూర్చుచు నిలబడి, మళ్ళీ ఒకరినొకరు పట్టుకొని నేలమీదికి పైకి దుమికిరి.

మూ. ఆలిఙ్గ్య చాలిఙ్గ్య చ బాహుయోక్త్రైః
సంయోజయామాసతురాహవే తౌ,

సంరమ్భశిక్షాబలసంప్రయుక్తౌ
సుచేరతుః సంప్రతి యుద్ధమార్గే. 18

ప్ర. అ. తౌ=వాళ్లిద్దరూ, బాహుయోక్త్రైః=బాహువు లను త్రాళ్లతో, ఆలిఙ్గ్య చ ఆలిఙ్గ్య చ=కౌగలించుకొని, ఆహవే=యుద్ధమునందు, సంయోజయామాసతుః=దగ్గరగా చేర్చిరి. సంరమ్భశిక్షాబలసంప్రయుక్తౌ=తొందరతోను, అభ్యాసముతోను, బలముతోను కూడినవారై, సంప్రతి=ఇప్పుడు, యుద్ధమార్గే=యుద్ధమునందు, సుచేరతుః=బాగుగా సంచరించిరి.

తా. వాళ్లిద్దరూ యుద్ధమునందు కౌగలించుకొని బాహుపాశములతో ఒకరి నొకరు కట్టివేసిరి. తొందరతోను, అభ్యాసమువలన ఏర్పడిన నేర్పుతోను, బలముతోను కూడిన వాళ్లిద్దరూ అప్పుడు యుద్ధమార్గమునందు సంచరించిరి. 18

మూ. శార్దూలసింహావివ జాతదంష్ట్రౌ
గజేన్ద్రపోతావివ సంప్రయుక్తౌ,
సంహత్య సంవేద్య చ తౌ కరాభ్యాం
తౌ పేతతుర్వై యుగపద్ధరాయామ్.

ప్ర. అ. తౌ=వాళ్లద్దరూ, జాతదంష్ట్రౌ=పుట్టిన కోరలు గల, శార్దూలసింహావివ=పెద్దపులీ సింహమూ వలె, సంప్రయుక్తౌ=కలిసిన, గజేన్ద్రపోతావివ=ఏనుగు పిల్లలవలె, కరాభ్యామ్=హస్తములచేత, సంహత్య=కలిసి, సంవేద్య చ=బలము తెలిసికొని, యుగపత్=ఒక్కమారుగా, ధరాయామ్=నేలమీద, పేతతుః వై=పడిరి.

తా. కోరలు వచ్చిన పెద్దపులీ, సింహమూ వలె, కలిసిన ఏనుగుపిల్లలవలె, వాళ్లు కలిసి చేతులతో ఒండొరుల బలమును తెలిసికొని, ఒక్కమారుగా నేలమీద పడిరి. 19

మూ. ఉద్యమ్య చాన్యోన్యమధిక్షిపన్తౌ
సంచక్రమాతే బహు యుద్ధమార్గే,
వ్యాయామశిక్షాబలసంప్రయుక్తౌ
క్లమం న తౌ జగ్మతురాశు వీరౌ. 20

ప్ర. అ. అన్యోన్యమ్=పరస్పరము, ఉద్యమ్య=ఎత్తి, అధిక్షిపన్తౌ=క్రిందికి పడవేయుచు, యుద్ధమార్గే=యుద్ధమార్గమునందు, బహు=అధికముగా, సంచక్రమాతే=నడచిరి. వ్యాయామశిక్షాబలసంప్రయుక్తౌ=వ్యాయామమువల్ల శిక్షవల్ల కలిగిన బలముతో కూడిన, తౌ=ఆ, వీరౌ=వీరులు, ఆశు=శీఘ్రముగా, క్లమమ్=అలసటను, న జగ్మతుః=పొందలేదు.

తా. వాళ్లు ఒకరి నొకరు పైకెత్తి క్రింద పడవేయుచు యుద్ధమార్గమునందు అనేకవిధముల సంచరించిరి. వ్యాయామమువలన, అభ్యాసమువలన కలిగిన బలము గల ఆ వీరులిద్దరూ వెంటనే అలసటను పొందలేదు. 20

మూ. బాహూత్తమైర్వారణవారణాభై
ర్నివారయన్తౌ వరవారణాభౌ,
చిరేణ కాలేవ భృశం ప్రయుద్ధౌ
సంచేరతుర్మణ్డలమార్గమాశు. 21

ప్ర. అ. వరవారణాభౌ=ఉత్తమములైన ఏనుగుల వంటి కాంతి గల వారిద్దరూ, వారణవారణాభైః=ఏనుగు తొండములవంటి కాంతిగల, బాహూత్తమైః=శ్రేష్ఠములైన బాహువులచేత, నివారయన్తౌ=నివారించుచు, చిరేణ కాలేన=చాలకాలముచేత, భృశమ్=మిక్కిలి, ప్రయుద్ధౌ=యుద్ధము చేయుచున్నవారై, ఆశు=శీఘ్రముగా, మణ్డలమార్గమ్=మండలములరీతిని, సంచేరతుః=సంచరించిరి.

తా. ఉత్తమములైన ఏనుగుల వలె ఉన్న వాళ్లిద్దరూ, ఏనుగ తొండములవంటి ఉత్తమములైన బాహువులతో ఒకరి నొకరు నివారించుచు, చాలసేపు యుద్ధము చేసి శీఘ్రముగా గుండ్రముగా తిరిగిరి. 21

మూ. తౌ పరస్పర మాసాద్య యత్తావన్యోన్యసూదనే,
మార్జారావివ భక్ష్యార్థేఽవతస్థాతే ముహుర్ముహుః. 22

ప్ర. అ. అన్యోన్యసూదనే=పరస్పరమును నశింపచేయుటయందు, యత్తౌ=ప్రయత్నము చేయుచున్న, తౌ=వారిద్దరూ, పరస్పరమ్=పరస్పరమును, ఆసాద్య=చేరి, భక్ష్యార్థే=భక్ష్యముకొరకు, మార్జారావివ=రెండు పిల్లుల వలె, ముహుర్ముహుః=మాటిమాటికి, అవతస్థాతే=నిలచిరి.

తా. ఒకరి నొకరు చంపుటకు ప్రయత్నించుచున్న వాళ్లిద్దరూ ఒక భక్ష్యముకొరకు పోట్లాడుచున్న పిల్లులవలె మాటిమాటికి ఒకరి నొకరు ఆక్రమించుచుండిరి. 22

మణ్డలాని విచిత్రాణి స్థానాని వివిధాని చ,
గోమూత్రకాణి చిత్రాణి గతప్రత్యాగతాని చ. 23
తిరశ్చీనగతాన్యేవ తథా వక్రగతాని చ,
పరిమోక్షం ప్రహారాణాం వర్జనం పరిధావనమ్. 24

పరావృత్తమపావృత్తమపద్రుతమవప్లుతమ్. 25

ఉపన్యస్తమపన్యస్తం యుద్ధమార్గవిశారదౌ,
తౌ విచేరతురవ్యోవ్యం వానరేన్ద్రశ్చ రావణః. 26

ప్ర. అ. యుద్ధమార్గవిశారదౌ=యుద్ధమార్గమునందు నేర్పు గల, తౌ=ఆ, వానరేన్ద్రశ్చ=సుగ్రీవుడు, రావణః=రావణుడు, విచిత్రాణి=విచిత్రములైన, మణ్డలాని=కొన్ని విధములైన తిరుగుటలను, వివిధాని=అనేకవిధములైన, స్థానాని=వ్యాఘ్రసింహాదుల వలె నిలబడుటలను, చిత్రాణి=చిత్రములైన, గోమూత్రకాణి=గోమూత్రకములను (ఎద్దు నడచుచు మూత్రము విడచినచో అది నేలపై వంకరటింకరగా ఎట్లు పడునో అట్లు సంచారములను), గతప్రత్యాగతాని చ=దూరముగ వెళ్లుటలను తిరిగి వచ్చుటలను, తిరశ్చీనగతాన్యేవ=అడ్డముగా తిరుగుటలను, తథా=మరియు, వక్రగతాని చ=వంకరగా నడచుటలను, ప్రహారాణామ్=దెబ్బల యొక్క, పరిమోక్షమ్=తప్పించుకొనుటను, వర్జనమ్=ఎదురుదెబ్బ కొట్టి దెబ్బను పరిహరించుటను, పరిధావనమ్=చుట్టూ పరుగెత్తుటను, అభిద్రవణమ్=ఎదురుగా పరిగెత్తుటను, ఆప్లావమ్=ఎగురుటను, సవిగ్రహమ్=విరోధముతో కూడునట్లుగా, అవస్థానమ్=నిలచుటను, పరావృత్తమ్=ముఖము వెనుకకు త్రిప్పి వెళ్ళుటను, అపావృత్తమ్=ముఖము తిప్పకుండగానే వెనుకకు కొన్ని అడుగులు వేయుటను, అపద్రుతమ్=పట్టుకొనుటకై శరీరము వంచి నడచుటను, అవప్లుతమ్=తన్నుటకై తలవంచి గంతు వేయుటను, ఉపన్యస్తమ్=ఎదుటివాని చేయి పట్టుకొనుటకై తన చేయి చాపుటను, అపన్యస్తమ్=ఎదుటివానికి దొరకకుండా తన బాహువులు వెనుకకు తీసికొనుటను, విచేరతుః=సంచరించిరి.

తా. యుద్ధమార్గమునందు నేర్పు గల ఆ రావణసుగ్రీవులు మల్లయుద్ధములో మల్లులు తిరుగు అనేక మండలములు తిరుగుచు, అనేకవిధములైన స్థితులను చేయుచు విచిత్రములైన గోమూత్రికలను, చిత్రములైన గతప్రత్యాగతములను, తిర్యగ్గమన-వక్రగమనములను, ప్రహారముల పరిమోక్షమును, వర్జనమును, పరిధావనమును, అభిద్రవణమును, ఆప్లావమును, అవస్థానమును, పరావృత్త - అపావృత్త - అపద్రుత - అవప్లుతములను, ఉపన్యస్త - అపన్యస్తములను చరించిరి. 23-26

మూ. ఏతస్మిన్నన్తరే రక్షో మాయాబలమథాత్మనః,
ఆరబ్ధుముపసంపేదే జ్ఞాత్వా తం వానరాధిపః. 27

ఉత్పపాత తదాకాశం జితకాశీ జితక్లమః,
రావణః స్థిత ఏవాత్ర హరిరాజేన వఞ్చితః. 28

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ఏతస్మిన్=ఈ, అవసరే=యుద్ధసమయమును

నందు, రక్షః=రాక్షసుడు, ఆత్మనః=తనయొక్క, మాయాబలమ్=మాయాబలమును, ఆరబ్ధుమ్=ఆరంభించుటకు, ఉపసంపేదే=నిశ్చయించెను. వానరాధిపః=సుగ్రీవుడు, తమ్=దానిని, జ్ఞాత్వా=తెలిసికొని, జితకాశీ=జయముచేత ప్రకాశించుచున్నవాడై, జితక్లమః=జయించబడిన అలసట కలవాడై, తదా=అప్పుడు, ఆకాశమ్=ఆకాశమును గూర్చి, ఉత్పపాత=ఎగిరెను. హరిరాజేన=సుగ్రీవునిచేత, వఞ్చితః=వంచింపబడిన వాడై, రావణః=రావణుడు, అత్రైవ= ఇక్కడనే, స్థితః=ఉండిపోయినాడు.

తా. ఇంతలో రావణుడు తన మాయాబలమును చూపుటకు ప్రారంభించెను. సుగ్రీవుడు ఆ విషయము కనిపెట్టి జయముతో ప్రకాశించుచు, ఏ మాత్రము అలసట లేనివాడై ఆకాశముమీదికి ఎగిరిపోయెను. రావణుడు ఈ విధముగ సుగ్రీవునిచేత మోసగింపబడి అక్కడనే ఉండిపోయెను. 27, 28

మూ. అథ హరివరనాథః ప్రాప్తసంగ్రామకీర్తి
ర్నిశిచరపతిమాజౌ యోజయిత్వా శ్రమేణ,
గగనమతివిశాలం లఙ్ఘయిత్వార్కసూను
ర్హరిగణబలమధ్యే రామపార్శ్వం జగామ. 29

ప్ర. అ. అథ=అటుపిమ్మట, హరివరనాథః=వానరరాజైన, అర్కసూనుః=సూర్యపుత్రుడు, ప్రాప్తసంగ్రామకీర్తిః=పొందబడిన యుద్ధమునందు కీర్తిగలవాడై, ఆజౌ=యుద్ధమునందు, నిశిచరపతిమ్=రావణుని, శ్రమేణ=శ్రమతో, యోజయిత్వా=చేర్చి, అతివిశాలమ్=చాల విశాలమైన, గగనమ్=ఆకాశమును, లఙ్ఘయిత్వా=లంఘించి, హరిగణబలమధ్యే=వానరసమూహముల సేనామధ్యమునందు, రామపార్శ్వమ్=రాముని పార్శ్వమును గూర్చి, జగామ=వెళ్లెను.

తా. పిమ్మట వానరప్రభువైన సుగ్రీవుడు యుద్ధములో కీర్తి పొంది, రావణునకు యుద్ధమునందు శ్రమ కలిగించి, అతివిశాలమైన ఆకాశమును దాటి వానరసేనామధ్యమునందున్న రాముని పార్శ్వము చేరెను. 29

మూ. స ఇతి సవితృసూనుస్తత్ర తత్కర్మ కృత్వా
పవనగతిరనీకం ప్రావిశత్సంప్రహృష్టః,
రఘువరనృపసూనోర్వర్ధయన్ యుద్ధహర్షం
తరుమృగగణముఖ్యైః పూజ్యమానో హరీన్ద్రః. 30

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే చత్వారింశః సర్గః.

ప్ర. అ. సవితృసూనుః=సూర్యపుత్రుడైన, సః=ఆ సుగ్రీవుడు, తత్ర=అక్కడ, తత్ కర్మ=ఆ పని, కృత్వా=చేసి, రఘువరనృపసూనోః=రఘువంశము

హర్షమును, వర్ధయన్=వృద్ధిపొందించుచు, తరుమృగగణముఖ్యైః=వానరగణముల నాయకులచేత, పూజ్యమానః=పూజింపబడుచు, సంప్రహృష్టః=సంతోషించినవాడై, పవనగతిః=వాయుగమనము గలవాడై, అనీకమ్=సైన్యమును, ప్రావిశత్=ప్రవేశించెను.

తా. సూర్యపుత్రుడైన ఆ సుగ్రీవుడు అక్కడ ఆ విధముగా చేసి, రాముని యుద్ధోత్సాహమును వృద్ధి పొందించుచు, సంతోషించుచు, వానరనాయకులచే పూజింపబడుచు, వాయువేగముతో సైన్యములోనికి వచ్చి చేరెను. 30

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నలుబదవ సర్గ సమాప్తము.

అథ ఏకచత్వారింశః సర్గః

[ఇట్టి దుస్సాహసము చేయగూడదని రాముడు సుగ్రీవునకు చెప్పి, లంక నాలుగు ద్వారములవద్ద వానరులను నియమించి, అంగదుని రావణునివద్దకు దూతగా పంపుట; అంగదుడు రావణుని సభలో తన పరాక్రమము చూపుట; వానరులు ఆక్రమించుటచే రాక్షసులు భయము చెందుట.]

మూ. అథ తస్మిన్నిమిత్తాని దృష్ట్వా లక్ష్మణపూర్వజః,
సుగ్రీవం సంపరిష్వజ్య రామో వచనమబ్రవీత్. 1

ప్ర. అ. అథ=అటుపిమ్మట, లక్ష్మణపూర్వజః=లక్ష్మణుని అన్నగారైన, రామః= రాముడు, తస్మిన్=దానియందు, నిమిత్తాని=శకునములను, దృష్ట్వా=చూచి, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, సంపరిష్వజ్య=కౌగలించుకొని, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట రాముడు ఆ ప్రదేశమునందు కనబడుచున్న శకునములను చూచి, సుగ్రీవుణ్ణి కౌగలించుకొని ఇట్లు పలికెను.

మూ. అసంమన్త్ర్య మయా సార్ధం తదిదం సాహసం కృతమ్,
ఏవం సాహసయుక్తాని న కుర్వన్తి జనేశ్వరాః. 2

ప్ర. అ. మయా సార్ధమ్=నాతో కూడ, అసంమన్త్ర్య=ఆలోచించకుండగా, తత్=అట్టి, ఇదమ్=ఈ, సాహసమ్=సాహసము, కృతమ్=చేయబడినది. జనేశ్వరాః=రాజులు, ఏవమ్=ఈ విధముగా, సాహసయుక్తాని=సాహసముతో కూడిన పనులను, న కుర్వన్తి=చేయరు.

తా. నీవు నాతో ఆలోచించకుండగా ఇట్టి సాహసము చేసినావు ! ప్రభువులైనవాళ్లు ఇట్టి సాహసకృత్యములు చేయరు.

మూ. సంశయే స్థాప్య మాం చేదం బలం చేమం విభీషణమ్,
కష్టం కృతమిదం వీర సాహసం సాహసప్రియ. 3

ప్ర. అ. సాహసప్రియ=ప్రియమైన సాహసము గల, వీర=వీరుడా ! మాం చ=నన్ను, ఇదమ్=ఈ, బలం చ=సైన్యమును, ఇమమ్=ఈ, విభీషణం చ=విభీషణుని, సంశయే= సంశయమునందు, స్థాప్య=ఉంచి, కష్టమ్=కష్టమైన, ఇదమ్=ఈ, సాహసమ్=సాహసము, కృతమ్=చేయబడినది.

తా. సాహసప్రియుడైన ఓ ! వీరుడా ! నీవు ఇట్టి కష్టమైన సాహసకృత్యము చేసి నన్ను, ఈ సైన్యమును, ఈ విభీషణునీ కూడ సంశయస్థితిలో ఉంచినావు. 3

మూ. ఇదానీం మా కృథా వీర ఏవంవిధమరిందమ,
త్వయి కించిత్సమాపన్నే కిం కార్యం సీతయా మమ. 4
భరతేన మహాబాహో లక్ష్మణేన యవీయసా,
శత్రుఘ్నేన చ శత్రుఘ్న స్వశరీరేణ వా పునః. 5

ప్ర. అ. అరిందమ=శత్రువినాశకుడా ! వీర=వీరుడా ! ఇదానీమ్=ఇప్పుడు, ఏవంవిధమ్=ఇట్టి పనిని, మా కృథాః=చేయకుము. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! శత్రుఘ్న=శత్రువులను సంహరించువాడా ! త్వయి=నీవు, కించిత్=కొంచెము, సమాపన్నే=ఆపద చెందినవాడ వగుచుండగా, మమ=నాకు, సీతయా=సీతతోను, భరతేన= భరతునితోను, యవీయసా=చిన్నవాడైన, లక్ష్మణేన=లక్ష్మణునితోను, శత్రుఘ్నేన= శత్రుఘ్నునితోను, స్వశరీరేణ వా పునః=నా శరీరముతోను, కిం కార్యమ్=ఏమి ప్రయోజనము ?

తా. శత్రువినాశకుడవైన ఓ ! వీరుడా ! ఇటుపైన ఇట్టి కార్యము ఎన్నడూ చేయకుము. నీకు ఏ మాత్రము ఆపద కలిగినా నాకు సీతతో కాని, భరతునితో గాని, తమ్ముడైన లక్ష్మణునితో గాని, శత్రుఘ్నునితో గాని, నా శరీరముతో గాని ఏమి ప్రయోజనము ? 4, 5

మూ. త్వయి చానాగతే పూర్వమితి మే నిశ్చితా మతిః,
జానతశ్చాపి తే వీర్యం మహేన్ద్రవరుణోపమ. 6
హత్వాహం రావణం యుద్ధే సపుత్రబలవాహనమ్,
అభిషిచ్య చ లఙ్కాయాం విభీషణ మథాపి చ, 7
భరతే రాజ్యమారోప్య త్యక్ష్యే దేహం మహాబల.

ప్ర. అ. మహేన్ద్రవరుణోపమ=మహేంద్రునితోను వరుణునితోను సమానుడా ! మహాబల=గొప్ప బలము కలవాడా ! త్వయి=నీవు, అనాగతే=రానివాడగుచుండగా, తే=నీయొక్క, వీర్యమ్=బలమును, జానతశ్చాపి=ఎరిగిఉన్నవాడ నైనను, మే=నాయొక్క, మతిః= బుద్ధి, పూర్వమ్=పూర్వము, నిశ్చితా=నిశ్చితమైనది. అహమ్=నేను, యుద్ధే= యుద్ధమునందు, సపుత్రబలవాహనమ్=పుత్రులతోను, సైన్యముతోను, వాహనములతోను కూడిన, రావణమ్=రావణుని, హత్వా=చంపి, విభీషణమ్=విభీషణుని, లఙ్కాయామ్=లంకయందు, అభిషిచ్య=అభిషేకించి, అథాపి చ=మరియు, భరతే=భరతునియందు, రాజ్యమ్=రాజ్యమును, ఆరోప్య=ఉంచి, దేహమ్=దేహమును, త్యక్ష్యే=విడువగలను.

తా. మహేంద్రునితోను, వరుణునితోను సమానుడవైన ఓ ! మహాబలశా

వాహనములను యుద్ధమునందు సంహరించి, విభీషణుణ్ణి లంకలో అభిషిక్తుని చేసి, పిదప భరతునకు రాజ్యము ఇచ్చివేసి ప్రాణత్యాగము చేయుదము" అని, నీ పరాక్రమము తెలిసినవాడనే అయినను, నేను నిశ్చయించుకొంటిని. 6 7

మూ. తమేవంవాదినం రామం సుగ్రీవః ప్రత్యభాషత. 8
తవ భార్యాపహర్తారం దృష్ట్వా రాఘవ రావణమ్,
మర్షయామి కథం వీర జానన్విక్రమమాత్మనః. 9

ప్ర. అ. ఏవంవాదినమ్=ఇట్లు పలుకుచున్న, తమ్=ఆ, రామమ్=రాముణ్ణి గూర్చి, సుగ్రీవః=సుగ్రీవుడు, ప్రత్యభాషత=తిరిగి పలికెను. వీర=వీరుడా ! రాఘవ=రామా ! తవ=నీయొక్క, భార్యాపహర్తారమ్=భార్యను అపహరించిన, రావణమ్=రావణుని, దృష్ట్వా=చూచి, ఆత్మనః=తనయొక్క, బలమ్=బలమును, జానన్=ఎరిగిన నేను, కథమ్=ఎట్లు, మర్షయామి=సహింతును ?

తా. రాముని మాటలు విని సుగ్రీవు డిట్లు ప్రత్యుత్తర మిచ్చెను- "వీరుడవైన రామా ! నీ భార్యను అపహరించిన రావణుడు నా కంటబడిన తరువాత, నా కున్న బలము తెలిసిన నేను, ఎట్లు ఊరకుండగలను ?"

మూ. ఇత్యేవంవాదినం వీరమభినన్ద్య చ రాఘవః,
లక్ష్మణం లక్ష్మిసంపన్నమిదం వచనమబ్రవీత్. 10

ప్ర. అ. రాఘవః=రాముడు, ఇత్యేవంవాదినమ్=ఇట్లు పలుకుచున్న, వీరమ్=వీరుడైన సుగ్రీవుణ్ణి, అభినన్ద్య=అభినందించి, లక్ష్మిసంపన్నమ్=శోభతో కూడిన, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. రాము డిట్లు పలుకుచున్న ఆ సుగ్రీవుణ్ణి అభినందించి, శోభాసంపన్నుడైన లక్ష్మణునితో ఇట్లు పలికెను. 10

వి. సుగ్రీవుడు రావణునితో హటాత్తుగా మల్లయుద్ధము చేసినట్లు వర్ణించిన వెనుకటి సర్గ ప్రక్షిప్తము; ప్రాచ్యప్రతిలో లేదు అని చూచి ఉన్నాము. ఈ పది శ్లోకాలు కూడ ప్రక్షిప్తములే.

మూ. పరిగృహ్యోదకం శీతం వనాని ఫలవన్తి చ,
బలౌఘం సంవిభజ్యేమం వ్యూహ్య తిష్ఠామ లక్ష్మణ. 11

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా ! శీతమ్=చల్లని, ఉదకమ్=ఉదకమును, ఫలవన్తి= ఫలములు గల, వనాని చ=వనములను, పరిగృహ్య=గ్రహించి, ఇమమ్=ఈ, బలౌఘమ్=సేనాసముదాయమును, సంవిభజ్య=విభజించి, వ్యూహ్య=వ్యూహము

తా. లక్ష్మణా ! చల్లని నీరు, ఫలములతో నిండిన వనము ఉన్న చోటు చూచుకొని, ఈ సైన్యమును వ్యూహములుగా ఏర్పరచి నిలచెదము. 11

మూ. లోకక్షయకరం భీమం భయం పశ్యామ్యుపస్థితమ్,
నిబర్హణం ప్రవీరాణామృక్షవానరరక్షసామ్. 12

ప్ర. అ. లోకక్షయకరమ్=లోకముల క్షయమును చేసేది, భీమమ్=భయంకరము, ప్రవీరాణామ్=వీరులైన, ఋక్షవానరరక్షసామ్=భల్లూకములకు, వానరులకు, రాక్షసులకు, నిబర్హణమ్=నాశకరము అయిన, భయమ్=భయమును, ఉపస్థితమ్=వచ్చినదానినిగా, పశ్యామి=చూచుచున్నాను.

తా. లోకక్షయమునకు హేతువు, వీరులైన భల్లూకములు, వానరులు, రాక్షసులు నశించేటట్లు చేసేది అయిన భయంకరమైన భయనిమిత్తము వచ్చినట్లు చూచుచున్నాను. 12

మూ. వాతా హి పరుషం వాన్తి కమ్పతే చ వసున్ధరా,
పర్వతాగ్రాణి వేపన్తే వదన్తి ధరణీధరాః. 13

ప్ర. అ. వాతాః=వాయువులు, పరుషమ్=పరుషముగా, వాన్తి=వీచుచున్నవి. వసున్ధరా చ=భూమి కూడ, కమ్పతే=వణకుచున్నది. పర్వతాగ్రాణి=పర్వతాగ్రములు, వేపన్తే=కదలుచున్నవి. ధరణీధరాః=పర్వతములు, నదన్తి=ధ్వనిచేయుచున్నవి.

తా. గాలులు తీవ్రముగా వీచుచున్నవి. భూమి అదురుచున్నది. పర్వతశిఖరములు కదలిపోవుచున్నవి. పర్వతములు ధ్వని చేయుచున్నవి. 13

మూ. మేఘాః క్రవ్యాదసంకాశాః పరుషాః పరుషస్వరాః,
క్రూరాః క్రూరం ప్రవర్షన్తి మిశ్రం శోణితబిన్దుభిః. 14

ప్ర. అ. క్రవ్యాదసంకాశాః=మాంసమును తిను మృగములతో సమానములు, పరుషాః=పరుషములు, పరుషస్వనాః=పరుషమైన ధ్వని గలవి, క్రూరాః= క్రూరములు అయిన, మేఘాః=మేఘములు, క్రూరమ్=భయంకరముగా, శోణితబిన్దుభిః= రక్తబిందువులతో, మిశ్రమ్=కలిసిన జలమును, ప్రవర్షన్తి=వర్షించుచున్నవి.

తా. క్రూరమృగముల వలె భయంకరములై పరుషముగా ధ్వనిచేయుచున్న క్రూరములైన మేఘములు, భయము కలుగునట్లుగా, రక్తబిందువులతో కూడిన జలమును వర్షించుచున్నవి. 14

మూ. రక్తచన్దనసంకాశా సన్ధ్యా పరమదారుణా,
జ్వలచ్చ నిపతత్యేతదాదిత్యాదగ్నిమణ్డలమ్. 15

సన్ధ్యా=సంధ్య, పరమదారుణా=చాల భయంకరమైనది. ఆదిత్యాత్=సూర్యునినుండి, జ్వలత్=మండుచున్న, ఏతత్=ఈ, అగ్నిమణ్డలమ్=అగ్నిమండలము, నిపతతి=పడుచున్నది.

తా. ఎఱ్ఱని చందనమువంటి రంగుతో సంధ్య చాల భయంకరముగా ఉన్నది. సూర్యునినుండి ఒక అగ్నిమండలము మండుచూ క్రింద పడుచున్నది.

మూ. ఆదిత్యమభివాశ్యన్తి జనయన్తో మహద్భయమ్,
దీనా దీనస్వరాః క్రూరా అప్రశస్తా మృగద్విజాః. 16

ప్ర. అ. దీనాః=దీనములు, దీనస్వరాః=దీనమైన స్వరము గలవి, క్రూరాః=క్రూరములు, అప్రశస్తాః=ప్రశస్తములు కానివి అయిన, మృగద్విజాః=మృగములు, పక్షులు, మహత్=గొప్ప, భయమ్=భయమును, జనయన్తః=పుట్టించుచు, ఆదిత్యమ్= సూర్యుణ్ణి, అభివాశ్యన్తి=అభిముఖముగా అరచుచున్నవి.

తా. క్రూరములు అమంగళకరములు అయిన మృగములు, పక్షులు దీనములై, దీనమైన స్వరముతో సూర్యునకు ఎదురుగా నిలచి అరచుచు గొప్ప భయమును పుట్టించుచున్నవి. 16

మూ. రజన్యామప్రశస్తశ్చ సంతాపయతి చన్ద్రమాః,
కృష్ణరక్తాంశుపర్యన్తో యథా లోకస్య సంక్షయే. 17

ప్ర. అ. లోకస్య=లోకముయొక్క, సంక్షయే యథా=క్షయకాలమునందు వలె, కృష్ణరక్తాంశుపర్యన్తః=నల్లని ఎఱ్ఱని కిరణములు అంతములందు గల, అప్రశస్తః= ప్రశస్తుడు కాని, చన్ద్రమాః=చంద్రుడు, రజన్యామ్=రాత్రియందు, సంతాపయతి=సంతాపమును కలిగించుచున్నాడు.

తా. ప్రళయకాలమునందు వలె పర్యంతభాగములందు నల్లగాను ఎఱ్ఱగాను ఉన్న కిరణములు గలిగి అప్రశస్తుడుగా ఉన్న చంద్రుడు రాత్రులయందు సంతాపమును (మనస్సుకు భయమును) కలిగించుచున్నాడు. 17

మూ. హ్రస్వో రూక్షోఽప్రశస్తశ్చ పరివేషః సులోహితః,
ఆదిత్యమణ్డలే నీలం లక్ష్మ లక్ష్మణ దృశ్యతే. 18

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా ! ఆదిత్యమణ్డలే=సూర్యమండలమునందు, హ్రస్వః=చిన్నది, రూక్షః=భయంకరము, అప్రశస్తః=అప్రశస్తము, సులోహితః=బాగా ఎఱ్ఱనిది అయిన, పరివేషః=పరివేషము (చుట్టూ ఏర్పడిన వలయము), నీలమ్=నీలమైన, లక్ష్మ=గుర్తు, లక్ష్యతే=చూడబడుచున్నది.

భయంకరము, చాల ఎఱ్ఱనిది, అప్రశస్తము అయిన పరివేషము కనబడుచున్నది.

మూ. దృశ్యన్తే న యథావచ్చ నక్షత్రాణ్యాభివర్తతే,
యుగాన్తమివ లోకస్య పశ్య లక్ష్మణ శంసతి. 19

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా ! నక్షత్రాణి=నక్షత్రములు, యథావత్=ఉండవలసినట్లు, న దృశ్యన్తే=చూడబడుటలేదు. లోకస్య=లోకముయొక్క, యుగాన్తమ్=ప్రళయమును, శంసతీవ=చెప్పుచున్నట్లున్నది. అభివర్తతే=(దుశ్శకున జాలము) వచ్చుచున్నది , పశ్య= చూడుము.

తా. లక్ష్మణా ! నక్షత్రములు పూర్వము ఉన్న విధముగా కనబడుటలేదు. ఈ విధముగ కనబడుచున్న దుశ్శకునసముదాయము లోకమునకు ప్రళయము రానున్నట్లు చెప్పుచున్నదా అన్నట్లు ఉన్నది. చూడుము. 19

మూ. కాకాః శ్యేనాస్తథా గృధ్రా నీచైః పరిపతన్తి చ,
శివాశ్చాప్రశుభా వాచః ప్రవదన్తి మహాస్వనాః. 20

ప్ర. అ. కాకాః=కాకులు, శ్యేనాః=డేగలు, తథా=మరియు, గృధ్రాః=గ్రద్దలు, నీచైః=క్రిందుగా, పరిపతన్తి చ=ఎగురుచున్నవి. మహాస్వనాః=గొప్ప ధ్వని గల, శివాశ్చ=నక్కలు కూడ, అశుభాః=అమంగళకరమైన, వాచః=వాక్కులను (ధ్వనులను), ప్రవదన్తి=పలుకుచున్నవి (కూయుచున్నవి).

తా. కాకులు, డేగలు, గ్రద్దలు క్రింది భాగమునందు ఎగురుచున్నవి. గొప్ప ధ్వని గల నక్కలు కూడ అమంగళకరమైన కూతలు కూయుచున్నవి. 20

మూ. శైలైః శూలైశ్చ ఖడ్గైశ్చ విముక్తైః కపిరాక్షసైః,
భవిష్యత్యావృతా భూమిర్మాంసశోణితకర్దమా. 21

ప్ర. అ. కపిరాక్షసైః=వానరులచేతను, రాక్షసులచేతను, విముక్తైః=విడువబడిన, శైలైః=పర్వతములచేత, శూలైశ్చ=శూలములచేత, ఖడ్గైశ్చ=ఖడ్గములచేత, భూమిః=భూమి, ఆవృతా=ఆవరింపబడినదై, మాంసశోణితకర్దమా=మాంసము యొక్క రక్తముయొక్క బురదకలదిగా, భవిష్యతి=కాగలదు.

తా. వానరులు, రాక్షసులు ప్రయోగించిన పర్వత - శూల - ఖడ్గములచేత కప్పబడిన భూమి మాంసము రక్తము అను బురదతో నిండగలదు. 21

మూ. క్షిప్రమద్య దురాధర్షాం పురీం రావణపాలితామ్,
అభియామ జవేనైవ సర్వతో హరిభిర్వృతాః. 22

ప్ర. అ. హరిభిః=వానరులతో, వృతాః=కూడినవారమై, అద్య= ఇప్పుడు,

ణునిచేత పాలింపబడిన, పురీమ్=పట్టణమును గూర్చి, సర్వతః=అన్ని వైపులనుండీ జవేనైవ=వేగముతో, అభియామ=ఎదురుగా వెళ్లెదము.

తా. మన మిప్పుడు వెంటనే వానరులతో కూడి ఎదిరింప శక్యము కాని, రావణరక్షితమైన లంకానగరమును వేగముగా అన్ని వైపులనుండీ ముట్టడించెదము. 22

మూ. ఇత్యేవం తు వదన్వీరో లక్ష్మణం లక్ష్మణాగ్రజః,
తస్మాదవాతరచ్ఛీఘ్రం పర్వతాగ్రాన్మహాబలః. 23

ప్ర. అ. వీరః=వీరుడు, మహాబలః=గొప్ప బలము గలవాడు అయిన, లక్ష్మణాగ్రజః=రాముడు, ఇత్యేవమ్=ఇట్లు, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, వదన్=పలుకుచు, తస్మాత్=ఆ, పర్వతాగ్రాత్=పర్వతాగ్రమునుండి, శీఘ్రమ్=శీఘ్రముగా, అవాతరత్=దిగెను.

తా. మహాబలశాలి, వీరుడు అయిన రాముడు లక్ష్మణునితో ఇట్లు పలుకుచు ఆ పర్వతాగ్రమునుండి శీఘ్రముగా దిగెను. 23

మూ. అవతీర్య తు ధర్మాత్మా తస్మాచ్ఛైలాత్స రాఘవః,
పరైః పరమదుర్ధర్షం దదర్శ బలమాత్మనః. 24

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడైన, సః రాఘవః=ఆ రాముడు, తస్మాత్ శైలాత్=ఆ పర్వతమునుండి, అవతీర్య=దిగి, పరైః=శత్రువులచేత, పరమదుర్ధర్షమ్=మిక్కిలి ఎదిరింప శక్యము కాని, ఆత్మనః బలమ్=తన సైన్యమును, దదర్శ=చూచెను.

తా. ధర్మాత్ముడైన రాముడు ఆ పర్వతమునుండి దిగి, శత్రువులచేత ఎదిరింప శక్యము కాని తన సైన్యమును చూచెను. 24

మూ. సంనహ్య తు ససుగ్రీవః కపిరాజబలం మహత్,
కాలజ్ఞో రాఘవః కాలే సంయుగాయాభ్యచోదయత్. 25

ప్ర. అ. ససుగ్రీవః=సుగ్రీవునితో కూడిన, కాలజ్ఞః=కాలము నెరిగిన, రాఘవః= రాముడు, మహత్=గొప్పదైన, కపిరాజబలమ్=సుగ్రీవుని సైన్యమును, సంనహ్య=సిద్ధముగా ఉండునట్లు చేసి, కాలే=తగు సమయమునందు, సంయుగాయ=యుద్ధముకొరకు, అభ్యచోదయత్=ప్రేరేపించెను.

తా. ఏ సమయమునందు ఏమి చేయవలెనో తెలిసిన సుగ్రీవసహితుడైన రాముడు విశాలమైన ఆ వానరసైన్యమును సిద్ధముగా ఉండునట్లు చేసి, తగు

మూ. తతః కాలే మహాబాహుర్బలేన మహతా వృతః,
ప్రస్థితః పురతో ధన్వీ లఙ్కామభిముఖః పురీమ్. 26

ప్ర. అ. తతః=అటు పిమ్మట, మహాబాహుః=గొప్ప బాహువులు గల రాముడు, మహతా=గొప్పదైన, బలేన=సైన్యముతో, వృతః=కూడినవాడై, పురతః=ముందు, ధన్వీ=ధనుర్ధరుడై, కాలే=తగు సమయమునందు, లఙ్కాం పురీం=లంకానగరమును, అభిముఖః=అభిముఖుడై, ప్రస్థితః=ప్రయాణమాయెను.

తా. పిమ్మట మహాబాహువైన రాముడు పెద్ద సైన్యముతో కూడి, తగిన ముహూర్తమునందు ధనుర్ధరుడై ముందు నడచుచు లంకాపురమువైపు బయలుదేరెను. 26

మూ. తం విభీషణసుగ్రీవౌ హనుమాఞ్జామ్బవాన్నలః,
ఋక్షరాజస్తథా నీలో లక్ష్మణశ్చాన్వయుస్తదా. 27

ప్ర. అ. తదా=అప్పుడు, విభీషణసుగ్రీవౌ=విభీషణసుగ్రీవులు, హనుమాన్=హనుమంతుడు, ఋక్షరాజః=భల్లూకముల రాజైన, జామ్బవాన్=జాంబవంతుడు, నలః=నలుడు, తథా=మరియు, నీలః=నీలుడు, లక్ష్మణశ్చ=లక్ష్మణుడు, తమ్=ఆ రాముణ్ణి అన్వయుః= అనుసరించి వెళ్లిరి.

తా. అపుడు విభీషణసుగ్రీవులు, హనుమంతుడు, జాంబవంతుడు, నలుడు, నీలుడు, లక్ష్మణుడు శ్రీరాముని వెంట వెళ్లిరి. 27

మూ. తతః పశ్చాత్సుమహతీ పృతనర్క్షవనౌకసామ్,
ప్రచ్ఛాద్య మహతీం భూమిమనుయాతి స్మ రాఘవమ్. 28

ప్ర. అ. తతః=అటు పిమ్మట, ఋక్షవనౌకసామ్=భల్లూకములయొక్క వానరులయొక్క, మహతీ=గొప్పదైన, పృతనా=సేన, మహతీమ్=విశాలమైన, భూమిమ్=భూమిని, ప్రచ్ఛాద్య=కప్పి, పశ్చాత్=వాళ్ల వెనుక, రాఘవమ్=రాముణ్ణి, అనుయాతి స్మ= అనుసరించి వెళ్లెను.

తా. పిమ్మట, వాళ్ల వెనుకనే గొప్పదైన వానరభల్లూకసేన విశాలమైన భూమిని కప్పివేయుచు రాముణ్ణి అనుసరించి వెళ్ళెను. 28

మూ. శైలశృఙ్గాణి శతశః ప్రవృద్ధాంశ్చ మహీరుహాన్,
జగృహుః కుఞ్జరప్రఖ్యా వానరాః పరవారణాః. 29

ప్ర. అ. పరవారణాః=శత్రువులను జయించు, కుఞ్జరప్రఖ్యాః=ఏనుగులతో సమానులైన, వానరాః=వానరులు, శైలశృఙ్గాణి=పర్వతశిఖరములను,
ప్రవృద్ధాన్=బాగా పెరిగిన, శతశః=వందలకొలది, మహీరుహాన్=వృక్షములను

జగృహుః=గ్రహించిరి.

తా. శత్రువినాశకులు, ఏనుగులతో సమానులు అయిన వానరులు పర్వతశిఖరములను, వందలకొలది మహావృక్షములను గ్రహించి వెళ్లిరి. 29

మూ. తౌ త్వదీర్ఘేణ కాలేన భ్రాతరౌ రామలక్ష్మణౌ,
రావణస్య పురీం లఙ్కామాసేదతురరిందమౌ. 30

ప్ర. అ. అరిందమౌ=శత్రుసంహారకులైన, భ్రాతరౌ=సోదరులైన, తౌ రామలక్ష్మణౌ= ఆ రామలక్ష్మణులు, అదీర్ఘేణ=దీర్ఘము కాని, కాలేన=కాలముచేత, రావణస్య=రావణునియొక్క, పురీమ్=పట్టణమైన, లఙ్కామ్=లంకను, ఆసేదతుః=సమీపించిరి.

తా. శత్రుసంహారకులు, సోదరులు అయిన ఆ రామలక్ష్మణులు స్వల్పకాలములోనే రావణపాలితమైన ఆ లంకానగరమును సమీపించిరి. 30

మూ. పతాకామాలినీం రమ్యాముద్యానవనశోభితామ్,
చిత్రవప్రాం సుదుష్ప్రాపాముచ్చైఃప్రాకారతోరణామ్. 31
తాం సురైరపి దుర్ధర్షాం రామవాక్యప్రచోదితాః,
యథానిదేశం సంపీడ్య న్యవిశన్త వనౌకసః. 32

ప్ర. అ. రామవాక్యప్రచోదితాః=రాముని మాటలచేత ప్రేరేపింపబడిన, వనౌకసః=వానరులు, పతాకామాలినీమ్=పతాకల పంక్తులు కలది, రమ్యామ్=సుందరమూ, ఉద్యానవనశోభితామ్=ఉద్యానవనములచేత శోభింపచేయబడినది, చిత్రవప్రామ్=చిత్రమైన ప్రాకారము కలది, సుదుష్ప్రాపామ్= పొందుటకు చాల కష్టమూ, ఉచ్చైః ప్రాకారతోరణామ్=ఉన్నతమైన ప్రాకారము ముఖద్వారములు కలది, సురైరపి=దేవతలచేత కూడ, దుర్ధర్షామ్=ఎదిరింప శక్యము కానిది అయిన, తామ్=ఆ లంకను, యథానిదేశమ్=ఆజ్ఞానుసారముగా, సంపీడ్య=పీడించి, న్యవిశన్త=నిలచి ఉండిరి.

తా. పతాకల పంక్తులతో కూడిన ఆ లంకానగరము ఉద్యానవనములతో ప్రకాశించుచుండెను. దాని ప్రాకారము చిత్రముగాను ఉన్నతముగాను ఉండెను. ముఖద్వారములు చాల ఎత్తుగా ఉండెను. రామునిచేత ప్రేరేపింపబడిన ఆ వానరులు దేవతలచేత ఎదిరింప శక్యము కాని సుందరమైన లంకను రామాజ్ఞప్రకారము పీడించుచు దాని చుట్టూ ముట్టడించుటకు సిద్ధముగా

మూ. లఙ్కాయాస్తూత్తరం ద్వారం శైలశృఙ్గమివోన్నతమ్,
రామః సహానుజో ధన్వీ జుగోప చ రురోధ చ. 33

ప్ర. అ. సహానుజః=తమ్మునితో కూడిన, రామః=రాముడు, ధన్వీ=ధనుర్ధరుడై, లఙ్కాయాః=లంకయొక్క, శైలశృఙ్గమివ=పర్వతశిఖరమువలె, ఉన్నతమ్=ఎత్తైన, ఉత్తరద్వారమ్=ఉత్తరద్వారమును, జుగోప=రక్షించెను, రురోధ చ=నిరోధించెను.

తా. లక్ష్మణసహితుడైన రాముడు ధనస్సు ధరించి, పర్వతశిఖరము వలె ఎత్తైన లంకానగరోత్తరద్వారమును రక్షించుచు లోనివాళ్లెవరూ బైటకు రాకుండునట్లు నిరోధించెను. 33

మూ. లఙ్కాముపవివిష్టస్తు రామో దశరథాత్మజః,
లక్ష్మణానుచరో వీరః పురీం రావణపాలితామ్. 34
ఉత్తరద్వార మాసాద్య యత్ర తిష్ఠతి రావణః,
నాన్యో రామాద్ధి తద్ద్వారం సమర్థః పరిరక్షితుమ్. 35
రావణాధిష్ఠితం భీమం వరుణేనేవ సాగరమ్,
సాయుధై రాక్షసైర్భీమైరభిగుప్తం సమన్తతః. 36
లఘూనాం త్రాసజననం పాతాలమివ దానవైః.

ప్ర. అ. దశరథాత్మజః=దశరథపుత్రుడు, లక్ష్మణానుచరః=లక్ష్మణుడు అనుచరుడుగా కలవాడు, వీరః=వీరుడు అయిన, రామః=రాముడు, రావణః=రావణుడు, యత్ర=ఎక్కడ, తిష్ఠతి=ఉన్నాడో, అట్టి, ఉత్తరద్వారమ్=ఉత్తరద్వారమును, ఆసాద్య=పొంది, రావణపాలితామ్=రావణునిచేత పాలింపబడిన, లఙ్కాం పురీమ్=లంకాపురిని, ఉపనివిష్టః= సమీపించి నిలచినాడు. రావణాధిష్ఠితమ్=రావణునిచేత అధిష్ఠింపబడినది, వరుణేన=వరుణునిచేత అధిష్ఠింపబడిన, సాగరమ్ ఇవ=సముద్రము వలె, భీమమ్=భయంకరము, సాయుధైః= ఆయుధములతో కూడిన, భీమైః=భయంకరులైన, రాక్షసైః=రాక్షసులచేత, సమన్తతః=అంతటా, అభిగుప్తమ్=రక్షింపబడినది, దానవైః=దానవులచేత, పాతాలమివ=పాతాళము వలె, లఘూనామ్=సామాన్యజనులకు, త్రాసజననమ్=భయము కలిగించేది అయిన, తత్ ద్వారమ్=ఆ ద్వారమును, పరిరక్షితుమ్=రక్షించుటకు, రామాత్= రాముని కంటె, అన్యః=ఇతరుడు, న సమర్థః హి=సమర్థుడు కాదు కదా ?

తా. దశరథపుత్రుడైన వీరుడైన రాముడు లక్ష్మణసమేతుడై రావణునిచే రక్షింపబదుచున్న లంక చేరి, దేని దగ్గర రావణుడు ఉండెనో అట్టి ఉత్తరద్వారము దగ్గర నిలచెను. రావణునిచేత అధిష్ఠింపబడిన ఆ ద్వారము వరుణుడు అధిష్ఠించి ఉన్న సాగరము వలె చాల భయంకరమైనది. ఆయుధములు

ధరించిన భయంకరులైన రాక్షసులు దానిని అన్నివైపులనుండీ రక్షించుచుండిరి. దానవులతో కూడిన పాతాళము వలె ఆ ద్వారము సామాన్యులకు భయము కలిగించును. అట్టి ఆ ద్వారమును రక్షించుటకు (ముట్టడించుటకు) రాముడు తప్ప మరెవ్వరూ సమర్థులు కాదు కదా ? 34-36

మూ. విన్యస్తాని చ యోధానాం బహూని వివిధాని చ,
దదర్శాయుధజాలాని తథైవ కవచాని చ. 37

ప్ర. అ. యోధానామ్=యోధులయొక్క, విన్యస్తాని=అక్కడ ఉంచబడిన, బహూని=అనేకమైన, వివిధాని చ=అనేకవిధములైన, ఆయుధజాలాని=ఆయుధముల సముదాయములను, తథైవ=మరియు, కవచాని చ=కవచములను, దదర్శ=చూచెను.

తా. అక్కడ ఉన్న యోధులకు చెందిన అనేకవిధములైన ఎన్నో ఆయుధములను, కవచములను చూచెను. 37

మూ. పూర్వం తు ద్వారమాసాద్య నీలో హరిచమూపతిః,
అతిష్ఠత్సహ మైన్దేన ద్వివిదేన చ వీర్యవాన్. 38

ప్ర. అ. హరిచమూపతిః=వానరసేనానాయకుడు, వీర్యవాన్=పరాక్రమవంతుడు అయిన, నీలః=నీలుడు, మైన్దేన సహ=మైందునితోను, ద్వివిదేన చ సహ=ద్వివిదునితోను, పూర్వం ద్వారమ్=తూర్పు ద్వారమును, ఆసాద్య=పొంది, అతిష్ఠత్=నిలచెను.

తా. వానరసేనాధిపతి, పరాక్రమవంతుడు అయిన నీలుడు మైందునితోను, ద్వివిదునితోను కలిసి తూర్పు ద్వారము వద్ద నిలచెను. 38

మూ. అఙ్గదో దక్షిణద్వారం జగ్రాహ సుమహాబలః,
ఋషభేణ గవాక్షేణ గజేన గవయేన చ. 39

ప్ర. అ. సుమహాబలః=చాల గొప్ప బలము గల, అఙ్గదః=అంగదుడు, ఋషభేణ=ఋషభునితోను, గవాక్షేణ=గవాక్షునితోను, గజేన=గజునితోను, గవయేన చ=గవయునితోను, దక్షిణద్వారమ్=దక్షిణద్వారమును, జగ్రాహ=గ్రహించెను.

తా. చాల గొప్ప బలము గల అంగదుడు ఋషభ - గవాక్ష - గజ - గవయులతో కలిసి దక్షిణద్వారము వద్ద నిలచెను. 39

మూ. హనుమాన్ పశ్చిమద్వారం రరక్ష బలవాన్ కపిః,
ప్రజఙ్ఘతరసాభ్యాం చ వీరైరన్యైశ్చ సంగతః. 40

మంతుడు, ప్రజఙ్ఘతరసాభ్యాం చ=ప్రజంఘునితోను తరసునితోను, అన్యైః=ఇతరులైన, వీరైశ్చ= వీరులతోను, సంగతః=కూడినవాడై, పశ్చిమద్వారమ్=పశ్చిమద్వారమును, రరక్ష=రక్షించెను.

తా. బలశాలియైన హనుమంతుడు ప్రజంఘతరసులతోను, ఇతరులైన వీరులతోను కూడినవాడై పశ్చిమద్వారమును రక్షించెను. 40

మూ. మధ్యమే చ స్వయం గుల్మే సుగ్రీవః సమతిష్ఠత,
సహ సర్వైర్హరిశ్రేష్ఠైః సుపర్ణపవనోపమైః. 41

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, సర్వైః=సమస్తమైన, సుపర్ణపవనోపమైః= గరుత్మంతునితోను వాయువుతోను సమానులైన, హరిశ్రేష్ఠైః=వానరశ్రేష్ఠులతో కూడ, స్వయమ్= స్వయముగా, మధ్యమే=మధ్యమమైన, గుల్మే=గుల్మమునందు, సమతిష్ఠత=నిలచెను.

తా. సుగ్రీవుడు గరుత్మంతునితోను, వాయువుతోను సమానులైన సమస్తవానరశ్రేష్ఠులతో కూడి స్వయముగా మధ్యమగుల్మమునందు (సేనామధ్యమునందు) నిలచెను. 41

మూ. వానరాణాం తు షట్త్రింశత్కోట్యః ప్రఖ్యాతయూథపాః, 42
నిపీడ్యోపనివిష్టాశ్చ సుగ్రీవో యత్ర వానరః.

ప్ర. అ. ప్రఖ్యాతయూథపాః=ప్రసిద్ధసేనానాయకులైన, వానరాణామ్=వానరులయొక్క, షట్త్రింశత్కోట్యః=ముప్పై ఆరు కోట్లు, వానరః=వానరుడైన, సుగ్రీవః=సుగ్రీవుడు, యత్ర=ఎక్కడ ఉన్నాడో అక్కడ, నిపీడ్య=రాక్షసులను పీడించి, (రాక్షసులను ఎదిరించుటకై) ఉపనివిష్టాః=చేరి ఉండిరి.

తా. సుగ్రీవుడు ఉన్న చోటనే ప్రసిద్ధసేనానాయకులైన ముప్పదియారుకోట్లమంది వానరులు రాక్షసులను ఎదిరించుటకై నిలిచి ఉండిరి. 42

మూ. శాసనేన తు రామస్య లక్ష్మణః సవిభీషణః, 43
ద్వారే ద్వారే హరీణాం తు కోటిం కోటిం న్యవేశయత్.

ప్ర. అ. సవిభీషణః=విభీషణునితో కూడిన, లక్ష్మణః=లక్ష్మణుడు, రామస్య= రామునియొక్క, శాసనేన=శాసనముచేత, ద్వారే ద్వారే=ప్రతిద్వారమునందు, హరీణామ్=వానరులయొక్క, కోటిం కోటిమ్=ఒక్కొక్క కోటిని, న్యవేశయత్=నిలిపెను.

తా. లక్ష్మణవిభీషణులు రాముని ఆజ్ఞ ప్రకారము ప్రతిద్వారమువద్ద ఒక్కొక్క కోటి వానరులను నిలిపిరి. 43

మూ. సశ్చిమేన తు రామస్య సుషేణః సహజామ్బవాన్, 44
అదూరాన్మధ్యమే గుల్మే తస్థౌ బహుబలానుగః.

ప్ర. అ. సుషేణః=సుషేణుడు, సహజామ్బవాన్=జాంబవంతునితో కూడినవాడై, బహుబలానుగః=అధికమైన సైన్యము అనుసరించుచున్నదిగా కల వాడై, రామస్య=రామునకు, పశ్చిమేన=పశ్చిమముగా, అదూరాత్=సమీపమునందు, మధ్యమే గుల్మే= మధ్యమగుల్మమునందు, తస్థౌ=నిలచెను.

తా. సుషేణుడు, జాంబవంతుడు, అధికమైన సైన్యముతో మధ్యమగుల్మమునందు, రామునకు పశ్చిమముగా, సమీపమునందు నిలచిరి.

మూ. తే తు వానరశార్దూలాః శార్దూలా ఇవ దంష్ట్రిణః, 45
గృహీత్వా ద్రుమశైలాగ్రాన్ హృష్టా యుద్ధాయ తస్థిరే.

ప్ర. అ. శార్దూలాః ఇవ=పెద్దపులుల వలె, దంష్ట్రిణః=కోరలు గల, తే=ఆ, వానరశార్దూలాః=వానరశ్రేష్ఠులు, హృష్టాః=సంతోషించినవారై, ద్రుమశైలాగ్రాన్= వృక్షములను, పర్వత శిఖరములను, గృహీత్వా=గ్రహించి, యుద్ధాయ=యుద్ధము కొరకు, తస్థిరే=నిలచిరి.

తా. పెద్దపులులవలె కోరలు గల ఆ వానరశ్రేష్ఠులు వృక్షములను, పర్వతశిఖరములను గ్రహించి, ఉత్సాహముతో యుద్ధమునకై బయలుదేరిరి. 45

మూ. సర్వే వికృతలాఙ్గూలాః సర్వే దంష్ట్రానఖాయుధాః, 46
సర్వే వికృతచిత్రాఙ్గాః సర్వే చ వికృతాననాః.

ప్ర. అ. సర్వే=అందరూ, వికృతలాఙ్గూలాః=వికృతమైన (పైకి ఎత్తబడిన) తోకలు కలవారు. సర్వే=అందరు, దంష్ట్రానఖాయుధాః=కోరలు, గోళ్లు ఆయుధములుగా కలవారు. సర్వే= అందరు, వికృతచిత్రాఙ్గాః=కోపముచేత వికారముగా నున్న విచిత్రమైన శరీరములు కలవారు. సర్వే చ=అందరు, వికృతాననాః=వికృతమైన ముఖములు గలవారు.

తా. కోరలు, గోళ్లు ఆయుధములుగా ఉపయోగించు ఆ వానరులందరు తోకలను పైకి ఎత్తి ఉండిరి. కోపోద్రేకముచేత వాళ్ల ముఖములు, శరీరము వికారముచెంది విచిత్రముగా ఉండెను. 46

మూ. దశనాగబలాః కేచిత్కేచిద్దశగుణోత్తరాః, 47
కేచిన్నాగసహస్రస్య బభూవుస్తుల్యవిక్రమాః.

ప్ర. అ. కేచిత్=కొందరు, దశనాగబలాః=పది ఏనుగుల బలము గలవారు.

కేచిత్=కొందరు, నాగసహస్రస్య=వేయి ఏనుగులకు, తుల్యవిక్రమాః=తుల్యమైన పరాక్రమము గలవారుగా, బభూవుః=ఉండిరి.

తా. ఆ వానరులలో కొందరు పది ఏనుగుల బలము గలవారు, కొందరు నూరు ఏనుగుల బలము గలవారు, కొందరు వేయి ఏనుగుల బలము గలవారు ఉండిరి. 47

మూ. సన్తి చౌఘబలాః కేచిత్కేచిద్దశగుణోత్తరాః, 48
అప్రమేయబలాశ్చాన్యే తత్రాసన్ హరియూథపాః.

ప్ర. అ. కేచిత్=కొందరు, ఓఘబలాః=ఓఘము ఏనుగుల బలము గలవారు, కేచిత్= కొందరు, దశగుణోత్తరాః= పదిఓఘముల ఏనుగుల బలము గలవారు, సన్తి=ఉన్నారు. తత్ర=అక్కడ, అన్యే=మరికొందరు, హరియూథపాః=వానరసేనానాయకులు, అప్రమేయబలాశ్చ=ఇంత అని చెప్ప శక్యము కాని బలము కలవారు, ఆసన్=ఉండిరి. (ఓఘము అను సంఖ్య 28వ సర్గలో చెప్పబడినది).

తా. కొందరు ఓఘసంఖ్యలో ఉన్న ఏనుగుల బలము గలవారు. కొందరు పది ఓఘముల ఏనుగుల బలము గలవారు. కొందరు వానరనాయకుల బలము ఇంత అని చెప్ప శక్యము కాదు. 48

మూ. అద్భుతశ్చ విచిత్రశ్చ తేషామాసీత్సమాగమః, 49
తత్ర వానరసైన్యానాం శలభానామివోద్గమః.

ప్ర. అ. తత్ర=అక్కడ, శలభానామ్=మిడతలయొక్క, ఉద్గమః ఇవ=ఎగురుట వలె, తేషామ్=ఆ, వానరసైన్యానామ్=వానరసైన్యములయొక్క, సమాగమః=సమాగమమూ, అద్భుతశ్చ=ఆశ్చర్యకరముగాను, విచిత్రశ్చ=విచిత్రముగాను, ఆసీత్=ఉండెను.

తా. అక్కడ గుమిగూడిన వానరసైన్యములు మిడతలదండు వలె ఆశ్చర్యకరముగాను, విచిత్రముగాను ఉండెను. 49

మూ. ప్రతిపూర్ణ మివాకాశం సంపూర్ణేవ చ మేదినీ, 50
లఙ్కాముపనివిష్టైశ్చ సంపతద్భిశ్చ వానరైః.

ప్ర. అ. లఙ్కామ్=లంకను, ఉపనివిష్టైః=చేరిన, వానరైః=వానరులచేతను, సంపతద్భిశ్చ=చేరుచున్న వానరులచేతను, ఆకాశమ్=ఆకాశము, ప్రతిపూర్ణమివ= నిండిపోయినట్లుండెను. మేదినీ చ=భూమి కూడ, సంపూర్ణేవ=నిండిపోయినట్లుం డెను.

తా. కొందరు వానరులు లంక చేరిరి. కొందరు చేరుచుండిరి. అట్టి వానరులతో భూమ్యాకాశములు పూర్తిగా నిండిపోయినట్లుండెను. 50

మూ. శతం శతసహస్రాణాం పృథగృక్షవనౌకసామ్, 51
లఙ్కాద్వారాణ్యుపాజగ్మురన్యే యోద్ధుం సమన్తతః.

ప్ర. అ. ఋక్షవనౌకసామ్=భల్లూకములయొక్క, వానరులయొక్క, శతసహస్రాణామ్ =లక్షలయొక్క, శతమ్=శతము, పృథక్=వేరు వేరుగను, అన్యే=ఇతరులు, సమన్తతః =అంతటా, లఙ్కాద్వారాణి =లంకాద్వారములను, యోద్ధుమ్ =యుద్ధము చేయుటకు, ఉపాజగ్ముః=చేరిరి.

తా. కోటి భల్లూకములు, కోటి మంది వానరులు, వేరు వేరుగను, మరికొందరు వానరులును, యుద్ధము చేయుటకై అన్ని వైపులనుండి లంకానగరద్వారములను చేరిరి. 51

మూ. ఆవృతః స గిరిః సర్వైస్తైః సమన్తాత్ ప్లవఙ్గమైః, 52
అయుతానాం సహస్రం చ పురీం తామభ్యవర్తత.

ప్ర. అ. సః గిరిః= ఆ పర్వతము, సమన్తాత్ =అంతటను, తైః =ఆ, ప్లవఙ్గమైః =వానరులచేత, ఆవృతః =కప్పబడినది. అయుతానామ్ =అయుతములయొక్క, సహస్రమ్=సహస్రము, తామ్=ఆ, పురీమ్=పట్టణమును, అభ్యవర్తత=సమీపించెను.

తా. ఆ పర్వతము అన్ని ప్రాంతములందూ వానరులచేత కప్పబడి ఉండెను. వెయ్యి అయుతముల వానరులు ఆ పట్టణము చుట్టూ చేరిరి. 52

మూ. వానరైర్బలవద్భిశ్చ బభూవ ద్రుమపాణిభిః, 53
సర్వతః సంవృతా లఙ్కా దుష్ప్రవేశాపి వాయునా.

ప్ర. అ. ద్రుమపాణిభిః=వృక్షములు హస్తములయందు గల, బలవద్భిః=బలవంతులైన, వానరైః=వానరులచేత, సర్వతః=అన్ని వైపులా, సంవృతా=చుట్టబడిన, లఙ్కా=లంక, వాయునాపి=వాయువుచేత కూడ, దుష్ప్రవేశా=ప్రవేశింప శక్యము కానిది, బభూవ=ఆయెను.

తా. వృక్షములు ధరించిన బలవంతులైన వానరులచేత అన్ని వైపులా చుట్టుముట్టబడిన ఆ లంకలోనికి గాలి కూడ ప్రవేశించుటకు శక్యము కాకుండ ఉండెను. 53

మూ. రాక్షసా విస్మయం జగ్ముః సహసాభివిపీడితాః, 54

ప్ర. అ. మేఘసంకాశైః=మేఘములతో సమానులు, శక్రతుల్యపరాక్రమైః=దేవేంద్రునితో సమానమైన పరాక్రమము గలవారు అయిన, వానరైః=వానరులచేత, సహసా=హటాత్తుగా, అభినిపీడితాః=ముట్టడించబడిన, రాక్షసాః=రాక్షసులు, విస్మయమ్=ఆశ్చర్యమును, జగ్ముః=పొందిరి.

తా. దేవేంద్రునితో సమానమైన పరాక్రమము గల మేఘముల వలె ఉన్న వానరులు హటాత్తుగా వచ్చి లంకను ముట్టడించగానే రాక్షసు లందరు ఆశ్చర్యపడిరి. 54

మూ. మహాన్ శబ్దోఽభవత్తత్ర బలౌఘస్యాభివర్తతః, 55
సాగరస్యేవ భిన్నస్య యథా స్యాత్ సలిలస్వనః.

ప్ర. అ. తత్ర=అక్కడ, భిన్నస్య=భేదింపబడిన, సాగరస్యేవ=సముద్రమువలె, బలౌఘస్య=సేనాసముదాయము, అభివర్తతః=సమీపించుచుండగా, సలిలస్వనః=ఉదకధ్వని, యథా=ఎట్లు, స్యాత్=అగునో అట్లు, మహాన్=గొప్పదైన, శబ్దః=శబ్దము, అభవత్=ఆయెను.

తా. ఒడ్డు బద్దలు కొట్టి (తెంచుకొని) వచ్చుచున్న సముద్రము వలె అక్కడ వానరసైన్యము వచ్చి చేరుచుండగా, సముద్ర జలధ్వనివంటి గొప్ప ధ్వని కలిగెను. 55

మూ. తేన శబ్దేన మహతా సప్రాకారా సతోరణా, 56
లఙ్కా ప్రచలితా సర్వా సశైలవనకాననా.

ప్ర. అ. మహతా=గొప్పదైన, తేన శబ్దేన=ఆ శబ్దముచేత, సప్రాకారా=ప్రాకారములతో కూడిన, సతోరణా=తోరణములతో కూడిన , సశైలవనకాననా=వనములతోను అరణ్యములతోను కూడిన, సర్వా=సమస్తమైన, లఙ్కా=లంక, ప్రచలితా=కదలిపోయినది.

తా. చాలా గొప్పదైన ఆ శబ్దానికి ప్రాకారములతో, ముఖద్వారములతో, ఉద్యానములతో, అరణ్యములతో సహ ఆ లంక అంతా అదిరిపోయెను. 56

మూ. రామలక్ష్మణగుప్తా సా సుగ్రీవేణ చ వాహినీ, 57
బభూవ దుర్ధర్షతరా సర్వైరపి సురాసురైః.

ప్ర. అ. రామలక్ష్మణగుప్తా=రామలక్ష్మణులచేత రక్షింపబడినది, సుగ్రీవేణ చ=సుగ్రీవునిచేత కూడ రక్షించబడినది అయిన, సా=ఆ, హరివాహినీ=వానర సేన, సర్వైః=సమస్తమైన, సురాసురైరపి=దేవతలచేతను, అసురులచేతను కూడ, దుర్ధర్షతరా=ఎదిరింప శక్యము కానిదిగా, బభూవ=ఉండెను.

తా. రామలక్ష్మణసుగ్రీవులచేత రక్షింపబడుచున్న ఆ వానరసేన సురాసురు లందరూ వచ్చినను జయింప శక్యము కానిదిగా ఉండెను. 57

మూ. రాఘవః సంనివేశ్యైవం స్వసైన్యం రక్షసాం వధే, 58
సంమన్త్ర్య మన్త్రిభిః సార్ధం నిశ్చిత్య చ పునః పునః,
ఆనన్తర్యమభిప్రేప్సుః క్రమయోగార్థతత్త్వవిత్. 59
విభీషణస్యానుమతే రాజధర్మమనుస్మరన్,
అఙ్గదం వాలితనయం సమాహూయేదమబ్రవీత్. 60

ప్ర. అ. క్రమయోగార్థతత్త్వవిత్=క్రమసంబంధమును అర్థతత్త్వమును ఎరిగిన, రాఘవః=రాముడు, స్వమ్=తన సంబంధమైన, సైన్యమ్=సైన్యమును, రక్షసామ్=రాక్షసులయొక్క, వధే=వధయందు, ఏవమ్=ఈ విధముగా, సంనివేశ్య=నిలిపి, మన్త్రిభిః సార్ధమ్=మంత్రులతో కూడ, పునః పునః=మాటిమాటికి, సంమన్త్ర్య=ఆలోచించి, నిశ్చిత్య=నిశ్చయించి, ఆనన్తర్యమ్=ఆ తరువాత చేయదగినదానిని, అభిప్రేప్సుః=పొందదలచినవాడై, రాజధర్మమ్=రాజధర్మమును, అనుస్మరన్=స్మరించుచు, విభీషణస్య=విభీషణునియొక్క, అనుమతే=అంగీకారమునందు, (సలహాప్రకారము) వాలితనయమ్=వాలికుమారుడైన, అఙ్గదమ్=అంగదుని, సమాహూయ=పిలిచి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. దేని తరవాత ఏది చేయవలెను అను విషయమూ, కార్యతత్త్వమూ బాగుగా తెలిసిన రాముడు తన సైన్యమును రాక్షసుల సంహారము నిమిత్తమై ఈ విధముగా నిలిపి, మంత్రులతో మాటిమాటికి ఆలోచించి, నిశ్చయించి, తరువాత చేయదగిన దానిని చేయవలె నను కోరికతో రాజధర్మమును పాటించుచు, విభీషణుని సలహాప్రకారము వాలి పుత్రుడైన అంగదుని పిలచి ఇట్లు పలికెను.

మూ. గత్వా సౌమ్య దశగ్రీవం బ్రూహి మద్వచనాత్కపే,
లఙ్ఘయిత్వా పురీం లఙ్కాం భయం త్యక్త్వా గతవ్యథః. 61
భ్రష్టశ్రీకం గతైశ్వర్యం ముమూర్షానష్టచేతసమ్.

ప్ర. అ. సౌమ్య=సౌమ్యుడా! కపే=అంగదుడా! లఙ్కాం పురీమ్=లంకాపురమును, లఙ్ఘయిత్వా=దాటి, భయమ్= భయమును, త్యక్త్వా=విడచి, గతవ్యథః=పోయిన వ్యథ కలవాడవై, భ్రష్టశ్రీకమ్=భ్రష్టమైన సంపదగలవాడు, గతైశ్వర్యమ్=పోయిన ఐశ్వర్యము కలవాడు, ముమూర్షానష్టచేతసమ్=మరణేచ్ఛచేత నష్టమైన చిత్తము కలవాడు, (అయిన) దశగ్రీవమ్=దశగ్రీవుణ్ణిగూర్చి, గత్వా=వెళ్ళి, మద్వచనాత్=నా మాటవలన, బ్రూహి=చెప్పుము.

లేకుండా, లంకాపురము ప్రాకారము దాటి, మరణించవలె ననే కోరికచేత చెడిపోయిన మనస్సు గల ఐశ్వర్యభ్రష్టుడైన రావణునివద్దకు వెళ్లి , నా మాటగా ఆతనితో ఇట్లు చెప్పుము. 61

మూ. ఋషీణాం దేవతానాం చ గన్ధర్వాప్సరసాం తథా, 62
వాగానామథ యక్షాణాం రాజ్ఞాం చ రజనీచర,
యచ్చ పాపం కృతం మోహాదవలిప్తేన రాక్షస, 63
నూనం తే విగతో దర్పః స్వయంభూవరదానజః,
తస్య పాపస్య సంప్రాప్తా వ్యుష్టిరద్య దురాసదా. 64

ప్ర. అ. రజనీచర= రాక్షసుడా! ఋషీణామ్=ఋషులకు, దేవతానామ్=దేవతలకు, తథా=మరియు, గన్ధర్వాప్సరసామ్=గంధర్వులకు అప్సరసలకు, నాగానామ్=నాగులకు, అథ=మరియు, యక్షాణామ్=యక్షులకు, రాజ్ఞాం చ=రాజులకు, మోహాత్=అజ్ఞానమువలన, అవలిప్తేన=గర్వితుడవైన నీచేత, యత్=ఏ, పాపమ్=పాపము, కృతమ్=చేయబడినదో, తస్య=ఆ, పాపస్య=పాపముయొక్క, దురాసదా=పొందశక్యము కాని (భరింపశక్యము కాని), వ్యుష్టిః=ఫలానుభవము, అద్య=ఇప్పుడు, సంప్రాప్తా=వచ్చినది. నూనమ్=నిశ్చయముగా, తే=నీయొక్క, స్వయంభూవరదానజః=బ్రహ్మయొక్క వరదానమువలన కలిగిన, దర్పః=గర్వము, విగతః=పోయినది (పోనున్నది).

తా. "ఓ! రావణా! ఋషులు, దేవతలు, గంధర్వులు, అప్సరసలు, నాగులు, యక్షులు, రాజులు వీరి విషయమున నీవు మదాంధుడవై చేసిన పాపమునకు భరింపరాని ఫలము ఇప్పుడు ప్రాప్తించనున్నది. బ్రహ్మదేవు డిచ్చిన వరములవలన కలిగిన నీ గర్వమంతా నశించే సమయము ఆసన్నమైనది."

మూ. తస్య దణ్డధరస్తేఽహం దారాహరణకర్శితః,
దణ్డం ధారయమాణస్తు లఙ్కాద్వారే వ్యవస్థితః. 65

ప్ర. అ. దారాహరణకర్శితః=భార్యను అపహరించుటచేత పీడింపబడిన, అహమ్=నేను, తస్య=అట్టి, తే=నీకు, దణ్డధరః=దండమును విధించువాడను. దణ్డమ్=దండమును, ధారయమాణః=ధరించుచు, లఙ్కాద్వారే=లంకాద్వారమునందు, వ్యవస్థితః=నిలచి ఉన్నాను.

తా. "భార్యను హరించుటద్వారా పీడ కలిగింపబడిన నేను అట్టి నీకు దండమును విధించువాడను. నీకు దండమును విధించుటకై లంకాద్వారమునందు నిలచి ఉన్నాను." 65

మూ. పదవీం దేవతానాం చ మహర్షీణాం చ రాక్షస,
రాజర్షీణాం చ సర్వేషాం గమిష్యసి మయా హతః. 66

ప్ర. అ. రాక్షస=రాక్షసుడా! మయా=నాచేత, హతః=చంపబడిన వాడవై, దేవతానాం చ=దేవతలయొక్క, మహర్షీణాం చ=మహర్షులయొక్క, సర్వేషామ్=సమస్తమైన, రాజర్షీణాం చ=రాజర్షులయొక్క, పదవీమ్=మార్గమును, గమిష్యసి=పొందగలవు.

తా. "ఓ ! రాక్షసుడా ! నాచేత చంపబడి నీవు దేవతలు, మహర్షులు, రాజర్షులు నీ మూలమున ఏ మార్గమును(మరణమును) పొందిరో ఆ మార్గమున పోయెదవు." 66

మూ. బలేవ యేన వై సీతాం మాయయా రాక్షసాధమ,
మామతిక్రామయిత్వా త్వం హృతవాంస్తన్నిదర్శయ. 67

ప్ర. అ. రాక్షసాధమ=రాక్షసాధముడా! త్వమ్=నీవు, యేన=ఏ, బలేన=బలముచేత, మాయయా=మాయచేత, మామ్=నన్ను, అతిక్రామయిత్వా=దూరముచేసి, సీతామ్=సీతను, హృతవాన్=హరించినావో, తత్=దానిని, నిదర్శయ=చూపుము.

తా. "ఓ ! రాక్షసాధమా ! నీవు ఏ బలమును చూచుకొని మాయచేత నన్ను దూరము చేసి సీతను హరించినావో ఆ బలమును చూపుము." 67

మూ. అరాక్షసమిమం లోకం కర్తాస్మి విశితైః శరైః,
న చేచ్ఛరణమభ్యేషి తామాదాయ తు మైథిలీమ్. 68

ప్ర. అ. తామ్=ఆ, మైథిలీమ్=సీతను, ఆదాయ=గ్రహించి (తీసికొని వచ్చి), శరణమ్=శరణమును, న అభ్యేషి యది=పొందక పోయినచో, నిశితైః=వాడియైన, శరైః=బాణములచేత, ఇమమ్=ఈ, లోకమ్=లోకమును, అరాక్షసమ్=రాక్షసులు లేని దానినిగా, కర్తాస్మి=చేయగలను.

తా. "నీవు సీతను అప్పగించి శరణు వేడకపోయినచో వాడియైన బాణములచేత ఈ లోకములో ఎక్కడా రాక్షసులు లేకుండా చేసెదను". 68

మూ. ధర్మాత్మా రాక్షసశ్రేష్ఠః సంప్రాప్తోఽయం విభీషణః,
లఙ్కైశ్వర్యమిదం శ్రీమాన్ ధ్రువం ప్రాప్నోత్యకణ్టకమ్. 69

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడు, రాక్షసశ్రేష్ఠః=రాక్షసశ్రేష్ఠుడు అయిన, అయం విభీషణః=ఈ విభీషణుడు, సంప్రాప్తః=నన్ను చేరినాడు. శ్రీమాన్=శ్రీమంతుడైన, ఇతడు, ధ్రువమ్=నిశ్చయముగా, అకణ్టకమ్=ఏ శత్రుబాధాదులూ లేని,

తా. "ధర్మాత్ముడు, రాక్షసశ్రేష్ఠుడు అయిన విభీషణుడు నన్ను చేరినాడు. శ్రీమంతుడైన ఇతడు ఏ శత్రుబాధాదికమూ లేని లంకాధిపత్యమును పొందగలడు." 69

మూ. న హి రాజ్యమధర్మేణ భోక్తుం క్షణమపి త్వయా,
శక్యం మూర్ఖసహాయేన పాపేనావిదితాత్మనా. 70

ప్ర. అ. మూర్ఖసహాయేన=మూర్ఖులైన అనుచరులు గలవాడవు, పాపేన=పాపాత్ముడవు, అవిదితాత్మనా=వశములో లేని మనస్సు కలవాడవు అయిన, త్వయా=నీచేత, క్షణమపి=క్షణకాలమైనను, రాజ్యమ్=రాజ్యము, అధర్మేణ=అధర్మముచేత, భోక్తుమ్=అనుభవించుటకు, న శక్యం హి=శక్యము కాదు కదా ?

తా. "మూర్ఖులైన మంత్రులు మొదలైన సహాయులు గల, పాపాత్ముడవు, ఆత్మనిగ్రహము లేనివాడవు అయిన నీవు ఇంక క్షణకాలము కూడ అధర్మమార్గమునందు ఈ రాజ్యమును అనుభవించజాలవు." 70

మూ. యుధ్యస్వ వా ధృతిం కృత్వా శౌర్యమాలమ్బ్య రాక్షస,
మచ్ఛరైస్త్వం రణే శాన్తస్తతః శాన్తో భవిష్యసి. 71

ప్ర. అ. రాక్షస=రాక్షసుడా ! వా=లేదా, ధృతిమ్=ధైర్యమును, కృత్వా=చేసి, శౌర్యమ్=శౌర్యమును, ఆలమ్బ్య=అవలంబించి, యుధ్యస్వ=యుద్ధముచేయుము. త్వమ్=నీవు, రణే=యుద్ధమునందు, మచ్ఛరైః=నా బాణములచేత, శాన్తః=మరణించినవాడవై, తతః=అటుపిమ్మట, శాన్తః=శాంతుడవు, భవిష్యసి=కాగలవు.

తా. "ఓ ! రాక్షసుడా ! లేదా నీవు ధైర్యముతో శౌర్యమును అవలంబించి యుద్ధము చేయుము. యుద్ధములో నా బాణములచేత చంపబడి శాంతి పొందెదవు". 71

మూ. యద్యావిశసి లోకాంస్త్రీన్ పక్షీ భూత్వా నిశాచర,
మమ చక్షుఃపథం ప్రాప్య న జీవన్ ప్రతియాస్యసి. 72

ప్ర. అ. నిశాచర=రాక్షసుడా ! మమ=నాయొక్క, చక్షుఃపథమ్=నేత్రమార్గమును, ప్రాప్య=పొంది, పక్షీ=పక్షివిగా, భూత్వా=అయి, త్రీన్=మూడు, లోకాన్=లోకములను, ఆవిశసి=ప్రవేశించినను, జీవన్=జీవించి, న ప్రతియాస్యసి=తిరిగి వెళ్లవు.

తా. "ఓ ! రాక్షసుడా ! పక్షిరూపము ధరించి మూడు లోకములలో ప్రవేశించినను నీవు నా కంట బడిన పిమ్మట తిరిగి వెళజాలవు." 72

మూ. బ్రవీమి త్వాం హితం వాక్యం క్రియతామౌర్ధ్వదైహికమ్,
సుదృష్టా క్రియతాం లఙ్కా జీవితం తే మయి స్థితమ్. 73

ప్ర. అ. త్వామ్= నిన్నుగూర్చి, హితమ్=హితమైన, వాక్యమ్=వాక్యమును, బ్రవీమి=చెప్పుచున్నాను. ఔర్ధ్వదైహికమ్=పరలోకమునకు సంబంధించిన కర్మ, క్రియతామ్=చేయబడుగాక. లఙ్కా=లంక, సుదృష్టా=బాగుగా చూడబడినదిగా, క్రియతామ్=చేయబడుగాక. తే జీవితమ్=నీ జీవితము, మయి=నాయందు, స్థితమ్=ఉన్నది.

తా. "నీకు హితమైన వాక్యము చెప్పుచున్నాను - పరలోకమునకు ఉపకరించు శ్రాద్ధాదికమును చేసికొనుము. లంకను చివరిసారిగా బాగా చూచుకొనుము. నీ ప్రాణములు నా చేతిలో ఉన్నవి." 73

మూ. ఇత్యుక్తః స తు తారేయో రామేణాక్లిష్టకర్మణా,
జగామాకాశమావిశ్య మూర్తిమానివ హవ్యవాట్. 74

ప్ర. అ. అక్లిష్టకర్మణా=శ్రమపడకుండగా పనులు చేయు, రామేణ=రాముని చేత, ఇతి=ఇట్లు, ఉక్తః=పలకబడిన, తారేయః=అంగదుడు, మూర్తిమాన్=శరీరము గల, హవ్యవాట్ ఇవ=అగ్నిదేవుడు వలె, ఆకాశమ్=ఆకాశమును, ఆవిశ్య=ప్రవేశించి, జగామ=వెళ్లెను.

తా. శ్రమపడకుండగా పనులు చేయ సమర్థుడైన రాముడు చెప్పిన మాటలు విని తారాకుమారుడైన అంగదుడు శరీరము ధరించిన అగ్నిదేవుడు వలె ఆకాశములో ప్రవేశించి వెళ్లెను. 74

మూ. సో౽తిపత్య ముహూర్తేన శ్రీమాన్ రావణమన్దిరమ్,
దదర్శాసీనమవ్యగ్రం రావణం సచివైః సహ. 75

ప్ర. అ. శ్రీమాన్=శ్రీమంతుడైన, సః=ఆ అంగదుడు, ముహూర్తేన=ముహూర్తకాలములో, రావణమన్దిరమ్=రావణుని గృహమును, అతిపత్య=చేరి, సచివైః సహ=మంత్రులతో కూడ, ఆసీనమ్=కూర్చొని ఉన్న, రావణమ్=రావణుని, అవ్యగ్రమ్=భయము లేకుండగా, దదర్శ=చూచెను.

తా. శ్రీమంతుడైన అంగదుడు క్షణకాలములో రావణుని భవనమును చేరి మంత్రులతో కూడి కూర్చొని ఉన్న రావణుణ్ణి ఏమాత్రము భయము లేనివాడై చూచెను. 75

మూ. తతస్తస్యావిదూరేణ నిపత్య హరిపుఙ్గవః,
76

ప్ర. అ. తతః=అటుపిమ్మట, హరిపుఙ్గవః=వానరశ్రేష్ఠుడు, దీప్తాగ్ని సదృశః=మండుచున్న అగ్నితో సమానుడు, కనకాఙ్గదః=బంగారు బాహుపురులు కలవాడు అయిన, అఙ్గదః =అంగదుడు, తస్య = వానికి, అవిదూరేణ = సమీపమున, నిపత్య =దిగి, తస్థౌ =నిలబడెను.

తా. పిమ్మట మండుచున్న అగ్ని వలె ఉన్న, బంగారు బాహుపురులు గల వానరశ్రేష్ఠుడైన అంగదుడు ఆ రావణునికి దగ్గరగా దిగి నిలబడెను. 76

మూ. తద్రామవచనం సర్వమన్యూనాధికముత్తమమ్,
సామాత్యం శ్రావయామాస నివేద్యాత్మానమాత్మనా. 77

ప్ర. అ. ఆత్మానమ్=తనను, ఆత్మనా =తనచేత, నివేద్య=తెలిపి, తత్ =ఆ, ఉత్తమమ్ = ఉత్తమమైన, సర్వమ్ =సమస్తమైన, రామవచనమ్ =రాముని వచనమును, అన్యూనాధికమ్ =తక్కువ కాకుండగా, అధికము కాకుండగా, సామాత్యమ్= మంత్రులతో కూడిన ఆ రావణుని, శ్రావయామాస =వినిపించెను.

తా. అతడు తనను గూర్చి తానే వారికి తెలిపి, ఉత్తమమైన ఆ రామసందేశమును అంతనూ ఉన్నదున్నట్లుగా, ఎక్కువ గాని, తక్కువ గాని కాకుండా మంత్రిసమేతుడైన ఆ రావణునకు తెలిపెను. 77

మూ. దూతోఽహం కోశలేన్ద్రస్య రామస్యాక్లిష్టకర్మణః,
వాలిపుత్రోఽఙ్గదో నామ యది తే శ్రోత్రమాగతః. 78

ప్ర. అ. వాలిపుత్రః=వాలిపుత్రుడైన, అఙ్గదో నామ=అంగదు డను పేరు గల, అహమ్=నేను, కోశలేన్ద్రస్య=కోశలదేశరాజు, అక్లిష్టకర్మణః=శ్రమపడకుండగా పనులు చేయువాడు అయిన, రామస్య=రామునియొక్క, దూతః=దూతను. తే=నీయొక్క, శ్రోత్రమ్=చెవిని, ఆగతః యది=పొందితినా?

తా. నేను వాలిపుత్రుడనైన అంగదుడను. శ్రమపడకుండా పనులు చేయు కోశలాధిపతియైన రాముని దూతను. నీవు విని యుండవచ్చును. 78

మూ. ఆహ త్వాం రాఘవో రామః కౌసల్యానన్దవర్ధనః,
నిష్పత్య ప్రతియుధ్యస్వ నృశంస పురుషో భవ. 79

ప్ర. అ. రాఘవః=రఘువంశసంజాతుడు, కౌసల్యానన్దవర్ధనః= కౌసల్య యొక్క ఆనందమును వృద్ధి పొందించువాడూ అయిన, రామః=రాముడు, త్వామ్=నిన్నుగూర్చి, ఆహ=చెప్పచున్నాడు. నృశంస=క్రూరుడా ! నిష్పత్య=బైటకు వచ్చి, యుధ్యస్వ=యుద్ధము చేయుము. పురుషః=పురుషుడవు, భవ=అగుము.

తా. రఘువంశసంభూతుడు, కౌసల్యకు ఆనందమును వృద్ధి పొందించువాడు అయిన రాముడు నీతో ఇట్లు చెప్పుచున్నాడు - "ఓ! క్రూరుడా ! నీవు బైటకు వచ్చి యుద్ధము చేయుము. పౌరుషమును చూపుము."

మూ. హన్తాస్మి త్వాం సహామాత్యం సపుత్రజ్ఞాతిబాన్ధవమ్,
నిరుద్విగ్నాస్త్రయో లోకా భవిష్యన్తి హతే త్వయి. 80

ప్ర. అ. సహామాత్యమ్=అమాత్యులతో కూడిన వాడవు, సపుత్రజ్ఞాతి బాన్ధవమ్=పుత్రాదులతోను, జ్ఞాతులతోను, బంధువులతోను కూడిన వాడవు అయిన, త్వామ్ =నిన్ను, హన్తాస్మి=చంపగలను. త్వయి=నీవు, హతే=చంపబడినవాడ వగుచుండగా, త్రయః=మూడు, లోకాః=లోకములు, నిరుద్విగ్నాః=భయపడనివి, భవిష్యన్తి=కాగలవు.

తా. "నిన్ను, నీ అమాత్యులను, పుత్రులను, జ్ఞాతులను, బంధువులను చంపివేసెదను. నీవు మరణించిన పిదప మూడు లోకములు భయము లేకుండ ఉండగలవు." 80

మూ. దేవదానవయక్షాణాం గన్ధర్వోరగరక్షసామ్,
శత్రుమద్యోద్ధరిష్యామి త్వామృషీణాం చ కణ్టకమ్. 81

ప్ర. అ. దేవదానవయక్షాణామ్=దేవతలకు, దానవులకు, యక్షులకు, గన్ధర్వోరగరక్షసామ్=గంధర్వులకు, ఉరగులకు, రాక్షసులకు, శత్రుమ్= శత్రువూ, ఋషీణామ్=ఋషులకు, కణ్టకం చ=ముల్లువంటి వాడవు అయిన, త్వామ్=నిన్ను, అద్య=ఇప్పుడు, ఉద్ధరిష్యామి=పెరికివేయగలను.

తా. "దేవ - దానవ - యక్ష - గంధర్వ - ఉరగ - రాక్షసులకు శత్రువు, ఋషులకు బాధ కలిగించువాడవు అయిన నిన్ను ఇప్పుడు నశింపచేసెదను." 81

మూ. విభీషణస్య చైశ్వర్యం భవిష్యతి హతే త్వయి,
న చేత్సత్కృత్య వైదేహీం ప్రణిపత్య ప్రదాస్యసి. 82

ప్ర. అ. ప్రణిపత్య=నమస్కరించి, వైదేహీమ్=సీతను, సత్కృత్య=సత్క రించి, న ప్రదాస్యసి చేత్=(నీవు) ఇవ్వకపోయినట్లయితే, త్వయి=నీవు, హతే=చంపబడినవాడవగుచుండగా, ఐశ్వర్యమ్=ఐశ్వర్యము, విభీషణస్య=విభీషణు నిదిగా, భవిష్యతి=కాగలదు.

క్షపోయినచో నీవు చంపబడగలవు. అప్పుడు నీ ఐశ్వర్యము విభీషణునికి చెందగలదు."

మూ. ఇత్యేవం పరుషం వాక్యం బ్రువాణే హరిపుఙ్గవే,
అమర్షవశమాపన్నో నిశాచరగణేశ్వరః. 83

ప్ర. అ. హరిపుఙ్గవే=ఆ వానరశ్రేష్ఠుడు, ఇత్యేవమ్=ఇట్లు, పరుషమ్=పరుషమైన, వాక్యమ్=వాక్యమును, బ్రువాణే=పలుకుచుండగా, నిశాచరగణేశ్వరః=రాక్షసగణమునకు ప్రభువైన ఆ రావణుడు, అమర్షవశమ్=కోపవశమును, ఆపన్నః=పొందినాడు.

తా. వానరశ్రేష్ఠుడైన అంగదు డిట్లు పరుషముగా మాటలాడుచుండగా అది విని రావణుడు కోపమునకు వశుడయ్యెను. 83

మూ. తతః స రోషమాపన్నః శశాస సచివాంస్తదా,
గృహ్యతామితి దుర్మేధా వధ్యతామితి చాసకృత్. 84

ప్ర. అ. తతః=ఆటుపిమ్మట, రోషమ్=కోపమును, ఆపన్నః=పొందిన, సః=అతడు, తదా =అప్పుడు, సచివాన్ =మంత్రులను, అసకృత్ =మాటిమాటికి, శశాస =శాసించెను, దుర్మేధాః =చెడ్డబుద్ధి గల ఇతడు, గృహ్యతామ్ = గ్రహించబడుగాక, వధ్యతామ్ =చంపబడుగాక; ఇతి =ఇట్లు.

తా. పిమ్మట రోషావిష్టుడైన రావణుడు "ఈ దుర్బుద్ధిని పట్టుకొనండి, చంపండి" అని మాటిమాటికి మంత్రులను ఆజ్ఞాపించెను. 84

మూ. రావణస్య వచః శ్రుత్వా దీప్తాగ్నిమివ తేజసా,
జగృహుస్తం తతో ఘోరాశ్చత్వారో రజనీచరాః. 85

ప్ర. అ. తతః =ఆటు పిమ్మట, ఘోరాః =భయంకరులైన, చత్వారః = నలుగురు, రజనీచరాః = రాక్షసులు, రావణస్య =రావణునియొక్క, వచః = వచనమును, శ్రుత్వా =విని, తేజసా =తేజస్సుచేత, దీప్తాగ్నిమివ =ప్రజ్వలించుచున్న అగ్ని వలె ఉన్న, తమ్ =ఆతనిని, జగృహుః =పట్టుకొనిరి.

తా. అప్పుడు రావణుని మాటలు విని భయంకరులైన నలుగురు రాక్షసులు మండుచున్న అగ్ని వలె ఉన్న ఆ అంగదుని పట్టుకొనిరి. 85

మూ. గ్రాహయామాస తారేయః స్వయమాత్మానమాత్మవాన్,
బలం దర్శయితుం వీరో యాతుధానగణే తదా. 86

ప్ర. అ. తదా =అప్పుడు, ఆత్మవాన్ = బుద్ధిమంతుడైన, వీరః =వీరుడైన, తారేయః =తారాపుత్రుడు, యాతుధానగణే = రాక్షసుల గణమునందు,

బలమ్ =తన బలమును, దర్శయితుమ్ =చూపించుటకొరకు, స్వయమ్ = స్వయముగానే, ఆత్మానమ్= తనను, గ్రాహయామాస =గ్రహింపచేసెను.

తా. అప్పుడు బుద్ధిమంతుడు, వీరుడూ అయిన అంగదుడు ఆ రాక్షసుల సముదాయమునందు తన బలమును చూపుటకు తనంతట తానే పట్టుబడెను. 86

మూ. స తాన్బాహు ద్వయాసక్తానాదాయ పతగానివ,
ప్రాసాదం శైలసంకాశముత్పపాతాఙ్గదస్తదా. 87

ప్ర. అ. తదా =అప్పుడు, సః అఙ్గదః =ఆ అంగదుడు, బాహుద్వయాసక్తాన్ = రెండు చేతులకు తగుల్కొని ఉన్న, తాన్ =వాళ్లను, పతగానివ =పక్షులను వలె, ఆదాయ = గ్రహించి, శైలసంకాశమ్ =పర్వతముతో సమానమైన, ప్రాసాదమ్ =ప్రాసాదమును గూర్చి, ఉత్పపాత =ఎగిరెను.

తా. అప్పుడా అంగదుడు తన బాహువులమీదనుండి, వ్రేలాడుచున్న ఆ రాక్షసులను పక్షులను వలె గ్రహించి పర్వతము వలె ఉన్న ప్రాసాదముమీదికి ఎగిరెను. 87

మూ. తస్యోత్పతనవేగేన నిర్ధూతాస్తత్ర రాక్షసాః,
భూమౌ నిపతితాః సర్వే రాక్షసేన్ద్రస్య పశ్యతః. 88

ప్ర. అ. సర్వే =సమస్తమైన, రాక్షసాః = రాక్షసులు, రాక్షసేన్ద్రస్య = రావణుడు, పశ్యతః = చూచుచుండగానే, తస్య =అతనియొక్క, ఉత్పతనవేగేన = ఎగురుటయొక్క వేగము చేత, నిర్ధూతాః = దులిపివేయబడినవారై, తత్ర =అక్కడ, భూమౌ =నేలమీద, నిపతితాః =పడిరి.

తా. అంగదుడు పైకి ఎగిరే వేగముచేత దులిపివేయబడినవారై ఆ రాక్షసులు నలుగురూ రావణుడు చూచుచుండగానే అక్కడ నేలమీద పడిపోయిరి. 88

మూ. తతః ప్రాసాదశిఖరం శైలశృఙ్గమివోన్నతమ్,
చక్రామ రాక్షసేన్ద్రస్య వాలిపుత్రః ప్రతాపవాన్. 89

ప్ర. అ. తతః = అటుపిమ్మట, ప్రతాపవాన్ =ప్రతాపవంతుడైన, వాలిపుత్రః = అంగదుడు, రాక్షసేన్ద్రస్య =రావణునియొక్క, శైలశృఙ్గమివ =పర్వతశిఖరము వలె, ఉన్నతమ్ =ఉన్నతమైన, ప్రాసాదశిఖరమ్ =ప్రాసాదము అగ్రభాగమును, చక్రామ = ఎక్కెను.

తా. పిమ్మట ప్రతాపవంతుడైన అంగదుడు రావణుని పర్వతశిఖరము వలె ఉన్నతమైన ప్రాసాదము అగ్రభాగముమీదికి ఎక్కెను. 89

మూ. సఫాల చ తదాక్రాన్తం దశగ్రీవస్య పశ్యతః,
పురా హిమవతః శృఙ్గం వజ్రేణేవ విదారితమ్. 90

ప్ర. అ. తదాక్రాన్తమ్ =అంగదునిచేత ఆక్రమించబడిన ఆ ప్రాసాద శిఖరము, పురా = పూర్వము, వజ్రేణ =వజ్రముచేత, విదారితమ్ =బ్రద్దలు కొట్టబడిన, హిమవతః శృఙ్గమివ =హిమవత్పర్వతశిఖరము వలె, దశగ్రీవస్య =రావణుడు, పశ్యతః =చూచుచుండగానే, సఫాల చ = బ్రద్దలైపోయెను.

తా. అంగదుడు ఎక్కగానే ఆ ప్రాసాదశిఖరము, పూర్వము వజ్రాయుధము చేత బ్రద్దలుకొట్టబడిన హిమవత్పర్వతశిఖరము వలె, రావణుడు చూచుచుండగానే, బ్రద్దలైపోయెను. 90

మూ. భఙ్క్త్వా ప్రాసాదశిఖరం నామ విశ్రావ్య చాత్మనః,
వినద్య సుమహానాదముత్పపాత విహాయసా. 91

ప్ర. అ. ప్రాసాదశిఖరమ్=ప్రాసాదముయొక్క శిఖరమును, భఙ్క్త్వా =విరచి, ఆత్మనః =తనయొక్క, నామ =పేరును, విశ్రావ్య =వినిపించి, సుమహానాదమ్ = చాల గొప్ప ధ్వని కలుగునట్లుగా, వినద్య =ధ్వనిచేసి, విహాయసా =ఆకాశముచేత, ఉత్పపాత =ఎగిరెను.

తా. అంగదుడు ప్రాసాదశిఖరమును విరుగగొట్టి, తన పేరును చాటి, ఎక్కువ ధ్వని కలుగునట్లుగా అరచి, ఆకాశమార్గమున ఎగిరివెళ్లెను.91

మూ. వ్యథయన్ రాక్షసాన్ సర్వాన్ హర్షయంశ్చాపి వానరాన్,
స వానరాణాం మధ్యే తు రామపార్శ్వముపాగతః. 92

ప్ర. అ. సః =అతడు, సర్వాన్ =సమస్తమైన, రాక్షసాన్ =రాక్షసులను, వ్యథయన్ =బాధకలిగించుచు, వానరాన్ =వానరులను, హర్షయం శ్చాపి =సంతోషపెట్టుచు, వానరాణామ్ =వానరులయొక్క, మధ్యే =మధ్యయందు, రామపార్శ్వమ్ =రాముని పార్శ్వమును, ఉపాగతః =పొందినాడు.

తా. అంగదుడు రాక్షసు లందరికీ బాధ కలిగించుచు, వానరులకు ఆనందము కలిగించుచు, వానరుల మధ్యలో ఉన్న రాముని సమీపమునకు వెళ్లెను. 92

మూ. రావణస్తు పరం చక్రే క్రోధం ప్రాసాదధర్షణాత్,
వినాశం చాత్మనః పశ్యన్నిఃశ్వాసపరమోఽభవత్. 93

ప్ర. అ. రావణస్తు =రావణుడైతే, ప్రాసాదధర్షణాత్ =ప్రాసాదమును చెరగొట్టుటవలన, పరమ్ =అధికమైన, క్రోధమ్ = క్రోధమును, చక్రే

=చేసెను. ఆత్మనః = తనయొక్క, వినాశమ్ =వినాశమును, పశ్యన్ =చూచుచు, నిఃశ్వాసపరమః = నిట్టూర్పులు అధికముగా కలవాడు, అభవత్ =అయెను.

తా. తన ప్రాసాదమును ఆ విధముగా ఆక్రమించుట వలన రావణునకు చాల కోపము వచ్చెను. ఆతడు తన వినాశము ఆసన్నమైన దని ఊహించుకొని ఎక్కువ నిట్టూర్పులు విడచెను. 93

మూ. రామస్తు బహుభిర్హృష్టైర్వినదద్భిః ప్లవఙ్గమైః,
వృతో రిపువధాకాఙ్క్షీ యుద్ధాయైవాభివర్తత. 94

ప్ర. అ. రామస్తు =రాముడైతే, హృష్టైః =సంతోషించిన, వినదద్భిః = అరచుచున్న, బహుభిః =అనేకులైన, ప్లవఙ్గమైః =వానరులతో, వృతః =కూడిన వాడై, రిపువధాకాఙ్క్షీ=శత్రువధమును కోరుచు, యుద్ధాయైవ=యుద్ధముకొరకే, అభివర్తత = అభిముఖుడై ఉండెను.

తా. సంతోషముతో ధ్వనిచేయుచున్న అనేకవానరులతో కూడిన రాముడు శత్రువును చంపవలె నని కోరుచు యుద్ధమునకే సన్నద్ధుడై ఉండెను.

మూ. సుషేణస్తు మహావీర్యో గిరికూటోపమో హరిః,
బహుభిః సంవృతస్తత్ర వానరైః కామరూపిభిః. 95

ప్ర. అ. మహావీర్యః =గొప్పపరాక్రమము గల, గిరికూటోపమః = పర్వతశిఖరము:వంటి, హరిః =వానరుడైన, సుషేణస్తు =సుషేణుడైతే, తత్ర =అక్కడ, కామరూపిభిః = కామరూపము గల, బహుభిః = అనేకులైన, వానరైః = వానరులతో, సంవృతః = కూడినవాడై ఉండెను.

తా. గొప్ప పరాక్రమము గలవాడు, పర్వతశిఖరమువంటి ఆకారము గలవాడు అయిన సుషేణుడు స్వేచ్ఛానుసారము రూపము ధరించ గల చాలమంది వానరులతో కూడి అక్కడ ఉండెను. 95

మూ. స తు ద్వారాణి సంయమ్య సుగ్రీవవచనాత్కపిః,
పర్యక్రామత దుర్ధర్షో నక్షత్రాణీవ చన్ద్రమాః. 96

ప్ర. అ. దుర్ధర్షః = ఎదిరింప శక్యము కాని, సః కపిః = ఆ వానరుడు, సుగ్రీవవచనాత్ =సుగ్రీవుని వచనమువలన, ద్వారాణి =ద్వారములను, సంయమ్య =అడ్డగించి, చన్ద్రమాః =చంద్రుడు, నక్షత్రాణీవ =నక్షత్రములను వలె, పర్యక్రామత =సంచరించెను.

తా. ఎదిరింప శక్యము కాని ఆ సుషేణుడు సుగ్రీవుని వచనము

సంచరించినట్లు సంచరించుచుండెను. 96

మూ. తేషామక్షౌహిణీశతం సమవేక్ష్య వనౌకసామ్,
లఙ్కాముపవివిష్టానాం సాగరం చాభివర్తతామ్. 97
రాక్షసా విస్మయం జగ్ముస్త్రాసం జగ్ముస్తథా పరే,
అపరే సమరే హర్షా ద్ధర్షమేవోపపేదిరే. 98

ప్ర. అ. లఙ్కామ్ ఉపనివిష్టానామ్ = లంక దగ్గర నిలచి ఉన్నవారు, సాగరం చ = సముద్రమును, అభివర్తతామ్=సమీపించి ఉన్నవారు అయిన, తేషామ్ = ఆ, వనౌకసామ్ = వానరులయొక్క, అక్షౌహిణీశతమ్ =అక్షౌహిణుల శతమును, సమవేక్ష్య =చూచి, రాక్షసాః = రాక్షసులు, విస్మయమ్ =ఆశ్చర్యమును, జగ్ముః =పొందిరి. తథా =మరియు, అపరే =మరికొందరు, త్రాసమ్ =భయమును, జగ్ముః = పొందిరి. అపరే =మరి కొందరు, సమరే =యుద్ధమునందు, హర్షాత్ =ఉత్సాహమువలన, హర్షమేవ = సంతోషమునే, ఉపపేదిరే =పొందిరి.

తా. లంక సమీపమున విడిసి ఉన్న, సముద్రము వైపున ఉన్న వానరుల అనేక అక్షౌహిణులను చూచి కొందరు రాక్షసులు ఆశ్చర్యపడిరి. కొందరు భయపడిరి. కొందరు యుద్ధమునందు ఉత్సాహము కలవా రగుటచేత సంతోషించిరి. 97, 98

మూ. కృత్స్నం హి కపిభిర్వ్యాప్తం ప్రాకారపరిఖాన్తరమ్,
దదృశూ రాక్షసా దీనాః ప్రాకారం వానరీకృతమ్, 99
హాహాకారమకుర్వన్త రాక్షసా భయమాగతాః.

ప్ర. అ. రాక్షసాః=రాక్షసులు, దీనాః=దీనులై, కపిభిః=వానరులచేత, వ్యాప్తమ్=వ్యాపింపబడిన, కృత్స్నమ్= సమస్తమైన, ప్రాకారపరిఖాన్తరమ్= ప్రాకారప రిఖల మధ్యభాగమును, వానరీకృతమ్=వానరులుగా చేయుబడిన, ప్రాకారమ్=ప్రాకా రమునుగా, దదృశుః=చూచిరి. రాక్షసాః=రాక్షసులు, భయమ్=భయమును, ఆగతాః=పొందినవారై, హాహాకారమ్=హాహాకారమును, అకుర్వన్త=చేసిరి.

తా. దీనులైన రాక్షసులు ప్రాకారమునకు అగడ్తకు మధ్య మున్న ప్రదేశమంతా వానరులచే ఆక్రమింపబడి వానరు లనే ప్రాకారము కట్టబడి నట్లు ఉండుట చూచిరి. రాక్షసులు భయముతో హాహాకారము చేసిరి. 99

మూ. తస్మిన్ మహాభీషణకే ప్రవృత్తే
కోలాహలే రాక్షసరాజధాన్యామ్

ప్రగృహ్య రక్షాంసి మహాయుధాని
యుగాన్తవాతా ఇవ సంవిచేరుః. 100

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ఏకచత్వారింశః సర్గః.

ప్ర. అ. మహాభీషణకే=చాల భయంకరమైన, తస్మిన్=ఆ, కోలాహలే=కోలాహలము, ప్రవృత్తే=ప్రారంభించిన దగుచుండగా, రాక్షసరాజధాన్యామ్=రాక్షసుల రాజధానియందు, రక్షాంసి= రాక్షసులు, మహాయుధాని=గొప్ప ఆయుధములను, ప్రగృహ్య=గ్రహించి, యుగాన్తవాతాః ఇవ=ప్రళయకాలవాయువులు వలె, సంవిచేరుః=సంచరించిరి.

తా. చాల భయంకరమైన ఆ కోలాహలము ప్రారంభము అయిన వెంటనే లంకలో, రాక్షసులు గొప్ప ఆయుధములు ధరించి ప్రళయకాలఝంఝూమారుతముల వలె సంచరించిరి. 100

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో నలుబదిఒకటవ సర్గ సమాప్తము.

అథ ద్విచత్వారింశః సర్గః

[వానరులు లంకను ఆక్రమించుట, రాక్షసులతో యుద్ధము చేయుట.]

మూ. తతస్తే రాక్షసాస్తత్ర గత్వా రావణమన్దిరమ్,
వ్యవేదయన్ పురీం రుద్ధాం రామేణ సహ వానరైః. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తత్ర=అక్కడనున్న, రాక్షసాః=రాక్షసులు, రావణమన్దిరమ్=రావణుని గృహమును గూర్చి, గత్వా=వెళ్లి, వానరైః సహ=వానరులతో కూడిన, రామేణ=రామునిచేత, పురీమ్=పట్టణమును, రుద్ధామ్=ముట్టడింపబడినదానినిగా, వ్యవేదయన్=తెలిపిరి.

తా. పిమ్మట అక్కడ మన్న రాక్షసులు రావణుని ఇంటికి వెళ్లి వానరులతో కూడిన రాముడు లంకను ముట్టడించినాడు అని చెప్పిరి. 1

మూ. రుద్ధాం తు నగరీం శ్రుత్వా జాతక్రోధో నిశాచరః,
విధానం ద్విగుణం కృత్వా ప్రాసాదం చాప్యరోహత. 2

ప్ర. అ. నిశాచరః=రావణుడు, నగరీమ్=పట్టణమును, రుద్ధామ్=ముట్టడింపబడినదానినిగా, శ్రుత్వా= విని, జాతక్రోధః=పుట్టిన కోపముగలవాడై, ద్విగుణమ్=రెండు రెట్లు, విధానమ్=ఏర్పాటును, కృత్వా=చేసి, ప్రాసాదమ్=ప్రాసాదమును, అరోహత చ=ఎక్కెను కూడ.

తా. నగరము ముట్టడింపబడిన దని విని రావణుడు రెట్టింపు ఏర్పాట్లు చేసి ప్రాసాదము పైకి ఎక్కెను. 2

మూ. స దదర్శ వృతాం లఙ్కాం సశైలవనకాననామ్,
అసంఖ్యేయైర్హరిగణైః సర్వతో యుద్ధకాఙ్క్షిభిః. 3

ప్ర. అ. సః=అతడు, యుద్ధకాఙ్క్షిభిః=యుద్ధమును కోరుచున్న, అసంఖ్యేయైః=లెక్కింప శక్యము కాని, హరిగణైః=వానరగణములచేత, సర్వతః=అన్ని వైపులా, వృతామ్=కప్పబడిన, సశైలవనకాననామ్= శైలములతోను, వనములతోను, అడవులతోను కూడిన, లఙ్కామ్=లంకను, దదర్శ=చూచెను.

తా. ఆ రావణుడు లెక్కింప శక్యము కాని, యుద్ధమును కోరుచున్న వానరసముదాయములచేత అన్నివైపులా చుట్టుముట్టబడిన, శైల-వన-అరణ్యసహితమైన లంకను చూచెను. 3

మూ. స దృష్ట్వా వానరైః సర్వైర్వసుధాం కపిలీకృతామ్,
కథం క్షపయితవ్యాః స్యురితి చిన్తాపరోఽభవత్. 4

ప్ర. అ. సః=అతడు, సర్వైః=సమస్తమైన, వానరైః=వానరులచేత, కపిలీకృతామ్=కపిలవర్ణము కలదిగా చేయబడిన, వసుధామ్=భూమిని, దృష్ట్వా=చూచి, కథమ్=ఎట్లు, క్షపయితవ్యాః=నశింపచేయదగినవాళ్లు, స్యుః=అగుదురు, ఇతి=అని, చిన్తాపరః= చింతయందు తగుల్కొన్నవాడు, అభవత్=ఆయెను.

తా. రావణుడు ఆ వానరులందరు కప్పివేయుటచేత కపిలవర్ణముతో (పసుపుపచ్చగా) ఉన్న భూమిని చూచి, వీళ్లని నశింప చేయుట ఎట్లా అని ఆలోచనలో మునిగెను. 4

మూ. స చిన్తయిత్వా సుచిరం ధైర్యమాలమ్బ్య రావణః,
రాఘవం హరియూథాంశ్చ దదర్శాయతలోచనః. 5

ప్ర. అ. సః=ఆ రావణుడు, సుచిరమ్=చాలకాలము, చిన్తయిత్వా=ఆలోచించి, ధైర్యమ్=ధైర్యమును, ఆలమ్బ్య=అవలంబించి, ఆయతలోచనః=(ఆశ్చర్యముచేత) విశాలములైన నేత్రములు కలవాడై, రాఘవమ్=రాముణ్ణి, హరియూథాంశ్చ=వానరసైన్యములను, దదర్శ= చూచెను.

తా. ఆ రావణుడు చాల సేపు ఆలోచించి, ధైర్యము అవలంబించి, ఆశ్చర్యముచేత వికసించిన నేత్రములతో రాముణ్ణి, వానరసైన్యములను చూచెను.

మూ. రాఘవః సహసైన్యేన ముదితో నామ పుప్లువే,
లఙ్కాం దదర్శ గుప్తాం వై సర్వతో రాక్షసైర్వృతామ్. 6

ప్ర. అ. రాఘవః=రాముడు, సహసైన్యేన=సైన్యముతో కూడ, ముదితః=సంతోషించినవాడై, పుప్లువే నామ=ఎగిరెను (పూర్వమున్న స్థానమునుండి ముందుకు శీఘ్రముగా వెళ్లెను). సర్వతః=అన్నివైపులా, రాక్షసైః=రాక్షసులచేత, వృతామ్=ఆవరించబడిన, గుప్తామ్=రక్షించబడిన, లఙ్కామ్=లంకను, దదర్శ=చూచెను.

తా. రాముడు సంతోషించుచు సైన్యముతో కూడ కొంచెము ముందుకు శీఘ్రముగా వెళ్లెను. అంతటా నిండి ఉన్న రాక్షసులచేత రక్షింపబడుచున్న లంకను చూచెను. 6

మూ. దృష్ట్వా దాశరథిర్లఙ్కాం చిత్రధ్వజపతాకినీమ్,
జగామ మనసా సీతాం దూయమానేన చేతసా. 7

ప్ర. అ. దాశరథిః=రాముడు, చిత్రధ్వజపతాకినీమ్=చిత్రములైన ధ్వజములు పతాకలు గల (రాజచిహ్నాదులున్న జెండాలు ధ్వజములు; చిహ్నములేవీ లేని అలంకారార్థమై కట్టె జండాలు పతాకలు), లఙ్కామ్=లంకను, దృష్ట్వా=చూచి,

సీతామ్=సీతను, జగామ=పొందెను.

తా. విచిత్రములైన ధ్వజములు, పతాకలు గల లంకను చూచి రాముడు దుఃఖించుచున్న మనస్సుతో సీతను స్మరించెను. 7

మూ. అత్ర సా మృగశాబాక్షీ మత్కృతే జనకాత్మజా,
పీడ్యతే శోకసంతప్తా కృశా స్థణ్డిలశాయినీ. 8

ప్ర. అ. మృగశాబాక్షీ=లేడిపిల్ల కన్నుల వంటి కన్నులు గల, సా జనకాత్మజా=ఆ సీత, మత్కృతే=నా నిమిత్తమై, శోకసంతప్తా=శోకముచేత తపింప చేయబడినదై, స్థణ్డిలశాయినీ= నేలమీద శయనించుచున్నదై, కృశా=కృశించినదై, అత్ర=ఇక్కడ, పీడ్యతే=పీడింపబడుచున్నది.

తా. లేడిపిల్ల కండ్లవంటి కండ్లు గల ఆ సీత శోకముతో బాధపడుచు, కృశించి, నేలమీద శయనించుచు నా కోసమే పీడింపబడుచున్నది కదా! 8

మూ. నిపీడ్యమానాం ధర్మాత్మా వైదేహీమనుచిన్తయన్,
క్షిప్రమాజ్ఞాపయద్రామో వానరాన్ ద్విషతాం వధే. 9

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడైన, రామః=రాముడు, నిపీడ్యమానామ్=బాధింపబడుచున్న, వైదేహీమ్=సీతను గూర్చి, అనుచిన్తయన్=ఆలోచించుచు, క్షిప్రమ్= శీఘ్రముగా, ద్విషతామ్=శత్రువులయొక్క, వధే=వధయందు, వానరాన్=వానరులను, ఆజ్ఞాపయత్=ఆజ్ఞాపించెను.

తా. ధర్మాత్ముడైన రాముడు బాధింపబడుచున్న సీతనుగూర్చి స్మరించుచు శత్రువులను సంహరించుటకై వానరులను వెంటనే ఆజ్ఞాపించెను. 9

మూ. ఏవముక్తే తు వచసి రామేణాక్లిష్టకర్మణా,
సంఘర్షమాణాః ప్లవగాః సింహనాదై రపూరయన్. 10

ప్ర. అ. అక్లిష్టకర్మణా=శ్రమపడకుండగా పనులు చేయు, రామేణ=రామునిచేత, ఏవమ్=ఇట్లు, వచసి=వచనము, ఉక్తే సతి=పలుకబడినదగుచుండగా, ప్లవగాః=వానరులు, సంఘర్షమాణాః=పోటీపడుచున్నవారై, సింహనాదైః=సింహనాదములచేత, అపూరయన్= నింపిరి.

తా. శ్రమపడకుండా కార్యములను సాధించు రాముని మాటలు విని వానరులు ఒకరితో ఒకరు పోటీపడుచు దిక్కులను సింహనాదములతో నింపిరి.

మూ. శిఖరైర్వికిరామైతాం లఙ్కాం ముష్టిభిరేవ వా,
ఇతి స్మ దధిరే సర్వే మనాంసి హరియూథపాః 11

ప్ర. అ. ఏతాం లఙ్కామ్=ఈ లంకను, శిఖరైః=శిఖరములచేత గాని, ముష్టిభిరేవ వా=పిడికిళ్లచేతగాని, వికిరామ=చిమ్మివేసెదము; ఇతి=అని, సర్వే=సమస్తమైన, హరియూథపాః=వానరసేనానాయకులు, మనాంసి=మనస్సు లను, దధిరే=ధరించిరి.

తా. "ఈ లంకపై పర్వతశిఖరములను వర్షించెదము; లేదా పిడికిళ్లతో బ్రద్దలు కొట్టెదము" అని ఆ వానరనాయకులు మనస్సులలో తలచిరి. 11

మూ. ఉద్యమ్య గిరిశృఙ్గాణి మహాన్తి శిఖరాణి చ,
తరూంశ్చోత్పాట్య వివిధాంస్తిష్ఠన్తి హరియూథపాః. 12

ప్ర. అ. హరియూథపాః=వానరసేనానాయకులు, గిరిశృఙ్గాణి=పర్వతశిఖర ములను, ఉద్యమ్య=ఎత్తి, మహాన్తి=గొప్పవైన, శిఖరాణి చ=శిఖరములను, వివిధాన్= అనేకవిధములైన, తరూంశ్చ=వృక్షములను, ఉత్పాట్య=పెకలించి, తిష్ఠన్తి=నిలచిరి.

తా. వానరసేనానాయకులు పర్వతశిఖరములను ఎత్తి, పెద్ద శిఖరములను, అనేకవిధములైన వృక్షములను పెకలించి యుద్ధసన్నద్ధులై నిలచి ఉండిరి. 12

మూ. ప్రేక్షతో రాక్షసేన్ద్రస్య తాన్యనీకాని భాగశః,
రాఘవప్రియకామార్థం లఙ్కామారురుహుస్తదా. 13

ప్ర. అ. తదా=అప్పుడు, తాని అనీకాని=ఆ సైన్యములు, భాగశః=గుంపులు గుంపులుగా ఏర్పడి, రాక్షసేన్ద్రస్య=రావణుడు, ప్రేక్షతః=చూచుచుండగానే, రాఘ వప్రియకామార్థమ్=రామునకు ప్రియమును చేయు కోరికతో, లఙ్కామ్=లంకను, ఆరురుహుః=ఎక్కినవి.

తా. ఆ వానరసైన్యములు గుంపులు గుంపులుగా ఏర్పడి, రావణుడు చూచుచుండగానే, రామునకు సంతోషము కలిగించవలె నను కోరికతో లంకను ఎక్కినవి. 13

మూ. తే తామ్రవక్త్రా హేమాభా రామార్థే త్యక్తజీవితాః,
లఙ్కామేవాభ్యవర్తన్త సాలభూధరయోధినః. 14

ప్ర. అ. తామ్రవక్త్రాః=ఎఱ్ఱని ముఖములు గలవారు, హేమాభాః=బంగా రము వంటి కాంతి గలవారు, సాలభూధరయోధినః=వృక్షములతోను పర్వతములతోను యుద్ధము చేయువారు అయిన, తే=ఆ వానరులు, రామార్థే=రామునినిమిత్తమై, త్యక్తజీవితాః=విడువబడిన జీవితము గలవారై, లఙ్కామేవ=లంకను గూర్చియే, అభ్యవర్తన్త=వెళ్లిరి.

రాముని కొరకై జీవితములను విడచుటకు ఉద్యుక్తులై వృక్షములను పర్వతములను ఆయుధములనుగా తీసికొని లంకవైపు వెళ్లిరి. 14

మూ. తే ద్రుమైః పర్వతాగ్రైశ్చ ముష్టిభిశ్చ ప్లవంగమాః,
ప్రాకారాగ్రాణ్యసంఖ్యాని మమన్థుస్తోరణాని చ. 15

ప్ర. అ. తే ప్లవంగమాః=ఆ వానరులు, ద్రుమైః=వృక్షములచేత, పర్వతాగ్రైః= పర్వతశిఖరములచేత, ముష్టిభిశ్చ=పిడికిళ్లచేత, అసంఖ్యాని=లెక్కలేనన్ని, ప్రాకారాగ్రాణి= ప్రాకారాగ్రములను, తోరణాని చ=ముఖద్వారములను, మమన్థుః=మథించిరి.

తా. ఆ వానరులు వృక్షములచేత, పర్వతశిఖరములచేత, పిడికిళ్ల చేత అనేకములైన ప్రాకారశిఖరములను, ముఖద్వారములను పడగొట్టిరి. 15

మూ. పరిఖాః పూరయన్తి స్మ ప్రసన్నసలిలాయుతాః,
పాంసుభిః పర్వతాగ్రైశ్చ తృణైః కాష్ఠైశ్చ వానరాః. 16

ప్ర. అ. వానరాః=వానరులు, ప్రసన్నసలిలాయుతాః=నిర్మలమైన ఉదకముతో కూడిన, పరిఖాః=పరిఖలను, పాంసుభిః=పరాగములచేత, పర్వతాగ్రైః చ=పర్వతశిఖరములచేత, తృణైః=తృణములచేత, కాష్ఠైశ్చ=కఱ్ఱలచేత, పూరయన్తి స్మ=నింపిరి.

తా. వానరులు నిర్మలమైన ఉదకముతో నిండిన పరిఖలను, మట్టి, పర్వతశిఖరములు, గడ్డి, కఱ్ఱలు వేసి నింపివేసిరి. 16

మూ. తతః సహస్రయూథాశ్చ కోటియూథాశ్చ యూథపాః,
కోటియూథశతాశ్చాన్యే లఙ్కామారురుహుస్తదా. 17

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సహస్రయూథాశ్చ=వేయి యూథములు గలవారు (కొంతమంది సైనికుల సమూహమునకు యూథ మని పేరు), కోటియూథాశ్చ=కోటి యూథములు కలవారు, కోటియూథశతాశ్చ=కోటి యూథముల శతములు గలవారు అయిన, యూథపాః=యూథనాయకులు, అన్యే చ=ఇతరులు, లఙ్కామ్=లంకను, ఆరురుహుః=ఎక్కిరి.

మూ. అప్పుడు వేయి యూథములు గల యూథనాయకులు, కోటి యూథములు గలవారు, వందకోట్లు యూథములు కలవారు, లంకమీదకు దండెత్తిరి. 17

మూ. కాఞ్చనాని ప్రమర్దన్తస్తోరణాని ప్లవంగమాః,
కైలాసశిఖరాభాణి గోపురాణి ప్రమథ్య చ. 18

ప్ర. అ. ప్లవంగమాః=వానరులు, కాఞ్చనాని=బంగారము వికారమైన, తోరణాని= ముఖద్వారములను, ప్రమర్దన్తః=విరుగగొట్టుచు, కైలాసశిఖరాభాణి=కైలాసశిఖరము వంటి కాంతి గల, గోపురాణి= గోపురములను, ప్రమథ్య చ =పడగొట్టి (లంకను ఆక్రమించిరి).

తా. వానరులు బంగారు ముఖద్వారములను విరుగగొట్టుచు, కైలాస శిఖరముల వంటి గోపురములను పడగొట్టుచు లంకను ఆక్రమించిరి. 18

మూ. ఆప్లవన్తః ప్లవన్తశ్చ గర్జన్తశ్చ ప్లవంగమాః,
లఙ్కాం తామభిధావన్తి మహావారణసంనిభాః. 19

ప్ర. అ. మహావారణసంనిభాః=మహాగజములతో సమానులైన, ప్లవంగమాః=వానరులు, ఆప్లవన్తః=ఎగురుచు, ప్లవన్తశ్చ=దుముకుచు, గర్జన్తశ్చ=గర్జించుచు, తామ్= ఆ, లఙ్కామ్=లంకను గూర్చి, అభిధావన్తి=పరుగెత్తిరి.

తా. మహాగజములవంటి ఆ వానరులు ఎగురుచు, దుముకుచు, గర్జించుచు ఆ లంక వైపు పరుగెత్తిరి. 19

మూ. జయత్యురుబలో రామో లక్ష్మణశ్చ మహాబలః,
రాజా జయతి సుగ్రీవో రాఘవేణాభిపాలితః. 20
ఇత్యేవం ఘోషయన్తశ్చ గర్జన్తశ్చ ప్లవంగమాః,
అభ్యధావన్త లఙ్కాయాః ప్రాకారం కామరూపిణః. 21

ప్ర. అ. కామరూపిణః=స్వేచ్ఛారూపము గల, ప్లవంగమాః=వానరులు, ఉరుబలః= గొప్ప బలము గల, రామః=రాముడు, జయతి=సర్వోత్కర్షగా ఉన్నాడు. మహాబలః= గొప్పబలము గల, లక్ష్మణశ్చ=లక్ష్మణుడు కూడ, సర్వోత్కర్షగా ఉన్నాడు. రాఘవేణ=రామునిచేత, అభిపాలితః=పాలింపబడిన, రాజా=రాజైన, సుగ్రీవః=సుగ్రీవుడు, జయతి= సర్వోత్కర్షగా ఉన్నాడు. ఇత్యేవమ్=ఇట్లు, ఘోషయన్తశ్చ=ఘోషించుచు, గర్జన్తశ్చ= గర్జించుచు, లఙ్కాయాః=లంకయొక్క, ప్రాకారమ్=ప్రాకారమును గూర్చి, అభ్యధావన్త=పరుగెత్తిరి.

తా. కోరిన రూపములు ధరించగలిగిన ఆ వానరులు "గొప్ప బలము గల రాముడు సర్వోత్కర్షగా ఉన్నాడు; మహాబలశాలియైన లక్ష్మణుడు, రామునిచేత రక్షింపబడుచున్న రాజైన సుగ్రీవుడు సర్వోత్కర్షగా ఉన్నారు" అని ఘోషించుచు, గర్జించుచు లంకాప్రాకారమువైపు పరుగెత్తిరి. 20, 21

మూ. వీరబాహుః సుబాహుశ్చ నలశ్చ పనసస్తథా,
నిపీడ్యోపనివిష్టాస్తే ప్రాకారం హరియూథపాః. 22

ప్ర. అ. వీరబాహుః=వీరబాహువు, సుబాహుశ్చ=సుబాహువు, నలశ్చ=నలుడు, తథా=మరియు, పనసః=పనసుడు, తే=ఆ, హరియూథపాః=వానరసేనానాయకులు, ప్రాకారమ్=ప్రాకారమును, నిపీడ్య=పీడించి, ఉపనివిష్టాః=సమీపమునందు నిలిచి ఉండిరి. ఏతస్మిన్ అన్తరే=ఇంతలో, స్కన్ధావారనివేశనమ్=సైన్యము మోహరింపును, చక్రుః=చేసిరి.

తా. వీరబాహువు, సుబాహువు, నలుడు, పనసుడు అను వానరనాయకులు లంకాప్రాకారమును ఆక్రమించి ఉండిరి. ఇంతలో సైన్యమును మోహరించిరి.22

మూ. పూర్వద్వారం తు కుముదః కోటిభిర్దశభిర్వృతః, 23
అవృత్య బలవాంస్తస్థౌ హరిభిర్జితకాశిభిః.

ప్ర. అ. బలవాన్=బలవంతుడైన, కుముదః=కుముదుడు, జితకాశిభిః=జయముతో ప్రకాశించు, కోటిభిః=కోటిమంది, హరిభిః=వానరులతో, వృతః=కూడినవాడై, పూర్వద్వారమ్=తూర్పుద్వారమును (ఆగ్నేయభాగమును), ఆవృత్య=ఆవరించి, తస్థౌ=నిలచెను. (నీలాదులు తూర్పుద్వారము మొదలైనవాటి వద్ద నిలచినట్లు వెనుక చెప్పబడినది గాన ఈ శ్లోకాలలో తూర్పు మొదలైనవాటికి ఆగ్నేయాదులని అర్థము అని వ్యాఖ్యాతలు వ్రాసినారు).

తా. బలవంతుడైన కుముదుడు, జయశీలులైన కోటిమంది వానరులతో కూడి తూర్పుద్వారమును (ఆగ్నేయభాగమును) అడ్డగించుచు నిలచెను. 23

మూ. సహాయార్థే తు తస్యైవ నివిష్టః ప్రసభో హరిః, 24
పనసశ్చ మహాబాహుర్వానరై రభిసంవృతః.

ప్ర. అ. ప్రసభః హరిః=ప్రసభు డను వానరుడు, వానరైః=వానరులతో, అభిసంవృతః= కూడిన, మహాబాహుః=గొప్పబాహువులు గల, పనసశ్చ=పనసుడు, తస్యైవ= ఆతనియొక్కయే, సహాయార్థే=సాహాయ్యము కొరకు, నివిష్టః=నిలచి ఉండెను.

తా. ఆ కుముదునకు సాహాయ్యము చేయుటకై ప్రసభుడు, మహాబాహువైన పనసుడు వానరులతో కలిసి నిలిచి ఉండిరి. 24

మూ. దక్షిణద్వారమాసాద్య వీరః శతబలిః కపిః, 25
అవృత్య బలవాంస్తస్థౌ వింశత్యా కోటిభిర్వృతః.

ప్ర. అ. వీరః=వీరుడైన, బలవాన్=బలవంతుడైన, శతబలిః కపిః=శతబలి అను వానరుడు, వింశత్యా=ఇరవై, కోటిభిః=కోట్లతో, వృతః=కూడినవాడై, దక్షిణద్వారమ్=దక్షిణద్వారమును నైరృతిభాగమును, ఆసాద్య=సమీపించి, ఆవృత్య=దానిని

తా. వీరుడు బలవంతుడూ అయిన శతబలి ఇరవైకోట్ల మంది వానరులతో కలిపి దక్షిణద్వారమును నైరృతిభాగమును అద్దుకొని నిలబడెను.25

మూ. సుషేణః పశ్చిమద్వారం గత్వా తారాపితా హరిః, 26
ఆవృత్య బలవాంస్తస్థౌ కోటికోటిభిరావృతః.

ప్ర. అ. తారాపితా=తారతండ్రి, బలవాన్=బలవంతుడైన, సుషేణః=సుషేణుడను, హరిః=వానరుడు, పశ్చిమద్వారమ్=పశ్చిమద్వారమును గూర్చి, గత్వా=వెళ్లి, కోటికోటిభిః=కోటికోట్లతో, ఆవృతః=కూడినవాడై, ఆవృత్య=ఆవరించి, తస్థౌ=ఉండెను.

తా. బలవంతుడు, తారతండ్రీ అయిన సుషేణుదు నైరృతిద్వారమును కోటికోట్ల వానరులతో కూడి వెళ్లి ఆక్రమించెను. 26

మూ. ఉత్తరద్వారమాగమ్య రామః సౌమిత్రిణా సహ, 27
ఆవృత్య బలవాంస్తస్థౌ సుగ్రీవశ్చ హరీశ్వరః.

ప్ర. అ. సౌమిత్రిణా సహ=లక్ష్మణునితో కూడిన, రామః=రాముడు, బలవాన్= బలవంతుడు, హరీశ్వరః=వానరప్రభువు అయిన, సుగ్రీవశ్చ=సుగ్రీవుడు, ఉత్తరద్వారమ్= ఉత్తరద్వారమును, ఆగమ్య=పొంది, ఆవృత్య=అడ్డగించి, తస్థౌ=నిలచెను.

తా. లక్ష్మణసహితుడైన రాముడు, వానరనాయకుడైన సుగ్రీవుడు ఉత్తరద్వారము చేరి, దానిని అడ్డగించి నిలచిరి. 27

మూ. ఋక్షాణాం భీమకోపానాం ధూమ్రః శత్రునిబర్హణః, 28
వృతః కోట్యా మహావీర్యస్తస్థౌ రామస్య పార్శ్వతః.

ప్ర. అ. శత్రునిబర్హణః=శత్రుసంహారకుడైన, మహావీర్యః=గొప్పపరాక్రమము గల, ధూమ్రః=ధూమ్రుదు, భీమకోపానామ్=భయంకరమైన కోపము గల, ఋక్షాణామ్= భల్లూకములయొక్క, కోట్యా=కోటితో, వృతః=కూడినవాడై, రామస్య=రామునియొక్క, పార్శ్వతః=పార్శ్వమునందు, తస్థౌ=నిలచెను.

తా. శత్రుసంహారకుదు, మహాపరాక్రమవంతుడు అయిన ధూమ్రుదు భయంకరమైన కోపముగల కోటి భల్లూకములతో రాముని ప్రక్కనే నిలచెను.28

మూ. సంనద్ధస్తు మహావీర్యో గదాపాణిర్విభీషణః, 29
వృతో యత్తైస్తు సచివైస్తస్థౌ యత్ర మహాబలః.

ప్ర. అ. మహావీర్యః=గొప్పపరాక్రమము గల, విభీషణః=విభీషణుదు,

ద్ధులైన, సచివైః= మంత్రులతో, వృతః=కూడినవాడై, మహాబలః=గొప్పబలము గల రాముడు, యత్ర= ఎక్కడ ఉండెనో అక్కడ, తస్థౌ=నిలచెను.

తా. గొప్ప పరాక్రమము గల విభీషణుడు, గద హస్తమునందు ధరించి, యుద్ధసంనద్ధుడై, యుద్ధమునకు సంసిద్ధులుగా ఉన్న మంత్రులతో కూడి, మహాబలశాలియైన రాముడు ఉన్న ప్రదేశమునందే నిలచెను. 29

మూ. గజో గవాక్షో గవయః శరభో గన్ధమాదనః, 30
సమన్తా త్పరిధావన్తో రరక్షుర్హరివాహినీమ్.

ప్ర. అ. గజః=గజుడు, గవాక్షః=గవాక్షుడు, గవయః=గవయుడు, శరభః= శరభుడు, గన్ధమాదనః=గంధమాదనుడు, సమన్తాత్=అన్ని వైపులా, పరిధావన్తః= పరుగెత్తుచు, హరివాహినీమ్=వానరసేనను, రరక్షుః=రక్షించిరి.

తా. గజ - గవాక్ష - గవయ - శరభ - గంధమాదనులు అన్ని వైపులా తిరుగుచు వానరసైన్యమును రక్షించిరి. 30

మూ. తతః కోపపరీతాత్మా రావణో రాక్షసేశ్వరః, 31
నిర్యాణం సర్వసైన్యానాం ద్రుతమాజ్ఞాపయత్తదా.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాక్షసేశ్వరః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, కోపపరీతాత్మా=కోపముతో నిండిన మనస్సు కలవాడై, తదా=అప్పుడు, ద్రుతమ్= శీఘ్రముగా, సర్వసైన్యానామ్=సకలసైన్యములయొక్క, నిర్యాణమ్=బయల్వెడలుటను, ఆజ్ఞాపయత్=ఆజ్ఞాపించెను.

తా. పిమ్మట రాక్షసరాజైన రావణుడు కోపముతో నిండిన మనస్సుతో అప్పుడు వెంటనే సర్వసైన్యములు యుద్ధమునకై బయల్వెడలవలె నని ఆజ్ఞాపించెను.

మూ. ఏతచ్ఛ్రుత్వా తదా వాక్యం రావణస్య ముఖేరితమ్, 32
సహసా భీమనిర్ఘోషముద్ఘుష్టం రజనీచరైః.

ప్ర. అ. రావణస్య=రావణునియొక్క, ముఖేరితమ్=ముఖముచేత ఉచ్చరించబడిన, ఏతత్ వాక్యమ్=ఈ వాక్యమును, శ్రుత్వా=విని, తదా=అప్పుడు, రజనీచరైః= రాక్షసులచేత, సహసా=వెంటనే, భీమనిర్ఘోషమ్=భయంకరమైన ధ్వని కలుగునట్లుగా, ఉద్ఘుష్టమ్=ధ్వని చేయుట.

తా. రావణుని ముఖమునుండి ఆ మాటలు వెలువడగానే అప్పుడు రాక్షసులు వెంటనే భయంకరములైన ధ్వనులు కలుగునట్లు సింహనాదములు చేసిరి. 32

మూ. తతః ప్రబోధితా భేర్యశ్చన్ద్రపాణ్డురపుష్కరాః, 33
హేమకోణైరభిహతా రాక్షసానాం సమన్తతః

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సమన్తతః=అన్నివైపులా, రాక్షసానామ్=రాక్షసులయొక్క (చేత), హేమకోణైః=బంగారు దండముల అగ్రములచేత, అభిహతాః=కొట్టబడిన, చన్ద్రపాణ్డురపుష్కరాః=చంద్రుడు వలె తెల్లనైన పుష్కరములు గల (మృదంగము మొదలైన వాద్యముల ముఖమునకు పుష్కర మని పేరు), భేర్యః=భేరీలు, ప్రబోధితాః=మేల్కొలుపబడినవి.

తా. పిమ్మట అన్నివైపులనుండి రాక్షసులు బంగారుదండముల అగ్రములచేత కొట్టుచు చంద్రుడు వలె తెల్లనైన పుష్కరములు గల భేరులను మ్రోగించిరి. 33

మూ. వినేదుశ్చ మహాఘోషాః శఙ్ఖాః శతసహస్రశః, 34
రాక్షసానాం సుఘోరాణాం ముఖమారుతపూరితాః.

ప్ర. అ. సుఘోరాణామ్=చాలభయంకరులైన, రాక్షసానామ్=రాక్షసులయొక్క, ముఖమారుతపూరితాః=ముఖవాయువుచేత నింపబడిన, మహాఘోషాః=గొప్ప ధ్వని గల, శతసహస్రశః=వందలకొలది వేలకొలది, శఙ్ఖాః=శంఖములు, వినేదుశ్చ=ధ్వని చేసినవి.

తా. భయంకరులైన రాక్షసుల ముఖవాయువులచేత నింపబడినవై, వందలకొలది, వేలకొలది శంఖములు గొప్ప ఘోషముతో ధ్వని చేసినవి. 34

మూ. తే బభుః శుభనీలాఙ్గాః సశఙ్ఖా రజనీచరాః, 35
విద్యున్మణ్డలసంనద్ధాః సబలాకా ఇవామ్బుదాః.

ప్ర. అ. శుభనీలాఙ్గాః=సుందరమైన నల్లని శరీరములు గల, సశఙ్ఖాః=శంఖములతో కూడిన, రజనీచరాః=రాక్షసులు, విద్యున్మణ్డలసంనద్ధాః=మెరుపుల మండలములతో చుట్టబడిన, సబలాకాః=కొంగలతో కూడిన, అమ్బుదాః ఇవ=మేఘముల వలె, బభుః=ప్రకాశించిరి.

తా. శంఖములు చేతులలో ధరించి ఉన్న, అందమైన నల్లని శరీరములు గల రాక్షసులు, మెరుపుల మండలముచే చుట్టబడిన, కొంగలతో కూడిన మేఘముల వలె ఉండిరి. 35

మూ. విష్పతన్తి తతః సైన్యా హృష్టా రావణచోదితాః, 36
సమయే పూర్యమాణస్య వేగా ఇవ మహోదధేః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రావణచోదితాః=రావణునిచేత ప్రేరేపింపబడిన, సైన్యాః= సైనికులు, హృష్టాః=సంతోషించినవారై, సమయే=ప్రలయసమయమునందు, పూర్యమాణస్య=నింపబడుచున్న, మహోదధేః=మహాసముద్రము

నిష్పతన్తి=బైటకువచ్చుచున్నారు(వచ్చిరి).

తా. అప్పుడు రావణునిచేత ప్రేరేపింపబడిన సైనికులు సంతోషించుచు ప్రలయకాలములో నిండిపోవుచున్న సముద్రపు జలప్రవాహముల వలె బయలుదేరిరి.

మూ. తతో వానరసైన్యేన ముక్తో నాదః సమన్తతః, 37
మలయః పూరితో యేనససానుప్రస్థకన్దరః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, యేన=దేనిచేత, ససానుప్రస్థకన్దరః=చరియలతోను, లోయలతోను, గుహలతోను కూడిన, మలయః=మలయపర్వతము, పూరితః=నింపబడినదో, అట్టి, నాదః=ధ్వని, సమన్తతః=అంతటా, వానరసైన్యేన=వానరుల సైన్యముచేత, ముక్తః=విడువబడినది.

తా. పిమ్మట వానరసైన్యము అన్నిప్రదేశములందు చేసిన ధ్వని చరియలతోను, విశాలశిలలతోను, గుహలతోను కూడిన మలయపర్వతమును నింపివేసినది. 37

మూ. శఙ్ఖదున్దుభినిర్ఘోషః సింహనాదస్తరస్వినామ్, 38
పృథివీం చాన్తరిక్షం చ సాగరం చాభ్యనాదయత్.

ప్ర. అ. తరస్వినామ్=బలవంతులైన ఆ రాక్షసులయొక్క, శఙ్ఖదున్దుభినిర్ఘోషః=శంఖములయొక్క దుందుభులయొక్క ధ్వని, సింహనాదః=((వానరుల) సింహనాదము, పృథివీమ్=భూమిని, అన్తరిక్షం చ=ఆకాశమును, సాగరం చ=సాగరమును, అభ్యనాదయత్=ధ్వనింపచేసెను.

తా. బలవంతులైన ఆ రాక్షసుల శంఖధ్వని, దుందుభిధ్వని, వానరుల సింహనాదము భూమ్యాకాశసముద్రములను ధ్వనింపచేసెను. 38

మూ. గజానాం బృంహితైః సార్ధం హయానాం హేషితైరపి, 39
రథానాం నేమినిర్ఘోషై రక్షసాం పదనిఃస్వనైః.

ప్ర. అ. గజానామ్=ఏనుగులయొక్క, బృంహితైః సార్ధమ్=ఘీంకారములతోను, హయానామ్=అశ్వములయొక్క, హేషితైరపి=సకిలింపులతోను, రథానామ్=రథములయొక్క, నేమినిర్ఘోషైః=చక్రాంతముల ధ్వనులతోను, రక్షసామ్=రాక్షసులయొక్క, పదనిఃస్వనైః= పాదధ్వనులతోను (శంఖాదిధ్వని భూమ్యాదులందు వ్యాపించెను).

తా. గజముల ఘీంకారములతోను, గుఱ్ఱముల సకిలింపులతోను, రథచక్ర ధ్వనులతోను, రాక్షసుల పాదధ్వనులతోను కలిసి శంఖాదిధ్వని భూమ్యాకాశాదులందు వ్యాపించెను. 39

మూ. ఏతస్మిన్నన్తరే ఘోరః సంగ్రామః సమపద్యత, 40
రక్షసాం వానరాణాం చ యథా దేవాసురే పురా.

ప్ర. అ. ఏతస్మిన్ అన్తరే=ఇంతలో, రక్షసామ్=రాక్షసులకు, వానరాణాం చ= వానరులకు, పురా=పూర్వము, దేవాసురే యథా=దేవాసురయుద్ధమునందువలె, ఘోరః= ఘోరమైన, సంగ్రామః=యుద్ధము, సమపద్యత=జరిగెను.

తా. ఇంతలో, పూర్వము దేవాసురుల మధ్య జరిగినట్లు, రాక్షసుల వానరుల మధ్య ఘోరమైన యుద్ధము జరిగెను. 40

మూ. తే గదాభిః ప్రదీప్తాభిః శక్తిశూలపరశ్వధైః 41
విజఘ్నుర్వానరాన్ సర్వాన్ కథయన్తః స్వవిక్రమాన్.

ప. అ. తే=ఆ రాక్షసులు, స్వవిక్రమాన్=తమపరాక్రమములను, కథయన్తః=చెప్పుచు, ప్రదీప్తాభిః= ప్రకాశించుచున్న, గదాభిః=గదలచేత, శక్తి శూలపరశ్వధైః=శక్తులచేత, శూలములచేత, గొడ్డళ్ళచేత, సర్వాన్= సమస్తమైన, వానరాన్=వానరులను, విజఘ్నుః=కొట్టిరి.

తా. ఆ రాక్షసులు తమ పరాక్రమమును గూర్చి చెప్పుచు వానరులను ప్రకాశించుచున్న గదలతోను, శక్తులతోను, శూలములతోను, గండ్రగొడ్డళ్ళతోను కొట్టిరి. 41

మూ. తతో వృక్షైర్మహాకాయాః పర్వతాగ్రైశ్చ వానరాః, 42
నిజఘ్నుస్తాని రక్షాంసి నఖైర్దన్తైశ్చ వేగినః,
రాజా జయతి సుగ్రీవ ఇతి శబ్దో మహానభూత్. 43

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాకాయాః=పెద్ద శరీరములు గల, వానరాః= వానరులు, వేగినః=వేగము గలవారై, వృక్షైః=వృక్షములతోను, పర్వతా గ్రైశ్చ= పర్వతశిఖరములతోను, నఖైః=గోళ్లతోను, దన్తైశ్చ=దంతములతోను, తాని రక్షాంసి=ఆ రాక్షసులను, నిజఘ్నుః=కొట్టిరి. రాజా=రాజైన, సుగ్రీవః=సుగ్రీవుడు, జయతి= సర్వోత్కర్షగా ఉన్నాడు, ఇతి=అని, మహాన్=గొప్ప, శబ్దః=శబ్దము, అభూత్= ఆయెను.

తా. పిమ్మట పెద్ద శరీరములు గల వానరులు వేగముగా ఆ రాక్షసులను వృక్షములతోను, పర్వతశిఖరములతోను కొట్టిరి. "రాజైన సుగ్రీవుడు సర్వోత్కర్షగా ఉన్నాడు" అను గొప్ప ధ్వని కూడ అక్కడ వ్యాపించెను. 42 - 43

మూ. రాజన్ జయ జయేత్యుక్త్వా స్వస్వనామకథాం తతః,
రాక్షసాస్త్వపరే భీమాః ప్రాకారస్థా మహీం గతాన్, 44

ప్ర. అ. తతః=అటుపిమ్మట, భీమాః=భయంకరులైన, అపరే=మరికొందరు, రాక్షసాస్తు=రాక్షసులైతే, రాజన్=రాజా! జయ జయ=జయించుము జయించుము, ఇతి=అని, ఉక్త్వా=పలికి, స్వస్వనామకథామ్=తమ తమ పేరును చెప్పటను చేయుచు, ప్రాకారస్థాః=ప్రాకారముమీద ఉన్నవారై, మహీమ్=భూమిని, గతాన్=పొందిన, వానరాన్=వానరులను, భిన్దిపాలైశ్చ=భిందిపాలములచేత, శూలైశ్చైవ=శూలములచేత, వ్యదారయన్=చీల్చిరి.

తా. భయంకరులైన మరి కొందరు రాక్షసులు ప్రాకారముపైన ఉండి "రాజా! నీకు జయము కలుగుగాక, జయము కలుగుగాక" అని పలుకుచు, తమ తమ పేర్లు చెప్పుచు, నేలమీద ఉన్న వానరులను భిందిపాలములతోను, శూలములతోను చీల్చిరి. 44

మూ. వానరాశ్చాపి సంక్రుద్ధాః ప్రాకారస్థాన్ మహీం గతాః, 45
రాక్షసాన్ పాతయామాసుః ఖమాప్లుత్య స్వబాహుభిః.

ప్ర. అ. మహీం గతాః=భూమిని పొందిన, వానరాశ్చాపి=వానరులు కూడ, సంక్రుద్ధాః=కోపించినవారై, ఖమ్=ఆకాశమును గూర్చి, ఆప్లుత్య=ఎగిరి, స్వబాహుభిః=తమ బాహువులచేత, ప్రాకారస్థాన్=ప్రాకారముపై నున్న, రాక్షసాన్=రాక్షసులను, పాతయామాసుః=పడద్రోసిరి.

తా. నేలమీద ఉన్న వానరులు కోపించి, ఆకాశములోనికి ఎగిరి, ప్రాకారముమీద ఉన్న రాక్షసులను తమ బాహువులతో లాగి క్రింద పడద్రోసిరి.

మూ. స సంప్రహారస్తుములో మాంసశోణితకర్దమః, 46
రక్షసాం వానరాణాం చ సంబభూవాద్భుతోపమః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యేయుద్ధకాణ్డే ద్విచత్వారింశః సర్గః.

ప్ర. అ. రక్షసామ్=రాక్షసులయొక్క, వానరాణాం చ=వానరులయొక్క, సః=ఆ, మాంసశోణితకర్దమః=రక్తమాంసము లను బురద గల, తుములః=వ్యాకులమైన, సంప్రహారః=యుద్ధము, అద్భుతోపమః=ఆశ్చర్యకరము, సంబభూవ=ఆయెను.

తా. ఆ రాక్షసవానరుల మధ్య జరిగిన, మాంసరక్తము లను బురదతో నిండిన ఆ వ్యాకులమైన యుద్ధము ఆశ్చర్యకరముగా ఉండెను. 46

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నలుబదిరెండవ సర్గ సమాప్తము.

అథ త్రిచత్వారింశః సర్గః

[ద్వంద్వయుద్ధములో వానరులు రాక్షసులను ఓడించుట.]

మూ. యుధ్యతాం తు తతస్తేషాం వానరాణాం మహాత్మనామ్,
రక్షసాం సమ్బభూవాథ బలరోషః సుదారుణః. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాత్మనామ్=గొప్పబుద్ధిగల, తేషాం వానరాణామ్=ఆ వానరులు, రక్షసాం చ=రాక్షసులు, యుధ్యతామ్=యుద్ధము చేయుచుండగా, అథ=అటుపిమ్మట, సుదారుణః=చాల భయంకరమైన, బల రోషః=సైన్యమునందు రోషము, సంబభూవ=కలిగెను.

తా. పిమ్మట ఆ మహాత్ములైన వానరులు రాక్షసులు యుద్ధము చేయుచుండగా సైన్యమునందు, చాలా భయంకరమైన రోషావేశము కలిగెను.

మూ. తే హయైః కాఞ్చనాపీడైర్గజైశ్చాగ్నిశిఖోపమైః,
రథైశ్చాదిత్యసంకాశైః కవచైశ్చ మనోరమైః. 2
నిర్యయూ రాక్షసవ్యాఘ్రా నాదయన్తో దిశో దశ,
రాక్షసా భీమకర్మాణో రావణస్య జయైషిణః. 3

ప్ర. అ. రావణస్య=రావణునియొక్క, జయైషిణః=జయమును కోరుచున్న, రాక్షసవ్యాఘ్రాః=రాక్షసశ్రేష్ఠులైన, భీమకర్మాణః=భయంకరమైన కర్మ గల, తే రాక్షసాః=ఆ రాక్షసులు, కాఞ్చనాపీడైః=బంగారు శిరోభూషణములు గల, హయైః=గుఱ్ఱములతోను, అగ్నిశిఖోపమైః=అగ్నిజ్వాలల వంటి, గజైశ్చ=గజములతోను, ఆదిత్యసంకాశైః=సూర్యునితో సమానములైన, రథైః=రథములతోను, మనో రమైః=మనోహరములైన, కవచైశ్చ= కవచములతోను, దశ=పది, దిశః=దిక్కులను, నాదయన్తః=ధ్వనింపచేయుచు, నిర్యయుః=బయల్వెడలిరి.

తా. భయంకరమైన పనులు చేయు రాక్షసశ్రేష్ఠులైన ఆ రాక్షసులు, రావణునకు జయము కలగవలె నని కోరుచు, పది దిక్కులను ధ్వనింపచేయుచు, బంగారు శిరోభూషణములు గల గుఱ్ఱములతోను, అగ్నిజ్వాలలవంటి ఏనుగులతోను, సూర్యునివంటి రథములతోను, మనోహరములైన కవచములతోను బయల్వెడలిరి.

మూ. వానరాణామపి చమూర్బృహతీ జయమిచ్ఛతామ్,
అభ్యధావత తాం సేనాం రక్షసాం ఘోరకర్మణామ్. 4

ప్ర. అ. జయమ్=జయమును, ఇచ్ఛతామ్=కోరుచున్న, వానరాణామ్=వానరులయొక్క, బృహతీ=గొప్పదైన, చమూః అపి=సేన కూడ,

ఘోరకర్మణామ్=ఘోరమైన కర్మ గల, రక్షసామ్=రాక్షసులయొక్క, తాం సేనామ్=ఆ సేననుగూర్చి, అభ్యధావత=పరుగెత్తెను.

తా. జయమును కోరుచున్న వానరుల గొప్ప సేన కూడ ఘోరములైన పనులు చేయు ఆ రాక్షసుల సైన్యమునకు ఎదురుగా పరుగెత్తెను. 4

మూ. ఏతస్మిన్నన్తరే తేషామన్యోన్యమభిధావతామ్,
రక్షసాం వానరాణాం చ ద్వన్ద్వయుద్ధమవర్తత. 5

ప్ర. అ. ఏతస్మిన్ అన్తరే=ఇంతలో, అన్యోన్యమ్=పరస్పరము, అభిధావతామ్=ఎదురుగా పరుగెత్తుచున్న, తేషామ్=ఆ, రక్షసామ్=రాక్షసులకు, వానరాణాం చ=వానరులకు, ద్వన్ద్వయుద్ధమ్=ద్వంద్వయుద్ధము, అవర్తత=జరిగెను.

తా. ఇంతలో ఒకరికొకరు ఎదురుగా పరుగెత్తుచున్న ఆ రాక్షసులకు, వానరులకు మధ్య ద్వంద్వయుద్ధము జరిగెను. 5

మూ. అఙ్గదేనేన్ద్రజిత్సార్ధం వాలిపుత్రేణ రాక్షసః,
అయుధ్యత మహాతేజాస్త్ర్యమ్బకేణ యథాన్ధకః. 6

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రాక్షసః=రాక్షసుడైన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, వాలిపుత్రేణ=వాలిపుత్రుడైన, అఙ్గదేన సార్ధమ్=అంగదునితో కూడ, అన్ధకః= అంధకాసురుడు, త్ర్యమ్బకేణ యథా=శివునితో వలె, అయుధ్యత=యుద్ధము చేసెను.

తా. గొప్ప తేజస్సు గల ఇంద్రజిత్తు వాలిపుత్రుడైన అంగదునితో, అంధకాసురుడు శివునితో యుద్ధము చేసినట్లు యుద్ధము చేసెను. 6

మూ. ప్రజఙ్ఘేన చ సంపాతిర్నిత్యం దుర్ధర్షణో రణే,
జమ్బుమాలినమారబ్ధో హనుమానపి వానరః. 7

ప్ర. అ. రణే=యుద్ధమునందు, నిత్యమ్=ఎల్లప్పుడు, దుర్ధర్షణః=ఎదిరింప శక్యముకాని, సంపాతిః=సంపాతి అను వానరుడు, ప్రజఙ్ఘేన=ప్రజంఘునితో యుద్ధము చేసెను. వానరః=వానరుడైన, హనుమానపి=హనుమంతుడు, జమ్బుమాలినమ్=జంబుమాలిని, ఆరబ్ధః=(చంపుటకు) ప్రారంభించెను.

తా. ఎల్లప్పుడు యుద్ధములో ఎదిరింప శక్యము కాని సంపాతి అను వానరుడు ప్రజంఘునితోను, హనుమంతుడు జంబుమాలితోను యుద్ధము చేసెను.

మూ. సంగతస్తు మహాక్రోధో రాక్షసో రావణానుజః,

ప్ర. అ. మహాక్రోధః=గొప్ప కోపము గల, రావణానుజః=రావణుని తమ్ముడైన, రాక్షసః=రాక్షసుడైన, విభీషణః=విభీషణుడు, సమరే=యుద్ధమునందు, తీక్ష్ణవేగేన= తీక్ష్ణమైన వేగము గల, శత్రుఘ్నేన=శత్రుఘ్నునితో, సంగతః=కలిసెను.

తా. రావణుని తమ్ముడైన విభీషణుడు తీవ్రమైన వేగము గల శత్రుఘ్నునితో చాల కోపముతో యుద్ధము చేసెను. 8

మూ. తపనేన గజః సార్ధం రాక్షసేన మహాబలః,
నికుమ్భేన మహాతేజా నీలోఽపి సమయుధ్యత. 9

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, గజః=గజుడు, తపనేన=తపనుడను, రాక్షసేన సార్ధమ్=రాక్షసునితోను, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, నీలోఽపి=నీలుడు కూడ, నికుమ్భేన=నికుంభునితోను, సమయుధ్యత=యుద్ధముచేసెను.

తా. గొప్ప బలము గల గజుడు తపను డను రాక్షసునితోను, గొప్ప తేజస్సు గల నీలుడు నికుంభునితోను యుద్ధము చేసెను. 9

మూ. వానరేన్ద్రస్తు సుగ్రీవః ప్రఘసేన సుసంగతః,
సంగతః సమరే శ్రీమాన్విరూపాక్షేణ లక్ష్మణః. 10

ప్ర. అ. వానరేన్ద్రః=వానరరాజైన, సుగ్రీవః=సుగ్రీవుడు, ప్రఘసేన=ప్రఘసునితో, సుసంగతః=తలబడెను. శ్రీమాన్=శ్రీమంతుడైన, లక్ష్మణః=లక్ష్మణుడు, విరూపాక్షేణ=విరూపాక్షునితో, సమరే=యుద్ధమునందు, సంగతః=కలిసినాడు.

తా. వానరరాజైన సుగ్రీవుడు ప్రఘసునితోను, శ్రీమంతుడైన లక్ష్మణుడు విరూపాక్షునితోను యుద్ధమునకై తలబడిరి. 10

మూ. అగ్నికేతుః సుదుర్ధర్షో రశ్మికేతుశ్చ రాక్షసః,
మిత్రఘ్నో యజ్ఞకోపశ్చ రామేణ సహ సంగతాః. 11

ప్ర. అ. సుదుర్ధర్షః=జయించుటకు చాల కష్టమైన, అగ్నికేతుః=అగ్నికేతువు, రాక్షసః=రాక్షసుడైన, రశ్మికేతుశ్చ=రశ్మికేతువు, మిత్రఘ్నః=మిత్రఘ్నుడు, యజ్ఞకోపశ్చ= యజ్ఞకోపుడు, రామేణ సహ=రామునితో కూడ, సంగతాః=తలబడిరి.

తా. ఎదిరింప శక్యము కాని అగ్నికేతువు, రశ్మికేతువు, మిత్రఘ్నుడు, యజ్ఞకోపుడు రామునితో యుద్ధానికి తలబడిరి. 11

మూ. వజ్రముష్టిశ్చ మైన్దేన ద్వివిదేనాశనిప్రభః,
రాక్షసాభ్యాం సుఘోరాభ్యాం కపిముఖ్యౌ సమాగతౌ. 12

నిప్రభుడు, ద్వివిదేన=ద్వివిదునితోను తలబడెను. కపిముఖ్యౌ=వానరులలో ముఖ్యులైన మైందద్వివిదులు, సుఘోరాభ్యామ్=చాల భయంకరులైన, రాక్షసాభ్యామ్=రాక్షసులతో, సమాగతౌ=కలిసిరి.

తా. వజ్రముష్టి మైందునితోను, అశనిప్రభుడు ద్వివిదునితోను తలబడిరి. ఆ వానరముఖ్యు లిద్దరూ భయంకరులైన ఆ రాక్షసులతో తలబడిరి. 12

మూ. వీరః ప్రతపనో ఘోరో రాక్షసో రణదుర్ధరః,
సమరే తీక్ష్ణవేగేన నలేన సమయుధ్యత. 13

ప్ర. అ. వీరః=వీరుడు, ఘోరః=భయంకరుడు, రణదుర్ధరః=యుద్ధమునందు సహింప శక్యము కానివాడు అయిన, ప్రతపనః=ప్రతపనుడు, సమరే=యుద్ధమునందు, తీక్ష్ణవేగేన=తీక్ష్ణమైన వేగముగల, నలేన=నలునితో, సమయుధ్యత=యుద్ధము చేసెను.

తా. వీరుడు, యుద్ధములో ఎదిరింప శక్యము కానివాడు, భయంకరుడు అయిన ప్రతపనుడు అను రాక్షసుడు, యుద్ధములో తీవ్రమైన వేగము గల నలునితో యుద్ధము చేసెను. 13

మూ. ధర్మస్య పుత్రో బలవాన్సుషేణ ఇతి విశ్రుతః,
స విద్యున్మాలినా సార్ధమయుధ్యత మహాకపిః. 14

ప్ర. అ. ధర్మస్య=యమునియొక్క, పుత్రః=పుత్రుడు, బలవాన్=బలవంతుడు, సుషేణః ఇతి=సుషేణుడు అని, విశ్రుతః=ప్రసిద్ధుడు అయిన, సః మహాకపిః=ఆ గొప్ప వానరుడు, విద్యున్మాలినా సార్ధమ్=విద్యున్మాలితో కూడ, అయుధ్యత=యుద్ధము చేసెను.

తా. యముని పుత్రుడు, బలవంతుడు, వానరశ్రేష్ఠుడు అయిన సుషేణుడు విద్యున్మాలితో యుద్ధము చేసెను. 14

మూ. వానరాశ్చాపరే ఘోరా రాక్షసైరపరైః సహ,
ద్వన్ద్వం సమీయుః సహసా యుద్ధ్వా చ బహుభిః సహ. 15

ప్ర. అ. ఘోరాః=భయంకరులైన, అపరే=మరికొందరు, వానరాశ్చ=వానరులుకూడ, బహుభిః సహ=చాలమందితో, యుద్ధ్వా చ=యుద్ధము చేసి, అపరైః=ఇతరులైన, రాక్షసైః సహ=రాక్షసులతో కూడ, ద్వన్ద్వం సమీయుః=ద్వంద్వమును పొందిరి.

తా. భయంకరులైన ఇతరవానరులు కూడ ముందుగా చాలమందితో యుద్ధము చేసి, పిమ్మట ఇతరరాక్షసులతో ద్వంద్వయుద్ధమునకు దిగిరి. 15

మూ. తత్రాసీత్సుమహద్యుద్ధం తుములం రోమహర్షణమ్,
రక్షసాం వానరాణాం చ వీరాణాం జయమిచ్ఛతామ్. 16

ప్ర. అ. తత్ర=అక్కడ, జయమ్=జయమును, ఇచ్ఛతామ్=కోరుచున్న, వీరాణామ్=వీరులైన, రక్షసామ్=రాక్షసులకు, వానరాణాం చ=వానరులకు, రోమహర్షణమ్=రోమాంచమును కలిగించేది, తుములమ్=వ్యాకులము అయిన, సుమహత్=చాల గొప్పదైన, యుద్ధమ్=యుద్ధము, ఆసీత్=ఆయెను.

తా. అక్కడ జయమును కోరుచున్న వీరులైన రాక్షసవానరుల మధ్య రోమాంచమును కలిగించే వ్యాకులమైన గొప్ప యుద్ధము జరిగెను. 16

మూ. హరిరాక్షసదేహేభ్యః ప్రసృతాః కేశశాద్వలాః,
శరీరసంఘాటవహాః ప్రసుస్రుః శోణితాపగాః. 17

ప్ర. అ. హరిరాక్షసదేహేభ్యః=వానరులయొక్క రాక్షసులయొక్క దేహములనుండి, ప్రసృతాః=ప్రసరించినవి, కేశశాద్వలాః=కేశము లను గడ్డి గలవి, శరీరసంఘాటవహాః=శరీరము లను కట్టమోపులను మోయునవి అయిన, శోణితాపగాః=రక్తనదులు, ప్రసుస్రుః=ప్రవహించినవి.

తా. అప్పుడు వానరరాక్షసుల శరీరములనుండి స్రవించిన రక్తనదులు ప్రవహించెను. ఆ ప్రవాహములలో కేశములు గడ్డికుప్పల వలె, శరీరములు కట్టెల వలె కొట్టుకొని పోవుచుండెను. 17

మూ. ఆజఘానేన్ద్రజిత్క్రుద్ధో వజ్రేణేవ శతక్రతుః,
అఙ్గదం గదయా వీరం శత్రుసైన్యవిదారణమ్. 18

ప్ర. అ. క్రుద్ధః=కోపించిన, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, శతక్రతుః=దేవేంద్రుడు, వజ్రేణేవ=వజ్రముచేత వలె, గదయా=గదచేత, శత్రుసైన్యవిదారణమ్=శత్రుసైన్యమును చీల్చివేయుచున్న, వీరమ్=వీరుడైన, అఙ్గదమ్=అంగదుని, ఆజఘాన=కొట్టెను.

తా. ఇంద్రజిత్తు కోపించినవాడై, శత్రుసైన్యమును చీల్చివేయుచున్న వీరుడైన అంగదుణ్ణి, దేవేంద్రుడు వజ్రాయుధముతో కొట్టినట్లు గదతో కొట్టెను.

మూ. తస్య కాఞ్చనచిత్రాఙ్గం రథం సాశ్వం ససారథిమ్,
జఘాన సమరే శ్రీమానఙ్గదో వేగవాన్ హరిః. 19

ప్ర. అ. హరిః=వానరుడైన, అఙ్గదః=అంగదుడు, వేగవాన్=వేగము గలవాడై, సమరే=యుద్ధమునందు, తస్య=వానియొక్క, కాఞ్చనచిత్రాఙ్గమ్=బంగారుముచేత చిత్రమైన అవయవములు గల, సాశ్వమ్=గుఱ్ఱములతో గూడిన,

తా. అంగదుడు వేగమును చూపుచు ఆ ఇంద్రజిత్తు ఎక్కిన బంగారముచేత చిత్రములైన చక్రాద్యవయవములు గల రథమును విరుగగొట్టి గుఱ్ఱములను, సారథిని చంపివేసెను. 19

మూ. సంపాతిస్తు ప్రజఙ్ఘేన త్రిభిర్బాణైః సమాహతః,
నిజఘానాశ్వకర్ణేన ప్రజఙ్ఘం రణమూర్ధని. 20

ప్ర. అ. ప్రజఙ్ఘేన=ప్రజంఘునిచేత, త్రిభిః=మూడు, బాణైః=బాణములతో, సమాహతః=కొట్టబడిన, సంపాతిస్తు=సంపాతియైతే, రణమూర్ధని= యుద్ధాగ్రభాగమునందు, అశ్వకర్ణేన=మద్దిచెట్టుతో, ప్రజఙ్ఘమ్=ప్రజంఘుణ్ణి, నిజఘాన= చంపెను.

తా. ప్రజంఘుడు మూడు బాణములు ప్రయోగించి కొట్టగా సంపాతి రణాగ్రమునందు ఆ ప్రజంఘుని మద్దిచెట్టుతో చంపివేసెను. 20

మూ. జమ్బుమాలీ రథస్థస్తు రథశక్త్యా మహాబలః,
బిభేద సమరే క్రుద్ధో హనూమన్తం స్తనాన్తరే. 21

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, రథస్థః=రథముమీదనున్న, జమ్బుమాలీ=జమ్బుమాలి, క్రుద్ధః=కోపించినవాడై, సమరే=యుద్ధమునందు, హనూమన్తమ్=హనుమంతుని, రథశక్త్యా=రథమునందున్న శక్తితో, స్తనాన్తరే=వక్షఃస్థలమునందు, బిభేద= భేదించెను.

తా. మహాబలుడైన జంబుమాలి రథస్థుడై, చాల కోపించి, యుద్ధమునందు హనుమంతుని వక్షస్థలమునందు శక్తి అను ఆయుధముతో, వక్షస్థలము బ్రద్దలగునట్లు కొట్టెను. 21

మూ. తస్య తం రథమాస్థాయ హనూమాన్ మారుతాత్మజః,
ప్రమమాథ తలేనాశు సహ తేనైవ రక్షసా. 22

ప్ర. అ. మారుతాత్మజః=వాయుపుత్రుడైన, హనుమాన్=హనుమంతుడు, తస్య= వానియొక్క, తం రథమ్=ఆ రథమును, ఆస్థాయ=ఎక్కి, ఆశు=శీఘ్రముగా, తేన రక్షసా సహైవ=ఆ రాక్షసునితో, తలేన=అరచేతిచేత, ప్రమమాథ=నశింపచేసెను.

తా. వాయుపుత్రుడైన హనుమంతుడు శీఘ్రముగా వాని రథము నెక్కి అరచేతి దెబ్బలతో ఆ రాక్షసుణ్ణి, రథమునూ కూడ నశింపచేసెను. 22

మూ. నదన్ ప్రతపనో ఘోరో నలం సోఽభ్యనుధావత,
నలః ప్రతపనస్యాశు పాతయామాస చక్షుషీ. 23

చేయుచు, నలమ్=నలునిగూర్చి, అభ్యధావత=పరుగెత్తెను. నలః=నలుడు, ఆశు=వెంటనే, ప్రతపనస్య=ప్రతపనునియొక్క, చక్షుషీ=నేత్రములను, పాతయామాస=పడగొట్టెను.

తా. భయంకరుడైన ఆ ప్రతపనుడు గర్జించుచు నలునిమీదికి పరుగెత్తగా వెంటనే నలుడు వాని నేత్రములను పడగొట్టెను. 23

మూ. భిన్నగాత్రః శరైస్తీక్ష్ణైః క్షిప్రహస్తేన రక్షసా,
గ్రసన్తమివ సైన్యాని ప్రఘసం వానరాధిపః, 24
సుగ్రీవః సప్తపర్ణేన నిజఘాన జవేన చ.

ప్ర. అ. క్షిప్రహస్తేన=శీఘ్రమైన హస్తము గల, రక్షసా=రాక్షసునిచేత, తీక్ష్ణైః= తీక్ష్ణములైన, శరైః=బాణములచేత, భిన్నగాత్రః=భేదించబడిన అవయవములు గల, వానరాధిపః=వానరరాజైన, సుగ్రీవః=సుగ్రీవుడు, సైన్యాని=సైన్యములను, గ్రసన్తమివ=మ్రింగివేయుచున్నవాడు వలె ఉన్న, ప్రఘసమ్=ప్రఘసుణ్ణి, సప్తపర్ణేన= సప్తపర్ణవృక్షముతో, జవేన=వేగముచేత, నిజఘాన=చంపెను.

తా. హస్తలాఘవము గల ప్రఘసుడు వాడియైన బాణములచేత శరీరము నంతనూ భేదించగా, వానరరాజైన సుగ్రీవుడు, వేగము చూపుచు, సైన్యమును మ్రింగివేయుచున్నాడా అన్నట్లున్న ఆ రాక్షసుణ్ణి సప్తపర్ణవృక్షముచేత చంపివేసెను. 24

మూ. ప్రపీడ్య శరవర్షేణ రాక్షసం భీమదర్శనమ్, 25
నిజఘాన విరూపాక్షం శరేణైకేన లక్ష్మణః.

ప్ర. అ. లక్ష్మణః=లక్ష్మణుడు, భీమదర్శనమ్=భయంకరమైన దర్శనము గల, రాక్షసమ్= రాక్షసుడైన, విరూపాక్షమ్=విరూపాక్షుణ్ణి, శరవర్షేణ=బాణవర్షము చేత, నిపీడ్య=పీడించి, ఏకేన=ఒక, శరేణ=బాణముచేత, నిజఘాన=చంపెను.

తా. లక్ష్మణుడు చూచుటకు భయంకరుడైన విరూపాక్షుణ్ణి బాణవర్షముచేత పీడించి, ఒక్క బాణముతో చంపివేసెను. 25

మూ. అగ్నికేతుశ్చ దుర్ధర్షో రశ్మికేతుశ్చ రాక్షసః, 26
మిత్రఘ్నో యజ్ఞకోపశ్చ రామం నిర్బిభిదుః శరైః.

ప్ర. అ. దుర్ధర్షః=ఎదిరింప శక్యము కాని, అగ్నికేతుశ్చ =అగ్నికేతువు, రాక్షసః= రాక్షసుడైన, రశ్మికేతుశ్చ=రశ్మికేతువు, మిత్రఘ్నః=మిత్రఘ్నుడు, యజ్ఞకోపశ్చ=యజ్ఞకోపుడు, రామమ్=రాముణ్ణి, శరైః=బాణములచేత, నిర్బిభిదుః=భేదించిరి.

యజ్ఞకోపుడు రాముణ్ణి బాణాలతో భేదించిరి (గాయపరిచిరి). 26

మూ. తేషాం చతుర్ణాం రామస్తు శిరాంసి సమరే శరైః,
క్రుద్ధశ్చతుర్భిశ్చిచ్ఛేద ఘోరైరగ్నిశిఖోపమైః. 27

ప్ర. అ. రామస్తు=రాముడైతే, క్రుద్ధః=కోపించినవాడై, సమరే=యుద్ధమునందు, ఘోరైః=భయంకరములైన, అగ్నిశిఖోపమైః=అగ్నిజ్వాలలతో సమానములైన, చతుర్భిః= నాలుగు, శరైః=బాణములచేత, తేషామ్=ఆ, చతుర్ణామ్=నలుగురి యొక్క, శిరాంసి= శిరస్సులను, చిచ్ఛేద=ఛేదించెను.

తా. రాముడు కోపించి అగ్నిజ్వాలలవంటి నాలుగు భయంకరములైన బాణములతో యుద్ధమునందు ఆ నలుగురి శిరస్సులను ఛేదించెను. 27

మూ. వజ్రముష్టిస్తు మైన్దేన ముష్టినా నిహతో రణే,
పపాత సరథః సాశ్వః పురాట్ట ఇవ భూతలే. 28

ప్ర. అ. వజ్రముష్టిస్తు=వజ్రముష్టియైతే, రణే=యుద్ధమునందు, మైన్దేన=మైందునిచేత, ముష్టినా=పిడికిలిచేత, నిహతః=కొట్టబడినవాడై, సరథః=రథముతో కూడినవాడై, సాశ్వః=గుఱ్ఱములతో కూడినవాడై, పురాట్టః ఇవ=పట్టణప్రాకార శిఖరమువలె, భూతలే=నేలమీద, పపాత=పడెను.

తా. యుద్ధరంగమునందు మైందుడు పిడికిలితో కొట్టగా, వజ్రముష్టి రథములోను అశ్వములతోను సహా పట్టణప్రాకారశిఖరమువలె నేలమీద పడిపోయెను.

మూ. నికుమ్భస్తు రణే నీలం నీలాఞ్జనచయప్రభమ్,
నిర్బిభేద శరైస్తీక్ష్ణైః కరైర్మేఘమివాంశుమాన్. 29

ప్ర. అ. నికుమ్భస్తు=నికుంభుడైతే, రణే=యుద్ధమునందు, నీలాఞ్జనచయప్రభమ్= నల్లని కాటుక రాసి వంటి కాంతి గల, నీలమ్=నీలుణ్ణి, అంశుమాన్=సూర్యుడు, కరైః= కిరణములచేత, మేఘమివ=మేఘమును వలె, తీక్ష్ణైః=తీక్ష్ణములైన, శరైః=బాణములచేత, నిర్బిభేద=భేదించెను.

తా. యుద్ధమునందు నికుంభుడు నల్లని కాటుకప్రోగు వంటి కాంతి గల నీలుణ్ణి, సూర్యుడు కిరణములచేత మేఘమును కొట్టినట్లు, వాడియైన బాణములతో కొట్టెను. 29

మూ. పునః శరశతేనాథ క్షిప్రహస్తో నిశాచరః,
బిభేద సమరే నీలం నికుమ్భః ప్రజహాస చ. 30

నికుమ్భః= నికుంభుడు, అథ=అటుపిమ్మట, శరశతేన=నూరు బాణములచేత, సమరే=యుద్ధమునందు, నీలమ్=నీలుణ్ణి, పునః=మరల, బిభేద=భేదించెను, ప్రజహాస చ=గట్టిగా నవ్వెను కూడ.

తా. పిమ్మట హస్తలాఘవము గల ఆ నిశాచరుడైన నికుంభుడు మరల నూరు బాణములు ప్రయోగించి యుద్ధరంగమునందు ఆ నీలుణ్ణి గాయపరచి అట్టహాసము చేసెను. 30

మూ. తస్యైవ రథచక్రేణ నీలో విష్ణురివాహవే,
శిరశ్చిచ్ఛేద సమరే నికుమ్భస్య చ సారథేః. 31

ప్ర. అ. నీలః=నీలుడు, ఆహవే=యుద్ధమునందు, విష్ణురివ=విష్ణువు వలె, తస్యైవ=వానియొక్కయే, రథచక్రేణ=రథచక్రముచేత, సమరే=యుద్ధమునందు, నికుమ్భస్య=నికుంభునియొక్క, సారథేః=సారథియొక్క, శిరః=శిరస్సును, చిచ్ఛేద=ఛేదించెను.

తా. యుద్ధరంగమునందు నీలుడు, ఆ నికుంభుని రథచక్రముతోనే, రణమునందు మహావిష్ణువు వలె, ఆతని శిరస్సును, సారథిశిరస్సును ఛేదించెను.

మూ. వజ్రాశనిసమస్పర్శో ద్వివిదోఽప్యశనిప్రభమ్,
జఘాన గిరిశృఙ్గేణ మిషతాం సర్వరక్షసామ్. 32

ప్ర. అ. వజ్రాశనిసమస్పర్శః=వజ్రాయుధముతోను పిడుగుతోను సమానమైన స్పర్శగల, ద్వివిదోఽపి=ద్వివిదుడు కూడ, సర్వరక్షసామ్=సమస్తరాక్షసులు, మిషతామ్= చూచుచుండగా, గిరిశృఙ్గేణ=పర్వతశిఖరముతో, అశనిప్రభమ్=అశనిప్రభుణ్ణి, జఘాన= కొట్టెను.

తా. వజ్రముతోను, పిడుగుతోను సమానమైన స్పర్శగల ద్వివిదుడు, రాక్షసులందరూ చూచుచుండగా అశనిప్రభుణ్ణి పర్వతశిఖరముతో కొట్టెను. 32

మూ. ద్వివిదం వానరేన్ద్రం తం ద్రుమయోధినమాహవే,
శరైరశనిసంకాశైః స వివ్యాధాశనిప్రభః. 33

ప్ర. అ. సః అశనిప్రభః=ఆ అశనిప్రభుడు, ఆహవే=యుద్ధమునందు, ద్రుమయోధినమ్= వృక్షములతో యుద్ధముచేయు, వానరేన్ద్రమ్=వానరనాయకుడైన, తం ద్వివిదమ్=ఆ ద్వివిదుణ్ణి, అశనిసంకాశైః=వజ్రముతో సమానములైన, శరైః=బాణములచేత, వివ్యాధ=కొట్టెను.

తా. యుద్ధరంగమునందు వృక్షములతో యుద్ధముచేయుచున్న ఆ

కొట్టెను. 33

మూ. స శరైరభివిద్ధాఙ్గో ద్వివిదః క్రోధమూర్ఛితః,
సాలేన సరథం సాశ్వం నిజఘానాశనిప్రభమ్. 34

ప్ర. అ. శరైః=బాణములచేత, అభివిద్ధాఙ్గః=కొట్టబడిన శరీరము గల, సః ద్వివిదః= ఆ ద్వివిదుడు, క్రోధమూర్ఛితః=క్రోధముతో నిండినవాడై, సాలేన=సాల వృక్షముచేత, సరథమ్= రథముతో కూడిన, సాశ్వమ్=అశ్వములతో కూడిన, అశనిప్రభమ్=అశనిప్రభుని, నిజఘాన= కొట్టెను.

తా. ఆ ద్వివిదుడు బాణములచేత కొట్టబడిన శరీరము గలవాడై, క్రోధముతో నిండినవాడై, ఒక సాలవృక్షముచేత అశ్వములతోను రథముతోను సహా అశనిప్రభుణ్ణి చంపెను. 34

మూ. విద్యున్మాలీ రథస్థస్తు శరైః కాఞ్చనభూషణైః,
సుషేణం తాడయామాస ననాద చ ముహుర్ముహుః. 35

ప్ర. అ. రథస్థః=రథమునందున్న, విద్యున్మాలీ=విద్యున్మాలి, కాఞ్చనభూషణైః= బంగారము అలంకారముగా గల, శరైః=బాణములచేత, ముహుర్ముహుః=మాటిమాటికి, సుషేణమ్=సుషేణుణ్ణి, తాడయామాస=కొట్టెను. ననాద చ=ధ్వనిచేసెను కూడ.

తా. రథము నెక్కి ఉన్న విద్యున్మాలి బంగారముచేత అలంకరించిన బాణములతో సుషేణుణ్ణి అనేకపర్యాయములు కొట్టి సింహనాదము చేసెను.

మూ. తం రథస్థమథో దృష్ట్వా సుషేణో వానరోత్తమః,
గిరిశృఙ్గేణ మహతా రథమాశు న్యపాతయత్. 36

ప్ర. అ. అథో=అటుపిమ్మట, వానరోత్తమః=వానరోత్తముడైన, సుషేణః=సుషేణుడు, రథస్థమ్=రథమునందున్న, తమ్=వానిని, దృష్ట్వా=చూచి, మహతా=గొప్పదైన, గిరిశృఙ్గేణ=పర్వతశిఖరముచేత, ఆశు=శీఘ్రముగా, రథమ్=రథమును, న్యపాతయత్= పడగొట్టెను.

తా. అప్పుడు వానరోత్తముడైన సుషేణుడు రథమునందున్న ఆ రాక్షసుని చూచి వెంటనే, పెద్ద పర్వతశిఖరముచేత ఆ రథమును విరుగగొట్టెను.

మూ. లాఘవేన తు సంయుక్తో విద్యున్మాలీ నిశాచరః,
అపక్రమ్య రథాత్తూర్ణం గదాపాణిః క్షితౌ స్థితః. 37

ప్ర. అ. లాఘవేన=నేర్పుతో, సంయుక్తః=కూడిన, నిశాచరః=రాక్షసుడైన, విద్యున్మాలీ=విద్యున్మాలి, రథాత్=రథమునుండి, తూర్ణమ్=శీఘ్రముగా

అపక్రమ్య= తొలగి, గదాపాణిః=గద హస్తమునందు కలవాడై, క్షితౌ=నేలమీద, స్థితః=నిలచెను.

తా. మంచి నేర్పు గల విద్యున్మాలి ఆ-రథమును విడచి, చేతిలో గద ధరించి నేలమీద నిలచెను. 37

మూ. తతః క్రోధసమావిష్టః సుషేణో హరిపుఙ్గవః,
శిలాం సుమహతీం గృహ్య నిశాచరమభిద్రవత్. 38

ప్ర. అ. తతః=అటుపిమ్మట, క్రోధసమావిష్టః=క్రోధముతో కూడిన, హరిపుఙ్గవః=వానరశ్రేష్ఠుడైన, సుషేణః=సుషేణుడు, మహతీమ్=పెద్దదైన, శిలామ్=శిలను, గృహ్య=గ్రహించి, నిశాచరమ్=రాక్షసుణ్ణి గూర్చి, అభిద్రవత్=పరుగెత్తెను.

తా. అప్పుడు వానరశ్రేష్ఠుడైన సుషేణుడు కోపముతో చాల పెద్ద శిలను తీసికొని ఆ రాక్షసుని మీదికి వెళ్లెను. 38

మూ. తమాపతన్తం గదయా విద్యున్మాలీ నిశాచరః,
వక్షస్యభిజఘానాశు సుషేణం హరిపుఙ్గవమ్. 39

ప్ర. అ. నిశాచరః=రాక్షసుడైన, విద్యున్మాలీ=విద్యున్మాలి, ఆపతన్తమ్=వచ్చుచున్న, తమ్=ఆ, హరిపుఙ్గవమ్=వానరశ్రేష్ఠుడైన, సుషేణమ్=సుషేణుణ్ణి, ఆశు=వెంటనే, గదయా=గదచేత, వక్షసి=వక్షఃస్థలమునందు, అభిజఘాన హ=కొట్టెను.

తా. నిశాచరుడైన ఆ విద్యున్మాలి మీదికి వచ్చుచున్న ఆ వానరశ్రేష్ఠుడైన సుషేణుణ్ణి, వెంటనే, గదతో వక్షఃస్థలముమీద కొట్టెను. 39

మూ. గదాప్రహారం తం ఘోరమచిన్త్య ప్లవగోత్తమః,
తాం తూష్ణీం పాతయామాస తస్యోరసి మహామృధే. 40

ప్ర. అ. మహామృధే=మహాయుద్ధమునందు, ప్లవగోత్తమః=ఆ వానరశ్రేష్ఠుడు, ఘోరమ్=ఘోరమైన, తం గదాప్రహారమ్=ఆ గదాప్రహారమును, అచిన్త్య=ఆలోచించక (లెక్కచేయక), తూష్ణీమ్=మౌనముగా, తామ్= ఆ శిలను, తస్య=వానియొక్క, ఉరసి=వక్షఃస్థలమునందు, పాతయామాస=పడవేసెను.

తా. ఆ మహాయుద్ధములో సుషేణుడు ఆ ఘోరమైన గద దెబ్బను లక్ష్యపెట్టక ఆ శిలను మాటలాడకుండగా అతని వక్షఃస్థలముమీద పడవేసెను.

మూ. శిలాప్రహారాభిహతో విద్యున్మాలీ నిశాచరః,
[illegible] 41

ప్ర. అ. శిలాప్రహారాభిహతః=శిల దెబ్బచేత కొట్టబడిన, నిశాచరః =నిశాచరుడైన, విద్యున్మాలీ=విద్యున్మాలి, విష్పిష్టహృదయః=నలగగొట్టబడిన హృదయము గలవాడై, గతాసుః=పోయిన ప్రాణములు గలవాడై, భూమౌ=నేలమీద, నిపపాత హ=పడెను.

తా. శిలచేత కొట్టబడిన ఆ విద్యున్మాలి హృదయము నలిగిపోగా, ప్రాణములు విడిచి నేలమీద పడెను. 41

మూ. ఏవం తైర్వానరైః శూరైః శూరాస్తే రజనీచరాః,
ద్వన్ద్వే విమథితాస్తత్ర దైత్యా ఇవ దివౌకసైః. 42

ప్ర. అ. శూరాః=శూరులైన, తే రజనీచరాః=ఆ రాక్షసులు, శూరైః=శూరులైన, తైః వానరైః=ఆ వానరులచేత, ఏవమ్=ఇట్లు, తత్ర=అక్కడ, ద్వన్ద్వే=యుద్ధమునందు, దివౌకసైః=దేవతలచేత, దైత్యా ఇవ=దైత్యులు వలె, విమథితాః=మథింపబడిరి.

తా. శూరులైన ఆ రాక్షసులు ఈ విధముగా ఆ ద్వంద్వయుద్ధమునందు శూరులైన ఆ వానరులచేత దేవతలచేత దైత్యులు వలె నశింపచేయబడిరి. 42

మూ. భల్లైశ్చాన్యైర్గదాభిశ్చ శక్తితోమరపట్టిశైః,
అపవిద్ధైశ్చాపి రథైస్తథా సాఙ్గ్రామికైర్హయైః. 43
నిహతైః కుఞ్జరైర్మత్తైస్తథా వానరరాక్షసైః,
చక్రాక్షయుగదణ్డైశ్చ భగ్నైర్ధరణిసంశ్రితైః. 44
బభూవాయోధనం ఘోరం గోమాయుగణసేవితమ్.

ప్ర. అ. గోమాయుగణసేవితమ్=నక్కలయొక్క సముదాయముచేత సేవింపబడిన, ఆయోధనమ్=యుద్ధస్థానము, భల్లైః=భల్లబాణములచేతను, అన్యైః= ఇతరబాణములచేతను, గదాభిశ్చ=గదలచేతను, శక్తితోమరపట్టిశైః=శక్తులచేతను, తోమరములచేతను, పట్టిశములచేతను, అపవిద్ధైః=పడగొట్టబడిన, రథైశ్చాపి=రథములచేతను, తథా=మరియు, సాఙ్గ్రామికైః=యుద్ధమునకు సంబంధించిన, హయైః=గుఱ్ఱములచేతను, నిహతైః=చంపబడిన, మత్తైః=మదించిన, కుఞ్జరైః=ఏనుగులచేతను, తథా=మరియు, వానరరాక్షసైః=వానరులచేతను, రాక్షసులచేతను, భగ్నైః=విరిగిపోయిన, ధరణిసంశ్రితైః=భూమిని ఆశ్రయించిన, చక్రాక్షయుగదణ్డైశ్చ=రథచక్రములచేతను, ఇరుసులచేతను, కాడికఱ్ఱలచేతను, ఘోరమ్=భయంకరముగా, బభూవ=ఆయెను.

తా. మృతదేహములను తినుటకై వచ్చిన నక్కలతో నిండిన ఆ రణభూమి భల్లబాణాదులతోను, గదా - శక్తి - తోమర - పట్టిశములతోను, విరిగి పడియున్న

రథములలోను, మరణించిన యుద్ధాశ్వములతోను, చంపబడిన మదగజములతోను, వానరరాక్షసులతోను, విరిగి నేలమీద పడి యున్న రథచక్రములలోను, ఇరుసులతోను, కాడికఱ్ఱలతోను, వ్యాకులమై భయంకరముగా ఉండెను. 43, 44

మూ. కబన్ధాని సముత్పేతుర్దిక్షు వానరరక్షసామ్, 45
విమర్దే తుములే తస్మిన్ దేవాసురరణోపమే.

ప్ర. అ. దేవాసురరణోపమే=దేవాసురుల యుద్ధముతో సమానమైన, తస్మిన్=ఆ, తుములే=వ్యాకులమైన, విమర్దే=యుద్ధమునందు, వానర రక్షసామ్=వానరులయొక్క, రాక్షసులయొక్క, కబన్ధాని=తలలేని మొండెములు, దిక్షు=దిక్కులయందు, సముత్పేతుః=ఎగిరినవి.

తా. దేవాసురయుద్ధము వంటి ఆ వ్యాకులమైన యుద్ధమునందు వానరుల మొండెములు, రాక్షసుల మొండెములు దిక్కులయందు ఎగిరినవి.

మూ. విహన్యమానా హరిపుఙ్గవైస్తదా
నిశాచరాః శోణితదిగ్ధగాత్రాః,
పునః సుయుద్ధం తరసా సమాశ్రితా
దివాకరస్యాస్తమయాభికాఙ్క్షిణః. 46

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యేయుద్ధకాణ్డే త్రిచత్వారింశః సర్గః.

ప్ర. అ. తదా=అప్పుడు, హరిపుఙ్గవైః=వానరశ్రేష్ఠులచేత, విహన్యమానాః=కొట్టబడుచున్న, శోణితదిగ్ధగాత్రాః=రక్తముచేత పూయబడిన శరీరములు గల, నిశాచరాః=రాక్షసులు, దివాకరస్య=సూర్యునియొక్క, అస్తమయాభికాఙ్క్షిణః=అస్తమయమును కోరుచున్నవారై, (రాత్రి రాక్షసుల బలము హెచ్చును), తరసా=బలముతో, పునః=మరల, సుయుద్ధమ్ =గొప్ప యుద్ధమును, సమాశ్రితాః=ఆశ్రయించినారు.

తా. అప్పుడు వానరులచేత కొట్టబడుచు రక్తముతో నిండిన శరీరములు గల రాక్షసులు, సూర్యాస్తమయమునకై ఎదురుచూచుచు, బలమును ప్రదర్శించి మరల యుద్ధమునకు ఉద్యుక్తులైరి. 46

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో నలుబదిమూడవ సర్గ సమాప్తము.

అథ చతుశ్చత్వారింశః సర్గః

[రాత్రి వానరరాక్షసుల మధ్య ఘోరయుద్ధము జరుగుట; అంగదుడు ఇంద్ర జిత్తును ఓడించుట; ఇంద్రజిత్తు మాయాబలముచేత అదృశ్యుడై రామలక్ష్మణులను నాగపాశములతో బంధించుట.]

మూ. యుధ్యతామేవ తేషాం తు తదా వానరరక్షసామ్,
రవిరస్తంగతో రాత్రిః ప్రవృత్తా ప్రాణహారిణీ. 1

ప్ర. అ. తేషామ్=ఆ, వానరరక్షసామ్=వానరులు రాక్షసులు, యుధ్యతామేవ=యుద్ధము చేయుచుండగానే, తదా=అప్పుడు, రవిః=సూర్యుడు, అస్తమ్=అస్తాద్రిని, గతః=పొందినాడు. ప్రాణహారిణీ=ప్రాణములను హరించు, రాత్రిః=రాత్రి, ప్రవృత్తా=ప్రారంభమైనది.

తా. ఆ వానరులు రాక్షసులు యుద్ధము చేయుచుండగానే, అప్పుడు సూర్యుడు అస్తమించెను. ప్రాణములను హరించు రాత్రి వచ్చెను. 1

మూ. అన్యోన్యం బద్ధవైరాణాం ఘోరాణాం జయమిచ్ఛతామ్,
సంప్రవృత్తం నిశాయుద్ధం తదా వానరరక్షసామ్. 2

ప్ర. అ. తదా=అప్పుడు, అన్యోన్యమ్=పరస్పరము, బద్ధవైరాణామ్=కట్టబడిన వైరము గలవారు, ఘోరాణామ్=భయంకరులు, జయమ్=జయమును, ఇచ్ఛతామ్=కోరుచున్నవారు అయిన, వానరరక్షసామ్=వానరులకు రాక్షసులకు, నిశాయుద్ధమ్=రాత్రియుద్ధము, సంప్రవృత్తమ్=జరిగినది.

తా. అప్పుడు పరస్పరము వైరము వహించి, జయమును కోరుచున్న భయంకరులైన ఆ వానరులకు రాక్షసులకు రాత్రియుద్ధము ప్రారంభ మైనది.2

మూ. రాక్షసోఽసీతి హరయో వానరోఽసీతి రాక్షసాః,
అన్యోన్యం సమరే జఘ్నుస్తస్మింస్తమసి దారుణే. 3

ప్ర. అ. దారుణే=భయంకరమైన, తస్మిన్=ఆ, తమసి=చీకటియందు, రాక్షసః అసి=రాక్షసుడవుగా ఉన్నావు, ఇతి=అని, హరయః=వానరులు, వానరః=వానరుడవు, అసి=అయి ఉన్నావు, ఇతి=అని, రాక్షసాః=రాక్షసులు, సమరే=యుద్ధమునందు, అన్యోన్యమ్=పరస్పరము, జఘ్నుః=చంపుకొనిరి.

తా. ఆ ఘోరమైన అంధకారములో "నీవు రాక్షసుడవు" అని పలుకుచు వానరులు, "నీవు వానరుడవు" అని పలుకుచు రాక్షసులు, యుద్ధములో తమలో తామే చంపుకొనిరి. (రాక్షసులను రాక్షసులు, వానరులను వానరులు

చంపిరి.) 3

మూ. జహి దారయ చైహీతి కథం విద్రవసీతి చ,
ఏవం సుతుములః శబ్దస్తస్మిన్సైన్యే తు శుశ్రువే. 4

ప్ర. అ. తస్మిన్=ఆ, సైన్యే=సైన్యమునందు, జహి=చంపుము, దారయ=చీల్చుము, ఏహి=రమ్ము, ఇతి=అని, కథమ్=ఎందుకు, విద్రవసీతి చ=పారిపోవుచున్నావు అని, ఏవమ్=ఇట్లు, సుతుములః=చాల వ్యాకులమైన, శబ్దః=శబ్దము, శుశ్రువే=వినబడెను.

తా. ఆ సైన్యములో — "చంపుము; చీల్చుము; రమ్ము; పారిపోవుచున్నావేమి ?" అని వ్యాకులములైన అరపులు వినబడెను. 4

మూ. కాలాః కాఞ్చనసంనాహాస్తస్మింస్తమసి రాక్షసాః,
సంప్రదృశ్యన్త శైలేన్ద్రా దీప్తౌషధివనా ఇవ. 5

ప్ర. అ. తస్మిన్ తమసి=ఆ చీకట్లో, కాలాః=నల్లనివాళ్లు, కాఞ్చనసంనాహాః=బంగారు కవచములు కలవారు అయిన, రాక్షసాః=రాక్షసులు, దీప్తౌషధివనాః=ప్రజ్వలించుచున్న ఓషధివనములు గల, శైలేన్ద్రాః ఇవ=పర్వతములు వలె, సంప్రదృశ్యన్త=చూడబడిరి. (గొప్ప ఓషధులు రాత్రులందు దీపములవలె ప్రకాశించు నని చెప్పుదురు).

తా. నల్లని దేహములతో బంగారు కవచములు ధరించిన రాక్షసులు ఆ చీకటిలో ప్రకాశించుచున్న ఓషధులు గల పర్వతముల వలె కనబడిరి. 5

మూ. తస్మింస్తమసి దుష్పారే రాక్షసాః క్రోధమూర్ఛితాః,
పరిపేతుర్మహావేగా భక్షయన్తః ప్లవఙ్గమాన్. 6

ప్ర. అ. దుష్పారే=దాట శక్యము కాని, తస్మిన్=ఆ, తమసి=చీకటియందు, క్రోధమూర్ఛితాః=క్రోధముతో నిండినవారైన, రాక్షసాః=రాక్షసులు, ప్లవఙ్గమాన్=వానరులను, భక్షయన్తః=భక్షించుచు, మహావేగాః=గొప్ప వేగము గలవారై, పరిపేతుః= వచ్చి పడిరి.

తా. దాట శక్యము కాని ఆ చీకటియందు రాక్షసులు క్రోధముతో నిండినవారై వానరులను భక్షించుచు, మహావేగముతో వచ్చిపడిరి. 6

మూ. తే హయాన్ కాఞ్చనాపీడాన్ ధ్వజాంశ్చాశీవిషోపమాన్,
ఆప్లుత్య దశనైస్తీక్ష్ణైర్భీమకోపా వ్యదారయన్. 7

ప్ర. అ. భీమకోపాః=భయంకరమైన కోపము గల, బలినః=బలము గల, తే వానరాః=ఆ వానరులు, ఆప్లుత్య=ఎగిరి, తీక్ష్ణైః=వాడియైన, దశనైః=దంతములచేత, కాఞ్చనాపీడాన్=బంగారు శిరోలంకారములు గల, హయాన్=గుఱ్ఱములను, ఆశీవిషోపమాన్=సర్పములతో సమానమైన, ధ్వజాంశ్చ=ధ్వజములను, వ్యదారయన్=చీల్చివేసిరి. యుద్ధే=యుద్ధమునందు, రాక్షసీమ్=రాక్షససంబంధమైన, చమూమ్=సేనను, అక్షోభయన్=క్షోభింపచేసిరి.

తా. భయంకరమైన కోపము, గొప్ప బలము గల ఆ వానరులు యుద్ధమునందు పైకి దుమికి శిరస్సులపై బంగారు అలంకారములు గల గుఱ్ఱములను, సర్పముల వంటి ధ్వజములను చీల్చివేసిరి. రాక్షససైన్యమును క్షోభింపచేసిరి. 7

మూ. కుఞ్జరాన్ కుఞ్జరారోహాన్ పతాకాధ్వజినో రథాన్, 8
చకర్షుశ్చ దదంశుశ్చ దశనైః క్రోధమూర్ఛితాః.

ప్ర. అ. క్రోధమూర్ఛితాః=క్రోధముచేత వ్యాప్తులై, కుఞ్జరాన్=ఏనుగులను, కుఞ్జరారోహాన్=ఏనుగులమీద ఎక్కినవారిని, పతాకాధ్వజినః=పతాకలు ధ్వజములు గల, రథాన్=రథములను, చకర్షుః=లాగిరి. దశనైః=దంతములచేత, దదంశుశ్చ=కరచిరి కూడ.

తా. క్రోధముతో నిండిన ఆ వానరులు ఏనుగులను, ఏనుగులపై ఉన్నవాళ్లను పతాకలతోను ధ్వజములతోను కూడిన రథములను క్రిందికి లాగి దంతములతో కరచిరి. 8

మూ. లక్ష్మణశ్చాపి రామశ్చ శరైరాశీవిషోపమైః, 9
దృశ్యాదృశ్యాని రక్షాంసి ప్రవరాణి నిజఘ్నతుః.

ప్ర. అ. రామశ్చ=రాముడు, లక్ష్మణశ్చాపి=లక్ష్మణుడు, ఆశీవిషోపమైః=సర్పములతో సమానములైన, శరైః=బాణములతో, దృశ్యాదృశ్యాని=కనబడీ కనబడకుండా ఉన్న, ప్రవరాణి=శ్రేష్ఠులైన, రక్షాంసి=రాక్షసులను, నిజఘ్నతుః=చంపిరి.

తా. రామలక్ష్మణులు సర్పములవంటి బాణములతో, కనబడీ కనబడకుండా ఉన్న రాక్షసవీరులను చంపిరి. 9

మూ. తురఙ్గఖురవిధ్వస్తం రథనేమిసముత్థితమ్, 10
రురోధ కర్ణనేత్రాణి యుధ్యతాం ధరణీరజః.

ప్ర. అ. తురఙ్గఖురవిధ్వస్తమ్=గుఱ్ఱముల డెక్కలచేత నలగగొట్టబడిన

రథనేమిసముత్థితమ్=రథచక్రాంతములనుండి లేచిన, ధరణీరజః=భూపరాగము, యుధ్యతామ్=యుద్ధముచేయుచున్న వారియొక్క, కర్ణనేత్రాణి=కర్ణములను నేత్రములను, రురోధ=అడ్డగించెను.

తా. గుఱ్ఱముల డెక్కలచేత నలిగిన నేలపైనున్న పరాగము రథచక్రాంతములచేత పైకి లేపబడినదై యుద్ధము చేయుచున్నవారి చెవులు, కండ్లు నింపివేసెను. 10

మూ. వర్తమానే తథా ఘోరే సఙ్గ్రామే లోమహర్షణే, 11
రుధిరౌఘా మహాఘోరా నద్యస్తత్ర విసుస్రువుః.

ప్ర. అ. తథా=ఆ విధముగా, ఘోరే=భయంకరము, లోమహర్షణే=రోమాంచమును కలిగించేది అయిన, సఙ్గ్రామే=యుద్ధము, వర్తమానే=ప్రవర్తించుచుండగా, రుధిరౌఘాః=రక్తప్రవాహములు గల, మహాఘోరాః=చాల భయంకరములైన, నద్యః=నదులు, తత్ర=అక్కడ, విసుస్రువుః=ప్రవహించినవి.

తా. రోమాంచమును కలిగించు ఘోరమైన యుద్ధము ఆ విధముగా జరుగుచుండగా అక్కడ రక్తప్రవాహములతో కూడిన చాల భయంకరములైన నదులు ప్రవహించినవి. 11

మూ. తతో భేరీమృదఙ్గానాం పణవానాం చ నిఃస్వనః, 12
శఙ్ఖనేమిస్వనోన్మిశ్రః సంబభూవాద్భుతోపమః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, భేరీమృదఙ్గానామ్=భేరీలయొక్క మృందగములయొక్క, పణవానాం చ=పణవములయొక్క, శఙ్ఖనేమిస్వనోన్మిశ్రః=శంఖములయొక్క రథచక్రాంతములయొక్క ధ్వనితో కలిసిన, అద్భుతోపమః=ఆశ్చర్యకరమైన, నిఃస్వనః=ధ్వని, సంబభూవ=పుట్టెను.

తా. అంతలో శంఖధ్వనులతోను, చక్రధ్వనులతోను కలిసిన, ఆశ్చర్యకరమైన భేరీ - మృదంగ - పణవముల ధ్వని బయలుదేరెను. 12

మూ. హయానాం స్తనమానానాం రాక్షసానాం చ నిఃస్వనః, 13
శస్తానాం వానరాణాం చ సంబభూవాత్ర దారుణః.

ప్ర. అ. అత్ర=ఇక్కడ, స్తనమానానామ్=ధ్వనిచేయుచున్న, హయానామ్=గుఱ్ఱములయొక్క, రాక్షసానాం చ=రాక్షసులయొక్క, శస్తానామ్=చంపబడిన, వానరాణాం చ=వానరులయొక్క, దారుణః=భయంకరమైన, నిఃస్వనః=ధ్వని, సంబభూవ=పుట్టెను.

రాక్షసవానరుల అరపుల ధ్వని భయమును కలిగించునట్లు వెడలెను. 13

మూ. హతైర్వానరముఖ్యైశ్చ శక్తిశూలపరశ్వధైః, 14
నిహతైః పర్వతాకారై రాక్షసైః కామరూపిభిః,
శస్త్రపుష్పోపహారా చ తత్రాసీద్యుద్ధమేదినీ, 15
దుర్జ్ఞేయా దుర్నివేశా చ శోణితాస్రావకర్దమా.

ప్ర. అ. తత్ర=అక్కడ, శస్త్రపుష్పోపహారా=ఆయుధము లనే పుష్పముల చల్లిక గల, యుద్ధమేదినీ=యుద్ధభూమి, హతైః=చంపబడిన, వానరముఖ్యైశ్చ= వానరముఖ్యులతోను, శక్తిశూలపరశ్వధైః=శక్తులతోను, శూలములతోను, గొడ్డళ్లతోను, నిహతైః=చంపబడిన, కామరూపిభిః= కామరూపములుగల, పర్వతాకారైః=పర్వత ముల వంటి ఆకారములు గల, రాక్షసైః=రాక్షసులతోను, శోణితాస్రావకర్దమా= రక్తము బురదగా గలదై, దుర్జ్ఞేయా=తెలియ శక్యము కానిది, దుర్నివేశా చ=ప్రవేశింప శక్యము కానిదీ, ఆసీత్=ఆయెను.

తా. ఆ యుద్ధభూమియందు రక్త మను బురద వ్యాపించి ఉండెను. చచ్చిన వానరవీరులు, కామరూపవంతులైన పర్వతాకారముగల రాక్షసులు పడి యుండిరి. శక్తులు, శూలములు, గండ్రగొడ్డళ్లు పడి ఉండెను. ఆయుధము లనే పుష్పములు అలంకారార్థమై చల్లి నట్లుండెను. అట్టి ఆ భూమి గుర్తించుటకు గాని, ప్రవేశించుటకు గాని శక్యము కాకుండ ఉండెను. 14, 15

మూ. సా బభూవ నిశా ఘోరా హరిరాక్షసహారిణీ, 16
కాలరాత్రీవ సర్వేషాం భూతానాం దురతిక్రమా.

ప్ర. అ. సర్వేషామ్=సమస్తమైన, భూతానామ్=భూతములకు, దురతిక్రమా=అతిక్రమింప శక్యము కాని, కాలరాత్రీవ=ప్రళయకాలరాత్రి వలె, సా నిశా=ఆ రాత్రి, ఘోరా=ఘోరముగాను, హరిరాక్షసనాశినీ=వానరులను రాక్షసులను నశింపచేయునది గాను, బభూవ=ఆయెను.

తా. ఏ భూతములకూ, ప్రాణులకూ కూడ అతిక్రమింప శక్యము కాని ప్రళయకాలరాత్రి వలె భయంకరమైన ఆ రాత్రి వానరులకు రాక్షసులకు నాశహేతు వయ్యెను. 16

మూ. తతస్తే రాక్షసాస్తత్ర తస్మింస్తమసి దారుణే, 17
రామమేవాభ్యవర్తన్త సంహృష్టాః శరవృష్టిభిః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తత్ర=అక్కడ, పరమదారుణే=చాల
భయంకరమైన, తస్మిన్ తమసి=ఆ అంధకారమునందు, తే రాక్షసాః=ఆ రాక్ష

సులు, సంహృష్టాః=సంతోషించినవారై, శరవృష్టిభిః=బాణవర్షములతో, రామమేవ=రాముని గూర్చియే, అభ్యవర్తన్త=ఎదురుగా వెళ్లిరి.

తా. అక్కడ చాల భయంకరముగా ఉన్న ఆ చీకటిలో రాక్షసులు ఉత్సాహముతో బాణములను వర్షించుచు రాముని ఎదిరించిరి. 17

మూ. తేషామాపతతాం శబ్దః క్రుద్ధానామపి గర్జతామ్, 18
ఉద్వర్త ఇవ సత్త్వానాం సముద్రాణామభూత్స్వనః.

ప్ర. అ. క్రుద్ధానామ్=కోపించిన, గర్జతామ్=గర్జించుచున్న, ఆపతతామ్=వచ్చి మీదపడుచున్న, తేషామ్=ఆ రాక్షసులయొక్క, శబ్దః=శబ్దము, సత్త్వానామ్=ప్రాణులయొక్క, ఉద్వర్తే=ప్రళయమునందు, సముద్రాణామ్=సముద్రముల యొక్క, స్వనః ఇవ=ధ్వనివలె, అభూత్=ఆయెను.

తా. ఆ రాక్షసులు కోపముతో గర్జించుచు వచ్చి పడుచుండగా ఆ ధ్వని ప్రళయకాలమునందు సముద్రముల ధ్వని వలె ఉండెను. 18

మూ. తేషాం రామః శరైః షడ్భిః షడ్ జఘాన నిశాచరాన్, 19
నిమేషాన్తరమాత్రేణ శితైరగ్నిశిఖోపమైః.

ప్ర. అ. రామః=రాముడు, నిమేషాన్తరమాత్రేణ=కనురెప్పపాటు కాలములో, అగ్నిశిఖోపమైః=అగ్నిజ్వాలలవంటి, శితైః=వాడియైన, షడ్భిః=ఆరు, శరైః=బాణములచేత, తేషామ్=ఆ రాక్షసులలో, షడ్=ఆరుగురు, నిశాచరాన్=రాక్షసులను, జఘాన=కొట్టెను.

తా. రాముడు రెప్పపాటు కాలములో అగ్నిజ్వాలలవంటి ఆరు వాడియైన బాణములు ప్రయోగించి, ఆ రాక్షసులలో ఆరుగురిని కొట్టెను. 19

మూ. యజ్ఞశత్రుశ్చ దుర్ధర్షో మహాపార్శ్వమహోదరౌ, 20
వజ్రదంష్ట్రో మహాకాయస్తౌ చోభౌ శుకసారణౌ,
తే తు రామేణ బాణౌఘైః సర్వమర్మసు తాడితాః, 21
యుద్ధాదపసృతాస్తత్ర సావశేషాయుషోఽభవన్.

ప్ర. అ. దుర్ధర్షః=ఎదిరింప శక్యము కాని, యజ్ఞశత్రుశ్చ=యజ్ఞశత్రువు, మహాపార్శ్వమహోదరౌ=మహాపార్శ్వమహోదరులు, మహాకాయః=గొప్పదేహము గల, వజ్రదంష్ట్రః=వజ్రదంష్ట్రుడు, తౌ=ఆ, ఉభౌ=ఇద్దరు, శుకసారణౌ=శుకసారణులు, తే=ఆ ఆరుగురు, రామేణ=రామునిచేత, బాణౌఘైః=బాణసముదాయములచేత, సర్వమర్మసు=అన్ని మర్మస్థానములందు, తాడితాః=కొట్టబడినవారై, తత్ర=అక్కడ,

లిన ఆయుర్దాయము కలవారుగా, అభవన్=అయిరి.

తా. ఎదిరింప శక్యము కాని యజ్ఞశత్రువు, మహాపార్శ్వమహోదరులు, పెద్ద శరీరము గల వజ్రదంష్ట్రుడు, ఆ శుకసారణు లిద్దరు - ఆ ఆరుగురూ రామునిచేత బాణసముదాయములతో అన్ని మర్మస్థానములందు కొట్టబడి, అక్కడినుండి పారిపోవుటచే వారి ఆయుర్దాయము ఇంకను శేషించెను.20, 21

మూ. నిమేషాన్తరమాత్రేణ ఘోరైరగ్నిశిఖోపమైః, 22
దిశశ్చకార విమలాః ప్రదిశశ్చ మహారథః.

ప్ర. అ. మహారథః=మహారథుడైన రాముడు, నిమేషాన్తరమాత్రేణ =రెప్పపాటు కాలముచేత, ఘోరైః=భయంకరములైన, అగ్నిశిఖోపమైః= అగ్నిజ్వాలలతో సమానములైన బాణములచేత, దిశశ్చ=దిక్కులను, ప్రదిశశ్చ =విదిక్కులను, విమలాః=నిర్మలములైనవాటినిగా, చకార=చేసెను.

తా. మహారథుడైన రాముడు అగ్నిజ్వాలలవంటి బాణములతో రెప్పపాటు కాలములో దిక్కులను విదిక్కులను నిర్మలము లగునట్లు అనగా రాక్షసులు లేకుండునట్లు చేసెను. 22

మూ. యే త్వన్యే రాక్షసా వీరా రామస్యాభిముఖే స్థితాః, 23
తేఽపి నష్టాః సమాసాద్య పతఙ్గా ఇవ పావకమ్.

ప్ర. అ. రామస్య=రామునకు, అభిముఖే=అభిముఖమునందు, స్థితాః= నిలచిన, అన్యే=ఇతరులైన, యే=ఏ, వీరాః=వీరులైన, రాక్షసాః=రాక్షసులుండిరో, తేఽపి=వాళ్లు కూడ, పావకమ్=అగ్నిని, ఆసాద్య= పొంది, పతఙ్గాః ఇవ=మిడతల వలె, నష్టాః=నశించినారు.

తా. రామునకు ఎదురుగా నిలచిన ఇతరరాక్షసులు కూడ అగ్నిని సమీపించిన మిడతల వలె నశించిరి. 23

మూ. సువర్ణపుఙ్ఖైర్విశిఖైః సంపతద్భిః సమన్తతః, 24
బభూవ రజనీ చిత్రా ఖద్యోతైరివ శారదీ.

ప్ర. అ. సమన్తతః=అన్ని వైపులా, సంపతద్భిః=పడుచున్న, సువర్ణపుఙ్ఖైః= బంగారుపొన్నులు గల, విశిఖైః=బాణములచేత, రజనీ=రాత్రి, ఖద్యోతైః=మినుగుడు పురుగులచేత, శారదీవ=శరత్కాలరాత్రి వలె, చిత్రా=చిత్రవర్ణము గలది, బభూవ=ఆయెను.

తా. అన్ని వైపులా పడుచున్న బంగారు పొన్నులు గల ఆ రామ బాణములతో వ్యాప్తమై, ఆ రాత్రి మినుగుడు పురుగులు ఎగురుచున్న శరత్కాల

రాత్రి వలె చిత్రవర్ణము కలదై ప్రకాశించెను. 24

మూ. రాక్షసానాం చ నినదైర్భేరీణాం చైవ నిఃస్వనైః, 25
సా బభూవ నిశా ఘోరా భూయో ఘోరతరా తదా.

ప్ర. అ. ఘోరా=భయంకరమైన, సా నిశా =ఆ రాత్రి, తదా =అప్పుడు, రాక్షసానామ్=రాక్షసులయొక్క, నినదైః=ధ్వనులచేతను, భేరీణామ్ =భేరీలయొక్క, నిఃస్వనైః చ=ధ్వనులచేతను, భూయః=మరల, ఘోరతరా =చాల భయంకరము, బభూవ=ఆయెను.

తా. భయంకరమైన ఆ రాత్రి ఆ నాడు, రాక్షసుల ధ్వనులచేత, భేరీనాదములచేత ఇంకను చాల భయంకరముగా ఉండెను. 25

మూ. తేన శబ్దేన మహతా ప్రవృద్ధేన సమన్తతః, 26
త్రికూటః కన్దరాకీర్ణః ప్రవ్యాహరదివాచలః.

ప్ర. అ. సమన్తతః=అంతటా, ప్రవృద్ధేన=వృద్ధి చెందిన, మహతా=గొప్పదైన, తేన=ఆ, శబ్దేన=శబ్దముచేత, కన్దరాకీర్ణః=గుహలయందు వ్యాప్తమైన, త్రికూటః అచలః=త్రికూటపర్వతము, ప్రవ్యాహరదివ=మాటలాడినట్లుండెను.

తా. అంతటా వృద్ధి పొందిన ఆ గొప్ప ధ్వని గుహలలో వ్యాపించగా త్రికూటపర్వతము మాటలాడుచున్న ట్లుండెను. 26

మూ. గోలాఙ్గూలా మహాకాయాస్తమసా తుల్యవర్చసః, 27
సంపరిష్వజ్య బాహుభ్యాం భక్షయన్ రజనీచరాన్.

ప్ర. అ. మహాకాయాః=పెద్ద శరీరములు గలవారు, తమసా=చీకటితో, తుల్యవర్చసః=సమానమైన శరీరకాంతి గలవారు అయిన, గోలాఙ్గూలాః=కొండముచ్చులు, బాహుభ్యామ్=బాహువులతో, సంపరిష్వజ్య= కౌగలించుకొని, రజనీచరాన్=రాక్షసులను, భక్షయన్=భక్షించిరి.

తా. చీకటివంటి శరీరచ్ఛాయ, పెద్ద దేహములు గల గోలాంగూలములు రాక్షసులను బాహువులతో కౌగలించుకొని భక్షించివేసెను. 27

మూ. అఙ్గదస్తు రణే శత్రూన్నిహన్తుం సముపస్థితః, 28
రావణిం నిజఘానాశు సారథిం చ హయానపి.

ప్ర. అ. రణే=యుద్ధమునందు, శత్రూన్=శత్రువులను, నిహన్తుమ్=చంపుటకు, సముపస్థితః=వచ్చిన, అఙ్గదస్తు=అంగదుడైతే, ఆశు= శీఘ్రముగా, రావణిమ్=ఇంద్రజిత్తును, సారథిం చ=సారథిని, హయానపి=గుఱ్ఱములను, నిజ

తా. శత్రువులను చంపుటకై యుద్ధరంగమునందున్న అంగదుడు ఇంద్రజిత్తును, సారథిని, గుఱ్ఱములను కూడ ఒకే పర్యాయము కొట్టెను. 28

మూ. వర్తమానే తదా ఘోరే సంగ్రామే భృశదారుణే, 29
ఇన్ద్రజిత్తు రథం త్యక్త్వా హతాశ్వో హతసారథిః,
అఙ్గదేన మహామాయస్తత్రైవాన్తరధీయత. 30

ప్ర. అ. తదా=అప్పుడు, ఘోరే=భయంకరము, భృశదారుణే=చాల క్రూరమూ అయిన, సంగ్రామే=యుద్ధము, వర్తమానే=జరుగుచుండగా, అఙ్గదేన= అంగదునిచేత, హతాశ్వః=చంపబడిన అశ్వములు గలవాడు, హతసారథిః=చంపబడిన సారథి కలవాడు అయిన, మహామాయః=గొప్ప మాయలు గల, ఇన్ద్రజిత్తు=ఇంద్రజిత్తైతే, తత్రైవ=అక్కడనే, అన్తరధీయత=అంతర్ధానము చెందెను.

తా. అప్పుడు చాల దారుణము, భయంకరము అయిన యుద్ధము జరుగుచుండగా అంగదుడు అశ్వములను, సారథిని చంపగానే మహామాయావి అయిన ఇంద్రజిత్తు రథమును విడిచి అక్కడనే అంతర్ధానము చెందెను.29, 30

మూ. తత్కర్మ వాలిపుత్రస్య సర్వే దేవాః సహర్షిభిః,
తుష్టువుః పూజనార్హస్య తౌ చోభౌ రామలక్ష్మణౌ. 31

ప్ర. అ. పూజనార్హస్య=పూజించుటకు తగిన, వాలిపుత్రస్య= అంగదునియొక్క, తత్ కర్మ=ఆ పనిని, సహర్షిభిః=ఋషులతో కూడిన, సర్వే= సమస్తమైన, దేవాః=దేవతలు, ఉభౌ=ఇద్దరు, రామలక్ష్మణౌ= రామలక్ష్మణులు, తుష్టువుః=స్తుతించిరి.

తా. పూజింపదగిన అంగదుడు చేసిన ఆ పనిని మహర్షులు, దేవతలు, రామలక్ష్మణులు ఇద్దరూ కూడ స్తుతించిరి. 31

మూ. ప్రభావం సర్వభూతాని విదురిన్ద్రజితో యుధి,
తతస్తేన మహాత్మానం దృష్ట్వా తుష్టాః ప్రధర్షితమ్. 32

ప్ర. అ. యుధి=యుద్ధమునందు, ఇన్ద్రజితః=ఇంద్రజిత్తుయొక్క, ప్రభావమ్=ప్రభావమును, సర్వభూతాని=సమస్తప్రాణులు, విదుః=ఎరిగియుండిరి. తతః=ఆ కారణమువలన, మహాత్మానమ్=మహాత్ముడైన ఆతనిని, తేన=ఆతనిచేత, ప్రధర్షితమ్=ఓడింపబడినవానినిగా, దృష్ట్వా=చూచి, తుష్టాః=సంతోషించిరి.

తా. యుద్ధములో ఇంద్రజిత్తు కున్న ప్రభావ మెంతటిదో అందరికీ తెలిసి ఉండుటచే వాళ్లందరూ అంగదుని చేతిలో ఆ మహాత్ముడు ఓడిపోవుట చూచి సంతోషించిరి. 32

మూ. తతః ప్రహృష్టాః కపయః ససుగ్రీవవిభీషణాః,
సాధు సాధ్వితి నేదుశ్చ దృష్ట్వా శత్రుం పరాజితమ్. 33

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ససుగ్రీవవిభీషణాః=సుగ్రీవునితోను విభీషణునితోను కూడిన, కపయః=వానరులు, శత్రుమ్=శత్రువును, పరాజితమ్=ఓడింపబడినవానినిగా, దృష్ట్వా=చూచి, ప్రహృష్టాః=సంతోషించినవారై, సాధు సాధ్వితి=బాగు బాగు అని, నేదుశ్చ=ధ్వనిచేసిరి.

తా. అప్పుడు సుగ్రీవవిభీషణులతో సహా వానరులందరూ శత్రువు ఓడింపబడుటను చూచి సంతోషించుచు "బాగు బాగు" అని పలికిరి. 33

మూ. ఇన్ద్రజిత్తు తదానేన నిర్జితో భీమకర్మణా,
సంయుగే వాలిపుత్రేణ క్రోధం చక్రే సుదారుణమ్. 34

ప్ర. అ. తదా=అప్పుడు, భీమకర్మణా=భయంకరమైన కర్మగల, అనేన వాలిపుత్రేణ=ఈ వాలిపుత్రునిచేత, సంయుగే=యుద్ధమునందు, నిర్జితః=జయింపబడిన, ఇన్ద్రజిత్తు=ఇంద్రజిత్తైతే, సుదారుణమ్=చాల భయంకరమైన, క్రోధమ్=క్రోధమును, చక్రే=చేసెను.

తా. అప్పుడు భయంకరమైన కర్మ గల అంగదుడు యుద్ధములో ఓడింపగా ఇంద్రజిత్తునకు అతి తీవ్రమైన కోపము కలిగెను. 34

మూ. సోఽన్తర్ధానగతః పాపో రావణీ రణకర్కశః,
అదృశ్యో నిశితాన్ బాణాన్ ముమోచాశనివర్చసః. 35

ప్ర. అ. పాపః=పాపాత్ముడు, రణకర్కశః=యుద్ధమునందు క్రూరుడు అయిన, సః రావణిః=ఆ ఇంద్రజిత్తు, అదృశ్యః=కనబడనివాడై, అశనివర్చసః=వజ్రమువంటి కాంతి గల, నిశితాన్=వాడియైన, బాణాన్=బాణములను, ముమోచ=విడిచెను.

తా. పాపాత్ముడు, యుద్ధమునందు క్రూరుడూ అయిన ఆ రావణకుమారుడైన ఇంద్రజిత్తు అంతర్ధానము చెంది వజ్రాయుధము వంటి వాడియైన బాణములను విడిచెను. 35

మూ. రామం చ లక్ష్మణం చైవ ఘోరైర్నాగమయైః శరైః,
బిభేద సమరే క్రుద్ధః సర్వగాత్రేషు రాఘవౌ. 36

ప్ర. అ. క్రుద్ధః=కోపించినవాడై, సమరే=యుద్ధమునందు, ఘోరైః=భయంకరములైన, నాగమయైః=సర్పరూపములైన, శరైః=బాణములచేత, రాఘవౌ=

సర్వగాత్రేషు=అన్ని అవయవములయందు, బిభేద=భేదించెను.

తా. ఆతడు కోపించి ఆ యుద్ధములో భయంకరములైన సర్పరూపములైన బాణములతో, రామలక్ష్మణుల అవయవములను అన్నింటిని చీల్చివేసెను. 36

మూ. మాయయా సంవృతస్తత్ర మోహయన్ రాఘవౌ యుధి,
అదృశ్యః సర్వభూతానాం కూటయోధీ నిశాచరః, 37
బబన్ధ శరబన్ధేన భ్రాతరౌ రామలక్ష్మణౌ.

ప్ర. అ. కూటయోధీ=కపటముతో యుద్ధము చేయు, నిశాచరః=ఆ రాక్షసుడు, తత్ర=అక్కడ, యుధి=యుద్ధమునందు, మయయా=మాయచేత, సంవృతః=కప్పబడినవాడై, రాఘవౌ=రామలక్ష్మణులను, మోహయన్=మోహింపచేయుచు, సర్వభూతానామ్=సమస్తభూతములకు, అదృశ్యః=కనబడనివాడై, భ్రాతరౌ=సోదరులైన, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను, శరబన్ధేన=బాణబంధముచేత, బబన్ధ=బంధించెను.

తా. కపటయుద్ధము చేయు ఆ రాక్షసుడు మాయచేత కప్పబడినవాడై ఏ భూతములకు కనబగనివాడుగా ఉండి, యుద్ధమునందు రామలక్ష్మణులను మోసగించుచు, ఆ సోదరు లిద్దరినీ శరబంధముచేత బంధించెను. 37

మూ. తేన తౌ పురుషవ్యాఘ్రౌ క్రుద్ధేనాశీవిషైః శరైః, 38
సహసాభిహతౌ వీరౌ తదా ప్రైక్షన్త వానరాః.

ప్ర. అ. తదా=అప్పుడు, వానరాః=వానరులు, క్రుద్ధేన=కోపించిన, తేన=వానిచేత, ఆశీవిషైః=సర్పములైన, శరైః=బాణములచేత, సహసా=శీఘ్రముగా, అభిహతౌ=కొట్టబడిన, వీరౌ=వీరులైన, పురుషవ్యాఘ్రౌ=పురుషులలో శ్రేష్ఠులైన, తౌ= ఆ రామలక్ష్మణులను, ప్రైక్షన్త=చూచిరి.

తా. కోపించిన ఆ ఇంద్రజిత్తు వెంటనే సర్పబాణములను ప్రయోగించి పురుషశ్రేష్ఠులైన ఆ వీరులైన రామలక్ష్మణులను బంధించుటను వానరులు చూచిరి. 38

మూ. ప్రకాశరూపస్తు తదా న శక్త
స్తౌ బాధితుం రాక్షసరాజపుత్రః,
మాయాం ప్రయోక్తుం సముపాజగామ
బబన్ధ తౌ రాజసుతౌ దురాత్మా. 39

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే చతుశ్చత్వారింశః సర్గః.

నబడురూపము గలవాడై, తౌ=ఆ రామలక్ష్మణులను, బాధితుమ్=బాధించుటకు, న శక్తః=అసమర్థుడై, మాయామ్=మాయను, ప్రయోక్తుమ్=ప్రయోగించుటకు, సముపాజగామ=వచ్చెను. దురాత్మా=దుర్బుద్ధి గల ఆతడు, తౌ=ఆ, రాజసుతౌ=రాజకుమారులను, బబన్ధ=బంధించెను.

తా. ఆ దురాత్ముడైన ఇంద్రజిత్తు ఎదురుగా నిలబడి ఆ రామలక్ష్మణులను బాధింపజాలక, మాయను ప్రయోగించుచు ఆ రాజకుమారు లిద్దరినీ బంధించెను.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండములో నలుబదినాల్గవ సర్గ సమాప్తము.

అథ పఞ్చచత్వారింశః సర్గః

[ఇంద్రజిత్తు ప్రయోగించిన బాణములచేత రామలక్ష్మణులు సంజ్ఞ కోల్పోవుట; వానరులు శోకించుట.]

మూ. స తస్య గతిమన్విచ్ఛన్ రాజపుత్రః ప్రతాపవాన్,
దిదేశాతిబలో రామో దశ వానరయూథపాన్. 1

ప్ర. అ. రాజపుత్రః=దశరథపుత్రుడు, ప్రతాపవాన్=ప్రతాపవంతుడు, అతిబలః= గొప్ప బలము గలవాడు అయిన, సః రామః=ఆ రాముడు, తస్య=వానియొక్క, గతిమ్= మార్గమును, అన్విచ్ఛన్=వెదకుచు, దశ=పదిమంది, వానరయూథపాన్= వానరసేనానాయకులను, దిదేశ=ఆజ్ఞాపించెను.

తా. ప్రతాపవంతుడు, మహాబలశాలీ అయిన ఆ దశరథపుత్రుడైన రాముడు ఆ రాక్షసుని మార్గమును తెలిసికొనుటకై పదిమంది వానరసేనానాయకులను ఆజ్ఞాపించెను. 1

మూ. ద్వౌ సుషేణస్య దాయాదౌ నీలం చ ప్లవగాధిపమ్,
అఙ్గదం వాలిపుత్రం చ శరభం చ తరస్వినమ్. 2
ద్వివిదం చ హనూమన్తం సానుప్రస్థం మహాబలమ్,
ఋషభం చర్షభస్కన్ధమాదిదేశ పరన్తపః. 3

ప్ర. అ. పరన్తపః=శత్రువులను పీడించు ఆ రాముడు, సుషేణస్య=సుషేణునియొక్క, ద్వౌ=ఇద్దరు, దాయాదౌ=పుత్రులను, ప్లవగాధిపమ్=వానరనాయకుడైన, నీలం చ= నీలుణ్ణి, వాలిపుత్రమ్=వాలిపుత్రుడైన, అఙ్గదమ్=అంగదుణ్ణి, తరస్వినమ్=బలము గల, శరభం చ=శరభుణ్ణి, ద్వివిదం చ=ద్వివిదుణ్ణి, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, మహాబలమ్=గొప్ప బలము గల, సానుప్రస్థమ్=సానుప్రస్థుణ్ణి, ఋషభం చ=ఋషభుణ్ణి, ఋషభస్కన్ధమ్=ఋషభస్కంధుణ్ణి, ఆదిదేశ=ఆజ్ఞాపించెను.

తా. శత్రుసంహారకుడైన రాముడు సుషేణుని కుమారులను ఇద్దరినీ వానరనాయకుడైన నీలుణ్ణి, వాలిపుత్రుడైన అంగదుణ్ణి, బలము గల శరభుణ్ణి, ద్వివిదుణ్ణి, హనుమంతుణ్ణి, గొప్ప బలము గల సానుప్రస్థుణ్ణి, ఋషభుణ్ణి, ఋషభస్కంధుణ్ణి ఆజ్ఞాపించెను. 2, 3

మూ. తే సంప్రహృష్టా హరయో భీమానుద్యమ్య పాదపాన్,
ఆకాశం వివిశుః సర్వే మార్గమాణా దిశో దశ. 4

ప్ర. అ. పర్వే=సమస్తమైన, తే హరయః=ఆ వానరులు, సంప్రహృష్టాః= ఉత్సాహముకలవారై, భీమాన్=భయంకరములైన, పాదపాన్=వృక్షములను, ఉద్యమ్య=ఎత్తి, దశ=పది, దిశః=దిక్కులను, మార్గమాణాః=వెదకుచున్నవారై, ఆకాశమ్=ఆకాశమును, వివిశుః=ప్రవేశించిరి.

తా. ఆ వానరులందరు ఉత్సాహముతో భయంకరములైన వృక్షములను ధరించి పది దిక్కులను వెదకుచు ఆకాశములో ప్రవేశించిరి. 4

మూ. తేషాం వేగవతాం వేగమిషుభిర్వేగవత్తరైః,
అస్త్రవిత్పరమాస్త్రైస్తు వారయామాస రావణిః. 5

ప్ర. అ. అస్త్రవిత్=అస్త్రములను ఎరిగిన, రావణిః=రావణ కుమారుడు, పరమాస్త్రైః=గొప్ప అస్త్రములు గల, వేగవత్తరైః=అధికమైన వేగము గల, ఇషుభిః= బాణములచేత, వేగవతామ్=వేగవంతులైన, తేషామ్=వారియొక్క, వేగమ్=వేగమును, వారయామాస=నివారించెను.

తా. అస్త్రముల నెరిగిన ఆ ఇంద్రజిత్తు అస్త్రములు పంధించిన, మంచి వేగము గల బాణములచేత వేగవంతులైన ఆ వానరుల వేగమును శమింపచేసెను. 5

మూ. తం భీమవేగా హరయో నారాచైః క్షతవిగ్రహాః,
అన్ధకారే న దదృశుర్మేఘైః సూర్యమివావృతమ్. 6

ప్ర. అ. నారాచైః=నారాచబాణములచేత, క్షతవిగ్రహాః=కొట్టబడిన శరీరములు గల, భీమవేగాః=భయంకరమైన వేగము గల, హరయః=వానరులు, అన్ధకారే=చీకటియందు, తమ్=వానిని, మేఘైః=మేఘములచేత, ఆవృతమ్=కప్పబడిన, సూర్యమివ=సూర్యుణ్ణి వలె, న దదృశుః=చూడలేదు.

తా. నారాచబాణములచేత గాయపరుపబడిన శరీరములు గల, భయంకరమైన వేగము గల వానరులు, ఆ ఇంద్రజిత్తును, మేఘములచేత కప్పబడిన సూర్యుని వలె, అంధకారములో చూడలేకపోయిరి. 6

మూ. రామలక్ష్మణయోరేవ సర్వదేహభిదః శరాన్,
భృశమావేశయామాస రావణిః సమితింజయః. 7

ప్ర. అ. సమితింజయః=యుద్ధమును జయించు, రావణిః=రావణ కుమారుడు, పర్వదేహభిదః=సమస్తదేహమును ఖేదించు, శరాన్=బాణములను, భృశమ్=అధికముగా, రామలక్ష్మణయోరేవ=రామలక్ష్మణులయందే, ఆవేశయామాస=ప్రవేశపెట్టెను.

తా. యుద్ధమునందు జయించు ఆ ఇంద్రజిత్తు సమస్తదేహమును భేదించివేయునట్లు బాణములను రామలక్ష్మణుల శరీరములందే గ్రుచ్చుకొనునట్లుగా మాటి మాటికి ప్రయోగించెను. 7

మూ. నిరన్తరశరీరౌ తు తావుభౌ రామలక్ష్మణౌ,
క్రుద్ధేనేన్ద్రజితా వీరౌ పన్నగైః శరతాం గతైః. 8

ప్ర. అ. వీరౌ=వీరులైన, తౌ=ఆ, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, ఉభౌ= ఇద్దరూ, క్రుద్ధేన=కోపించిన, ఇన్ద్రజితా=ఇంద్రజిత్తుచేత, శరతామ్=బాణత్వమును, గతైః=పొందిన, పన్నగైః=సర్పములచేత, నిరన్తరశరీరౌ=అవకాశము లేని శరీరములు కలవారుగా చేయబడిరి.

తా. కోపించిన ఇంద్రజిత్తు బాణములుగా అయిన సర్పములతో వీరులైన ఆ రామలక్ష్మణుల శరీరముల మీద ఎక్కడా చోటు మిగలకుండా కొట్టెను.8

మూ. తయోః క్షతజమార్గేణ సుస్రావ రుధిరం బహు,
తావుభౌ చ ప్రకాశేతే పుష్పితావివ కింశుకౌ. 9

ప్ర. అ. తయోః=వారిద్దరియొక్క, క్షతజమార్గేణ=రక్తమార్గమునుండి, బహు= అధికమైన, రుధిరమ్=రక్తము, సుస్రావ=స్రవించెను. తౌ=ఆ, ఉభౌ=ఇద్దరూ, పుష్పితౌ=పుష్పించిన, కింశుకౌ ఇవ=మోదుగచెట్ల వలె, ప్రకాశితౌ=ప్రకాశించిరి.

తా. ఆ ఇద్దరి శరీరములనుండి అత్యధికముగా రక్తము స్రవించెను. ఆ రామలక్ష్మణులు అప్పుడు పుష్పించిన మోదుగ చెట్ల వలె ప్రకాశించిరి. 9

మూ. తతః పర్యన్తరక్తాక్షో భిన్నాఞ్జనచయోపమః,
రావణిర్భ్రాతరౌ వాక్యమన్తర్ధానగతోఽబ్రవీత్. 10

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పర్యన్తరక్తాక్షః=చివర్లయందు ఎఱ్ఱనైన నేత్రములు కలవాడు, భిన్నాఞ్జనచయోపమః=విడగొట్టిన కాటుక కుప్పతో సమానుడు అయిన, రావణిః= ఇంద్రజిత్తు, అన్తర్ధానగతః=అంతర్ధానము పొందినవాడై, భ్రాతరౌ=ఆ సోదరులనుగూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. పిమ్మట, కొనలయందు ఎఱ్ఱగా ఉన్న నేత్రములు గలవాడు, విడగొట్టిన కాటుక కుప్పతో సమానుడు అయిన ఇంద్రజిత్తు అంతర్హితుడుగానే ఉండి రామలక్ష్మణులతో ఇట్లు పలికెను. 10

మూ. యుధ్యమానమనాలక్ష్యం శక్రోఽపి త్రిదశేశ్వరః,
ద్రష్టుమాసాదితుం వాపి న శక్తః కిం పునర్యువామ్. 11

ప్ర. అ. అనాలక్ష్యమ్=కనబడని, యుధ్యమానమ్=యుద్ధము చేయు

చున్న నన్ను, త్రిదశేశ్వరః=దేవతల ప్రభువైన, శక్రోఽపి=దేవేంద్రుడు కూడ, ద్రష్టుమ్=చూచుటకు గాని, ఆసాదితుం వాపి=పొందుటకు గాని, న శక్తః=సమర్థుడు కాదు. యువామ్= మీరిద్దరూ, కిం పునః=చెప్పనేల?

తా. నేను అంతర్ధానము చెంది యుద్ధము చేయుచున్నప్పుడు దేవతల ప్రభువైన ఇంద్రుడు కూడ చూడజాలడు; సమీపించజాలడు. ఇంక మీ మాట చెప్పవలెనా! 11

మూ. ప్రావృతావిషుజాలేన రాఘవౌ కఙ్కపత్రిణా,
ఏష రోషపరీతాత్మా నయామి యమసాదనమ్. 12

ప్ర. అ. రాఘవౌ=రామలక్ష్మణులారా! కఙ్కపత్రిణా=గ్రద్దల రెక్కలు గల, శరజాలేన= బాణసముదాయముచేత, ప్రావృతౌ=కప్పబడిన మిమ్ములను, రోషపరీతాత్మా=రోషముతో కూడిన మనస్సు గల, ఏషః=ఈ నేను, యమసాదనమ్=యముని గృహమును, నయామి= పొందించెదను.

తా. ఓ రామలక్ష్మణులారా! కోపముతో నిండిన మనస్సు గల ఈ నేను గ్రద్ద రెక్కలు కట్టిన బాణముల సముదాయముచేత మీ ఇద్దరినీ కప్పివేసి యమలోకమునకు పంపెదను. 12

మూ. ఏవముక్త్వా తు ధర్మజ్ఞౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ,
నిర్బిభేద శితైర్బాణైః ప్రజహర్ష ననాద చ. 13

ప్ర. అ. ధర్మజ్ఞౌ=ధర్మము నెరిగిన, భ్రాతరౌ=సోదరులైన, రామలక్ష్మణౌ= రామలక్ష్మణులను గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, శితైః=వాడియైన, బాణైః= బాణములచేత, నిర్బిభేద=భేదించెను; ప్రజహర్ష=సంతోషించెను; ననాద చ=ధ్వని చేసెను కూడ.

తా. ధర్మవేత్త లైన ఆ సోదరులైన రామలక్ష్మణులతో ఇట్లు పలికి, అతడు వాడియైన బాణాలతో ఛేదించెను. ఆనందముతో సింహనాదము చేసెను.

మూ. భిన్నాఞ్జనచయశ్యామో విస్ఫార్య విపులం ధనుః,
భూయ ఏవ శరాన్ ఘోరాన్ విససర్జ మహామృధే. 14

ప్ర. అ. భిన్నాఞ్జనచయశ్యామః=విడగొట్టబడిన కాటుక కుప్ప వలె నల్లనైన ఆ ఇంద్రజిత్తు, విపులమ్=పెద్దదైన, ధనుః=ధనస్సును, విస్ఫార్య=చరచి, మహామృధే= మహాయుద్ధమునందు, భూయ ఏవ=మరల, ఘోరాన్=భయంకరములైన, శరాన్= బాణములను, విససర్జ=విడచెను.

ధనస్సును చరచుచు ఆ మహాయుద్ధమునందు మరల భయంకరములైన బాణములను ప్రయోగించెను. 14

మూ. తతో మర్మసు మర్మజ్ఞో మజ్జయన్నిశితాన్ శరాన్,
రామలక్ష్మణయో ర్వీరో ననాద చ ముహుర్ముహుః. 15

ప్ర. అ. మర్మజ్ఞః=మర్మస్థానముల నెరిగిన, వీరః=వీరుడైన ఇంద్రజిత్తు, తతః= అటుపిమ్మట, రామలక్ష్మణయోః=రామలక్ష్మణులయొక్క, మర్మసు=మర్మస్థానములయందు, విశితాన్=వాడియైన, శరాన్=బాణములను, మజ్జయన్=దింపుచు, ముహుర్ముహుః= మాటిమాటికి, ననాద చ=ధ్వనిచేసెను కూడ.

తా. మర్మస్థానములు తెలిసిన ఆ వీరుడైన ఇంద్రజిత్తు రామలక్ష్మణుల మర్మస్థానములయందు మాటిమాటికి బాణములు దిగగొట్టుచు ధ్వని చేసెను.

మూ. బద్ధౌ తు శరబన్ధేన తావుభౌ రణమూర్ధని,
నిమేషాన్తరమాత్రేణ న శేకతురవేక్షితుమ్. 16

ప్ర. అ. రణమూర్ధని=రణరంగాగ్రభాగమునందు, నిమేషాన్తరమాత్రేణ=రెప్పపాటు కాలముచేత, బద్ధౌ=కట్టబడిన, తౌ ఉభౌ=వారిద్దరూ, అవేక్షితుమ్=చూచుటకు, న శేకతుః=సమర్థులు కాలేదు.

తా. యుద్ధరంగమునందు నిమేషకాలములో ఈ శరబంధముచేత కట్టబడిన ఆ రామలక్ష్మణులు చూడలేకపోయిరి. 16

మూ. తతో విభిన్నసర్వాఙ్గౌ శరశల్యాచితౌ కృతౌ,
ధ్వజావివ మహేన్ద్రస్య రజ్జుముక్తౌ ప్రకమ్పితౌ. 17
తౌ సంప్రచలితౌ వీరౌ మర్మభేదేన కర్శితౌ,
నిపేతతుర్మహేష్వాసౌ జగత్యాం జగతీపతీ. 18

ప్ర. అ. తతః=అటుపిమ్మట, విభిన్నసర్వాఙ్గౌ=భేదించబడిన సమస్తశరీరములు కలవారు, శరశల్యాచితౌ=శరముల ములికిలచేత వ్యాప్తమైనవారుగా, కృతౌ=చేయబడినవారు, రజ్జుముక్తౌ=త్రాడులచేత విడువబడిన, ప్రకమ్పితౌ=కదలుచున్న, మహేన్ద్రస్య ధ్వజావివ= ఇంద్రధ్వజములవలె, సంప్రచలితౌ=కదలిపోయినవారు, వీరౌ=వీరులు, మర్మభేదేన= మర్మస్థానములను భేదించుటచేత, కర్శితౌ=కృశింపచేయబడినవారు, మహేష్వాసౌ=గొప్ప ధనస్సులు గలవారు అయిన, జగతీపతీ=భూమికి ప్రభువులైన, తౌ=ఆ రామలక్ష్మణులు, జగత్యామ్=నేలమీద,

తా. మహాధనుర్ధరులైన ఆ రాజకుమారులైన రామలక్ష్మణుల శరీరములు పూర్తిగా తూట్లుపడి బాణముల ములికిలతో విండి యుండెను. మర్మస్థానములను చీల్చి వేయుటచే పీడితులైన ఆ వీరులు త్రాళ్లు విప్పివేసిన ఇంద్రధ్వజముల వలె కదలిపోవుచు నేలపై ఒరిగిరి. 17, 18

మూ. తౌ వీరశయనే వీరౌ శయానౌ రుధిరోక్షితౌ,
శరవేష్టితసర్వాఙ్గావార్తౌ పరమపీడితౌ. 19

ప్ర. అ. వీరశయనే=వీరశయనమునందు, శయానౌ=శయనించుచున్న వారు, రుధిరోక్షితౌ=రక్తముచేత తడపబడినవారు, శరవేష్టితసర్వాఙ్గౌ=శరములచేత కప్పివేయబడిన సకలశరీరము గలవారు, పరమపీడితౌ=మిక్కిలి పీడితులైన, తౌ వీరౌ=ఆ వీరులు, ఆర్తౌ=దుఃఖితులైరి.

తా. వీరులైన ఆ రామలక్ష్మణుల శరీరములు పూర్తిగా బాణములచేత కప్పబడి యుండెను. మిక్కిలి పీడింపబడి దుఃఖితులైన వారిరువురు వీరశయనము మీద శయనించిరి. (మహావీరుడు నేలపై పడిపోవుటను వీరశయనముమీద శయనించుట అని కవులు వర్ణింతురు.) 19

మూ. న హ్యవిద్ధం తయోర్గాత్రే బభూవాఙ్గులమన్తరమ్,
నానిర్భిన్నం న చాస్తబ్ధమాకరాగ్రాదజిహ్మగైః. 20

ప్ర. అ. తయోః=వారియొక్క, గాత్రే=శరీరమునందు, అవిద్ధమ్=కొట్టబడని, అఙ్గులమాత్రమ్=అంగులప్రమాణము గల, అన్తరమ్=చోటు కూడ, న బభూవ=లేకుండెను. అజిహ్మగైః=బాణములచేత, ఆకరాగ్రాత్=చేతి చివరిభాగము మొదలు, అనిర్భిన్నమ్= భేదింపబడనిది, న=లేకుండెను. అస్తబ్ధమ్=కదలకుండచేయబడనిది, న=లేకుండెను.

తా. వారి శరీరములయందు అంగుళము మాత్రము చోటు కూడ దెబ్బలు తగలనిది లేదు. చేతి చివరి భాగమువరకు బాణములచేత తూట్లు పడునట్లు చేయబడని భాగముగాని, కదలకుండునట్లు చేయబడని భాగము గాని లేకుండెను. 20

మూ. తౌ తు క్రూరేణ నిహతౌ రక్షసా కామరూపిణా,
అసృక్ సుస్రువతుస్తీవ్రం జలం ప్రస్రవణావివ. 21

ప్ర. అ. క్రూరేణ=క్రూరుడు, కామరూపిణా=కామరూపము గలవాడు అయిన, రక్షసా=రాక్షసునిచేత, నిహతౌ=కొట్టబడిన, తౌ=ఆ రామలక్ష్మణులు, ప్రస్రవణౌ=ప్రస్రవణపర్వతములు, జలమ్ ఇవ=జలమును వలె, తీవ్రమ్=తీవ్రమైన,

తా. క్రూరుడు, స్వేచ్ఛానుసారము రూపములు ధరించ సమర్థుడు అయిన ఆ రాక్షసునిచే కొట్టబడి ఆ రామలక్ష్మణులు ప్రస్రవణపర్వతములు జలమును స్రవించినట్లు అధికమైన రక్తమును స్రవించిరి. 21

మూ. పపాత ప్రథమం రామో విద్ధో మర్మసు మార్గణైః,
క్రోధాదిన్ద్రజితా యేన పురా శక్రో వినిర్జితః. 22

ప్ర. అ. యేన=ఎవనిచేత, పురా=పూర్వము, శక్రః=దేవేంద్రుడు, వినిర్జితః=జయింపబడినాడో అట్టి, ఇన్ద్రజితా=ఇంద్రజిత్తుచేత, క్రోధాత్=కోపమువలన, మార్గణైః= బాణములచేత, మర్మసు=మర్మస్థానములందు, విద్ధః=కొట్టబడిన, రామః=రాముడు, ప్రథమమ్=ముందుగా, పపాత=పడెను.

తా. పూర్వము ఇంద్రుణ్ణి జయించిన ఆ ఇంద్రజిత్తు కోపముతో బాణములచేత మర్మస్థానములందు కొట్టుటచే ముందుగా రాముడు నేలపై పడిపోయెను. 22

మూ. రుక్మపుఙ్ఖైః ప్రసన్నాగ్రైరధోగతిభిరాశుగైః,
నారాచైరర్ధనారాచైర్భల్లైరఞ్జలికైరపి, 23
వివ్యాధ వత్సదన్తైశ్చ సింహదంష్ట్రైః క్షురైస్తథా.

ప్ర. అ. రుక్మపుఙ్ఖైః=బంగారు పొన్నులు గలవి, ప్రసన్నాగ్రైః=నిర్మలమైన (వాడియైన) కొనలు గలవి, అధోగతిభిః=క్రిందికి పడునవి, ఆశుగైః=శీఘ్రముగా వెళ్లునవి అయిన, నారాచైః=నారాచములచేతను, అర్ధనారాచైః=మధ్యయందు రెండుగా చీలిన నారాచములచేతను, భల్లైః=వెడల్పైన అగ్రములుగల భల్లబాణములచేతను, అఞ్జలికైరపి=దోసిళ్ళవంటి అగ్రభాగములు గల బాణములచేతను, వత్సదన్తైశ్చ=లేగదూడల పండ్లవంటి అగ్రభాగములు గల బాణములచేతనూ, సింహదంష్ట్రైః=సింహము కోరల వంటి అగ్రములు గల బాణములచేతను, తథా=మరియు, క్షురైః=మంగలి కత్తుల వంటి అగ్రములు గల బాణములచేతను, వివ్యాధ=కొట్టెను.

తా. నాగపాశములచేత బంధించిన పిమ్మట కూడ ఆ ఇంద్రజిత్తు బంగారు పొన్నులు, వాడియైన కొనలు గల పైనుండి క్రిందికి శీఘ్రముగా పడుచున్న నారాచ - అర్ధనారాచ - భల్ల - అంజలిక - వత్సదంత - సింహదంష్ట్ర- క్షుర బాణములతో రాముణ్ణి కొట్టెను. 23

మూ. స వీరశయనే శిశ్యే విజ్యమావిధ్య కార్ముకమ్, 24
భిన్నముష్టిపరీణాహం త్రినతం రుక్మభూషితమ్.

పరీణాహమ్=విడిపోయిన పిడికిలి పట్టు గలది, త్రినతమ్=మూడు భాగములయందు వంగినది, రుక్మభూషితమ్=బంగారముచేత అలంకరింపబడినదీ అయిన, కార్ముకమ్=ధనస్సును, ఆవిధ్య=దూరముగా పడవేసి, వీరశయనే=వీరశయనమునందు, శిశ్యే=శయనించెను.

తా. బంగారముచేత అలంకరింపబడి, మూడు ప్రదేశములలో వంపులు గల ధనస్సు వారి ఊడిపోయి, పిడికిలి పట్టు జారిపోవుటచే రాముని చేతినుండి దూరముగా పడిపోయెను. ఆ విధముగా ధనస్సును దూరముగా పడవేసి రాముడు వీరశయనముమీద శయనించెను. 24

మూ. బాణపాతాన్తరే రామం పతితం పురుషర్షభమ్, 25
స తత్ర లక్ష్మణో దృష్ట్వా నిరాశో జీవితేఽభవత్.

ప్ర. అ. లక్ష్మణః=లక్ష్మణుడు, తత్ర=అక్కడ, బాణపాతాన్తరే=బాణము పడు దూరమునందు, పతితమ్=పడిపోయిన, పురుషర్షభమ్=పురుషశ్రేష్ఠుడైన రాముణ్ణి, దృష్ట్వా=చూచి, జీవితే=జీవితమునందు, నిరాశః=ఆశ లేనివాడు, అభవత్=అయెను.

తా. ధనస్సునుండి విడచిన బాణము పడునంత దూరములో పురుషశ్రేష్ఠుడైన ఆ రాముడు పడిపోవుట చూచి లక్ష్మణుడు జీవితమునందు ఆశను వదలుకొనెను. 25

మూ. రామం కమలపత్రాక్షం శరబన్ధపరిక్షతమ్, 26
శుశోచ భ్రాతరం దృష్ట్వా పతితం ధరణీతలే.

ప్ర. అ. కమలపత్రాక్షమ్=పద్మపత్రములవంటి నేత్రములు గల, భ్రాతరమ్=సోదరుడైన, రామమ్=రాముణ్ణి, శరబన్ధపరిక్షతమ్=శరబంధముచేత కొట్టబడినవాడై, ధరణీతలే=నేలమీద, పతితమ్=పడిపోయినవానినిగా, దృష్ట్వా=చూచి, శుశోచ=దుఃఖించెను.

తా. కమలపత్రములవంటి నేత్రములు గల సోదరుడైన రాముడు శరబంధముచేత గాయపడి నేలపై పడిపోవుట చూచి అతడు దుఃఖించెను.26

మూ. హరయశ్చాపి తం దృష్ట్వా సంతాపం పరమం గతాః, 27
శోకార్తాశ్చుక్రుశుర్ఘోరమశ్రుపూరితలోచనాః.

ప్ర. అ. హరయశ్చాపి=వానరులు కూడ, తమ్=ఆ రాముణ్ణి, దృష్ట్వా=చూచి, పరమమ్=గొప్ప, సంతాపమ్=సంతాపమును, గతాః=పొందినవారై, శోకార్తాః= శోకముచేత పీడితులై, అశ్రుపూరితలోచనాః=కన్నీళ్లచేత నింపబడిన

తా. వానరులు రాముణ్ణి చూచి చాల దుఃఖము చెంది, శోకముచేత పీడింపబడినవారై కన్నీళ్లు కార్చుచు గొప్ప ధ్వని కలుగునట్లు ఏడ్చిరి. 27

మూ. బద్ధౌ తు తౌ వీరశయే శయానౌ
తే వానరాః సంపరివార్య తస్థుః,
సమాగతా వాయుసుతప్రముఖ్యా
విషాదమార్తాః పరమం చ జగ్ముః. 28

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే పఞ్చచత్వారింశః సర్గః.

ప్ర. అ. వాయుసుతప్రముఖ్యాః=హనుమంతుడు మొదలైన, తే వానరాః=ఆ వానరులు, సమాగతాః=ఒక్కచోట చేరినవారై, బద్ధౌ=బద్ధులైన, వీరశయే=వీరశయనమునందు, శయానౌ=శయనించి ఉన్న, తౌ=ఆ రామలక్ష్మణులను, సంపరివార్య=చుట్టి, తస్థుః= నిలచిరి. ఆర్తాః=పీడితులై, పరమమ్=గొప్ప, విషాదమ్=దుఃఖమును, జగ్ముః చ= పొందిరి.

తా. హనుమంతుడు మొదలైన వానరులు చేరి బద్ధులై వీరశయనముమీద శయనించి ఉన్న ఆ రామలక్ష్మణుల చుట్టూ నిలబడి దుఃఖపీడితులై ఉండిరి.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నలుబదియైదవ సర్గ సమాప్తము.

అథ షట్చత్వారింశః సర్గః

[మూర్ఛితులైన రామలక్ష్మణులను చూచి వానరులు దుఃఖించుట; ఇంద్రజిత్తు ఆనందముతో బడాయి చెప్పుకొనుట; విభీషణుడు సుగ్రీవునకు ధైర్యము చెప్పుట; ఇంద్రజిత్తు లంకలో ప్రవేశించి తండ్రికి శత్రువధవృత్తాంతమును చెప్పుట; రావణుడు సంతోషించి పుత్రుని అభినందించుట.]

మూ. తతో ద్యాం పృథివీం చైవ వీక్షమాణా వనౌకసః,
దదృశుః సంతతౌ బాణైర్భ్రాతరౌ రామలక్ష్మణౌ. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ద్యామ్=ఆకాశమును, పృథివీం చైవ=భూమిని, వీక్షమాణాః=చూచుచున్నవారై, వనౌకసః=వానరులు, బాణైః=బాణములతో, సంతతౌ=నిండి యున్న, భ్రాతరౌ=సోదరులైన, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను, దదృశుః=చూచిరి.

తా. పిమ్మట వానరులు ఆకాశము వైపు భూమి వైపు చూచుచు, పూర్తిగా బాణములతో కప్పబడి ఉన్న సోదరులైన రామలక్ష్మణులను చూచిరి.1

మూ. వృష్ట్వేవోపరతే దేవే కృతకర్మణి రాక్షసే,
ఆజగామాథ తం దేశం ససుగ్రీవో విభీషణః. 2

ప్ర. అ. దేవే=పర్జన్యుడు, వృష్ట్వేవ=వర్షించివలె, రాక్షసే=రాక్షసుడు, కృతకర్మణి=చేయుబడిన కర్మగలవాడై, ఉపరతే=శమించినవా డగుచుండగా, అథ=అటుపిమ్మట, విభీషణః= విభీషణుడు, ససుగ్రీవః=సుగ్రీవునితో కూడినవాడై, తం దేశమ్=ఆ ప్రదేశమునుగూర్చి, ఆజగామ=వచ్చెను.

తా. దేవుడైన పర్జన్యుడు వర్షించి శమించినట్లు ఇంద్రజిత్తు తన పని ముగించుకొని విరమించగా సుగ్రీవునితో కూడ విభీషణుడు ఆ ప్రదేశమునకు వచ్చెను. 2

మూ. నీలశ్చ ద్వివిదో మైన్దః సుషేణః కుముదోఽఙ్గదః,
తూర్ణం హనుమతా సార్ధమన్వశోచన్త రాఘవౌ. 3

ప్ర. అ. నీలశ్చ=నీలుడు, ద్వివిదః=ద్వివిదుడు, మైన్దః=మైందుడు, సుషేణః=సుషేణుడు, కుముదః=కుముదుడు, అఙ్గదః=అంగదుడు, హనుమతా సార్ధమ్=హనుమంతునితో కూడ, తూర్ణమ్=శీఘ్రముగా, రాఘవౌ=రామలక్ష్మణులను గూర్చి, అన్వశోచన్త=దుఃఖించిరి.

తా. నీలుడు, ద్వివిదుడు, మైందుడు, సుషేణుడు, కుముదుడు, అంగదుడు హనుమంతునితో కలిసి రామలక్ష్మణులను గూర్చి దుఃఖించిరి. 3

మూ. అచేష్టౌ మన్దనిఃశ్వాసౌ శోణితేన పరిప్లుతౌ,
శరజాలాచితౌ స్తబ్ధౌ శయానౌ శరతల్పగౌ. 4

నిఃశ్వసన్తౌ యథా సర్పౌ నిశ్చేష్టౌ మన్దవిక్రమౌ,
రుధిరస్రావదిగ్ధాఙ్గౌ తపనీయావివ ధ్వజౌ. 5

తౌ వీరశయనే వీరౌ శయానౌ మన్దచేష్టితౌ,
యూథపైః స్వైః పరివృతౌ బాష్పవ్యాకులలోచనైః. 6

రాఘవౌ పతితౌ దృష్ట్వా శరజాలసమన్వితౌ,
బభూవుర్వ్యథితాః సర్వే వానరాః సవిభీషణాః. 7

ప్ర. అ. అచేష్టౌ=చేష్టలేనివారు, మన్దనిఃశ్వాసౌ=మందమైన శ్వాస గలవారు, శోణితేన=రక్తముచేత, పరిప్లుతౌ=నింపబడినవారు, శరజాలాచితౌ=బాణసముదాయముతో నిండినవారు, స్తబ్ధౌ=కదలనివారు, శయానౌ=శయనించి ఉన్నవారు, శరతల్పగౌ=శరతల్పముమీద ఉన్నవారు, సర్పౌ యథా=సర్పముల వలె, నిఃశ్వసన్తౌ=నిట్టూర్పుచున్నవారు, నిశ్చేష్టౌ=నిశ్చేష్టులు, మన్దవిక్రమౌ=మందమైన పరాక్రమము గలవారు, రుధిరస్రావదిగ్ధాఙ్గౌ=రక్తప్రవాహముచేత పూయబడిన శరీరములు గలవారు, తపనీయౌ=బంగారము వికారమైన, ధ్వజౌ ఇవ=ధ్వజముల వలె ఉన్నవారు, వీరశయనే=వీరశయనమునందు, శయానౌ=శయనించినవారు, వీరౌ=వీరులు, మన్దచేష్టితౌ=మందమైన చేష్టలు గలవారు, బాష్పవ్యాకులలోచనైః=కన్నీళ్లతో వ్యాకులమైన నేత్రములు గల, స్వైః=తమ సంబంధమైన, యూథపైః=సేనానాయకులచేత, పరివృతౌ=చుట్టబడి ఉన్నవారు, శరజాలసమన్వితౌ=బాణసముదాయములతో కూడినవారు అయిన, తౌ రాఘవౌ=ఆ రామలక్ష్మణులను, దృష్ట్వా=చూచి, సవిభీషణాః=విభీషణునితో కూడిన, సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, వ్యథితాః=వ్యథచెందినవారుగా, బభూవుః=అయిరి.

తా. రక్తముచేత తడిసి చేష్టలు ఉడిగిన ఆ రామలక్ష్మణులు మందముగా ఊపిరి పీల్చుచుండిరి. కదలజాలక, బాణములతో నిండి, శరతల్పము మీద శయనించి ఉండిరి. నిశ్చేష్టులై, పరాక్రమము మందగించగా సర్పముల వలె నిట్టూర్చుచుండిరి. రక్తప్రవాహముచేత తడిసిన శరీరములతో బంగారు ధ్వజముల వలె ఉన్న ఆ వీరులు మందమైన చేష్టలు కలవారై వీరశయనము నందు శయనించి ఉండగా, బాణముల సముదాయము శరీరములందు గ్రుచ్చుకొని ఉన్న ఆ సోదరుల చుట్టూ నిలచి కన్నీళ్లు కార్చుచు సేనానాయకులందరు చూచుచుండిరి. అట్టి రామలక్ష్మణులను చూచి వానరులు, విభీషణుడు చాల దుఃఖించిరి. 4-7

మూ. అన్తరిక్షం నిరీక్షన్తో దిశః సర్వాశ్చ వానరాః,
న చైనం మాయయా ఛన్నం దదృశూ రావణిం రణే. 8

ప్ర. అ. అన్తరిక్షమ్=ఆకాశమును, సర్వాః=సమస్తమైన, దిశశ్చ=దిక్కులను, నిరీక్షన్తః=చూచుచున్న, వానరాః=వానరులు, రణే=యుద్ధమునందు, మాయయా= మాయచేత, ఛన్నమ్=కప్పబడిన, ఏనమ్=ఈ, రావణిమ్=రావణపుత్రుని, న దదృశుః=చూడలేదు.

తా. వానరులు ఆకాశములోని అన్ని దిక్కులలోనికి ఎంత పరికించి చూచినను యుద్ధములో మాయచేత దాగి ఉన్న ఆ ఇంద్రజిత్తు వాళ్లకు కనబడలేదు. 8

మూ. తం తు మాయాప్రతిచ్ఛన్నం మాయయైవ విభీషణః,
వీక్షమాణో దదర్శాగ్రే భ్రాతుః పుత్రమవస్థితమ్. 9

ప్ర. అ. విభీషణః=విభీషణుడు, మాయయైవ=మాయచేతనే, వీక్షమాణః=చూచుచు, మాయాప్రతిచ్ఛన్నమ్=మాయచేత కప్పబడిన, అగ్రే=ఎదుట, అవస్థితమ్=నిలచిఉన్న, తమ్=ఆ, భ్రాతుః పుత్రమ్=సోదరుని కుమారుని, దదర్శ=చూచెను.

తా. విభీషణుడు మాయ సాహాయ్యముతోనే చూడగా ఆతనికి మాయచేత కప్పబడి ఎదుట నిలచి ఉన్న ఆ ఇంద్రజిత్తు కనబడెను. 9

మూ. తమప్రతిమకర్మాణమప్రతిద్వన్ద్వమాహవే,
దదర్శాన్తర్హితం వీరం వరదానాద్విభీషణః, 10
తేజసా యశసా చైవ విక్రమేణ చ సంయుతః.

ప్ర. అ. తేజసా=తేజస్సుతోను, యశసా చైవ=కీర్తితోను, విక్రమేణ చ= పరాక్రమముతోను, సంయుతః=కూడిన, విభీషణః=విభీషణుడు, అప్రతిమకర్మాణమ్=సాటి లేని పని కలవాడు, ఆహవే=యుద్ధమునందు, అప్రతిద్వన్ద్వమ్=ఎదిరించువాడు లేనివాడు, వరదానాత్= వరదానమువలన, అన్తర్హితమ్=అంతర్ధానము పొంది ఉన్నవాడు అయిన, తమ్=ఆ, వీరమ్=వీరుణ్ణి, దదర్శ=చూచెను.

తా. తేజస్సు, యశస్సు, పరాక్రమము గల ఆ విభీషణుడు సాటి లేని పనులు చేయువాడు, యుద్ధములో ఎదురు లేనివాడు అయిన, బ్రహ్మనుండి వరమును పొందుటచేత అంతర్ధానము చెంది ఉన్న వీరుడైన ఆ ఇంద్రజిత్తును చూచెను. 10

మూ. ఇన్ద్రజిత్త్వాత్మనః కర్మ తౌ శయానౌ సమీక్ష్య చ, 11

ప్ర. అ. ఇన్ద్రజిత్తు=ఇంద్రజిత్తైతే, ఆత్మనః=తనయొక్క, కర్మ=కార్యమును, శయానౌ=శయనించి ఉన్న, తౌ చే=ఆ రామలక్ష్మణులను, సమీక్ష్య=చూచి, పరమప్రీతః= చాలా సంతోషించినవాడై, సర్వరాక్షసాన్=సమస్తరాక్షసులను, హర్ష యన్=సంతోషపెట్టుచు, ఉవాచ=పలికెను.

తా. ఇంద్రజిత్తు తాను చేసిన పనిని, నేలపై పడియున్న రామలక్ష్మణులను చూచి చాల సంతోషించి, సమస్తరాక్షసులకు సంతోషము కలిగించుచు ఇట్లు పలికెను. 11

మూ. దూషణస్య చ హన్తారౌ ఖరస్య చ మహాబలౌ, 12
పాదితౌ మామకైర్బాణైర్భ్రాతరౌ రామలక్ష్మణౌ.

ప్ర. అ. దూషణస్య చ=దూషణునకు, ఖరస్య చ=ఖరునకు, హన్తారౌ=మారకులు, మహాబలౌ=గొప్పబలము గలవారు, భ్రాతరౌ=సోదరులు అయిన, రామలక్ష్మణౌ= రామలక్ష్మణులు, మామకైః=నా సంబంధమైన, బాణైః=బాణములచేత, పాదితౌ= చంపబడినారు.

తా. ఖరదూషణులను సంహరించిన మహాబలశాలులైన సోదరులైన రామలక్ష్మణులు నా బాణములచేత చంపబడినారు. 12

మూ. నేమౌ మోక్షయితుం శక్యావేతస్మాదిషుబన్ధనాత్,
సర్వైరపి సమాగమ్య సర్షిసంఘైః సురాసురైః. 13

ప్ర. అ. సర్వైః=సమస్తమైన, సర్షిసంఘైః=ఋషిసంఘములతో కూడిన, సురాసురైః=సురాసురులచేత, సమాగమ్య=కలిసి, ఇమౌ=వీరిద్దరూ, ఏతస్మాత్=ఈ, ఇషుబన్ధనాత్=బాణబంధనమునుండి, మోక్షయితుమ్=విడిపించుటకు, న శక్యౌ=శక్యమైనవారు కాదు.

తా. సురులు, అసురులు, ఋషిసంఘములు - అందరూ కలిసి వచ్చినా కూడ ఈ రామలక్ష్మణులను బాణబంధమునుండి విడిపింపజాలరు. 13

మూ. యత్కృతే చిన్తయానస్య శోకార్తస్య పితుర్మమ, 14
అస్పృష్ట్వా శయనం గాత్రైస్త్రియామా యాతి శర్వరీ.
కృత్స్నేయం యత్కృతే లఙ్కా నదీ వర్షాస్వివాకులా, 15
సోఽయం మూలహరోఽనర్థః సర్వేషాం శమితో మయా.

ప్ర. అ. యత్కృతే=దేనినిమిత్తమై, చిన్తయానస్య=చింతించుచున్న, శోకార్తస్య=శోకపీడితుడైన, మమ పితుః=నా తండ్రికి, గాత్రైః=అవయవములచేత, శయనమ్=...

గల, శర్వరీ=రాత్రి, యాతి=గడచిపోవుచున్నదో, యత్కృతే=దేనినిమిత్తమై, కృత్స్నా=సమస్తమైన, ఇయం లజ్కా=ఈ లంక, వర్షాసు=వర్షాకాలమునందు, నదీ ఇవ=నది వలె, ఆకులా=వ్యాకులమైనదో, సః=అట్టి, అయమ్=ఈ, సర్వే షామ్=అందరియొక్క, మూలహరః=మూలమును హరించు, అనర్థః=అనర్థము, మయా=నాచేత, శమితః=శాంతింపచేయబడినది.

తా. ఈ రామలక్ష్మణు లనేవారు మన కందరికీ మూలమునే త్రుంచివేయు అనర్థముగా ఏర్పడినారు. ఈ అనర్థమును గూర్చి చింతించుచుండుటచే నా తండ్రి ప్రక్కపై శయనించకుండగా రాత్రులను గడపవలసివచ్చినది. దీని కారణమున లంకానగర మంతా వర్షాకాలమునందు నది వలె వ్యాకులమైనది. అట్టి ఈ అనర్థమును నేనిప్పుడు తొలగించినాను. 14, 15

మూ. రామస్య లక్ష్మణస్యైవ సర్వేషాం చ వనౌకసామ్,
విక్రమా నిష్ఫలాః సర్వే యథా శరది తోయదాః. 16

ప్ర. అ. రామస్య=రామునియొక్క, లక్ష్మణస్యైవ=లక్ష్మణునియొక్క, సర్వే షామ్= సమస్తమైన, వనౌకసామ్=వానరులయొక్క, సర్వే=సమస్తమైన, విక్రమాః= పరాక్రమములు, శరది=శరత్కాలమునందు, తోయదాః ఇవ=మేఘములు వలె, నిష్ఫలాః=వ్యర్థమైనవి.

తా. రామలక్ష్మణుల పరాక్రమములు, అందరి వానరుల పరాక్రమములు, శరత్కాలమునందు మేఘముల వలె వ్యర్థమైనవి. 16

మూ. ఏవముక్త్వా తు తాన్ సర్వాన్ రాక్షసాన్ పరిపశ్యతః, 17
యూథపానపి తాన్సర్వాం స్తాడయత్స చ రావణిః.

ప్ర. అ. సః రావణిః=ఆ ఇంద్రజిత్తు, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన, రాక్షసాన్=రాక్షసులను గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, పరిపశ్యతః=చూచు చున్న, సర్వాన్=సమస్తమైన, యూథపానపి=వానరసేనానాయకులను కూడ, తాడయత్=కొట్టెను.

తా. ఇంద్రజిత్తు ఆ రాక్షసు లందరితో ఇట్లు పలికి, అక్కడ నిలచి చూచుచున్న వానరసేనాయకులను కూడ బాణములతో కొట్టెను. 17

మూ. నీలం నవభిరాహత్య మైన్దం సద్వివిదం తథా,
త్రిభిస్త్రిభిరమిత్రఘ్నస్తతాప పరమేషుభిః. 18

ప్ర. అ. అమిత్రఘ్నః=శత్రుసంహారకుడైన, సః=అతడు, నీలమ్=నీలుణ్ణి, నవభిః=తొమ్మిదింటితో, ఆహత్య=కొట్టి, మైన్దమ్=మైందుని, తథా=మరియు,

బాణములచేత, తతాప=పీడించెను.

తా. శత్రుసంహారకుడైన ఆ ఇంద్రజిత్తు నీలుణ్ణి తొమ్మిది బాణములచేత కొట్టి, మైందద్వివిదులను మూడేసి మూడేసి బాణాలచేత పీడించెను. 18

మూ. జామ్బవన్తం మహేష్వాసో విద్ధ్వా బాణేన వక్షసి, 19
హనూమతో వేగవతో విససర్జ శరాన్దశ.

ప్ర. అ. మహేష్వాసః=గొప్ప ధనస్సు గల అతడు, జామ్బవన్తమ్=జాంబవంతుణ్ణి, వక్షసి=వక్షఃస్థలమునందు, బాణేన=బాణముచేత, విద్ధ్వా=కొట్టి, వేగవతః=వేగము గల, హనూమతః=హనుమంతునియొక్క వక్షఃస్థలమునందు, దశ=పది, శరాన్=బాణములను, విససర్జ=విడచెను.

తా. గొప్ప ధనస్సు గల ఆ ఇంద్రజిత్తు జాంబవంతుణ్ణి ఒక్కబాణముతో వక్షఃస్థలముమీగ కొట్టి వేగవంతుడైన హనుమంతుని వక్షఃస్థలమునందు పది బాణములను ప్రయోగించెను. 19

మూ. గవాక్షం శరభం చైవ తావప్యమితవిక్రమౌ, 20
ద్వాభ్యాం ద్వాభ్యాం మహావేగో వివ్యాధ యుధి రావణిః.

ప్ర. అ. మహావేగః=గొప్ప వేగము గల, రావణిః=ఇంద్రజిత్తు, యుధి=యుద్ధమునందు, అమితవిక్రమౌ=అత్యధికమైన పరాక్రమము గల, తౌ=ఆ, గవాక్షమ్=గవాక్షుణ్ణి, శరభం చైవ=శరభుణ్ణి, ద్వాభ్యాం ద్వాభ్యామ్=రెండు రెండు బాణములచేత, వివ్యాధ=కొట్టెను.

తా. మహావేగము గల ఇంద్రజిత్తు అమితపరాక్రమము గల ఆ గవాక్షశరభులను, యుద్ధమునందు, రెండేసి బాణములతో కొట్టెను. 20

మూ. గోలాఙ్గూలేశ్వరం చైవ వాలిపుత్రమథాఙ్గదమ్,
వివ్యాధ బహుభిర్బాణైస్త్వరమాణోఽథ రావణిః. 21

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రావణిః=ఇంద్రజిత్తు, త్వరమాణః=తొందరపడుచున్నవాడై, గోలాఙ్గూలేశ్వరమ్=కొండముచ్చుల నాయకుణ్ణి, అథ=పిమ్మట, వాలిపుత్రమ్=వాలిపుత్రుడైన, అఙ్గదమ్=అంగదుణ్ణి, బహుభిః=అనేకమైన, బాణైః=బాణములచేత, వివ్యాధ=కొట్టెను.

తా. పిమ్మట తొందరపడుచున్న ఇంద్రజిత్తు కొండముచ్చుల నాయకుణ్ణి, వాలిపుత్రుడైన అంగదుణ్ణి అనేకబాణములచేత కొట్టెను. 21

మూ. తాన్వానరవరాన్ భిత్త్వా శరైరగ్నిశిఖోపమైః, 22
ననాద బలవాంస్తత్ర మహోత్సాహః స రావణిః.

ప్ర. అ. బలవాన్=బలవంతుడైన, మహాసత్త్వః=గొప్పధైర్యము గల, సః రావణిః=ఆ ఇంద్రజిత్తు, తత్ర=అక్కడ, అగ్నిశిఖోపమైః=అగ్నిజ్వాలలతో సమానములైన, శరైః= బాణములచేత, తాన్=ఆ, వానరవరాన్=వానరశ్రేష్ఠులను, భిత్త్వా=భేదించి, ననాద=ధ్వనిచేసెను.

తా. బలవంతుడు, మహాధైర్యశాలీ అయిన ఆ ఇంద్రజిత్తు అక్కడ, అగ్నిజ్వాలలవంటి బాణములచేత ఆ వానరశ్రేష్ఠుల శరీరములు బ్రద్దలగునట్లు కొట్టి సింహనాదము చేసెను. 22

మూ. తానర్దయిత్వా బాణౌఘైః త్రాసయిత్వా చ వానరాన్, 23
ప్రజహాస మహాబాహుర్వచనం చేద మబ్రవీత్.

ప్ర. అ. తాన్=వాళ్లను, బాణౌఘైః=బాణసముదాయములచేత, అర్దయిత్వా=పీడించి, వానరాన్=వానరులను, త్రాసయిత్వా చ=భయపెట్టి, మహాబాహుః=గొప్ప బాహువులు గల ఇంద్రజిత్తు, ప్రజహాస=నవ్వెను. ఇదమ్=ఈ, వచనం చ=వచనమును కూడ, అబ్రవీత్=పలికెను.

తా. మహాబాహువైన ఆ ఇంద్రజిత్తు బాణసముదాయములచేత వాళ్లను పీడించి, వానరులను భయపెట్టి, గట్టిగా నవ్వి ఇట్లు పలికెను. 23

మూ. శరబన్ధేన ఘోరేణ మయా బద్ధౌ చమూముఖే, 24
సహితౌ భ్రాతరావేతౌ నిశామయత రాక్షసాః.

ప్ర. అ. రాక్షసాః=రాక్షసులారా ! ఘోరేణ=భయంకరమైన, శరబన్ధేన= శరబంధముచేత, చమూముఖే=సేనాగ్రమునందు, మయా=నాచేత, బద్ధౌ=కట్టబడిన, సహితౌ=కలిసి పడియున్న, ఏతౌ భ్రాతరౌ=ఈ సోదరులను, నిశామయత=చూడండి.

తా. రాక్షసులారా ! సేనాగ్రమునందు ఈ సోదరులైన రామలక్ష్మణులను భయంకరమైన శరబంధముచేత కట్టివేసినాను; చూడుడు. 24

మూ. ఏవముక్తాస్తు తే సర్వే రాక్షసాః కూటయోధినః, 25
పరం విస్మయమాపన్నాః కర్మణా తేన హర్షితాః.

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తాః=పలకబడిన, కూటయోధినః=కపటయుద్ధము చేయు, తే=ఆ, సర్వే రాక్షసాః=అందరు రాక్షసులు, తేన కర్మణా=ఆ పనిచేత, పరమ్=గొప్ప, విస్మయమ్=ఆశ్చర్యమును, ఆపన్నాః=పొందిరి; హర్షితాః=సంతోషించిరి.

తా. కపటయుద్ధము చేయు ఆ రాక్షసు లందరూ ఆ మాటలు విని,

మూ. వివేదుశ్చ మహానాదాన్ సర్వే తే జలదోపమాః, 26
హతో రామ ఇతి జ్ఞాత్వా రావణిం సమపూజయన్.

ప్ర. అ. జలదోపమాః=మేఘములతో సమానులైన, తే సర్వే=వాళ్లందరూ, మహానాదాన్=గొప్ప ధ్వనులను, వివేదుః=ధ్వని చేసిరి (చేసిరి). రామః=రాముడు, హతః ఇతి=చంపబడినాడు అని, జ్ఞాత్వా=తెలిసికొని, రావణిమ్=ఇంద్రజిత్తును, సమపూజయన్=పూజించిరి.

తా. మేఘములవలె నున్న ఆ రాక్షసు లందరూ గొప్ప ధ్వనులు చేసిరి. రాముడు చంపబడినాడని తెలిసికొని ఇంద్రజిత్తును పూజించిరి. 26

మూ. విస్పన్దౌ తు తదా దృష్ట్వా భ్రాతరౌ రామలక్ష్మణౌ, 27
వసుధాయాం నిరుచ్ఛ్వాసౌ హతావిత్యన్వమన్యత.

ప్ర. అ. తదా=అప్పుడు, విస్పన్దౌ=కదలకుండా ఉన్న, నిరుచ్ఛ్వాసౌ=శ్వాసలేని, భ్రాతరౌ=సోదరులైన, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను, వసుధాయామ్=నేలమీద, దృష్ట్వా=చూచి, హతావితి=చంపబడినారు అని, అన్వమన్యత=తలచెను.

తా. అప్పుడు నిశ్చలముగా, శ్వాస లేకుండగా నేలమీద పడి యున్న సోదరులైన రామలక్ష్మణులను చూచి ఇంద్రజిత్తు, వారు మరణించినా రని తలచెను. 27

మూ. హర్షేణ తు సమావిష్ట ఇన్ద్రజిత్సమితింజయః, 28
ప్రవివేశ పురీం లఙ్కాం హర్షయన్ సర్వనైరృతాన్.

ప్ర. అ. సమితింజయః=యుద్ధమునందు జయించు, ఇన్ద్రజిత్=ఇంద్రజిత్తు, హర్షేణ= సంతోషముతో, సమావిష్టః=కూడినవాడై, సర్వనైరృతాన్=సమస్త రాక్షసులను, హర్షయన్= సంతోషపెట్టుచు, లఙ్కాం పురీమ్=లంకాపట్టణమును ప్రవివేశ=ప్రవేశించెను.

తా. యుద్ధములో జయించు ఇంద్రజిత్తు సంతోషించుచు, సకలరాక్షసులను సంతోషపెట్టుచు, లంకాపురమును ప్రవేశించెను. 28

మూ. రామలక్ష్మణయోర్దృష్ట్వా శరీరే సాయకైశ్చితే, 29
సర్వాణి చాఙ్గోపాఙ్గాని సుగ్రీవం భయమావిశత్.

ప్ర. అ. రామలక్ష్మణయోః=రామలక్ష్మణులయొక్క, సాయకైః=బాణములచేత, చితే= వ్యాప్తమైన, శరీరే=శరీరములను, సర్వాణి=సమస్తమైన, అఙ్గోపాఙ్గాని=పెద్ద అవయవములను చిన్నఅవయవములను, దృష్ట్వా=చూచి, సుగ్రీవమ్=సుగ్రీవుని, భయమ్= భయము, ఆవిశత్=ప్రవేశించెను.

తా. బాణములచేత వ్యాప్తములైన రామలక్ష్మణుల శరీరములను, హస్త పాదాద్యంగములను, వ్రేళ్లు మొదలైన ఉపాంగములను చూడగానే సుగ్రీవునికి భయము ఆవహించెను. 29

మూ. తమువాచ పరిత్రస్తం వానరేన్ద్రం విభీషణః, 30
సబాష్పవదనం దీనం శోకవ్యాకులలోచనమ్.

ప్ర. అ. పరిత్రస్తమ్=భయపడినవాడు, సబాష్పవదనమ్=కన్నీటితో కూడిన ముఖము గలవాడు, దీనమ్=దీనుడు, శోకవ్యాకులలోచనమ్=శోకముచేత వ్యాకులములైన నేత్రములు కలవాడు అయిన, తమ్=ఆ, వానరేన్ద్రమ్=సుగ్రీవుని గూర్చి, విభీషణః=విభీషణుడు, ఉవాచ=పలికెను.

తా. వానరరాజైన ఆ సుగ్రీవుడు భయపడి, కన్నీళ్లతో నిండిన ముఖముతో, శోకముచేత వ్యాకులములైన నేత్రములతో దీనుడై ఉండెను. అట్టి సుగ్రీవునితో విభీషణు డిట్లు పలికెను. 30

మూ. అలం త్రాసేన సుగ్రీవ బాష్పవేగో నిగృహ్యతామ్, 31
ఏవంప్రాయాణి యుద్ధాని విజయో నాస్తి నైష్ఠికః.

ప్ర. అ. సుగ్రీవ=సుగ్రీవుడా ! త్రాసేన=భయముచేత, అలమ్=చాలును. బాష్పవేగః=కన్నీటి వేగము, నిగృహ్యతామ్=నిగ్రహించుకొనబడుగాక. యుద్ధాని= యుద్ధములు, ఏవంప్రాయాణి=ఈ విధముగానే ఉండును. విజయః=విజయము, నైష్ఠికః=నిశ్చితము, నాస్తి=కాదు.

తా. సుగ్రీవా ! భయపడకుము. కన్నీటి వేగమును నిగ్రహించుకొనుము. యుద్ధములు ఈ విధముగానే ఉండును. విజయము నిశ్చితము కాదు. 31

మూ. సభాగ్యశేషతాస్మాకం యది వీర భవిష్యతి, 32
మోహమేతౌ ప్రహాస్యేతే మహాత్మానౌ మహాబలౌ.

ప్ర. అ. వీర=వీరుడా ! అస్మాకమ్=మనకు, సభాగ్యశేషతా=భాగ్యశేషముతో కూడియుండుట, భవిష్యతి యది=అయినట్లయితే, మహాత్మానౌ=మహాత్ములు, మహాబలౌ= గొప్ప బలము గలవారు అయిన, ఏతౌ=ఈ రామలక్ష్మణులు, మోహమ్=మోహమును, ప్రహాస్యేతే=విడువగలరు.

తా. ఓ ! వీరుడా ! మన అదృష్ట మేమైనా మిగిలి ఉన్నట్లయితే, మహాత్ములు, మహాబలులు అయిన ఈ రామలక్ష్మణులు మోహమును

మూ. పర్యవస్థాపయాత్మానమనాథం మాం చ వానర, 33
సత్యధర్మాభిరక్తానాం నాస్తి మృత్యుకృతం భయమ్.

ప్ర. అ. వానర=సుగ్రీవుడా ! ఆత్మానమ్=తనను, అనాథమ్=అనాథుడనైన, మాం చ=నన్ను, పర్యవస్థాపయ=ధైర్యముగా ఉండునట్లు చేయుము. సత్యధర్మాభిరక్తానామ్=సత్యమునందు, ధర్మమునందు ఆసక్తి గలవారికి, మృత్యుకృతమ్=మృత్యువుచేత చేయబడిన, భయమ్ =భయము, నాస్తి=లేదు.

తా. నీవు ధైర్యముగా ఉండి రక్షకుడు లేని నాకు కూడ ధైర్యము కలిగించుము. సత్యమునందు ధర్మమునందు ఆసక్తి కలవారికి మృత్యువువలన భయము లేదు. 33

మూ. ఏవముక్త్వా తతస్తస్య జలక్లిన్నేన పాణినా, 34
సుగ్రీవస్య శుభే నేత్రే ప్రమమార్జ విభీషణః.

ప్ర. అ. విభీషణః=విభీషణుడు, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, తతః=అటుపిమ్మట, జలక్లిన్నేన=నీటితో తడపబడిన, పాణినా=చేతితో, తస్య సుగ్రీవస్య=ఆ సుగ్రీవునియొక్క, శుభే=సుందరములైన, నేత్రే=నేత్రములను, ప్రమమార్జ=తుడిచెను.

తా. విభీణుడు ఇట్లు పలికి నీటితో తడిపిన చేతితో సుగ్రీవుని అందమైన నేత్రములు తుడిచెను. 34

మూ. తతః సలిలమాదాయ విద్యయా పరిజప్య చ, 35
సుగ్రీవనేత్రే ధర్మాత్మా ప్రమమార్జ విభీషణః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ధర్మాత్మా=ధర్మాత్ముడైన, విభీషణః=విభీషణుడు, సలిలమ్=ఉదకమును, ఆదాయ=గ్రహించి, విద్యయా=మంత్రముచేత, పరిజప్య చ= అభిమంత్రించి, సుగ్రీవనేత్రే=సుగ్రీవుని నేత్రములను, ప్రమమార్జ=తుడిచెను.

తా. పిమ్మట ధర్మాత్ముడైన విభీషణుడు నీరు తీసికొని రాక్షసమాయను తెలిసికొనగలిగిన మంత్రముచేత అభిమంత్రించి, సుగ్రీవుని నేత్రములు తుడిచెను.

మూ. విమృజ్య వదనం తస్య కపిరాజస్య ధీమతః, 36
అబ్రవీత్కాలసంప్రాప్తమసంభ్రాన్తమిదం వచః.

ప్ర. అ. ధీమతః=బుద్ధిమంతుడైన, తస్య కపిరాజస్య=ఆ వానరరాజుయొక్క, వదనమ్=ముఖమును, విమృజ్య=తుడిచి, కాలసంప్రాప్తమ్=కాలముచేత వచ్చిన, అసంభ్రాన్తమ్=తొందర లేని, ఇదం వచః=ఈ వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. బుద్ధిమంతుడైన ఆ సుగ్రీవుని ముఖము తుడిచి సమయానుగుణమైన

వచనమును ఎట్టి తొందరపాటూ లేకుండగా ఇట్లు పలికెను. 36

మూ. న కాలః కపిరాజేన్ద్ర వైక్లబ్యమవలమ్బితుమ్, 37
అతిస్నేహోఽపి కాలేఽస్మిన్ మరణాయోపకల్పతే.

ప్ర. అ. కపిరాజేన్ద్ర=వానరరాజా ! వైక్లబ్యమ్=వ్యాకులత్వమును, అవల మ్బితుమ్=అవలంబించుటకు, కాలః=సమయము, న=కాదు. అస్మిన్=ఈ, కాలే= సమయమునందు, అతిస్నేహోఽపి=అతిస్నేహము కూడ, మరణాయ=మరణ మునకు, ఉపకల్పతే=కారణ మగును.

తా. సుగ్రీవుడా ! ఇది దుఃఖించవలసిన సమయము కాదు. ఈ సమయమునందు అతిస్నేహము కూడ మరణమునకు దారి తీయును. 37

మూ. తస్మాదుత్సృజ్య వైక్లబ్యం సర్వకార్యవినాశనమ్, 38
హితం రామపురోగాణాం సైన్యానాముపచిన్తయ.

ప్ర. అ. తస్మాత్=ఆ కారణమువలన, సర్వకార్యవినాశనమ్=సర్వకా ర్యములను నశింపచేయు, వైక్లబ్యమ్=మనోవ్యాకులత్వమును, ఉత్సృజ్య=విడచి, రామపురోగాణామ్=రాముడు ముందు నడచువాడుగా గల, సైన్యానామ్=సైన్య ముల యొక్క, హితమ్=హితమును, ఉపచిన్తయ=ఆలోచించుము.

తా. అందువలన అన్ని కార్యములను భగ్నము చేయు మానసవ్యాకులత్వ మును విడచి రాముడు రక్షకుడుగా గల సైన్యములకు ఇప్పుడు ఏది హితమో ఆలోచించుము. 38

మూ. అథవా రక్ష్యతాం రామో యావత్సంజ్ఞావిపర్యయః, 39
లబ్ధసంజ్ఞౌ హి కాకుత్స్థౌ భయం నౌ వ్యపనేష్యతః.

ప్ర. అ. అథవా=లేదా, యావత్సంజ్ఞావిపర్యయః=తిరిగి సంజ్ఞ వచ్చువరకు, రామః=రాముడు, రక్ష్యతామ్=రక్షింపబడుగాక. లబ్ధసంజ్ఞౌ=పొందబడిన సంజ్ఞ గల, కాకుత్స్థౌ=రామలక్ష్మణులు, నౌ=మనఇద్దరియొక్క, భయమ్=భయమును, వ్యపనేష్యతః హి= తొలగించగలరు కదా.

తా. లేదా తిరిగి సంజ్ఞ పొందేవరకు రాముణ్ణి రక్షించెదము. సంజ్ఞ పొందిన పిమ్మట రామలక్ష్మణులు మనల నిద్దరినీ రక్షించగలరు. 39

మూ. నైతత్కించన రామస్య న చ రామో ముమూర్షతి, 40
న హ్యేనం హాస్యతే లక్ష్మీర్దుర్లభా యా గతాయుషామ్.

ప్ర. అ. ఏతత్=ఇది, రామస్య=రామునకు, కించన=ఏమాత్రమూ,

యా=ఏది, గతాయుషామ్=పోయిన ఆయుర్దాయము గలవారికి, దుర్లభా=దుర్లభమైనదో అట్టి, లక్ష్మీః=శోభ, ఏనమ్=ఈ రాముణ్ణి, న హాస్యతే హి=విడువదు కదా.

తా. ఇది రామునకు ఒక పెద్ద విషయము కాదు. రాముడు మరణించబోడు. ఈతనిని కాంతి విడువదు (విడువలేదు). ఆయుర్దాయము చెల్లినవారికి ఇట్టి కాంతి ఉండదు. 40

మూ. తస్మాదాశ్వాసయాత్మానం బలం చాశ్వాసయ స్వకమ్, 41
యావత్ సైన్యాని సర్వాణి పునః సంస్థాపయామ్యహమ్.

ప్ర. అ. తస్మాత్=ఆ కారణమువలన, ఆత్మానమ్=తనను, ఆశ్వాసయ=ఓదార్చుకొనుము. స్వకమ్=నీ సంబంధమైన, బలమ్=సేనను, ఆశ్వాసయ=ఓదార్చుము. అహమ్=నేను, సర్వాణి=సమస్తమైన, సైన్యాని=సైన్యములను, పునః=మరల, యావత్ సంస్థాపయామి=నిలిపెదను.

తా. అందువలన నీవు నీ మనస్సును కుదుటపరచుకొని నీ సైన్యమును ఓదార్చుము. నేను ఇంతలో సైన్యములను అన్నింటినీ ధైర్యము చెప్పి నిలిపెదను.

మూ. ఏతే హి ఫుల్లనయనాస్త్రాసాదాగతసాధ్వసాః, 42
కర్ణే కర్ణే ప్రకథితా హరయో హరిసత్తమ.

ప్ర. అ. హరిసత్తమ=వానరశ్రేష్ఠుడా ! ఏతే=ఈ, హరయః=వానరులు, ఫుల్లనయనాః=వికసించిన నేత్రములు గలవారై, త్రాసాత్=భయమువలన, ఆగతసాధ్వసాః=పొందబడిన కంగారు గలవారై, కర్ణే కర్ణే=ప్రతిచెవియందు, ప్రకథితాః=చెప్పుకొనుచున్నారు.

తా. వానరశ్రేష్ఠుడా ! ఆ వానరులు కండ్లు పెద్దవిచేసి భయముతో తొందరపడుచు ఒకరి చెవిలో ఒకరు ఏమేమో చెప్పుకొనుచున్నారు. 42

మూ. మాం తు దృష్ట్వా ప్రధావన్తమనీకం సంప్రహర్షితుమ్, 43
త్యజన్తు హరయస్త్రాసం భుక్తపూర్వామివ స్రజమ్.

ప్ర. అ. అనీకమ్=సైన్యమును, సంప్రహర్షితుమ్=ఉత్సాహపరచుటకు, ప్రధావన్తమ్=పరుగెత్తుచున్న, మామ్=నన్ను, దృష్ట్వా=చూచి, హరయః=వానరులు, త్రాసమ్=భయమును, భుక్తపూర్వామ్=పూర్వము అనుభవించబడిన, స్రజమ్ ఇవ=మాలికను వలె, త్యజన్తు=విడచెదరుగాక.

తా. సైన్యమును ఉత్సాహపరచుటకై నేను శీఘ్రముగా ఇటు అటు

భయపడుచున్నారు. వారు అట్టి భయమును, ఉపయోగించిన పుష్పమాలను పరిత్యజించినట్లు పరిత్యజించేటట్లుగా చేయుము. 43

మూ. సమాశ్వాస్య తు సుగ్రీవం రాక్షసేన్ద్రో విభీషణః, 44
విద్రుతం వానరానీకం తత్సమాశ్వాసయత్పునః.

ప్ర. అ. రాక్షసేన్ద్రః=రాక్షసశ్రేష్ఠుడైన, విభీషణః=విభీషణుడు, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, సమాశ్వాస్య=ఓదార్చి, విద్రుతమ్=పారిపోవుచున్న, తత్ వానరానీకమ్=ఆ వానరసైన్యమును, పునః=మరల, సమాశ్వాసయత్=ఓదార్చెను.

తా. రాక్షసశ్రేష్ఠుడైన విభీషణుడు ఈ విధముగా సుగ్రీవునకు ధైర్యము చెప్పి పారిపోవుచున్న ఆ వానరసైన్యమును మరల ఓదార్చెను. 44

మూ. ఇన్ద్రజిత్తు మహామాయః సర్వసైన్యసమావృతః, 45
వివేశ నగరీం లఙ్కాం పితరం చాభ్యుపాగమత్.

ప్ర. అ. మహామాయః=గొప్ప మాయ గల, ఇన్ద్రజిత్తు=ఇంద్రజిత్తు అయితే, సర్వసైన్యసమావృతః=సకలసైన్యముతో కూడినవాడై, లఙ్కాం నగరీమ్=లంకానగరమును, వివేశ=ప్రవేశించెను. పితరమ్=తండ్రిని, అభ్యుపాగమత్ చ=సమీపించెను కూడ.

తా. గొప్ప మాయగల ఇంద్రజిత్తు సమస్తసైన్యముతో లంకానగరములో ప్రవేశించి, తండ్రి దగ్గరకు వెళ్లెను. 45

మూ. తత్ర రావణమాసాద్య అభివాద్య కృతాఞ్జలిః, 46
ఆచచక్షే ప్రియం పిత్రే నిహతౌ రామలక్ష్మణౌ.

ప్ర. అ. తత్ర=అక్కడ, రావణమ్=రావణుని, ఆసాద్య=సమీపించి, అభివాద్య= నమస్కరించి, కృతాఞ్జలిః=చేయుబడిన దోసిలికలవాడై, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, నిహతౌ=చంపబడినారు అని, పిత్రే=తండ్రికి, ప్రియమ్=ప్రియమైన, వచనమును, ఆచచక్షే=చెప్పెను.

తా. అతడు అక్కడ రావణుని సమీపించి, అంజలి ఘటించి నమస్కరించి "రామలక్ష్మణులను చంపివేసితిని" అని ఆతనికి ప్రియమైన వచనమును చెప్పెను. 46

మూ. ఉత్పపాత తతో హృష్టః పుత్రం చ పరిషస్వజే, 47
రావణో రక్షసాం మధ్యే శ్రుత్వా శత్రూ నిపాతితౌ.

ప్ర. అ. రక్షసామ్=రాక్షసులయొక్క, మధ్యే=మధ్యయందు,

శ్రుత్వా=విని, తతః=అటుపమ్మట, హృష్టః=సంతోషించినవాడై, ఉత్పపాత=ఎగిరి లేచెను. పుత్రమ్=పుత్రుణ్ణి, పరిష్వజే చ=కౌగలించుకొనెను కూడ.

తా. రావణుడు శత్రువులు చంపబడినారను వార్తను రాక్షసుల మధ్య విని సంతోషముతో ఎగిరి గంతు వేసి లేచి పుత్రుణ్ణి కౌగలించుకొనెను. 47

మూ. ఉపాఘ్రాయ చ తం మూర్ధ్ని పప్రచ్ఛ ప్రీతమానసః, 48
పృచ్ఛతే చ యథావృత్తం పిత్రే తస్మై న్యవేదయత్,
యథా తౌ శరబన్ధేన విశ్చేష్టౌ విప్రభౌ కృతౌ. 49

ప్ర. అ. ప్రీతమానసః=సంతోషించిన మనస్సు గలవాడై, తమ్=వానిని, మూర్ధ్ని=శిరస్సునందు, ఉపాఘ్రాయ=వాసన చూచి, పప్రచ్ఛ=అడిగెను. పృచ్ఛతే=అడుగుచున్న, పిత్రే=తండ్రికి, తౌ=వారిద్దరూ, శరబన్ధేన=శరబంధనముచేత, విశ్చేష్టౌ=చేష్ట లేనివారుగాను, విప్రభౌ=కాంతి లేనివారు గాను, యథా=ఎట్లు, కృతౌ=చేయబడిరో, అట్లు, యథావృత్తమ్=జరిగినవిధముగా, న్యవేదయత్=తెలిపెను.

తా. ఆతడు సంతోషించిన మనస్సుతో ఇంద్రజిత్తును శిరస్సు మీద వాసన చూచి (ముద్దుపెట్టుకొని) "ఎట్లు చంపితివి ?" అని ప్రశ్నించెను. ఇంద్రజిత్తు ఆ విధముగా ప్రశ్నించుచున్న తండ్రికి తాను ఆ సోదరులం విద్దరినీ శరబంధముచేత ఎట్లు బంధించెనో, ఎట్లు కాంతివిహీనులనుగా చేసెనో ఆ విషయము నంతా జరిగినది జరిగినట్లు చెప్పెను. 48, 49

మూ. సహర్షవేగానుగతాన్తరాత్మా
శ్రుత్వా గిరం తస్య మహారథస్య,
జహౌ జ్వరం దాశరథేః సముత్థం
ప్రహృష్టవాచాభిననన్ద పుత్రమ్. 50

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే షట్చత్వారింశః సర్గః.

ప్ర. అ. మహారథస్య=మహారథుడైన, తస్య=వానియొక్క, గిరమ్=వాక్కును, శ్రుత్వా=విని, హర్షవేగానుగతాన్తరాత్మా=ఆనందవేగముతో కూడిన మనస్సు గల, సః= ఆతడు, దాశరథేః=రామునివలన, సముత్థమ్=కలిగిన, జ్వరమ్=జ్వరమును, జహౌ= విడచెను. ప్రహృష్టవాచా=సంతోషించిన వాక్కుతో, పుత్రమ్=పుత్రుణ్ణి, అభిననన్ద= అభినందించెను.

తా. ఆ రావణుడు మహారథుడైన ఇంద్రజిత్తు మాటలు విని, ఆనందాతిరేకముతో నిండిన మనస్సు గలవాడై, రామునివలన కలిగిన మనస్తాపమును విడచెను. ఆనందముతో కూడిన మాటలతో పుత్రుణ్ణి అభినందించెను. 50

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నలభైఆరవ సర్గ సమాప్తము.

అథసప్తచత్వారింశః సర్గః

[వానరులు రామలక్ష్మణులను రక్షించుచు వారి చుట్టూ నిలచి ఉండుట. రావణుని ఆజ్ఞచేత రాక్షసస్త్రీలు సీతను యుద్ధభూమికి తీసికొనివెళ్లి ఆమెకు రామలక్ష్మణులను చూపుట. వారిని చూచి సీత దుఃఖించుట.]

మూ. తస్మిన్ ప్రవిష్టే లఙ్కాయాం కృతార్థే రావణాత్మజే,
రాఘవం పరివార్యాథ రరక్షుర్వానరర్షభాః. 1

ప్ర. అ. తస్మిన్=ఆ, రావణాత్మజే=ఇంద్రజిత్తు, కృతార్థే=కృతార్థుడై, లఙ్కాయామ్=లంకయందు, ప్రవిష్టే=ప్రవేశించినవాడగుచుండగా, అథ=ఆటు పిమ్మట, వానరర్షభాః=వానరశ్రేష్ఠులు, రాఘవమ్=రాముణ్ణి, పరివార్య=చుట్టి, రరక్షుః= రక్షించిరి.

తా. ఇంద్రజిత్తు తాను చేయదలచిన పని పూర్తిచేసికొని లంకలో ప్రవేశించిన పిమ్మట వానరశ్రేష్ఠులు, రాముని చుట్టూ నిలచి ఆతనిని రక్షించిరి.1

మూ. హనుమానఙ్గదో నీలః సుషేణః కుముదో నలః,
గజో గవాక్షః పనసః సానుప్రస్థో మహాహరిః. 2
జామ్బవానృషభః సున్దో రమ్భః శతబలిః పృథుః,
వ్యూఢానీకాశ్చ యత్తాశ్చ ద్రుమానాదాయ సర్వతః. 3
వీక్షమాణా దిశః సర్వాస్తిర్యగూర్ధ్వం చ వానరాః,
తృణేష్వపి చ చేష్టత్సు రాక్షసా ఇతి మేనిరే. 4

ప్ర. అ. హనుమాన్=హనుమంతుడు, అఙ్గదః=అంగదుడు, నీలః=నీలుడు, సుషేణః=సుషేణుడు, కుముదః=కుముదుడు, నలః=నలుడు, గజః=గజుడు, గవాక్షః=గవాక్షుడు, పనసః=పనసుడు, మహాహరిః=గొప్ప వానరుడైన, సానుప్రస్థః= సానుప్రస్థుడు, జామ్బవాన్=జాంబవంతుడు, ఋషభః=ఋషభుడు, సున్దః=సుందుడు, రమ్భః=రంభుడు, శతబలిః=శతబలి, పృథుః=పృథువు, వానరాః=ఈ వానరులు, సర్వతః=అన్ని వైపులా, వ్యూఢానీకాః=నిలుపబడిన సేనలు గలవారై, యత్తాశ్చ=సన్నద్ధులై, ద్రుమాన్=వృక్షములను, ఆదాయ=గ్రహించి, సర్వాః=సమస్తమైన, దిశః= దిక్కులను, తిర్యక్=అడ్డముగాను, ఊర్ధ్వం చ=పైకి, వీక్షమాణాః=చూచుచున్న వారై, తృణేష్వపి=గడ్డిపరకలు కూడ, చేష్టత్సు=కదలగా, రాక్షసాః ఇతి=రాక్షసులు అని, మేనిరే= తలచిరి.

తా. హనుమంతుడు, అంగదుడు, నీల - సుషేణులు, కుముదుడు, నలుడు, గజ - గవాక్షులు, పనసుడు, సానుప్రస్థుడు, జాంబవంతుడు,

ఋషభ-సుందులు, రంభ - శతబలి - పృథులు - ఈ వానరు లందరు వృక్షములు ధరించి, అన్ని వైపుల సేనలు నిలిపి, యుద్ధసన్నద్ధులై నిలచిరి. అన్ని దిక్కులు, అడ్డముగాను, పైకి చూచుచు గడ్డిపరక కదలినను రాక్షసు లవి అనుకొనుచుండిరి. 2 - 4

మూ. రావణశ్చాపి సంహృష్టో విసృజ్యేన్ద్రజితం సుతమ్,
ఆజుహావ తతః సీతారక్షణీ రాక్షసీస్తదా. 5

ప్ర. అ. రావణశ్చాపి=రావణుడు కూడ, సంహృష్టః=సంతోషించిన వాడై, సుతమ్= కుమారుడైన, ఇన్ద్రజితమ్=ఇంద్రజిత్తును, విసృజ్య=పంపివేసి, తతః=అటుపిమ్మట, సీతారక్షణీః=సీతను రక్షించుచున్న, రాక్షసీః=రాక్షసస్త్రీలను, తదా=అప్పుడు, ఆజుహావ= పిలచెను.

తా. రావణుడు సంతోషించి, కుమారుడైన ఇంద్రజిత్తును పంపివేసి, పిమ్మట సీతను రక్షించుచున్న రాక్షసస్త్రీలను పిలిపించెను. 5

మూ. రాక్షస్యస్త్రిజటా చాపి శాసనాత్తముపస్థితాః,
తా ఉవాచ తతో హృష్టో రాక్షసీ రాక్షసాధిపః. 6

ప్ర. అ. రాక్షస్యః=రాక్షసస్త్రీలు, త్రిజటా చాపి=త్రిజట, శాసనాత్=ఆజ్ఞ వలన, తమ్=ఆ రావణుని, ఉపస్థితాః=సమీపించిరి. తతః=అటుపిమ్మట, హృష్టః= సంతోషించిన, రాక్షసాధిపః=రావణుడు, తాః రాక్షసీః=ఆ రాక్షసస్త్రీలను గూర్చి, ఉవాచ= పలికెను.

తా. ఆ రావణుని ఆజ్ఞ ప్రకారము రాక్షసస్త్రీలు, త్రిజట అతనిదగ్గరకు వచ్చిరి. పిమ్మట సంతోషించిన రావణుడు ఆ రాక్షసస్త్రీలతో ఇట్లు పలికెను. 6

మూ. హతావిన్ద్రజితాఖ్యాత వైదేహ్యా రామలక్ష్మణౌ,
పుష్పకం తత్సమారోప్య దర్శయధ్వం రణే హతౌ. 7

ప్ర. అ. రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను, ఇన్ద్రితా=ఇంద్రజిత్తుచేత, హతౌ= చంపబడినవారినిగా, వైదేహ్యాః=సీతకు, ఆఖ్యాత=చెప్పుడు. తత్=ఆ, పుష్ప కమ్= పుష్పకమును, సమారోప్య=ఎక్కించి, రణే=యుద్ధమునందు, హతౌ=చంప బడిన ఆ రామలక్ష్మణులను, దర్శయధ్వమ్=చూపుడు.

తా. ఇంద్రజిత్తుచేత రామలక్ష్మణులు చంపబడి రని సీతకు చెప్పుడు. ఆమెను పుష్పకము నెక్కించి తీసుకొనివెళ్లి యుద్ధములో చంపబడిన రామలక్ష్మణులను చూపుడు. 7

మూ. యదాశ్రయాదవష్టబ్ధా నేయం మాముపతిష్ఠతే,
సోఽస్యా భర్తా సహ భ్రాత్రా నిహతో రణమూర్ధని. 8

ప్ర. అ. ఇయమ్=ఈమె, యదాశ్రయాత్=ఎవని ఆశ్రయమువలన, అవష్టబ్ధా= గర్వితురాలై, మామ్=నన్ను, న ఉపతిష్ఠతే=చేరుటలేదో, సః=ఆ, అస్యాః భర్తా= ఈమె భర్త, రణమూర్ధని=యుద్ధాగ్రమునందు, భ్రాత్రా సహ=సోదరునితో కూడ, నిహతః=చంపబడినాడు.

తా. ఈమె ఎవని ఆశ్రయము చూచుకొని గర్వితురాలై నన్ను చేరుటలేదో అట్టి ఈమె భర్త ఆతని సోదరుడూ కూడ యుద్ధరంగమునందు చంపబడినారు.

మూ. నిర్విశఙ్కా నిరుద్విగ్నా నిరపేక్షా చ మైథిలీ,
మాముపస్థాస్యతే సీతా సర్వాభరణభూషితా. 9

ప్ర. అ. మైథిలీ=మిథిలారాజకుమారియైన, సీతా=సీత, నిర్విశఙ్కా=రాముని శంకలేనిదై, నిరుద్విగ్నా=భయపడనిదై, నిరపేక్షా=రామునిమీద ఆశ లేనిదై, సర్వాభరణభూషితా=సమస్తములైన అలంకారములచేత అలంకరించబడినదై, మామ్=నన్ను, ఉపస్థాస్యతే=చేరగలదు.

తా. మిథిలారాజకుమారియైన సీత సకలాలంకారములు అలంకరించుకొని రాముడు వచ్చు ననే శంక గాని, భయము గాని, ఆశ గాని లేనిదై నన్ను చేరగలదు. 9

మూ. అద్య కాలవశం ప్రాప్తం రణే రామం సలక్ష్మణమ్,
అవేక్ష్య వినివృత్తా సా చాన్యాం గతిమపశ్యతీ. 10
అనపేక్షా విశాలాక్షీ మాముపస్థాస్యతే స్వయమ్.

ప్ర. అ. విశాలాక్షీ=విశాలమైన నేత్రములు గల, సా=ఆమె, అద్య=ఇప్పుడు, రణే=యుద్ధమునందు, సలక్ష్మణమ్=లక్ష్మణునితో కూడిన, రామమ్=రాముణ్ణి, కాలవశమ్=కాలవశమును, గతమ్=పొందినవారినిగా, అవేక్ష్య=చూచి, వినివృత్తా= తిరిగి వచ్చినదై, అన్యామ్=మరియొక, గతిమ్=గతిని, అపశ్యతీ=చూడనిదై, అనపేక్షా= రామాపేక్ష లేనిదై, స్వయమ్=స్వయముగా, మామ్=నన్ను, ఉపస్థాస్యతే=చేరగలదు.

తా. విశాలాక్షియైన ఆ సీత ఈనాడు యుద్ధములో మరణించిన రామలక్ష్మణులను చూచి తిరిగి వచ్చి, మరొక గతి ఏదీ లేకపోవుటచే రాముణ్ణి ఆపేక్షించక స్వయముగా నాదగ్గరకు రాగలదు. 10

మూ. తస్య తద్వచనం శ్రుత్వా రావణస్య దురాత్మనః. 11
రాక్షస్యస్తాస్తథేత్యుక్త్వా జగ్ముర్యత్ర పుష్పకమ్.

ప్ర. అ. తాః రాక్షస్యః=ఆ రాక్షసస్త్రీలు, దురాత్మనః=దురాత్ముడైన

తస్య రావణస్య=రావణునియొక్క, తత్ వచనమ్=ఆ వచనమును, శ్రుత్వా=విని, తథా ఇతి=అట్లే అని, ఉక్త్వా=పలికి, పుష్పకమ్=పుష్పకము, యత్ర=ఎక్కడ ఉన్నదో అక్కడికి, జగ్ముః వై= వెళ్ళిరి.

తా. ఆ రాక్షసస్త్రీలు దురాత్ముడైన ఆ రావణుని మాటలు విని, "అట్లే చేసెదము" అని పలికి పుష్పకవిమాన మున్న చోటికి వెళ్లిరి. 11

మూ. తతః పుష్పకమాదాయ రాక్షస్యో రావణాజ్ఞయా, 12
అశోకవనికాస్థాం తాం మైథిలీం సముపానయన్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాక్షస్యః=రాక్షసస్త్రీలు, రావణాజ్ఞయా=రావణుని ఆజ్ఞచేత, పుష్పకమ్=పుష్పకమును, ఆదాయ=తీసికొనివచ్చి, అశోకవనికాసంస్థామ్= అశోకవనములో ఉన్న, తామ్=ఆ, మైథిలీమ్=సీతను, సముపానయన్=పొందించిరి.

తా. పిమ్మట, ఆ రాక్షసస్త్రీలు రావణాజ్ఞచే పుష్పకవిమానమును అశోకవనములో ఉన్న సీతదగ్గరకు తీసికొనివెళ్లిరి. 12

మూ. తామాదాయ తు రాక్షస్యో భర్తృశోకపరాజితామ్. 13
సీతామారోపయామాసుర్విమానం పుష్పకం తదా.

ప్ర. అ. తదా=అప్పుడు, రాక్షస్యః=రాక్షసస్త్రీలు, భర్తృశోకపరాజితామ్=భర్తను గూర్చిన శోకముచేత పీడింపబడిన, తాం సీతామ్=ఆ సీతను, ఆదాయ=తీసికొని, పుష్పకం విమానమ్=పుష్పకవిమానమును, ఆరోపయామాసుః=ఎక్కించిరి.

తా. పిమ్మట ఆ రాక్షసస్త్రీలు భర్తను గూర్చిన శోకముచే పీడించబడిన ఆ సీతను తీసికొనివచ్చి ఆ పుష్పకవిమానము మీద ఎక్కించిరి. 13

మూ. తతః పుష్పకమారోప్య సీతాం త్రిజటయా సహ, 14
జగ్ముర్దర్శయితుం తస్యై రాక్షస్యో రామలక్ష్మణౌ.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాక్షస్యః=రాక్షసస్త్రీలు, త్రిజటయా సహ=త్రిజటతో కూడ, సీతామ్=సీతను, పుష్పకమ్=పుష్పకమును, ఆరోప్య=ఎక్కించి, తస్యై= ఆమెకు, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను, దర్శయితుమ్=చూపుటకు, జగ్ముః=వెళ్లిరి.

తా. పిమ్మట ఆ రాక్షసస్త్రీలు త్రిజటతో కూడ సీతను పుష్పకము

మూ. రావణోఽకారయల్లఙ్కాం పతాకాధ్వజమాలినీమ్, 15
ప్రాఘోషయత హృష్టశ్చ లఙ్కాయాం రాక్షసేశ్వరః,
రాఘవో లక్ష్మణశ్చైవ హతావిన్ద్రజితా రణే. 16

ప్ర. అ. రాక్షసేశ్వరః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, హృష్టః=సంతోషించినవాడై, లఙ్కామ్=లంకను, పతాకాధ్వజమాలినీమ్=పతాకలయొక్క ధ్వజముల యొక్క పంక్తులు గలదానినిగా, కారయామాస=చేయించెను. రాఘవః=రాముడు, లక్ష్మణశ్చైవ=లక్ష్మణుడు, ఇన్ద్రజితా=ఇంద్రజిత్తుచేత, రణే=యుద్ధమునందు, హతౌ=చంపబడినారు అని, ప్రాఘోషయత=చాటించెను.

తా. రాక్షసరాజైన రావణుడు సంతోషముతో లంకాపట్టణమును పతాకలతోను, ధ్వజములతోను అలంకరింపచేసి "యుద్ధములో ఇంద్రజిత్తు రామలక్ష్మణులను చంపివేసినాడు" అని చాటింపు వేయించెను. 16

మూ. విమానేనాపి గత్వా తు సీతా త్రిజటయా సహ,
దదర్శ వానరాణాం తు సర్వం సైన్యం నిపాతితమ్. 17

ప్ర. అ. సీతా=సీత, త్రిజటయా సహ=త్రిజటతో కూడ, విమానేన=విమానముచేత, గత్వా=వెళ్లి, నిపాతితమ్=పడగొట్టబడిన, సర్వమ్=సమస్తమైన, వానరాణాం సైన్యమ్= వానరుల సైన్యమును, దదర్శ=చూచెను.

తా. సీత త్రిజటతో కూడ విమానము ఎక్కి వెళ్లి అక్కడ చంపి పడవేయబడిన వానరసైన్యము నంతను చూచెను. 17

మూ. ప్రహృష్టమనసశ్చాపి దదర్శ పిశితాశనాన్,
వానరాంశ్చాతిదుఃఖార్తాన్రామలక్ష్మణపార్శ్వతః. 18

ప్ర. అ. ప్రహృష్టమనసః=సంతోషించిన మనస్సులు గల, పిశితాశనాన్=రాక్షసులను, రామలక్ష్మణ పార్శ్వతః=రామలక్ష్మణుల ప్రక్కన, అతిదుఃఖార్తాన్=మిక్కిలి దుఃఖపీడితులైన, వానరాంశ్చ=వానరులను, దదర్శ=చూచెను.

తా. సీత అక్కడ చాల సంతోషముతో ఉన్న రాక్షసులను, రాముని ప్రక్క చాల దుఃఖముతో బాధపడుచున్న వానరులను చూచెను. 18

మూ. తతః సీతా దదర్శోభౌ శయానౌ శరతల్పగౌ,
లక్ష్మణం చైవ రామం చ విసంజ్ఞౌ శరపీడితౌ. 19
విధ్వస్తకవచౌ వీరౌ విప్రవిద్ధశరాసనౌ,
సాయకైశ్ఛిన్నసర్వాఙ్గౌ శరస్తమ్భమయౌ క్షితౌ. 20

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సీతా=సీత, శయానౌ=శయనించి ఉన్నవారుగా. శరతల్పగౌ=శరతల్పమునందు ఉన్నవారూ, విసంజ్ఞౌ=సంజ్ఞ లేనివారూ, శరపీడితౌ=బాణములచేత పీడించబడినవారూ, విధ్వస్తకవచౌ=విరిగిపోయిన కవచములు గలవారూ, వీరౌ=వీరులూ, విప్రవిద్ధశరాసనౌ=దూరముగా విసిరివేయబడిన ధనస్సులు గలవారూ, సాయకైః=బాణములచేత, భిన్నసర్వాఙ్గౌ=భేదించబడిన సకలశరీరము కలవారూ, క్షితౌ=నేలమీద, శరస్తమ్బమయౌ= బాణము లనే గడ్డి (స్తంబతృణము)తో వ్యాప్తమైనవారు, ఉభౌ=ఇద్దరినీ, లక్ష్మణం చైవ=లక్ష్మణుని, రామం చ=రాముణ్ణి, దదర్శ=చూచెను.

తా. పిమ్మట సీత బాణములచేత పీడింపబడి శరతల్పముమీద సంజ్ఞ లేకుండా శయనించి ఉన్న రామలక్ష్మణులను ఇద్దరినీ చూచెను. ఆ వీరుల కవచములు విరిగిపోయెను. వారి ధనస్సులు దూరముగా పడి యుండెను. వారి శరీరములు పూర్తిగా బాణములచేత భేదింపబడి ఉండెను. నేలమీద బాణము లనే గడ్డితో నిండి ఉండిరి. 19, 20

మూ. తౌ దృష్ట్వా భ్రాతరౌ తత్ర ప్రవీరౌ పురుషర్షభౌ,
శయానౌ పుణ్డరీకాక్షౌ కుమారావివ పావకీ. 21
శరతల్పగతౌ వీరౌ తథాభూతౌ నరర్షభౌ,
దుఃఖార్తా కరుణం సీతా సుభృశం విలలాప హ. 22

ప్ర. అ. ప్రవీరౌ=ఉత్తమవీరులు, పురుషర్షభౌ=పురుషశ్రేష్ఠులు, పుణ్డరీకాక్షౌ= పద్మములవంటి నేత్రములు గలవారు, పావకీ=అగ్నిపుత్రులైన, వీరౌ=వీరులైన, కుమారావివ= స్కందవిశాఖుల వలె ఉన్నవారు, శరతల్పగతౌ=శరతల్పమునందున్న వారు, తత్ర=అక్కడ, శయానౌ=శయనించినవారు, తథాభూతౌ=ఆ విధముగా ఉన్నవారు, నరర్షభౌ=మానవులలో శ్రేష్ఠులు అయిన, తౌ భ్రాతరౌ=ఆ సోదరులను, దృష్ట్వా=చూచి, సీతా=సీత, దుఃఖార్తా=దుఃఖపీడితురాలై, కరుణమ్=దీనముగా, సుభృశమ్=అత్యధికముగా, విలలాప హ=విలపించెను.

తా. మహావీరులు, పురుషశ్రేష్ఠులు, శరతల్పముమీద శయనించి ఉన్నవారు, అగ్నిపుత్రులైన, వీరులైన, స్కందవిశాఖుల వలె ఉన్నవారు, పద్మములవంటి నేత్రములు గలవారు అయిన ఆ సోదరులు అట్టి స్థితిలో ఉండుట చూచి సీత దుఃఖపీడితురాలై దీనముగా మిక్కిలి విలపించెను. 21, 22

మూ. భర్తారమనవద్యాఙ్గీ లక్ష్మణం చాసితేక్షణా,
ప్రేక్ష్య పాంసుషు చేష్టన్తౌ రురోద జనకాత్మజా. 23

క్షణా=నల్లని నేత్రములు గల, జనకాత్మజా=సీత, పాంసుషు=పరాగములయందు, చేష్టన్తీ=దొరలుచున్న, (పడియున్న), భర్తారమ్=భర్తను, లక్ష్మణం చ=లక్ష్మణుణ్ణి, ప్రేక్ష్య=చూచి, రురోద=ఏడ్చెను.

తా. దోషములు లేని అవయములు గలది, నల్లని నేత్రములు కలది అయిన సీత, పరాగములో పడి పున్న భర్తను, లక్ష్మణునీ చూచి ఏడ్చెను.23

మూ. సబాష్పశోకాభిహతా సమీక్ష్య
తౌ భ్రాతరౌ దేవసుతప్రభావౌ,
వితర్కయన్తీ నిధనం తయోః సా
దుఃఖాన్వితా వాక్యమిదం జగాద. 24

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే సప్తచత్వారింశః సర్గః.

ప్ర. అ. సబాష్పశోకాభిహతా=కన్నీటితో కూడినది శోకముచేత పీడింపబడినదీ అయిన, సా=ఆ సీత, దేవసుతప్రభావౌ=దేవపుత్రుల వంటి ప్రభావము గల, తౌ భ్రాతరౌ=ఆ సోదరులను, సమీక్ష్య= చూచి, తయోః=వారియొక్క, నిధనమ్=మరణమును, వితర్కయన్తీ=ఊహించుచున్నదై, దుఃఖాన్వితా=దుఃఖముతో కూడినదై, ఇదమ్=ఈ, వాక్యమ్=వాక్యమును, జగాద= పలికెను.

తా. దేవతాపుత్రులవంటి ప్రభావము గల ఆ సోదరులను చూడగానే సీత కన్నీరు కార్చుచు, శోకపీడితురాలై, వారు మరణించినారని తలచి దుఃఖముతో ఇట్లు పలికెను. 24

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో నలుబదిఏడవ సర్గ సమాప్తము.

అథ అష్టచత్వారింశః సర్గః

[సీత విలపించుట. త్రిజట ఆమెను ఓదార్చుచు రామలక్ష్మణులు జీవించియే ఉన్నా రని ఆమెకు నమ్మకము కలిగించి తిరిగి లంకలోనికి తీసికొనిపోవుట.]

మూ. భర్తారం విహతం దృష్ట్వా లక్ష్మణం చ మహాబలమ్,
విలలాప భృశం సీతా కరుణం శోకకర్శితా. 1

ప్ర. అ. సీతా=సీత, విహతమ్=చంపబడిన, భర్తారమ్=భర్తను, మహాబలమ్= గొప్ప బలము గల, లక్ష్మణం చ=లక్ష్మణునీ, దృష్ట్వా=చూచి, భృశమ్=మిక్కిలి, శోకకర్శితా=శోకముచేత కృశింపచేయబడినదై, కరుణమ్=దీనముగా, విలలాప=విలపించెను.

తా. సీత చంపబడిన భర్తను, మహాబలుడైన లక్ష్మణునీ చూచి మిక్కిలి శోకముచేత కృశించినదై దీనముగా ఏడ్చెను. 1

మూ. ఊచుర్లాక్షణికా యే మాం పుత్రిణ్యవిధవేతి చ,
తేఽద్య సర్వే హతే రామే జ్ఞానినోఽనృతవాదినః. 2

ప్ర. అ. యే=ఏ, లాక్షణికాః=సాముద్రికలక్షణములు తెలిసినవారు, మామ్=నన్ను, పుత్రిణీ=పుత్రవంతురాలు అనీ, అవిధవేతి చ=వైధవ్యము లేనిది అనీ, ఊచుః=చెప్పిరో, తే=ఆ, జ్ఞానినః=జ్ఞానవంతులు, అద్య=ఇప్పుడు, రామే=రాముడు, హతే=చంబడినవా డగుచుండగా, అనృతవాదినః=అసత్యము పలికినవారు.

తా. నన్ను చూచి పూర్వము సాముద్రికశాస్త్రజ్ఞులు ఈమె పుత్రవంతురాలు అగు వనీ, వైధవ్యము లేనిదనీ చెప్పి ఉన్నారు. కాని ఇప్పుడు రాముడు మరణించుటచే ఆ పండితులందరు అసత్యము చెప్పినట్లయినది. 2

మూ. యజ్వనో మహిషీం యే మామూచుః పత్నీం చ సత్త్రిణః,
తేఽద్య సర్వే హతే రామే జ్ఞానినోఽనృతవాదినః. 3

ప్ర. అ. యే=ఎవరు, మామ్=నన్ను, యజ్వనః=యాగముచేయువాని, మహిషీమ్=పట్టమహిషినిగాను, సత్త్రిణః=యాగములుచేసినవానియొక్క, పత్నీమ్= పత్నినిగాను, ఊచుః=చెప్పిరో, సర్వే=సమస్తమైన, తే జ్ఞానినః=ఆ పండితులు, అద్య=ఇప్పుడు, రామే=రాముడు, హతే=చంపబడినవాడగుచుండగా, అనృతవాదినః= అసత్యము పలికినవా రైనారు.

తా. పూర్వము ఏ పండితు లందరూ నన్ను గూర్చి ఈమె యజ్ఞములు చేసినవాని పట్టమహిషి అగుననీ, యాగములు చేసినవాని ధర్మపత్ని అగుననీ చెప్పినారో వారు ఇప్పుడు రాముడు మరణించుటచే అసత్యము చెప్పిన ట్లయినది.

మూ. వీరపార్థివపత్నీనాం యే విదుర్భర్తృపూజితామ్,
తేఽద్య సర్వే హతే రామే జ్ఞానినోఽనృతవాదినః. 4

ప్ర. అ. వీరపార్థివపత్నీనామ్=వీరులైన రాజభార్యలలో భర్తృపూజితామ్=భర్తచేత గౌరవింపబడినదానినిగా, యే=ఎవరు, విదుః=తెలిసికొనినారో (చెప్పినారో), తే=ఆ, సర్వే=సమస్తమైన, జ్ఞానినః=పండితులు, అద్య=ఇప్పుడు, రామే=రాముదు, హతే=చంపబడినవాడగుచుండగా, అనృతవాదినః=అసత్యము పలికినవారు.

తా. వీరులైన రాజుల భార్య లందరిలోను నేను భర్త గౌరవమునకు పాత్రురాల నగుదు నని చెప్పిన పండితులు, ఇప్పుడు రాముడు మరణించుటచేత, అసత్యము పలికినవా రైనారు. 4

మూ. ఊచుః సంశ్రవణే యే మాం ద్విజాః కార్తాన్తికాః శుభామ్,
తేఽద్య సర్వే హతే రామే జ్ఞానినోఽనృతవాదినః. 5

ప్ర. అ. కార్తాన్తికాః=దైవజ్ఞులైన, యే=ఏ, ద్విజాః=బ్రాహ్మణులు, సంశ్రవణే=నాకు వినబడు దూరములో, మామ్=నన్ను, శుభామ్=సౌభాగ్యవతినిగా, ఊచుః=పలికిరో, తే=ఆ, సర్వే=అందరు, జ్ఞానినః=పండితులు, అద్య= ఇప్పుడు, రామే=రాముడు, హతే=చంపబడినవాడగుచుండగా, అనృతవాదినః=అసత్యము పలికినవా రైనారు.

తా. దైవజ్ఞులైన ఏ ద్విజులు, నేను వినుచుండగా, "ఈమె సౌభాగ్యవతి అగును" అని చెప్పినారో ఆ పండితులందరూ ఇప్పుడు రాముడు చనిపోవుటచేత అసత్యము పలికిన ట్లయినది. 5

మూ. ఇమాని ఖలు పద్మాని పాదయోర్యైః కులస్త్రియః,
అధిరాజ్యేఽభిషచ్యన్తే నరేన్ద్రైః పతిభిః సహ. 6

ప్ర. అ. పాదయోః=నా పాదములయందు, ఇమాని=ఇవి, పద్మాని ఖలు=అట్టి పద్మములుకదా, యైః=వేటిచేత, కులస్త్రియః=కులస్త్రీలు, నరేన్ద్రైః=రాజులైన, పతిభిః సహ=భర్తలతోకూడ, అధిరాజ్యే=చక్రవర్తిత్వమునందు, అభిషిచ్యన్తే=అభిషేకింపబడుదురో

కూడ చక్రవర్తిత్వమునందు అభిషేకింపబడుదురు కదా? 6

మూ. వైధవ్యం యాన్తి యైర్నార్యోఽలక్షణైర్భాగ్యదుర్లభాః,
నాత్మనస్తాని పశ్యామి పశ్యన్తీ హతలక్షణా. 7

ప్ర. అ. హతలక్షణా=వ్యర్థమైన లక్షణములు గల నేను, పశ్యన్తీ=పరీక్షించి చూచుచున్నదాననై, భాగ్యదుర్లభాః=దుర్లభమైన భాగ్యము గల, నార్యః=స్త్రీలు, యైః=ఏ, అలక్షణైః= చెడ్డ లక్షణములచేత, వైధవ్యమ్=వైధవ్యమును, యాన్తి=పొందుదురో, తాని=అట్టి అవలక్షణములను, ఆత్మనః=నాకు, న పశ్యామి=చూడను.

తా. నాయందున్న మంచి లక్షణము లన్నీ వ్యర్థమై పోయినవి. ఏ అవలక్షణములున్న స్త్రీలు దౌర్భాగ్యవతులై వైధవ్యమును పొందుదురో అట్టి అవలక్షణములేవీ వెదకి చూచినను నాయందు కనబడుట లేదు. 7

మూ. సత్యనామాని పద్మాని స్త్రీణాముక్తాని లక్షణైః,
తాన్యద్య నిహతే రామే వితథాని భవన్తి మే. 8

ప్ర. అ. లక్షణైః=ధ్వజాదులైన ఇతరలక్షణములతో, పద్మాని=ఏ పద్మములు, స్త్రీణామ్= స్త్రీలకు, సత్యనామాని=సత్యమైన శుభనామములు కలవిగా, ఉక్తాని=చెప్పబడినవో, మే= నాయొక్క, తాని=అవి, అద్య=ఇప్పుడు, రామే=రాముడు, నిహతే=చంపబడినవా డగుచుండగా, వితథాని=వ్యర్థములు, భవన్తి=అగుచున్నవి.

తా. స్త్రీల కున్న ఏ ధ్వజములు పద్మములు మొదలైన లక్షణములు తప్పక మంచి ఫలము నిచ్చునవిగా చెప్పబడినవో నా శరీరమునందు ఉన్న ఆ లక్షణము లన్నీ, ఇప్పుడు రాముడు మరణించుటచే వ్యర్థము లైపోయినవి. 8

మూ. కేశాః సూక్ష్మాః సమా నీలా భ్రువౌ చాసంహతే మమ,
వృత్తే చారోమకే జఙ్ఘే దన్తాశ్చావిరళా మమ. 9

ప్ర. అ. మమ=నాయొక్క, కేశాః=కేశములు, సూక్ష్మాః=సన్ననివి, నీలాః=నల్లనివి, సమాః=సమమైనవి. భ్రువౌ చ=కనుబొమ్మలుకూడ, అసంహతే=కలవనివి. మమ=నాయొక్క, జఙ్ఘే=పిక్కలు, వృత్తే=వర్తులాకారమైనవి, అరోమకే=రోమములు లేనివి, దన్తాశ్చ=దంతములు కూడ, అవిరళాః=ఎడము లేనివి.

తా. నా కేశములు (జుట్టు) సన్నగా సమముగా నల్లగా ఉన్నవి. కనుబొమ్మలు కలవకుండా ఉన్నవి. పిక్కలు గుండ్రముగా రోమములు లేనివై

మూ. శజ్ఖే నేత్రే కరౌ పాదౌ గుల్ఫావూరూ సమౌ చితౌ,
అనువృత్తనఖాఃస్నిగ్ధాః సమాశ్చాఙ్గులయో మమ. 10

ప్ర. అ. మమ=నాయొక్క, శజ్ఖే=నేత్రముల పక్క నున్న లలాటపార్శ్వ భాగములు, నేత్రే=నేత్రములు, కరౌ=చేతులు, పాదౌ=పాదములు, గుల్ఫౌ=చీల మండలు, ఊరూ=తొడలు, సమౌ=సమముగా నున్నవి. చితౌ=పుష్టిగా ఉన్నవి. అఙ్గులయః= వ్రేళ్లు, అనువృత్తనఖాః=గుండ్రని గోళ్లు గలవి (చివర వెడల్పుగా క్రమముగా కొంచెము సన్నపడుచు ఉన్న గోళ్లు గలవి); స్నిగ్ధాః=మెరుపుగలవి, సమాశ్చ=సమములు (ఉండవలసిన పొడవుగలవి).

తా. నా శంఖములు, నేత్రములు, చేతులు, పాదములు, మణవలు, తొడలు సమములై పుష్టిగా ఉన్నవి. నా వ్రేళ్లు అనువృత్తములైన గోళ్లతో నున్నగా సమముగా ఉన్నవి. 10

మూ. స్తనౌ చావిరళౌ పీనౌ మామకౌ మగ్నచూచుకౌ,
మగ్నా చోత్సేధినీ నాభిః పార్శ్వోరస్కం చ మే చితమ్. 11

ప్ర. అ. మామకౌ=నా సంబంధమైన, స్తనౌ=స్తనములు, అవిరళౌ=దగ్గరగా ఉన్నవి, పీనౌ=బలిసినవి. మగ్నచూచుకౌ=అణగిన చివరి భాగములు గలవి. ఉత్సేధినీ=ఉన్నతప్రదేశము గల, నాభిః=నాభి, మగ్నా=లోతైనది. మే=నాయొక్క, పార్శ్వోరస్కం చ= పార్శ్వములు వక్షఃస్థలమూ గూడ, చితమ్=పుష్టిగా ఉన్నది.

తా. నా స్తనములు బలిసి దగ్గరగా ఉన్నవి. వీటి అగ్రభాగములు లోనికి అణగి ఉన్నవి. ఉన్నతప్రదేశము గల నాభి లోతుగా ఉన్నది. నా పార్శ్వభాగములు, వక్షఃస్థలమూ గూడ పుష్టిగా ఉన్నవి. 11

మూ. మమ వర్ణో మణినిభో మృదూన్యఙ్గరుహాణి చ,
ప్రతిష్ఠితాం ద్వాదశభిర్మామూచుః శుభలక్షణామ్. 12

ప్ర. అ. మమ=నాయొక్క, వర్ణః=రంగు, మణినిభః=మణితో సమానమైనది. అఙ్గరుహాణి చ=రోమములు కూడ, మృదూని=మృదువైనవి. ద్వాదశభిః=పన్నెండింటిచేత, ప్రతిష్ఠితామ్=నేలమీద నిలచుదాననైన (నేలమీద నిలబడినప్పుడు పాదాల పదివ్రేళ్లు, అరికాళ్లు నేలపై తగులునది) మామ్=నన్ను, శుభలక్షణామ్=శుభమైన లక్షణములు కలదానినిగా, ఊచుః=చెప్పిరి.

తా. నా శరీరవర్ణము మాణిక్యవర్ణము వంటిది. రోమములు మెత్తనివి. నేలమీద నిలచునపుడు పదివ్రేళ్లు అరికాళ్లు ఆన్చి నిలబడు నేను శుభలక్షణములు

మూ. సమగ్రయవమచ్ఛిద్రపాణిపాదం చ వర్ణవత్,
మన్దస్మితేత్యేవ చ మాం కన్యాలాక్షణికా విదుః. 13

ప్ర. అ. పాణిపాదం చ=చేతులు పాదములు, సమగ్రయవమ్=పూర్తిగా ఉన్న యవల గుర్తులు కలవి, అచ్ఛిద్రమ్=వ్రేళ్లు దగ్గరగా చేర్చినపుడు రంధ్రములు లేనివి, వర్ణవత్=మంచి రంగు గలవి, మన్దస్మితా=మందమైన నవ్వుగలది, ఇతి=అని, మామ్=నన్నుగూర్చి, కన్యాలాక్షణికాః=కన్యయొక్క లక్షణములు తెలిసినవారు, విదుః=ఎరిగిరి (చెప్పిరి).

తా. నా చేతుల వ్రేళ్లమీద పాదాల వ్రేళ్లమీద ఉన్న యవలు (యవల ఆకారములో ఉండు గుర్తులు) పూర్తిగా ఉన్నవి. వ్రేళ్లు దగ్గర చేర్చినప్పుడు రంధ్రములు లేవు. చేతులు పాదములు కూడ మంచి వర్ణము గలవి. నేను చిరునవ్వు గలదానను అని కన్యాలక్షణము తెరిగిన పండితులు చెప్పిరి. 13

మూ. అధిరాజ్యేఽభిషేకో మే బ్రాహ్మణైః పతినా సహ,
కృతాన్తకుశలైరుక్తం తత్సర్వం వితథీకృతమ్. 14

ప్ర. అ. పతినా సహ=భర్తతో కూడ, మే=నాకు, అధిరాజ్యాభిషేకః=ఆధిరాజ్యమునందు అభిషేకము జరుగును అని, కృతాన్తకుశలైః=దైవజ్ఞులైన, బ్రాహ్మణైః= బ్రాహ్మణులచేత, ఉక్తమ్=చెప్పబడిన, తత్ సర్వమ్=అది అంతా, వితథీకృతమ్=వ్యర్థము చేయబడినది.

తా. నేను భర్తతో కలిసి చక్రవర్తిత్వమునందు అభిషిక్తురాలను కాగలను అని దైవజ్ఞులైన బ్రాహ్మణులు చెప్పిన దంతా వ్యర్థమై పోయినది. 14

మూ. శోధయిత్వా జనస్థానం ప్రవృత్తిముపలభ్య చ,
తీర్త్వా సాగరమక్షోభ్యం భ్రాతరౌ గోష్పదే హతౌ. 15

ప్ర. అ. జనస్థానమ్=జనస్థానమును, శోధయిత్వా=వెదకి, ప్రవృత్తిమ్=నా వృత్తాంతమును, ఉపలభ్య చ=పొంది, అక్షోభ్యమ్=క్షోభింప శక్యము కాని, సాగరమ్= సముద్రమును, తీర్త్వా=దాటి, భ్రాతరౌ=ఈ సోదరులు, గోష్పదే=ఆవు డెక్క గుంటయందు, హతౌ=చంపబడినారు.

తా. జనస్థానము నంతా వెదకి, నా వృత్తాంతము తెలిసికొని క్షోభింప శక్యముకాని సముద్రమును దాటి వచ్చిన ఈ రామలక్ష్మణులు చివరికి ఆవుకాలి డెక్కగుంటలో పడి మరణించినారు. 15

మూ. నను వారుణమాగ్నేయమైన్ద్రం వాయవ్యమేవ చ,

ప్ర. అ. రాఘవౌ=రామలక్ష్మణులు, వారుణమ్=వారుణాస్త్రమును, ఆగ్నేయమ్= ఆగ్నేయాస్త్రమును, ఐన్ద్రమ్=ఐంద్రాస్త్రమును, వాయవ్యమేవ చ=వాయవ్యాస్త్రమును, బ్రహ్మశిరః అస్త్రం చ=బ్రహ్మశిర మను అస్త్రమును, ప్రత్యపద్యతాం నను=పొంది ఉన్నారు కదా.

తా. రామలక్ష్మణులవద్ద వారుణ-ఆగ్నేయ-ఐన్ద్రి-వాయవ్యాస్త్రములు, బ్రహ్మశిరోనామకాస్త్రము ఉన్నవి కదా! 16

మూ. అదృశ్యమానేన రణే మాయయా వాసవోపమౌ,
మమ నాథావనాథాయా నిహతౌ రామలక్ష్మణౌ. 17

ప్ర. అ. అనాథాయాః=అనాథురాలనైన, మమ=నాయొక్క, నాథౌ=రక్షకులు, వాసవోపమౌ=దేవేంద్రునితో సమానులు అయిన, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, రణే= యుద్ధమునందు, మాయయా=మాయచేత, అదృశ్యమానేన=కనబడని రాక్షసునిచేత, నిహతౌ= చంపబడిరి.

తా. అనాథురాలనైన నాకు రక్షకులైన, దేవేంద్రునితో సమానులైన ఈ రామలక్ష్మణులను ఆ రాక్షసుడు మాయచేత కనబడకుండా ఉండి యుద్ధములో చంపినాడు! 17

మూ. న హి దృష్టిపథం ప్రాప్య రాఘవస్య రణే రిపుః,
జీవన్ప్రతినివర్తేత యద్యపి స్యాన్మనోజవః. 18

ప్ర. అ. రిపుః=శత్రువు, మనోజవః=మనోవేగముకలవాడు, స్యాద్యద్యపి= అయినను, రణే=యుద్ధమునందు, రాఘవస్య=రామునియొక్క, దృష్టిపథమ్= దృష్టిమార్గమును, ప్రాప్య=పొంది, జీవన్=జీవించినవాడై, న ప్రతినివర్తతే హి=తిరిగి వెళ్లడు కదా.

తా. యుద్ధములో రాముని కంటబడిన శత్రువు మనోవేగమువంటి వేగము కలవాడైనా ప్రాణాలతో తిరిగి వెళ్లడు కదా? 18

మూ. న కాలస్యాతిభారోఽస్తి కృతాన్తశ్చ సుదుర్జయః,
యత్ర రామః సహ భ్రాత్రా శేతే యుధి నిపాతితః. 19

ప్ర. అ. యత్ర=ఎందువలన, రామః=రాముడు, భ్రాత్రా సహ=సోదరునితో కూడ, యుధి=యుద్ధమునందు, నిపాతితః=పడగొట్టబడినవాడై, శేతే=శయనించి ఉన్నాడో, అందువలన, కాలస్య=కాలమునకు, అతిభారః=ఎక్కువ భారము, నాస్తి=లేదు. కృతాన్తశ్చ=దైవము, సుదుర్జయః=మిక్కిలి జయింప శక్యము కానిది.

ఉన్నా డనగా కాలము చేయజాలని పని లేదు. దైవమును జయించుట చాల కష్టము. 19

మూ. న శోచామి తథా రామం లక్ష్మణం చ మహారథమ్,
నాత్మానం జననీం చాపి యథా శ్వశ్రూం తపస్వినీమ్. 20

ప్ర. అ. తపస్వినీమ్=దీనురాలైన, శ్వశ్రూమ్=అత్తగారిని గూర్చి, యథా=ఎట్లో, తథా=అట్లు, రామమ్=రాముణ్ణి గూర్చి, న శోచామి=దుఃఖించను. మహారథమ్= మహారథుడైన, లక్ష్మణం చ=లక్ష్మణుని గూర్చి, దుఃఖించను. ఆత్మానమ్=తనను గూర్చి, న=దుఃఖించను. జననీం చాపి=నా తల్లిని గూర్చి, న=దుఃఖించను.

తా. దీనురాలైన నా అత్తగారిని గూర్చి దుఃఖించి నట్లుగా రాముణ్ణి గూర్చి గాని, మహారథుడైన లక్ష్మణుని గూర్చి గాని, నన్ను గూర్చి గాని, నా తల్లిని గూర్చి గాని దుఃఖించను. 20

మూ. సా తు చిన్తయతే నిత్యం సమాప్తవ్రతమాగతమ్,
కదా ద్రక్ష్యామి సీతాం చ లక్ష్మణం చ సరాఘవమ్. 21

ప్ర. అ. సా తు=అత్తగారైతే, సమాప్తవ్రతమ్=సమాప్తమైన వ్రతము గల, ఆగతమ్=తిరిగి వచ్చిన, సరాఘవమ్=రామునితో కూడిన, లక్ష్మణం చ=లక్ష్మణుని, సీతామ్ చ=సీతను, కదా=ఎప్పుడు, ద్రక్ష్యామి=చూడగలను అని, నిత్యమ్=ఎల్లప్పుడు, చిన్తయతే=ఆలోచించుచున్నది.

తా. అరణ్యవాసమును పూర్తిచేసికొని తిరిగి వచ్చిన రాముణ్ణి, లక్ష్మణుణ్ణి, సీతను ఎప్పుడు చూచెదనా అని కౌసల్య ఎల్లప్పుడూ ఆలోచించుచుండెను.21

మూ. పరిదేవయమానాం తాం రాక్షసీ త్రిజటాబ్రవీత్,
మా విషాదం కృథా దేవి భర్తాయం తవ జీవతి. 22

ప్ర. అ. పరిదేవయమానామ్=విలపించుచున్న, తామ్=ఆ సీతను గూర్చి, రాక్షసీ=రాక్షసియైన, త్రిజటా=త్రిజట, అబ్రవీత్=పలికెను. దేవి=ఓ ! దేవీ ! విషాదమ్= దుఃఖమును, మా కృథాః=చేయకుము. తవ=నీయొక్క, భర్తా=భర్త యైన, అయమ్=ఈ రాముడు, జీవతి=జీవించి ఉన్నాడు.

తా. ఇట్లు విలపించుచున్న సీతతో త్రిజట ఇట్లు పలికెను. ఓ ! దేవీ! దుఃఖించకుము. నీ భర్తయైన రాముడు జీవించియే ఉన్నాడు. 22

మూ. కారణాని చ వక్ష్యామి మహాన్తి సదృశాని చ,

ప్ర. అ. దేవి=ఓ ! దేవీ ! భ్రాతరౌ=సోదరులైన, ఇమౌ=ఈ, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, యథా=ఎట్లు, జీవతః=జీవించి ఉన్నారో, మహాన్తి=గొప్ప, సదృశాని=తగిన, కారణాని చ=కారణములను కూడ, వక్ష్యామి=చెప్పెదను.

తా. దేవీ ! సోదరులైన ఈ రామలక్ష్మణులు జీవించియే ఉన్నారనుటకు తగిన మంచి కారణములను కూడ చెప్పెదను. 23

మూ. న హి కోపపరీతాని హర్షపర్యుత్సుకాని చ,
భవన్తి యుధి యోధానాం ముఖాని నిహతే పతౌ. 24

ప్ర. అ. పతౌ=ప్రభువు, యుధి=యుద్ధమునందు, నిహతే= చంపబడినవాడగుచుండగా, యోధానామ్=యోధులయొక్క, ముఖాని=ముఖములు, కోపపరీతాని=కోపముతో నిండినవి, హర్షపర్యుత్సుకాని చ=సంతోషముతో కూడినవి, న భవన్తి హి=అయి ఉండవు కదా ?

తా. ప్రభువు మరణించినట్లయితే యోధుల ముఖములు కోపముతో నిండినవై గాని, సంతోషముతో కూడినవి గాని అయి వుండవు కదా ? 24

మూ. ఇదం విమానం వైదేహి పుష్పకం నామ నామతః,
దివ్యం త్వాం ధారయేన్నైవం యద్యేతౌ గతజీవితౌ. 25

ప్ర. అ. వైదేహి=సీతా ! నామతః=పేరుచేత, పుష్పకం నామ=పుష్పకమని ప్రసిద్ధమైన, దివ్యమ్=దివ్యమైన, ఇదం విమానమ్=ఈ విమానము, ఏతౌ=ఈ రామలక్ష్మణులు, గతజీవితౌ యది=పోయిన ప్రాణములు కలవారైనచో, త్వామ్=నిన్ను, న ధారయేత్=మోయదు.

తా. ఓ ! సీతా ! రామలక్ష్మణులు మరణించినచో పుష్పక మను ప్రసిద్ధనామము గల ఈ దివ్యమైన విమానము నిన్ను మోయదు. 25

మూ. హతవీరప్రధానా హి గతోత్సాహా నిరుద్యమా,
సేనా భ్రమతి సంఖ్యేషు హతకర్ణేవ నౌర్జలే. 26

ప్ర. అ. సంఖ్యేషు=యుద్ధములయందు, హతవీరప్రధానా=చంపబడిన ప్రధానవీరుడు గల, సేనా=సేన, గతోత్సాహా=పోయిన ఉత్సాహము కలదై, నిరుద్యమా=ప్రయత్నము లేనిదై, జలే=జలమునందు, హతకర్ణా=విరిగిపోయిన చుక్కాని గల, నౌః ఇవ= నావ వలె, భ్రమతి=తిరుగుచుండును.

తా. యుద్ధములలో ప్రధానవీరుడు మరణించినప్పుడు సేన ఉత్సాహము లేనిదై, ప్రయత్నవిహీనమై చుక్కాని విరిగిన ఓడ నీటిలో తిరిగినట్లు తిరుగుచుండును. 26

మూ. ఇయం పునరసంభ్రాన్తా నిరుద్విగ్నా తపస్విని,
సేనా రక్షతి కాకుత్స్థౌ మయా ప్రీత్యా నివేదితౌ. 27

ప్ర. అ. తపస్విని=దీనురాలవైన ఓ ! సీతా ! ఇయమ్=ఈ, సేనా పునః=సేన అయితే, అసంభ్రాన్తా=భయపడనిదై, నిరుద్విగ్నా=దిగులు లేనిదై, మయా=నాచేత, ప్రీత్యా= నీయందున్న ప్రేమచేత, నివేదితౌ=జీవించి ఉన్నట్లు తెలుపబడిన, కాకుత్స్థౌ=రామలక్ష్మణులను, రక్షతి=రక్షించుచున్నది.

తా. దీనురాలవైన ఓ ! సీతా ! ఈ సేన ఐతే భయపడక, దిగులు లేనిదై, జీవించి ఉన్నట్లుగా నేను నీకు ప్రేమతో తెలిపిన ఈ రామలక్ష్మణులను రక్షించుచున్నది. 27

మూ. సా త్వం భవ సువిస్రబ్ధా అనుమానైః సుఖోదయైః,
అహతౌ పశ్య కాకుత్స్థౌ స్నేహాదేతద్ బ్రవీమి తే. 28

ప్ర. అ. సా త్వమ్=అట్టి నీవు, సుఖోదయైః=సుఖమైన ఫలము గల, అనుమానైః= అనుమానములచేత (ఊహలచేత), సవిస్రబ్ధా=బాగా నమ్మకము కలదానవు, భవ=అగుము. అహతౌ=చంపబడని, కాకుత్స్థౌ=రామలక్ష్మణు లను, పశ్య=చూడుము. స్నేహాత్=స్నేహమువలన, ఏతద్=దీనిని, తే=నీకు, బ్రవీమి=చెప్పుచున్నాను.

తా. ఈ ఊహల ఫలము సుఖకరమైనది. అందుచేత నీవు పూర్తి విశ్వాసముతో ఉండుము. ఈ రామలక్ష్మణులు మరణించలేదు. చూడుము. నేను నీపై ఉన్న స్నేహముచేత చెప్పుచున్నాను. 28

మూ. అనృతం నోక్తపూర్వం మే న చ వక్ష్యామి మైథిలి,
చారిత్రసుఖశీలత్వాత్ప్రవిష్టాసి మనో మమ. 29

ప్ర. అ. మైథిలి=సీతా ! అనృతమ్=అసత్యము, మే=నాకు, న ఉక్తపూర్వమ్=పూర్వము పలకబడలేదు. న చ వక్ష్యామి=పలకను కూడ. చారిత్ర సుఖశీలత్వాత్=ఉత్తమచరిత్ర అనే ప్రియమైన శీలము కలదాన వగుటచేత, మమ=నాయొక్క, మనః=మనస్సును, ప్రవిష్టా అపి=ప్రవేశించితివి.

తా. సీతా ! నేనెన్నడు పూర్వము అసత్యము పలకలేదు. ఇటుపైన కూడ పలకను. నీవు పాతివ్రత్యమనే మంచి శీలము గలదాన వగుటచేత, నా మనస్సును ఆకర్షించినావు. 29

మూ. నేమౌ శక్యౌ రణే జేతుం సేన్ద్రైరపి సురాసురైః,

ప్ర. అ. ఇమౌ=వీరిద్దరూ, సేన్ద్రైః=ఇంద్రునితో కూడిన, సురాసురైరపి=సురాసురులచేత కూడ, రణే=యుద్ధమునందు, జేతుమ్=జయించుటకు, న శక్యౌ=శక్యమైనవారు కాదు. తాదృశమ్=అట్టి, దర్శనమ్=దృశ్యమును, దృష్ట్వా=చూచి, మయా=నాచేత, తవ=నీకు, ఆవేదితమ్=తెలుపబడినది.

తా. ఇంద్రునితో కూడిన సురాసురు లందరూ వచ్చినా యుద్ధములో వీరిద్దరినీ జయింపజాలరు. వీరు జీవించి ఉన్నట్లు సూచించు అట్టి దృశ్యములను చూచి నేను నీకు చెప్పినాను. 30

మూ. ఇదం చ సుమహచ్చిత్రం శరైః పశ్యస్వ మైథిలి,
విసంజ్ఞౌ పతితావేతౌ నైవ లక్ష్మీర్విముఞ్చతి. 31

ప్ర. అ. మైథిలి=సీతా ! శరైః=బాణములచేత, విసంజ్ఞౌ=సంజ్ఞ లేనివారుగా, పతితౌ=పడి ఉన్న, ఏతౌ=వీరిని, లక్ష్మీః=శోభ, నైవ ముఞ్చతి=విడచుటలేదు. ఇదమ్=ఈ, సుమహత్=చాల గొప్పదైన, చిత్రమ్=ఆశ్చర్యమును, పశ్యస్వ=చూడుము.

తా. సీతా! బాణములచే కొట్టబడి సంజ్ఞ లేకుండా పడిపోయినా కూడ ఈ రామలక్ష్మణులను కాంతి విడచుటలేదు. గొప్ప ఆశ్చర్యకరమైన ఈ విషయమును చూడుము. 31

మూ. ప్రాయేణ గతసత్త్వానాం పురుషాణాం గతాయుషామ్,
దృశ్యమానేషు వక్త్రేషు పరం భవతి వైకృతమ్. 32

ప్ర. అ. ప్రాయేణ=తరచుగా, గతాయుషామ్=పోయిన ఆయుర్దాయము గల, గతసత్త్వానామ్=పోయిన ప్రాణములు గల, పురుషాణామ్=పురుషులయొక్క, దృశ్యమానేషు=చూడబడుచున్న, వక్త్రేషు=ముఖములయందు, పరమ్=అధికమైన, వైకృతమ్=వికారము, భవతి=అగును.

తా. ఆయుర్దాయము చెల్లి ప్రాణములు విడచిన వారి ముఖములు సాధారణముగా చాల వికృతములుగా ఉండును. 32

మూ. త్యజ శోకం చ దుఃఖం చ మోహం చ జనకాత్మజే,
రామలక్ష్మణయోరర్థే నాద్య శక్యమజీవితుమ్. 33

ప్ర. అ. జనకాత్మజే=ఓ ! సీతా ! రామలక్ష్మణయోః అర్థే=రామలక్ష్మణుల నిమిత్తమై, శోకమ్=శోకమును, దుఃఖం చ=దుఃఖమును, మోహం చ=మోహమును, త్యజ=విడువుము. అద్య=ఇప్పుడు, అజీవితుమ్=జీవించకుండా

తా. సీతా ! రామలక్ష్మణుల నిమిత్తమై శోకమువలన కలిగిన ముఖవికారాదికమును, దుఃఖమును, మనోవ్యాకులత్వమును విడువుము. ఇట్టి ముఖశోభాదులు కల రామలక్ష్మణులు మరణించుట కుదరదు. 33

మూ. శ్రుత్వా తు వచనం తస్యాః సీతా సురసుతోపమా,
కృతాఞ్జలిరువాచేమామేవమస్త్వితి మైథిలీ. 34

ప్ర. అ. సురసుతోపమా=దేవకన్యతో సమానురాలు, మైథిలీ=మిథిలారాజకుమారియైన, సీతా=సీత, తస్యాః=ఆమెయొక్క, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, కృతాఞ్జలిః=చేయబడిన దోసిలికలదై, ఏవమ్=ఇట్లే, అస్తు=అగుగాక, ఇతి=అని, ఉవాచ=పలికెను.

తా. దేవకన్య వంటి మిథిలారాజకుమారియైన సీత ఆమె మాటలు విని, అంజలి ఘటించి "నీ మాట సత్య మగుగాక" అని పలికెను. 34

మూ. విమానం పుష్పకం తత్తు సంనివర్త్య మనోజవమ్,
దీనా త్రిజటయా సీతా లఙ్కామేవ ప్రవేశితా. 35

ప్ర. అ. దీనా=దీనురాలైన, సీతా=సీత, త్రిజటయా=త్రిజటచేత, మనోజవమ్=మనోవేగము గల, తత్=ఆ, పుష్పకం విమానమ్=పుష్పక విమానమును, సంనివర్త్య=వెనుకకు మరల్చి, లఙ్కామేవ=లంకనే, ప్రవేశితా=ప్రవేశపెట్టబడినది.

తా. త్రిజట మనోవేగము గల ఆ పుష్పకవిమానమును వెనుకకు మరల్చి సీతను లంకలోనికి తీసికొని వెళ్లెను. 35

మూ. తతస్త్రిజటయా సార్ధం పుష్పకాదవరుహ్య సా,
అశోకవనికామేవ రాక్షసీభిః ప్రవేశితా. 36

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సా=ఆమె, త్రిజటయా సార్ధమ్=త్రిజటతో కూడ, పుష్పకాత్=పుష్పకమునుండి, అవరుహ్య=దిగి, రాక్షసీభిః=రాక్షసస్త్రీలచేత, అశోకవనికామేవ=అశోకవనమునే, ప్రవేశితా=ప్రవేశపెట్టబడెను.

తా. పిమ్మట త్రిజటతో కూడ పుష్పకమునుండి దిగిన ఆ సీతను రాక్షసస్త్రీలు అశోకవనములో ప్రవేశపెట్టిరి. 36

మూ. ప్రవిశ్య సీతా బహువృక్షషణ్డాం
తాం రాక్షసేన్ద్రస్య విహారభూమిమ్,
సంప్రేక్ష్య సంచిన్త్య చ రాజపుత్రౌ

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే అష్టచత్వారింశః సర్గః.

ప్ర. అ. సీతా=సీత, బహువృక్షషణ్డామ్=అనేకములైన వృక్షసముదాయములుగల, రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, విహారభూమిమ్=విహరస్థానమైన, తామ్=ఆ ఆశోకవనికను, ప్రవిశ్య=ప్రవేశించి, రాజపుత్రౌ=రాజపుత్రులను, సంప్రేక్ష్య=చూచి, సంచిన్త్య చ=ఆలోచించి, పరమ్=గొప్ప, విషాదమ్=దుఃఖమును, ఉపాజగామ=పొందెను.

తా. సీత అనేకవృక్షసముదాయములు గలది, రావణుని విహారస్థానము అయిన ఆశోకవనిలో ప్రవేశించి, మనసా రామలక్ష్మణులనే చూచుచు వారిని గూర్చి ఆలోచించుచు, చాల దుఃఖార్తురా లయ్యెను. 37

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో నలభైఎనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకోనపఞ్చాశః సర్గః

[తిరిగి స్పృహ వచ్చిన రాముడు లక్ష్మణునికొరకు విలపించుట; ప్రాణములను విడువవలె నని నిశ్చయించుకొని "మీరందరు స్వగృహములకు వెళ్లుడు" అని వానరులను ఆజ్ఞాపించుట.]

మూ. ఘోరేణ శరబన్ధేన బద్ధౌ దశరథాత్మజౌ,
నిఃశ్వసన్తౌ యథా నాగౌ శయానౌ రుధిరోక్షితౌ. 1
సర్వే తే వానరశ్రేష్ఠాః ససుగ్రీవా మహాబలాః,
పరివార్య మహాత్మానౌ తస్థుః శోకపరిప్లుతాః. 2

ప్ర. అ. ససుగ్రీవాః=సుగ్రీవునితో కూడిన, మహాబలాః=గొప్ప బలము గల, సర్వే=సమస్తమైన, తే వానరశ్రేష్ఠాః=ఆ వానరశేష్ఠులు, ఘోరేణ=భయంకరమైన, శరబన్ధేన=శరబంధముచేత, బద్ధౌ=కట్టబడినవారు, నాగౌ యథా=సర్పములవలె, నిఃశ్వసన్తౌ=నిట్టూర్చుచున్నవారు, రుధిరోక్షితౌ=రక్తముచేత తడపబడినవారు అయిన, శయానౌ=శయనించిన, మహాత్మానౌ=మహాత్ములైన, దశరథాత్మజౌ=దశరథకుమారులను, పరివార్య=చుట్టి, శోకపరిప్లుతాః=శోకముతో నిండినవారై, తస్థుః=నిలచిరి.

తా. సుగ్రీవుడు మొదలైన మహాబలవంతులైన ఆ వానరశ్రేష్ఠులందరూ, భయంకరమైన శరబంధముచేత బంధింపబడి సర్పముల వలె నిట్టూర్చుచు, రక్తముచేత తడిసిన మహాత్ములైన ఆ రామలక్ష్మణుల చుట్టూ శోకముతో నిండినవారై నిలచిరి. 1, 2

మూ. ఏతస్మిన్నన్తరే రామః ప్రత్యబుధ్యత వీర్యవాన్,
స్థిరత్వాత్సత్త్వయోగాచ్చ శరైః సందానితోఽపి సన్. 3

ప్ర. అ. ఏతస్మిన్ అన్తరే=ఇంతలో, వీర్యవాన్=పరాక్రమమంతుడైన, రామః=రాముదు, శరైః=బాణములచేత, సందానితోఽపి=కట్టబడినవాడైనను, స్థిరత్వాత్=స్థిరుడగుటవలనను, సత్త్వయోగాత్ చ= బలముయొక్క సంబంధమువలనను, ప్రత్యబుధ్యత=మేల్కొనెను.

తా. ఇంతలో పరాక్రమవంతుడైన రాముడు శరములచేత బంధింపబడినను, మానసికస్థైర్యము ఉన్నవాడగుటవలనను, బలము గలవాడగుటవలనను స్పృహలోకి వచ్చెను. 3

మూ. తతో దృష్ట్వా సరుధిరం నిషణ్ణం గాఢమర్పితమ్,
భ్రాతరం దీనవదనం పర్యదేవయదాతురః. 4

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సరుధిరమ్=రక్తముతో కూడినవాడు,

నిషణ్ణమ్=క్షీణించినవాడు, గాఢమ్=గాఢముగా, అర్పితమ్=నేలమీద పడవేయబడిన వాడు, దీనవదనమ్=దీనమైన ముఖము గలవాడు అయిన, భ్రాతరమ్=సోదరుని, దృష్ట్వా=చూచి, ఆతురః=దుఃఖితుడై, పర్యదేవయత్=విలపించెను.

తా. పిమ్మట రాముడు రక్తముతో తడిసిన వాడు, క్షీణించినవాడు, గాఢముగా నేలపీద పడవేయబడినవాడు, దీనమైన ముఖము గలవాడు అయిన సోదరుని చూచి దుఃఖార్తుడై విలపించెను. 4

మూ. కిం ను మే సీతయా కార్యం కిం కార్యం జీవితేన వా,
శయానం యోఽద్య పశ్యామి భ్రాతరం యుధి నిర్జితమ్. 5

ప్ర. అ. యః=ఏ నేను, అద్య=ఇప్పుడు, యుధి=యుద్ధమునందు, నిర్జితమ్=జయింపబడిన, శయానమ్=శయనించి ఉన్న, భ్రాతరమ్=సోదరుణ్ణి, పశ్యామి=చూచుచున్నానో, మే=అట్టి నాకు, సీతయా=సీతచేత, కిం ను కార్యమ్=ఏమి ప్రయోజనము ? జీవితేన వా =జీవితము చేతనైనా, కిం కార్యమ్=ఏమి ప్రయోజనము ?

తా. యుద్ధములో జయింపబడి పడి ఉన్న సోదరుని చూడవలసి వచ్చిన నాకు సీతతో కాని, జీవితముతో కాని ఏమి ప్రయోజనము ? 5

మూ. శక్యా సీతాసమా నారీ మర్త్యలోకే విచిన్వతా,
న లక్ష్మణసమో భ్రాతా సచివః సాంపరాయికః. 6

ప్ర. అ. మర్త్యలోకే=మనుష్యలోకమునందు, విచిన్వతా=అన్వేషించుచున్న నాచేత, సీతాసమా=సీతతో సమానురాలైన, నారీ=స్త్రీ, శక్యా=పొంద శక్యమైనది. సచివః=సహాయుడు, సామ్పరాయికః=యుద్ధములో ఉపయోగించువాడు అయిన, లక్ష్మణసమః=లక్ష్మణునితో సమానుడైన, భ్రాతా=సోదరుడు, న=పొంద శక్యమైనవాడు కాదు.

తా. అన్వేషించగా ఈ భూలోకములో సీతవంటి స్త్రీ దొరకవచ్చును. కాని సాహాయ్యము చేసేవాడు, యుద్ధమునందు సమర్థుడు అయిన లక్ష్మణుని వంటి సోదరుడు లభించదు. 6

మూ. పరిత్యక్ష్యామ్యహం ప్రాణాన్ వానరాణాం తు పశ్యతామ్,
యది పఞ్చత్వమాపన్నః సుమిత్రానన్దవర్ధనః. 7

ప్ర. అ. సుమిత్రానన్దవర్ధనః=సుమిత్రయొక్క ఆనందమును వృద్ధిపొందించు లక్ష్మణుడు, పఞ్చత్వమ్=మరణమును, ఆపన్నః యది=పొందినట్లయితే, అహమ్=నేను, వానరాణామ్=వానరులు, పశ్యతామ్=చూచుచుండగా, ప్రాణాన్=
ప్రాణములను, పరిత్యక్ష్యామి=విడిచెదను.

తా. లక్ష్మణుడు మరణించినట్లయితే నేను కూడ వానరులు చూచుచుండగా ప్రాణాలు విడచెదను. 7

మూ. కిం ను వక్ష్యామి కౌసల్యాం మాతరం కిం ను కైకయీమ్,
కథమమ్బాం సుమిత్రాం చ పుత్రదర్శనలాలసామ్. 8

ప్ర. అ. మాతరమ్=తల్లియైన, కౌసల్యామ్=కౌసల్యను (కు), కిం ను వక్ష్యామి=ఏమి చెప్పెదను ? కైకయీమ్=కైకేయికి, కిం ను=ఏమి చెప్పెదను ? పుత్రదర్శనలాలసామ్=పుత్రుని చూచుటయందు ఆసక్తి గల, అమ్బామ్=తల్లియైన, సుమిత్రామ్=సుమిత్రను గూర్చి, కథమ్=ఎట్లు మాట్లాడెదను ?

తా. తల్లియైన కౌసల్యకు, కైకేయికి, పుత్రుని చూడవలె నని ఆసక్తితో ఎదురుచూచుచున్న తల్లియైన సుమిత్రకు ఏమి చెప్పెదను ? 8

మూ. వివత్సాం వేపమానాం చ క్రోశన్తీం కురరీమివ,
కథమాశ్వాసయిష్యామి యది యాస్యామి తం వినా. 9

ప్ర. అ. తం వినా=ఆ లక్ష్మణుడు లేకుండా, యాస్యామి యది=నేను వెళ్లినట్లయితే, వివత్సామ్=పుత్రుడు లేనిది, వేపమానాం చ=వణకిపోతున్నది, కురరీమివ=గోరింకపక్షి వలె, క్రోశన్తీమ్=అరచుచున్నది అయిన సుమిత్రను, కథమ్=ఎట్లు, ఆశ్వాసయిష్యామి=ఓదార్చెదను.

తా. లక్ష్మణుడు లేకుండగా తిరిగి వెళ్లిన నేను తల్లియైన సుమిత్ర పుత్రుడు లేక వణకిపోవుచు గోరింక వలె ఏడ్చుచుండగా నే నామెను ఎట్లు ఓదార్చగలను ? 9

మూ. కథం వక్ష్యామి శత్రుఘ్నం భరతం చ యశస్వినమ్,
మయా సహ వనం యాతో వినా తేనాహమాగతః. 10

ప్ర. అ. మయా సహ=నాతో కూడ, వనమ్=వనమును గూర్చి, యాతః=ఏ లక్ష్మణుడు వెళ్ళినాడో, తేన వినా=ఆ లక్ష్మణుడు లేకుండగా, అహమ్=నేను, ఆగతః=వచ్చినాను అని, శత్రుఘ్నమ్=శత్రుఘ్నుని గూర్చి, యశస్వినమ్=కీర్తి గల, భరతమ్=భరతుని గూర్చి, కథమ్=ఎట్లు, వక్ష్యామి=చెప్పగలను.

తా. "ఏ లక్ష్మణుడు నాతో వనమునకు వచ్చినాడో, ఆతడు లేకుండా నేను తిరిగి వచ్చినాను" అని శత్రుఘ్నునితోను, యశశ్శాలియైన భరతునితోను ఎట్లు చెప్పగలను ? 10

మూ. ఉపాలమ్భం న శక్ష్యామి సోఢుం బత సుమిత్రయా,

ప్ర. అ. బత=ఎంత కష్టము ! సుమిత్రయా=సుమిత్రచేత, ఉపాలభ్యమ్=నిందను, సోఢుమ్=సహించుటకు, న శక్ష్యామి=సమర్థుడను కాజాలను. ఇహైవ=ఇక్కడనే, దేహమ్=దేహమును, త్యక్ష్యామి=విడచెదను. జీవితుమ్=జీవించుటకు, న ఉత్సహే=ఇచ్ఛయించను.

తా. సుమిత్ర చేయు నిందను సహించజాలను. అందుచేత ఇక్కడనే దేహమును విడచెదను. జీవించుటకు ఇచ్ఛగించను. 11

మూ. ధిఙ్మాం దుష్కృతకర్మాణమనార్యం మత్కృతే హ్యసౌ,
లక్ష్మణః పాతితః శేతే శరతల్పే గతాసువత్. 12

ప్ర. అ. దుష్కృత కర్మాణమ్=చెడ్డ కర్మకలవాడను, అనార్యమ్=అనార్యుడను అయిన, మామ్=నన్ను గూర్చి, ధిక్=నింద అగుగాక. మత్కృతే=నానిమత్తమై, అసౌ=ఈ, లక్ష్మణః=లక్ష్మణుడు, పాతితః=పడగొట్టబడినవాడై, గతాసువత్=మరణించినవాడు వలె, శరతల్పే=శరతల్పమునందు, శేతే హి=శయనించి ఉన్నాడు కదా !

తా. ఛీ ! నేనెంత పాపాత్ముడను ! ఎంత చెడ్డవాడను ! ఈ లక్ష్మణుడు నానిమిత్తమై పడగొట్టబడినవాడై మరణించి నట్లు శరతల్పము మీద శయనించి ఉన్నాడు. 12

మూ. త్వం నిత్యం సువిషణ్ణం మామాశ్వాసయసి లక్ష్మణ,
గతాసుర్నాద్య శక్తోఽసి మామార్తమభిభాషితుమ్. 13

ప్ర. అ. లక్ష్మణ=లక్ష్మణా ! త్వమ్=నీవు, నిత్యమ్=ఎల్లప్పుడూ, సువిషణ్ణమ్=బాగా దుఃఖితుడనైన, మామ్=నన్ను, ఆశ్వాసయసి=ఓదార్చుచున్నావు. అద్య=ఇప్పుడు, గతాసుః=పోయిన ప్రాణములు గల నీవు, ఆర్తమ్=దుఃఖితుడనైన, మామ్=నన్ను, అభిభాషితుమ్=పలకరించుటకు, శక్తః=సమర్థుడవుగా, నాసి=లేవు.

తా. లక్ష్మణా ! నేను దుఃఖాక్రాంతుడనైనప్పుడల్లా నీవు నన్ను ఓదార్చుచుండేవాడవు. ఇప్పుడు నీవు మరణించుటచే దుఃఖితుడనైన నాతో మాటలాడుట లేదు. 13

మూ. యేనాద్య బహవో యుద్ధే నిహతా రాక్షసాః క్షితౌ,
తస్యామేవాద్య శూరస్త్వం శేషే వినిహతః శరైః. 14

ప్ర. అ. యేన=ఏ నీచేత, అద్య=నేడు, యుద్ధే=యుద్ధమునందు, బహవః=చాలమంది, రాక్షసాః=రాక్షసులు, క్షితౌ=భూమియందు, నిహతాః=చంపబడినారో, శూరః=శూరుడవైన, త్వమ్=అట్టి నీవు, అద్య=ఇప్పుడు, శరైః=బాణములచేత,

తా. ఈనాడు ఏ నీవు యుద్ధములో అనేకులు రాక్షసులను చంపి నేలమీద పడవేసినావో ఆ నీవు ఇప్పుడు బాణాలచేత చంపబడినవాడవై, ఆ నేలమీదనే శయనించి ఉన్నావు. 14

మూ. శయానః శరతల్పేఽస్మిన్ స శోణితపరిప్లుతః,
శరజాలైశ్చితో భాసి భాస్కరోఽస్తమివ వ్రజన్. 15

ప్ర. అ. శరజాలైః=బాణముల సముదాయముచేత, చితః=వ్యాపించ బడిన వాడవు, శోణితపరిప్లుతః=రక్తముచేత పూయబడినవాడవు, అస్మిన్=ఈ, శరతల్పే=శరతల్పమునందు, శయానః=శయనించుచున్నవాడవు అయిన, సః=అట్టి నీవు, అస్తమ్=అస్త్రాద్రిని గూర్చి, వ్రజన్=వెళ్లుచున్న, భాస్కరః ఇవ=సూర్యుడు వలె, భాసి=ప్రకాశించుచున్నావు.

తా. బాణముల సముదాయముతో నిండిన వాడవై, రక్తముచేత తడిసి ఈ శరతల్పముమీద శయనించి ఉన్న నీవు అస్త్రాద్రి చేరుచున్న సూర్యుడు వలె ఉన్నావు. 15

మూ. బాణాభిహతమర్మత్వాన్న శక్నోత్యభిభాషితుమ్,
రుజా చాబ్రువతోఽప్యస్య దృష్టిరాగేణ సూచ్యతే. 16

ప్ర. అ. బాణాభిహతమర్మత్వాత్=బాణములచేత కొట్టబడిన మర్మ ప్రదేశములు కలవాడగుటవలన, అభిభాషితుమ్=పలుకుటకు, న శక్నోతి=సమర్థుడ గుట లేదు. అబ్రువతోఽపి=మాటలాడకున్నను, అస్య=వీనియొక్క, రుజా=బాధ, దృష్టిరాగేణ=దృష్టియొక్క రాగముచేత, సూచ్యతే=సూచింపబడుచున్నది.

తా. మర్మస్థానములు బాణములచేత కొట్టబడుటచేత మాటలాడ లేకున్నాడు. మాటలాడకపోయినను, చూపులోని ఎరుపువలన ఈతని బాధ వ్యక్త మగుచున్నది. 16

మూ. యథైవ మాం వనం యాన్తమనుయాతో మహాద్యుతిః,
అహమప్యనుయాస్యామి తథైవైనం యమక్షయమ్. 17

ప్ర. అ. మహాద్యుతిః=గొప్ప కాంతి గల ఇతడు, వనమ్=వనమును గూర్చి, యాన్తమ్=వెళ్లుచున్న, మామ్=నన్ను, యథైవ=ఎట్లు, అనుయాతః= అనుసరించినాడో, తథైవ=అట్లే, అహమపి=నేను కూడ, ఏనమ్=ఇతనిని, యమక్షయమ్=యమలోకమును గూర్చి, అనుయాస్యామి=అనుసరించి వెళ్లెదను.

తా. గొప్ప కాంతి గల ఇతడు వనమునకు వెళ్లుచున్నప్పుడు నన్ను ఎట్లు అనుసరించినాడో అట్లే నేను కూడ యమలోకమునకు ఈతని వెనుక

మూ. ఇష్టబన్ధుజనో నిత్యం మాం చ నిత్యమనువ్రతః,
ఇమామద్య గతోஉవస్థాం మమానార్యస్య దుర్నయైః. 18

ప్ర. అ. నిత్యమ్=ఎల్లప్పుడూ, ఇష్టబన్ధుజనః=ఇష్టమైన బంధుజనముగలవాడు, నిత్యమ్=ఎల్లప్పుడూ, మామ్=నన్ను, అనువ్రతః=అనుసరించినవాడు అయిన ఇతడు, అనార్యస్య=చెడ్డవాడనైన, మమ=నాయొక్క, దుర్నయైః=చెడ్డపనులచేత, అద్య=ఇప్పుడు, ఇమామ్=ఈ, అవస్థామ్=అవస్థను, గతః=పొందినాడు.

తా. ఎల్లప్పుడు బంధువులయందు ప్రేమ గలవాడు, నిత్యమూ నన్ను అనుసరించువాడూ అయిన ఇతడు అనార్యుడనైన నా చెడ్డపనులచేత ఇట్టి అవస్థ పొందినాడు. 18

మూ. సురుష్టేనాపి వీరేణ లక్ష్మణేన వ సంస్మరే,
పరుషం విప్రియం చాపి శ్రావితం తు కదాచన. 19

ప్ర. అ. సురుష్టేనాపి=బాగా కోపించినవాడైనను, వీరేణ=వీరుడైన, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, కదాచన=ఎన్నడూ, పరుషమ్=పరుషము, విప్రియమ్=అప్రియము అయిన మాటను, శ్రావితమ్=వినిపింపచేయబడినదానినిగా, న సంస్మరే=స్మరించను.

తా. వీరుడైన లక్ష్మణుడు ఎంత కోపము వచ్చినను, ఎన్నడూ కూడ పరుషము, అప్రియము అయిన మాట పలికినట్లు నాకు గుర్తు లేదు. 19

మూ. విససర్జైకవేగేన పఞ్చ బాణశతాని యః,
ఇష్వస్త్రేష్వధికస్తస్మాత్కార్తవీర్యాచ్చ లక్ష్మణః. 20

ప్ర. అ. యః=ఏ కార్తవీర్యుడు, ఏకవేగేన=ఒక్క ప్రయత్నముచేత, పఞ్చ=ఐదు, బాణశతాని=బాణముల శతములను, విససర్జ=విడచెనో, తస్మాత్=అట్టి, కార్తవీర్యాత్ చ=కార్తవీర్యునికంటె కూడ, లక్ష్మణః=లక్ష్మణుడు, ఇష్వస్త్రేషు=బాణముల ప్రయోగములయందు, అధికః=గొప్పవాడు.

తా. వెయ్యి భుజములు గల ఏ కార్తవీర్యార్జునుడు ఒక్క ప్రయత్నముచేత, ఐదు వందల బాణములు ప్రయోగించేవాడో, ఆతని కంటె కూడ లక్ష్మణుడు బాణప్రయోగములో అధికుడు. 20

మూ. అస్త్రైరస్త్రాణి యో హన్యాచ్ఛక్రస్యాపి మహాత్మనః,
సోஉయముర్వ్యాం హతః శేతే మహార్హశయనోచితః. 21

ప్ర. అ. యః=ఏ లక్ష్మణుడు, మహాత్మనః=మహాత్ముడైన, శక్రస్య=

హన్యాత్=కొట్టి వేయునో, మహార్హశయనోచితః=అమూల్యమైన శయనమునకు తగిన, సః అయమ్=అట్టి ఈ లక్ష్మణుడు, హతః=చంపబడినవాడై, ఉర్వ్యామ్=భూమియందు, శేతే=శయనించి ఉన్నాడు.

తా. ఏ లక్ష్మణుడు మహాత్ముడైన దేవేంద్రుని అస్త్రములను కూడ అస్త్రముల చేత కొట్టివేయగలడో, ఉత్తమమైన శయనముపై పరుండుటకు తగిన అట్టి లక్ష్మణుడు చంపబడి నేలపై శయనించి ఉన్నాడు. 21

మూ. తత్తు మిథ్యాప్రలప్తం మాం ప్రధక్ష్యతి న సంశయః,
యన్మయా న కృతో రాజా రాక్షసానాం విభీషణః. 22

ప్ర. అ. విభీషణః=విభీషణుడు, మయా=నా చేత, యత్=ఏ కారణమువలన, రాక్షసానామ్=రాక్షసులకు, రాజా=రాజుగా, న కృతః=చేయబడలేదో, తత్=ఆ కారణమువలన, మిథ్యాప్రలప్తమ్=అసత్యమైన ప్రలాపము, మామ్=నన్ను, ప్రధక్ష్యతి=కాల్చివేయగలదు; సంశయః=సంశయము, న=లేదు.

తా. విభీషణుణ్ణి రాక్షసరాజుగా చేయలేకపోయితిని. అందుచే "నిన్ను రాజును చేసెదను" అని నేను విభీషణునితో పలికిన అసత్యప్రలాపము నన్ను కాల్చివేయును; సందేహము లేదు. 22

మూ. అస్మిన్ ముహూర్తే సుగ్రీవ ప్రతియాతుమితోఽర్హసి,
మత్వా హీనం మయా రాజన్ రావణోఽభిభవిష్యతి. 23

ప్ర. అ. సుగ్రీవ=సుగ్రీవుడా ! అస్మిన్=ఈ, ముహూర్తే=ముహూర్తమునందే, ఇతః=ఇక్కడినుండి, ప్రతియాతుమ్=తిరిగి వెళ్లుటకు, అర్హసి=తగి ఉన్నావు. రాజన్=రాజా! రావణః=రావణుడు, మయా=నాతో, హీనమ్=శూన్యునిగా, మత్వా=తెలిసికొని, అభిభవిష్యతి=తిరస్కరించగలడు.

తా. వానరరాజా ! సుగ్రీవా ! నీ వీ ముహూర్తమునందే బయలుదేరి ఇక్కడినుండి వెళ్లిపొమ్ము. నేను నీతో లేనని తెలిసి రావణుడు నిన్ను తిరస్కరించును. 23

మూ. అఙ్గదం తు పురస్కృత్య ససైన్యం సపరిచ్ఛదమ్,
సాగరం తర సుగ్రీవ నీలేన చ నలేన చ. 24

ప్ర. అ. సుగ్రీవ=సుగ్రీవుడా ! ససైన్యమ్=సైన్యముతో కూడినవాడు, సపరిచ్ఛదమ్=పరివారముతో కూడినవాడు అయిన, అఙ్గదమ్=అంగదుణ్ణి, పురస్కృత్య=ఎదుట ఉంచుకొని, నీలేన చ=నీలునితోను, నలేన చ=నలునితోను,

తా. సుగ్రీవా ! నువ్వు సైన్యముతోను, పరివారముతోను, అంగద - నీల నలులతోను సముద్రమును దాటి వెళ్లిపొమ్ము. 24

మూ. కృతం హి సుమహత్కర్మ యదన్యైర్దుష్కరం రణే,
ఋక్షరాజేన తుష్యామి గోలాఙ్గూలాధిపేన చ. 25

ప్ర. అ. ఋక్షరాజేన=భల్లూకరాజైన జాంబవంతునిచేతను, గోలాఙ్గూలాధిపేన=గోలాంగూలముల రాజుచేతను, రణే=యుద్ధమునందు, యత్=ఏది, అన్యైః=ఇతరులచేత, దుష్కరమ్=చేయ శక్యము కానిదో అట్టి, సుమహత్=చాలగొప్పదైన, కర్మ=పని, కృతం హి=చేయబడినది కదా ! తుష్యామి=సంతోషించుచున్నాను.

తా. యుద్ధములో మరెవ్వరూ చేయజాలని పనులు జాంబవంతుడు, గోలాంగూలముల ప్రభువు చేసినందుకు సంతోషించుచున్నాను. 25

మూ. అఙ్గదేన కృతం కర్మ మైన్దేన ద్వివిదేన చ,
యుద్ధం కేసరిణా సంఖ్యే ఘోరం సంపాతినా కృతమ్. 26

ప్ర. అ. అఙ్గదేన=అంగదునిచేతను, మైన్దేన=మైందునిచేతను, ద్వివిదేన చ=ద్వివిదునిచేతను, కర్మ=గొప్ప పని, కృతమ్=చేయబడినది. సంఖ్యే=యుద్ధమునందు, కేసరిణా=కేసరిచేత, సంపాతినా=సంపాతిచేత, ఘోరమ్=ఘోరమైన, యుద్ధమ్=యుద్ధము, కృతమ్=చేయబడినది.

తా. అంగదుడు, మైందుడు, ద్వివిదుడు గొప్పపనులు చేసినారు. యుద్ధరంగములో కేసరి, సంపాతి ఘోరమైన యుద్ధము చేసినారు. 26

మూ. గవయేన గవాక్షేణ శరభేణ గజేన చ,
అన్యైశ్చ హరిభిర్యుద్ధం మదర్థే త్యక్తజీవితైః. 27

ప్ర. అ. గవయేన=గవయునిచేత, గవాక్షేణ=గవాక్షునిచేత, శరభేణ=శరభునిచేత, గజేన=గజునిచేత, మదర్థే=నా నిమిత్తమై, త్యక్తజీవితైః=విడువబడిన జీవితము గల, అన్యైః=ఇతరులైన, హరిభిశ్చ=వానరుల చేత, యుద్ధమ్=యుద్ధముచేయబడినది.

తా. గవయుడు, గవాక్షుడు, శరభుడు, గజుడు, నానిమిత్తమై ప్రాణములను త్యజించుటకు సిద్ధమైన ఇతరవానరులు గొప్ప యుద్ధము చేసిరి.

మూ. న చాతిక్రమితుం శక్యం దైవం సుగ్రీవ మానుషైః,
యత్తు శక్యం వయస్యేన సుహృదా చ పరంతప. 28
కృతం సుగ్రీవ తత్సర్వం భవతా ధర్మభీరుణా.

ప్ర. అ. సుగ్రీవ=సుగ్రీవుడా! మానుషైః=మనుష్యులచేత, దైవమ్=దైవము

అతిక్రమితుమ్=అతిక్రమించుటకు, న చ శక్యమ్=శక్యము కాదు. పరంతప=శత్రువులను పీడించువాడా ! సుగ్రీవ=సుగ్రీవా ! సుహృదా=మంచి హృదయము గల, వయస్యేన=మిత్రునిచేత, యత్తు=ఏది, శక్యమ్=శక్యమైనదో, తత్=అది, సర్వమ్=అంతా, ధర్మభీరుణా=ధర్మమునుండి భయము గల, త్వయా=నీచేత, కృతమ్=చేయబడినది.

తా. సుగ్రీవా ! మానవులు దైవమును అతిక్రమింపజాలరు. ఓ ! శత్రుసంహారకుడా ! మంచి హృదయము గల మిత్రుడు చేయగలిగిన దంతా ధర్మభీతి గల నీవు చేసినావు. 28

మూ. మిత్రకార్యం కృతమిదం భవద్భిర్వానరర్షభాః, 29
అనుజ్ఞాతా మయా సర్వే యథేష్టం గన్తుమర్హథ.

ప్ర. అ. వానరర్షభాః=వానరశ్రేష్ఠులారా ! భవద్భిః=మీచేత, ఇదమ్=ఈ, మిత్రకార్యమ్=మిత్రకార్యము, కృతమ్=చేయబడినది. సర్వే=మీరందరూ, మయా=నాచేత, అనుజ్ఞాతాః=అనుజ్ఞ ఇవ్వబడినారు. యథేష్టమ్=ఇష్టము వచ్చినట్లుగా, గన్తుమ్=వెళ్లుటకు, అర్హథ=తగియున్నారు.

తా. ఓ ! వానరశ్రేష్ఠులారా ! మీరు మిత్రులు చేయవలసిన కార్యము చేసినారు. మీ అందరికీ అనుజ్ఞ ఇచ్చుచున్నాను; మీ కిష్టమైన ప్రదేశములకు వెళ్లుడు. 29

మూ. శుశ్రువుస్తస్య యే సర్వే వానరాః పరిదేవితమ్, 30
వర్తయాంచక్రిరేఽశ్రూణి నేత్రైః కృష్ణేతరేక్షణాః.

ప్ర. అ. సర్వే=సమస్తమైన, యే=ఏ, వానరాః=వానరులు, తస్య=ఆ రాముని యొక్క, పరిదేవితమ్=విలాపమును, శుశ్రువుః=వినిరో, కృష్ణేతరేక్షణాః=పచ్చని కళ్లు గల ఆ వానరులు, నేత్రైః=నేత్రములచేత, అశ్రూణి=కన్నీళ్లను, వర్తయాంచక్రిరే=ప్రవర్తింపచేసిరి.

తా. రాముని విలాపమును విన్న వానరు లందరూ నేత్రములనుండి కన్నీళ్లు కార్చిరి. 30

మూ. తతః సర్వాణ్యనీకాని స్థాపయిత్వా విభీషణః, 31
ఆజగామ గదాపాణిస్త్వరితం యత్ర రాఘవః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, విభీషణః=విభీషణుడు, సర్వాణి=సమస్తమైన, అనీకాని=సేనలను, స్థాపయిత్వా=నిలిపి, గదాపాణిః=గద హస్తమునందు గలవాడై, రాఘవః=రాముడు, యత్ర=ఎక్కడ ఉన్నాడో అక్కడికి, త్వరితమ్=శీఘ్రముగా,

తా. ఇంతలో విభీషణుడు సైన్యముల నన్నింటినీ ధైర్యము చెప్పి నిలిపి, గద హస్తమునందు ధరించి రాముదున్న చోటికి శీఘ్రముగా వచ్చెను.31

మూ. తం దృష్ట్వా త్వరితం యాన్తం నీలాఞ్జనచయోపమమ్, 32
వానరా దుద్రువుః సర్వే మన్యమానాస్తు రావణిమ్.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ఏకోనపఞ్చాశః సర్గః.

ప్ర. అ. త్వరితమ్=శీఘ్రముగా, యాన్తమ్=వెళ్లుచున్న, నీలాఞ్జనచయోపమమ్=నల్లని కాటుక రాసితో సమానుడైన, తమ్=ఆతనిని, దృష్ట్వా=చూచి, సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, రావణిమ్=ఇంద్రజిత్తునుగా, మన్యమానాః=తలచుచు, దుద్రువుః=పారిపోయిరి.

తా. నల్లని కాటుక రాసి వలె ఉన్న ఆ విభీషణుడు శీఘ్రముగా వెళ్లుట చూచి వానరులందరూ ఇంద్రజిత్తు అని అనుకొని పారిపోయిరి. 32

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో నలుబదితొమ్మిదవ సర్గ సమాప్తము.

అథ పఞ్చాశః సర్గః

[విభీషణుని చూచి ఇంద్రజిత్తనుకొని వానరులు పారిపోవుట; సుగ్రీవుని ఆజ్ఞచేత జాంబవంతుడు వెళ్లి వాళ్లకు ధైర్యము చెప్పుట; విభీషణుడు విలపించుట; సుగ్రీవుడు ఆతనిని ఓదార్చుట, గరుత్మంతుడు వచ్చి రామలక్ష్మణులను నాగపాశమునుండి విముక్తులను చేసి వెళ్లుట. వానరులు సంతోషించుట.]

మూ. అథోవాచ మహాతేజా హరిరాజో మహాబలః,
కిమియం వ్యథితా సేనా మూఢవాతేవ నౌర్జలే. 1

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, మహాబలః=గొప్ప బలము గల, హరిరాజః=సుగ్రీవుడు, ఉవాచ=పలికెను. ఇయం సేనా=ఈ సేన, జలే=జలమునందు, మూఢవాతేవ=మూఢమైన (మరొక ఎదురుగాలిచే కొట్టబడి మూర్ఛచెందిన) వాయువు గల, నౌః ఇవ = ఓడ వలె, కిమ్=ఎందుకు, వ్యథితా=వ్యథచెందినది ?

తా. అప్పుడు గొప్ప తేజస్సు, బలము గల సుగ్రీవుడు పలికెను- "మూఢమైన వాయువుచేత ఓడ నీటిలో వ్యాకులమైనట్లు ఈ సైన్యము వ్యథ చెందిన దేమి ?"

మూ. సుగ్రీవస్య వచః శ్రుత్వా వాలిపుత్రోఽఙ్గదోఽబ్రవీత్,
న త్వం పశ్యసి రామం చ లక్ష్మణం చ మహారథమ్, 2
శరజాలచితౌ వీరావుభౌ దశరథాత్మజౌ,
శరతల్పే మహాత్మానౌ శయానౌ రుధిరోక్షితౌ. 3

ప్ర. అ. సుగ్రీవస్య=సుగ్రీవునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, వాలిపుత్రః=వాలికుమారుడైన, అఙ్గదః=అంగదుడు, అబ్రవీత్=పలికెను. శరజాలచితౌ=బాణముల సముదాయముచేత వ్యాప్తమైనవారు, రుధిరోక్షితౌ=రక్తముచేత తడపబడినవారు, శరతల్పే=శరతల్పమునందు, శయానౌ=శయనించి ఉన్నవారు, మహాత్మానౌ=మహాత్ములు, దశరథాత్మజౌ=దశరథుని కుమారులు అయిన, రామమ్=రాముణ్ణి, మహారథమ్= మహారథుడైన, లక్ష్మణం చ=లక్ష్మణునీ, త్వమ్=నీవు, న పశ్యసి=చూచుట లేదా ?

తా. సుగ్రీవుని మాటలు విని వాలిపుత్రుడైన అంగదుడు ఇట్లనెను - "మహాత్ములైన దశరథకుమారులు రాముడు, మహారథుడైన లక్ష్మణుడు బాణముల సముదాయముచేత కప్పబడి, రక్తముచేత తడిసి, శరతల్పముమీద శయనించి ఉన్నారుకదా ! నీవు ఆ వీరులను చూడలేదా ?" 3

మూ. అథాబ్రవీద్వానరేన్ద్రః సుగ్రీవః పుత్రమఙ్గదమ్,
నానిమిత్తమిదం మన్యే భవితవ్యం భయేన తు. 4

ప్ర. అ. అథ=అటుపిమ్మట, వానరేన్ద్రః=వానరరాజైన, సుగ్రీవః=సుగ్రీవుడు, పుత్రమ్=పుత్రుడైన, అఙ్గదమ్=అంగదుని గూర్చి, అబ్రవీత్=పలికెను. ఇదమ్=దీనిని, అనిమిత్తమ్=నిమిత్తము లేనిదానినిగా, న మన్యే=తలవను. భయేన=భయకారణముచేత, భవితవ్యమ్=ఉండి ఉండవలెను.

తా. పిమ్మట వానరరాజైన సుగ్రీవుడు పుత్రుడైన అంగదునితో ఇట్లు పలికెను "ఇది కారణము లేకుండా జరుగుచున్న దని అనుకొనను ; ఏదో భయకారణము ఉండి ఉండవలెను." 4

మూ. విషణ్ణవదనా హ్యేతే త్యక్తప్రహరణా దిశః,
పలాయన్తేఽత్ర హరయస్త్రాసాదుత్ఫుల్లలోచనాః. 5

ప్ర. అ. అత్ర=ఇక్కడ, ఏతే=ఈ, హరయః=వానరులు, త్రాసాత్=భయమువలన, ఉత్ఫుల్లలోచనాః=వికసించిన నేత్రములు గలవారై, త్యక్తప్రహరణాః=విడువబడిన ఆయుధములు గలవారై, విషణ్ణవదనాః=దిగులు చెందిన ముఖములు కలవారై, దిశః=దిక్కులను గూర్చి, పలాయన్తే=పారిపోవుచున్నారు.

తా. ఇక్కడ ఈ వానరులు దిగులు చెందిన ముఖములతో, భయముచేత విప్పారిన కళ్ళతో, ఆయుధములు విడచి నాల్గు దిక్కులకు పారిపోవుచున్నారు.

మూ. అన్యోన్యస్య న లజ్జన్తే న నిరీక్షన్తి పృష్ఠతః,
విప్రకర్షన్తి చాన్యోన్యం పతితం లఙ్ఘయన్తి చ. 6

ప్ర. అ. అన్యోన్యస్య=పరస్పరమునకు, న లజ్జన్తే=సిగ్గుపడుటలేదు. పృష్ఠతః=వెనుకకు, న నిరీక్షన్తి=చూచుటలేదు. అన్యోన్యమ్=పరస్పరము విప్రకర్షన్తి=లాగుచున్నారు. పతితమ్=పడిపోయినవానిని, లఙ్ఘయన్తి చ=దాటివేయుచున్నారు.

తా. ఈ వానరులు ఒకరిని చూచి ఒకరు సిగ్గు పడుటలేదు. వెనుకకు తిరిగి చూచుట లేదు. ఒకరినొకరు లాగుచున్నారు. పడిపోయినవానిని దాటి వెళ్లిపోవుచున్నారు. 6

మూ. ఏతస్మిన్నన్తరే వీరో గదాపాణిర్విభీషణః,
సుగ్రీవం వర్ధయామాస రాఘవం చ జయాశిషా. 7

ప్ర. అ. ఏతస్మిన్=ఈ, అన్తరే=మధ్యయందు, గదాపాణిః=గద హస్త

రాఘవం చ= రాముణ్ణి, జయాశిషా=జయ జయ అను ఆశీర్వాదముచేత, వర్ధయామాస=వృద్ధిపొందించెను.

తా. ఇంతలో చేతిలో గద ధరించిన వీరుడైన విభీషణుడు వచ్చి జయశబ్దమును ఉచ్చరించుచు సుగ్రీవునకు, రామునకు అభివాదనము చేసెను. 7

మూ. విభీషణం చ సుగ్రీవో దృష్ట్వా వానరభీషణమ్,
ఋక్షరాజం మహాత్మానం సమీపస్థమువాచ హ. 8

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, విభీషణమ్=విభీషణుని, వానరభీషణమ్=వానరులకు భయంకరునిగా, దృష్ట్వా=చూచి, సమీపస్థమ్=సమీపము నందున్న, మహాత్మానమ్=మహాత్ముడైన, ఋక్షరాజమ్=జాంబవంతుణ్ణి గూర్చి, ఉవాచ హ=పలికెను.

తా. వానరులు భయపడుటకు కారణము విభీషణుడే అని గ్రహించి సుగ్రీవుడు సమీపమునందున్న మహాత్ముడైన జాంబవంతునితో ఇట్లు పలికెను.

మూ. విభీషణోఽయం సంప్రాప్తో యం దృష్ట్వా వావరర్షభాః,
ద్రవన్త్యాయతసంత్రాసా రావణాత్మజశఙ్కయా. 9

ప్ర. అ. అయమ్=ఈ, విభీషణః=విభీషణుడు, సంప్రాప్తః=వచ్చినాడు. యమ్= ఎవనిని, దృష్ట్వా=చూచి, వానరర్షభాః=వానరశ్రేష్ఠులు, రావణాత్మజశఙ్కయా= ఇంద్రజిత్తు అనే శంకచేత, ఆయతసంత్రాసాః=అధికమైన భయము కలవారై, ద్రవన్తి= పారిపోవుచున్నారో.

తా. ఈ విభీషణుడు వచ్చినాడు. ఈతనినే చూచి వానరశ్రేష్ఠులు ఇంద్రజిత్తు అనే శంకచేత భయపడి పారిపోవుచున్నారు. 9

మూ. శీఘ్రమేతాన్ సుసంత్రస్తాన్బహుధా విప్రధావితాన్,
పర్యవస్థాపయాఖ్యాహి విభీషణముపస్థితమ్. 10

ప్ర. అ. సుసంత్రస్తాన్=బాగా భయపడిన, బహుధా=అనేకవిధములుగా, విప్రధావితాన్= పారిపోవుచున్న, ఏతాన్=ఈ వానరులను, శీఘ్రమ్=శీఘ్రముగా, పర్యవస్థాపయ=ధైర్యముగలవారిని చేయుము. ఉపస్థితమ్=వచ్చినవానిని, విభీషణమ్=విభీషణునిగా, ఆఖ్యాహి=చెప్పుము.

తా. భయపడి అన్ని వైపులకు పారిపోవుచున్న వీళ్లకు శీఘ్రముగా వెళ్లి ధైర్యము చెప్పుము. వచ్చినవాడు విభీషణు డని వాళ్లకు చెప్పుము. 10

మూ. సుగ్రీవేణైవముక్తస్తు జామ్బవానృక్షపార్థివః,
11

ప్ర. అ. సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, ఋక్ష పార్థివః=భల్లూకరాజైన, జామ్బవాన్=జాంబవంతుడు, ప్రధావతః=పారిపోవుచున్న, వానరాన్=వానరులను, నివర్త్య=మళ్లించి, సాన్త్వయామాస=ఓదార్చెను.

తా. భల్లూకముల రాజైన జాంబవంతుడు సుగ్రీవుని ఆజ్ఞ ప్రకారము వెళ్లి పారిపోవుచున్న వానరులను వెనుకకు మరల్చి వారికి ధైర్యము చెప్పెను. 11

మూ. తే నివృత్తాః పునః సర్వే వానరాస్త్యక్తసాధ్వసాః,
ఋక్షరాజవచః శ్రుత్వా తం చ దృష్ట్వా విభీషణమ్. 12

ప్ర. అ. సర్వే=సమస్తమైన, తే వానరాః=ఆ వానరులు, ఋక్షరాజవచః= జాంబవంతుని వచనమును, శ్రుత్వా=విని, తమ్=ఆ, విభీషణమ్=విభీషణుని, దృష్ట్వా=చూచి, త్యక్తసాధ్వసాః=విడవబడిన భయము గలవారై, పునః=మరల, నివృత్తాః=మరలిరి.

తా. ఆ వానరు లందరు జాంబవంతుని మాటలు విని, ఆ విభీషణుని చూచి, భయము విడచి మరల తిరిగి వచ్చిరి. 12

మూ. విభీషణస్తు రామస్య దృష్ట్వా గాత్రం శరైశ్చితమ్,
లక్ష్మణస్య చ ధర్మాత్మా బభూవ వ్యథితస్తదా. 13

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడైన, విభీషణస్తు=విభీషణుడైతే, శరైః=బాణ ములచేత, చితమ్=వ్యాప్తమైన, రామస్య=రామునియొక్క, గాత్రమ్=శరీరమును, లక్ష్మణస్య చ=లక్ష్మణుని శరీరమును, దృష్ట్వా=చూచి, తదా=అప్పుడు, వ్యథితః=వ్యథచెందినవాడు, బభూవ=ఆయెను.

తా. ధర్మాత్ముడైన విభీషణుడు బాణములచేత అంతటా గ్రుచ్చబడిన రామలక్ష్మణుల శరీరములు చూచి అప్పుడు చాల వ్యథ చెందెను. 13

మూ. జలక్లిన్నేన హస్తేన తయోర్నేత్రే విమృజ్య చ,
శోకసంపీడితమనా రురోద విలలాప చ. 14

ప్ర. అ. జలక్లిన్నేన=జలముచేత తడిసిన, హస్తేన=చేతితో, తయోః=వారిద్దరి యొక్క, నేత్రే=నేత్రములను, విమృజ్య చ=తుడిచి, శోకసంపీడితమనాః=శోకముచేత పీడించబడిన మనస్సు గలవాడై, రురోద=ఏడ్చెను. విలలాప చ=విలపించెను కూడ.

తా. ఆతడు నీళ్లతో తడిసిన చేతిలో వాళ్ల కళ్లు తుడిచి, శోకముచేత

మూ. ఇమౌ తౌ సత్త్వసంపన్నౌ విక్రాన్తౌ ప్రియసంయుగౌ,
ఇమామవస్థాం గమితౌ రాక్షసైః కూటయోధిభిః. 15

ప్ర. అ. సత్త్వసంపన్నౌ=బలముతో కూడినవారు, విక్రాన్తౌ=పరాక్రమవంతులు, ప్రియసంయుగౌ=ఇష్టమైన యుద్ధము గలవారు అయిన, తౌ=అట్టి, ఇమౌ=వీరిద్దరూ, కూటయోధిభిః=కపటయుద్ధము చేయు, రాక్షసైః=రాక్షసులచేత, ఇమామ్=ఈ, అవస్థామ్=అవస్థను, గమితౌ=పొందించబడినారు.

తా. అధికబలము గలవారు, పరాక్రమవంతులు, యుద్ధమునందు ఆసక్తి గలవారు అయిన అట్టి ఈ రామలక్ష్మణులను కపటయుద్ధము చేయు రాక్షసులు ఇట్టి స్థితి పొందించినారు ! 15

మూ. భ్రాతృపుత్రేణ త్వైతేన దుష్పుత్రేణ దురాత్మనా,
రాక్షస్యా జిహ్మయా బుద్ధ్యా వఞ్చితావృజువిక్రమౌ. 16

ప్ర. అ. ఋజువిక్రమౌ=కుటిలత్వములేని పరాక్రమము గల వీరు, దుష్పుత్రేణ=చెడ్డ పుత్రుడు, దురాత్మనా=చెడ్డ బుద్ధి గలవాడు అయిన, ఏతేన=ఈ, భ్రాతృపుత్రేణ=నా సోదరుని కుమారునిచేత, రాక్షస్యా=రాక్షససంబంధమైన, జిహ్మయా=వక్రమైన, బుద్ధ్యా=బుద్ధిచేత, వఞ్చితౌ=వంచింపబడినారు.

తా. కపటము ఎరుగని పరాక్రమము గల వీరిద్దరినీ దుష్టపుత్రుడు, చెడ్డ బుద్ధి కలవాడు అయిన నా సోదరుని కుమారుడు రాక్షససహజమైన కుటిల బుద్ధితో వంచించినాడు. 16

మూ. శరైరిమావలం విద్ధౌ రుధిరేణ సముక్షితౌ,
వసుధాయామిమౌ సుప్తౌ దృశ్యేతే శల్యకావివ. 17

ప్ర. అ. శరైః=బాణములచేత, అలమ్=అధికముగా, విద్ధౌ=కొట్టబడినవారు, రుధిరేణ=రక్తముచేత, సముక్షితౌ=పూయబడినవారు, వసుధాయామ్=నేలమీద, సుప్తౌ=నిద్రించుచున్నవారు అయిన, ఇమౌ=వీరిద్దరూ, శల్యకావివ=శల్యకమృగముల (శరీర మంతా ముళ్లు ఉండు మృగవిశేషముల) వలె, దృశ్యేతే=కనబడుచున్నారు.

తా. బాణములచేత అధికముగా కొట్టబడి, రక్తముతో తడిసి నేలమీద పడి ఉన్న ఈ రామలక్ష్మణులు శల్యకమృగముల వలె కనబడుచున్నారు. 17

మూ. యయోర్వీర్యముపాశ్రిత్య ప్రతిష్ఠా కాఙ్క్షితా మయా,
తావిమౌ దేహనాశాయ ప్రసుప్తౌ పురుషర్షభౌ 18

ప్ర. అ. మయా=నాచేత, యయోః=ఎవరియొక్క, వీర్యమ్=పరాక్రమ

ఇమౌ=ఈ, పురుషర్షభౌ=పురుషశ్రేష్ఠులు, దేహనాశాయ=దేహముయొక్క నాశముకొరకు, ప్రసుప్తౌ=నిద్రించుచున్నారు.

తా. ఏ రామలక్ష్మణుల పరాక్రమమును ఆశ్రయించి నేను రాజ్యము పొందవలె నని కోరుకొంటినో అట్టి ఈ మానవశ్రేష్ఠులు ప్రాణములను విడచుటకై పడియున్నారు. 18

మూ. జీవన్నద్య విపన్నోఽస్మి నష్టరాజ్యమనోరథః,
ప్రాప్తప్రతిజ్ఞశ్చ రిపుః సకామో రావణః కృతః. 19

ప్ర. అ. నష్టరాజ్యమనోరథః=నష్టమైన రాజ్యవాంఛ గల నేను, జీవన్నపి=జీవించి ఉన్నను, అద్య=ఇప్పుడు, విపన్నః=విపత్తు చెందినవాడను, అస్మి=అయినాను. రిపుః=శత్రువైన, రావణః=రావణుడు, ప్రాప్తప్రతిజ్ఞః=పొందబడిన (సీతను విడువను అనే) ప్రతిజ్ఞ కలవాడు, సకామశ్చ=కోరిక తీరినవాడు, కృతః=చేయబడినాడు.

తా. నా రాజ్యలాభాశ నశించుటచేత నేను ఇప్పుడు జీవించి ఉన్నా ఆపదలలో ఉన్నాను. శత్రువైన రావణుని ప్రతిజ్ఞ నెరవేరి వాని కోరిక తీరినది.

మూ. ఏవం విలపమానం తం పరిష్వజ్య విభీషణమ్,
సుగ్రీవః సత్త్వసంపన్నో హరిరాజోఽబ్రవీదిదమ్. 20

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, విలపమానమ్=విలపించుచున్న, తం విభీషణమ్=ఆ విభీషణుని, పరిష్వజ్య=కౌగలించుకొని, సత్త్వసంపన్నః=బలముతో కూడినవాడు, హరిరాజః=వానరరాజు అయిన, సుగ్రీవః=సుగ్రీవుడు, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. బలశాలి, వానరరాజు అయిన సుగ్రీవుడు ఈ విధముగా విలపించుచున్న విభీషణుని కౌగలించుకొని ఇట్లు పలికెను. 20

మూ. రాజ్యం ప్రాప్స్యసి ధర్మజ్ఞ లఙ్కాయాం నాత్ర సంశయః,
రావణః సహ పుత్రేణ స్వకామం నేహ లప్స్యతే. 21

ప్ర. అ. ధర్మజ్ఞ=ధర్మము తెలిసినవాడా ! లఙ్కాయామ్=లంకయందు, రాజ్యమ్=రాజ్యమును, ప్రాప్స్యసి=పొందగలవు. అత్ర=దీనివిషయమునందు, సంశయః=సంశయము, న=లేదు. రావణః=రావణుడు, సహపుత్రేణ=పుత్రునితో కూడ, స్వకామమ్=తన కోరికను, ఇహ=ఇప్పుడు, న లప్స్యతే=పొందదు.

తా. ధర్మము తెలిసిన ఓ ! విభీషణా ! నీవు లంకారాజ్యము

వారి కోరిక సఫలము కాదు. 21

మూ. న రుజాపీడితావేతావుభౌ రాఘవలక్ష్మణౌ
త్యక్త్వా మోహం వధిష్యేతే సగణం రావణం రణే. 22

ప్ర. అ. ఏతౌ=ఈ, ఉభౌ=ఇద్దరు, రాఘవలక్ష్మణౌ=రామలక్ష్మణులు, రుజా=బాధచేత, పీడితౌ=పీడించబడినవారు, న=కారు. మోహమ్=మోహమును, త్యక్త్వా=విడచి, రణే=యుద్ధమునందు, సగణమ్=గణముతోకూడిన, రావణమ్=రావణుని, వధిష్యేతే=వధించగలరు.

తా. ఈ రామలక్ష్మణు లిద్దరూ మరణమును కలిగించు బాధచేత పీడింపబడుటలేదు. కేవలము మోహము చెంది ఉన్నారు. మోహమును విడచి యుద్ధములో పరివారసహితుడైన రావణుని చంపగలరు. 22

మూ. తమేవం సాన్త్వయిత్వా తు సమాశ్వాస్య చ రాక్షసమ్,
సుషేణం శ్వశురం పార్శ్వే సుగ్రీవస్తమువాచ హ. 23

ప్ర. అ. సుగ్రీవః=సుగ్రీవుడు, తం రాక్షసమ్=ఆ విభీషణుని, ఏవమ్=ఇట్లు, సాన్త్వయిత్వా=ఓదార్చి, సమాశ్వాస్య=విశ్వాసము కలిగించి, పార్శ్వే=పార్శ్వమునందున్న, శ్వశురమ్=మామగారైన, తం సుషేణమ్=ఆ సుషేణుని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. సుగ్రీవుడు విభీషణుని ఈ విధముగా ఓదార్చి, విశ్వాసము కలిగించి, ప్రక్కనే ఉన్న మామగారైన సుషేణునితో ఇట్లు పలికెను. 23

మూ. సహ శూరైర్హరిగణైర్లబ్ధసంజ్ఞావరిందమౌ,
గచ్ఛ త్వం భ్రాతరౌ గృహ్య కిష్కిన్ధాం రామలక్ష్మణౌ. 24

ప్ర. అ. శూరైః=శూరులైన, హరిగణైః=వానరుల గణములతో కూడినవాడవై, త్వమ్= నీవు, లబ్ధసంజ్ఞౌ=పొందబడిన సంజ్ఞ గల, అరిందమౌ=శత్రుసంహారకులైన, భ్రాతరౌ= సోదరులైన, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను, గృహ్య=గ్రహించి, కిష్కిన్ధామ్=కిష్కింధను గూర్చి, గచ్ఛ=వెళ్లుము.

తా. నీవు శూరులైన వానరులతో కలిసి, సంజ్ఞ వచ్చిన శత్రుసంహారకులైన ఈ సోదరులను, రామలక్ష్మణులను తీసికొని కిష్కింధకు వెళ్లుము. 24

మూ. అహం తు రావణం హత్వా సపుత్రం సహ బాన్ధవమ్,
మైథిలీమానయిష్యామి శక్రో నష్టామివ శ్రియమ్. 25

ప్ర. అ. అహం తు=నేనైతే, సపుత్రమ్=పుత్రులలో కూడిన, సహ

ద్రుడు, నష్టామ్=నశించిన, శ్రియమివ=రాజ్యలక్ష్మిని వలె, మైథిలీమ్=సీతను, ఆనయిష్యామి= తీసికొనిరాగలను.

తా. నేను రావణుని, వాని పుత్రులను, బంధువులను సంహరించి, దేవేంద్రుడు నష్టమైన రాజ్యలక్ష్మిని తిరిగి తీసికొనివచ్చి నట్లు సీతను తీసికొని వచ్చెదను. 25

మూ. శ్రుత్వైతద్వానరేన్ద్రస్య సుషేణో వాక్యమబ్రవీత్,
దైవాసురం మహద్యుద్ధమనుభూతం సుదారుణమ్. 26

ప్ర. అ. వానరేన్ద్రస్య=సుగ్రీవునియొక్క, ఏతత్ వాక్యమ్=ఈ వాక్యమును, శ్రుత్వా=విని, సుషేణః=సుషేణుడు, అబ్రవీత్=పలికెను. దైవాసురమ్=దేవతలకు అసురులకు సంబంధించిన, సుదారుణమ్=చాల భయంకరమైన, మహత్=గొప్ప, యుద్ధమ్= యుద్ధము, అనుభూతమ్=నాచేత తెలియబడినది.

తా. సుగ్రీవుని వాక్యమును విని సుషేణుడు ఇట్లు పలికెను. "దేవాసురుల మధ్య జరిగిన చాల భయంకరమైన యుద్ధమును గూర్చి నాకు తెలియును".26

మూ. తదా స్మ దానవా దేవాన్ శరసంస్పర్శకోవిదాః,
నిజఘ్నుః శస్త్రవిదుషశ్ఛాదయన్తో ముహుర్ముహుః. 27

ప్ర. అ. తదా=అప్పుడు, శరసంస్పర్శకోవిదాః=బాణప్రయోగమునందు నేర్పరులైన, దానవాః=దానవులు, శస్త్రవిదుషః=శస్త్రములయందు పండితులైన, దేవాన్=దేవతలను, ముహుర్ముహుః=మాటిమాటికి, ఛాదయన్తః=తమను తాము కప్పుకొనుచున్నవారై, నిజఘ్నుః=కొట్టిరి.

తా. "అప్పుడు బాణప్రయోగమునందు నేర్పు గల దానవులు మాటి మాటికి అంతర్ధానము చెందుచు, అస్త్రములయందు సమర్థులైన దేవతలను కొట్టిరి". 27

మూ. తానార్తాన్నష్టసంజ్ఞాంశ్చ గతాసూంశ్చ బృహస్పతిః,
విద్యాభిర్మన్త్రయుక్తాభిరోషధీభిశ్చికిత్సతి. 28

ప్ర. అ. బృహస్పతిః=బృహస్పతి, ఆర్తాన్=పీడితులు, నష్టసంజ్ఞాన్=నష్ట మైన సంజ్ఞగలవారు, గతాసూంశ్చ=పోయిన ప్రాణములు గలవారు అయిన, తాన్=ఆ దేవతలను, మన్త్రయుక్తాభిః=మంత్రములతో కూడిన, విద్యాభిః=విద్యలచేతను, ఓషధీభిః=ఓషధులచేతను, చికిత్సతి=చికిత్స చేసెను.

తా. "ఆ దేవతలలో కొందరు పీడితులైరి. కొందరు మూర్ఛ చెందిరి. కొందరు మరణించిరి. వారందరికి బృహస్పతి మంత్రములతో కూడిన విద్యచేత

ఓషధులచేత చికిత్స చేసెను." 28

మూ. తాన్యోషధాన్యానయితుం క్షీరోదం యాన్తు సాగరమ్
జవేన వానరాః శీఘ్రం సంపాతిపనసాదయః. 29

ప్ర. అ. తాని=ఆ, ఔషధాని=ఔషధములను, ఆనయితుమ్=తీసికొనివచ్చుటకు, సంపాతిపనసాదయః=సంపాతి, పనసుడు మొదలైన, వానరాః=వానరులు, జవేన=వేగముతో, శీఘ్రమ్=శీఘ్రముగా, క్షీరోదమ్=క్షీరము ఉదకముగా గల, సాగరమ్=సముద్రమును గూర్చి, యాన్తు=వెళ్లెదరుగాక.

తా. "సంపాతి, పనసుడు మొదలైన వానరులు ఆ ఔషధములను తీసికొని వచ్చుటకై వెంటనే, క్షీరసముద్రమునకు వేగముగా వెళ్లెదరుగాక." 29

మూ. హరయస్తు విజానన్తి పార్వతీస్తా మహౌషధీః,
సంజీవకరణీం దివ్యాం విశల్యాం దేవనిర్మితామ్. 30

ప్ర. అ. హరయః=వానరులు, పార్వతీః=పర్వతములకు సంబంధించిన, తాః మహౌషధీః=ఆ మహౌషధులను, దివ్యామ్=దివ్యమైన, సంజీవకరణీమ్=(బ్రతికించు) సంజీవకరణిని, దేవనిర్మితామ్=దేవతలచేత నిర్మింపబడిన, విశల్యామ్=(శల్యములను తొలగించు) విశల్య అను ఓషధిని, విజానన్తి= ఎరుగుదురు.

తా. "దివ్యమైన సంజీవకరణిని, దేవతలు సృజించిన విశల్యకరణిని, ఇతరములైన పర్వతములందు లభించే ఓషధులను ఆ వానరులు ఎరుగుదురు." 30

మూ. చన్ద్రశ్చ నామ ద్రోణశ్చ క్షీరోదే సాగరోత్తమే,
అమృతం యత్ర మథితం తత్ర తే పరమౌషధీ. 31

ప్ర. అ. యత్ర=దేనియందు, అమృతమ్=అమృతము, మథితమ్=మథించబడినదో, అట్టి, సాగరోత్తమే=సాగరములలో ఉత్తమమైన, క్షీరోదే=క్షీరసముద్రమునందు, చన్ద్రశ్చ= చంద్రము, ద్రోణశ్చ=ద్రోణము అను, పర్వతము లున్నవి. తే=ఆ, పరమౌషధీ= శ్రేష్ఠములైన రెండు ఓషధులు, తత్ర=అక్కడ ఉన్నవి.

తా. అమృతము మథించిన సముద్రశ్రేష్ఠమైన క్షీరసముద్రములో చంద్రము, ద్రోణము అను పర్వతము లున్నవి. సంజీవకరణి, విశల్యకరణి అను పరమౌషధులు ఆ పర్వతముల మీద ఉన్నవి. 31

మూ. తౌ తత్ర విహితౌ దేవైః పర్వతౌ తౌ మహోదధౌ,
అయం వాయుసుతో రాజన్ హనూమాంస్తత్ర గచ్ఛతు. 32

మహోదధౌ=మహాసముద్రమునందు, దేవైః=దేవతలచేత, విహితౌ=నిర్మించబడినవి. రాజన్=రాజా ! వాయుసుతః=వాయుపుత్రుడైన, అయమ్=ఈ, హనుమాన్=హనుమంతుడు, తత్ర=అక్కడికి, గచ్ఛతు=వెళ్లుగాక.

తా. "ఆ రెండు పర్వతములను దేవతలు ఆ క్షీరసముద్రమునందు ఉంచినారు. రాజా ! వాయుపుత్రుడైన ఈ హనుమంతుని అక్కడికి పంపుము." 32

మూ. ఏతస్మిన్నన్తరే వాయుర్మేఘాంశ్చాపి సవిద్యుతః,
పర్యస్యన్ సాగరే తోయం కమ్పయన్నివ పర్వతాన్. 33

ప్ర. అ. ఏతస్మిన్=ఈ, అన్తరే=మధ్యకాలములో, సవిద్యుతః=మెరుపులతో కూడిన, మేఘాంశ్చాపి=మేఘములను, సాగరే=సముద్రమునందు, తోయమ్=ఉదకమును, పర్యస్యన్=చిమ్మివేయుచు, వాయుః=వాయువు, పర్వతాన్=పర్వతములను, కమ్పయన్నివ=కంపింపచేయుచున్నది వలె, బయలుదేరెను.

తా. ఇంతలో మెరుపులతో కూడిన మేఘములను, సముద్రములోని జలమును చిమ్మివేయుచు, పర్వతములను కూడ కంపింపచేయుచున్నదా అన్నట్లు తీవ్రమైన వాయువు వీచెను. 33

మూ. మహతా పక్షవాతేన సర్వద్వీపమహాద్రుమాః,
నిపేతుర్భగ్నవిటపాః సలిలే లవణామ్భసి. 34

ప్ర. అ. సర్వద్వీపమహాద్రుమాః=అన్ని ద్వీపములందు ఉన్న మహావృక్షములు, మహతా=గొప్పదైన, పక్షవాతేన=రెక్కల గాలిచేత, భగ్నవిటపాః=విరగగొట్టబడిన కొమ్మలు గలవై, లవణామ్భసి=లవణసముద్రమునందు, సలిలే=ఉదకమునందు, నిపేతుః=పడినవి.

తా. అన్ని ద్వీపములందు ఉన్న మహావృక్షములు రెక్కలనుండి పుట్టిన పెద్దగాలికి కొమ్మలు విరిగిపోగా లవణసముద్రజలములో పడిపోయినవి. 34

మూ. అభవన్ పన్నగాస్త్రస్తా భోగినస్తత్ర వాసినః,
శీఘ్రం సర్వాణి యాదాంసి జగ్ముశ్చ లవణార్ణవమ్. 35

ప్ర. అ. పన్నగాః=సర్పములు, త్రస్తాః=భయపడినవి, అభవన్=అయినవి. తత్ర=అక్కడ, వాసినః=నివసించుచున్న, భోగినః=సర్పములు, సర్వాణి=సమస్తమైన, యాదాంసి=జలజంతువులు, శీఘ్రమ్=శీఘ్రముగా, లవణార్ణవమ్=లవణసముద్రమును గూర్చి, జగ్ముః=వెళ్లినవి.

తా. సర్పములు ఎంతో భయపడెను. అక్కడ నివసించు సర్పములు

సమస్తమైన జలజంతువులు శీఘ్రముగా లవణసముద్రములో ప్రవేశించెను. 35

మూ. తతో ముహూర్తాద్గరుడం వైనతేయం మహాబలమ్,
వానరా దదృశుః సర్వే జ్వలన్తమివ పావకమ్. 36

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, ముహూర్తాత్=ముహూర్తకాలములో, జ్వలన్తమ్=మండుచున్న, పావకమ్ ఇవ=అగ్ని వలె ఉన్న, వైనతేయమ్=వినతాపుత్రుడైన, మహాబలమ్=గొప్ప బలము గల, గరుడమ్= గరుత్మంతుణ్ణి, దదృశుః=చూచిరి.

తా. పిమ్మట మరుక్షణమునందే, మండుచున్న అగ్ని వలె ఉన్న వినతా కుమారుడు, మహాబలశాలీ అయిన గరుత్మంతుడు వానరులకు కనబడెను.36

మూ. తమాగతమభిప్రేక్ష్య నాగాస్తే సంప్రదుద్రువుః,
యైస్తు తౌ పురుషౌ బద్ధౌ శరభూతైర్మహాబలైః. 37

ప్ర. అ. శరభూతైః=బాణములుగా అయిన, మహాబలైః=గొప్ప బలము గల, యైః= వేటిచేత, తౌ=ఆ, పురుషౌ=రామలక్ష్మణులు, బద్ధౌ=కట్టబడిరో, తే=ఆ, నాగాః=నాగములు, ఆగతమ్=వచ్చిన, తమ్=ఆ గరుత్మంతుని, ప్రేక్ష్య=చూచి, సంప్రదుద్రువుః=పారిపోయినవి.

తా. బాణములుగా అయి ఆ రామలక్ష్మణులను బంధించి ఉన్న మహాబలము గల నాగము లన్నీ గరుత్మంతుడు వచ్చుట చూచి పారిపోయినవి.

మూ. తతః సుపర్ణః కాకుత్స్థౌ స్పృష్ట్వా ప్రత్యభినన్ద్య చ,
విమమర్శ చ పాణిభ్యాం ముఖే చన్ద్రసమప్రభే. 38

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సుపర్ణః=గరుత్మంతుడు, కాకుత్స్థౌ= రామలక్ష్మణులను, స్పృష్ట్వా=స్పృశించి, ప్రత్యభినన్ద్య చ=(జయాశీస్సుచేత) అభినందించి, పాణిభ్యామ్=హస్తములచేత, చన్ద్రసమప్రభే=చంద్రునితో సమానమైన కాంతి గల, ముఖే= ముఖములను, విమమర్శ చ=నిమిరెను.

తా. పిమ్మట గరుత్మంతుడు ఆ రామలక్ష్మణులను స్పృశించి, అభినందించి, చంద్రునివంటి వారి ముఖములను చేతులతో నిమిరెను. 38

మూ. వైనతేయేన సంస్పృష్టాస్తయోః సంరురుహుర్వ్రణాః,
సువర్ణే చ తనూ స్నిగ్ధే తయోరాశు బభూవతుః. 39

ప్ర. అ. వైనతేయేన=గరుత్మంతునిచేత, సంస్పృష్టాః=స్పృశించబడిన, తయోః= వారియొక్క, వ్రణాః=గాయములు, సంరురుహుః=మొలచినవి (మానిపో

వ=మంచి రంగు గలవి, స్నిగ్ధే=నున్ననివిగాను, బభూవతుః=అయినవి.

తా. గరుత్మంతుడు స్పృశించగానే రామలక్ష్మణుల గాయములు మానిపోయెను. వెంటనే వారి శరీరములు గూడ మంచి రంగుతో నున్నగా అయినవి. 39

మూ. తేజో వీర్యం బలం చౌజ ఉత్సాహశ్చ మహాగుణాః,
ప్రదర్శనం చ బుద్ధిశ్చ స్మృతిశ్చ ద్విగుణం తయోః. 40

ప్ర. అ. తయోః=వారిద్దరియొక్క, తేజః=తేజస్సు, వీర్యమ్=పరాక్రమము, ఉత్సాహశ్చ=ఉత్సాహము, మహాగుణాః=ఇతరములైన గొప్ప గుణములు, ప్రదర్శనమ్= సూక్ష్మవిషయజ్ఞానము, బుద్ధిశ్చ=బుద్ధి, స్మృతిశ్చ=స్మృతి, ద్విగుణమ్=రెండురెట్లుగా అయినవి.

తా. ఆ రామలక్ష్మణుల తేజస్సు, వీర్యము, బలము, ఉత్సాహము, ఇతరమహాగుణములు, సూక్ష్మవిషయజ్ఞానము, బుద్ధి, స్మృతి రెట్టింపు అయినవి.

మూ. తావుత్థాప్య మహాతేజా గరుడో వాసవోపమౌ,
ఉభౌ చ సస్వజే హృష్టో రామశ్చైనమువాచ హ. 41

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సుగల, గరుడః=గరుత్మంతుడు, వాసవోపమౌ= ఇంద్రునితో సమానులైన, తౌ=వారిద్దరిని, ఉత్థాప్య=లేవదీసి, ఉభౌ=ఇద్దరినీ, సస్వజే=కౌగలించుకొనెను. రామశ్చ=రాముడు కూడ, హృష్టః=సంతోషించినవాడై, ఏనమ్=ఈతవిని గూర్చి, ఉవాచ హ=పలికెను.

తా. మహాతేజఃశాలియైన గరుత్మంతుడు ఇంద్రునితో సమానులైన ఆ రామలక్ష్మణులను లేవదీసి వారిద్దరినీ కౌగలించుకొనెను. రాముడు సంతోషించి ఆతనితో ఇట్లనెను. 41

మూ. భవత్ప్రసాదాద్వ్యసనం రావణిప్రభవం మహత్,
ఆవామిహ వ్యతిక్రాన్తౌ పూర్వవద్ బలినౌ కృతౌ. 42

ప్ర. అ. భవత్ప్రసాదాత్=నీ అనుగ్రహమువలన, ఆవామ్=మేమిద్దరము, రావణిప్రభవమ్=ఇంద్రజిత్తువలన కలిగిన, మహత్=గొప్ప, వ్యసనమ్=ఆపదను, ఇహ=ఇప్పుడు వ్యతిక్రాన్తౌ=దాటినాము. పూర్వవత్=పూర్వమునందు వలె, బలినౌ=బలము కలవారముగా, కృతౌ=చేయబడినాము.

తా. నీ అనుగ్రహముచేత మే మిద్దరమూ ఇప్పుడు ఇంద్రజిత్తువలన కలిగిన గొప్ప ఆపదను దాటితిమి. పూర్వమువలె బలముకలవార మైతిమి. 42

మూ. యథా తాతం దశరథం యథాజం చ పితామహమ్,
తథా భవన్తమాసాద్య హృదయం మే ప్రసీదతి. 43

ప్ర. అ. భవన్తమ్=నిన్ను, ఆసాద్య=పొంది, తాతమ్=తండ్రియైన, దశరథమ్= దశరథునిపొంది, యథా=ఎట్లో, పితామహమ్=పితామహుడైన, అజం చ=అజుని పొంది, యథా=ఎట్లో, తథా=అట్లే, మే=నాయొక్క, హృదయమ్=హృదయము, ప్రసీదతి=ప్రసన్న మగుచున్నది.

తా. నిన్ను చూచుటచే నా మనస్సు నా తండ్రియైన దశరథమహారాజును చూచినట్లు, పితామహుడైన అజమహారాజును చూచినట్లు ప్రసన్నమగుచున్నది.

మూ. కో భవాన్రూపసంపన్నో దివ్యస్రగనులేపనః,
వసానో విరజే వస్త్రే దివ్యాభరణభూషితః 44

ప్ర. అ. రూపసంపన్నః=మంచి రూపముతో కూడినవాడవు, దివ్యస్రగనులేపనః=దివ్యములైన పుష్పమాలలు, చందనాదులు గలవాడవు, విరజే=పరాగము లేని, వస్త్రే=వస్త్రములను, వసానః=ధరించినవాడవు, దివ్యాభరణభూషితః=దివ్యములైన ఆభరణములచేత అలంకరింపబడినవాడవు అయిన, భవాన్=నీవు, కః=ఎవడవు ?

తా. నీ రూపము చాల అందముగా ఉన్నది. దివ్యములైన పుష్పమాలలను, చందనాద్యనులేపనములను శరీరమునకు పూసికొను సుగంధ ద్రవ్యములను, మాయని వస్త్రములను ధరించినావు. దివ్యములైన అలంకారములు అలంకరించుకొన్నావు. నీవు ఎవరవు ? 44

మూ. తమువాచ మహాతేజా వైనతేయో మహాబలః,
పతత్త్రిరాజః ప్రీతాత్మా హర్షపర్యాకులేక్షణః. 45

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గలవాడు, మహాబలః=గొప్ప బలము గలవాడు, పతత్త్రిరాజః=పక్షిరాజు అయిన, వైనతేయః=గరుత్మంతుడు, ప్రీతాత్మా=సంతోషించిన మనస్సు గలవాడై, హర్షపర్యాకులేక్షణః=సంతోషముచేత వ్యాకులమైన నేత్రములు గలవాడై, తమ్=ఆ రాముణ్ణిగూర్చి, ఉవాచ=పలికెను.

తా. గొప్ప తేజోబలములు గల, పక్షిరాజైన ఆ గరుత్మంతుడు సంతోషించిన మనస్సు గలవాడై, ఆనందముచేత వ్యాకులమైన నేత్రములతో రామునితో ఇట్లనెను. 45

మూ. అహం సఖా తే కాకుత్స్థ ప్రియః ప్రాణో బహిశ్చరః,
గరుత్మానిహ సంప్రాప్తో యువయోః సాహ్యకారణాత్. 46

ప్ర. అ. కాకుత్స్థ=రామా ! అహమ్=నేను, తే=నీకు, ప్రియః=ఇష్టుడైన, సఖా=స్నేహితుడు, బహిశ్చరః=బైట సంచరించు, ప్రాణః=ప్రాణము అయిన,

త్వాత్=సాహాయ్యము నిమిత్తమై, ఇహ=ఇక్కడికి, సంప్రాప్తః=వచ్చినాను.

తా. రామా ! నేను నీ ప్రియమిత్రుడను. బైట సంచరించు ప్రాణమువంటివాడను. నా పేరు గరుత్మంతుడు. మీ ఇద్దరికీ సాహాయ్యము చేయుటకై ఇక్కడికి వచ్చినాను. 46

మూ. అసురా వా మహావీర్యా వానరా వా మహాబలాః,
సురాశ్చాపి సగన్ధర్వాః పురస్కృత్య శతక్రతుమ్, 47
నేమం మోక్షయితుం శక్తాః శరబన్ధం సుదారుణమ్,
మాయాబలాదిన్ద్రజితా నిర్మితం క్రూరకర్మణా. 48

ప్ర. అ. క్రూరకర్మణా=క్రూరమైన కర్మ గల, ఇన్ద్రజితా=ఇంద్రజిత్తుచేత, మాయాబలాత్=మాయాబలమువలన, నిర్మితమ్=నిర్మించబడిన, సుదారుణమ్=చాల భయంకరమైన, ఇమమ్=ఈ, శరబన్ధమ్=శరబంధమును, మోక్షయితుమ్=విడిపించుటకు, మహావీర్యాః=గొప్ప పరాక్రమముగల, అసురాః వా=అసురులుగాని, మహాబలాః=గొప్ప బలము గల, వానరాః వా=వానరులుగాని, శతక్రతుమ్=దేవేంద్రుని, పురస్కృత్య=ముందు ఉంచుకొని వచ్చిన, సగన్ధర్వాః=గంధర్వులతో కూడిన, సురాశ్చాపి=దేవతలుగాని, న శక్తాః=సమర్థులు కారు.

తా. క్రూరకర్మ గల ఇంద్రజిత్తు మాయాబలముచేత చేసిన చాల భయంకరమైన ఈ శరబంధమును గొప్ప పరాక్రమము గల అసురులుగాని, మహాబలవంతులైన వానరులుగాని, దేవేంద్రునితో సహా సురులుగాని, గంధర్వులుగాని విడిపింపజాలరు. 47, 48

మూ. ఏతే నాగాః కాద్రవేయా స్తీక్ష్ణదంష్ట్రా విషోల్బణాః,
రక్షోమాయాప్రభావేణ శరా భూతాస్త్వదాశ్రితాః. 49

ప్ర. అ. తీక్ష్ణదంష్ట్రాః=తీక్ష్ణమైన కోరలు గలవి, విషోల్బణాః=విషముచేత తీవ్రములు అయిన, కాద్రవేయాః=కద్రుపుత్రులైన, ఏతే నాగాః=ఈ నాగులు, రక్షోమాయాప్రభావేణ=రాక్షసుని మాయాప్రభావముచేత, శరాః=బాణములుగా, భూత్వా=అయి, త్వదాశ్రితాః=నిన్ను ఆశ్రయించినవి.

తా. తీక్ష్ణమైన కోరలుగలవి, విషముచేత తీవ్రములు, కద్రుపుత్రులు అయిన ఈ నాగములు రాక్షసుని మాయాప్రభావము చేత బాణములై నిన్ను ఆక్రమించినవి. 49

మూ. సభాగ్యశ్చాసి ధర్మజ్ఞ రామ సత్యపరాక్రమ,
లక్ష్మణేన సహా భ్రాత్రా సమరే రిపుసూదినా, 50

ప్ర. అ. ధర్మజ్ఞ = ధర్మము తెలిసినవాడా! సత్యపరాక్రమ = సత్యమైన పరాక్రమము కలవాడా! రామ = రామా! సమరే = యుద్ధమునందు, శత్రుఘాతినా = శత్రువులను చంపువాడైన, భ్రాత్రా = సోదరుడైన, లక్ష్మణేన సహ = లక్ష్మణునితో కూడ, సభాగ్యః = భాగ్యము కలవాడవు, అసి = అయి ఉన్నావు.

తా. ధర్మము తెలిసినవాడా! సత్యమైన పరాక్రమము గలవాడా! రామా! యుద్ధములో శత్రుసంహారకుడైన నీ సోదరుడైన లక్ష్మణుడు, నీవు కూడ భాగ్యవంతులు. 50

మూ. ఇమం శ్రుత్వా తు వృత్తాన్తం త్వరమాణోఽహమాగతః,
సహసైవావయోః స్నేహాత్సఖిత్వమనుపాలయన్. 51

ప్ర. అ. అహమ్ = నేను, ఇమమ్ = ఈ, వృత్తాన్తమ్ = వృత్తాంతమును, శ్రుత్వా = విని, ఆవయోః = మనయొక్క, స్నేహాత్ = స్నేహమువలన, సఖిత్వమ్ = మిత్రత్వమును, అనుపాలయన్ = పాలించుచు, సహసైవ = వెంటనే, త్వరమాణః = తొందరపడుచు, ఆగతః = వచ్చినాను.

తా. నేను ఈ వృత్తాంతమును విని మన ఇద్దరి మధ్య స్నేహమువలన ఆ స్నేహమును పాలించుచు, తొందరపడుచు వెంటనే వచ్చినాను. 51

మూ. మోక్షితౌ చ మహాఘోరాదస్మాత్సాయకబన్ధనాత్,
అప్రమాదశ్చ కర్తవ్యో యువాభ్యాం నిత్యమేవ చ. 52

ప్ర. అ. మహాఘోరాత్ = చాల భయంకరమైన, అస్మాత్ = ఈ, సాయకబన్ధనాత్ = బాణముల బంధనమునుండి, మోక్షితౌ చ = విడిపింపబడినారు. యువాభ్యామ్ = మీ ఇద్దరి చేత, నిత్యమేవ చ= ఎల్లప్పుడు, అప్రమాదః = ఏమరిపాటు లేకుండుట, కర్తవ్యః = చేయదగినది.

తా. మీరు చాల భయంకరమైన ఈ బాణబంధమునుండి విడిపింపబడినారు. ఎల్లప్పుడు మీరు ఏమరిపాటు లేకుండా ఉండవలెను. 52

మూ. ప్రకృత్యా రాక్షసాః సర్వే సఙ్గ్రామే కూటయోధినః,
శూరాణాం శుద్ధభావానాం భవతామార్జవం బలమ్. 53

ప్ర. అ. ప్రకృత్యా = స్వభావముచేత, సర్వే = సమస్తమైన, రాక్షసాః = రాక్షసులు, సఙ్గ్రామే = యుద్ధమునందు, కూటయోధినః = కపటముగా యుద్ధముచేయువారు. శూరాణామ్ = శూరులు, శుద్ధభావానామ్ = పరిశుద్ధమైన భావము కలవారు అయిన, భవతామ్ = మీకు, ఆర్జవమ్ = ఋజుత్వము, బలమ్ = బలము.

తా. యుద్ధములో కపటముగా యుద్ధము చేయుట రాక్షసుల స్వభావము. శూరులు, పరిశుద్ధమైన మనోభావము గలవారు అయిన మీకు ఋజుత్వము (వక్రబుద్ధి లేకపోవుట) బలము. 53

మూ. తన్న విశ్వసనీయం వో రాక్షసానాం రణాజిరే,
ఏతేనైవోపమానేన నిత్యం జిహ్మా హి రాక్షసాః. 54

ప్ర. అ. తత్ = ఆ కారణమువలన, రణాజిరే = యుద్ధభూమియందు, వః = మీకు, రాక్షసానామ్ = రాక్షసుల విషయమున, న విశ్వసనీయమ్ = విశ్వసింపదగినది కాదు. ఏతేన = ఈ, ఉపమానేనైవ = దృష్టాంతముచేతనే, రాక్షసాః = రాక్షసులు, నిత్యమ్ = ఎల్లప్పుడూ, జిహ్మాః హి = వక్రమైనవారు కదా.

తా. రాక్షసులు ఎల్లప్పుడు వక్రస్వభావము గలవారు అనుటకు ఇంద్రజిత్తు చేసినదే దృష్టాంతము. అందుచే యుద్ధభూమిలో మీరు రాక్షసులను విశ్వసించకూడదు. 54

మూ. ఏవముక్త్వా తదా రామం సుపర్ణః స మహాబలః,
పరిష్వజ్య చ సుస్నిగ్ధమాప్రష్టుముపచక్రమే. 55

ప్ర. అ. మహాబలః = గొప్ప బలము గల, సః సుపర్ణః = ఆ గరుత్మంతుడు, తదా = అప్పుడు, రామమ్ = రాముణ్ణి గూర్చి, ఏవమ్ = ఇట్లు, ఉక్త్వా = పలికి, సుస్నిగ్ధమ్ = చాల స్నేహపూర్వకముగా, పరిష్వజ్య చ = కౌగలించుకొని, ఆప్రష్టుమ్ = అడుగుటకు (అనుజ్ఞ తీసికొనుటకు) ఉపచక్రమే = ఉపక్రమించెను.

తా. గొప్ప బలము గల ఆ గరుత్మంతుడు రామునితో ఇట్లు పలికి, స్నేహపూర్వకముగా కౌగలించుకొని వెళ్లుటకు అనుజ్ఞ వేడుటకు ప్రారంభించెను.

మూ. సఖే రాఘవ ధర్మజ్ఞ రిపూణామపి వత్సల,
అభ్యనుజ్ఞాతుమిచ్ఛామి గమిష్యామి యథాసుఖమ్. 56

ప్ర. అ. ధర్మజ్ఞ = ధర్మము నెరిగినవాడా! రిపూణామపి = శత్రువుల విషయమున గూడ, వత్సల = ప్రేమగలవాడా! సఖే = మిత్రుడవైన, రామ = రామా! అభ్యనుజ్ఞాతుమ్ = అనుజ్ఞ ఇచ్చుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను. యథాసుఖమ్ = సుఖముగా, గమిష్యామి = వెళ్లెదను.

తా. ధర్మము తెలిసినవాడా! శత్రువులను కూడ ప్రేమించువాడా! మిత్రుడవైన రామా! నేను సుఖముగా వెళ్లెదను; అనుజ్ఞ ఇవ్వవలె నని కోరుచున్నాను. 56

మూ. న చ కౌతూహలం కార్యం సఖిత్వం ప్రతి కాఙ్క్షిణా,
కృతకర్మా రణే వీర సఖిత్వం ప్రతివేత్స్యసి. 57

ప్ర. అ. వీర = వీరుడా! కాఙ్క్షిణా = తెలుసుకొనవలె నని కోరుచున్న నీచేత, సఖిత్వమ్ ప్రతి = స్నేహమును గూర్చి, కౌతూహలమ్ = ఆసక్తి, న కార్యమ్ = చేయదగిన కాదు. రణే = యుద్ధమునందు, కృతకర్మా = చేయబడిన కర్మ గలవాడవై, సఖిత్వమ్ = స్నేహమును, ప్రతివేత్స్యసి = తెలిసికొనగలవు.

తా. నీవు మన కిద్దరికి స్నేహము ఎట్లు ఏర్పడినది అని తెలిసికొనుటకు అభిలాషను చూపవద్దు. యుద్ధమునందు శత్రుసంహారము పూర్తిచేసిన పిదప నీకు తెలియగలదు. 57

మూ. బాలవృద్ధావశేషాం తు కృత్వా లఙ్కాం శరోర్మిభిః,
రావణం తు రిపుం హత్వా సీతాం త్వం ప్రతిపత్స్యసే. 58

ప్ర. అ. లఙ్కామ్ = లంకను, శరోర్మిభిః = బాణతరంగములచేత, బాలవృద్ధావశేషామ్ = బాలులు, వృద్ధులు మిగిలిన దానినిగా, కృత్వా = చేసి, రిపుమ్ = శత్రువైన, రావణమ్ = రావణుని, హత్వా = చంపి, త్వమ్ = నీవు, సీతామ్ = సీతను, ప్రతిపత్స్యసే = పొందగలవు.

తా. నీవు బాణతరంగములచేత లంకలో బాలులు, వృద్ధులు మాత్రమే మిగులునట్లు చేసి, శత్రువైన రావణుని సంహరించి సీతను పొందగలవు. 58

మూ. ఇత్యేవముక్త్వా వచనం సుపర్ణః శీఘ్రవిక్రమః,
రామం చ నీరుజం కృత్వా మధ్యే తేషాం వనౌకసామ్. 59
ప్రదక్షిణం తతః కృత్వా పరిష్వజ్య చ వీర్యవాన్,
జగామాకాశమావిశ్య సుపర్ణః పవనో యథా. 60

ప్ర. అ. సుపర్ణః = మంచి రెక్కలుగలవాడు, శీఘ్రవిక్రమః = శీఘ్రమైన గమనము గలవాడు, వీర్యవాన్ = పరాక్రమవంతుడు అయిన, సుపర్ణః = గరుత్మంతుడు, తేషామ్ = ఆ, వనౌకసామ్ = వానరులయొక్క, మధ్యే = మధ్యయందు, ఇత్యేవమ్ = ఇట్లు, వచనమ్ = వచనమును, ఉక్త్వా = పలికి, రామమ్ = రాముణ్ణి, నీరుజమ్ = బాధలేనివానినిగా, కృత్వా = చేసి, తతః = అటు పిమ్మట, ప్రదక్షిణం కృత్వా = ప్రదక్షిణముచేసి, పరిష్వజ్య చ = కౌగలించుకొని, పవనో యథా = వాయువువలె, ఆకాశమ్ = ఆకాశమును, ఆవిశ్య = ప్రవేశించి, జగామ = వెళ్లెను.

తుడు అయిన గరుత్మంతుడు రామునితో ఇట్లు పలికి, ఆ వానరుల మధ్య రాముని బాధను తొలగించి, ప్రదక్షిణము చేసి, కౌగలించుకొని, వాయువు వలె, ఆకాశములో ప్రవేశించి వెళ్లిపోయెను. 60

మూ. నీరుజౌ రాఘవౌ దృష్ట్వా తతో వానరయూథపాః,
సింహనాదాంస్తదా నేదుర్లాఙ్గూలం దుధువుశ్చ తే. 61

ప్ర. అ. తతః = అటుపిమ్మట, వానరయూథపాః = వానరసేనా నాయకులు, రాఘవౌ = రామలక్ష్మణులను, నీరుజౌ = బాధ లేనివారినిగా, దృష్ట్వా = చూచి, తదా = అప్పుడు, సింహనాదాన్ = సింహనాదములను, నేదుః = ధ్వని చేసిరి. (చేసిరి) తే = వాళ్లు, లాఙ్గూలమ్ = తోకను, దుధువుశ్చ = దులిపిరి.

తా. పిమ్మట వానరసేనానాయకులు రామలక్ష్మణులు పీడావిముక్తులైనట్లు చూచి, సింహనాదములు చేయుచు, తోకలు ఝాడించిరి. 61

మూ. తతో భేరీః సమాజఘ్నుర్మృదఙ్గాంశ్చాప్యవాదయన్,
దధ్ముః శఙ్ఖాన్ సంప్రహృష్టాః క్ష్వేలన్త్యపి యథాపురమ్. 62

ప్ర. అ. తతః = అటుపిమ్మట, భేరీః = భేరులను, సమాజఘ్నుః = కొట్టిరి. మృదఙ్గాంశ్చాపి = మృదంగములను కూడ, అవాదయన్ = వాయించిరి. శఙ్ఖాన్ = శంఖములను, దధ్ముః = పూరించిరి. యథాపురమ్ = పూర్వమునందు వలె, క్ష్వేలన్త్యపి = అరచిరి.

తా. పిమ్మట ఆ వానరులు పూర్వము వలె అరచుచు ఆనందముతో భేరీలను మ్రోగించిరి. మృదంగములను వాయించిరి. శంఖములను పూరించిరి.62

మూ. అపరే స్ఫోట్య విక్రాన్తా వానరా నగయోధినః,
ద్రుమానుత్పాట్య వివిధాంస్తస్థుః శతసహస్రశః. 63

ప్ర. అ. నగయోధినః = పర్వతములతో యుద్ధము చేయు, విక్రాన్తాః = పరాక్రమవంతులైన, అపరే = మరికొందరు, వానరాః = వానరులు, స్ఫోట్య = భుజములు చరచి, శతసహస్రశః = వందలకొలది వేలకొలది, వివిధాన్ = అనేక విధములైన, ద్రుమాన్ = వృక్షములను, ఉత్పాట్య = పెకిలించి, తస్థుః = నిలచిరి.

తా. పర్వతములతో యుద్ధము చేయు మరికొందరు పరాక్రమవంతులైన వానరులు భుజములు చరచుచు, వందలకొలది వేలకొలది అనేకవిధములైన వృక్షములను పెకలించి నిలిచిరి. 63

మూ. విసృజన్తో మహానాదాంస్త్రాసయన్తో నిశాచరాన్,
లఙ్కాద్వారాణ్యుపాజగ్ముర్యుద్ధకామాః ప్లవఙ్గమాః. 64

ప్ర. అ. ప్లవఙ్గమాః = వానరులు, మహానాదాన్ = గొప్పధ్వనులను, విసృజన్తః = విడచుచు, నిశాచరాన్ = రాక్షసులను, త్రాసయన్తః = భయపెట్టుచు, యుద్ధకామాః = యుద్ధమునందు కోరికగలవారై, లఙ్కాద్వారాణి = లంకాద్వారములను, ఉపాజగ్ముః = చేరిరి.

తా. వానరులు గొప్ప ధ్వని చేయుచు, రాక్షసులకు భయము కలిగించుచు, యుద్ధము చేయుటకై లంకాద్వారములవద్దకు వెళ్లిరి. 64

మూ. తేషాం సుభీమస్తుములో నినాదో
బభూవ శాఖామృగయూథపానామ్,
క్షయే నిదాఘస్య యథా ఘనానాం
నాదః సుభీమో నదతాం నిశీథే. 65

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే యుద్ధకాణ్డే పఞ్చాశః సర్గః.

ప్ర. అ. నిదాఘస్య = గ్రీష్మర్తువుయొక్క, క్షయే = అంతమునందు, నిశీథే = అర్ధరాత్రియందు, నదతామ్ = ధ్వనిచేయుచున్న, ఘనానామ్ = మేఘములయొక్క, సుభీమః = చాల భయంకరమైన, నాదః యథా = ధ్వని వలె, తేషామ్ = ఆ, శాఖామృగయూథపానామ్ = వానరసేనానాయకుల యొక్క, సుభీమః = చాల భయంకరము, తుములః = వ్యాకులము అయిన, నాదః = ధ్వని, బభూవ = ఆయెను.

తా. ఆ వానరసేనానాయకుల భయంకరము, వ్యాకులము అయిన ధ్వని గ్రీష్మర్తువు గడచినప్పుడు అర్ధరాత్రియందు ధ్వని చేయుచున్న మేఘముల భయంకర ధ్వని వలె ఉండెను. 65

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఏబదవ సర్గ సమాప్తము.

అథ ఏకపఞ్చాశః సర్గః

[రాముడు శరబంధమునుండి విముక్తు డైనట్లు తెలిసి రావణుడు చింతాక్రాంతుడై ధూమ్రాక్షుని యుద్ధమునకు పంపుట; అతడు సేనాపతితో కలిసి నగరమునుండి బైటకు వచ్చుట.]

మూ. తేషాం తు తుములం శబ్దం వానరాణాం మహౌజసామ్,
వర్దతాం రాక్షసైః సార్ధం తదా శుశ్రావ రావణః. 1

ప్ర. అ. తదా=అప్పుడు, మహౌజసామ్=గొప్ప తేజస్సు గల, నర్దతామ్=ధ్వని చేయుచున్న, తేషాం వానరాణామ్=ఆ వానరులయొక్క, తుములమ్=వ్యాకులమైన, శబ్దమ్=శబ్దమును, రావణః=రావణుడు, రాక్షసైః సార్ధమ్= రాక్షసులతో కూడ, శుశ్రావ=వినెను.

తా. అప్పుడు గొప్ప తేజస్సు గల గర్జించుచున్న ఆ వానరులు చేయు వ్యాకులమైన ధ్వనిని రావణుడు, రాక్షసులూ కూడ వినిరి. 1

మూ. స్నిగ్ధగమ్భీరనిర్ఘోషం శ్రుత్వా స నినదం భృశమ్,
సచివానాం తతస్తేషాం మధ్యే వచనమబ్రవీత్. 2

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సః=ఆ రావణుడు, స్నిగ్ధగమ్భీరనిర్ఘోషమ్= మధురము గంభీరము అయిన ధ్వని గల, నినదమ్=శబ్దమును, భృశమ్=మిక్కిలి, శ్రుత్వా=విని, తేషామ్=ఆ, సచివానామ్=మంత్రులయొక్క, మధ్యే=మధ్యయందు, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. రావణుడు మధురముగా గంభీరముగా ఉన్న ధ్వని గల ఆ వానరులు చేయు శబ్దమును విని మంత్రుల మధ్య ఇట్లు పలికెను. 2

మూ. యథాసౌ సంప్రహృష్టానాం వానరాణాం సముత్థితః,
బహూనాం సుమహాన్నాదో మేఘానామివ గర్జతామ్. 3
సువ్యక్తం మహతీ ప్రీతిరేతేషాం నాత్ర సంశయః,
తథా హి విపులైర్నాదైశ్చుక్షుభే లవణార్ణవః. 4

ప్ర. అ. సంప్రహృష్టానామ్=సంతోషించిన, బహూనామ్=అనేకులైన, వానరాణామ్=వానరులయొక్క, సుమహాన్=చాల గొప్పదైన, అసౌ=ఈ, నాదః= ధ్వని, గర్జతామ్=గర్జించుచున్న, మేఘానామివ=మేఘములయొక్క ధ్వని వలె, యథా=ఎట్లు, శ్రూయతే=వినబడుచున్నదో, సువ్యక్తమ్=స్పష్టముగా (నిశ్చయముగా), ఏతేషామ్=వీళ్లయొక్క, ప్రీతిః=సంతోషము, మహతీ=గొప్పది. అత్ర=దీనియందు,

సంశయః=సంశయము, న=లేదు. తథాహి=అది యుక్తమే కదా ! విపులైః=అధిక ములైన, నాదైః=ధ్వనులచేత, లవణార్ణవః=లవణసముద్రము, చుక్షుభే=క్షోభించినది.

తా. వానరు లందరూ సంతోషించుచు, గర్జించుచున్న మేఘముల వలె చేయుచున్న ఈ మహాధ్వని బయలుదేరుటను పట్టి వీళ్లకు గొప్ప సంతోషము కలిగిన ట్లున్నది. ఈ విషయము స్పష్టము. సందేహము లేదు. అధికమైన ధ్వనుల చేత లవణసముద్రము కూడ క్షోభించుచున్నది కదా ? 3,4

మూ. తౌ తు బద్ధౌ శరైస్తీక్ష్ణైర్భ్రాతరౌ రామలక్ష్మణౌ,
అయం చ సుమహానాదః శఙ్కాం జనయతీవ మే. 5

ప్ర. అ. భ్రాతరౌ=సోదరులైన, తౌ రామలక్ష్మణౌ=ఆ రామలక్ష్మణులు, తీక్ష్ణైః=వాడియైన, శరైః=బాణములచేత, బద్ధౌ=కట్టుబడినారు. సుమహాన్=చాల గొప్పదైన, అయం నాదః=ఈ ధ్వని, మే=నాకు, శఙ్కామ్=శంకను, జనయతీవ=కలిగించుచున్నట్లు ఉన్నది.

తా. సోదరులైన ఆ రామలక్ష్మణులు వాడియైన బాణములచేత కట్టుబడినారు కదా ? ఇప్పుడు బయలుదేరిన ఈ గొప్ప ధ్వని నాకు శంకను కలిగించుచున్నది. 5

మూ. ఏవం చ వచనం చోక్త్వా మన్త్రిణో రాక్షసేశ్వరః,
ఉవాచ నైరృతాంస్తత్ర సమీపపరివర్తినః. 6

ప్ర. అ. రాక్షసేశ్వరః=రాక్షసరాజు, మన్త్రిణః=మంత్రులను గూర్చి, ఏవమ్=ఇట్లు, వచనమ్=వచనమును, ఉక్త్వా=పలికి, తత్ర=అక్కడ, సమీపప రివర్తినః=సమీపమునందు సంచరించుచున్న, నైరృతాన్=రాక్షసులను గూర్చి, ఉవాచ=పలికెను.

తా. రావణుడు మంత్రులతో ఇట్లు పలికి సమీపమునందు సంచరించుచున్న రాక్షసులతో ఇట్లనెను. 6

మూ. జ్ఞాయతాం తూర్ణమేతేషాం సర్వేషాం చ వనౌకసామ్,
శోకకాలే సముత్పన్నే హర్షకారణముత్థితమ్. 7

ప్ర. అ. ఏతేషామ్=ఈ, సర్వేషామ్=సమస్తమైన, వనౌకసామ్=వానరులకు, శోకకాలే=దుఃఖమునకు కాలము, సముత్పన్నే=పుట్టినదగుచుండగా, ఉత్థితమ్=బయలుదేరిన, హర్షకారణమ్=సంతోషమునకు కారణము, తూర్ణమ్=శీఘ్రముగా, జ్ఞాయతామ్=తెలియబడుగాక.

ఏ కారణము వచ్చినదో వెంటనే తెలిసికొనుడు. 7

మూ. తథోక్తాస్తే సుసంభ్రాన్తాః ప్రాకారమధిరుహ్య చ,
దదృశుః పాలితాం సేనాం సుగ్రీవేణ మహాత్మనా. 8
తౌ చ ముక్తౌ సుఘోరేణ శరబన్ధేన రాఘవౌ,
సముత్థితౌ మహాభాగౌ విషేదుః సర్వరాక్షసాః. 9

ప్ర. అ. తథా=అట్లు, ఉక్తాః=పలకబడిన, తే=వాళ్లు, సుసంభ్రాన్తాః=చాల తొందరబడుచు, ప్రాకారమ్=ప్రాకారమును, అధిరుహ్య=ఎక్కి, మహాత్మనా=మహాత్ముడైన, సుగ్రీవేణ=సుగ్రీవునిచేత, పాలితామ్=పాలింపబడిన, సేనామ్=సేనను, సుఘోరేణ=చాల భయంకరమైన, శరబన్ధేన=శరబంధముచేత, ముక్తౌ=విడవబడిన, సముత్థితౌ=లేచిన, మహాభాగౌ=మహాభాగ్యవంతులైన, తౌ రాఘవౌ=ఆ రామలక్ష్మణులను, దదృశుః=చూచిరి. సర్వరాక్షసాః=సమస్త రాక్షసులు, విషేదుః=దుఃఖించిరి.

తా. రావణుని ఆజ్ఞచే వాళ్లు తొందరపడుచు ప్రాకారము పైకి ఎక్కి మహాత్ముడైన సుగ్రీవునిచేత పాలింపబడిన వానరసేనను, చాల భయంకరమైన ఆ శరబంధమునుండి విముక్తులై లేచిన మహాభాగ్యవంతులైన రామలక్ష్మణులను చూచిరి. అప్పుడా రాక్షసు లందరూ దిగులు చెందిరి. 8, 9

మూ. సంత్రస్తహృదయాః సర్వే ప్రాకారాదవరుహ్య తే,
వివర్ణా రాక్షసా ఘోరా రాక్షసేన్ద్రముపస్థితాః. 10

ప్ర. అ. ఘోరాః=భయంకరులైన, సర్వే=సమస్తమైన, తే రాక్షసాః=ఆ రాక్షసులు, సంత్రస్తహృదయాః=భయపడిన హృదయములు గలవారై, వివర్ణాః=మారిపొయిన ముఖచ్ఛాయలు గలవారై, ప్రాకారాత్=ప్రాకారమునుండి, అవరుహ్య=దిగి, రాక్షసేన్ద్రమ్=రావణుని, ఉపస్థితాః=చేరినారు.

తా. ఆ భయంకరులైన రాక్షసులందరూ హృదయములలో దిగులుచెంది, ప్రాకారము దిగి, మారిపోయిన ముఖవర్ణములతో రావణుని వద్దకు వచ్చిరి. 10

మూ. తదప్రియం దీనముఖా రావణస్య చ రాక్షసాః,
కృత్స్నం నివేదయామాసుర్యథావద్వాక్యకోవిదాః. 11

ప్ర. అ. వాక్యకోవిదాః=మాటలను ఎరిగిన, రాక్షసాః=రాక్షసులు, దీనముఖాః=దీనములైన ముఖములు గలవారై, అప్రియమ్=అప్రియమైన, తత్=దానిని, కృత్స్నమ్=అంతనూ, యథావత్=ఉన్నదున్నట్లుగా, రావణస్య=రావణునకు,

తా. మాటలలో నేర్పరులైన ఆ రాక్షసులు దీనములైన ముఖములతో ఆ అప్రియమైన విషయము నంతనూ ఉన్నదున్నట్లు రావణునకు తెలిపిరి. 11

మూ. యౌ తావిన్ద్రజితా యుద్ధే భ్రాతరౌ రామలక్ష్మణౌ,
విబద్ధౌ శరబన్ధేన నిష్ప్రకమ్పభుజౌ కృతౌ. 12
విముక్తౌ శరబన్ధేన దృశ్యేతే తౌ రణాజిరే,
పాశానివ గజౌ ఛిత్త్వా గజేన్ద్రసమవిక్రమౌ. 13

ప్ర. అ. యుద్ధే=యుద్ధమునందు, ఇన్ద్రజితా=ఇంద్రజిత్తుచేత, భ్రాతరౌ=సోదరులైన, యౌ=ఏ, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు, శరబన్ధేన=బాణముల బంధముచేత, విబద్ధౌ=కట్టబడినవారై, నిష్ప్రకమ్పభుజౌ=కదలని భుజములు కల వారుగా, కృతౌ=చేయబడినారో, గజేన్ద్రసమవిక్రమౌ=గజరాజులతో సమానమైన పరాక్రమము గల, తౌ=వారిద్దరు, పాశాన్=పాశములను, ఛిత్త్వా=భేదించి, గజౌ ఇవ=ఏనుగులు వలె, రణాజిరే= యుద్ధభూమియందు, దృశ్యేతే=చూడబడుచున్నారు.

తా. ఇంద్రజిత్తు యుద్ధములో సోదరులైన ఏ రామలక్ష్మణులను శర బంధముచేత బంధించి భుజములు కలదల్పజాలనివారినిగా చేసినాడో గజేంద్రముల వంటి ఆ రామలక్ష్మణులు శరబంధమునుండి విముక్తులై యుద్ధరంగమునందు పాశములు ఛేదించుకొన్న ఏనుగుల వలె కనబడుచున్నారు.

మూ. తచ్ఛ్రుత్వా వచనం తేషాం రాక్షసేన్ద్రో మహాబలః,
చిన్తారోషసమాక్రాన్తో వివర్ణవదనోఽభవత్. 14

ప్ర. అ. మహాబలః=గొప్ప బలముగల, రాక్షసేన్ద్రః=రావణుడు, తేషామ్=వాళ్ళయొక్క, తత్ వచనమ్=ఆ వచనమును, శ్రుత్వా=విని, చిన్తారోషసమాక్రాన్తః= చింతచేతను, రోషముచేతను ఆక్రమింపబడినవాడై వివర్ణవదనః=వివర్ణమైన ముఖము గలవాడు, అభవత్=అయెను.

తా. మహాబలవంతుడైన రావణుడు వాళ్ళు చెప్పిన మాటలు విని, చింతనోను రోషముతోను నిండిన వాడయ్యెను. ఆతని ముఖము రంగు మారిపోయెను. 14

మూ. ఘోరైర్దత్తవరైర్బద్ధౌ శరైరాశీవిషోపమైః,
అమోఘైః సూర్యసంకాశైః ప్రమథ్యేన్ద్రజితా యుధి. 15
తదస్త్రబన్ధమాసాద్య యది ముక్తౌ రిపూ మమ,

ప్ర. అ. ఘోరైః=భయంకరములు, దత్తవరైః=ఇవ్వబడిన వరములుగలవి, ఆశీవిషోపమైః=సర్పములతో సమానములు, అమోఘైః=వ్యర్థము కానివి, సూర్యసంకాశైః=సూర్యునితో సమానములు అయిన, శరైః=బాణములచేత, యుధి=యుద్ధమునందు, ప్రమథ్య=మథించి, ఇన్ద్రజితా=ఇంద్రజిత్తుచేత, బద్ధౌ=కట్టబడిన, మమ రిపూ=నా శత్రువులు, తత్=ఆ, అస్త్రబన్ధమ్=అస్త్రబంధమును, ఆసాద్య=పొంది, ముక్తౌ యది=విడబడినట్లయితే, ఇదమ్=ఈ, సర్వమ్=సమస్తమైన, బలమ్=బలమును, సంశయస్థమ్=సంశయమునందు ఉన్నదానినిగా, అహమ్=నేను, అనుపశ్యామి=ఊహించుచున్నాను.

తా. యుద్ధములో ఇంద్రజిత్తు బాగా పీడించి, భయంకరములు, వరములు పొందినవి, సర్పములతో సమానములు, వ్యర్థము కానివి, సూర్యతుల్యములు అయిన బాణములతో కట్టివేసిన నా శత్రువులైన రామలక్ష్మణులు ఆ అస్త్రబంధములో చిక్కుకొని కూడ దానినుండి విముక్తులగుట చూడగా మన ఈ బలమంతా సంశయస్థితిలో పడిన దని ఊహించుచున్నాను. 15, 16

మూ. నిష్ఫలాః ఖలు సంవృత్తాః శరాః పావకతేజసః,
ఆదత్తం యైస్తు సంగ్రామే రిపూణాం జీవితం మమ. 17

ప్ర. అ. యైః=వేటిచేత, సంగ్రామే=యుద్ధమునందు, మమ=నాయొక్క, రిపూణామ్=శత్రువులయొక్క, జీవితమ్=ప్రాణము, ఆదత్తమ్=గ్రహించబడినదో, పావకతేజసః=అగ్నివంటి తేజస్సు గల, శరాః=ఆ బాణములు, నిష్ఫలాః=ఫలములేనివి, సంవృత్తాః ఖలు=అయినవి కదా?

తా. పూర్వము ఏ బాణములు యుద్ధములలో నా శత్రువుల జీవితములను అపహరించినవో అగ్నివంటి ఆ బాణములే ఇప్పుడు వ్యర్థమైపోయినవి కదా ! 17

మూ. ఏవముక్త్వా తు సంక్రుద్ధో నిఃశ్వసన్నురగో యథా,
అబ్రవీద్రక్షసాం మధ్యే ధూమ్రాక్షం నామ రాక్షసమ్. 18

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, సంక్రుద్ధః=కోపించినవాడై, ఉరగో యథా=సర్పము వలె, నిఃశ్వసన్=నిట్టూర్చుచు, రక్షసామ్=రాక్షసుల యొక్క, మధ్యే=మధ్యయందు, ధూమ్రాక్షం నామ=ధూమ్రాక్షు డను పేరు గల, రాక్షసమ్=రాక్షసుని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. రావణు డిట్లు పలికి, చాల కోపముతో పాము వలె బుసలు కొట్టుచు, రాక్షసుల మధ్య ధూమ్రాక్షు డను రాక్షసునితో ఇట్లనెను. 18

మూ. బలేన మహతా యుక్తో రాక్షసైర్భీమవిక్రమః,
త్వం వధాయాభినిర్యాహి రామస్య సహ రాక్షసైః. 19

ప్ర. అ. భీమవిక్రమః=భయంకరమైన పరాక్రమము గల, త్వమ్=నీవు, మహతా=గొప్పదైన, బలేన=సైన్యముతోను, రాక్షసైః=రాక్షసులతోను, యుక్తః=కూడిన వాడవై, వానరైః సహ=వానరులతో కూడ, రామస్య=రామునియొక్క, వధాయ=వధకొరకు, ఆశు=శీఘ్రముగా, నిర్యాహి=బయలుదేరుము.

తా. భయంకరమైన పరాక్రమము గల నీవు పెద్ద సైన్యముతోను, రాక్షసులతోను కూడినవాడవై, రాముణ్ణి, వానరులనూ చంపుటకు వెంటనే బయలుదేరుము. 19

మూ. ఏవముక్తస్తు ధూమ్రాక్షో రాక్షసేన్ద్రేణ ధీమతా,
పరిక్రమ్య తతః శీఘ్రం నిర్జగామ నృపాలయాత్ 20

ప్ర. అ. ధీమతా=బుద్ధిమంతుడైన, రాక్షసేన్ద్రేణ=రావణునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, ధూమ్రాక్షః=ధూమ్రాక్షుడు, తతః=అక్కడినుండి, పరిక్రమ్య=నడచి, నృపాలయాత్=రాజగృహమునుండి, శీఘ్రమ్=శీఘ్రముగా, నిర్జగామ=బైలుదేరెను.

తా. బుద్ధిమంతుడైన రావణుని ఆజ్ఞ ప్రకారము ధూమ్రాక్షుడు అక్కడినుండి బయలుదేరి వెంటనే రాజప్రాసాదమునుండి వెడలెను. 20

మూ. అభినిష్క్రమ్య తద్ద్వారం బలాధ్యక్షమువాచ హ,
త్వరయస్వ బలం శీఘ్రం కిం చిరేణ యుయుత్సతః. 21

ప్ర. అ. తద్=ఆ, ద్వారమ్=ద్వారమును, అభినిష్క్రమ్య=దాటి, బలాధ్యక్షమ్=సేనాధ్యక్షుణ్ణి గూర్చి, ఉవాచ హ=పలికెను. శీఘ్రమ్=శీఘ్రముగా, బలమ్=సైన్యమును, యుయుత్సతః=యుద్ధము చేయ గోరుచున్న నా నిమిత్తము, త్వరయస్వ=తొందరచేయుము. చిరేణ=చిరకాలముచేత, కిమ్=ఏమి ప్రయోజనము.

తా. ఆతడు ఆ ద్వారమును దాటి వెళ్లి సేనాధ్యక్షునితో ఇట్లనెను. "యుద్ధమునకై వెళ్లదలచుచున్నాను. వెంటనే సైన్యము సిద్ధము చేయుము. ఆలస్యము చేయకుము" 21

మూ. ధూమ్రాక్షవచనం శ్రుత్వా బలాధ్యక్షో బలానుగః,
బలముద్యోజయామాస రావణస్యాజ్ఞయా ద్రుతమ్. 22

ప్ర. అ. బలానుగః=సైన్యము అనుసరించేదిగా గల, బలాధ్యక్షః=సేనాధ్యక్షుడు, ధూమ్రాక్షవచనమ్=ధూమ్రాక్షుని వచనమును, శ్రుత్వా=విని, రావణస్య=రావణునియొక్క, ఆజ్ఞయా=ఆజ్ఞచేత, ద్రుతమ్=శీఘ్రముగా, బలమ్=సేనను, ఉద్యోజయామాస=సిద్ధము చేసెను.

తా. వెనుకనే సైన్యము గల సేనాధ్యక్షుడు ఆతని మాటలు విని, రావణుని ఆజ్ఞ ప్రకారము వెంటనే సైన్యమును ఆయత్తము చేసెను. 22

మూ. తే బద్ధఘణ్టా బలినో ఘోరరూపా నిశాచరాః,
వినద్యమానాః సంహృష్టా ధూమ్రాక్షం పర్యవారయన్. 23

ప్ర. అ. బద్ధఘణ్టాః=కట్టబడిన ఘంటలు గల, బలినః=బలవంతులైన, ఘోర రూపాః=భయంకరమైన రూపములు గల, తే నిశాచరాః=ఆ రాక్షసులు, వినద్య మానాః=ధ్వని చేయుచున్నవారై, సంహృష్టాః=సంతోషించినవారై, ధూమ్రాక్షమ్=ధూమ్రాక్షుని, పర్యవారయన్=చుట్టిరి.

తా. ఘంటలు కట్టుకొని ధ్వని చేయుచున్న భయంకరమైన రూపము గల బలవంతులైన ఆ రాక్షసులు సంతోషముతో ధూమ్రాక్షుని చుట్టూ చేరిరి.

మూ. వివిధాయుధహస్తాశ్చ శూలముద్గరపాణయః,
గదాభిః పట్టిశైర్దణ్డైరాయసైర్ముసలైరపి. 24
పరిఘైర్భిన్దిపాలైశ్చ భల్లై పాశైః పరశ్వధైః,
నిర్యయూ రాక్షసా ఘోరా నర్దన్తో జలదా యథా. 25

ప్ర. అ. జలదా యథా=మేఘముల వలె ఉన్న, నర్దన్తః=ధ్వని చేయుచున్న, ఘోరాః= భయంకరులైన, రాక్షసాః=రాక్షసులు, వివిధాయుధహస్తాశ్చ=అనేకవిధములైన ఆయుధములు హస్తములందు గలవారై, శూలముద్గరపాణయః=శూలములు ముద్గరములు హస్తములందు గలవారై, గదాభిః=గదలతోను, పట్టిశైః=పట్టిశములతోను, దణ్డైః=దండములతోను, ఆయసైః= ఇనుమువికారమైన, ముసలైరపి=రోకళ్లతోను, పరిఘైః=పరిఘలతోను, భిన్దిపాలైశ్చ= భిందిపాలములతోను, భల్లైః=భల్లములతోను, పాశైః=పాశములతోను, పరశ్వధైః= గండ్రగొడ్డళ్లతోను, నిర్యయుః=బయలుదేరిరి.

తా. నల్లని మేఘముల వలె ఉన్న భయంకరులైన రాక్షసులు, గర్జించుచు, అనేక విధములైన ఆయుధములు ధరించి, శూలములు, ముద్గరములు హస్తములందు ధరించి, గదలు, పట్టిశములు, దండములు, ఇనుప రోకళ్లు, పరిఘలు, భిందిపాలములు, బల్లెములు, పాశములు, గొడ్డళ్లు మొదలైనవాటితో బయలుదేరిరి. 24, 25

మూ. రథైః కవచినస్త్వన్యే ధ్వజైశ్చ సమలంకృతైః,
సువర్ణజాలవిహితైః ఖరైశ్చ వివిధాననైః, 26
హయైః పరమశీఘ్రైశ్చ గజైశ్చైవ మదోత్కటైః,
నిర్యయుర్నైరుతవ్యాఘ్రా వ్యాఘ్రా ఇవ దురాసదాః. 27

ప్ర. అ. అన్యే=మరికొందరు, కవచినః=కవచములు గలవారై, ధ్వజైః=ధ్వజములచేత, సమలంకృతైః=అలంకరించబడినవి, సువర్ణజాలవిహితైః=బంగారు జాలీల చేత అలంకరింపబడినవి, వివిధాననైః=అనేకవిధములైన ముఖములు గల, ఖరైశ్చ=గాడిదలచేత (లాగబడినవి) అయిన, రథైః=రథములతోను, పరమశీఘ్రైః=చాల వేగముగా పోవు, హయైశ్చ=గుఱ్ఱములతోను, మదోత్కటైః=మదముచేత తీవ్రములైన, గజైశ్చైవ=గజములతోను, వ్యాఘ్రాః ఇవ=పెద్ద పులుల వలె, దురాసదాః=ఎదిరింప శక్యము కాని, నైరృతవ్యాఘ్రాః=శ్రేష్ఠులైన రాక్షసులు, నిర్యయుః=బయలుదేరిరి.

తా. కవచములు ధరించిన మరి కొందరు రాక్షసులు ధ్వజములచేత, బంగారు జాలీలచేత అలంకరింపబడిన, అనేకవిధములైన ముఖములు గల గాడిదలు లాగుచున్న రథములు ఎక్కి వెళ్ళిరి. పెద్దపులుల వలె ఎదిరింపశక్యముకాని మరి కొందరు రాక్షసశ్రేష్ఠులు వేగము గల గుఱ్ఱములను, మదముచేత తీవ్రముగా ఉన్న ఏనుగులను ఎక్కి బయలుదేరిరి. 26, 27

మూ. మృగసింహముఖైర్యుక్తం ఖరైః కనకభూషితైః,
ఆరురోహ రథం దివ్యం ధూమ్రాక్షః ఖరనిస్స్వనః. 28

ప్ర. అ. ఖరనిఃస్వనః=గాడిద వంటి అరపు గల, ధూమ్రాక్షః=ధూమ్రాక్షుడు, మృగసింహముఖైః=లేళ్ళయొక్క, సింహములయొక్క ముఖముల వంటి ముఖములు గల, కనకభూషితైః=బంగారముచేత అలంకరింపబడిన, ఖరైః=గాడిదలతో, యుక్తమ్=కట్టబడిన, దివ్యమ్=దివ్యమైన, రథమ్=రథమును, ఆరురోహ=ఎక్కెను.

తా. గాడిదవంటి అరపు గల ధూమ్రాక్షుడు లేళ్ళ ముఖములు, సింహముఖములూ గలవి, బంగారముచేత అలంకరింపబడినవి అయిన గాడిదలు కట్టిన దివ్యమైన రథము నెక్కెను. 28

మూ. స నిర్యాతో మహావీర్యో ధూమ్రాక్షో రాక్షసైర్వృతః,
హసన్వై పశ్చిమద్వారాద్ధనుమాన్యత్ర యూథపః. 29

ప్ర. అ. మహావీర్యః=గొప్ప పరాక్రమము గల, సః ధూమ్రాక్షః=ఆ ధూమ్రాక్షుడు, రాక్షసైః=రాక్షసులతో, వృతః=కూడినవాడై, హసన్=నవ్వుచు, యత్ర=ఎక్కడ, హనూమాన్=హనుమంతుడు, యూథపః=సేనానాయకుడో అట్టి, పశ్చిమద్వారాత్=పశ్చిమద్వారమునుండి, నిర్యాతః=బయలువెడలినాడు.

తా. మహాపరాక్రమము గల ఆ ధూమ్రాక్షుడు రాక్షసులతో కూడి, నవ్వుచు, హనుమంతుడు ఏ ద్వారము దగ్గర సేనాపతిగా ఉండెనో ఆ పశ్చిమద్వారమునుండి వెలువడెను.

మూ. రథప్రవరమాస్థాయ ఖరయుక్తం ఖరస్వనమ్,
ప్రయాన్తం తు మహాఘోరం రాక్షసం భీమదర్శనమ్, 30
అన్తరిక్షగతాః క్రూరాః శకునాః ప్రత్యషేధయన్.

ప్ర. అ. ఖరయుక్తమ్=గాడిదలు కట్టిన, ఖరస్వనమ్=కటువైన ధ్వని గల, రథప్రవరమ్=రథశ్రేష్ఠమును, ఆస్థాయ=ఎక్కి, ప్రయాన్తమ్=వెళ్ళుచున్న, మహాఘోరమ్=చాల భయంకరుడైన, భీమదర్శనమ్=భయంకరమైన దర్శనము గల, రాక్షసమ్=ఆ రాక్షసుణ్ణి, అన్తరిక్షగతాః=ఆకాశమునందున్న, క్రూరాః=క్రూరములైన, శకునాః=శకునములు, ప్రత్యషేధయన్=నిషేధించినవి.

తా. గాడిదలు కట్టిన, క్రూరమైన ధ్వని గల రథశ్రేష్ఠమును ఎక్కి వెళ్ళుచున్న చాల క్రూరుడైన, చూచుటకు భయంకరుడుగా ఉన్న ఆ రాక్షసుణ్ణి చూచి ఆకాశములో ఉన్న క్రూరములైన శకునములు అడ్డగించినవి. 30

మూ. రథశీర్షే మహాభీమో గృధ్రశ్చ నిపపాత హ, 31
ధ్వజాగ్రే గ్రథితాశ్చైవ నిపేతుః కుణపాశనాః.

ప్ర. అ. మహాభీమః=చాల భయంకరమైన, గృధ్రశ్చ=గ్రద్ద, రథశీర్షే=రథ శిఖరముపై, నిపపాత హ=వ్రాలెను. కుణపాశనాః=శవములను తిను రాబందులు, గ్రథితాః= చుట్టబెట్టుకొని, ధ్వజాగ్రే=ధ్వజాగ్రమునందు, నిపేతుః=పడినవి.

తా. చాల భయంకరమైన గ్రద్ద రథము శిఖరముపై వ్రాలెను. రాబందులు కొన్ని చుట్టబెట్టుకొని ధ్వజాగ్రమునందు పడెను. 31

మూ. రుధిరార్ద్రో మహాన్ శ్వేతః కబన్ధః పతితో భువి, 32
విస్వరం చోత్సృజన్నాదం ధూమ్రాక్షస్య సమీపతః,
వవర్ష రుధిరం దేవః సంచచాల చ మేదినీ. 33

ప్ర. అ. రుధిరార్ద్రః=రక్తముచేత తడిసిన, శ్వేతః=తెల్లని, మహాన్=పెద్దదైన, కబన్ధః=మొండెము, విస్వరమ్=వికృతస్వరము కలుగునట్లుగా, నాదమ్=ధ్వనిని, ఉత్సృజన్=విడచుచు, ధూమ్రాక్షస్య=ధూమ్రాక్షునియొక్క, సమీపతః=సమీపమునందు, భువి=నేలమీద, పతితః=పడినది. దేవః=దేవుడు, రుధిరమ్=రక్తమును, వవర్ష=వర్షించెను. మేదినీ=భూమి, సంచచాల=చలించెను.

తా. రక్తముతో తడిసిన తెల్లని పెద్ద మొండెము వికృతమైన ధ్వని చేయుచు ధూమ్రాక్షునికి దగ్గరగా నేలమీద పడెను. రక్తవర్షము కురిసెను. భూమి కంపించెను. 32, 33

మూ. ప్రతిలోమం వవౌ వాయుర్నిర్ఘాతసమనిస్వనః,
తిమిరౌఘవృతాస్తత్ర దిశశ్చ న చకాశిరే. 34

ప్ర. అ. నిర్ఘాతసమనిస్వనః=పిడుగుతో సమానమైన ధ్వని గల, వాయుః=వాయువు, ప్రతిలోమమ్=ఎదురుగా, వవౌ=వీచెను. తత్ర=అప్పుడు, దిశః=దిక్కులు, తిమిరౌఘవృతాః=చీకటి సముదాయముచేత కప్పబడినవై, న చకాశిరే=ప్రకాశించలేదు.

తా. పిడుగు వంటి ధ్వనితో వాయువు ప్రతికూలముగా వీచెను. దిక్కులు చీకటి ఆవరించుటచే ప్రకాశహీనముగా ఉండెను. 34

మూ. స తూత్పాతాంస్తదా దృష్ట్వా రాక్షసానాం భయావహాన్,
ప్రాదుర్భూతాన్సుఘోరాంశ్చ ధూమ్రాక్షో వ్యథితోఽభవత్. 35
ముముహూ రాక్షసాః సర్వే ధూమ్రాక్షస్య పురఃసరాః.

ప్ర. అ. రాక్షసానామ్=రాక్షసులకు, భయావహాన్=భయము కలిగించు, తదా=అప్పుడు ప్రాదుర్భూతాన్=పుట్టిన, ఘోరాన్=ఘోరములైన, ఉత్పాతాన్=దుఃశకునములను, దృష్ట్వా=చూచి, ధూమ్రాక్షః=ధూమ్రాక్షుడు, వ్యథితః=వ్యథ చెందినవాడు, అభవత్=ఆయెను. ధూమ్రాక్షస్య=ధూమ్రాక్షునకు, పురఃసరాః=ముందు నడచు, సర్వే=సమస్తమైన, రాక్షసాః=రాక్షసులు, ముముహుః=మోహము చెందిరి.

తా. ఆ సమయమునందు కనబడిన, ఘోరములైన, రాక్షసులకు భయంకరములైన ఆ దుఃశకునములను చూచి ధూమ్రాక్షుడు వ్యథ చెందెను. ఆతని ముందు నడచుచున్న రాక్షసులందరూ మోహము చెందిరి. 35

మూ. తతః సుభీమో బహుభిర్నిశాచరై
ర్వృతోఽభినిష్క్రమ్య రణోత్సుకో బలీ,
దదర్శ తాం రాఘవబాహుపాలితాం
మహౌఘకల్పాం బహువానరీం చమూమ్. 36

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ఏకపఞ్చాశః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సుభీమః=చాల భయంకరుడు, బలీ=బలము గలవాడు అయిన ధూమ్రాక్షుడు, బహుభిః=అనేకులైన, నిశాచరైః=రాక్షసులతో, వృతః=కూడినవాడై, రణోత్సుకః=యుద్ధమునందు వేడుక గలవాడై, అభినిష్క్రమ్య=బయలువెడలి, రాఘవబాహుపాలితామ్=రాముని బాహువులచేత పాలింపబడినది, మహౌఘకల్పామ్=సముద్రముతో సమానము, బహువానరీమ్=చాలమంది వానరులు గలదీ అయిన, తాం చమూమ్=ఆ సేనను, దదర్శ=చూచెను.

తా. చాల భయంకరుడు, బలశాలి అయిన ఆ ధూమ్రాక్షుడు చాలమంది రాక్షసులతో కూడినవాడై యుద్ధోత్సాహముతో బైలుదేరి వచ్చి, సముద్రము వలె ఉన్న, రాముని బాహువుల చేత రక్షింపబడుచున్న ఆ వానర సైన్యమును చూచెను. 36

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో ఏబదిఒకటవ సర్గ సమాప్తము.

అథ ద్విపఞ్చాశః సర్గః

[హనుమంతుడు ధూమ్రాక్షుని వధించుట.]

మూ. ధూమ్రాక్షం ప్రేక్ష్య నిర్యాన్తం రాక్షసం భీమవిక్రమమ్,
వినేదుర్వానరాః సర్వే ప్రహృష్టా యుద్ధకాంక్షిణః. 1

ప్ర. అ. నిర్యాన్తమ్=బయలువెడలుచున్న, భీమవిక్రమమ్=భయంకరమైన పరాక్రమము గల, రాక్షసమ్=రాక్షసుడైన, ధూమ్రాక్షమ్=ధూమ్రాక్షుణ్ణి, వీక్ష్య=చూచి, సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, యుద్ధకాంక్షిణః=యుద్ధమును కోరుచు, ప్రహృష్టాః=సంతోషించినవారై, వినేదుః=ధ్వనిచేసిరి.

తా. భయంకరమైన పరాక్రమము గల ధూమ్రాక్షుడు బయలుదేరి వచ్చుచుండుట చూచి, యుద్ధానికై వేచి ఉన్న వానరులందరూ సంతోషించి ధ్వని చేసిరి. 1

మూ. తేషాం సుతుములం యుద్ధం సంజజ్ఞే కపిరక్షసామ్,
అన్యోన్యం పాదపైర్ఘోరైర్నిఘ్నతాం శూలముద్గరైః. 2

ప్ర. అ. ఘోరైః=భయంకరములైన, పాదపైః=వృక్షములచేతను, శూలముద్గరైః=శూలములచేతను ముద్గరములచేతను, అన్యోన్యమ్=పరస్పరము, నిఘ్నతామ్=కొట్టుకొనుచున్న, తేషామ్=ఆ, కపిరక్షసామ్=వానరులకు రాక్షసులకు, సుతుములమ్=చాల వ్యాకులమైన, యుద్ధమ్=యుద్ధము, సంజజ్ఞే=కలిగెను (జరిగెను).

తా. భయంకరములైన వృక్షములచేత, శూలములచేత, ముద్గరముల చేత పరస్పరము కొట్టుకొనుచున్న ఆ వానరరాక్షసుల మధ్య చాల వ్యాకులమైన యుద్ధము జరిగెను. 2

మూ. రాక్షసైర్వానరా ఘోరా వినికృత్తాః సమన్తతః,
వానరై రాక్షసాశ్చాపి ద్రుమైర్భూమిసమీకృతాః. 3

ప్ర. అ. సమన్తతః=అంతటా, రాక్షసైః=రాక్షసులచేత, ఘోరాః=భయంకరులైన, వానరాః=వానరులు, వినికృత్తాః=ఛేదించబడిరి. రాక్షసాశ్చాపి=రాక్షసులు కూడా, వానరైః =వానరులచేత, ద్రుమైః=వృక్షములచేత, భూమిసమీకృతాః=భూమితో సమముగా చేయబడినారు.

తా. భయంకరులైన వానరులను రాక్షసులు అంతటా ఛేదించివేయుగా వానరులు రాక్షసులను వృక్షములచేత భూమితో సమముగా చేసివేసిరి. 3

మూ. రాక్షసాస్త్వభిసంక్రుద్ధా వానరాన్నిశితైః శరైః,
వివ్యధుర్ఘోరసంకాశైః కఙ్కపత్రైరజిహ్మగైః. 4

ప్ర. అ. రాక్షసాస్తు=రాక్షసులైతే, అభిసంక్రుద్ధాః=కోపించినవారై, నిశితైః=వాడియైన, ఘోరసంకాశైః=ఘోరమైన వాటితో సమానములైన, కఙ్కపత్రైః=గ్రద్దల రెక్కలు గల, అజిహ్మగైః=వంకరలేకుండా వెళ్ళు, శరైః=బాణములచేత, వానరాన్=వానరులను, వివ్యధుః=కొట్టిరి.

తా. రాక్షసులు కోపించినవారై, భయంకరములైన కాలాగ్న్యాదుల వంటి గ్రద్ద రెక్కలు కట్టిన, వంకరలేకుండా పోవు, వాడియైన బాణములచే వానరులను కొట్టిరి. 4

మూ. తే గదాభిశ్చ భీమాభిః పట్టిశైః కూటముద్గరైః,
ఘోరైశ్చ పరిఘైశ్చిత్రైస్త్రిశూలైశ్చాపి సంశ్రితైః. 5
విదీర్యమాణా రక్షోభిర్వానరాస్తే మహాబలాః,
అమర్షజనితోద్ధర్షాశ్చక్రుః కర్మాణ్యభీతవత్. 6

ప్ర. అ. భీమాభిః=భయంకరములైన, గదాభిః=గదలచేతను, పట్టిశైః= పట్టిశములచేతను, కూటముద్గరైః=కూటములచేతను, ముద్గరములచే తను, ఘోరైః= భయంకరములైన, పరిఘైశ్చ=పరిఘలచేతను, చిత్రైః=చిత్రములైన, సంశ్రితైః=గ్రహింపబడిన, త్రిశూలైశ్చ=త్రిశూలములచేతను, రక్షోభిః=రాక్షసులచేత, విదీర్యమాణాః=చీల్చివేయఁబడుచున్న, మహాబలాః=గొప్ప బలము గల, తే వానరాః=ఆ వానరులు, అమర్షజనితోద్ధర్షాః=కోపముచేత పుట్టిన, అధికోత్సాహముగలవారై, అభీతవత్=భయపడకుండగా, కర్మాణి=పనులను, చక్రుః=చేసిరి.

తా. గొప్ప బలము గల వానరులు, తమను రాక్షసులు భయంకరములైన గదలచేత, పట్టిశములచేత, కూటములచేత, ముద్గరములచేత, భయంకరములైన పరిఘలచేత, చిత్రములైన త్రిశూలములచేత చీల్చివేయుచుండగా కోపముచేత పెరిగిన ఉత్సాహముతో, ఏ మాత్రము భయపడక గొప్ప పనులు చేసిరి. 5, 6

మూ. శరనిర్భిన్నగాత్రాస్తే శూలనిర్భిన్నదేహినః,
జగృహుస్తే ద్రుమాంస్తత్ర శిలాశ్చ హరియూథపాః. 7

ప్ర. అ. శరనిర్భిన్నగాత్రాః=బాణములచేత బ్రద్దలుకొట్టబడిన శరీరములు గలవారు, శూలనిర్భిన్నదేహినః=శూలములచేత భేదింపబడిన దేహములు కల వారు అయిన, తే=ఆ, వానరయూథపాః=వానరసేనానాయకులు, తత్ర=అక్కడ, ద్రుమాన్=వృక్షములను, శిలాశ్చ=శిలలను, జగృహుః=గ్రహించిరి.

ఆ వానరసేనానాయకులు వృక్షములను, శిలలను గ్రహించిరి. 7

మూ. తే భీమవేగా హరయో నర్దమానాస్తతస్తతః,
మమన్థూ రాక్షసాన్వీరాన్ నామాని చ బభాషిరే. 8

ప్ర. అ. భీమవేగాః=భయంకరమైన వేగముగల, తే హరయః=ఆ వానరులు, నర్దమానాః =గర్జించుచున్నవారై, తతస్తతః=అన్ని ప్రదేశములయందూ, వీరాన్=వీరులైన, రాక్షసాన్=రాక్షసులను, మమన్థుః=మథించిరి. నామాని చ=తమ పేర్లను కూడ, బభాషిరే=చెప్పిరి.

తా. భయంకరమైన వేగము గల ఆ వానరులు గర్జించుచు అన్ని ప్రదేశములందు, వీరులైన రాక్షసులను తమ పేర్లు చెప్పుకొనుచు, మథించివేసిరి.

మూ. తద్బభూవాద్భుతం ఘోరం యుద్ధం వానరరక్షసామ్,
శిలాభిర్వివిధాభిశ్చ బహుశాఖైశ్చ పాదపైః. 9

ప్ర. అ. వివిధాభిః=అనేకవిధములైన, శిలాభిః=శిలలతోను, బహుశాఖైః =అనేకమైన కొమ్మలు గల, పాదపైః=వృక్షములతోను, తత్=ఆ, వానరరక్షసామ్=వానరులయొక్క రాక్షసులయొక్క, ఘోరమ్=ఘోరమైన, యుద్ధమ్= యుద్ధము, అద్భుతమ్=ఆశ్చర్యకరముగా, బభూవ=ఆయెను.

తా. వానరులకు రాక్షసులకు మధ్య అనేక విధములైన శిలలతోను, చాల కొమ్మలు గల వృక్షములతోను, భయంకరమైన ఆ యుద్ధము ఆశ్చర్యకరముగా ఉండెను. 9

మూ. రాక్షసా మథితాః కేచిద్వానరైర్జితకాశిభిః,
ప్రవేమూ రుధిరం కే చిన్ముఖై రుధిరభోజనాః. 10

ప్ర. అ. జితకాశిభిః=జయించబడినశ్వాసగల, వానరైః=వానరులచేత, కేచిత్=కొందరు, రాక్షసాః=రాక్షసులు, మథితాః=మథించబడిరి. కేచిత్=కొందరు, రుధిరభోజనాః=రక్తము భుజించు రాక్షసులు, ముఖైః=ముఖములచేత, రుధిరమ్=రక్తమును, ప్రవేముః=కక్కిరి.

తా. శ్వాసలు బిగించిన వానరులు కొందరు రాక్షసులను మథించిరి. రక్తము భుజించు కొందరు రాక్షసులు నోటినుండి రక్తము కక్కిరి. 10

మూ. పార్శ్వేషు దారితాః కేచిత్ కేచిద్రాశీకృతా ద్రుమైః,
శిలాభిశ్చూర్ణితాః కేచిత్కేచిద్దన్తైర్విదారితాః. 11

చేయబడిరి. కేచిత్=కొందరు, ద్రుమైః=వృక్షములచేత, రాశీకృతాః=రాశులుగా చేయబడిరి కేచిత్= కొందరు, శిలాభిః=శిలలచేత, చూర్ణితాః=చూర్ణము చేయబడిరి. కేచిత్=కొందరు, దన్తైః=దంతములచేత, విదారితాః=చీల్చివేయబడిరి.

తా. వానరులు కొందరు రాక్షసులను పార్శ్వములందు చీల్చివేసిరి. కొందరిని వృక్షములతో కొట్టి గుట్టలుగా పడవేసిరి. కొందరిని శిలలతో చూర్ణము చేసిరి. కొందరిని దంతములతో చూర్ణము చేసిరి. 11

మూ. ధ్వజైర్విమథితైర్భగ్నైః ఖడ్గైశ్చ వినిపాతితైః,
రథైర్విధ్వంసితైః కేచిద్వ్యథితా రజనీచరాః. 12

ప్ర. అ. కేచిత్=కొందరు, రజనీచరాః=రాక్షసులు, విమథితైః=కొట్టబడి, భగ్నైః=భగ్నములైన, ధ్వజైః=ధ్వజములతోను, వినిపాతితైః=పడగొట్టబడిన, ఖడ్గైశ్చ=ఖడ్గములతోను, విధ్వంసితైః=ధ్వంసము చేయబడిన, రథైః=రథములతోను, వ్యథితాః=వ్యథచెందిరి.

తా. వానరులు ధ్వజములను ఊడబెరికి విరిచివేసిరి. ఖడ్గములు నేలమీద పడగొట్టిరి. రథములను ధ్వంసముచేసిరి. ఇదంతా చూచి కొందరు రాక్షసులు వ్యథ చెందిరి. 12

మూ. గజేన్ద్రైః పర్వతాకారైః పర్వతాగ్రైర్వనౌకసామ్,
మథితైర్వాజిభిః కీర్ణం సారోహైర్వసుధాతలమ్. 13

ప్ర. అ. వనౌకసామ్=వానరులయొక్క, పర్వతాగ్రైః=పర్వతశిఖరముల చేత, మథితైః=మథింపబడిన, పర్వతాకారైః=పర్వతమువంటి ఆకారము గల, గజేన్ద్రైః=ఏనుగులతోను, సారోహైః=రౌతులతో కూడిన, వాజిభిః=గుఱ్ఱములతోను, వసుధాతలమ్=నేల, కీర్ణమ్=వ్యాప్తమైనది.

తా. వానరులు పర్వతశిఖరములను ప్రయోగించగా నలిగిపోయిన పర్వతములవంటి ఏనుగులతోను, గుఱ్ఱములతోను, గుఱ్ఱపురౌతులతోను నేల అంతా చిందరవందరగా ఉండెను. 13

మూ. వానరైర్భీమవిక్రాన్తైరాప్లుత్యోత్ప్లుత్య వేగితైః,
రాక్షసాః కరజైస్తీక్ష్ణైర్ముఖేషు వినిదారితాః. 14

ప్ర. అ. భీమవిక్రాన్తైః=భయంకరమైన పరాక్రమము గల, వేగితైః=వేగమును పొందిన, వానరైః=వానరులచేత, ఆప్లుత్య=అడ్డముగా ఎగిరి, ఉత్ప్లుత్య=పైకెగిరి, రాక్షసాః=రాక్షసులు, తీక్ష్ణైః=తీక్ష్ణములైన, కరజైః=గోళ్లతో ముఖేషు=

తా. భయంకరమైన పరాక్రమము గల వానరులు వేగముగాను, అడ్డముగాను, పైకి ఎగిరి వాడిమైన గోళ్లతో రాక్షసుల ముఖములను చీల్చివేసిరి.

మూ. విషణ్ణవదనా భూయో విప్రకీర్ణశిరోరుహాః,
మూఢాః శోణితగన్ధేన నిపేతుర్ధరణీతలే. 15

ప్ర. అ. భూయః=అధికముగా, విషణ్ణవదనాః=దిగులు చెందిన ముఖములు గలవారై, విప్రకీర్ణశిరోరుహాః=విరబోయబడిన జుట్టు కలవారై,శోణిషితగన్ధేన=రక్తము వాసనచేత, మూఢాః=మూఢులై, ధరణీతలే=నేలమీద, నిపేతుః=పడిరి.

తా. ఆ రాక్షసులు మిక్కిలి దిగులు చెందిన ముఖములతో, జుట్లు విరబోసికొని, రక్తగంధముచేత మూఢులై నేలమీద పడిరి.

మూ. అన్యే తు పరమక్రుద్ధా రాక్షసా భీమవిక్రమాః,
తలైరేవాభిధావన్తి వజ్రస్పర్శసమైర్హరీన్. 16

ప్ర. అ. భీమవిక్రమాః=భయంకరమైన పరాక్రమము గల, అన్యే=ఇతరులైన, రాక్షసాః=రాక్షసులు, పరమక్రుద్ధాః=మిక్కిలి కోపించినవారై, వజ్రస్పర్శసమైః=వజ్రముయొక్క స్పర్శతో సమానములైన, తలైరేవ=అరచేతులతో, హరీన్=వానరులను గూర్చి, అభిధావన్తి= ఎదురుగా పరుగెత్తిరి.

తా. భయంకరమైన పరాక్రమము గల కొందరు రాక్షసులు చాలా కోపించి వానరులను, వజ్రాయుధస్పర్శవంటి స్పర్శగల అరచేతులతో కొట్టుటకై వెళ్ళిరి. 16

మూ. వానరైరాపతన్తస్తే వేగితా వేగవత్తరైః,
ముష్టిభిశ్చరణైర్దన్తైః పాదపైశ్చావపోథితాః. 17

ప్ర. అ. వేగితాః=వేగవంతులై, ఆపతన్తః=శీఘ్రముగా వచ్చుచున్న, తే=ఆ రాక్షసులు, వేగవత్తరైః=అధికవేగముగల, వానరైః=వానరులచేత, ముష్టిభిః=పిడికిళ్ళచేత, చరణైః=పాదములచేత, దన్తైః=దంతములచేత, పాదపైశ్చ=వృక్షములచేత, అవపోథితాః=మర్దించబడిరి.

తా. వేగముగా మీదికి వచ్చుచున్న ఆ రాక్షసులను అంతకంటే అధికమైన వేగము గల వానరులు పిడికిళ్ళచేత, పాదములచేత, దంతములచేత, వృక్షములచేత మర్దించిరి. 17

మూ. సైన్యం తు విద్రుతం దృష్ట్వా ధూమ్రాక్షో రాక్షసర్షభః,

ప్ర. అ. రాక్షసర్షభః=రాక్షసశ్రేష్ఠుడైన, ధూమ్రాక్షః=ధూమ్రాక్షుడు, విద్రుతమ్= పారిపోయిన, సైన్యమ్=సైన్యమును, దృష్ట్వా=చూచి, రోషేణ=కోపముతో, యుయుత్సతామ్=యుద్ధముచేయదలచిన, వానరాణామ్=వానరులయొక్క, కదనమ్=హింసను, చక్రే=చేసెను.

తా. రాక్షసశ్రేష్ఠుడైన ధూమ్రాక్షుడు సైన్యము పారిపోవుట చూచి, కోపించి, యుద్ధము చేయవచ్చిన వానరులను సంహరించెను. 18

మూ. ప్రాసైః ప్రమథితాః కేచిద్వానరాః శోణితస్రవాః,
ముద్గరైరాహతాః కేచిత్పాతితా ధరణీతలే. 19

ప్ర. అ. కేచిత్=కొందరు, వానరాః=వానరులు, ప్రాసైః=ప్రాసలచేత, ప్రమథితాః=మథించబడినవారై, శోణితస్రవాః=రక్తమును స్రవించువారుగా (అయిరి). కేచిత్=కొందరు, ముద్గరైః=ముద్గరములచేత, ఆహతాః=కొట్టబడినవారై, ధరణీతలే=నేలమీద, పాతితాః=పడగొట్టబడిరి.

తా. కొందరు వానరులు ప్రాసలచేత కొట్టబడినవారై రక్తము స్రవించుచు మరణించిరి. మరికొందరు ముద్గరముల దెబ్బలకు నేలపై పడిరి.

మూ. పరిఘైర్మథితాః కేచిద్భిన్దిపాలైశ్చ దారితాః,
పట్టిశైర్మథితాః కేచిద్విహ్వలన్తో గతాసవః. 20

ప్ర. అ. కేచిత్=కొందరు, పరిఘైః=పరిఘములచేత, మథితాః=మథింపబడిరి. (కొందరు) భిన్దిపాలైశ్చ=భిందిపాలములచేత, దారితాః=చీల్చబడిరి. కేచిత్=కొందరు, పట్టిశైః=పట్టిశములచేత, మథితాః=మథింపబడినవారై, విహ్వలన్తః=వ్యాకులులై, గతాసవః= పోయిన ప్రాణములు గలవారైరి.

తా. కొందరు పరిఘలచేత మర్దింపబడిరి. కొందరు భిందిపాలములచేత చీల్చివేయబడిరి. కొందరు పట్టిశములచేత మథింపబడి వ్యాకులులై మరణించిరి.

మూ. కేచిద్వినిహతా భూమౌ రుధిరార్ద్రా వనౌకసః,
కేచిద్విద్రావితా నష్టాః సంక్రుద్ధైరాక్షసైర్యుధి. 21

ప్ర. అ. యుధి=యుద్ధమునందు, కేచిత్=కొందరు, వనౌకసః=వానరులు, సంక్రుద్ధైః=కోపించిన, రాక్షసైః=రాక్షసులచేత, వినిహతాః=చంపబడినవారై, రుధిరార్ద్రాః=రక్తముచేత తడిసినవారై, భూమౌ=నేలమీద (పడిరి). కేచిత్=కొందరు, విద్రావితాః=తరమబడినవారై, నష్టాః=కనబడకుండా పోయిరి.

తా. కొందరు వానరులు యుద్ధమునందు కోపించిన రాక్షసులచేత

కొందరు తరుమబడి పారిపోయిరి. 21

మూ. విభిన్నహృదయాః కేచిదేకపార్శ్వేన శాయితాః,
విదారితాస్త్రిశూలైశ్చ కేచిదాన్త్రై ర్వినిఃసృతాః. 22

ప్ర. అ. కేచిత్=కొందరు, విభిన్నహృదయాః=బ్రద్దలుకొట్టబడిన హృదయములు గలవారై, ఏకపార్శ్వేన=ఒక ప్రక్కచేత, శాయితాః=శయనింపచేయబడినారు. కేచిత్=కొందరు, త్రిశూలైః=త్రిశూలములచేత, విదారితాః=చీల్చబడినవారై, ఆన్త్రైః=ప్రేగులతో, వినిఃసృతాః=బైటకు వచ్చిరి.

తా. కొందరు వానరులు ఖండించబడిన హృదయములతో ఒక ప్రక్కకు ఒరిగి పడిపోయిరి. కొందరు త్రిశూలములచేత చీల్చివేయబడగా వాళ్ళ ప్రేగులు పైకి వచ్చి వేసినవి. 22

మూ. తత్సుభీమం మహద్యుద్ధం హరిరాక్షససంకులమ్,
ప్రబభౌ శస్త్రబహులం శిలాపాదపసంకులమ్. 23

ప్ర. అ. సుభీమమ్=చాల భయంకరము, హరిరాక్షససంకులమ్=వానరులతోను, రాక్షసులతోను వ్యాకులము, శిలాపాదపసంకులమ్=శిలలతోను వృక్షాలతోను వ్యాకులము, శస్త్రబహులమ్=అధికమైన శస్త్రములు గలది అయిన, మహత్=గొప్ప, తత్‌యుద్ధమ్=ఆ యుద్ధము, ప్రబభౌ=ప్రకాశించెను.

తా. చాల భయంకరము, వానరులతోను రాక్షసులతోను సంకులము అయిన ఆ మహాయుద్ధము ఆయుధములచేతను, శిలలచేతను, వృక్షములచేతను వ్యాకులమై ప్రకాశించెను. 23

మూ. ధనుర్జ్యాతన్త్రిమధురం హిక్కాతాలసమన్వితమ్,
మన్దస్తనితగీతం తద్యుద్ధగాన్ధర్వమాబభౌ. 24

ప్ర. అ. ధనుర్జ్యాతన్త్రిమధురమ్=ధనస్సుల నారులనే తీగలచేత (తీగల ధ్వనులచేత) మధురము, హిక్కాతాలసమన్వితమ్=ఎక్కిళ్ళు అనే తాళములతో కూడినది, మన్దస్తనితగీతమ్=మందమైన సంభాషణ మనే గీతము గలది అయిన, తత్=ఆ, యుద్ధగాన్ధర్వమ్=యుద్ధమనే సంగీతము (నృత్త-గీత-వాద్యములకు సంగీతమని పేరు) ఆబభౌ=ప్రకాశించెను.

తా. ఆ యుద్ధ మనే సంగీతము (నృత్త-గీత-వాద్యరూపమైన సంగీతము) చాల అందముగా ఉండెను. ధనస్సుల నారుల ధ్వని అనే తీగల ధ్వనులు దానియందు మధురముగా ఉండెను. ఎక్కిళ్ళు తాళములుగాను,

మూ. ధూమ్రాక్షస్తు ధనుష్పాణిర్వానరాన్ రణమూర్ధని,
హసన్విద్రావయామాస దిశస్తాఞ్ఛరవృష్టిభిః. 25

ప్ర. అ. ధూమ్రాక్షస్తు=ధూమ్రాక్షుడైతే, రణమూర్ధని=యుద్ధరంగము యొక్క అగ్రభాగమునందు, ధనుష్పాణిః=ధనస్సు హస్తమునందు గలవాడై, హసన్=నవ్వుచు, శరవృష్టిభిః=బాణములచేత, తాన్ వానరాన్=ఆ వానరులను, దిశః=దిక్కులను గూర్చి, విద్రావయామాస=పరుగెత్తించెను.

తా. యుద్ధభూమి అగ్రభాగమునందు ధూమ్రాక్షుడు ధనస్సు చేతిలో ధరించి, నవ్వుచు, బాణవర్షము కురిపించుచు ఆ వానరులు దిక్కులు పట్టి పారిపోవునట్లు చేసెను. 25

మూ. ధూమ్రాక్షేణార్దితం సైన్యం వ్యథితం ప్రేక్ష్య మారుతిః,
అభ్యవర్తత సంక్రుద్ధః ప్రగృహ్య విపులాం శిలామ్. 26

ప్ర. అ. మారుతిః=హనుమంతుడు, ధూమ్రాక్షేణ=ధూమ్రాక్షునిచేత అర్దితమ్= పీడించబడిన, వ్యథితమ్=వ్యథచెందిన, సైన్యమ్=సైన్యమును, ప్రేక్ష్య=చూచి, సంక్రుద్ధః=కోపించినవాడై, విపులామ్=పెద్దదైన, శిలామ్=శిలను, ప్రగృహ్య=గ్రహించి, అభ్యవర్తత=ఎదురుగా వెళ్ళెను.

తా. ధూమ్రాక్షుడు బాధించుటచే వ్యథ చెంది ఉన్న సైన్యమును చూచి, హనుమంతుడు కోపించి, పెద్ద శిలను గ్రహించి ఆతని వైపు వెళ్ళెను.

మూ. క్రోధాద్ద్విగుణతామ్రాక్షః పితుస్తుల్యపరాక్రమః,
శిలాం తాం పాతయామాస ధూమ్రాక్షస్య రథం ప్రతి. 27

ప్ర. అ. పితుః=తండ్రికి, తుల్యపరాక్రమః=సమానమైన పరాక్రమము గల ఆ హనుమంతుడు, క్రోధాత్=క్రోధమువలన, ద్విగుణతామ్రాక్షః=రెండు రెట్లు ఎఱ్ఱనైన నేత్రములు కలవాడై, ధూమ్రాక్షస్య=ధూమ్రాక్షునియొక్క, రథం ప్రతి=రథమునుగూర్చి, తాం శిలామ్=ఆ శిలను, పాతయామాస=పడవేసెను.

తా. తండ్రితో సమానమైన పరాక్రమము గల హనుమంతుడు, కోపముచేత రెట్టింపు ఎఱ్ఱనైన నేత్రములుగలవాడై, ఆ శిలను ధూమ్రాక్షుని రథముమీద పడవేసెను. 27

మూ. ఆపతన్తీం శిలాం దృష్ట్వా గదాముద్యమ్య సంభ్రమాత్,
రథాదాప్లుత్య వేగేన వసుధాయాం వ్యతిష్ఠత. 28

ప్ర. అ. ఆపతన్తీమ్=వచ్చిపడుచున్న, శిలామ్=శిలను, దృష్ట్వా=చూచి, సంభ్రమాత్=తొందరవలన, గదామ్=గదను, ఉద్యమ్య=ఎత్తి, వేగేన=వేగముతో

రథాత్=రథమునుండి, అప్లుత్య=దుమికి, వసుధాయామ్=భూమిమీద, వ్యతిష్ఠత=నిలచెను.

తా. ధూమ్రాక్షుడు వచ్చి మీదపడుచున్న శిలను చూచి, తొందరగా గదను గ్రహించి, వేగముగా రథమునుండి దుమికి నేలపై నిలబడెను. 28

మూ. సా ప్రమథ్య రథం తస్య నిపపాత శిలా భువి,
సచక్రకూబరముఖం సధ్వజం సశరాసనమ్. 29

ప్ర. అ. సా శిలా=ఆ శిల, తస్య=వానియొక్క, సచక్రకూబరముఖమ్=చక్రములతోను కాడిదూలములతోను ముఖముతోను కూడిన, సధ్వజమ్=ధ్వజముతో కూడిన, సశరాసనమ్=ధనస్సులతో కూడిన, రథమ్=రథమును, ప్రమథ్య=విరుగగొట్టి, భువి=నేలమీద, నిపపాత=పడెను.

తా. ఆ శిల చక్రములతోను, కాడిదూలములతోను, అగ్రభాగముతోను, ధ్వజముతోను, ధనస్సులతోను సహా అతని రథమును ముక్కలు చేసి నేలమీద పడెను. 29

మూ. స భఙ్త్వా తు రథం తస్య హనుమాన్ మారుతాత్మజః,
రక్షసాం కదనం చక్రే సస్కన్ధవిటపైర్ద్రుమైః. 30

ప్ర. అ. మారుతాత్మజః=వాయుపుత్రుడైన, సః హనుమాన్=ఆ హనుమంతుడు, తస్య=వానియొక్క, రథమ్=రథమును, భఙ్త్వా=విరుగగొట్టి, సస్కన్ధవిటపైః=మానులతోను కొమ్మలతోను కూడిన, ద్రుమైః=వృక్షములచేత, రక్షసామ్=రాక్షసులయొక్క, కదనమ్=నాశమును, చక్రే=చేసెను.

తా. వాయుపుత్రుడైన హనుమంతుడు అతని రథమును విరుగగొట్టి మానులతోను కొమ్మలతోను కూడిన వృక్షములచేత రాక్షసులను సంహరించెను.

మూ. విభిన్నశిరసో భూత్వా రాక్షసా రుధిరోక్షితాః,
ద్రుమైః ప్రమథితాశ్చాన్యే నిపేతుర్ధరణీతలే. 31

ప్ర. అ. రాక్షసాః=రాక్షసులు, విభిన్నశిరసః=విరుగగొట్టబడిన శిరస్సులు గలవారు, భూత్వా=అయి, రుధిరోక్షితాః=రక్తముచేత తడపబడినవారైరి. అన్యే=మరికొందరు, ద్రుమైః=వృక్షములచేత, ప్రమథితాః=మథింపబడినవారై, ధరణీతలే=నేలమీద, నిపేతుః= పడిరి.

తా. కొందరు రాక్షసుల తలలు బ్రద్దలైపోవుటచేత రక్తముతో తడిసిపోయిరి. మరికొందరు వృక్షములచేత కొట్టబడినవారై నేలపై పడిపోయిరి.

మూ. విద్రావ్య రాక్షసం సైన్యం హనుమాన్ మారుతాత్మజః,
గిరేః శిఖరమాదాయ ధూమ్రాక్ష మభిదుద్రువే. 32

ప్ర. అ. మారుతాత్మజః=వాయుపుత్రుడైన, హనుమాన్=హనుమంతుడు, రాక్షసమ్=రాక్షసుల సంబంధమైన, సైన్యమ్=సైన్యమును, విద్రావ్య=తరిమివేసి, గిరేః=పర్వతముయొక్క, శిఖరమ్=శిఖరమును, ఆదాయ=గ్రహించి, ధూమ్రాక్షమ్=ధూమ్రాక్షుణ్ణి గూర్చి, అభిదుద్రువే=ఎదురుగా పరుగెత్తెను.

తా. వాయుపుత్రుడైన హనుమంతుడు రాక్షససైన్యమును తరిమివేసి, పర్వతశిఖర మొకటి తీసికొని ధూమ్రాక్షునిమీదికి పరుగెత్తెను. 32

మూ. తమాపతన్తం ధూమ్రాక్షో గదాముద్యమ్య వీర్యవాన్,
వినర్దమానః సహసా హనూమన్తమభిద్రవత్. 33

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన, ధూమ్రాక్షః=ధూమ్రాక్షుడు, గదామ్=గదను, ఉద్యమ్య=ఎత్తి, వినర్దమానః=గర్జించుచు, సహసా=శీఘ్రముగా, ఆపతన్తమ్= మీదికి వచ్చుచున్న, తం హనూమన్తమ్=ఆ హనుమంతుని గూర్చి, అభిద్రవత్=పరుగెత్తెను.

తా. పరాక్రమవంతుడైన ధూమ్రాక్షుడు గదను ఎత్తి గర్జించుచు, తనమీదికి వచ్చుచున్న ఆ హనుమంతుని వైపు శీఘ్రముగా వెళ్లెను. 33

మూ. తస్య క్రుద్ధస్య రోషేణ గదాం తాం బహుకణ్టకామ్,
పాతయామాస ధూమ్రాక్షో మస్తకేఽథ హనూమతః. 34

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ధూమ్రాక్షః=ధూమ్రాక్షుడు, బహుకణ్టకామ్=అనేకమైన ముళ్లు గల, తాం గదామ్=ఆ గదను, క్రుద్ధస్య=కోపించిన, తస్య హనూమతః=ఆ హనుమంతునియొక్క, మస్తకే=శిరస్సుమీద, రోషేణ=కోపముతో, పాతయామాస=పడవేసెను.

తా. పిమ్మట ధూమ్రాక్షుడు చాల ముండ్లతో నిండిన ఆ గదను కోపించిన ఆ హనుమంతుని శిరస్సుపైకి కోపముతో విసిరెను. 34

మూ. తాడితః స తయాతత్ర గదయా భీమవేగయా,
స కపిర్మారుతబలస్తం ప్రహారమచిన్తయన్, 35
ధూమ్రాక్షస్య శిరోమధ్యే గిరిశృఙ్గమపాతయత్.

ప్ర. అ. తత్ర=అక్కడ, భీమవేగయా=భయంకరమైన వేగము గల, తయా=ఆ, గదయా=గదచేత, తాడితః=కొట్టబడిన, సః=ప్రసిద్ధుడైన, మారుత

ప్రహారమ్=దెబ్బను, అచిన్తయన్=ఆలోచించనివాడై, ధూమ్రాక్షస్య=ధూమ్రాక్షుని యొక్క, శిరోమధ్యే=శిరస్సు మధ్యయందు, గిరిశృఙ్గమ్=పర్వతశిఖరమును, అపాతయత్=పడవేసెను.

తా. భయంకరమైన వేగము గల ఆ గదచేత కొట్టబడినను, వాయువు బలము వంటి బలము గల ఆ హనుమంతుడు ఆ దెబ్బను లక్ష్యపెట్టక ఆ పర్వతశిఖరమును ధూమ్రాక్షుని నడినెత్తిపై పడవేసెను. 35

మూ. స విస్ఫారితసర్వాఙ్గో గిరిశృఙ్గేణ తాడితః, 36
పపాత సహసా భూమౌ వికీర్ణ ఇవ పర్వతః.

ప్ర. అ. గిరిశృఙ్గేణ=పర్వతశిఖరముచేత, తాడితః=కొట్టబడిన, సః=ఆ ధూమ్రాక్షుడు, విస్ఫారితసర్వాఙ్గః=చాచబడిన సకల అవయవములు కలవాడై, సహసా=వెంటనే, వికీర్ణః=విసిరివేయబడిన, పర్వతః ఇవ=పర్వతము వలె, భూమౌ=నేలమీద, పపాత=పడెను.

తా. పర్వతశిఖరముచేత కొట్టబడిన ఆ ధూమ్రాక్షుడు అవయవములను అన్నింటిని చాచుకొని, దూరముగా విసిరివేయబడిన పర్వతము వలె, వెంటనే నేలమీద పడిపోయెను. 36

మూ. ధూమ్రాక్షం నిహతం దృష్ట్వా హతశేషా నిశాచరాః, 37
త్రస్తాః ప్రవివిశుర్లఙ్కాం వధ్యమానాః ప్లవఙ్గమైః.

ప్ర. అ. హతశేషాః=చంపగా మిగిలిన, నిశాచరాః=రాక్షసులు, ధూమ్రాక్షమ్= ధూమ్రాక్షుని, నిహతమ్=చంపబడినవానినిగా, దృష్ట్వా=చూచి, త్రస్తాః=భయపడినవారై, ప్లవఙ్గమైః=వానరులచేత, వధ్యమానాః=చంపబడుచున్న వారై, లఙ్కామ్=లంకను, ప్రవివిశుః=ప్రవేశించిరి.

తా. ధూమ్రాక్షుడు మరణించుట చూచి, చావగా మిగిలిన రాక్షసులు భయపడి, ఒక ప్రక్క వానరులు చంపుచుండగా పారిపోయి లంకలో ప్రవేశించిరి.

మూ. స తు పవనసుతో నిహత్య శత్రూన్
క్షతజవహాః సరితశ్చ సంవికీర్య,
రిపువధజనితశ్రమో మహాత్మా
ముదమగమత్కపిభిః సుపూజ్యమానః. 38

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ద్విపఞ్చాశః సర్గః.

ప్ర. అ. మహాత్మా=మహాత్ముడైన, సః=ఆ, పవనసుతః=హనుమంతుడు,

తశ్చ=నదులను, సంవికీర్య=ప్రసరింపచేసి, రిపువధజనితశ్రమః=శత్రువధచేత కలిగిన శ్రమ కలవాడై, కపిభిః=వానరులచేత, సుపూజ్యమానః=బాగుగా పూజించబడుచున్నవాడై, ముదమ్=సంతోషమును, అగమత్=పొందెను.

తా. మహాత్ముడైన హనుమంతుడు శత్రువులను సంహరించి, రక్తము ప్రవహించు నదులను ప్రవహింపచేసి, వానరులచేత పూజింపబడుచు, శత్రువులను చంపుటచేత కొంచెము శ్రమ చెంది, ఆనందించెను. 38

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో ఏబది రెండవ సర్గ సమాప్తము.

అథ త్రిపఞ్చాశః సర్గః

[రావణుడు వజ్రదంష్ట్రు డను రాక్షసుణ్ణి యుద్ధమునకు పంపుట. అతడు వానరులతో ఘోరయుద్ధము చేయుట.]

మూ. ధూమ్రాక్షం నిహతం దృష్ట్వా రావణో రాక్షసేశ్వరః,
క్రోధేన మహతావిష్టో నిఃశ్వసన్నురగో యథా. 1
దీర్ఘముష్ణం వినిఃశ్వస్య క్రోధేన కలుషీకృతః,
అబ్రవీద్రాక్షసం క్రూరం వజ్రదంష్ట్రం మహాబలమ్. 2

ప్ర. అ. రాక్షసేశ్వరః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, ధూమ్రాక్షమ్=ధూమ్రాక్షుని, నిహతమ్=చంపబడినవానినిగా, శ్రుత్వా=విని, మహతా=గొప్పదైన, క్రోధేన=క్రోధముచేత, ఆవిష్టః=ఆవేశించబడినవాడై, ఉరగో యథా=సర్పము వలె, నిఃశ్వసన్=నిట్టూర్చుచు, దీర్ఘమ్=దీర్ఘముగాను, ఉష్ణమ్=వేడిగాను, వినిఃశ్వస్య=నిట్టూర్చి, క్రోధేన=కోపముచేత, కలుషీకృతః=కలుషము చేయబడినవాడై, క్రూరమ్=క్రూరుడు, మహాబలమ్=గొప్ప బలము గలవాడు అయిన, వజ్రదంష్ట్రమ్=వజ్రదంష్ట్రు డను, రాక్షసమ్=రాక్షసుని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. రాక్షసరాజైన రావణుడు ధూమ్రాక్షుడు చంపబడినట్లు విని, చాల కోపావేశముతో సర్పము వలె బుసలు కొట్టుచు, దీర్ఘముగాను వేడిగాను నిట్టూర్చి, క్రోధముచేత కలుషము చేయబడినవాడై, క్రూరుడు, మహాబలశాలి అయిన వజ్రదంష్ట్రు డను రాక్షసునితో ఇట్లు పలికెను. 1, 2

మూ. గచ్ఛ త్వం వీర నిర్యాహి రాక్షసైః పరివారితః,
జహి దాశరథిం రామం సుగ్రీవం వానరైః సహ. 3

ప్ర. అ. వీర=వీరుడా ! త్వమ్=నీవు, గచ్ఛ=వెళ్లుము. రాక్షసైః=రాక్షసుల చేత, పరివారితః=చుట్టబడినవాడవై, నిర్యాహి=బయలుదేరుము. దాశరథిమ్=దశరథ కుమారుడైన, రామమ్=రాముణ్ణి, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, వానరైః సహ=వానరులతో కూడ, జహి=చంపుము.

తా. వీరుడా ! నీవు వెళ్లుము. రాక్షసులతో కలిసి బయలుదేరుము. దశరథకుమారుడైన రాముణ్ణి, సుగ్రీవుణ్ణి, వానరులను సంహరించుము. 3

మూ. తథేత్యుక్త్వా ద్రుతతరం మాయావీ రాక్షసేశ్వరః,
నిర్జగామ బలైః సార్ధం బహుభిః పరివారితః. 4
నాగైరశ్వైః ఖరైరుష్ట్రైః సంయుక్తః సుసమాహితః,
పతాకాధ్వజచిత్రైశ్చ రథైశ్చ సమలంకృతః. 5

ప్ర. అ. మాయావీ=మాయలుగల, రాక్షసేశ్వరః=ఆ రాక్షసనాయకుడు, తథా ఇతి=అట్లే అని, ఉక్త్వా=పలికి, బలైః సార్ధమ్=సేనలతో కూడ, బహుభిః=అనేక రాక్షసులతో, పరివారితః=కూడినవాడై, నాగైః=ఏనుగులతోను, అశ్వైః=గుఱ్ఱముల తోను, ఖరైః=గాడిదలతోను, ఉష్ట్రైః=ఒంటెలతోను, పతాకాధ్వజచిత్రైః=పతాకల చేత, ధ్వజములచేత చిత్రములైన, రథైః=రథములతోను, సంయుక్తః=కూడినవాడై, సుసమాహితః=చాల సావధానచిత్తుడై, సమలంకృతః=అలంకరింపబడినవాడై, ద్రుత తరమ్=అతి శీఘ్రముగా, నిర్జగామ=బయలుదేరెను.

తా. మాయావియైన ఆ రాక్షసనాయకుడు అనేకరాక్షసవీరులు వెంట రాగా సైన్యములతో కూడ, ఏనుగులతోను, అశ్వములతోను, గాడిదలతోను, ఒంటెలతోను, పతాకాధ్వజములచేత చిత్రములైన రథములతోను కూడినవాడై, చక్కగా అలంకరించుకొని, సావధానచిత్తముతో జాగరూకుడై అతిశీఘ్రముగా బయలుదేరెను. 4, 5

మూ. తతో విచిత్రకేయూరముకుటేన విభూషితః,
తనుత్రం చ సమావృత్య సధనుర్నిర్యయౌ ద్రుతమ్. 6

ప్ర. అ. తతః=అటుపిమ్మట, విచిత్రకేయూరముకుటేన=విచిత్రములైన బాహుపురులచేత కిరీటముచేత, విభూషితః=అలంకరింపబడినవాడై, తనుత్రం చ=కవచమును, సమావృత్య=కప్పుకొని, సధనుః=ధనుస్సుతో కూడినవాడై, ద్రుతమ్=శీఘ్రముగా, నిర్యయౌ=బయలుదేరెను.

తా. పిమ్మట ఆతడు విచిత్రములైన బాహుపురులు, కిరీటము అలంకరించుకొని, కవచమును ధరించి, ధనస్సును చేత బూని బయల్వెడలెను.

మూ. పతాకాలంకృతం దీప్తం తప్తకాఞ్చనభూషితమ్,
రథం ప్రదక్షిణం కృత్వా సమారోహచ్చమూపతిః. 7

ప్ర. అ. చమూపతిః=ఆ సేనానాయకుడు, పతాకాలంకృతమ్=పతాకల చేత అలంకరింపబడిన, దీప్తమ్=ప్రకాశించుచున్న, తప్తకాఞ్చనభూషితమ్=శుద్ధమైన బంగారముచేత అలంకరించబడిన, రథమ్=రథమును, ప్రదక్షిణం కృత్వా=ప్రదక్షిణము చేసి, సమారోహత్= ఎక్కెను.

తా. సేనానాయకుడైన ఆ వజ్రదంష్ట్రుదు పతాకలు అలంకరించిన, పరిశుద్ధమైన బంగారముచేత అలంకరింపబడిన ప్రకాశించుచున్న రథమునకు ప్రదక్షిణము చేసి ఎక్కెను. 7

మూ. యష్టిభిస్తోమరైశ్చిత్రైః శ్లక్ష్ణైశ్చ ముసలైరపి,
[illegible] 8

ఖడ్గైశ్చక్రైర్గదాభిశ్చ నిశితైశ్చ పరశ్వధైః,
పదాతయశ్చ నిర్యాన్తి వివిధాః శస్త్రపాణయః. 9

ప్ర. అ. శస్త్రపాణయః=ఆయుధములు హస్తములందు గల, వివిధాః=అనేక విధములైన, పదాతయశ్చ=కాలిబంటులు, యష్టిభిః=దండముల తోను, చిత్రైః=చిత్రములైన, తోమరైః=తోమరములతోను, శ్లక్ష్ణైః=నున్నగా ఉన్న, ముసలైరపి=రోకళ్ళతోను, భిన్దిపాలైశ్చ=భిందిపాలములతోను, చాపైశ్చ=ధనస్సుల తోను, శక్తిభిః=శక్తులతోను, పట్టిశైరపి=పట్టిశములతోను, ఖడ్గైః=ఖడ్గములతోను, చక్రైః=చక్రములతోను, గదాభిశ్చ=గదలతోను, నిశితైః=వాడియైన, పరశ్వధైః=గండ్ర గొడ్డళ్ళతోను, నిర్యాన్తి=బయలుదేరుచున్నారు.

తా. చాలమంది కాలిబంటులు కూడ కఱ్ఱలు, చిత్రములైన తోమరములు, నున్నగా నున్న రోకళ్ళు, భిందిపాలములు, ధనస్సులు, శక్తులు, పట్టిశములు, ఖడ్గములు, చక్రములు, గదలు, వాడియైన గండ్రగొడ్డళ్ళు, ఇతర ఆయుధములు ధరించి బయలుదేరిరి. 8, 9

మూ. విచిత్రవాససః సర్వే దీప్తా రాక్షసపుఙ్గవాః,
గజా మదోత్కటాః శూరాశ్చలన్త ఇవ పర్వతాః. 10

ప్ర. అ. విచిత్రవాససః=విచిత్రములైన వస్త్రములు గల, సర్వే=సమస్తమైన, దీప్తాః=ప్రకాశించుచున్న, రాక్షసపుఙ్గవాః=రాక్షసశ్రేష్ఠులు, శూరాః=శౌర్యము గల, చలన్తః=కదలుచున్న, పర్వతాః ఇవ=పర్వతముల వలె ఉన్న, మదోత్కటాః=మదముచే తీవ్రముగా ఉన్న, గజాః=ఏనుగులు, (బయలుదేరినవి.)

తా. విచిత్రములైన వస్త్రములు ధరించి ప్రకాశించుచున్న రాక్షసవీరులు, అత్యధికమైన మదము కలవై కదలుచున్న పర్వతములా అన్నట్లు శౌర్యము గల ఏనుగులును బయలుదేరినవి. 10

మూ. తే యుద్ధకుశలా రూఢాస్తోమరాఙ్కుశపాణిభిః,
అన్యే లక్షణసంయుక్తాః శూరారూఢా మహాబలాః. 11

ప్ర. అ. తోమరాఙ్కుశపాణిభిః=తోమరములు అంకుశములు హస్త ములందు గల యోధులచేత, రూఢాః=ఎక్కబడిన, తే=ఆ ఏనుగులు, యుద్ధకుశలాః=యుద్ధమునందు నేర్పుగలవి, శూరారూఢాః=శూరులచేత ఎక్కబ డిన, లక్షణసంయుక్తాః=మంచిలక్షణములతోకూడిన, అన్యే=మరి కొన్ని ఏనుగులు, మహాబలాః=గొప్పబలముగలవి.

తా. తోమరములు, అంకుశములు ధరించిన యోధులు ఎక్కిన ఆ

లక్షణయుక్తములైన మరి కొన్ని గజములు చాల గొప్ప బలము గలవి. 11

మూ. తద్రాక్షసబలం సర్వం విప్రస్థితమశోభత,
ప్రావృట్ కాలే యథా మేఘా నర్దమానాః సవిద్యుతః, 12
నిఃసృతా దక్షిణద్వారాదఙ్గదో యత్ర యూథపః.

ప్ర. అ. విప్రస్థితమ్=ప్రయాణమైన, తత్=ఆ, సర్వమ్=సమస్తమైన, రాక్షస బలమ్=రాక్షససేన, ప్రావృట్ కాలే=వర్షాకాలమునందు, నర్దమానాః=ధ్వనిచేయుచున్న, సవిద్యుతః=మెరుపులతో కూడిన, మేఘాః యథా=మేఘముల వలె, అశోభత=ప్రకాశించెను. యత్ర=ఎక్కడ, అఙ్గదః=అంగదుడు, యూథపః=సేనానాయకుడుగా ఉన్నాడో అట్టి, దక్షిణద్వారాత్=దక్షిణద్వారమునుండి, నిఃసృతాః=బయలుదేరిరి.

తా. ప్రయాణమై వెళ్ళుచున్న ఆ రాక్షససైన్యము వర్షాకాలమునందు గర్జించుచున్న మెరపులతో కూడిన మేఘముల వలె ప్రకాశించెను. ఆ రాక్షసులు వానరసేనానాయకుడైన అంగదుడున్న దక్షిణద్వారమునుండి బైటకు వచ్చెను. 12

మూ. తేషాం నిష్క్రమమాణానామశుభం సమజాయత, 13
ఆకాశాద్విఘనాత్తీవ్రాదుల్కా న్యపతంస్తదా,
వమన్తః పావకజ్వాలాః శివా ఘోరా వవాశిరే. 14

ప్ర. అ. తేషామ్=వాళ్ళు, నిష్క్రమమాణానామ్=బయలుదేరుచుండగా, అశుభమ్=అమంగళము, అజాయత=కలిగెను. విఘనాత్=మేఘములు లేని, తీవ్రాత్=తీవ్రమైన, ఆకాశాత్=ఆకాశమునుండి, తదా=అప్పుడు, ఉల్కాని=కొరవులు, అపతన్=పడినవి. ఘోరాః=భయంకరములైన, శివాః=నక్కలు, పావకజ్వాలాః=అగ్నిజ్వాలలను, వమన్తః=కక్కుచున్నవై, వవాశిరే=అరచినవి.

తా. ఆ రాక్షసులు బయలుదేరుచున్నపుడు దుఃశకునములు కనబడెను. మేఘములు లేకుండగానే తీవ్రమైన ఆకాశమునుండి కొరవులు పడినవి. భయంకరములైన నక్కలు అగ్నిజ్వాలలను కక్కుచు అరచినవి. 13, 14

మూ. వ్యాహరన్త మృగా ఘోరా రక్షసాం నిధనం తదా,
సమాపతన్తో యోధాస్తు ప్రాస్ఖలంస్తత్ర దారుణమ్. 15

ప్ర. అ. తదా=అప్పుడు, ఘోరాః=భయంకరములైన, మృగాః=మృగములు, రక్షసామ్=రాక్షసులయొక్క, నిధనమ్=మరణమును, వ్యాహరన్త=పలికినవి. సమాపతన్తః=శీఘ్రముగా వచ్చుచున్న, యోధాస్తు=యోధులైతే, తత్ర=అక్కడ,

తా. అప్పుడు భయంకరములైన మృగములు రాక్షసుల వినాశమును సూచించుచు అరచినవి. శీఘ్రముగా వచ్చుచున్న యోధులు అక్కడ తొట్రుపడిరి.

మూ. ఏతానౌత్పాతికాన్ దృష్ట్వా వజ్రదంష్ట్రో మహాబలః,
ధైర్యమాలమ్బ్య తేజస్వీ నిర్జగామ రణోత్సుకః. 16

ప్ర. అ. మహాబలః=గొప్ప బలముగలవాడు, తేజస్వీ=తేజఃశాలి అయిన, వజ్రదంష్ట్రః=వజ్రదంష్ట్రుడు, ఏతాన్=ఈ, ఔత్పాతికాన్=ఉత్పాతమునకు సంబంధించినవాటిని, దృష్ట్వా=చూచి, ధైర్యమ్=ధైర్యమును, ఆలమ్బ్య=అవలంబించి, రణోత్సుకః=రణమునందు వేడుక కలవాడై, నిర్జగామ=బయలుదేరెను.

తా. గొప్ప బలము, తేజస్సు గల వజ్రదంష్ట్రుడు ఈ అపశకునములను చూచినను, ధైర్యము వహించి, యుద్ధము చేయుటకై బయలుదేరెను. 16

మూ. తాంస్తు నిష్క్రమతో దృష్ట్వా వానరా జితకాశినః,
ప్రణేదుః సుమహానాదాన్ పూరయంశ్చ దిశో దశ. 17

ప్ర. అ. జితకాశినః=జయించబడిన శ్రమ గల, వానరాః=వానరులు, నిష్క్రమతః=బయల్వెడలుచున్న, తాన్=వాళ్ళను, దృష్ట్వా=చూచి, సుమహానాదాన్=చాల గొప్ప ధ్వనులను, ప్రణేదుః=ధ్వనిచేసిరి. దశ=పది, దిశః=దిక్కులను, పూరయంశ్చ=పూరించిరి.

తా. శ్రమను జయించిన వానరులు బయల్వెడలి వచ్చుచున్న ఆ రాక్షసులను చూచి చాల పెద్ద ధ్వనులు చేయుచు, ఆ ధ్వనులచే పది దిక్కులు నింపివేసిరి. 17

మూ. తతః ప్రవృత్తం తుములం హరీణాం రాక్షసైః సహ,
ఘోరాణాం భీమరూపాణామన్యోన్యవధకాఙ్క్షిణామ్. 18

ప్ర. అ. ('రాక్షసైః సహ'కు బదులు 'రక్షసాం తథా' అను పాఠమున్న బాగుండును. 'అన్యోన్యవధకాఙ్క్షిణామ్' అనేది 'హరీణామ్' అనుదానికి మాత్రమే విశేషణ మయే పక్షంలో దీని అర్థం సరిగా కుదరదు.) తతః=అటుపిమ్మట, ఘోరాణామ్=క్రూరులు, భీమరూపాణామ్=భయంకరమైన రూపము గలవారు, అన్యోన్యవధకాక్షిణామ్=పరస్పరముయొక్క వధను కోరుచున్నవారు అయిన, హరీణామ్=వానరులయొక్క, తథా=మరియు, రక్షసామ్=రాక్షసులయొక్క, తుములమ్=సంకులయుద్ధము, ప్రవృత్తమ్=జరిగినది.

తా. పిమ్మట క్రూరులు, భయంకరమైన రూపము గలవారు, పరస్పరము చంపగోరుచున్నవారు అయిన ఆ వానరరాక్షసుల మధ్య తుములయుద్ధము

మూ. నిష్పతన్తో మహోత్సాహా భిన్నదేహశిరోధరాః,
రుధిరోక్షితసర్వాఙ్గా న్యపతన్ధరణీతలే. 19

ప్ర. అ. నిష్పతన్తః=యుద్ధమునకై వచ్చుచున్న, మహోత్సాహాః=గొప్ప ఉత్సాహము గల ఆ వానరరాక్షసులు, భిన్నదేహశిరోధరాః=విరగగొట్టబడిన దేహములు కంఠములు కలవారై, రుధిరోక్షితసర్వాఙ్గాః=రక్తముచేత తడపబడిన సమస్తదేహము గలవారై, ధరణీతలే=నేలమీద, న్యపతన్=పడిరి.

తా. మహోత్సాహముతో యుద్ధమునకు వచ్చిన ఆ వానరులు రాక్షసులు కూడ విరిగిపోయిన దేహములతోను, కంఠములతోను, సమస్తదేహములు రక్తముచేత తడియుగా నేలపై పడిరి. 19

మూ. కేచిదన్యోన్యమాసాద్య శూరాః పరిఘపాణయః,
చిక్షిపుర్వివిధాన్ శస్త్రాన్సమరేష్వనివర్తినః. 20

ప్ర. అ. పరిఘపాణయః=పరిఘలు హస్తములందు గల, శూరాః=శూరులైన, సమరేషు=యుద్ధములందు, అనివర్తినః=వెనుకకు మరలని, కేచిత్=కొందరు, అన్యోన్యమ్=పరస్పరము, ఆసాద్య=సమీపించి, వివిధాన్=అనేకవిధములైన, శస్త్రాన్=ఆయుధములను, చిక్షిపుః=విసిరిరి.

తా. యుద్ధములో వెనుకకు మరలని కొందరు శూరులు, చేతులలో పరిఘలు ధరించి, ఒకరినొకరు సమీపించి అనేకవిధములైన ఆయుధములను ప్రయోగించిరి. 20

మూ. ద్రుమాణాం చ శిలానాం చ శస్త్రాణాం చాపి నిఃస్వనః, 21
శ్రూయతే సుమహాంస్తత్ర ఘోరో హృదయభేదనః.

ప్ర. అ. తత్ర=అక్కడ, ద్రుమాణాం చ=వృక్షములయొక్క, శిలానాం చ=శిలలయొక్క, శస్త్రాణాం చ=ఆయుధములయొక్క, ఘోరః=భయంకరము, హృదయభేదనః=హృదయమును భేదించునది, సుమహాన్=చాల గొప్పది అయిన, నిఃస్వనః=ధ్వని, శ్రూయతే=వినబడుచున్నది.

తా. అక్కడ వృక్షములను, శిలలను, ఆయుధములను ప్రయోగించుటచే భయంకరమైన, గుండెలను అదరగొట్టే గొప్ప ధ్వని వినవచ్చెను. 21

మూ. రథనేమి స్వనస్తత్ర ధనుషశ్చాపి ఘోరవత్, 22
శఙ్ఖభేరీమృదఙ్గానాం బభూవ తుములః స్వనః.

ప్ర. అ. తత్ర=అక్కడ, ఘోరవత్=భయంకరమైన, రథనేమి

శఙ్ఖభేరీమృదఙ్గానామ్=శంఖములయొక్క, భేరీలయొక్క, మృదంగములయొక్క, తుములః=వ్యాకులమైన, స్వనః=ధ్వని, బభూవ=అయెను.

తా. అక్కడ భయంకరమైన రథచక్రాంతముల ధ్వని ధనస్సుల ధ్వని, శంఖ - భేరీ - మృదంగముల వ్యాకులమైన ధ్వని బయల్వెడలెను. 22

మూ. కేచిదస్త్రాణి సంత్యజ్య బాహుయుద్ధమకుర్వత,
తలైశ్చ చరణైశ్చాపి ముష్టిభిశ్చ ద్రుమైరపి, 23
జానుభిశ్చ హతాః కేచిద్భగ్నదేహాశ్చ రాక్షసాః,
శిలాభిశ్చూర్ణితాః కేచిద్వానరైర్యుద్ధదుర్మదైః. 24

ప్ర. అ. కేచిత్=కొందరు, అస్త్రాణి=అస్త్రములను, సంత్యజ్య=విడచి, బాహుయుద్ధమ్=బాహువులతో యుద్ధమును, అకుర్వత=చేసిరి. తలైశ్చ=అరచేతులచేతను, చరణైశ్చాపి=పాదాలచేతను, ముష్టిభిశ్చ=పిడికిళ్ళచేతను, ద్రుమైరపి=వృక్షములచేతను, జానుభిశ్చ=మోకాళ్లచేతను, యుద్ధదుర్మదైః=యుద్ధమునందు మదించిన, వానరైః=వానరులచేత, హతాః=కొట్టబడిన, రాక్షసాః=రాక్షసులు, భగ్నదేహాః=విరగగొట్టబడిన దేహములు కలవారైరి. కేచిత్=కొందరు, శిలాభిః=శిలలచేత, చూర్ణితాః=చూర్ణము చేయబడిరి.

తా. కొందరు రాక్షసులు అస్త్రములను విడచి బాహుయుద్ధము చేసిరి. యుద్ధమునందు మదించి ఉన్న వానరులు కొందరు రాక్షసుల శరీరములను అరచేతులచేత, పాదాలచేత, పిడికిళ్లచేత, వృక్షములచేత కొట్టి విరుగగొట్టిరి. మరి కొందరిని శిలలచేత చూర్ణము చేసిరి. 23, 24

మూ. వజ్రదంష్ట్రో భృశం బాణై రణే విత్రాసయన్ హరీన్,
చచార లోకసంహారే పాశహస్త ఇవాన్తకః. 25

ప్ర. అ. వజ్రదంష్ట్రః=వజ్రదంష్ట్రుడు, రణే=యుద్ధమునందు, బాణైః=బాణములచేత, హరీన్=వానరులను, భృశమ్=మిక్కిలి, విత్రాసయన్=భయపెట్టుచు, లోకసంహారే=లోకములను సంహరించు సమయమునందు, పాశహస్తః=పాశము హస్తమునందు గల, అన్తకః ఇవ=యముడు వలె, చచార=సంచరించెను.

తా. వజ్రదంష్ట్రుడు బాణములచేత వానరులకు మిక్కిలి భయము కలిగించుచు ప్రళయకాలమునందు యముడు పాశమును హస్తమునందు ధరించి సంచరించినట్లు యుద్ధభూమిలో సంచరించెను. 25

మూ. బలవన్తోఽస్త్రవిదుషో నానాప్రహరణా రణే,

ప్ర. అ. బలవన్తః=బలముగలవారు, అస్త్రవిదుషః=అస్త్రములను ఎరిగినవారు, నానాప్రహరణాః=అనేకవిధములైన ఆయుధములు కలవారు అయిన, రాక్షసాః=రాక్షసులు, క్రోధమూర్ఛితాః=క్రోధముచేత వ్యాప్తులై, రణే=యుద్ధమునందు, వానరసైన్యాని=వానరసైన్యములను, జఘ్నుః=చంపిరి.

తా. బలవంతులు, అస్త్రము లెరిగినవారు, అనేకవిధములైన ఆయుధములు కలవారు అయిన రాక్షసులు అధికమైన కోపముతో యుద్ధమునందు వానరసైన్యములను చంపిరి. 26

మూ. జఘ్నే తాన్ రాక్షసాన్ సర్వాన్ ధృష్టో వాలిసుతో రణే,
క్రోధేన ద్విగుణావిష్టః సంవర్తక ఇవానలః. 27

ప్ర. అ. ధృష్టః=ధైర్యవంతుడైన, వాలిసుతః=అంగదుడు, క్రోధేన=కోపముచేత, ద్విగుణావిష్టః=రెండురెట్లు ఆవహించబడినవాడై, సంవర్తకే=ప్రళయమునందు, అనలః ఇవ=అగ్నివలె, రణే=యుద్ధమునందు, సర్వాన్=సమస్తమైన, తాన్=ఆ, రాక్షసాన్=రాక్షసులను, జఘ్నే=చంపెను.

తా. ధైర్యవంతుడైన అంగదుడు రెండు రెట్ల కోపముతో ప్రళయకాలాగ్ని వలె ఆ రాక్షసుల నందరినీ చంపెను. 27

మూ. తాన్ రాక్షసగణాన్ సర్వాన్వృక్షముద్యమ్య వీర్యవాన్,
అఙ్గదః క్రోధతామ్రాక్షః సింహః క్షుద్రమృగానివ, 28
చకార కదనం ఘోరం శక్రతుల్యపరాక్రమః. 29

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన, అఙ్గదః=అంగదుడు, క్రోధతామ్రాక్షః=కోపముచేత ఎఱ్ఱనైన నేత్రములు కలవాడై, వృక్షమ్=వృక్షమును, ఉద్యమ్య=ఎత్తి, సింహః=సింహము, క్షుద్రమృగానివ=చిన్న మృగములను వలె, సర్వాన్=సమస్తమైన, తాన్=ఆ, రాక్షసగణాన్=రాక్షససముదాయములను, (జఘాన=చంపెను). శక్రతుల్యపరాక్రమః=దేవేంద్రునితో సమానమైన పరాక్రమము గల అతడు, ఘోరమ్=భయంకరమైన, కదనమ్=శత్రువినాశమును, చకార=చేసెను.

తా. పరాక్రమవంతుడైన అంగదుడు క్రోధముచేత ఎఱ్ఱనైన నేత్రములు గలవాడై, సింహము నీచమృగములను చంపినట్లు, ఆ రాక్షసగణములన్నింటిని చంపెను. దేవేంద్రుని వంటి పరాక్రమము గల అతడు భయంకరముగా శత్రు వినాశము చేసెను. 28, 29

మూ. అఙ్గదాభిహతాస్తత్ర రాక్షసా భీమవిక్రమాః,
విభిన్నశిరసః పేతుర్నికృత్తా ఇవ పాదపాః 30

అ. ప్ర. తత్ర=అక్కడ, అఙ్గదాభిహతాః=అంగదునిచేత కొట్టబడిన, భీమ విక్రమాః=భయంకరమైన పరాక్రమము గల, రాక్షసాః=రాక్షసులు, విభిన్న శిరసః=బ్రద్దలు కొట్టబడిన శిరస్సులు కలవారై, నికృత్తాః=భేదించబడిన, పాదపాః ఇవ=వృక్షములు వలె , పేతుః=పడిపోయిరి.

తా. అంగదుని చేత కొట్టబడిన, భయంకరపరాక్రమవంతులైన రాక్షసులు శిరస్సులు బ్రద్దలుగుటచే నరికిన చెట్లవలె నేలమీద కూలిరి. 30

మూ. రథైశ్చిత్రైర్ధ్వజైరశ్వైః శరీరైర్హరిరక్షసామ్,
రుధిరౌఘేణ సంఛన్నా భూమిర్భయకరా తదా. 31

అ. ప్ర. తదా=అప్పుడు, రథైః=రథములచేతను, చిత్రైః=చిత్రములైన, ధ్వజైః=ధ్వజములచేతను, అశ్వైః=గుఱ్ఱములచేతను, హరిరక్షసామ్=వానరులయొక్క రాక్షసములయొక్క, శరీరైః=శరీరములచేతను, రుధిరౌఘేణ=రక్తప్రవాహముచేతను, సంఛన్నా=కప్పబడిన, భూమిః=భూమి, భయకరా=భయంకరముగా ఉండెను.

తా. అప్పుడు రథములచేత, చిత్రములైన ధ్వజములచేత, గుఱ్ఱముల చేత, వానరరాక్షసుల శరీరములచేత, రక్తప్రవాహముచేత కప్పబడినదై భూమి భయంకరముగా ఉండెను. 31

మూ. హారకేయూరవస్త్రైశ్చ ఛత్రైశ్చ సమలంకృతా,
భూమిర్భాతి రణే తత్ర శారదీవ యథా నిశా. 32

అ. ప్ర. హారకేయూర వస్త్రైశ్చ =హారములచేతను, కేయూరములచేతను, వస్త్రములచేతను, ఛత్రైశ్చ=ఛత్రములచేతను, తత్ర=ఆ, రణే=యుద్ధమునందు, సమలంకృతా=అలంకరింపబడిన, భూమిః=భూమి, శారదీ=శరత్కాలసంబంధమైన, నిశేవ యథా=రాత్రి వలె, భాతి=ప్రకాశించుచున్నది.

తా. ఆ యుద్ధమునందు హారములచేత బాహుపురులచేత వస్త్రములచేత ఛత్రములచేత అలంకరించబడిన భూమి శరత్కాలరాత్రి వలె ప్రకాశించెను.31

మూ. అఙ్గదస్య చ వేగేన తద్రాక్షసబలం మహత్,
ప్రాకమ్పత తదా తత్ర పవనేనామ్బుదో యథా. 32

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధ కాణ్డే త్రిపఞ్చాశః సర్గః.

అ. ప్ర. తదా=అప్పుడు, తత్ర=ఆ యుద్ధమునందు, మహత్=గొప్పదైన, తత్=ఆ, రాక్షసబలమ్=రాక్షసైన్యము, అఙ్గదస్య=అంగదునియొక్క, వేగేన=వేగముచేత, పవనేన=వాయువుచేత, అమ్బుదో యథా=మేఘము వలె,

తా. అప్పుడా యుద్ధమునందు గొప్పదైన ఆ రాక్షససైన్య మంతా అంగదుని వేగముచేత గాలికి మేఘములు కంపించినట్లు కంపించిపోయెను.32

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు యుద్ధకాండలో ఏబది మూడవ సర్గ సమాప్తము.

అథ చతుఃపఞ్చాశః సర్గః

[అంగదుడు వజ్రదంష్ట్రుణ్ణి సంహరించుట]

మూ. స్వబలస్య చ ఘాతేన అఙ్గదస్య బలేన చ,
రాక్షసః క్రోధమావిష్టో వజ్రదంష్ట్రో మహాబలః. 1

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, రాక్షసః=రాక్షసుడైన, వజ్రదంష్ట్రః=వజ్రదంష్ట్రుడు, స్వబలస్య=తన సేనయొక్క, ఘాతేన=వినాశముచేతను, అఙ్గదస్య=అంగదునియొక్క, బలేన చ=బలముచేతను, క్రోధమ్=కోపమును, ఆవిష్టః=పొందినాడు.

తా. తన బలము నశించుటను, అంగదుని బలమును చూచి బలశాలియైన వజ్రదంష్ట్రుడు క్రోధావిష్టు డయ్యెను. 1

మూ. విస్ఫార్య చ ధనుర్ఘోరం శక్రాశనిసమప్రభమ్,
వానరాణామనీకాని ప్రాకిరచ్ఛరవృష్టిభిః. 2

ప్ర. అ. శక్రాశనిసమప్రభమ్ = దేవేంద్రుని వజ్రాయుధముతో సమానమైన కాంతి గల, ఘోరమ్ = భయంకరమైన, ధనుః = ధనస్సును, విస్ఫార్య = ఎక్కుపెట్టి, వానరాణామ్ = వానరులయొక్క, అనీకాని = సైన్యములను, శరవృష్టిభిః = బాణవర్షములచేత, ప్రాకిరత్ = చిమ్మెను.

తా. ఇంద్రుని వజ్రాయుధమువంటి భయంకరమైన ధనస్సును ఎక్కుపెట్టి వానరసైన్యముల పై బాణవర్షములు కురిపించెను. 2

మూ. రాక్షసాశ్చాపి ముఖ్యాస్తే రథైశ్చ సమవస్థితాః,
నానాప్రహరణాః శూరాః ప్రాయుధ్యన్త తదా రణే. 3

ప్ర. అ. రథైః=రథములచేత, సమవస్థితాః=వచ్చి ఉన్న, ముఖ్యాః=ముఖ్యులైన, తే=ఆ, శూరాః=శూరులైన, రాక్షసాశ్చాపి=రాక్షసులు కూడ, నానాప్రహరణాః=అనేకవిధములైన ఆయుధములు కలవారై, తదా=అప్పుడు, రణే=యుద్ధమునందు, ప్రాయుధ్యన్త=యుద్ధముచేసిరి.

తా. అప్పుడు యుద్ధరంగములో రథములపైన వచ్చిన శూరులైన రాక్షసనాయకులు కూడ అనేకవిధములైన ఆయుధములతో యుద్ధము చేసిరి.3

మూ. వానరాణాం చ శూరాస్తు తే సర్వే ప్లవగర్షభాః,
అయుధ్యన్త శిలాహస్తాః సమవేతాః సమన్తతః. 4

ప్ర. అ. వానరాణామ్=వానరులలో, శూరాః=శూరులైన, సర్వే=సమస్తమైన,

తే ప్లవగోత్తమాః=ఆ వానరశ్రేష్ఠులు, సమనత్తః=అన్ని వైపులా, సమవేతాః=కూడిన వారై, శిలాహస్తాః=శిలలు హస్తములందు గలవారై, అయుధ్యన్త=యుద్ధముచేసిరి.

తా. వానరులలో శూరులైన వానరశ్రేష్ఠులందరు అన్ని వైపులా చేరి, హస్తములలో శిలల ధరించి యుద్ధము చేసిరి. 4

మూ. తత్రాయుధసహస్రాణి తస్మిన్నాయోధనే భృశమ్,
రాక్షసాః కపిముఖ్యేషు పాతయాంచక్రిరే తదా. 5

ప్ర. అ. తదా=అప్పుడు, తత్ర=అక్కడ, తస్మిన్=ఆ, ఆయోధనే=యుద్ధమునందు, రాక్షసాః=రాక్షసులు, కపిముఖ్యేషు=వానరనాయకులపై, ఆయుధసహస్రాణి=వేలకొలది ఆయుధములను, భృశమ్=మిక్కిలి, పాతయాం చక్రిరే=పడవేసిరి.

తా. అప్పుడు ఆ యుద్ధములో రాక్షసులు వేలకొలది ఆయుధములను వానరనాయకులమీద ప్రయోగించిరి. 5

మూ. వానరాశ్చైవ రక్షఃసు గిరవృక్షాన్ మహాశిలాః,
ప్రవీరాః పాతయామాసుర్మత్తవారణసంనిభాః. 6

ప్ర. అ. ప్రవీరాః=గొప్ప వీరులు, మత్తవారణసంనిభాః=మదించిన ఏనుగులతో సమానులు అయిన, వానరాశ్చైవ=వానరులు కూడ, రక్షఃసు=రాక్షసులమీద, గిరివృక్షాన్=పర్వతవృక్షములను, మహాశిలాః=గొప్ప శిలలను, పాతయామాసుః=పడవేసిరి.

తా. గొప్పవీరులైన, మదించిన ఏనుగుల వలె ఉన్న వానరులు కూడ పర్వత వృక్షములను, పెద్ద శిలలను రాక్షసులపై పడవేసిరి. 6

మూ. శూరాణాం యుధ్యమానానాం సమరేష్వనివర్తినామ్,
తద్రాక్షసగణానాం చ సుయుద్ధం సమవర్తత. 7

ప్ర. అ. శూరాణామ్=శూరులు, యుధ్యమానామ్=యుద్ధముచేయుచున్న వారు, సమరేషు=యుద్ధములయందు, అనివర్తినామ్=వెనుకకు తిరగని వారు అయిన, రాక్షసగణానామ్=రాక్షసగణములయొక్క, తత్=ఆ, సుయుద్ధమ్=మంచియుద్ధము, సమవర్తత=జరిగెను.

తా. శూరులు, యుద్ధములు చేయుచున్నవారు, యుద్ధములలో వెనుకకు మరలనివారు అయిన రాక్షసులు కూడ గొప్ప యుద్ధము చేసిరి. 7

మూ. ప్రభగ్నశిరసః కేచిచ్ఛిన్నైః పాదైశ్చ బాహుభిః,
శస్త్రైరర్దితదేహాస్తు రుధిరేణ సముక్షితాః. 8
హరయో రాక్షసాశ్చైవ శేరతే గాం సమాశ్రితాః,
కఙ్కగృధ్రబలాఢ్యాశ్చ గోమాయుకులసంకులాః. 9

ప్ర. అ. కేచిత్=కొందరు, హరయః=వానరులు, రాక్షసాశ్చైవ=రాక్షసులు, ప్రభగ్నశిరసః=విరగగొట్టబడిన శిరస్సులు కలవారై, ఛిన్నైః=ఛేదించబడిన, పాదైః=పాదములతోను, బాహుభిః=బాహువులతోను కూడినవారై, శస్త్రైః ఆయుధములచేత, అర్దితదేహాః=పీడించబడిన దేహములు గలవారై, రుధిరేణ=రక్తముచేత, సముక్షితాః=తడపబడినవారై, కఙ్కగృధ్రబలాఢ్యాశ్చ=రాబందులయొక్క గ్రద్దలయొక్క సముదాయములతో కూడినవారై, గోమాయుకులసంకులాః=నక్కల సముదాయములతో వ్యాకులులై, గామ్=భూమిని, సమాశ్రితాః=ఆశ్రయించినవారై, శేరతే=శయనించి ఉండిరి.

తా. ఆ వానరరాక్షసులలో కొందరి శిరస్సులు విరిగిపోయెను. కొందరి కాళ్లు చేతులు తెగిపోయెను. కొందరి దేహములు బాణములచేత పీడింపబడుటచే రక్తముతో నిండియుండెను. ఈ విధముగా నేల మీదపడి ఉన్న వాళ్ల చుట్టూ రాబందులు, గ్రద్దలు, నక్కలు చేరుచుండెను. 8, 9

మూ. కబన్ధాని సముత్పేతుర్భీరూణాం భీషణాని వై,
భుజపాణిశిరశ్ఛిన్నాశ్ఛిన్నకాయాశ్చ భూతలే. 10
వానరా రాక్షసాశ్చాపి నిపేతుస్తత్ర భూతలే.

ప్ర. అ. భీరూణామ్=పిరికివారికి, భీషణాని=భయంకరములైన, కబన్ధాని=మొండెములు, భూతలే=నేలమీద, సముత్పేతుః=ఎగిరినవి, భుజపాణి శిరశ్ఛిన్నాః=ఛేదించబడిన భుజములు, హస్తములు, శిరస్సులు గల , ఛిన్నకాయాశ్చ=ఛేదించబడిన శరీరములు గల, వానరాః=వానరులు, రాక్షసాశ్చాపి=రాక్షసులు, తత్ర=అక్కడ, భూతలే=నేలమీద, నిపేతుః=పడిరి.

తా. పిరికివారికి భయము కలిగించు మొండెములు నేలమీద ఎగిరినవి. వానరులు రాక్షసులు కూడా తెగగొట్టబడిన భుజములలో, హస్తములతో శరీరములతో అక్కడ నేలమీద పడి ఉండిరి. 10

మూ. తతో వానరసైన్యేన హన్యమానం నిశాచరమ్, 11
ప్రాభజ్యత బలం సర్వం వజ్రదంష్ట్రస్య పశ్యత.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, నిశాచరమ్=రాక్షససంబంధమైన, సర్వం

దుచున్నదై, వజ్రదంష్ట్రస్య=వజ్రదంష్ట్రుడు, పశ్యతః=చూచుచుండగానే, ప్రాభజ్యత=భగ్నమాయెను.

తా. అప్పుడు వజ్రదంష్ట్రుడు చూచుచుండగానే ఆ రాక్షససైన్య మంతా వానర సైన్యముచేత చంపబడి భగ్నమయ్యెను. 11

మూ. రాక్షసాన్ భయవిత్రస్తాన్ హన్యమానాన్ ప్లవఙ్గమైః 12
దృష్ట్వా స రోషతామ్రాక్షో వజ్రదంష్ట్రః ప్రతాపవాన్,
ప్రవివేశ ధనుష్పాణి స్త్రాసయన్ హరివాహినీమ్. 13

ప్ర. అ. ప్లవంగమైః=వానరులుచేత, హన్యమానాన్=చంపబడుచున్న, భయవిత్రస్తాన్=భయకారణమును చూచి భయపడిన, రాక్షసాన్=రాక్షసులను, దృష్ట్వా=చూచి, ప్రతాపవాన్=ప్రతాపవంతుడైన, సః=ఆ, వజ్రదంష్ట్రః=వజ్రదంష్ట్రుడు, రోషతామ్రాక్షః=రోషముచేత ఎఱ్ఱనైన నేత్రములు కలవాడై, ధనుష్పాణిః=ధనస్సు హస్తమునందు గలవాడై, హరివాహినీమ్=వానరసేనను, త్రాసయన్=భయపెట్టుచు, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. ప్రతాపవంతుడైన ఆ వజ్రదంష్ట్రుడు వానరుల దెబ్బలకు భయపడిపోయిన రాక్షసులను చూచి, రోషముచేత నేత్రములు ఎఱ్ఱపడగా ధనస్సు చేత ధరించి, వానరసేనను భయపెట్టుచు ప్రవేశించెను. 12, 13

మూ. శరైర్విదారయామాస కఙ్కపత్రైరజిహ్మగైః,
బిభేద వానరాంస్తత్ర సప్తాష్టౌ నవ పఞ్చ చ. 14
వివ్యాధ పరమక్రుద్ధో వజ్రదంష్ట్రః ప్రతాపవాన్.

ప్ర. అ. ప్రతాపవాన్=ప్రతాపవంతుడైన, వజ్రదంష్ట్రః=వజ్రదంష్ట్రుడు, పరమక్రుద్ధః=చాల కోపించినవాడై, కఙ్కపత్రైః=గ్రద్ద రెక్కలు గల, అజిహ్మగైః=వంకర లేకుండా వెళ్లు, శరైః=బాణములచేత, తత్ర=అక్కడ, సప్త=ఏడుగురు, అష్టౌ=ఎనమండుగురు, నవ=తొమ్మండుగురు, పఞ్చ చ=ఐదుగురు, వానరాన్=వానరులను, వివ్యాధ=కొట్టెను; విదారయామాస=చీల్చెను.

తా. ప్రతాపవంతుడైన వజ్రదంష్ట్రుడు చాల కోపించి, గ్రద్ద రెక్కలు కట్టిన ఋజువుగా వెళ్లే బాణాలతో అక్కడ ఏడుగురు, ఎనమండుగురు, తొమ్మండుగురు, ఐదుగురు చొప్పున వానరులను కొట్టి చీల్చివేసెను. 14

మూ. త్రస్తాః సర్వే హరిగణాః శరైః సంకృత్తదేహినః, 15
అఙ్గదం సంప్రధావన్తి ప్రజాపతిమివ ప్రజాః.

ప్ర. అ. శరైః=బాణములచేత, సంకృత్తదేహినః=ఛేదించబడిన దేహ

ప్రజాః=ప్రజలు, ప్రజాపతిమివ=బ్రహ్మను వలె, అఙ్గదమ్=అంగదుని గూర్చి, సంప్రధావన్తి=పరుగెత్తినవి.

తా. బాణములచేత భేదింపబడిన శరీరములు గల వానరు లందరు భయపడి, ప్రజలు బ్రహ్మదేవుని వద్దకు వెళ్లినట్లు అంగదుని దగ్గరకు పరుగెత్తిరి.

మూ. తతో హరిగణాన్ భగ్నాన్ దృష్ట్వా వాలిసుతస్తదా. 16
క్రోధేన వజ్రదంష్ట్రం త ముదీక్షన్తముద్వైక్షత.

ప్ర. అ. తదా=అప్పుడు, వాలిసుతః=అంగదుడు, భగ్నాన్=పరాజితులైన, హరిగణాన్=వానరగణములను, దృష్ట్వా=చూచి, తతః=అటుపిమ్మట, ఉదీక్షన్తమ్=చూచుచున్న, వజ్రదంష్ట్రమ్=వజ్రదంష్ట్రుణ్ణి, క్రోధేన=కోపముతో ఉద్వైక్షత=చూచెను.

తా. అప్పుడు అంగదుడు ఓడింపబడిన వానరగణములను చూచి ఆ వజ్రదంష్ట్రుని వైపు కోపముతో చూచెను. 16

మూ. వజ్రదంష్ట్రోఽఙ్గదశ్చోభౌ యోయుధ్యేతే పరస్పరమ్, 17
చేరతుః పరమక్రుద్ధౌ హరిమత్తగజావివ.

ప్ర. అ. వజ్రదంష్ట్రః=వజ్రదంష్ట్రుడు, అఙ్గదశ్చ=అంగదుడు, ఉభౌ=ఇద్దరూ, పరస్పరమ్=పరస్పరము, యోయుధ్యేతే=యుద్ధము చేసిరి. హరిమత్తగజావివ=సింహము మదగజము వలె, పరమక్రుద్ధౌ=చాల కోపించినవారై, చేరతుః=సంచరించిరి.

తా. అంగదవజ్రదంష్ట్రు లిద్దరూ పరస్పరము యుద్ధము చేయుచు సింహము, మదించిన గజమూ వలె చాల కోపముతో సంచరించిరి. 17

మూ. తతః శతసహస్రేణ హరిపుత్రం మహాబలమ్. 18
జఘాన మర్మదేశేషు శరైరగ్నిశిఖోపమైః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాబలమ్=గొప్ప బలము గల, హరిపుత్రమ్=అంగదుని, శతసహస్రేణ=లక్ష, అగ్నిశిఖోపమైః=అగ్నిశిఖలతో సమానములైన, శరైః=బాణములచేత, మర్మదేశేషు=మర్మ ప్రదేశములయందు, జఘాన=కొట్టెను.

తా. పిమ్మట ఆ వజ్రదంష్ట్రుడు మహాబలశాలియైన అంగదుని మర్మప్రదేశములయందు అగ్ని జ్వాలలవంటి లక్షబాణములతో కొట్టెను. 18

మూ. రుధిరోక్షితసర్వాఙ్గో వాలిసూనుర్మహాబలః. 19
చిక్షేప వజ్రదంష్ట్రాయ వృక్షం భీమపరాక్రమః.

ప్ర. అ. రుధిరోక్షితసర్వాఙ్గః=రక్తముచేత తడపబడిన సకలశరీరము

గల, వాలిసూనుః=అంగదుడు, వజ్రదంష్ట్రాయ=వజ్రదంష్ట్రునకు, వృక్షమ్=వృక్షమును, చిక్షేప=విసిరెను.

తా. గొప్పబలము, భయంకరమైన పరాక్రమము గల అంగదుడు శరీర మంతా రక్తముచే తడసిపోగా, వజ్రదంష్ట్రునిమీదికి ఒక వృక్షమును విసరెను.19

మూ. దృష్ట్వాపతన్తం తం వృక్షమసంభ్రాన్తశ్చ రాక్షసః. 20
చిచ్ఛేద బహుధా సోఽపి మథితః ప్రాపతద్భువి.

ప్ర. అ. రాక్షసః=రాక్షసుడు, ఆపతన్తమ్=వచ్చి పడుచున్న, తం వృక్షమ్=ఆ వృక్షమును, దృష్ట్వా=చూచి, అసంభ్రాన్తః=కలత చెందనివాడై, బహుధా=అనేకవిధములుగా, చిచ్ఛేద=ఛేదించెను. సోఽపి=అది కూడ, మథితః=ఛేదించబడినదై, భువి=నేలమీద, ప్రాపతత్=పడెను.

తా. ఆ రాక్షసుడు వచ్చి పడుచున్న ఆ వృక్షమును చూచి ఏ మాత్రము కంగారుపడకుండగా దానిని ఛేదించెను. ఆ విధముగా ఛేదింపబడి ఆ వృక్షము క్రింద పడిపోయెను. 20

మూ. తం దృష్ట్వా వజ్రదంష్ట్రస్య విక్రమం ప్లవగర్షభః. 21
ప్రగృహ్య విపులం శైలం చిక్షేప చ ననాద చ.

ప్ర. అ. ప్లవగర్షభః=వానరశ్రేష్ఠుడు, వజ్రదంష్ట్రస్య=వజ్రదంష్ట్రునియొక్క, తం విక్రమమ్=ఆ పరాక్రమమును, దృష్ట్వా=చూచి, విపులమ్=విశాలమైన, శైలమ్=పర్వతమును, ప్రగృహ్య=గ్రహించి, చిక్షేప చ=విసరెను. ననాద చ=ధ్వనిచేసెను.

తా. అంగదుడు వజ్రదంష్ట్రుని పరాక్రమము చూచి, ఒక పెద్ద పర్వతమును గ్రహించి వానిపై విసరి గట్టిగా ధ్వనిచేసెను. 21

మూ. తమాపతన్తం దృష్ట్వా స రథాదాప్లుత్య వీర్యవాన్. 22
గదాపాణిరసంభ్రాన్తః పృథివ్యాం సమతిష్ఠత.

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన, సః=అతడు, ఆపతన్తమ్=వచ్చి మీదపడుచున్న, తమ్=దానిని, దృష్ట్వా=చూచి, అసంభ్రాన్తః=కంగారుపడనివాడై, గదాపాణిః=గద హస్తమునందు కలవాడై, రథాత్=రథమునుండి, ఆప్లుత్య=క్రిందికి దుమికి, పృథివ్యామ్=నేలమీద, సమతిష్ఠత=నిలచెను.

తా. వజ్రదంష్ట్రుడు వచ్చి మీదపడుచున్న ఆ పర్వతమును చూచి, కంగారు పడనివాడై, గద చేతిలో ధరించి రథమునుండి క్రిందికి దుమికి నేలమీద నిలచెను. 22

మూ. అఙ్గదేన శిలా క్షిప్తా గత్వా తు రణమూర్ధని. 23
సచక్రకూబరం సాశ్వం ప్రమమాథ రథం తదా.

ప్ర. అ. అఙ్గదేన=అంగదునిచేత, క్షిప్తా=విసరబడిన, శిలా=శిల, గత్వా=వెళ్లి, రణమూర్ధని=రణాగ్రమునందు, తదా=అప్పుడు, సచక్రకూబరమ్=చక్రములతోను కూబరము (మధ్య నుండు కఱ్ఱ)తోను కూడిన, సాశ్వమ్=అశవములతో కూడిన, రథమ్=రథమును, ప్రమమాథ=నలగగొట్టెను.

తా. రణాగ్రమునందు అంగదుడు విసరిన ఆ శిల వెళ్లి చక్రములతో, కూబరముతో అశ్వములతో సహా ఆ రథమును చూర్ణము చేసెను. 23

మూ. తతోఽన్యచ్ఛిఖరం గృహ్య విపులం ద్రుమభూషితమ్. 24
వజ్రదంష్ట్రస్య శిరసి పాతయామాస వానరః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వారనః=వానరుడు, ద్రుమభూషితమ్=వృక్షములచేత అలంకరింపబడిన, విపులమ్=విశాలమైన, అన్యత్=మరియొక, శిఖరమ్=శిఖరమును, గృహ్య=గ్రహించి, వజ్రదంష్ట్రస్య=వజ్రదంష్ట్రునియొక్క, శిరసి=శిరస్సుమీద, పాతయామాస=పడవేసెను.

తా. పిమ్మట అంగదుడు వృక్షములతో నిండిన మరొక విశాలమైన పర్వతశిఖరము తీసికొని వజ్రదంష్ట్రుని శిరస్సుపై పడవేసెను. 24

మూ. అభవచ్ఛోణితోద్గారీ వజ్రదంష్ట్రః స మూర్ఛితః. 25
ముహూర్తమభవన్మూఢో గదామాలిఙ్గ్య నిఃశ్వసన్.

ప్ర. అ. సః వజ్రదంష్ట్రః=ఆ వజ్రదంష్ట్రుడు, శోణితోద్గారీ=రక్తమును కక్కుచు, మూర్ఛితః=మూర్ఛచెందినవాడు, అభవత్=అయెను. గదామ్=గదను, ఆలిఙ్గ్య=కౌగలించుకొని, నిఃశ్వసన్=నిట్టూర్చుచు, మహూర్తమ్=ముహూర్తకాలము, మూఢః=స్పృహ తప్పినవాడుగా, అభవత్=ఆయెను.

తా. వజ్రదంష్ట్రుడు రక్తము కక్కుచు, నిట్టూర్చుచు, స్పృహ తప్పి, కొంచెము సేపు గదను ఆనుకొని నిలబడెను. 25

మూ. సంలబ్ధసంజ్ఞో గదయా వాలిపుత్రమవస్థితమ్. 26
జఘాన పరమక్రుద్ధో వక్షోదేశే నిశాచరః

ప్ర. అ. సంలబ్ధసంజ్ఞః=పొందబడిన సంజ్ఞ గల, నిశాచరః=ఆ రాక్షసుడు, పరమక్రుద్ధః=చాలకొపించినవాడై, అవస్థితమ్=నిలిచి ఉన్న, వాలిపుత్రమ్=అంగదుని, వక్షోదేశే=వక్షః స్థలమునందు, గదయా=గదచేత, జఘాన=కొట్టెను.

ఎదుట ఉన్న అంగదుణ్ణి, గదతో వక్షః స్థలముమీద కొట్టెను. 26

మూ. గదాం త్యక్త్వా తతస్తత్ర ముష్టియుద్ధమకుర్వత. 27
అన్యోన్యం జఘ్నతుస్తత్ర తావుభౌ హరిరాక్షసౌ.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, గదామ్=గదను, త్యక్త్వా=విడిచి, తత్ర=అక్కడ, ముష్టియుద్ధమ్=పిడికిళ్లతో యుద్ధమును, అకుర్వత=చేసిరి, తౌ=ఆ, హరిరాక్షసౌ=వానరరాక్షసులు, ఉభౌ=ఇద్దరూ, తత్ర=అక్కడ, అన్యోన్యమ్=పరస్పరము, జఘ్నతుః=కొట్టుకొనిరి.

తా. పిమ్మట గదను అక్కడ విడిచి పిడికిళ్లతో యుద్ధము చేసిరి. ఆ వానర రాక్షసు లిద్దరూ అక్కడ ఒకరి నొకరు కొట్టుకొనిరి. 27

మూ. రుధిరోద్గారిణౌ తౌ తు ప్రహారైర్జనితశ్రమౌ. 28
బభూవతుః సువిక్రాన్తావఙ్గారక బుధావివ.

ప్ర. అ. ప్రహారైః=దెబ్బలచేత, జనితశ్రమౌ=పుట్టించబడిన శ్రమ గల, రుధిరోద్గారిణౌ=రక్తము కారుచున్న, తౌ=వారిద్దరూ, సువిక్రాన్తౌ=మంచి పరాక్రమము గల, అఙ్గారక బుధావివ=అంగారక బుధగ్రహముల వలె, బభూవతుః=ఉండిరి.

తా. దెబ్బలచేత శ్రమ చెంది రక్తము కారుచున్న వారిద్దరూ, మంచి పరాక్రమము చూపుచు యుద్ధము చేయుచున్న బుధాంగారక గ్రహముల వలె ఉండిరి. 28

మూ. తతః పరమతేజస్వీ అఙ్గదః ప్లవగర్షభః. 29
ఉత్పాట్య వృక్షం స్థితవాన్ బహుపుష్ప ఫలాచితమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పరమతేజస్వీ=గొప్ప తేజస్సు గల, ప్లవగర్షభః=వానర శ్రేష్ఠుడైన, అఙ్గదః=అంగదుడు, బహుపుష్ప ఫలాచితమ్=అనేక పుష్ప ఫలములతో నిండిన, వృక్షమ్=వృక్షమును, ఉత్పాట్య=పెకలించి, స్థితవాన్=నిలచినాడు.

తా. అప్పుడు మహాతేజఃశాలి అయిన, వానరశ్రేష్ఠుడైన అంగదుడు అనేకపుష్పఫలములతో నిండిన వృక్షమును పెకలించి నిలబడెను. 29

మూ. జగ్రాహ చార్షభం చర్మ ఖడ్గం చ విపులం శుభమ్ 30
కిఙ్కిణీజాలసంఛన్నం చర్మణా చ పరిష్కృతమ్.

ప్ర. అ. విపులమ్=విశాలమైన, శుభమ్=సుందరమైన, కిఙ్కిణీ జాల సంఛన్నమ్=చిరుగంటల సముదాయముచేత కప్పబడిన, ఆర్షభం చర్మ=వృషభ

జగ్రాహ=గ్రహించెను.

తా. చిరుగంటలు కట్టిన విశాలమైన అందమైన, ఎద్దుచర్మతో చేయబడిన డాలును ఒరలో ఉంచి సంరక్షించిన ఖడ్గమును గ్రహించెను.

వి. పై శ్లోకములో అంగదుడు వృక్షమును గ్రహించినట్లు చెప్పబడినది గాన ఈ శ్లోకములో "రాక్షసః" అనుపదమును అధ్యాహారముచేసికొని "రాక్షసుడు ఖడ్గ చర్మలను గ్రహించినాడు" అని కొందరు వ్యాఖ్యాతలు వ్రాసినారు. మరికొందరు వ్యాఖ్యాతలు "అంగదరాక్షసు లిద్దరూ మొదట వృక్షములు, పిమ్మట ఖడ్గచర్మలు గ్రహించినారు" అని వ్రాసినారు. "అంగదుడు ఖడ్గముచేత ఆ రాక్షసుని శిరస్సు ఖండించినాడు" అని 34వ శ్లోకములో చెప్పటచేత ఇట్లు చెప్పవలసి వచ్చినది. మొదటి వ్యాఖ్యాతలు "అంగదుడు తన వృక్షము వ్యర్థమైపోగా ఆ రాక్షసుని చేతిలోని ఖడ్గము లాగికొని దానితో వానిని చంపినాడు" అని భావము అని వ్రాసినారు. వానరులు ఎవరూ ఖడ్గాదులు ఉపయోగించినట్లు మరెక్కడా వర్ణించలేదు. అందుచేత ఖడ్గముతో రాక్షసుని చంపినట్లుగా వ్రాసినది ప్రక్షిప్తము కావచ్చును. అయితే ఈ 33, 34 సర్గలలో వర్ణించిన వజ్రదంష్ట్ర అంగద యుద్ధవృత్తాంతం ప్రాచ్యప్రతిలో లేదు. 30

మూ. చిత్రాంశ్చ రుచిరాన్మార్గాంశ్చేరతుః కపిరాక్షసౌ. 31
జఘ్నతుశ్చ తదాన్యోన్యం నర్దన్తౌ జయకాఙ్క్షిణౌ.

ప్ర. అ. తదా=అప్పుడు, జయకాఙ్క్షిణౌ=జయమును కోరుచున్న, కపిరాక్షసౌ=ఆ వానరరాక్షసులు, నర్దన్తౌ=గర్జించుచున్న వారై, చిత్రాన్=చిత్రములైన, మార్గాన్=మార్గములను, చేరతుః=సంచరించిరి. అన్యోన్యమ్=పరస్పరము, జఘ్నతుశ్చ=కొట్టుకొనిరి.

తా. ఆ వానరరాక్షసు లిద్దరూ జయించవలె నను కోరికతో గర్జించుచు, చిత్రమునైన నడకలు నడచుచు ఒకరినొకరు కొట్టుకొనిరి. 31

మూ. వ్రణైః సముత్థైః శోభేతాం పుష్పితావివ కింశుకౌ 32
యుధ్యమానౌ పరిశ్రాన్తౌ జానుభ్యామవనీం గతౌ

ప్ర. అ. సముత్థైః=బయలుదేరిన, వ్రణైః=గాయములచేత, పుష్పితౌ=పుష్పించిన, కింశుకావివ=మోదుగ చెట్ల వలె, శోభేతామ్=ప్రకాశించిరి. యుధ్యమానౌ=యుద్ధముచేయుచు, పరిశ్రాన్తౌ=అలసిపోయిన వారిద్దరూ, జానుభ్యామ్=మోకాళ్లతో, అవనీమ్=భూమిని, గతౌ=పొందిరి.

తా. శరీరముల మీద అంతటా గాయములు ఏర్పడుటచేత పుష్పించిన

నేలమీద పడిరి. 32

మూ. నిమేషాన్తరమాత్రేణ అఙ్గదః కపికుఞ్జరః 33
ఉదతిష్ఠత దీప్తాక్షో దణ్డాహత ఇవోరగః

ప్ర. అ. కపికుఞ్జరః=వానరశ్రేష్ఠుడైన, అఙ్గదః=అంగదుడు, నిమేషాన్తర మాత్రేణ=ఒక్క నిమేషముమాత్రము వ్యవధానముచేత, దీప్తాక్షః=ప్రజ్వలించుచున్న నేత్రములు కలవాడై, దణ్డాహతః=కఱ్ఱచేత కొట్టబడిన, ఉరగః ఇవ=సర్పము వలె, ఉదతిష్ఠత=లేచెను.

తా. వానర శ్రేష్ఠుడైన అంగదుడు కఱ్ఱతో కొట్టిన పాము వలె ప్రజ్వలించుచున్న నేత్రములతో ఒక్క క్షణములో పైకి లేచెను. 33

మూ. నిర్మలేవ సుధౌతేన ఖడ్గేనాస్య మహచ్ఛిరః 34
జఘాన వజ్రదంష్ట్రస్య వాలిసూనుర్మహాబలః.

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, వాలిసూనుః=అంగదుడు, సుధౌతేన=బాగుగా శుభ్రము చేయబడిన, నిర్మలేన=నిర్మలమైన, ఖడ్గేన=ఖడ్గముచేత, అస్య వజ్రదంష్ట్రస్య=ఈ వజ్రదంష్ట్రునియొక్క, మహత్=గొప్పదైన, శిరః=శిరస్సును, జఘాన=కొట్టెను.

తా. గొప్ప బలము గల అంగదుడు శుభ్రము చేయుటచే మెరయుచున్న ఖడ్గముచేత ఆ వజ్రదంష్ట్రుని పెద్ద శిరస్సును ఛేదించెను. 34

మూ. రుధిరోక్షితగాత్రస్య బభూవ పతితం ద్విధా 35
తచ్చ తస్య పరీతాక్షం శుభం ఖడ్గహతం శిరః

ప్ర. అ. రుధిరోక్షితగాత్రస్య=రక్తముచేత తడపబడిన శరీరము గల, తస్య=వానియొక్క, తత్=ఆ, శుభమ్=సుందరమైన, శిరః=శిరస్సు, ఖడ్గహతమ్=ఖడ్గముచేత కొట్టబడినదై, పరీతాక్షమ్=కదలిపోవుచున్న నేత్రములు గలదై, ద్విధా=రెండుగా, పతితమ్=పడినది, బభూవ=ఆయెను.

తా. శరీర మంతా రక్తము చేత తడిసిన ఆ వజ్రదంష్ట్రుని అందమైన శిరస్సు ఖడ్గముచేత ఛేదింపబడి, కండ్లు తిరిగిపోవుచుండగా, రెండు ముక్కలై పడిపోయెను. 35

మూ. వజ్రదంష్ట్రం హతం దృష్ట్వా రాక్షసా భయమోహితాః 36
త్రస్తాహ్యభ్యద్రవన్ లఙ్కాం వధ్యమానాః ప్లవఙ్గమైః
విషణ్ణవదనా దీనా హ్రియా కించిదవాఙ్ముఖాః 37

చంపబడినవానిగా, దృష్ట్వా=చూచి, భయమోహితాః=భయముచేత మోహితులై, ప్లవఙ్గమైః=వానరులచేత, వధ్యమానాః=చంపబడుచున్న వారై, విషణ్ణవదనాః=దిగులుచెందిన ముఖములు కలవారై, హ్రియా=సిగ్గుచేత, కించిత్=కొంచెము, అవాఙ్ముఖాః=క్రిందికిముఖములు కలవారై, లఙ్కామ్=లంకను గూర్చి, అభ్యద్రవన్=పారిపోయిరి.

తా. వజ్రదంష్ట్రుడు మరణించుట చూచి రాక్షసులు భయమోహితులై, వానరులు చంపుచుండగా భయపడినవారై, సిగ్గుతో తలలు వంచి లంకవైపు పరుగెత్తిరి 36, 37

మూ. విహత్య తం వజ్రధరప్రతాపః
స వాలిసూనుః కపిసైన్యమధ్యే,
జగామ హర్షం మహితో మహాబలః
సహస్రనేత్రస్త్రిదశైరివావృతః. 38

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే చతుఃపచాశః సర్గః

ప్ర. అ. వజ్రధరప్రతాపవాన్=దేవేంద్రుని వంటి ప్రతాపము గల, మహాబలః = గొప్ప బలము గల, సః వాలిసూనుః = ఆ అంగదుడు, తమ్ = వానిని, విహత్య = చంపి, కపిసైన్యమధ్యే = వానరసైన్యమధ్యమునందు, మహితః=పూజింపబడినవాడై, త్రిదశైః=దేవతలచేత, ఆవృతః=చుట్టువారికొనబడిన, సహస్రనేత్రః ఇవ = ఇంద్రుడు వలె హర్షమ్=సంతోషమును, జగామ=పొందెను.

తా. ఇంద్రుని వంటి ప్రతాపము, గొప్ప బలము గల అంగదుడు ఆ రాక్షసుని చంపి, వానరసైనమధ్యమునందు పూజింపబడినవాడై, దేవతల మధ్య ఉన్న ఇంద్రుడు వలె సంతోషించెను. 38

*"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఏబదినాల్గవ సర్గ సమాప్తము*

అథ పఞ్చపఞ్చాశః సర్గః

[రావణుని ఆజ్ఞచే అకంపనుడు యుద్ధమునకు బయల్వెడలుట. దుఃశకునములను చూచి అతడు ఖిన్నుడగుట. వానరరాక్షసుల మధ్య ఘోరయుద్ధము జరుగుట]

మూ. వజ్రదంష్ట్రం హతం శ్రుత్వా వాలిపుత్రేణ రావణః,
బలాధ్యక్షమువాచేదం కృతాఞ్జలిముపస్థితమ్. 1

ప్ర. అ. రావణః = రావణుడు, వజ్రదంష్ట్రమ్=వజ్రదంష్ట్రుని, వాలిపుత్రేణ=అంగదుని చేత, హతమ్= చంపబడినవానినిగా, శ్రుత్వా=విని, ఉపస్థితమ్=సమీపమునందున్న, కృతాఞ్జలిమ్=చేయబడిన దోసిలి గల, బలాధ్యక్షమ్=సేనానాయకుని గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. వాలి కుమారుడైన అంగదునిచే వజ్రదంష్ట్రుడు చంపబడినా డని తెలిసిన రావణుడు తన దగ్గరనే దోసిలి కట్టి నిలచి ఉన్న సేనానాయకునితో ఇట్లు పలికెను. 1

మూ. శీఘ్రం నిర్యాన్తు దుర్ధర్షా రాక్షసా భీమవిక్రమాః,
అకమ్పనం పురస్కృత్య సర్వశస్త్రాస్త్రకోవిదమ్. 2

ప్ర. అ. భీమవిక్రమాః=భయంకరమైన పరాక్రమము గల, దుర్ధర్షాః=ఎదిరింప శక్యము కాని, రాక్షసాః=రాక్షసులు, సర్వశస్త్రాస్త్రకోవిదమ్=సమస్తమైన శస్త్రములను అస్త్రములను ఎరిగిన, అకమ్పనమ్=అకంపనుని, పురస్కృత్య=ముందు ఉంచుకొని, శీఘ్రమ్= శీఘ్రముగా, నిర్యాన్తు=బయలుదేరెదరుగాక.

తా. భయంకరమైన పరాక్రమము గల రాక్షసులు, సమస్తమైన శస్త్రములను అస్త్రములను ప్రయోగించుటలో నేర్పు గల అకంపనుని ముందు ఉంచుకొని వెంటనే బయలుదేరెదరు గాక. 2

మూ. ఏష శాస్తా చ గోప్తా చ నేతా చ యుధి సత్తమః,
భూతికామశ్చ మే నిత్యం నిత్యం చ సమరప్రియః. 3

ప్ర. అ. యుధి=యుద్ధమునందు, శాస్తా=శిక్షకుడు, గోప్తా చ=రక్షకుడు, నేతా చ=నాయకుడు అయిన, ఏషః=ఈ, సత్తమః=శ్రేష్ఠుడైన అకంపనుడు, నిత్యమ్= ఎల్లపుడు, మే=నాయొక్క, భూతికామశ్చ=ఐశ్వర్యమునందు కోరిక గలవాడు; నిత్యమ్= ఎల్లప్పుడు, సమరప్రియః=యుద్ధము ప్రియముగా కలవాడు.

తా. చాల ఉత్తముడైన ఈతడు యుద్ధములో సైనికులందరికీ శిక్షకుడు;

రక్షకుడు; నాయకుడు; ఎల్లప్పుడూ నా అభివృద్ధిని కోరువాడు; నిత్యము యుద్ధమును కోరువాడు. 3

మూ. ఏష జేష్యతి కాకుత్స్థౌ సుగ్రీవం చ మహాబలమ్,
వానరాంశ్చాపరాన్ ఘోరాన్ హనిష్యతి న సంశయః. 4

ప్ర. అ. ఏషః=ఇతడు, కాకుత్స్థౌ=రామలక్ష్మణులను, మహాబలమ్=గొప్ప బలము గల, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, ఘోరాన్=భయంకరమైన, అపరాన్=ఇతరులైన, వానరాన్= వానరులను, హనిష్యతి=చంపగలడు, సంశయః=సంశయము, న=లేదు.

తా. ఇతడు రామలక్ష్మణులను, మహాబలశాలియైన సుగ్రీవుని, భయంకరులైన ఇతర వానరులను తప్పక చంపగలడు. 4

మూ. పరిగృహ్య స తామాజ్ఞాం రావణస్య మహాబలః,
బలం సంప్రేరయామాస తదా లఘుపరాక్రమః. 5

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గలవాడు, లఘుపరాక్రమః=శీఘ్రమైన పరాక్రమము గలవాడు అయిన, సః=ఆతడు, రావణస్య=రావణునియొక్క, తామ్=ఆ, ఆజ్ఞామ్= ఆజ్ఞను, పరిగృహ్య=స్వీకరించి, తదా=అప్పుడు, బలమ్=సైన్యమును, సంప్రేరయామాస=ప్రేరేపించెను.

తా. మహాబలవంతుడు, శీఘ్రపరాక్రమము గలవాడు అయిన ఆ అకంపనుడు రావణుని ఆజ్ఞను అనుసరించి సైన్యమును ప్రేరేపించెను. 5

మూ. తతో నానాప్రహరణా భీమాక్షా భీమదర్శనాః,
నిష్పేతూ రాక్షసా ముఖ్యా బలాధ్యక్షప్రచోదితాః. 6

ప్ర. అ. తతః=అటుపిమ్మట, నానాప్రహరణాః=అనేకవిధములైన ఆయుధములు కలవారు, భీమాక్షాః=భయంకరమైన నేత్రములు కలవారు, భీమదర్శనాః=భయంకరమైన దర్శనము గలవారు అయిన, ముఖ్యాః రాక్షసాః=ముఖ్యులైన రాక్షసులు, బలాధ్యక్షప్రచోదితాః=సేనాధ్యక్షునిచేత ప్రేరేపించబడినవారై, నిష్పేతుః=బయలుదేరిరి.

తా. పిమ్మట భయంకరమైన నేత్రములు గల, చూచువారికి భయము కలిగించు, ముఖ్యులైన రాక్షసులు అనేకవిధములైన ఆయుధములు ధరించి సేనాధ్యక్షుని ఆజ్ఞ ప్రకారము బయలుదేరిరి. 6

మూ. రథమాస్థాయ విపులం తప్తకాఞ్చనభూషణమ్,

రాక్షసైః సంవృతో ఘోరై స్తదా నిర్యాత్యకమ్పనః.

ప్ర. అ. తదా=అప్పుడు, మేఘాభః=మేఘమువంటి కాంతి గలవాడు, మేఘవర్ణశ్చ= మేఘమువంటి వర్ణము గలవాడు, మేఘస్వనమహాస్వనః=మేఘధ్వని వంటి గొప్ప ధ్వని కలవాడు అయిన, అకమ్పనః=అకంపనుడు, తప్తకాఞ్చన భూషణమ్=పరిశుద్ధమైన బంగారు అలంకారములు గల, విపులమ్=విశాలమైన, రథమ్=రథమును, ఆస్థాయ=అధిష్ఠించి, ఘోరైః= భయంకరులైన, రాక్షసైః=రాక్షసులతో, సంవృతః=కూడినవాడై, నిర్యాతి=బయలుదేరెను.

తా. అప్పుడు, మేఘము వంటి కాంతి, రంగు, గొప్ప ధ్వనీ గల అకంపనుడు పరిశుద్ధమైన బంగారముచేత అలంకరింపబడిన విశాలమైన రథమును అధిష్ఠించి, భయంకరులైన రాక్షసులతో కూడి బయలుదేరెను. 7

మూ. న హి కమ్పయితుం శక్యః సురైరపి మహామృధే, 8
అకమ్పనస్తతస్తేషామాదిత్య ఇవ తేజసా.

ప్ర. అ. అకమ్పనః=అకంపనుడు, మహామృధే=గొప్ప యుద్ధమునందు, సురైరపి= దేవతలచేత కూడ, కమ్పయితుమ్=కంపింపచేయుటకు,. న శక్యః హి=శక్యుడు కాదు కదా? తతః=అందువలన, తేషామ్=ఆ రాక్షసులలో, తేజసా=తేజస్సు చేత, ఆదిత్యః ఇవ= సూర్యుడు వలె ఉండెను.

తా. మహాయుద్ధములో దేవతలు కూడ ఆ అకంపనుణ్ణి కదల్చ జాలరు. అందుచే అతడు ఆ రాక్షసుల మధ్య తేజస్సుతో సూర్యుడు వలె ప్రకాశించుచుండెను. 8

మూ. తస్య నిర్ధావమానస్య సంరబ్ధస్య యుయుత్సయా, 9
అకస్మాద్దైన్యమాగచ్ఛద్ధయానాం రథవాహినామ్.

ప్ర. అ. తస్య=అతడు, యుయుత్సయా=యుద్ధమునందు కోరికచేత, సంరబ్ధస్య= తొందరపడుచు, నిర్ధావమానస్య=పరుగెత్తుచుండగా, అకస్మాత్=హటాత్తుగా, రథవాహినామ్=రథమును లాగుచున్న, హయానామ్=గుఱ్ఱములకు, దైన్యమ్= దైన్యము, ఆగచ్ఛత్=వచ్చెను.

తా. అకంపనుడు యుద్ధము చేయవలె నను ఉత్సాహముతో తొందరపడుచు పరుగెత్తుచుండగా రథమును లాగుచున్న గుఱ్ఱములు హటాత్తుగా దైన్యమును పొందెను. 9

మూ. విస్ఫురన్నయనం చాస్య సవ్యం యుద్ధాభినన్దినః, 10

ప్ర. అ. యుద్ధాభినన్దినః=యుద్ధమును అభినందించుచున్న, అస్య=వీని యొక్క, సవ్యమ్=ఎడమదైన, నయనమ్=నేత్రము, విస్ఫురత్=అదరెను. ముఖ వర్ణశ్చ= ముఖవర్ణము, వివర్ణః=మారిపోయిన రంగు కలదిగాను, స్వనః=ధ్వని, గద్గదః= గద్గదముగాను, అభవత్=ఆయెను.

తా. యుద్ధమును కోరి వెళ్లుచున్న ఆతని ఎడమకన్ను అదరెను. ముఖవర్ణము మారిపోయెను. కంఠధ్వని గద్గద మాయెను. 10

మూ. అభవత్సుదినే కాలే దుర్దినం రూక్షమారుతమ్, 11
ఊచుః ఖగమృగాః సర్వే వాచః క్రూరా భయావహాః.

ప్ర. అ. సుదినే=సుదినమైన, కాలే=కాలమునందు, రూక్షమారుతమ్=తీవ్ర మైన గాలి గల, దుర్దినమ్=దుర్దినము, అభవత్=ఆయెను. సర్వే=సమస్తమైన, ఖగమృగాః= పక్షులు మృగములు, క్రూరాః=క్రూరములైన, భయావహాః=భయమును కలిగించు, వాచః= వాక్కులను, ఊచుః=పలికినవి.

తా. సుదినమునందు తీవ్రమైన గాలితో కూడిన దుర్దినము (పూర్తిగా మేఘములచేత కప్పివేయబడిన దినము దుర్దినము) ఏర్పడెను. సమస్తమైన పక్షులు, మృగములు క్రూరములు భయంకరములూ అయిన కూతలు కూసెను.

మూ. స సింహోపచితస్కన్ధః శార్దూలసమవిక్రమః, 12
తానుత్పాతానచిన్త్యైవ నిర్జగామ రణాజిరమ్.

ప్ర. అ. సింహోపచితస్కన్ధః=సింహము మూపురము వలె బలిసిన మూపురము గల, శార్దూలసమవిక్రమః=పెద్ద పులితో సమానమైన పరాక్రమము గల, సః=అతడు, తాన్=ఆ, ఉత్పాతాన్=దుఃశకునములను, అచిన్త్యైవ=లెక్క చేయకుండగానే, రణాజిరమ్=యుద్ధభూమిని గూర్చి, నిర్జగామ=బయలుదేరెను.

తా. సింహము మూపురము వంటి బలిసిన మూపురము, పెద్దపులితో సమానమైన పరాక్రమము గల ఆ అకంపనుడు ఆ దుఃశకునములను లెక్కచేయక యుద్ధభూమికి వెళ్లెను. 12

మూ. తథా నిర్గచ్ఛతస్తస్య రక్షసః సహ రాక్షసైః, 13
బభూవ సుమహాన్నాదః క్షోభయన్నివ సాగరమ్.

ప్ర. అ. తస్య రక్షసః=ఆ రాక్షసుడు, రాక్షసైః సహ=రాక్షసులతో కూడ, తథా=అట్లు, నిర్గచ్ఛతః= బయలుదేరి వెళ్లుచుండగా, సాగరమ్=సముద్రమును, క్షోభయన్నివ=క్షోభింపచేయుచున్నది వలె, సుమహాన్ నాదః=చాల గొప్పధ్వని,

తా. ఆ రాక్షసుడు ఇతర రాక్షసులతో కలిసి వచ్చుచుండగా సముద్రమును క్షోభింపచేయుచున్నదా అన్నట్లు గొప్ప ధ్వని బయలుదేరెను. 13

మూ. తేన శబ్దేన విత్రస్తా వానరాణాం మహాచమూః, 14
ద్రుమశైలప్రహారాణాం యోద్ధుం సముపతిష్ఠతామ్.

ప్ర. అ. ద్రుమశైలప్రహారాణామ్=వృక్షములు పర్వతములు ఆయుధములుగా గల, వానరాణామ్=వానరులయొక్క, మహాచమూః=గొప్పసేన, యోద్ధుమ్=యుద్ధము చేయుటకు, సముపతిష్ఠతామ్=వచ్చుచున్న ఆ రాక్షసుల యొక్క, తేన శబ్దేన=ఆ శబ్దముచేత, విత్రస్తా=భయపడినది.

తా. యుద్ధమునకై వచ్చుచున్న ఆ రాక్షసుల శబ్దము విని వృక్షములను పర్వతములను ఆయుధములుగా గ్రహించి ఉన్న వానరుల సైన్యము భయపడెను.

మూ. తేషాం యుద్ధం మహారౌద్రం సంజజ్ఞే కపిరక్షసామ్, 15
రామరావణయోరర్థే సమభిత్యక్తజీవినామ్.

ప్ర. అ. రామరావణయోః అర్థే=రామరావణుల కొరకై, సమభిత్యక్త జీవినామ్=విడువబడిన ప్రాణములు గల, తేషామ్=ఆ, కపిరాక్షసామ్=వానరులకు రాక్షసులకు, మహారౌద్రమ్= చాల భయంకరమైన, యుద్ధమ్=యుద్ధము, సంజజ్ఞే=జరిగెను.

తా. రామరావణుల కోసమై ప్రాణాలను విడచుటకు సిద్ధముగా ఉన్న ఆ వానరరాక్షసుల మధ్య చాల భయంకరమైన యుద్ధము జరిగెను. 15

మూ. సర్వే హ్యతిబలాః శూరాః సర్వే పర్వతసంనిభాః, 16
హరయో రాక్షసాశ్చైవ పరస్పరజిఘాంసవః.

ప్ర. అ. పరస్పరజిఘాసవః=పరస్పరము చంపుకొనుటకు ఇచ్ఛయించుచున్న, సర్వే= సమస్తమైన, హరయః=వానరులు, రాక్షసాశ్చైవ=రాక్షసులు, అతిబలాః=గొప్ప బలము కలవారే, శూరాః=శూరులే; సర్వే=అందరూ, పర్వతసంనిభాః=పర్వతములతో సమానులే.

తా. పరస్పరము చంపుటకు ప్రయత్నించుచున్న ఆ వానరులు, రాక్షసులు అందరూ కూడ గొప్ప బలము కలవారే, శూరులే, అందరూ పర్వతముల వంటివారే. 16

మూ. తేషాం వినర్దతాం శబ్దః సంయుగేఽతితరస్వినామ్, 17
శుశ్రువే సుమహాన్ కోపాదన్యోన్యమభిగర్జతామ్.

గలవారు, కోపాత్= కోపమువలన, అన్యోన్యమ్=పరస్పరము, అభిగర్జతామ్=గర్జించుచున్నవారు అయిన, తేషామ్=వాళ్లయొక్క, సుమహాన్=చాల గొప్పదైన, శబ్దః=శబ్దము, సంయుగే= యుద్ధమునందు, శుశ్రువే=వినబడెను.

తా. ధ్వనిచేయుచు, కోపముతో పరస్పరము గర్జించుచున్న మహాబలవంతులైన ఆ వానరరాక్షసుల ధ్వని యుద్ధరంగమునందు వినవచ్చెను.

మూ. రజశ్చారుణవర్ణాభం సుభీమమభవద్ భృశమ్, 18
ఉద్ధతం హరిరక్షోభిః సంరురోధ దిశో దశ.

ప్ర. అ. భృశమ్=మిక్కిలి, అరుణవర్ణాభమ్=అరుణుని రంగు వంటి కాంతి గల, సుభీమమ్=చాల భయంకరమైన, రజశ్చ=పరాగము కూడ, అభవత్=ఆయెను. హరిరక్షోభిః=వానరులచేతను రాక్షసులచేతను, ఉద్ధతమ్=ఎగురగొట్టబడిన ఆ పరాగము, దశ= పది, దిశః=దిక్కులను, సంరురోధ=అడ్డుకొనెను.

తా. అరుణుని వంటి రంగు గల భయంకరమైన పరాగము అధికముగా బయలుదేరెను. వానరులచేతను, రాక్షసులచేతను ఎగురగొట్టబడిన ఆ పరాగము పది దిక్కులను కప్పివేసెను. 18

మూ. అన్యోన్యం రజసా తేన కౌశేయోద్ధూతపాణ్డునా, 19
సంవృతాని చ భూతాని దదృశుర్న రణాజిరే.

ప్ర. అ. కౌశేయోద్ధూతపాణ్డునా=పైకి ఎగరవేయబడిన పట్టుబట్ట వలె తెల్లగా ఉన్న, తేన రజసా=ఆ పరాగముచేత, సంవృతాని=కప్పబడిన, భూతాని=ప్రాణులు, రణాజిరే=యుద్ధభూమియందు, అన్యోన్యమ్=పరస్పరము, న దదృశుః=చూడలేదు.

తా. ఎగురవేసిన పట్టుబట్ట వలె తెల్లగా ఉన్న ఆ పరాగముచేత కప్పబడి ఆ యుద్ధభూమిలోని వారికి ఒకరికొకరు కనబడుటలేదు. 19

మూ. న ధ్వజో న పతాకా వా చర్మ వా తురగోఽపి వా, 20
ఆయుధం స్యన్దనో వాపి దదృశే తేన రేణునా.

ప్ర. అ. తేన=ఆ, రేణునా=పరాగముచేత, ధ్వజః=ధ్వజము, న దదృశే= చూడబడలేదు; పతాకా వా=పతాక కాని, న=చూడబడలేదు; చర్మ వా=డాలు గాని, తురగోఽపి వా=గుఱ్ఱము గాని, ఆయుధమ్=ఆయుధము గాని, స్యన్దనో వాపి= రథము గాని (చూడబడలేదు).

తా. ఆ పరాగము కప్పివేయుటచేత ధ్వజములు గాని, పతాకలు గాని, డాలులు గాని, గుఱ్ఱములు గాని, ఆయుధములు గాని, రథములు గాని కనబడలేదు. 20

మూ. శబ్దశ్చ సుమహాంస్తేషాం నర్దతామభిధావతామ్, 21
శ్రూయతే తుములో యుద్ధే న రూపాణి చకాశిరే.

ప్ర. అ. నర్దతామ్=ధ్వనిచేయుచున్న, అభిధావతామ్=ఎదురుగా పరుగెత్తుచున్న, తేషామ్=వారియొక్క, సుమహాన్=చాల గొప్పదైన, తుములః=వ్యాకులమైన, శబ్దశ్చ=శబ్దము, యుద్ధే=యుద్ధమునందు, శ్రూయతే=వినబడుచుండెను. రూపాణి= రూపములు, న చకాశిరే=ప్రకాశించలేదు.

తా. యుద్ధములో గర్జించుచు ఎదురెదురుగా పరుగెత్తుచున్న ఆ వీరుల వ్యాకులమైన, చాల పెద్దదైన శబ్దము మాత్రమే వినబడుచుండెను; వాళ్ల రూపములు కనబడకుండెను. 21

మూ. హరీనేవ సుసంరుష్టా హరయో జఘ్నురాహవే, 22
రాక్షసా రాక్షసాంశ్చాపి నిజఘ్నుస్తిమిరే తదా.

ప్ర. అ. తదా=అప్పుడు, తిమిరే=చీకటియందు, ఆహవే=యుద్ధమునందు, సుసంరుష్టాః=బాగా కోపించిన, హరయః=వానరులు, హరీనేవ=వానరులనే, జఘ్నుః=చంపిరి. రాక్షసాః=రాక్షసులు, రాక్షసాంశ్చాపి=రాక్షసులనే, నిజఘ్నుః=చంపిరి.

తా. పరాగముచేత చీకటి కమ్మిన ఆ యుద్ధములో మిక్కిలి కోపించిన వానరులు వానరులనే చంపిరి. రాక్షసులు రాక్షసులనే చంపిరి. 22

మూ. తే పరాంశ్చ వినిఘ్నన్తః స్వాంశ్చ వానరరాక్షసాః, 23
రుధిరార్ద్రాం తదా చక్రుర్మహీం పఙ్కానులేపనామ్.

ప్ర. అ. పరాంశ్చ=పరులను, స్వాంశ్చ=తమవాళ్లను, నిఘ్నన్తః=చంపుచున్న, తే=ఆ, వానరరాక్షసాః=వానరులు రాక్షసులు, తదా=అప్పుడు, మహీమ్=భూమిని, రుధిరార్ద్రామ్=రక్తముచేత ఆర్ద్రమైన దానినిగాను, పఙ్కానులేపనామ్=బురద అనులేపనము (మైపూత)గా కలదానినిగాను, చక్రుః=చేసిరి.

తా. తమవాళ్లను పరులను కూడ చంపుచున్న ఆ వానరులు, రాక్షసులు అప్పుడు భూమిని రక్తముచేత తడియునట్లు, బురదతో నిండునట్లు చేసిరి. 23

మూ. తతస్తు రుధిరౌఘేణ సిక్తం హ్యాపగతం రజః, 24
శరీరశవసంకీర్ణా బభూవ చ వసుంధరా.

ప్ర. అ. తతః=అటుపిమ్మట రుధిరౌఘేణ=రక్తప్రవాహముచేత,

ధరా=భూమి, శరీరశవసంకీర్ణా= శరీరములతోను శవములతోను వ్యాప్తము, బభూవ=ఆయెను.

తా. అప్పుడు రక్తప్రవాహముచేత కప్పబడి పరాగము అణిగిపోయెను. భూమి శరీరములతోను, శవములతోను నిండిపోయెను. 24

మూ. ద్రుమశక్తిగధాప్రాసైః శిలాపరిఘతోమరైః, 25
రాక్షసా హరయస్తూర్ణం జఘ్నురన్యోన్యమోజసా.

ప్ర. అ. రాక్షసాః=రాక్షసులు, హరయః=వానరులు, తూర్ణమ్=శీఘ్రముగా, అన్యోన్యమ్=పరస్పరము, ద్రుమశక్తిగదాప్రాసైః=వృక్షములచేత, శక్తులచేత, గదలచేత, ప్రాసలచేత, శిలాపరిఘతోమరైః=శిలలచేత, పరిఘలచేత, తోమరములచేత, ఓజసా=తేజస్సుతో, జఘ్నుః=కొట్టుకొనిరి.

తా. రాక్షసులు, వానరులుకూడ పరాక్రమముతో శీఘ్రముగా ఒకరినొకరు వృక్షములు, శక్తులు, గదలు, ప్రాసములు, శిలలు, పరిఘలు తోమరములు ప్రయోగించి కొట్టుకొనిరి. 25

మూ. బాహుభిః పరిఘాకారైర్యుధ్యన్తః పర్వతోపమాః, 26
హరయో భీమకర్మాణో రాక్షసాన్ జఘ్నురాహవే.

ప్ర. అ. భీమకర్మాణః=భయంకరమైన కర్మగల, పర్వతోపమాః=పర్వతములతో సమానమైన, హరయః=వానరులు, పరిఘాకారైః=పరిఘలవంటి ఆకారము గల, బాహుభిః= బాహువులతో, యుధ్యన్తః=యుద్ధము చేయుచున్నవారై, ఆహవే=యుద్ధమునందు, రాక్షసాన్=రాక్షసులను, జఘ్నుః=చంపిరి.

తా. పర్వతములవంటి ఆకారములు గల, భయంకరములైన కర్మలు చేయు వానరులు పరిఘలవంటి బాహువులతో పోరాడుచు, యుద్ధములో రాక్షసులను చంపిరి. 26

మూ. రాక్షసాస్త్వభిసంక్రుద్ధాః ప్రాసతోమరపాణయః, 27
కపీన్నిజఘ్నిరే తత్ర శస్త్రైః పరమదారుణైః.

ప్ర. అ. తత్ర=అక్కడ, అభిసంక్రుద్ధాః=కోపించిన, రాక్షసాస్తు=రాక్షసులు, ప్రాసతోమరపాణయః=ప్రాసలు తోమరములు హస్తములందు కలవారై, పరమదారుణైః=చాల భయంకరములైన, శస్త్రైః=ఆయుధములచేత, కపీన్=వానరులను, నిజఘ్నిరే=కొట్టిరి.

తా. ప్రాసలు తోమరములు హస్తములలో ధరించి యున్న రాక్షసులు

మూ. అకమ్పనః సుసంక్రుద్ధో రాక్షసానాం చమూపతిః, 28
సంహర్షయతి తాన్సర్వాన్రాక్షసాన్ భీమవిక్రమాన్.

ప్ర. అ. రాక్షసానామ్=రాక్షసులయొక్క, చమూపతిః=సేనానాయకుడైన, సుసంక్రుద్ధః=మిక్కిలి కోపించిన, అకమ్పనః=అకంపనుడు, భీమవిక్రమాన్=భయంకరమైన పరాక్రమము గల, సర్వాన్=సమస్తమైన, తాన్ రాక్షసాన్=ఆ రాక్షసులను, సంహర్షయతి= సంతోషింపచేయుచున్నాడు.

తా. రాక్షససేనానాయకుడైన అకంపనుడు చాలా కోపించి, తన పరాక్రమము చూపుట ద్వారా, భయంకరమైన పరాక్రమము గల ఆ రాక్షసులందరినీ సంతోషపెట్టుచుండెను. 28

మూ. హరయస్త్వపి రక్షాంసి మహాద్రుమమహాశ్మభిః, 29
విదారయన్త్యభిక్రమ్య శస్త్రాణ్యాచ్ఛిద్య వీర్యతః.

ప్ర. అ. హరయస్తు అపి=వానరులు కూడా, వీర్యతః=పరాక్రమమువలన, శస్త్రాణి= ఆయుధములను, ఆచ్ఛిద్య=లాగికొని, అభిక్రమ్య=ఆక్రమించి, మహాద్రుమమహాశ్మభిః= మహావృక్షములచేత, పెద్ద శిలల చేత, రక్షాంసి=రాక్షసులను, విదారయన్తి=చీల్చివేయుచున్నారు.

తా. వానరులు కూడ పరాక్రమముతో రాక్షసులను ఆక్రమించి, పెద్ద వృక్షములతోను, మహాశిలలతోను రాక్షసులను చీల్చి వేయుచుండిరి. 29

మూ. ఏతస్మిన్నన్తరే వీరా హరయః కుముదో నలః, 30
మైన్దశ్చ పరమక్రుద్ధాశ్చక్రుర్వేగమనుత్తమమ్.

ప్ర. అ. ఏతస్మిన్ అన్తరే=ఈ మధ్యలో, కుముదః=కుముదుడు, నలః=నలుడు, మైన్దశ్చ=మైందుడు అను, వీరాః=వీరులైన, హరయః=వానరులు, పరమక్రుద్ధాః= మిక్కిలి కోపించినవారై, అనుత్తమమ్=చాల అధికమైన, వేగమ్=వేగమును, చక్రుః=చేసిరి.

తా. ఇంతలో వానరవీరులైన కుముదుడు, నలుడు, మైందుడు చాల కోపించి గొప్ప వేగమును చూపిరి. 30

మూ. తే తు వృక్షైర్మహావీరా రాక్షసానాం చమూముఖే, 31
కదనం సుమహచ్చక్రుర్లీలయా హరిపుఙ్గవాః,
మమన్థూ రాక్షసాన్ సర్వే నానాప్రహరణైర్భృశమ్. 32

ప్ర. అ. మహావీరాః=గొప్ప వీరులైన, తే=ఆ, హరిపుఙ్గవాః=వానరశ్రేష్ఠులు, చమూముఖే=సేనాగ్రభాగమునందు, లీలయా=విలాసతో, వృక్షైః=వృక్షములచేత, రాక్షసానామ్=రాక్షసులయొక్క, సుమహత్=చాల గొప్పదైన, కదనమ్=సంహార మును, చక్రుః=చేసిరి. సర్వే=వారందరు, నానాప్రహరణైః=అనేక విధములైన ఆయుధములతో, భృశమ్=మిక్కిలి, రాక్షసాన్=రాక్షసులను, మమన్థుః=మథించిరి.

తా. మహావీరులైన ఆ ముగ్గురు వానరశ్రేష్ఠులు సేనాగ్రభాగమునందు వృక్షములతో రాక్షసులను ఎందరినో సంహరించిరి. అనేక విధములైన ఆయుధములతో రాక్షసులను మిక్కిలి మథించివేసిరి. 31, 32

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో ఏబదియైదవ సర్గ సమాప్తము.

అథ షట్పఞ్చాశః సర్గః

[హనుమంతుడు అకంపనుని చంపుట]

మూ. తద్దృష్ట్వా సుమహత్కర్మ కృతం వానరసత్తమైః,
క్రోధమాహారయామాస యుధి తీవ్రమకమ్పనః. 1

ప్ర. అ. అకమ్పనః=అకంపనుడు, యుధి=యుద్ధమునందు, వానర సత్తమైః=వానరశ్రేష్ఠులచేత, కృతమ్=చేయబడిన, తత్=ఆ, సుమహత్=చాల గొప్పదైన, కర్మ=పనిని, దృష్ట్వా=చూచి, తీవ్రమ్=తీవ్రమైన, క్రోధమ్=కోపమును, ఆహారయామాస=తెప్పించుకొనెను.

తా. ఆ వానరవీరులు యుద్ధములో చేసిన ఆ గొప్ప కార్యమును చూచి, అకంపనుడు తీవ్రమైన కోపమును ప్రదర్శించెను. 1

మూ. క్రోధమూర్ఛితరూపస్తు ధున్వన్ పరమకార్ముకమ్,
దృష్ట్వా తు కర్మ శత్రూణాం సారథిం వాక్యమబ్రవీత్. 2

ప్ర. అ. శత్రూణామ్=శత్రువులయొక్క, కర్మ=పనిని, దృష్ట్వా=చూచి, క్రోధమూర్ఛితరూపః=అధికముగా కోపముతోనిండినవాడై, పరమకార్ముకమ్=గొప్ప ధనస్సును, ధున్వన్=కదల్చుచు, సారథిమ్=సారథిని గూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. ఆతడు శత్రువులు చేసిన పని చూచి చాల కోపముతో నిండినవాడై, ధనస్సును కదల్చుచు సారథితో ఇట్లనెను. 2

మూ. తత్రైవ తావత్త్వరితో రథం ప్రాపయ సారథే,
ఏతే చ బలినో ఘ్నన్తి సుబహూన్రాక్షసాన్రణే. 3

ప్ర. అ. సారథే=సారథీ, బలినః=బలవంతులైన, ఏతే=ఈ వానరులు, రణే= యుద్ధమునందు, సుబహూన్=చాల అధికసంఖ్య గల, రాక్షసాన్=రాక్షసులను, ఘ్నన్తి= చంపుచున్నారు. త్వరితః=తొందర పడుచున్నవాడవై, తత్రైవ=అక్కడికే, రథమ్= రథమును, ప్రాపయ=పొందించుము.

తా. సారథీ ! బలవంతులైన ఈ వానరులు యుద్ధములో చాలమంది రాక్షసులను చంపివేయుచున్నారు. అందుచే రథమును శీఘ్రముగా అక్కడికే తీసికొని వెళ్లుము. 3

మూ. ఏతేఽత్ర బలవన్తో హి భీమకోపాశ్చ వానరాః,
ద్రుమశైలప్రహరణాస్తిష్ఠన్తి ప్రముఖే మమ. 4

ప్ర. అ. బలవన్తః=బలము కలవారు, భీమకోపాశ్చ=భయంకరమైన కోపముకలవారు అయిన, ఏతే=ఈ, వానరాః=వానరులు, ద్రుమశైల ప్రహరణాః=వృక్షములు, పర్వతములు ఆయుధములుగా కలవారై, అత్ర=ఇక్కడ, మమ=నాయొక్క, ప్రముఖే=ఎదుట, తిష్ఠన్తి హి=ఉన్నారు కదా.

తా. బలవంతులు, భయంకరమైన కోపము కలవారు అయిన ఈ వానరులు ఇక్కడ నా ఎదుట, వృక్షములు, పర్వతములు ఆయుధములుగా ధరించి నిలచి ఉన్నారు. 4

మూ. ఏతాన్నిహన్తుమిచ్ఛామి సమరశ్లాఘినో హ్యహమ్,
ఏతైః ప్రమథితం సర్వం రక్షసాం దృశ్యతే బలమ్. 5

ప్ర. అ. అహమ్=నేను, సమరశ్లాఘినః=యుద్ధమునందు శ్లాఘచేసికొనుచున్న, ఏతాన్=ఈ వానరులను, నిహన్తుమ్=చంపుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను. రక్షసామ్=రాక్షసులయొక్క, సర్వమ్=సమస్తమైన, బలమ్=సేన, ఏతైః=వీళ్లచేత, ప్రమథితమ్=మథింపబడినదిగా, దృశ్యతే=కనబడుచున్నది.

తా. యుద్ధములో శ్లాఘించుకొనుచున్న ఈ వానరులను చంపవలెనని కోరుచున్నాను. ఎందుచేతననగా వీళ్లు మన సైన్యము నంతను నశింపచేయుచున్నారు. 5

మూ. తతః ప్రచలితాశ్వేన రథేన రథినాం వరః,
హరీనభ్యపతద్దూరాచ్ఛరజాలైరకమ్పనః. 6

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రథినామ్=రథవంతులలో, వరః=శ్రేష్ఠుడైన, అకమ్పనః=అకంపనుడు, ప్రచలితాశ్వేన=నడచుచున్న గుఱ్ఱములు గల, రథేన=రథముచేత, శరజాలైః=బాణసముదాయములతో, దూరాత్=దూరమునుండి, హరీన్=వానరులను గూర్చి, అభ్యపతత్=శీఘ్రముగా వచ్చెను.

తా. పిమ్మట రథికులలో శ్రేష్ఠుడైన అకంపనుడు రథమునకు కట్టిన గుఱ్ఱములను అటువైపు తోలించి, దూరమునుండియే బాణసముదాయములు ప్రయోగించుచు వానరులను ఎదుర్కొనెను. 6

మూ. న స్థాతుం వానరాః శేకుః కిం పునర్యోద్ధు మాహవే,
అకమ్పనశరైర్భగ్నాః సర్వ ఏవాభిదుద్రువుః. 7

ప్ర. అ. వానరాః=వానరులు, ఆహవే=యుద్ధమునందు, స్థాతుమ్=నిలచుటకు గూడ, న శేకుః=సమర్థులు కాలేదు. యోద్ధుమ్=యుద్ధము చేయుటకు, కిం

భగ్నాః=ఓడింపబడినవారై, అభిదుద్రువుః=పారిపోయిరి.

తా. వానరులు యుద్ధములో నిలబడుటకు కూడ సమర్థులు కాలేదు. యుద్ధము చేయుట మాట చెప్పవలెనా ! వాళ్లందరూ అకంపనుని బాణాలచేత పరాజితులై పారిపోయిరి. 7

మూ. తాన్మృత్యువశమాపన్నానకమ్పనశరానుగాన్,
సమీక్ష్య హనుమాన్ జ్ఞాతీనుపతస్థే మహాబలః. 8

ప్ర. అ. అకమ్పనశరానుగాన్=అకంపనుని బాణములను అనుసరించినవారు, మృత్యువశమ్=మృత్యువశమును, ఆపన్నాన్=పొందినవారు అయిన, తాన్=ఆ, జ్ఞాతీన్=జ్ఞాతులను, సమీక్ష్య=చూచి, మహాబలః=గొప్ప బలము గల, హనుమాన్=హనుమంతుడు, ఉపతస్థే=వారిని సమీపించెను.

తా. తన వాళ్లందరూ అకంపనుని బాణాలకు గురియై మృత్యువు వాత పడుచుండుట చూచి మహాబలశాలియైన హనుమంతుడు అక్కడికి వెళ్లెను. 8

మూ. తం మహాప్లవగం దృష్ట్వా సర్వే తే ప్లవగర్షభాః,
సమేత్య సమరే వీరాః సహితాః పర్యవారయన్. 9

ప్ర. అ. వీరాః=వీరులైన, తే=ఆ, సర్వే=సమస్తమైన, ప్లవగర్షభాః=వానర శ్రేష్ఠులు, మహాప్లవగమ్=గొప్ప వానరుడైన (వానరనాయకుడైన), తమ్=ఆతనిని, దృష్ట్వా=చూచి, సమేత్య=సమీపించి, సహితాః=కలిసినవారై, పర్యవారయన్=చుట్టి నిలబడిరి.

తా. వీరులైన ఆ వానర శ్రేష్ఠు లందరు వానరులలో మహావీరుడైన ఆ హనుమంతుని చూచి, అందరూ కలిసి వచ్చి ఆతని చుట్టూ చేరిరి. 9

మూ. వ్యవస్థితం హనూమన్తం తే దృష్ట్వా ప్లవగర్షభాః,
బభూవుర్బలవన్తో హి బలవన్తముపాశ్రితాః. 10

ప్ర. అ. తే=ఆ, ప్లవగర్షభాః=వానరశ్రేష్ఠులు, వ్యవస్థితమ్=నిలచిఉన్న, హనూమన్తమ్=హనుమంతుని, దృష్ట్వా=చూచి, బలవన్తమ్=బలవంతుడైన, ఆతనిని, ఉపాశ్రితాః=ఆశ్రయించినవారై, బలవన్తః=బలవంతులు, బభూవుః=అయిరి.

తా. ఆ వానరశ్రేష్ఠు లందరూ అక్కడ యుద్ధసన్నద్ధుడై నిలచి యున్న హనుమంతుని చూచి, మహాబలశాలి యైన ఆతని అండ దొరకుటచేత తాము కూడ బలవంతులైరి. 10

మూ. అకమ్పనస్తు శైలాభం హనూమన్తమవస్థితమ్,

ప్ర. అ. అకమ్పనస్తు=అకంపనుడు, అవస్థితమ్=నిలచి ఉన్న, శైలాభమ్=పర్వతము వంటి, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, ధారాభిః=వర్షధారలచేత, మహేన్ద్రః ఇవ=మహేంద్రుడు వలె, శరైః=బాణములచేత, అభివవర్ష హ=వర్షించెను.

తా. అకంపనుడు పర్వతము వలె నిలచి ఉన్న హనుమంతునిపై దేవేంద్రుడు వర్షధారలు కురిపించినట్లు బాణములు కురిపించెను. 11

మూ. అచిన్తయిత్వా బాణౌఘాన్ శరీరే పతితాన్ కపిః,
అకమ్పనవధార్థాయ మనో దధ్రే మహాబలః. 12

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, కపిః=హనుమంతుడు, శరీరే=శరీరమునందు, పతితాన్=పడిన, బాణౌఘాన్=బాణసముదాయములను, అచిన్తయిత్వా=లెక్కచేయక, అకమ్పనవధార్థాయ=అకంపనుని వధ కొరకు, మనః=మనస్సును, దధ్రే=ధరించెను.

తా. మహాబలశాలియైన హనుమంతుడు తన శరీరముమీద పడుచున్న బాణాలకు లెక్కచేయక అకంపనుని చంపుటకై మనస్సులో నిశ్చయము చేసికొనెను. 12

మూ. స ప్రహస్య మహాతేజా హనుమాన్ మారుతాత్మజః,
అభిదుద్రావ తద్రక్షః కమ్పయన్నివ మేదినీమ్. 13

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, మారుతాత్మజః=వాయుపుత్రుడైన, సః=ఆ, హనుమాన్=హనుమంతుడు, ప్రహస్య=నవ్వి, మేదినీమ్=భూమిని, కమ్పయన్నివ=కంపింపచేయుచున్నవాడు వలె, తత్ రక్షః=ఆ రాక్షసుని గూర్చి, అభిదుద్రావ=పరుగెత్తెను.

తా. మహాతేజఃశాలి. వాయుపుత్రుడు అయిన హనుమంతుడు బిగ్గరగా నవ్వి, భూమిని కంపింపచేయుచున్నట్లు ఆ రాక్షసునిమీదికి వెళ్లెను. 13

మూ. తస్యాథ నర్దమానస్య దీప్యమానస్య తేజసా,
బభూవ రూపం దుర్ధర్షం దీప్తస్యేవ విభావసోః. 14

ప్ర. అ. అథ=అటుపిమ్మట, నర్దమానస్య=గర్జించుచున్నవాడు, తేజసా=తేజస్సుతో, దీప్యమానస్య=మండుచున్నవాడు అయిన, తస్య=ఆ హనుమంతునియొక్క, రూపమ్=రూపము, దీప్తస్య=ప్రజ్వలించుచున్న, విభావసోః ఇవ=అగ్నియొక్క రూపము వలె, దుర్ధర్షమ్=ఎదిరింప శక్యము కానిది, బభూవ=ఆయెను.

తా. అప్పుడు గర్జించుచు తేజస్సుతో ప్రకాశించుచున్న హనుమంతుని

మూ. ఆత్మానం త్వప్రహరణం జ్ఞాత్వా క్రోధసమన్వితః,
శైలముత్పాటయామాస వేగేన హరిపుఙ్గవః. 15

ప్ర. అ. హరిపుఙ్గవః=వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు, ఆత్మానమ్=తనను, అప్రహరణమ్=ఆయుధము లేనివానినిగా, జ్ఞాత్వా=తెలిసికొని, క్రోధసమన్వితః=కోపముతో కూడిన వాడై, వేగేన=వేగముతో, శైలమ్=పర్వతమును, ఉత్పాటయామాస=పెకలించెను.

తా. హనుమంతుడు తన చేతిలో ఆయుధమేదీ లేదను విషయము గుర్తించి కోపావిష్టుడై,వేగముగా ఒక పర్వతమును పెకలించెను. 15

మూ. గృహీత్వా సుమహాశైలం పాణినైకేన మారుతిః
స వినద్య మహానాదం భ్రామయామాస వీర్యవాన్ 16

ప్ర. అ. సః=ఆ, వీర్యవాన్=పరాక్రమవంతుడైన, మారుతిః=హనుమంతుడు, ఏకేన=ఒక, పాణినా=హస్తముతో, సుమహాశైలమ్=చాల గొప్పదైన పర్వతమును, గృహీత్వా=గ్రహించి, మహానాదమ్=గొప్ప నాదమును, వినద్య=అరచి(చేసి), భ్రామయామాస=త్రిప్పెను.

తా. పరాక్రమవంతుడైన ఆ హనుమంతుడు ఒక హస్తముతో గొప్ప పర్వతము గ్రహించి, బిగ్గరగా సింహనాదము చేయుచూ దానిని త్రిప్పెను.16

మూ. తతస్తమభిదుద్రావ రాక్షసేన్ద్రమకమ్పనమ్
పురా హి నముచిం సంఖ్యే వజ్రేణేవ పురందరః. 17

ప్ర. అ. తతః=అటుపిమ్మట, పురా=పూర్వము, పురందరః=దేవేంద్రుడు, సంఖ్యే=యుద్ధమునందు, వజ్రేణ=వజ్రముతో, నముచిమివ=నముచినివలె, రాక్షసేన్ద్రమ్=రాక్షసశ్రేష్ఠుడైన, తమ్=ఆ, అకమ్పనమ్=అకంపనుని గూర్చి, అభిదుద్రావ=పరుగెత్తెను.

తా. పూర్వము ఇంద్రుడు వజ్రము ధరించి యుద్ధములో నముచి మీదికి వెళ్లినట్లు రాక్షసనాయకుడైన ఆ అకంపనుని మీదికి శీఘ్రముగా వెళ్లెను. 17

మూ. అకమ్పనస్తు తద్దృష్ట్వా గిరిశృఙ్గం సముద్యతమ్
దూరాదేవ మహాబాణైరర్ధచంద్రైరదారయత్. 18

ప్ర. అ. అకమ్పనస్తు=అకంపనుడైతే, సముద్యతమ్=ఎత్తబడిన, తత్=ఆ, గిరిశృఙ్గమ్=పర్వతశిఖరమును, దృష్ట్వా=చూచి, దూరాదేవ=దూరమునుండియే, అర్ధచంద్రైః=అర్ధచంద్రాకారములైన, మహాబాణైః=గొప్ప బాణములచేత, అదార

తా. అకంపనుడు పైకి ఎత్తబడిన ఆ పర్వతశిఖరమును చూచి దూరమునుండియే అర్ధచంద్రాకారములైన పెద్ద బాణములతో దానిని చీల్చివేసెను.

మూ. తం పర్వతాగ్రమాకాశే రక్షోబాణవిదారితమ్
వికీర్ణం పతితం దృష్ట్వా హనుమాన్ క్రోధమూర్ఛితః 19

ప్ర. అ. ఆకాశే=ఆకాశమునందు, రక్షోబాణవిదారితమ్=రాక్షసుని బాణములచేత చీల్చబడిన, వికీర్ణమ్=చిమ్మబడిన, పతితమ్=పడిపోయిన, తమ్=ఆ, పర్వతాగ్రమ్=పర్వతశిఖరమును, దృష్ట్వా=చూచి, హనుమాన్=హనుమంతుడు, క్రోధమూర్ఛితః=క్రోధముచేత వ్యాపింపబడినవాడు అయ్యెను.

తా. ఆకాశమునందే రాక్షసుని బాణములచేత చీల్చబడి, చిమ్మబడినట్లు క్రింద పడిపోయిన ఆ పర్వతశిఖరమును చూచి హనుమంతుడు మిక్కిలి కోపించెను. 19

మూ. సోఽశ్వకర్ణం సమాసాద్య రోషదర్పాన్వితో హరిః
తూర్ణముత్పాటయామాస మహాగిరిమివోచ్ఛ్రితమ్. 20

ప్ర. అ. సః=ఆ, హరిః=హనుమంతుడు, రోషదర్పాన్వితః=కోపముతోను దర్పముతోను కూడినవాడై, మహాగిరిమివ=మహాపర్వతము వలె, ఉచ్ఛ్రితమ్=ఉన్నతమైన, అశ్వకర్ణమ్=మద్దిచెట్టును, సమాసాద్య=పొంది, తూర్ణమ్=శీఘ్రముగా, ఉత్పాటయామాస=పెకలించెను.

తా. రోషదర్పములతో నిండిన ఆ హనుమంతుడు ఉన్నతమైన మహాపర్వతము వలె ఉన్న మద్దిచెట్టును సమీపించి శీఘ్రముగా దానిని పెకలించెను. 20

మూ. తం గృహీత్వా మహాస్కన్ధం సోఽశ్వకర్ణం మహాద్యుతిః
ప్రగృహ్య పరయా ప్రీత్యా భ్రామయామాస భూతలే. 21

ప్ర. అ. మహాద్యుతిః=గొప్ప కాంతి గల, సః=అతడు, మహాస్కన్ధమ్=పెద్దమాను గల, తమ్ అశ్వకర్ణమ్=ఆ మద్దిచెట్టును గృహీత్వా=గ్రహించి, పరయా=గొప్ప, ప్రీత్యా=సంతోషముతో,ప్రగృహ్య=గట్టిగా పట్టుకొని, భూతలే=నేల మీద, భ్రామయామాస=త్రిప్పెను.

తా. గొప్ప తేజస్సుగల హనుమంతుడు పెద్ద మాను గల ఆ మద్దిచెట్టును పెకలించి, దానిని ఉత్సాహముతో గట్టిగా పట్టుకొని, నేలమీద నిలబడి త్రిప్పెను.

మూ. ప్రధావన్నురువేగేన బభఞ్జ తరసా ద్రుమాన్,

ప్ర. అ. పరమక్రుద్ధః=మిక్కిలి కోపించిన, హనుమాన్=హనుమంతుడు, ప్రధావన్=పరుగెత్తుచు, ఉరువేగేన=గొప్పవేగము చేత, చరణైః=పాదములచేత, తరసా=బలముచేత, ద్రుమాన్=వృక్షములను, బభఞ్జ=విరచెను.

తా. చాల కోపించిన హనుమంతుడు పాదన్యాసములచేత భూమిని బ్రద్దలు కొట్టుచు, మహావేగముతో పరుగెత్తుచు, బలము చేత వృక్షములను విరుగగొట్టెను. 22

మూ. గజాంశ్చ సగజారోహాన్సరథాన్రథినస్తథా,
జఘాన హనుమాన్ ధీమాన్ రాక్షసాంశ్చ పదాతిగాన్. 23

ప్ర. అ.హనుమాన్=హనుమంతుడు, సగజారోహాన్=మావటి వాళ్లతో కూడిన, గజాంశ్చ=గజములను, తథా=మరియు, సరథాన్=రథములతో కూడిన, రథినః=రథికులను, ధీమాన్=భయంకరులైన, పదాతిగాన్=కాలిబంటులైన, రాక్షసాన్ చ=రాక్షసులను, జఘాన=చంపెను.

తా. హనుమంతుడు మావటి వాళ్లతో సహ ఏనుగులను, రథములతో కూడిన రథికులను, భయంకరులైన కాలిబంటులుగా ఉన్న రాక్షసులను చంపెను.

మూ. తమన్తకమివ క్రుద్ధం సద్రుమం ప్రాణహారిణమ్,
హనూమన్తమభిప్రేక్ష్య రాక్షసా విప్రదుద్రువుః. 24

ప్ర. అ. క్రుద్ధమ్=కోపించిన, అన్తకమివ=యముడువలె ఉన్న, సద్రుమమ్=వృక్షముతో కూడిన, ప్రాణహారిణమ్=ప్రాణములు తీయుచున్న, తం హనూమన్తమ్=ఆ హనుమంతుని, అభిప్రేక్ష్య=చూచి, రాక్షసాః=రాక్షసులు, విప్రదుద్రువుః=పారిపోయిరి.

తా. వృక్షము గ్రహించి ప్రాణములు తీయుచు, కోపించిన యముడు వలె ఉన్న ఆ హనుమంతుని చూచి రాక్షసులు పారిపోయిరి. 24

మూ. తమాపతన్తం సంక్రుద్ధం రాక్షసానాం భయావహమ్,
దదర్శాకమ్పనో వీరశ్చుక్షోభ చ ననాద చ. 25

ప్ర. అ. ఆపతన్తమ్=వచ్చి మీదపడుచున్నవాడు, రాక్షసానామ్=రాక్షసులకు, భయావహమ్=భయము కలిగించువాడు, సంక్రుద్ధమ్=కోపించిన వాడు అయిన, తమ్=ఆ హనుమంతుని, వీరః=వీరుడైన, అకమ్పనః=అకంపనుడు, దదర్శ=చూచెను. చుక్షోభ చ=క్షోభించెను; ననాద చ=ధ్వని చేసెను కూడ.

తా. కోపముతో వచ్చి మీదపడుచు రాక్షసులకు భయము కలిగించుచున్న ఆ హనుమంతుణ్ణి వీరుడైన అకంపనుడు చూచి, క్షోభించిన వాడై బిగ్గరగా

మూ. స చతుర్దశభిర్బాణైర్నిశితైర్దేహదారణైః,
నిర్బిభేద మహావీర్యం హనూమన్తమకమ్పనః. 26

ప్ర. అ. సః అకమ్పనః=ఆ అకంపనుడు, నిశితైః=వాడియైన, దేహదారణైః=దేహమును చీల్చివేయు, దశభిః=పది, బాణైః=బాణములచేత, మహా వీర్యమ్=గొప్ప వీర్యము గల, హనూమన్తమ్=హనుమంతుని, నిర్బిభేధ=భేదించెను.

తా. ఆ అకంపనుడు దేహమును చీల్చి వేయు పద్నాలుగు బాణములచేత మహాపరాక్రమవంతుడైన హనుమంతుణ్ణి చీల్చివేసెను. 26

మూ. స తథా విప్రకీర్ణస్తు నారాచైః శితశక్తిభిః,
హనూమాన్ దదృశే వీరః ప్రరూఢ ఇవ సానుమాన్. 27

ప్ర. అ. శితశక్తిభిః=వాడియైన శక్తి గల, నారాచైః=నారాచబాణముల చేత, తథా=ఆ విధముగా, విప్రకీర్ణః=చిమ్మబడిన, వీరః=వీరుడైన, సః హనుమాన్=ఆ హనుమంతుడు, ప్రరూఢః=అధికముగా వృక్షములు మొలచిన, సానుమానివ=పర్వతము వలె, దదృశే=చూడబడెను.

తా. వాడియైన శక్తి గల నారాచబాణములు ఆ విధముగా శరీరముపై అంతటా గ్రుచ్చుకొనగా వీరుడైన హనుమంతుడు చెట్లు మొలచిన పర్వతము వలె కనబడెను. 27

మూ. విరరాజ మహావీర్యో మహాకాయో మహాబలః,
పుష్పితాశోకసంకాశో విధూమ ఇవ పావకః. 28

ప్ర. అ. మహావీర్యః=గొప్ప పరాక్రమము గలవాడు, మహాకాయః=గొప్ప శరీరము గలవాడు, మహాబలః=గొప్ప బలము గలవాడు అయిన హనుమంతుడు, పుష్పితాశోక సంకాశః=పుష్పించిన అశోకముతో సమానుడై, విధూమః=ధూమములేని, పావకః ఇవ=అగ్నివలె, విరరాజ=ప్రకాశించెను.

తా. గొప్ప పరాక్రమము, బలము గొప్ప శరీరము గల హనుమంతుడు అప్పుడు పుష్పించిన అశోకవృక్షము వలె, ధూమము లేని అగ్ని వలె ప్రకాశించెను.

మూ. తతోఽన్యం వృక్షముత్పాట్య కృత్వా వేగమనుత్తమమ్,
శిరస్యభిజఘానాశు రాక్షసేన్ద్రమకమ్పనమ్. 29

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అనుత్తమమ్=చాల గొప్పదైన, వేగమ్=వేగమును, కృత్వా=చేసి, అన్యమ్=మరియొక, వృక్షమ్=వృక్షమును, ఉత్పాట్య=పెకలించి, ఆశు=శీఘ్రముగా, రాక్షసేన్ద్రమ్=రాక్షస నాయకుడైన, అకమ్పనమ్=అకం

తా. పిమ్మట గొప్ప వేగమును చూపి, మరియొక వృక్షమును పెకలించి, రాక్షసనాయకుడైన అకంపనుని వెంటనే శిరస్సుమీద కొట్టెను. 29

మూ. స వృక్షేణ హతస్తేన సక్రోధేన మహాత్మనా,
రాక్షసో వానరేన్ద్రేణ పపాత చ మమార చ. 30

ప్ర. అ.సక్రోధేన=కోపముతో కూడిన, మహాత్మనా=మహాత్ముడైన, తేన వానరేన్ద్రేణ=ఆ హనుమంతునిచేత, వృక్షేణ=వృక్షముచేత, హతః=కొట్టబడిన, సః=ఆ, రాక్షసః=రాక్షసుడు, పపాత=పడిపోయెను; మమార చ=మరణించెను కూడ.

తా. కోపముతో కూడిన మహాత్ముడైన ఆ హనుమంతుడు వృక్షముతో కొట్టగా ఆ రాక్షసుడు మరణించి నేలపై కూలెను. 30

మూ. తం దృష్ట్వా నిహతం భూమౌ రాక్షసేన్ద్రమకమ్పనమ్,
వ్యథితా రాక్షసాః సర్వే క్షితికమ్పే ఇవ ద్రుమాః. 31

ప్ర. అ.నిహతమ్=చంపబడిన, రాక్షసేన్ద్రమ్=రాక్షసనాయకుడైన, తమ్ అకమ్పనమ్=ఆ అకంపనుణ్ణి, భూమౌ=నేలమీద, దృష్ట్వా=చూచి, సర్వే=సమస్తమైన, రాక్షసాః=రాక్షసులు, క్షితికమ్పే=భూకంపమునందు, ద్రుమాః ఇవ=వృక్షముల వలె, వ్యథితాః=వ్యథచెందినారు.

తా. చచ్చి నేలపై పడియున్న రాక్షసనాయకుడైన ఆ అకంపనుని చూచి రాక్షసులందరూ, భూమి కంపించినపుడు వృక్షముల వలె వ్యథ చెందిరి.

మూ. త్యక్తప్రహరణాః సర్వే రాక్షసాస్తే పరాజితాః,
లఙ్కామభియయు స్త్రాసాద్వానరై స్తైరభిద్రుతాః. 32

ప్ర. అ. పరాజితాః=ఓడింపబడిన, తే=ఆ, సర్వే=సమస్తమైన, రాక్షసాః=రాక్షసులు, త్యక్తప్రహరణాః=విడువబడిన ఆయుధములు గలవారై, తైః=ఆ, వానరైః=వానరులచేత, అభిద్రుతాః=తరమబడినవారై, త్రాసాత్=భయమువలన, లఙ్కామ్=లంకను గూర్చి, అభియయుః=వెళ్లిరి.

తా. ఓడిపోయిన రాక్షసు లందరూ ఆయుధములు విడచి భయముతో లంకవైపు పరుగెత్తుచుండగా వానరులు వారిని తరిమివేసిరి. 32

మూ. తే ముక్తకేశాః సంభ్రాన్తా భగ్నమానాః పరాజితాః,
స్రవచ్ఛ్రమజలైరఙ్గైః శ్వసన్తో విప్రదుద్రువుః. 33

ప్ర. అ. సంభ్రాన్తాః=తొందరపడుచున్నవారు, భగ్నమానాః=భగ్నమైన

జుట్టులు గలవారు అయిన, తే=ఆ రాక్షసులు, ప్రవచ్ఛ్రిమజలైః=ప్రవించుచున్న చెమట గల, అజ్గైః=దేహములతో, శ్వసన్తః=శ్వాసలు విడచుచు, విప్రదుద్రువుః=పారిపోయిరి.

తా. ఓడిపోయి, అహంకారము నశించి, తొందరపడుచు, జుట్టులు ఊడిపోయిన, ఆ రాక్షసులు చెమట కారుచున్న శరీరములతో ఒగర్చుచు పరుగెత్తిరి. 33

మూ. అన్యోన్యం తే ప్రమథ్నన్తో వివిశుర్నగరం భయాత్,
పృష్ఠతస్తే తు సంమూఢాః ప్రేక్షమాణా ముహుర్ముహుః. 34

ప్ర. అ. తే=వాళ్లు, భయాత్=భయమువలన, పృష్ఠతః=వెనుకకు, ముహుర్ముహుః=మాటిమాటికి, ప్రేక్షమాణాః=చూచుచున్నవారై, సంమూఢాః=సంమూఢులై, అన్యోన్యమ్=పరస్పరము, ప్రమథ్నన్తః=మథించుచున్నవారై, (త్రోపికొనుచున్నవారై,), నగరమ్=లంకానగరమును, వివిశుః=ప్రవేశించిరి.

తా. ఆ రాక్షసులు, ఏమి చేయవలెనో తోచక, భయముతో మాటి మాటికి వెనుకకు తిరిగి చూచుచు, ఒకరినొకరు త్రోపికొనుచు లంకలో ప్రవేశించిరి.34

మూ. తేషు లఙ్కాం ప్రవిష్టేషు రాక్షసేషు మహాబలాః,
సమేత్య హరయః సర్వే హనూమన్తమపూజయన్. 35

ప్ర. అ. తేషు రాక్షసేషు=ఆ రాక్షసులు, లఙ్కామ్=లంకను, ప్రవిష్టేషు=ప్రవేశించినవా రగుచుండగా, సర్వే=సమస్తమైన, మహాబలాః=గొప్ప బలము గల, హరయః=వానరులు, సమేత్య=చేరి, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, అపూజయన్=పూజించిరి.

తా. ఆ రాక్షసులు లంకలో ప్రవేశించిన పిమ్మట గొప్ప బలము గల ఆ వానరు లందరూ చేరి హనుమంతుణ్ణి పూజించిరి. 35

మూ. సోఽపి ప్రహృష్టస్తాన్ సర్వాన్ హరీన్ సంప్రత్యపూజయత్,
హనుమాన్ సత్త్వసంపన్నో యథార్హమనుకూలతః. 36

ప్ర. అ. సత్త్వసంపన్నః=బలముతో కూడిన, సః=ఆ, హనుమానపి=హనుమంతుడు కూడ , అనుకూలతః=అనుకూలముగా, యథార్హమ్=తగు విధముగా, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన, హరీన్=వానరులను, సంప్రత్యపూజయత్=పూజించెను.

తా. మహాబలశాలియైన ఆ హనుమంతుడు కూడ ఆ వానరు లందరినీ తగు విధముగా, అనుకూలముగా ఉందురీతిలో గౌరవించెను. 36

చక్షుషశ్చ పునస్తత్ర సప్రాణానేవ రాక్షసాన్. 37

ప్ర. అ. జితకాశినః=జయించబడిన శత్రువుల ప్రకాశము గల, హరయః=వానరులు, యథాప్రాణమ్=ప్రాణబలమును అనుసరించి, వినేదుః=ధ్వని చేసిరి. తత్ర=అక్కడ, సప్రాణానేవ=ప్రాణములతో ఉండగానే, రాక్షసాన్=రాక్షసులను, పునః=మరల, చకృషుశ్చ=ఈడ్చిరి.

తా. శత్రువుల ప్రకాశమును అణగ ద్రొక్కిన వానరులు బిగ్గరగా ధ్వని చేయుచు ప్రాణాలతో ఉండగానే ఆ రాక్షసులను నేలమీద ఈడ్చిరి. 37

మూ. స వీరశోభామభజన్మహాకపిః
సమేత్య రక్షాంసి నిహత్య మారుతిః,
మహాసురం భీమమమిత్రనాశనః
విష్ణుర్యథై వోరుబలం చమూముఖే. 38

ప్ర. అ. మహాకపిః=గొప్ప వానరుడైన, సః మారుతిః=ఆ హనుమంతుడు, చమూముఖే=సేనాగ్రమునందు, రక్షాంసి=రాక్షసులను, సమేత్య=పొంది, నిహత్య=చంపి, భీమమ్=భయంకరుడు, అమిత్రనాశనమ్=శత్రువులను నశింపచేయువాడు, ఉరుబలమ్=గొప్ప బలము గలవాడు అయిన, మహాసురమ్=గొప్ప రాక్షసుణ్ణి (చంపి), విష్ణుర్యథా=విష్ణువు వలె, వీరశోభామ్=వీరుని శోభను, అభజత్=పొందైను.

తా. వానరశ్రేష్ఠుడైన, హనుమంతుడు సేనాగ్రమునందు రాక్షసులను చేరి వారినందరినీ సంహరించి, భయంకరుడు, శత్రు సంహారకుడు, గొప్ప బలము కలవాడు అయిన మహాసురుణ్ణి (మధుకైటభాదులను) చంపిన విష్ణువు వలె వీరశోభతో ప్రకాశించెను. 38

మూ. అపూజయన్ దేవగణాస్తదా కపిం
స్వయం చ రామోఽతిబలశ్చ లక్ష్మణః,
తథైవ సుగ్రీవముఖాః ప్లవంగమా
విభీషణశ్చైవ మహాబలస్తథా. 39

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే షట్పఞ్చాశః సర్గః.

ప్ర. అ. తదా=అప్పుడు, దేవగణాః=దేవతలగణములు, స్వయమ్=స్వయముగా, రామః=రాముడు, అతిబలః=గొప్ప బలము గల, లక్ష్మణః చ=లక్ష్మణుడు, తథైవ=మరియు, సుగ్రీవముఖాః=సుగ్రీవుడు మొదలైన, ప్లవంగమాః=వానరులు, తథా=మరియు, మహాబలః=గొప్ప బలము గల, విభీషణశ్చైవ=విభీషణుదు,

తా. అప్పుడు దేవతాగణములు, స్వయముగా రాముడు, గొప్ప బలము గల లక్ష్మణుడు, సుగ్రీవుడు మొదలైన వానరులు, గొప్ప బలము గల విభీషణుడు హనుమంతుణ్ణే పూజించిరి. 39

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో ఏబది ఆరవ సర్గ సమాప్తము.

అథ సప్తపఞ్చాశః సర్గః

[రావణుడు సేనాపతియైన ప్రహస్తుని యుద్ధమునకు పంపుట.]

మూ. అకమ్పనవధం శ్రుత్వా క్రుద్ధో వై రాక్షసేశ్వరః,
కించిద్దీనముఖశ్చాపి సచివాంస్తానుదైక్షత. 1

ప్ర. అ. రాక్షసేశ్వరః=రావణుడు, అకమ్పనవధమ్=అకంపనుని వధను, శ్రుత్వా= విని, క్రుద్ధః=కోపించినవాడై, కించిత్=కొంచెము, దీనముఖః చ అపి=దీనమైన ముఖము కలవాడు కూడ అయి, తాన్=ఆ, సచివాన్=మంత్రులను, ఉదైక్షత=చూచెను.

తా. రావణుడు అకంపనుని వధను గూర్చి విని, కోపించి, కొంచెము దైన్యముతో కూడిన ముఖముతో ఆ మంత్రుల వైపు చూచెను. 1

మూ. స తు ధ్యాత్వా ముహూర్తం తు మన్త్రిభిః సంవిచార్య చ,
తతస్తు రావణః పూర్వదివసే రాక్షసాధిపః, 2
పురీం పరియయౌ లఙ్కాం సర్వగుల్మానవేక్షితుమ్.

ప్ర. అ. రాక్షసాధిపః=రాక్షసరాజైన, సః రావణః=ఆ రావణుడు, ముహూర్తమ్= ముహూర్తకాలమును, ధ్యాత్వా=మనస్సులో ఆలోచించి, మన్త్రిభిః=మంత్రులతో, సంవిచార్య చ=ఆలోచించి, తతః=అటుపిమ్మట, పూర్వదివసే=పూర్వాహ్ణమునందు, సర్వగుల్మాన్=సమస్తసేనావ్యూహములను, అవేక్షితుమ్=చూచుటకు, లఙ్కాం పురీమ్= లంకాపురమును గూర్చి, యయౌ=వెళ్లెను.

తా. రాక్షసరాజైన ఆ రావణుడు కొంచెము సేపు ఆలోచించి, మంత్రులతో కూడ మంతనము చేసి పిదప పూర్వాహ్ణమునందు సేనావ్యూహములను పర్యవేక్షించుటకై లంకానగరములోనికి వెళ్లెను. 2

మూ. తాం రాక్షసగణైర్గుప్తాం గుల్మైర్బహుభిరావృతామ్, 3
దదర్శ నగరీం రాజా పతాకాధ్వజమాలినీమ్.

ప్ర. అ. రాజా=రాజు, రాక్షసగణైః=రాక్షసగణములచేత, గుప్తామ్=రక్షింపబడినది, బహుభిః=అనేకమైన, గుల్మైః=సేనావ్యూహములచేత, ఆవృతామ్=ఆవరించబడినది, పతాకాధ్వజమాలినీమ్=పతాకలయొక్క ధ్వజములయొక్క పంక్తులుగలది అయిన, తాం నగరీమ్=ఆ నగరమును, దదర్శ=చూచెను.

తా. రాక్షసరాజు రాక్షసుల గణములచేత రక్షింపబడుచున్నది, అనేక సేనావ్యూహములతో నిండినది, పతాకల ధ్వజముల పంక్తులతో కూడినది అయిన లంకానగరమును చూచెను. 3

మూ. రుద్ధాం తు నగరీం దృష్ట్వా రావణో రాక్షసేశ్వరః, 4
ఉవాచాత్మ హితం కాలే ప్రహస్తం యుద్ధకోవిదమ్.

ప్ర. అ. రాక్షసేశ్వరః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, రుద్ధామ్=(శత్రువులచేత) ముట్టడించబడిన, నగరీమ్=పట్టణమును, దృష్ట్వా=చూచి, కాలే=ఆ సమయమునందు, యుద్ధకోవిదమ్=యుద్ధమునందు సమర్థుడైన, ప్రహస్తమ్=ప్రహస్తుణ్ణి గూర్చి, ఆత్మహితమ్=తనకు హితమైన వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. రాక్షసరాజైన రావణుడు వానరులచే ముట్టడించబడిన లంకను చూచి, యుద్ధమునందు నిపుణుడైన ప్రహస్తునితో ఆ సమయమునందు తనకు హితమైన వాక్యము పలికెను. 4

మూ. పురస్యోపనివిష్టస్య సహసా పీడితస్య హ, 5
నాన్యం యుద్ధాత్ప్రపశ్యామి మోక్షం యుద్ధవిశారద.

ప్ర. అ. యుద్ధవిశారద=యుద్ధమునందు సమర్థుడా ! ఉపనివిష్టస్య= ముట్టడించబడినది, సహసా=హటాత్తుగా, పీడితస్య=పీడింపబడినదీ అయిన, పురస్య= పురమునకు, యుద్ధాత్=యుద్ధముకంటె , అన్యమ్=మరియొక, మోక్షమ్= మోక్షోపాయమును, న ప్రపశ్యామి=చూడను.

తా. యుద్ధమునందు నేర్పు గల ప్రహస్తుడా ! మన పట్టణమును శత్రువులు హఠాత్తుగా ముట్టడించి పీడించుచున్నారు. ఇప్పుడు యుద్ధము తప్ప దీనిని విడిపించు ఉపాయము మరేదీ కనబడుట లేదు. 5

మూ. అహం వా కుమ్భకర్ణో వా త్వం వా సేనాపతిర్మమ, 6
ఇన్ద్రజిద్వా నికుమ్భో వా వహేయుర్భారమీదృశమ్.

ప్ర. అ. అహం వా=నేను గాని, కుమ్భకర్ణో వా=కుంభకర్ణుడు గాని, మమ= నాయొక్క, సేనాపతిః=సేనాపతివైన, త్వం వా=నీవు గాని, ఇన్ద్రజిద్వా=ఇంద్రజిత్తు గాని, నికుమ్భో వా=నికుంభుడు గాని, ఈదృశమ్=ఇట్టి, భారమ్=భారమును, వహేయుః=వహించగలరు.

తా. ఈ భారమును వహించు సామర్థ్యము నాకు, కుంభకర్ణునకు, నా సేనాపతివైన నీకు, ఇంద్రజిత్తునకు, లేదా నికుంభునకు మాత్రమే ఉన్నది.6

మూ. స త్వం బలమతః శీఘ్రమాదాయ పరిగృహ్య చ, 7
విజయాయాభినిర్యాహి యత్ర సర్వే వనౌకసః.

ప్ర. అ. సః త్వమ్=అట్టి నీవు, అతః=ఆ కారణమువలన, శీఘ్రమ్=

ఉంచుకొని, వనౌకసః=వానరులు, సర్వే=అందరూ, యత్ర=ఎక్కడ ఉన్నారో అక్కడికి, విజయాయ=విజయముకొరకు, అభినిర్యాహి=బయలుదేరుము.

తా. అందువలన నీవు శీఘ్రముగా సైన్యమును తీసికొని, దానికి నాయకుడవై వానరులందరు ఉన్న యుద్ధభూమికి వెళ్లి విజయము సాధించుము.

మూ. నిర్ణయాదేవ తూర్ణం చ చలితా హరివాహినీ, 8
నర్దతాం రాక్షసేన్ద్రాణాం శ్రుత్వా నాదం ద్రవిష్యతి.

ప్ర. అ. నిర్ణయాదేవ=నీ నిర్ణయమువలననే, తూర్ణమ్=శీఘ్రముగా, చలితా=కదలిపోయిన, హరివాహినీ=వానరసేన, నర్దతామ్=ధ్వనిచేయుచున్న, రాక్షసేన్ద్రాణామ్=రాక్షసనాయకులయొక్క, నాదమ్=ధ్వనిని, శ్రుత్వా=విని, ద్రవిష్యతి=పారిపోగలదు.

తా. నీవు యుద్ధమునకు వెళ్లవలె నని నిర్ణయించినట్లు తెలియగానే భయపడిపోయిన వానరసేన రాక్షసనాయకులు చేయు ధ్వనిని విని పారిపోగలదు.

మూ. చపలా హ్యవినీతాశ్చ చలచిత్తాశ్చ వానరాః, 9
న సహిష్యన్తి తే నాదం సింహనాదమివ ద్విపాః.

ప్ర. అ. చపలాః=చపలులు, అవినీతాశ్చ=వినయము (శిక్షణము)లేనివారు, చలచిత్తాశ్చ=చంచలమైన చిత్తము గలవారు అయిన, వానరాః=వానరులు, ద్విపాః=ఏనుగులు, సింహనాదమివ=సింహధ్వనిని వలె, తే=నీయొక్క, నాదమ్=ధ్వనిని, న సహిష్యన్తి=సహించరు.

తా. వానరులు చపలులు; సరియైన యుద్ధశిక్షణ లేనివారు; చంచలచిత్తులు. వాళ్లు, సింహగర్జనమును ఏనుగులు సహింపజాలనట్లు నీ ధ్వనిని సహించజాలరు. 9

మూ. విద్రుతే చ బలే తస్మిన్ రామః సౌమిత్రిణా సహ, 10
అవశస్తు నిరాలమ్బః ప్రహస్త వశమేష్యతి.

ప్ర. అ. ప్రహస్త=ప్రహస్తుడా ! తస్మిన్ బలే=ఆ సైన్యము, విద్రుతే= పారిపోయినదగుచుండగా, సౌమిత్రిణా సహ=లక్ష్మణునితో కూడ, రామః=రాముడు, అవశః=వశము తప్పినవాడై, నిరాలమ్బః=ఆధారము లేనివాడై, వశమ్=వశమును, ఏష్యతి=పొందగలడు.

తా. ప్రహస్తుడా ! ఆ సైన్యము పారిపోగానే రామలక్ష్మణులు సహాయరహితులై, వశము తప్పి నీకు వశమైపోగలరు. 10

మూ. ఆపత్సంశయితా శ్రేయో నాత్ర నిఃసంశయీకృతా, 11
ప్రతిలోమానులోమం వా యత్తు నో మన్యసే హితమ్.

ప్ర. అ. అత్ర=ఇక్కడ, సంశయితా=సంశయాస్పదమైన, ఆపత్=ఆపద, శ్రేయః= శ్రేయస్కరము. నిఃసంశయీకృతా=నిఃసంశయముగా చేయబడిన ఆపద, న=శ్రేయస్కరముకాదు. తు=కాని, యత్=దేనిని, నః=మనకు, ప్రతిలోమానులోమం వా=ప్రతికూల మని గాని అనుకూల మని గాని, హితమ్=హిత మవి గాని, మన్యసే= తలచుచున్నావో (దానిని చెప్పుము).

తా. ఇప్పుడు నీవు యుద్ధానికి వెళ్లిన పక్షాన నీకు విజయము లభించవచ్చును, లభించకపోవచ్చును. యుద్ధానికి వెళ్లకపోయినచో మనకు పరాజయము (ఆపద) నిశ్చితము. అందుచేత తప్పకుండగా కలుగు ఆపదకంటె సంశయాస్పదమైన ఆపద మంచిది. అయితే ఈ విషయమున నీ అభిప్రాయము ప్రకారము ఏది అనుకూలమో, ఏది ప్రతికూలమో, ఏది మనకు హితకరమో ఆలోచించి చెప్పుము. 11

మూ. రావణేనైవముక్తస్తు ప్రహస్తో వాహినీపతిః, 12
రాక్షసేన్ద్రమువాచేద మసురేన్ద్రమివోశనా.

ప్ర. అ. రావణేన=రావణునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, వాహినీపతిః=సేనాపతియైన, ప్రహస్తః=ప్రహస్తుడు, ఉశనా =శుక్రుడు, అసురేన్ద్రమివ =అసురుల ప్రభువైన బలిచక్రవర్తిని గూర్చి వలె, రాక్షసేన్ద్రమ్=రావణుని గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. సేనానాయకుడైన ప్రహస్తుడు రావణుని మాటలు విని శుక్రుడు బలిచక్రవర్తితో పలికినట్లు, ఆతనితో ఇట్లనెను. 12

మూ. రాజన్మన్త్రితపూర్వం నః కుశలైః సహ మన్త్రిభిః, 13
వివాదశ్చాపి నో వృత్తః సమవేక్ష్య పరస్పరమ్.

ప్ర. అ. రాజన్=రాజా! కుశలైః=నేర్పరులైన, మన్త్రిభిః సహ=మంత్రులతో కూడ, నః=మనకు, (మనచేత) మన్త్రితపూర్వమ్=పూర్వము ఆలోచన చేయబడినది. పరస్పరమ్=పరస్పరము, సమవేక్ష్య=చూచి, నః=మనకు, వివాదశ్చ=వివాదము కూడ, వృత్తః=జరిగినది.

తా. రాజా ! పూర్వము, నేర్పరులైన మంత్రులతో మనము ఆలోచన చేసి ఉన్నాము. ఆలోచించిన పిదప మన మధ్య పరస్పరము వివాదము కూడ జరిగినది. 13

మూ. ప్రదానేన తు సీతాయాః శ్రేయో వ్యవసితం మయా, 14
అప్రదానే పునర్యుద్ధం దృష్టమేవ తథైవ నః.

ప్ర. అ. సీతాయాః=సీతయొక్క, ప్రదానేన=తిరిగి ఇచ్చివేయుట చేత, మయా= నాచేత, శ్రేయః=శ్రేయస్సు, వ్యవసితమ్=నిశ్చయింపబడినది. అప్రదానే పునః=ఇవ్వకపోయినట్లయితే, నః=మనకు, యుద్ధమ్=యుద్ధము, దృష్టమేవ=చూడబడినది.

తా. ఆ నాడు ఆలోచన చేసినప్పుడు సీతను ఇచ్చివేయుట శ్రేయస్కర మని నా నిశ్చయమును తెలిపితిని. సీతను ఇవ్వకపోయినచో మనకు యుద్ధము తప్ప దను విషయమును కూడ చూచినాము. 14

మూ. సోఽహం దానైశ్చ మానైశ్చ సతతం పూజితస్త్వయా, 15
సాన్త్వైశ్చ వివిధైః కాలే కిం న కుర్యాం హితం తవ.

ప్ర. అ. కాలే=ఆ యా కాలమునందు, దానైశ్చ=దానములచేతను, మానైశ్చ= సత్కారములచేతను, వివిధైః=అనేకవిధములైన,సాన్త్వైశ్చ=మంచి మాట లచేతను, సతతమ్=ఎల్లప్పుడూ, త్వయా=నీచేత, పూజితః=పూజింపబడిన, సః అహమ్=అట్టి నేను, తవ=నీకు, కిమ్=ఏమి, న కుర్యామ్=చేయను ?

తా. ఆ యా సమయములలో దానములచేత, సత్కారములచేత, మంచి మాటలచేత ఎల్లప్పుడు అనేకవిధముల నీచేత ఆదరింపబడిన నేను నీకు హితము చేయకుందునా ? 15

మూ. న హి మే జీవితం రక్ష్యం పుత్రదారధనాని చ, 16
త్వం పశ్య మాం జుహూషన్తం త్వదర్థే జీవితం యుధి.

ప్ర. అ. మే=నాకు, జీవితమ్=జీవితము, రక్ష్యమ్=రక్షించుకొనవల సినది, న హి=కాదు. పుత్రదారధనాని చ=పుత్రులు, భార్యలు, ధనములు కూడ రక్షింపదగినవి కావు. త్వదర్థే=నీ నిమిత్తమై, యుధి=యుద్ధమునందు, జీవితమ్=జీవితమును, జుహూషన్తమ్=హోమము చేయదలచిన, మామ్=నన్ను, త్వమ్=నీవు, పశ్య=చూడుము.

తా. నా పుత్రులనుగాని, భార్యలను గాని, ధనమును గాని, నా ప్రాణములను గాని రక్షించుకొనవలె నను కోరిక నాకు లేదు. నీ నిమిత్తము యుద్ధములో నన్ను నేను హోమము చేయదలచుకున్నాను. చూడుము. 16

మూ. ఏవముక్త్వా తు భర్తారం రావణం వాహినీపతిః, 17
ఉవాచేదం బలాధ్యక్షాన్ ప్రహస్తః పురతః స్థితాన్

ప్ర. అ. వాహినీపతిః=సేనాపతియైన, ప్రహస్తః=ప్రహస్తుడు, భర్తారమ్=ప్రభువైన, రావణమ్= రావణుని గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, పురతః=ఎదుట, స్థితాన్=ఉన్న, బలాధ్యక్షాన్=సేనాధ్యక్షులను గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. సేనాపతియైన ప్రహస్తుడు ప్రభువైన రావణునితో ఇట్లు పలికి, ఎదుట నున్న సేనాధ్యక్షులతో ఇట్లనెను. 17

మూ. సమానయత మే శీఘ్రం రాక్షసానాం మహాబలమ్, 18
మద్బాణానాం తు వేగేన హతానాం తు రణాజిరే,
అద్య తృప్యన్తు మాంసాదాః పక్షిణః కాననౌకసః. 19

ప్ర. అ. రాక్షసానామ్=రాక్షసులయొక్క, మహాబలమ్=గొప్ప సైన్యమును, మే=నాకు, సమానయత=తీసికొనిరండి. కాననౌకసః=అడవులు నివాసముగా గల, పక్షిణః=పక్షులు, మద్బాణానామ్=నా బాణములయొక్క, వేగేన=వేగముచేత, రణాజిరే=యుద్ధభూమియందు, హతానామ్=చంపబడినవారియొక్క, మాంసాదాః=మాంసమును తినునవై, అద్య=ఈనాడు, తృప్యన్తు=తృప్తిచెందుగాక.

తా. రాక్షసుల పెద్ద సైన్యమును నా వద్దకు తీసికొని రండి. ఈ రోజున నా బాణముల గొప్ప వేగముచేత చంపబడిన వానరుల మాంసమును తిని అడవులలో నివసించు పక్షులు తృప్తి చెందుగాక. 18, 19

మూ. తస్య తద్వచనం శ్రుత్వా బలాధ్యక్షా మహాబలాః,
బలముద్యోజయామాసుస్తస్మిన్ రాక్షసమన్దిరే. 20

ప్ర. అ. మహాబలాః=గొప్ప బలము గల, బలాధ్యక్షాః=సేనాధ్యక్షులు, తస్య= వానియొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, తస్మిన్=ఆ, రాక్షసమన్దిరే=రాక్షసుని గృహమునందు, బలమ్=సైన్యమును, ఉద్యోజయామాసుః= సన్నద్ధము చేసిరి.

తా. గొప్ప బలము గల సేనాధ్యక్షులు ఆతని మాటలు విని రావణుని గృహము వద్ద గొప్ప సైన్యమును సిద్ధము చేసిరి. 20

మూ. సా బభూవ ముహూర్తేన భీమైర్నానావిధాయుధైః,
లఙ్కా రాక్షసవీరైస్తై ర్గజైరివ సమాకులా. 21

ప్ర. అ. ముహూర్తేన=ముహూర్తముచేత, సా లఙ్కా=ఆ లంక, గజైరివ=ఏనుగుల వలె, భీమైః=భయంకరులైన, నానావిధాయుధైః=అనేకవిధములైన ఆయుధములు గల, తైః= ఆ, రాక్షసవీరైః=రాక్షసవీరులతో, సమాకులా=వ్యాకులము,

తా. అత్యల్పమైన కాలములో ఆ లంక ఏనుగులవంటి భయంకరులైన, అనేక ఆయుధములు ధరించిన రాక్షసవీరులతో నిండిపోయెను. 21

మూ. హుతాశనం తర్పయతాం బ్రాహ్మణాంశ్చ నమస్యతామ్,
ఆజ్యగన్ధప్రతివహః సురభిర్మారుతో వవౌ. 22

ప్ర. అ. (కొందరు రాక్షసులు) హుతాశనమ్=అగ్నిని, తర్పయతామ్=తృప్తి పొందించుచుండగా, బ్రాహ్మణాంశ్చ=బ్రాహ్మణులను, నమస్యతామ్=నమస్కరించుచుండగా, ఆజ్యగన్ధప్రతివహః=నేతి సువాసనను వహించుచున్న, సురభిః=పరిమళించుచున్న, మారుతః=వాయువు, వవౌ=వీచెను.

తా. కొందరు రాక్షసులు అగ్నిలో హోమములు చేయుచు బ్రాహ్మణులకు నమస్కరించుచుండిరి. అపుడు నేతివాసనను మోసికొనుచు పరిమళముతో కూడిన వాయువు వీచెను. 22

మూ. స్రజశ్చ వివిధాకారా జగృహుస్త్వభిమన్త్రితాః,
సంగ్రామసజ్జాః సంహృష్టా ధారయన్ రాక్షసాస్తదా. 23

ప్ర. అ. తదా=అప్పుడు, సంగ్రామసజ్జాః=యుద్ధమునకు సన్నద్ధులైన, రాక్షసాః= రాక్షసులు, వివిధాకారాః=అనేకవిధములైన ఆకారములు గల, అభిమన్త్రితాః=అభిమంత్రించబడిన, స్రజశ్చ=మాలికలను కూడ, జగృహుః=గ్రహించిరి. సంహృష్టాః=సంతోషించినవారై, ధారయన్=ధరించిరి.

తా. యుద్ధానికి సిద్ధమైన రాక్షసులు, అప్పుడు, అభిమంత్రించిన అనేక విధములైన మాలలు గ్రహించి సంతోషించుచు ధరించిరి. 23

మూ. సధనుష్కాః కవచినో వేగా దాప్లుత్య రాక్షసాః,
రావణం ప్రేక్ష్య రాజానం ప్రహస్తం పర్యవారయన్. 24

ప్ర. అ. సధనుష్కాః=ధనస్సులతో కూడినవారు, కవచినః=కవచములు గలవారు, అయిన, రాక్షసాః=రాక్షసులు, రాజానమ్=రాజైన, రావణమ్=రావణుని, ప్రేక్ష్య=చూచి, వేగాత్=వేగమువలన, ఆప్లుత్య=ఎగిరి లేచి, ప్రహస్తమ్= ప్రహస్తుణ్ణి, పర్యవారయన్=చుట్టి నిలచిరి.

తా. రాక్షసులు ధనస్సులను, కవచములను ధరించి, రాజైన రావణుని చూచి, వేగముగా ఎగిరి లేచి ప్రహస్తుని చుట్టూ నిలచిరి. 24

మూ. అథామన్త్ర్య తు రాజానం భేరీమాహత్య భైరవామ్,
ఆరురోహ రథం యుక్తః ప్రహస్తః సజ్జకల్పితమ్. 25

మహాజలదనిర్ఘోషం సాక్షాచ్చంద్రార్కభాస్వరమ్. 26
ఉరగధ్వజదుర్ధర్షం సువరూథం స్వవస్కరమ్,
సువర్ణజాలసంయుక్తం ప్రహసన్తమివ శ్రియా. 27

ప్ర. అ. అథ=అటుపిమ్మట, యుక్తః=ఆయుధాదులు ధరించి సిద్ధమైన, ప్రహస్తః=ప్రహస్తుడు, రాజానమ్=రాజును, ఆమన్త్ర్య=ఆమంత్రించి, (సెలవు తీసికొని), భైరవామ్=భయంకరమైన, భేర్నీమ్=భేరీని, ఆహత్య=మ్రోగించి, సజ్జకల్పితమ్= సిద్ధముగా ఏర్పరుపబడినది, మహాజవైః=గొప్ప వేగము గల, హయైః=గుఱ్ఱములతో, యుక్తమ్=కట్టబడినది, సమ్యక్=బాగుగా, సూతసుసం యతమ్=సారథిచేత అదుపులో ఉంచబడినది, మహాజలదనిర్ఘోషమ్=గొప్ప మేఘమువంటి ధ్వని గలది, సాక్షాత్=సాక్షాత్తు, చన్ద్రార్కభాస్వరమ్=చంద్రసూర్యు లవలె ప్రకాశించునది, ఉరగధ్వజదుర్ధర్షమ్=సర్పధ్వజముతో ఎదిరింప శక్యముకానిది, సువరూథమ్=మంచి రథగుప్తి గలది, స్వవస్కరమ్=మంచి చక్రములు గలది, సువర్ణజాలసంయుక్తమ్=బంగారు జాలముతో (కిటికీ లేదా అలంకారార్థమైన వల) ప్రకాశించుచున్నది అయిన, శ్రియా=శోభతో, ప్రహసన్తమివ=నవ్వుచున్నది వలె ఉన్న, రథమ్=రథమును, ఆరురోహ=ఎక్కెను.

తా. పిదప ప్రహస్తుడు రావణుని అనుజ్ఞ పొంది, భయంకరమైన భేరీ మ్రోగించి, ఆయుధములు ధరించి, తనకొరకై సిద్ధము చేయబడిన రథము నెక్కెను. మంచి వేగము గల గుఱ్ఱములు కట్టిన ఆ రథమును సారథి బాగుగా అదుపులో ఉంచుకొనెను. సూర్యచంద్రుల వంటి కాంతి గల ఆ రథము ధ్వని మేఘముల ఉరుములు వలె ఉండెను. చక్కగా రక్షింపబడిన మధ్యభాగము, మంచి చక్రములు గల ఆ రథముపై కట్టిన సర్పచిహ్నాంకితమైన ధ్వజము చూచుటకు భయంకరముగా ఉండెను. బంగారు జాలము కట్టి అలంకరించిన ఆ రథము శోభతో నవ్వుచున్నదా అన్నట్లు ఉండెను. 25-27

మూ. తతస్తం రథమాస్థాయ రావణార్పితశాసనః,
లఙ్కాయా నిర్యయౌ తూర్ణం బలేన మహతా వృతః. 28

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రావణార్పితశాసనః=రావణునిచేత అర్పింపబడిన (ఇవ్వబడిన) శాసనము గల అతడు, రథమ్=రథమును, ఆస్థాయ=అధిష్ఠించి, మహతా=గొప్పదైన, బలేన=సైన్యముతో, వృతః=కూడినవాడై, తూర్ణమ్=శీఘ్రముగా, లఙ్కాయాః=లంకనుండి, నిర్యయౌ=బయలుదేరెను.

తా. రావణుని చేత ఆజ్ఞాపింపబడిన ఆ ప్రహస్తుడు రథము నెక్కి, పెద్ద సైన్యము వెంట రాగా లంకనుండి బయలుదేరెను. 28

మూ. తతో దున్దుభినిర్ఘోషః పర్జన్యనినదోపమః

వాదిత్రాణాం చ నినదః పూరయన్నివ మేదినీమ్, 29
శుశ్రువే శఙ్ఖశబ్దశ్చ ప్రయాతే వాహినీపతౌ.

ప్ర. అ. వాహినీపతౌ=సేనాపతి, ప్రయాతే=బయలుదేరినవాడగుచుండగా, తతః=అటుపిమ్మట, పర్జన్యనినదోపమః=మేఘధ్వనితో సమానమైన, దున్దుభినిర్ఘోషః=దుందుభిధ్వని, వాదిత్రాణామ్=వాద్యములయొక్క, నినదః చ=ధ్వని, శఙ్ఖశబ్దశ్చ=శంఖముల ధ్వని, మేదినీమ్=భూమిని, పూరయన్నివ=నింపుచున్నది వలె, శుశ్రువే=వినబడెను.

తా. సేనాపతియైన ప్రహస్తుడు బయలుదేరగావే మేఘధ్వని వంటి భేరీల ధ్వని, వాద్యముల ధ్వని, శంఖముల ధ్వని, భూమిని నింపివేయుచున్నట్లు వినబడెను. 29

మూ. వినదన్తః స్వరాన్ ఘోరాన్ రాక్షసా జగ్మురగ్రతః, 30
భీమరూపా మహాకాయాః ప్రహస్తస్య పురఃసరాః.

ప్ర. అ. భీమరూపాః=భయంకరములైన రూపములు గలవారు, మహాకాయాః =పెద్ద దేహములు గలవారు అయిన, రాక్షసాః=రాక్షసులు, ఘోరాన్=భయంకరరములైన, స్వరాన్=స్వరములను, వినదన్తః=ధ్వనిచేయుచు, ప్రహస్తస్య=ప్రహస్తునికి, పురఃసరాః=ముందు నడచు యోధులుగా, అగ్రతః=ఎదుట, జగ్ముః=వెళ్ళిరి.

తా. భయంకరములైన రూపములు, పెద్ద శరీరములు గల రాక్షసులు ఘోరములైన శబ్దములు చేయుచు ప్రహస్తుని ముందు వెళ్ళిరి. 30

మూ. నరాన్తకః కుమ్భహనుర్మహానాదః సమున్నతః, 31
ప్రహస్తసచివా హ్యేతే నిర్యయుః పరివార్య తమ్.

ప్ర. అ. నరాన్తకః=నరాంతకుడు, కుమ్భహనుః=కుంభహనువు, మహానాదః=మహానాదుడు, సమున్నతః=సమున్నతుడు, ప్రహస్తసచివాః=ప్రహస్తుని మంత్రులైన (సహాయులైన) ఏతే=వీరు, తమ్=ఆతనిని, పరివార్య=చుట్టి, నిర్యయుః=బయలుదేరిరి.

తా. నరాంతకుడు, కుంభహనువు, మహానాదుడు, సమున్నతుడు అను ప్రహస్తుని సచివులైన రాక్షసులు ఆతని నలువైపులా నడచుచు వెళ్ళిరి. 31

మూ. వ్యూఢేనేవ సుఘోరేణ పూర్వద్వారాత్స నిర్యయౌ, 32
గజయూథనికాశేన బలేన మహతా వృతః.

వలె, సుఘోరేణ=చాల భయంకరమైన గజయూథనికాశేన=ఏనుగుల గుంపుతో సమానమైన, మహతా=గొప్పదైన, బలేన=సేనతో, వృతః=కూడినవాడై, పూర్వ ద్వారాత్=తూర్పు ద్వారమునుండి, నిర్యయౌ=బయల్వెడలెను.

తా. వ్యూహముగా ఏర్పరుపబడినది వలె చాల భయంకరమైన, ఏనుగుల గుంపువలె ఉన్న గొప్ప సేనతో కూడినవాడై అతడు తూర్పుద్వారమునుండి బయలుదేరెను. 32

మూ. సాగరప్రతిమౌఘేన వృతస్తేన బలేన సః, 33
ప్రహస్తో నిర్యయౌ క్రుద్ధః కాలాన్తకయమోపమః.

ప్ర. అ. కాలాన్తకయమోపమః=ప్రళయకాలమునందు వినాశకారియైన యమునితో సమానుడైన, క్రుద్ధః=కోపించిన, సః ప్రహస్తః=ఆ ప్రహస్తుడు, సాగరప్రతిమౌఘేన=సాగరముతో సమానమైన రాక్షససముదాయము గల, తేన=ఆ, బలేన=సేనతో, వృతః=కూడినవాడై, నిర్యయౌ=బయల్వెడలెను.

తా. ప్రళయకాలమునందు ప్రాణులను నశింపచేయు యమునితో సమానుడైన, కోపించిన ఆ ప్రహస్తుడు సముద్రముతో సమానమైన సమూహము గల ఆ సైన్యముతో కూడినవాడై బయల్వెడలెను. 33

మూ. తస్య నిర్యాణఘోషేణ రాక్షసానాం చ నర్దతామ్, 34
లఙ్కాయాం సర్వభూతాని వినేదుర్వికృతైః స్వరైః.

ప్ర. అ. తస్య=అతనియొక్క, నిర్యాణఘోషేణ=బయలుదేరినపుడు చేయబడిన వాద్యాదుల ధ్వనిచేతను, నర్దతామ్=ధ్వనిచేయుచున్న, రాక్షసానాం చ=రాక్షసుల ధ్వనిచేతను, లఙ్కాయామ్=లంకయందు, సర్వభూతాని=అన్ని భూతములు, వికృతైః=వికృతములైన, స్వరైః=స్వరములతో, వినేదుః=ధ్వనిచేసినవి.

తా. అతడు ప్రయాణమైనప్పుడు వెడలిన వాద్యాదుల ధ్వనిచేతను, గర్జించుచున్న రాక్షసుల ధ్వని చేతను లంకలోని ప్రాణు లన్నీ వికృతస్వరములలో అరచినవి. 34

మూ. వ్యభ్రమాకాశమావిశ్య మాంసశోణితభోజనాః, 35
మణ్డలాన్యపసవ్యాని ఖగాశ్చక్రూ రథం ప్రతి.

ప్ర. అ. మాంసశోణితభోజనాః=మాంసరక్తములు భోజనముగా గల, ఖగాః=పక్షులు, వ్యభ్రమ్=మేఘములు లేని, ఆకాశమ్=ఆకాశమును, ఆవిశ్య=ప్రవేశించి, రథం ప్రతి= రథమును గూర్చి, అపసవ్యాని=అపసవ్యములైన, మణ్డలాని=మండలాకారమున తిరుగుటను, చక్రుః=చేసినవి.

ప్రవేశించి, రథము వైపు అపసవ్యముగా పైన తిరిగెను. 35

మూ. వమన్త్యః పావకజ్వాలాః శివా ఘోరా వవాశిరే, 36
అన్తరిక్షాత్పపాతోల్కా వాయుశ్చ పరుషం వవౌ.

ప్ర. అ. ఘోరాః=భయంకరములైన, శివాః=ఆడనక్కలు, పావకజ్వాలాః=అగ్నిజ్వాలలను, వమన్త్యః=కక్కుచున్నవై, వవాశిరే=కూసినవి. అన్తరిక్షాత్=ఆకాశమునుండి, ఉల్కా=ఉల్క, పపాత=పడెను. వాయుశ్చ=వాయువు కూడ, పరుషమ్=పరుషముగా, వవౌ=వీచెను.

తా. భయంకరములైన ఆడనక్కలు అగ్నిజ్వాలలను కక్కుచు కూసినవి. అంతరిక్షమునుండి ఉల్క పడెను. వాయువు పరుషముగా వీచెను.

మూ. అన్యోన్యమభిసంరబ్ధా గ్రహాశ్చ న చకాశిరే, 37
మేఘాశ్చ ఖరనిర్ఘోషా రథస్యోపరి రక్షసః,
వవర్షూ రుధిరం చాస్య సిషిచుశ్చ పురఃసరాన్. 38

ప్ర. అ. గ్రహాశ్చ=గ్రహములు, అన్యోన్యమ్=పరస్పరము, అభిసంరబ్ధాః=యుద్ధము చేయుచున్నవై, న చకాశిరే=ప్రకాశించలేదు. రక్షసః=రాక్షసునియొక్క, రథస్య= రథముయొక్క, ఉపరి=పైన, మేఘాశ్చ=మేఘములు, ఖరనిర్ఘోషాః=పరుషమైన ధ్వని గలవై, రుధిరమ్=రక్తమును, వవర్షుః=వర్షించినవి. పురః సరాన్=ముందునడచువారిని, సిషిచుశ్చ=తడిపివేసినవి.

తా. గ్రహములు పరస్పరము యుద్ధము చేసి ప్రకాశవిహీనము లయ్యెను. ప్రహస్తుని రథముపైన మేఘములు పరుషమైన ధ్వనులు చేయుచు ఆ రాక్షసుని రథముమీద రక్తమును వర్షించినవి. ముందు నడచుచున్నవాళ్లను తడిపివేసినవి.

కేతోర్మూర్ధని గృధ్రస్తు విలీనో దక్షిణాముఖః,
నదన్నుభయతః పార్శ్వం సమగ్రామహరత్ప్రభామ్. 39

ప్ర. అ. దక్షిణాముఖః=దక్షిణాభిముఖమై, కేతోః=ధ్వజముయొక్క, మూర్ధని= అగ్రభాగమునందు, విలీనః=కూర్చున్న, గృధ్రః=గ్రద్ద, ఉభయతః పార్శ్వమ్=రెండు వైపులా, నదన్=కూయుచు, సమగ్రామ్=సంపూర్ణమైన, శ్రియమ్=శోభను, అహరత్=హరించెను.

తా. గ్రద్ద ధ్వజశిఖరముమీద దక్షిణాభిముఖముగా కూర్చొని, దాని రెండు ప్రక్కలకు తిరిగి కూయుచు, శోభ నంతను పోగొట్టెను. 39

పారథేర్బహుశశ్చాత్ర సంగ్రామమవగాహతః,
ప్రతోదో న్యపతద్ధస్తాత్సూతస్య హయసాదినః. 40

ప్ర. అ. సంగ్రామమ్=యుద్ధమును, అవగాహతః=ప్రవేశించుచున్న, సూతస్య=సూతవంశమునందు పుట్టిన, హయసాదినః=గుఱ్ఱములను తోలుచున్న, సారథేః=సారథియొక్క, హస్తాత్=హస్తమునుండి, ప్రతోదః=కొరడా, అత్ర=ఈ, సమయమునందు, బహుశః=అనేకపర్యాయములు, న్యపతత్=పడెను.

తా. సూతవంశములో పుట్టిన గుఱ్ఱములను తోలే సారథి యుద్ధరంగములో ప్రవేశించుచుండగా ఆతని చేతిలో నుండి జారి కొరడా అనేకపర్యాయములు క్రిందపడెను. 40

నిర్యాణశ్రీశ్చ యా చ స్యాద్భాస్వరా చ సుదుర్లభా,
సా ననాశ ముహూర్తేన సమే చ స్ఖలితా హయాః. 41

ప్ర. అ. భాస్వరా=ప్రకాశించునది, సుదుర్లభా=మిక్కిలి దుర్లభము అయిన, యా= ఏ, నిర్యాణశ్రీః=బయలుదేరునపుడు ఉండే శోభగలదో, సా=అది, ముహూర్తేన= క్షణకాలములో, ననాశ=నశించెను. హయాశ్చ=గుఱ్ఱములు, సమే=సమప్రదేశములో, స్ఖలితాః=తొట్రుపడినవి.

తా. ప్రయాణసమయములో ప్రకాశించే, చాల దుర్లభమైన ఏ శోభ ఉండునో అది ముహూర్తకాలములో నశించినది. సమప్రదేశములో గుఱ్ఱములు తొట్రుపడినవి. 41

మూ. ప్రహస్తం తం హి నిర్యాన్తం ప్రఖ్యాతగుణపౌరుషమ్,
యుధి నానాప్రహరణా కపిసేనాభ్యవర్తత. 42

ప్ర. అ. ప్రఖ్యాతగుణపౌరుషమ్=ప్రసిద్ధమైన గుణములు పౌరుషము గల, నిర్యాన్తమ్= బయలుదేరి వచ్చుచున్న, తం ప్రహస్తమ్=ఆ ప్రహస్తుణ్ణి గూర్చి, నానాప్రహరణా = అనేకవిధములైన ఆయుధములు గల, కపిసేనా=వానరసేన, యుధి=యుద్ధమునందు, అభ్యవర్తత=ఎదురుగా వెళ్లెను.

తా. గుణములచేత, పౌరుషముచేత ప్రసిద్ధుడైన ఆ ప్రహస్తుడు బయలుదేరి వచ్చుచుండగా, వానరసేన అనేకవిధములైన ఆయుధములతో యుద్ధరంగములో ఎదుర్కొనెను. 42

మూ. అథ ఘోషః సుతుములో హరీణాం సమజాయత,
వృక్షానారుజతాం చైవ గుర్వీర్వై గృహ్ణతాం శిలాః. 43

ప్ర. అ. అథ=అటుపిమ్మట, వృక్షాన్=వృక్షములను, ఆరుజతాం చైవ= పీడించుచున్నవారు, గుర్వీః=పెద్ద, శిలాః=శిలలను, గృహ్ణతామ్=గ్రహించుచున్న వారు అయిన, హరీణామ్=వానరులయొక్క, సుతుములః=చాల వ్యాకులమైన,

తా. అప్పుడు వానరులు వృక్షములను పీకుచుండగా, పెద్ద శిలలను ఎత్తుచుండగా చాల వ్యాకులమైన ధ్వని ఏర్పడెను. 43

మూ. నదతాం రాక్షసానాం చ వానరాణాం చ గర్జతామ్,
ఉభే ప్రముదితే సైన్యే రక్షోగణవనౌకసామ్, 44
వేగితానాం సమర్థానామన్యోన్యవధకాంక్షిణామ్,
పరస్పరం చాహ్వయతాం నినాదః శ్రూయతే మహాన్. 45

ప్ర. అ. నదతామ్=గర్జించుచున్న, రాక్షసానాం చ=రాక్షసులయొక్క, గర్జతామ్=గర్జించుచున్న, వానరాణాం చ=వానరులయొక్క, ఉభే=రెండు, సైన్యే=సైన్యములు, ప్రముదితే=సంతోషించినవి. వేగితానామ్=వేగవంతులు, సమర్థానామ్=సమర్థులు, అన్యోన్యవధకాంక్షిణామ్=పరస్పరముయొక్క వధను కోరుచున్నవారు, పరస్పరమ్=పరస్పరమును, ఆహ్వయతామ్=యుద్ధానికి పిలచుకొనుచున్నవారు అయిన, రక్షోగణవనౌకసామ్=రాక్షసగణములయొక్క, వానరులయొక్క, మహాన్=గొప్ప, నినాదః=ధ్వని, శ్రూయతే=వినబడుచున్నది.

తా. ధ్వనిచేయుచున్న రాక్షసుల సైన్యము, గర్జించుచున్న వానరుల సైన్యము - రెండు సైన్యములు ఉత్సాహముతో ఉండెను. వేగవంతులు, సమర్థులు, ఒకరి నొకరు చంపవలె నని కోరుచున్న ఒకరి నొకరు పిలచుకొనుచున్న, రాక్షసవానరులు చేయు గొప్ప ధ్వని వినవచ్చెను. 44, 45

మూ. తతః ప్రహస్తః కపిరాజవాహినీ
మభిప్రతస్థే విజయాయ దుర్మతిః,
వివృద్ధవేగశ్చ వివేశ తాం చమూం
యథా ముమూర్షుః శలభో విభావసుమ్. 46

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే షట్పఞ్చాశః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, దుర్మతిః=దుర్బుద్ధియైన, ప్రహస్తః=ప్రహస్తుడు, కపిరాజవాహినీమ్=సుగ్రీవుని సైన్యమును గూర్చి, విజయాయ=విజయముకొరకు, ప్రతస్థే=ప్రయాణమాయెను. వివృద్ధవేగః చ=వృద్ధి పొందిన వేగము గలవాడై, ముమూర్షుః=మరణింప (నున్న) నిచ్ఛగల వాడై, శలభః=మిడత, విభావసుం యథా=అగ్నివలె, తాం చమూమ్=ఆ సైన్యమును, వివేశ=ప్రవేశించెను.

తా. పిమ్మట ఆ దుర్మతియైన ప్రహస్తుడు విజయముకొరకై సుగ్రీవుని సేనవైపు బయలుదేరి వెళ్లి, మరణింపనున్న వాడై, మిడత అగ్నిలో ప్రవేశించినట్లు ఆ సైన్యములో అధికమైన వేగముతో ప్రవేశించెను. 46

"బాలనందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు

అథ అష్టపఞ్చాశః సర్గః

[నీలుడు ప్రహస్తుని చంపుట.]

మూ. తతః ప్రహస్తం నిర్యాన్తం దృష్ట్వా రణకృతోద్యమమ్,
ఉవాచ సస్మితం రామో విభీషణమరిందమః. 1

ప్ర. అ. తతః=అటు పిమ్మట, అరిందమః=శత్రుసంహారకుడైన, రామః=రాముడు, నిర్యాన్తమ్=బయలువెడలుచున్న, రణకృతోద్యమమ్=యుద్ధము కొరకు చేయబడిన ఉద్యమము గల, ప్రహస్తమ్=ప్రహస్తుని, దృష్ట్వా=చూచి, విభీషణమ్=విభీషణుని గూర్చి, సస్మితమ్=చిరునవ్వుతో కూడినట్లుగా, ఉవాచ=పలికెను.

తా. అప్పుడు శత్రుసంహారకుడైన రాముడు యుద్ధమునకై వెడలివచ్చుచున్న ఆ ప్రహస్తుణ్ణి చూచి చిరునవ్వు నవ్వుచు, విభీషణునితో ఇట్లనెను.

మూ. క ఏష సుమహాకాయో బలేన మహతా వృతః,
ఆగచ్ఛతి మహావేగః కింరూపబలపౌరుషః, 2
ఆచక్ష్వ మే మహాబాహో వీర్యవన్తం నిశాచరమ్.

ప్ర. అ. సుమహాకాయః=చాల పెద్ద దేహము గలవాడు, మహతా=గొప్పదైన, బలేన=సైన్యముతో, వృతః=కూడినవాడు, మహావేగః=గొప్ప వేగము గలవాడు అయిన, ఏషః=ఇతడు, ఆగచ్ఛతి=వచ్చుచున్నాడు, కః=ఎవడు ? కింరూపబలపౌరుషః=ఎట్టి బలపౌరుషములు కలవాడు ? మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! వీర్యవన్తమ్= పరాక్రమవంతుడైన, నిశాచరమ్=ఈ రాక్షసుణ్ణి గూర్చి, మే=నాకు, ఆచక్ష్వ=చెప్పుము.

తా. పెద్ద దేహము గల ఇతడెవడో పెద్ద సైన్యముతో మహావేగముగా వచ్చుచున్నాడు. ఇతడు ఎవడు ? వీని బలపౌరుషములు ఎట్టివి ? ఓ ! మహాబాహువైన విభీషణా ! పరాక్రమవంతుడైన ఈ రాక్షసుని గూర్చి నాకు చెప్పుము. 2

మూ రాఘవస్య వచః శ్రుత్వా ప్రత్యువాచ విభీషణః, 3
ఏష సేనాపతిస్తస్య ప్రహస్తో నామ రాక్షసః,
లఙ్కాయాం రాక్షసేన్ద్రస్య త్రిభాగబలసంవృతః, 4
వీర్యవానస్త్రవిచ్ఛూరః సుప్రఖ్యాతపరాక్రమః.

ప్ర. అ. రాఘవస్య=రామునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని,

విభీషణః=విభీషణుడు, ప్రత్యువాచ=తిరిగిపలికెను. ఏషః=ఇతడు, లఙ్కా యామ్=లంకయందు, త్రిభాగబలసంవృతః=మూడువంతుల సైన్యముతో కూడి నవాడు, వీర్యవాన్=పరాక్రమవంతుడు, అస్త్రవిత్=అస్త్రములు తెలిసినవాడు, శూరః=శూరుడు, సుప్రఖ్యాతపరాక్రమః=బాగా ప్రసిద్ధమైన పరాక్రమము గలవాడు. తస్య రాక్షసేన్ద్రస్య=ఆ రావణునియొక్క, సేనాపతిః=సేనాపతి అయిన, ప్రహస్తో నామ=ప్రహస్తు డను, రాక్షసః= రాక్షసుడు.

తా. రాముని మాటలు విని విభీషణుడు పలికెను. ఇతడు ఆ రావణుని సేనాపతియైన ప్రహస్తు డను రాక్షసుడు. లంకలోని మూడు వంతుల సైన్యమునకు నాయకుడు. పరాక్రమవంతుడు, శూరుడు, అస్త్రములు తెలిసినవాడు, బాగా ప్రసిద్ధమైన పరాక్రమము గలవాడు. 3, 4

మూ. తతః ప్రహస్తం నిర్యాన్తం భీమం భీమపరాక్రమమ్, 5
గర్జన్తం సుమహాకాయం రాక్షసైరభిసంవృతమ్,
దదర్శ మహతీ సేనా వానరాణాం బలీయసామ్,
అభిసంజాతరోషాణాం ప్రహస్తమభిగర్జతామ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, బలీయసామ్=బలవంతులు, అభిసం జాతరోషాణామ్=పుట్టిన రోషము గలవారు, ప్రహస్తమ్=ప్రహస్తుని గూర్చి, అభిగర్జతామ్=గర్జించుచున్నవారు అయిన, వానరాణామ్=వానరులయొక్క, మహతీ=గొప్పదైన, సేనా=సేన, నిర్యాన్తమ్=బయలుదేరుచున్న, భీమమ్=భయం కరుడు, భీమపరాక్రమమ్=భయంకరమైన పరాక్రమము గలవాడు, రాక్షసైః=రాక్షసు లతో, అభిసంవృతమ్=కూడినవాడు అయిన, ప్రహస్తమ్=ప్రహస్తుని, దదర్శ=చూచెను.

తా. పిమ్మట భయంకరుడు, భయంకరమైన పరాక్రమము, పెద్ద దేహముగల, గర్జించుచు రాక్షససేనతో కూడి బయలుదేరి వచ్చుచున్న ఆ ప్రహస్తుణ్ణి బలవంతులైన వానరుల ఆ గొప్ప సేన చూచి చాల కోపముతో ఆతనిని ఎదిరించుచు గర్జించెను. 6

మూ. ఖడ్గశ క్త్యృష్టిబాణాశ్చ శూలాని ముసలాని చ, 7
గదాశ్చ పరిఘాః ప్రాసా వివిధాశ్చ పరశ్వధాః,
ధనూంషి చ విచిత్రాణి రాక్షసానాం జయైషిణామ్, 8
ప్రగృహీతాన్యరాజన్త వానరానభిధావతామ్.

ప్ర. అ. జయైషిణామ్=జయమును కోరుచున్నవాళ్ళు, వాన రాన్=వానరులను గూర్చి, అభిధావతామ్=ఎదురుగా పరుగెత్తుచున్నవాళ్ళు

ష్టిబాణాశ్చ=ఖడ్గములు, శక్తులు, ఋష్టులు, బాణములు, శూలాని=శూలములు, ముసలాని చ=ముసలములు, గదాశ్చ=గదలు, పరిఘాః= పరిఘలు, ప్రాసాః=ప్రాసలు, వివిధాః=అనేకవిధములైన, పరశ్వధాశ్చ=పరశ్వధములు, ప్రగృహీతాని=గ్రహించబడినవై, అరాజన్త=ప్రకాశించినవి.

తా. జయమును కోరుచు వానరుల వైపు పరుగెత్తి వెళ్ళుచున్న రాక్షసులు ధరించిన ఖడ్గములు, శక్తులు, ఋష్టులు, బాణములు, శూలములు, ముసలములు, గదలు, పరిఘలు, ప్రాసలు, అనేక విధములైన పరశ్వధములు ప్రకాశించుచుండెను. 7, 8

మూ. జగృహుః పాదపాంశ్చాపి పుష్పితాంస్తు గిరీంస్తథా, 9
శిలాశ్చ విపులా దీర్ఘా యోద్ధుకామాః ప్లవంగమాః.

ప్ర. అ. యోద్ధుకామాః=యుద్ధముచేయుటకు కోరిక గల, ప్లవంగమాః=వానరులు, పుష్పితాన్=పుష్పించిన, పాదపాంశ్చాపి=వృక్షములను, తథా=మరియు, గిరీన్= పర్వతములను, విపులాః=పెద్దవైన, దీర్ఘాః=పొడవైన, శిలాః చ=శిలలను, జగృహుః=గ్రహించిరి.

తా. యుద్ధమునకు సన్నద్ధులైన వానరులు పుష్పించిన వృక్షములను, పర్వతములను, పొడుగైన పెద్ద శిలలను గ్రహించిరి. 9

మూ. తేషామన్యోన్యమాసాద్య సంగ్రామః సుమహానభూత్, 10
బహూనామశ్మవృష్టిం చ శరవర్షం చ వర్షతామ్.

ప్ర. అ. అన్యోన్యమ్=పరస్పరము, ఆసాద్య=సమీపించి, అశ్మవృష్టిమ్=శిలావర్షమును, శరవర్షం చ=బాణముల వర్షమును, వర్షతామ్=వర్షించుచున్న, బహూనామ్=అనేకులైన, తేషామ్=వాళ్ళకు, సుమహాన్=చాల గొప్పదైన, సంగ్రామః=యుద్ధము, అభూత్=జరిగెను.

తా. ఒకరినొకరు సమీపించి శిలావర్షమును, బాణవర్షమును కురిపించుచున్న అనేకులైన ఆ వానరరాక్షసుల మధ్య గొప్ప యుద్ధము జరిగెను. 10

మూ. బహవో రాక్షసా యుద్ధే బహూన్వానరపుంగవాన్, 11
వానరా రాక్షసాంశ్చాపి నిజఘ్నుర్బహవో బహూన్.

ప్ర. అ. యుద్ధే=యుద్ధమునందు, బహవః=అనేకులైన, రాక్షసాః=రాక్షసులు, బహూన్=అనేకులైన, వానరపుంగవాన్=వానరశ్రేష్ఠులను, బహవః=అనేకులైన, వానరాః=వానరులు, బహూన్=అనేకులైన, రాక్షసాంశ్చాపి=రాక్షసులను,

తా. ఆ యుద్ధమునందు చాలమంది రాక్షసులు చాలమంది వానరులను, చాలమంది వానరులు చాలమంది రాక్షసులను చంపివేసిరి. 11

మూ. శూలైః ప్రమథితాః కేచిత్కేచిత్తు పరమాయుధైః, 12
పరిఘైరాహతాః కేచిత్కేచిచ్ఛిన్నాః పరశ్వధైః.

ప్ర. అ. కేచిత్=కొందరు వానరులు, శూలైః=శూలములచేత, ప్రమథితాః=మథింపబడిరి. కేచిత్తు=మరికొందరు, పరమాయుధైః=గొప్ప ఆయుధముల చేత (చంపబడిరి.) కేచిత్=కొందరు, పరిఘైః=పరిఘులచేత, ఆహతాః=కొట్టబడిరి. కేచిత్=కొందరు, పరశ్వధైః=గొడ్డళ్ళచేత, ఛిన్నాః=తెగగొట్టబడిరి.

తా. కొందరు వానరులు శూలములచేత పొడవబడిరి. కొందరు గొప్ప ఇతర ఆయుధములచేతను, మరికొందరు పరిఘులచేతను కొట్టబడిరి. కొందరు గొడ్డళ్ళతో నరకబడిరి. 12

మూ. నిరుచ్ఛ్వాసాః పునః కేచిత్పతితా జగతీతలే, 13
విభిన్నహృదయాః కేచిదిషుసంధానసాదితాః.

ప్ర. అ. కేచిత్ పునః=కొందరు, నిరుచ్ఛ్వాసాః=శ్వాసలేనివారై, జగతీతలే=నేలమీద, పతితాః=పడిరి. కేచిత్=కొందరు, ఇషుసంధానసాదితాః=బాణములను సంధించుటచేత పీడింపబడినవారై, విభిన్నహృదయాః=భేదింపబడిన హృదయములు గలవారు అయిరి.

తా. కొందరు ప్రాణములు పోయి నేలమీద పడిపోయిరి. మరికొందరు బాణములను సంధించి ప్రయోగించుటచేత పీడింపబడి, హృదయములు బ్రద్దలై పడిపోయిరి. 13

మూ. కేచిద్ద్విధాకృతాః ఖడ్గైః స్ఫురన్తః పతితా భువి, 14
వానరా రాక్షసైః శూరైః పార్శ్వతశ్చ విదారితాః.

ప్ర. అ. కేచిత్=కొందరు, వానరాః=వానరులు, శూరైః=శూరులైన, రాక్షసైః= రాక్షసులచేత, ఖడ్గైః=ఖడ్గములచేత, ద్విధా=రెండు ముక్కలుగా, కృతాః=చేయబడినవారై, పార్శ్వతః=ప్రక్కలయందు, విదారితాః=చీల్చబడినవారై, స్ఫురన్తః=కొట్టుకొనుచు (కదలుచు), భువి=నేలమీద, పతితాః=పడిరి.

తా. శూరులైన రాక్షసులు ఖడ్గములతో రెండు ముక్కలుగా చేయగా, ప్రక్కలయందు చీల్చివేయగా, కొందరు వానరులు కొట్టుకొనుచు, నేలమీద పడిపోయిరి. 14

మూ. వానరైశ్చాపి సంక్రుద్ధై రాక్షసౌఘాః సమన్తతః, 15
పాదపైర్గిరిశృఙ్గైశ్చ సంపిష్టా వసుధాతలే.

ప్ర. అ. రాక్షసౌఘాః చాపి=రాక్షసుల సముదాయములు కూడ, సంక్రుద్ధైః=కోపించిన, వానరైః=వానరులచేత, సమన్తతః=అంతటను, పాదపైః=వృక్షములచేతను, గిరిశృఙ్గైశ్చ=పర్వతశిఖరములచేతను, వసుధాతలే=నేల మీద, సంపిష్టాః=నలగగొట్టబడిరి.

తా. కోపించిన వానరులు వృక్షములతోను, పర్వతశిఖరములతోను అన్ని ప్రదేశములందు రాక్షసులను నేలమీద నలగగొట్టిరి. 15

మూ. వజ్రస్పర్శతలైర్హస్తైర్ముష్టిభిశ్చ హతా భృశమ్, 16
వమన్ శోణితమాస్యేభ్యో విదీర్ణవదనేక్షణాః.

ప్ర. అ. వజ్రస్పర్శతలైః=వజ్రమువంటి స్పర్శ గల అరచేతులు గల, హస్తైః=హస్తములచేతను, ముష్టిభిః=పిడికిళ్ళ చేతను, హతాః=కొట్టబడినవారై, విదీర్ణవదనేక్షణాః=చీల్చబడిన ముఖములు, నేత్రములు గలవారై, ఆస్యేభ్యః=నోళ్లనుండి, భృశమ్= మిక్కిలి, శోణితమ్=రక్తమును, వమన్=కక్కిరి.

తా. వజ్రాయుధస్పర్శవంటి స్పర్శ గల అరచేతులతోను, పిడికిళ్లతోను కొట్టబడినవారై రాక్షసులు ముఖములు, నేత్రములు చీలిపోగా, నోళ్లనుండి అధికముగా రక్తమును కక్కిరి. 16

మూ. ఆర్తస్వనం చ స్వనతాం సింహనాదం చ నర్దతామ్, 17
బభూవ తుములః శబ్దో హరీణాం రక్షసామపి.

ప్ర. అ. ఆర్తస్వనమ్=దీనధ్వని కలుగునట్లుగా, స్వనతామ్=ధ్వనిచేయుచు న్నవారు, సింహనాదమ్=సింహనాదమును, నర్దతామ్=నర్దించుచున్నవారు అయిన, హరీణామ్=వానరులయొక్క, రక్షసామపి=రాక్షసులయొక్క, తుములః=వ్యాకుల మైన, శబ్దః=ధ్వని, బభూవ=ఆయెను.

తా. కొందరు వానరులు కొందరు రాక్షసులు దీనముగా అరచుచుండగా, కొందరు సింహనాదములు చేయుచుండగా వ్యాకులమైన ధ్వని కలిగెను. 17

మూ. వానరా రాక్షసాః క్రుద్ధా వీరమార్గమనువ్రతాః, 18
వివృత్తనయనాః క్రూరాశ్చక్రుః కర్మాణ్యభీతవత్.

ప్ర. అ. క్రుద్ధాః=కోపించిన, వీరమార్గమ్=వీరుల మార్గమును, అనువ్రతాః= అనుసరించిన నియమము గల, క్రూరాః=క్రూరులైన, వివృత్తన

అభీతవత్=భయపడక, కర్మాణి= పనులను, చక్రుః=చేసిరి.

తా. వీరమార్గమును పొందుటకై నిశ్చయించుకొనిన, క్రూరులైన వానరులు, రాక్షసులు కూడ, నేత్రములు త్రిప్పుచు నిర్భయముగా యుద్ధము చేసిరి. 18

మూ. నరాన్తకః కుమ్భహనుర్మహానాదః సమున్నతః, 19
ఏతే ప్రహస్తసచివాః సర్వే జఘ్నుర్వనౌకసః.

ప్ర. అ. నరాన్తకః=నరాంతకుడు, కుమ్భహనుః=కుంభహనువు, మహానాదః= మహానాదుడు, సమున్నతః=సమున్నతుడు అను, ప్రహస్తసచివాః=ప్రహస్తుని మంత్రులైన, ఏతే సర్వే=వీరందరూ, వనౌకసః=వానరులను, జఘ్నుః=చంపిరి.

తా. ప్రహస్తుని మంత్రులైన నరాంతకుడు, కుంభహనువు, మహానాదుడు, సమున్నతుడు, వీరందరూ వానరులను చంపివేసిరి. 19

మూ. తేషాం నిపతతాం శీఘ్రం నిఘ్నతాం చాపి వానరాన్, 20
ద్వివిదో గిరిశృఙ్గేణ జఘానైకం నరాన్తకమ్.

ప్ర. అ. శీఘ్రమ్=శీఘ్రముగా, నిపతతామ్=వచ్చుచున్న, వానరాన్=వానరులను, నిఘ్నతాం చాపి=చంపుచున్న, తేషామ్=వారిలో, ఏకమ్=ఒకడైన, నరాన్తకమ్= నరాంతకుణ్ణి, ద్వివిదః=ద్వివిదుడు, గిరిశృఙ్గేణ=పర్వతశిఖరముచేత, జఘాన=చంపెను.

తా. శీఘ్రముగా వచ్చి వానరులను చంపుచున్న వాళ్లలో ఒకడైన నరాంతకుణ్ణి ద్వివిదుడు పర్వతశిఖరముతో చంపివేసెను. 20

మూ. దుర్ముఖః పునరుత్థాయ కపిః సువిపులద్రుమమ్, 21
రాక్షసం క్షిప్రహస్తం తు సమున్నతమపోథయత్.

ప్ర. అ. కపిః=వానరుడైన, దుర్ముఖః పునః=దుర్ముఖుడైతే, సువిపులద్రుమమ్= చాల పెద్దదైన వృక్షమును, ఉత్థాయ=పెకలించి, క్షిప్రహస్తమ్=శీఘ్రమైన హస్తము గల, రాక్షసమ్=రాక్షసుడైన, సమున్నతమ్=సమున్నతుని, అపోథయత్=నలగగొట్టెను.

తా. దుర్ముఖుడు చాల పెద్దదైన వృక్షమును పెకలించి, హస్తలాఘవము గల సమున్నతు డను రాక్షసుని చంపివేసెను. 21

మూ. జామ్బవాంస్తు సుసంక్రుద్ధః ప్రగృహ్య మహతీం శిలామ్, 22

ప్ర. అ. తేజస్వీ=తేజఃశాలియైన, జామ్బవాంస్తు=జాంబవంతుడు, సుసంక్రుద్ధః= చాల కోపించినవాడై, మహతీమ్=గొప్పదైన, శిలామ్=శిలను, ప్రగృహ్య=గ్రహించి, మహానాదస్య=మహానాదునియొక్క, వక్షసి=వక్షఃస్థలమునందు, పాతయామాస=పడవేసెను.

తా. మహాతేజఃశాలియైన జాంబవంతుడు చాల కోపించి, పెద్దశిలను గ్రహించి మహానాదుని వక్షఃస్థలముమీద పడవేసెను. 22

మూ. అథ కుమ్భహనుస్తత్ర తారేణాసాద్య వీర్యవాన్, 23
వృక్షేణ మహతా సద్యః ప్రాణాన్సంత్యాజయద్రణే.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, తత్ర=అక్కడ, వీర్యవాన్= పరాక్రమవంతుడైన, కుమ్భహనుః=కుంభహనువు, తారేణ=తారునిచేత, రణే= యుద్ధమునందు, ఆసాద్య=సమీపించి, మహతా=గొప్ప, వృక్షేణ= వృక్షముచేత, సద్యః=వెంటనే, ప్రాణాన్=ప్రాణములను, సంత్యాజయత్= విడిపింపచేయుబడెను.

తా. పిమ్మట వీర్యవంతుడైన తారుడు యుద్ధమునందు కుంభహనువును సమీపించి పెద్ద వృక్షముచేత ఆతడు ప్రాణములు విడచునట్లు చేసెను. 23

మూ. అమృష్యమాణస్తత్కర్మ ప్రహస్తో రథమాశ్రితః, 24
చకార కదనం ఘోరం ధనుష్పాణిర్వనౌకసామ్.

ప్ర. అ. ప్రహస్తః=ప్రహస్తుడు, తత్=ఆ, కర్మ=పనిని, అమృష్యమాణః=సహించనివాడై, రథమ్=రథమును, ఆశ్రితః= ఆశ్రయించినవాడై, ధనుష్పాణిః=ధనస్సు హస్తమునందు కలవాడై, వనౌకసామ్= వానరులయొక్క, ఘోరమ్=భయంకరమైన, కదనమ్=నాశమును, చకార= చేసెను.

తా. ప్రహస్తుడు ఆ కార్యమును సహించక రథము నెక్కి, ధనస్సు ధరించి భయంకరముగా వానరుల సంహారమును చేసెను. 24

మూ. ఆవర్త ఇవ సంజజ్ఞే సేనయోరుభయోస్తదా, 25
క్షుభితస్యాప్రమేయస్య సాగరస్యేవ నిఃస్వనః.

ప్ర. అ. తదా=అప్పుడు, ఆవర్తే=ప్రళయకాలమునందు, క్షుభితస్య=క్షోభింపచేయబడిన, అప్రమేయస్య=ఇంత అని తెలియ శక్యము కాని (ఊహింప శక్యము కాని ప్రమాణము గల), క్షుభితస్య=క్షోభపెట్టబడిన, సాగరస్య ఇవ=సముద్రముయొక్క ధ్వనివలె, ఉభయోః=రెండు, సేనయోః= సేనలయొక్క, నిఃస్వనః=ధ్వని, సంజజ్ఞే=కలిగెను.

తా. అప్పుడు ఆ రెండు సేనల ధ్వని ప్రళయకాలమునందు

మూ. మహతా హి శరౌఘేణ రాక్షసో రణదుర్దమః, 26
అర్దయామాస సంక్రుద్ధో వానరాన్ పరమాహవే.

ప్ర. అ. పరమాహవే=గొప్ప యుద్ధమునందు, రణదుర్దమః= యుద్ధము నందు అణచుటకు శక్యము కాని, రాక్షసః=ప్రహస్తుడు, సంక్రుద్ధః=కోపించినవాడై, మహతా=గొప్పదైన, శరౌఘేణ=బాణముల సముదాయముచేత, వానరాన్=వానరులను, అర్దయామాస=పీడించెను.

తా. యుద్ధమునందు ఓడింప శక్యము కాని ఆ ప్రహస్తుడు ఆ మహాయుద్ధమునందు, చాల కోపించి, గొప్ప బాణసముదాయముచేత వానరులను పీడించెను. 26

మూ. వానరాణాం శరీరైస్తు రాక్షసానాం చ మేదినీ, 27
బభూవాతిచితా ఘోరైః పర్వతైరివ సంవృతా.

ప్ర. అ. వానరాణామ్=వానరులయొక్క, రాక్షసానాం చ=రాక్షసులయొక్క, ఘోరైః=భయంకరమైన, శరీరైః=శరీరములచేత, అతిచితా=మిక్కిలి వ్యాప్తమైన, మేదినీ=భూమి, పర్వతైః=పర్వతములచేత, సంవృతా ఇవ=కప్పబడినది వలె, బభూవ=అయెను.

తా. భయంకరములైన వానరశరీరములచేతను, రాక్షసశరీరముల చేతను కప్పబడిన భూమి పర్వతములు పరచినట్లు ఉండెను. 27

మూ. సా మహీ రుధిరౌఘేణ ప్రచ్ఛన్నా సంప్రకాశతే, 28
సంఛన్నా మాధవే మాసి పలాశైరివ పుష్పితైః.

ప్ర. అ. రుధిరౌఘేణ=రక్తప్రవాహముచేత, ప్రచ్ఛన్నా=కప్పబడిన, సా మహీ=ఆ భూమి, మాధవే మాసి=వైశాఖమాసమునందు, పుష్పితైః= పుష్పించిన, పలాశైః=పలాశవృక్షములచేత, సంఛన్నా ఇవ=కప్పబడిన భూమి వలె, సంప్రకాశతే=ప్రకాశించుచున్నది.

తా. రక్తప్రవాహముతో నిండిన ఆ భూమి వైశాఖమాసమునందు మోదుగపూవులు పరచిన భూమి వలె ప్రకాశించెను. 28

మూ. హరివీరౌఘవప్రాం తు భగ్నాయుధమహాద్రుమామ్, 29
శోణితౌఘమహాతోయాం యమసాగరగామినీమ్,
యకృత్ప్లీహమహాపఙ్కాం వినికీర్ణాన్త్రశైవలామ్, 30
భిన్నకాయశిరోమీనామఙ్గావయవశాద్వలామ్,

మేదః ఫేనసమాకీర్ణా మావర్తస్వననిఃస్వనామ్,
తాం కాపురుషదుస్తారాం యుద్ధభూమిమయీం నదీమ్, 32
నదీమివ ఘనాపాయే హంససారస సేవితామ్,
రాక్షసాః కపిముఖ్యాస్తే తేరుస్తాం దుస్తరాం నదీమ్. 33
యథా పద్మరజోధ్వస్తాం నలినీం గజయూథపాః.

ప్ర. అ. హతవీరౌఘవప్రామ్=పడగొట్టబడిన వీరసముదాయ మను తీరములు గలది, భగ్నాయుధమహాద్రుమామ్=భగ్నమైన ఆయుధము లను మహా వృక్షములు గలది, శోణితౌఘ మహాతోయామ్=రక్తప్రవాహ మను గొప్ప ఉదకము గలది, యమసాగరగామినీమ్=యము డను సముద్రమును చేరునది, యకృత్ ప్లీహమహాపఙ్కామ్=గుండెకు కుడిప్రక్క ఎడమప్రక్క ఉందు యకృత్తు ప్లీహము అను మాంసము ముద్ద లను గొప్ప బురద గలది, వినికీర్ణాన్త్రశైవలామ్=ఇటు అటు చిమ్మబడి ఉన్న ప్రేగు లను నాచు గలది, భిన్నకాయశిరోమీనామ్=బ్రద్దలుకొట్టబడిన శరీరము లను చేపలు గలది, అఙ్గావయవశాద్వలామ్=శరీరావయవము లను గడ్డి గలది, గృధ్రహంసవరాకీర్ణామ్=గ్రద్ద లను శ్రేష్ఠములైన హంసలచేత వ్యాప్తము, కఙ్కసారస సేవితామ్=తెల్లని దేగ లను సారసపక్షులచేత సేవింపబడినది, మేదః ఫేనసమాకీర్ణామ్=కొవ్వు అను నురుగుతో వ్యాప్తము, ఆవర్తస్వననిస్వనామ్= సుడుల ధ్వని వంటి ధ్వనిగలది, కాపురుషదుస్తారామ్=నీచపురుషులచేత దాట శక్యము కానిది, ఘనాపాయే=శరదృతువునందు, హంససారస సేవితామ్=హంస లచేత సారసపక్షులచేత సేవించబడిన, నదీమివ=నది వలె ఉన్నది అయిన, తామ్=ఆ, యుద్ధభూమిమయీమ్=యుద్ధభూమి అను, నదీమ్=నదిని, తే రాక్షసాః= ఆ రాక్షసులు, పద్మరజోధ్వస్తామ్=పద్మపరాగముచేత నశించిన (మారు రూపము పొందిన), నలినీమ్=పద్మసరస్సును, గజయూథపాః యథా=ఏనుగుల యూథమును పాలించువారు వలె, తేరుః=దాటిరి. దుస్తరామ్=దాట శక్యము కాని, తాం నదీమ్=ఆ నదిని, కపిముఖ్యాః=వానరశ్రేష్ఠులు, తేరుః=దాటిరి.

తా. ఆ యుద్ధరంగ మనే దాట శక్యము కాని నదిని ఆ వానరులు, రాక్షసులు కూడ, గజయూథమును నడిపించువాళ్లు పద్మపరాగముచేత కప్పబడిన పద్మసరస్సును దాటినట్లు దాటిరి. ఆ రణభూమినదికి సంబంధించిన వీరసముదాయ మనే తీరములు తెగిపోయెను. ఆయుధము లనే మహావృక్షములు విరిగిపోయెను. అది రక్తప్రవాహ మనే జలప్రవాహముతో యము డను సముద్రము వైపు ప్రవహించుచుండెను. యకృత్తులు, ప్లీహములు అను బురదతోను, ఇటు నటు చిమ్మివేయబడిన ప్రేగులనే నాచుతోను, తెగిపడిన శరీరము లనే చేపలతోను, శరీరావయవము లను పచ్చిక బీళ్లతోను నిండియుండెను. గ్రద్ద లనే హంసలు,

నిండిన ఆ నది నుండి పదుల చప్పళ్ల వంటి చప్పళ్లు బయలుదేరుచుండెను. శరదృతువు నందు హంసలతోను, సారసపక్షులతోను నిండిన నది వలె ఉన్న ఆ రణభూమిని పిరికివాళ్లెవ్వరూ దాటజాలరు. 29-33.

మూ. తతః సృజన్తం బాణౌఘాన్ ప్రహస్తం స్యన్దనే స్థితమ్, 34
దదర్శ తరసా నీలో విధమన్తం ప్లవఙ్గమాన్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, నీలః=నీలుడు, బాణౌఘాన్= బాణసముదాయములను, సృజన్తమ్=ప్రయోగించుచున్న, స్యన్దనే=రథమునందు, స్థితమ్=ఉన్న, తరసా=వేగముచేత, ప్లవఙ్గమాన్=వానరులను, విధమన్తమ్=నశింపచేయుచున్న, ప్రహస్తమ్=ప్రహస్తుని, దదర్శ= చూచెను.

తా. ప్రహస్తుడు రథమునెక్కి, బాణసముదాయములను ప్రయోగించుచు బలముచేత వానరులను చెండాడుచుండగా వానిని నీలుడు చూచెను. 34

మూ. ఉద్ధూత ఇవ వాయుః ఖే మహదభ్రబలం బలాత్, 35
సమీక్ష్యాభిద్రుతం యుద్ధే ప్రహస్తో వాహినీపతిః,
రథేనాదిత్యవర్ణేన నీలమేవాభిదుద్రువే. 36

ప్ర. అ. ఖే=ఆకాశమునందు, బలాత్=బలమువలన, ఉద్ధూతః= ఎగురుచున్న, వాయుః=వాయువు, మహత్=గొప్పదైన, అభ్రబలమ్= మేఘసముదాయమును వలె, యుద్ధే=యుద్ధమునందు, అభిద్రుతమ్=ఎదురుగా పరుగెత్తి వచ్చుచున్న ఆ నీలుని, సమీక్ష్య=చూచి, ఆదిత్యవర్ణేన=సూర్యుని వంటి వర్ణము గల, రథేన=రథముతో, వాహినీపతిః=సేనానాయకుడైన, ప్రహస్తః= ప్రహస్తుడు, నీలమేవ=ఆ నీలుణ్ణే గూర్చియే, అభిదుద్రువే=ఎదురుగా వెళ్లెను.

తా. ఆకాశమునందు విజృంభించిన వాయువు బలముగా ఉన్న మేఘసముదాయము వైపు వెళ్లినట్లు, యుద్ధమునందు శీఘ్రముగా వచ్చిన నీలుని చూచి సేనానాయకుడైన ప్రహస్తుడు సూర్యునివంటి వర్ణము గల రథముతో ఆతనిమీదికే వెళ్లెను. 35-36

మూ. స ధనుర్ధన్వినాం శ్రేష్ఠో వికృష్య పరమాహవే, 37
నీలాయ వ్యసృజద్బాణాన్ ప్రహస్తో వాహినీపతిః.

ప్ర. అ. ధన్వినామ్=ధనుర్ధరులలో, శ్రేష్ఠః=శ్రేష్ఠుడైన, వాహినీపతిః=సేనానాయకుడైన, సః ప్రహస్తః=ఆ ప్రహస్తుడు, పరమాహవే= గొప్ప యుద్ధమునందు, ధనుః=ధనస్సును, వికృష్య=లాగి, నీలాయ= నీలునకు, బాణాన్=బాణములను వ్యసృజత్=ప్రయోగించెను.

తా. ధనుర్ధరులలో శ్రేష్ఠుడైన సేనాపతియైన ప్రహస్తుదు ఆ మహాయుద్ధమునందు ధనస్సును లాగి నీలునిపై బాణములను ప్రయోగించెను.

మూ. తే ప్రేత్య విశిఖా నీలం వినిర్భిద్య సమాహితాః, 38
మహీం జగ్ముర్మహావేగా రోషితా ఇవ పన్నగాః.

ప్ర. అ. సమాహితాః=ప్రయోగింపబడిన, రోషితాః=కోపించిన, పన్నగాః ఇవ=సర్పములువలె ఉన్న, మహావేగాః=గొప్ప వేగము గల, తే విశిఖాః=ఆ బాణములు, నీలమ్=నీలుణ్ణి, ప్రేత్య=సమీపించి, వినిర్భిద్య=భేదించి, మహీమ్=భూమిని గూర్చి, జగ్ముః=వెళ్లినవి.

తా. కోపించిన సర్పములవలె ఉన్న మహావేగము గల ఆ బాణములు ప్రహస్తుడు ప్రయోగించగా నీలుని చేరి అతని శరీరమును భేదించి నేలమీద పడినవి. 38

మూ. నీలః శరైరభిహతో నిశితైర్జ్వలనోపమైః, 39
స తం పరమదుర్ధర్షమాపతన్తం మహాకపిః,
ప్రహస్తం తాడయామాస వృక్షముత్పాట్య వీర్యవాన్. 40

ప్ర. అ. మహాకపిః=గొప్ప వానరుడు, వీర్యవాన్=పరాక్రమవంతుడు అయిన, సః=ఆ, నీలః=నీలుడు, నిశితైః=వాడియైన, జ్వలనోపమైః= అగ్నితో సమానములైన, శరైః=బాణములచేత, అభిహతః=కొట్టబడినవాడై, వృక్షమ్=వృక్షమును, ఉత్పాట్య=పెకలించి, పరమదుర్ధర్షమ్=మిక్కిలి ఎదిరింప శక్యము కాని, ఆపతన్తమ్=మీదికి వచ్చుచున్న, తం ప్రహస్తమ్=ఆ ప్రహస్తుని, తాడయామాస=కొట్టెను.

తా. అగ్నితో సమానమైన వాడియైన బాణములచేత కొట్టబడిన పరాక్రమశాలి, వానరవీరుడు అయిన నీలుడు ఒక వృక్షమును పెకలించి, ఎదిరించుటకు ఏ మాత్రము శక్యము కాని, మీదికి వచ్చి పడుచున్న ఆ ప్రహస్తుణ్ణి కొట్టెను.

39-40

మూ. స తేనాభిహతః క్రుద్ధో నర్దన్ రాక్షసపుంగవః,
వవర్ష శరవర్షాణి ప్లవంగానాం చమూపతౌ. 41

ప్ర. అ. తేన=వానిచేత, అభిహతః=కొట్టబడిన, సః రాక్షసపుంగవః=ఆ రాక్షసశ్రేష్ఠుడు, క్రుద్ధః=కోపించినవాడై, నర్దన్=ధ్వనిచేయుచు, ప్లవంగానామ్=వానరులయొక్క, చమూపతౌ=సేనానాయకుడైన ఆ నీలుని మీద,

తా. ఆ నీలునిచేత కొట్టబడిన రాక్షసశ్రేష్ఠుడైన ప్రహస్తుడు కోపించి, బిగ్గరగా అరచుచు వానరసేనానాయకుడైన అతనిపై బాణవర్షములు కురిపించెను.

మూ. తస్య బాణగణానేవ రాక్షసస్య దురాత్మనః,
అపారయన్వారయితుం ప్రత్యగృహ్ణాన్నిమీలితః. 41

ప్ర. అ. దురాత్మనః=దుష్టబుద్ధి గల, తస్య=ఆ, రాక్షసస్య= రాక్షసుని యొక్క, బాణగణానేవ=బాణసముదాయములను, వారయితుమ్= నివారించుటకు, అపారయన్=అసమర్థుడై, నిమీలితః=కళ్లు మూసుకొన్నవాడై, ప్రత్యగృహ్ణాత్=స్వీకరించెను.

తా. నీలుడు దురాత్ముడైన ఆ రాక్షసుని బాణసముదాయమును నివారింపజాలక, కండ్లు మూసికొని దానిని స్వీకరించెను. 41

మూ. యథైవ గోవృషో వర్షం శారదం శీఘ్రమాగతమ్,
ఏవమేవ ప్రహస్తస్య శరవర్షాన్ దురాసదాన్, 42
నిమీలితాక్షః సహసా నీలః సేహే దురాసదాన్.

ప్ర. అ. శీఘ్రమ్=శీఘ్రముగా, ఆగతమ్=వచ్చిన, శారదమ్= శరత్కాలసంబంధమైన, వర్షమ్=వర్షమును, గోవృషః=ఆబోతు, యథైవ= ఎట్లో, ఏవమేవ=అట్లే, నీలః=నీలుడు, ప్రహస్తస్య=ప్రహస్తునియొక్క, దురాసదాన్=ఎదిరింప శక్యముకాని, సహసా=శీఘ్రముగా పడుచున్న, శరవర్షాన్=బాణవర్షములను, నిమీలితాక్షః=మూసికొనబడిన నేత్రములు కలవాడై, సేహే=సహించెను.

తా. శరత్కాలమునందు శీఘ్రముగా వచ్చిన వర్షమును ఆబోతు కళ్లుమూసికొని సహించినట్లు, నీలుడు, ప్రహస్తుడు ప్రయోగించిన, సహింప శక్యము కాని బాణవర్షములను కళ్లు మూసికొని సహించెను. 42

మూ. రోషితః శరవర్షేణ సాలేన మహతా మహాన్,
ప్రజఘాన హయాన్నీలః ప్రహస్తస్య మహాబలః. 43

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, మహాన్=గొప్పవాడైన, నీలః=నీలుడు, శరవర్షేణ=బాణవర్షముచేత, రోషితః= కోపింపచేయబడినవాడై, మహతా=గొప్పదైన, సాలేన=సాలవృక్షముచేత, ప్రహస్తస్య=ప్రహస్తునియొక్క, హయాన్=గుఱ్ఱములను, ప్రజఘాన= చంపెను.

తా. మహాబలముగలవాడు, మహావానరనాయకుడు అయిన నీలుడు ఆ బాణవర్షమునకు కోపించి పెద్ద సాలవృక్షముతో గుఱ్ఱములను చంపెను.43

మూ. తతో రోషపరీతాత్మా ధనుస్తస్య దురాత్మనః,
బభఞ్జ తరసా నీలో ననాద చ పునః పునః. 44

ప్ర. అ. తతః=అటుపిమ్మట, నీలః=నీలుడు, రోషపరీతాత్మా= రోషముతో నిండిన మనస్సు కలవాడై, దురాత్మనః=దురాత్ముడైన, తస్య=వానియొక్క, ధనుః=ధనస్సును, తరసా=వేగముతో, బభఞ్జ=విరచెను. పునః పునః=మాటిమాటికి, ననాద చ=ధ్వనిచేసెను కూడ.

తా. పిమ్మట రోషావేశముతో కూడిన ఆ నీలుడు దురాత్ముడైన ఆ ప్రహస్తుని విల్లును బలముతో విరచి మాటిమాటికి అరచెను. 44

మూ. విధనుః స కృతస్తేన ప్రహస్తో వాహినీపతిః,
ప్రగృహ్య ముసలం ఘోరం స్యన్దనాదవపుప్లువే. 45

ప్ర. అ. తేన=వానిచేత, విధనుః=ధనస్సు లేనివాడుగా, కృతః= చేయబడిన, వాహినీపతిః=సేనానాయకుడైన, సః ప్రహస్తః=ఆ ప్రహస్తుడు, ఘోరమ్=భయంకరమైన, ముసలమ్=ముసలమును, ప్రగృహ్య=గ్రహించి, స్యన్దనాత్=రథమునుండి, అవపుప్లువే=దుమికెను.

తా. నీలుడు ఆ విధముగ ధనస్సు లేకుండా చేయగా సేనాపతియైన ప్రహస్తుడు భయంకరమైన ముసలమును ధరించి రథమునుండి క్రిందికి దుమికెను. 45

మూ. తావుభౌ వాహినీముఖ్యౌ జాతవైరౌ తరస్వినౌ,
స్థితౌ క్షతజసిక్తాఙ్గౌ ప్రభిన్నా వివ కుఞ్జరౌ. 46

ప్ర. అ. జాతవైరౌ=కలిగిన వైరము గల, తరస్వినౌ=వేగవంతులైన, తౌ=ఆ, ఉభౌ=ఇద్దరు, వాహినీముఖ్యౌ=సేనానాయకులు, క్షతజసిక్తాఙ్గౌ=రక్తముచేత తడపబడిన శరీరములు కలవారై, ప్రభిన్నౌ= మదమును స్రవించు, కుఞ్జరౌ ఇవ=ఏనుగులు వలె, స్థితౌ=ఉండిరి.

తా. వైరము పూని యుద్ధముచేయుచున్న ఆ సేనాపతు లిద్దరూ, రక్తముతో తడిసిన శరీరములతో మదము కారుచున్న ఏనుగులవలె ఉండిరి. 46

మూ. ఉల్లిఖన్తౌ సుతీక్ష్ణాభిర్దంష్ట్రాభి రితరేతరమ్,
సింహశార్దూలసదృశౌ సింహశార్దూలచేష్టితౌ, 47
విక్రాన్తవిజయౌ వీరౌ సమరేష్వనివర్తినౌ,
కాంక్షమాణౌ యశః ప్రాప్తుం వృత్రవాసవయోరివ. 48

రమ్=పరస్పరము, ఉల్లిఖన్తౌ=రాయుచున్నవారు, సింహశార్దూలసదృశౌ=సింహము తోను పెద్దపులితోను సమానులు, సింహశార్దూలచేష్టితౌ=సింహము పెద్దపులివంటి చేష్టలు కలవారు, విక్రాన్తవిజయౌ=అంతటా పొందబడిన విజయముగలవారు, సమ రేషు=యుద్ధములయందు, అనివర్తినౌ=మరలనివారు అయిన, వీరౌ=ఆ వీరులిద్దరూ, వృత్రవాసవయోః=వృత్రాసురదేవేంద్రులయొక్క, యశః=కీర్తిని, ప్రాప్తుమ్=పొందు టకు, కాంక్షమాణావివ=కోరుచున్నవారు వలె ఉండిరి.

తా. సింహముతోను, పెద్దపులితోను సమానులైన ఆ వీరు లిద్దరూ చాల వాడియైన కోరలతో ఒకరినొకరు పొడుచుకొనుచు సింహము పెద్దపులి వలె ప్రవర్తించుచుండిరి. పూర్వము అనేకయుద్ధములలో విజయమును పొందిన వాళ్లిద్దరూ యుద్ధరంగమునుండి ఎన్నడూ వెనుకకు మరలనివారే. అట్టి వీరులు వృత్రాసురదేవేంద్రుల కీర్తివంటి కీర్తిని పొందుటకు కోరుచున్నారా అన్నట్లు యుద్ధము చేసిరి. 47,48

మూ. ఆజఘాన తదా నీలం లలాటే ముసలేన సః,
ప్రహస్తః పరమాయత్త స్తతః సుస్రావ శోణితమ్. 49

ప్ర. అ. తదా=అప్పుడు, సః ప్రహస్తః=ఆ ప్రహస్తుడు, పర మాయత్తః=మిక్కిలి ప్రయత్నము చేయుచున్నవాడై, ముసలేన=ముసలముచేత, నీలమ్=నీలుణ్ణి, లలాటే=లలాటమునందు, ఆజఘాన=కొట్టెను. తతః=ఆ లలాటమునుండి, శోణితమ్=రక్తము, సుస్రావ=స్రవించెను.

తా. అప్పుడు ఆ ప్రహస్తుడు ప్రయత్నపూర్వకముగా నీలుని లలాటముమీద ముసలముతో కొట్టెను. ఆతని లలాటమునుండి రక్తము స్రవించెను. 49

మూ. తతః శోణితదిగ్ధాఙ్గః ప్రగృహ్య చ మహాతరుమ్,
ప్రహస్తస్యోరసి క్రుద్ధో విససర్జ మహాకపిః. 50

ప్ర. అ. తతః=అటు పిమ్మట, మహాకపిః=వానరులలో గొప్పవా డైన నీలుడు, శోణితదిగ్ధాఙ్గః=రక్తముచేత పూయబడిన శరీరము కలవాడై, క్రుద్ధః= కోపించినవాడై, మహాతరుమ్=గొప్ప వృక్షమును, ప్రగృహ్య చ=గ్రహించి, ప్రహస్తస్య=ప్రహస్తునియొక్క, ఉరసి=వక్షఃస్థలమునందు, విససర్జ= విడచెను.

తా. పిమ్మట వానరులలో గొప్పవాడైన నీలుడు రక్తముచేత తడిసిన దేహము గలవాడై కోపించి, ఒక పెద్ద వృక్షమును గ్రహించి, ప్రహస్తుని వక్షః స్థలముమీద కొట్టెను. 50

మూ. తమచిన్త్యప్రహారం స ప్రగృహ్య ముసలం మహత్,
51

ప్ర. అ. సః=అతడు, తమ్=ఆ, ప్రహారమ్=దెబ్బను, అచిన్త్య=లెక్కచేయక, మహత్=గొప్పదైన, ముసలమ్=ముసలమును, ప్రగృహ్య=గ్రహించి, బలినమ్=బలవంతుడైన, ప్లవంగమమ్=వానరుడైన, నీలమ్=నీలుణ్ణి గూర్చి, బలాత్=బలమువలన, అభిదుద్రావ=పరుగెత్తెను.

తా. ప్రహస్తుడు ఆ దెబ్బకు లెక్కచేయక పెద్ద ముసలము తీసుకొని తన బలమును చూపుచు బలశాలియైన నీలుని మీదకి పరుగెత్తెను. 51

మూ. తముగ్రవేగం సంరబ్ధమాపతన్తం మహాకపిః,
తతః సంప్రేక్ష్య జగ్రాహ మహావేగో మహాశిలామ్. 52

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాకపిః=వానరశ్రేష్ఠుడు, ఉగ్రవేగమ్=ఉగ్రమైన వేగము గలవాడు, సంరబ్ధమ్=తొందరగా, ఆపతన్తమ్= వచ్చిపడుచున్నవాడు అయిన, తమ్=వానిని, సంప్రేక్ష్య=చూచి, మహావేగః= గొప్ప వేగము గలవాడై, మహాశిలామ్=గొప్ప శిలను, జగ్రాహ=గ్రహించెను.

తా. వానరనాయకుడైన నీలుడు భయంకరమైన వేగము గల ఆ ప్రహస్తుడు తొందరగా తన మీదికి వచ్చుచుండుటను చూచి గొప్ప వేగముతో ఒక పెద్ద శిలను గ్రహించెను. 52

మూ. తస్య యుద్ధాభికామస్య మృధే ముసలయోధినః,
ప్రహస్తస్య శిలాం నీలో మూర్ధ్ని తూర్ణమపాతయత్. 53

ప్ర. అ. నీలః=నీలుడు, శిలామ్=ఆ శిలను, యుద్ధాభికామస్య= యుద్ధమును కోరుచున్న, మృధే=యుద్ధమునందు, ముసలయోధినః= ముసలముతో యుద్ధము చేయుచున్న, తస్య ప్రహస్తస్య=ఆ ప్రహస్తునియొక్క, మూర్ధ్ని=శిరస్సుపై, తూర్ణమ్=శీఘ్రముగా, అపాతయత్=పడవేసెను.

తా. నీలుడు వెంటనే ఆ శిలను యుద్ధము కోరుచు, యుద్ధరంగములో ముసలముతో యుద్ధము చేయుచున్న ప్రహస్తుని తలపై పడవేసెను. 53

మూ. నీలేన కపిముఖ్యేన విముక్తా మహతీ శిలా,
బిభేద బహుధా ఘోరా ప్రహస్తస్య శిరస్తదా. 54

ప్ర. అ. తదా=అప్పుడు, కపిముఖ్యేన=వానరనాయకుడైన, నీలేన= నీలునిచేత, విముక్తా=విడువబడిన, మహతీ=పెద్దదైన, ఘోరా= భయంకరమైన, శిలా=శిల, ప్రహస్తస్య=ప్రహస్తునియొక్క, శిరః= శిరస్సును, బహుధా=అనేక విధములుగా, బిభేద=బ్రద్దలుకొట్టెను.

పెద్ద శిల ప్రహస్తుని శిరస్సును ముక్క ముక్కలు చేసెను. 54

మూ. స గతాసుర్గతశ్రీకో గతసత్త్వో గతేన్ద్రియః,
పపాత సహసా భూమౌ ఛిన్నమూల ఇవ ద్రుమః. 55

ప్ర. అ. గతాసుః=పోయిన ప్రాణములు గలవాడు, గతశ్రీకః=పోయిన శోభ కలవాడు, గతసత్త్వః=పోయిన బలము గలవాడు, గతేన్ద్రియః=పోయిన ఇంద్రియములు గలవాడు అయిన, సః=ఆ ప్రహస్తుడు, ఛిన్నమూలః= తెగగొట్టబడిన మొదలు గల, ద్రుమః ఇవ=వృక్షము వలె, సహసా= వెంటనే, భూమౌ=నేలమీద, పపాత=పడెను.

తా. వెంటనే ఆ ప్రహస్తుడు శోభను, బలమును, ఇంద్రియాలను ప్రాణములను విడచి మొదలు నరకిన చెట్టు వలె నేలమీద కూలెను. 55

మూ. విభిన్నశిరసస్తస్య బహు సుస్రావ శోణితమ్,
శరీరాదపి సుస్రావ గిరేః ప్రస్రవణం యథా. 56

ప్ర. అ. తస్య=ఆతనియొక్క, విభిన్నశిరసః=బ్రద్దలుకొట్టబడిన శిరస్సు నుండి, బహు=అధికమైన, శోణితమ్=రక్తము, సుస్రావ= స్రవించెను. శరీరాదపి=శరీరమునుండి కూడ, గిరేః=పర్వతమునుండి, ప్రస్రవణం యథా=సెలయేరువలె, సుస్రావ=స్రవించెను.

తా. బ్రద్దలైన ఆ ప్రహస్తుని శిరస్సునుండి చాల రక్తము స్రవించెను. ఆతని శరీరమునుండి కూడ, పర్వతమునుండి సెలయేరు ప్రవహించి నట్లు రక్తము స్రవించెను. 56

మూ. హతే ప్రహస్తే నీలేన తదకమ్ప్యం మహాబలమ్,
రాక్షసానా మహృష్టానాం లఙ్కామభిజగామ హ. 57

ప్ర. అ. నీలేన=నీలునిచేత, ప్రహస్తే=ప్రహస్తుడు, హతే= చంపబడిన వాడగుచుండగా, అహృష్టానామ్=దుఃఖించుచున్న, రాక్షసానామ్= రాక్షసులయొక్క, అకమ్ప్యమ్=కదల్ప శక్యముకాని, తత్ బలమ్=ఆ సైన్యము, లఙ్కామ్=లంకను గూర్చి, అభిజగామ హ=వెళ్లెను.

తా. నీలుడు ప్రహస్తుణ్ణి చంపిన వెంటనే దుఃఖితులైన రాక్షసుల ఆ జయింప శక్యము కాని సైన్యము లంక వైపు వెళ్లిపోయెను. 57

మూ. న శేకుః సమవస్థాతుం నిహతే వాహినీపతౌ,
సేతుబన్ధం సమాసాద్య విశీర్ణం సలిలం యథా. 58

డగా, విశీర్ణమ్=విరిగిపోయిన, సేతుబన్ధమ్=సేతుబంధమును, సమాసాద్య=పొంది, సలిలం యథా=నీరు వలె, సమవస్థాతుమ్=నిలచుటకు, న శేకుః=సమర్థులు కాలేదు.

తా. సేనానాయకుడు చంపబడుటచే ఆ రాక్షసులు, విరిగిపోయిన, సేతుబంధము దగ్గర ఉన్న నీరు నిలవజాల నట్లు నిలువలేకపోయిరి. 58

మూ. హతే తస్మింశ్చమూముఖ్యే రాక్షసాస్తే నిరుద్యమాః,
రక్షఃపతిగృహం గత్వా ధ్యానమూకత్వమాగతాః, 59
ప్రాప్తాః శోకార్ణవం తీవ్రం విసంజ్ఞా ఇవ తేఽభవన్.

ప్ర. అ. చమూముఖ్యే=సేనాపతియైన, తస్మిన్=ఆ ప్రహస్తుడు, హతే=చంపబడినవాడగుచుండగా, తే రాక్షసాః=ఆ రాక్షసులు, నిరుద్యమాః=ప్రయత్నములేనివారై, రక్షఃపతిగృహమ్=రావణుని గృహమును గూర్చి, గత్వా=వెళ్లి, ధ్యానమూకత్వమ్=ధ్యానముచేత మాటలేకపోవుటను, ఆగతాః=పొందినారు. తే=వాళ్లు, విసంజ్ఞాః ఇవ=స్పృహ తప్పిన వాళ్లు వలె, అభవన్=అయిరి.

తా. సేనానాయకుడైన అతడు మరణించగానే రాక్షసులు ఏమీ చేయజాలక రావణుని ఇంటికి వెళ్లి అక్కడ ఏమేమో ఆలోచించుచు మాటలాడజాలకపోయిరి. తీవ్రమైన శోకసముద్రములో పడిన ఆ రాక్షసులు స్పృహ తప్పిపోయినట్లు అయిరి. 59

మూ. తతస్తు నీలో విజయీ మహాబలః
ప్రశస్యమానః సుకృతేన కర్మణా,
సమేత్య రామేణ సలక్ష్మణేన
ప్రహృష్టరూపస్తు బభూవ యూథపః. 60

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే అష్టపఞ్చాశః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాబలః=గొప్ప బలము గల, యూథపః=సేనానాయకుడైన, నీలః=నీలుడు, విజయీ=విజయవంతుడై, సుకృతేన=బాగుగా చేయబడిన, కర్మణా=పనిచేత, ప్రశస్యమానః=ప్రశంసింపబడుచున్నవాడై, సలక్ష్మణేన=లక్ష్మణునితో కూడిన, రామేణ=రామునితో, సమేత్య=కలిసి, ప్రహృష్టరూపః=చాల సంతోషించినవాడు, బభూవ=ఆయెను.

తా. మహాబలశాలి, సేనానాయకుడూ అయిన నీలుడు విజయవంతుడై, బాగుగా చేసిన పనికి ప్రశంసింపబడుచు రామలక్ష్మణుల దగ్గరకు వెళ్లి చాల సంతోషముతో ఉండెను. 60

"బాలనందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో ఏబదిఎనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకోనషష్టితమః సర్గః

[ప్రహస్తుడు మరణించుటచే దుఃఖితుడైన రావణుడు యుద్ధమునకు బయలుదేరుట. అతనితో వచ్చిన వీరులను గూర్చి విభీషణుడు రామునకు చెప్పుట. రావణుడు సుగ్రీవుని మూర్ఛపోవునట్లు చేయుట. లక్ష్మణుడు యుద్ధానికి వచ్చుట. రావణహనుమంతులు ఒకరినొకరు అరచేతితో కొట్టుకొనుట. రావణుడు నీలుని మూర్ఛచెందించుట. రావణుడు శక్తిని ప్రయోగించగా లక్ష్మణుడు మూర్ఛ చెంది మరల లేచుట. రాముని చేతిలో పరాజితుడై రావణుడు లంకలో ప్రవేశించుట.]

మూ. తస్మిన్ హతే రాక్షససైన్యపాలే
ప్లవంగమానామృషభేణ యుద్ధే,
భీమాయుధం సాగరవేగతుల్యం
విదుద్రువే రాక్షసరాజసైన్యమ్. 1

ప్ర. అ. రాక్షససైన్యపాలే=రాక్షససైన్యమునకు రక్షకుడైన, తస్మిన్=ఆ ప్రహస్తుడు, యుద్ధే=యుద్ధమునందు, ప్లవంగమానామ్ ఋషభేణ=వానరులలో శ్రేష్ఠుడైన నీలునిచేత, నిహతే=చంపబడినవాడగుచుండగా, భీమాయుధమ్= భయంకరములైన ఆయుధములు గలది, సాగరవేగతుల్యమ్=సముద్రవేగముతో సమానము అయిన, రాక్షసరాజసైన్యమ్=రావణుని సైన్యము, విదుద్రువే= పారిపోయెను.

తా. రాక్షససేనానాయకుడైన ప్రహస్తుణ్ణి వానరశ్రేష్ఠుడైన నీలుడు చంపివేయగా భయంకరములైన ఆయుధములు సముద్రముతో సమానమైన వేగమూ గల రావణసైన్యము పారిపోయెను. 1

మూ. గత్వా తు రక్షోధిపతేః శశంసుః
సేనాపతిం పావకసూనుశస్తమ్,
తచ్చాపి తేషాం వచనం నిశమ్య
రక్షోధిపః క్రోధవశం జగామ. 2

ప్ర. అ. గత్వా=వెళ్లి, సేనాపతిమ్=సేనాపతిని, పావకసూనుశస్తమ్= అగ్నిపుత్రుడైన నీలునిచేత చంపబడినవానినిగా, రక్షోధిపతేః=రావణునకు, శశంసుః=చెప్పిరి. రక్షోధిపః=రావణుడు, తేషామ్=వాళ్లయొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, నిశమ్య=విని, క్రోధవశమ్= క్రోధమునకు వశమును, జగామ=పొందెను.

తా. ఆ సైనికులు వెళ్లి సేనాపతిని నీలుడు చంపివేసినట్లుగా రావణునకు తెలుపగా అతడు ఆ మాటలు విని చాల కోపించెను. 2

మూ. సంఖ్యే ప్రహస్తం నిహతం నిశమ్య
క్రోధార్దితః శోకపరీతచేతాః,
ఉవాచ తాన్ రాక్షసయూథముఖ్యా
నిన్ద్రో యథా నిర్జరయూథముఖ్యాన్. 3

ప్ర. అ. సంఖ్యే=యుద్ధమునందు, ప్రహస్తమ్=ప్రహస్తుణ్ణి, నిహతమ్=చంపబడినవానినిగా, నిశమ్య=విని, క్రోధార్దితః=క్రోధముచేత పీడింపబడినవాడై, శోకపరీతచేతాః=శోకముతో నిండిన చిత్తము గలవాడై, ఇన్ద్రః=ఇంద్రుడు, నిర్జరయూథముఖ్యానివ=దేవతల సేనానాయకులను గూర్చి వలె, తాన్=ఆ, రాక్షసయూథముఖ్యాన్=రాక్షససేనానాయకులను గూర్చి, ఉవాచ=పలికెను.

తా. రావణుడు, యుద్ధములో ప్రహస్తుడు చంపబడినట్లు విని, కోపముతో బాధపడుచు, మనస్సు శోకముతో నిండగా రాక్షససేనానాయకులతో, దేవేంద్రుడు దేవసేనానాయకులతో పలికినట్లు ఇట్లు పలికెను. 3

మూ. నావజ్ఞా రిపవే కార్యా యైరిన్ద్రబలసాదనః,
సూదితః సైన్యపాలో మే సానుయాత్రః సకుఞ్జరః.

ప్ర. అ. ఇన్ద్రబలసాదనః=ఇంద్రుని సైన్యమును నశింపచేసిన, సానుయాత్రః= అనుచరులతో కూడిన, సకుఞ్జరః=ఏనుగులతో కూడిన, మే సైన్యపాలః=నా సేనానాయకుడు, యైః=ఎవరిచేత, సూదితః=చంపబడివాడో, రిపవే=అట్టి శత్రువునకు, అవజ్ఞా=అనాదరము, న కార్యా=చేయదగినది కాదు.

తా. ఇంద్రుని సైన్యమును కూడ నశింపచేసిన నా సేనాపతిని పరివారముతోను, ఏనుగులతోను సహా చంపివేసిన శత్రువుల విషయమున అనాదరము చూపగూడదు. 4

మూ. సోఽహం రిపువినాశాయ విజయాయావిచారయన్,
స్వయమేవ గమిష్యామి రణశీర్షం తదద్భుతమ్. 5

ప్ర. అ. సః అహమ్=అట్టి నేను, అవిచారయన్=ఆలోచించకుండగా, రిపువినాశాయ=శత్రువుల వినాశముకొరకు, విజయాయ=విజయముకొరకు, అద్భుతమ్=ఆశ్చర్యకరమైన, తత్=ఆ, రణశీర్షమ్=యుద్ధరంగముయొక్క అగ్రభాగమును గూర్చి, స్వయమేవ=స్వయముగా, గమిష్యామి=వెళ్లగలను.

తా. అందుచేత నేనింక ఏమీ ఆలోచించకుండగా శత్రువులను చంపి విజయము సాధించుటకై స్వయముగా ఆశ్చర్యకరమైన యుద్ధరంగాగ్రభాగమునకు
5

మూ. అద్య తద్వానరానీకం రామం చ సహలక్ష్మణమ్,
నిర్దహిష్యామి బాణౌఘైర్వనం దీప్తైరివాగ్నిభిః, 6
అద్య సంతర్పయిష్యామి పృథివీం కపిశోణితైః.

ప్ర. అ. అద్య=ఇప్పుడు, తత్=ఆ, వానరానీకమ్=వానరసైన్యమును, సహ లక్ష్మణమ్=లక్ష్మణునితో కూడిన, రామం చ=రాముణ్ణి, దీప్తైః=ప్రజ్వలించుచున్న, అగ్నిభిః=అగ్నులచేత, వనమివ=వనమునువలె, బాణౌఘైః=బాణసముదాయముల చేత, నిర్దహిష్యామి=కాల్చివేయగలను. అద్య=ఇప్పుడు, కపిశోణితైః=వానరుల రక్తములచేత, పృథివీమ్=భూమిని, సంతర్పయిష్యామి=తృప్తిపొందించెదను.

తా. మండుచున్న అగ్నులచేత వనమును కాల్చివేసి నట్లు, ఇప్పుడు, బాణసముదాయములచేత ఆ వానరసైన్యమును, రామలక్ష్మణులను కాల్చివేసెదను. ఇప్పుడు వానరుల రక్తములచేత భూమికి సంతృప్తి కలిగించెదను. 6

మూ. స ఏవముక్త్వా జ్వలనప్రకాశం
రథం తురంగోత్తమరాజియుక్తమ్,
ప్రకాశమానం వపుషా జ్వలన్తం
సమారురోహామరరాజశత్రుః. 7

ప్ర. అ. అమరరాజశత్రుః=దేవేంద్రుని శత్రువైన, సః=ఆ రావణుడు, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, జ్వలనప్రకాశమ్=అగ్నివంటి ప్రకాశముగల, తురంగోత్త మరాజియుక్తమ్=శ్రేష్ఠములైన గుఱ్ఱముల పంక్తితో కూర్చబడిన, ప్రకాశమానమ్=ప్రకా శించుచున్న, వపుషా=దేహముతో, జ్వలన్తమ్=మండుచున్న, రథమ్=రథమును, సమారురోహ=ఎక్కెను.

తా. దేవేంద్రుని శత్రువైన ఆ రావణుడు ఇట్లు పలికి అగ్నివంటి ప్రకాశము గల రథము నెక్కెను. దానికి శ్రేష్ఠములైన చాల గుఱ్ఱములను కట్టిరి. అది మండుచున్నట్లు ప్రకాశించుచుండెను. 7

మూ. స శఙ్ఖభేరీపణవప్రణాదై
రాస్ఫోటితక్ష్వేడితసింహనాదైః,
పుణ్యైః స్తవైశ్చాపి సుపూజ్యమాన
స్తదా యయౌ రాక్షసరాజముఖ్యః. 8

ప్ర. అ. తదా=అప్పుడు, రాక్షసరాజముఖ్యః=రాక్షసరాజులలో శ్రేష్ఠుడైన, సః=ఆతడు, శఙ్ఖభేరీపణవప్రణాదైః=శంఖములయొక్క భేరీలయొక్క పణవము లయొక్క ధ్వనులతోను, ఆస్ఫోటితక్ష్వేడితసింహనాదైః=జబ్బలు చరచుటతోను,

స్తోత్రములతోను, సుపూజ్యమానః=బాగా పూజింపబడుచు, యయౌ=వెళ్లెను.

తా. రాక్షసులందరూ శంఖభేరీ పణవములను ప్రయోగించుచు, జబ్బలు చరచుచు, అరచుచు, సింహనాదములు చేయుచు, ఉత్తమములైన స్తోత్రములు చేయుచుండగా రావణుడు బయలుదేరెను. 8

మూ. స నీలజీమూతనికాశరూపై
ర్మాంసాశనైః పావకదీప్తనేత్రైః,
బభౌ వృతో రాక్షసరాజముఖ్యో
భూతైర్వృతో రుద్ర ఇవామరేశః. 9

ప్ర. అ. నీలజీమూతనికాశరూపైః=నల్లని మేఘములతో సమానములైన రూపములు గల, పావకదీప్తనేత్రైః=అగ్నివలె మండుచున్న నేత్రములుగల, మాంసాశనైః= మాంసమును భుజించు రాక్షసులతో, సః=ఆ, రాక్షసరాజముఖ్యః=రావణుడు, భూతైః=భూతములతో, వృతః=కూడిన, అమరేశః=దేవతల ప్రభువైన, రుద్రః ఇవ=రుద్రుడు వలె, బభౌ=ప్రకాశించెను.

తా. నల్లని మేఘములవంటి రూపములు గలవారు, అగ్నివలె ప్రకాశించుచున్న నేత్రములు కలవారు అయిన ఆ రాక్షసులతో కూడిన రావణుడు భూతములతో కూడిన దేవతాప్రభువైన రుద్రుడు వలె ప్రకాశించెను. 9

మూ. తతో నగర్యాః సహసా మహౌజా
నిష్క్రమ్య తద్వానరసైన్యముగ్రమ్,
మహార్ణవాభ్రస్తనితం దదర్శ
సముద్యతం పాదపశైలహస్తమ్. 10

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహౌజాః=గొప్ప వేగము గల రావణుడు, సహసా=వెంటనే, నగర్యాః=నగరమునుండి, నిష్క్రమ్య=బయలు వెడలి, ఉగ్రమ్=భయంకరము, మహార్ణవాభ్రస్తనితమ్=మహాసముద్రము వంటి, మేఘమువంటి ధ్వని గలది, సముద్యతమ్=సన్నద్ధమైనది, పాదపశైలహస్తమ్= వృక్షములు పర్వతములు హస్తములందు కలది అయిన, తత్ వానరసైన్యమ్=ఆ వానరసైన్యమును, దదర్శ=చూచెను.

తా. పిమ్మట, గొప్ప తేజస్సుగల రావణుడు వెంటనే లంకనుండి బయల్వెడలి మహాసముద్రమేఘముల వలె గర్జించుచు, వృక్షములు పర్వతములు హస్తములందు ధరించి యుద్ధానికి సిద్ధముగా ఉన్న, భయంకరమైన ఆ వానరసైన్యమును చూచెను. 10

మూ. తద్రాక్షసానీకమతిప్రచణ్డ
మాలోక్య రామో భుజగేన్ద్రబాహుః,
విభీషణం శస్త్రభృతాం వరిష్ఠ
మువాచ సేనానుగతః పృథుశ్రీః. 11

ప్ర. అ. భుజగేన్ద్రబాహుః=సర్పరాజువంటి బాహువులు కలవాడు, సేనానుగతః=సేనచేత అనుసరింపబడినవాడు, పృథుశ్రీః=గొప్ప ఐశ్వర్యము గల వాడు అయిన, రామః=రాముడు, అతిప్రచణ్డమ్=చాల తీవ్రమైన, తత్=ఆ, రాక్షసానీకమ్=రాక్షససైన్యమును, ఆలోక్య=చూచి, శస్త్రభృతామ్=ఆయుధము లను ధరించువారిలో, వరిష్ఠమ్=శ్రేష్ఠుడైన, విభీషణమ్=విభీషణుని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. సర్పరాజు వలె పొడవైన బలిష్ఠమైన బాహువులు గలవాడు, సేనచేత అనుసరింపబడినవాడు, గొప్ప తేజస్సుతో కూడినవాడు అయిన రాముడు చాల భయంకరమైన ఆ సైన్యమును చూచి శస్త్రధారులలో శ్రేష్ఠుడైన విభీషణునితో ఇట్లు పలికెను. 11

మూ. వానాపతాకధ్వజఛత్రజుష్టం
ప్రాసాసిశూలాయుధశస్త్రజుష్టమ్,
కస్యేదమక్షోభ్యమభీరుజుష్టం
సైన్యం మహేన్ద్రోపమనాగజుష్టమ్. 12

ప్ర. అ. నానాపతాకధ్వజఛత్రజుష్టమ్=అనేకవిధములైన పతాకలతో, ధ్వజములలతో, ఛత్రములలతో కూడినది, ప్రాసాసిశూలాయుధశస్త్రజుష్టమ్=ప్రాసలతో, ఖడ్గములతో, శూలాయుధములతో, ఇతరశస్త్రములతో కూడినది, అభీరుజుష్టమ్=ధైర్య వంతులతో కూడినది, మహేన్ద్రోపమనాగజుష్టమ్=మహేంద్రపర్వతమువంటి ఏను గులతో కూడినది అయిన, అక్షోభ్యమ్=క్షోభింప శక్యము కానిది అయిన, ఇదమ్=ఈ, సైన్యమ్=సైన్యము, కస్య=ఎవనిది?

తా. క్షోభింప శక్యము కాని ఈ సైన్యము ఎవనిది? అనేకవిధములైన పతాకలు, ధ్వజములు, ఛత్రములు ఉన్న ఈ సైన్యములో ప్రాసలు, ఖడ్గములు, శూలములు మొదలైన ఆయుధములు ధరించిన ధైర్యవంతులైన యోధులు కనబడుచున్నారు. దీనిలోని ఏనుగులు మహేంద్రపర్వతము వలె ఉన్నవి. 12

మూ. తతస్తు రామస్య నిశమ్య వాక్యం

శశంస రామస్య బలప్రవేకం
మహాత్మనాం రాక్షసపుంగవానామ్. 13

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శక్రసమానవీర్యః=దేవేంద్రునితో సమానమైన పరాక్రమముగల, విభీషణః=విభీషణుడు, రామస్య=రామునియొక్క, వాక్యమ్=వాక్యమును, నిశమ్య=విని, మహాత్మనామ్=గొప్ప బుద్ధిబలము గల, రాక్షసపుఙ్గవానామ్=రాక్షసశ్రేష్ఠులయొక్క, బలప్రవేకమ్=ఉత్తమమైన సైన్యమును గూర్చి, రామస్య=రామునకు, శశంస=చెప్పెను.

తా. అప్పుడు దేవేంద్రుని పరాక్రమము వంటి పరాక్రమము గల విభీషణుడు రాముని మాటలు విని గొప్ప బుద్ధిబలము గల రాక్షసశ్రేష్ఠుల ఆ ఉత్తమసైన్యమును గూర్చి చెప్పెను. 13

మూ. యోఽసౌ గజస్కన్ధగతో మహాత్మా
నవోదితార్కోపమతామ్రవక్త్రః,
సంకమ్పయన్నాగశిరోఽభ్యుపైతి
హ్యకమ్పనం త్వేన మవేహి రాజన్. 14

ప్ర. అ. రాజన్=రాజా ! గజస్కన్ధగతః=ఏనుగు మూపురమును పొందినవాడై, నవోదితార్కోపమతామ్రవక్త్రః=క్రొత్తగా ఉదయించిన సూర్యునితో సమానమైన ఎఱ్ఱని ముఖముగల, మహాత్మా=మహాత్ముడైన, యః అసౌ=ఏ ఇతడు, నాగశిరః=ఏనుగు శిరస్సును, సంకమ్పయన్=కంపింపచేయుచు, అభ్యుపైతి=వచ్చుచున్నాడో, ఏనమ్=వీనిని, అకమ్పనమ్=అకంపనునిగా, అవేహి=తెలుసుకొనుము.

తా. రాజా ! ఏనుగపై ఎక్కి, దాని శిరస్సును(తన శరీరభారము చేత)కదల్చుచు, వచ్చుచున్న, అప్పుడే ఉదయించిన సూర్యుడువలె ఎఱ్ఱనైన ముఖము గల ఈ మహాత్ముడు అకంపనుడు. (హనుమంతుని చేతిలో చచ్చిన అకంపనుడు(56 వ సర్గ) వేరు, ఇతడు వేరు అని వ్యాఖ్యాతలు. ప్రాచ్యపాఠంలో వీని పేరు "ప్రవీరబాహువు")

మూ. యోఽసౌ రథస్థో మృగరాజకేతు
ర్ధున్వన్ధనుః శక్రధనుఃప్రకాశమ్,
కరీవ భాత్యుగ్రవివృత్తదంష్ట్రః
స ఇన్ద్రజిన్నామ వరప్రధానః. 15

ప్ర. అ. రథస్థః=రథమునందున్నవాడు, మృగరాజకేతుః=సింహము ధ్వజమునందు గలవాడు, శక్రధనుఃప్రకాశమ్=ఇంద్రధనస్సు వంటి ప్రకాశము

అతడు, ఉగ్రవివృత్తదంష్ట్రః=భయంకరములైన, వంకర తిరిగిన కోరలు గలవాడై, కరీవ=గజము వలె, భాతి=ప్రకాశించుచున్నాడో, సః=అతడు, వరప్రధానః=వరములు ప్రధానములుగా గల, ఇన్ద్రజిత్ నామ=ఇంద్రజిత్తు అనువాడు.

తా. సింహము ధ్వజమునందున్న రథమెక్కి ఇంద్రధనస్సు వలె ప్రకాశించుచున్న ధనస్సును కదల్చుచు, భయంకరములైన, వంకర తిరిగిన కోరలతో ఏనుగ వలె ఉన్న ఇతడు ఇంద్రజిత్తు. వరములచే లభించిన గొప్ప పరాక్రమాదులు ఉన్నవాడు. 15

మూ. యశ్చైష విన్ధ్యాస్తమహేన్ద్రకల్పో
ధన్వీ రథస్థోఽతిరథోఽతివీరః,
విస్ఫారయంశ్చాపమతుల్యమానం
నామ్నాతికాయోఽతివివృద్ధకాయః. 16

ప్ర. అ. విన్ధ్యాస్తమహేన్ద్రకల్పః=వింధ్య-అస్త్రాద్రి-మహేంద్రాదుల వలె ఉన్నవాడు, ధన్వీ=ధనుర్ధరుడు, రథస్థః=రథమునందున్నవాడు, అతిరథః=అతిరథుడు, అతివీరః=చాల గొప్పవీరుడు, అతుల్యమానమ్=సాటిలేని ప్రమాణము గల, చాపమ్=ధనస్సును, విస్ఫారయన్=చరచుచున్నవాడు అయిన, అతివివృద్ధకాయః=చాల వృద్ధి చెందిన శరీరము గల, యః ఏషః=ఏ ఇతడు వచ్చుచున్నాడో, అయమ్=ఇతడు, నామ్నా=పేరుచేత, అతికాయః= అతికాయుడు.

తా. వింధ్యపర్వతముతోను, అస్త్రాద్రితోను, మహేంద్రపర్వతముతోను సమానుడు, ధనుర్ధరుడు, రథమునందున్నవాడు, అతిరథుడు, మహావీరుడు, చాల పెద్దదైన ధనస్సును చరచుచున్నవాడు, చాల పెద్దగా పెరిగిన దేహము కలవాడు అయిన ఇతడు అతికాయుడు. 16

మూ. యోఽసౌ నవార్కోదితతామ్రచక్షు
రారుహ్య ఘణ్టానినదప్రణాదమ్,
గజం ఖరం గర్జతి వై మహాత్మా
మహోదరో నామ స ఏష వీరః. 17

ప్ర. అ. నవార్కోదితతామ్రచక్షుః=నూతనముగా ఉదయించిన సూర్యుడు వలె ఎఱ్ఱనైన నేత్రములు గల, యః అసౌ=ఏ ఇతడు, ఘణ్టానినదప్రణాదమ్= ఘంటాధ్వనిచేత ధ్వనించుచున్న, గజమ్=గజమును, ఆరుహ్య=ఎక్కి, ఖరమ్=కటువుగా, గర్జతి=గర్జించుచున్నాడో, మహాత్మా=మహాత్ముడైన, సః ఏషః వీరః=అట్టి ఈ వీరుడు, మహోదరో నామ=మహోదరు డను పేరు గలవాడు.

ఘంటాధ్వనులతో ఎక్కువ శబ్దము చేయుచున్న ఏనుగను ఎక్కి క్రూరముగా
అరచుచున్న ఈ మహాత్ముడైన వీరుడు మహోదరుడు. 17

మూ. యోఽసౌ హయం కాఞ్చనచిత్రభాణ్డ
మారుహ్య సన్ధ్యాభ్రగిరిప్రకాశః,
ప్రాసం సముద్యమ్య మరీచినద్ధం
పిశాచ ఏషోఽశనితుల్యవేగః. 18

ప్ర. అ. సంధ్యాభ్రగిరిప్రకాశః=సంధ్యాకాలమునందలి మేఘము, పర్వతము వంటి ప్రకాశ గల, యః=ఏ, అసౌ=ఇతడు, కాఞ్చనచిత్రభాణ్డమ్=చిత్రములైన బంగారు అలంకారములు గల, హయమ్=గుఱ్ఱమును, ఆరుహ్య=ఎక్కి, మరీచిన ద్ధమ్=కిరణములచేత కట్టబడిన(చుట్టబడిన), ప్రాసమ్=ప్రాసను, సముద్యమ్య=ఎత్తి వచ్చుచున్నాడో, ఏషః=ఇతడు, అశనితుల్యవేగః=పిడుగుతో సమానమైన వేగము గల, పిశాచః=పిశాచుడు.

తా. విచిత్రమైన బంగారు అలంకారములచేత అలంకరించిన గుఱ్ఱమును ఎక్కి, కిరణములను ప్రసరింపచేయుచున్న ప్రాసమును ధరించి వచ్చుచున్న, సంధ్యాకాలమునందలి మేఘముతోను పర్వతముతోను సమానమైన కాంతి గల ఇతడు పిడుగుతో సమానమైన వేగము గల పిశాచుడు. 18

మూ. యశ్చైష శూలం నిశితం ప్రగృహ్య
విద్యుత్ప్రభం కింకరవజ్రవేగమ్,
వృషేన్ద్రమాస్థాయ శశిప్రకాశ
మాయాతి సోఽసౌ త్రిశిరా యశస్వీ. 19

ప్ర. అ. యః ఏషః=ఏ యితడు, నిశితమ్=వాడియైన, విద్యుత్ప్రభమ్= మెరుపు వంటి కాంతి గల, కింకరవజ్రవేగమ్=కింకరుడైన వజ్రవేగము గల, శూలమ్=శూలమును, ప్రగృహ్య=గ్రహించి, శశిప్రకాశమ్=చంద్రునివంటి కాంతి గల, వృషేన్ద్రమ్=శ్రేష్ఠమైన వృషభమును, ఆరుహ్య=ఎక్కి, ఆయాతి=వచ్చుచున్నాడో, సః అసౌ=అట్టి ఇతడు, యశస్వీ=కీర్తిగల, త్రిశిరాః= త్రిశిరస్సు.

తా. మెరపు వంటి ప్రకాశ గల, వజ్రవేగము కింకరుడుగా గల వాడియైన శూలమును ధరించి, చంద్రుడు వలె తెల్లగా ఉన్న వృషభమును ఎక్కి వచ్చుచున్నవాడు కీర్తిమంతుడైన త్రిశిరస్కుడు. 19

మూ. అసౌ చ జీమూతనికాశరూపః

సమాహితః పన్నగరాజకేతు
ర్విస్ఫారయన్యాతి ధనుర్విధూన్వన్. 20

ప్ర. అ. జీమూతనికాశరూపః=మేఘముతో సమానమైన రూపము గలవాడు, పృథువ్యూఢసుజాతవక్షాః=బలిసిన విశాలమైన అందమైన వక్షఃస్థలము కలవాడు, సమాహితః=ఏకాగ్రచిత్తము కలవాడు, పన్నగరాజకేతుః=సర్పరాజు కేతువునందు కలవాడు అయిన, అసౌ=ఈ, కుమ్భః=కుంభుడు, ధనుః= ధనస్సును, విధూన్వన్=కదల్చుచు, విస్ఫారయన్=చరచుచు, యాతి= వెళ్లుచున్నాడు.

తా. మేఘమువంటి రూపము, బలిసి విశాలముగా అందముగా ఉన్న వక్షఃస్థలము గల ఈ కుంభుడు యుద్ధమునందు ఏకాగ్రమైన చిత్తముతో ధనస్సును కదల్చుచు, చరచుచు వచ్చుచున్నాడు. ఇతని కేతువు మీద సర్పరాజచిహ్న మున్నది. 20

మూ. యశ్చైష జామ్బూనదవజ్రజుష్టం
దీప్తం సధూమం పరిఘం ప్రగృహ్య,
ఆయాతి రక్షోబలకేతుభూతః
సోஉసౌ నికుమ్భోஉద్భుతవీరకర్మా. 21

ప్ర. అ. యః ఏషః=ఏ ఈతడు, జామ్బూనదవజ్రజుష్టమ్=బంగారముచేత వజ్రములచేత పొందబడిన, దీప్తమ్=ప్రజ్వలించుచున్న, సధూమమ్=ధూమముతో కూడిన, పరిఘమ్=పరిఘను, ప్రగృహ్య=గ్రహించి, ఆయాతి= వచ్చుచున్నాడో, సః అసౌ=అట్టి ఇతడు, రక్షోబలకేతుభూతః=రాక్షససేనకు ధ్వజము వంటివాడైన, అద్భుతవీరకర్మా=ఆశ్చర్యకరమైన వీరకృత్యములు గల, నికుమ్భః=నికుంభుడు.

తా. బంగారముతోను, వజ్రాలతోను కూడిన ప్రజ్వలించుచున్న పొగలు వచ్చుచున్న పరిఘను గ్రహించి వచ్చుచున్నవాడు రాక్షససైన్యమునకు ధ్వజమువంటి, ఆశ్చర్యకరములైన వీరకృత్యములు చేయు నికుంభుడు. 21

మూ. యశ్చైష చాపాసిశరౌఘజుష్టం
పతాకినం పావకదీప్తరూపమ్,
రథం సమాస్థాయ విభాత్యుదగ్రో
నరాన్తకోஉసౌ నగశృఙ్గయోధీ. 22

ప్ర. అ. చాపాసిశరౌఘజుష్టమ్=ధనస్సులతోను, ఖడ్గములతోను, బాణసముదాయముతోను కూడిన, పతాకినమ్=పతాకలు గల, పావకదీప్తరూపమ్=అగ్నివలె ప్రకాశించుచున్న రూపము గల, రథమ్=రథమును, సమాస్థాయ=అధిష్ఠించి, యః

అసౌ=ఇతడు, నగశృఙ్గయోధీ=పర్వతశిఖరములతో ఢీకొని యుద్ధముచేయు, నరాన్తకః=నరాంతకుడు.

తా. ధనస్సులు, ఖడ్గములు, బాణసముదాయము ఉంచిన, పతాకలచే అలంకరించిన, అగ్నివలె ప్రజ్వలించుచున్న రూపముగల రథమునెక్కి ప్రకాశించుచున్న ఈ తీవ్రమైన స్వభావము గలవాడు నరాంతకుడు. ఎదిరించి నిలబడువాళ్లు లేకపోవుటచే ఇతడు పర్వతశిఖరములతో యుద్ధము చేయుచుండును. 22

మూ. యశ్చైష నానావిధఘోరరూపై
ర్వ్యాఘ్రోష్ట్రనాగేన్ద్రమృగాశ్వవక్త్రైః,
భూతైర్వృతో భాతి వివృత్తనేత్రై
ర్యోసౌ సురాణామపిదర్పహన్తా. 23
యత్రైతదిన్దుప్రతిమం విభాతి
ఛత్రం సితం సూక్ష్మశలాకమగ్ర్యమ్,
అత్రైష రక్షోధిపతిర్మహాత్మా
భూతైర్వృతో రుద్ర ఇవావభాతి. 24

ప్ర. అ. యః ఏషః=ఏ ఇతడు, నానావిధఘోరరూపైః=అనేకవిధములైన ఘోరములైన రూపములు గల, వ్యాఘ్రోష్ట్రనాగేన్ద్రమృగాశ్వవక్త్రైః=పెద్దపులుల, ఒంటెల, ఏనుగుల, లేళ్ల, గుఱ్ఱముల ముఖములు గల, వివృత్తనేత్రైః=తిరిగిన నేత్రములు గల, భూతైః=భూతములతో, వృతః=కూడినవాడై, భాతి= ప్రకాశించుచున్నాడో, యః అసౌ=ఏ ఇతడు, సురాణామపి=దేవతలయొక్క కూడ, దర్పహన్తా=దర్పమును తొలగించువాడో, ఏషః=ఇతడు, మహాత్మా=మహాత్ముడైన, రక్షోధిపతిః=రాక్షసరాజు. ఇన్దుప్రతిమమ్=చంద్రునితో సమానము, సూక్ష్మశలాకమ్=సూక్ష్మములైన ఊచలు గలది, అగ్ర్యమ్=శ్రేష్ఠము అయిన, సితమ్=తెల్లని, ఛత్రమ్=ఛత్రము, యత్ర=ఎక్కడ, విభాతి= ప్రకాశించుచున్నదో, అత్ర=ఇక్కడ, భూతైః=భూతములతో, వృతః=కూడిన, రుద్రః ఇవ=రుద్రుడు వలె, విభాతి=ప్రకాశించుచున్నాడు.

తా. అనేకవిధములైన భయంకరరూపములు గల, పెద్దపులులు, ఒంటెలు, ఏనుగులు, లేళ్లు, గుఱ్ఱములు - వీటి ముఖములవంటి ముఖములు గల, తిరిగిపోవుచున్న నేత్రములు గల భూతములతో కూడినవాడు దేవతల దర్పమును కూడ తొలగించిన రావణుడు. సన్నని ఊచలు గల, చంద్రుడు వలె తెల్లగా ఉన్న శ్రేష్ఠమైన ఛత్రము దగ్గర ఇతడు భూతములతో కూడిన రుద్రుడు వలె ప్రకాశించుచున్నాడు. 23-24

మూ. అపౌ కిరీటీ చలకుణ్డలాస్యో
నగేన్ద్రవిన్ధ్యోపమభీమకాయః,
మహేన్ద్రవైవస్వతదర్పహన్తా
రక్షోధిపః సూర్య ఇవావభాతి. 25

ప్ర. అ. కిరీటీ=కిరీటము గలవాడు, చలకుణ్డలాస్యః=కదలుచున్న కుండలములు గల ముఖము గలవాడు, నగేన్ద్రవిన్ధ్యోపమభీమకాయః=పర్వతశ్రేష్ఠమైన వింధ్యపర్వతముతో సమానమైన భయంకరమైన దేహము గలవాడు, మహేన్ద్రవైవస్వతదర్పహన్తా=మహేంద్రయముల దర్పమును పోగొట్టినవాడు అయిన, రక్షోధిపః=రావణుడు, సూర్యః ఇవ=సూర్యుడు వలె, అవభాతి= ప్రకాశించుచున్నాడు.

తా. యమదేవేంద్రుల దర్పమును పోగొట్టిన ఈ రావణుడు సూర్యుడు వలె ప్రకాశించుచున్నాడు. వింధ్యపర్వతము వంటి భయంకరమైన శరీరము గల ఇతడు కిరీటమును ధరించి ఉన్నాడు. ఇతని ముఖమునం దున్న కుండలములు కదలుచున్నవి. 25

మూ. ప్రత్యువాచ తతో రామో విభీషణమరిందమః,
అహో దీప్తమహాతేజా రావణో రాక్షసేశ్వరః. 26

ప్ర. అ. తతః=అటుపిమ్మట, అరిందమః=శత్రుసంహారకుడైన, రామః=రాముడు, విభీషణమ్=విభీషణుని గూర్చి, ప్రత్యువాచ=తిరిగి పలికెను. అహో=ఏమి ఆశ్చర్యము ! రాక్షసేశ్వరః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, దీప్తమహాతేజాః=ప్రకాశించుచున్న గొప్ప తేజస్సు గలవాడు !

తా. పిమ్మట శత్రుసంహారకుడైన రాముడు విభీషణునితో ఇట్లు పలికెను. "ఆహా ! రాక్షసరాజైన రావణుడు తేజస్సుతో ఎంత గొప్పగా ప్రకాశించుచున్నాడు !" 26

మూ. ఆదిత్య ఇవ దుష్ప్రేక్ష్యో రశ్మిభిర్భాతి రావణః,
న వ్యక్తం లక్ష్యతే హ్యస్య రూపం తేజఃసమావృతమ్. 27

ప్ర. అ. రావణః=రావణుడు, రశ్మిభిః=కిరణములచేత, ఆదిత్యః ఇవ=సూర్యుడు వలె, దుష్ప్రేక్ష్యః=చూడ శక్యముకానివాడై, భాతి= ప్రకాశించుచున్నాడు. అస్య=ఈతనియొక్క, తేజఃసమావృతమ్=తేజస్సుచేత కప్పబడిన, రూపమ్=రూపము, వ్యక్తమ్=స్పష్టముగా, న లక్ష్యతే హి=చూడబడుటలేదు.

తా. కిరణములు వ్యాపించి ఉండుటచేత సూర్యుడు వలె ఈ రావణుడు చూచుటకు శక్యము కాకుండా ఉన్నాడు. చుట్టూ తేజస్సుతో నిండిన ఈతని

మూ. దేవదానవవీరాణాం వపుర్నైవంవిధం భవేత్,
యాదృశం రాక్షసేన్ద్రస్య వపురేతద్విరాజతే. 28

ప్ర. అ. దేవదానవవీరాణామ్=దేవతలలో వీరులయొక్క, దానవులలో వీరులయొక్క, వపుః=శరీరము, రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, ఏతత్=ఈ, వపుః= శరీరము, యాదృశమ్=ఎట్టిదిగా, విరాజతే=ప్రకాశించుచున్నదో, ఏవం విధమ్=ఇట్టిదిగా, న భవేత్=ఉండదు.

తా. దేవదానవీరుల శరీరము కూడ ఈ రావణుని శరీరము ఎట్లు ప్రకాశించుచున్నదో అట్లు ప్రకాశించదు. 28

మూ. సర్వే పర్వతసంకాశాః సర్వే పర్వతయోధినః,
సర్వే దీప్తాయుధధరా యోధాశ్చాస్య మహాత్మనః. 29

ప్ర. అ. మహాత్మనః=మహాత్ముడైన, అస్య=ఇతనియొక్క, యోధాః= యోధులు, సర్వే=అందరూ, పర్వతసంకాశాః=పర్వతములతో సమానులు. సర్వే=అందరూ, పర్వతయోధినః=పర్వతములతో యుద్ధము చేయువారు, సర్వే=అందరూ, దీప్తాయుధధరాః=ప్రజ్వలించుచున్న ఆయుధములు ధరించినవారు.

తా. మహాత్ముడైన ఇతని యోధు లందరూ పర్వతముల వలె ఉన్నారు. అందరూ పర్వతాలతో యుద్ధము చేయగలిగినవారే. అందరూ ప్రకాశించుచున్న ఆయుధాలు ధరించుచున్నవారే. 29

మూ. విభాతి రక్షోరాజోఽసౌ ప్రదీప్తైర్భీమదర్శనైః,
భూతైః పరివృతైస్తీక్ష్ణైర్దేహవద్భిరివాన్తకః. 30

ప్ర. అ. ప్రదీప్తైః=ప్రజ్వలించుచున్న, భీమదర్శనైః=భయంకరమైన దర్శనము గల, తీక్ష్ణైః=క్రూరులైన, దేహవద్భిః=పెద్ద దేహము గల, పరివృతైః=చుట్టూ ఉన్న, భూతైః=భూతములతో, అసౌ=ఈ, రక్షోరాజః=రాక్షసరాజు, అన్తకః ఇవ= యముడు వలె, భాతి= ప్రకాశించుచున్నాడు.

తా. ప్రకాశించుచున్నవారు, చూచుటకు భయమును కలిగించువారు, క్రూరులు, పెద్ద దేహములు గలవారు అయిన చుట్టూ ఉన్న భూతములతో ఈ రాక్షసరాజు యముడు వలె ప్రకాశించుచున్నాడు. 30

మూ. దిష్ట్యాయమద్య పాపాత్మా మమ దృష్టిపథం గతః,
అద్య క్రోధం విమోక్ష్యామి సీతాహరణసంభవమ్. 31

అయమ్=ఇతడు, మమ=నాయొక్క, దృష్టిపథమ్=దృష్టిమార్గమును, గతః=పొంది వాడు, అద్య=ఇప్పుడు, సీతాహరణసంభవమ్=సీతను హరించుటవలన కలిగిన, క్రోధమ్=క్రోధమును, విమోక్ష్యామి=విడువగలను.

తా. దైవవశముచేత ఈ పాపాత్ముడు ఇప్పుడు నా కంట బడినాడు. ఇపుడు సీతను హరించుట వలన కలిగిన క్రోధమును వీనిమీద విడచెదను.31

మూ. ఏవముక్త్వా తతో రామో ధనురాదాయ వీర్యవాన్,
లక్ష్మణానుచరస్తస్థౌ సముద్ధృత్య శరోత్తమమ్. 32

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతుడైన, రామః=రాముడు, ఏవమ్= ఇట్లు, ఉక్త్వా=పలికి, తతః=అటుపిమ్మట, ధనుః=ధనస్సును, ఆదాయ=గ్రహించి, శరోత్తమమ్=ఉత్తమమైన శరమును, సముద్ధృత్య= ఎత్తి, లక్ష్మణానుచరః=లక్ష్మణుడు అనుచరుడుగా గలవాడై, తస్థౌ=నిలచెను.

తా. పరాక్రమవంతుడైన రాము డిట్లు పలికి, పిమ్మట ధనస్సు గ్రహించి, ఉత్తమమైన బాణమును తీసికొని, నిలబడెను. లక్ష్మణుడు రాముని వెనుకనే నిలచెను. 32

మూ. తతః స రక్షోధిపతిర్మహాత్మా
రక్షాంసి తాన్యాహ మహాబలాని,
ద్వారేషు చర్యాగృహగోపురేషు
సునిర్వృతాస్తిష్ఠత నిర్విశఙ్కాః. 33

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాత్మా=మహాత్ముడైన, సః=ఆ, రక్షోధిపతిః=రావణుడు, మహాబలాని=గొప్ప బలము గల, తాని=ఆ, రక్షాంసి=రాక్షసులను గూర్చి, ఆహ=పలికెను. ద్వారేషు= ద్వారములయందు, చర్యాగృహగోపురేషు=మహామార్గములలో ఉన్న గృహముల గోపురములయందు, సునిర్వృతాః=బాగా సుఖము గలవారై, నిర్విశఙ్కాః= భయము లేనివారై, తిష్ఠత=ఉండుడు.

తా. పిమ్మట మహాత్ముడైన ఆ రాక్షసరాజు బలవంతులైన ఆ రాక్షసులతో ఇట్లనెను-- "మీరు ద్వారములవద్దను, మహామార్గములలో ఉన్న గృహముల గోపురములందు ఏ భయము లేక సుఖముగా ఉండుడు". 33

మూ. ఇహాగతం మాం సహితం భవద్భి
ర్వనౌకసశ్ఛిద్రమిదం విదిత్వా,
శూన్యాం పురీం దుష్ప్రసహాం ప్రమథ్య
ప్రధర్షయేయుః సహసా సమేతాః 34

డికి, ఆగతమ్=వచ్చినవానినిగా, ఇదమ్=ఈ, ఛిద్రమ్= అవకాశమును, విదిత్వా=తెలిసికొని, వనౌకసః=వానరులు, సమేతాః= కలసినవారై, దుష్ప్రసహామ్=ఎదిరింప శక్యము కాని, శూన్యామ్=శూన్యమైన, పురీమ్=పట్టణమును, ప్రమథ్య=మథించి, సహసా=హటాత్తుగా, ప్రధర్షయేయుః=ధర్షించెదరు.

తా. నేను మీ అందరితో కలిపి ఇక్కడికి వచ్చినట్లుగా వానరులు తెలిసికొని, ఈ అవకాశము దొరకుటచే అందరూ కలిసి, ఎదిరింప శక్యము కాని శూన్యమైన లంకాపురిని క్షోభచెందు నట్లు చేసి హటాత్తుగా పీడించెదరు.

మూ. విసర్జయిత్వా సచివాంస్తతస్తాన్
గతేషు రక్షఃసు యథానియోగమ్,
వ్యదారయద్వానరసాగరౌఘం
మహోర్ఝషః పూర్ణమివార్ణవౌఘమ్. 35

ప్ర. అ. తాన్=ఆ, సచివాన్=సచివులను, విసర్జయిత్వా=పంపివేసి, తతః=అటుపిమ్మట, రక్షఃసు=రాక్షసులు, యథానియోగమ్= ఆజ్ఞానుసారముగా, గతేషు=వెళ్లినవారగుచుండగా, వానరసాగరౌఘమ్= వానరసముద్రముయొక్క ప్రవాహమును, మహోర్ఝషః=గొప్ప చేప, పూర్ణమ్=నిండిన, అర్ణవౌఘమ్ ఇవ=సముద్రజలసముదాయమును వలె, వ్యదారయత్=చీల్చివేసెను.

తా. ఆ మంత్రులను పంపివేసి, ఆ రాక్షసు లందరు ఆజ్ఞానుసారము వెళ్లిన పిమ్మట, గొప్ప చేప సముద్రజలసముదాయమును చీల్చినట్లు వానరసముద్ర ప్రవాహమును చీల్చివేసెను. 35

మూ. తమాపతన్తం సహసా సమీక్ష్య
దీప్తేషుచాపం యుధి రాక్షసేన్ద్రమ్,
మహత్సముత్పాట్య మహీధరాగ్రం
దుద్రావ రక్షోధిపతిం హరీశః. 36

ప్ర. అ. యుధి=యుద్ధమునందు, సహసా=శీఘ్రముగా, ఆపతన్తమ్=వచ్చిపడుచున్న, దీప్తేషుచాపమ్=ప్రకాశించుచున్న బాణములు ధనస్సు గల, రాక్షసేన్ద్రమ్=రావణుని, సమీక్ష్య=చూచి, హరీశః=సుగ్రీవుడు, మహత్=గొప్ప, మహీధరాగ్రమ్=పర్వతశిఖరమును, సముత్పాట్య= పెకలించి, రక్షోధిపతిమ్=ఆ రాక్షసరాజును గూర్చి, దుద్రావ=పరుగెత్తెను.

తా. ప్రకాశించు ధనుర్బాణములతో యుద్ధములో హటాత్తుగా వచ్చి మీద పడుచున్న, ఆ రావణుని చూచి, సుగ్రీవుడు పెద్ద పర్వతశిఖరమును పెకలించి, అతనిమీదికి పరుగెత్తెను. 36

మూ. తచ్ఛైలశృఙ్గం బహువృక్షసానుం
ప్రగృహ్య చిక్షేప నిశాచరాయ,
తమాపతన్తం సహసా సమీక్ష్య
చిచ్ఛేద బాణైస్తపనీయపుఙ్ఖైః. 37

ప్ర. అ. బహువృక్షసానుమ్=అనేకములైన వృక్షములు, చరియలు గల, తత్=ఆ, శైలశృఙ్గమ్=పర్వతశిఖరమును, ప్రగృహ్య=గ్రహించి, నిశాచరాయ=రాక్షసునకు, చిక్షేప=విసరెను. ఆపతన్తమ్=వచ్చుచున్న, తమ్=ఆ శిఖరమును, సమీక్ష్య=చూచి, సహసా=వెంటనే, తపనీయపుఙ్ఖైః=బంగారు పొన్నులు గల, బాణైః=బాణములచేత, చిచ్ఛేద=ఛేదించెను.

తా. అనేకవృక్షములు, చరియలు గల ఆ పర్వతశిఖరమును సుగ్రీవుడు రావణుని మీదకి విసరగా ఆతడు వెంటనే దానిని బంగారు పొన్నులు గల బాణములతో ఛేదించెను. 37

మూ. తస్మిన్ ప్రవృద్ధోత్తమసానువృక్షే
శృఙ్గే విదీర్ణే పతితే పృథివ్యామ్,
మహాహికల్పం శరమన్తకాభం
సమాదధే రాక్షసలోకనాథః. 38

ప్ర. అ. తస్మిన్=ఆ, ప్రవృద్ధోత్తమసానువృక్షే=వృద్ధిచెందిన ఉత్తమములైన చరియలు, చెట్లూ గల, శృఙ్గే=శిఖరము, విదీర్ణే=చీల్చబడినదై, పృథివ్యామ్=నేలమీద, పతితే=పడినదగుచుండగా, రాక్షసలోకనాథః= రావణుడు, మహాహికల్పమ్=మహాసర్పమువంటి, అన్తకాభమ్=యమునితో సమానమైన, శరమ్=శరమును, సమాదధే=సంధించెను.

తా. బాగా పెరిగిన ఉత్తమములైన వృక్షములతోను, చరియలతోను నిండిన ఆ శిఖరము చీల్చబడి నేలమీద పడిపోయిన పిమ్మట రావణుడు యమునితో సమానమైన మహాసర్పము వంటి బాణమును సంధించెను. 38

మూ. స తం గృహీత్వాశనితుల్యవేగం
సవిస్ఫులిఙ్గజ్వలనప్రకాశమ్,
బాణం మహేన్ద్రాశనితుల్యవేగం
చిక్షేప సుగ్రీవవధాయ రుష్టః. 39

ప్ర. అ. రుష్టః=కోపించిన, సః=ఆ రావణుడు, అశనితుల్యవేగమ్=పిడుగుతో సమానమైన వేగము గల, సవిస్ఫులిఙ్గజ్వలనప్రకాశమ్=అగ్నికణాలతో

వజ్రాయుధముతో సమానమైన వేగము గల, తం బాణమ్=ఆ బాణమును, గృహీత్వా=గ్రహించి, సుగ్రీవవధాయ=సుగ్రీవుని వధకొరకు, చిక్షేప=విసిరెను.

తా. ఆ రావణుడు కోపించినవాడై పిడుగుతోను, ఇంద్రుని వజ్రాయుధముతోను సమానమైన వేగము గలది కణములతో కూడిన అగ్ని వంటి ప్రకాశము గలది అయిన ఆ బాణమును గ్రహించి, సుగ్రీవుని చంపుటకై ప్రయోగించెను. 39

మూ. స సాయకో రావణబాహుముక్తః
శక్రాశనిప్రఖ్యవపుఃప్రకాశమ్,
సుగ్రీవమాసాద్య బిభేద వేగా
ద్గుహేరితా క్రౌఞ్చమివోగ్రశక్తిః. 40

ప్ర. అ. రావణబాహుముక్తః=రావణుని బాహువుచేత విడవబడిన, సః సాయకః=ఆ బాణము, శక్రాశనిప్రఖ్యవపుఃప్రకాశమ్=ఇంద్రుని వజ్రాయుధముతో సమానమైన శరీరప్రకాశము గల, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, ఆసాద్య=పొంది, గుహేరితా=గుహునిచేత ప్రయోగింపబడిన, ఉగ్రశక్తిః=ఉగ్రమైన శక్తి, క్రౌఞ్చమివ=క్రౌంచపర్వతమును వలె, వేగాత్=వేగమువలన, బిభేద= భేదించెను.

తా. రావణుని బాహువులచేత విడవబడిన ఆ బాణము ఇంద్రుని వజ్రాయుధముతో సమానమైన శరీరముతో ప్రకాశించుచున్న సుగ్రీవుని పొంది కుమారస్వామి ప్రయోగించిన ఉగ్రమైన శక్తి క్రౌంచపర్వతమును వలె వేగముతో ఆతని శరీరమును భేదించెను. 40

మూ. స సాయకార్తో విపరీతచేతాః
కూజన్ పృథివ్యాం నిపపాత వీరః,
తం వీక్ష్య భూమౌ పతితం విసంజ్ఞం
నేదుః ప్రహృష్టా యుధి యాతుధానాః. 41

ప్ర. అ. సః వీరః=ఆ వీరుడు, సాయకార్తః=బాణముచేత పీడితుడై, విపరీతచేతాః=తిరిగిపోయిన చిత్తముగలవాడై, కూజన్=అరచుచు, పృథివ్యామ్=నేల మీద, నిపపాత=పడెను. యుధి=యుద్ధమునందు, విసంజ్ఞమ్=సంజ్ఞపోయిన, భూమౌ=నేలమీద, పతితమ్=పడిన, తమ్=ఆతనిని, వీక్ష్య=చూచి, యాతుధానాః=రాక్షసులు, ప్రహృష్టాః=సంతోషించినవారై, నేదుః=ధ్వనిచేసిరి.

తా. వీరుడైన ఆ సుగ్రీవుడు బాణముచేత పీడితుడై, చిత్తము వికారము చెందగా అరచుచు నేలమీద పడిపోయెను. యుద్ధములో స్పృహ తప్పి నేలమీద

మూ. తతో గవాక్షో గవయః సుషేణ
స్త్వథర్షభో జ్యోతిముఖో నలశ్చ,
శైలాన్ సముత్పాట్య వివృద్ధకాయాః
ప్రదుద్రువుస్తం ప్రతి రాక్షసేన్ద్రమ్. 42

ప్ర. అ. తతః=అటుపిమ్మట, గవాక్షః=గవాక్షుడు, గవయః= గవయుడు, సుషేణః=సుషేణుడు, అథ=మరియు, ఋషభః=ఋషభుడు, జ్యోతిముఖః=జ్యోతిర్ముఖుడు, నలశ్చ=నలుడు, శైలాన్=పర్వతములను, సముత్పాట్య=పెకలించి, వివృద్ధకాయాః=వృద్ధిపొందిన శరీరములు గలవారై, తమ్=ఆ, రాక్షసేన్ద్రం ప్రతి=రావణుని గూర్చి, ప్రదుద్రువుః=పరుగెత్తిరి.

తా. పిమ్మట గవాక్షుడు, గవయుడు, సుషేణుడు, ఋషభుడు, జ్యోతిర్ముఖుడు, నలుడు పర్వతములను పెకలించి, పెంచబడిన శరీరములతో ఆ రావణునిమీదికి పరుగెత్తి వెళ్లిరి. 42

మూ. తేషాం ప్రహారాన్ స చకార మోఘాన్
రక్షోధిపో బాణశతైః శితాగ్రైః,
తాన్వానరేన్ద్రానపి బాణజాలై
ర్బిభేద జామ్బూనదచిత్రపుఙ్ఖైః. 43

ప్ర. అ. సః రక్షోధిపః=ఆ రాక్షసరాజు, శితాగ్రైః=వాడియైన అగ్రభాగములు గల, బాణశతైః=వందలకొలది బాణములచేత, తేషామ్=వాళ్ల యొక్క, ప్రహారాన్=దెబ్బలను, మోఘాన్=వ్యర్థమైనవాటినిగా, చకార=చేసెను. జామ్బూనదచిత్రపుఙ్ఖైః=బంగారముచేత చిత్రమైన పొన్నులు గల, బాణజాలైః=బాణసముదాయములచేత, తాన్=ఆ, వానరేన్ద్రానపి=వానరనాయకులను కూడ, బిభేద=భేదించెను.

తా. ఆ రాక్షసరాజు వాడియైన అగ్రభాగములు గల బాణములతో ఆ వానరుల ఆయుధములను వ్యర్థమయే టట్లు చేసి బంగారముచేత చిత్రమైన పొన్నులు గల బాణములతో వారి శరీరములు కూడ భేదించెను. 43

మూ. తే వానరేన్ద్రాస్త్రిదశారిబాణై
ర్భిన్నా నిపేతుర్భువి భీమకాయాః,
తతస్తు తద్వానరసైన్యముగ్రం
ప్రచ్ఛాదయామాస స బాణజాలైః. 44

ప్ర. అ. భీమకాయాః=భయంకరమైన శరీరములు గల, తే వాన

భిన్నాః= భేదింపబడినవారై, భువి=నేలమీద, నిపేతుః=పడిరి. తతః=అటుపిమ్మట, సః=అతడు, బాణజాలైః=బాణముల సముదాయములతో, ఉగ్రమ్= భయంకరమైన, తత్ వానరసైన్యమ్=ఆ వానరసైన్యమును, ప్రచ్ఛాదయామాస= కప్పెను.

తా. భయంకరములైన శరీరములు గల ఆ వానరనాయకులు రావణుని బాణముల దెబ్బలకు బ్రద్దలైన శరీరములతో మూర్ఛచెంది నేలమీద పడిరి. పిమ్మట ఆ రావణుడు భయంకరమైన ఆ వానరసైన్యమును బాణసముదాయములతో కప్పివేసెను. 44

మూ. తే వధ్యమానాః పతితాశ్చ వీరా
నానద్యమానా భయశల్యవిద్ధాః,
శాఖామృగా రావణసాయకార్తా
జగ్ముః శరణ్యం శరణం స్మ రామమ్. 45

ప్ర. అ. వధ్యమానాః=కొట్టబడుచున్నవారు, పతితాః=పడిపోయినవారు, నానద్యమానాః=ఎక్కువగా ధ్వని చేయుచున్నవారు, భయశల్యవిద్ధాః=భయ మనే శల్యముచేత కొట్టబడినవారు, వీరాః=వీరులు అయిన, తే శాఖామృగాః=ఆ వానరులు, రావణసాయకార్తాః=రావణుని బాణములచేత పీడితులై, శరణ్యమ్= శరణాగతరక్షకుడైన, రామమ్=రాముణ్ణి, శరణం జగ్ముః స్మ=శరణుపొందిరి.

తా. రావణుడు బాణములతో కొట్టగా నేలపై పడిపోవుచు, భయ మను శల్యముచేత కొట్టబడి బిగ్గరగా అరచుచున్న ఆ వానరవీరులు రావణుని బాణములచేత పీడితులై సర్వలోకరక్షకుడైన రాముని శరణుజొచ్చిరి. 45

మూ. తతో మహాత్మా స ధనుర్ధనుష్మా
నాదాయ రామః సహసా జగామ,
తం లక్ష్మణః ప్రాఞ్జలిరభ్యుపేత్య
ఉవాచ వాక్యం పరమార్థయుక్తమ్. 46

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాత్మా=మహాత్ముడు, ధనుష్మాన్= ధను ర్ధరుడు అయిన, సః రామః=ఆ రాముడు, ధనుః=ధనస్సును, ఆదాయ=గ్రహించి, సహసా=వెంటనే, జగామ=వెళ్లెను. లక్ష్మణః=లక్ష్మణుడు, తమ్=రాముణ్ణి, అభ్యుపేత్య=సమీపించి, ప్రాఞ్జలిః=కట్టబడిన దోసిలి కలవాడై, పరమార్థయు క్తమ్=ఉత్తమమైన అర్థముతో కూడిన, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. అప్పుడు ఉత్తమధనుర్ధారియైన మహాత్ముడైన రాముడు ధనస్సు ధరించి వెంటనే ముందుకు వచ్చెను. లక్ష్మణుడు రాముని దగ్గరకు వెళ్లి,

మూ. కామమార్యః సుపర్యాప్తో వధాయాస్య దురాత్మనః,
విధమిష్యామ్యహం చైతమనుజానీహి మాం విభో. 47

ప్ర. అ. దురాత్మనః=దురాత్ముడైన, అస్య=ఈ రావణునియొక్క, వధాయ=వధకొరకు, ఆర్యః=పూజ్యుడవైన నీవు, సుపర్యాప్తః కామమ్= చాలినవాడవే. విభో=ఓ! ప్రభూ! అహమ్=నేను, ఏతమ్=వీనిని, విధమిష్యామి=చంపెదను. మామ్=నన్ను, అనుజానీహి=అనుమతించుము.

తా. ప్రభూ! ఈ దురాత్ముణ్ణి చంపుటకు నీవు సమర్థుడవనుటలో సందేహము లేదు. ఈతనిని నేను చంపెదను, నాకు అనుజ్ఞ ఇమ్ము. 47

మూ. తమబ్రవీన్మహాతేజా రామః సత్యపరాక్రమః,
గచ్ఛ యత్నపరశ్చాపి భవ లక్ష్మణ సంయుగే. 48

ప్ర. అ. సత్యపరాక్రమః=సత్యమైన పరాక్రమము గల, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రామః=రాముడు, తమ్=ఆ లక్ష్మణుని గూర్చి, అబ్రవీత్= పలికెను. లక్ష్మణ=లక్ష్మణా! గచ్ఛ=వెళ్లుము. సంయుగే=యుద్ధమునందు, యత్నపరశ్చాపి=ప్రయత్నమునందు ఆసక్తికలవాడవుగా కూడ, భవ=అగుము.

తా. మహాతేజశ్శాలి, సత్యమైన పరాక్రమము గలవాడు అయిన రాముడు ఆతనితో ఇట్లనెను -- "లక్ష్మణా! వెళ్లుము. యుద్ధములో జాగరూకతతో యత్నము చేయుము." 48

మూ. రావణో హి మహావీర్యో రణేఽద్భుతపరాక్రమః,
త్రైలోక్యేనాపి సంక్రుద్ధో దుష్ప్రసహ్యో న సంశయః. 49

ప్ర. అ. రావణః=రావణుడు, మహావీర్యః=గొప్ప వీర్యము గలవాడు, రణే=యుద్ధమునందు, అద్భుతపరాక్రమః=ఆశ్చర్యకరమైన పరాక్రమము గలవాడు. సంక్రుద్ధః=కోపించిన ఇతడు, త్రైలోక్యేనాపి=మూడు లోకములచేతను కూడ, దుష్ప్రసహ్యః=సహింప శక్యము కానివాడు. సంశయః= సంశయము, న=లేదు.

తా. "రావణుడు గొప్ప శక్తి కలవాడు. యుద్ధమునందు ఆశ్చర్యకరమైన పరాక్రమమును చూపగలవాడు. ఇతడు కోపించినచో మూడు లోకములూ కూడ ఇతని ముందు నిలువజాలవు. సందేహము లేదు." 49

మూ. తస్య చ్ఛిద్రాణి మార్గస్వ స్వచ్ఛిద్రాణి చ లక్షయ,
చక్షుషా ధనుషాత్మానం గోపాయస్వ సమాహితః. 50

ప్ర. అ. తస్య=వానియొక్క, ఛిద్రాణి=లోపములను, మార్గస్వ=

సమాహితః=సావధానచిత్తుడవై, చక్షుషా=నేత్రముతోను, ధనుషా= ధనస్సుతోను, ఆత్మానమ్=తనను, గోపాయస్వ=రక్షించుకొనుము.

తా. "అతనిలో ఉన్న లోపములను వెదకి తెలిసికొనుము; నీలో ఉన్న లోపములను గూడ గ్రహించుము. నేత్రములతోను, ధనస్సుతోను కూడ నిన్ను నువ్వు రక్షించుకొనుము." 50

మూ. రాఘవస్య వచః శ్రుత్వా సంపరిష్వజ్య పూజ్య చ,
అభివాద్య చ రామాయ యయౌ సౌమిత్రిరాహవమ్. 51

ప్ర. అ. సౌమిత్రిః=లక్ష్మణుడు, రాఘవస్య=రామునియొక్క, వచః= వచనమును, శ్రుత్వా=విని, సంపరిష్వజ్య=కౌగలించుకొని, పూజ్య చ= పూజించి, రామాయ=రామునకు, అభివాద్య చ=నమస్కరించి, ఆహవమ్= యుద్ధమును గూర్చి, యయౌ=వెళ్లెను.

తా. లక్ష్మణుడు రాముని మాటలు విని, రాముని కౌగలించుకొని, పూజించి, అభివాదనము చేసి యుద్ధమునకు వెళ్లెను. 51

మూ. స రావణం వారణహస్తబాహుం
దదర్శ భీమోద్యతదీప్తచాపమ్,
ప్రచ్ఛాదయన్తం శరవృష్టిజాలై
స్తాన్వానరాన్ భిన్నవికీర్ణదేహాన్. 52

ప్ర. అ. సః=లక్ష్మణుడు, వారణహస్తబాహుమ్=ఏనుగతొండమువంటి బాహువులు గలవాడు, భీమోద్యతదీప్తచాపమ్=ఎత్తబడిన భయంకరమైన ప్రకాశించుచున్న ధనస్సు కలవాడు, భిన్నవికీర్ణదేహాన్=బ్రద్దలుకొట్టబడిన, ఇటునటు చిమ్మివేయబడిన దేహములు గల, తాన్=ఆ, వానరాన్=వానరులను, శరవృష్టి జాలైః=బాణవర్షసముదాయములచేత, ప్రచ్ఛాదయన్తమ్= కప్పుచున్నవాడు అయిన, రావణమ్=రావణుని, దదర్శ=చూచెను.

తా. ఏనుగతొండము వంటి బాహువులు గల రావణుడు అప్పుడు భయంకరమైన ప్రకాశించుచున్న ధనస్సును ఎత్తి బాణవర్షసముదాయములచేత వానరులను కప్పివేయుచుండెను. వాళ్ల దేహములు బ్రద్దలైపోయి చెల్లాచెదరుగ పడుచుండెను. అట్టి రావణుని లక్ష్మణుడు చూచెను. 52

మూ. తమాలోక్య మహాతేజా హనూమాన్మారుతాత్మజః,
నివార్య శరజాలాని విదుద్రావ స రావణమ్. 53

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, మారుతాత్మజః=వాయుపు

చూచి, శరజాలాని=బాణసముదాయములను, నివార్య=నివారించి, రావణమ్=రావణుని గూర్చి, విదుద్రావ=పరుగెత్తెను.

తా. గొప్ప తేజస్సు గల, వాయుపుత్రుడైన హనుమంతుడు రావణుని చూచి, ఆతడు ప్రయోగించుచున్న బాణసముదాయములను అడ్డుకొనుచు ఆతనిమీదికి శీఘ్రముగా వెళ్లెను. 53

మూ. రథం తస్య సమాసాద్య బాహుముద్యమ్య దక్షిణమ్,
త్రాసయన్ రావణం ధీమాన్ హనూమాన్వాక్యమబ్రవీత్. 54

ప్ర. అ. ధీమాన్=బుద్ధిమంతుడైన, హనుమాన్=హనుమంతుడు, తస్య=వానియొక్క, రథమ్=రథమును, సమాసాద్య=సమీపించి, దక్షిణమ్=కుడిదైన, బాహుమ్=బాహువును, ఉద్యమ్య=ఎత్తి, త్రాసయన్=భయపెట్టుచు, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. బుద్ధిమంతుడైన హనుమంతుడు రావణుని రథము దగ్గరకు వెళ్లి, కుడిచెయ్యి ఎత్తి, ఆతనిని భయపెట్టుచు ఇట్లనెను. 54

మూ. దేవదానవగన్ధర్వైర్యక్షైశ్చ సహరాక్షసైః,
అవధ్యత్వం త్వయా ప్రాప్తం వానరేభ్యస్తు తే భయమ్. 55

ప్ర. అ. దేవదానవగన్ధర్వైః=దేవతలచేత, దానవులచేత, గంధర్వుల చేత, సహరాక్షసైః=రాక్షసులతో కూడిన, యక్షైశ్చ=యక్షులచేత, అవధ్యత్వమ్=చంపశక్యముకాకపోవుట, త్వయా=నీచేత, ప్రాప్తమ్=పొందబడినది. తే= నీకు, వానరేభ్యస్తు=వానరులనుండైతే, భయమ్=భయము.

తా. నీవు దేవ - దానవ - గంధర్వ - యక్ష - రాక్షసులు చంపుటకు శక్యముకాకుండు నట్లు వరము సంపాదించినావు. కాని వానరులనుండి నీకు భయ ముండనే ఉన్నది. 55

మూ. ఏష మే దక్షిణో బాహుః పఞ్చశాఖః సముద్యతః,
విధమిష్యతి తే దేహే భూతాత్మానం చిరోషితమ్. 56

ప్ర. అ. మే=నాయొక్క, పఞ్చశాఖః=ఐదు వ్రేళ్లు గల, ఏషః=ఈ, సముద్యతః=ఎత్తబడిన, దక్షిణః బాహుః=కుడిచెయ్యి, తే=నీయొక్క, దేహే=దేహమునందు, చిరోషితమ్=చిరకాలము పాటు ఉన్న, భూతాత్మానమ్=జీవాత్మను, విధమిష్యతి=ధ్వంసముచేయగలదు.

తా. పైకి ఎత్తబడిన ఐదు వ్రేళ్లు గల కుడి చెయ్యి చిరకాలమునుండి

మూ. శ్రుత్వా హనుమతో వాక్యం రావణో భీమవిక్రమః,
సంరక్తనయనః క్రోధాదిదం వచనమబ్రవీత్. 57

ప్ర. అ. భీమవిక్రమః=భయంకరమైన పరాక్రమము గల, రావణః=రావణుడు, హనుమతః=హనుమంతునియొక్క, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, క్రోధాత్=కోపమువలన, సంరక్తనయనః=ఎఱ్ఱనైన నేత్రములు గలవాడై, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. భయంకరమైన పరాక్రమము గల రావణుడు హనుమంతుని మాటలు విని కోపముచేత కళ్లు ఎఱ్ఱబడగా, ఇట్లు పలికెను. 57

మూ. క్షిప్రం ప్రహర నిఃశఙ్కం స్థిరాం కీర్తిమవాప్నుహి,
తతస్త్వాం జ్ఞాతవిక్రాన్తం నాశయిష్యామి వానర. 58

ప్ర. అ. వానర=వానరుడా ! నిఃశఙ్కమ్=సందేహము లేకుండగా, క్షిప్రమ్=శీఘ్రముగా, ప్రహర=కొట్టుము. స్థిరామ్=స్థిరమైన, కీర్తిమ్=కీర్తిని, అవాప్నుహి=పొందుము. తతః=అటుపిమ్మట, జ్ఞాతవిక్రాన్తమ్=తెలియబడిన పరాక్రమము గల, త్వామ్=నిన్ను, నాశయిష్యామి=నశింపచేసెదను.

తా. వానరుడా ! నిఃసందేహముగా వెంటనే కొట్టుము. స్థిరమైన కీర్తిని పొందుము. నీ పరాక్రమ మెంతటిదో తెలిసికొనిన పిమ్మట నిన్ను చంపివేసెదను. 58

మూ. రావణస్య వచః శ్రుత్వా వాయుసూనుర్వచోఽబ్రవీత్,
ప్రహతం హి మయా పూర్వమక్షం తవ సుతం స్మర. 59

ప్ర. అ. రావణస్య=రావణునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, వాయుసూనుః=హనుమంతుడు, వచః=వచనమును, అబ్రవీత్= పలికెను. మయా=నీచేత, పూర్వమ్=పూర్వము, ప్రహతమ్=కొట్టబడిన(చంపబడిన), తవ సుతమ్=నీకుమారుడైన, అక్షమ్=అక్షుణ్ణి, స్మర=స్మరించుము.

తా. రావణుని మాటలు విని హనుమంతు డిట్లు పలికెను. "పూర్వము నేను నీ కుమారుడైన అక్షుణ్ణి చంపినాను. ఆ విషయమును గుర్తుకు తెచ్చుకొనుము". 59

మూ. ఏవముక్తో మహాతేజా రావణో రాక్షసేశ్వరః,
ఆజఘానానిలసుతం తలేనోరసి వీర్యవాన్. 60

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, మహాతేజాః=గొప్ప తేజస్సు

ణుడు, అనిలసుతమ్=హనుమంతుని, తలేన=అరచేయితో, ఉరసి=వక్షఃస్థలమునందు, ఆజఘాన=కొట్టెను.

తా. మహాతేజఃశాలి, పరాక్రమవంతుడు, రాక్షసరాజు అయిన రావణుడు హనుమంతుని మాటలు విని ఆతనిని అరచేతితో వక్షఃస్థలముమీద కొట్టెను. 60

మూ. స తలాభిహతస్తేన చచాల చ ముహుర్ముహుః,
స్థితో ముహూర్తం తేజస్వీ స్థైర్యం కృత్వా మహామతిః, 61
ఆజఘాన చ సంక్రుద్ధస్తలేనైవామరద్విషమ్.

ప్ర. అ. తేన=రావణునిచేత, తలాభిహతః=అరచేతితో కొట్టబడిన, సః= ఆతడు, ముహుర్ముహుః=మాటిమాటికి, చచాల చ=చలించెను. తేజస్వీ= తేజస్సు కలవాడు, మహామతిః=గొప్ప బుద్ధి గలవాడు అయిన హను మంతుడు, ముహూర్తమ్=ముహూర్తకాలము, స్థితః=నిలచినవాడై, స్థైర్యమ్= స్థిరత్వమును, కృత్వా=చేసి, సంక్రుద్ధః=కోపించినవాడై, తలేనైవ= అరచేతితోనే, అమరద్విషమ్=దేవతల శత్రువైన రావణుని, ఆజఘాన=కొట్టెను.

తా. ఆ రావణుని అరచేతి దెబ్బ తగలగానే హనుమంతుడు చాలసార్లు తూలిపోయెను. తేజఃశాలి, గొప్ప బుద్ధిగలవాడు అయిన హనుమంతుడు ముహూర్తకాలము నిలబడి, నిలదొక్కుకొని ఆ రావణుని అరచేతితోనే కొట్టెను.

మూ. తతః స తేనాభిహతో వానరేణ మహాత్మనా, 62
దశగ్రీవః సమాధూతో యథా భూమిచలేఽచలః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాత్మనా=మహాత్ముడైన, తేన వాన రేణ=ఆ వానరునిచేత, అభిహతః=కొట్టబడిన, దశగ్రీవః=రావణుడు, భూమిచలే= భూమి కంపించినప్పుడు, అచలః యథా=పర్వతము వలె, సమాధూతః= కదల్చబడెను.

తా. మహాత్ముడైన హనుమంతునిచేత కొట్టబడిన ఆ దశకంఠుడు భూమి కంపించినపుడు పర్వతము కంపించినట్లు కంపించెను. 62

మూ. సంగ్రామే తం తథా దృష్ట్వా రావణం తలతాడితమ్, 63
ఋషయో వానరాః సిద్ధా నేదుర్దేవాః సహాసురైః.

ప్ర. అ. సంగ్రామే=యుద్ధమునందు, తథా=అట్లు, తలతాడితమ్=అరచే తితో కొట్టబడిన, తం రావణమ్=ఆ రావణుని, దృష్ట్వా=చూచి, ఋషయః=ఋషులు, వానరాః=వానరులు, సిద్ధాః=సిద్ధులు, అసురైః సహ=అసురులతో కూడ, దేవాః=దేవ తలు, నేదుః=ధ్వనిచేసిరి.

తా. యుద్ధములో అరచేతితో కొట్టబడిన ఆ రావణుని చూచి, ఋషులు, వానరులు, సిద్ధులు, దేవతలు, అసురులు ఆశ్చర్యముతో ధ్వనిచేసిరి.63

మూ. అథాశ్వస్య మహాతేజా రావణో వాక్యమబ్రవీత్, 64
సాధు వానర వీర్యేణ శ్లాఘనీయోఽసి మే రిపుః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రావణః=రావణుడు, ఆశ్వస్య=ఊరడిల్లి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను. వానర=వానరుడా ! సాధు=బాగు ! బాగు ! వీర్యేణ=పరాక్రమముచేత, శ్లాఘనీయః=శ్లాఘింపతగిన, మే రిపుః=నా శత్రువుగా, అపి=అయివున్నావు.

తా. పిమ్మట గొప్ప తేజస్సు గల రావణుడు స్పృహ తెచ్చుకొని ఇట్లు పలికెను. "ఓ ! వానరుడా ! బాగు ! బాగు ! పరాక్రమముచేత నీవు నాకు తగిన శ్లాఘనీయుడవైన శత్రువుగా ఉన్నావు." 64

మూ. రావణేనైవముక్తస్తు మారుతిర్వాక్యమబ్రవీత్, 65
ధిగస్తు మమ వీర్యస్య యత్త్వం జీవసి రావణ.

ప్ర. అ. రావణేన=రావణునిచేత, ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, మారుతిః=హనుమంతుడు, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను. రావణ=రావణా ! మమ=నాయొక్క, వీర్యస్య=వీర్యమునకు, ధిక్ అస్తు=నింద అగుగాక, యత్=ఎందువలన, త్వమ్=నీవు, జీవసి= జీవించి ఉన్నావో.

తా. రావణుని మాటలు విని హనుమంతు డిట్లు పలికెను. "రావణా ! ఛీ ! నా బలము ఏమి బలము ! నీవింకా జీవించియే ఉన్నావు !" 65

మూ. సకృత్తు ప్రహరేదానీం దుర్బుద్ధే కిం వికత్థసే, 66
తతస్త్వాం మామకో ముష్టిర్నయిష్యతి యమక్షయమ్.

ప్ర. అ. దుర్బుద్ధే=చెడ్డబుద్ధికలవాడా ! కిం వికత్థసే=ఎందుకు బడాయి చెప్పకొనుచున్నావు ? ఇదానీమ్=ఇప్పుడు, సకృత్=ఒక పర్యాయము, ప్రహర=కొట్టుము. తతః=అటుపిమ్మట, మామకః=నా సంబంధమైన, ముష్టిః=పిడికిలి, త్వామ్=నిన్ను, యమక్షయమ్=యమలోకమును, నయిష్యతి=పొందించగలదు.

తా. "ఓ ! దుర్బుద్ధీ ! బడాయి ఎందుకు చెప్పకొనెదవు ! ఇప్పుడు నన్నొక పర్యాయము కొట్టుము. అటు పిమ్మట నా పిడికిలి నిన్ను యమలోకమునకు పంపివేయగలదు." 66

మూ. తతో మారుతివాక్యేన కోపస్తస్య తదాజ్వలత్, 67

పాతయామాస వేగేన వానరోరసి వీర్యవాన్. 68

ప్ర. అ. తతః=పిమ్మట, మారుతివాక్యేన=హనుమంతుని మాటలచేత, తదా=అప్పుడు, తస్య=రావణునియొక్క, కోపః=కోపము, అజ్వలత్=ప్రజ్వలించెను. సంరక్తనయనః=ఎఱ్ఱనైన నేత్రములు కలవాడై, యత్నాత్=ప్రయత్నమువలన, దక్షిణమ్=కుడిదైన, ముష్టిమ్=పిడికిలిని, ఉద్యమ్య=ఎత్తి, వీర్యవాన్=పరాక్రమవంతుడైన రావణుడు, వేగేన= వేగముతో, వానరోరసి=హనుమంతుని వక్షఃస్థలముమీద, పాతయామాస= పడవేసెను.

తా. హనుమంతుని మాటలు వినగానే రావణుని కోపము ఎక్కువయ్యెను. పరాక్రమవంతుడైన అతడు బాగా ఎఱ్ఱబడిన నేత్రములతో చూచుచు, ప్రయత్నపూర్వకముగా కుడిపిడికిలి ఎత్తి వేగముగా హనుమంతుని వక్షస్థలముమీద పడవేసెను. 67, 68

మూ. హనూమాన్ వక్షసి వ్యూఢే సంచచాల పునః పునః,
విహ్వలం తం తదా దృష్ట్వా హనూమన్తం మహాబలమ్, 69
రథేనాతిరథః శీఘ్రం నీలం ప్రతి సమభ్యగాత్.

ప్ర. అ. వ్యూఢే=విశాలమైన, వక్షసి=వక్షఃస్థలమునందు కొట్టబడిన, హనూమాన్=హనుమంతుడు, పునః పునః=మాటిమాటికి, సంచచాల= చలించెను. విహ్వలమ్=వ్యాకులుడైన, మహాబలమ్=గొప్ప బలము గల, తం హనూమన్తమ్=ఆ హనుమంతుణ్ణి, దృష్ట్వా=చూచి, అతిరథః=అతిరథుడైన రావణుడు, రథేన=రథముచేత, శీఘ్రమ్=శీఘ్రముగా, నీలం ప్రతి=నీలుణ్ణి గూర్చి, సమభ్యగాత్=వెళ్లెను.

తా. విశాలమైన వక్షస్థలముమీద కొట్టబడిన హనుమంతుడు ఎక్కువగా తూలిపోయెను. మహాబలవంతుడైన హనుమంతుడు ఆ విధముగా వ్యాకులుడై ఉండుట చూచి అతిరథుడైన రావణుడు రథముచేత నీలునిమీదకు వెళ్ళెను.

మూ. రాక్షసానామధిపతిర్దశగ్రీవః ప్రతాపవాన్, 70
పన్నగప్రతిమైర్భీమైః పరమర్మాభిభేదనైః,
శరైరాదీపయామాస నీలం హరిచమూపతిమ్. 71

ప్ర. అ. రాక్షసానామ్=రాక్షసులయొక్క, అధిపతిః=అధిపతీ, ప్రతాపవాన్=ప్రతాపవంతుడూ అయిన, దశగ్రీవః=రావణుడు, పన్నగప్రతిమైః=సర్పములతో సమానములైన, భీమైః=భయంకరములైన, పరమర్మాభిభేదనైః=పరుల మర్మస్థానములను భేదించు, శరైః=బాణములచేత, హరిచమూపతిమ్=వానరసేనానాయకుడైన,

తా. రాక్షసప్రభువు, ప్రతాపవంతుడు అయిన దశగ్రీవుడు సర్పములతో సమానములు, భయంకరములు, శత్రువుల మర్మస్థానములను భేదించేవీ అయిన బాణాలచేత, వానరసేనానాయకుడైన నీలుణ్ణి మండిపోవుచున్నట్లు చేసెను.

మూ. స శరౌఘసమాయస్తో నీలో హరిచమూపతిః,
కరేణైకేన శైలాగ్రం రక్షోధిపతయేఽసృజత్. 72

ప్ర. అ. శరౌఘసమాయస్తః=బాణముల సముదాయముచేత పీడింపబడిన, హరిచమూపతిః=వానరసేనానాయకుడైన, సః నీలః=ఆ నీలుడు, ఏకేన=ఒక, కరేణ=హస్తముచేత, శైలాగ్రమ్=పర్వతశిఖరమును, రక్షోధిపతయే=రావణునకు, అసృజత్=విడచెను.

తా. బాణసముదాయముచేత పీడింపబడిన వానరసేనాపతియైన నీలుడు ఒక చేతితో పర్వతశిఖరమును రావణునిమీదికి విసిరెను. 72

మూ. హనూమానపి తేజస్వీ సమాశ్వస్తో మహామనాః,
విప్రేక్షమాణో యుద్ధేప్సుః సరోషమిదమబ్రవీత్. 73
నీలేన సహ సంయుక్తం రావణం రాక్షసేశ్వరమ్,
అన్యేన యుధ్యమానస్య న యుక్తమభిధావనమ్. 74

ప్ర. అ. తేజస్వీ=తేజస్సుగలవాడు, మహామనాః=గొప్ప మనస్సు గలవాడు అయిన, హనూమానపి=హనుమంతుడు కూడ, సమాశ్వస్తః=తెప్పిరిల్లినవాడై, యుద్ధేప్సుః=యుద్ధమును పొందదలచుచున్నవాడై, విప్రేక్షమాణః=చూచుచు, నీలేన సహ=నీలునితోకూడ, సంసక్తమ్=యుద్ధములో కలిసి ఉన్న, రాక్షసేశ్వరమ్=రాక్షసరాజైన, రావణమ్=రావణునిగూర్చి, సరోషమ్=కోపముతో కూడునట్లుగా, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను. అన్యేన=మరొకనితో, యుధ్యమానస్య=యుద్ధముచేయుచున్నవానియొక్క, అభిధావనమ్=ఎదురుగా వెళ్ళుట, న యుక్తమ్=యుక్తముకాదు.

తా. గొప్ప తేజస్సు, గొప్ప మనస్సు గల హనుమంతుడు మూర్ఛనుండి తేరుకొని యుద్ధము చేయగోరుచు ఇటునటు చూచి నీలునితో యుద్ధముచేయుచున్న రాక్షసరాజైన రావణునితో, కోపముతో, ఇట్లు పలికెను. ఇతరునితో యుద్ధము చేయుచున్నవానిమీదకు యుద్ధమునకై వెళ్లుట యుక్తముకాదు.

మూ. రావణోఽథమహాతేజా స్తం శృఙ్గం సప్తభిః శరైః,
ఆజఘాన సుతీక్ష్ణాగ్రైస్తద్వ్యశీర్ణం పపాత హ. 75

రావణుడు, తం శృఙ్గమ్=ఆ శిఖరమును, సుతీక్ష్ణాగ్రైః=చాల వాడియైన అగ్రభాగములు గల, సప్తభిః=ఏడు, శరైః=బాణములతో, ఆజఘాన=కొట్టెను. తత్=అది, విశీర్ణం=విరిగిపోయినదై, పపాత హ=పడిపోయెను.

తా. మహాతేజఃశాలియైన రావణుడు నీలుడు విసిరిన శిఖరమును చాల వాడియైన అగ్రభాగములు గల ఏడు బాణాలతో కొట్టెను. ఆ శిఖరము ముక్కలై పడిపోయెను. 75

మూ. తద్విశీర్ణం గిరేః శృఙ్గం దృష్ట్వా హరిచమూపతిః,
కాలాగ్నిరివ జజ్వాల కోపేన పరవీరహా. 76

ప్ర. అ. పరవీరహా=శత్రువీరులను చంపిన, చమూపతిః=సేనాపతియైన నీలుడు, విశీర్ణమ్=బ్రద్దలైన, తత్=ఆ, గిరేః శృఙ్గమ్=పర్వతశిఖరమును, దృష్ట్వా=చూచి, కోపేన=కోపముతో, కాలాగ్నిరివ=ప్రళయకాలాగ్ని వలె, జజ్వాల=మండిపడెను.

తా. ఆ పర్వతశిఖరము బ్రద్దలైపోవుట చూచి శత్రువీరులను చంపు సేనాపతియైన నీలుడు, కోపముతో ప్రళయకాలాగ్ని వలె మండిపడెను. 76

మూ. సోఽశ్వకర్ణద్రుమాన్ శాలాంశ్చూతానపి సుపుష్పితాన్,
అన్యాంశ్చ వివిధాన్ వృక్షాన్నీలశ్చిక్షేప సంయుగే. 77

ప్ర. అ. సః నీలః=ఆ నీలుడు, సంయుగే=యుద్ధమునందు, అశ్వకర్ణద్రుమాన్=మద్దిచెట్లను, శాలాన్=శాలవృక్షములను, సుపుష్పితాన్=బాగుగా పుష్పించిన, చూతానపి=చూతవృక్షములను, అన్యాన్=ఇతరములైన, వివిధాన్=అనేకవిధములైన, వృక్షాన్=వృక్షములను, చిక్షేప=విసరెను.

తా. యుద్ధమునందు ఆ నీలుడు మద్దిచెట్లను, శాలవృక్షములను, బాగా పుష్పించిన మామిడిచెట్లను, అనేకవిధములైన ఇతరవృక్షములను విసరెను. 77

మూ. స తాన్ వృక్షాన్ సమాసాద్య ప్రతిచిచ్ఛేద రావణః,
అభ్యవర్షచ్చ ఘోరేణ శరవర్షేణ పావకిమ్. 78

ప్ర. అ. సః రావణః=ఆ రావణుడు, తాన్=ఆ, వృక్షాన్=వృక్షములను, ప్రతిసమాసాద్య=ఎదురుగా పొంది, చిచ్ఛేద=ఛేదించెను. ఘోరేణ=భయంకరమైన, శరవర్షేణ=బాణవర్షముచేత, పావకిమ్=అగ్నిపుత్రుడైన నీలుణ్ణి, అభ్యవర్షచ్చ=వర్షించెను.

తా. రావణుడు ఆ వృక్షములను ఎదుర్కొని ఛేదించివేసెను.

మూ. అభివృష్టః శరౌఘేణ మేఘేనేవ మహాబలః,
ప్రహ్స్వం కృత్వా తతో రూపం ధ్వజాగ్రే నిపపాత హ. 79

ప్ర. అ. శరౌఘేణ=బాణసముదాయముచేత, మేఘేనేవ=మేఘము చేత వర్షింపబడినట్లు, అభివృష్టః=వర్షించబడిన, మహాబలః=గొప్ప బలము గల నీలుడు, తతః=అటుపిమ్మట, రూపమ్=రూపమును, హ్రస్వమ్=హ్రస్వ మైనదానినిగా, కృత్వా=చేసి, ధ్వజాగ్రే=ధ్వజము అగ్రభాగమునందు, నిపపాత హ=పడెను.

తా. మేఘము వర్షించి నట్లు రావణుడు తన మీదికి శరవర్షము కురిపించగా నీలుడు శరీరమును చిన్నది చేసి ఆతని ధ్వజము చివర వ్రాలెను.

మూ. పావకాత్మజమాలోక్య ధ్వజాగ్రే సమవస్థితమ్,
జజ్వాల రావణః క్రోధాత్తతో నీలో ననాద చ. 80

ప్ర. అ. ధ్వజాగ్రే=ధ్వజాగ్రమునందు, సమవస్థితమ్=ఉన్న, పావకాత్మజమ్=నీలుణ్ణి, ఆలోక్య=చూచి, రావణః=రావణుడు, క్రోధాత్=కోపమువలన, జజ్వాల=మండిపడెను. తతః=అటుపిమ్మట, నీలః=నీలుడు, ననాద చ=ధ్వనిచేసెను.

తా. ధ్వజాగ్రముమీద కూర్చున్న నీలుని చూచి రావణుడు కోపముతో మండిపడెను. నీలుడు బిగ్గరగా అరచెను. 80

మూ. ధ్వజాగ్రే ధనుషశ్చాగ్రే కిరీటాగ్రే చ తం హరిమ్,
లక్ష్మణోఽథ హనూమాంశ్చ దృష్ట్వా రామశ్చ విస్మితాః. 81

ప్ర. అ. ధ్వజాగ్రే=ధ్వజముచివర, ధనుషః=ధనస్సుయొక్క, అగ్రే=అగ్రమునందు, కిరీటాగ్రే చ=కిరీటము అగ్రభాగమునందు, తం హరిమ్=ఆ వానరుణ్ణి, దృష్ట్వా=చూచి, లక్ష్మణః=లక్ష్మణుడు, అథ=మరియు, హనుమాంశ్చ=హనుమంతుడు, రామశ్చ=రాముడు, విస్మితాః= ఆశ్చర్యపడిరి.

తా. నీలుడు రావణుని ధ్వజము చివర, ధనస్సు చివర, కిరీటముపైన వాలుచుండుట చూచి లక్ష్మణుడు, హనుమంతుడు, రాముడు ఆశ్చర్యపడిరి.

మూ. రావణోఽథ మహాతేజాః కపిలాఘవవిస్మితః,
అస్త్రమాహారయామాస దీప్తమాగ్నేయమద్భుతమ్. 82

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సుగల, రావణః=రావణుడు, కపిలాఘవవిస్మితః=ఆ వానరునియొక్క చురుకుదనముచేత ఆశ్చర్యపడినవాడై, దీప్తమ్=ప్రజ్వలించుచున్న, అద్భుతమ్=ఆశ్చర్యకరమైన, ఆగ్నేయమ్

తా. అప్పుడు మహాతేజఃశాలియైన రావణుడు నీలుని చురుకుదనమును చూచి ఆశ్చర్యపడుచు, ప్రజ్వలించుచున్న, ఆశ్చర్యకరమైన ఆగ్నేయాస్త్రమును గ్రహించెను. 82

మూ. తతస్తే చుక్రుశుర్హృష్టా లబ్ధలక్షాః ప్లవఙ్గమాః,
నీలలాఘవసంభ్రాన్తం దృష్ట్వా రావణమాహవే. 83

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ఆహవే=యుద్ధమునందు, నీలలాఘవ సంభ్రాన్తమ్=నీలుని లాఘవముచేత కంగారుపడుచున్న, రావణమ్=రావణుని, దృష్ట్వా=చూచి, లబ్ధలక్షాః=పొందబడిన సంతోషహేతువు గల, తే ప్లవఙ్గమాః=ఆ వానరులు, హృష్టాః=సంతోషించినవారై, చుక్రుశుః= అరచిరి.

తా. యుద్ధములో నీలుని లాఘవముచే కంగారుపడుచున్న రావణుని చూచి సంతోషించుటకు తగిన అవకాశము లభించిన ఆ వానరులు సంతోషించుచు అరచిరి. 83

మూ. వానరాణాం చ నాదేన సంరబ్ధో రావణస్తదా,
సంభ్రమావిష్టహృదయో న కించిత్ ప్రత్యపద్యత. 84

ప్ర. అ. తదా=అప్పుడు, వానరాణామ్=వానరులయొక్క, నాదేన= ధ్వనిచేత, సంరబ్ధః=తొందరపడుచున్న, రావణః=రావణుడు, సంభ్రమావిష్టహృదయః=కంగారుతో నిండిన హృదయము గలవాడై, కించిత్=ఏమీ, న ప్రత్యపద్యత=ఆలోచించజాలకపోయెను.

తా. అప్పుడు వానరుల ధ్వనిచేత తొందరపడుచు కంగారుగా ఉన్న హృదయము గల రావణునకు ఏమి చేయవలెనో తోచలేదు. 84

మూ. ఆగ్నేయేనాపి సంయుక్తం గృహీత్వా రావణః శరమ్,
ధ్వజశీర్షస్థితం నీలముద్దైక్షత నిశాచరః. 85

ప్ర. అ. నిశాచరః=రాక్షసుడైన, రావణః=రావణుడు, ఆగ్నేయేన= ఆగ్నేయాస్త్రముతో, సంయుక్తమ్=కూడిన, శరమ్=బాణమును, గృహీత్వా= గ్రహించి, ధ్వజశీర్షస్థితమ్=ధ్వజాగ్రముపైన ఉన్న, నీలమ్=నీలుణ్ణి, ఉదైక్షత=పైకి కళ్లు ఎత్తి చూచెను.

తా. నిశాచరుడైన రావణుడు ఆగ్నేయాస్త్రముతో కూడిన బాణమును సంధించి ధ్వజాగ్రముపైన నీలుణ్ణి చూచెను. 85

మూ. తతోఽబ్రవీన్మహాతేజా రావణో రాక్షసేశ్వరః,

ప్ర. అ. తతః=అటు పిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రాక్షసే శ్వరః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, అబ్రవీత్=పలికెను. కపే=వానరుడా ! పరయా=గొప్పదైన, మాయయా సహ=మాయతో కూడ, లాఘవయుక్తః=లాఘవ ముతో కూడినవాడవు, అపి=అయి ఉన్నావు.

తా. పిమ్మట మహాతేజఃశాలి, రాక్షసప్రభువు అయిన రావణుడు పలికెను - "ఓ ! వానరుడా ! నీవు గొప్ప మాయనూ, చురుకుదనమును చూపుచున్నావు !" 86

మూ. జీవితం ఖలు రక్షస్వ యది శక్తోఽపి వానర,
తాని తాన్యాత్మరూపాణి సృజసి త్వమనేకశః. 87

ప్ర. అ. వానర=వానరుడా ! త్వమ్=నీవు, అనేకశః= అనేకవిధములుగా, తాని తాని=ఆ యా, ఆత్మరూపాణి=నీ రూపములను, సృజసి=సృజించుచున్నావు. శక్తః=సమర్థుడవు, అపి యది=అయి ఉన్నట్లయితే, జీవితమ్=జీవితమును, రక్షస్వ ఖలు=రక్షించుకొనుము.

తా. "నీవు అనేకవిధములుగా ఆ యా రూపములలో కనబడుచున్నావు! సామర్థ్య మున్నచో ప్రాణాలను రక్షించుకొనుము". 87

మూ. తథాపి త్వాం మయా ముక్తః సాయకోఽస్త్రప్రయోజితః,
జీవితం పరిరక్షన్తం జీవితాద్భ్రంశయిష్యతి. 88

ప్ర. అ. తథాపి=అట్లయినను, మయా=నాచేత, ముక్తః= విడువబడిన, అస్త్రయోజితః=అస్త్రముతో కూర్చబడిన, సాయకః=బాణము, జీవితమ్=జీవిత మును, పరిరక్షన్తమ్=రక్షించుకొనుచున్న, త్వామ్=నిన్ను, జీవితాత్=జీవితమునుండి, భ్రంశయిష్యతి=తొలగించగలదు.

తా. "నీవు ఎన్ని రూపములు ధరించినా నేను ప్రయోగించిన అస్త్రముతో కూడిన బాణము ప్రాణాలను రక్షించుకొనుచున్న నీ ప్రాణాలను తీసివేయగలదు."

మూ. ఏవముక్త్వా మహాబాహూ రావణో రాక్షసేశ్వరః,
సంధాయ బాణమస్త్రేణ చమూపతిమతాడయత్. 89

ప్ర. అ. మహాబాహుః=గొప్ప బాహువులు గల, రాక్షసేశ్వరః=రాక్షసరా జైన, రావణః=రావణుడు, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, బాణమ్=బాణమును, అస్త్రేణ=ఆగ్నేయాస్త్రముతో, సంధాయ=సంధించి, చమూపతిమ్=సేనాపతియైన నీలుణ్ణి, అతాడయత్=కొట్టెను.

తా. గొప్ప బాహువులు గల రాక్షసరాజైన రావణుడు ఇట్లు పలికి

బాణమును ఆగ్నేయాస్త్రముతో సంధించి నీలునిపై ప్రయోగించెను. 89

మూ. సోఽస్త్రయుక్తేన బాణేన నీలో వక్షసి తాడితః,
నిర్దహ్యమానః సహసా నిపపాత మహీతలే. 90

ప్ర. అ. ప. నీలః=ఆ నీలుడు, అస్త్రయుక్తేన=అస్త్రముతో కూడిన, బాణేన=బాణముచేత, వక్షసి=వక్షఃస్థలమునందు, తాడితః= కొట్టబడినవాడై, నిర్దహ్యమానః=కాల్చబడుచున్నవాడై, సహసా=వెంటనే, మహీతలే=నేలమీద, నిపపాత=పడెను.

తా. అస్త్రము సంధించిన బాణముచేత వక్షఃస్థలమునందు కొట్టబడిన నీలుడు అది కాల్చివేయుచుండగా వెంటనే నేలమీద పడిపోయెను. 90

మూ. పితృమాహాత్మ్యసంయోగాదాత్మనశ్చాపి తేజసా,
జానుభ్యామపతద్భూమౌ న తు ప్రాణైర్వ్యయుజ్యత. 91

ప్ర. అ. పితృమాహాత్మ్యసంయోగాత్=తండ్రియొక్క మాహాత్మ్యము యొక్క సంబంధమువలన, ఆత్మనః=తనయొక్క, తేజసా చాపి=తేజస్సుచేత, జానుభ్యామ్=మోకాళ్లతో, భూమౌ=భూమియందు, న్యపతత్=పడెను. తు=కాని, ప్రాణైః=ప్రాణములచేత, న వ్యయుజ్యత=విడవబడలేదు.

తా. తండ్రియైన అగ్నిదేవుని ప్రభావము తనకుకూడ కొంత ఉండుట వలనా, తన సహజమైన తేజస్సుచేతా నీలుడు నేలమీద మోకాళ్లపైన పడెను గాని ప్రాణములు విడువలేదు. 91

మూ. విసంజ్ఞం వానరం దృష్ట్వా దశగ్రీవో రణోత్సుకః,
రథేనామ్బుదనాదేన సౌమిత్రిమభిదుద్రువే. 92

ప్ర. అ. దశగ్రీవః=రావణుడు, వానరమ్=నీలుణ్ణి, విసంజ్ఞమ్= సంజ్ఞ లేనివానినిగా, దృష్ట్వా=చూచి, రణోత్సుకః=రణమునందు ఆసక్తి కలవాడై, అమ్బుదనాదేన=మేఘమువంటి ధ్వని గల, రథేన=రథముచేత, సౌమిత్రిమ్= లక్ష్మణుని గూర్చి, అభిదుద్రువే=పరుగెత్తెను.

తా. నీలుడు మూర్ఛ చెందుట చూచి రావణుడు యుద్ధమునందు ఆసక్తితో, మేఘధ్వని వంటి ధ్వని గల రథముచేత, లక్ష్మణు డున్న వైపునకు శీఘ్రముగా వెళ్లెను. 92

మూ. ఆసాద్య రణమధ్యే తం వారయిత్వా స్థితో జ్వలన్,
ధనుర్విష్ఫారయామాస రాక్షసేన్ద్రః ప్రతాపవాన్. 93

తమ్=ఆ లక్ష్మణుని, రణమధ్యే=యుద్ధమధ్యమునందు, ఆసాద్య=సమీపించి, వార యిత్వా=ముందుకు వెళ్లకుండునట్లు నివారించి, స్థితః=నిలచినవాడై, జ్వలన్=ప్రజ్వ లించుచు, ధనుః=ధనస్సును, విస్ఫారయామాస=చరచెను.

తా. ప్రతాపవంతుడైన రావణుడు యుద్ధరంగము మధ్య లక్ష్మణుణ్ణి సమీపించి, ఆతడు ముందుకు వెళ్లకుండునట్లు, వారించి, ప్రజ్వలించుచు నిలచినవాడై, ధనస్సును చరిచెను. 93

మూ. తమాహ సౌమిత్రిరదీనసత్త్వో
విస్ఫారయన్తం ధనురప్రమేయమ్,
అభ్యేహి మామద్య నిశాచరేన్ద్ర
న వానరాంస్త్వం ప్రతియోద్ధుమర్హసి. 94

ప్ర. అ. అదీనసత్త్వః=దీనము కాని బుద్ధి కల, సౌమిత్రిః=లక్ష్మణుడు, అప్రమేయమ్=ఇట్టి దని చెప్పశక్యము కాని, ధనుః=ధనస్సును, విస్ఫారయన్తమ్=చర చుచున్న, తమ్=అతనిని గూర్చి, ఆహ=పలికెను. నిశాచరేన్ద్ర=రాక్షసరాజా ! మామ్=నన్ను గూర్చి, అభ్యేహి=రమ్ము. త్వమ్=నీవు, వానరాన్=వానరులను, ప్రతియోద్ధుమ్=ఎదిరించి యుద్ధము చేయుటకు, నార్హసి=తగవు.

తా. దైన్య మెరుగని బుద్ధి గల లక్ష్మణుడు గొప్ప ధనస్సును చరచుచున్న ఆతనితో ఇట్లనెను -- "రాక్షసరాజా ! నీవు ఈ వానరులతో యుద్ధముచేయుట కాదు; నాతో యుద్ధము చేయుటకు రమ్ము". 94

మూ. స తస్య వాక్యం ప్రతిపూర్ణఘోషమ్
జ్యాశబ్దముగ్రం చ నిశమ్య రాజా,
ఆసాద్య సౌమిత్రిముపస్థితం తం
రోషాన్వితం వాచమువాచ రక్షః. 95

ప్ర. అ. రాజా=రాక్షసరాజైన, సః రక్షః=ఆ రావణుడు, తస్య= వానియొక్క, వాక్యమ్=వాక్యమును, ప్రతిపూర్ణఘోషమ్=నిండిన ధ్వని గల, ఉగ్రమ్=భయంకరమైన, జ్యాశబ్దమ్=నారి ధ్వనిని, నిశమ్య=విని, ఉపస్థితమ్=సమీ పించిన, తం సౌమిత్రిమ్=ఆ లక్ష్మణుని, ఆసాద్య=చేరి, రోషాన్వితమ్=రోషముతో కూడినట్లుగా, వాచమ్=వాక్కును, ఉవాచ= పలికెను.

తా. రాక్షసరాజైన రావణుడు లక్ష్మణుని మాటలను, అత్యధికమైన ధ్వని గల భయంకరమైన ధనుష్టంకారమును విని, దగ్గరగా ఉన్న లక్ష్మణుని

మూ. దిష్ట్యాసి మే రాఘవ దృష్టిమార్గం
ప్రాప్తోఽన్తగామీ విపరీతబుద్ధిః,
అస్మిన్ క్షణే యాస్యసి మృత్యులోకం
సంపాద్యమానో మమ బాణజాలైః. 96

ప్ర. అ. రాఘవ=లక్ష్మణా ! విపరీతబుద్ధిః=విపరీతమైన బుద్ధి గలవాడవు, అన్తగామీ=అంతమును పొందనున్నవాడవూ అయిన నీవు, దిష్ట్యా= దైవవశము చేత, మే=నాయొక్క, దృష్టిమార్గమ్=దృష్టియొక్క మార్గమును, ప్రాప్తః=పొందినావు. మమ=నాయొక్క, బాణజాలైః=బాణముల సముదాయములచేత, సంసాద్యమానః=క్షీణింపచేయబడుచున్నవాడవై, అస్మిన్=ఈ, క్షణే=క్షణమునందు, మృత్యులోకమ్=యమలోకమును గూర్చి, యాస్యసి=వెళ్లగలవు.

తా. లక్ష్మణా ! విపరీతబుద్ధి గల నీవు మరణించనున్నావు. దైవవశముచేత నా కంట బడినావు. నా బాణముల ప్రహారములకు ఈ క్షణమునందే యమలోకమును పొందగలవు. 96

మూ. తమాహ సౌమిత్రిరవిస్మయానో
గర్జన్తముద్వృత్తసితాగ్రదంష్ట్రమ్,
రాజన్న గర్జన్తి మహాప్రభావా
వికత్థసే పాపకృతాం వరిష్ఠ. 97

ప్ర. అ. సౌమిత్రిః=లక్ష్మణుడు, అవిస్మయానః=ఆశ్చర్యము చెందనివాడై, ఉద్వృత్తసితాగ్రదంష్ట్రమ్=ఎత్తైన తెల్లని దంతాగ్రములు గల, గర్జన్తమ్=గర్జించుచున్న, తమ్=ఆతనిని గూర్చి, ఆహ=పలికెను. పాపకృతామ్= పాపము చేసినవారిలో, వరిష్ఠ=గొప్పవాడా ! రాజన్=ఓ ! రాక్షసరాజా ! వికత్థసే=బడాయి చెప్పుకొనుచున్నావు, మహాప్రభావాః=గొప్ప ప్రభావము కలవారు, న గర్జన్తి=గర్జించరు.

తా. లక్ష్మణుడు, ఎత్తైన తెల్లని దంతాగ్రములు గల, గర్జించుచున్న ఆ రావణుని విషయమున ఏ మాత్రము ఆశ్చర్యము చెందనివాడై ఇట్లు పలికెను--"పాపాత్ములలో గొప్పవాడవైన రావణా ! వ్యర్థముగా బడాయి చెప్పుకొనుచున్నావు. గొప్ప ప్రభావము గలవారు ఈ విధముగా గర్జించరు." 97

మూ. జానామి వీర్యం తవ రాక్షసేన్ద్ర
బలం ప్రతాపం చ పరాక్రమం చ,
అవస్థితోఽహం శరచాపపాణి

ప్ర. అ. రాక్షసేన్ద్ర=రాక్షసరాజా ! తవ=నీయొక్క, వీర్యమ్=వీర్యమును, బలమ్=బలమును, ప్రతాపం చ=ప్రతాపమును, పరాక్రమం చ=పరాక్రమమును, జానామి=ఎరుగుదును. అహమ్=నేను, శరచాపపాణిః= బాణములు ధనస్సు హస్తమునందు కలవాడనై, అవస్థితః=నిలచినాను. ఆగచ్ఛ=రమ్ము. మోఘవికత్థనేన=వ్యర్థముగా బడాయి చెప్పుకొనుటచేత, కిమ్= ప్రయోజనమేమి ?

తా. రావణా ! నీ వీర్యము, బలము, పరాక్రమము, ప్రతాపము ఎంతటివో నాకు తెలియును. ధనుర్బాణములు ధరించి నేను నిలచి ఉన్నాను; రమ్ము; వ్యర్థముగా బడాయి చెప్పుకొని ఏమి ప్రయోజనము ? 98

మూ. స ఏవముక్తః కుపితః ససర్జ
రక్షోధిపః సప్త శరాన్ సుపుఙ్ఖాన్,
తాన్ లక్ష్మణః కాఞ్చనచిత్రపుఙ్ఖై
శ్చిచ్ఛేద బాణైర్నిశితాగ్రధారైః. 99

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, సః రక్షోధిపః=ఆ రాక్షస రాజు, కుపితః=కోపించినవాడై, సుపుఙ్ఖాన్=మంచి పొన్నులు గల, సప్త=ఏడు, శరాన్=బాణములను, ససర్జ=విడచెను. లక్ష్మణః=లక్ష్మణుడు, కాఞ్చనచిత్రపుఙ్ఖైః=అందమైన బంగారు పొన్నులు గల, నిశితాగ్రధారైః=వాడియైన కొసలు అంచులు గల, బాణైః=బాణములచేత, తాన్=వాటిని, చిచ్ఛేద=ఛేదించెను.

తా. లక్ష్మణుని మాటలకు కోపించిన రావణుడు మంచి పొన్నులు గల ఏడు బాణములను ప్రయోగించెను. వాటిని లక్ష్మణుడు చిత్రమైన బంగారు పొన్నులు, వాడియైన అగ్రభాగములు అంచులు గల బాణములచేత ఛేదించెను.

మూ. తాన్ ప్రేక్షమాణః సహసా నికృత్తా
న్నికృత్తభోగానివ పన్నగేన్ద్రాన్,
లఙ్కేశ్వరః క్రోధవశం జగామ
ససర్జ చాన్యాన్నిశితాన్ పృషత్కాన్. 100

ప్ర. అ. సహసా=శీఘ్రముగా, నికృత్తాన్=ఛేదింపబడిన, నికృత్తభోగాన్=ఛేదించబడిన పడగలు గల, పన్నగేన్ద్రానివ=శ్రేష్ఠములైన సర్పములవలె ఉన్న, తాన్=వాటిని, ప్రేక్షమాణః=చూచుచు, లఙ్కేశ్వరః=రావణుడు, క్రోధవశమ్=క్రోధమునకు వశమును, జగామ=పొందెను. అన్యాన్=ఇతరములైన, నిశితాన్=వాడియైన, పృషత్కాన్=బాణములను, ససర్జ=విడచెను.

తా. ఆ విధముగా లక్ష్మణుడు వెంటనే ఛేదించివేసిన, పడగలు

అధిక మాయెను. మరికొన్ని వాడియైన బాణములను ప్రయోగించెను. 100

మూ. స బాణవర్షం తు వవర్ష తీవ్రం
రామానుజః కార్ముకసంప్రయుక్తమ్,
క్షురార్ధచన్ద్రోత్తమకర్ణిభల్లైః
శరాంశ్చ చిచ్ఛేద న చుక్షుభే చ. 101

ప్ర. అ. సః రామానుజః=ఆ లక్ష్మణుడు, కార్ముకసంప్రయుక్తమ్= ధనస్సుచేత ప్రయోగించబడిన, తీవ్రమ్=తీవ్రమైన, బాణవర్షమ్=బాణముల వర్షమును, వవర్ష=వర్షించెను. క్షురార్ధచన్ద్రోత్తమకర్ణిభల్లైః=క్షురములు, అర్ధచంద్రాకారములు, ఉత్తమములైన కర్ణులు, భల్లములు అను బాణములచేత, శరాన్ చ=(రావణుని)బాణములను, చిచ్ఛేద=ఛేదించెను. న చుక్షుభే చ= క్షోభించలేదు కూడ.

తా. లక్ష్మణుడు ధనస్సుచేత ప్రయోగించబడిన తీవ్రమైన బాణవర్షమును వర్షించెను. క్షుర - అర్ధచంద్ర - కర్ణి - భల్లబాణములచేత రావణుని బాణములను ఛేదించెను. ఏ మాత్రము కలత చెందలేదు. 101

మూ. స బాణజాలాన్యపి తాని తాని
మోఘాని పశ్యంస్త్రిదశారిరాజః,
విసిస్మియే లక్ష్మణలాఘవేన
పునశ్చ బాణాన్నిశితాన్ముమోచ. 102

ప్ర. అ. సః=ఆ, త్రిదశారిరాజః=రాక్షసుల రాజు, మోఘాని=వ్యర్థమైన, తాని తాని=ఆ యా, బాణజాలాని=బాణసముదాయములను, పశ్యన్=చూచుచు, లక్ష్మణలాఘవేన=లక్ష్మణుని చురుకుదనముచేత, విసిస్మియే=ఆశ్చర్యపడెను. పునః చ=మరల, నిశితాన్=వాడియైన, బాణాన్=బాణములను, ముమోచ=విడచెను.

తా. ఆ రావణుడు తన బాణసముదాయములు వ్యర్థమైపోవుట చూచి లక్ష్మణుని హస్తలాఘవమునకు ఆశ్చర్యపడెను. మరల వాడియైన బాణములు ప్రయోగించెను. 102

మూ. స లక్ష్మణశ్చాపి శరాన్ శితాగ్రా
న్మహేన్ద్రతుల్యోఽశనిభీమవేగాన్,
సంధాయ చాపే జ్వలనప్రకాశాన్
ససర్జ రక్షోధిపతేర్వధాయ. 103

ప్ర. అ. మహేన్ద్రతుల్యః=మహేంద్రునితో సమానుడైన, సః=ఆ,

విభీమవేగాన్=పిడుగువంటి భయంకరమైన వేగము గలవి, జ్వలనప్రకాశాన్=అగ్ని వంటి ప్రకాశము గలవి అయిన, శరాన్=బాణములను, చాపే=ధనస్సు మీద, సంధాయ=సంధించి, రక్షోధిపతేః=రావణునియొక్క, వధాయ=వధకొరకు, ససర్జ=విడచెను.

తా. మహేంద్రునితో సమానుడైన లక్ష్మణుడు కూడ వాడియైన అగ్రభాగములు గలవి, పిడుగు వలె భయంకరమైన వేగము గలవి, అగ్నివంటి ప్రకాశము గలవి అయిన బాణములను ధనస్సుపై సంధించి, రావణుని సంహరించుటకై విడచెను. 103

మూ. స తాన్ ప్రచిచ్ఛేద హి రాక్షసేన్ద్రః
శితాన్ శరాన్ లక్ష్మణమాజఘాన,
శరేణ కాలాగ్నిసమప్రభేణ
స్వయంభుదత్తేన లలాటదేశే. 104

ప్ర. అ. సః=ఆ, రాక్షసేన్ద్రః=రావణుడు, శితాన్=వాడియైన, తాన్=ఆ, శరాన్=బాణములను, ప్రచిచ్ఛేద హి=ఛేదించెను. కాలాగ్నిసమప్రభేణ=ప్రలయ కాలాగ్నితో సమానమైన కాంతి గల, స్వయంభుదత్తేన=బ్రహ్మచేత ఇవ్వబడిన, శరేణ=బాణముచేత, లక్ష్మణమ్=లక్ష్మణుని, లలాటదేశే=లలాటప్రదేశమునందు, ఆజఘాన=కొట్టెను.

తా. ఆ రాక్షసరాజు ఆ వాడియైన బాణములను ఛేదించి, బ్రహ్మదేవు డిచ్చిన, ప్రలయకాలాగ్నితో సమానమైన బాణముచేత లక్ష్మణుని లలాటముమీద కొట్టెను. 104

మూ. స లక్ష్మణో రావణసాయకార్త
శ్చచాల చాపం శిథిలం ప్రగృహ్య,
పునశ్చ సంజ్ఞాం ప్రతిలభ్య కృచ్ఛ్రా
చ్చిచ్ఛేద చాపం త్రిదశేన్ద్రశత్రోః. 105

ప్ర. అ. సః లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, రావణసాయకార్తః=రావణుని బాణముచేత పీడించబడినవాడై, చాపమ్=ధనస్సును, శిథిలమ్=వదులుగా, ప్రగృహ్య=గ్రహించి, చచాల=చలించెను. పునః చ=మరల, కృచ్ఛ్రాత్=కష్టము వలన, సంజ్ఞామ్=సంజ్ఞను, ప్రతిలభ్య=పొంది, త్రిదశేన్ద్రశత్రోః=రావణునియొక్క, చాపమ్=ధనస్సును, చిచ్ఛేద=ఛేదించెను.

తా. లక్ష్మణుడు రావణుని బాణముచేత పీడింపబడినవాడై ధనస్సును

రావణుని ధనస్సును ఖండించెను. 105

మూ. విక్రృత్తచాపం త్రిభిరాజఘాన
బాణైస్తదా దాశరథిః శితాగ్రైః,
స సాయకార్తో విచచాల రాజా
కృచ్ఛ్రాచ్చ సంజ్ఞాం పునరాససాద. 106

ప్ర. అ. దాశరథిః=లక్ష్మణుడు, తదా=అప్పుడు, నికృత్తచాపమ్= ఖండించబడిన ధనస్సు గల ఆతనిని, శితాగ్రైః=వాడియైన అగ్రములు గల, త్రిభిః=మూడు, బాణైః=బాణములచేత, ఆజఘాన=కొట్టెను. సః రాజా=ఆ రాక్షసరాజు, సాయకార్తః=బాణముచేత పీడితుడై, పునః=మరల, కృచ్ఛ్రాత్=కష్టమువలన, సంజ్ఞామ్=సంజ్ఞను, ఆససాదంచ=పొందెను.

తా. రావణుని ధనస్సును ఖండించిన పిమ్మట లక్ష్మణుడు వాడియైన అగ్రభాగములు గల మూడు బాణములచేత ఆతనిని కొట్టెను. బాణములచేత పీడితుడై రావణుడు చలించిపోయెను. మరల కష్టముమీద స్పృహ చెందెను.

మూ. స కృత్తచాపః శరతాడితశ్చ
మేదార్ద్రగాత్రో రుధిరావసిక్తః,
జగ్రాహ శక్తిం స్వయముగ్రశక్తిః
స్వయంభుదత్తాం యుధి దేవశత్రుః. 107

ప్ర. అ. కృత్తచాపః=ఖండింపబడిన ధనస్సు గలవాడు, శరతాడితశ్చ= బాణములచేత కొట్టబడినవాడు, మేదార్ద్రగాత్రః=వసచేత తడసిన శరీరము గలవాడు, రుధిరావసిక్తః=రక్తముచేత తడిసినవాడు, స్వయమ్=స్వయముగా, ఉగ్రశక్తిః=భయంకరమైన శక్తి గలవాడు అయిన, సః=ఆ, దేవశత్రుః= దేవతల శత్రువైన రావణుడు, యుధి=యుద్ధమునందు, స్వయంభుదత్తామ్= బ్రహ్మచేత ఇవ్వబడిన, శక్తిమ్=శక్తిని, జగ్రాహ=గ్రహించెను.

తా. ధనస్సు ఖండింపబడిన పిమ్మట బాణములచేత కొట్టబడిన ఆ రావణుని శరీరము కొవ్వుతో పూయబడి రక్తమునకు తడిసెను. సహజముగా ఉగ్రమైన శక్తి గల ఆ రావణుడు బ్రహ్మదేవు డిచ్చిన శక్తిని యుద్ధమునందు, చేతితో గ్రహించెను. 107

మూ. స తాం సధూమానలసంనికాశాం
విత్రాసనీం సంయతి వానరాణామ్,
చిక్షేప శక్తిం తరసా జ్వలన్తీం

ప్ర. అ. రాక్షసరాష్ట్రనాథః=రాక్షసుల రాష్ట్రమునకు ప్రభువైన, సః=ఆ రావణుడు, సధూమానలసంనికాశామ్=ధూమముతో కూడిన అగ్నితో సమానము, సంయతి=యుద్ధమునందు, వానరాణామ్=వానరులకు, విత్రాసనీమ్= భయపెట్టునది అయిన, జ్వలన్తీమ్=మండుచున్న, తాం శక్తిమ్=ఆ శక్తిని, తరసా=బలముచేత, సౌమిత్రయే=లక్ష్మణునకు, చిక్షేప=విసరెను.

తా. ఆ శక్తి పొగతో కూడిన నిప్పు వలె ఉండెను. యుద్ధమునందు వానరులకు భయము కలిగించుచుండెను. మండుచున్న అట్టి శక్తిని రావణుడు లక్ష్మణునిమీద ప్రయోగించెను. 108

మూ. తామాపతన్తీం భరతానుజోఽస్త్రై
ర్జఘాన బాణైశ్చ హుతాగ్నికల్పైః,
తథాపి సా తస్య వివేశ శక్తి
ర్భుజాన్తరం దాశరథేర్విశాలమ్. 109

ప్ర. అ. భరతానుజః=లక్ష్మణుడు, ఆపతన్తీమ్=వచ్చుచున్న, తామ్= దానిని, అస్త్రైః=అస్త్రములచేతను, హుతాగ్నికల్పైః=హోమముచేయబడిన అగ్నితో సమానములైన, బాణైశ్చ=బాణములచేతను, జఘాన=కొట్టెను. తథాపి=అట్లైనను, సా శక్తిః=ఆ శక్తి, దాశరథేః=లక్ష్మణునియొక్క, విశాలమ్=విశాలమైన, భుజాన్తరమ్=వక్షఃస్థలమును, వివేశ=ప్రవేశించెను.

తా. లక్ష్మణుడు మీదికి వచ్చిపడుచున్న ఆ శక్తిని అస్త్రాలతోను, హోమముచేసిన అగ్నివలె ఉన్న బాణాలతోను కొట్టెను. అయినను ఆ శక్తి లక్ష్మణుని విశాలమైన వక్షఃస్థలములో ప్రవేశించెను. 109

మూ. స శక్తిమాన్ శక్తిసమాహతః సన్
జజ్వాల భూమౌ స రఘుప్రవీరః,
తం విహ్వలన్తం సహసాభ్యుపేత్య
జగ్రాహ రాజా తరసా భుజాభ్యామ్. 110

ప్ర. అ. శక్తిసమాహతః సన్=శక్తిచేత కొట్టబడినవాడై, శక్తిమాన్= శక్తిమంతుడైన, సః=ఆ, రఘుప్రవీరః=లక్ష్మణుడు, భూమౌ= భూమియందు, జజ్వాల=ప్రజ్వలించెను. రాజా=రావణుడు, సహసా=శీఘ్రముగా, అభ్యుపేత్య=సమీపించి, విహ్వలన్తమ్=వ్యాకులుడగుచున్న, తమ్=ఆతనిని, తరసా=బలముతో, భుజాభ్యామ్=భుజములచేత, జగ్రాహ=పట్టుకొనెను.

తా. శక్తిశాలియైన ఆ లక్ష్మణుడు శక్తిచేత కొట్టబడినవాడై నేలమీద పడి

తన బలము నుపయోగించి భుజములతో పట్టుకొనెను. 110

మూ. హిమవాన్ మన్దరో మేరుస్త్రైలోక్యం వా సహామరైః,
శక్యం భుజాభ్యాముద్ధర్తుం న శక్యో భరతానుజః. 111

ప్ర. అ. హిమవాన్=హిమవత్పర్వతము, మన్దరః=మందరపర్వతము, మేరుః=మేరుపర్వతము, సహామరైః=దేవతలతో సహా, త్రైలోక్యం వా= మూడు లోకములు, భుజాభ్యామ్=భుజములచేత, ఉద్ధర్తుమ్=ఎత్తుటకు, శక్యమ్=శక్యమగును. భరతానుజః=లక్ష్మణుడు, న శక్యః=శక్యమైనవాడు కాడు.

తా. హిమవత్పర్వతమును, మందరపర్వతమును, మేరుపర్వతమును, దేవతలతో సహా మూడు లోకములను రావణుడు భుజములతో ఎత్తవచ్చునేమో గావి లక్ష్మణుని మాత్రము ఎత్తలేకపోయెను. 111

మూ. శక్త్యా బ్రాహ్మ్యా తు సౌమిత్రిస్తాడితోఽపి స్తనాన్తరే,
విష్ణోరమీమాంస్యభాగమాత్మానం ప్రత్యనుస్మరత్. 112

ప్ర. అ. సౌమిత్రిః=లక్ష్మణుడు, బ్రాహ్మ్యా=బ్రహ్మసంబంధమైన, శక్త్యా=శక్తిచేత, స్తనాన్తరే=వక్షఃస్థలమునందు, తాడితోఽపి= కొట్టబడినవాడైనను, విష్ణోః=విష్ణువుయొక్క, అమీమాంస్యభాగమ్=ఊహింప (తెలియ)శక్యముకాని భాగమైన, ఆత్మానమ్=తనను, అనుస్మరత్=స్మరించెను.

తా. బ్రహ్మ ఇచ్చిన శక్తిచేత వక్షఃస్థలమునందు కొట్టబడినా కూడ లక్ష్మణుడు తాను ఊహించుటకు కూడ శక్యము కాని విష్ణుభాగ మను విషయమును స్మరించుటచే అపాయము లేనివాడై ఉండెను. 112

మూ. తతో దానవదర్పఘ్నం సౌమిత్రిం దేవకణ్టకః,
తం పీడయిత్వా బాహుభ్యాం న ప్రభుర్లఙ్ఘనేఽభవత్. 113

ప్ర. అ. తతః=అటుపిమ్మట, దేవకణ్టకః=దేవతలకు బాధాకరుడైన రావణుడు, తమ్=ఆ, దానవదర్పఘ్నమ్=దానవుల దర్పమును తొలగించిన, సౌమిత్రిమ్=లక్ష్మణుని, బాహుభ్యామ్=బాహువులచేత, పీడయిత్వా=పీడించి, లఙ్ఘనే=దాటుటయందు(కదల్చుటయందు), ప్రభుః=సమర్థుడు, నాభవత్=కాలేదు.

తా. పిమ్మట రావణుడు రాక్షససంహారకుడైన లక్ష్మణుని బాహువులతో గట్టిగా పట్టుకొని ఆతనిని కదల్చుటకు సమర్థుడు కాలేదు. 113

మూ. తతః క్రుద్ధో వాయుసుతో రావణం సమభిద్రవత్,

ప్ర. అ. తతః=అటుపిమ్మట, క్రుద్ధః=కోపించిన, వాయుసుతః= హనుమంతుడు, రావణమ్=రావణుని గూర్చి, సమభిద్రవత్=పరుగెత్తెను. క్రుద్ధః=కోపించినవాడై, వజ్రకల్పేన=వజ్రముతో సమానమైన, ముష్టినా=పిడికిలితో, ఉరసి=వక్షఃస్థలమునందు, ఆజఘాన=కొట్టెను.

తా. అప్పుడు హనుమంతుడు రావణుని మీదికి దుమికి, కోపావిష్టుడై, వజ్రము వంటి పిడికిలితో ఆతనిని వక్షఃస్థలముమీద కొట్టెను. 114

మూ. తేన ముష్టిప్రహారేణ రావణో రాక్షసేశ్వరః,
జానుభ్యామగమద్భూమౌ చచాల చ పపాత చ. 115

ప్ర. అ. తేన=ఆ, ముష్టిప్రహారేణ=పిడికిలి దెబ్బచేత, రాక్షసేశ్వరః=రాక్షసరాజైన, రావణః=రావణుడు, చచాల=చలించెను. జానుభ్యామ్=మోకాళ్లతో, భూమౌ=నేలమీద, అపతత్ చ=పడిపోయెను కూడ.

తా. రాక్షసరాజైన రావణుడు ఆ పిడికిలి దెబ్బకు చలించిపోయి నేలపై మోకాళ్లమీద పడిపోయెను. 115

మూ. ఆస్యైశ్చ నేత్రైః శ్రవణైః పపాత రుధిరం బహు,
విఘూర్ణమానో నిశ్చేష్టో రథోపస్థ ఉపావిశత్. 116

ప్ర. అ. ఆస్యైః చ=ముఖములచేతను, నేత్రైః=నేత్రములచేతను, శ్రవణైః=చెవులచేతను, బహు=అధికమైన, రుధిరమ్=రక్తము, పపాత=పడెను. విఘూర్ణమానః=తిరిగిపోవుచున్నవాడై, నిశ్చేష్టః=నిశ్చేష్టుడై, రథోపస్థే=రథమధ్యమునందు, ఉపావిశత్=కూర్చుండెను.

తా. ఆతని ముఖములనుండి, నేత్రములనుండి, చెవులనుండి అధికముగా రక్తము కారెను. అతడు తిరిగిపోయి, నిశ్చేష్టుడై రథమధ్యమునందు కూర్చుండిపోయెను. 116

మూ. విసంజ్ఞో మూర్ఛితశ్చాసీన్న చ స్థానం సమాలభత్,
విసంజ్ఞం రావణం దృష్ట్వా సమరే భీమవిక్రమమ్, 117
ఋషయో వానరాశ్చైవ నేదుర్దేవాశ్చ సాసురాః.

ప్ర. అ. విసంజ్ఞః=సంజ్ఞ లేనివాడై, మూర్ఛితశ్చ=మూర్ఛ చెందినవాడు కూడ, ఆసీత్=ఆయెను. స్థానమ్=నిలకడను, న చ సమాలభత్= పొందలేదు. సమరే=యుద్ధమునందు, విసంజ్ఞమ్=సంజ్ఞ తప్పిన, భీమవిక్రమమ్=భయంకరమైన పరాక్రమము గల, రావణమ్=రావణుని, దృష్ట్వా=చూచి, ఋషయః=ఋషులు,

నేదుః=ధ్వనిచేసిరి.

తా. స్పృహ తప్పి మూర్ఛ చెందెను. నిలబడలేకపోయెను. ఆ విధముగా యుద్ధరంగమునందు భయంకరపరాక్రమము గల రావణుడు స్పృహ కోల్పోవుట చూచి ఋషులు, వానరులు, దేవతలు, అసురులు, ఆనందముతో ధ్వనిచేసిరి. 117

మూ. హనూమానథ తేజస్వీ లక్ష్మణం రావణార్దితమ్, 118
ఆనయద్రాఘవాభ్యాశం బాహుభ్యాం పరిగృహ్య తమ్.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, తేజస్వీ=తేజఃశాలియైన, హనూమాన్=హనుమంతుడు, రావణార్దితమ్=రావణునిచేత పీడింపబడిన, తం లక్ష్మణమ్=ఆ లక్ష్మణుని, బాహుభ్యామ్=బాహువులచేత, పరిగృహ్య=గ్రహించి, రాఘవాభ్యాశమ్=రాముని సమీపమును, ఆనయత్=తీసికొనివచ్చెను.

తా. పిమ్మట, తేజఃశాలియైన హనుమంతుడు రావణునిచేత పీడింపబడిన ఆ లక్ష్మణుణ్ణి భుజాలతో ఎత్తి రాముని దగ్గరకు తీసికొని వచ్చెను. 118

మూ. వాయుసూనోః సుహృత్త్వేన భక్త్యా పరమయా చ సః, 119
శత్రూణామప్రకమ్ప్యోఽపి లఘుత్వమగమత్కపేః.

ప్ర. అ. సః=ఆ లక్ష్మణుడు, శత్రూణామ్=శత్రువులకు, అప్రకమ్ప్యోఽపి=కదల్ప శక్యముకానివాడైనను, వాయుసూనోః=హనుమంతునియొక్క, సుహృత్త్వేన=మిత్రుడగుటచేతను, పరమయా=గొప్ప, భక్త్యా చ= భక్తిచేతను, కపేః=హనుమంతునకు, లఘుత్వమ్=తేలికయగుటను, అగమత్=పొందెను.

తా. లక్ష్మణుణ్ణి శత్రువు లెవ్వరూ కదల్పజాలరు. అయినను, హనుమంతుడు మిత్రుడగుటచేతా, భక్తి ఉన్నవాడగుటచేతా ఆతనికి తేలిక అయ్యెను. 119

మూ. తం సముత్సృజ్య సా శక్తిః సౌమిత్రిం యుధి నిర్జితమ్, 120
రావణస్య రథే తస్మిన్ స్థానం పునరుపాగమత్.

ప్ర. అ. సా శక్తిః=ఆ శక్తి, యుధి=యుద్ధమునందు, నిర్జితమ్=జయింపబడిన, సౌమిత్రిమ్=లక్ష్మణుని, సముత్సృజ్య=విడచి, రావణస్య= రావణునియొక్క, తస్మిన్ రథే=ఆ రథమునందు, పునః=మరల, స్థానమ్=స్థానమును, ఉపాగమత్=పొందెను.

తా. ఆ శక్తి యుద్ధములో జయించబడిన లక్ష్మణుని విడిచి రావణుని రథమునందు తన స్థానమును చేరెను. 120

మూ. రావణోఽపి మహాతేజాః ప్రాప్య సంజ్ఞాం మహాహవే, 121
ఆదదే నిశితాన్ బాణాన్ జగ్రాహ చ మహద్ధనుః.

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రావణోఽపి=రావణుడు కూడ, మహాహవే=మహాయుద్ధమునందు, సంజ్ఞామ్=సంజ్ఞను, ప్రాప్య= పొంది, నిశితాన్=వాడియైన, బాణాన్=బాణములను, ఆదదే=గ్రహించెను. మహత్=గొప్ప, ధనుః చ=ధనస్సును కూడ, ఆదదే=గ్రహించెను.

తా. గొప్ప తేజస్సు గల రావణుడు కూడ మరల సంజ్ఞ పొంది, గొప్ప ధనస్సును పట్టి వాడియైన బాణములను గ్రహించెను. 121

మూ. ఆశ్వస్తశ్చ విశల్యశ్చ లక్ష్మణః శత్రుసూదనః, 122
విష్ణోర్భాగమమీమాంస్యమాత్మానం ప్రత్యనుస్మరన్.

ప్ర. అ. శత్రుసూదనః=శత్రుసంహారకుడైన, లక్ష్మణః=లక్ష్మణుడు, అమీమాంస్యమ్= ఊహింప శక్యము కాని, విష్ణోః భాగమ్=విష్ణుభాగమైన, ఆత్మానమ్=తనను గూర్చి, ప్రత్యనుస్మరన్=స్మరించుచు, ఆశ్వస్తః చ=తేరుకొని, విశల్యః చ=శల్యములు తొలగిపోయిన వాడయ్యెను.

తా. శత్రువినాశకుడైన లక్ష్మణుడు ఊహింప శక్యము కాని విష్ణువు అంశయైన తన సహజస్వరూపమును గూర్చి స్మరించుచు తేరుకొనెను. ఆతని శరీరము నందలి శల్యములన్నీ తొలగిపోయెను. 122

మూ. నిపాతితమహావీరాం వానరాణాం మహాచమూమ్, 123
రాఘవస్తు రణే దృష్ట్వా రావణం సమభిద్రవత్.

ప్ర. అ. రాఘవస్తు=రాముడైతే, రణే=యుద్ధమునందు, నిపాతిత మహావీరామ్=పడగొట్టబడిన మహావీరులు గల, వానరాణామ్=వానరులయొక్క, మహాచమూమ్=గొప్ప సేనను, దృష్ట్వా=చూచి, రావణమ్=రావణుని గూర్చి, సమభిద్రవత్=శీఘ్రముగా వెళ్లెను.

తా. యుద్ధములో వానరసైన్యమునందలి మహావీరు లందరూ పడిపోవుట చూచి రాముడు రావణుని వైపు శీఘ్రముగా వెళ్లెను. 123

మూ. అథైనముపసంగమ్య హనూమాన్వాక్యమబ్రవీత్, 124
మమ పృష్ఠం సమారుహ్య ర క్షసం శాస్తుమర్హసి,
విష్ణుర్యథా గరుత్మన్తమారుహ్యామరవైరిణమ్. 125

ప్ర. అ. అథ=అటుపిమ్మట, హనూమాన్=హనుమంతుడు, ఏనమ్=ఈ

విష్ణుః= విష్ణువు, గరుత్మన్తమ్=గరుత్మంతుణ్ణి, ఆరుహ్యా=ఎక్కి, అమరవైరిణం యథా=దేవతల శత్రువైన రాక్షసుని వలె, మమ=నాయొక్క, పృష్ఠమ్=వీపును, సమారుహ్యా=ఎక్కి, రాక్షసమ్=రాక్షసుణ్ణి, శాస్తుమ్=శిక్షించుటకు, అర్హసి=తగి ఉన్నావు.

తా. అంతలో హనుమంతుడు రామునివద్దకు వెళ్లి -- "విష్ణువు గరుత్మంతుణ్ణి ఎక్కి దేవతల శత్రువును సంహరించి నట్లు, నీవు నా వీపుమీద ఎక్కి ఈ రాక్షసుని సంహరింపుము" అని పలికెను. 124, 125

మూ. తచ్ఛ్రుత్వా రాఘవో వాక్యం వాయుపుత్రేణ భాషితమ్,
అథారురోహ సహసా హనూమన్తం మహాకపిమ్. 126
రథస్థం రావణం సంఖ్యే దదర్శ మనుజాధిపః.

ప్ర. అ. రాఘవః=రాముడు, వాయుపుత్రేణ=హనుమంతునిచేత, భాషితమ్= పలకబడిన, తత్=ఆ, వాక్యమ్=వాక్యమును, శ్రుత్వా=విని, అథ=అటుపిమ్మట, సహసా=వెంటనే, మహాకపిమ్=గొప్ప వానరుడైన, హనూమన్తమ్=హనుమంతుణ్ణి, ఆరురోహ=ఎక్కెను. మనుజాధిపః=రాజైన రాముడు, సంఖ్యే=యుద్ధమునందు, రథస్థమ్=రథమునందున్న, రావణమ్=రావణుని, దదర్శ=చూచెను.

తా. రాముడు హనుమంతుడు పలికిన ఆ వాక్యమును విని పిమ్మట వానరశ్రేష్ఠుడైన హనుమంతుని వీపుపై శీఘ్రముగా ఎక్కెను. పిమ్మట రాముడు యుద్ధములో రథమునందున్న ఆ రావణుణ్ణి చూచెను. 126

మూ. తమాలోక్య మహాతేజాః ప్రదుద్రావ స రావణమ్, 127
వైరోచనమివ క్రుద్ధో విష్ణురభ్యుద్యతాయుధః.

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, సః=రాముడు, తమ్=వానిని, ఆలోక్య=చూచి, క్రుద్ధః=కోపించినవాడై, అభ్యుద్యతాయుధః=ఎత్తబడిన ఆయుధములు గలవాడై, విష్ణుః=విష్ణువు, వైరోచనమివ=బలిచక్రవర్తిని వలె, రావణమ్=రావణుని గూర్చి, ప్రదుద్రావ=శీఘ్రముగా వెళ్లెను.

తా. గొప్ప తేజస్సు గల రాముడు ఆ రావణుని చూచి, కోపముతో ఆయుధమును ఎత్తి, విష్ణువు బలిచక్రవర్తి మీదికి వెళ్లినట్లు ఆతని మీదికి శీఘ్రముగా వెళ్లెను. 127

మూ. జ్యాశబ్దమకరోత్తీవ్రం వజ్రనిష్పేషనిష్ఠురమ్, 128
గిరా గమ్భీరయా రామో రాక్షసేన్ద్రమువాచ హ.

క్కొట్టిన ధ్వనివలె నిష్ఠురమైన, తీవ్రమ్=తీవ్రమైన, జ్యాశబ్దమ్=టంకారధ్వనిని, అకరోత్=చేసెను. గమ్భీరయా=గంభీరమైన, గిరా=వాక్కుతో, రాక్షసేన్ద్రమ్=రావణుని గూర్చి, ఉవాచ హ=పలికెను.

తా. రాముడు వజ్రమును నలగగొట్టినపుడు కలుగు ధ్వని వలె నిష్ఠురమైన, తీవ్రమైన టంకారధ్వని చేసి, గంభీరమైన వాక్కుతో రావణుని గూర్చి ఇట్లు పలికెను. 128

మూ. తిష్ఠ తిష్ఠ మమ త్వం హి కృత్వా విప్రియమీదృశమ్, 129
క్వ ను రాక్షసశార్దూల గత్వా మోక్షమవాప్స్యసి.

ప్ర. అ. రాక్షసశార్దూల=ఓ ! రాక్షసశ్రేష్ఠుడా ! తిష్ఠ తిష్ఠ=నిలువుము, నిలువుము. త్వమ్=నీవు, మమ=నాకు, ఈదృశమ్=ఇట్టి, విప్రియమ్=అపకారమును, కృత్వా=చేసి, క్వ ను=ఎక్కడికి, గత్వా=వెళ్లి, మోక్షమ్=విడుదలను, అవాప్స్యసి=పొందగలవు ?

తా. రావణుడా ! నిలువుము, నిలువుము. నాకిట్టి అపకారమును చేసి నీవు ఎక్కడికి వెళ్లి విడుదలను పొందగలవు ? 129

మూ. యదీన్ద్రవైవస్వతభాస్కరాన్వా
స్వయమ్భువైశ్వానరశంకరాన్వా,
గమిష్యసి త్వం దశధా దిశో వా
తథాపి మే నాద్య గతో విమోక్ష్యసే. 130

ప్ర. అ. ఇన్ద్రవైవస్వతభాస్కరాన్ వా=ఇంద్ర-యమ-సూర్యులను గాని, స్వయమ్భువైశ్వానరశంకరాన్వా=బ్రహ్మ-అగ్ని-శివులను గాని, దశధా=పది విధములుగా, దిశో వా=దిక్కులను గాని, త్వమ్=నీవు, గమిష్యసి యది=వెళ్లినట్లయితే, తథాపి=అట్లయినను, అద్య=ఇప్పుడు, మే=నా సమీపమును, గతః=పొందినవాడవై, న విమోక్ష్యసే=విడువబడవు.

తా. ఇప్పుడు నా ఎదుటకు వచ్చిన నీవు, ఇంద్ర - యమ - సూర్యుల దగ్గరికి గాని, బ్రహ్మ - అగ్ని - శివులదగ్గరికి గాని, పది దిక్కులకు గాని వెళ్లినను విడువబడవు. 130

మూ. యశ్చైష శక్త్యా నిహతస్త్వయాద్య
గచ్ఛన్విషాదం సహసాభ్యుపేత్య,
స ఏష రక్షోగణరాజ మృత్యుః

ప్ర. అ. రక్షోగణరాజ=రావణుడా ! అద్య=ఇప్పుడు, యః ఏషః=ఏ ఈ లక్ష్మణుడు, త్వయా=నీచేత, శక్త్యా=శక్తిచేత, నిహతః=కొట్టబడినాడో, విషాదమ్=దుఃఖమును, గచ్ఛన్=పొందుచున్న, సః ఏషః=అట్టి ఈ లక్ష్మణుడు, సహసా=శీఘ్రముగా, అభ్యుపేత్య=వచ్చి, అద్య=ఇప్పుడు, యుద్ధే=యుద్ధమునందు, సపుత్రపౌత్రస్య=పుత్రపౌత్రులతో కూడిన, తవ=నీకు, మృత్యుః=మృత్యుదేవత కాగలడు.

తా. ఓ ! రావణా ! ఏ లక్ష్మణుని నీవిప్పుడు శక్తిచేత కొట్టినావో మూర్ఛ పొందిన ఆ లక్ష్మణుడే వెంటనే వచ్చి ఇప్పుడు, ఈ యుద్ధమునందు, పుత్రపౌత్రసహితుడవైన నీ పాలిటి మృత్యుదేవత కానున్నాడు. 130

మూ. ఏతేన చాత్యద్భుతదర్శనాని
శరైర్జనస్థానకృతాలయాని,
చతుర్దశాన్యాత్తవరాయుధాని
రక్షఃసహస్రాణి నిషూదితాని. 132

ప్ర. అ. ఏతేన=ఈ నాచేత, అద్భుతదర్శనాని=ఆశ్చర్యకరమైన దర్శనము గలవి, జనస్థానకృతాలయాని=జనస్థానమునందు చేయబడిన నివాసముగలవి, ఆత్తవరాయుధాని=గ్రహింపబడిన శ్రేష్ఠములైన ఆయుధములు గలవి అయిన, చతుర్దశాని=పదునాలుగు, రక్షఃసహస్రాణి=రాక్షసుల సహస్రములు, శరైః=బాణములచేత, నిషూదితాని=నశింపచేయబడినవి.

తా. చూచుటకు చాల ఆశ్చర్యకరులుగా ఉండువారు, శ్రేష్ఠములైన ఆయుధములను ధరించినవారు అయిన జనస్థానములో నివసించు పదునాలుగు వేల మంది రాక్షసులను నేను బాణములతో నశింపచేసితిని.

వి. ఈ శ్లోకం ప్రాచ్యపాఠంలో లేదు. రాముడు తన నీవిధంగా పొగుడుకొన్నాడనుట కంటే ఈ శ్లోకం లేకపోవడమే మంచిది. వాస్తవంలో సమన్వయం సరిగా కుదరని పెద్ద వృత్తాల శ్లోకాలతో నిండి ఉన్న ఈ సర్గలోని చాలా శ్లోకాలు ప్రక్షిప్తాల వలె ఉన్నాయి. 132

మూ. రాఘవస్య వచః శ్రుత్వా రాక్షసేన్ద్రో మహాబలః,
వాయుపుత్రం మహావేగం వహన్తం రాఘవం రణే, 133
రోషేణ మహతావిష్టః పూర్వవైరమనుస్మరన్,
ఆజఘాన శరైర్దీప్తైః కాలానలశిఖోపమైః. 134

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, రాక్షసేన్ద్రః=రావణుడు,

రోషేణ=రోషముచేత, ఆవిష్టః=నిండినవాడై, పూర్వవైరమ్=వెనుకటి వైరమును, అనుస్మరన్=స్మరించుచు, రణే=యుద్ధమునందు, రాఘవమ్=రాముణ్ణి, వహన్తమ్=మోయుచున్న, మహావేగమ్=గొప్పవేగము గల, వాయుపుత్రమ్=హనుమంతుణ్ణి, కాలానలశిఖోపమైః=ప్రలయకాలాగ్నిజ్వాలలతో సమానములైన, దీప్తైః=ప్రకాశించు చున్న, శరైః=బాణములచేత, అజఘాన=కొట్టెను.

తా. గొప్ప బలము గల రావణుడు రాముని మాటలు విని, కోపములో మండిపడుచు, వెనుకటి వైరమును స్మరించుచు, యుద్ధములో రాముని మోయుచున్న హనుమంతుణ్ణి ప్రలయకాలాగ్నిజ్వాలలతో సమానములైన, ప్రకాశించుచున్న బాణములతో కొట్టెను. 133, 134

మూ. రాక్షసేనాహవే తస్య తాడితస్యాపి సాయకైః,
స్వభావతేజోయుక్తస్య భూయస్తేజోఽభ్యవర్ధత. 135

ప్ర. అ. రాక్షసేన=రావణునిచేత, ఆహవే=యుద్ధమునందు, సాయకైః=బాణములచేత, తాడితస్యాపి=కొట్టబడినను, స్వభావతేజోయుక్తస్య=సహజమైన తేజస్సుతో కూడిన, తస్య=ఆ హనుమంతునియొక్క, తేజః=తేజస్సు, భూయః=ఇంకను, అభ్యవర్ధత=వృద్ధిపొందెను.

తా. యుద్ధములో రావణుడు బాణములచేత ఆ విధముగా కొట్టినను సహజముగా తేజోవంతుడైన హనుమంతుని తేజస్సు ఇంకా అధిక మయ్యెను.

మూ. తతో రామో మహాతేజా రావణేన కృతవ్రణమ్,
దృష్ట్వా ప్లవగశార్దూలం క్రోధస్య వశమేయివాన్. 136

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రామః=రాముడు, రావణేన=రావణునిచేత, కృతవ్రణమ్=చేయబడిన వ్రణముగల, ప్లవగశార్దూలమ్= వానరశ్రేష్ఠుడైన హనుమంతుని, దృష్ట్వా=చూచి, క్రోధస్య=క్రోధముయొక్క, వశమ్= వశమును, ఏయివాన్=పొందినాడు.

తా. పిమ్మట గొప్ప తేజస్సు గల రాముడు రావణుని చేత గాయపరచబడిన హనుమంతుని చూడగానే చాల కోపము చెందెను. 136

మూ. తస్యాభిసంక్రమ్య రథం సచక్రం
సాశ్వధ్వజచ్ఛత్రమహాపతాకమ్,
ససారథిం సాశనిశూలఖడ్గం
రామః ప్రచిచ్ఛేద శితైః శరాగ్రైః. 137

యొక్క, సచక్రమ్=చక్రములతో కూడినది, సాశ్వధ్వజచ్ఛత్రమహాపతాకమ్=గుఱ్ఱములతోను, ధ్వజముతోను, ఛత్రముతోను, పెద్ద పతాకలతోను కూడినది, ససారథిమ్=సారథితో కూడినది, సాశనిశూలఖడ్గమ్=వజ్రములతోను, శూలములతోను, ఖడ్గములతోను కూడినది అయిన, రథమ్= రథమును, శితైః=వాడియైన, శరాగ్రైః=బాణాగ్రముల చేత, ప్రచిచ్ఛేద=ఛేదించెను.

తా. రాముడు రావణునికి దగ్గరగా వెళ్లి, చక్రములతోను, గుఱ్ఱములతోను, ధ్వజముతోను, ఛత్రముతోను, పెద్ద పతాకలతోను, సారథితోను, అశని - శూల - ఖడ్గములతోను, కూడిన రావణుని రథమును వాడియైన బాణాలతో ఛేదించెను.

మూ. అథేన్ద్రశత్రుం తరసా జఘాన
బాణేన వజ్రాశనిసంనిభేన,
భుజాన్తరే వ్యూఢసుజాతరూపే
వజ్రేణ మేరుం భగవానివేన్ద్రః. 138

ప్ర. అ. అథ=అటుపిమ్మట, వజ్రాశనిసంనిభేన=వజ్రాయుధముతోను పిడుగుతోను సమానమైన, బాణేన=బాణముచేత, ఇన్ద్రశత్రుమ్=ఇంద్రుని శత్రువైన ఆ రావణుని, తరసా=బలముతో, వ్యూఢసుజాతరూపే=విశాలము చాల సుందరము అయిన, భూజాన్తరే=వక్షఃస్థలమునందు, భగవాన్=భగవంతుడైన, ఇన్ద్రః=ఇంద్రుడు, వజ్రేణ=వజ్రముచేత, మేరుమ్ ఇవ=మేరుపర్వతమును వలె, జఘాన=కొట్టెను.

తా. రాముడు ఆ రావణుని విశాలము, సుందరమూ అయిన వక్షస్థలమును బలపూర్వకముగా, వజ్రముతోను, పిడుగుతోను సమానమైన బాణముచేత, భగవంతుడైన ఇంద్రుడు వజ్రముచేత మేరుపర్వతమును కొట్టినట్లు కొట్టెను.

మూ. యో వజ్రపాతాశనిసంనిపాతా
న్న చుక్షుభే నాపి చచాల రాజా,
స రామబాణాభిహతో భృశార్త
శ్చచాల చాపం చ ముమోచ వీరః. 139

ప్ర. అ. యః=ఏ, రాజా=రాక్షసరాజు, వజ్రపాతాశనిసంనిపాతాత్=వజ్రము పడుటవలన, పిడుగు పడుటవలన, న చుక్షుభే=క్షోభించలేదో, నాపి చచాల=చలించనూ కూడ లేదో, సః=అట్టి, వీరః=వీరుడు, రామబాణాభిహతః=రాముని బాణముచేత కొట్టబడినవాడై, భృశార్తః=మిక్కిలి పీడితుడై, చచాల=చలించెను. చాపం చ=ధనస్సును కూడ, ముమోచ=విడచెను.

కూడ క్షోభ చెందలేదో, చలించను కూడ లేదో అట్టి వీరుడైన రావణుడు రాముని బాణముచేత కొట్టబడినవాడై, మిక్కిలి దుఃఖితుడై, చలించిపోయెను. ధనస్సును కూడ జార విడచెను. 139

మూ. తం విహ్వలన్తం ప్రసమీక్ష్య రామః
సమాదదే దీప్తమథార్ధచన్ద్రమ్,
తేనార్కవర్ణం సహసా కిరీటం
చిచ్ఛేద రక్షోధిపతేర్మహాత్మా. 140

ప్ర. అ. రామః=రాముడు, విహ్వలన్తమ్=వ్యాకులత చెందుతున్న, తమ్=వానిని, ప్రసమీక్ష్య=చూచి, అథ=అటుపిమ్మట, దీప్తమ్=ప్రజ్వలించు చున్న, అర్ధచన్ద్రమ్=అర్ధచంద్రబాణమును, సమాదదే=గ్రహించెను. తేన=దానిచేత, మహాత్మా=మహాత్ముడైన రాముడు, సహసా=వెంటనే, అర్కవర్ణమ్=సూర్యునివంటి వర్ణముగల, కిరీటమ్=కిరీటమును, చిచ్ఛేద=చేదించెను.

తా. మహాత్ముడైన రాముడు వ్యాకులత చెందుతూన్న ఆ రావణుని చూచి అర్ధచంద్రబాణము గ్రహించి, వెంటనే దానిచేత వాని సూర్యునివంటి ప్రకాశము గల కిరీటమును ఛేదించెను. 140

మూ. తం నిర్విషాశీవిషసంనికాశం
శాన్తార్చిషం సూర్యమివాప్రకాశమ్,
గతశ్రియం కృత్తకిరీటకూట
మువాచ రామో యుధి రాక్షసేన్ద్రమ్. 141

ప్ర. అ. రామః=రాముడు, యుధి=యుద్ధమునందు, నిర్విషాశీవిష సంనికాశమ్=విషము లేని సర్పముతో సమానుడు, శాన్తార్చిషమ్=శాంతించిన కిరణములు గల, సూర్యమివ= సూర్యుడువలె ఉన్నవాడు, అప్రకాశమ్=ప్రకాశ లేనివాడు, గతశ్రియమ్=తొలగిన శోభ గలవాడు, కృత్తకిరీటకూటమ్=ఛేదించబడిన కిరీటసముదాయము కలవాడు అయిన, తం రాక్షసేన్ద్రమ్=ఆ రాక్షసరాజును గూర్చి, ఉవాచ=పలికెను.

తా. యుద్ధరంగములో ఆ రావణుడప్పుడు విషములేని సర్పమువలె, కిరణములు శాంతించిన సూర్యుడు వలె ఉండెను. ప్రకాశవిహీనుడై, కిరీట సముదాయము ఖండింపబడుటచేత శోభ తొలగి ఉండెను. అట్టి రావణునితో రాము డిట్లనెను. 141

మూ. కృతం త్వయా కర్మ మహత్సుభీమం

తస్మాత్పరిశ్రాన్త ఇతి వ్యవస్య
న్న త్వాం శరైర్మృత్యువశం నయామి. 142

ప్ర. అ. త్వయా=నీచేత, సుభీమమ్=చాల భయంకరమైన, మహత్=గొప్పదైన, కర్మ=కర్మ, కృతమ్=చేయబడినది. త్వయా=నీచేత, అహమ్=నేను, హతప్రవీరః= చంపబడిన ఉత్తమవీరులు కలవాడుగా, కృతః చ=చేయబడితిని కూడ. తస్మాత్=ఆ కారణమువలన, పరిశాన్తః ఇతి=అలసితివి అని, వ్యవస్య=నిశ్చయించుకొని, త్వామ్=నిన్ను, మృత్యువశమ్=మృత్యువునకు వశమును, న నయామి=పొందించను.

తా. నీవు భయంకరమైన గొప్ప కర్మ చేసినావు. నా మహావీరుల నందరిని పడగొట్టినావు. అందుచే నీవు అలసి ఉన్నావని నిర్ణయించుకొని నేను నిన్ను బాణములచేత యమలోకమునకు పంపుటలేదు. 142

మూ. ప్రయాహి జానామి రణార్దితస్త్వం
ప్రవిశ్య రాత్రించరరాజ లఙ్కామ్,
ఆశ్వస్య నిర్యాహి రథీ చ ధన్వీ
తదా బలం ప్రేక్ష్యసి మే రథస్థః.

ప్ర. అ. రాత్రించరరాజ= ఓ ! రాక్షసరాజా ! జానామి= నేను ఎరుగుదును. త్వమ్=నీవు, రణార్దితః=రణమునందు పీడింపబడితివి. ప్రయాహి=వెళ్ళుము. లఙ్కామ్=లంకను, ప్రవిశ్య=ప్రవేశించి, ఆశ్వస్య=తెప్పరిల్లి, రథీ=రథము గలవాడవై, ధన్వీ చ=ధనస్సు గలవాడవై, నిర్యాహి=బయలు దేరి రమ్ము. తదా=అప్పుడు, రథస్థః=రథమునందున్నవాడవై, మే=నాయొక్క, బలమ్=బలమును, ప్రేక్ష్యసి=చూడగలవు.

తా. నీవు యుద్ధములో అలసిపోయినావు; నాకు తెలియును. వెళ్ళుము; లంకలో ప్రవేశించి, శ్రమ దీర్చుకొని రథమును, ధనస్సును గ్రహించి, బయలుదేరి రమ్ము. అప్పుడు రథమునందున్నవాడవై నా బల మెంతటిదో చూడగలవు. 143

మూ. స ఏవముక్తో హతదర్పహర్షో
నికృత్తచాపః స హతాశ్వసూతః,
శరార్దితో భగ్నమహాకిరీటో
వివేశ లఙ్కాం సహసా స్మ రాజా. 144

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడినవాడై, సః=ప్రసిద్ధుడైన, హతదర్ప

ధనస్సు కలవాడు, హతాశ్వసూతః=చంపబడిన గుఱ్ఱములు, సారథీ గలవాడు, శరార్దితః= బాణముచేత పీడింపబడినవాడు, భగ్నమహాకిరీటః=ఖండించబడిన గొప్ప కిరీటములుగలవాడు అయిన, సః రాజా=ఆ రాక్షసరాజు, సహసా=వెంటనే, లఙ్కామ్=లంకను, వివేశ= ప్రవేశించెను.

తా. రావణుని దర్పము, సంతోషము కూడ అణగిపోయెను. ధనస్సు భేదింపబడెను. గుఱ్ఱములు, సారథి కూడ చంపబడెను. కిరీటములు ఖండింపబడెను. ఇట్టి స్థితిలో రాముని బాణముచేత పీడితుడైన ఆ రాక్షస రాజు రాముని మాటలు విని వెంటనే లంకలో ప్రవేశించెను. 144

మూ. తస్మిన్ ప్రవిష్టే రజనీచరేన్ద్రే
మహాబలే దానవదేవశత్రౌ,
హరీన్ విశల్యాన్ సహ లక్ష్మణేన
చకార రామః పరమాహవాగ్రే.

ప్ర. అ. మహాబలే=గొప్ప బలము గల, దానవదేవశత్రౌ=దానవులకు దేవత లకు శత్రువైన, తస్మిన్=ఆ, రజనీచరేన్ద్రే=రావణుడు, ప్రవిష్టే=లంకలో ప్రవేశించిన వాడగుచుండగా, రామః=రాముడు, పరమాహవాగ్రే=ఆ మహాయుద్ధమునందు, లక్ష్మణేనసహ=లక్ష్మణునితోకూడ, హరీన్=వానరులను, విశల్యాన్=ములుకులు లేనివారినిగా, చకార=చేసెను.

తా. గొప్ప బలము గల, దేవదానవశత్రువైన రావణుడు లంకలో ప్రవేశించిన పిమ్మట రాముడు రణరంగములో పడి యున్న వానరుల దేహములనుండి, లక్ష్మణుని దేహమునుండి ములుకులను తొలగింపచేసెను. 145

మూ. తస్మిన్ ప్రభగ్నే త్రిదశేన్ద్రశత్రౌ
సురాసురా భూతగణా దిశశ్చ,
ససాగరాః సర్వమహోరగాశ్చ
తథైవ భూమ్యమ్బుచరాః ప్రహృష్టాః. 146

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ఏకోనషష్టితమః సర్గః.

ప్ర. అ. త్రిదశేన్ద్రశత్రౌ=దేవేంద్రుని శత్రువైన, తస్మిన్=ఆ రావణుడు, ప్రభగ్నే= ఓడిపోయినవాడగుచుండగా, సురాసురాః=సురులు, అసు రులు, భూతగణాః=భూతముల సముదాయములు, దిశశ్చ=దిక్కులు, ససా గరాః=సముద్రములతోకూడిన, సర్వమహోరగాః చ=సమస్తమైన ఉరగులు, తథైవ=మరియు, భూమ్యమ్బుచరాః=భూమిమీద జలములోను సంచరించు

తా. ఇంద్రుని శత్రువైన ఆ రావణుడు ఓడిపోవుట చూచి సురులు, అసురులు, భూతములు, దిక్కులు, సముద్రము, సమస్తమైన ఉరగులు, భూమియందు జలమునందు నివసించు ప్రాణులు సంతోషించినవి. 146

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండములో ఏబది తొమ్మిదవసర్గ సమాప్తము.

అథ షష్టితమః సర్గః

[రాముని చేతిలో పరాజయము చెంది దుఃఖితుడైన రావణుని ఆజ్ఞచేత కుంభకర్ణుడు నిద్రనుండి లేపబడుట; ఆతనిని చూచి వానరులు భయపడుట.]

మూ. స ప్రవిశ్య పురీం లఙ్కాం రామబాణభయార్దితః,
భగ్నదర్పస్తదా రాజా బభూవ వ్యథితేన్ద్రియః. 1

ప్ర. అ. తదా=అప్పుడు, సః=ఆ, రాజా=రాక్షసరాజు, లఙ్కాం పురీమ్= లంకాపట్టణమును, ప్రవిశ్య=ప్రవేశించి, రామబాణభయార్దితః=రాముని బాణమువలన కలిగిన భయముచేత పీడితుడై, భగ్నదర్పః=భగ్నమైన దర్పము గల వాడై, వ్యథితేన్ద్రియః=వ్యథ చెందిన ఇంద్రియములు కలవాడు, బభూవ=ఆయెను.

తా. అప్పుడా రాక్షసరాజు లంకాపురములో ప్రవేశించిన పిమ్మట కూడ రామబాణముచేత పీడితుడై, గర్వము తొలగి, వ్యథ చెందిన ఇంద్రియములు గలవాడయ్యెను. 1

మూ. మాతఙ్గ ఇవ సింహేన గరుడేనేవ పన్నగః,
అభిభూతోఽభవద్రాజా రాఘవేణ మహాత్మనా. 2

ప్ర. అ. రాజా=రావణుడు, సింహేన=సింహముచేత, మాతఙ్గః ఇవ=ఏనుగు వలె, గరుడేన=గరుత్మంతునిచేత, పన్నగః ఇవ=సర్పము వలె, మహాత్మనా=మహాత్ముడైన, రాఘవేణ=రామునిచేత, అభిభూతః=తిరస్కరించబడి నవాడు, అభవత్=ఆయెను.

తా. ఆ రావణుడు సింహముచేత ఏనుగు వలె, గరుత్మంతునిచేత సర్పము వలె మహాత్ముడైన రామునిచేత తిరస్కరించబడెను. 2

మూ. బ్రహ్మదణ్డప్రతీకానాం విద్యుచ్చలితవర్చసామ్,
స్మరన్ రాఘవబాణానాం వివ్యథే రాక్షసేశ్వరః. 3

ప్ర. అ. రాక్షసేశ్వరః=రాక్షసరాజు, బ్రహ్మదణ్డప్రతీకానామ్=బ్రహ్మదండ ముతో సమానములు, విద్యుచ్చలితవర్చసామ్=మెరపులవలె చలించుచున్న కాంతి గలవి అయిన, రాఘవబాణానామ్=రాముని బాణములకు(ను), స్మరన్=స్మరించుచు, వివ్యథే=వ్యథ చెందెను.

తా. ఆ రాక్షసరాజు బ్రహ్మదండములవంటి, మెరపుల వలె చలించుచున్న కాంతి గల రాముని బాణాలను స్మరించుచు వ్యథ చెందెను. 3

మూ. స కాఞ్చనమయం దివ్యమాశ్రిత్య పరమాసనమ్,
విప్రేక్షమాణో రక్షాంసి రావణో వాక్యమబ్రవీత్. 4

ప్ర. అ. సః రావణః=ఆ రావణుడు, కాఞ్చనమయమ్=బంగారము వికారమైన, దివ్యమ్=దివ్యమైన, పరమాసనమ్=ఉత్తమమైన ఆసనమును, ఆశ్రిత్య=ఆశ్రయించి, రక్షాంసి=రాక్షసులను, విప్రేక్షమాణః=చూచుచున్నవాడై, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. రావణుడు దివ్యమైన బంగారు ఆసనముమీద కూర్చుండి రాక్షసులను చూచుచు ఇట్లు పలికెను. 4

మూ. సర్వం తత్ఖలు మే మోఘం యత్తప్తం పరమం తపః,
యత్సమానో మహేన్ద్రేణ మానుషేణ వినిర్జితః. 5

ప్ర. అ. పరమమ్=గొప్పదైన, యత్=ఏ, తపః=తపస్సు, తప్తమ్= చేయబడినదో, మే=నాయొక్క, తత్ సర్వమ్=అది అంతా, మోఘం ఖలు=వ్యర్థమైనది కదా ! యత్=ఏ కారణమువలన, మహేన్ద్రేణ=మహేంద్రునితో, సమానః=సమానుడనైన నేను, మానుషేణ=మనుష్యునిచేత, వినిర్జితః=జయింపబడితినో.

తా. మహేంద్రునితో సమానుడనైన నన్ను మానవుడు జయించినాడు. నేను చేసిన ఆ గొప్ప తపస్సు అంతా వ్యర్థమై పోయినది కదా ! 5

మూ. ఇదం తద్బ్రహ్మణో ఘోరం వాక్యం మామభ్యుపస్థితమ్,
మానుషేభ్యో విజానీహి భయం త్వమితి తత్తథా. 6

ప్ర. అ. త్వమ్=నీవు, మానుషేభ్యః=మనుష్యులనుండి, భయమ్=భయమును, విజానీహి=తెలిసికొనుము, ఇతి=అని, బ్రహ్మణః=బ్రహ్మయొక్క, ఇదమ్=ఈ, ఘోరమ్=ఘోరమైన, వాక్యమ్=వాక్యము, మామ్=నన్ను, ఉపస్థితమ్=చేరినది. తత్=అది, తథా=అట్లే అగును.

తా. "నీకు మానవులవలననే భయము కలుగును" అని బ్రహ్మ పలికిన ఆ వాక్యము ఇపుడు నాకు వచ్చిపడినది. అది అట్లే జరుగుచున్నది. 6

మూ. దేవదానవగన్ధర్వైర్యక్షరాక్షసపన్నగైః,
అవధ్యత్వం మయా ప్రాప్తం మానుషేభ్యో న యాచితమ్. 7

ప్ర. అ. దేవదానవగన్ధర్వైః=దేవతలచేతను, దానవులచేతను, గంధర్వులచేతను, యక్షరాక్షసపన్నగైః=యక్షులచేతను, రాక్షసులచేతను, పన్నగులచేతను, అవధ్యత్వమ్=చంపబడకుండుట, మయా=నాచేత, ప్రాప్తమ్=పొందబడినది. మాను

తా. నేను దేవదానవగంధర్వయక్షరాక్షసపన్నగులనుండి మరణము కలుగకుండునట్లు వరము పొందితిని. కాని మనుష్యులనుండి మరణము కలుగ కుండు నట్లు కోరలేదు. 7

మూ. విదితం మానుషం మన్యే రామం దశరథాత్మజమ్,
ఇక్ష్వాకుకులజాతేన అనరణ్యేన యత్ పురా. 8
ఉత్పత్స్యతి హి మద్వంశే పురుషో రాక్షసాధమ,
యస్త్వాం సపుత్రం సామాత్యం సబలం సాశ్వసారథిమ్, 9
నిహనిష్యతి సంగ్రామే త్వాం కులాధమ దుర్మతే.

ప్ర. అ. రాక్షసాధమ=రాక్షసులలో అధముడా ! కులాధమ=కులముచేత అధముడా! దుర్మతే=దుష్టబుద్ధి గలవాడా ! యః=ఎవడు, సపుత్రమ్=పుత్రులతో కూడిన, సామాత్యమ్=మంత్రులతో కూడిన, సబలమ్=సైన్యముతో కూడిన, సాశ్వసారథిమ్=అశ్వములతోను, సారథితోను కూడిన, త్వామ్=నిన్ను, సంగ్రామే= యుద్ధమునందు, నిహనిష్యతి=చంపగలడో అట్టి, పురుషః=పురుషుడు, మద్వంశే=నా వంశమునందు, ఉత్పత్స్యతి హి=పుట్టగలడు అని, పురా=పూర్వము, ఇక్ష్వాకుకులజా తేన=ఇక్ష్వాకువంశమునందు పుట్టిన, అనరణ్యేన=అనరణ్యునిచేత, యత్=ఎందువలన, విదితమ్=ప్రతిజ్ఞ చేయబడినదో, అందువలన, దశరథాత్మజమ్=దశరథుని కుమా రుడైన, రామమ్=రాముణ్ణి, మానుషమ్=మనుష్యునిగా, మన్యే=తలచుచున్నాను.

తా. "దుష్టకులమునందు పుట్టిన, దుర్బుద్ధివైన ఓ ! రాక్షసాధముడా! నిన్ను, నీ పుత్రులను, అమాత్యులను, సైన్యమును, అశ్వములను, సారథిని యుద్ధములో చంప నున్న పురుషుడు నా వంశములో పుట్టగలడు" అని పూర్వము ఇక్ష్వాకువంశమునందు పుట్టిన అనరణ్యుడు చెప్పి ఉన్నాడు. అందుచే దశరథాత్మజుడైన రాముడు ఆ మానవుడే అని తలచెదను. 8, 9

మూ. శప్తోఽహం వేదవత్యా చ యదా సా ధర్షితా పురా, 10
సేయం సీతా మహాభాగా జాతా జనకనన్దినీ.

ప్ర. అ. యదా=ఎప్పుడు, పురా=పూర్వము, సా=ఆమె, ధర్షితా=అవమానిం చబడినదో, అప్పుడు, వేదవత్యా=వేదవతిచేత, అహమ్=నేను, శప్తః=శపించబడితిని. సా=అట్టి, ఇయమ్=ఈ వేదవతి, మహాభాగా=మహాభాగ్యవంతురాలైన, జనకనన్దినీ= జనకుని కుమార్తెయైన, సీతా=సీతగా, జాతా=పుట్టినది.

తా. పూర్వము నేను అవమానించిన వేదవతి నన్ను శపించినది. ఆమెయే మహాభాగ్యవంతురాలైన, జనకుని కుమార్తె యైన సీతగా పుట్టినది. 10

మూ. ఉమా నన్దీశ్వరశ్చాపి రమ్భా వరుణకన్యకా, 11
యథోక్తాస్తన్మయా ప్రాప్తం న మిథ్యా ఋషిభాషితమ్.

ప్ర. అ. ఉమా=పార్వతి, నన్దీశ్వరశ్చాపి=నందీశ్వరుడు, రమ్భా=రంభ, వరుణకన్యకా=వరుణుని కూతురు, యథా=ఎట్లు, ఉక్తాః=చెప్పినారో, తత్=అది, మయా=నాచేత, ప్రాప్తమ్=పొందబడినది. ఋషిభాషితమ్=ఋషుల వాక్కు, మిథ్యా=అసత్యము, న=కాదు.

తా. పార్వతి, నందీశ్వరుడు, రంభ, వరుణుని పుత్రిక ఎట్లు శపించినారో ఆ విధముగానే ప్రాప్తించినది. ఋషుల మాటలు అసత్యములు కావుకదా ? 11

మూ. ఏతదేవాభ్యుపాగమ్య యత్నం కర్తుమిహార్హథ, 12
రాక్షసాశ్చాపి తిష్ఠన్తు చర్యాగోపురమూర్ధసు.

ప్ర. అ. ఏతత్ ఏవ=ఈ శాపస్వరూపమును, అభ్యుపాగమ్య=అంగీకరించి, ఇహ=ఈ విషయమునందు, యత్నమ్=ప్రయత్నమును, కర్తుమ్=చేయుటకు, అర్హథ=తగి ఉన్నారు. రాక్షసాశ్చాపి=రాక్షసులు కూడ, చర్యాగోపురమూర్ధసు=రాజమార్గములయందు గోపురముల శిఖరములయందు, తిష్ఠన్తు=నిలచెదరు గాక.

తా. ఈ శాపములను దృష్టిలో ఉంచుకొని మీరు ప్రయత్నము చేయవలెను. రాక్షసులు కూడ రాజవీథులలోను, గోపురముల శిఖరములయందు నిలచి ఉండవలెను. 12

మూ. స చాప్రతిమగామ్భీర్యో దేవదానవదర్పహా, 13
బ్రహ్మశాపాభిభూతస్తు కుమ్భకర్ణో విబోధ్యతామ్.

ప్ర. అ. అప్రతిమగామ్భీర్యః=సాటిలేని గాంభీర్యము గలవాడు, దేవదానవదర్పహా=దేవదానవుల దర్పమును తొలగించినవాడు, బ్రహ్మశాపాభిభూతః=బ్రహ్మదేవుని శాపముచేత తిరస్కరింపబడినవాడు అయిన, సః=ఆ, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, విబోధ్యతామ్=లేపబడుగాక.

తా. సాటిలేని గాంభీర్యము గలవాడు, దేవదానవుల దర్పమును అణచినవాడు, బ్రహ్మశాపగ్రస్తుడు అయిన కుంభకర్ణుణ్ణి మేల్కొలుపుడు. 13

మూ. సమరే జితమాత్మానం ప్రహస్తం చ నిషూదితమ్, 14
జ్ఞాత్వా రక్షోబలం భీమమాదిదేశ మహాబలః.

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, సః=అతడు, సమరే=యుద్ధము

స్తుణ్ణి, నిషూదితమ్=చంపబడినవానినిగాను, జ్ఞాత్వా=తెలిసికొని, భీమమ్=భయంకరమైన, బలమ్=సైన్యమును, ఆదిదేశ=ఆజ్ఞాపించెను.

తా. యుద్ధములో ప్రహస్తుడు చంపబడుటచేతను, తాను ఓడిపోవుటచేతను, మహాబలశాలియైన ఆ రావణుడు భయంకరమైన రాక్షససైన్యమును ఆజ్ఞాపించెను. 14

మూ. ద్వారేషు యత్నః క్రియతాం ప్రాకారశ్చాధిరుహ్యతామ్, 15
నిద్రావశసమావిష్టః కుమ్భకర్ణో విబోధ్యతామ్.

ప్ర. అ. ద్వారేషు=ద్వారములయందు, యత్నః=ప్రయత్నము, క్రియతామ్=చేయబడుగాక. ప్రాకారశ్చ=ప్రాకారము కూడ, అధిరుహ్యతామ్=ఎక్కబడుగాక. నిద్రావశసమావిష్టః=నిద్రావశుడై నిద్రచేత ఆవహించబడిన, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, విబోధ్యతామ్=లేపబడుగాక.

తా. ద్వారముల రక్షణము విషయమున యత్నముతో ఉండవలెను. ప్రాకారము నెక్కి శత్రువులను కనిపెట్టి ఉండవలెను. నిద్రచేత ఆవహించబడిన కుంభకర్ణుణ్ణి మేల్కొల్పవలెను. 15

మూ. సుఖం స్వపితి నిశ్చిన్తః కాలోపహతచేతనః, 16
నవ సప్త దశాష్టౌ చ మాసాన్ స్వపితి రాక్షసః.

ప్ర. అ. రాక్షసః=కుంభకర్ణుడు, కాలోపహతచేతనః=కాలముచేత నశింపచేయబడిన చైతన్యము కలవాడై, నిశ్చిన్తః=చింత లేనివాడై, నవ=తొమ్మిది, సప్త=ఏడు, దశ=పది, అష్టౌ చ=ఎనిమిది, మాసాన్=మాసములను, సుఖమ్=సుఖముగా, స్వపితి=నిద్రించుచున్నాడు.

తా. ఈ కుంభకర్ణుడు కాలవశముచేత స్పృహ కోల్పోయి, శయనించినచో తొమ్మిది, ఏడు, పది, ఎనిమిది మాసములు నిశ్చింతగా, సుఖముగా నిద్రించుచుండును. 16

మూ. మన్త్రిం కృత్వా ప్రసుప్తోఽయమితస్తు నవమేఽహని, 17
తం తు బోధయత క్షిప్రం కుమ్భకర్ణం మహాబలమ్.

ప్ర. అ. మన్త్రిమ్=ఆలోచనను, కృత్వా=చేసి, అయమ్=ఇతడు, ఇతః=ఇప్పటినుండి, నవమే=తొమ్మిదవ, అహని=దివసమునందు, ప్రసుప్తః=నిద్రపోయినాడు. మహాబలమ్=గొప్ప బలము గల, తం కుమ్భకర్ణమ్=ఆ కుంభకర్ణుణ్ణి, క్షిప్రమ్=శీఘ్రముగా, బోధయత=మేల్కొల్పండి.

రోజుల క్రితము నిద్రపోయినాడు. గొప్ప బలము గల ఆ కుంభకర్ణుణ్ణి శీఘ్రముగా మేల్కొల్పుడు. 17

మూ. స హి సంఖ్యే మహాబాహుః కకుదం సర్వరక్షసామ్, 18
వానరాన్ రాజపుత్రౌ చ క్షిప్రమేవ హనిష్యతి.

ప్ర. అ. సర్వరక్షసామ్=సమస్తరాక్షసులలో, కకుదమ్=శ్రేష్ఠుడు, మహాబాహుః=గొప్ప బాహువులు గలవాడు అయిన, సః=అతడు, సంఖ్యే=యుద్ధమునందు, వానరాన్=వానరులను, రాజపుత్రౌ చ=రాజకుమారులను, క్షిప్రమేవ=శీఘ్రముగా, హనిష్యతి=చంపగలడు.

తా. సమస్తరాక్షసులలో శ్రేష్ఠుడైన గొప్ప బాహువులు గల ఆ కుంభకర్ణుడు యుద్ధమునందు వానరులను, రామలక్ష్మణులను శీఘ్రముగా చంపగలడు. 18

మూ. ఏష కేతుః పరం సంఖ్యే ముఖ్యో వై సర్వరక్షసామ్, 19
కుమ్భకర్ణః సదా శేతే మూఢో గ్రామ్యసుఖే రతః.

ప్ర. అ. సర్వరక్షసామ్=సమస్తరాక్షసులలో, ముఖ్యః=ముఖ్యుడు, సంఖ్యే=యుద్ధమునందు, పరమ్=గొప్ప, కేతుః=ధ్వజమూ అయిన, ఏషః కుమ్భకర్ణః=ఈ కుంభకర్ణుడు, మూఢః=మూఢుడై, గ్రామ్యసుఖే=నీచమైన (నిద్రా) సుఖమునందు, రతః=ఆసక్తుడై, సదా=ఎల్లప్పుడూ, శేతే=శయనించుచున్నాడు.

తా. సమస్తరాక్షసులలో ముఖ్యుడు, యుద్ధములో ధ్వజమువంటివాడు అయిన ఈ కుంభకర్ణుడు నీచమైన నిద్రాసుఖమునందు ఆసక్తుడై, ఎల్లప్పుడూ ఒడలు తెలియకుండా నిద్రపోవుచున్నాడు. 19

మూ. రామేణాభినిరస్తస్య సంగ్రామేఽస్మిన్ సుదారుణే, 20
భవిష్యతి న మే శోకః కుమ్భకర్ణే విబోధితే.

ప్ర. అ. కుమ్భకర్ణే=కుంభకర్ణుడు, విబోధితే=లేపబడినవాడగుచుండగా, సుదారుణే=చాలభయంకరమైన, అస్మిన్=ఈ, సంగ్రామే=యుద్ధమునందు, రామేణ=రామునిచేత, అభినిరస్తస్య=ఓడించబడిన, మే=నాకు, శోకః=దుఃఖము, న భవిష్యతి=కలుగదు.

తా. కుంభకర్ణుణ్ణి నిద్రనుండి లేపినచో, ఈ భయంకరమైన యుద్ధములో రాముని చేతిలో ఓడిపోయిన నా దుఃఖము శాంతించును. 20

మూ. కిం కరిష్యామ్యహం తేన శక్రతుల్యబలేన హి, 21

ప్ర. అ. యః=ఏ కుంభకర్ణుడు, ఈదృశే=ఇట్టి, ఘోరే=భయంకరమైన, వ్యసనే=ఆపదయందు, సాహ్యాయ=సాహాయ్యముచేయుటకు, న కల్పతే=సమర్థుడు కాడో, శక్రతుల్యబలేన=దేవేంద్రునితో సమానమైన బలము గల, తేన=అట్టివానితో, అహమ్=నేను, కిమ్=ఏమి, కరిష్యామి=చేయుదును ?

తా. దేవేంద్రునితో సమానమైన పరాక్రమము గల ఆ కుంభకర్ణుడు ఇట్టి భయంకరమైన ఆపదలో నాకు సాహాయ్యము చేయనప్పుడు వానివలన నాకేమి ప్రయోజనము ? 21

మూ. తే తు తద్వచనం శ్రుత్వా రాక్షసేన్ద్రస్య రాక్షసాః, 22
జగ్ముః పరమసంభ్రాన్తాః కుమ్భకర్ణనివేశనమ్.

ప్ర. అ. తే=ఆ, రాక్షసాః=రాక్షసులు, రాక్షసేన్ద్రస్య=రావణునియొక్క, తత్ వాక్యమ్=ఆ వాక్యమును, శ్రుత్వా=విని, పరమసంభ్రాన్తాః=మిక్కిలి తొందరపడుచున్నవారై, కుమ్భకర్ణనివేశనమ్=కుంభకర్ణుని గృహమును గూర్చి, జగ్ముః=వెళ్లిరి.

తా. ఆ రాక్షసులు రావణుని మాటలు విని చాల తొందరపడుచు కుంభకర్ణుని గృహమునకు వెళ్లిరి. 22

మూ. తాం ప్రవిశ్య మహాద్వారాం సర్వతో యోజనాయతామ్, 23
కుమ్భకర్ణగుహాం రమ్యాం పుష్పగన్ధప్రవాహినీమ్.
కుమ్భకర్ణస్య నిఃశ్వాసాదవధూతా మహాబలాః, 24
ప్రతిష్ఠమానాః కృచ్ఛ్రేణ యత్నాత్ప్రవివిశుర్గుహామ్.

ప్ర. అ. మహాద్వారామ్=పెద్ద ద్వారము గల, సర్వతః=అన్ని వైపులా, యోజనాయతామ్=యోజనము వైశాల్యము గల, పుష్పగన్ధప్రవాహినీమ్=పుష్పముల గంధమును వీచుచున్న, రమ్యామ్=సుందరమైన, కుమ్భకర్ణగుహామ్=కుంభకర్ణుని గుహను, ప్రవిశ్య=ప్రవేశించి, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, నిఃశ్వాసాత్=నిఃశ్వాసమువలన, అవధూతాః=కదల్పబడినవారై, మహాబలాః=గొప్ప బలము గల ఆ రాక్షసులు, కృచ్ఛ్రేణ=కష్టముచేత, ప్రతిష్ఠమానాః=నిలదొక్కుకొనుచు, యత్నాత్=ప్రయత్నమువలన, గుహామ్=గుహను, ప్రవివిశుః=ప్రవేశించిరి.

తా. గొప్ప బలము గల ఆ రాక్షసులు పెద్ద ద్వారము గలది, అన్ని వైపులా యోజనము వైశాల్యము గలది, పుష్పముల గంధమును వ్యాపింపచేయుచున్నది అయిన సుందరమైన కుంభకర్ణుని నివాసగుహ దగ్గరకు వెళ్లి కుంభకర్ణుని నిఃశ్వాసములు కదల్చివేయుచుండగా అతికష్టముమీద నిలద్రొక్కుకొని ఆ గుహలోనికి ప్రవేశించిరి. 23, 24

మూ. తాం ప్రవిశ్య గుహాం రమ్యాం రత్నకాఞ్చనకుట్టిమామ్, 25
దదృశుర్నైరృతవ్యాఘ్రాః శయానం భీమవిక్రమమ్.

ప్ర. అ. నైరృతవ్యాఘ్రాః=ఆ రాక్షసశ్రేష్ఠులు, రత్నకాఞ్చనకుట్టిమామ్=రత్నములతోను బంగారముతోను నిర్మించిన చపటా గల, రమ్యామ్=రమ్యమైన, తాం గుహామ్=ఆ గుహను, ప్రవిశ్య=ప్రవేశించి, శయానమ్=శయనించి యున్న, భీమవిక్రమమ్=భయంకరమైన పరాక్రమము గల అతనిని, దదృశుః=చూచిరి.

తా. ఆ రాక్షసవీరులు రత్నములతోను బంగారముతోను నిర్మించిన చపటాతో రమ్యమైన ఆ గుహలో ప్రవేశించి, అక్కడ నిద్రించుచున్న భయంకరమైన పరాక్రమము గల కుంభకర్ణుణ్ణి చూచిరి. 25

మూ. తే తు తం వికృతం సుప్తం వికీర్ణమివ పర్వతమ్, 26
కుమ్భకర్ణం మహానిద్రం సమేతాః ప్రత్యబోధయన్.

ప్ర. అ. తే=వాళ్లు, సమేతాః=కలిసినవారై, వికృతమ్=వికారముగా, సుప్తమ్=నిద్రించుచున్నవాడు, వికీర్ణమ్=పడద్రోయబడిన, పర్వతమ్ ఇవ=పర్వతము వలె ఉన్నవాడు, మహానిద్రమ్=గొప్ప నిద్ర కలవాడు అయిన, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, ప్రత్యబోధయన్=మేల్కొలిపిరి.

తా. కుంభకర్ణుడు చూచే వారికి వికారముగా కనబడునట్లు నిద్రపోవుచుండెను. పడవేయబడిన పర్వతము వలె ఉండెను. ఈ విధముగా మహానిద్రలో ఉన్న కుంభకర్ణుణ్ణి ఆ రాక్షసులందరూ కలిసి ఒక్కుమ్మడిగా మేల్కొలుపుటకు ప్రయత్నించిరి. 26

మూ. ఊర్ధ్వలోమాఞ్చితతనుం శ్వసన్తమివ పన్నగమ్, 27
భ్రామయన్తం వినిఃశ్వాసైః శయానం భీమవిక్రమమ్,
భీమనాసాపుటం తం తు పాతాలవిపులాననమ్, 28
శయనే న్యస్తసర్వాఙ్గం మేదోరుధిరగన్ధినమ్,
కాఞ్చనాఙ్గదనద్ధాఙ్గం కిరీటేనార్కవర్చసమ్, 29
దదృశుర్నైరృతవ్యాఘ్రం కుమ్భకర్ణమరిన్దమమ్.

ప్ర. అ. ఊర్ధ్వలోమాఞ్చితతనుమ్=పైకి నిలబడిన రోమములతో కూడిన శరీరముకలవాడు, పన్నగమివ=సర్పము వలె, శ్వసన్తమ్=శ్వాస పీల్చుచున్నవాడు, వినిఃశ్వాసైః=శ్వాసలచేత, భ్రామయన్తమ్=(తమను) తిప్పి వేయుచున్నవాడు, శయానమ్=శయనించి ఉన్నవాడు, భీమవిక్రమమ్=భయంకరమైన పరాక్రమము గలవాడు, భీమనాసాపుటమ్=భయంకరములైన ముక్కురంధ్రములు గలవాడు,

యనమునందు, న్యస్తసర్వాఙ్గమ్=ఉంచబడిన సమస్తమైన అవయవములు గలవాడు, మేదోరుధిరగన్ధినమ్=కొవ్వుయొక్క వసయొక్క వాసన కలవాడు, కాఞ్చనాఙ్గదనద్ధాఙ్గమ్=బంగారు బాహుపురులచే కట్టబడిన శరీరము కలవాడు, కిరీటేన=కిరీటముచేత, అర్కవర్చసమ్=సూర్యుని వంటి కాంతి గలవాడు, నైర్ఋతవ్యాఘ్రమ్=రాక్షసశ్రేష్ఠుడు, అరిమర్దనమ్= శత్రుసంహారకుడు అయిన, తం కుమ్భకర్ణమ్=ఆ కుంభకర్ణుణ్ణి, దదృశుః=చూచిరి.

తా. కుంభకర్ణుని శరీరముపై ఉన్న రోమాలు పైకి నిలబడి ఉండెను. అతడు సర్పము వలె బుసలుకొట్టుచుండెను. శయనించి ఉన్న, భయంకరమైన పరాక్రమము గల అతడు విడచు శ్వాసల వేగమునకు ఆ రాక్షసులు ఎగిరి తిరిగి పోవుచుండిరి. భయంకరములైన ముక్కురంధ్రములతో, పాతాళమువంటి విశాలమైన నోటితో ఆతడు అన్ని అవయువాలు శయ్యమీద పడవేసి నిద్రించుచుండెను. ఆతని శరీరమునుండి కొవ్వు వాసన రక్తము వాసన వచ్చుచుండెను. బంగారు బాహుపురులు ఆతని శరీరముపై కట్టబడి ఉండెను. కిరీటముచేత సూర్యుడువలె ప్రకాశించుచుండెను. అట్టి, రాక్షసశ్రేష్ఠుడు, శత్రుసంహారకుడూ అయిన కుంభకర్ణుణ్ణి చూచిరి. 27-29

మూ. తతశ్చక్రుర్మహాత్మానః కుమ్భకర్ణస్య చాగ్రతః, 30
భూతానాం మేరుసంకాశం రాశిం పరమతర్పణమ్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాత్మానః=మహాత్ములైన ఆ రాక్షసులు, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, అగ్రతః=ఎదుట, భూతానామ్=ప్రాణులయొక్క, మేరుసంకాశమ్=మేరుపర్వతముతో సమానమైన, పరమతర్పణమ్=మిక్కిలి తృప్తిని కలిగించు, రాశిమ్=రాశిని, చక్రుః=చేసిరి.

తా. పిమ్మట ఆ రాక్షసులు చాలా తృప్తిని కలిగించు మేరుపర్వతము వంటి (చంపిన) ప్రాణుల రాశిని కుంభకర్ణుని ఎదుట ఉంచిరి. 30

మూ. మృగాణాం మహిషాణాం చ వరాహాణాం చ సంచయాన్, 31
చక్రుర్నైరృతశార్దూలా రాశిమన్నస్య చాద్భుతమ్.

ప్ర. అ. నైర్ఋతశార్దూలాః=రాక్షసశ్రేష్ఠులు, మృగాణామ్=మృగములయొక్క, మహిషాణాం చ=దున్నపోతులయొక్క, వరాహాణాం చ=వరాహములయొక్క, సంచయాన్=పోగులను, అన్నస్య=అన్నముయొక్క, అద్భుతమ్=ఆశ్చర్యకరమైన, రాశిం చ=రాశినీ, చక్రుః=చేసిరి.

తా. ఆ రాక్షసశ్రేష్ఠులు లేళ్లు, దున్నపోతులు, వరాహములు - వీటి పోగులను, విచిత్రమైన అన్నరాశిని అక్కడ ఉంచిరి. 31

మూ. తతః శోణితకుమ్భాంశ్చ మాంసాని వివిధాని చ, 32
పురస్తాత్కుమ్భకర్ణస్య చక్రుస్త్రిదశశత్రవః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, త్రిదశశత్రవః=రాక్షసులు, శోణితకుమ్భాంశ్చ=రక్తపు కుండలను, వివిధాని=అనేకవిధములైన, మాంసాని=మాంసములను, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, పురస్తాత్=ఎదుట, చక్రుః=చేసిరి.

తా. ఆ రాక్షసులు రక్తము నింపిన కుంభములను, అనేకవిధములైన మాంసములను కుంభకర్ణుని ఎదుట ఉంచిరి. 32

మూ. లిలిపుశ్చ పరార్ధ్యేన చన్దనేన పరంతపమ్, 33
దివ్యైరాశ్వాసయామాసుర్మాల్యైర్గన్ధైశ్చ గన్ధిభిః.

ప్ర. అ. పరార్ధ్యేన=శ్రేష్ఠమైన, చన్దనేన=చందనముచేత, పరంతపమ్=శత్రువులను పీడించు ఆ కుంభకర్ణుణ్ణి, లిలిపుః=పూసిరి. దివ్యైః=శ్రేష్ఠములైన, గన్ధిభిః=ఉత్తమమైన సువాసన గల, మాల్యైః= పుష్పమాలలచేతను, గన్ధైః చ=సుగంధ ద్రవ్యములచేతను, ఆశ్వాసయామాసుః=హాసనచూపిరి.

తా. చాల శ్రేష్ఠమైన చందనము అతని శరీరమునకు పూసి శ్రేష్ఠములైన పుష్పమాలలు, మంచి సువాసన గల సుగంధద్రవ్యములు వాసన చూపిరి. 33

మూ. ధూపగన్ధాంశ్చ సస్పృజుస్తుష్టువుశ్చ పరంతపమ్, 34
జలదా ఇవ చానేదుర్యాతుధానాస్తతస్తతః.

ప్ర. అ. యాతుధానాః=రాక్షసులు, ధూపగన్ధాన్ చ=ధూపముల సువాసనలను కూడ, సస్పృజుః=సృష్టించిరి. పరంతపమ్=శత్రువులకు బాధ కలిగించు అతనిని, తుష్టువుశ్చ=స్తుతించిరి. తతస్తతః=మాటి మాటికి, జలదాః ఇవ=మేఘములు వలె, ఆనేదుః చ=ధ్వని చేసిరి.

తా. ఆ రాక్షసులు ధూపగంధములను ప్రసరింపజేసిరి. అతనిని స్తుతించిరి. మాటి మాటికి మేఘముల వలె గర్జించిరి. 34

మూ. శఙ్ఖాంశ్చ పూరయామాసుః శశాఙ్కసదృశప్రభాన్, 35
తుములం యుగపచ్చాపి వినేదుశ్చాప్యమర్షితాః.

ప్ర. అ. శశాఙ్కసదృశప్రభాన్=చంద్రునితో సమానమైన కాంతిగల, శఙ్ఖాన్ చ=శంఖములను కూడ, పూరయామాసుః=పూరించిరి. అమర్షితాః=కోపించినవారై, యుగపత్=ఒక్కమాటుగా, తుములమ్=వ్యాకులముగా, వినేదుః చాపి=ధ్వనిచేసిరి

తా. చంద్రునివంటి కాంతి గల శంఖములను పూరించిరి. విసుగు చెంది ఒక్కమాటుగా బిగ్గరగా అరచిరి. 35

మూ. నేదురాస్ఫోటయామాసుశ్చిక్షిపుస్తే నిశాచరాః, 36
కుమ్భకర్ణవిబోధార్థం చక్రుస్తేవిపులం స్వనమ్.

ప్ర. అ. తే నిశాచరాః=ఆ రాక్షసులు, నేదుః=ధ్వనిచేసిరి. ఆస్ఫోటయామాసుః=చేతులు మొదలైన వాటిమీద చరచిరి. చిక్షిపుః=ఆతని అవయవములను ఎత్తి పడవేసిరి. కుమ్భకర్ణవిబోధార్థమ్=కుంభకర్ణుణ్ణి లేపుటకై, విపులమ్=అధికమైన, స్వనమ్=ధ్వనిని, చక్రుః=చేసిరి.

తా. కుంభకర్ణుణ్ణి లేపుటకై ఆ రాక్షసులు అరచిరి. ఆతని శరీరముమీద చరచిరి. చేతులు మొదలైన అవయవాలు ఎత్తి పడవేసిరి. అత్యధికమైన ధ్వని చేసిరి. 36

మూ. సశఙ్ఖభేరీపణవప్రణాద
మాస్ఫోటితక్ష్వేలితసింహనాదమ్,
దిశో ద్రవన్తస్త్రిదివం కిరన్తః
శ్రుత్వా విహంగాః సహసా నిపేతుః. 37

ప్ర. అ. విహంగాః=పక్షులు, సశఙ్ఖభేరీపణవప్రణాదమ్=శంఖ-భేరీ పణవముల ధ్వనితో కూడిన, ఆస్ఫోటితక్ష్వేలితసింహనాదమ్=జబ్బలు చరిచిన ధ్వనిని, గర్జనమును, సింహనాదమును, శ్రుత్వా=విని, దిశః=దిక్కులను గూర్చి, ద్రవన్తః=పరుగెత్తుచున్నవై, త్రిదివమ్=ఆకాశమును, కిరన్తః=ప్రవేశించుచున్నవై, సహసా=వెంటనే, నిపేతుః=క్రింద పడిపోయినవి.

తా. పక్షులు శంఖ - భేరీ పణవముల ధ్వనిని, జబ్బలు చరచుట, గర్జించుట, సింహనాదము చేయుట - వీటి ధ్వనిని విని, పది దిక్కులకు పారిపోయి, ఆకాశములోనికి ఎగిరి, వెంటనే నేలమీద పడిపోయినవి. 37

మూ. యదా భృశం తైర్నినదైర్మహాత్మా
న కమ్భకర్ణో బుబుధే ప్రసుప్తః,
తతో భుశుణ్డీర్ముసలాని సర్వే
రక్షోగణాస్తం జగృహుర్గదాశ్చ. 38

ప్ర. అ. ప్రసుప్తః=నిద్రించుచున్న, మహాత్మా=మహాత్ముడైన, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, భృశమ్=అధికముగా చేయబడిన, తైః=ఆ, నినదైః=ధ్వనులచేత,

మైన, రక్షోగణాః=రాక్షసగణములు, తమ్=ఆతనినిగూర్చి, భుశుణ్డీః=ముద్గరములను, ముసలాని=ముసలములను, గదాశ్చ=గదలను, జగృహుః=గ్రహించిరి.

తా. నిద్రించుచున్న మహాత్ముడైన ఆ కుంభకర్ణుడు ఇంత అధికమైన ధ్వని చేసినను నిద్రనుండి లేవకపోవుటచే ఆ రాక్షసులందరు ఆతనిని కొట్టుటకై ముద్గరములను, ముసలములను, గదలను గ్రహించిరి. 38

మూ. తం శైలశృఙ్గైర్ముసలైర్గదాభి
ర్వక్షఃస్థలే ముద్గరముష్టిభిశ్చ,
సుఖప్రసుప్తం భువి కుమ్భకర్ణం
రక్షాంస్యుదగ్రాణి తదా విజఘ్నుః. 39

ప్ర. అ. తదా=అప్పుడు, ఉదగ్రాణి=క్రూరులైన, రక్షాంసి=రాక్షసులు, భువి=నేలమీద, సుఖప్రసుప్తమ్=నిద్రించుచున్న, తం కుమ్భకర్ణమ్=ఆ కుంభకర్ణుణ్ణి, శైలశృఙ్గైః=పర్వతశిఖరములచేతను, ముసలైః=ముసలములచేతను, గదాభిః=గదలచేతను, ముద్గరముష్టిభిః చ=ముద్గరములచేతను పిడికిళ్ళచేతను, విజఘ్నుః=కొట్టిరి.

తా. అప్పుడు క్రూరులైన రాక్షసులు నేలమీద నిద్రించుచున్న ఆ కుంభకర్ణుణ్ణి పర్వతశిఖరములతోను, ముసలములతోను, గదలతోను, ముద్గరములతోను, పిడికిళ్ళతోను వక్షఃస్థలముమీద కొట్టిరి. 39

మూ. తస్య నిఃశ్వాసవాతేన కుమ్భకర్ణస్య రక్షసః,
రాక్షసా బలవన్తోఽపి స్థాతుం శేకుర్న చాగ్రతః. 40

ప్ర. అ. రక్షసః=రాక్షసుడైన, తస్య కుమ్భకర్ణస్య=ఆ కుంభకర్ణునియొక్క, నిఃశ్వాసవాతేన=శ్వాసవాయువులచేత, బలవన్తోఽపి=బలముకలవారైనను, రాక్షసాః=రాక్షసులు, అగ్రతః=ఎదుట, స్థాతుమ్=నిలచుటకు, న శేకుః=సమర్థులు కాలేదు.

తా. బలవంతులైనను ఆ రాక్షసులు కుంభకర్ణుని శ్వాసల గాలికి వాని ఎదుట నిలబడజాలకపోయిరి. 40

మూ. తతః పరిహితా గాఢం రాక్షసా భీమవిక్రమాః,
మృదఙ్గపణవాన్ భేరీః శఙ్ఖకుమ్భగణాంస్తథా. 41

ప్ర. అ. తతః=అటుపిమ్మట, భీమవిక్రమాః=భయంకరమైన పరాక్రమముగ గల, రాక్షసాః=రాక్షసులు, గాఢమ్=గట్టిగా, పరిహితాః=నిల్రదొక్కుకొన్నవారై, మృదఙ్గపణవాన్=మృదంగములను పణవములను, భేరీః=భేరీలను, తథా=మరియు, శఙ్ఖకుమ్భగణాన్=శంఖములయొక్క కుంభములయొక్క సము

తా. భయంకరమైన పరాక్రమము గల రాక్షసులు గట్టిగా నిలద్రొక్కి కొని మృదంగములను, పణవములను, భేరీలను, శంఖములను, కుంభములను మ్రోగించిరి. 41

మూ. దశ రాక్షససాహస్రం యుగపత్పర్యవారయత్,
నీలాఞ్జనచయాకారం తే తు తం ప్రత్యబోధయన్, 42
అభిఘ్నన్తో నదన్తశ్చ న చ సంబుబుధే తదా.

ప్ర. అ. దశరాక్షససాహస్రమ్=రాక్షసుల పదివేలు, యుగపత్=ఒక్కమారుగా, పర్యవారయత్=చుట్టెను. తే తు=వారైతే, నీలాఞ్జనచయాకారమ్=నల్లని అంజనము వంటి ఆకారము గల, తమ్=ఆతనిని, అభిఘ్నన్తః=కొట్టుచు, నదన్తః చ=ధ్వనిచేయుచు, తమ్=ఆతనిని, ప్రత్యబోధయన్=మేల్కొలిపిరి. తదా=అప్పుడు, న చ సంబుబుధే=మేల్కొనలేదు.

తా. నల్లని కాటుక ప్రోగువంటి ఆకారము గల ఆతనిని పదివేలమంది రాక్షసులు ఒక్క మారుగా చుట్టుముట్టి మేల్కొలుపుటకై యత్నించిరి. కాని ఆతడు మేల్కొనలేదు. 42

మూ. యదా చైనం న శేకుస్తే ప్రతిబోధయితుం తదా, 43
తతో గురుతరం యత్నం దారుణం సముపాక్రమన్.

ప్ర. అ. తే=వారు, యదా=ఎప్పుడు, ఏనమ్=ఇతనిని, ప్రతిబోధయితుమ్= మేల్కొలుపుటకు, న శేకుః=సమర్థులు కాలేదో, తదా=అప్పుడు, తతః=అంతకంటె, గురుతరమ్=మిక్కిలి గొప్పదైన, దారుణమ్=భయంకరమైన, యత్నమ్=ప్రయత్నమును, సముపాక్రమన్=ప్రారంభించిరి.

తా. ఇంతచేసినా ఆతని మేల్కొలుపజాలకపోవుటచేత వాళ్ళు అంతకంటె అధికము, భయంకరము అయిన ప్రయత్నమును ప్రారంభించిరి.43

మూ. అశ్వానుష్ట్రాన్ ఖరాన్నాగాన్ జఘ్నుర్దణ్డకశాఙ్కుశైః, 44
భేరీశఙ్ఖమృదఙ్గాంశ్చ సర్వప్రాణైరవాదయన్.

ప్ర. అ. అశ్వాన్=గుఱ్ఱములను, ఉష్ట్రాన్=ఒంటెలను, ఖరాన్=గాడిదలను, నాగాన్=ఏనుగులను, దణ్డకశాఙ్కుశైః=దండములచేత కొరడాలచేత అంకుశములచేత, అజఘ్నుః=కొట్టిరి. భేరీశఙ్ఖమృదఙ్గాన్ చ=భేరీలను, శంఖములను, మృదంగములను, సర్వప్రాణైః=సమస్తప్రాణములచేత, అవాదయన్=మోగించిరి.

తా. గుఱ్ఱములను, ఒంటెలను, గాడిదలను, ఏనుగులను కఱ్ఱలతోను, కొరడాలతోను, అంకుశములతోను కొట్టి ఆతని శరీరముమీద నడిపించిరి. తమ ప్రాణములను కూడా ఉపయోగించి, భేరీశంఖమృదంగములను మ్రోగించిరి. 44

మూ. విజఘ్నుశ్చాస్య గాత్రాణి మహాకాష్ఠకటంకరైః, 45
ముద్గరైర్ముసలైశ్చాపి సర్వప్రాణసముద్యతైః.

ప్ర. అ. అస్య=ఈతనియొక్క, గాత్రాణి=అవయవములను, మహాకాష్ఠకటంకరైః=పెద్ద కట్టెలతోను, స్తంభములతోను, సర్వప్రాణసముద్యతైః=సమస్తప్రాణబలముచేత ఎత్తబడిన, ముసలైశ్చాపి=ముసలములచేతను, విజఘ్నుః=కొట్టిరి.

తా. పెద్ద కట్టెలతోను, స్తంభాలతోను, బలము నంతా ఉపయోగించి ఎత్తబడిన ముద్గరములతోను, ముసలములతోను ఈతని అన్ని అవయవముల మీదా కొట్టిరి. 45

మూ. తేన నాదేన మహతా లఙ్కా సమభిపూరితా, 46
సపర్వతవనా సర్వా సోఽపి నైవ ప్రబుధ్యతే.

ప్ర. అ. మహతా=గొప్పదైన, తేన నాదేన=ఆ ధ్వనిచేత, సపర్వతవనా= పర్వతములతోను, వనములతోను కూడిన, సర్వా=సమస్తమైన, లఙ్కా=లంక, సమభిపూరితా=నింపబడినది. సః అపి=అతడు మాత్రము, నైవ ప్రబుధ్యతే=మేల్కొనలేదు.

తా. పర్వతములతోను, వనములతోను కూడిన లంకాపట్టణమంతా ఆ ధ్వనితో మారుమ్రోగుచుండెను. కాని అతడు మాత్రము మేల్కొనలేదు. 46

మూ. తతః సహస్రం భేరీణాం యుగపత్సమహన్యత, 47
మృష్టకాఞ్చనకోణానా మాసక్తానాం సమన్తతః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మృష్టకాఞ్చనకోణానామ్=పరిశుద్ధమైన బంగారు దండములు గల, సమన్తతః=అంతటా, ఆసక్తానామ్=నిలపబడిన, భేరీణామ్=భేరీలయొక్క, సహస్రమ్=సహస్రము, సమహన్యత=కొట్టబడెను.

తా. పిమ్మట అన్ని వైపులా వేయి భేరీలను అమర్చి, పరిశుద్ధమైన బంగారు దండములతో ఒక్కమారు వాటిని మ్రోగించిరి. 47

మూ. ఏవమప్యతినిద్రస్తు యదా నైవ ప్రబుధ్యత, 48
శాపస్య వశమాపన్నస్తతః క్రుద్ధా నిశాచరాః.

ప్ర. అ. ఏవమపి=ఇట్లైనను, శాపస్య=శాపముయొక్క, వశమ్=వశమును, ఆపన్నః=పొందిన, అతినిద్రః=అధికమైన నిద్రగల అతడు, యదా=ఎపుడు, నైవ ప్రబుధ్యత=లేవలేదో, తతః=అటుపిమ్మట, నిశాచరాః=రాక్షసులు, క్రుద్ధాః=కోపించిరి.

కుంభకర్ణుడు మేల్కొనకపోవుటచేత ఆ రాక్షసులకు కోపము కలిగెను. 48

మూ. మహాక్రోధసమావిష్టాః సర్వే భీమపరాక్రమాః, 49
తద్రక్షో బోధయిష్యన్తశ్చక్రురన్యే పరాక్రమమ్.

ప్ర. అ. భీమపరాక్రమాః=భయంకరమైన పరాక్రమము గల, సర్వే=ఆ రాక్షసు లందరూ, మహాక్రోధసమావిష్టాః=గొప్ప క్రోధముతో నిండినవారు అయిరి. అన్యే=కొందరు, తత్=ఆ, రక్షః=రాక్షసుణ్ణి, బోధయిష్యన్తః=మేల్కొల్పనున్నవారై, పరాక్రమమ్=పరాక్రమమును, చక్రుః=చేసిరి.

తా. భయంకరమైన పరాక్రమము గల ఆ రాక్షసు లందరికీ చాల క్రోధము కలిగెను. కొందరు ఆ కుంభకర్ణుని మేల్కొలుపుటకై తమ బలము నంతా చూపిరి. 49

మూ. అన్యే భేరీః సమాజఘ్నురన్యే చక్రుర్మహాస్వనమ్, 50
కేశానన్యే ప్రలులుపుః కర్ణానన్యే దశన్తి చ.

ప్ర. అ. అన్యే=మరికొందరు, భేరీః=భేరీలను, సమాజఘ్నుః=మ్రోగించిరి. అన్యే=మరికొందరు, మహాస్వనమ్=గొప్పధ్వనిని, చక్రుః=చేసిరి. అన్యే=కొందరు, కేశాన్=కేశములను, ప్రలులుపుః=పీకిరి. అన్యే=కొందరు, కర్ణా=చెవులను, దశన్తి చ=కొరికిరి.

తా. కొందరు భేరీలు మ్రోగించిరి. కొందరు అధికముగా ధ్వని చేసిరి. కొందరు ఆతని జుట్టు పీకిరి. మరికొందరు చెవులు కొరికిరి. 50

మూ. ఉదకుమ్భశతాన్యన్యే సమసిఞ్చన్త కర్ణయోః, 51
న కుమ్భకర్ణః పస్పన్దే మహానిద్రావశం గతః.

ప్ర. అ. అన్యే=మరికొందరు, ఉదకుమ్భశతాని=నీటితో నిండిన వందలకొలది కుంభములను, కర్ణయోః=చెవులలో, సమసిఞ్చన్త=నింపిరి. మహానిద్రావశంగతః=గొప్ప నిద్రకు వశుడైన, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, న పస్పన్దే=కదలలేదు.

తా. కొందరు వందలకొలది నీళ్ల కుండలను ఆతని చెవులలో వంచిరి. మహానిద్రకు వశుడై ఉన్న కుంభకర్ణుడు కొంచెము కూడ కదలలేదు. 51

మూ. అన్యే చ బలినస్తస్య కూటముద్గరపాణయః, 52
మూర్ధ్ని వక్షసి గాత్రేషు పాతయన్ కూటముద్గరాన్.

ప్ర. అ. కూటముద్గరపాణయః=కూటములు, ముద్గరములు హస్తము

మూర్ధ్ని=శిరస్సునందు, వక్షసి=వక్షఃస్థలముమీద, గాత్రేషు=అవయవములయందు కూటముద్గరాన్=కూటములను ముద్గరములను, పాతయన్=పడవేసిరి.

తా. కూటములు, ముద్గరములు చేతులలో ధరించిన ఉన్న మరికొందరు బలశాలులైన రాక్షసులు అతని శిరస్సుపైన, వక్షఃస్థలముమీద, అవయవములమీద కూటములను ముద్గరములను పడవేసిరి. 52

మూ. రజ్జుబన్ధనబద్ధాభిః శతఘ్నీభిశ్చ సర్వశః, 53
వధ్యమానో మహాకాయో న ప్రాబుధ్యత రాక్షసః.

ప్ర. అ. రజ్జుబన్ధనబద్ధాభిః=త్రాళ్లయొక్క బంధనములచేత కట్టబడిన, శతఘ్నీభిః=శతఘ్నులచేత, సర్వశః=అంతటా, వధ్యమానః=కొట్టబడుచున్న, మహాకాయః=గొప్పదేహము గల, రాక్షసః=రాక్షసుడు, న ప్రాబుధ్యత=మేల్కొనలేదు.

తా. త్రాళ్లచేత కట్టబడిన శతఘ్నులతో అన్ని వైపులా కొట్టినా కూడ ఆ కుంభకర్ణునకు మెలకువ రాలేదు. 53

మూ. వారణానాం సహస్రం చ శరీరేఽస్య ప్రధావితమ్, 54
కుమ్భకర్ణస్తదా బుద్ధ్వా స్పర్శం పరమబుధ్యత.

ప్ర. అ. వారణానామ్=ఏనుగులయొక్క, సహస్రమ్=సహస్రము, అస్య=వీనియొక్క, శరీరే=శరీరముమీద, ప్రధావితమ్=పరుగెత్తించబడినది. తదా=అప్పుడు, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, బుద్ధ్వా=మేల్కొని, స్పర్శం పరమ్=స్పర్శను మాత్రమే, అబుధ్యత=తెలిసికొనెను.

తా. అతని శరీరము మీద వేయి ఏనుగులను పరుగెత్తించిరి. అప్పుడు కుంభకర్ణునకు కొంచెము మెలకువ వచ్చి స్పర్శమాత్రమే తెలిసెను. 54

మూ. స పాత్యమానైర్గిరిశృఙ్గవృక్షై
రచిన్తయంస్తాన్విపులాన్ ప్రహారాన్,
నిద్రాక్షయాత్ క్షుద్భయపీడితశ్చ
విజృమ్భమాణః సహసోత్పపాత. 55

ప్ర. అ. సః=అతడు, పాత్యమానైః=పడవేయబడుచున్న, గిరిశృఙ్గవృక్షైః=పర్వతశిఖరములచేతను వృక్షములచేతను, తాన్=ఆ, విపులాన్=అధికమైన, ప్రహారాన్=దెబ్బలను, అచిన్తయన్=లెక్కచేయనివాడై, నిద్రాక్షయాత్=నిద్ర క్షీణించుటవలన, క్షుద్భయపీడితశ్చ=ఆకలిచేతను భయముచేతను పీడితుడై, విజృమ్భమాణః=ఆవలిం

తా. ఆ కుంభకర్ణుడు తన మీద పర్వతశిఖరములను, వృక్షములను పడవేయుటవలన తగిలిన ఆ పెద్ద దెబ్బలకు లెక్కచేయక, ఆకలిచేతను, అకాలములో లేసినందుకు భయముచేతను పీడితుడై ఆవులించుచు వెంటనే లేచెను. 55

మూ. స నాగభోగాచలశృఙ్గకల్పౌ
విక్షిప్య బాహూ జితవజ్రసారౌ,
వివృత్య వక్త్రం వడవాముఖాభం
నిశాచరోఽసౌ వికృతం జజృమ్భే. 56

ప్ర. అ. సః=అట్టి, అసౌ=ఈ, నిశాచరః=రాక్షసుడు, నాగభోగాచల శృఙ్గకల్పౌ=సర్పశరీరముతోను పర్వతశిఖరములతోను సమానములైన, జితవజ్ర సారౌ=జయించబడిన వజ్రాయుధసారము గల, బాహూ=బాహువులను, విక్షిప్య=పైకి ఎత్తి, వడవాముఖాభమ్=(సముద్రమధ్యమునందుండు అగ్నిజ్వాలలు చిమ్ము) ఆడ గుఱ్ఱము ముఖము వంటి, వక్త్రమ్=ముఖమును, వికృతమ్=వికారముగా, జజృమ్భే=ఆవులించెను.

తా. కుంభకర్ణుడు సర్పదేహముతోను, పర్వతశిఖరములతోను సమానములైన వజ్రాయుధసారమును జయించిన రెండు బాహువులను ఎత్తి, బడబాముఖము వంటి నోరు తెరిచి, వికృతముగా ఆవులించెను. 56

మూ. తస్య జాజృమ్భమాణస్య వక్త్రం పాతాలసంనిభమ్,
దదృశే మేరుశృఙ్గాగ్రే దివాకర ఇవోదితః. 57

ప్ర. అ. జాజృమ్భమాణస్య=పెద్దగా ఆవులించుచున్న, తస్య=ఆతనియొక్క, పాతాలసంనిభమ్=పాతాలముతో సమానమైన, వక్త్రమ్=ముఖము, మేరుశృఙ్గాగ్రే=మేరుపర్వతశిఖరాగ్రమునందు, ఉదితః=ఉదయించిన, దివాకరః ఇవ=సూర్యుడువలె, దదృశే=చూడబడెను.

తా. పెద్దగా ఆవులించుచున్న ఆతని పాతాలమువంటి ముఖము మేరుపర్వతశిఖరాగ్రమునందు ఉదయించిన సూర్యుడు వలె కనబడెను. 57

మూ. స జృమ్భమాణోఽతిబలః ప్రబుద్ధస్తు నిశాచరః,
నిఃశ్వాసశ్చాస్య సంజజ్ఞే పర్వతాదివ మారుతః. 58

ప్ర. అ. అతిబలః=గొప్ప బలము గల, సః నిశాచరః=ఆ రాక్షసుడు, జృమ్భమాణః=ఆవులించుచు, ప్రబుద్ధః=లేచినాడు. పర్వతాత్=పర్వతమునుండి, మారుతః ఇవ=గాలి వలె, అస్య=ఈతనియొక్క, నిఃశ్వాసః=శ్వాస, సంజజ్ఞే=పుట్టెను.

సమయమున ఆతని శ్వాస కొండగాలి వలె వ్యాపించెను. 58

మూ. రూపముత్తిష్ఠతస్తస్య కుమ్భకర్ణస్య తద్ బభౌ,
యుగాన్తే సర్వభూతాని కాలస్యేవ దిధక్షతః. 59

ప్ర. అ. ఉత్తిష్ఠతః=లేచుచున్న, తస్య=ఆ, కుమ్భకర్ణస్య=కుంభకర్ణుని యొక్క, తత్ రూపమ్=ఆ ఆకారము, యుగాన్తే=ప్రలయకాలాంతమునందు, సర్వభూతాని=సకలభూతములను, దిధక్షతః=కాల్చదలచుచున్న, కాలస్యేవ=యముని ఆకారము వలె, బభౌ=ప్రకాశించెను.

తా. పైకి లేచుచున్న ఆ కుంభకర్ణుని ఆకారము ప్రలయకాలమునందు సకల భూతాలను కాల్చదలచుచున్న యముని ఆకారమువలె ఉండెను. 59

మూ. తస్యాగ్నిదీప్తిసదృశే విద్యుత్సదృశవర్చసీ,
దదృశాతే మహానేత్రే దీప్తావివ మహాగ్రహౌ. 60

ప్ర. అ. అగ్నిదీప్తిసదృశే=అగ్నికాంతి (జ్వాల)తో సమానములైన, విద్యుత్స దృశవర్చసీ=మెరుపుతో సమానమైన కాంతి గల, తస్య మహానేత్రే=ఆతని పెద్ద నేత్రములు, దీప్తౌ=ప్రజ్వలించుచున్న, మహాగ్రహౌ ఇవ=పెద్ద గ్రహములు వలె, దదృశాతే=చూడబడినవి.

తా. అగ్నిజ్వాలవలె ఉన్న, మెరుపువంటి కాంతి గల ఆతని పెద్ద నేత్రములు ప్రజ్వలించుచున్న మహాగ్రహముల వలె కనబడుచుండెను. 60

మూ. తతస్త్వదర్శయన్ సర్వాన్ భక్ష్యాంశ్చ వివిధాన్ బహూన్,
వరాహాన్ మహిషాంశ్చైవ బభక్ష స మహాబలః. 61

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వివిధాన్=అనేకవిధములైన, బహూన్=అనేక ములైన, సర్వాన్=సమస్తమైన, భక్ష్యాన్ చ=భక్ష్యములను, వరాహాన్=వరాహములను, మహిషాంశ్చైవ=అడవిదున్నలను, అదర్శయన్=చూపిరి. మహాబలః=గొప్ప బలము గల, సః=అతడు, బభక్ష=భక్షించెను.

తా. పిమ్మట అనేకవిధములైన చాలా భక్ష్యపదార్థములను, వరాహములను, దున్నపోతులను చూపగా ఆతడు వాటిని భక్షించెను. 61

మూ. ఆదద్బుభుక్షితో మాంసం శోణితం తృషితోఽపిబత్,
మేదఃకుమ్భాంశ్చ మద్యాంశ్చ పపౌ శక్రరిపుస్తదా. 62

ప్ర. అ. తదా=అప్పుడు, బుభుక్షితః=ఆకలిగొన్న, శక్రరిపుః=ఇంద్రుని శత్రువైన కుంభకర్ణుడు, మాంసమ్=మాంసమును, ఆదత్=తినెను. తృషితః=దప్పిగొ

కుంభములను, మద్యాంశ్చ=మద్యములను, పపౌ=త్రాగెను.

తా. అప్పుడు కుంభకర్ణుడు ఆకలిదప్పికలతో ఉండుటచే మాంసమును తినెను. రక్తమును, కొవ్వుకుండలను, మద్యములను త్రాగెను. 62

మూ. తతస్తృప్త ఇతి జ్ఞాత్వా సముత్పేతుర్నిశాచరాః,
శిరోభిశ్చ ప్రణమ్యైనం సర్వతః పర్యవారయన్. 63

ప్ర. అ. తతః=అటుపిమ్మట, నిశాచరాః=రాక్షసులు, తృప్తః ఇతి=తృప్తి చెందినాడు అని, జ్ఞాత్వా= తెలుసుకొని, సముత్పేతుః=శీఘ్రముగా దుమికి వచ్చిరి. ఏనమ్=ఈతనిని, శిరోభిః=శిరస్సులచేత, ప్రణమ్య=నమస్కరించి, సర్వతః=అన్ని వైపులా, పర్యవారయన్=చుట్టిరి.

తా. ఇతడు తృప్తి చెందినాడు అని తెలిసికొనిన వెంటనే రాక్షసులు శీఘ్రముగా వచ్చి, తలలు వంచి నమస్కారము చేసి, అతని చుట్టూ నిలిచిరి.

మూ. నిద్రావిశదనేత్రస్తు కలుషీకృతలోచనః,
చారయన్ సర్వతో దృష్టిం తానువాచ నిశాచరాన్. 64

ప్ర. అ. నిద్రావిశదనేత్రః=నిద్రచేత పూర్తిగా తెరవబడని నేత్రములుగలవాడై, కలుషీకృతలోచనః=కలుషములుగా చేయబడిన నేత్రములు గల కుంభకర్ణుడు, సర్వతః=అన్నివైపులా, దృష్టిమ్=దృష్టిని, చారయన్=ప్రసరింపచేయుచు, తాన్=ఆ, నిశాచరాన్=రాక్షసులను గూర్చి, ఉవాచ=పలికెను.

తా. నిద్రచేత కుంభకర్ణుని కండ్లు మూతలు పడుచుండెను. కలుషములై ఉండెను. అట్టి కుంభకర్ణుడు నలువైపులా దృష్టిని ప్రసరింపచేసి చూచుచు రాక్షసులతో ఇట్లనెను. 64

మూ. స సర్వాన్ సాన్త్వయామాస నైర్ఋతాన్ నైర్ఋతర్షభః,
బోధనాద్విస్మితశ్చాపి రాక్షసానిదమబ్రవీత్. 65

ప్ర. అ. సః=ఆ, నైర్ఋతర్షభః=రాక్షసశ్రేష్ఠుడు, సర్వాన్=సమస్తమైన, నైర్ఋతాన్=రాక్షసులను, సాన్త్వయామాస=ఓదార్చెను. బోధనాత్=లేపుటవలన, విస్మితశ్చాపి=ఆశ్చర్యపడుచు, రాక్షసాన్=ఆ రాక్షసులను గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. రాక్షసులలో శ్రేష్ఠుడైన కుంభకర్ణుడు ఆ రాక్షసులకు అందరికీ ధైర్యము చెప్పుచు, తనను లేపినందుకు ఆశ్చర్యపడుచు వారితో ఇట్లనెను. 65

మూ. కిమర్థమహమాదృత్య భవద్భిః ప్రతిబోధితః,

ప్ర. అ. అహమ్=నేను, భవద్భిః=మీచేత, ఆదృత్య=ఆదరించి, కిమర్థమ్= ఎందుకు, ప్రతిబోధితః=లేపబడితిని ? రాజ్ఞః=రాజునకు, సుకుశలం కచ్చిత్=క్షేమమే కదా ! ఇహ=ఇక్కడ, కించన=ఏదీ, భయమ్=భయము, న=లేదు కదా !

తా. నన్ను మీరు ప్రయత్నపూర్వకముగా ఎందుకు మేల్కొలిపినారు ? రాజు క్షేమముగా ఉన్నాడు కదా ! ఇపుడు భయ మేమీ లేదు కదా ! 66

మూ. అథవా ధ్రువమన్యేభ్యో భయం పరముపస్థితమ్,
యదర్థమేవ త్వరితైర్భవద్భిః ప్రతిబోధితః. 67

ప్ర. అ. అథవా=లేదా, అన్యేభ్యః=ఇతరులవలన, పరమ్=అధికమైన, భయమ్=భయము, ఉపస్థితమ్=వచ్చినది; ధ్రువమ్=నిశ్చయము. యదర్థమేవ=ఎందునిమిత్తమే, త్వరితైః=తొందరపడుచున్న, భవద్భిః=మీచేత, ప్రతిబోధితః=లేపబడితినో.

తా. లేదా శత్రువులవల్ల ఏదో గొప్ప భయము వచ్చి ఉండును ? నిశ్చయము. అందుచేతనే మీరు తొందరపడుచు నన్ను నిద్రనుండి లేపినారు.

మూ. అద్య రాక్షసరాజస్య భయముత్పాటయామ్యహమ్,
దారయిష్యే మహేన్ద్రం వా శీతయిష్యే తథానలమ్. 68

ప్ర. అ. అద్య=ఇప్పుడు, అహమ్=నేను, రాక్షసరాజస్య=రాక్షసరాజుయొక్క, భయమ్=భయమును, ఉత్పాటయామి=పెకిలించివేసెదను. మహేన్ద్రమ్=మహేంద్రుణ్ణి, దారయిష్యే=చీల్చివేయుదునా, తథా=మరియు, అనలమ్=అగ్నిని, శీతయిష్యే=చల్లగా చేయుదునా ?

తా. ఇపుడు రాక్షసరాజైన రావణునికి కలిగిన భయమును తొలగించెదను. మహేంద్రుణ్ణి చీల్చివేయవలెనా లేదా అగ్ని చల్లగా ఉండునట్లు చేయవలెనా ?

మూ. న హ్యల్పకారణే సుప్తం బోధయిష్యతి మాదృశమ్,
తదాఖ్యాతార్థతత్త్వేన మత్ప్రబోధనకారణమ్. 69

ప్ర. అ. సుప్తమ్=నిద్రించిన, మాదృశమ్=నావంటివానిని, అల్పకారణే= అల్పమైన కారణమునందు, న బోధయిష్యతి హి=మేల్కొల్పడు కదా ? తత్=ఆ కారణమువలన, మత్ప్రబోధనకారణమ్=నన్ను లేపుటకు కారణమును, అర్థతత్త్వేన=కార్యముయొక్క సత్యమైన స్థితిచేత, ఆఖ్యాత=చెప్పండి.

తా. ఎంతో పెద్ద కారణ మున్ననే కాని నావంటివానిని నిద్రనుండి లేపడు. అందుచేత నన్ను లేపుటకు కారణ మేమో యథార్థముగా చెప్పుడు. 69

మూ. ఏవం బ్రువాణం సంరబ్ధం కుమ్భకర్ణమరిందమమ్,
యూపాక్షః సచివో రాజ్ఞః కృతాఞ్జలిరభాషత. 70

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, బ్రువాణమ్=పలుకుచున్న, సంరబ్ధమ్=తొందర పడుచున్న, అరిందమమ్=శత్రుసంహారకుడైన, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి గూర్చి, రాజ్ఞః=రాజుయొక్క, సచివః=మంత్రియైన, యూపాక్షః=యుపాక్షుడు, కృతాఞ్జలిః= చేయబడిన దోసిలి కలవాడై, అభాషత=పలికెను.

తా. చాల ఆతురతతో ఈ విధముగా మాటలాడుచున్న శత్రుసంహార కుడైన కుంభకర్ణునితో రావణుని మంత్రియైన యూపాక్షుడు, అంజలి ఘటించి నమస్కరించుచు ఇట్లు పలికెను. 70

మూ. న నో దేవకృతం కించిద్భయమస్తి కదాచన,
మానుషాన్నో భయం రాజంస్తుములం సంప్రబాధతే. 71

ప్ర. అ. రాజన్=రాజా ! నః=మాకు, కదాచన=ఎన్నడూ, దేవకృతమ్= దేవతలచేత చేయబడిన, భయమ్=భయము, కిం చిత్=ఏమీ, నాస్తి =లేదు. మానుషాత్=మనుష్యునినుండి, తుములమ్=వ్యాకులమైన (వ్యాకులత్వమును కలి గించు), భయమ్=భయము, సంప్రబాధతే=బాధించుచున్నది.

తా. రాజా ! మా కెన్నడూ దేవతలవలన భయ మేమాత్రమూ లేదు. మనుష్యునివలన కలిగిన గొప్ప భయము మమ్ములను బాధించుచున్నది. 71

మూ. న దైత్యదానవేభ్యో వా భయమస్తి హి తాదృశమ్,
యాదృశం మానుషం రాజన్ భయమస్మానుపస్థితమ్. 72

ప్ర. అ. రాజన్=రాజా ! మానుషమ్=మనుష్యసంబంధమైన, యాదృ శమ్=ఎట్టి, భయమ్=భయము, అస్మాన్=మమ్ములను, ఉపస్థితమ్=వచ్చి చేరినదో, తాదృశమ్=అట్టి, భయమ్=భయము, దైత్యదానవేభ్యో వా=దైత్యులనుండి గాని దానవులనుండి గాని, నాస్తి హి=లేదు కదా ?

తా. మాకు మనుష్యునివలన ఎంత భయము వచ్చిపడినదో అంత భయము దైత్యులనుండి గాని, దానవులనుండి గాని లేదు. 72

మూ. వానరైః పర్వతాకారైర్లఙ్కేయం పరివారితా,
సీతాహరణసంతప్తాద్రామాన్నస్తుములం భయమ్ . 73

ప్ర. అ. ఇయం లఙ్కా=ఈ లంక, పర్వతాకారైః=పర్వతముల వంటి ఆకారములు గల, వానరైః=వానరులచేత, పరివారితా=చుట్టుముట్టబడినది.

రామునినుండి, నః=మాకు, తుములమ్=అధికమైన, భయమ్=భయ మేర్పడినది.

తా. పర్వతములవంటి ఆకారములు గల వానరులు ఈ లంకను చుట్టుముట్టి ఉన్నారు. సీతను హరించుటవలన దుఃఖితుడైన రామునినుండి మాకు గొప్ప భయము వచ్చినది. 73

మూ. ఏకేన వానరేణేయం పూర్వం దగ్ధా మహాపురీ,
కుమారో నిహతశ్చాక్షః సానుయాత్రః సకుఞ్జరః. 74

ప్ర. అ. ఏకేన=ఒక్క, వానరేణ=వానరునిచేత, పూర్వమ్=పూర్వము, ఇయమ్=ఈ, మహాపురీ=గొప్ప నగరము, దగ్ధా=కాల్చబడినది. సానుయాత్రః= అనుచరులతో కూడిన, సకుఞ్జరః=ఏనుగులతో కూడిన, కుమారః అక్షః చ= అక్షకుమారుడు కూడ, నిహతః=చంపబడినాడు.

తా. పూర్వము ఒక్క వానరుడు వచ్చి లంకామహానగరమును కాల్చివేసి పరివారముతోను, ఏనుగులతోను సహా అక్షకుమారుణ్ణి చంపివేసినాడు. 74

మూ. స్వయం రక్షోధిపశ్చాపి పౌలస్త్యో దేవకణ్టకః,
వ్రజేతి సంయుగే ముక్తో రామేణాదిత్యవర్చసా. 75

ప్ర. అ. రక్షోధిపః=రాక్షసాధిపతియైన, దేవకణ్టకః=దేవతలకు ముల్లువంటి వాడైన, స్వయమ్=స్వయముగా, పౌలస్త్యః అపి=రావణుడు కూడ, సంయుగే= యుద్ధమునందు, ఆదిత్యవర్చసా=సూర్యునివంటి కాంతి గల, రామేణ=రామునిచేత, వ్రజ ఇతి=వెళ్లుము అని పలికి, ముక్తః=విడవబడినాడు.

తా. దేవతలకు కంటకమువంటివాడు, రాక్షసరాజు అయిన సాక్షాత్తు రావణుణ్ణి కూడ సూర్యునివంటి తేజస్సు గల రాముడు యుద్ధములో ఓడించి "వెళ్లుము" అని పలికి విడచినాడు. 75

మూ. యన్న దేవైః కృతో రాజా నాపి దైత్యైర్న దానవైః,
కృతః స ఇహ రామేణ విముక్తః ప్రాణసంశయాత్. 76

ప్ర. అ. సః రాజా=ఆ రాజు, దేవైః=దేవతలచేత, యత్=ఏది, న కృతః= చేయబడలేదో, దైత్యైః=దైత్యులచేత, న=చేయబడలేదో, దానవైః=దానవులచేత, న - చేయబడలేదో, దానిని, ఇహ=ఇక్కడ, రామేణ=రామునిచేత, కృతః=చే యబడినవాడై (పొందింపబడినవాడై), ప్రాణసంశయాత్=ప్రాణసంశయమునుండి, విముక్తః=విడువబడినాడు.

తా. మన రాజునకు దేవతలు గాని, దైత్యులు గాని, దానవులు గాని

ప్రాణసంశయస్థితి నుండి విడచినాడు. 76

మూ. స యూపాక్షవచః శ్రుత్వా భ్రాతుర్యుధి పరాభవమ్,
కుమ్భకర్ణో వివృత్తాక్షో యూపాక్షమిదమబ్రవీత్. 77

ప్ర. అ. సః కుమ్భకర్ణః=ఆ కుంభకర్ణుడు, యూపాక్షవచః=యూపాక్షుని వచనమును, యుధి=యుద్ధమునందు, భ్రాతుః=సోదరునియొక్క, పరాభవమ్=పరాభవమును, శ్రుత్వా=విని, వివృత్తాక్షః=త్రిప్పబడిన నేత్రములు కలవాడై, యూపాక్షమ్=యూపాక్షుణ్ణి గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. ఆ కుంభకర్ణుడు యూపాక్షుని మాటల ద్వారా యుద్ధములో సోదరునికి జరిగిన పరాభవమును గూర్చి విని కోపముతో కళ్లు త్రిప్పుచు యూపాక్షునితో ఇట్లనెను. 77

మూ. సర్వమద్యైవ యూపాక్ష హరిసైన్యం సలక్ష్మణమ్,
రాఘవం చ రణే జిత్వా తతో ద్రక్ష్యామి రావణమ్. 78

ప్ర. అ. యూపాక్ష=యూపాక్షుడా ! అద్యైవ=ఇప్పుడే, సర్వమ్=సమస్తమైన, హరిసైన్యమ్=వానరసైన్యమును, సలక్ష్మణమ్=లక్ష్మణునితో కూడిన, రాఘవం చ=రాముణ్ణీ, రణే=యుద్ధమునందు, జిత్వా=జయించి, తతః=అటుపిమ్మట, రావణమ్=రావణుణ్ణి, ద్రక్ష్యామి=చూడగలను.

తా. యూపాక్షుడా ! ఇప్పుడే నేను వానరసైన్యము నంతనూ, రామలక్ష్మణులనూ యుద్ధములో జయించి పిమ్మట రావణుని చూచెదను.

మూ. రాక్షసాంస్తర్పయిష్యామి హరీణాం మాంసశోణితైః,
రామలక్ష్మణయోశ్చాపి స్వయం పాస్యామి శోణితమ్. 79

ప్ర. అ. హరీణామ్=వానరులయొక్క, మాంసశోణితైః=మాంసముచేతా రక్తముచేత, రాక్షసాన్=రాక్షసులను, తర్పయిష్యామి=తృప్తి చెందించెదను. రామలక్ష్మణయోః=రామలక్ష్మణులయొక్క, శోణితమ్=రక్తమును, స్వయమ్=స్వయముగా, పాస్యామి=త్రాగెదను.

తా. వానరుల రక్తమాంసములచేత రాక్షసులకు తృప్తి కలిగించి రామలక్ష్మణుల రక్తమును నేనే త్రాగెదను. 79

మూ. తత్తస్య వాక్యం బ్రువతో నిశమ్య
సగర్వితం రోషవివృద్ధదోషమ్,
మహోదరో నైర్‌ఋతయోధముఖ్యః
కృతాఞ్జలిర్వాక్యమిదం బభాషే. 80

ప్ర. అ. బ్రువతః=ఇట్లు పలుకుచున్న, తస్య=ఆతనియొక్క, గర్వితమ్=గర్వముతో కూడినది, రోషవివృద్ధదోషమ్=రోషముచేత వృద్ధి చెందిన దోషము కలదీ అయిన, తత్ వాక్యమ్=ఆ వాక్యమును, నిశమ్య=విని, నైర్ఋతయోధముఖ్యః=రాక్షసయోధులలో ముఖ్యుడైన, సః=ఆ, మహోదరః=మహోదరుడు, కృతాఞ్జలిః=చేయబడిన దోసిలి కలవాడై, ఇదం వాక్యమ్=ఈ వాక్యమును, బభాషే=పలికెను.

తా. గర్వముతో కూడినది, రోషముచేత అధికమైన దోషము కలది అయిన ఆ కుంభకర్ణుని వాక్యమును విని రాక్షసయోధులలో ముఖ్యుడైన మహోదరుడు చేతులు జోడించి నమస్కరించుచు ఇట్లు పలికెను. 80

మూ. రావణస్య వచః శ్రుత్వా గుణదోషౌ విమృశ్య చ,
పశ్చాదపి మహాబాహో శత్రూన్యుధి విజేష్యసి. 81

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! రావణస్య=రావణునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, గుణదోషౌ=గుణదోషములను, విమృశ్య చ=విమర్శించి, పశ్చాత్ అపి=తరువాతనైనా, యుధి=యుద్ధమునందు, శత్రూన్=శత్రువులను, విజేష్యసి=జయించగలవు.

తా. గొప్ప బాహువులు గలవాడా ! రావణుడు ఏమి చెప్పునో విని, గుణదోషముల విమర్శ చేసి, పిమ్మట యుద్ధములో శత్రువులను జయించుము.

మూ. మహోదరవచః శ్రుత్వా రాక్షసైః పరివారితః,
కుమ్భకర్ణో మహాతేజాః సంప్రతస్థే మహాబలః. 82

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, మహాబలః=గొప్ప బలము గల, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, మహోదరవచః=మహోదరుని వచనమును, శ్రుత్వా=విని, రాక్షసైః=రాక్షసులచేత, పరివారితః=చుట్టబడినవాడై, సంప్రతస్థే=బయలుదేరెను.

తా. గొప్ప తేజస్సూ, బలమూ గల కుంభకర్ణుడు మహోదరుని మాటలు విని రాక్షసులతో కలసి బయలుదేరెను. 82

మూ. సుప్తముత్థాప్య భీమాక్షం భీమరూపపరాక్రమమ్,
రాక్షసాస్త్వరితా జగ్ముర్దశగ్రీవనివేశనమ్ . 83

ప్ర. అ. రాక్షసాః=రాక్షసులు, భీమాక్షమ్=భయంకరములైన నేత్రములు గలవాడు, భీమరూపపరాక్రమమ్= భయంకరములైన రూపపరాక్రమములు గలవాడు అయిన, సుప్తమ్=నిద్రించిన కుంభకర్ణుణ్ణి, ఉత్థాప్య=లేపి, త్వరితాః=తొందరపడు

తా. రాక్షసులు భయంకరములైన నేత్రములు, రూపము, పరాక్రమమూ గల నిద్రించుచున్న ఆ కుంభకర్ణుణ్ణి లేపి శీఘ్రముగా రావణుని ఇంటికి వెళ్లిరి.

మూ. తేఽభిగమ్య దశగ్రీవమాసీనం పరమాసనే,
ఊచుర్బద్ధాఞ్జలిపుటాః సర్వ ఏవ నిశాచరాః. 84

ప్ర. అ. సర్వే=సమస్తమైన, తే నిశాచరాః=ఆ రాక్షసులు, పరమాసనే=శ్రేష్ఠమైన ఆసనము మీద, ఆసీనమ్=కూర్చున్న, దశగ్రీవమ్=రావణుణ్ణి, అభిగమ్య=చేరి, బద్ధాఞ్జలిపుటాః=కట్టబడిన దోసిళ్లు కలవారై, ఊచుః=పలికిరి.

తా. ఆ రాక్షసు లందరూ ఉత్తమమైన ఆసనముపై కూర్చొని ఉన్న రావణుని దగ్గరకు వెళ్లి, చేతులు జోడించి నమస్కరించుచు ఇట్లు పలికిరి. 84

మూ. కుమ్భకర్ణః ప్రబుద్ధోఽసౌ భ్రాతా తే రాక్షసేశ్వర,
కథం తత్రైవ నిర్యాతు ద్రక్ష్యసే తమిహాగతమ్. 85

ప్ర. అ. రాక్షసేశ్వర=రాక్షసరాజా ! తే భ్రాతా=నీ సోదరుడైన, అసౌ కుమ్భకర్ణః=ఈ కుంభకర్ణుడు, ప్రబుద్ధః=మేల్కొన్నాడు. తత్రైవ=అక్కడనే, నిర్యాతు కథమ్=యుద్ధమునకై బయలుదేరి వెళ్లవలెనా, ఇహ=ఇక్కడికి, ఆగతమ్=వచ్చిన, తమ్=ఆతనిని, ద్రక్ష్యసే=చూచెదవా ?

తా. రాక్షసరాజా ! నీ సోదరుడైన ఈ కుంభకర్ణుడు నిద్రనుండి లేచినాడు. ఆతడు అక్కడినుండియే యుద్ధమునకు వెళ్లవలెనా లేక నిన్ను చూచుటకై ఇక్కడికి రావలెనా ? 85

మూ. రావణస్త్వబ్రవీద్ధృష్టో రాక్షసాంస్తానుపస్థితాన్,
ద్రష్టుమేనమిహేచ్ఛామి యథాన్యాయం చ పూజ్యతామ్. 86

ప్ర. అ. రావణస్తు=రావణుడైతే, హృష్టః=సంతోషించినవాడై, ఉపస్థితాన్=వచ్చిన, తాన్=ఆ, రాక్షసాన్=రాక్షసులను గూర్చి, అబ్రవీత్=పలికెను. ఏనమ్=ఇతనిని, ఇహ=ఇక్కడ, ద్రష్టుమ్=చూచుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను. యథాన్యాయమ్=న్యాయానుసారముగా, పూజ్యతామ్=పూజింపబడుగాక.

తా. రావణుడు సంతోషించి ఆ రాక్షసులతో ఇట్లనెను - "కుంభకర్ణుణ్ణి ఇక్కడనే చూడవలె నని కోరుచున్నాను. న్యాయానుసారముగా ఆతనిని సత్కరించి తీసికొని రండు". 86

మూ. తథేత్యుక్త్వా తు తే సర్వే పునరాగమ్య రాక్షసాః,
కుమ్భకర్ణమిదం వాక్యమూచూ రావణచోదితాః. 87

ప. అ. రావణచోదితాః=రావణునిచేత ప్రేరేపించబడిన, తే=ఆ, సర్వే=సమస్తమైన, రాక్షసాః=రాక్షసులు, తథేతి=అట్లే అని, ఉక్త్వా=పలికి, పునః=తిరిగి, ఆగమ్య=వచ్చి, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి గూర్చి, ఇదమ్= ఈ, వాక్యమ్=వాక్యమును, ఊచుః=పలికిరి.

తా. ఆ రాక్షసులందరూ అట్లే చేసెదము అని పలికి, రావణుని ఆజ్ఞ ప్రకారము తిరిగి వచ్చి కుంభకర్ణునితో ఇట్లు పలికిరి. 87

మూ. ద్రష్టుం త్వాం కాంక్షతే రాజా సర్వరాక్షసపుంగవః,
గమనే క్రియతాం బుద్ధిర్భ్రాతరం సంప్రహర్షయ. 88

ప. అ. సర్వరాక్షసపుంగవః=సమస్తరాక్షసులలో శ్రేష్ఠుడైన, రాజా=రాజు, త్వామ్=నిన్ను, ద్రష్టుమ్= చూచుటకు, కాంక్షతే =కోరుచున్నాడు. గమనే=వెళ్ళుటయందు, బుద్ధిః=బుద్ధి, క్రియతామ్=చేయబడుగాక. భ్రాతరమ్=సోదరుణ్ణి, సంప్రహర్షయ=సంతోషపెట్టుము.

తా. "సమస్తరాక్షసులలో శ్రేష్ఠుడైన రాజు నిన్ను చూడవలె నని అనుకొనుచున్నాడు. అందుచేత అచటికి వెళ్ళి నీ సోదరునకు సంతోషము కలిగించుము." 88

కుమ్భకర్ణస్తు దుర్ధర్షో భ్రాతురాజ్ఞాయ శాసనమ్,
తథేత్యుక్త్వా మహావీర్యః శయనాదుత్పపాత హ. 89

ప్ర. అ. దుర్ధర్షః=ఎదిరింప శక్యము కానివాడు, మహావీర్యః=గొప్ప పరాక్రమము గలవాడు అయిన, కుమ్భకర్ణస్తు=కుంభకర్ణుడైతే, భ్రాతుః=సోదరునియొక్క, శాసనమ్=ఆజ్ఞను, ఆజ్ఞాయ=తెలిసికొని, తథా ఇతి=అట్లే అని, ఉక్త్వా=పలికి, శయనాత్=శయనమునుండి, ఉత్పపాత హ=లేచెను.

తా. ఎదిరింప శక్యము కాని మహాపరాక్రమవంతుడైన కుంభకర్ణుడు అన్నగారి ఆజ్ఞను తెలిసికొని, "అట్లే చేసెదను" అని పలికి శయనమునుండి లేచెను. 89

మూ. ప్రక్షాల్య వదనం హృష్టః స్నాతః పరమభూషితః,
పిపాసుస్త్వరయామాస పానం బలసమీరణమ్. 90

ప్ర. అ. హృష్టః=సంతోషించినవాడై, వదనమ్=ముఖమును, ప్రక్షాల్య=కడిగి, స్నాతః=స్నానముచేసినవాడై, పరమభూషితః=మిక్కిలి అలంకరించుకొని, పిపాసుః=దప్పికొన్నవాడై, బలసమీరణమ్=బలమును వృద్ధి పొందించు, పానమ్=పానమును,

తా. కుంభకర్ణుడు సంతోషముతో ముఖప్రక్షాళనము చేసికొని, స్నానము చేసి, బాగా అలంకరించుకొని, దప్పికొన్నవాడై, బలమును వృద్ధి పొందించు పానమును తీసికొనిరమ్మని తొందరచేసెను. 90

మూ. తతస్తే త్వరితాస్తత్ర రాక్షసా రావణాజ్ఞయా,
మద్యం భక్ష్యాంశ్చ వివిధాన్ క్షిప్రమేవోపహారయన్. 91

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రావణాజ్ఞయా=రావణుని ఆజ్ఞచేత, త్వరితాః=తొందరపడుచున్న, తే=ఆ, రాక్షసాః=రాక్షసులు, తత్ర=అక్కడ, మద్యమ్=మద్యమును, వివిధాన్=అనేకవిధములైన, భక్ష్యాంశ్చ=భక్ష్యములను, క్షిప్రమేవ=శీఘ్రముగా, ఉపహారయన్=తీసికొనివచ్చిరి.

తా. అప్పుడు రావణాజ్ఞచేత కుంభకర్ణుణ్ణి తీసికొనివెళ్లుటకై తొందరపడుచున్న రాక్షసులు మద్యమును, అనేకవిధములైన భక్ష్యములను అచటికి తీసికొనివచ్చిరి. 91

మూ. పీత్వా ఘటసహస్రే ద్వే గమనాయోపచక్రమే,
ఈషత్సముత్కటో మత్తస్తేజోబలసమన్వితః. 92

ప్ర. అ. ద్వే=రెండు, ఘటసహస్రే=ఘటముల సహస్రములను, పీత్వా=త్రాగి, ఈషత్=కొంచెము, సముత్కటః=తీవ్రముగాఉన్నవాడై, మత్తః=మదించిన అతడు, తేజోబలసమన్వితః=తేజస్సుతోను బలముతోను కూడినవాడై, గమనాయ=వెళ్లుటకు, ఉపచక్రమే=ప్రారంభించెను.

తా. సహజముగా మత్తుడైన అతడు రెండువేల ఘటముల మద్యము త్రాగి, ఇంకా కొంచెము మత్తెక్కి, తేజోబలములతో కూడినవాడై బయలుదేరెను.

మూ. కుమ్భకర్ణో బభౌ రుష్టః కాలాన్తకయమోపమః,
భ్రాతుః స భవనం గచ్ఛన్ రక్షోబలసమన్వితః, 93
కుమ్భకర్ణః పదన్యాసైరకమ్పయత మేదినీమ్.

ప్ర. అ. రక్షోబలసమన్వితః=రాక్షససైన్యముతో కూడినవాడై, భ్రాతుః=సోదరునియొక్క, భవనమ్=గృహమును గూర్చి, గచ్ఛన్=వెళ్లుచున్న, రుష్టః=కోపించిన, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, కాలాన్తకయమోపమః=కాలమునందు నాశమును చేయు యమునితో సమానుడై, బభౌ=ప్రకాశించెను. కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, పదన్యాసైః=పాదన్యాసములచేత, మేదినీమ్=భూమిని, అకమ్పయత=కదల్చెను.

తా. రాక్షససైన్యముతో కలిసి సోదరుని ఇంటికి వెళ్లుచున్న, కోపించిన

వలె ఉండెను. ఆతడు పాదన్యాసములచేత భూమిని కంపింపచేసెను.

మూ. స రాజమార్గం వపుషా ప్రకాశయన్
సహస్రరశ్మిర్ధరణీమివాంశుభిః,
జగామ తత్రాఞ్జలిమాలయా వృతః
శతక్రతుర్గేహమివ స్వయంభువః. 94

ప్ర. అ. సహస్రరశ్మిః=సూర్యుడు, అంశుభిః=కిరణములచేత, ధరణీమివ=భూమినివలె, సః=ఆతడు, రాజమార్గమ్=రాజమార్గమును, వపుషా=తన శరీరముచేత, ప్రకాశయన్=ప్రకాశింపచేయుచు, తత్ర=అక్కడ, అఞ్జలిమాలయా=దోసిళ్ల పంక్తిచేత, వృతః=చుట్టబడినవాడై, స్వయంభువః=బ్రహ్మదేవునియొక్క, గేహమ్=గృహమును గూర్చి, శతక్రతుః ఇవ=దేవేంద్రుడు వలె, జగామ=వెళ్లెను.

తా. ఆ కుంభకర్ణుడు తన దేహముచేత రాజమార్గమును, సూర్యుడు కిరణములచేత భూమిని ప్రకాశింపచేయుచున్నట్లు ప్రకాశింపచేయుచు, చుట్టూ దోసిళ్ల పంక్తులతో కూడినవాడై, దేవేంద్రుడు బ్రహ్మదేవుని గృహమునకు వెళ్లినట్లు రావణుని గృహమునకు వెళ్లెను. 94

మూ. తం రాజమార్గస్థమమిత్రఘాతినం
వనౌకసస్తే సహసా బహిఃస్థితాః,
దృష్ట్వాఽ ప్రమేయం గిరిశృఙ్గకల్పం
విత్రేసుస్తే సహ యూథపాలైః. 95

ప్ర. అ. అమిత్రఘాతినమ్=శత్రువులను నశింపచేయువాడు, అప్రమేయమ్=ఇంతటి వాడని ఊహింప శక్యము కానివాడు, గిరిశృఙ్గకల్పమ్=పర్వతశిఖరముతో సమానుడు అయిన, రాజమార్గస్థమ్=రాజమార్గమునందున్న, తమ్=ఆతనిని, బహిఃస్థితాః=వెలపలనున్న, తే వనౌకసః=ఆ వానరులు, సహసా=హటాత్తుగా, దృష్ట్వా=చూచి, యూథపాలైః సహ=సేనానాయకులతో కూడ, విత్రేసుః=భయపడిరి.

తా. శత్రువులను నశింపచేయువాడైన, పర్వతశిఖరము వలె ఉన్న, ఊహింపశక్యము కాని ఆ కుంభకర్ణుణ్ణి రాజమార్గములో ఉండగా హటాత్తుగా చూచి, లంకకు వెలుపల ఉన్న ఆ వానరులు, వానరనాయకులూ కూడ భయపడిరి.

మూ. కేచిచ్ఛరణ్యం శరణం స్మ రామం
వ్రజన్తి కేచిద్వ్యథితాః పతన్తి,
కేచిద్దిశశ్చ వ్యథితాః పతన్తి

ప్ర. అ. కేచిత్=కొందరు, శరణ్యమ్=రక్షకుడైన, రామమ్=రాముణ్ణి, శరణం వ్రజన్తి స్మ=శరణుపొందిరి. కేచిత్=కొందరు, వ్యథితాః=బాధపడుచున్నవారై, పతన్తి స్మ=క్రింద పడిపోయిరి. కేచిత్=కొందరు, వ్యథితాః=బాధపడుచున్న వారై, దిశః=దిక్కులను గూర్చి, పతన్తి స్మ=పారిపోయిరి. కేచిత్=కొందరు, భయార్తాః=భయపీడితులై, భువి=నేలమీద, శేరతే స్మ=శయనించిరి.

తా. కొందరు శరణాగతరక్షకుడైన రాముణ్ణి శరణు జొచ్చిరి. కొందరు వ్యథచెంది పడిపోయిరి. మరికొందరు వ్యథచెంది దిక్కులు పట్టి పారిపోయిరి. కొందరు భయపీడితులై నేలమీద పండుకొనిరి. 96

మూ. తమద్రిశృఙ్గప్రతిమం కిరీటినం
స్పృశన్తమాదిత్యమివాత్మతేజసా,
వనౌకసః ప్రేక్ష్య వివృద్ధమద్భుతం
భయార్దితా దుద్రువిరే యతస్తతః. 97

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాండే షష్టితమః సర్గః.

ప్ర. అ. అద్రిశృఙ్గప్రతిమమ్=పర్వతశిఖరముతో సమానుడు, కిరీటినమ్=కిరీటము గలవాడు, ఆత్మతేజసా=తన తేజస్సుచేత, ఆదిత్యమ్=సూర్యుణ్ణి, స్పృశన్తమివ=స్పృశించుచున్నాడా అన్నట్లు ఉన్నవాడు అయిన, అద్భుతమ్=ఆశ్చర్య కరముగా, వివృద్ధమ్=పెరిగిన, తమ్=ఆతనిని, వనౌకసః=వానరులు, ప్రేక్ష్య=చూచి, భయార్దితాః=భయపీడితులై, యతస్తతః=అటు ఇటు, దుద్రువిరే=పారిపోయిరి.

తా. కిరీటమును ధరించి పర్వతశిఖరము వలె ఉన్న ఆ కుంభకర్ణుడు తన తేజస్సుచేత సూర్యుణ్ణి స్పృశించుచున్నాడా అన్నట్లు ఉండెను. అత్యాశ్చర్యకరముగా పెరిగిపోయిన దేహము గల ఆతనిని చూడగానే వానరులు భయకంపితులై ఇటు అటు పారిపోయిరి. 97

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో అరువదవసర్గ సమాప్తము.

అథ ఏకషష్టితమః సర్గః

[విభీషణుడు కుంభకర్ణుని గూర్చి రామునకు చెప్పుట. రాముని ఆజ్ఞచే వానరులు లంకాద్వారముల వద్ద నిలచుట.]

మూ. తతో రామో మహాతేజా ధనురాదాయ వీర్యవాన్,
కిరీటినం మహాకాయం కుమ్భకర్ణం దదర్శ హ. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, వీర్యవాన్=పరాక్రమము గల, రామః=రాముడు, ధనుః=ధనస్సును, ఆదాయ=గ్రహించి, కిరీటినమ్=కిరీటము కలవాడు, మహాకాయమ్=గొప్ప శరీరము కలవాడు అయిన, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, దదర్శ=చూచెను.

తా. పిమ్మట, గొప్ప తేజస్సు, పరాక్రమము గల రాముడు ధనస్సును గ్రహించి, పెద్ద దేహము గల కిరీటము ధరించిన ఆ కుంభకర్ణుణ్ణి చూచెను. 1

మూ. తం దృష్ట్వా రాక్షసశ్రేష్ఠం పర్వతాకారదర్శనమ్,
క్రమమాణమివాకాశం పురా నారాయణం ప్రభుమ్. 2

ప్ర. అ. పర్వతాకారదర్శనమ్=పర్వతాకారదర్శనము వంటి దర్శనము కల, పురా=పూర్వము, ఆకాశమ్=ఆకాశమును, క్రమమాణమ్= ఆక్రమించుచున్న, ప్రభుమ్=ప్రభువైన, నారాయణం యథా=నారాయణుడు వలె ఉన్న, తం రాక్షసశ్రేష్ఠమ్=ఆ రాక్షసశ్రేష్ఠుని, దృష్ట్వా=చూచి (రాముడు సన్నద్ధు డయ్యెను.)

తా. పూర్వము ఆకాశమును ఆక్రమించుచున్న సర్వలోకప్రభువైన నారాయణుడు వలె ఉన్న, పర్వతమువంటి ఆకారముతో కనబడుచున్న రాక్షస శ్రేష్ఠుడైన ఆతనిని చూచి రాముడు సన్నద్ధుడాయెను. 2

మూ. సతోయామ్బుదసంకాశం కాఞ్చనాఙ్గదభూషణమ్,
దృష్ట్వా పునః ప్రదుద్రావ వానరాణాం మహాచమూః. 3

ప్ర. అ. సతోయామ్బుదసంకాశమ్=జలముతో కూడిన మేఘముతో సమానుడు, కాఞ్చనాఙ్గదభూషణమ్=బంగారు బాహుపురులు భూషణముగా కలవాడు అయిన ఆతనిని, దృష్ట్వా=చూచి, వానరాణామ్=వానరులయొక్క, మహాచమూః=గొప్ప సేన, పునః=మరల, ప్రదుద్రావ=పారిపోయెను.

తా. నీటితో నిండిన మేఘము వలె ఉన్న ఆ కుంభకర్ణుడు బంగారు బాహుపురులను అలంకారములుగా ధరించెను. ఆతనిని మరల చూచి గొప్పదైన ఆ వానరసేన పారిపోయెను. 3

మూ. విద్రుతాం వాహినీం దృష్ట్వా వర్ధమానం చ రాక్షసమ్,
సవిస్మితమిదం రామో విభీషణమువాచ హ. 4

ప్ర. అ. రామః=రాముడు, విద్రుతామ్=పారిపోయిన, వాహినీమ్=సేననూ, వర్ధమానమ్=పెరుగుచున్న, రాక్షసం చ=రాక్షసుణ్ణీ, దృష్ట్వా=చూచి, సవిస్మితమ్=ఆశ్చర్యముతో కూడుకొన్నట్లుగా, విభీషణమ్=విభీషణుని గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ హ=పలికెను.

తా. పారిపోవుచున్న సైన్యమును, శరీరము పెంచుచున్న రాక్షసుణ్ణి చూచి రాముడు ఆశ్చర్యపూర్వకముగా విభీషణునితో ఇట్లు అనెను. 4

మూ. కోఽసౌ పర్వతసంకాశః కిరీటీ హరిలోచనః,
లఙ్కాయాం దృశ్యతే వీరః సవిద్యుదివ తోయదః. 5

ప్ర. అ. పర్వతసంకాశః=పర్వతముతో సమానుడు, కిరీటీ=కిరీటము ధరించినవాడు, హరిలోచనః=పచ్చని నేత్రములు కలవాడు, సవిద్యుత్=మెరుపుతో కూడిన, తోయదః ఇవ=మేఘము వలె ఉన్నవాడు అయిన, వీరః=వీరుడు, లఙ్కాయామ్=లంకలో, దృశ్యతే=చూడబడుచున్నాడు. అసౌ=ఇతడు, కః=ఎవడు?

తా. కిరీటము ధరించిన, పచ్చని కళ్లు గల, పర్వతమువంటి ఈ వీరుడు లంకలో మెరుపుతో కూడిన మేఘమువలె కనబడుచున్నాడు. ఇతడు ఎవరు? 5

మూ. పృథివ్యాం కేతుభూతోఽసౌ మహానేకోఽత్ర దృశ్యతే,
యం దృష్ట్వా వానరాః సర్వే విద్రవన్తి యతస్తతః. 6

ప్ర. అ. మహాన్=గొప్పవాడైన, అసౌ=ఇతడు, ఏకః=ఒక్కడే, అత్ర=ఇక్కడ, పృథివ్యామ్=భూమియందు, కేతుభూతః=కేతువు అయినవాడుగా, దృశ్యతే=కనబడుచున్నాడు. యమ్=ఎవనిని, దృష్ట్వా= చూచి, సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, యతస్తతః=ఇటు అటు, విద్రవన్తి=పారిపోవుచున్నారో.

తా. ఇక్కడ పెద్ద దేహము కల యీత డొక్కడే ఈ భూమియందు ధ్వజము వలె కనబడుచున్నాడు. ఇతనిని చూచి వానరు లందరూ ఇటూ అటూ పారిపోవుచున్నారు. 6

మూ. ఆచక్ష్వ సుమహాన్ కోఽసౌ రక్షో వా యది వాసురః,
న మయైవంవిధం భూతం దృష్టపూర్వం కదాచన. 7

ప్ర. అ. సుమహాన్=చాల పెద్దవాడైన, అసౌ=యితడు, కః=ఎవడు?

మయా=నాచేత, ఏవంవిధమ్=ఇట్టి, భూతమ్=ప్రాణి, కదాచన=ఎన్నడూ, న దృష్టపూర్వమ్=పూర్వము చూడబడలేదు.

తా. పెద్ద దేహము గల ఇతడెవరు ? రాక్షసుడా, అసురుడా? చెప్పుము. నేను యిట్టి భూతమును (ప్రాణిని) పూర్వ మెన్నడూ చూచి ఉండలేదు. 7

మూ. సంపృష్టో రాజపుత్రేణ రామేణాక్లిష్టకర్మణా,
విభీషణో మహాప్రాజ్ఞః కాకుత్థ్సమిదమబ్రవీత్. 8

ప్ర. అ. రాజపుత్రేణ=రాజపుత్రుడైన, అక్లిష్టకర్మణా=శ్రమపడకుండగా పనులు చేయు, రామేణ=రామునిచేత, సంపృష్టః=ప్రశ్నించబడిన, మహాప్రాజ్ఞః=గొప్ప బుద్ధికల, విభీషణః=విభీషణుడు, కాకుత్థ్సమ్= రాముణ్ణి గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. శ్రమపడకుండగా పనులు సాధించు రాజపుత్రుడైన రాముడు ఇట్లు ప్రశ్నించగా మహాబుద్ధిశాలియైన విభీషణుడు అతనితో యిట్లనెను. 8

మూ. యేన వైవస్వతో యుద్ధే వాసవశ్చ పరాజితః,
సైష విశ్రవసః పుత్రః కుంభకర్ణః ప్రతాపవాన్, 9
అస్య ప్రమాణసదృశో రాక్షసోఽన్యో న విద్యతే.

ప్ర. అ. యేన=ఎవనిచేత, యుద్ధే=యుద్ధమునందు, వైవస్వతః= యముడూ, వాసవశ్చ=దేవేంద్రుడూ, పరాజితః=ఓడింపబడినాడో, సః= అట్టి, ఏషః=ఇతడు, విశ్రవసః=విశ్రవసునియొక్క, పుత్రః=పుత్రుడైన, ప్రతాపవాన్=ప్రతాపవంతుడైన, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు. అస్య=ఇతనియొక్క, ప్రమాణసదృశః=ప్రమాణముచేత సమానుడైన, అన్యః రాక్షసః=మరియొక రాక్షసుడు, న విద్యతే=లేదు.

తా. ఇతడు విశ్రవసుని కుమారుడైన ప్రతాపవంతుడైన కుంభకర్ణుడు. ఇతడు యుద్ధములో యముణ్ణీ, ఇంద్రుణ్ణీ ఓడించినాడు. ఇతని దేహ ప్రమాణముతో సమానమైన ప్రమాణము కల మరియొక రాక్షసు డెవడూ లేడు. 9

మూ. ఏతేన దేవా యుధి దానవాశ్చ
యక్షా భుజంగాః పిశితాశనాశ్చ,
గంధర్వవిద్యాధరపన్నగాశ్చ
సహస్రశో రాఘవ సంప్రభగ్నాః. 10

దేవాః=దేవతలు, దానవాశ్చ=దానవులూ, యక్షాః=యక్షులూ, భుజంగాః=నాగులూ, పిశితాశనాశ్చ=రాక్షసులూ, గంధర్వ విద్యాధర పన్నగాశ్చ=గంధర్వులూ, విద్యాధరులూ, పన్నగులూ, సహస్రశః=వేలకొలది, సంప్రభగ్నాః=ఓడింపబడిరి.

తా. రామా ! ఇతడు యుద్ధములో దేవదానవులనూ, యక్ష, నాగ, రాక్షసులనూ, గంధర్వ విద్యాధర పన్నగులనూ వేలకొలది ఓడించినాడు. 10

మూ. శూలపాణిం విరూపాక్షం కుంభకర్ణం మహాబలమ్,
హన్తుం న శేకుస్త్రిదశాః కాలోఽయమితి మోహితాః. 11

ప్ర. అ. శూలపాణిమ్=శూలము హస్తమునందు కలవాడూ, విరూపాక్షమ్=వికృతములైన నేత్రములు కలవాడూ, మహాబలమ్=గొప్ప బలము కలవాడూ అయిన, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, త్రిదశాః=దేవతలు, అయమ్=ఇతడు, కాలః ఇతి=యముడు అని, మోహితాః=మోహితులై, హన్తుమ్=చంపుటకు, న శేకుః=సమర్థులు కాలేదు.

తా. వికృతములైన నేత్రములతో శూలము చేత ధరించిన మహాబలవంతుడైన కుంభకర్ణుణ్ణి చూచి, దేవతలు ఇతడు మృత్యుదేవత యని భ్రాంతిపడి చంపజాలకపోయిరి. 11

మూ. ప్రకృత్యా హ్యేష తేజస్వీ కుమ్భకర్ణో మహాబలః,
అన్యేషాం రాక్షసేంద్రాణాం వరదానకృతం బలమ్. 12

ప్ర. అ. ఏషః=ఈ, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, ప్రకృత్యా= స్వభావముచేత, తేజస్వీ=తేజస్సు కలవాడు. మహాబలః=గొప్ప బలము కలవాడు. అన్యేషామ్=ఇతరులైన, రాక్షసేన్ద్రాణామ్=రాక్షసులయొక్క, బలమ్= బలము, వరదానకృతమ్=వరదానముచేత చేయబడినది.

తా. ఈ కుంభకర్ణునకు సహజముగానే గొప్ప తేజస్సూ, బలమూ, ఉన్నవి. ఇతర రాక్షసుల కైతే బలము వరదానముచేత లభించినది. 12

మూ. ఏతేన జాతమాత్రేణ క్షుధార్తేన మహాత్మనా,
భక్షితాని సహస్రాణి సత్త్వానాం సుబహూన్యపి. 13

ప్ర. అ. జాతమాత్రేణ=పుట్టీపుట్టగానే, క్షుధార్తేన=ఆకలిచేత పీడితుడైన, ఏతేన=ఈ, మహాత్మనా=మహాత్మునిచేత, సత్త్వానామ్=ప్రాణులయొక్క, సుబహూని అపి=అనేకమైన, సహస్రాణి=సహస్రములు, భక్షితాని= భక్షింపబడినవి.

తా. ఈ కుంభకర్ణుడు పుట్టీపుట్టగానే ఆకలితో బాధపడుచూ, ఎన్నో వేల ప్రాణులను భక్షించెను. 13

మూ. తేషు సంభక్ష్యమాణేషు ప్రజా భయనిపీడితాః,
యాన్తి స్మ శరణం శక్రం తమప్యర్థం న్యవేదయన్. 14

ప్ర. అ. తేషు=అవి, సమ్భక్ష్యమాణేషు=భక్షింపబడుచుండగా, ప్రజాః=ప్రజలు, భయనిపీడితాః=భయముచేత పీడింపబడినవారై, శక్రమ్= దేవేంద్రుణ్ణి, శరణం యాన్తి స్మ=శరణుజొచ్చిరి. తమ్=ఆతనిని గూర్చి, అర్థమ్ అపి=విషయమును కూడా, న్యవేదయన్=తెలిపిరి.

తా. ఆ ప్రాణులను కుంభకర్ణుడు భక్షించుచుండగా ప్రజలు భయపీడితులై ఇంద్రుని శరణుజొచ్చి, ఆతనికి ఆ విషయమును తెలిపిరి. 14

మూ. స కుమ్భకర్ణం కుపితో మహేన్ద్రో
జఘాన వజ్రేణ శితేన వజ్రీ,
స శక్రవజ్రాభిహతో మహాత్మా
చచాల కోపాచ్చ భృశం ననాద. 15

ప్ర. అ. వజ్రీ=వజ్రము గల, సః=ఆ, మహేన్ద్రః=మహేంద్రుడు, కుపితః=కోపించినవాడై, కుమ్భకర్ణమ్=కుమ్భకర్ణుణ్ణి, వజ్రేణ= వజ్రముచేత, జఘాన= కొట్టెను. శక్రవజ్రాభిహతః=ఇంద్రునిచే వజ్రముచేత కొట్టబడిన, మహాత్మా=మహాత్ముడైన, సః=ఆ కుంభకర్ణుడు, చచాల=చలించెను. కోపాత్=కోపమువలన, భృశమ్=మిక్కిలి, ననాద చ=ధ్వనిచేసెను.

తా. వజ్రధారియైన ఇంద్రుడు కోపించి కుంభకర్ణుణ్ణి వజ్రముతో కొట్టెను. ఆ విధముగ ఇంద్రుడు వజ్రముతో కొట్టగా మహాత్ముడైన కుంభకర్ణుడు చలించి కోపముతో బిగ్గరగా అరచెను. 15

మూ. తస్య నానద్యమానస్య కుమ్భకర్ణస్య రక్షసః,
శ్రుత్వా వినాదం విత్రస్తాః ప్రజా భూయో విత్రేసుః. 16

ప్ర. అ. విత్రస్తాః=భయపడి ఉన్న, ప్రజాః=ప్రజలు, నానద్యమానస్య= అధికముగా ధ్వనిచేయుచున్న, రక్షసః=రాక్షసుడైన, తస్య కుమ్భకర్ణస్య=ఆ కుంభకర్ణునియొక్క, నినాదమ్=ధ్వనిని, శ్రుత్వా=విని, భూయః=మరల, విత్రేసుః=భయపడిరి.

తా. ముందుగానే భయపడుచున్న ప్రజలు బిగ్గరగా అరచుచున్న ఆ కుంభకర్ణుని అరపులు విని ఇంకనూ భయపడిరి. 16

మూ. తతః క్రుద్ధో మహేన్ద్రస్య కుమ్భకర్ణో మహాబలః,

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మహేన్ద్రస్య=మహేంద్రునకు, క్రుద్ధః= కోపించిన, మహాబలః=గొప్ప బలము కల, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, ఐరావతాత్=ఐరావతమునుండి, దన్తమ్=దంతమును, నిష్కృష్య=లాగి, వాసవమ్=ఇంద్రుణ్ణి, ఉరసి=వక్షస్థలమునందు, జఘాన=కొట్టెను.

తా. అప్పుడు మహేంద్రునిపై కోపముతో గొప్ప బలము కల కుంభకర్ణుడు ఐరావతము దంతమును ఊడబెరికి ఆతని వక్షస్థలము మీద కొట్టెను. 17

మూ. కుమ్భకర్ణప్రహారార్తో విజజ్వాల స వాసవః,
తతో విషేదుః సహసా దేవా బ్రహ్మర్షిదానవాః, 18
ప్రజాభిః సహ శక్రశ్చ యయౌ స్థానం స్వయంభువః.

ప్ర. అ. సః వాసవః=ఆ దేవేంద్రుడు, కుమ్భకర్ణప్రహారార్తః=కుంభకర్ణుని దెబ్బచేత పీడింపబడి, విజజ్వాల=తాపముచెందెను. తతః=అటుపిమ్మట, దేవాః=దేవతలు, బ్రహ్మర్షిదానవాః=బ్రహ్మర్షులూ దానవులూ, సహసా=వెంటనే, విషేదుః=విషాదము చెందిరి. శక్రశ్చ=దేవేంద్రుడుకూడ, ప్రజాభిః సహ= ప్రజలతో కూడ, స్వయంభువః=బ్రహ్మదేవునియొక్క, స్థానమ్=స్థానమును గూర్చి, యయౌ=వెళ్లెను.

తా. కుంభకర్ణుడు కొట్టుటచే పీడితుడైన దేవేంద్రుడు సంతాపము చెందెను. అది చూడగానే దేవతలూ, బ్రహ్మర్షులూ, దానవులూ దిగులు చెందిరి. దేవేంద్రుడు ప్రజలతో కలసి బ్రహ్మలోకమునకు వెళ్లెను. 18

మూ. కుమ్భకర్ణస్య దౌరాత్మ్యం శశంసుస్తే ప్రజాపతేః, 19
ప్రజానాం భక్షణం చాపి ధర్షణం చ దివౌకసామ్,
ఆశ్రమధ్వంసనం చాపి పరస్త్రీహరణం తథా. 20

ప్ర. అ. తే=వారు, ప్రజాపతేః=బ్రహ్మదేవునకు, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, దౌరాత్మ్యమ్=దుష్టబుద్ధినీ, ప్రజానామ్=ప్రజలయొక్క, భక్షణం చాపి=భక్షణమునూ, దివౌకసామ్=దేవతలయొక్క, ధర్షణం చ= ఎదిరించుటనూ, ఆశ్రమధ్వంసనం చాపి=ఆశ్రమములయొక్క నశింపచేయుటనూ, తథా=మరియు, పరస్త్రీహరణమ్=పరస్త్రీలహరణమునూ, శశంసుః=చెప్పిరి.

తా. కుంభకర్ణుడు ప్రజలను భక్షించుచున్నాడనీ, దేవతలను ఎదిరించుచున్నాడనీ, ఆశ్రమములను నశింపచేయుచున్నాడనీ, పరస్త్రీలను హరించుచున్నాడనీ వారు బ్రహ్మదేవునకు కుంభకర్ణుని దుష్టబుద్ధిని గూర్చి చెప్పిరి. 19, 20

మూ. ఏవం ప్రజా యది త్వేష భక్షయిష్యతి నిత్యశః,
అచిరేణైవ కాలేన శూన్యో లోకో భవిష్యతి. 21

ప్ర. అ. ఏషః=ఇతడు, ఏవమ్=ఈ విధముగా, నిత్యశః=నిత్యము, ప్రజాః=ప్రజలను, భక్షయిష్యతి యది=భక్షించినట్లైతే, అచిరేణ=అల్పమైన (చిర ముకాని), కాలేనైవ=కాలముచేతనే, లోకః=లోకము, శూన్యః= శూన్యము, భవి ష్యతి=కాగలదు.

తా. ఇతడు ప్రతిదినము ఈ విధముగా ప్రజలను భక్షించినచో కొంచెముకాలములోనే ఈ లోకము ప్రాణిశూన్యము ఐపోవును. 21

మూ. వాసవస్య వచః శ్రుత్వా సర్వలోకపితామహః,
రక్షాంస్యావాహయామాస కుమ్భకర్ణం దదర్శ హ. 22

ప్ర. అ. సర్వలోకపితామహః=సమస్తలోకమునకు పితామహుడైన బ్రహ్మదేవుడు, వాసవస్య=దేవేంద్రునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, రక్షాంసి=రాక్షసులను, ఆవాహయామాస=తన దగ్గరకు రప్పించుకొనెను. కుమ్భ కర్ణమ్=కుంభకర్ణుణ్ణి, దదర్శ హ=చూచెను.

తా. ఇంద్రుని మాటలు విని బ్రహ్మదేవుడు రాక్షసులను తన దగ్గరకు రప్పించుకొని కుంభకర్ణుణ్ణి చూచెను. 22

మూ. కుమ్భకర్ణం సమీక్ష్యైవ వితత్రాస ప్రజాపతిః,
కుమ్భకర్ణమథాశ్వస్తః స్వయంభూరిదమబ్రవీత్. 23

ప్ర. అ. కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, సమీక్ష్యైవ=చూడగానే, ప్రజా పతిః=బ్రహ్మదేవుడు, వితత్రాస=భయపడెను. అథ=అటుపిమ్మట, ఆశ్వస్తః=ఊరడి ల్లినవాడై, స్వయంభూః=బ్రహ్మదేవుడు, కుమ్భకర్ణమ్= కుంభకర్ణుణ్ణిగూర్చి, ఇదం=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. కుంభకర్ణుణ్ణి చూడగానే బ్రహ్మదేవుడు కూడ భయపడెను. కొంత సేపటికి తెప్పరిల్లి అతడు కుంభకర్ణునితో ఇట్లనెను. 23

మూ. ధ్రువం లోకవినాశాయ పౌలస్త్యేనాసి నిర్మితః,
తస్మాత్త్వమద్యప్రభృతి మృతకల్పః శయిష్యసే. 24

ప్ర. అ. లోకవినాశాయ=లోకనాశముకొరకే, పౌలస్త్యేన=విశ్రవసునిచేత, నిర్మితః అసి=నిర్మింపబడితివి. ధ్రువమ్=నిశ్చయము. తస్మాత్=ఆ కారణ మువలన, త్వమ్=నీవు, అద్య ప్రభృతి=నేడుమొదలు, మృతకల్పః=చచ్చినవానితో

తా. విశ్రవసుడు నిన్ను నిశ్చయముగా లోకనాశముకొరకే సృష్టించినాడు. అందుచే నీవు నేటినుండి చచ్చినవాడవు వలె పడి ఉందువు. 24

మూ. బ్రహ్మశాపాభిభూతోఽథ నిపపాతాగ్రతః ప్రభోః,
తతః పరమసంభ్రాన్తో రావణో వాక్యమబ్రవీత్. 25

ప్ర. అ. అథ=అటుపిమ్మట, బ్రహ్మశాపాభిభూతః=బ్రహ్మశాపము చేత తిరస్కరింపబడినవాడై, ప్రభోః=బ్రహ్మదేవునియొక్క, అగ్రతః=ఎదుట, నిపపాత=పడెను. తతః=అటుపిమ్మట, పరమసంభ్రాన్తః=మిక్కిలి క్షోభ చెందిన, రావణః=రావణుడు, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. అప్పుడు అతడు బ్రహ్మదేవుని శాపము తగిలి ఆయన సమక్షమునందే క్రింద పడిపోయెను. అది చూచి చాల క్షోభ చెందిన మనసుతో రావణుడు ఇట్లు పలికెను. 25

మూ. ప్రవృద్ధః కాఞ్చనో వృక్షః ఫలకాలే నికృన్త్యతే,
న నప్తారం స్వకం న్యాయ్యం శప్తుమేవం ప్రజాపతే. 26

ప్ర. అ. ప్రజాపతే=ఓ ! బ్రహ్మదేవుడా ! ప్రవృద్ధః=పెరిగిన, కాఞ్చనః వృక్షః=బంగారు చెట్టు, ఫలకాలే=ఫలము నిచ్చు సమయమునందు, నికృన్త్యతే=నరికివేయబడుచున్నది. స్వకమ్=తనసంబంధమైన, నప్తారమ్=మునిమనుమణ్ణి, ఏవమ్=ఇట్లు, శప్తుమ్=శపించుటకు, న న్యాయమ్= న్యాయసమ్మతము కాదు.

తా. ఓ ! బ్రహ్మదేవుడా ! పెరిగిన బంగారు వృక్షమును ఫలములిచ్చే కాలము నందు నరికివేయుచున్నావు. నీ మునిమనుమడైన వీనిని ఇట్లు శపించుట న్యాయము కాదు. 26

మూ. న మిథ్యావచనశ్చ త్వం స్వప్స్యత్యేవ న సంశయః,
కాలస్తు క్రియతామస్య శయనే జాగరే తథా. 27

ప్ర. అ. త్వమ్=నీవు, మిథ్యావచనః=అసత్యమైన వచనము కలవాడవు, న చ=కావు కూడ. సంశయః న=సంశయము లేదు. స్వప్స్యత్యేవ=తప్పక నిద్రపోవును. అస్య=వీనియొక్క, శయనే=నిద్రించుటయందు, తథా= మరియు, జాగరే=మేల్కొనుటయందు, కాలః=కాలము, క్రియతామ్= చేయబడుగాక.

తా. మీ మాట వ్యర్థ మగుటకు కూడ వీలులేదు. ఇతడు తప్పక నిద్రించవలసినదే. సందేహము లేదు. కాని ఇతడు నిద్రించుటకూ, మేల్కొనుటకూ కాలమును నిర్ణయించి వేయుము. 27

మూ. రావణస్య వచః శ్రుత్వా స్వయంభూరిదమబ్రవీత్,
శయితా హ్యేష షణ్మాసానేకాహం జాగరిష్యతి. 28

ప్ర. అ. రావణస్య=రావణునియొక్క, వచః=వచనమును, శ్రుత్వా=విని, స్వయంభూః=బ్రహ్మదేవుడు, ఇదమ్=ఈ వాక్యము, అబ్రవీత్= పలికెను. ఏషః=ఇతడు, షట్=ఆరు, మాసాన్=మాసములను, శయితా హి=శయనించగలడు. ఏకాహమ్=ఒక రోజున, జాగరిష్యతి= మేల్కొనగలడు.

తా. రావణుని మాటలు విని బ్రహ్మదేవు డిట్లు పలికెను. ఇతడు ఆరు మాసములు నిద్రించగలడు. ఒక రోజున మేల్కొనగలడు. 28

మూ. ఏకేనాహ్నా త్వసౌ వీరశ్చరన్ భూమిం బుభుక్షితః,
వ్యాత్తాస్యో భక్షయేల్లోకాన్ సంవృద్ధ ఇవ పావకః. 29

ప్ర. అ. అసౌ వీరః=ఈ వీరుడు, ఏకేన=ఒక, అహ్నా=దివసముచేత, బుభుక్షితః=ఆకలిగొన్నవాడై, భూమిమ్=భూమిని, చరన్=సంచరించుచు, వ్యాత్తాస్యః=తెరవబడిన నోరు గలవాడై, సంవృద్ధః=వృద్ధిపొందిన, పావకః ఇవ=అగ్నివలె, లోకాన్=లోకములను, భక్షయేత్=భక్షించును.

తా. ఆ ఒక్క రోజున ఈ వీరుడు ఆకలిగొని నోరు తెరచుకొని భూమి మీద తిరుగుచు విజృంభించిన అగ్నివలె లోకములను భక్షించగలడు.29

మూ. సోఽసౌ వ్యసనమాపన్నః కుమ్భకర్ణమబోధయత్,
త్వత్పరాక్రమభీతశ్చ రాజా సంప్రతి రావణః. 30

ప్ర. అ. వ్యసనమ్=ఆపదను, ఆపన్నః=పొందిన, రాజా=రాజైన, సః=అట్టి, అసౌ=ఈ, రావణః=రావణుడు, త్వత్పరాక్రమభీతః చ= నీ పరాక్రమము వలన భయపడినవాడై, సంప్రతి=ఇప్పుడు, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, అబోధయత్=మేల్కొలిపించెను.

తా. ఇప్పుడు కష్టములలో చిక్కుకొని నీ పరాక్రమమునకు భయపడిన రాక్షసరాజైన రావణుడు కుంభకర్ణుణ్ణి నిద్రనుండి లేపించినాడు. 30

మూ. స ఏష నిర్గతో వీరః శిబిరాద్భీమవిక్రమః,
వానరాన్ భృశసంక్రుద్ధో భక్షయన్ పరిధావతి. 31

ప్ర. అ. భీమవిక్రమః=భయంకరమైన పరాక్రమము గల, సః=అట్టి, ఏషః=ఈ, వీరః=వీరుడు, శిబిరాత్=సేనాశిబిరమునుండి, నిర్గతః=బయలుదేరినాడు. భృశసంక్రుద్ధః=మిక్కిలి కోపించిన ఇతడు, వానరాన్=వానరులను,

తా. భయంకరమైన పరాక్రమముగల అట్టి ఈ వీరుడైన కుంభకర్ణుడు శిబిరమునుండి బయలుదేరినాడు. మిక్కిలి కోపించి ఇతడు వానరులను భక్షించుచు పరుగెత్తి వచ్చుచున్నాడు (రానున్నాడు). 31

మూ. కుమ్భకర్ణం ప్రతీక్ష్యైవ హరయోఽద్య ప్రదుద్రువుః,
కథమేనం రణే క్రుద్ధం వారయిష్యన్తి వానరాః. 32

ప్ర. అ. అద్య=ఇప్పుడు, హరయః=వానరులు, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, ప్రతీక్ష్యైవ=చూచియే, ప్రదుద్రువుః=పారిపోయినారు. రణే=యుద్ధమునందు, క్రుద్ధమ్=కోపించిన, ఏనమ్=వీనిని, వానరాః=వానరులు, కథమ్=ఎట్లు, వారయిష్యన్తి=నివారించగలరు ?

తా. ఈ వానరులు కుంభకర్ణుణ్ణి చూడగానే పారిపోవుచున్నారు. యుద్ధములో క్రోధావిష్టుడైన ఇతనిని ఎట్లు నివారించగలరు ? 32

మూ. ఉచ్యన్తాం వానరాః సర్వే యన్త్రమేతత్సముచ్ఛ్రితమ్,
ఇతి విజ్ఞాయ హరయో భవిష్యన్తీహ నిర్భయాః. 33

ప్ర. అ. ఏతత్=ఇది, సముచ్ఛ్రితమ్=పైకి లేపబడిన, యన్త్రమ్=యంత్రము అని, సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, ఉచ్యన్తామ్=చెప్పబడుదురు గాక. హరయః=వానరులు, ఇతి=ఇట్లు, విజ్ఞాయ=తెలిసికొని, నిర్భయాః=భయము లేనివారుగా, ఇహ=ఇప్పుడు, భవిష్యన్తి=కాగలరు.

తా. ఇది పైకి లేవదీయబడిన ఒక యంత్రము అని వానరులకు చెప్పుట మంచిది. అప్పుడు వానరుల భయము తొలగిపోవును. 33

మూ. విభీషణవచః శ్రుత్వా హేతుమత్సుముఖోద్గతమ్,
ఉవాచ రాఘవో వాక్యం నీలం సేనాపతిం తదా. 34

ప్ర. అ. సుముఖోద్గతమ్=వానరుల సుముఖత్వముకొరకై బయలుదేరిన (చెప్పబడిన), హేతుమత్=యుక్తియుక్తమైన, విభీషణవచః=విభీషణుని వచనమును, శ్రుత్వా=విని, రాఘవః=రాముడు, తదా=అప్పుడు, సేనాపతిమ్=సేనాపతియైన, నీలమ్=నీలుణ్ణి గూర్చి, వాక్యమ్=వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. వానరులు యుద్ధమునకు సుముఖు లగుటకై విభీషణుడు యుక్తియుక్తముగా పలికిన మాటలు విని, అప్పుడు, రాముడు సేనాపతియైన నీలునితో ఇట్లనెను. 34

మూ. గచ్ఛ సైన్యాని సర్వాణి వ్యూహ్య తిష్ఠస్వ పావకే,
ద్వారాణ్యాదాయ లఙ్కాయా చర్యాశ్చాప్యథ సంక్రమాన్ 35

ప్ర. అ. పావకే=ఓ ! అగ్నికుమారా ! గచ్ఛ=వెళ్లుము; సర్వాణి=సమస్తమైన, సైన్యాని=సైన్యములను, వ్యూహ్య=మోహరించి, లఙ్కాయాః=లంకయొక్క, ద్వారాణి=ద్వారములను, చర్యాశ్చాపి=వీథులను, అథ=మరియు, సంక్రమాన్=వంతెనలను, ఆదాయ=గ్రహించి, తిష్ఠ=ఉండుము.

తా. ఓ ! నీలుడా ! వెళ్లుము; సైన్యము లన్నింటినీ మోహరించి లంకాద్వారములను వీథులను, (రోడ్లను), వంతెనలను ఆక్రమించి ఉండుము.

మూ. శైలశృఙ్గాణి వృక్షాంశ్చ శిలాశ్చాప్యుపసంహర,
తిష్ఠన్తు సాయుధాః సర్వే వానరాః శైలపాణయః. 36

ప్ర. అ. శైలశృఙ్గాణి=పర్వతశిఖరములను, వృక్షాంశ్చ=వృక్షములను, శిలాశ్చాపి=శిలలను, ఉపసంహర=ప్రోగుచేయుము. సర్వే=సమస్తమైన, వానరాః=వానరులు, సాయుధాః=ఆయుధములతో కూడినవారై, శైలపాణయః= పర్వతములు హస్తములందు గలవారై, తిష్ఠన్తు=ఉందురుగాక.

తా. పర్వతశిఖరములను, వృక్షములను శిలలను ఒకచోట చేర్చుము. వానరులందరూ ఆయుధములు ధరించి, పర్వతములను చేతులలో గ్రహించి నిలచెదరుగాక. 36

మూ. రాఘవేణ సమాదిష్టో నీలో హరిచమూపతిః,
శశాస వానరానీకం యథావత్కపికుఞ్జరః. 37

ప్ర. అ. రాఘవేణ=రామునిచేత, సమాదిష్టః=ఆజ్ఞాపించబడిన, హరిచమూపతిః=వానరసేనానాయకుడైన, కపికుఞ్జరః=వానరశ్రేష్ఠుడైన, నీలః=నీలుడు, వానరానీకమ్=వానరసేనను, యథావత్=తగురీతిగా, శశాస=శాసించెను.

తా. వానరశ్రేష్ఠుడు, వానరసేనానాయకుడూ అయిన నీలుడు రాముని ఆజ్ఞ ప్రకారము వానరసేన తగు రీతిగా ఆ యా స్థానములందుండునట్లు నియమించెను. 37

మూ. తతో గవాక్షః శరభో హనూమానఙ్గదస్తథా,
శైలశృఙ్గాణి శైలాభా గృహీత్వా ద్వారమభ్యయుః. 38

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శైలాభాః=పర్వతముల వంటి వారైన, గవాక్షః=గవాక్షుడు, శరభః=శరభుడు, హనూమాన్=హనుమంతుడు, తథా=మరియు, అఙ్గదః=అంగదుడు, శైలశృఙ్గాణి=పర్వతశిఖరములను, గృహీత్వా=గ్రహించి, ద్వారమ్=ద్వారమును, అభ్యయుః=చేరిరి.

హనుమంతుడు, అంగదుడు పర్వతశిఖరములు ధరించి ద్వారమువద్దకు వెళ్లిరి.

మూ. రామవాక్యముపశ్రుత్య హరయో జితకాశినః,
పాదపైరర్దయన్వీరా వానరాః పరవాహినీమ్. 39

ప్ర. అ. జితకాశినః=జయింపబడిన భయము గల, హరయః=వానరులు, రామవాక్యమ్=రాముని వాక్యమును, ఉపశ్రుత్య=విని (బయలుదేరిరి). వీరాః= వీరులైన, వానరాః=వానరులు, పాదపైః=వృక్షములచేత, పరవాహినీమ్= శత్రుసేనను, అర్దయన్=పీడించిరి.

తా. రాముని వాక్యమును విని భయము లేని ఆ వానరవీరులు వృక్షములచేత శత్రుసైన్యమును పీడించిరి. 39

మూ. తతో హరీణాం తదనీకముగ్రం
రరాజ శైలోద్యతవృక్షహస్తమ్,
గిరేః సమీపానుగతం యథైవ
మహన్మహామ్భోధరజాలముగ్రమ్. 40

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ఏకషష్టితమః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శైలోద్యతవృక్షహస్తమ్=శైలములూ, ఎత్తబడిన వృక్షములూ హస్తములందు గల, హరీణామ్=వానరులయొక్క, ఉగ్రమ్=భయంకరమైన, తత్=ఆ సైన్యము, గిరేః=పర్వతముయొక్క, సమీపానుగతమ్=సమీపమును అనుసరించి ఉన్న, ఉగ్రమ్=భయంకరమైన, మహత్=పెద్దదైన, మహామ్భోధరజాలం యథైవ=మహామేఘముల సముదాయము వలె, రరాజ=ప్రకాశించెను.

తా. చేతులలో వృక్షములు, పర్వతములు ఎత్తి నిలచిన ఆ భయంకరమైన వానరసైన్యము, పర్వతమునకు ప్రక్కగా చేరిన పెద్ద మేఘసముదాయము వలె ప్రకాశించెను. 40

*"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండములో అరువదిఒకటవ సర్గ సమాప్తము.*

అథ ద్విషష్టితమః సర్గః

[కుంభకర్ణుడు రావణుని భవనమునకు వెళ్లుట. రామునివలన ఏర్పడిన భయమును గూర్చి చెప్పి రావణుడు ఆతనిని శత్రుసేనావినాశము చేయుమని కోరుట.]

మూ. స తు రాక్షసశార్దూలో నిద్రామదసమాకులః,
రాజమార్గం శ్రియా జుష్టం యయౌ విపులవిక్రమః. 1

ప్ర. అ. విపులవిక్రమః=అధికమైన పరాక్రమము గల, సః=ఆ, రాక్షసశార్దూలః=రాక్షసశ్రేష్ఠుడు, నిద్రామదసమాకులః=నిద్రవలన కలిగిన మత్తుతో వ్యాకులుడై, శ్రియా=శోభతో, జుష్టమ్=కూడిన, రాజమార్గమ్=రాజమార్గమును, యయౌ=పొందెను.

తా. నిద్రమత్తులో ఉన్న అధికపరాక్రమశాలియైన రాక్షసశ్రేష్ఠుడైన ఆ కుంభకర్ణుడు శోభాయుక్తమైన రాజమార్గములో ప్రవేశించెను. 1

మూ. రాక్షసానాం సహస్రైశ్చ వృతః పరమదుర్జయః,
గృహేభ్యః పుష్పవర్షేణ కీర్యమాణస్తదా యయౌ. 2

ప్ర. అ. తదా=అప్పుడు, పరమదుర్జయః=మిక్కిలి జయింప శక్యము కాని ఆ కుంభకర్ణుడు, రాక్షసానామ్=రాక్షసులయొక్క, సహస్రైః=సహస్రములతో, వృతః=కూడినవాడై, గృహేభ్యః=గృహములనుండి, పుష్పవర్షేణ= పుష్పవర్షముచేత, కీర్యమాణః=చిమ్మబడుచున్నవాడై, యయౌ=వెళ్లెను.

తా. ఏ మాత్రమూ జయింప శక్యము కాని ఆ కుంభకర్ణుడు వేలకొలది రాక్షసులు వెంట రాగా, గృహములనుండి పుష్పవర్షము కురియుచుండగా వెళ్లెను. 2

మూ. స హేమజాలవితతం భానుభాస్వరదర్శనమ్,
దదర్శ విపులం రమ్యం రాక్షసేన్ద్రనివేశనమ్. 3

ప్ర. అ. సః=అతడు, హేమజాలవితతమ్=బంగారు కిటికీలతో వ్యాప్తమూ, భానుభాస్వరదర్శనమ్=సూర్యుడు వలె ప్రకాశించుచున్న దర్శనము కలదీ, విపులమ్=విశాలమూ, రమ్యమ్=సుందరమూ అయిన, రాక్షసేన్ద్రనివేశనమ్=రావణుని గృహమును, దదర్శ=చూచెను.

తా. ఆతడు విశాలమూ, రమ్యమూ అయిన రావణుని గృహమును చూచెను. బంగారు కిటికీలతో నిండిన ఆ గృహము సూర్యుడు వలె

ప్రకాశించుచుండెను. 3

మూ. స తత్తదా సూర్య ఇవాభ్రజాలం
ప్రవిశ్య రక్షోధిపతేర్నివేశనమ్,
దదర్శ దూరేఽగ్రజమాసనస్థం
స్వయంభువం శక్ర ఇవాసనస్థమ్. 4

ప్ర. అ. సః=అతడు, తదా=అప్పుడు, సూర్యః=సూర్యుడు, అభ్రజాలమ్ ఇవ=మేఘసముదాయమును వలె, రక్షోధిపతేః=రావణునియొక్క, నివేశనమ్=గృహమును, ప్రవిశ్య=ప్రవేశించి, దూరే=దూరమునందు, ఆసనస్థమ్=ఆసనమునందున్న, అగ్రజమ్=అన్నను, శక్రః=దేవేంద్రుడు, ఆసనస్థమ్=ఆసనమునందున్న, స్వయంభువమ్ ఇవ=బ్రహ్మదేవుని వలె, దదర్శ=చూచెను.

తా. అప్పుడు ఆతడు, సూర్యుడు మేఘసముదాయములో ప్రవేశించినట్లు రావణుని గృహములో ప్రవేశించి, ఆసనముపై కూర్చొని ఉన్న అన్నగారిని, దేవేంద్రుడు ఆసనముపై కూర్చున్న బ్రహ్మదేవుణ్ణి చూచినట్లు దూరమునుండి చూచెను. 4

మూ. భ్రాతుః స భవనం గచ్ఛన్ రక్షోగణసమన్వితః,
కుమ్భకర్ణః పదన్యాసైరకమ్పయత మేదినీమ్. 5

ప్ర. అ. రక్షోగణసమన్వితః=రాక్షసుల గణముతో కూడిన, సః కుమ్భకర్ణః=ఆకుంభకర్ణుడు, భ్రాతుః=సోదరునియొక్క, భవనమ్=గృహమునుగూర్చి, గచ్ఛన్=వెళ్లుచు, పదన్యాసైః=పాదన్యాసములచేత, మేదినీమ్=భూమిని, అకమ్పయత=కంపింపచేసెను.

తా. ఆ కుంభకర్ణుడు రాక్షసుల సముదాయముతో కలిసి సోదరుని గృహమునకు వెళ్లుచు పాదన్యాసములచేత భూమిని చలింపచేసెను. 5

మూ. సోఽభిగమ్య గృహం భ్రాతుః కక్ష్యామభివిగాహ్య చ,
దదర్శోద్విగ్నమాసీనం విమానే పుష్పకే గురుమ్. 6

ప్ర. అ. సః=అతడు, భ్రాతుః=సోదరునియొక్క, గృహమ్= గృహమును, అభిగమ్య=చేరి, కక్ష్యామ్=వాకిలిని, అభివిగాహ్య చ= ప్రవేశించి, పుష్పకే విమానే=పుష్పకవిమానమునందు, ఆసీనమ్=కూర్చొని ఉన్న, ఉద్విగ్నమ్=దిగులు చెందిన, గురుమ్=అన్నను, దదర్శ=చూచెను.

తా. అతడు సోదరుని ఇల్లు చేరి, వాకిలిలోనికి ప్రవేశించి,
పుష్పకవిమానములో కూర్చొని ఉన్న దిగులుచెందిన అన్నగారిని చూచెను. 6

మూ. అథ దృష్ట్వా దశగ్రీవః కుమ్భకర్ణముపస్థితమ్,
తూర్ణముత్థాయ సంహృష్టః సంనికర్షముపానయత్. 7

ప్ర. అ. అథ=అటుపిమ్మట, దశగ్రీవః=రావణుడు, ఉపస్థితమ్= వచ్చిన, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, దృష్ట్వా=చూచి, తూర్ణమ్=శీఘ్రముగా, ఉత్థాయ=లేచి, సంహృష్టః=సంతోషించినవాడై, సంనికర్షమ్= సమీపమును, ఉపానయత్=పొందించెను.

తా. పిమ్మట రావణుడు వచ్చిన కుంభకర్ణుణ్ణి చూచి, వెంటనే సంతోషముతో లేచి తన దగ్గరకు రప్పించుకొనెను. 7

మూ. అథాసీనస్య పర్యఙ్కే కుమ్భకర్ణో మహాబలః,
భ్రాతుర్వవన్దే చరణౌ కిం కృత్యమితి చాబ్రవీత్. 8

ప్ర. అ. అథ=పిమ్మట, మహాబలః=గొప్ప బలము గల, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, పర్యఙ్కే=పరుపు (సోఫా) మీద, ఆసీనస్య=కూర్చున్న, భ్రాతుః=సోదరునియొక్క, చరణౌ=పాదములను, వవన్దే=నమస్కరించెను. కిమ్=ఏమి, కృత్యమ్=పని, ఇతి చ=అని కూడ, అబ్రవీత్=పలికెను.

తా. పిదప మహాబలశాలియైన కుంభకర్ణుడు సోఫామీద కూర్చున్న అన్నగారికి పాదాభివందనము చేసి, "ఏమి చేయవలెను ?" అని ప్రశ్నించెను.8

మూ. ఉత్పత్య చైనం ముదితో రావణః పరిషస్వజే,
స భ్రాత్రా సంపరిష్వక్తో యథావచ్చాభినన్దితః, 9
కుమ్భకర్ణః శుభం దివ్యం ప్రతిపేదే వరాసనమ్.

ప్ర. అ. రావణః=రావణుడు, ఉత్పత్య=ఎగిరి లేచి, ఏనమ్=ఈతనిని, పరిషస్వజే=కౌగలించుకొనెను. భ్రాత్రా=సోదరునిచేత, పరిష్వక్తః= కౌగలించుకొనబడిన, యథావత్=తగు విధముగా, అభినన్దితః= అభినందింపబడిన, సః కుమ్భకర్ణః=ఆ కుంభకర్ణుడు, శుభమ్=మంగళకరమైన, దివ్యమ్=ఉత్తమమైన, వరాసనమ్=శ్రేష్ఠమైన ఆసనమును, ప్రతిపేదే= పొందెను.

తా. రావణుడు శీఘ్రముగా లేచి ఆతనిని కౌగలించుకొనెను. సోదరునిచేత కౌగలించుకొనబడి తగు విధముగా అభినందింపబడిన ఆ కుంభకర్ణుడు మంగళప్రదము, ఉత్తమము, శ్రేష్ఠము అయిన ఆసనమును స్వీకరించెను. 9

మూ. స తదాసనమాశ్రిత్య కుమ్భకర్ణో మహాబలః, 10
సంరక్తనయనః క్రోధాద్రావణం వాక్యమబ్రవీత్

తత్=ఆ, ఆసనమ్=ఆసనమును, ఆశ్రిత్య=ఆశ్రయించి, క్రోధాత్= కోపమువలన, సంరక్తనయనః=ఎఱ్ఱబడిన నేత్రములు కలవాడై, రావణమ్=రావణుని గూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. గొప్ప బలము గల ఆ కుంభకర్ణుడు ఆసనముపై కూర్చుండి, కోపముచేత కళ్లు ఎఱ్ఱబడగా రావణునితో ఇట్లు పలికెను. 10

మూ. కిమర్థమహమాదృత్య త్వయా రాజన్ ప్రబోధితః, 11
శంస కస్మాద్భయం తేఽత్ర కో వా ప్రేతో భవిష్యతి.

ప్ర. అ. రాజన్=రాజా! అహమ్=నేను, ఆదృత్య=ఆదరించి, త్వయా=నీచే, కిమర్థమ్=ఎందునిమిత్తము, ప్రబోధితః=మేల్కొలుపబడితిని? అత్ర=ఇక్కడ, తే=నీకు, కస్మాత్=ఎవనినుండి, భయమ్=భయము? శంస=చెప్పుము; కో వా=ఎవడు, ప్రేతః=మరణించినవాడు, భవిష్యతి=కాగలడు?

తా. రాజా ! నీవు నన్ను ప్రయత్నపూర్వకముగా ఎందుకు మేల్కొలిపితివి? నీకు ఎవనివలన భయము వచ్చినదో, ఎవనిని చంపవలెనో చెప్పుము. 11

మూ. భ్రాతరం రావణః క్రుద్ధం కుమ్భకర్ణమవస్థితమ్, 12
రోషేణ పరివృత్తాభ్యాం నేత్రాభ్యాం వాక్యమబ్రవీత్.

ప్ర. అ. రావణః=రావణుడు, క్రుద్ధమ్=కోపించిన, అవస్థితమ్= అక్కడ నున్న, భ్రాతరమ్=సోదరుడైన, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుని గూర్చి, రోషేణ=కోపము చేత, పరివృత్తాభ్యామ్=తిరిగిన, నేత్రాభ్యామ్=నేత్రములతో, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. అక్కడనున్న క్రోధావిష్టుడైన సోదరుడైన కుంభకర్ణునితో రావణుడు కోపముచేత తిరుగుచున్న నేత్రములతో ఇట్లు పలికెను. 12

మూ. అయం తే సుమహాన్ కాలః శయానస్య మహాబల, 13
సుషుప్తస్త్వం న జానీషే మమ రామకృతం భయమ్.

ప్ర. అ. మహాబల=గొప్ప బలము గలవాడా ! శయానస్య=శయనించిన, తే=నీకు, అయమ్=ఇది, సుమహాన్=చాల అధికమైన, కాలః= కాలము. సుషుప్తః=నిద్రించిన, త్వమ్=నీవు, మమ=నాకు, రామకృతమ్=రామునిచేత చేయబడిన, భయమ్=భయమును గూర్చి, న జానీషే=ఎరుగవు.

తా. ఓ ! మహాబలవంతుడా ! నీవు చాల కాలము క్రితమే నిద్రించితివి. నిద్రించిన నీకు రామునివలన నాకు కలిగిన భయమును గూర్చి తెలియదు.13

మూ. ఏష దాశరథీ రామః సుగ్రీవసహితో బలీ, 14
సముద్రం లఙ్ఘయిత్వా తు కులం నః పరికృన్తతి.

ప్ర. అ. దాశరథిః=దశరథకుమారుడు, బలీ=బలవంతుడూ అయిన, ఏషః రామః=ఈ రాముడు, సుగ్రీవసహితః=సుగ్రీవసమేతుడై, సముద్రమ్=సముద్రమును, లఙ్ఘయిత్వా=దాటి, నః=మనయొక్క, కులమ్= కులమును, పరికృన్తతి=ఛేదించుచున్నాడు.

తా. దశరథకుమారుడైన బలశాలియైన ఈ రాముడు సుగ్రీవసహితుడై సముద్రమును దాటి వచ్చి మన కులమును ఛేదించుచున్నాడు. 14

మూ. హన్త పశ్యస్వ లఙ్కాయా వనాన్యుపవనాని చ, 15
సేతునా సుఖమాగత్య వానరైకార్ణవం కృతమ్.

ప్ర. అ. హన్త=అయ్యో ! పశ్యస్వ=చూడుము. లఙ్కాయాః=లంకయొక్క, వనాని=వనములు, ఉపవనాని చ=ఉద్యానములు, సేతునా=సేతువుచేత, సుఖమ్=సుఖముగా, ఆగత్య=వచ్చి, వానరైకార్ణవమ్= వానరు లనే ఏకసముద్రముగా, కృతమ్=చేయబడినది.

తా. వానరులు సేతువుచేత సుఖముగా వచ్చి లంకలోని వనములను, ఉద్యానములను వానరసముద్రమయముగా చేసినారు ; అయ్యో ! చూడుము !

మూ. యే రాక్షసా ముఖ్యతమా హతాస్తే వానరైర్యుధి, 16
వానరాణాం క్షయం యుద్ధే న పశ్యామి కథంచన,
న చాపి వానరా యుద్ధే జితపూర్వాః కదాచన. 17

ప్ర. అ. ముఖ్యతమాః=చాలా ముఖ్యులైన, యే రాక్షసాః=ఏ రాక్షసులు గలరో, తే=వారు, యుధి=యుద్ధమునందు, వానరైః=వానరులచేత, హతాః=చంపబడినారు. యుద్ధే=యుద్ధమునందు, వానరాణామ్=వానరులయొక్క, క్షయమ్=క్షయమును, కథంచన=ఏ విధముగానూ కూడ, న పశ్యామి=చూడను. వానరాః=వానరులు, యుద్ధే=యుద్ధమునందు, కదాచన=ఎన్నడూ, జితపూర్వాః=పూర్వము జయించబడినవారు, న చాపి= కాదు.

తా. వానరులు యుద్ధములో ప్రధానులైన రాక్షసులను చంపివేసినారు. యుద్ధములో వానరు లెవ్వరూ ఏ విధముగానూ కూడా నశించుచున్నట్లు కనబడుటలేదు. వానరులు పూర్వము ఎన్నడూ యుద్ధములో ఓడిపోయినట్లు లేదు. 16, 17

మూ. తదేతద్భయముత్పన్నం త్రాయస్వేహ మహాబల,

ప్ర. అ. మహాబల=గొప్ప బలము గలవాడా ! తత్=అట్టి, ఏతత్=ఈ, భయమ్=భయము, ఉత్పన్నమ్=పుట్టినది. ఇహ=ఇప్పుడు, త్రాయస్వ=రక్షించుము. త్వమ్=నీవు, అద్య=ఇప్పుడు, ఇమాన్= వీరిని, నాశయ=నశింపచేయుము. తదర్థమ్=దాని నిమిత్తమే, భవాన్=నీవు, బోధితః=లేపబడితివి.

తా. గొప్ప బలము కలవాడా ! ఇట్టి భయము ప్రాప్తించినది. నీవు ఈ విషయమున రక్షించుము. ఇపుడు వీళ్లనందరినీ నశింపచేయుము. అందుకొరకే నిన్ను మేల్కొలిపితిని. 18

మూ. సర్వక్షపితకోశం చ స త్వమభ్యుపపద్య మామ్,
త్రాయస్వేమాం పురీం లఙ్కాం బాలవృద్ధావశేషితామ్. 19

ప్ర. అ. సః త్వమ్=అట్టి నీవు, సర్వక్షపితకోశమ్=శూన్యముగా చేయబడిన సమస్తమైన ధనాగారము గల, మామ్=నన్ను, అభ్యుపపద్య=ఆదుకొని, బాలవృద్ధావశేషితామ్=బాలలూ వృద్ధులూ మాత్రమే మిగల్చబడిన, ఇమామ్=ఈ, లఙ్కాం పురీమ్=లంకాపురమును, త్రాయస్వ=రక్షించుము.

తా. అట్టి నీవు ధనాగార మంతా పూర్తిగా శూన్యమైపోయిన నన్ను ఆదుకొనుము. బాలులూ, వృద్ధులూ మాత్రమే మిగిలిన ఈ లంకాపురమును రక్షించుము. 19

మూ. భ్రాతురర్థే మహాబాహో కురు కర్మ సుదుష్కరమ్,
మయ్యైవం నోక్తపూర్వో హి కశ్చిద్భ్రాతః పరంతప. 20

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! భ్రాతుః అర్థే=సోదరుని నిమిత్తమై, సుదుష్కరమ్=చేయుటకు శక్యము కాని, కర్మ=పనిని, కురు= చేయుము. పరంతప=శత్రుసంహారకుడవైన, భ్రాతః=సోదరుడా ! మయా= నాచేత, కశ్చిత్=ఎవ్వడూ, ఏవమ్=ఇట్లు, న ఉక్తపూర్వః హి=పూర్వము చెప్పబడలేదు కదా ?

తా. గొప్ప బాహువులు గలవాడా ! చేయ శక్యము కాని ఈ గొప్ప పనిని నీవు నీ సోదరునికొరకై చేయవలెను. శత్రుసంహారకుడవైన ఓ ! సోదరా ! పూర్వము నే నెవ్వరినీ, ఎన్నడూ ఈ విధముగా కోరియుండలేదు. 20

మూ. త్వయ్యస్తి మమ చ స్నేహః పరా సంభావనా చ మే,
దైవాసురేషు యుద్ధేషు బహుశో రాక్షసర్షభ, 21
త్వయా దేవాః ప్రతివ్యూహ్య నిర్జితాశ్చాసురా యుధి.

అస్తి=ఉన్నది. మే=నాకు, పరా=అధికమైన, సంభావనా చ= గౌరవము కూడ ఉన్నది. రాక్షసర్షభ=రాక్షసశ్రేష్ఠుడా ! దైవాసురేషు=దేవాసురులకు సంబంధించిన, యుద్ధేషు=యుద్ధములయందు, ప్రతివ్యూహ్యా=ఎదిరించి, త్వయా=నీచేత, దేవాః=దేవతలు, అసురాః=అసురులు, యుధి=యుద్ధమునందు, బహుశః=అనేకపర్యాయములు, నిర్జితాః=జయింపబడిరి.

తా. నాకు నీవిషయమున చాలా స్నేహము, గౌరవభావము కూడ ఉన్నవి. ఓ ! రాక్షసశ్రేష్ఠుడా ! నీవు అనేక పర్యాయములు దేవాసురయుద్ధములయందు వాళ్లను ఎదిరించి దేవతలను, అసురులను జయించితివి. 21

మూ. తదేతత్సర్వమాతిష్ఠ వీర్యం భీమపరాక్రమ, 22
న హి తే సర్వభూతేషు దృశ్యతే సదృశో బలీ.

ప్ర. అ. భీమపరాక్రమ=భయంకరమైన పరాక్రమము గలవాడా ! తత్=ఆ కారణమువలన, ఏతత్=ఈ, సర్వమ్=సమస్తమైన, వీర్యమ్=పరాక్రమమును, ఆతిష్ఠ=అవలంబించుము. సర్వభూతేషు=అన్ని ప్రాణులయందు, తే=నీకు, సదృశః=సమానుడైన, బలీ=బలవంతుడు, న దృశ్యతే హి= చూడబడుటలేదు కదా ?

తా. భయంకరమైన పరాక్రమముగలవాడా! అందువలన, నీ పరాక్రమమును అంతనూ చూపుము. నీవంటి బలముగలవాడు ఏ ప్రాణులలోను లేదుకదా? 22

మూ. కురుష్వ మే ప్రియహితమేతదుత్తమం
యథాప్రియం ప్రియరణ బాన్ధవప్రియ,
స్వతేజసా విధమ సపత్నవాహినీం
శరద్ఘనం పవన ఇవోద్యతో మహాన్. 23

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే ద్విషష్టితమః సర్గః.

ప్ర. అ. ప్రియరణ=ప్రియమైన యుద్ధము గలవాడా ! బాన్ధవప్రియ= బంధువులు ప్రియులుగా కలవాడా ! మే=నాకు, ప్రియహితమ్=ప్రియమూ హితమూ అయిన, ఏతత్=ఈ కార్యమును, యథాప్రియమ్=ప్రియముగా ఉండు విధమున, కురుష్వ=చేయుము. స్వతేజసా=నీ తేజస్సుచేత, సపత్నవాహినీమ్= శత్రుసైన్యమును, ఉద్యతః=విజృంభించిన, మహాన్=గొప్ప, పవనః= వాయువు, శరద్ఘనమ్ ఇవ=శరత్కాలమేఘమును వలె, విధమ=ఎగురగొట్టుము.

తా. యుద్ధమునందు ఆసక్తి కలవాడవు, బంధువులయందు ప్రేమ

కార్యమును, నీకు ఎట్లు ప్రియ మగునో ఆ విధముగా చేయుము. విజృంభించిన గొప్ప వాయువు శరత్కాలమేఘమును ఎగురగొట్టినట్లు, నీ తేజస్సుచేత శత్రుసేనను ఎగురగొట్టివేయుము. 23

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో అరువదిరెండవ సర్గ సమాప్తము.

అథ త్రిషష్టితమః సర్గః

[కుంభకర్ణుడు రావణుడు చేసిన చెడ్డపనులకు ఆతనిని మొదట నిందించుట, చివరకు తన యుద్ధోత్సాహమును ప్రకటించుట.]

మూ. తస్య రాక్షసరాజస్య నిశమ్య పరిదేవితమ్,
కుమ్భకర్ణో బభాషేదం వచనం ప్రజహాస చ. 1

ప్ర. అ. తస్య=ఆ, రాక్షసరాజస్య=రావణునియొక్క, పరిదేవితమ్=ఏడ్పును, నిశమ్య=విని, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, ఇదం వచనమ్=ఈ వాక్యమును, బభాషే=పలికెను. ప్రజహాస చ=బిగ్గరగా నవ్వెను కూడ.

తా. ఆ రావణుడు దుఃఖముతో పలికిన దీనవాక్కులను విని కుంభకర్ణుడు బిగ్గరగా నవ్వి ఇట్లు పలికెను. 1

మూ. దృష్టో దోషో హి యోఽస్మాభిః పురా మన్త్రవినిర్ణయే,
హితేష్వనభియుక్తేన సోఽయమాసాదితస్త్వయా. 2

ప్ర. అ. పురా=పూర్వము, మన్త్రవినిర్ణయే=మంత్రనిర్ణయసమయము నందు, అస్మాభిః=మనచేత, యః=ఏ, దోషః=దోషము, దృష్టః= చూడబడినదో, సః అయమ్=అట్టి ఈ దోషము, హితేషు=హితులయందు, అనభియుక్తేన=శ్రద్ధ లేని, త్వయా=నీచేత, ఆసాదితః=పొందబడినది.

తా. పూర్వము మంత్రణముచేసి నప్పుడు మనము ఏ దోషమును (ఆపదను) ఊహించితిమో అదే ఈనాడు, హితుల మాటలను లక్ష్యముచేయని నీకు సంప్రాప్తించినది. 2

మూ. శీఘ్రం ఖల్వభ్యుపేతం త్వాం ఫలం పాపస్య కర్మణః,
నిరయేష్వేవ పతనం యథా దుష్కృతకర్మణః. 3

ప్ర. అ. దుష్కృతకర్మణః=పాపాత్మునకు, నిరయేషు=నరకములయందు, పతనమేవ=పడుటయే, యథా=ఎట్లో, అట్లే, పాపస్య=పాపమైన, కర్మణః=కర్మ యొక్క, ఫలమ్=ఫలము, త్వామ్=నిన్ను, శీఘ్రమ్=శీఘ్రముగా, ఉపేతం ఖలు=చేరినది కదా.

తా. పాపాత్మునకు నరకములో పడుట ఎట్లు సంప్రాప్తించునో అట్లే నీకు పాపకర్మఫలము సంప్రాప్తించినది. 3

మూ. ప్రథమం వై మహారాజ కృత్యమేతదచిన్తితమ్,
కేవలం వీర్యదర్పేణ నానుబన్ధో విచిన్తితః. 4

ప్ర. అ. మహారాజ=మహారాజా ! ఏతత్=ఈ, కృత్యమ్=కృత్యము, ప్రథమమ్=ముందుగా, అచిన్తితమ్=ఆలోచింపబడలేదు. కేవలమ్=కేవలము, వీర్య దర్పేణ=వీర్యగర్వముచేత, అనుబన్ధః=ఆ కార్యమును అనుసరించి వచ్చు ఫలము, న విచిన్తితః=ఆలోచింపబడలేదు.

తా. మహారాజా ! ఈ కార్యమును గూర్చి ముందుగా ఆలోచన చేయలేదు. పరాక్రమగర్వముచేత కలుగబోవు ఫలితమును గూర్చి ఆలోచించలేదు.

మూ. యః పశ్చాత్పూర్వకార్యాణి కుర్యాదైశ్వర్యమాస్థితః,
పూర్వం చోత్తరకార్యాణి న స వేద నయానయౌ. 5

ప్ర. అ. యః=ఎవడు, ఐశ్వర్యమ్=ఐశ్వర్యమును, ఆస్థితః= అవలంబించినవాడై, పూర్వకార్యాణి=ముందు చేయవలసిన పనులను, పశ్చాత్=తరువాత, కుర్యాత్=చేయునో, ఉత్తరకార్యాణి=తరువాత చేయవలసిన పనులను, పూర్వం చ=పూర్వము చేయునో, సః=అతడు, నయానయౌ=నీతిని, దుర్నీతిని, న వేద=ఎరుగడు.

తా. బల మున్నది కదా అని ముందు చేయవలసిన పనులు తరవాత, తరవాత చేయవలసిన పనులు ముందూ చేయువాడు ఏది నీతియో ఏది కాదో తెలిసికొనజాలదు. 5

మూ. దేశకాలవిహీనాని కర్మాణి విపరీతవత్,
క్రియమాణాని దుష్యన్తి హవీంష్యప్రయతేష్వివ. 6

ప్ర. అ. దేశకాలవిహీనాని=దేశకాలములు లేని, విపరీతవత్=విపరీతముగా, క్రియమాణాని=చేయబడుచున్న, కర్మాణి=కర్మలు, అప్రయతేషు= అపవిత్రులయందు, హవీంషీవ=హవిస్సులు వలె, దుష్యన్తి=చెడిపోవును.

తా. దేశకాలములు అనుకూలముగా ఉన్నవా లేదా అని చూచుకొనకుండా, విపరీతముగా చేయు పనులు అపవిత్రుల చేతిలోని హవిస్సులు వలె చెడిపోవును.

మూ. త్రయాణాం పఞ్చధా యోగం కర్మణాం యః ప్రపద్యతే,
సచివైః సమయం కృత్వా స సమ్యగభివర్తతే. 7

ప్ర. అ. యః=ఎవడు, సచివైః=మంత్రులతో, సమయమ్= నిశ్చయరూపమైన సిద్ధాంతమును (విచారమును), కృత్వా=చేసి, త్రయాణామ్=క్షయము, వృద్ధి, స్థానము (ఉన్నదానిని ఉన్నట్లుగా కాపాడుకొనుట) అని మూడు విధములైన

ఫలితములు గల, లేదా ఉత్తమము, మధ్యమము, అధమము అని మూడు విధములైన, కర్మణామ్=కర్మలయొక్క, పఞ్చధా=అయిదువిధములతో, యోగమ్=ప్రయోగమును, ప్రపద్యతే=పొందునో (చేయునో), సః=అతడు, సమ్యక్= బాగుగా, పథి=మార్గమునందు, వర్తతే=ఉంటున్నాడు.

తా. ఎవడు మంత్రులతో బాగా ఆలోచించి, మూడు విధములైన కర్మలను ఐదువిధాలైన సాధనాలతో సాధించుకొనునో ఆతడే మంచి నీతిమార్గమునందున్నవాడు.

వి. తనకు అభివృద్ధి, శత్రువునకు క్షయము కలుగు సమయమునందు చేయబడు దండోపయుక్తమైన యానము (శత్రువుమీదికి దాడి చేయుట) ఉత్తమకర్మ. తన బలము శత్రుబలము సమముగా ఉన్నప్పుడు చేయబడు సంధి మధ్యమకర్మ. పరునకు అభివృద్ధి తనకు క్షయము కలుగునపుడు దానపూర్వకముగా సామము నాశ్రయించుట అధమకర్మ. కర్మలను ఆరంభించు ఉపాయము, పురుషద్రవ్యసంపద, దేశకాలములను సరిగా గుర్తించుట, ఆపదలకు ప్రతిక్రియ చేసికొనుట, కార్యసిద్ధి అనునవి అయిదు. 7

మూ. యథాగమం చ యో రాజా సమయం చ చికీర్షతి,
బుధ్యతే సచివైర్బుద్ధ్యా సుహృదశ్చానుపశ్యతి. 8

ప్ర. అ. యః=ఏ, రాజా=రాజు, యథాగమం చ=శాస్త్రానుసారముగా, సమయం చ=నిర్ణయమును, చికీర్షతి=చేయదలచునో, బుద్ధ్యా= బుద్ధిచేతను, సచివైః=మంత్రులతోను, బుధ్యతే=తెలుసుకుంటాడో, సుహృదశ్చ=స్నేహితులను కూడ, అనుపశ్యతి=చూచునో (అతడు మంచిమార్గమునందున్నాడు).

తా. మంచి నీతిమార్గమునందున్న రాజు శాస్త్రానుసారము నిర్ణయము చేయును. తన బుద్ధితో ఆలోచించి, మంత్రులతోను, మిత్రులతోను కూడ ఆలోచన చేయును. 8

మూ. ధర్మమర్థం చ కామం చ సర్వాన్వా రక్షసాం పతే,
భజతే పురుషః కాలే త్రీణి ద్వన్ద్వాని వా పునః. 9

ప్ర. అ. రక్షసాం పతే=రాక్షసరాజా ! పురుషః=పురుషుడు, ధర్మమ్=ధర్మమును, అర్థం చ=అర్థమును, కామం చ=కామమును, సర్వాన్వా= అన్నింటిని గాని, త్రీణి=మూడు, ద్వన్ద్వాని వా=ద్వంద్వములను గాని, కాలే=తగిన కాలమునందు, భజతే=సేవించును.

తా. రాక్షసరాజా ! బుద్ధిమంతుడైన పురుషుడు ధర్మార్థకామములను వేరువేరుగా గాని, అన్నింటినీ గాని, ధర్మార్థములు, ధర్మకామములు, అర్థకామములు [illegible]

మూ. త్రిషు చైతేషు యచ్ఛ్రేష్ఠం శ్రుత్వా తన్నావబుధ్యతే,
రాజా వా రాజమాత్రో వా వ్యర్థం తస్య బహు శ్రుతమ్. 10

ప్ర. అ. రాజా వా=ఏ రాజు గాని, రాజమాత్రో వా=రాజువంటివాడు గాని, ఏతేషు=ఈ, త్రిషు=మూడింటియందు, యత్=ఏది, శ్రేష్ఠమ్= శ్రేష్ఠమైనదో, శ్రుత్వా=విని, తత్=దానిని, నావబుధ్యతే=తెలిసికొనడో, తస్య=వానియొక్క, బహు=అధికమైన, శ్రుతమ్=శాస్త్రజ్ఞానము, వ్యర్థమ్=వ్యర్థమైనది.

తా. ధర్మార్థకామములలో ఏది ఏ సమయమునందు శ్రేష్ఠమైనదో తెలిసికొనని రాజు గాని, రాజసదృశుడుగాని చేసిన శాస్త్రాభ్యాసము వ్యర్థము.10

మూ. ఉపప్రదానం సాన్త్వం చ భేదం కాలే చ విక్రమమ్,
యోగం చ రక్షసాం శ్రేష్ఠ తావుభౌ చ నయానయౌ. 11
కాలే ధర్మార్థకామాన్యః సంమన్త్ర్య సచివైః సహ,
నిషేవేతాత్మవాన్ లోకే న స వ్యసనమాప్నుయాత్. 12

ప్ర. అ. రక్షసామ్=రాక్షసులలో, శ్రేష్ఠ=శ్రేష్ఠుడా ! యః=ఎవడు, ఉపప్రదానమ్=దానమును, సాన్త్వం చ=సామమును, భేదం చ=భేదమును, కాలే=తగు కాలమునందు, విక్రమం చ=పరాక్రమమును, యోగం చ= ఐదు విధములైన కర్మారంభోపాయము మొదలైన ప్రయోగసాధనముల సంపాదనమును, ఉభౌ=రెండు, తౌ=ఆ, నయానయౌ=నీతిని అనయమును, కాలే=తగు సమయమునందు, ధర్మార్థకామాన్=ధర్మార్థకామములను, సచివైః సహ=మంత్రులతో కూడ, సంమన్త్ర్య=ఆలోచించి, నిషేవేత=సేవించునో, ఆత్మవాన్=బద్ధిమంతుడైన, సః=అతడు, వ్యసనమ్=వ్యసనమును, నాప్నుయాత్=పొందడు.

తా. మంత్రులతో కూడ ఆలోచించి దానమును, సామమును, భేదమును, తగు సమయమునందు పరాక్రమమును, కర్మారంభోపాయము మొదలైన పంచవిధసాధనముల యోగమును, కాలానుగుణముగా ధర్మార్థకామములను సేవించు బుద్ధిమంతుడు లోకములో ఆపదలు పొందడు. 11, 12

మూ. హితానుబన్ధమాలోక్య కుర్యాత్కార్యమిహాత్మనః,
రాజా సహార్థతత్త్వజ్ఞైః సచివైర్బుద్ధిజీవిభిః. 13

ప్ర. అ. రాజా=రాజు, అర్థతత్త్వజ్ఞైః=కార్యముల యథార్థస్వరూపమును ఎరిగిన, బుద్ధిజీవిభిః=బుద్ధిబలముచేత జీవించు, సచివైః సహ=మంత్రులతో కూడ, ఆత్మనః=తనయొక్క, హితానుబన్ధమ్=హితముయొక్క సంబంధమును, ఆలోక్య=చూచి, ఇహ=ఇక్కడ, కార్యమ్=కార్యమును, కుర్యాత్=చేయవలెను.

మంత్రులతో కలిసి ఎట్లు చేసిన తనకు హితము కలుగునో ఆలోచించుకొని కార్యములు చేయవలెను. 13

మూ. అనభిజ్ఞాయ శాస్త్రార్థాన్ పురుషాః పశుబుద్ధయః,
ప్రాగల్భ్యాద్వక్తుమిచ్ఛన్తి మన్త్రేష్వభ్యన్తరీకృతాః. 14

ప్ర. అ. మన్త్రేషు=ఆలోచనలయందు, అభ్యన్తరీకృతాః= ప్రవేశముకలవారుగా చేయబడిన, పశుబుద్ధయః=పశువులవంటి బుద్ధులు గల, పురుషాః=పురుషులు, శాస్త్రార్థాన్=శాస్త్రవిషయములను, అనభిజ్ఞాయ=తెలిసికొనకుండగా, ప్రాగల్భ్యాత్=ప్రాగల్భ్యమువలన, వక్తుమ్=చెప్పుటకు, ఇచ్ఛన్తి=కోరుచుందురు.

తా. పశువులవంటి బుద్ధి గల వారికి ఆలోచనలు చేయునప్పుడు అవకాశమిచ్చినచో వాళ్లు శాస్త్రవిషయములు తెలిసికొనకుండగా ప్రాగల్భ్యమువలన ఏమేమో చెప్పుచుందురు. 14

మూ. అశాస్త్రవిదుషాం తేషాం కార్యం నాభిహితం వచః,
అర్థశాస్త్రానభిజ్ఞానాం విపులాం శ్రియమిచ్ఛతామ్. 15

ప్ర. అ. అశాస్త్రవిదుషామ్=శాస్త్రములను ఎరుగనివారు, అర్థశాస్త్రానభిజ్ఞానామ్=అర్థశాస్త్రము తెలియనివారూ, విపులామ్= అధికమైన, శ్రియమ్=ఐశ్వర్యమును, ఇచ్ఛతామ్=కోరుచున్నవారూ అయిన, తేషామ్=వారియొక్క, అభిహితమ్=చెప్పబడిన, వచః=వచనము, న కార్యమ్=చేయదగినది కాదు.

తా. శాస్త్రజ్ఞానము లేక, అర్థశాస్త్రము ఎరుగక అధికమైన ఐశ్వర్యమును మాత్రము కోరుచుందు అట్టివాళ్లు చెప్పిన విధముగా చేయకూడదు. 15

మూ. అహితం చ హితాకారం ధార్ష్ట్యాజ్జల్పన్తి యే నరాః,
అవశ్యం మన్త్రిబాహ్యాస్తే కర్తవ్యాః కృత్యదూషకాః. 16

ప్ర. అ. యే=ఏ, నరాః=మనుష్యులు, హితాకారమ్=హితమువంటి ఆకారము గల, అహితమ్=అహితమును, ధార్ష్ట్యాత్=ధార్ష్ట్యమువల (మొండితనమువలన), జల్పన్తి=చెప్పుదురో, కృత్యదూషకాః=పనులను దూషించు, తే=వాళ్లు, అవశ్యమ్=తప్పక, మన్త్రిబాహ్యాః=మంత్రములకు దూరులుగా, కర్తవ్యాః=చేయదగినవారు.

తా. ఏ మానవులు హితమువలె కనబడు అహితమును ధార్ష్ట్యమువలన ఉపదేశించుచుందురో వారిని కార్యాలోచనలనుండి దూరముగా ఉంచవలెను. అట్టివాళ్లు కార్యములను పాడుచేయుదురు. 16

మూ. వినాశయన్తో భర్తారం సహితాః శత్రుభిర్బుధైః,
విపరీతాని కృత్యాని కారయన్తీహ మన్త్రిణః. 17

ప్ర. అ. ఇహ=ఇక్కడ, మన్త్రిణః=మంత్రులు, భర్తారమ్=ప్రభువును, వినాశయన్తః=నశింపచేయుచు, బుధైః=పండితులైన, శత్రుభిః=శత్రువులతో, సహితాః=కూడినవారై, విపరీతాని=విపరీతములైన, కృత్యాని=కృత్యములను, కారయన్తి=చేయించుచుందురు.

తా. కొందరు మంత్రులు పండితులైన శత్రువులతో కలిసి తమ ప్రభువునకు అపకారము చేయుచు ఆతనిచేత చెడ్డపనులు చేయించుచుందురు.

మూ. తాన్ భర్తా మిత్రసంకాశానమిత్రాన్ మన్త్రినిర్ణయే,
వ్యవహారేణ జానీయాత్సచివానుపసంహితాన్. 18

ప్ర. అ. భర్తా=ప్రభువు, ఉపసంహితాన్=లంచము మొదలైనవాటిచేత మార్చివేయబడినవారు, మిత్రసంకాశాన్=మిత్రులతో సమానులు, అమిత్రాన్=అమిత్రులు అయిన, తాన్=అట్టి, సచివాన్=మంత్రులను, మంత్రనిర్ణయే=మంత్రమును నిర్ణయించునపుడు, వ్యవహారేణ=వ్యవహారముచేత, జానీయాత్=తెలిసికొనవలెను.

తా. శత్రువులనుండి లంచము మొదలైనవి తీసికొని మారిపోయిన, పైకి మిత్రులువలె కనబడు అమిత్రులైన మంత్రులను రాజు మంత్రమును నిర్ణయించు సమయమునందు, వారి వ్యవహారమును బట్టి గుర్తించవలెను. 18

మూ. చపలస్యేహ కృత్యాని సహసానుప్రధావతః,
ఛిద్రమన్యే ప్రపద్యన్తే క్రౌఞ్చస్య ఖమివ ద్విజాః. 19

ప్ర. అ. చపలస్య=చపలుడు, కృత్యాని=కృత్యములను, సహసా=శీఘ్రముగా, అనుప్రధావతః=అనుసరించి పరుగెత్తువాడు అయిన వానియొక్క, ఛిద్రమ్=ఛిద్రమును, క్రౌఞ్చస్య=క్రౌంచపర్వతముయొక్క, ఖమ్=ఆకాశమును (రంధ్రమును), ద్విజాః ఇవ=పక్షులు వలె, అన్యే=ఇతరులు, ప్రపద్యన్తే=పొందెదరు.

తా. చపలచిత్తుడై తొందరపడి పనులుచేయువానిలో ఉండు లోపాలను, (కుమారస్వామి బాణము ప్రయోగించి చేసిన) క్రౌంచపర్వతరంధ్రములో పక్షులు ప్రవేశించినట్లు, శత్రువులు తమకు అనుకూలముగా ఉండునట్లు చేసికొనుచుందురు. 19

మూ. యో హి శత్రుమవజ్ఞాయ నాత్మానమభిరక్షతి,
అవాప్నోతి హి సోఽనర్థాన్ స్థానాచ్చ వ్యవరోప్యతే. 20

ప్ర. అ. యః=ఎవడు, శత్రుమ్=శత్రువును, అవజ్ఞాయ= అనాదరముచేసి, ఆత్మానమ్=తనను, నాభిరక్షతి=రక్షించుకొనడో, సః= అతడు, అనర్థాన్=అనర్థములను, అవాప్నోతి హి=పొందును కదా. స్థానాత్=స్థానమునుండి, వ్యవరోప్యతే చ=దింపివేయబడును కూడ.

తా. శత్రువు విషయమున అనాదరము చూపుచు తనను రక్షించుకొననివాడు అనర్థములను పొందును. తన స్థానమునుండి దింపివేయబడును.

మూ. యదుక్తమిహ తే పూర్వం క్రియతామనుజేన చ,
తదేవ నో హితం వాక్యం యదిచ్ఛసి చ తత్కురు. 21

ప్ర. అ. పూర్వమ్=పూర్వము, తే=నీకు, అనుజేన=తమ్ముడైన విభీషణునిచేత, యత్=ఏది, ఉక్తమ్=చెప్పబడినదో అది, క్రియతామ్=చేయబడుగాక. నః=మనకు, తత్=ఆ, వాక్యమేవ=వాక్యమే, హితమ్=హితమైనది. యత్=దేనిని, ఇచ్ఛసి=కోరుచున్నావో, తత్=దానిని, కురు=చేయుము.

తా. నీకు పూర్వము విభీషణుడు చెప్పినట్లు చేయుము. మనకు అదే హితమైనది. అట్లు కానిచో నీకు ఏది ఇష్టమో అది చేయుము. 21

మూ. తత్తు శ్రుత్వా దశగ్రీవః కుమ్భకర్ణస్య భాషితమ్,
భ్రుకుటిం చైవ సంచక్రే క్రుద్ధశ్చైనమభాషత. 22

ప్ర. అ. దశగ్రీవః తు=రావణుడైతే, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, తత్=ఆ, భాషితమ్=మాటను, శ్రుత్వా=విని, భ్రుకుటిమ్= భ్రుకుటిని (కనుబొమ్మల విరుపును), సంచక్రే=చేసెను. క్రుద్ధశ్చ= కోపించినవాడై, ఏనమ్=వీనినిగూర్చి, అభాషత=పలికెను.

తా. కుంభకర్ణుని మాటలు విని రావణుడు కోపములో కనుబొమ్మలు విరచి ఇట్లనెను. 22

మూ. మాన్యో గురురివాచార్యః కి మాం త్వమనుశాససే,
కిమేవం వాక్శ్రమం కృత్వా కాలే యుక్తం విధీయతామ్. 23

ప్ర. అ. మాన్యః=గౌరవింపదగిన, గురుః=పెద్దవాడైన, ఆచార్యః ఇవ= ఆచార్యునివలె, త్వమ్=నీవు, మామ్=నన్ను, కిమ్=ఎందువలన, అనుశాససే=ఉపదేశించుచున్నావు. ఏవమ్=ఇట్లు, వాక్శ్రమమ్= వాగింద్రియమునకు శ్రమను, కృత్వా=చేసి, కిమ్=ఏమి ప్రయోజనము ? కాలే=కాలమునందు, యుక్తమ్=యుక్తమైనపని, విధీయతామ్=చేయబడుగాక,

వేమిటి ! అనవసరముగా మాటలాడి ఎందుకు శ్రమపడెదవు ? ఈ సమయమున ఏది చేయుట యుక్తమో అది చేయుము. 23

మూ. విభ్రమాచ్చిత్తమోహాద్వా బలవీర్యాశ్రయేణ వా,
నాభిపన్నమిదానీం యద్వ్యర్థా తస్య పునః కథా. 24

ప్ర. అ. విభ్రమాత్=భ్రాంతివలననో, చిత్తమోహాద్వా=చిత్తముయొక్క మోహమువలననో, బలవీర్యాశ్రయేణ వా=బలముయొక్క, పరాక్రమముయొక్క ఆశ్రయమువలననో, యత్=ఏది, నాభిపన్నమ్=తెలియబడలేదో, తస్య= దానియొక్క, ఇదానీమ్=ఇప్పుడు, పునః కథా=మరల చెప్పుట, వ్యర్థా= వ్యర్థమైనది.

తా. భ్రాంతివలననో, చిత్తమోహమువలననో, బలపరాక్రమములు చూచుకొనో పూర్వము తెలియక చేసినదానిని గూర్చి ఇప్పుడు చర్చించుట అనావశ్యకము. 24

మూ. అస్మిన్ కాలే తు యద్యుక్తం తదిదానీం విచిన్త్యతామ్,
గతం తు నానుశోచన్తి గతం తు గతమేవ హి. 25

ప్ర. అ. అస్మిన్=ఈ, కాలే=కాలమునందు, యత్=ఏది, యుక్తమ్=యుక్తమో, తత్=అది, ఇదానీమ్=ఇప్పుడు, విచిన్త్యతామ్=ఆలోచించబడుగాక. గతమ్=గడచిపోయినదానిని గూర్చి, న అనుశోచన్తి= విచారించరు. గతమ్=గడచిపోయినది, గతమేవ హి=గడచిపోయినదే కదా ?

తా. ఈ సమయమునందు ఏది యుక్తమో దానిని గూర్చి ఆలోచించుము. బుద్ధిమంతులు అయిపోయినదానిని గూర్చి ఆలోచించరు. గడచిపోయినది గడచిపోయినదే. 25

మూ. మమాపనయజం దుఃఖం విక్రమేణ సమీకురు,
యది ఖల్వస్తి మే స్నేహో విక్రమం వాధిగచ్ఛసి, 26
యది కార్యం మమైతత్తే హృది కార్యతమం మతమ్.

ప్ర. అ. మే=నాయొక్క, స్నేహః=స్నేహము, అస్తి ఖలు యది= ఉన్నట్లయితే, విక్రమమ్=పరాక్రమమును, అధిగచ్ఛసి వా=పొందినట్లయితే, మమ=నాయొక్క, ఏతత్=ఈ, కార్యమ్=కార్యము, తే హృది=నీ హృదయమునందు, కార్యతమమ్=తప్పక చేయదగినదిగా, మతం యది=ఇష్టమైనట్లయితే, మమ=నాయొక్క, అపనయజమ్=దుర్నీతివలన కలిగిన, దుఃఖమ్=దుఃఖమును, విక్రమేణ=పరాక్రమముచేత, సమీకురు=సమమైనదానినిగా చేయుము.

తా. నీకు నాయందు స్నేహమున్నచో, నీ కెంతటి పరాక్రమ మున్నదో

అంగీకరించినచో, నా పొరబాటువలన కలిగిన దుఃఖమును నీ పరాక్రమముచేత పరిచేయుము. 26

మూ. స సుహృద్యో విపన్నార్థం దీనమభ్యుపపద్యతే, 27
స బన్ధుర్యోఽపనీతేషు సాహాయ్యాయోపకల్పతే.

ప్ర. అ. యః=ఎవడు, విపన్నార్థమ్=చెడిపోయిన పని గల, దీనమ్= దీనుణ్ణి, అభ్యుపపద్యతే=ఆదుకొనునో, సః=అతడే, సుహృత్=స్నేహితుడు. యః=ఎవడు, అపనీతేషు=నీతితప్పిన వారివిషయమున, సాహాయ్యాయ=సాహాయ్యముకొరకు, ఉపకల్పతే=ఉపయోగించునో, సః= అతడే, బన్ధుః=బంధువు.

తా. పని చెడిపోయిన దీనుణ్ణి ఆదుకొనువాడే స్నేహితుడు. నీతి తప్పిన వానికి సాహాయ్యము చేయుటకు ముందుకు వచ్చువాడే బంధువు.27

మూ. తమథైవం బ్రువాణం స వచనం ధీరదారుణమ్, 28
రుష్టోఽయమితి విజ్ఞాయ శనైః శ్లక్ష్ణమువాచ హ.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ఏవమ్=ఈ విధముగా, ధీరదారుణమ్= ధైర్యముతో కూడిన భయంకరమైన, వచనమ్=వచనమును, బ్రువాణమ్= పలుకుచున్న, తమ్=ఆ రావణుణ్ణి, అయమ్=ఇతడు, రుష్టః= కోపించినాడు, ఇతి=అని, విజ్ఞాయ=తెలిసికొని, సః=అతడు, శనైః=మెల్లగా, శ్లక్ష్ణమ్=మృదువుగా, ఉవాచ హ=పలికెను.

తా. పిమ్మట కుంభకర్ణుడు ఈ విధముగా ధీరము, భయంకరము అయిన మాటలు పలుకుచున్న రావణుని మాటలు విని, ఆతడు కోపించినాడని తెలిసికొని మెల్లగా, మృదువుగా మాటలాడెను. 28

మూ. అతీవ హి సమాలక్ష్య భ్రాతరం క్షుభితేన్ద్రియమ్, 29
కుమ్భకర్ణః శనైర్వాక్యం బభాషే పరిసాన్త్వయన్.

ప్ర. అ. భ్రాతరమ్=సోదరుణ్ణి, అతీవ=మిక్కలి, క్షుభితేన్ద్రియమ్= క్షోభచెందిన ఇంద్రియములు కలవానినిగా, సమాలక్ష్య=చూచి, కుమ్భకర్ణః= కుంభకర్ణుడు, పరిసాన్త్వయన్=ఓదార్చుచు, శనైః=మెల్లగా, వాక్యమ్= వాక్యమును, బభాషే=పలికెను.

తా. తన సోదరుడు మనస్సులో చాల క్షోభ చెందుచున్నట్లు గ్రహించి, కుంభకర్ణుడు ఆతనికి ధైర్యము చెప్పుచు మెల్లగా ఇట్లు పలికెను. 29

మూ. శృణు రాజన్నవహితో మమ వాక్యమరిందమ, 30

రోషం చ సంపరిత్యజ్య స్వస్థో భవితుమర్హసి. 31

ప్ర. అ. అరిందమ=శత్రుసంహారకుడా ! రాజన్=రాజా ! అవహితః=సావధానచిత్తుడవై, మమ=నాయొక్క, వాక్యమ్=వాక్యమును, శృణు= వినుము. రాక్షసరాజేన్ద్ర=రాక్షసరాజా ! తే=నీకు, సంతాపమ్=దుఃఖమును, ఉపపద్య=పొంది, అలమ్=చాలును. రోషం చ=రోషమును, సంపరిత్యజ్య=విడచి, స్వస్థః=స్వస్థుడవు, భవితుమ్=అగుటకు, అర్హసి=తగిఉన్నావు.

తా. శత్రుసంహారకుడవైన రాజా ! సావధానచిత్తుడవై నా మాట వినుము. రాక్షసరాజా ! నీవు మనస్సులో బాధపడకుము. రోషమును విడచి స్వస్థుడవు అగుము. 30, 31

మూ. నైతన్మనసి కర్తవ్యం మయి జీవతి పార్థివ,
తమహం నాశయిష్యామి యత్కృతే పరితప్యతే. 32

ప్ర. అ. పార్థివ=రాజా ! మయి=నేను, జీవతి=జీవించి ఉండగా, ఏతత్=ఇది, మనసి=మనస్సునందు, న కర్తవ్యమ్=చేయదగినది కాదు. యత్కృతే=ఎవనినిమిత్తమై, పరితప్యతే=తాపము చెందబడుచున్నదో, తమ్= వానిని, అహమ్=నేను, నాశయిష్యామి=నశింపచేసెదను.

తా. రాజా ! నేను జీవించి ఉండగా నీవు మనస్సులో ఇట్లు ఆలోచించకూడదు. ఎవనిమూలమున నీవు దుఃఖించుచున్నావో ఆతనిని నేను నశింపచేసెదను. 32

మూ. అవశ్యం చ హితం వాచ్యం సర్వావస్థాం గతం మయా,
బన్ధుభావాదభిహితం భ్రాతృస్నేహాచ్చ పార్థివ. 33

ప్ర. అ. పార్థివ=రాజా ! సర్వావస్థాం గతమ్=సమస్తమైన అవస్థలను పొందిన నిన్ను గూర్చి, మయా=నాచేత, అవశ్యమ్=తప్పక, హితమ్=హితము, వాచ్యమ్=చెప్పదగినది. బన్ధుభావాత్=బంధుత్వమువలనను, భ్రాతృస్నేహాచ్చ=సోదరస్నేహము వలనను, అభిహితమ్=చెప్పబడినది.

తా. నీవు ఎట్టి పరిస్థితులలో ఉన్నను నేను నీకు హితమును తప్పక చెప్పవలెను. అందుచేత బంధుత్వమువలన, సోదరప్రేమవలనా నీకు ఇట్లు హితము చెప్పినాను. 33

మూ. సదృశం యచ్చ కాలేఽస్మిన్ కర్తుం స్నేహేన బన్ధునా,
శత్రూణాం కదనం పశ్య క్రియమాణం మయా రణే. 34

స్నేహేన=స్నేహముచేత, యత్=ఏది, కర్తుమ్=చేయుటకు, సదృశమ్=తగినదో, రణే=యుద్ధమునందు, మయా=నాచేత, క్రియమాణమ్=చేయబడుచున్న, శత్రూణామ్=శత్రువులయొక్క, కదనమ్=అట్టి వినాశనమును, పశ్య=చూడుము.

తా. ఇట్టి సమయమునందు స్నేహవంతుడైన బంధువు యుద్ధములో ఏ విధమైన శత్రుసంహారమును చేయవలెనో ఆ విధమైన శత్రుసంహారమును నేను చేసెదను; చూడుము. 34

మూ. అద్య పశ్య మహాబాహో మయా సమరమూర్ధని,
హతే రామే సహభ్రాత్రా ద్రవన్తీం హరివాహినీమ్. 35

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు గలవాడా ! మయా=నాచేత, అద్య=నేడు, రణమూర్ధని=యుద్ధరంగముయొక్క అగ్రభాగమునందు, రామే=రాముడు, భ్రాత్రా సహ=సోదరునితోకూడ, హతే=చంపబడినవాడగుచుండగా, ద్రవన్తీమ్=పారిపోవుచున్న, హరివాహినీమ్=వానరసైన్యమును, పశ్య=చూడుము.

తా. ఓ ! మహాబాహూ ! నేడు యుద్ధమునందు నేను రామలక్ష్మణులను చంపివేయగా వానరసేన అంతా పారిపోవును; చూడుము. 35

మూ. అద్య రామస్య తద్దృష్ట్వా మయానీతం రణాచ్ఛిరః,
సుఖీ భవ మహాబాహో సీతా భవతు దుఃఖితా. 36

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు కలవాడా ! అద్య=నేడు, రణాత్=యుద్ధమునుండి, ఆనీతమ్=తీసికొనిరాబడిన, రామస్య=రామునియొక్క, తత్=ఆ, శిరః=శిరస్సును, దృష్ట్వా=చూచి, సుఖీ=సుఖవంతుడవు, భవ=అగుము. సీతా=సీత, దుఃఖితా=దుఃఖించినది, భవతు=అగుగాక.

తా. ఓ ! మహాబాహూ ! నేడు నేను యుద్ధమునుండి తీసికొని రాబోవు రాముని శిరస్సును చూచి సంతోషించుము; సీత దుఃఖించుగాక.36

మూ. అద్య రామస్య పశ్యన్తు నిధనం సుమహత్ప్రియమ్,
లఙ్కాయాం రాక్షసాః సర్వే యే తే నిహతబాన్ధవాః. 37

ప్ర. అ. లఙ్కాయామ్=లంకలో, యే=ఏ, రాక్షసాః=రాక్షసులు, నిహతబాన్ధవాః=చంపబడిన బంధువులు కలవారో, తే సర్వే=వాళ్లు అందరూ, అద్య=నేడు, రామస్య=రామునియొక్క, సుమహత్ ప్రియమ్=చాల ప్రియమైన, నిధనమ్=మరణమును, పశ్యన్తు=చూచెదరుగాక.

చాల ప్రియమైన రాముని మరణమును చూచెదరుగాక. 37

మూ. అద్య శోకపరీతానాం స్వబన్ధువధశోచినామ్,
శత్రోర్యుధి వినాశేన కరోమ్యశ్రుప్రమార్జనమ్. 38

ప్ర. అ. అద్య=నేడు, యుధి=యుద్ధమునందు, శత్రోః= శత్రువు యొక్క, వినాశేన=నాశముచేత, స్వబన్ధువధశోచినామ్=తమ బంధువుల వధచేత దుఃఖించుచున్న, శోకపరీతానామ్=శోకముతో నిండిన రాక్షసులయొక్క, అశ్రుప్రమార్జనమ్=కన్నీళ్లయొక్క తుడుచుటను, కరోమి= చేయుదును.

తా. ఈనాడు యుద్ధమునందు శత్రువును సంహరించి, తమ బంధువులు మరణించుటచేత దుఃఖాక్రాంతులైన రాక్షసుల కన్నీళ్లు తుడిచెదను. 38

మూ. అద్య పర్వతసంకాశం ససూర్యమివ తోయదమ్,
వికీర్ణం పశ్య సమరే సుగ్రీవం ప్లవగేశ్వరమ్. 39

ప్ర. అ. అద్య=నేడు, సమరే=యుద్ధమునందు, ప్రకీర్ణమ్=క్రిందపడవే యబడిన, పర్వతసంకాశమ్=పర్వతముతో సమానుడైన, ససూర్యమ్=సూర్యునితో కూడిన, తోయదమ్ ఇవ=మేఘము వలె ఉన్న, ప్లవగేశ్వరమ్=వానరరాజైన, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, పశ్య=చూడుము.

తా. సూర్యునితో కూడిన మేఘము వలె ఉన్న, పర్వతసదృశుడైన వానరరాజైన సుగ్రీవుణ్ణి నేడు యుద్ధములో క్రింద పడవేసెదను, చూడుము.39

మూ. కథం చ రాక్షసైరేభిర్మయా చ పరిసాన్త్వితః,
జిఘాంసుభిర్దాశరథిం వ్యథసే త్వమిహానఘ. 40

ప్ర. అ. అనఘ=దోషములు లేనివాడా ! దాశరథిమ్=రాముణ్ణి, జిఘాంసుభిః=చంపదలచుచున్న, ఏభిః రాక్షసైః=ఈ రాక్షసులచేతను, మయా చ=నాచేతను, పరిసాన్త్వితః=ధైర్యము చెప్పబడిన, త్వమ్=నీవు, ఇహ=ఇప్పుడు, కథం చ=ఎట్లు, వ్యథసే=వ్యథచెందుచున్నావు ?

తా. ఓ ! దోషరహితుడా ! రాముణ్ణి చంపవలె నని నిర్ణయించిన ఈ రాక్షసులూ, నేనూ, ధైర్యము చెప్పుచుండగా ఎందుకు బాధపడుచున్నావు ?40

మూ. మాం నిహత్య కిల త్వాం హి నిహనిష్యతి రాఘవః,
నాహమాత్మని సంతాపం గచ్ఛేయం రాక్షసాధిప. 41

ప్ర. అ. రాక్షసాధిప=రాక్షసరాజా ! రాఘవః=రాముడు, మామ్=నన్ను,

ఆత్మని=నా విషయమునందు, సంతాపమ్=దుఃఖమును, న గచ్ఛేయమ్=పొందను.

తా. రాక్షసరాజా ! రాముడు నన్ను చంపిన పిమ్మట కదా నిన్ను చంపేది ? నాకు నా విషయమున ఏమాత్రము దుఃఖము లేదు. 41

మూ. కామం త్విదానీమపి మాం వ్యాదిశ త్వం పరంతప,
న పరః ప్రేక్షణీయస్తే యుద్ధాయాతులవిక్రమ. 42

ప్ర. అ. పరంతప=శత్రుసంహారకుడా ! అతులవిక్రమ=సాటిలేని పరాక్రమము గలవాడా ! ఇదానీమపి=ఇప్పుడు కూడ, కామమ్=నీ ఇష్టము వచ్చిన విధముగ, మామ్=నన్ను, వ్యాదిశ=ఆజ్ఞాపించుము. యుద్ధాయ=యుద్ధముకొరకు, పరః=ఇతరుడు, న ప్రేక్షణీయః=చూడదగినవాడుకాదు.

తా. సాటిలేని పరాక్రమము గల శత్రుసంహారకుడా ! నీ ఇష్టానుసారము ఇప్పుడు కూడా నన్ను ఆజ్ఞాపించవచ్చును. యుద్ధమునకు పంపుటకై మరొకని కోసము వెదక వలసిన పని లేదు. 42

మూ. అహముత్సాదయిష్యామి శత్రూంస్తవ మహాబలాన్,
యది శక్రో యది యమో యది పావకమారుతౌ, 43
తానహం యోధయిష్యామి కుబేరవరుణావపి.

ప్ర. అ. అహమ్=నేను, మహాబలాన్=గొప్ప బలము గల, తవ శత్రూన్=నీ శత్రువులను, ఉత్సాదయిష్యామి=నశింపచేసెదను. శక్రః యది=దేవేంద్రు డైనను, యమః యది=యముడైనను, పావకమారుతౌ యది=అగ్నీ, వాయువూ అయినను, కుబేరవరుణావపి=కుబేరుడూ వరుణుడూ అయినను, తాన్= వాళ్లను, అహమ్=నేను, యోధయిష్యామి=యుద్ధము చేయించెదను.

తా. నేను గొప్ప బలము గల నీ శత్రువులను నశింపచేసెదను. ఇంద్రయములైనా, అగ్నివాయువులైనా, కుబేరవరుణులైనా అందరితోను యుద్ధము చేయగలను. 43

మూ. గిరిమాత్రశరీరస్య శితశూలధరస్య మే, 44
నర్దతస్తీక్ష్ణదంష్ట్రస్య బిభీయాద్వై పురందరః.

ప్ర. అ. గిరిమాత్రశరీరస్య=పర్వతప్రమాణము గల శరీరము గలవాడను, శితశూలధరస్య=వాడియైన శూలమును ధరించినవాడను, తీక్ష్ణదంష్ట్రస్య= తీక్ష్ణములైన కోరలు గలవాడను, నర్దతః=అరచుచున్నవాడను అయిన, మే=నాకు, పురందరః=దేవేంద్రుడు, బిభీయాత్ వై=భయపడును.

శూలమును ధరించి గర్జించుచుండగా దేవేంద్రుడు కూడ భయపడును. 44

మూ. అథవా త్యక్తశస్త్రస్య మృద్నతస్తరసా రిపూన్, 45
న మే ప్రతిముఖః కశ్చిత్ స్థాతుం శక్తో జిజీవిషుః.

ప్ర. అ. అథవా=లేక, త్యక్తశస్త్రస్య=విడవబడిన ఆయుధము గల వాడనై, తరసా=బలముచేత, రిపూన్=శత్రువులను, మృద్నతః=మర్దించుచున్న, మే=నాకు, జిజీవిషుః=జీవింపదలచిన, కశ్చిత్=ఎవ్వడూ, ప్రతిముఖః= అభిముఖుడై, స్థాతుమ్=నిలచుటకు, న శక్తః=సమర్థుడు కాడు.

తా. లేదా ఆయుధమును విడచి కూడ బలముచేత నేను శత్రువులను మర్దించుచుండగా, జీవించ దలచిన వా డెవడూ నా ఎదుట నిలువజాలడు.45

మూ. నైవ శక్త్యా న గదయా నాసినా నిశితైః శరైః, 46
హస్తాభ్యామేవ సంరబ్ధో హనిష్యామ్యపి వజ్రిణమ్.

ప్ర. అ. శక్త్యా=శక్తిచేత, నైవ=కాదు. గదయా=గదచేత, న=కాదు; అసినా=ఖడ్గముచేత, నిశితైః=వాడియైన, శరైః=బాణములచేత, నైవ=కాదు. సంరబ్ధః=కోపించిన నేను, హస్తాభ్యామేవ=చేతులచేతనే, వజ్రిణమపి=దేవేంద్రుణ్ణి కూడ, హనిష్యామి=చంపగలను.

తా. కోపించిన నేను శక్తి కాని, గద కాని, ఖడ్గము కాని, వాడియైన బాణములుకాని ఉపయోగించకుండగా చేతులతోనే దేవేంద్రుణ్ణి కూడ చంపగలను.

మూ. యది మే ముష్టివేగం స రాఘవోఽద్య సహిష్యతి, 47
తతః పాస్యన్తి బాణౌఘా రుధిరం రాఘవస్య మే.

ప్ర. అ. అద్య=ఇప్పుడు, రాఘవః=రాముడు, మే=నాయొక్క, ముష్టివేగమ్=పిడికిలియొక్క వేగమును, సహిష్యతి యది=సహించినట్లయితే, తతః=అటు పిమ్మట, మే=నాయొక్క, బాణౌఘాః=బాణసముదాయములు, రాఘవస్య=రాముని యొక్క, రుధిరమ్=రక్తమును, పాస్యన్తి=త్రాగగలవు.

తా. ఈనాడు-రాముడు నా పిడికిలి దెబ్బ తిని కూడ జీవించినట్లయితే అప్పుడు నా బాణములు అతని రక్తమును త్రాగగలవు. 47

మూ. చిన్తయా తప్యసే రాజన్ కిమర్థం మయి తిష్ఠతి, 48
సోఽహం శత్రువినాశాయ తవ నిర్యాతుముద్యతః.

ప్ర. అ. రాజన్=రాజా ! మయి=నేను, తిష్ఠతి=ఉండగా,
కిమర్థమ్=ఎందుకు, చిన్తయా=చింతతో, తప్యసే=బాధపడుచున్నావు

అహమ్=అట్టి నేను, తవ=నీయొక్క, శత్రువినాశాయ=శత్రువుల నాశముకొరకు, నిర్యాతుమ్=బయలుదేరుటకు, ఉద్యతః=సిద్ధముగా ఉన్నాను.

తా. రాజా ! నేను ఉండగా చింతతో బాధపడుచున్నా వెందుకు ? నేను నీ శత్రువులను నశింపచేయుటకై బయలుదేరుటకు సిద్ధముగా ఉన్నాను.

మూ. ముఞ్చ రామాద్భయం ఘోరం నిహనిష్యామి సంయుగే, 49
రాఘవం లక్ష్మణం చైవ సుగ్రీవం చ మహాబలమ్,
హనూమన్తం చ రక్షోఘ్నం యేన లఙ్కా ప్రదీపితా. 50

ప్ర. అ. రామాత్=రామునినుండి, ఘోరమ్=ఘోరమైన, భయమ్=భయమును, ముఞ్చ=విడువుము. సంయుగే=యుద్ధమునందు, రాఘవమ్=రాముణ్ణి,లక్ష్మణం చైవ=లక్ష్మణుణ్ణీ, మహాబలమ్=గొప్ప బలము గల, సుగ్రీవం చ=సుగ్రీవుణ్ణీ, యేన=ఎవనిచేత, లఙ్కా=లంక, ప్రదీపితా= కాల్చబడినదో అట్టి, రక్షోఘ్నమ్=రాక్షసులను చంపిన, హనూమన్తం చ= హనుమంతుణ్ణీ, నిహనిష్యామి=చంపగలను.

తా. రాముని వలన ఏర్పడిన ఘోరమైన భయమును విడిచిపెట్టుము. రామలక్ష్మణులను, మహాబలవంతుడైన సుగ్రీవుణ్ణీ, రాక్షసులను చంపి లంక కాల్చిన హనుమంతుణ్ణీ యుద్ధములో చంపెదను. 49, 50

మూ. హరీంశ్చ భక్షయిష్యామి సంయుగే సముపస్థితే,
అసాధారణమిచ్ఛామి తవ దాతుం మహద్యశః. 51

ప్ర. అ. సముపస్థితే=వచ్చిన, సంయుగే=యుద్ధమునందు, హరీన్ చ=వానరులను, భక్షయిష్యామి=భక్షించెదను. తవ=నీకు, అసాధారణమ్=సాధారణము కాని, మహత్=గొప్పదైన, యశః=కీర్తిని, దాతుమ్=ఇచ్చుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. మనకు వచ్చిన ఈ యుద్ధములో వానరులను భక్షించెదను. నీకు గొప్ప కీర్తిని సంపాదించి పెట్టెదను. 51

మూ. యదిచేన్ద్రాద్భయం రాజన్యది చాపి స్వయంభువః,
తతోఽహం నాశయిష్యామి నైశం తమ ఇవాంశుమాన్, 52
అపి దేవాః శయిష్యన్తే మయి క్రుద్ధే మహీతలే.

ప్ర. అ. రాజన్=రాజా ! ఇన్ద్రాత్=ఇంద్రునివలన, భయం యది=భయమైన, స్వయభువః చాపి=బ్రహ్మవలన అయినా, తతః=అప్పుడు, అహమ్=నేను,

యిష్యామి=నశింపచేసెదను. మయి=నేను, క్రుద్ధే=కోపించినవాడ నగుచుండగా, దేవాః అపి=దేవతలు కూడ, మహీతలే=నేలమీద, శయిష్యన్తే=శయనించగలరు.

తా. రాజా ! నీకు ఇంద్రునివలన భయము కలిగినా, సాక్షాత్తు బ్రహ్మదేవునివలన కలిగినా దానిని నేను సూర్యుడు రాత్రికి సంబంధించిన చీకటిని తొలగించినట్లు తొలగించెదను. నేను కోపించినచో దేవతలు కూడ నేలమీద శయనించెదరు. 52

మూ. యమం చ శమయిష్యామి భక్షయిష్యామి పావకమ్, 53
ఆదిత్యం పాతయిష్యామి సనక్షత్రం మహీతలే.

ప్ర. అ. యమం చ=యముణ్ణి కూడ, శమయిష్యామి=శాంతింపచేసెదను. పావకమ్=అగ్నిని, భక్షయిష్యామి=భక్షించెదను. సనక్షత్రమ్= నక్షత్రములతో కూడిన, ఆదిత్యమ్=సూర్యుణ్ణి, మహీతలే=నేలమీద, పాతయిష్యామి=పడవేసెదను.

తా. యముణ్ణి శాంతింపచేసెదను, అగ్నిని భక్షించెదను. నక్షత్రాలతో సహా సూర్యుణ్ణి నేలమీద పడగొట్టెదను. 53

మూ. శతక్రతుం వధిష్యామి పాస్యామి వరుణాలయమ్, 54
పర్వతాంశ్చూర్ణయిష్యామి దారయిష్యామి మేదినీమ్.

ప్ర. అ. శతక్రతుమ్=దేవేంద్రుణ్ణి, వధిష్యామి=చంపెదను. వరుణాలయమ్=సముద్రమును, పాస్యామి=త్రాగెదను. పర్వతాన్=పర్వతములను, చూర్ణయిష్యామి=చూర్ణము చేసెదను. మేదినీమ్=భూమిని, దారయిష్యామి=చీల్చెదను.

తా. ఇంద్రుణ్ణి చంపెదను. సముద్రమును త్రాగివేసెదను. పర్వతములను చూర్ణము చేసెదను. భూమిని చీల్చెదను. 54

మూ. దీర్ఘకాలం ప్రసుప్తస్య కుమ్భకర్ణస్య విక్రమమ్, 55
అద్య పశ్యన్తు భూతాని భక్ష్యమాణాని సర్వశః,
నన్విదం త్రిదివం సర్వమాహారస్య న పూర్యతే. 56

ప్ర. అ. అద్య=నేడు, సర్వశః=అన్నివైపులా, భక్ష్యమాణాని= భక్షించబడుచున్న, భూతాని=భూతములు, దీర్ఘకాలమ్=చాలకాలము, ప్రసుప్తస్య=నిద్రించిన, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, విక్రమమ్=పరాక్రమమును, పశ్యన్తు=చూచుగాక. ఇదమ్=ఈ, సర్వమ్=సమస్తమైన, త్రిదివమ్=స్వర్గము, ఆహారస్య=ఆహారమునకు, న పూర్యతే నను= సరిపడదుకదా.

నిద్రించిన కుంభకర్ణుని పరాక్రమమును చూచుగాక. నా కి స్వర్గలోకమంతా కూడ ఆహారమునకు సరిపోదు కదా. 55, 56

మూ. వధేన తే దాశరథేః సుఖావహం
సుఖం సమాహర్తుమహం వ్రజామి,
నిహత్య రామం సహ లక్ష్మణేన
ఖాదామి సర్వాన్ హరియూథముఖ్యాన్. 57

ప్ర. అ. దాశరథేః=రామునియొక్క, వధేన=వధచేత, తే=నీకు, సుఖావహమ్=ఉత్తరోత్తరము సుఖము కలిగించు, సుఖమ్=సుఖమును, ఆహర్తుమ్=సంపాదించుటకు, అహమ్=నేను, వ్రజామి=వెళ్లుచున్నాను. లక్ష్మణేన సహ=లక్ష్మణునితో కూడ, రామమ్=రాముణ్ణి, నిహత్య=చంపి, సర్వాన్=సమస్తమైన, హరియూథముఖ్యాన్=వానరసైన్యములోని ప్రధానవ్యక్తులను, ఖాదామి=తినెదను.

తా. రాముణ్ణి చంపి నీకు ఉత్తరోత్తరవృద్ధి గల సుఖమును సంపాదించుటకొరకు వెళ్లుచున్నాను. రాముణ్ణి, లక్ష్మణుణ్ణి, చంపి వానరసైన్యములోని ముఖ్యులను అందరినీ తినివేసెదను. 57

మూ. రమస్వ రాజన్ పిబ చాద్య వారుణీం
కురుష్వ కృత్యాని వినీయ దుఃఖమ్,
మయాద్య రామే గమితే యమక్షయం
చిరాయ సీతా వశగా భవిష్యతి. 58

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే త్రిషష్టితమః సర్గః.

ప్ర. అ. రాజన్=రాజా ! రమస్వ=క్రీడించుము; అద్య=ఇప్పుడు, వారుణీమ్=మద్యమును, పిబ చ=త్రాగుము. దుఃఖమ్=దుఃఖమును, వినీయ=తొలగించుకొని, కృత్యాని=పనులను, కురుష్వ=చేయుము. అద్య=ఇప్పుడు, మయా=నాచేత, రామే=రాముడు, యమక్షయమ్= యమలోకమును, గమితే=పొందింపబడినవాడగుచుండగా, చిరాయ=చిరకాలమునకు, సీతా= సీత, వశగా=వశమును పొందునది, భవిష్యతి=కాగలదు.

తా. రాజా ! నీవు ఇపుడు క్రీడించుము. మద్యమును సేవించుము. దుఃఖమును విడచి చేయవలసిన పనులు చేసికొనుము. ఈనాడు రాముణ్ణి నేను యమలోకమునకు పంపివేసిన పిమ్మట, సీత చాలకాలానికి నీకు వశురాలు అగును. 58

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో అరువదిమూడవ సర్గ సమాప్తము.

అథ చతుఃషష్టితమః సర్గః

[మహోదరుడు కుంభకర్ణుని మాట కాదని యుద్ధము చేయకుండగనే ఇష్టమైన విషయమును సాధించుటకు ఉపాయము చెప్పుట.]

మూ. తదుక్తమతికాయస్య బలినో బాహుశాలినః,
కుమ్భకర్ణస్య వచనం శ్రుత్వోవాచ మహోదరః. 1

ప్ర. అ. అతికాయస్య=పెద్ద శరీరము గల, బలినః=బలవంతుడైన, బాహుశాలినః=గొప్ప బాహువులతో ప్రకాశించుచున్న, కుమ్భకర్ణస్య=కుంభకర్ణుని యొక్క, ఉక్తమ్=పలకబడిన, తత్=ఆ, వచనమ్=వచనమును, ఆకర్ణ్య=విని, మహోదరః=మహోదరుడు, ఉవాచ=పలికెను.

తా. పెద్ద దేహము, అధికమైన బలము, దృఢమైన బాహువులు గల కుంభకర్ణుడు పలికిన ఆ మాటలు విని మహోదరుడు ఇట్లు పలికెను. 1

మూ. కుమ్భకర్ణ కులే జాతో ధృష్టః ప్రాకృతదర్శనః,
అవలిప్తో న శక్నోషి కృత్యం సర్వత్ర వేదితుమ్. 2

ప్ర. అ. కుమ్భకర్ణ=కుంభకర్ణుడా ! కులే=సత్కులమునందు, జాతః=పుట్టినవాడ వైనను, ధృష్టః=ధార్ష్ట్యముతో కూడినవాడవు, ప్రాకృతదర్శనః=సాధారణమైన దృష్టి కలవాడవు, అవలిప్తః=గర్వించినవాడవు అయిన నీవు, సర్వత్ర=అంతటా, కృత్యమ్=కృత్యమును, వేదితుమ్=తెలిసికొనుటకు, న శక్నోషి=సమర్థుడవు కావు.

తా. కుంభకర్ణుడా ! నీవు సత్కులములో పుట్టినవాడవే అయినను ధార్ష్ట్యముతో సామాన్యజనుల వలెనే ఆలోచించుచున్నావు. గర్వముతో నిండిన నీవు ఎక్కడ ఏమి చేయవలెనో తెలియజాలక ఉన్నావు. 2

మూ. న హి రాజా న జానీతే కుమ్భకర్ణ నయానయౌ,
త్వం తు కైశోరకాద్ధృష్టః కేవలం వక్తుమిచ్ఛసి. 3

ప్ర. అ. కుమ్భకర్ణ=కుంభకర్ణుడా ! రాజా=రాజు, నయానయౌ= నీతిని, నీతికానిదానిని, న జానీతే ఇతి న=ఎరుగడు అనే మాట లేదు. త్వం తు= నీవైతే, కైశోరకాత్=బాల్యమువలన, ధృష్టః=ధృష్టుడవై, కేవలమ్=కేవలము, వక్తుమ్=మాటలాడుటకు, ఇచ్ఛసి=కోరుచున్నావు.

తా. కుంభకర్ణుడా ! ఏది నీతియో, ఏది కాదో రాజుకు తెలియకపోలేదు. కాని నీవు బాల్యముచేత (మూర్ఖత్వము చేత) ధార్ష్ట్యము వహించి ఏదో మాటలాడవలెను కదా అని మాటలాడుచున్నావు. 3

మూ. స్థానం వృద్ధిం చ హానిం చ దేశకాలవిభాగవిత్,
ఆత్మనశ్చ పరేషాం చ బుధ్యతే రాక్షసర్షభః. 4

ప్ర. అ. దేశకాలవిభాగవిత్=దేశకాలముల విభాగమును ఎరిగిన, రాక్షసర్షభః= రాక్షసశ్రేష్ఠుడు, ఆత్మనః చ=తనయొక్క, పరేషాం చ=పరులయొక్క, స్థానమ్=స్థానమును, వృద్ధిం చ=వృద్ధినీ, హానిం చ=హానినీ, బుధ్యతే=తెలుసుకొనుచున్నాడు.

తా. దేశకాలముల విభాగము తెలిసిన రాక్షసరాజు తన స్థానమును, ఇతరుల స్థానమునూ, వృద్ధినీ, హానినీ బాగుగా ఎరిగి ఉన్నాడు. 4

మూ. యత్త్వశక్యం బలవతా కర్తుం ప్రాకృతబుద్ధినా,
అనుపాసితవృద్ధేన కః కుర్యాత్తాదృశం నరః. 5

ప్ర. అ. బలవతా=బలవంతుడైనను, ప్రాకృతబుద్ధినా=ప్రాకృతమైన బుద్ధి గల, అనుపాసితవృద్ధేన=ఉపాసించబడని వృద్ధులు గలవానిచేత, యత్=ఏది, అశక్యమ్=శక్యము కాదో, తాదృశమ్=అట్టి పనిని, కః=ఏ, నరః=బుద్ధిమంతుడైన మనుష్యుడు, కుర్యాత్=చేయును ?

తా. వృద్ధుల సేవ చేయని సామాన్య బుద్ధిగలవాడు ఎంత బలవంతుడైనను ఏ పని ఉపక్రమించి కూడ చేయజాలడో అట్టి పనిని బుద్ధిమంతుడైన ఏ మానవుడు చేయుటకు ప్రయత్నించును ? 5

మూ. యాంస్తు ధర్మార్థకామాంస్త్వం బ్రవీషి పృథగాశ్రయాన్,
అవబోద్ధుం స్వభావేన న హి లక్షణమస్తి తాన్. 6

ప్ర. అ. త్వమ్=నీవు, యాన్=ఏ, ధర్మార్థకామాన్= ధర్మార్థకామములను, పృథగాశ్రయాన్=వేరు వేరు ఆశ్రయములు కలవాటినిగా, బ్రవీషి=చెప్పచున్నావో, తాన్=వాటిని, స్వభావేన=స్వరూపముచేత, అవబోద్ధుమ్=తెలిసికొనుటకు, లక్షణమ్=లక్షణము, నాస్తి హి=లేదు కదా ?

తా. ధర్మార్థకామములకు వేరు వేరు ఆశ్రయములున్నట్లుగా మాటలాడుచున్నావు. కాని వాటి స్వరూపమును స్పష్టముగా తెలిసికొనుటకు తగిన లక్షణము లేదు కదా ? 6

మూ. కర్మ చైవ హి సర్వేషాం కారణానాం ప్రయోజకమ్,
శ్రేయః పాపీయసాం చాత్ర ఫలం భవతి కర్మణామ్. 7

ప్ర. అ. సర్వేషామ్=సమస్తమైన, కారణానామ్=సుఖదుఃఖాదిరూపఫలము

పాపీయసామ్=పాపములైన, కర్మణాం చ=కర్మలకు కూడ, శ్రేయః=శ్రేయస్సు, ఫలమ్=ఫలముగా, భవతి=అగును.

తా. సుఖదుఃఖాదిరూపములైన ఫలము లన్నింటికి కర్మయే సాధనము. అయితే పాపకర్మలు కూడ శ్రేయస్సును (మంచి ఫలమును) ఇచ్చుచుండును.

మూ. నిఃశ్రేయసఫలావేవ ధర్మార్థావితరావపి,
అధర్మానర్థయోః ప్రాప్తం ఫలం చ ప్రాత్యవాయికమ్. 8

ప్ర. అ. ధర్మార్థౌ=ధర్మార్థసాధనములైన కర్మలు, ఇతరౌ అపి=అధర్మ అనర్థములకు సాధనములైన కర్మలు, నిఃశ్రేయసఫలౌ ఏవ=శ్రేయస్సే ఫలముగా కలవి. అధర్మానర్థయోః=అధర్మ అనర్థములకు సాధనములైన కర్మలకు, ప్రాత్యవాయికమ్=ప్రత్యవాయమును కలిగించు, ఫలం చ=ఫలము కూడ, ప్రాప్తమ్=ప్రాప్తించినది (ప్రాప్తించును).

తా. ధర్మార్థములకొరకై చేసే కర్మలు, అధర్మ అనర్థములకు సాధనములైన కర్మలూ కూడ శ్రేయస్సునే కలిగించును. కాని అధర్మానర్థముల సాధనములైన కర్మలు ప్రత్యవాయమును కూడ కలిగించును. 8

మూ. ఐహలౌకికపారక్యం కర్మ పుమ్భిర్నిషేవ్యతే,
కర్మాణ్యపి తు కల్యాని లభతే కామమాస్థితః. 9

ప్ర. అ. పుమ్భిః=పురుషులచేత, ఐహలౌకికపారక్యమ్=ఇహలోకమునకు పరలోకమునకు సంబంధించిన, కర్మ=కామ్యకర్మ, నిషేవ్యతే=సేవించబడుచున్నది. కామమ్=కామమును, ఆస్థితః=అవలంబించినవాడు, కల్యాని=కల్యాణము నిచ్చు, కర్మాణ్యపి తు=కర్మఫలములను కూడ, లభతే=పొందును.

తా. పురుషులు కామముతో ఇహలోకమునకు పరలోకమునకు ఉపయోగించు కర్మలను చేయుచుందురు. కామమును అవలంబించినవాడు కల్యాణములైన కర్మఫలములను కూడ పొందును. (విహితకర్మవలననే శుభము కలుగును; నిషిద్ధకర్మవలన అశుభము కలుగును అను నియమము కాదని మహోదరుని అభిప్రాయము) 9

మూ. తత్ర క్లుప్తమిదం రాజ్ఞా హృది కార్యం మతం చ నః,
శత్రౌ హి సాహసం యత్త త్కామివాత్రాపనీయతే. 10

ప్ర. అ. తత్ర=అట్టి స్థితిలో, రాజ్ఞా=(కామమును మాత్రమే సేవించువాడు కూడ సుఖములను పొందును అను నిశ్చయము గల) రాజుచేత, హృది=హృదయమునందు, ఇదమ్=ఈ, కార్యమ్=కార్యము, కృతమ్=చేయబడినది. నః చ=మనకు

సాహసమ్=సాహసము చెప్పబడినదో, తత్=అది (దానిచేత), అత్ర=ఇక్కడ, కిమ్ అపనీయతే=ఏమి తొలగింపబడును.

తా. ధర్మమునకు శ్రేయస్సే ఫలము, అధర్మమునకు దుఃఖమే ఫలము, కామము దుఃఖహేతువు అను నియమ మేదీ లేదు గాన రాజు తన మనస్సుతో నిర్ణయించుకొని ఈ పని చేసినాడు. మనము కూడ సమ్మతించినాము. ఇప్పుడు శత్రువు విషయమున సాహసము చేసి ఏ లోపమును తీర్చవలెను ? 10

మూ. ఏకస్యైవాభియానే తు హేతుర్యః ప్రాహృతస్త్వయా,
తత్రాప్యనుపపన్నం తే వక్ష్యామి యదసాధు చ. 11

ప్ర. అ. ఏకస్యైవ=నీ ఒకనియొక్కయే, అభియానే=యుద్ధమునకై వెళ్లుటయందు, త్వయా=నీచేత, యః=ఏ, హేతుః=హేతువు, ప్రాహృతః=చెప్పబడినతో, తత్రాపి=దానియందు కూడ, యత్=ఏది, అనుపపన్నమ్=ఉపపన్నముకాదో, అసాధు చ=చెడ్డదో దానిని గూర్చి, తే= నీకు, వక్ష్యామి=చెప్పెదను.

తా. నీ వొక్కడవే శత్రువు మీదికి దండెత్తి వెళ్లు విషయమున నీవు ఏ హేతువును చెప్పినావో దానిలో కూడ యుక్తము కానిది, చెడ్డదీ అయిన అంశమును నీకు చెప్పెదను. 11

మూ. యేన పూర్వం జనస్థానే బహవోఽతిబలా హతాః,
రాక్షసా రాఘవం తం త్వం కథమేకో జయిష్యసి. 12

ప్ర. అ. పూర్వమ్=పూర్వము, జనస్థానే=జనస్థానమునందు, యేన= ఏ రాముని చేత, అతిబలాః=గొప్ప బలము గల, బహవః=చాలమంది, రాక్షసాః= రాక్షసులు, హతాః=చంపబడినారో, తమ్=అట్టి, రాఘవమ్=రాముణ్ణి, త్వమ్=నీవు, ఏకః=ఒక్కడవు, కథమ్=ఎట్లు, జయిష్యసి=జయించగలవు ?

తా. పూర్వము జనస్థానమునందు చాలమంది మహాబలవంతులైన రాక్షసులను చంపిన రాముణ్ణి నీవు ఒక్కడవు ఎట్లు జయించగలవు. 12

మూ. యే పురా నిర్జితాస్తేన జనస్థానే మహౌజసః,
రాక్షసాంస్తాన్పురే సర్వాన్ భీతానద్య న పశ్యసి. 13

ప్ర. అ. పురా=పూర్వము, జనస్థానే=జనస్థానమునందు, మహౌజసః= గొప్ప తేజస్సు గల, యే=ఏ రాక్షసులు, నిర్జితాః=జయింపబడిరో, భీతాన్= భయపడిన, సర్వాన్=సమస్తమైన, తాన్ రాక్షసాన్=ఆ రాక్షసులను, అద్య=ఇప్పుడు, పురే=పట్టణమునందు, న పశ్యసి=చూచుటలేదా ?

రాక్షసు లందరూ ఇప్పుడు భయభ్రాంతులై లంకలో నివసించుచున్నారు. వాళ్లను నీవు చూచుటలేదా ! 13

మూ. తం సింహమివ సంక్రుద్ధం రామం దశరథాత్మజమ్,
సర్పం సుప్తమహో బుద్ధ్వా ప్రబోధయితుమిచ్ఛసి. 14

ప్ర. అ. సంక్రుద్ధమ్=కోపించిన, సింహమివ=సింహము వలె ఉన్న వాడు, దశరథాత్మజమ్=దశరథుని కుమారుడు అయిన, తం రామమ్=ఆ రాముణ్ణి, సుప్తమ్=నిద్రించుచున్న, సర్పమ్=సర్పమునుగా, బుద్ధ్వా=తెలిసి ఉండి కూడ, ప్రబోధయితుమ్=మేల్కొలుపుటకు, ఇచ్ఛసి=కోరుచున్నావు.

తా. కోపించిన సింహమువంటి ఆ రాముడు నిద్రపోవుచున్న సర్పమువంటివాడు అని తెలిసి ఉండి కూడ నీవు ఆతనిని మేల్కొలుపుటకు కోరుచున్నావు ! 14

మూ. జ్వలన్తం తేజసా నిత్యం క్రోధేన చ దురాసదమ్,
కస్తం మృత్యుమివాసహ్యమాసాదయితు మర్హతి. 15

ప్ర. అ. తేజసా=తేజస్సుతో, నిత్యమ్=నిత్యమూ, జ్వలన్తమ్= ప్రజ్వలించుచున్నవాడు, క్రోధేన=క్రోధముచేత, దురాసదమ్=ఎదిరింప శక్యము కాని వాడూ, మృత్యుమివ=మృత్యువు వలె, అసహ్యమ్=సహింప శక్యము కానివాడు అయిన, తమ్=ఆ రాముణ్ణి, కః=ఎవడు, ఆసాదయితుమ్=సమీపించుటకు, అర్హతి=తగిఉన్నాడు ?

తా. రాముడు తేజస్సుతో నిత్యమూ ప్రజ్వలించుచున్నట్లుండును. కోపము వచ్చినపుడు ఎవ్వరిచేతను ఎదిరింప శక్యము కానివాడు. మృత్యుదేవతవలె సహింప శక్యము కానివాడు. అట్టి రాముణ్ణి ఎవడు సమీపించగలడు ? 15

మూ. సంశయస్థ మిదం సర్వం శత్రోః ప్రతిసమాసనే,
ఏకస్య గమనం తత్ర న హి మే రోచతే భృశమ్. 16

ప్ర. అ. శత్రోః=శత్రువుయొక్క, ప్రతిసమాసనే=ఎదిరించుటయందు, ఇదం సర్వమ్=ఇది అంతా, సంశయస్థమ్=సంశయమునందున్నది. ఏకస్య= ఒక్కనియొక్క, తత్ర=అక్కడికి, గమనమ్=వెళ్లుట, మే=నాకు, భృశమ్=మిక్కిలి, న రోచతే హి=ఇష్టముకాదు.

నీవు ఒంటరిగా యుద్ధమునకు వెళ్లుట నాకు ఏ మాత్రము ఇష్టము కాదు. 16

మూ. హీనార్థస్తు సమృద్ధార్థం కో రిపుం ప్రాకృతం యథా,
నిశ్చిత్య జీవితత్యాగే వశమానేతుమిచ్ఛతి. 17

ప్ర. అ. హీనార్థః=క్షీణించిన బలము గల, కః=ఎవడు, జీవితత్యాగే= జీవితమును విడచుటయందు, నిశ్చిత్య=నిశ్చయించి, సమృద్ధార్థమ్= సమృద్ధమైన బలము గల, రిపుమ్=శత్రువును, ప్రాకృతం యథా=సామాన్యుణ్ణి వలె, వశమ్ ఆనేతుమ్=వశము పొందించుకొనుటకు, ఇచ్ఛతి=కోరును.

తా. క్షీణించిన బలము గలవాడు ఎవడైనా ప్రాణాలకు తెగించి, సమృద్ధమైన బలము గల శత్రువును, సామాన్యుణ్ణి వలె వశము చేసికొనుటకు ప్రయత్నించునా ? 17

మూ. యస్య నాస్తి మనుష్యేషు సదృశో రాక్షసోత్తమ,
కథమాశంససే యోద్ధుం తుల్యేనేన్ద్రవివస్వతోః. 18

ప్ర. అ. రాక్షసోత్తమ=రాక్షసులలో ఉత్తముడవైన కుంభకర్ణుడా ! యస్య= ఎవనికి, సదృశః=సమానమైనవాడు, మనుష్యేషు=మనుష్యులలో, నాస్తి=లేడో, ఇన్ద్రవివస్వతోః=ఇంద్రునికి సూర్యునికి, తుల్యేన=సమానుడైన అట్టి రామునితో, యోద్ధుమ్=యుద్ధము చేయుటకు, కథమ్=ఎట్లు, ఆశంససే=కోరుచున్నావు ?

తా. కుంభకర్ణుడా ! ఏ రామునితో సమానుడైనవాడు మనుష్యులలో లేడో, ఇంద్రసూర్యులతో సమానుడైన అట్టి రామునితో యుద్ధము చేయవలె నని ఎట్లు అనుకొనుచున్నావు ? 18

మూ. ఏవముక్త్వా తు సంరబ్ధం కుమ్భకర్ణం మహోదరః,
ఉవాచ రక్షసాం మధ్యే రావణం లోకరావణమ్. 19

ప్ర. అ. మహోదరః=మహోదరుడు, రక్షసామ్=రాక్షసులయొక్క, మధ్యే=మధ్యయందు, సరబ్ధమ్=తొందరగా, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, లోకరావణమ్=లోకములను, ఏడిపించిన, రావణమ్=రావణుని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. రాక్షసుల మధ్య మహోదరుడు కుంభకర్ణునితో, చాల తొందరపాటుతో, ఇట్లు పలికి, లోకములను ఏడ్పించిన రావణునితో ఇట్లనెను. 19

మూ. లబ్ధ్వా పురస్తా ద్వైదేహీం కిమర్థం త్వం విలమ్బసే,

ప్ర. అ. పురస్తాత్=నీ ఎదురుగ, వైదేహీమ్=సీతను, లబ్ధ్వా=పొంది (ఉంచుకొని), త్వమ్=నీవు, కిమ్=ఎందుకు, విలమ్బసే=ఆలస్యము చేయుచున్నావు? ఇచ్ఛసి యది=నీవు ఇచ్ఛయించినట్లయితే, తదా=అప్పుడు, సీతా=సీత, తే=నీకు, వశగా=వశమును పొందునది, భవిష్యతి=కాగలదు.

తా. నీ ఎదురుగా సీతను ఉంచుకొని ఎందుకు ఆలస్యము చేయుచున్నావు ? నీవు అనుకున్నచో సీత నీకు తప్పక లొంగిపోగలదు. 20

మూ. దృష్టః కశ్చిదుపాయో మే సీతోపస్థానకారకః,
రుచిత శ్చేత్త్వయా బుద్ధ్యా రాక్షసేన్ద్ర తతః శృణు. 21

ప్ర. అ. రాక్షసేన్ద్ర=రాక్షసరాజా ! సీతోపస్థానకారకః=సీత వచ్చునట్లుచేయు, కశ్చిత్=ఒకానొక, ఉపాయః=ఉపాయము, మే=నాకు, దృష్టః=చూడబడినది. త్వయా=నీ సంబంధమైన, బుద్ధ్యా=బుద్ధిచేత, రుచితః చేత్=ఇష్టమైనట్లయితే, తతః=పిమ్మట, శృణు=వినుము.

తా. సీత నీ దగ్గరకు వచ్చు ఉపాయ మొకటి నాకు తోచినది. అది నీ బుద్ధికి కూడ ఇష్టమైనచో వినుము. 21

మూ. అహం ద్విజిహ్వః సంహ్రాదీ కుమ్భకర్ణో వితర్దనః,
పఞ్చ రామవధాయైతే నిర్యాన్తీత్యవఘోషయ. 22

ప్ర. అ. అహమ్=నేను, ద్విజిహ్వః=ద్విజిహ్వుడు, సంహ్రాదీ=సంహ్రాది, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, వితర్దనః=వితర్దనుడు, ఏతే=ఈ, పఞ్చ=ఐదుగురూ, రామవధాయ=రాముని చంపుటకు, నిర్యాన్తి= బయలుదేరి వెళ్లుచున్నారు, ఇతి=అని, అవఘోషయ=చాటింపు వేయించుము.

తా. మహోదరుడు, ద్విజిహ్వుడు, సంహ్రాది, కుంభకర్ణుడు, వితర్దనుడు, ఈ ఐదుగురూ రాముణ్ణి చంపుటకై బయలుదేరి వెళ్లుచున్నారు అను చాటింపు వేయించుము. 22

మూ. తతో గత్వా వయం యుద్ధం దాస్యామస్తస్య యత్నతః,
జేష్యామో యది తే శత్రూన్ నోపాయైః కార్యమస్తి నః. 23

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వయమ్=మేము, గత్వా=వెళ్లి, యత్నతః=ప్రయత్నపూర్వకముగా, తస్య=వానికి, యుద్ధమ్=యుద్ధమును, దాస్యామః=ఇచ్చెదము. తే=నీయొక్క, శత్రూన్=శత్రువులను, జేష్యామః యది=జయించినట్లయితే, నః=మనకు, ఉపాయైః= ఉపాయములచేత, కార్యమ్=పని,

తా. పిమ్మట మేము వెళ్లి ప్రయత్నపూర్వకముగా ఆతనితో యుద్ధము చేసెదము. మేము నీ శత్రువులను జయించగల్గినచో మన కింక ఉపాయములతో పని లేదు. 23

మూ. అథ జీవతి నః శత్రుర్వయం చ కృతసంయుగాః,
తతః సమభిపత్స్యామో మనసా యత్సమీక్షితమ్. 24

ప్ర. అ. అథ=లేక, నః=మనయొక్క, శత్రుః=శత్రువు, జీవతి= జీవించి ఉన్నట్లయితే, కృతసంయుగాః=చేయబడిన యుద్ధము గల, వయం చ=మేము, తతః=అటుపిమ్మట, మనసా=మనస్సుచేత, యత్=ఏది, సమీక్షితమ్=చూడబడినదో దానిని, సమభిపత్స్యామః=పొందగలము.

తా. అట్లు కాక శత్రువు జీవించియే ఉన్నచో యుద్ధము చేసిన మేము మనస్సులో ఆలోచించినట్లు చేసెదము. 24

మూ. వయం యుద్ధా దిహైష్యామో రుధిరేణ సముక్షితాః,
విదార్య స్వతనుం బాణై రామనామాఙ్కితైః శరైః. 25

ప్ర. అ. వయమ్=మేము, రామనామాఙ్కితైః=రాముని పేరుచేత చిహ్నితములైన, బాణైః=బాణములచేతను, శరైః=శరములచేతను, స్వతనుమ్= తమ శరీరమును, విదార్య=చీల్చి, రుధిరేణ=రక్తముచేత, సముక్షితాః= పూయబడిన వారమై, యుద్ధాత్=యుద్ధమునుండి, ఇహ=ఇక్కడికి, ఏష్యామః=వచ్చెదము.

తా. మేము రామనామముచేత చిహ్నితములైన బాణములచేత ఇతర బాణములచేత మా శరీరములు చీల్చుకొని, రక్తముచేత తడిసి యుద్ధమునుండి ఇక్కడికి వచ్చెదము. 25

మూ. భక్షితో రాఘవోఽస్మాభిర్లక్ష్మణశ్చేతి వాదినః,
తవ పాదౌ గ్రహీష్యామస్త్వం నః కామం ప్రపూరయ. 26

ప్ర. అ. అస్మాభిః=మాచేత, రాఘవః=రాముడు, లక్ష్మణశ్చ=లక్ష్మణుడు, భక్షితః=భక్షింపబడినాడు, ఇతి=అని, వాదినః=పలుకుచు, తవ=నీయొక్క, పాదౌ=పాదములను, గ్రహీష్యామః=గ్రహించెదము. త్వమ్=నీవు, నః=మాయొక్క, కామమ్=కోరికను, ప్రపూరయ=నింపుము.

తా. "మేము రామలక్ష్మణులను భక్షించివేసినాము" అని పలుకుచు నీ పాదములకు నమస్కారము చేసెదము. అప్పుడు నీవు పారితోషికాదులు

మూ. తతోఽవఘోషయ పురే గజస్కన్ధేన పార్థివ,
హతో రామః సహ భ్రాత్రా ససైన్య ఇతి సర్వతః. 27

ప్ర. అ. పార్థివ=రాజా ! తతః=అటుపిమ్మట, ససైన్యః=సైన్యముతో కూడిన, రామః=రాముడు, భ్రాత్రా సహ=సోదరునితో కూడ, హతః=చంపబడినాడు, ఇతి=అని, పురే=పట్టణమునందు, సర్వతః=అంతటా, గజస్కన్ధే=ఏనుగ మూపునందు, అవఘోషయ=చాటింపువేయించుము.

తా. రాజా ! పిమ్మట "రాముడు, ఆతని సోదరుడు, సైన్యము నశింపచేయబడినారు" అని ఏనుగ వీపుపై ఎక్కిన మనిషిచేత పట్టణములో అంతటా చాటింపు వేయించుము. 27

మూ. ప్రీతో నామ తతో భూత్వా భృత్యానాం త్వమరిందమ,
భోగాంశ్చ పరివారాంశ్చ కామాన్వసు చ దాపయ. 28

ప్ర. అ. అరిందమ=శత్రువినాశకుడా ! త్వమ్=నీవు, ప్రీతో నామ=సంతోషించి నట్లు, భూత్వా=అయి, తతః=అటుపిమ్మట, భృత్యానామ్= భృత్యులకు, భోగాన్ చ=భోగములను, పరివారాంశ్చ=పరివారములను, కామాన్=కోరిన వస్తువులను, వసు చ=ధనమును, దాపయ=ఇప్పించుము.

తా. ఓ ! శత్రుసంహారకుడా ! పిమ్మట నీవు సంతోషించుచున్నట్లు అభినయించుచు నీ భృత్యులందరికీ భోగములను, పరివారములను, కామములను, ధనమును ఇప్పించుము. 28

మూ. తతో మాల్యాని వాసాంసి వీరాణామనులేపనమ్,
దేయం చ బహు యోధేభ్యః స్వయం చ ముదితః పిబ. 29

ప్ర. అ. తతః=అటుపిమ్మట, మాల్యాని=మాలలు, వాసాంసి= వస్త్రములు, వీరాణామ్=వీరులయొక్క, అనులేపనమ్=దేహమునకు పూసుకొనే సుగంధ ద్రవ్యము, బహు=అధికముగా, యోధేభ్యః=యోధులకొరకు, దేయమ్=ఇవ్వదగినది, స్వయమ్=స్వయముగా, ముదితః=సంతోషించినవాడవై, పిబ=త్రాగుము.

తా. పిమ్మట యోధులకు పుష్పమాలలు, వస్త్రములు, వీరులు దేహమునకు పూసుకొను అనులేపనమూ అధికముగా ఇచ్చి, ఆనందముతో నీవు కూడ మద్యపానము చేయుము. 29

మూ. తతోఽస్మిన్ బహులీభూతే కౌలీనే సర్వతోగతే,
[illegible] 30

ప్రవిశ్యాశ్వాస్య చాపి త్వం సీతాం రహసి సాన్త్వయ,
ధనధాన్యైశ్చ కామైశ్చ రత్నైశ్చైనాం ప్రలోభయ. 31

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ససుహృత్=స్నేహితులతో కూడిన, రామః=రాముడు, రాక్షసైః=రాక్షసులచేత, భక్షితః=భక్షింపబడినాడు, ఇతి=అని, అస్మిన్=ఈ, బహులీభూతే=వ్యాప్తమైన, కౌలీనే=ప్రవాదము, సర్వతోగతే=అంతటా వ్యాపించినదై, విశ్రుతే=ప్రసిద్ధమైన దగుచుండగా, త్వమ్=నీవు, ప్రవిశ్య=ప్రవేశించి, సీతామ్=సీతను, ఆశ్వాస్య=ఓదార్చి, రహసి=రహస్యమునందు, సాన్త్వయ=బ్రతిమాలుము. ఏనామ్=ఈమెను, ధనధాన్యైశ్చ=ధనధాన్యములచేతను, కామైశ్చ=కామములచేతను, రత్నైశ్చ= శ్రేష్ఠములైన వస్తువులచేతను, ప్రలోభయ=లోభపెట్టుము.

తా. "మిత్రసమేతుడైన రాముడు రాక్షసులచేత భక్షింపబడినాడు" అను ఈ ప్రవాదము అంతటా వ్యాపించి ప్రసిద్ధమైన పిమ్మట నీవు లోపల ప్రవేశించి సీతను ఓదార్చి రహస్యమునందు బ్రతిమాలుకొనుము. ధనధాన్యములు, రత్నములు చూపి లోభపెట్టుము. 31

మూ. అనయోపధయా రాజన్ భయశోకానుబన్ధయా,
అకామా త్వద్వశం సీతా నష్టనాథా గమిష్యతి. 32

ప్ర. అ. రాజన్=రాజా ! భయశోకానుబన్ధయా=భయశోకముల అనుబంధము గల, అనయా=ఈ, ఉపధయా=కపటోపాయముచేత, నష్టనాథా= నశించిననాథుడు గల, సీతా=సీత, అకామా=కోరిక లేనిదైనను, త్వద్వశమ్= నీ వశమును, గమిష్యతి=పొందగలదు.

తా. రాజా ! భయమునూ శోకమునూ కూడ కలిగించు ఈ కపటోపాయముచేత, నాథుడు నశించిన సీత ఇష్టము లేకున్నను నీకు వశమగును. 32

మూ. రమణీయం హి భర్తారం వినష్టమధిగమ్య సా,
నైరాశ్యాత్ స్త్రీలఘుత్వాచ్చ త్వద్వశం ప్రతిపత్స్యతే. 33

ప్ర. అ. సా=ఆమె, రమణీయమ్=సుందరుడైన, భర్తారమ్=భర్తను, వినష్టమ్=నశించినవానినిగా, అధిగమ్య=తెలిసికొని, నైరాశ్యాత్=నిరాశాభావమువలన, స్త్రీలఘుత్వాచ్చ=స్త్రీయొక్క లఘుత్వమువలన, త్వద్వశమ్=నీ వశమును, ప్రతిపత్స్యతే=పొందగలదు.

తా. సుందరుడైన భర్త మరణించి నట్లు తెలిసికొనిన ఆ సీత

మూ. సా పురా సుఖసంవృద్ధా సుఖార్హా దుఃఖకర్శితా,
త్వయ్యధీనం సుఖం జ్ఞాత్వా సర్వథోపగమిష్యతి. 34

ప్ర. అ. పురా=పూర్వము, సుఖసంవృద్ధా=సుఖముతో పెరిగినదీ, సుఖార్హా=సుఖమునకు తగినదీ, దుఃఖకర్శితా=దుఃఖముచేత కృశించినది అయిన, సా=ఆమె, సుఖమ్=సుఖమును, త్వయి=నీయందు, అధీనమ్= అధీనమైనదానినిగా, జ్ఞాత్వా=తెలిసికొని, సర్వథా=అన్ని విధములా, ఉపగమిష్యతి=చేరగలదు.

తా. ఆ సీత పూర్వము సుఖాలతో పెరిగినది. సుఖపడుటకు తగినది. కాని దుఃఖాలతో కృశించిపోయినది. అట్టి ఆమె తన సుఖ మంతా నీమీదనే ఆధారపడి ఉన్న దని గ్రహించి నిన్ను చేరగలదు. 34

మూ. ఏతత్సునీతం మమ దర్శనేన
రామం హి దృష్ట్వైవ భవేదనర్థః,
ఇహైవ తే సేత్స్యతి మోత్సుకోభూ
ర్మహానయుద్ధేన సుఖస్య లాభః. 35

ప్ర. అ. ఏతత్=ఇది, మమ=నాయొక్క, దర్శనేన=ఆలోచనచేత, సునీతమ్=బాగా నిశ్చయింపబడినది. రామమ్=రాముణ్ణి, దృష్ట్వైవ=చూడగానే, అనర్థః=అనర్థము, భవేత్ హి=అగును కదా ! తే=నీకు, అయుద్ధేన=యుద్ధముచేయకుండగనే, సుఖస్య=సుఖముయొక్క, మహాన్=గొప్ప, లాభః=లాభము, ఇహైవ=ఇక్కడనే, సేత్స్యతి=సిద్ధించగలదు. ఉత్సుకః=ఔత్సుక్యము చెందినవాడవు, మా భూః=అవకుము.

తా. నేను బాగా ఆలోచించి ఇట్లు నిర్ణయించినాను. రాముణ్ణి చూడగానే అనర్థము కలుగును. నీవు ఇక్కడ ఉండగానే యుద్ధము చేయకుండగనే గొప్ప సుఖము లభించును. విచారించకుము. 35

మూ. అనష్టసైన్యో హ్యనవాప్తసంశయో
రిపూనయుద్ధేన జయన్ జనాధిప,
యశశ్చ పుణ్యం చ మహన్మహీపతిః
శ్రియం చ కీర్తిం చ చిరం సమశ్నుతే.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే చతుఃషష్టితమః సర్గః.

ప్ర. అ. జనాధిప=రాజా ! అనష్టసైన్యః=నశించని సైన్యము కలవాడై, అనవాప్తసంశయః=పొందబడని సంశయము కలవాడై, అయుద్ధేన=యుద్ధము

రాజు, మహత్=గొప్పదైన, యశశ్చ=యశస్సును, పుణ్యం చ=పుణ్యమును, శ్రియం చ=ఐశ్వర్యమును, కీర్తిం చ=ప్రసన్నత్వమును, చిరమ్=చిరకాలము, అశ్నుతే=పొందును.

తా. రాజా ! సైన్యము నశించకుండగా, సంశయమునకు అవకాశము లేకుండగా, యుద్ధము చేయకుండగానే శత్రువులను జయించు రాజునకు చిరకాలము గొప్ప యశస్సు, పుణ్యము, ఐశ్వర్యము, మనస్సుకు ప్రసాదమూ లభించును. 36

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో అరువదినాల్గవ సర్గ సమాప్తము.

అథ పఞ్చషష్టితమః సర్గః

[కుంభకర్ణుడు యుద్ధమునకు బయలుదేరుట.]

మూ. స తథోక్తస్తు నిర్భర్త్స్య కుమ్భకర్ణో మహోదరమ్,
అబ్రవీద్రాక్షసశ్రేష్ఠం భ్రాతరం రావణం తతః. 1

ప్ర. అ. తథా=అట్లు, ఉక్తః=పలకబడిన, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, మహోదరమ్=మహోదరుణ్ణి, నిర్భర్త్స్య=జళిపించి, తతః=అటుపిమ్మట, రాక్షస శ్రేష్ఠమ్=రాక్షసులలో శ్రేష్ఠుడైన, రావణమ్=రావణుని గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. కుంభకర్ణుడు మహోదరుని మాటలు విన్న పిమ్మట అతనిని జళిపించి, రాక్షసశ్రేష్ఠుడైన రావణునితో ఇట్లు పలికెను. 1

మూ. సోఽహం తవ భయం ఘోరం వధాత్తస్య దురాత్మనః,
రామస్యాద్య ప్రమార్జామి నిర్వైరో హి సుఖీ భవ. 2

ప్ర. అ. సః అహమ్=అట్టి నేను, దురాత్మనః=దురాత్ముడైన, తస్య రామస్య=ఆ రామునియొక్క, వధాత్=వధవలన, తవ=నీయొక్క, ఘోరమ్=ఘోరమైన, భయమ్=భయమును, అద్య=నేడు, ప్రమార్జామి=తుడిచివేసెదను. నిర్వైరః=వైరము లేనివాడవై, సుఖీ=సుఖవంతుడవు, భవ=అగుము.

తా. నేను దురాత్ముడైన ఆ రాముణ్ణి చంపి ఘోరమైన నీ భయమును తొలగించెదను. వైరము పోయి సుఖముగా ఉండుము. 2

మూ. గర్జన్తి న వృథా శూరా నిర్జలా ఇవ తోయదాః,
పశ్య సంపద్యమానం తు గర్జితం యుధి కర్మణా. 3

ప్ర. అ. శూరాః=శూరులు, నిర్జలాః=జలము లేని, తోయదాః ఇవ=మేఘములు వలె, వృథా=వ్యర్థముగా, న గర్జన్తి=గర్జించరు. యుధి=యుద్ధమునందు, కర్మణా=పనిచేత, సంపద్యమానమ్=ఏర్పడుచున్న, గర్జితమ్=గర్జితమును, పశ్య=చూడుము.

తా. శూరులు నీళ్లు లేని మేఘముల వలె వ్యర్థముగా గర్జించరు. యుద్ధములో పని చేసినపిమ్మట గర్జనము చేయనున్నాను; చూడుము. 3

మూ. న మర్షయన్తి చాత్మానం సంభావయితుమాత్మనా,
అదర్శయిత్వా శూరాస్తు కర్మ కుర్వన్తి దుష్కరమ్. 4

ప్ర. అ. శూరాః=శూరులు, ఆత్మానమ్=తమను, ఆత్మనా=తమచేత, సంభావయితుమ్=గౌరవించుకొనుటకు, న మర్షయన్తి=సహించరు. అదర్శ

యిత్వా=చూపకుండగా, దుష్కరమ్=చేయ శక్యము కాని, కర్మ=కర్మను, కుర్వన్తి=చేయుదురు.

తా. శూరులు తమను తాము పొగడుకొనుటకు ఇచ్ఛగింపరు. పైకి చెప్పకుండగానే చేయ శక్యము కాని కర్మను చేయుదురు. 4

మూ. విక్లబానాం హ్యబుద్ధీనాం రాజ్ఞాం పణ్డితమానినామ్,
రోచతే త్వద్వచో నిత్యం కథ్యమానం మహోదర. 5

ప్ర. అ. మహోదర=మహోదరుడా! విక్లబానామ్=వ్యాకులులు, పణ్డితమానినాన్=పండితుల మను అభిమానము కలవారు, అబుద్ధీనామ్=బుద్ధి లేనివారూ అయిన, రాజ్ఞామ్=రాజులకు, కథ్యమానమ్=చెప్పబడుచున్న, త్వద్వచః=నీ వచనము, నిత్యమ్=ఎల్లప్పుడూ, రోచతే=ఇష్టమగును.

తా. మహోదరుడా ! నీ మాటలు వ్యాకులమైన మనస్సు గల బుద్ధి లేని, పండితుల మనే అభిమానము గల రాజులకు ఇష్ట మగును. 5

మూ. యుద్ధే కాపురుషైర్నిత్యం భవద్భిః ప్రియవాదిభిః,
రాజానమనుగచ్ఛద్భిః సర్వం కృత్యం వినాశితమ్. 6

ప్ర. అ. యుద్ధే=యుద్ధమునందు, కాపురుషైః=నీచపురుషులు, నిత్యమ్=ఎల్లప్పుడూ, ప్రియవాదిభిః=ప్రియమును పలుకువారు, రాజానమ్=రాజును, అనుగచ్ఛద్భిః=అనుసరించుచున్నవారూ అయిన, భవద్భిః=మీచేత, సర్వమ్=సమస్తమైన, కృత్యమ్=కృత్యము, వినాశితమ్=నశింపచేయబడినది.

తా. మీరందరూ యుద్ధములో పిరికిపందలు. ఎల్లప్పుడూ ప్రియముగా మాటలాడుచు రాజును అనుసరించుచుందురు. అట్టి మీరందరూ కార్యమును చెడగొట్టినారు. 6

మూ. రాజశేషా కృతా లఙ్కా క్షీణః కోశో బలం హతమ్,
రాజానమిమమాసాద్య సుహృచ్చిహ్నమమిత్రకమ్. 7

ప్ర. అ. సుహృచ్చిహ్నమ్=స్నేహితుల చిహ్నము మాత్రమే గల, అమిత్రకమ్=మిత్రులులేని, ఇమమ్=ఈ, రాజానమ్=రాజును, ఆసాద్య=పొంది, కోశః=ధనాగారము, క్షీణః=క్షీణించినది; బలమ్=సేన, హతమ్=చంపబడినది. లఙ్కా=లంక, రాజశేషా=రాజు మాత్రమే శేషము కలదిగా, కృతా=చేయబడినది.

తా. పేరుకు మాత్రమే స్నేహితు లున్న, వాస్తవమున స్నేహితులు

మూ. ఏష నిర్యామ్యహం యుద్ధముద్యతః శత్రునిర్జయే,
దుర్నయం భవతామద్య సమీకర్తుం మహాహవే. 8

ప్ర. అ. ఏషః అహమ్=ఈ నేను, శత్రునిర్జయే=శత్రువులను జయించుటయందు, ఉద్యతః=ఉద్యుక్తుడనై, ఆహవే=యుద్ధమునందు, అద్య=నేడు, భవతామ్=మీయొక్క, దుర్నయమ్=దుష్టనీతిని, సమీకర్తుమ్=సమము చేయుటకు, యుద్ధమ్=యుద్ధమును గూర్చి, నిర్యామి=బయలుదేరి వెళ్లుచున్నాను.

తా. నే నిప్పుడు శత్రువులను జయించుటకు ఉద్యుక్తుడనై మీ దుష్టనీతిని పరిదిద్దుటకై యుద్ధమునకు బయలుదేరుచున్నాను.

మూ. ఏవముక్తవతో వాక్యం కుమ్భకర్ణస్య ధీమతః,
ప్రత్యువాచ తతో వాక్యం ప్రహసన్రాక్షసాధిపః. 9

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, ఉక్తవతః=పలికిన, ధీమతః=బుద్ధిమంతుడైన, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, వాక్యమ్=వాక్యమును, (విని), తతః=అటుపిమ్మట, రాక్షసాధిపః=రాక్షసరాజు, ప్రహసన్=నవ్వుచు, వాక్యమ్=వాక్యమును, ప్రత్యువాచ=తిరిగిపలికెను.

తా. బుద్ధిమంతుడైన కుంభకర్ణుని మాటలు విని రాక్షసరాజు నవ్వుచు ఇట్లనెను. 9

మూ. మహోదరోఽయం రామాత్తు పరిత్రస్తో న సంశయః,
న హి రోచయతే తాత యుద్ధం యుద్ధవిశారద. 10

ప్ర. అ. యుద్ధవిశారద=యుద్ధములో నేర్పు గలవాడా ! తాత=తండ్రీ ! అయమ్=ఈ, మహోదరః=మహోదరుడు, రామాత్=రామునినుండి, పరిత్రస్తః=భయపడినాడు; సంశయః=సంశయము, న=లేదు. యుద్ధమ్=యుద్ధమును, న రోచయతే హి=ఇష్టపడుటలేదు కదా!

తా. యుద్ధములో సమర్థుడవైన ఓ ! తమ్ముడా ! ఈ మహోదరుడు రామునికి భయపడుచున్నాడు; సందేహము లేదు. అందుచేతనే యుద్ధానికి ఇష్టపడుటలేదు. 10

మూ. కశ్చిన్మే త్వత్సమో నాస్తి సౌహృదేన బలేన చ,
గచ్ఛ శత్రువధాయ త్వం కుమ్భకర్ణ జయాయ చ. 11

ప్ర. అ. కుమ్భకర్ణ=కుంభకర్ణుడా ! సౌహృదేన=స్నేహముచేతను, బలేన చ=బలముచేతను, త్వత్సమః=నీతో సమానుడు, కశ్చిత్=ఎవ్వడూ, మే=నాకు,

చ=జయముకొరకు, గచ్ఛ=వెళ్లుము.

తా. కుంభకర్ణుడా ! స్నేహముచేతను, బలముచేతను నీతో సమానుడు ఎవ్వడూ నాకు లేదు. శత్రువులను సంహరించి జయము సంపాదించుటకు వెళ్లుము. 11

మూ. శయానః శత్రునాశార్థం భవాన్ సంబోధితో మయా,
అయం హి కాలః సుమహాన్ రాక్షసానామరిందమ. 12

ప్ర. అ. అరిందమ=శత్రునాశకుడా ! శయానః=నిద్రించుచున్న, భవాన్=నీవు, శత్రునాశార్థమ్=శత్రువుల నాశముకొరకై, మయా=నాచేత, సంబోధితః=లేపబడితివి. అయమ్=ఇది, రాక్షసానామ్=రాక్షసులకు, సుమహాన్=చాల గొప్పదైన, కాలః హి=కాలము కదా ?

తా. నిద్రించుచున్న నిన్ను నేను శత్రుసంహారము చేయుటకై లేపితిని. ఓ ! శత్రుసంహారకా ! ఇది రాక్షసులకు చాల ప్రధానమైన సమయము. 12

మూ. తద్గచ్ఛ శూలమాదాయ పాశహస్త ఇవాన్తకః,
వానరాన్ రాజపుత్రౌ చ భక్షయాదిత్యతేజసౌ. 13

ప్ర. అ. తత్=ఆ కారణమువలన, శూలమ్=శూలమును, ఆదాయ=గ్రహించి, పాశహస్తః=పాశము హస్తమునందు గల, అన్తకః ఇవ=యముడు వలె, గచ్ఛ=వెళ్లుము. వానరాన్=వానరులను, ఆదిత్యతేజసౌ=సూర్యునివంటి తేజస్సు గల, రాజపుత్రౌ చ=రాజపుత్రులను, భక్షయ=భక్షించుము.

తా. అందుచేత శూలము ధరించి పాశము చేతిలో ఉన్న యముడు వలె వెళ్లుము. వానరులను, సూర్యునివంటి తేజస్సు గల ఆ రాజపుత్రులను భక్షించివేయుము. 13

మూ. సమాలోక్య తు తే రూపం విద్రవిష్యన్తి వానరాః,
రామలక్ష్మణయోశ్చాపి హృదయే ప్రస్ఫుటిష్యతః. 14

ప్ర. అ. తే=నీయొక్క, రూపమ్=రూపమును, సమాలోక్య=చూచి, వానరాః=వానరులు, విద్రవిష్యన్తి=పారిపోగలరు. రామలక్ష్మణయోః= రామలక్ష్మణులయొక్క, హృదయే చాపి=గుండెలు కూడ, ప్రస్ఫుటిష్యతః= బ్రద్దలైపోవును.

తా. నీ రూపమును చూడగానే వానరులు పారిపోయెదరు. రామలక్ష్మణుల గుండెలు పగిలిపోవును. 14

మూ. ఏవముక్త్వా మహాతేజాః కుమ్భకర్ణం మహాబలమ్,

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రాక్షసపుంగవః=రాక్షసశ్రేష్ఠుడు, మహాబలమ్=గొప్ప బలము గల, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా=పలికి, ఆత్మానమ్=తనను, పునః=మరల, జాతమ్ ఇవ=పుట్టినవానిని వలె, మేనే=తలచెను.

తా. గొప్ప తేజస్సు గల ఆ రావణుడు మహాబలశాలియైన కుంభకర్ణునితో ఇట్లు పలికి తాను మరల పుట్టినట్లు తలచెను. 15

మూ. కుమ్భకర్ణబలాభిజ్ఞో జానంస్తస్య పరాక్రమమ్,
బభూవ ముదితో రాజా శశాఙ్క ఇవ నిర్మలః. 16

ప్ర. అ. కుమ్భకర్ణబలాభిజ్ఞః=కుంభకర్ణుని బలమును ఎరిగినవాడు, తస్య=వాని యొక్క, పరాక్రమమ్=పరాక్రమమును, జానన్=తెలిసికొన్నవాడు అయిన, రాజా=రాజు, ముదితః=సంతోషించినవాడై, శశాఙ్కః ఇవ=చంద్రుడు వలె, నిర్మలః=నిర్మలుడుగా, బభూవ=ఆయెను.

తా. కుంభకర్ణుని బలపరాక్రమములు తెలిసిన ఆ రావణుడు సంతోషించుచు చంద్రుడు వలె ప్రసన్నుడై ఉండెను. 16

మూ. ఇత్యేవముక్తః సంహృష్టో నిర్జగామ మహాబలః,
రాజ్ఞస్తు వచనం శ్రుత్వా యోద్ధుముద్యుక్తవాంస్తదా. 17

ప్ర. అ. ఇత్యేవమ్=ఇట్లు, ఉక్తః=పలకబడిన, మహాబలః=గొప్ప బలము గల ఆ కుంభకర్ణుడు, సంహృష్టః=సంతోషించినవాడై, నిర్జగామ=బయలుదేరెను. రాజ్ఞః=రాజుయొక్క, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, తదా=అప్పుడు, యోద్ధుమ్=యుద్ధముచేయుటకు, ఉద్యుక్తవాన్= ఉద్యమించెను.

తా. మహాబలశాలియైన కుంభకర్ణుడు తన అన్న ఈ విధముగా పలుకగా సంతోషించి బయలుదేరెను. రాజు మాటలు విని అప్పుడు యుద్ధము చేయుటకు ఉద్యుక్తుడయ్యెను. 17

మూ. ఆదదే నిశితం శూలం వేగాచ్ఛత్రునిబర్హణః,
సర్వకాలాయసం దీప్తం తప్తకాఞ్చనభూషణమ్. 18

ప్ర. అ. శత్రునిబర్హణః=శత్రుసంహారకుడైన కుంభకర్ణుడు, సర్వకాలాయసమ్=పూర్తిగా ఇనుముతో చేయబడిన, దీప్తమ్=ప్రకాశించుచున్న, తప్తకాఞ్చనభూషణమ్=పరిశుద్ధమైన బంగారము అలంకారము గల, నిశితమ్=వాడియైన, శూలమ్=శూలమును, వేగాత్=వేగమువలన, ఆదదే=గ్రహించెను.

తయారుచేయబడిన, ప్రజ్వలించుచున్న, శుద్ధమైన బంగారు అలంకారములు గల వాడియైన శూలమును వేగముగా గ్రహించెను. 18

మూ. ఇన్ద్రాశనిసమప్రఖ్యం వజ్రప్రతిమగౌరవమ్,
దేవదానవగన్ధర్వయక్షపన్నగసూదనమ్. 19
రక్తమాల్యమహాధామ స్వతశ్చోద్గతపావకమ్,
ఆదాయ విపులం శూలం శత్రుశోణితరఞ్జితమ్. 20
కుమ్భకర్ణో మహాతేజా రావణం వాక్యమబ్రవీత్.

ప్ర. అ. మహాతేజాః=గొప్ప తేజస్సు గల, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, ఇన్ద్రాశనిసమప్రఖ్యమ్=ఇంద్రుని వజ్రాయుధముతో సమానమైన కాంతి గల, వజ్రప్రతిమగౌరవమ్=వజ్రముతో సమానమైన బరువు గల, దేవదానవగన్ధర్వయక్షపన్నగసూదనమ్=దేవతలను, దానవులను, గంధర్వులను, యక్షులను, పన్నగులను పీడించిన, రక్తమాల్యమహాధామ=ఎఱ్ఱని మాలికలు గొప్ప తేజస్సు గల, స్వతః=స్వతఃసిద్ధముగా, ఉద్గతపావకమ్=బయలుదేరుచున్న అగ్ని గల, శత్రుశోణితరఞ్జితమ్=శత్రువుల రక్తముచేత రంజింపచేయబడిన, విపులమ్=పెద్దదైన, శూలమ్=శూలమును, ఆదాయ=గ్రహించి, రావణమ్=రావణునిగూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. గొప్ప తేజస్సు గల కుంభకర్ణుడు చాల పెద్దదైన శూలమును గ్రహించి రావణునితో ఇట్లనెను. ఆ శూలము కాంతీ, బరువూ ఇంద్రుని వజ్రము కాంతితోను, బరువుతోను సమముగా ఉండెను. అది అనేకపర్యాయములు దేవ - దానవ - గంధర్వ - యక్ష - పన్నగులను నశింపచేసెను. ఎఱ్ఱని మాలికలతో అలంకరించిన, గొప్ప తేజస్సు గల ఆ శూలమునుండి సహజముగానే మంటలు చెలరేగుచుండెను. అది శత్రువుల రక్తముచేత రంజింపబడి ఉండెను. 19, 20

మూ. గమిష్యామ్యహమేకాకీ తిష్ఠత్విహ బలం మహత్, 21
అద్య తాన్ క్షుధితః క్రుద్ధో భక్షయిష్యామి వానరాన్.

ప్ర. అ. అహమ్=నేను, ఏకాకీ=ఒంటరిగా, గమిష్యామి=వెళ్లెదను. మహత్=గొప్పదైన, బలమ్=సైన్యము, ఇహ=ఇక్కడనే, తిష్ఠతు=ఉండుగాక. క్షుధితః=ఆకలిగొన్న, క్రుద్ధః=కోపించిన నేను, అద్య= ఇప్పుడు, తాన్=ఆ, వానరాన్=వానరులను, భక్షయిష్యామి=భక్షించెదను.

తా. ఈ సైన్యమంతా ఇక్కడనే ఉండుగాక. నే నొక్కడనే వెళ్లెదను.

మూ. కుమ్భకర్ణవచః శ్రుత్వా రావణో వాక్యమబ్రవీత్, 22
సైన్యైః పరివృతో గచ్ఛ శూలముద్గరపాణిభిః.

ప్ర. అ. కుమ్భకర్ణవచః=కుంభకర్ణుని వచనమును, శ్రుత్వా=విని, రావణః=రావణుడు, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను. శూలముద్గరపాణిభిః=శూలములు ముద్గరములు హస్తములందు గల, సైన్యైః=సైన్యములతో, పరివృతః=కూడినవాడవై, గచ్ఛ=వెళ్లుము.

తా. కుంభకర్ణుని మాటలు విని రావణుడు ఇట్లు పలికెను- "శూలములు, ముద్గరములు ధరించిన సైనికులతో కలిసి వెళ్లుము". 22

మూ. వానరా హి మహాత్మానః శూరాః సువ్యవసాయినః, 23
ఏకాకినం ప్రమత్తం వా నయేయుర్దశనైః క్షయమ్.

ప్ర. అ. మహాత్మానః=పెద్ద శరీరము గల, శూరాః=శూరులైన, సువ్యవసాయినః=మంచి నిర్ణయము గల, వానరాః=వానరులు, ఏకాకినమ్=ఒంటరిగా ఉన్నా, ప్రమత్తం వా=ఏమరిపాటుతో ఉన్నా, దశనైః=దంతములచేత, క్షయమ్=నాశమును, నయన్తి=పొందించెదరు.

తా. "పెద్ద దేహములు గలవారును, శూరులు, మంచి ప్రయత్నము చేయువారు అయిన వానరులు ఒంటరిగా ఉన్నవానినైనా, ఏమరిపాటుతో ఉన్నవానినైనా దంతాలచేత కొరికి చంపివేయుదురు." 23

మూ. తస్మాత్పరమదుర్ధర్షః సైన్యైః పరివృతో వ్రజ, 24
రక్షసామహితం సర్వం శత్రుపక్షం నిషూదయ.

ప్ర. అ. తస్మాత్=ఆ కారణమువలన, సైన్యైః=సైన్యములతో, పరివృతః=కూడినవాడవై, పరమదుర్ధర్షః=మిక్కిలి ఎదిరింప శక్యము కానివాడవై, వ్రజ=వెళ్లుము. రక్షసామ్=రాక్షసులకు, అహితమ్=హితము కాని, సర్వమ్=సమస్తమైన, శత్రుపక్షమ్=శత్రుపక్షమును, నిషూదయ=నశింపచేయుము.

తా. "అందువలన సైన్యములతో కలిసి మిక్కిలి జయింప శక్యము కానివాడవై వెళ్లి రాక్షసులకు అపకారము చేయుచున్న శత్రుపక్షము నంతను నశింపచేయుము." 24

మూ. అథాసనాత్సముత్పత్య స్రజం మణికృతాన్తరామ్, 25
ఆబబన్ధ మహాతేజాః కుమ్భకర్ణస్య రావణః.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, రావణః=రావ

రామ్=మాణిక్యములచేత చేయబడిన మధ్యభాగములు గల, స్రజమ్=మాలను, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునకు, ఆబబన్ధ=కట్టెను.

తా. పిమ్మట మహాతేజఃశాలియైన రావణుడు ఆసనమునుండి లేచి మధ్య మధ్య మణులు కట్టిన మాలను కుంభకర్ణునకు కట్టెను. 25

మూ. అఙ్గదాన్యఙ్గులీవేష్టాన్వరాణ్యాభరణాని చ, 26
హారం చ శశిసంకాశమాబబన్ధ మహాత్మనః.

ప్ర. అ. అఙ్గదాని=బాహుపురులను, అఙ్గులీవేష్టాన్=ఉంగరములను, వరాణి=శ్రేష్ఠములైన, ఆభరణాని చ=ఆభరణములను, శశిసంకాశమ్=చంద్రునితో సమానమైన, హారం చ=హారమును, మహాత్మనః=ఆ మహాత్మునకు, ఆబబన్ధ=కట్టెను.

తా. మహాత్ముడైన కుంభకర్ణునకు బాహుపురులను, ఉంగరములను, శ్రేష్ఠములైన అలంకారములను, చంద్రుని వంటి హారమును కట్టెను. 26

మూ. దివ్యాని చ సుగన్ధీని మాల్యదామాని రావణః, 27
గాత్రేషు సజ్జయామాస శ్రోత్రయోశ్చాస్య కుణ్డలే.

ప్ర. అ. రావణః=రావణుడు, అస్య=వీనియొక్క, గాత్రేషు=అవయవములయందు, దివ్యాని=శ్రేష్ఠములైన, సుగన్ధీని=మంచి సువాసన గల, మాల్యదామాని=మాలలను, శ్రోత్రయోః=చెవులయందు, కుణ్డలే చ=కుండలములను, సజ్జయామాస=కూర్చెను.

తా. రావణుడు ఆతని అవయవములయందు దివ్యములు, మంచి సువాసన గలవి అయిన పుష్పమాలలను, చెవులకు కుండలములను కట్టించెను.

మూ. కాఞ్చనాఙ్గదకేయూరనిష్కాభరణభూషితః, 28
కుమ్భకర్ణో బృహత్కర్ణః సుహుతోఽగ్నిరివాబభౌ.

ప్ర. అ. కాఞ్చనాఙ్గదకేయూరనిష్కాభరణభూషితః=బంగారు అంగదములచేత, కేయూరములచేత, వక్షఃస్థలాభరణముచేత ఇతరాలంకారములచేత అలంకరింపబడిన, బృహత్కర్ణః=పెద్ద చెవులు గల, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, సుహుతః= బాగా హోమముచేయబడిన, అగ్నిరివ=అగ్ని వలె, ఆబభౌ=ప్రకాశించెను.

తా. బంగారు అంగదములు, కేయూరములు, వక్షఃస్థలాలంకారము మొదలైన అలంకారములచేత అలంకరించబడి, పెద్ద చెవులు గల ఆ కుంభకర్ణుడు బాగుగా హోమముచేసిన అగ్నివలె ప్రకాశించెను. 28

మూ. శ్రోణీసూత్రేణ మహతా మేచకేన విరాజతా, 29
అమృతోత్పాదనే నద్ధో భుజఙ్గేనేవ మన్దరః.

ప్ర. అ. మహతా=పెద్దదైన, మేచకేన=నల్లని, విరాజతా= ప్రకాశించుచున్న, శ్రోణీసూత్రేణ=నడుమునకు కట్టిన త్రాడుతో, అమృతోత్పాదనే=అమృతమును పుట్టించు సమయమునందు, భుజంగేన=సర్పముచేత, నద్ధః=కట్టబడిన, మన్దరః ఇవ=మందరపర్వతము వలె ఉండెను.

తా. ప్రకాశించుచున్న నల్లని పెద్ద నడుము త్రాడుతో ఆతడు అమృతమును పుట్టించు సమయమునందు వాసుకిచేత కట్టబడిన మందరపర్వతము వలె ఉండెను. 29

మూ. స కాఞ్చనం భారసహం నివాతం
విద్యుత్ప్రభం దీప్తమివాత్మభాసా,
ఆబధ్యమానః కవచం రరాజ
సంధ్యాభ్రసంవీత ఇవాద్రిరాజః. 30

ప్ర. అ. కాఞ్చనమ్=బంగారము వికారమైన, భారసహమ్=భారమును సహించు, నివాతమ్=శస్త్రములచేత భేదింప శక్యము కాని, విద్యుత్ప్రభమ్=మెరుపు వంటి కాంతి గల, ఆత్మతేజసా=తన తేజస్సుచేత, దీప్తమివ=ప్రజ్వలించుచున్నది వలె ఉన్న, కవచమ్=కవచమును, ఆబధ్యమానః=కట్టుకొనుచున్న, సః=ఆతడు, సంధ్యాభ్రసంవీతః=సంధ్యాకాలమేఘములచేత ఆవరింపబడిన, అద్రిరాజః ఇవ=పర్వతరాజు వలె, రరాజ=ప్రకాశించెను.

తా. ఆతడు బంగారు కవచమును ధరించెను. అది శస్త్రప్రహారముల భారమును సహించేదిగాను, శస్త్రములకు అభేద్యముగాను ఉండెను. మెరుపుల వంటి కాంతితో తన తేజస్సుచేత మండుచున్నదా అన్నట్లు ఉండెను. అట్టి కవచమును ధరించుటచే ఆతడు చుట్టూ సంధ్యాకాలమేఘములు అలముకొన్న పర్వతరాజువలె ప్రకాశించెను. 30

మూ. సర్వాభరణసర్వాఙ్గః శూలపాణిః స రాక్షసః,
త్రివిక్రమకృతోత్సాహో నారాయణ ఇవాబభౌ. 31

ప్ర. అ. సర్వాభరణసర్వాఙ్గః=సమస్తఅలంకారములు సకల అవయవములయందూ గల, శూలపాణిః=శూలము హస్తమునందు గల, సః=ఆ, రాక్షసః=రాక్షసుడు, త్రివిక్రమకృతోత్సాహః=మూడు పాదన్యాసములకై చేయబడిన ఉత్సాహము గల, నారాయణః ఇవ=నారాయణుడు వలె, ఆబభౌ=ప్రకాశించెను.

శూలమును హస్తమునందు ధరించిన ఆ కుంభకర్ణుడు మూడు అడుగులు వేయుటకు ఉత్సాహము చూపుచున్న నారాయణుడు వలె ప్రకాశించెను. 31

మూ. భ్రాతరం సంపరిష్వజ్య కృత్వా చాపి ప్రదక్షిణమ్,
ప్రణమ్య శిరసా తస్మై ప్రతస్థే స మహాబలః. 32

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, సః=అతడు, భ్రాతరమ్=సోదరుణ్ణి, సంపరిష్వజ్య=కౌగలించుకొని, ప్రదక్షిణమ్=ప్రదక్షిణము, కృత్వా చాపి=చేసి, తస్మై=ఆతనికి, శిరసా=శిరస్సుతో, ప్రణమ్య=నమస్కరించి, ప్రతస్థే=ప్రయాణమాయెను.

తా. గొప్ప బలము గల ఆ కుంభకర్ణుడు సోదరుని కౌగలించుకొని, ప్రదక్షిణము చేసి, శిరస్సు వంచి నమస్కరించి బయలుదేరెను. 32

మూ. నిష్పతన్తం మహాకాయం మహానాదం మహాబలమ్,
తమాశీర్భిః ప్రశస్తాభిః ప్రేషయామాస రావణః. 33

ప్ర. అ. నిష్పతన్తమ్=బయలుదేరుచున్న, మహానాదమ్=గొప్ప ధ్వని గల, మహాకాయమ్=గొప్ప శరీరము గల, మహాబలమ్=గొప్ప బలము గల, తమ్=ఆతనిని, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, ప్రశస్తాభిః=ప్రశస్తములైన, ఆశీర్భిః=ఆశీర్వాదములతో, ప్రేషయామాస=పంపెను.

తా. గొప్ప ధ్వని చేయుచు బయలుదేరి వెళ్లుచున్న, మహాబలశాలియైన, పెద్ద శరీరము గల కుంభకర్ణుణ్ణి రావణుడు ఆశీర్వదించి పంపెను.

మూ. శఙ్ఖదున్దుభినిర్ఘోషైః సైన్యైశ్చాపి వరాయుధైః,
తం గజైశ్చ తురంగైశ్చ స్యన్దనైశ్చామ్బుదస్వనైః, 34
అనుజగ్ముర్మహాత్మానో రథినో రథినాం వరమ్.

ప్ర. అ. మహాత్మానః=గొప్ప బుద్ధి గల, రథినః=రథికులు, రథినామ్=రథికులలో, వరమ్=శ్రేష్ఠుడైన, తమ్=ఆతనిని, శఙ్ఖదున్దుభినిర్ఘోషైః=శంఖములయొక్క దుందుభులయొక్క ధ్వనులచేతను, వరాయుధైః=శ్రేష్ఠమైన ఆయుధములు గల, సైన్యైః చ=సైన్యములతోను, గజైశ్చ=ఏనుగులతోను, తురంగైశ్చ=గుఱ్ఱములతోను, అమ్బుదస్వనైః=మేఘములవంటి ధ్వని గల, స్యన్దనైశ్చ=రథములతోను, అనుజగ్ముః=అనుసరించి వెళ్లిరి.

తా. గొప్ప బుద్ధి గల రథికులు రథికులలో శ్రేష్ఠుడైన ఆ కుంభకర్ణుణ్ణి శంఖముల దుందుభుల ధ్వనులతోను, శ్రేష్ఠమైన ఆయుధములు గల సైన్యములతోను, ఏనుగులతోను, గుఱ్ఱములతోను, మేఘములవంటి ధ్వనిగల రథములతోను అనుసరించి వెళ్లిరి. 34

మూ. సర్పైరుష్ట్రైః ఖరైశ్చైవ సింహద్విపమృగద్విజైః,
అనుజగ్ముశ్చ తం ఘోరం కుమ్భకర్ణం మహాబలమ్. 35

ప్ర. అ. ఘోరమ్=భయంకరుడు, మహాబలమ్=గొప్ప బలము కలవాడూ అయిన, తమ్=ఆ, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, సర్పైః= సర్పములచేతను, ఉష్ట్రైః=ఒంటెల చేతను, ఖరైశ్చైవ=గాడిదలచేతను, సింహద్విపమృగద్విజైః=సింహములచేతను ఏనుగులచేతను మృగములచేతను పక్షులచేతను, అనుజగ్ముః=అనుసరించివెళ్లిరి.

తా. ఆ రాక్షసులు మహాబలశాలియైన భయంకరుడైన ఆ కుంభకర్ణుణ్ణి అనుసరించి, సర్పములు, ఒంటెలు, గాడిదలు, సింహములు, ఏనుగులు, లేళ్లు, పక్షులు ఎక్కి వెళ్లిరి. 35

మూ. స పుష్పవర్షైరవకీర్యమాణో
ధృతాతపత్రః శితశూలపాణిః,
మదోత్కటః శోణితగన్ధమత్తో
వినిర్యయౌ దానవదేవశత్రుః. 36

ప్ర. అ. ధృతాతపత్రః=ధరించబడిన ఛత్రము కలవాడు, శితశూలపాణిః= వాడియైన శూలము హస్తమునందు కలవాడు, మదోత్కటః=మదముచేత తీవ్రముగా ఉన్నవాడు, శోణితగన్ధమత్తః=రక్తపు వాసనచేత మదించినవాడు, దానవదేవశత్రుః= దానవులకు దేవతలకు శత్రువూ అయిన, సః=ఆ కుంభకర్ణుడు, పుష్పవర్షైః= పుష్పవర్షములచేత, అవకీర్యమాణః=చల్లబడుచు, వినిర్యయౌ=బయులుదేరెను.

తా. దానవులకు దేవతలకు శత్రువైన ఆ కుంభకర్ణుడు వాడియైన శూలమును హస్తమునందు ధరించి వెళ్లుచుండగా ఆతని శిరస్సుపై ఛత్రము పట్టిరి. పుష్పవర్షము కురిపించుచుండిరి. మదముచేత సహజముగానే తీవ్రముగా ఉండు అతడు రక్తగంధముచే మదించి ఉండెను. 36

మూ. పదాతయశ్చ బహవో మహానాదా మహాబలాః,
అన్వయూ రాక్షసా భీమా భీమాక్షాః శస్త్రపాణయః. 37

ప్ర. అ. మహానాదాః=గొప్ప నాదము గలవారు, మహాబలాః=గొప్ప బలము గలవారు, భీమాః=భయంకరులు, భీమాక్షాః=భయంకరములైన నేత్రములు గలవారు, శస్త్రపాణయః=ఆయుధములు హస్తములందు గలవారు అయిన, బహవః=చాలమంది, రాక్షసాః=రాక్షసులు, పదాతయః=కాలిబటులై, అన్వయుః=అనుసరించి వెళ్లిరి.

కల్గించు నేత్రములు గల చాలమంది రాక్షసులు ఆయుధములు ధరించి కాలినడకతో ఆతనిని అనుసరించి వెళ్లిరి. 37

మూ. రక్తాక్షాః సుమహాకాయా నీలాఞ్జనచయోపమాః,
శూలానుద్యమ్య ఖడ్గాంశ్చ విశితాంశ్చ పరశ్వధాన్. 38
భిన్దిపాలాంశ్చ పరిఘాన్ గదాశ్చ ముసలాని చ,
తాలస్కన్ధాంశ్చ విపులాన్క్షేపణీయాన్ దురాసదాన్. 39

ప్ర. అ. రక్తాక్షాః=ఎఱ్ఱని కళ్లు గలవారు, సుమహాకాయాః=చాల పెద్ద శరీరములు కలవారు, నీలాఞ్జనచయోపమాః=నల్లని కాటుకరాసుల వంటి వారు అయిన రాక్షసులు, శూలాన్=శూలములను, ఖడ్గాంశ్చ=ఖడ్గములను, విశితాన్=వాడియైన, పరశ్వధాన్=గండ్రగొడ్డళ్లను, భిన్దిపాలాంశ్చ=భిందిపాలములను, పరిఘాన్=పరిఘలను, గదాశ్చ=గదలను, ముసలాని చ=రోకళ్లను, క్షేపణీయాన్=విసరవలసిన, దురాసదాన్=ఎదిరింప శక్యము కాని, విపులాన్=విశాలములైన, తాలస్కన్ధాంశ్చ=తాటిచెట్ల మానులను,ఉద్యమ్య=ఎత్తి, (ఆతనిని అనుసరించి వెళ్లిరి).

తా. ఎఱ్ఱని కళ్లు, చాల పెద్దవైన దేహములు గల, నల్లని కాటుక గుట్టల వంటి ఆకారములు గల రాక్షసులు శూలములు, ఖడ్గములు, వాడియైన గండ్రగొడ్డళ్లు, భిందిపాలములు, పరిఘలు, గదలు, రోకళ్లు, దూరమునుండి విసరదగిన ఎదిరింప శక్యము కాని పెద్ద తాటిచెట్ల మానులు గ్రహించి ఆతనిని అనుసరించి వెళ్లిరి. 38, 39

మూ. అథాన్యద్వపురాదాయ దారుణం ఘోరదర్శనమ్,
నిష్పపాత మహాతేజాః కుమ్భకర్ణో మహాబలః. 40
ధనుఃశతపరీణాహః స షట్ఛతసముచ్ఛ్రితః,
రౌద్రః శకటచక్రాక్షో మహాపర్వతసంనిభః. 41

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మహాతేజాః=గొప్ప తేజస్సు గల, మహాబలః=గొప్ప బలము గల, సః కుమ్భకర్ణః=ఆ కుంభకర్ణుడు, దారుణమ్=దారుణమైన, ఘోరదర్శనమ్=భయంకరమైన దర్శనము గల, అన్యత్=మరియొక, వపుః=శరీరమును, ఆదాయ=గ్రహించి, ధనుఃశతపరీణాహః=నూరు ధనస్సుల చుట్టుకొలతకలవాడై, షట్ఛతసముచ్ఛ్రితః=ఆరు వందల ధనస్సులు ఎత్తైనవాడై, శకటచక్రాక్షః=బండి చక్రముల వంటి నేత్రములు గలవాడై, మహాపర్వతసంనిభః=మహాపర్వతముతో సమానుడై, రౌద్రః=భయంకరుడై, నిష్పపాత=బయలుదేరెను.

తా. గొప్ప తేజస్సు గల మహాబలశాలియైన ఆ కుంభకర్ణుడు

బయలుదేరెను. ఆతని శరీరము చుట్టుకొలత నూరు ధనస్సులు (రెండు వందల గజములు), ఎత్తు ఆరు వందల ధనస్సులు ఉండెను. బండిచక్రమువంటి నేత్రములతో భయంకరుడైన ఆతడు మహాపర్వతము వలె ఉండెను. 40, 41

మూ. సంనిపత్య చ రక్షాంసి దగ్ధశైలోపమో మహాన్,
కుమ్భకర్ణో మహావక్త్రః ప్రహసన్నిదమబ్రవీత్. 42

ప్ర. అ. దగ్ధశైలోపమః=కాల్చబడిన పర్వతముతో సమానుడు, మహాన్=చాల పెద్ద శరీరము గలవాడు, మహావక్త్రః=గొప్ప నోరు గలవాడు అయిన, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, రక్షాంసి=రాక్షసులను, సంనిపత్య=సమీపించి, ప్రహసన్=నవ్వుచు, అబ్రవీత్=పలికెను.

తా. పెద్ద దేహము, విశాలమైన ముఖము గలిగి కాల్చినపర్వతము వలె ఉన్న కుంభకర్ణుడు రాక్షసులను సమీపించి, నవ్వుచు ఇట్లు పలికెను.

మూ. అద్య వానరముఖ్యానాం తాని యూథాని భాగశః,
నిర్దహిష్యామి సంక్రుద్ధః పతఙ్గానివ పావకః. 43

ప్ర. అ. అద్య=ఇప్పుడు, సంక్రుద్ధః=కోపించిన నేను, వానరముఖ్యానామ్=వానరశ్రేష్ఠులయొక్క, తాని=ఆ, యూథాని=గుంపులను, భాగశః=భాగముల ప్రకారము, పావకః=అగ్ని, పతఙ్గానివ=మిడతలను వలె, నిర్దహిష్యామి=కాల్చెదను.

తా. కోపించిన నేను ఇప్పుడు, అగ్ని మిడతలను వలె, వానరశ్రేష్ఠుల గుంపులను భాగములుగా చేసి కాల్చివేసెదను. 43

మూ. నాపరాధ్యన్తి మే కామం వానరా వనచారిణః,
జాతిరస్మద్విధానాం సా పురోద్యానవిభూషణమ్. 44

ప్ర. అ. వనచారిణః=వనమునందు సంచరించు, వానరాః=వానరులు, మే=నాకు, నాపరాధ్యన్తి కామమ్=ఏ మాత్రము అపరాధము చేయుటలేదు. సా జాతిః=ఆ వానరజాతి, అస్మద్విధానామ్=మనవంటివారియొక్క పురోద్యానవిభూషణమ్=పురమునందలి ఉద్యానములకు అలంకారము.

తా. వనములో సంచరించే వానరులు నిజానికి నాకేమీ అపరాధము చేయలేదు. ఆ వానరజాతి మనవంటి వాళ్ల పురములోని ఉద్యానములకు అలంకారము. 44

మూ. పురరోధస్య మూలం తు రాఘవః సహలక్ష్మణః,
హతే తస్మిన్ హతం సర్వం తం వధిష్యామి సంయుగే. 45

పురరోధస్య=పట్టణమును ముట్టడించుటకు, మూలమ్=కారణము. తస్మిన్=ఆ రాముడు, హతే=చంపబడినవాడగుచుండగా, సర్వమ్=అంతా, హతమ్=చంపబడినది. సంయుగే=యుద్ధమునందు, తమ్=ఆ రాముణ్ణి, వధిష్యామి=చంపగలను.

తా. ఈ పట్టణమును ముట్టడించుటకు లక్ష్మణసహితుడైన రాముడే మూలకారణము. ఆతనిని చంపినచో అందరినీ చంపినట్లే. అందుచేత అతనిని చంపెదను. 45

మూ. ఏవం తస్య బ్రువాణస్య కుమ్భకర్ణస్య రాక్షసాః,
వాదం చక్రుర్మహాఘోరం కమ్పయన్త ఇవార్ణవమ్. 46

ప్ర. అ. తస్య కుమ్భకర్ణస్య=ఆ కుంభకర్ణుడు, ఏవమ్=ఇట్లు, బ్రువాణస్య=పలుకుచుండగా, రాక్షసాః=రాక్షసులు, అర్ణవమ్=సముద్రమును, కమ్పయన్తః ఇవ=కంపింపచేయుచున్నవారు వలె, ఘోరమ్=భయంకరమైన, నాదమ్=ధ్వనిని, చక్రుః=చేసిరి.

తా. ఆ కుంభకర్ణు డిట్లు పలుకుచుండగా రాక్షసులు సముద్రమును కంపింపచేయుచున్నారా అన్నట్లు భయంకరమైన ధ్వని చేసిరి. 46

మూ. తస్య నిష్పతతస్తూర్ణం కుమ్భకర్ణస్య ధీమతః,
బభూవుర్ఘోరరూపాణి నిమిత్తాని సమన్తతః. 47

ప్ర. అ. ధీమతః=బుద్ధిమంతుడైన, తస్య కుమ్భకర్ణస్య=ఆ కుంభకర్ణుడు, తూర్ణమ్=శీఘ్రముగా, నిష్పతతః=బయలుదేరుచుండగా, సమన్తతః=అంతటా, ఘోరరూపాణి=మిక్కిలి ఘోరమైన, నిమిత్తాని=శకునములు, బభూవుః=అయినవి.

తా. బుద్ధిమంతుడైన కుంభకర్ణుడు బయలుదేరుచున్నప్పుడు చాల భయంకరములైన దుఃశకునములు కనబడినవి. 47

మూ. ఉల్కాశనియుతా మేఘా బభూవుర్గర్దభారుణాః,
ససాగరవనా చైవ వసుధా సమకమ్పత. 48

ప్ర. అ. ఉల్కాశనియుతాః=కొరవులతోను పిడుగులతోను కూడిన, గర్దభారుణాః=గాడిదవలె బూడిద రంగు గల, మేఘాః=మేఘములు, బభూవుః=ఏర్పడినవి. ససాగరవనా=సముద్రముతోను అడవులతోను కూడిన, వసుధా చ=భూమి కూడ, సమకమ్పత=కంపించెను.

తా. ఉల్కలతోను, పిడుగులతోను కూడిన గాడిద రంగు మేఘములు

మూ. ఘోరరూపాః శివా నేదుః సజ్వాలకబలైర్ముఖైః,
మణ్డలాన్యపసవ్యాని బబన్ధుశ్చ విహంగమాః. 49

ప్ర. అ. ఘోరరూపాః=ఘోరమైన రూపము గల, శివాః=నక్కలు, సజ్వాలకబలైః=జ్వాలాపిండములతో కూడిన, ముఖైః=ముఖములతో, నేదుః=అరచినవి. విహంగమాః=పక్షులు, అపసవ్యాని=అపసవ్యములైన, మండలాని=మండలములను, బబన్ధుః=కట్టినవి.

తా. భయంకరములైన రూపములు గల నక్కలు నిప్పు ముద్దలతో కూడిన నోళ్లతో అరచినవి. పక్షులు అపసవ్యముగా మండలాకారమున తిరిగినవి.

మూ. నిష్పపాత చ గృధ్రోఽస్య శూలే వై పథి గచ్ఛతః,
ప్రాస్ఫురన్నయనం చాస్య సవ్యో బాహురకమ్పత. 50

ప్ర. అ. పథి=మార్గమునందు, గచ్ఛతః=వెళ్లుచున్న, అస్య=ఈ కుంభకర్ణునియొక్క, శూలే=శూలమునందు, గృధ్రః=గ్రద్ద, నిష్పపాప=వాలెను. అస్య=వీనియొక్క, నయనమ్=నేత్రము, ప్రాస్ఫురత్=అదిరెను. సవ్యః=ఎడమదైన, బాహుః=బాహువు, అకమ్పత=కంపించెను.

తా. మార్గమునందు నడచి వెళ్లుచున్న ఆతని శూలముమీద గ్రద్ద వాలెను. ఆతని ఎడమకన్ను, చెయ్యీ అదరెను. 50

మూ. నిష్పపాత తదా చోల్కా జ్వలన్తీ భీమనిఃస్వనా,
ఆదిత్యో నిష్ప్రభశ్చాసీన్న వాతి చ సుఖోఽనిలః. 51

ప్ర. అ. తదా=అప్పుడు, జ్వలన్తీ=మండుచున్న, భీమనిఃస్వనా=భయంకరమైన ధ్వని గల, ఉల్కా=ఉల్క(అగ్నిపిండము), నిష్పపాత=పడెను. ఆదిత్యః చ=సూర్యుడు కూడ, నిష్ప్రభః=కాంతివిహీనుడు, ఆసీత్=ఆయెను. అనిలః=వాయువు, సుఖః=సుఖకరముగా, న వాతి చ=వీచుటలేదు.

తా. అప్పుడు భయంకరమైన ధ్వనితో మండుచున్న ఉల్క పడెను. సూర్యుడు కాంతివిహీను డయ్యెను. వాయువు సుఖముగా వీచుటలేదు. 51

మూ. అచిన్తయన్ మహోత్పాతానుదితాన్ రోమహర్షణాన్,
నిర్యయౌ కుమ్భకర్ణస్తు కృతాన్తబలచోదితః. 52

ప్ర. అ. కుమ్భకర్ణః తు=కుంభకర్ణుడైతే, ఉదితాన్=పుట్టిన, రోమహర్షణాన్=రోమాంచము కలిగించు, మహోత్పాతాన్=గొప్ప ఉత్పాతములను (దుశ్శకునములను), అచిన్తయన్=లెక్కచేయనివాడై, కృతాన్తబలచోదితః= దైవబల

తా. కుంభకర్ణుడుమాత్రము రోమాంచజనకములైన కనబడుచున్న ఆ దుఃశకునములను లెక్కచేయక దైవబలముచేత ప్రేరేపింపబడినవాడై బయలుదేరెను. 52

మూ. స లఙ్ఘయిత్వా ప్రాకారం పద్భ్యాం పర్వతసంనిభః,
దదర్శాభ్రఘనప్రఖ్యం వానరానీకమద్భుతమ్. 53

ప్ర. అ. పర్వతసంనిభః=పర్వతముతో సమానుడైన, సః=అతడు, పద్భ్యామ్=పాదములచేత, ప్రాకారమ్=ప్రాకారమును, లఙ్ఘయిత్వా=దాటి, అభ్రఘనప్రఖ్యమ్=మేఘముల గుంపుతో సమానమైన, అద్భుతమ్=ఆశ్చర్యకరమైన, వానరానీకమ్=వానరసేనను, దదర్శ=చూచెను.

తా. పర్వతముతో సమానుడైన ఆ కుంభకర్ణుడు పాదాలచేతనే ప్రాకారమును దాటి మేఘముల గుంపు వలె ఉన్న ఆశ్చర్యకరమైన వానరసేనను చూచెను. 53

మూ. తే దృష్ట్వా రాక్షసశ్రేష్ఠం వానరాః పర్వతోపమమ్,
వాయునున్నా ఇవ ఘనా యయుః సర్వా దిశస్తదా. 54

ప్ర. అ. తే వానరాః=ఆ వానరులు, పర్వతోపమమ్=పర్వతముతో సమానమైన, రాక్షసశ్రేష్ఠమ్=రాక్షసులలో శ్రేష్ఠుడైన కుంభకర్ణుణ్ణి, దృష్ట్వా=చూచి, తదా=అప్పుడు, వాయునున్నాః=వాయువుచేత ఎగురగొట్టబడిన, ఘనాః ఇవ=మేఘములు వలె, సర్వాః=సమస్తమైన, దిశః=దిక్కులను గూర్చి, యయుః=వెళ్లిరి.

తా. పర్వతమువలె ఉన్న ఆ కుంభకర్ణుణ్ణి చూడగానే ఆ వానరులు గాలిచేత ఎగరగొట్టబడిన మేఘముల వలె అన్ని దిక్కులకు పారిపోయిరి. 54

మూ. తద్వానరానీకమతిప్రచణ్డం
దిశో ద్రవద్భిన్నమివాభ్రజాలమ్,
స కుమ్భకర్ణః సమవేక్ష్య హర్షా
న్ననాద భూయో ఘనవద్ఘనాభః. 55

ప్ర. అ. భిన్నమ్=చెదరగొట్టబడిన, అభ్రజాలమ్ ఇవ=మేఘసముదాయము వలె, దిశః=దిక్కులను గూర్చి, ద్రవత్=పరుగెత్తుచున్న, అతిప్రచణ్డమ్=చాల తీవ్రమైన, తత్ వానరానీకమ్=ఆ వానరసైన్యమును, సమవేక్ష్య=చూచి, ఘనాభః=మేఘమువంటి కాంతి గల, సః కుమ్భకర్ణః=ఆ కుంభకర్ణుడు, హర్షాత్=సంతోషమువలన, ఘనవత్=మేఘమువలె, భూయః=మాటిమాటికి, ననాద=ధ్వనిచేసెను.

తా. మేఘము వలె నల్లని ఆకారముగల ఆ కుంభకర్ణుడు

భయంకరమైన ఆ వానరసైన్యమును చూచి, మేఘము వలె బిగ్గరగా గర్జించెను.

మూ. తే తస్య ఘోరం నినదం నిశమ్య
యథా నినాదం దివి వారిదస్య,
పేతుర్ధరణ్యాం బహవః ప్లవంగా
నికృత్తమూలా ఇవ శాలవృక్షాః. 56

ప్ర. అ. దివి=ఆకాశమునందు, వారిదస్య=మేఘముయొక్క, నినాదం యథా=ధ్వనివలె ఉన్న, తస్య=వానియొక్క, ఘోరమ్=భయంకరమైన, నినదమ్=ధ్వనిని, నిశమ్య=విని, తే=ఆ, బహవః=చాలమంది, ప్లవంగాః=వానరులు, నికృత్తమూలాః=భేదించబడిన మొదళ్లు గల, శాలవృక్షాః ఇవ=శాలవృక్షములు వలె, ధరణ్యామ్=నేలమీద, పేతుః=పడిరి.

తా. ఆకాశమునందున్న మేఘముల ధ్వని వలె ఉన్న భయంకరమైన ఆతని ధ్వనిని విని చాలమంది వానరులు మొదళ్లు నరికిన మద్దిచెట్ల వలె నేలమీద కూలిరి. 56

మూ. విపులపరిఘవాన్ స కుమ్భకర్ణో
రిపునిధనాయ వినిఃసృతో మహాత్మా,
కపిగణభయమాదదత్సుభీమం
ప్రభురివ కింకరదణ్డవాన్ యుగాన్తే. 57

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే పఞ్చషష్టితమః సర్గః.

ప్ర. అ. విపులపరిఘవాన్=పెద్ద పరిఘ గల, రిపునిధనాయ=శత్రుసంహారముకొరకు, వినిఃసృతః=బయలుదేరిన, మహాత్మా=మహాత్ముడైన, సః కుమ్భకర్ణః=ఆ కుంభకర్ణుడు, యుగాన్తే=ప్రలయకాలమునందు, కింకరదణ్డవాన్=కింకరుడైన దండము గల, ప్రభురివ=యముడు వలె, సుభీమమ్=చాల భయంకరమైన, కపిగణభయమ్=కపిసముదాయమునకు భయమును, ఆదదత్=ఇచ్చెను.

తా. పెద్ద పరిఘ ధరించి శత్రువినాశము చేయుటకై బయలుదేరిన మహాత్ముడైన ఆ కుంభకర్ణుడు ప్రళయకాలమునందు దండమును కింకరునిగా చేసికొని వచ్చిన యముడు వలె కపిసైన్యమునకు భయంకరమైన భయమును కలిగించెను.

వి. శూలము ధరించి వచ్చినట్లు ఇంతవరకూ చెప్పి ఇక్కడ పరిఘ ధరించినా డని చెప్పబడినది. "కింకరదణ్డవాన్" "భయంకరమైన భయము" ఇత్యాదులు సరిగా లేవు. చివరి శ్లోకములు మూడూ ప్రాచ్యప్రతిలో లేవు.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో అరువదిఐదవ సర్గ సమాప్తము.

అథ షట్షష్టితమః సర్గః

[కుంభకర్ణుణ్ణి చూచి పారిపోవుచున్న వానరులకు ధైర్యము చెప్పి అంగదుడు యుద్ధమునకై ప్రోత్సహించుట, కుంభకర్ణుడు వానరులను సంహరించుట; మరల అంగదుడు వాళ్లను వెనుకకు మరల్చుట.]

మూ. స లఙ్ఘయిత్వా ప్రాకారం గిరికూటోపమో మహాన్,
నిర్యయౌ నగరాత్తూర్ణం కుమ్భకర్ణో మహాబలః. 1

ప్ర. అ. గిరికూటోపమః=పర్వతశిఖరముతో సమానుడు, మహాన్=పెద్ద శరీరప్రమాణము కలవాడు, మహాబలః=గొప్ప బలము కలవాడు అయిన, సః కుమ్భకర్ణః= ఆ కుంభకర్ణుడు, ప్రాకారమ్=ప్రాకారమును, లఙ్ఘయిత్వా=దాటి, తూర్ణమ్= శీఘ్రముగా, నగరాత్=నగరమునుండి, నిర్యయౌ=బయల్వెడలెను.

తా. పర్వతశిఖరము వలె పెద్దదైన శరీరము గల మహాబలవంతుడైన ఆ కుంభకర్ణుడు ప్రాకారమును లంఘించి శీఘ్రముగా నగరమునుండి బయలుదేరెను.

మూ. ననాద చ మహానాదం సముద్రమభినాదయన్,
జనయన్నివ నిర్ఘాతాన్విధమన్నివ పర్వతాన్. 2

ప్ర. అ. నిర్ఘాతాన్=పిడుగులను, జనయన్నివ=జయించుచున్నవాడు వలె, పర్వతాన్=పర్వతములను, విధమన్ ఇవ=ఎగరగొట్టుచున్నవాడు వలె, మహానాదమ్=గొప్ప ధ్వని గల, సముద్రమ్=సముద్రమును, అభినాదయన్= ధ్వనింపచేయుచు, ననాద=ధ్వని చేసెను.

తా. పిడుగులను జయించుచున్నాడా అన్నట్లు, పర్వతములను ఎగరగొట్టుచున్నాడా అన్నట్లు, గొప్ప ధ్వని గల సముద్రము ప్రతిధ్వనించేటట్లు గర్జించెను. 2

మూ. తమవధ్యం మఘవతా యమేన వరుణేన వా,
ప్రేక్ష్య భీమాక్షమాయాన్తం వానరా విప్రదుద్రువుః. 3

ప్ర. అ. మఘవతా=దేవేంద్రునిచేత గాని, యమేన=యమునిచేత గాని, వరుణేన వా=వరుణునిచేత గాని, అవధ్యమ్=చంప శక్యము కాని, భీమాక్షమ్= భయంకరములైన నేత్రములు గల, తమ్=ఆతనిని, ప్రేక్ష్య=చూచి, వానరాః= వానరులు, విప్రదుద్రువుః=పరుగెత్తిరి.

తా. దేవేంద్రునిచేత గాని, యమునిచేత గాని, వరుణునిచేత గాని, చంప శక్యము కాని భయంకరము లైన నేత్రములు గల ఆతనిని చూచి వానరులు

పరుగెత్తిరి.

మూ. తాంస్తు విప్రద్రుతాన్ దృష్ట్వా రాజపుత్రోఽజ్గదోఽబ్రవీత్,
నలం నీలం గవాక్షం చ కుముదం చ మహాబలమ్. 4

ప్ర. అ. విప్రద్రుతాన్=పారిపోవుచున్న, తాన్=వారిని, నలమ్=నలుణ్ణి, నీలమ్=నీలుణ్ణి, గవాక్షం చ=గవాక్షుణ్ణి, మహాబలమ్=గొప్ప బలము గల, కుముదమ్=కుముదుణ్ణి, దృష్ట్వా=చూచి, రాజపుత్రః=రాజపుత్రుడైన, అజ్గదః=అంగదుడు, అబ్రవీత్=పలికెను.

తా. పారిపోవుచున్న నలుడు, నీలుడు, గవాక్షుడు, గొప్ప బలము గల కుముదుడు మొదలైన ఆ వానరులను చూచి రాజపుత్రుడైన అంగదుడిట్లు పలికెను. 4

మూ. ఆత్మనస్తాని విస్మృత్య వీర్యాణ్యభిజనాని చ,
క్వ గచ్ఛత భయత్రస్తాః ప్రాకృతా హరయో యథా. 5

ప్ర. అ. ఆత్మనః=తమయొక్క, తాని=ఆ, వీర్యాణి=పరాక్రమములను, అభిజనాని చ =ఉత్తమవంశాదులను, విస్మృత్య=మరచి, ప్రాకృతాః= సామాన్యులైన, హరయః యథా=వానరులు వలె, భయత్రస్తాః=భయకారణముచేత భయపడినవారై, క్వ=ఎక్కడికి, గచ్ఛత=వెళ్లెదరు ?

తా. మీరు మీ పరాక్రమములను, వంశౌన్నత్యాదులను మరచి, సామాన్యవానరుల వలె భయపడి ఎక్కడికి వెళ్లెదరు ? 5

మూ. సాధు సౌమ్యా నివర్తధ్వం కిం ప్రాణాన్ పరిరక్షథ,
నాలం యుద్ధాయ వై రక్షో మహతీయం విభీషికా. 6

ప్ర. అ. సౌమ్యాః=సౌమ్యులారా ! సాధు=బాగుగా, నివర్తధ్వమ్=మరలండి. ప్రాణాన్=ప్రాణములను, కిమ్=ఎందుకు, పరిరక్షథ=రక్షించెదరు ? రక్షః=ఈ రాక్షసుడు, యుద్ధాయ=యుద్ధముకొరకు, నాలమ్=సమర్థుడు కాడు. ఇయమ్=ఇది, మహతీ=గొప్ప, విభీషికా=భయమును కలిగించు బొమ్మ.

తా. ఓ ! సౌమ్యులారా ! బాగుగా వెనుకకు మరలండి. ప్రాణాలు ఎందుకు రక్షించు కొనెదరు ? ఈ రాక్షసుడు యుద్ధము చేయజాలడు. ఇది భయపెట్టుటకై సృష్టించిన పెద్ద బొమ్మ. 6

మూ. మహతీముత్థితామేనాం రాక్షసానాం విభీషికామ్,
విక్రమాద్విధమిష్యామో నివర్తధ్వం ప్లవంగమాః. 7

ఉత్థితామ్=లేచిన, మహతీమ్=పెద్దదైన, ఏనాం విభీషికామ్=ఈ విభీషికను, విక్రమాత్=పరాక్రమమువలన, విధమిష్యామః=నశింపచేసెదము; నివర్తధ్వమ్=మరలండి.

తా. వానరులారా ! రాక్షసులు లేవదీసిన ఈ పెద్ద విభీషికను పరాక్రమముచేత నశింపచేసెదము; మరలండి. 7

మూ. కృచ్ఛ్రేణ తు సమాశ్వస్య సంగమ్య చ తతస్తతః,
వృక్షాన్ గృహీత్వా హరయః సంప్రతస్థూ రణాజిరమ్. 8

ప్ర. అ. హరయః=వానరులు, కృచ్ఛ్రేణ=కష్టముచేత, సమాశ్వస్య=ధైర్యముతెచ్చుకొని, తతస్తతః=ఆ యా వైపులనుండి, సంగమ్య=ఒక్క చోట కలిసి, వృక్షాన్=వృక్షములను, గృహీత్వా=గ్రహించి, రణాజిరమ్=యుద్ధభూమిని గూర్చి, సంప్రతస్థుః=ప్రయాణమయిరి.

తా. ఆ వానరులు అతికష్టముమీద ధైర్యము తెచ్చుకొని, నాలుగు వైపులనుండి వచ్చి ఒక చోట గుమిగూడి, వృక్షములను గ్రహించి యుద్ధరంగమునకు వెళ్లిరి. 8

మూ. తే నివృత్య తు సంరబ్ధాః కుమ్భకర్ణం వనౌకసః,
నిర్జఘ్నుః పరమక్రుద్ధాః సమదా ఇవ కుఞ్జరాః. 9

ప్ర. అ. తే=ఆ, వనౌకసః=వానరులు, నివృత్య=మరలి వచ్చి, సంరబ్ధాః=తొందరపడుచున్నవారై, పరమక్రుద్ధాః=మిక్కిలి కోపించినవారై, సమదాః=మదముతో కూడిన, కుఞ్జరాః ఇవ=ఏనుగులు వలె, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, నిర్జఘ్నుః=కొట్టిరి.

తా. మదించిన ఏనుగులు వలె ఉన్న ఆ వానరులు తిరిగి వచ్చి తొందరపడుచు, చాల కోపించి ఆ కుంభకర్ణుణ్ణి కొట్టిరి. 9

మూ. ప్రాంశుభిర్గిరి శృఙ్గైశ్చ శిలాభిశ్చ మహాబలః,
పాదపైః పుష్పితాగ్రైశ్చ హన్యమానో న కమ్పతే. 10

ప్ర. అ. ప్రాంశుభిః=ఎత్తైన, గిరిశృఙ్గైశ్చ=పర్వతశిఖరములచేతను, శిలాభిశ్చ=శిలలచేతను, పుష్పితాగ్రైః=పుష్పించిన అగ్రభాగము గల, పాదపైః=వృక్షములచేతను, హన్యమానః=కొట్టబడుచున్న, మహాబలః= గొప్ప బలము గల ఆ కుంభకర్ణుడు, న కమ్పతే=కంపించలేదు.

తా. ఎత్తైన పర్వతశిఖరములతోను, శిలలతోను, పుష్పించిన

కుంభకర్ణుడు కదలలేదు. 10

మూ. తస్య గాత్రేషు పతితా భిద్యన్తే బహవః శిలాః,
పాదపాః పుష్పితాగ్రాశ్చ భగ్నాః పేతుర్మహీతలే. 11

ప్ర. అ. తస్య=వానియొక్క, గాత్రేషు=అవయవములమీద, పతితాః=పడిన, బహవః=అనేకమైన, శిలాః=శిలలు, భిద్యన్తే=బ్రద్దలైపోయినవి. పుష్పితాగ్రాః=పుష్పించిన అగ్రభాగములు గల, పాదపాః=వృక్షములు, భగ్నాః=విరిగినవై, మహీతలే=నేలమీద, పేతుః=పడినవి.

తా. ఆతని అవయవములమీద పడి అనేకమైన శిలలు ముక్కలైపోయెను. పుష్పించిన అగ్రభాగములు గల వృక్షములు విరిగి నేలమీద పడిపోయెను. 11

మూ. సోఽపి సైన్యాని సంక్రుద్ధో వానరాణాం మహౌజసామ్,
మమన్థ పరమాయత్తో వనాన్యగ్నిరివోత్థితః. 12

ప్ర. అ. సః అపి=అతడు కూడ, సంక్రుద్ధః=కోపించినవాడై, పరమాయత్తః=మిక్కిలి ప్రయత్నము చేయుచున్నవాడై, ఉత్థితః=లేచిన, అగ్నిః=అగ్ని, వనానీవ=వనములను వలె, మహౌజసామ్=గొప్ప తేజస్సు గల, వానరాణామ్=వానరులయొక్క, సైన్యాని=సైన్యములను, మమన్థ= మథించెను.

తా. కుంభకర్ణుడు కూడ చాల కోపించి, వానరసైన్యములను, విజృంభించిన అగ్ని వనములను వలె, ప్రయత్నపూర్వకముగా నశింపచేసెను.

మూ. లోహితార్ద్రాస్తు బహవః శేరతే వానరర్షభాః,
నిరస్తాః పతితా భూమౌ తామ్రపుష్పా ఇవ ద్రుమాః. 13

ప్ర. అ. బహవః=చాలమంది, వానరర్షభాః=వానరశ్రేష్ఠులు, లోహితార్ద్రాః=రక్తముచేత తడిసినవారై, నిరస్తాః=పడవేయబడినవారై, భూమౌ=భూమియందు, పతితాః=పడిన, తామ్రపుష్పాః=ఎఱ్ఱని పుష్పములు గల, ద్రుమాః యథా=వృక్షముల వలె, శేరతే=నేలమీద శయనించిరి.

తా. చాలమంది వానరశ్రేష్ఠులు క్రింద పడవేయబడినవారై, రక్తముచేత తడిసి, నేలమీద పడిన ఎఱ్ఱని పుష్పములు గల వృక్షముల వలె పడియుండిరి.

మూ. లఙ్ఘయన్తః ప్రధావన్తో వానరా నావలోకయన్,
కేచిత్సముద్రే పతితాః కేచిద్గగనమాస్థితాః. 14

ప్ర. అ. వానరాః=వానరులు, లఙ్ఘయన్తః=దాటుచు, ప్రధావన్తః=పరుగె

ములో, పతితాః=పడిరి. కేచిత్=కొందరు, గగనమ్=ఆకాశమును, ఆస్థితాః=ఆశ్ర యించిరి.

తా. కొందరు వానరులు దుమికి పారిపోవుచు వెనుకకు చూడలేదు. కొందరు సముద్రములో పడిపోయిరి. కొందరు ఆకాశములోనికి ఎగిరిపోయిరి.

మూ. వధ్యమానాస్తు తే వీరా ఋక్షసేన చ లీలయా,
సాగరం యేన తే తీర్ణాః పథా తేనైవ దుద్రువుః. 15

ప్ర. అ. ఋక్షసేన=ఋక్షసునిచేత, లీలయా=అనాయాసముగా, వధ్యమానాః=చంపబడుచున్న, తే వీరాః=ఆ వీరులు, యేన పథా=ఏ మార్గముచేత, సాగరమ్=సముద్రమును, తీర్ణాః=దాటినారో, తేనైవ=ఆ మార్గముచేతనే, దుద్రువుః=పారిపోయిరి.

తా. ఆ ఋక్షసుడు అనాయాసముగా చంపివేయుచుండగా కొందరు వానరులు ఏ మార్గమున సముద్రము దాటిరో ఆ మార్గముననే పారిపోయిరి.15

మూ. తే స్థలాని తదా నిమ్నం విషణ్ణవదనా భయాత్,
ఋక్షా వృక్షాన్ సమారూఢాః కేచిత్పర్వత మాశ్రితాః. 16

ప్ర. అ. తదా=అప్పుడు, భయాత్=భయమువలన, విషణ్ణవదనాః=రంగు మారిన ముఖములు గల, తే=ఆ వానరులు, స్థలాని=ఎత్తు ప్రదేశములను, నిమ్నమ్=పల్లమును (ఆశ్రయించిరి). ఋక్షాః=ఎలుగుబంట్లు, వృక్షాన్=వృక్షములను, సమారూఢాః=ఎక్కినవి. కేచిత్=కొన్ని, పర్వతమ్=పర్వతమును, ఆశ్రితాః=ఆశ్రయించినవి.

తా. భయమువలన రంగు మారిన ముఖములు గల కొందరు వానరులు ఎత్తు ప్రదేశములను, కొందరు పల్లములను ఆశ్రయించగా, కొన్ని భల్లూకములు చెట్లమీదికి ఎక్కెను. కొన్ని పర్వతముమీదికి పారిపోయెను. 16

మూ. మమజ్జురర్ణవే కేచిద్గుహాః కేచిత్సమాశ్రితాః,
నిపేతుః కేచిదపరే కేచిన్నైవావతస్థిరే, 17
కేచిద్భూమౌ నిపతితాః కేచిత్సుప్తా మృతా ఇవ.

ప్ర. అ. కేచిత్=కొందరు, అర్ణవే=సముద్రమునందు, మమజ్జుః= మునిగిరి. కేచిత్=కొందరు, గుహాః=గుహలను, సమాశ్రితాః=ఆశ్రయించిరి. అపరే కేచిత్=మరికొందరు, నిపేతుః=పారిపోయిరి. కేచిత్=కొందరు, నైవ అవతస్థిరే=నిలవజాలకపోయిరి. కేచిత్=కొందరు, భూమౌ=నేలమీద, నిపతితాః=పడిరి.

తా. కొందరు సముద్రములో మునిగిరి. కొందరు గుహలను ఆశ్రయించిరి. కొందరు నేలమీద పడిపోయిరి. కొందరు నిలబడలేకపోయిరి. కొందరు మరణించినట్లు పండుకొనిరి. 17

మూ. తాన్సమీక్ష్యాఙ్గదో భగ్నాన్వానరానిదమబ్రవీత్, 18
అవతిష్ఠత యుధ్యామో నివర్తధ్వం ప్రవంగమాః.

ప్ర. అ. అఙ్గదః=అంగదుడు, భగ్నాన్=ఓడిపోయిన, తాన్=ఆ, వానరాన్=వానరులను, సమీక్ష్య=చూచి, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను. ప్రవంగమాః=వానరులారా ! అవతిష్ఠత=నిలబడండి. నివర్తధ్వమ్=తిరిగి రండి. యుధ్యామః=యుద్ధముచేసెదము.

తా. భయపడి పారిపోవుచున్న ఆ వానరులను చూచి అంగదుడు ఇట్లు పలికెను. "ఓ ! వానరులారా ! నిలబడండి; వెనుకకు రండి; యుద్ధము చేసెదము." 18

మూ. భగ్నానాం వో న పశ్యామి పరిక్రమ్య మహీమిమామ్, 19
స్థానం సర్వే నివర్తధ్వం కిం ప్రాణాన్ పరిరక్షథ.

ప్ర. అ. ఇమామ్=ఈ, మహీమ్=భూమిని, పరిక్రమ్య=తిరిగి కూడ, భగ్నానామ్=ఓడిపోయిన, వః=మీకు, స్థానమ్=స్థానమును, న పశ్యామి=చూడను. సర్వే=అందరూ, నివర్తధ్వమ్=మరలండి. ప్రాణాన్=ప్రాణములను, కిమ్=ఎందుకు, పరిరక్షథ=రక్షించెదరు ?

తా. మీరు భయపడి ఓడిపోయి ఈ భూమి అంతా తిరిగినా కూడ మీకు స్థానము దొరకదు. వెనుకకు మరలండి; ప్రాణాలను ఎందుకు రక్షించుకొనెదరు ? 19

మూ. నిరాయుధానాం ద్రవతామసఙ్గగతిపౌరుషాః, 20
దారా హ్యుపహసిష్యన్తి స వై ఘాతః సుజీవతామ్.

ప్ర. అ. అసంగగతిపౌరుషాః=అడ్డులేని గమనము, పౌరుషము కల వారలారా ! నిరాయుధానామ్=ఆయుధములులేని, ద్రవతామ్=పారిపోవుచున్న మీయొక్క, దారాః=భార్యలు, ఉపహసిష్యన్తి=పరిహసించగలరు. సుజీవతామ్=బాగా జీవించినవారికి, సః=అది, ఘాతః వై=మరణము కదా.

తా. అడ్డులేని గమనము పౌరుషము గల వానరులారా ! ఆయుధములు విడచి పారిపోయిన మిమ్ములను చూచి మీ భార్యలు పరిహసించెదరు. బాగా

మూ. కులేషు జాతాః సర్వే స్మ విస్తీర్ణేషు మహత్సు చ, 21
క్వ గచ్ఛత భయత్రస్తాః ప్రాకృతా హరయో యథా,
అనార్యాః ఖలు యద్భీతాస్త్యక్త్వా వీర్యం ప్రధావత. 22

ప్ర. అ. సర్వే=మనమందరమూ, విస్తీర్ణేషు=సుదీర్ఘమైన పరంపర గల, మహత్సు చ=గొప్పవైన, కులేషు=కులములయందు, జాతాః స్మ=పుట్టితిమి. ప్రాకృతాః=సామాన్యులైన, హరయః యథా=వానరులు వలె, భయ త్రస్తాః=భయహేతువువలన భయపడినవారై, క్వ=ఎక్కడికి, గచ్ఛత=వెళ్ళెదరు ? వీర్యమ్=పరాక్రమమును, త్యక్త్వా=విడచి, భీతాః=భయపడినవారై, యత్=ఎందు వలన, ప్రధావత=పారిపోవుచున్నారో, అందువలన, అనార్యాః ఖలు=అపూజ్యులు కదా !

తా. మనమందరము అతిప్రాచీనములై సుదీర్ఘపరంపర గల ఉత్తమకులాలలో పుట్టినాము. సామాన్యవానరులు వలె భయపడి ఎక్కడికి పారిపోయెదరు ? మీ పరాక్రమమును విడచి భయముతో పారిపోవుచున్న మీరు గౌరవానర్హులు కదా ? 21, 22

మూ. వికత్థనాని వో యాని తదా వై జనసంసది,
తాని వః క్వ ను యాతాని సోదగ్రాణి మహాన్తి చ. 23

ప్ర. అ. తదా=అప్పుడు, జనసంసది=జనుల సభలయందు, వః=మీయొక్క, సోదగ్రాణి=తీవ్రత్వముతో కూడిన, మహాన్తి చ=గొప్పవైన, యాని=ఏ, వికత్థ నాని=బడాయి చెప్పుకొనుటలు కలవో, వః=మీయొక్క, తాని=అవి, క్వ=ఎక్కడికి, గతాని=వెళ్లినవి ?

తా. యుద్ధానికి వచ్చేటప్పుడు జనాల సమక్షములో మీ తీవ్రత్వమును చూపుచు మీరు చెప్పిన పెద్ద పెద్ద మాట లన్నీ ఎక్కడికి పోయినవి ?23

మూ. భీరోః ప్రవాదాః శ్రూయన్తే యస్తు జీవతి ధిక్కృతః,
మార్గః సత్పురుషైర్జుష్టః సేవ్యతాం త్యజ్యతాం భయమ్. 24

ప్ర. అ. యః=ఎవడు, ధిక్కృతః=నిందింపబడినవాడై కూడ, జీవతి= జీవిం చునో అట్టి, భీరోః=పిరికివానియొక్క, ప్రవాదాః=లోకాపవాదలు, శ్రూయన్తే=వినబ డుచున్నవి. సత్పురుషైః=సత్పురుషులచేత, జుష్టః=సేవింపబడిన, మార్గః=మార్గము, సేవ్యతామ్=సేవింపబడుగాక; భయమ్=భయము, త్యజ్యతామ్=విడువబడుగాక.

తా. 'ఛీ' అనిపించుకొని జీవించి ఉండు పిరికిపంద లోకుల నిందలనే వినవలసి ఉండును. అందుచేత సత్పురుషులు అనుసరించిన మార్గమును

మూ. శయామహే వా నిహతాః పృథివ్యామల్పజీవితాః,
ప్రాప్స్యామో బ్రహ్మలోకం దుష్ప్రాపం చ కుయోధిభిః. 25

ప్ర. అ. అల్పజీవితాః=అల్పమైన ఆయుర్దాయము గల మనము, నిహతాః=చంపబడినవారమై, పృథివ్యామ్=నేలమీద, శయామహే వా=శయనించెదము; కుయోధిభిః=నీచయోధులచేత, దుష్ప్రాపమ్=పొంద శక్యము కాని, బ్రహ్మలోకమ్=బ్రహ్మలోకమును, ప్రాప్స్యామః చ=పొందెదము.

తా. మన ఆయుర్దాయము అల్పమైనచో శత్రువుల చేతిలో చచ్చి నేలమీద పండుకొనెదము; నీచయోధులకు లభించని బ్రహ్మలోకమును చేరికొనెదము.25

మూ. అవాప్స్యామః కీర్తిం వా నిహత్వా శత్రుమాహవే,
నిహతా వీరలోకస్య భోక్ష్యామో వసు వానరాః. 26

ప్ర. అ. వానరాః=వానరులారా!, ఆహవే=యుద్ధమునందు, శత్రుమ్=శత్రువును, నిహత్వా=చంపి, కీర్తిమ్=కీర్తిని, అవాప్స్యామః=పొందెదము; వా=లేదా, నిహతాః=చంపబడినవారమై, వీరలోకస్య=వీరులకు లభించు లోకముయొక్క, వసు=ధనమును, భోక్ష్యామః=అనుభవించెదము.

తా. వానరులారా ! యుద్ధములో శత్రువును చంపి కీర్తినైనా పొందెదము. మనమే మరణించినచో వీరస్వర్గమునందు ఐశ్వర్యమును అనుభవించెదము. 26

మూ. న కుమ్భకర్ణః కాకుత్స్థం దృష్ట్వా జీవన్ గమిష్యతి,
దీప్యమానమివాసాద్య పతఙ్గో జ్వలనం యథా. 27

ప్ర. అ. పతఙ్గః=మిడత, దీప్యమానమ్=మండుచున్న, జ్వలనమ్=అగ్నిని, ఆసాద్య ఇవ యథా=పొంది వలె, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, కాకుత్స్థమ్=రాముణ్ణి, దృష్ట్వా=చూచి, జీవన్=జీవించుచున్నవాడై, న గచ్ఛతి=వెళ్లడు.

తా. మండుచున్న అగ్నిని చేరిన మిడత వలె కుంభకర్ణుడు రాముణ్ణి చూచిన పిదప ప్రాణాలతో తిరిగి వెళ్లడు. 27

మూ. పలాయనేన చోద్దిష్టాః ప్రాణాన్ రక్షామహే వయమ్,
ఏకేన బహవో భగ్నా యశో నాశం గమిష్యతి. 28

ప్ర. అ. ఏకేన=ఒకనిచేత, భగ్నాః=ఓడింప బడిన, బహవః=చాలమంది మైన, ఉద్దిష్టాః=యుద్ధమునకై ఉద్దేశింపబడిన, వయమ్=మనము, పలాయనేన=పారిపోవుటచేత, ప్రాణాన్=ప్రాణములను, రక్షామహే=రక్షించినట్లయితే, యశః=కీర్తి, నాశమ్= నాశమును, గమిష్యతి=పొందగలదు.

చేతిలో ఓడిపోయి, పారిపోయి ప్రాణాలను రక్షించుకొన్నట్లయితే మన కీర్తి నాశమును పొందును. 29

మూ. ఏవం బ్రువాణం తం శూరమఙ్గదం కనకాఙ్గదమ్,
ద్రవమాణాస్తతో వాక్యమూచుః శూరవిగర్హితమ్. 30

ప్ర. అ. ద్రవమాణాః=పారిపోవుచున్న ఆ వానరులు, ఏవమ్=ఇట్లు, బ్రువాణమ్= పలుకుచున్న, కనకాఙ్గదమ్=బంగారు బాహుపురులు గల, శూరమ్=శూరుడైన, తమ్=ఆ, అఙ్గదమ్=అంగదుణ్ణి గూర్చి, తతః=అటుపిమ్మట, శూరవిగర్హితమ్=శూరులచేత నింద్యమైన, వాక్యమ్=వాక్యమును, ఊచుః=పలికిరి.

తా. అప్పుడు పారిపోవుచున్న ఆ వానరులు, బంగారు బాహుపురులు గల, శూరుడైన ఆ అంగదునితో శూరులు నిందించు మాట పలికిరి. 30

మూ. కృతం నః కదనం ఘోరం కుమ్భకర్ణేన రక్షసా,
న స్థానకాలో గచ్ఛామో దయితం జీవితం హి నః. 31

ప్ర. అ. నః=మాకు, రక్షసా=రాక్షసుడైన, కుమ్భకర్ణేన=కుంభకర్ణునితో, ఘోరమ్=భయంకరమైన, కదనమ్=యుద్ధము, కృతమ్=చాలును. స్థానకాలః= నిలచుటకు సమయము, న=కాదు; నః=మాకు, జీవితమ్=ప్రాణము, దయితం హి= ఇష్టమైనది కదా !

తా. కుంభకర్ణునితో ఘోరమైన యుద్ధము చేసి చాలును; ఇది నిలచుటకు తగిన సమయము కాదు. మాకు ప్రాణాలే చాల ప్రియమైనవి. 31

మూ. ఏతావదుక్త్వా వచనం సర్వే తే భేజిరే దిశః,
భీమం భీమాక్షమాయాన్తం దృష్ట్వా వానరయూథపాః. 32

ప్ర. అ. సర్వే=సమస్తమైన, తే=ఆ, వానరయూథపాః=వానరసేనానాయకులు, భీమాక్షమ్=భయంకరములైన నేత్రములు గల, భీమమ్=భయంకరుడైన, ఆయాన్తమ్=వచ్చుచున్న కుంభకర్ణుణ్ణి, దృష్ట్వా=చూచి, ఏతావత్=ఇంతమాత్రము, వచనమ్=వచనమును, ఉక్త్వా=పలికి, దిశః=దిక్కులను, భేజిరే=పొందిరి.

తా. ఆ వానరసేనానాయకు లందరూ భయమును కలిగించు నేత్రములు గల, భయంకరుడైన, వచ్చుచున్న కుంభకర్ణుణ్ణి చూచి, అంగదునితో ఇంతమాత్రమే పలికి దిక్కులు పట్టి పారిపోయిరి. 32

మూ. ద్రవమాణాస్తు తే వీరా అఙ్గదేన వలీముఖాః,
సాన్త్వనైశ్చానుమానైశ్చ తతః సర్వే నివర్తితాః. 33

ముఖాః=వానరులు, సర్వే=అందరూ, తతః=అటు పిమ్మట, అఙ్గదేన=అంగదునిచేత, సాన్త్వనైశ్చ=బ్రతిమాలుకొనుటచేత, అనుమానైశ్చ=యుక్తులచేత, నివర్తితాః=మరల్చ బడిరి.

తా. పారిపోవుచున్న ఆ వీరులైన వానరుల నందరినీ అంగదుడు బ్రతిమాలుకొని ధైర్యము చెప్పి, రాముని మహాపరాక్రమమును వర్ణించుట మొదలైన యుక్తులను చూపి మరల్చెను. 33

మూ. ప్రహర్షముపనీతాశ్చ వాలిపుత్రేణ ధీమతా,
ఆజ్ఞాప్రతీక్షాస్తస్థుశ్చ సర్వే వానరయూథపాః. 34

ప్ర. అ. సర్వే=సమస్తమైన, వానరయూథపాః=వానరసేనానాయకులు, ధీమతా=బుద్ధిమంతుడైన, వాలిపుత్రేణ=అంగదునిచేత, ప్రహర్షమ్=సంతోషమును, ఉపనీతాః చ=పొందింపబడినవారై, ఆజ్ఞాప్రతీక్షాః=ఆజ్ఞను ఎదురుచూచుచున్నవారై, తస్థుః చ=ఉండిరి.

తా. బుద్ధిమంతుడైన అంగదునిచేత ప్రోత్సాహితులైన ఆ వానరసేనా నాయకు లందరూ ఆతని ఆజ్ఞకై ఎదురుచూచుచు నిలిచిరి. 34

మూ. ఋషభశరభమైన్దధూమ్రనీలాః
కుముదసుషేణగవాక్షరమ్భతారాః,
ద్వివిదపనసవాయుపుత్రముఖ్యా
స్త్వరితతరాభిముఖం రణం ప్రయాతాః. 35

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే షట్షష్టితమః సర్గః.

ప్ర. అ. ఋషభశరభమైన్దధూమ్రనీలాః=ఋషభ - శరభ - మైంద - ధూమ్ర - నీలులు, కుముదసుషేణగవాక్షరమ్భతారాః=కుముద - సుషేణ - గవాక్ష - రంభ - తారులు, ద్వివిదపనసవాయుపుత్రముఖ్యాః=ద్వివిద - పనస - హనుమంతులు మొదలైనవారు, త్వరితతరాభిముఖమ్=చాల తొందరగాను, అభిముఖముగాను, రణమ్=యుద్ధమును గూర్చి, ప్రయాతాః=వెళ్లిరి.

తా. ఋషభ - శరభ - మైంద - ధూమ్ర - నీల - కుముద - సుషేణ - గవాక్ష - రంభ - తార - ద్వివిద - పనస - హనుమంతుడు మొదలైన వానరులు తొందరగా కుంభకర్ణాభిముఖులై యుద్ధానికి వెళ్లిరి.

వి. "హనుమంతుడు పారిపోయి వెనుకకు రాలేదు; ఋషభాదులతో కలసి కుంభకర్ణునితో యుద్ధము చేయుటకై వచ్చినాడు" అని గోవిందరాజులు వ్రాసినారు. ఇతరవ్యాఖ్యానాల ప్రకారము, ప్రాచ్యప్రతిలోను ఈ శ్లోకం లేదు. లేకపోవుటయే యుక్తము. 35.

"బాలనందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు యుద్ధకాండలో అరువదిఆరవ సర్గ సమాప్తము.

అథ సప్తషష్టితమః సర్గః

[కుంభకర్ణుడు ఘోరయుద్ధము చేసి రామునిచే సంహరింపబడుట.]

మూ. తే నివృత్తా మహాకాయాః శ్రుత్వాఙ్గదవచస్తదా,
నైష్ఠికీం బుద్ధిమాస్థాయ సర్వే సంగ్రామకాంక్షిణః. 1

ప్ర. అ. తదా=అప్పుడు, అఙ్గదవచః=అంగదుని వచనమును, శ్రుత్వా=విని, నివృత్తాః=మరలిన, మహాకాయాః=పెద్ద శరీరములు గల, సర్వే=సమస్తమైన, తే= ఆ వానరులు, నైష్ఠికీమ్=స్థిరత్వముతో కూడిన, బుద్ధిమ్=బుద్ధిని, ఆస్థాయ= అవలంబించి, సంగ్రామకాంక్షిణః=యుద్ధమును కోరుచున్నవారుగా (ఉండిరి).

తా. అప్పుడు అంగదుని మాటలు విని వెనుకకు మరలిన పెద్ద దేహములు గల ఆ వానరులందరూ స్థిరమైన బుద్ధితో యుద్ధమునకై వేచి యుండిరి. 1

మూ. సముదీరితవీర్యాస్తే సమారోపితవిక్రమాః,
పర్యవస్థాపితా వాక్యైరఙ్గదేన బలీయసా, 2
ప్రయాతాశ్చ గతా హర్షం మరణే కృతనిశ్చయాః,
చక్రుః సుతుములం యుద్ధం వానరాస్త్యక్తజీవితాః. 3

ప్ర. అ. సముదీరితవీర్యాః=వృద్ధిపొందింపబడిన పరాక్రమము గలవారు, సమారోపితవిక్రమాః=అవలంబించబడిన పరాక్రమము గలవారు, బలీయసా=బలవంతుడైన, అఙ్గదేన=అంగదునిచేత, వాక్యైః=మాటలచేత, పర్యవస్థాపితాః=ధైర్యముతో నిలబెట్టబడినవారు అయిన, తే వానరాః=ఆ వానరులు, హర్షమ్=ఉత్సాహమును, గతాః=పొందినవారై, మరణే=మరణమునందు, కృతనిశ్చయాః=చేయబడిన నిశ్చయముకలవారై, ప్రయాతాః=వెళ్లినారు. త్యక్తజీవితాః=విడువబడిన జీవితము గలవారై, సుతుములమ్=చాల తీవ్రమైన, యుద్ధమ్= యుద్ధమును, చక్రుః=చేసిరి.

తా. అత్యధికమైన పరాక్రమము గల ఆ వానరులు బలశాలియైన అంగదునిచేత నిలుపబడిన పరాక్రమము గలవారై, విక్రమమును అవలంబించి, ఉత్సాహము పొంది, మరణించుటకు నిశ్చయించుకొని, వెళ్లిరి. ప్రాణములకు లెక్కచేయక చాల వ్యాకులమైన యుద్ధము చేసిరి. 2, 3

మూ. అథ వృక్షాన్ మహాకాయాః సానూని సుమహాన్తి చ,
వానరాస్తూర్ణముద్యమ్య కుమ్భకర్ణమభిద్రవన్. 4

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మహాకాయాః=పెద్ద శరీరములు గల, వానరాః= వానరులు, వృక్షాన్=వృక్షములను, సుమహాన్తి=చాల పెద్దవైన, సానూని=చరియ

లను, ఉద్యమ్య=ఎత్తి, తూర్ణమ్=శీఘ్రముగా, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుని గూర్చి, అభిద్రవన్=పరుగెత్తిరి.

తా. పిమ్మట పెద్ద శరీరములు గల ఆ వానరులు వృక్షములను, చాల పెద్దవైన పర్వతశిలలను ఎత్తి శీఘ్రముగా కుంభకర్ణునిమీదికి పరుగెత్తిరి.4

మూ. కుమ్భకర్ణః సుసంక్రుద్ధో గదాముద్యమ్య వీర్యవాన్,
ధర్షయన్ స మహాకాయః సమన్తాద్వ్యక్షిపద్రిపూన్. 5

ప్ర. అ. మహాకాయః=పెద్ద శరీరము గల, వీర్యవాన్=పరాక్రమముగల, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, సుసంక్రుద్ధః=చాల కోపించినవాడై, గదామ్=గదను, ఉద్యమ్య=ఎత్తి, ధర్షయన్=భయపెట్టుచు, రిపూన్=శత్రువులను, సమన్తాత్=అన్ని వైపులా, వ్యక్షిపత్=చిమ్మివేసెను.

తా. పెద్ద శరీరము గల పరాక్రమవంతుడైన కుంభకర్ణుడు చాల కోపించి, గదను ఎత్తి శత్రువులను భయపెట్టుచు అన్ని వైపులా వాళ్లను విసరివేసెను. 5

మూ. శతాని సప్త చాష్టౌ చ సహస్రాణి చ వానరాః,
ప్రకీర్ణాః శేరతే భూమౌ కుమ్భకర్ణేన తాడితాః. 6

ప్ర. అ. సప్త=ఏడు, అష్టౌ చ=ఎనిమిది, శతాని=వందలు, సహస్రాణి చ= వేలు, వానరాః=వానరులు, కుమ్భకర్ణేన=కుంభకర్ణునిచేత, తాడితాః=కొట్టబడినవారై, ప్రకీర్ణాః=చిమ్మబడినవారై, భూమౌ=నేలమీద, శేరతే=శయనించిరి.

తా. కుంభకర్ణునిచేత కొట్టబడినవారై వానరులు, ఏడు వందలు, ఎనిమిది వందలు, వెయ్యి చొప్పున నేలమీద విసరివేయబడి పడిపోయిరి. 6

మూ. షోడశాష్టౌ చ దశ చ వింశత్త్రింశత్తథైవ చ,
పరిక్షిప్య చ బాహుభ్యాం ఖాదన్స పరిధావతి. 7
భక్షయన్ భృశసంక్రుద్ధో గరుడః పన్నగానివ.

ప్ర. అ. సః=ఆ కుంభకర్ణుడు, భృశసంక్రుద్ధః=మిక్కిలి కోపించినవాడై, షోడశ=పదహారుగురిని, అష్టౌ చ=ఎనమండుగురిని, దశ చ=పదిమందిని, తథైవ=అట్లే, వింశత్=ఇరవైమందిని, త్రింశత్=ముప్పైమందిని, బాహుభ్యామ్=బాహువులచేత, పరిక్షిప్య=(నోటిలో) వేసికొని, ఖాదన్=నమలుచు, పన్నగాన్=సర్పములను, భక్షయన్=భక్షించుచున్న, గరుడః ఇవ=గరుత్మంతుడు వలె, పరిధావతి=పరుగెత్తుచుండెను.

పదిమంది, ఇరవైమంది, ముప్పైమంది చొప్పున వానరులను బాహువులతో పట్టి నోటిలో వేసికొని నమలుచు, సర్పములను భక్షించుచున్న గరుత్మంతుడు వలె, యుద్ధరంగములో వేగముగా తిరుగుచుండెను. 7

మూ. కృచ్ఛ్రేణ చ సమాశ్వస్తాః సంగమ్య చ తతస్తతః, 8
వృక్షాద్రిహస్తా హరయస్తస్థుః సంగ్రామమూర్ధని.

ప్ర. అ. హరయః=వానరులు, కృచ్ఛ్రేణ=కష్టముచేత, సమాశ్వస్తాః= ఊరడిల్లినవారై, తతస్తతః=ఆ యా వైపులనుండి, సంగమ్య చ=వచ్చి కలిసి, వృక్షాద్రిహస్తాః=వృక్షములు పర్వతములు హస్తములందు కలవారై, సంగ్రామమూర్ధని=యుద్ధాగ్రప్రదేశమునందు, తస్థుః=నిలిచిరి.

తా. వానరులు అతికష్టము మీద ధైర్యము తెచ్చుకొని, ఆ యా వైపులనుండి వచ్చి చేరి, వృక్షములు పర్వతములు చేతులలో ధరించి నిలిచిరి.

మూ. తతః పర్వతముత్పాట్య ద్వివిదః ప్లవగర్షభః, 9
దుద్రావ గిరిశృఙ్గాభం విలమ్బ ఇవ తోయదః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ప్లవగర్షభః=వానరశ్రేష్ఠుడైన, ద్వివిదః=ద్వివిదుడు, పర్వతమ్=పర్వతమును, ఉత్పాట్య=పెకలించి, విలమ్బః=వ్రేలాడుచున్న, తోయదః ఇవ= మేఘము వలె, గిరిశృఙ్గాభమ్=పర్వతశిఖరమువంటి కాంతి గల ఆ కుంభకర్ణుని గూర్చి, దుద్రావ= పరుగెత్తెను.

తా. పిమ్మట వానరశ్రేష్ఠుడైన ద్వివిదుడు పర్వతము పెకిలించి, ఆకాశమునుండి వ్రేలాడుచున్న మేఘమువలె, పర్వతశిఖరము వంటి కాంతి గల ఆ కుంభకర్ణుణ్ణి గూర్చి పరుగెత్తెను. 9

మూ. తం సముత్పత్య చిక్షేప కుమ్భకర్ణాయ వానరః, 10
తమప్రాప్య మహాకాయం తస్య సైన్యేఽపతత్తతః.

ప్ర. అ. వానరః=ఆ వానరుడు, సముత్పత్య=పైకి ఎగిరి, తమ్=దానిని, కుమ్భకర్ణాయ=కుంభకర్ణునకు, చిక్షేప=విసిరెను. మహాకాయమ్=పెద్ద దేహము గల, తమ్=ఆతనిని, అప్రాప్య=చేరకుండానే, తతః=అటుపిమ్మట, తస్య= ఆతనియొక్క, సైన్యే=సైన్యమునందు, అపతత్=పడెను.

తా. ద్వివిదుడు పైకి ఎగిరి ఆ పర్వతమును కుంభకర్ణుని మీదికి

సైన్యముమీద పడెను.

మూ. మమర్దాశ్వాన్ గజాంశ్చాపి రథాంశ్చాపి నగోత్తమః, 11
తాని చాన్యాని రక్షాంసి ఏవం చాన్యద్గిరేః శిరః.

ప్ర. అ. నగోత్తమః=ఆ శ్రేష్ఠమైన పర్వతము, అశ్వాన్=గుఱ్ఱములను, గజాంశ్చాపి=ఏనుగులను, రథాంశ్చాపి=రథములను, మమర్ద=మర్దించెను. అన్యత్=మరియొక, గిరేః శిరః=పర్వతశిఖరము, తాని=ఆ, అన్యాని=ఇతరులైన, రక్షాంసి=రాక్షసులను, (మమర్ద=మర్దించెను)

తా. ఆ పర్వతము అశ్వములను, గజములను, రథములను మర్దించెను. మరొక పర్వతశిఖరమును ప్రయోగించగా అది ఇతరరాక్షసులను మర్దించెను.

మూ. తచ్ఛైలవేగాభిహతం హతాశ్వం హతసారథి, 12
రక్షసాం రుధిరక్లిన్నం బభూవాయోధనం మహత్.

ప్ర. అ. రక్షసామ్=రాక్షసులయొక్క, మహత్=గొప్పదైన, ఆయోధనమ్=యుద్ధము, తచ్ఛైలవేగాభిహతమ్=ఆ శైలముయొక్క వేగముచేత కొట్టబడినదై, హతాశ్వమ్=చంపబడిన అశ్వములుగలది, హతసారథి=చంపబడిన సారథులు గలది, రుధిరక్లిన్నమ్=రక్తముచేత తడిసినది, బభూవ=ఆయెను.

తా. రాక్షసుల ఆ యుద్ధము పర్వతవేగముచేత కొట్టబడినదై, అశ్వములు, సారథులు మరణించగా రక్తముచేత తడిసిపోయెను. 12

మూ. రథినో వానరేన్ద్రాణాం శరైః కాలాన్తకోపమైః, 13
శిరాంసి నర్దతాం జహ్రుః సహసా భీమనిఃస్వనాః.

ప్ర. అ. భీమనిఃస్వనాః=భయంకరమైన ధ్వని గల, రథినః=రథికులు, కాలాన్తకోపమైః=ప్రలయకాలమందలి మృత్యుదేవతతో సమానములైన, శరైః=బాణములచేత, సహసా=వెంటనే, నర్దతామ్=ధ్వనిచేయుచున్న, వానరేన్ద్రాణామ్=వానరశ్రేష్ఠులయొక్క, శిరాంసి=శిరస్సులను, జహ్రుః=హరించిరి.

తా. భయంకరమైన ధ్వని గల రథికులు ప్రలయకాలమృత్యుదేవతతో సమానములైన బాణములతో గర్జించుచున్న వానరశ్రేష్ఠుల శిరస్సులను, శీఘ్రముగా ఖండించిరి. 13

మూ. వానరాశ్చ మహాత్మానః సముత్పాట్య మహాద్రుమాన్, 14
రథానశ్వాన్ గజానుష్ట్రాన్రాక్షసానభ్యసూదయన్.

మహాద్రుమాన్=మహావృక్షములను, సముత్పాట్య=పెల్లగించి, రథాన్=రథములను, అశ్వాన్= గుఱ్ఱములను, ఉష్ట్రాన్=ఒంటెలను, రాక్షసాన్=రాక్షసులను, అభ్యసూదయన్=నశింపచేసిరి.

తా. మహాత్ములైన వానరులు కూడ పెద్ద వృక్షములను పెకలించి రథములను, అశ్వములను, ఏనుగులను, ఒంటెలను, రాక్షసులను నశింపచేసిరి.

మూ. హనుమాన్ శైలశృఙ్గాణి శిలాశ్చ వివిధాన్ ద్రుమాన్, 15
వవర్ష కుమ్భకర్ణస్య శిరస్యమ్బరమాస్థితః.

ప్ర. అ. హనూమాన్=హనుమంతుడు, అమ్బరమ్=ఆకాశమును, ఆస్థితః=ఆశ్రయించినవాడై, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, శిరసి=శిరస్సుమీద, శైలశృఙ్గాణి=పర్వతశిఖరములను, శిలాశ్చ=రాళ్ళను, వివిధాన్=అనేకవిధములైన, ద్రుమాన్=వృక్షములను, వవర్ష=వర్షించెను.

తా. హనుమంతుడు ఆకాశములో ఉండి పర్వతశిఖరములను, శిలలను, అనేక విధములైన వృక్షములను, కుంభకర్ణుని శిరస్సుపై వర్షించెను.15

మూ. తాని పర్వతశృఙ్గాణి శూలేన స బిభేద హ, 16
బభఞ్జ వృక్షవర్షం చ కుమ్భకర్ణో మహాబలః.

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, శూలేన=శూలముచేత, తాని=ఆ, పర్వతశృఙ్గాణి=పర్వతశిఖరములను, బిభేద హ=భేదించెను. వృక్షవర్షం చ=వృక్షవర్షమును కూడ, బభఞ్జ=భగ్నము చేసెను.

తా. గొప్ప బలము గల కుంభకర్ణుడు శూలముతో ఆ పర్వత శిఖరములను బ్రద్దలు కొట్టెను. వృక్షవర్షమును భగ్నము చేసెను. 16

మూ. తతో హరీణాం తదనీకముగ్రం
దుద్రావ శూలం నిశితం ప్రగృహ్య,
తస్థౌ స తస్యాపతతః పురస్తా
న్మహీధరాగ్రం హనుమాన్ ప్రగృహ్య. 17

ప్ర. అ. తతః=అటు పిమ్మట, ఉగ్రమ్=భయంకరమైన, శూలమ్=శూలమును, ప్రగృహ్య=గ్రహించి, హరీణామ్=వానరులయొక్క, ఉగ్రమ్=భయంకరమైన, తత్=ఆ, అనీకమ్=సైన్యమును గూర్చి, దుద్రావ=పరుగెత్తి వెళ్ళెను. హనుమాన్= హనుమంతుడు, మహీధరాగ్రమ్=పర్వతశిఖరమును, ప్రగృహ్య=గ్రహించి, ఆపతతః= వచ్చి మీద పడుచున్న, తస్య=వానియొక్క, పురస్తాత్=ఎదుట, తస్థౌ=నిలిచెను.

తా. పిమ్మట కుంభకర్ణుడు వాడియైన శూలమును గ్రహించి భయంకరమైన ఆ వానరసైన్యముమీదికి శీఘ్రముగా వెళ్లెను. హనుమంతుడు పర్వతశిఖరమును గ్రహించి, వానరసైన్యము మీదికి వచ్చుచున్న ఆతని ఎదుట నిలచెను. 17

మూ. స కుమ్భకర్ణం కుపితో జఘాన
వేగేన శైలోత్తమభీమకాయమ్,
స చుక్షుభే తేన తదాభిభూతో
మేదార్ద్రగాత్రో రుధిరావసిక్తః. 18

ప్ర. అ. కుపితః=కోపించిన, సః=ఆ హనుమంతుడు, శైలోత్తమభీమకాయమ్=ఉత్తమమైన శైలము వలె భయంకరమైన శరీరము గల, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, వేగేన=వేగముతో, జఘాన=కొట్టెను. తదా=అప్పుడు, తేన=వానిచేత, అభిభూతః=తిరస్కరించబడిన, సః=ఆ కుంభకర్ణుడు, మేదార్ద్రగాత్రః=కొవ్వుచేత తడిసిన శరీరము గలవాడై, రుధిరావసిక్తః=రక్తముచేత తడసినవాడై, చుక్షుభే=క్షోభ చెందెను.

తా. హనుమంతుడు కోపించి, ఉత్తమమైన పర్వతము వలె భయంకరమైన దేహముగల ఆ కుంభకర్ణుణ్ణి వేగముగా కొట్టగా ఆతడు కొవ్వుచేత, రక్తముచేత తడిసిన దేహముతో క్షోభ చెందెను. 18

మూ. స శూలమావిధ్య తడిత్ప్రకాశం
గిరిర్యథా ప్రజ్వలితాగ్రశృఙ్గమ్,
బాహ్వన్తరే మారుతి మాజఘాన
గుహోఽచలం క్రౌఞ్చమివోగ్రశక్త్యా. 19

ప్ర. అ. సః=ఆ కుంభకర్ణుడు, గిరిః=పర్వతము, ప్రజ్వలితాగ్రశృఙ్గం యథా=మండుచున్న శిఖరాగ్రమును వలె, తడిత్ప్రకాశమ్=మెరుపువంటి ప్రకాశ గల, శూలమ్=శూలమును, ఆవిధ్య=గట్టిగా పట్టి, గుహః=కుమారస్వామి, ఉగ్రశక్త్యా=ఉగ్రమైన శక్తిచేత, క్రౌఞ్చమ్ అచల మివ=క్రౌంచపర్వతమును వలె, మారుతిమ్=హనుమంతుణ్ణి, బాహ్వన్తరే=బాహువుల మధ్య, ఆజఘాన=కొట్టెను.

తా. కుంభకర్ణుడు మెరుపు వంటి ప్రకాశ గల శూలమును, మండుచున్న శిఖరాగ్రము గల పర్వతమువలె గట్టిగా పట్టి, కుమారస్వామి శక్తిచేత క్రౌంచపర్వతమును కొట్టినట్లు హనుమంతుణ్ణి వక్షఃస్థలముమీద కొట్టెను. 19

మూ. స శూలనిర్భిన్నమహాభుజాన్తరః

ననాద భీమం హనుమాన్ మహాహవే
యుగాన్తమేఘస్తనితస్వనోపమమ్. 20

ప్ర. అ. మహాహవే=ఆ మహాయుద్ధమునందు, శూలనిర్భిన్న మహాభుజాన్తరః= శూలముచేత బ్రద్దలు కొట్టబడిన విశాలమైన వక్షఃస్థలము గల, సః హనుమాన్=ఆ హనుమంతుడు, ప్రవిహ్వలః=చాల వ్యాకులుడై, ముఖాత్=ముఖమునుండి, శోణితమ్=రక్తమును, ఉద్వమన్=కక్కుచు, యుగాన్త మేఘస్తనితస్వనోపమమ్=ప్రలయకాలమేఘముల ఉరుముల ధ్వనితో సమానముగా, భీమమ్=భయంకరముగా, ననాద=ధ్వనిచేసెను.

తా. ఆ మహాయుద్ధమునందు శూలముచేత విశాలమైన వక్షఃస్థలము నందు కొట్టబడినవాడై హనుమంతుడు వ్యాకులత చెంది, ముఖమునుండి రక్తము కక్కుచు ప్రళయకాలమేఘము ఉరుముతో సమానముగా భయంకరమైన ధ్వని చేసెను. 20

మూ. తతో వినేదుః సహసా ప్రహృష్టా
రక్షోగణాస్తం వ్యథితం సమీక్ష్య,
ప్లవంగమాస్తు వ్యథితా భయార్తాః
ప్రదుద్రువుః సంయతి కుమ్భకర్ణాత్. 21

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రక్షోగణాః=రాక్షసగణములు, వ్యథితమ్=వ్యథచెందిన, తమ్=హనుమంతుని, సమీక్ష్య=చూచి, ప్రహృష్టాః=సంతోషించినవై, సహసా=వెంటనే, వినేదుః=అరచిరి. ప్లవంగమాస్తు=వానరులైతే, వ్యథితాః=వ్యథచెందినవారై, భయార్తాః=భయపీడితులై, సంయతి=యుద్ధమునందు, కుమ్భకర్ణాత్= కుంభకర్ణునినుండి, ప్రదుద్రువుః=పారిపోయిరి.

తా. రాక్షసులందరు వ్యథ చెందిన ఆ హనుమంతుని చూడగానే సంతోషముతో కేకలు వేసిరి. వానరులు మాత్రము వ్యథచెంది, భయపీడితులై, యుద్ధరంగములో ఆ కుంభకర్ణుని దగ్గరనుండి పారిపోయిరి. 21

మూ. తతస్తు నీలో బలవాన్ పర్యవస్థాపయన్ బలమ్,
ప్రవిచిక్షేప శైలాగ్రం కుమ్భకర్ణాయ ధీమతే. 22

ప్ర. అ. తతః=అటుపిమ్మట, బలవాన్=బలవంతుడైన, నీలః=నీలుడు, బలమ్=సైన్యమును, పర్యవస్థాపయన్=నిలుపుచు, ధీమతే=బుద్ధిమంతుడైన, కుమ్భకర్ణాయ=కుంభకర్ణునకు, శైలాగ్రమ్=పర్వతశిఖరమును, ప్రవిచిక్షేప=విసరెను.

తా. బలశాలియైన నీలుడు సైన్యమును ధైర్యము చెప్పి నిలబెట్టుచు, బుద్ధిమంతుడైన కుంభకర్ణునిమీదికి పర్వతశిఖరమును విసరెను. 22

మూ. తదాపతన్తం సంప్రేక్ష్య ముష్టినాభిజఘాన హ,
ముష్టిప్రహారాభిహతం తచ్ఛైలాగ్రం వ్యశీర్యత. 23
సవిస్ఫులింగం సజ్వాలం నిపపాత మహీతలే.

ప్ర. అ. తదా=అప్పుడు, ఆపతన్తమ్=వచ్చిపడుచున్న శైలాగ్రమును, సంప్రేక్ష్య=చూచి, ముష్టినా=పిడికిలితో, అభిజఘాన హ=కొట్టెను. ముష్టిప్రహారాభిహతమ్=పిడికిలి దెబ్బచేత కొట్టబడిన, తత్=ఆ, శైలాగ్రమ్=పర్వతాగ్రము, వ్యశీర్యత=బ్రద్దలైపోయెను. సవిస్ఫులింగమ్=అగ్నికణములతో కూడినదై, సజ్వాలమ్=జ్వాలలతో కూడినదై, మహీతలే=నేలమీద, నిపపాత=పడెను.

తా. అప్పుడు కుంభకర్ణుడు మీద పడుచున్న ఆ పర్వత శిఖరమును చూచి దానిని పిడికిలితో కొట్టెను. అది పిడికిలి దెబ్బకు బ్రద్ధలైపోయి, అగ్నికణములతో, అగ్నిజ్వాలలతో నేలమీద పడిపోయెను. 23

మూ. ఋషభః శరభో నీలో గవాక్షో గన్ధమాదనః, 24
పఞ్చ వానర శార్దూలాః కుమ్భకర్ణముపాద్రవన్.

ప్ర. అ. ఋషభః=ఋషభుడు, శరభః=శరభుడు, నీలః=నీలుడు, గవాక్షః=గవాక్షుడు, గన్ధమాదనః=గంధమాదనుడు, పఞ్చ=ఐదుగురు, వానర శార్దూలాః=వానరశ్రేష్ఠులు, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి గూర్చి, ఉపాద్రవన్=పరుగెత్తిరి.

తా. వానరశ్రేష్ఠులైన ఋషభ - శరభ - నీల - గవాక్ష - గంధమాదనులు ఐదుగురూ కుంభకర్ణుని మీదికి వేగముగా వెళ్ళిరి. 24

మూ. శైలైర్వృక్షైస్తలైః పాదైర్ముష్టిభిశ్చ మహాబలాః, 25
కుమ్భకర్ణం మహాకాయం నిజఘ్నుః సర్వతో యుధి.

ప్ర. అ. మహాబలాః=గొప్ప బలము గల ఆ వానరులు, శైలైః=పర్వతములచేత, వృక్షైః=వృక్షములచేత, తలైః=అరచేతులచేత, పాదైః=పాదములచేత, ముష్టిభిః చ= పిడికిళ్ళచేత, మహాకాయమ్=పెద్ద దేహము గల, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, సర్వతః=అంతటా, యుధి=యుద్ధమునందు, నిజఘ్నుః=కొట్టిరి.

తా. మహాబలవంతులైన ఆ ఐదుగురు వానరులు, పెద్ద దేహము గల ఆ కుంభకర్ణుణ్ణి, యుద్ధమునందు, పర్వతములచేత, వృక్షములచేత, అరచేతులచేత, పాదములచేత, పిడికిళ్ళచేత అన్ని వైపులనుండీ కొట్టిరి. 25

మూ. స్పర్శానివ ప్రహారాంస్తాన్వేదయానో న వివ్యథే, 26

ప్ర. అ. తాన్=ఆ, ప్రహారాన్=దెబ్బలను, స్పర్శానివ=స్పృశించుటను వలె, వేదయానః=తెలిసికొనుచు, న వివ్యధే=వ్యథ చెందలేదు. మహావేగమ్=గొప్ప వేగము గల, ఋషభమ్=ఋషభుణ్ణి, బాహుభ్యామ్=బాహువులతో, పరిషస్వజే=కౌగలించుకొనెను.

తా. ఆ దెబ్బలన్నీ కుంభకర్ణునకు స్పర్శమాత్రములుగా అనిపించెను. ఆతడు ఏమాత్రము వ్యథ చెందలేదు. గొప్ప వేగము గల ఋషభుణ్ణి బాహువులతో కౌగలించుకొనెను. 26

మూ. కుమ్భకర్ణభుజాభ్యాం తు పీడితో వానరర్షభః, 27
నిపపాతర్షభో భీమః ప్రముఖాగతశోణితః.

ప్ర. అ. కుమ్భకర్ణభుజాభ్యాం=కుంభకర్ణుని భుజములచేత, పీడితః=పీడించబడిన, వానరర్షభః=వానరశ్రేష్ఠుడైన, భీమః=భయంకరుడైన, ఋషభః=ఋషభుడు, ప్రముఖాగతశోణితః=ముఖమునుండి వచ్చిన రక్తము కలవాడై, నిపపాత=క్రింద పడిపోయెను.

తా. భయంకరుడు, వానరశ్రేష్ఠుడు అయిన ఋషభుడు కుంభకర్ణునిచే బాహువులచేత పీడింపబడి ముఖమునుండి రక్తము కార్చుచు నేలమీద పడిపోయెను.

మూ. ముష్టినా శరభం హత్వా జానునా నీలమాహవే, 28
ఆజఘాన గవాక్షం తు తలేనేన్ద్రరిపుస్తదా,
పాదేనాభ్యహనత్క్రుద్ధ స్తరసా గన్ధమాదనమ్. 29

ప్ర. అ. తదా=అప్పుడు, క్రుద్ధః=కోపించిన, ఇన్ద్రరిపుః=ఇంద్రుని శత్రువైన కుంభకర్ణుడు, ఆహవే=యుద్ధమునందు, శరభమ్=శరభుణ్ణి, ముష్టినా=పిడికిలిచేతా, నీలమ్=నీలుణ్ణి, జానునా=మోకాలిచేత, హత్వా=కొట్టి, గవాక్షమ్=గవాక్షుణ్ణి, తలేన=అరచేత, ఆజఘాన=కొట్టెను. గన్ధమాదనమ్=గంధమాదనుణ్ణి, తరసా బలముతో, పాదేన=పాదముచేత, అభ్యహనత్=కొట్టెను.

తా. అప్పుడా యుద్ధమునందు కోపించిన కుంభకర్ణుడు శరభుణ్ణి పిడికిలిచేతను, నీలుణ్ణి మోకాలిచేతను, గవాక్షుణ్ణి అరచేతిచేతను, గంధమాదనుణ్ణి పాదముచేతను బలముతో కొట్టెను. 28, 29

మూ. దత్తప్రహారవ్యథితా ముముహుః శోణితోక్షితాః,
నిపేతుస్తే తు మేదిన్యాం నికృత్తా ఇవ కింశుకాః. 30

ప్ర. అ. తే=ఆ వానరులు, దత్తప్రహారవ్యథితాః=ఇవ్వబడిన దెబ్బలచేత వ్యథ

చెందిరి. నికృత్తాః=తెగగొట్టబడిన, కింశుకాః ఇవ=కింశుకవృక్షములు వలె, మేదిన్యామ్=భూమిమీద, నిపేతుః=పడిరి.

తా. ఆ వానరులు కుంభకర్ణుడు కొట్టిన దెబ్బలకు వ్యథ పొందినవారై మోహము చెంది, ఖండించిన కింశుకవృక్షముల వలె నేలపై పడిరి. 30

మూ. తేషు వానరముఖ్యేషు పాతితేషు మహాత్మసు,
వానరాణాం సహస్రాణి కుమ్భకర్ణం ప్రదుద్రువుః. 31

ప్ర. అ. మహాత్మసు=మహాత్ములైన, తేషు=ఆ, వానరముఖ్యేషు=వానరనాయకులు, పాతితేషు=పడగొట్టబడినవా రగుచుండగా, వానరాణామ్=వానరులయొక్క, సహస్రాణి=సహస్రములు, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి గూర్చి, ప్రదుద్రువుః=పరుగెత్తిరి.

తా. మహాత్ములైన ఆ వానరనాయకులు నేలపై పడిపోవుట చూచి వేలకొలది వానరులు కుంభకర్ణునిమీదికి పరుగెత్తిరి. 31

మూ. తం శైలమివ శైలాభాః సర్వే తు ప్లవగర్షభాః,
సమారుహ్య సముత్పత్య దదంశుశ్చ మహాబలాః. 32

ప్ర. అ. శైలాభాః=పర్వతములవంటి, మహాబలాః=గొప్ప బలము గల, సర్వే=సమస్తమైన, తే=ఆ, ప్లవగర్షభాః=వానరశ్రేష్ఠులు, శైలమివ=పర్వతమువలె ఉన్న, తమ్=ఆతనిని, సమారుహ్య=ఎక్కి, సముత్పత్య=ఎగిరి, దదంశుః=కరిచిరి.

తా. బలశాలులైన ఆ పర్వతముల వలె ఉన్న వానరులు అందరూ పర్వతమువంటి ఆతని మీదికి ఎక్కి, ఎగిరి ఆతనిని కరిచిరి. 32

మూ. తం నఖైర్దశనైశ్చాపి ముష్టిభిర్బాహుభిస్తథా,
కుమ్భకర్ణం మహాబాహుం నిజఘ్నుః ప్లవగర్షభాః. 33

ప్ర. అ. ప్లవగర్షభాః=వానరశ్రేష్ఠులు, మహాబాహుమ్=గొప్ప బాహువులు గల, తం కుమ్భకర్ణమ్=ఆ కుంభకర్ణుణ్ణి, నఖైః=గోళ్లచేత, దశనైశ్చాపి=దంతాలచేత, ముష్టిభిః=పిడికిళ్లచేత, తథా=మరియు, బాహుభిః= బాహువులచేత, నిజఘ్నుః=కొట్టిరి.

తా. ఆ వానరశ్రేష్ఠులు గొప్ప బాహువులు గల ఆ కుంభకర్ణుణ్ణి గోళ్లచేత, దంతాలచేత, పిడికిళ్లచేత, బాహువులచేత పీడించిరి. 33

మూ. స వానరసహస్రైస్తు విచితః పర్వతోపమః,

ప్ర. అ. వానరసహస్రైః=వానరుల వేలచేత, విచితః=వ్యాప్తుడైన, పర్వతోపమః=పర్వతముతో సమానుడైన, సః=ఆ, రాక్షసవ్యాఘ్రః=రాక్షసశ్రేష్ఠుడు, ఆత్మరుహైః=తనపై మొలచిన చెట్లచేత, గిరిః ఇవ=పర్వతము వలె, రరాజ=ప్రకాశించెను.

తా. వేలకొలది వానరులు తనపై ఎక్కగా పర్వతమువంటి ఆ రాక్షసశ్రేష్ఠుడు చెట్లతో నిండిన పర్వతము వలె ప్రకాశించెను. 34

మూ. బాహుభ్యాం వానరాన్ సర్వాన్ ప్రగృహ్య స మహాబలః,
భక్షయామాస సంక్రుద్ధో గరుడః పన్నగానివ. 35

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, సః=అతడు, సర్వాన్=సమస్తమైన, వానరాన్=వానరులను, బాహుభ్యామ్=చేతులతో, ప్రగృహ్య=గ్రహించి, సంక్రుద్ధః=కోపించిన, గరుడః=గరుత్మంతుడు, పన్నగానివ=సర్పములను వలె, భక్షయామాస=భక్షించెను.

తా. మహాబలవంతుడైన ఆ కుంభకర్ణుడు చేతులతో ఆ వానరుల నందరినీ పట్టుకొని, కోపించిన గరుత్మంతుడు సర్పములను భక్షించినట్లు భక్షించెను. 35

మూ. ప్రక్షిప్తాః కుమ్భకర్ణేన వక్త్రే పాతాలసంనిభే,
నాసాపుటాభ్యాం నిర్జగ్ముః కర్ణాభ్యాం చైవ వానరాః. 36

ప్ర. అ. కుమ్భకర్ణేన=కుంభకర్ణునిచేత, పాతాలసంనిభే=పాతాలముతో సమానమైన, వక్త్రే=ముఖమునందు, ప్రక్షిప్తాః=పడవేయబడిన, వానరాః=వానరులు, నాసాపుటాభ్యామ్=ముక్కు రంధ్రము నుండి, కర్ణాభ్యాం చైవ=చెవులనుండీ, నిర్జగ్ముః =బైటకు వచ్చిరి.

తా. కుంభకర్ణునిచేత పాతాలమువంటి తన ముఖములో పడవేయబడిన వానరులు ముక్కు రంధ్రములనుండి, చెవులనుండి బైటకు వచ్చివేసిరి. 36

మూ. భక్షయన్ భృశసంక్రుద్ధో హరీన్ పర్వతసంనిభః,
బభఞ్జ వానరాన్ సర్వాన్ సంక్రుద్ధో రాక్షసోత్తమః. 37

ప్ర. అ. భృశసంక్రుద్ధః=మిక్కిలి కోపించిన, పర్వతసంనిభః=పర్వతముతో సమానుడైన, రాక్షసోత్తమః=రాక్షసులలో ఉత్తముడైన కుంభకర్ణుడు, సంక్రుద్ధః=కోపించినవాడై, హరీన్=వానరులను, భక్షయన్=భక్షించుచు, వానరాన్=వానరులను, బభఞ్జ=విరచి ముక్కలు చేసెను.

తా. పర్వతముతో సమానుడైన, మిక్కిలి కోపించిన ఆ కుంభకర్ణుడు

ఆ వానరులను భక్షించుటకై, వాళ్ళను విరిచివేసెను.

వి. ఈ శ్లోకంలోని "హరీన్, వానరాన్", "భృశసంక్రుద్ధః, సంక్రుద్ధః" అనేవి పునరుక్తాలుగా ఉన్నవి. ఈ శ్లోకం ప్రాచ్యపాఠంలో లేదు. 37

మూ. మాంసశోణితసంక్లేదాం కుర్వన్ భూమిం స రాక్షసః,
చచార హరిసైన్యేషు కాలాగ్నిరివ మూర్ఛితః. 38

ప్ర. అ. సః రాక్షసః=ఆ రాక్షసుడు, భూమిమ్=భూమిని, మాంసశోణితసంక్లేదామ్=మాంసముచేత రక్తముచేత తడిసిన దానినిగా, కుర్వన్=చేయుచు, మూర్ఛితః=విజృంభించిన, కాలాగ్నిరివ=ప్రలయకాలాగ్ని వలె, హరిసైన్యేషు=వానరసైన్యములయందు, చచార=సంచరించెను.

తా. ఆ కుంభకర్ణుడు నేలను మాంసముచేత, రక్తముచేత తడుపుచు, విజృంభించిన, ప్రలయకాలాగ్ని వలె వానరసైన్యములలో సంచరించెను.

మూ. వజ్రహస్తో యథా శక్రః పాశహస్త ఇవాన్తకః,
శూలహస్తో బభౌ యుద్ధే కుమ్భకర్ణో మహాబలః. 39

ప్ర. అ. శూలహస్తః=శూలము హస్తమునందు గల, మహాబలః=గొప్ప బలము గల, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, యుద్ధే=యుద్ధమునందు, వజ్రహస్తః=వజ్రము హస్తమునందు గల, శక్రః యథా=దేవేంద్రుడు వలె, పాశహస్తః=పాశము హస్తమునందు గల, అన్తకః ఇవ=యముడు వలె, బభౌ=ప్రకాశించెను.

తా. యుద్ధమునందు శూలము హస్తమునందు ధరించిన మహాబలశాలియైన కుంభకర్ణుడు వజ్రము చేతిలో ధరించిన ఇంద్రుడు వలె, పాశము హస్తమునందు ధరించిన యముడు వలె ప్రకాశించెను. 39

మూ. యథా శుష్కాణ్యరణ్యాని గ్రీష్మే దహతి పావకః,
తథా వానరసైన్యాని కుమ్భకర్ణో దదాహ సః. 40

ప్ర. అ. గ్రీష్మే=గ్రీష్మమునందు, శుష్కాణి=ఎండిన, అరణ్యాని=అరణ్యములను, పావకః=అగ్ని, యథా=ఎట్లు, దహతి=కాల్చునో, తథా=అట్లు, సః కుమ్భకర్ణః=ఆ కుంభకర్ణుడు, వానరసైన్యాని=వానరసైన్యములను, దదాహ=కాల్చివేసెను.

తా. గ్రీష్మమునందు అగ్ని ఎండిపోయిన అరణ్యములను కాల్చివేసినట్లు కుంభకర్ణుడు ఆ వానరసైన్యములను కాల్చివేసెను. 40

మూ. తతస్తే వధ్యమానాస్తు హతయూథా వినాయకాః,

ప్ర. అ. తతః=అటుపిమ్మట, హతయూథాః=చంపబడిన గుంపులు గల, వినాయకాః=నాయకులు లేని, తే వానరాః=ఆ వానరులు, వధ్యమానాః=చంపబడుచున్నవారై, భయసంవిగ్నాః=భయముచేత దిగులుచెందినవారై, వికృతైః=వికృతములైన, స్వరైః=స్వరములతో, వినేదుః=అరచిరి.

తా. గుంపు లన్నీ చంపబడగా, నాయకులు లేని ఆ వానరులు కుంభకర్ణునిచేత చంపబడుచు భయాక్రాంతులై వికృతస్వరములతో అరచిరి. 41

మూ. అనేకశో వధ్యమానాః కుమ్భకర్ణేన వానరాః,
రాఘవం శరణం జగ్ముర్వ్యథితాః ఖిన్నచేతసః. 42

ప్ర. అ. కుమ్భకర్ణేన=కుంభకర్ణునిచేత, అనేకశః=అనేకవిధముల, వధ్యమానాః=చంపబడుచున్న, వానరాః=వానరులు, వ్యథితాః=వ్యథ చెందినవారై, ఖిన్నచేతసః=ఖేదముతో కూడిన మనస్సులు కలవారై, రాఘవమ్=రాముణ్ణి, శరణం జగ్ముః=శరణుపొందిరి.

తా. కుంభకర్ణుడు అనేకవిధముల చంపుచుండగా వ్యథ చెందిన వానరులు దుఃఖాక్రాంతములైన మనస్సులతో రాముణ్ణి శరణు జొచ్చిరి. 42

మూ. ప్రభగ్నాన్ వానరాన్ దృష్ట్వా వజ్రహస్తాత్మజాత్మజః,
అభ్యధావత వేగేన కుమ్భకర్ణం మహాహవే. 43

ప్ర. అ. మహాహవే=మహాయుద్ధమునందు, ప్రభగ్నాన్=ఓడిపోయిన, వానరాన్=వానరులను, దృష్ట్వా=చూచి, వజ్రహస్తాత్మజాత్మజః=ఇంద్రుని కుమారుని కుమారుడు, వేగేన=వేగముతో, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి గూర్చి, అభ్యధావత=పరుగెత్తెను.

తా. ఆ మహాయుద్ధములో వానరులు భగ్నులైపోవుట చూచి అంగదుడు శీఘ్రముగా కుంభకర్ణునిమీదికి పరుగెత్తెను. 43

మూ. శైలశృఙ్గం మహద్గృహ్య వినదన్ స ముహుర్ముహుః,
త్రాసయన్ రాక్షసాన్ సర్వాన్ కుమ్భకర్ణపదానుగాన్, 44
చిక్షేప శైలశిఖరం కుమ్భకర్ణస్య మూర్ధని.

ప్ర. అ. సః=అతడు, మహత్=పెద్దదైన, శైలశృఙ్గమ్=పర్వతశిఖరమును, గృహ్య=గ్రహించి, ముహుర్ముహుః=మాటిమాటికి, వినదన్=ధ్వనిచేయుచు, కుమ్భకర్ణపదానుగాన్=కుంభకర్ణుని మార్గమును అనుసరించి వచ్చిన, సర్వాన్=సమస్తమైన, రాక్షసాన్=రాక్షసులను, త్రాసయన్=భయపెట్టుచు, శైలశిఖరమ్=పర్వతశిఖరమును,

తా. ఆ అంగదుడు పెద్ద పర్వతశిఖరమును గ్రహించి, మాటిమాటికి గర్జించుచు, కుంభకర్ణుని వెనుక వచ్చిన రాక్షసుల నందరినీ భయపెట్టుచు, ఆ పర్వతశిఖరమును కుంభకర్ణుని శిరస్సుమీద పడవేసెను. 44

మూ. స తేనాభిహతో మూర్ధ్ని శైలేనేన్ద్రరిపుస్తదా, 45
కుమ్భకర్ణః ప్రజజ్వాల క్రోధేన మహతా తదా,
సోఽభ్యధావత వేగేన వాలిపుత్రమమర్షణమ్. 46

ప్ర. అ. తదా=అప్పుడు, తేన=ఆ, శైలేన=పర్వతముచేత, మూర్ధ్ని=శిరస్సు మీద, అభిహతః=కొట్టబడిన, ఇన్ద్రరిపుః=ఇంద్రుని శత్రువైన, సః కుమ్భకర్ణః=ఆ కుంభకర్ణుడు, మహతా=గొప్ప, క్రోధేన=క్రోధముతో, ప్రజజ్వాల=మండిపడెను. తదా=అప్పుడు, అమర్షణమ్=క్రోధముగల, వాలిపుత్రమ్=అంగదుణ్ణి గూర్చి, వేగేన=వేగముతో, అభ్యధావత=పరుగెత్తెను.

తా. అప్పుడు ఆ పర్వతముచేత శిరస్సుమీద కొట్టబడిన ఇంద్రశత్రువైన ఆ కుంభకర్ణుడు గొప్ప కోపముతో మండిపడుచు వేగముగా, క్రోధావిష్టుడైన అంగదుని వైపు పరుగెత్తెను. 45, 46

మూ. కుమ్భకర్ణో మహానాదస్త్రాసయన్ సర్వవానరాన్,
శూలం ససర్జ వై రోషాదఙ్గదే తు మహాబలః. 47

ప్ర. అ. మహానాదః=గొప్పధ్వని గల, మహాబలః=గొప్ప బలము గల, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, సర్వవానరాన్=సమస్తవానరులను, త్రాసయన్=భయపెట్టుచు, అఙ్గదే=అంగదునియందు, రోషాత్=కోపమువలన, శూలమ్=శూలమును ససర్జ=విడచెను.

తా. గొప్ప బలము గల కుంభకర్ణుడు బిగ్గరగా గర్జించుచు, వానరుల నందరినీ భయపెట్టుచు, కోపముతో శూలమును అంగదునిమీదకు విసరెను.

మూ. త మాపతన్తం బుద్ధ్వా తు యుద్ధమార్గవిశారదః,
లాఘవాన్మోచయామాస బలవాన్ వానరర్షభః. 48

ప్ర. అ. యుద్ధమార్గవిశారదః=యుద్ధమార్గమునందు సమర్థుడైన, బలవాన్=బలవంతుడైన, వానరర్షభః=వానరశ్రేష్ఠుడు, ఆపతన్తమ్=వచ్చి మీదపడుచున్న, తమ్=ఆ శూలమును, బుద్ధ్వా=తెలిసికొని, లాఘవాత్=చురుకుదనమువలన, మోచయామాస=విడిపించుకొనెను.

తా. యుద్ధమార్గమునందు నేర్పరియైన బలశాలియైన అంగదుడు మీద పడుచున్న ఆ శూలమును చూచి, నేర్పుగా, అది మీద పడకుండ

మూ. ఉత్పత్య చైనం తరసా తలేనోరస్యతాడయత్,
స తేనాభిహతః కోపాత్ప్రముమోహాచలోపమః. 49

ప్ర. అ. ఉత్పత్య=పైకి ఎగిరి, ఏనమ్=వీనిని, తరసా=బలముతో, తలేన=అరచేతిచేత, ఉరసి=వక్షఃస్థలమునందు, అతాడయత్=కొట్టెను. తేన=వానిచేత, కోపాత్=కోపమువలన, అభిహతః=కొట్టబడిన, అచలోపమః=పర్వతముతో సమానుడైన, సః=అతడు, ప్రముమోహ=మోహము చెందెను.

తా. అంగదుడు పైకి ఎగిరి అరచేతితో ఆతని వక్షఃస్థలముమీద బలముగా కొట్టెను. అంగదుడు కోపముతో ఇట్లు కొట్టగా పర్వతమువంటి ఆ కుంభకర్ణుడు మోహము చెందెను. 49

మూ. స లబ్ధసంజ్ఞోఽతిబలో ముష్టిం సంగృహ్య రాక్షసః,
అపహాసేన చిక్షేప విసంజ్ఞః స పపాత హ. 50

ప్ర. అ. అతిబలః=గొప్ప బలము గల, సః=ఆ, రాక్షసః=రాక్షసుడు, లబ్ధసంజ్ఞః=పొందబడిన సంజ్ఞ కలవాడై, ముష్టిమ్=పిడికిలిని, సంగృహ్య=పట్టి, అపహాసేన=పరిహాసపూర్వకముగా, చిక్షేప=అంగదునిపై పడవేసెను. సః=అతడు, విసంజ్ఞః=సంజ్ఞలేనివాడై, పపాత హ=పడిపోయెను.

తా. గొప్ప బలము గల ఆ కుంభకర్ణుడు స్పృహ చెంది, పిడికిలి బిగించి అనాయాసముగా అంగదునిమీద పడవేసెను. అతడు స్పృహ కోల్పోయి పడిపోయెను. 50

మూ. తస్మిన్ ప్లవగశార్దూలే విసంజ్ఞే పతితే భువి,
తచ్ఛూలం సముపాదాయ సుగ్రీవమభిదుద్రువే. 51

ప్ర. అ. ప్లవగశార్దూలే=వానరశ్రేష్ఠుడైన, తస్మిన్=ఆ అంగదుడు, విసంజ్ఞే=సంజ్ఞ కోల్పోయినవాడై, భువి=నేలమీద, పతితే=పడినవాడగుచుండగా, తచ్ఛూలమ్=ఆ శూలమును, సముపాదాయ=గ్రహించి, సుగ్రీవమ్=సుగ్రీవుని గూర్చి, సమభిదుద్రువే=పరుగెత్తి వెళ్లెను.

తా. వానరశ్రేష్ఠుడైన అంగదుడు స్పృహ తప్పి నేలమీద పడిపోయిన పిమ్మట కుంభకర్ణుడు ఆ శూలమును గ్రహించి సుగ్రీవు డున్న వైపు పరుగెత్తెను. 51

మూ. తమాపతన్తం సంప్రేక్ష్య కుమ్భకర్ణం మహాబలమ్,
ఉత్పపాత తదా వీరః సుగ్రీవో వానరాధిపః. 52

సుగ్రీవః=సుగ్రీవుడు, ఆపతన్తమ్=శీఘ్రముగా వచ్చుచున్న, మహాబలమ్=గొప్ప బలము గల, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, సంప్రేక్ష్య=చూచి, ఉత్పపాత=పైకి ఎగిరెను.

తా. అప్పుడు మహాబలవంతుడైన కుంభకర్ణుడు తనమీదికి వచ్చుచున్నట్లు చూచి వీరుడు, వానరరాజూ అయిన సుగ్రీవుడు పైకి ఎగిరెను. 52

మూ. స పర్వతాగ్రముత్క్షిప్య సమావిధ్య మహాబలః,
అభిదుద్రావ వేగేన కుమ్భకర్ణం మహాబలమ్. 52

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల, సః=ఆ సుగ్రీవుడు, పర్వతాగ్రమ్=పర్వతశిఖరమును, ఉత్క్షిప్య=ఎత్తి, సమావిధ్య=గట్టిగా పట్టి, మహాబలమ్=గొప్ప బలము గల, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుని గూర్చి, వేగేన=వేగముతో, అభిదుద్రావ=పరుగెత్తెను.

తా. గొప్ప బలము గల సుగ్రీవుడు పర్వతశిఖరమును పైకి ఎత్తి గట్టిగా పట్టుకొని, గొప్ప బలము గల కుంభకర్ణునివైపు శీఘ్రముగా వెళ్లెను.53

మూ. తమాపతన్తం సంప్రేక్ష్య కుమ్భకర్ణః ప్లవంగమమ్,
తస్థౌ వివృతసర్వాఙ్గో వానరేన్ద్రస్య సంముఖః. 54

ప్ర. అ. కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, ఆపతన్తమ్=వచ్చి మీదపడుచున్న, తమ్=ఆ, ప్లవఙ్గమమ్=సుగ్రీవుణ్ణి, సంప్రేక్ష్య=చూచి, వివృతసర్వాఙ్గః=తెరవబడిన సకలావయములు కలవాడై, వానరేన్ద్రస్య=వానరరాజుకు, సంముఖః=ఎదురైనవాడై, తస్థౌ=నిలచెను.

తా. కుంభకర్ణుడు వచ్చి మీద పడుచున్న సుగ్రీవుని చూచి సమస్తావయములు స్పష్టముగా కనబర్చుచు (రొమ్ము విరచి) ఆతని ఎదుట నిలచెను. 54

మూ. కపిశోణితదిగ్ధాఙ్గం భక్షయన్తం ప్లవంగమాన్,
కుమ్భకర్ణం స్థితం దృష్ట్వా సుగ్రీవో వాక్యమబ్రవీత్. 55

ప్ర. అ. కపిశోణితదిగ్ధాఙ్గమ్=వానరుల రక్తముచేత పూయబడిన శరీరము గల, ప్లవఙ్గమాన్=వానరులను, భక్షయన్తమ్=భక్షించుచున్న, స్థితమ్=నిలచి ఉన్న, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, దృష్ట్వా=చూచి, సుగ్రీవః=సుగ్రీవుడు, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. కుంభకర్ణుడు వానరులను భక్షించుటచే వారి రక్తముచేత ఆతని

సుగ్రీవు డిట్లు పలికెను. 56

మూ. పాతితాశ్చ త్వయా వీరాః కృతం కర్మ సుదుష్కరమ్,
భక్షితాని చ సైన్యాని ప్రాప్తం తే పరమం యశః. 56

ప్ర. అ. త్వయా=నీచేత, వీరాః=వీరులు, పాతితాః=పడగొట్టబడిరి. సుదుష్కరమ్=చేయుటకు చాల కష్టమైన, కర్మ=పని, కృతమ్=చేయబడినది. సైన్యాని=సైన్యములు, భక్షితాని చ=భక్షింపబడినవి. తే=నీకు, పరమమ్=గొప్ప, యశః=కీర్తి, ప్రాప్తమ్=పొందబడినది.

తా. నీవు వీరులను పడగొట్టినావు. చేయ శక్యము కాని పని చేసినావు. సైన్యములను కూడా భక్షించినావు. గొప్ప కీర్తిని ఆర్జించినావు.56

మూ. త్యజ తద్వానరానీకం ప్రాకృతైః కిం కరిష్యసి,
సహస్వైకం నిపాతం మే పర్వతస్యాస్య రాక్షస. 57

ప్ర. అ. తత్=ఆ, వానరానీకమ్=వానరసైన్యమును, త్యజ=విడిచిపెట్టుము. ప్రాకృతైః=సామాన్యులతో, కిం కరిష్యసి=ఏమి చేసెదవు ? రాక్షస=ఓ ! రాక్షసుడా ! మే=నాయొక్క, అస్య పర్వతస్య=ఈ పర్వతముయొక్క, ఏకమ్ నిపాతమ్=పదుటను, సహస్వ=సహించుము.

తా. కుంభకర్ణుడా ! ఆ వానరసైన్యమును విడిచిపెట్టుము. సామాన్యులతో ఏమి చేసెదవు ? నేను పడవేయు ఈ పర్వతము (పడుటను) ఒకదానిని (ఈ ఒక్క పర్వతము దెబ్బను) సహించుము. 57

మూ. తద్వాక్యం హరిరాజస్య సత్త్వధైర్యసమన్వితమ్,
శ్రుత్వా రాక్షసశార్దూలః కుమ్భకర్ణోఽబ్రవీద్వచః. 58

ప్ర. అ. హరిరాజస్య=సుగ్రీవునియొక్క, సత్త్వధైర్యసమన్వితమ్=బలముతోను ధైర్యముతోను కూడిన, తత్ వాక్యమ్=ఆ వాక్యమును, శ్రుత్వా=విని, రాక్షసశార్దూలః=రాక్షసశ్రేష్ఠుడైన, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, వచః=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. సుగ్రీవుడు పలికిన బలధైర్యములతో కూడిన మాటలు విని రాక్షసశ్రేష్ఠుడైన కుంభకర్ణు డిట్లు పలికెను. 58

మూ. ప్రజాపతేస్తు పౌత్రస్త్వం తథైవర్క్షరజఃసుతః,
ధృతిపౌరుషసంపన్నః కస్మాద్గర్జసి వానర. 59

వునియొక్క, పౌత్రః=పౌత్రుడవు; తథైవ=మరియు, ఋక్షరజఃసుతః=ఋక్షరజస్సుయొక్క పుత్రుడవు, ధృతిపౌరుషసంపన్నః=ధైర్యముతోను పౌరుషముతోను కూడినవాడవు. కస్మాత్=ఏ కారణమువలన, గర్జసి=గర్జించుచున్నావు ?

తా. సుగ్రీవుడా ! నీవు బ్రహ్మదేవుని పౌత్రుడవు; ఋక్షరజస్సు పుత్రుడవు. ధైర్యపౌరుషసంపన్నుడవు. ఎందుకు గర్జించెదవు ? 59

మూ. స కుమ్భకర్ణస్య వచో నిశమ్య
వ్యావిధ్య శైలం సహసా ముమోచ,
తేనాజఘానోరసి కుమ్భకర్ణం
శైలేన వజ్రాశనిసంనిభేన. 60

ప్ర. అ. సః=అతడు, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, వచః=వచనమును, నిశమ్య=విని, శైలమ్=పర్వతమును, వ్యావిధ్య=గట్టిగా పట్టి, సహసా=వెంటనే, ముమోచ=విడచెను. వజ్రాశనిసంనిభేన=వజ్రముతోను, పిడుగుతోను సమానమైన, తేన=దానిచేత, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, ఉరసి=వక్షఃస్థలమునందు, ఆజఘాన=కొట్టెను.

తా. సుగ్రీవుడు కుంభకర్ణుని మాటలు విని, ఆ పర్వతమును గట్టిగా పట్టి, వెంటనే విడచెను. వజ్రాయుధముతోను, పిడుగుతోను సమానమైన ఆ పర్వతముతో కుంభకర్ణుని వక్షస్థలమును కొట్టెను. 60

మూ. తచ్ఛైలశృఙ్గం సహసా విభిన్నం
భుజాన్తరే తస్య తదా విశాలే,
తతో విషేదుః సహసా ప్లవంగా
రక్షోగణాశ్చాపి ముదా వినేదుః. 61

ప్ర. అ. తదా=అప్పుడు, తస్య=ఆతనియొక్క, విశాలే=విశాలమైన, భుజాన్తరే=భుజముల మధ్యయందు, తత్=ఆ, శైలశృఙ్గమ్=పర్వతశిఖరము, సహసా=వెంటనే, విభిన్నమ్=బ్రద్దలైపోయినది. తతః=అటుపిమ్మట, ప్లవంగాః=వానరులు, సహసా= వెంటనే, విషణ్ణాః=దిగులు చెందిరి. రక్షోగణాశ్చాపి=రాక్షసగణములు, ముదా= సంతోషముతో, వినేదుః=ధ్వనిచేసినవి.

తా. విశాలమైన ఆతని వక్షఃస్థలము మీద పడి వెంటనే ఆ పర్వతశిఖరము చూర్ణమై పోయెను. అప్పుడు వానరులు దిగులుచెందిరి. రాక్షసులు

మూ. స శైలశృఙ్గాభిహతశ్చుకోప
నవాద రోషాచ్చ వివృత్య వక్త్రమ్,
వ్యావిధ్య శూలం చ తడిత్ప్రకాశం
చిక్షేప హర్యృక్షపతేర్వధాయ. 62

ప్ర. అ. సః=అతడు, శైలశృఙ్గాభిహతః=పర్వతశిఖరముచేత కొట్టబడినవాడై, చుకోప=కోపించెను. రోషాత్=కోపమువలన, వక్త్రమ్=ముఖమును, వివృత్య=తెరచి, ననాద=ధ్వనిచేసెను. తడిత్ప్రకాశమ్=మెరుపువంటి ప్రకాశ గల, శూలమ్=శూలమును, వ్యావిధ్య=గట్టిగా పట్టుకొని, హర్యృక్షపతేః=వానరుల యొక్క భల్లూకములయొక్క ప్రభువైన సుగ్రీవునియొక్క, వధాయ=వధకొరకు, చిక్షేప=విసరెను.

తా. పర్వతశిఖరముచేత కొట్టబడినవాడై కుంభకర్ణుడు కోపముతో ముఖము తెరచి గర్జించెను. మెరపువంటి శూలమును గట్టిగా పట్టి సుగ్రీవుని చంపుటకై దానిని విసిరెను. 62

మూ. తత్కుమ్భకర్ణస్య భుజప్రణున్నం
శూలం శితం కాఞ్చన దామజుష్టమ్,
క్షిప్రం సముత్పత్య నిగృహ్య దోర్భ్యాం
బభఞ్జ వేగేన సుతోఽనిలస్య. 63

ప్ర. అ. అనిలస్య సుతః=హనుమంతుడు, క్షిప్రమ్=శీఘ్రముగా, సముత్పత్య=ఎగిరి, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, భుజప్రణున్నమ్=భుజములచేత విసరబడిన, శితమ్=వాడియైన, కాఞ్చనదామజుష్టమ్=బంగారు మాలికలతో కూడిన, తత్=ఆ, శూలమ్=శూలమును, దోర్భ్యామ్=బాహువులచేత, నిగృహ్య=గ్రహించి, వేగేన=వేగముతో, బభఞ్జ=విరిచివేసెను.

తా. కుంభకర్ణుడు భుజములతో విసరిన బంగారు మాలలు అలంకరించిన వాడియైన ఆ శూలమును హనుమంతుడు శీఘ్రముగా పైకి ఎగిరి, చేతులతో పట్టి వెంటనే విరిచివేసెను. 63

మూ. కృతం భారసహస్రస్య శూలం కాలాయసం మహత్,
బభఞ్జ జానుమారోప్య తదా హృష్టః ప్లవంగమః. 64

ప్ర. అ. తదా=అప్పుడు, హృష్టః=సంతోషించిన, ప్లవంగమః=హనుమంతుడు, భారసహస్రస్య=వేయి పుట్ల యొక్క(తో), కృతమ్=నిర్మించబడిన, మహత్=గొప్పదైన, కాలాయసమ్=ఇనుపవికారమైన, శూలమ్=శూలమును,

తా. అప్పుడు ఉత్సాహవంతుడైన హనుమంతుడు వేయి పుట్ల ఇనుముతో తయారుచేయబడిన ఆ పెద్ద శూలమును మోకాలుకు ఆన్చి విరచివేసెను. 64

మూ. శూలం భగ్నం హనుమతా దృష్ట్వా వానరవాహినీ,
హృష్టా ననాద బహుశః సర్వతశ్చాపి దుద్రువే. 65

ప్ర. అ. వానరవాహినీ=వానరసేన, హనుమతా=హనుమంతునిచేత, భగ్నమ్=విరగగొట్టబడిన, శూలమ్=శూలమును, దృష్ట్వా=చూచి, హృష్టా=సంతోషించినదై, బహుశః=అనేక పర్యాయములు, ననాద=ధ్వనిచేసెను. సర్వతః చ=అన్ని వైపులనుండి, దుద్రువే అపి=పరుగెత్తి వచ్చెను.

తా. వానరసేన హనుమంతుడు శూలమును విరచుట చూచి సంతోషించుచు, అనేక పర్యాయములు అరచి అన్ని వైపులనుండి శీఘ్రముగా అక్కడికి వచ్చెను.

వి. ప్రాచ్యపాఠము ప్రకారము ఆ శూలమును సుగ్రీవుడే విరచెను. హనుమంతుడు కాదు. అదే యుక్తము. ఇద్దరు మహావీరులు, అందులోను తమ ప్రభువు యుద్ధము చేయుచున్నప్పుడు,తానుకలగచేసికొనుట అయుక్తమని భావించువాడు. 65

మూ. బభూవాథ పరిత్రస్తో రాక్షసో విముఖోఽభవత్,
సింహనాదం చ తే చక్రుః ప్రహృష్టా వనగోచరాః, 66
మారుతిం పూజయాంచక్రుర్దృష్ట్వా శూలం తథాగతమ్.

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రాక్షసః=రాక్షసుడు, పరిత్రస్తః=భయపడినవాడై, విముఖః=విముఖుడు, అభవత్=ఆయెను. తే=ఆ, వనగోచరాః=వానరులు, ప్రహృష్టాః=సంతోషించినవారై, సింహనాదమ్=సింహనాదమును, చక్రుః=చేసిరి. తథాగతమ్=ఆ విధముగా అయిన, శూలమ్=శూలమును, దృష్ట్వా=చూచి, మారుతిమ్=హనుమంతుణ్ణి, పూజయాంచక్రుః=పూజించిరి.

తా. అప్పుడు కుంభకర్ణుడు భయపడి యుద్ధవిముఖుడయ్యెను. వానరులు సంతోషించుచు సింహనాదము చేసిరి. శూలము ఆ విధముగా అగుటను చూచి హనుమంతుణ్ణి పూజించిరి.

వి. "బభూవాథ" ఇత్యాదిశ్లోకార్థము చాలా ప్రతులలో లేదు. ఈ ఒకటిన్నర శ్లోకాలు ప్రాచ్యప్రతిలో లేవు. 66

మూ. స తత్తథా భగ్నమవేక్ష్య శూలం
చుకోప రక్షోధిపతిర్మహాత్మా,

ఉత్పాట్య లఙ్కామలయాత్సశృఙ్గం
జఘాన సుగ్రీవముపేత్య తేన. 67

ప్ర. అ. మహాత్మా=మహాత్ముడైన, సః=ఆ, రక్షోధిపతిః=రాక్షసనాయకుడు, తత్= ఆ, శూలమ్=శూలమును, తథా=ఆ విధముగా, భగ్నమ్=భగ్నమైన దానినిగా, అవేక్ష్య=చూచి, చుకోప=కోపించెను. లఙ్కామలయాత్=లంకదగ్గర నున్న మలయపర్వతమునుండి, శృఙ్గమ్=శిఖరమును, ఉత్పాట్య=పెకలించి, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, ఉపేత్య=సమీపించి, తేన=దానితో, జఘాన=కొట్టెను.

తా. మహాత్ముడైన ఆ కుంభకర్ణుడు శూలము ఆ విధముగా విరవబడుటను చూచి, లంకదగ్గర నున్న మలయపర్వతమునుండి శిఖరమును పెకిలించి, సుగ్రీవుని సమీపించి దానితో అతనిని కొట్టెను.

వి. త్రికూటపర్వతశిఖరముమీద నున్న లంక ద్వారమువద్ద యుద్ధము చేయుచున్న కుంభకర్ణుడు దక్షిణభారతంలో ఉన్న మలయపర్వతశిఖరాన్ని పెకలించడం ఎట్లు అని ఆశంకించుకొని కొందరు వ్యాఖ్యాతలు అతని శరీరము అంత పెద్దదగుటచేత అది సంభావ్యమే అని సమాధానము చెప్పి, లేదా "లంకామలయ" శబ్దానికి లక్షణచేత త్రికూట మని అర్థము అని మరొక సమాధానము చెప్పిరి. రెండూ అసంగతాలే. ప్రాచ్యప్రతిలో ఈ మాట లేదు. ఒక పర్వతశిఖరాన్ని పీకినట్లు మాత్రమే ఉన్నది. 67

మూ. స శైలశృఙ్గాభిహతో విసంజ్ఞః
పపాత భూమౌ యుధి వానరేన్ద్రః,
తం వీక్ష్య భూమౌ పతితం విసంజ్ఞం
నేదుః ప్రహృష్టా యుధి యాతుధానాః. 68

ప్ర. అ. సః=ఆ, వానరేన్ద్రః=సుగ్రీవుడు, యుధి=యుద్ధమునందు, శైలశృఙ్గాభిహతః=పర్వతశిఖరముచేత కొట్టబడినవాడై, విసంజ్ఞః=సంజ్ఞలేనివాడై, భూమౌ=భూమియందు, పపాత=పడెను. యుధి=యుద్ధమునందు, భూమౌ=నేలమీద, పతితమ్=పడిన, విసంజ్ఞమ్=సంజ్ఞ లేని, తమ్=ఆతనిని, వీక్ష్య=చూచి, యాతుధానాః=రాక్షసులు, ప్రహృష్టాః=సంతోషించినవారై, నేదుః=ధ్వనిచేసిరి.

తా. యుద్ధములో పర్వతశిఖరముచేత కొట్టబడినవాడై సుగ్రీవుడు మూర్ఛితుడై నేలమీద పడిపోయెను. స్పృహ తప్పి నేలమీద పడిపోయిన ఆతనిని చూచి రాక్షసులు సంతోషించుచు అరచిరి. 68

మూ. తమభ్యుపేత్యాద్భుతఘోరవీర్యం
స కుమ్భకర్ణో యుధి వానరేన్ద్రమ్

జహార సుగ్రీవమభిప్రగృహ్య
యథానిలో మేఘమతిప్రచణ్డః. 69

ప్ర.అ. సః=ఆ, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, యుధి=యుద్ధమునందు, అద్భుతఘోరవీర్యమ్=ఆశ్చర్యకరమైన ఘోరమైన పరాక్రమము గల, వానరేన్ద్రమ్=వానరరాజైన, తం సుగ్రీవమ్=ఆ సుగ్రీవుణ్ణి, అభిప్రగృహ్య=గ్రహించి, అతిప్రచణ్డః=చాల తీవ్రమైన, అనిలః=వాయువు, మేఘం యథా=మేఘమును వలె, జహార=తీసికొని వెళ్ళెను.

తా. ఆ కుంభకర్ణుడు ఆశ్చర్యకరమైన ఘోరమైన పరాక్రమము గల వానరరాజైన సుగ్రీవుణ్ణి ఆ యుద్ధరంగమునందు గ్రహించి, చాల తీవ్రమైన గాలి మేఘమును హరించినట్లు హరించెను. 69

మూ. స తం మహామేఘనికాశరూప
ముత్పాట్య గచ్ఛన్యుధి కుమ్భకర్ణః,
రరాజ మేరుప్రతిమానరూపో
మేరుర్యథాభ్యుచ్ఛ్రితఘోరశృఙ్గః. 70

ప్ర. అ. యుధి=యుద్ధమునందు, మహామేఘనికాశరూపమ్=పెద్ద మేఘముతో సమానమైన రూపము గల, తమ్=ఆతనిని, ఉత్పాట్య=లేవదీసి, గచ్ఛన్=వెళ్ళుచున్న, మేరుప్రతిమానరూపః=మేరువుతో సమనమైన రూపము గల, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, అభ్యుచ్ఛ్రితఘోరశృఙ్గః=ఎత్తైన భయంకరమైన శిఖరము గల, మేరుర్యథా=మేరుపర్వతము వలె, రరాజ=ప్రకాశించెను.

తా. మహామేఘమువంటి రూపము గల సుగ్రీవుణ్ణి ఎత్తికొని యుద్ధరంగము నుండి వెళ్లుచున్న, మేరుపర్వతతుల్యమైన రూపము గల కుంభకర్ణుడు ఎత్తైన భయంకరమైన శిఖరము గల మేరుపర్వతము వలె ప్రకాశించెను. 70

మూ. తతస్తమాదాయ జగామ వీరః
సంస్తూయమానో యుధి రాక్షసేన్ద్రైః,
శృణ్వన్నినాదం త్రిదివాలయానాం
ప్లవంగరాజగ్రహవిస్మితానామ్. 71

ప్ర. అ. తతః=అటుపిమ్మట, వీరః=వీరుడైన, రాక్షసేన్ద్రః=రాక్షసనాయకుడు, తమ్=ఆతనిని, ఆదాయ=గ్రహించి, యుధి=యుద్ధమునందు, సంస్తూయమానః= స్తుతింపబడుచున్నవాడై, ప్లవంగరాజగ్రహవిస్మితానామ్=సుగ్రీవుణ్ణి పట్టుకొనుటచేత ఆశ్చర్యపడుచున్న, త్రిదివాలయానామ్=దేవతలయొక్క,

తా. పిమ్మట వీరుడైన ఆ కుంభకర్ణుడు యుద్ధరంగమునందు రాక్షసులచేత స్తుతింపబడుచు, సుగ్రీవుణ్ణి పట్టుకొనుట చూచి, ఆశ్చర్యపడుచున్న దేవతలు చేయుచున్న ధ్వనిని వినుచు, ఆ సుగ్రీవుణ్ణి తీసికొని వెళ్లెను. 71

మూ. తతస్తమాదాయ తదా స మేనే
హరీన్ద్రమిన్ద్రోపమమిన్ద్రవీర్యః,
అస్మిన్ హతే సర్వమిదం హతం స్యా
త్సరాఘవం సైన్యమితీన్ద్రశత్రుః. 72

ప్ర. అ. ఇన్ద్రవీర్యః=ఇంద్రుని వంటి పరాక్రమము గల, ఇన్ద్రశత్రుః=ఇంద్రుని శత్రువైన, సః=ఆ కుంభకర్ణుడు, తతః=అటు పిమ్మట, ఇన్ద్రోపమమ్=ఇంద్రునితో సమానుడైన, తమ్=ఆ, హరీన్ద్రమ్=సుగ్రీవుణ్ణి, ఆదాయ=గ్రహించి, తదా=అప్పుడు, అస్మిన్=ఇతడు, హతే=చంపబడిన వాడగుచుండగా, సరాఘవమ్=రామునితో కూడిన, సర్వమ్=సమస్తమైన, ఇదమ్=ఈ, సైన్యమ్=సైన్యము, హతమ్=చంపబడినది, స్యాత్=అగును, ఇతి=అని, మేనే=తలచెను.

తా. అప్పుడు ఇంద్రుని వంటి పరాక్రమము గల ఆ కుంభకర్ణుడు ఇంద్రునితో సమానుడైన ఆ సుగ్రీవుని తీసుకొని పోవుచు "ఇతనిని చంపివేసినచో రామునితో సహా సైన్యమంతా నశించును" అని భావించెను. 72

మూ. విద్రుతాం వాహినీం దృష్ట్వా వానరాణామితస్తతః,
కుమ్భకర్ణేన సుగ్రీవం గృహీతం చాపి వానరమ్, 73
హనుమాంశ్చిన్తయామాస మతిమాన్ మారుతాత్మజః.

ప్ర. అ. మతిమాన్=బుద్ధిమంతుడు, మారుతాత్మజః=వాయుపుత్రుడూ అయిన, హనుమాన్=హనుమంతుడు, ఇతస్తతః=ఇటు నటు, విద్రుతామ్=పారిపోయిన, వానరాణామ్=వానరులయొక్క, వాహినీమ్=సేనను, దృష్ట్వా=చూచి, వానరమ్=వానరుడైన, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, కుమ్భకర్ణేన=కుంభకర్ణునిచేత, గృహీతం చాపి=గ్రహించబడినవానినిగా కూడ, చూచి, చిన్తయామాస=ఆలోచించెను.

తా. వానరసైన్యము ఇటు అటూ పారిపోవుచున్నదనీ, సుగ్రీవుణ్ణి కుంభకర్ణుడు తీసికొనిపోవుచున్నా డనీ చూచిన బుద్ధిమంతుడైన వాయుపుత్రుడైన హనుమంతు డిట్లు ఆలోచించెను. 73

మూ. ఏవం గృహీతే సుగ్రీవే కిం కర్తవ్యం మయా భవేత్, 74
యద్ధి న్యాయ్యం మయా కర్తుం తత్కరిష్యామ్యసంశయమ్,
[illegible] 75

ప్ర. అ. సుగ్రీవే=సుగ్రీవుడు, ఏవమ్=ఈ విధముగా, గృహీతే=గ్రహించబడినవాడగుచుండగా, మయా=నాచేత, కిమ్=ఏమి, కర్తవ్యమ్=చేయదగినది, భవేత్=అగును? మయా=నాచేత, యత్=ఏది, కర్తుమ్=చేయుటకు, న్యాయ్యమ్=న్యాయసమ్మతమో, తత్=దానిని, అసంశయమ్=సంశయములేకుండా, కరిష్యామి=చేయగలను. పర్వతసంకాశః=పర్వతముతో సమానుడను, భూత్వా=అయి, రాక్షసమ్=రాక్షసుణ్ణి, నాశయిష్యామి=నశింపచేసెదను.

తా. సుగ్రీవుడు ఈ విధముగా పట్టుబడినాడు కదా, ఇప్పుడు నేనేమి చేయవలెను ? నేను ఏమి చేసిన న్యాయసమ్మతముగా ఉండునో దానినే నిఃసంశయముగా చేసెదను. పర్వత మంత రూపము ధరించి ఈ కుంభకర్ణున్ని నశింపచేసెదను. 74, 75

మూ. మయా హతే సంయతి కుమ్భకర్ణే
మహాబలే ముష్టివిశీర్ణదేహే,
విమోచితే వానరపార్థివే చ
భవన్తు హృష్టాః ప్లవగాః సమగ్రాః. 76

ప్ర. అ. మహాబలే=గొప్ప బలము గల, కుమ్భకర్ణే=కుమ్భకర్ణుడు, ముష్టివిశీర్ణదేహే=పిడికిళ్లచేత బ్రద్దలుకొట్టబడిన దేహము గలవాడై, సంయతి=యుద్ధమునందు, మయా=నాచేత, హతే=చంపబడినవాడగు చుండగా, వానరపార్థివే=వానరరాజు, విమోచితే=విడిపించబడినవా డగుచుండగా, సమగ్రాః=సమస్తమైన, ప్లవగాః=వానరులు, హృష్టాః=సంతోషించిన వాళ్లు, భవన్తు=అగుదురు గాక.

తా. గొప్ప బలము గల కుంభకర్ణుణ్ణి నేను పిడికిళ్లచేత అతని దేహము బ్రద్దలు కొట్టి చంపి సుగ్రీవుణ్ణి విడిపించగా వానరులందరూ సంతోషించెదరుగాక.

మూ. అథవా స్వయమప్యేష మోక్షం ప్రాప్స్యతి వానరః,
గృహీతోఽయం యది భవేత్త్రిదశైః సాసురోరగైః. 77

ప్ర. అ. అథవా=లేదా, అయమ్ ఏషః=ఈ, వానరః=సుగ్రీవుడు, సాసురోరగైః=అసురులతోను, ఉరగులతోను కూడిన, త్రిదశైః=దేవతలచేత, గృహీతః= గ్రహింపబడినవాడు, భవేద్యది=అయినను, స్వయమ్=స్వయముగా, మోక్షమ్=విడుదలను, ప్రాప్స్యతి=పొందగలడు.

తా. లేదా, దేవతలు, అసురులు, ఉరగులు కలిసి ఈ సుగ్రీవుణ్ణి

మూ. మన్యే న తావదాత్మానం బుధ్యతే వానరాధిపః
శైలప్రహారాభిహతః కుమ్భకర్ణేన సంయుగే. 78

ప్ర. అ. సంయుగే=యుద్ధమునందు, కుమ్భకర్ణేన=కుంభకర్ణునిచేత, శైలప్రహారాభిహతః=పర్వతము దెబ్బచేత కొట్టబడిన, వానరాధిపః=సుగ్రీవుడు, ఆత్మానమ్= తనను, న బుధ్యతే తావత్=తెలిసికొనుటలేదు అని, మన్యే=తలచుచున్నాను.

తా. యుద్ధమునందు కుంభకర్ణుడు పర్వతముతో దెబ్బకొట్టుటచేత సుగ్రీవునకు స్పృహ లేదని అనుకొనుచున్నాను. 78

మూ. అయం ముహూర్తాత్సుగ్రీవో లబ్ధసంజ్ఞో మహాహవే,
ఆత్మనో వానరాణాం చ యత్పథ్యం తత్కరిష్యతి. 79

ప్ర. అ. అయమ్=ఈ, సుగ్రీవః=సుగ్రీవుడు, మహాహవే=ఈ మహాయుద్ధమునందు, ముహూర్తాత్=ముహూర్తకాలములో, లబ్ధసంజ్ఞః=పొందబడిన సంజ్ఞగలవాడై, ఆత్మనః=తనకూ, వానరాణాం చ=వానరులకు, యత్=ఏది, పథ్యమ్=పథ్యమో, తత్=దానిని, కరిష్యతి=చేయగలడు.

తా. సుగ్రీవుడు ఈ మహాయుద్ధమునందు ముహూర్తకాలములో సంజ్ఞను పొంది తనకూ వానరులకూ కూడ ఏది హితమో అది చేయగలడు. 79

మూ. మయా తు మోక్షితస్యాస్య సుగ్రీవస్య మహాత్మనః,
అప్రీతిశ్చ భవేత్కష్టా కీర్తినాశశ్చ శాశ్వతః. 80

ప్ర. అ. మయా=నాచేత, మోక్షితస్య=విడిపించబడిన, మహాత్మనః=మహాత్ముడైన, అస్య=ఈ, సుగ్రీవస్య=సుగ్రీవునకు, కష్టా=కష్టమైన, అప్రీతిశ్చ=అప్రీతి (ఇష్టము కాకపోవుట) శాశ్వతః=శాశ్వతమైన, కీర్తినాశశ్చ=కీర్తియొక్క నాశము, భవేత్=అగును.

తా. మహాత్ముడైన ఈ సుగ్రీవుణ్ణి నేను విడిపించినట్లయితే అప్పుడది అతనికి ఏ మాత్రము ప్రీతికరము కాకపోవచ్చును. శాశ్వతమైన అపకీర్తి కూడ కలుగును. 80

మూ. తస్మాన్ముహూర్తం కాంక్షిష్యే విక్రమం పార్థివస్య తు,
భిన్నం చ వానరానీకం తావదాశ్వాసయామ్యహమ్. 81

ప్ర. అ. తస్మాత్=ఆ కారణమువలన, ముహూర్తమ్=ముహూర్తకాలము, పార్థివస్య= రాజుయొక్క, విక్రమమ్=పరాక్రమమును, కాంక్షిష్యే=కోరెదను,

అహమ్=నేను, ఆశ్వాసయామి=ఓదార్చెదను.

తా. అందువలన ముహూర్తకాలము పాటు రాజు పరాక్రమము చూపుటకై వేచి ఉండెదను. ఈ లోగా చెదిరిపోయిన వానరసైన్యమునకు ధైర్యము చెప్పెదను. 81

మూ. ఇత్యేవం చిన్తయిత్వాథ హనుమాన్మారుతాత్మజః,
భూయః సంస్తమ్భయామాస వానరాణాం మహాచమూమ్. 82

ప్ర. అ. మారుతాత్మజః=వాయుపుత్రుడైన, హనుమాన్=హనుమంతుడు, ఇత్యేవమ్=ఈ విధముగా, చిన్తయిత్వా=ఆలోచించి, అథ=అటుపిమ్మట, భూయః= మరల, వానరాణామ్=వానరులయొక్క, మహాచమూమ్=గొప్ప సేనను, సంస్తమ్భయామాస=నిలిపెను.

తా. వాయుపుత్రుడైన హనుమంతుడు ఇట్లు ఆలోచించి వానరుల మహాసైన్యమును మరల ధైర్యము చెప్పి నిలబెట్టెను. 82

మూ. స కుమ్భకర్ణోఽథ వివేశ లఙ్కాం
స్ఫురన్తమాదాయ మహాహరిం తమ్,
విమానచర్యాగృహగోపురస్థైః
పుష్పాగ్ర్యవర్షైరభిపూజ్యమానః 83

ప్ర. అ. అథ=అటుపిమ్మట, సః కుమ్భకర్ణః=ఆ కుంభకర్ణుడు, స్ఫురన్తమ్=కదలుచున్న, తమ్=ఆ, మహాకపిమ్=సుగ్రీవుణ్ణి, ఆదాయ=గ్రహించి, విమానచర్యాగృహగోపురస్థైః=విమానములలోను వీథులలోని ఇండ్లలోను, గోపురములయందు ఉన్నవారిచేత, పుష్పాగ్ర్యవర్షైః=శ్రేష్ఠములైన పుష్పముల వర్షములచేత, అభిపూజ్యమానః= పూజింపబడుచున్నవాడై, లఙ్కామ్=లంకను, వివేశ=ప్రవేశించెను.

తా. పిమ్మట ఆ కుంభకర్ణుడు కదలుచున్న ఆ సుగ్రీవుణ్ణి తీసికొని లంకలో ప్రవేశించెను. అప్పుడు విమానములలోను, వీథులలోని ఇండ్లలోను గోపురములలోను ఉన్న జనులు శ్రేష్ఠమైన పుష్పములు ఆతనిపై వర్షించిరి.

మూ. లాజగన్ధోదవర్షైస్తు సేవ్యమానః శనైః శనైః,
రాజవీథ్యాస్తు శీతత్వాత్సంజ్ఞాం ప్రాప మహాబలః. 84

ప్ర. అ. మహాబలః=గొప్ప బలము గల సుగ్రీవుడు, లాజగన్ధోదవర్షైః తు=పేలాలయొక్క, గంధోదకము యొక్క వర్షములచేత, సేవ్యమానః=సేవింపబడుచున్నవాడై, రాజవీథ్యాః=రాజవీథియొక్క, శీతత్వాత్=చల్లదనమువలన, శనైః

తా. లాజలవర్షము, సుగంధములు కలిపిన ఉదకము వర్షము మీద పడుటచేతను, రాజవీధి చల్లగా ఉండుటవలనను, మహాబలుడైన ఆ సుగ్రీవునకు మెల్లమెల్లగా స్పృహ వచ్చెను. 84

మూ. తతః స సంజ్ఞాముపలభ్య కృచ్ఛ్రా
ద్బలీయసస్తస్య భుజాన్తరస్థః,
అవేక్షమాణః పురరాజమార్గం
విచిన్తయామాస ముహుర్మహాత్మా. 85

ప్ర. అ. బలీయసః=బలవంతుడైన, తస్య=ఆ కుంభకర్ణునియొక్క, భుజాన్తరస్థః=భుజముల మధ్యనున్న, మహాత్మా=మహాత్ముడైన, సః=ఆ సుగ్రీవుడు, కృచ్ఛ్రాత్=కష్టమువలన, సంజ్ఞామ్=సంజ్ఞను, ఉపలభ్య=పొంది, పురరాజమార్గమ్=పట్టణమునందలి రాజమార్గమును, అవేక్షమాణః=చూచుచు, ముహుః=మాటిమాటికి, విచిన్తయామాస=ఆలోచించెను.

తా. బలవంతుడైన ఆ కుంభకర్ణుని భుజముల మధ్య నున్న మహాత్ముడైన ఆ సుగ్రీవుడు అతికష్టముమీద సంజ్ఞను పొంది, లంకలోని రాజవీథిని చూచుచు, ఇట్లు తలచెను. 85

మూ. ఏవం గృహీతేన కథం ను నామ
శక్యం మయా సంప్రతి కర్తుమద్య,
తథా కరిష్యామి యథా హరీణాం
భవిష్యతీష్టం చ హితం చ కార్యమ్. 86

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, గృహీతేన=గ్రహింపబడిన, మయా=నాచేత, సంప్రతి=ఇప్పుడు, కథమ్=ఎట్లు, కర్తుమ్=చేయుటకు, శక్యమ్=శక్యమైనది ? హరీణామ్=వానరులకు, ఇష్టమ్=ఇష్టము, హితం చ=హితము అయిన, కార్యమ్=కార్యము, యథా= ఎట్లు, భవిష్యతి=కాగలదో, తథా=అట్లు, అద్య=ఇప్పుడు, కరిష్యామి=చేసెదను.

తా. ఈ విధముగా పట్టుబడిన నేనిప్పుడు ఏమి చేయవలెను ? ఎట్లు చేసిన వానరులకు ఇష్టమగునో, హితముగా ఉండునో అట్లు చేసెదను. 86

మూ. తతః కరాగ్రైః సహసా సమేత్య
రాజా హరీణా మమరేన్ద్రశత్రోః,
ఖరైశ్చ కర్ణౌ దశనైశ్చ నాసాం
దదంశ పాదైర్విదదార పార్శ్వౌ. 87

ప్ర. అ. హరీణామ్=వానరులయొక్క, రాజా=రాజు, సమేత్య=ఈ విధ ముగా ఆలోచించి, తతః=అటుపిమ్మట, ఖరైః=వాడియైన, కరాగ్రైః=గోళ్లచేత, అమరేన్ద్రశత్రోః=కుంభకర్ణునియొక్క, కర్ణౌ=చెవులనూ, దశనైః=దంతములచేత, నాసామ్=ముక్కునూ, పాదైః=పాదములచేత, పార్శ్వౌ=పార్శ్వభాగములను, విదదార=చీల్చెను.

తా. సుగ్రీవుడు ఈ విధముగా ఆలోచించి వాడియైన గోళ్లచేత కుంభకర్ణుని చెవులను, దంతాలచేత ముక్కును, పాదాలచేత పార్శ్వభాగములను చీల్చివేసెను.

మూ. స కుమ్భకర్ణో హృతకర్ణనాసో
విదారితస్తేన రదైర్నఖైశ్చ,
రోషాభిభూతః క్షతజార్ద్రగాత్రః
సుగ్రీవమావిధ్య పిపేష భూమౌ. 88

ప్ర. అ. తేన=అతనిచేత, రదైః=దంతములచేత, నఖైశ్చ=గోళ్లచేత, విదారితః= చీల్చబడిన, హృతకర్ణనాసః=హరించబడిన చెవులూ ముక్కూ గల, సః కుమ్భకర్ణః=ఆ కుంభకర్ణుడు, రోషాభిభూతః=రోషముచేత తిరస్కరింపబడినవాడై, క్షతజార్ద్రగాత్రః=రక్తముచేత తడిసిన శరీరముగలవాడై, సుగ్రీవమ్=సుగ్రీవుణ్ణి, భూమౌ=భూమియందు, ఆవిధ్య=పడవేసి, పిపేష=నలిపెను.

తా. సుగ్రీవుడు ఆ విధముగా దంతాలతోను గోళ్ళతోను చీల్చి చెవులు ముక్కు కొరికివేయగా ఆ కుంభకర్ణుడు రక్తముచేత తడిసిన శరీరముతో, కోపావిష్టుడై ఆ సుగ్రీవుణ్ణి నేలమీదకు విసిరికొట్టి నలిపివేసెను. 88

మూ. స భూతలే భీమబలాభిపిష్టః
సురారిభిస్తైరభిహన్యమానః,
జగామ ఖం కన్దుకవజ్జవేన
పునశ్చ రామేణ సమాజగామ. 89

ప్ర. అ. భూతలే=నేలమీద, భీమబలాభిపిష్టః=భయంకరమైన ఆ కుంభకర్ణునిచేత నలిపివేయబడిన, తైః=ఆ, సురారిభిః=రాక్షసులచేత, అభిహన్య మానః=కొట్టబడుచున్న, సః=అతడు, కన్దుకవత్=బంతివలె, జవేన=వేగముతో, ఖమ్=ఆకాశమును గూర్చి, జగామ=వెళ్ళెను. పునశ్చ=మరల, రామేణ=రామునితో, సమాజగామ=కలిసెను.

తా. భయంకరమైన బలము గల కుంభకర్ణుడు నేలమీద పడవేసి

ఆకాశములోనికి ఎగిరి మరల రామునివద్ద వ్రాలెను. 89

మూ. కర్ణనాసావిహీనస్తు కుమ్భకర్ణో మహాబలః,
రరాజ శోణితైః సిక్తో గిరిః ప్రస్రవణైరివ. 90

ప్ర. అ. కర్ణనాసావిహీనః=చెవులతోను ముక్కుతోను శూన్యుడైన, మహాబలః=గొప్ప బలము గల, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, శోణితైః=రక్తములచేత, సిక్తః=తడపబడినవాడై, ప్రస్రవణైః=సెలయేళ్లతో, గిరిః ఇవ=పర్వతము వలె, రరాజ=ప్రకాశించెను.

తా. చెవులు, ముక్కూ, పోయిన మహాబలవంతుడైన కుంభకర్ణుడు రక్తప్రవాహములచేత తడిసి, సెలయేళ్లు ప్రవహించుచున్న పర్వతము వలె ప్రకాశించెను. 90

మూ. శోణితార్ద్రో మహాకాయో రాక్షసో భీమదర్శనః,
అమర్షాచ్ఛోణితోద్గారీ శుశుభే రావణానుజః, 91
నీలాఞ్జనచయప్రఖ్యః ససంధ్య ఇవ తోయదః,
యుద్ధాయాభిముఖో భీమో మనశ్చక్రే నిశాచరః. 92

ప్ర. అ. శోణితార్ద్రః=రక్తముచేత తడిసిన, మహాకాయః=పెద్ద శరీరము గల, భీమదర్శనః=భయంకరమైన దర్శనము గల, అమర్షాత్=కోపమువలన, శోణితోద్గారీ=రక్తమును కక్కుచున్న, నీలాఞ్జనచయప్రఖ్యః=నల్లనికాటుక గుట్టవంటి, రావణానుజః=రావణుని తమ్ముడైన, రాక్షసః=కుంభకర్ణుడు, ససంధ్యః=సంధ్యతో కూడిన, తోయదః ఇవ=మేఘము వలె, శుశుభే=ప్రకాశించెను. భీమః=భయంకరుడైన, నిశాచరః=ఆ రాక్షసుడు, అభిముఖః=అభిముఖుడుగా, భూత్వా=అయి, యుద్ధాయ=యుద్ధముకొరకు, మనః=మనస్సును, చక్రే=చేసెను.

తా. పెద్ద శరీరము గల ఆ కుంభకర్ణుడు చూచుటకు భయము కలుగునట్లు రక్తముతో తడిసి ఉండెను. కోపముతో రక్తమును కక్కుచుండెను. నల్లని కాటుకగుట్ట వంటి ఆ రాక్షసుడు సంధ్యతో కూడిన మేఘము వలె ప్రకాశించుచుండెను. అతడు యుద్ధరంగాభిముఖుడై యుద్ధముచేయుటకు నిర్ణయించుకొనెను. 91, 92

మూ. గతే చ తస్మిన్ సురరాజశత్రుః
క్రోధాత్ప్రదుద్రావ రణాయ భూయః,
అనాయుధోఽస్మీతి విచిన్త్య రౌద్రో
[illegible]

ప్ర. అ. తస్మిన్=అతడు, గతే=వెళ్ళిపోయినవాడగుచుండగా, సురరాజ శత్రుః=కుంభకర్ణుడు, క్రోధాత్=క్రోధమువలన, భూయః=మరల, రణాయ=యుద్ధ ముకొరకు, ప్రదుద్రావ=శీఘ్రముగా వెళ్లెను. రౌద్రః=భయంకరుడైన అతడు, అనాయుధః=ఆయుధము లేనివాడను, అస్మి=అయి ఉన్నాను. ఇతి=అని, విచిన్త్య=ఆలోచించి, తదా=అప్పుడు, ముద్గరమ్=ముద్గరమును, ఆససాద=పొందెను.

తా. ఆ సుగ్రీవుడు వెళ్ళిపోయిన పిమ్మట కుంభకర్ణుడు క్రోధావిష్టుడై మరల యుద్ధమునకై శీఘ్రముగా వెళ్ళెను. భయంకరుడైన అతడు ఆయుధము లేదు కదా అని ఆలోచించి అప్పుడు ఒక ముద్గరమును గ్రహించెను. 93

మూ. తతః స పుర్యాః సహసా మహాత్మా
నిష్క్రమ్య తద్వానరసైన్యముగ్రమ్,
బభక్ష రక్షో యుధి కుమ్భకర్ణః
ప్రజా యుగాన్తాగ్నిరివ ప్రవృద్ధః. 94

ప్ర. అ. మహాత్మా=మహాత్ముడైన, రక్షః=రాక్షసుడైన, సః కుమ్భకర్ణః=ఆ కుంభకర్ణుడు, తతః=అటుపిమ్మట, పుర్యాః=పట్టణమునుండి, సహసా=శీఘ్రముగా, నిష్క్రమ్య=బయలు వెడలి, ప్రవృద్ధః=వృద్ధిచెందిన, యుగాన్తాగ్నిః=ప్రళయకాలాగ్ని, ప్రజాః ఇవ=ప్రజలను వలె, యుధి=యుద్ధమునందు, ఉగ్రమ్=భయంకరమైన, తత్ వానరసైన్యమ్=ఆ వానరసైన్యమును, బభక్ష=భక్షించెను.

తా. పిమ్మట మహాత్ముడైన ఆ కుంభకర్ణుడు శీఘ్రముగా పట్టణమునుండి బయల్వెడలి, వృద్ధిచెందిన ప్రళయకాలాగ్ని ప్రజలను వలె, యుద్ధమునందు, భయంకరమైన, ఆ వానరసైన్యమును భక్షించెను. 94

మూ. బుభుక్షితః శోణితమాంసగృధ్నుః
ప్రవిశ్య తద్వానరసైన్యముగ్రమ్,
చఖాద రక్షాంసి హరీన్ పిశాచాన్
ఋక్షాంశ్చ మోహాద్యుధి కుమ్భకర్ణః,
యథైవ మృత్యుర్హరతే యుగాన్తే
స భక్షయామాస హరీంశ్చ ముఖ్యాన్. 95

ప్ర. అ. బుభుక్షితః=ఆకలిగొన్నవాడై, శోణితమాంసగృధ్నుః=రక్తమాంస ములయందు ఆసక్తిగల, కుమ్భకర్ణః=కుంభకర్ణుడు, ఉగ్రమ్=భయంకరమైన, తత్ వానరసైన్యమ్=ఆ వానరసైన్యమును, ప్రవిశ్య=ప్రవేశించి, యుధి=యుద్ధము నందు, మోహాత్=మోహమువలన, రక్షాంసి=రాక్షసులను, హరీన్=వానరులను, పిశాచాన్=పిశాచములను, ఋక్షాన్ చ=భల్లూకములను, చఖాద=తినెను.

యుగాన్తే=ప్రళయకాలమునందు, మృత్యుః=మృత్యుదేవత, యథైవ=ఎట్లు, హరతే= హరించునో అట్లే, సః=అతడు, ముఖ్యాన్=ముఖ్యమైన, హరీన్=వానరులను, భక్షయామాస=భక్షించెను.

తా. ఆకలితో రక్తమాంసములను కోరుచున్న ఆ కుంభకర్ణుడు, భయంకరమైన వానరసైన్యములో ప్రవేశించి యుద్ధరంగమునందు ఎవ రెవరో తెలియక రాక్షసులను, వానరులను, పిశాచములను, ఎలుగుబంట్లను కూడ తినివేసెను. ప్రళయకాలమునందు మృత్యువు ప్రజలను హరించినట్లు ప్రధానులైన వానరులను భక్షించెను. 95

మూ. ఏకం ద్వౌ త్రీన్ బహూన్ క్రుద్ధో వానరాన్ సహ రాక్షసైః,
సమాదాయైకహస్తేన ప్రచిక్షేప త్వరన్ ముఖే. 96

ప్ర. అ. క్రుద్ధః=కోపించిన అతడు, త్వరన్=తొందరపడుచు, ఏక హస్తేన=ఒకహస్తముచేత, సమాదాయ=గ్రహించి, రాక్షసైః సహ=రాక్షసులతో కూడ, వానరాన్=వానరులను, ఏకమ్=ఒకనిని, ద్వౌ=ఇద్దరిని, త్రీన్=ముగ్గురిని, బహూన్=చాలమందిని, ముఖే=ముఖమునందు, ప్రచిక్షేప=పడవేసికొనెను.

తా. కోపించిన ఆ కుంభకర్ణుడు రాక్షసులతో సహా వానరులను ఒకడు, ఇద్దరు, ముగ్గురు, చొప్పునను, ఇంకా చాలమందిని ఒక చేతితో పట్టుకొని నోట్లో వేసుకొనుచుండెను. 96

మూ. సంప్రస్రవంస్తదా మేదఃశోణితే చ మహాబలః,
వధ్యమానో నగేన్ద్రాగ్రైర్భక్షయామాస వానరాన్. 97

ప్ర. అ. తదా=అప్పుడు, మహాబలః=గొప్ప బలము గల కుంభక ర్ణుడు, నగేన్ద్రాగ్రైః=పర్వతశిఖరములచేత, వధ్యమానః=కొట్టబడుచున్నవాడై, మేదః శోణితే=కొవ్వును రక్తమును, సంప్రస్రవన్=కార్చుచు, వానరాన్=వానరులను, భక్షయామాస=భక్షించెను.

తా. పర్వతశిఖరములతో వానరులు కొట్టుచుండగా అప్పుడు కొవ్వు, రక్తము కార్చుచు మహాబలుడైన ఆ కుంభకర్ణుడు వానరులను భక్షించెను.

మూ. తే భక్ష్యమాణా హరయో రామం జగ్ముస్తదా గతిమ్,
కుమ్భకర్ణో భృశం క్రుద్ధః కపీన్ ఖాదన్ ప్రధావతి. 98

ప్ర. అ. తదా=అప్పుడు, భక్ష్యమాణాః=భక్షింపబడుచున్న, తే హరయః=ఆ వానరులు, రామమ్=రాముణ్ణే, గతిమ్=శరణమునుగా, జగ్ముః=పొందిరి.

లను, ఖాదన్=తినుచు, ప్రధావతి=పరుగెత్తుచుండెను.

తా. ఆ విధముగా భక్షింపబడుచున్న వానరులు రాముణ్ణి శరణుజొచ్చిరి. మిక్కిలి కోపించిన కుంభకర్ణుడు మాత్రము వానరులను భక్షించుచు సంచరించుచుండెను. 98

మూ. శతాని సప్త చాష్టౌ చ వింశత్త్రింశత్తథైవ చ,
సంపరిష్వజ్య బాహుభ్యాం ఖాదన్విపరిధావతి. 99

ప్ర. అ. శతాని=వందమందిని, సప్త చ=ఏడుగురుని, అష్టౌ చ=ఎనమండుగురుని, వింశత్=ఇరవైమందిని, తథైవ చ=మరియు, త్రింశత్=ముప్పైమందిని, బాహుభ్యామ్=బాహువులచేత, సంపరిష్వజ్య=కౌగలించుకొని, ఖాదన్=తినుచు, విపరిధావతి=పరుగెత్తుచుండెను.

తా. వందమందిని, ఏడుగురుని, ఎనమండుగురుని, ఇరవైమందిని, ముప్పైమందిని బాహువులతో గట్టిగా పట్టుకొని తినుచు సంచరించుచుండెను.

మూ. మేదోవసాశోణితదిగ్ధగాత్రః
కర్ణావసక్తగ్రథితాన్త్రమాలః,
వవర్ష శూలాని సుతీక్ష్ణదంష్ట్రః
కాలో యుగాన్తస్థ ఇవ ప్రవృద్ధః. 100

ప్ర. అ. మేదోవసాశోణితదిగ్ధగాత్రః=కొవ్వుచేత, వసచేత, రక్తముచేత, పూయబడిన శరీరము గలవాడై, కర్ణావసక్తగ్రథితాన్త్రమాలః=చెవులకు తగిలి ముడులు పడిన ప్రేగుల మాలలు గలవాడై, సుతీక్ష్ణదంష్ట్రః=చాల తీక్ష్ణములైన కోరలు గల, యుగాన్తస్థః=ప్రలయకాలమునందున్న, ప్రవృద్ధః=విజృంభించిన, కాలః ఇవ=యముడు వలె ఉన్న అతడు, శూలాని=శూలములను, వవర్ష=వర్షించెను.

తా. కుంభకర్ణుని శరీర మంతా కొవ్వుతోను, వసతోను, రక్తముతోను కప్పబడి యుండెను. ప్రేగుల మాలలు ఆతని చెవులకు తగిలి ముడిపడి యుండెను. చాల వాడియైన కోరలతో కూడినవాడై ప్రళయకాలమునందు విజృంభించిన యముడు వలె ఉన్న ఆతడు శూలములను వర్షించెను. 100

మూ. తస్మిన్ కాలే సుమిత్రాయాః పుత్రః పరబలార్దనః,
చకార లక్ష్మణః క్రుద్ధో యుద్ధం పరపురంజయః. 101

ప్ర. అ. తస్మిన్=ఆ, కాలే=సమయమునందు, సుమిత్రాయాః=సుమిత్ర యొక్క, పుత్రః=పుత్రుడు, పరబలార్దనః=శత్రుబలమును పీడించువాడు, పరపురంజయః=శత్రువుల పురములను జయించినవాడు అయిన, లక్ష్మణః=లక్ష్మణుడు,

తా.ఆ సమయమునందు సుమిత్రాపుత్రుడు, శత్రుసైన్యపీడకుడు, శత్రువుల నగరములను జయించినవాడు అయిన లక్ష్మణుడు కోపించి యుద్ధము చేసెను.

మూ. స కుమ్భకర్ణస్య శరాన్ శరీరే సప్త వీర్యవాన్,
నిచఖానాదదే చాన్యాన్ విససర్జ చ లక్ష్మణః. 102

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమముగల, లక్ష్మణః=ఆ లక్ష్మణుడు, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, శరీరే=శరీరమునందు, సప్త=ఏడు, శరాన్=బాణములను, నిచఖాన=పాతెను. అన్యాన్=మరికొన్ని బాణములను, ఆదదే=గ్రహించెను. విససర్జ చ=విడచెను కూడ.

తా. పరాక్రమవంతుడైన ఆ లక్ష్మణుడు కుంభకర్ణుని శరీరమునందు ఏడు బాణములు లోతుగా దిగునట్లు పాతెను. మరికొన్ని బాణములు గ్రహించి వాటిని కూడ ప్రయోగించెను. 102

మూ. పీడ్యమానస్తదస్త్రం తు విశేషం తత్స రాక్షసః,
తతశ్చుకోప బలవాన్ సుమిత్రానందవర్ధనః. 103

ప్ర. అ. సః రాక్షసః=ఆ రాక్షసుడు, పీడ్యమానః=పీడించబడుచున్నవాడై, తత్=ఆ, తదస్త్రమ్=ఆతని అస్త్రమును, విశేషమ్=శేషము లేని దానినిగా చేసెను. తతః=అటుపిమ్మట, బలవాన్=బలము గల, సుమిత్రానన్దవర్ధనః=లక్ష్మణుడు, చుకోప=కోపించెను.

తా. ఆ రాక్షసుడు ఆ అస్త్రము చేత పీడింపబడి దానిని నిఃశేషము చేసెను. పిమ్మట బలవంతుడైన లక్ష్మణుడు కోపించెను. 103

మూ. అథాస్య కవచం శుభ్రం జామ్బూనదమయం శుభమ్,
ప్రచ్ఛాదయామాస శరైః సంధ్యాభ్రమివ మారుతః. 104

ప్ర. అ. అథ=అటుపిమ్మట, మారుతః=వాయువు, సంధ్యాభ్రమివ=సంధ్యాకాలమేఘమును వలె, అస్య=వీనియొక్క, శుభ్రమ్=శుభ్రమైన, జామ్బూనదమయమ్=బంగారము వికారమైన, శుభమ్=సుందరమైన, కవచమ్=కవచమును, శరైః=బాణములచేత, ప్రచ్ఛాదయామాస=కప్పెను.

తా. పిమ్మట ఈతని పరిశుభ్రము, సుందరము అయిన బంగారపు కవచమును, వాయువు సంధ్యాకాలమేఘమును కప్పినట్లు శరములచేత

మూ. నీలాఞ్జనచయప్రఖ్యః శరైః కాఞ్చనభూషణైః,
ఆపీడ్యమానః శుశుభే మేఘైః సూర్య ఇవాంశుమాన్. 105

ప్ర. అ. కాఞ్చనభూషణైః=బంగారు అలంకారములు గల, శరైః=బాణముల చేత, ఆపీడ్యమానః=పీడింపబడుచున్న, నీలాఞ్జనచయప్రఖ్యః=నల్లటి కాటుకరాశితో సమానుడైన కుంభకర్ణుడు, మేఘైః=మేఘములతో కూడిన, అంశుమాన్=కిరణములు గల, సూర్యః ఇవ=సూర్యుడు వలె, శుశుభే=ప్రకాశించెను.

తా. బంగారు అలంకారములు గల బాణములచేత పీడించబడుచున్న, నల్లని కాటుక రాశివలె ఉన్న ఆ కుంభకర్ణుడు కిరణములు గల సూర్యుడు మేఘములతో ప్రకాశించినట్లు ప్రకాశించెను. 105

మూ. తతః స రాక్షసో భీమః సుమిత్రానన్దవర్ధనమ్,
సావజ్ఞమేవ ప్రోవాచ వాక్యం మేఘౌఘనిఃస్వనః. 106

ప్ర. అ. తతః=అటుపిమ్మట, భీమః=భయంకరుడైన, సః రాక్షసః=ఆ రాక్షసుడు, మేఘౌఘనిఃస్వనః=మేఘసముదాయము వంటి ధ్వని గలవాడై, సావజ్ఞమేవ=అనాదరపూర్వకముగా, సుమిత్రానన్దవర్ధనమ్=లక్ష్మణుణ్ణి గూర్చి, వాక్యమ్=వాక్యమును, ప్రోవాచ=పలికెను.

తా. పిమ్మట భయంకరుడైన ఆ రాక్షసుడు మేఘధ్వనివంటి ధ్వనితో అనాదరపూర్వకముగా లక్ష్మణునితో ఇట్లు పలికెను. 106

మూ. అన్తకస్యాప్యకష్టేన యుధి జేతారమాహవే,
యుధ్యతా మామభీతేన ఖ్యాపితా వీరతా త్వయా. 107

ప్ర. అ. యుధి=యుద్ధమునందు, అకష్టేన=కష్టము లేకుండగా, అన్తకస్యాపి= యమునకు కూడ, జేతారమ్=జయించువాడనైన, మామ్=నన్ను, ఆహవే=యుద్ధమునందు, యుధ్యతా=యుద్ధముచేయుచున్న, అభీతేన=భయపడని, త్వయా=నీచేత, వీరతా= వీరత్వము, ఖ్యాపితా=చాటబడినది.

తా. యుద్ధములో అనాయాసముగా యముణ్ణి కూడ జయించు నన్ను నిర్భయముగా ఎదుర్కొని నీవు నీ వీరత్వమును ప్రదర్శించినావు. 107

మూ. ప్రగృహీతాయుధస్యేహ మృత్యోరివ మహామృధే,
తిష్ఠన్నప్యగ్రతః పూజ్యః కిము యుద్ధప్రదాయకః. 108

ప్ర. అ. ఇహ=ఇక్కడ, మహామృధే=మహాయుద్ధమునందు, ప్రగృహీతాయుధస్య=గ్రహించబడిన ఆయుధము గల, మృత్యోరివ=మృత్యుదేవతవంటి నాయొక్క,

యుద్ధప్రదాయకః=యుద్ధము ఇచ్చువాడు, కిము=చెప్పనేల?

తా. మహాయుద్ధములో ఆయుధము ధరించి మృత్యుదేవత వలె ఉన్న నా ఎదుట నిలచినవాడు కూడ గౌరవింపదగినవాడు ; యుద్ధము చేసిన వానిమాట చెప్పవలెనా ? 108

మూ. ఐరావతం సమారూఢో వృతః సర్వామరైః ప్రభుః,
నైవ శక్రోఽపి సమరే స్థితపూర్వః కదాచన. 109

ప్ర. అ. ఐరావతమ్=ఐరావతమును, సమారూఢః=ఎక్కినవాడు, సర్వామరైః=సమస్తమైన దేవతలతో, వృతః=కూడినవాడు, ప్రభుః=సమర్థుడు అయిన, శక్రోఽపి=దేవేంద్రుడు కూడ, కదాచన=ఎన్నడూ, సమరే=యుద్ధమునందు, స్థితపూర్వః=పూర్వము నిలచినవాడు, నైవ=కాదు.

తా. సమస్తదేవతలతో కలిసి, ఐరావతము నెక్కి వచ్చిన సమర్థుడైన దేవేంద్రుడు కూడ పూర్వమెన్నడూ నా ఎదుట నిలబడలేదు. 109

మూ. అద్య త్వయాహం సౌమిత్రే బలేనాపి పరాక్రమైః,
తోషితో గన్తు మిచ్ఛామి త్వామనుజ్ఞాప్య రాఘవమ్. 110

ప్ర. అ. సౌమిత్రే=లక్ష్మణా ! అద్య=నేడు, అహమ్=నేను, త్వయా=నీచేత, బలేనాపి=బలముచేత, పరాక్రమైః=పరాక్రమములచేతా, తోషితః=సంతోషపెట్టబడితిని. త్వామ్=నిన్ను, అనుజ్ఞాప్య=అనుజ్ఞ ఇచ్చునట్లు చేసికొని, రాఘవమ్=రాముణ్ణి గూర్చి, గన్తుమ్=వెళ్లుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. లక్ష్మణా ! నీవు ఇప్పుడు బలముచేతను, పరాక్రమముచేతను నాకు సంతోషము కలిగించినావు. నీ అనుమతి తీసికొని రాముని వద్దకు వెళ్లవలెనని కోరుచున్నాను. 110

మూ. యత్తు వీర్యబలోత్సాహైస్తోషితోఽహం రణే త్వయా,
రామమేవైకమిచ్ఛామి హన్తుం యస్మిన్ హతే హతమ్. 111

ప్ర. అ. వీర్యబలోత్సాహైః=పరాక్రమముచేత, బలముచేత, ఉత్సాహముచేత, త్వయా=నీచేత, అహమ్=నేను, యత్=ఏ కారణమువలన, రణే=యుద్ధమునందు, తోషితః=సంతోషపెట్టబడితినో, అందువలన, యస్మిన్=ఏ రాముడు, హతే=చంపబడినవాడగుచుండగా, హతమ్=సైన్యమంతా చంపబడినది అగునో, అట్టి, రామమేవ=రాముణ్ణే, హన్తుమ్=చంపుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. నీవు యుద్ధములో పరాక్రమము, బలము, ఉత్సాహము చూపి

కోరుచున్నాను. ఆతనిని చంపినచో అందరినీ చంపినట్లే అగును. 111

మూ. రామే మయాత్ర నిహతే యేఽన్యే స్థాస్యన్తి సంయుగే,
తానహం యోధయిష్యామి స్వబలేన ప్రమాథినా. 112

ప్ర. అ. అత్ర=ఇక్కడ, మయా=నాచేత, రామే=రాముడు, నిహతే=చంపబడినవా డగుచుండగా, సంయుగే=యుద్ధమునందు, అన్యే=ఇతరులైన, యే=ఎవరు, స్థాస్యన్తి=ఉండగలరో, తాన్=వాళ్లను, ప్రమాథినా=నశింపచేయు, స్వబలేన=నా సైన్యముచేత, అహమ్=నేను, యోధయిష్యామి=యుద్ధము చేయించెదను.

తా. నేను రాముణ్ణి చంపిన పిమ్మట యుద్ధములో మిగిలిన వాళ్లతో శత్రువులను నశింపచేయు నా సైన్యము యుద్ధముచేయు నట్లు చేసెదను.

మూ. ఇత్యుక్తవాక్యం తద్రక్షః ప్రోవాచ స్తుతిసంహితమ్,
మృధే ఘోరతరం వాక్యం సౌమిత్రిః ప్రహసన్నివ. 113

ప్ర. అ. సౌమిత్రిః=లక్ష్మణుడు, మృధే=యుద్ధమునందు, ఇతి=ఇట్లు, స్తుతిసంహితమ్=స్తుతితో కూడినట్లుగా, ఉక్తవాక్యమ్=పలకబడిన వాక్యము గల, తత్=ఆ, రక్షః=రాక్షసుని గూర్చి, ప్రహసన్నివ=నవ్వుచు, ఘోరతరమ్=మిక్కిలి ఘోరమైన, వాక్యమ్=వాక్యమును, ప్రోవాచ=పలికెను.

తా. ఈ విధముగా ఆ రాక్షసుడు ఆత్మస్తుతిపూర్వకముగా పలికిన మాటలు విని, లక్ష్మణుడు నవ్వుచు మిక్కిలి ఘోరమైన వాక్యమును పలికెను.

మూ. యస్త్వం శక్రాదిభిర్వీరైరసహ్యః ప్రాప్య పౌరుషమ్,
తత్సత్యం నాన్యథా వీర దృష్టస్తేఽద్య పరాక్రమః, 114
ఏష దాశరథీ రామస్తిష్ఠత్యద్రిరివాచలః.

ప్ర. అ. వీర=వీరుడా ! యః త్వమ్=ఏ నీవు, పౌరుషమ్=పౌరుషమును, ప్రాప్య=పొంది, శక్రాదిభిః=ఇంద్రుడు మొదలైన, వీరైః=వీరులచేత, అసహ్యః=సహింప శక్యము కానివాడ వని చెప్పుచున్నావో, తత్=అది, సర్వమ్=సమస్తమూ, అన్యథా=మరియొక విధముగా, న=కాదు. సత్యమ్=సత్యమే. అద్య=ఇప్పుడు, తే=నీయొక్క, పరాక్రమః=పరాక్రమము, దృష్టః=చూడబడినది. దాశరథిః=దశరథకుమారుడైన, ఏషః రామః=ఈ రాముడు, అచలః=చలించని, అద్రిః ఇవ=పర్వతము వలె, తిష్ఠతి=నిలచి ఉన్నాడు.

తా. ఓ ! వీరుడా ! పౌరుషమును చూపించు సమయమునందు ఇంద్రాదివీరులు కూడ నిన్ను సహింపజాల రని నీవు చెప్పుచున్నావు; అది

రాము డిదుగో చలించని పర్వతము వలె నిలచి ఉన్నాడు. 114

మూ. ఇతి శ్రుత్వా హ్యనాదృత్య లక్ష్మణం స నిశాచరః, 115
అతిక్రమ్య చ సౌమిత్రిం కుమ్భకర్ణో మహాబలః,
రామమేవాభిదుద్రావ కమ్పయన్నివ మేదినీమ్. 116

ప్ర. అ. నిశాచరః=రాక్షసుడు, మహాబలః=గొప్ప బలము గలవాడు అయిన, సః కుమ్భకర్ణః=ఆ కుంభకర్ణుడు, ఇతి=ఇట్లు, శ్రుత్వా=విని, లక్ష్మణమ్=లక్ష్మణుణ్ణి, అనాదృత్య=లెక్కచేయక, సౌమిత్రిమ్=లక్ష్మణుణ్ణి, అతిక్రమ్య చ =దాటివేసి, మేదినీమ్=భూమిని, కమ్పయన్నివ=కంపింపచేయుచున్నవాడు వలె, రామమేవ=రాముణ్ణే గూర్చియే, అభిదుద్రావ=పరుగెత్తెను.

తా. గొప్ప బలము గల ఆ నిశాచరుడైన కుంభకర్ణుడు ఈ మాటలు విని, లక్ష్మణుణ్ణి లెక్క చేయక ఆతనిని దాటి, భూమిని కంపింపచేయుచున్నాడా అన్నట్లు రాముని మీదికే వెళ్లెను.

వి."పీడ్యమానస్తదస్త్రం తు..." ఇత్యాది శ్లోకము (103) మొదలు "ఏష దాశరథీ రామ..." ఇత్యాది శ్లోకము (115) వరకు ఉన్న పదమూడు శ్లోకాలు ప్రక్షిప్తములై ఉండును. వీటికి గోవిందరాజుల వ్యాఖ్య లేదు. 115, 116

మూ. అథ దాశరథీ రామో రౌద్రమస్త్రం ప్రయోజయన్,
కుమ్భకర్ణస్య హృదయే ససర్జ నిశితాన్ శరాన్. 117

ప్ర. అ. అథ=అటు పిమ్మట, దాశరథిః=దశరథకుమారుడైన, రామః=రాముడు, రౌద్రమ్=రౌద్రమను, అస్త్రమ్=అస్త్రమును, ప్రయోజయన్=ప్రయోగించుచు, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, హృదయే=హృదయమునందు, నిశితాన్=వాడియైన, శరాన్=బాణములను, ససర్జ=విడచెను.

తా. పిమ్మట దశరథకుమారుడైన రాముడు రౌద్రాస్త్రమును ప్రయోగించి కుంభకర్ణుని వక్షఃస్థలమునందు, వాడియైన బాణములను విడచెను. 117

మూ. తస్య రామేణ విద్ధస్య సహసాభిప్రధావతః,
అఙ్గారమిశ్రాః క్రుద్ధస్య ముఖాన్నిశ్చేరురర్చిషః. 118

ప్ర. అ. రామేణ=రామునిచేత, విద్ధస్య=కొట్టబడిన, సహసా=శీఘ్రముగా, అభిప్రధావతః=ఎదురుగా పరుగెత్తుచున్న, క్రుద్ధస్య=కోపించిన, తస్య=వానియొక్క, ముఖాత్=ముఖమునుండి, అఙ్గారమిశ్రాః=(బొగ్గులతో) అగ్నిపిండములతో కలిసిన, అర్చిషః=అగ్నిజ్వాలలు, నిశ్చేరుః=బయులుదేరినవి.

వచ్చుచున్న ఆ కుంభకర్ణుని ముఖమునుండి అగ్నిపిండములు, అగ్నిజ్వాలలు బయలుదేరినవి. 118

మూ. రామాస్త్రవిద్ధో ఘోరం వై నర్దన్ రాక్షసపుంగవః,
అభ్యధావత తం క్రుద్ధో హరీన్ విద్రావయన్ రణే. 119

ప్ర. అ. రామాస్త్రవిద్ధః=రాముని అస్త్రముచేత కొట్టబడిన, రాక్షసపుంగవః=రాక్షసశ్రేష్ఠుడు, ఘోరమ్=భయంకరముగా, నర్దన్=ధ్వనిచేయుచు, హరీన్=వానరులను, రణే=యుద్ధమునందు, విద్రావయన్=పరుగెత్తించుచు, క్రుద్ధః=కోపించినవాడై, తమ్=ఆ రాముణ్ణిగూర్చి, అభ్యధావత=పరుగెత్తెను.

తా. రాముని అస్త్రముచేత కొట్టబడిన ఆ రాక్షసశ్రేష్ఠుడు క్రోధావిష్టుడై భయంకరముగా అరచుచు, వానరులను తరిమివేయుచు రాముని వైపు పరుగెత్తెను.

మూ. తస్యోరసి నిమగ్నాస్తే శరా బర్హిణవాససః,
హస్తాచ్చాస్య పరిభ్రష్టా గదా చోర్వ్యాం పపాత హ. 120

ప్ర. అ. బర్హిణవాససః=నెమలి పింఛములు వస్త్రములుగా గల, తే శరాః=ఆ బాణములు, తస్య=ఆతనియొక్క, ఉరసి=వక్షఃస్థలమునందు, నిమగ్నాః=మునిగినవి. అస్య=వీనియొక్క, హస్తాత్=హస్తమునుండి, పరిభ్రష్టా=జారినదై, గదా=గద, ఉర్వ్యామ్=భూమిమీద, పపాత హ=పడెను.

తా.నెమలి ఈకలు కట్టిన ఆ బాణములు ఆ కుంభకర్ణుని వక్షఃస్థలములోనికి దిగిపోయినవి. గద ఆతని చేతినుండి జారిపోయి నేల మీద పడెను. 120

మూ. ఆయుధాని చ సర్వాణి సమకీర్యన్త భూతలే,
స నిరాయుధమాత్మానం యదా మేనే మహాబలః, 121
ముష్టిభ్యాం చ కరాభ్యాం చ చకార కదనం మహత్.

ప్ర. అ. సర్వాణి=సమస్తమైన, ఆయుధాని=ఆయుధములు, భూతలే=నేల మీద, సమకీర్యన్త=చిమ్మబడిపోయినవి. మహాబలః=గొప్పబలము గల, సః=ఆతడు, యదా=ఎప్పుడు, ఆత్మానమ్=తనను, నిరాయుధమ్=ఆయుధములు లేనివానినిగా, మేనే=గ్రహించెనో, అప్పుడు, ముష్టిభ్యాం చ=పిడికిళ్లచేతను, కరాభ్యాం చ=హస్తములచేతను, మహత్=గొప్ప, కదనమ్=యుద్ధమును, చకార=చేసెను.

తా. ఆతని ఆయుధము లన్నీ నేలమీద చెల్లాచెదరై పడిపోయెను. గొప్ప బలము గల ఆతడు తన ఆయుధము లన్నీ పోయిన వని గ్రహించి,

మూ. స బాణైరతివిద్ధాఙ్గః క్షతజేన సముక్షితః, 122
రుధిరం పరిసుస్రావ గిరిః ప్రస్రవణం యథా.

ప్ర. అ. బాణైః=బాణములచేత, అతివిద్ధాఙ్గః=మిక్కిలి కొట్టబడిన శరీరము గల, క్షతజేన=రక్తముచేత, సముక్షితః=తడపబడిన, సః=అతడు, గిరిః=పర్వతము, ప్రస్రవణం యథా=సెలయేరును వలె, రుధిరమ్=రక్తమును, పరిసుస్రావ=కార్చెను.

తా. బాణములచేత ఎక్కువగా కొట్టబడిన శరీరము గల, రక్తముచేత తడిసిన ఆ కుంభకర్ణుడు, పర్వతము సెలయేరును వలె, రక్తమును స్రవించెను.

మూ. స తీవ్రేణ చ కోపేన రుధిరేణ చ మూర్ఛితః, 123
వానరాన్రాక్షసానృక్షాన్ ఖాదన్ స పరిధావతి.

ప్ర. అ. సః=అతడు, తీవ్రేణ=తీవ్రమైన, కోపేన=కోపముచేత, రుధిరేణ చ=రక్తముచేత, మూర్ఛితః=వ్యాప్తుడయ్యెను. సః=ఆతడు, వానరాన్=వానరులను, రాక్షసాన్=రాక్షసులను, ఋక్షాన్=భల్లూకములను, ఖాదన్=తినుచు, పరిధావతి=పరుగెత్తెను.

తా. తీవ్రమైన కోపముతో ఒళ్లు తెలియని ఆతడు రక్తము కార్చుచు వానరులను, రాక్షసులను, భల్లూకములను తినుచు తిరుగుచుండెను. 123

మూ. అథ శృఙ్గం సమావిధ్య భీమం భీమపరాక్రమః,
చిక్షేప రామముద్దిశ్య బలవానన్తకోపమః. 124

ప్ర. అ. అథ=అటుపిమ్మట, భీమపరాక్రమః=భయంకరమైన పరాక్రమము గల, బలవాన్=బలవంతుడైన, అన్తకోపమః=యమునితో సమానుడైన కుంభకర్ణుడు, భీమమ్=భయంకరమైన, శృఙ్గమ్=శిఖరమును, సమావిధ్య=గట్టిగా పట్టి, రామమ్ ఉద్దిశ్య=రాముణ్ణి గూర్చి, చిక్షేప=విసరెను.

తా. భయంకరములైన బలపరాక్రమములు గల యమతుల్యుడైన ఆ కుంభకర్ణుడు ఒక పర్వతశిఖరమును బిగించి పట్టి రాముని మీదకు విసరెను. 124

మూ. అప్రాప్తమన్తరా రామః సప్తభిస్తమజిహ్మగైః,
చిచ్ఛేద గిరిశృఙ్గం తం పునః సంధాయ కార్ముకమ్. 125

ప్ర. అ. రామః=రాముడు, పునః=మరల, కార్ముకమ్=ధనస్సును, సంధాయ=సంధించి, తం గిరిశృఙ్గమ్=ఆ పర్వతశిఖరమును, అప్రాప్తమ్=రాకుండగానే, సప్తభిః=ఏడు, అజిహ్మగైః=బాణములచేత, అన్తరా=మధ్యయందు,

తా. రాముడు ధనస్సు ఎక్కుపెట్టి ఆ పర్వతశిఖరము తనమీదికి రాకుండగనే దానిని ఏడు బాణములతో మధ్యలో ఖండించెను. 125

మూ. తతస్తు రామో ధర్మాత్మా తస్య శృఙ్గం మహత్తదా, 126
శరైః కాఞ్చనచిత్రాఙ్గై శ్చిచ్ఛేద భరతాగ్రజః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ధర్మాత్మా=ధర్మాత్ముడు, భరతాగ్రజః=భరతుని అన్నగారు అయిన, రామః=రాముడు, తదా=అప్పుడు, తస్య=దానియొక్క, మహత్=గొప్పదైన, శృఙ్గమ్=శిఖరమును, కాఞ్చనచిత్రాఙ్గైః=బంగారముచేత చిత్రమైన శరీరము గల, శరైః=బాణములచేత, చిచ్ఛేద=ఛేదించెను.

తా. పిమ్మట ధర్మాత్ముడు, భరతుని అన్నగారు అయిన రాముడు బంగారము చేత చిత్రవర్ణము గల బాణములతో ఆతడు విసిరిన శిఖరమును ఖండించెను. 126

మూ. తన్మేరుశిఖరాకారం ద్యోతమానమివ శ్రియా, 127
ద్వే శతే వానరాణాం చ పతమానమపాతయత్.

ప్ర. అ. శ్రియా=శోభతో, ద్యోతమానమివ=ప్రకాశించుచున్నది వలె ఉన్న, మేరుశిఖరాకారమ్=మేరుశిఖరము వంటి ఆకారము గల, తత్=ఆ శిఖరము, పతమానమ్=పడుచు, వానరాణామ్=వానరులయొక్క, ద్వే శతే=రెండు శతములను, అపాతయత్=పడగొట్టెను.

తా. మేరుశిఖరము వంటి ఆకారము గలిగి కాంతితో ప్రకాశించుచున్నట్లు ఉన్న ఆ శిఖరము క్రింద పడుచు రెండువందల మంది వానరులను పడగొట్టెను.

మూ. తస్మిన్ కాలే స ధర్మాత్మా లక్ష్మణో రామమబ్రవీత్, 128
కుమ్భకర్ణవధే యుక్తో యోగాన్ పరిమృశన్ బహూన్.

ప్ర. అ. తస్మిన్=ఆ, కాలే=సమయమునందు, ధర్మాత్మా=ధర్మాత్ముడు, కుమ్భకర్ణవధే=కుంభకర్ణుని వధయందు, యుక్తః=ఆసక్తుడైన, బహూన్=అనేకమైన, యోగాన్=ఉపాయములను, పరిమృశన్=ఆలోచించుచున్న, లక్ష్మణః=లక్ష్మణుడు, రామమ్=రాముణ్ణి గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. ఆ సమయమునందు కుంభకర్ణుణ్ణి చంపవలె నను నిశ్చయముతో తగిన అనేకములైన ఉపాయములు ఆలోచించుచున్న ధర్మాత్ముడైన లక్ష్మణుడు రామునితో ఇట్లనెను. 128

మూ. నైవాయం వానరాన్రాజన్న విజానాతి రాక్షసాన్, 129
మత్తః శోణితగన్ధేన స్వాన్ పరాంశ్చైవ ఖాదతి.

ప్ర. అ. రాజన్=రాజా ! అయమ్=ఇతడు, వానరాన్=వానరులను, నైవ విజానాతి=తెలుసుకొనుటలేదు, రాక్షసాన్=రాక్షసులను, న=తెలుసుకొనుట లేదు, శోణితగన్ధేన=రక్తగంధముచేత; మత్తః=మదించినవాడై, స్వాన్=తనవాళ్లను, పరాంశ్చైవ=ఇతరులనూ కూడ, ఖాదతే=తినుచున్నాడు.

తా. రాజా ! ఇతనికి వానరు లెవరో, రాక్షసు లెవరో తెలియుటలేదు. ఇతడు రక్తగంధముచేత మత్తెక్కి తనవాళ్లను ఇతరులను కూడ తినివేయుచున్నాడు.

మూ. సాధ్వేనమధిరోహన్తు సర్వతో వానరర్షభాః, 130
యూథపాశ్చ యథాముఖ్యాస్తిష్ఠన్త్వస్య సమన్తతః.

ప్ర. అ. వానరర్షభాః=వానరశ్రేష్ఠులు, ఏనమ్=వీనిని, సాధు=బాగుగా, సర్వతః=అన్ని వైపులా, అధిరోహన్తు=ఎక్కెదరుగాక. యథాముఖ్యాః=ముఖ్యులను అనుసరించినవారై, యూథపాశ్చ=సేనానాయకులు కూడ, అస్య=ఇతనికి, సమన్తతః=అన్నివైపులా, తిష్ఠన్తు=నిలచెదరుగాక.

తా. వానరశ్రేష్ఠు లందరూ అన్నివైపులనుండి ఈతని దేహము మీదకు ఎక్కెదరుగాక. సేనానాయకులు తమ తమ ప్రధానులను అనుసరించి ఈతని చుట్టూ నిలచి ఉందురుగాక. 130

మూ. అద్యాయం దుర్మతిః కాలే గురుభారప్రపీడితః, 131
ప్రచరన్ రాక్షసో భూమౌ నాన్యాన్హన్యాత్ప్లవంగమాన్.

ప్ర. అ. అద్య కాలే=ఆ సమయమునందు, గురుభారప్రపీడితః=గొప్ప భారముచేత పీడింపబడినవాడై, దుర్మతిః=దుర్మతియైన, అయం రాక్షసః=ఈ రాక్షసుడు, భూమౌ=నేలమీద, ప్రచరన్=సంచరించుచు, అన్యాన్=ఇతరులైన, ప్లవంగమాన్=వానరులను, న హన్యాత్= చంపడు.

తా. అట్లు చేసినచో ఈ దుర్మతియైన రాక్షసుడు పెద్ద బరువుచేత పీడితుడై నేలమీద ప్రాకుచు ఇతరవానరులను చంపజాలడు. 131

మూ. తస్య తద్వచనం శ్రుత్వా రాజపుత్రస్య ధీమతః, 132
తే సమారురుహుర్హృష్టాః కుమ్భకర్ణం ప్లవంగమాః.

ప్ర. అ. ధీమతః=బుద్ధిమంతుడైన, తస్య రాజపుత్రస్య=ఆ రాజకుమారుని

వానరులు, హృష్టాః=సంతోషించినవారై, కుమ్భకర్ణమ్=కుమ్భకర్ణుణ్ణి, సమారురుహుః=ఎక్కిరి.

తా. బుద్ధిమంతుడైన లక్ష్మణుని మాటలు విని ఆ వానరులు సంతోషించి కుంభకర్ణుని శరీరముపై ఎక్కిరి. 132

మూ. కుమ్భకర్ణస్తు సంక్రుద్ధః సమారూఢః ప్లవంగమైః, 133
వ్యధూనయత్తాన్వేగేన దుష్టహస్తీవ హస్తిపాన్.

ప్ర. అ. ప్లవంగమైః=వానరులచేత, సమారూఢః=ఎక్కబడిన, కుమ్భకర్ణస్తు=కుంభకర్ణుడైతే, సంక్రుద్ధః=కోపించినవాడై, దుష్టహస్తీ=పొగరుపోతు ఏనుగు, హస్తిపాన్ ఇవ=మావటివాళ్లను వలె, తాన్=వాళ్లను, వేగేన=వేగముచేత, వ్యధూనయత్=దులిపివేసెను.

తా. ఆ వానరులు ఎక్కుటచేత కోపించిన కుంభకర్ణుడు పొగరెక్కిన ఏనుగు మావటి వాళ్ళను వలె ఆ వానరులను వేగముగా దులిపివేసెను.133

మూ. తాన్ దృష్ట్వా నిర్ధుతాన్ రామో రుష్టోఽయమితి రాక్షసమ్,134
సముత్పపాత వేగేన ధనురుత్తమమాదదే.

ప్ర. అ. రామః=రాముడు, నిర్ధుతాన్=క్రిందికి దులిపివేయబడిన, తాన్=ఆ వానరులను, దృష్ట్వా=చూచి, అయమ్=ఇతడు, రుష్టః ఇతి=కోపించినాడు అని గ్రహించి, రాక్షసమ్=ఆ రాక్షసుణ్ణి గూర్చి, వేగేన=వేగముతో, సముత్పపాత=దుమికి వచ్చెను. ఉత్తమమ్=ఉత్తమమైన, ధనుః=ధనస్సును, ఆదదే=గ్రహించెను.

తా. ఆ వానరు లందరనీ ఆ విధముగ దులిపివేయుట చూచి రాముడు "ఈతడు కోపావేశముతో ఉన్నాడు" అని గ్రహించి, వేగముగా అతనివైపు వెళ్లెను; మరొక ఉత్తమమైన ధనస్సును తీసికొనెను. 134

మూ. క్రోధరక్తేక్షణో వీరో నిర్దహన్నివ చక్షుషా, 135
రాఘవో రాక్షసం రోషాదభిదుద్రావ వేగితః,
యూథపాన్ హర్షయన్ సర్వాన్ కుమ్భకర్ణభయార్దితాన్. 136

ప్ర. అ. క్రోధరక్తేక్షణః=క్రోధముచేత ఎఱ్ఱనైన నేత్రములు గల, వీరః=వీరుడైన, రాఘవః=రాముడు, చక్షుషా=నేత్రముచేత, నిర్దహన్నివ=కాల్చివేయుచున్నవాడు వలె, రోషాత్=రోషమువలన, వేగితః=వేగముగలవాడై, కుమ్భకర్ణభయార్దితాన్=కుంభకర్ణునివలన భయముచేత పీడితులైన, సర్వాన్=సమస్తమైన, యూథపాన్=సేనానాయకులను, హర్షయన్=సంతోషపెట్టుచు, రాక్షసమ్=రాక్షసుణ్ణి

తా. క్రోధముచే ఎఱ్ఱనైన నేత్రములు గల వీరుడైన రాముడు నేత్రముతో (చూపుతో) కాల్చివేయుచున్నాడా అన్నట్లు వేగముగా నడచుచు కుంభకర్ణుని వలన కలిగిన భయముచేత పీడితులైన వానరనాయకుల నందరినీ సంతోషపెట్టుచు ఆ రాక్షసుని ఎదుర్కొనెను. 135, 136

మూ. స చాపమాదాయ భుజఙ్గకల్పం
దృఢజ్యముగ్రం తపనీయచిత్రమ్,
హరీన్ సమాశ్వాస్య సముత్పపాత
రామో నిబద్ధోత్తమతూణబాణః. 137

ప్ర. అ. సః రామః=ఆ రాముడు, భుజఙ్గకల్పమ్=సర్పముతో సమానమైన, దృఢజ్యమ్=దృఢమైన నారి గల, ఉగ్రమ్=భయంకరమైన, తపనీయచిత్రమ్=బంగారముచేత చిత్రవర్ణమైన, చాపమ్=ధనస్సును, ఆదాయ=గ్రహించి, హరీన్=వానరులను, సమాశ్వాస్య=ఓదార్చి, నిబద్ధోత్తమతూణబాణః=కట్టబడిన ఉత్తమములైన అంబులపొదులు బాణములు గలవాడై, సముత్పపాత=శీఘ్రముగా వచ్చెను.

తా. ఆ రాముడు సర్పము వలె ఉన్న, దృఢమైన నారి గల, బంగారముచేత చిత్రవర్ణముగా ఉన్న భయంకరమైన ధనస్సును గ్రహించి ఉత్తమములైన అంబుల పొదులను బాణములను కట్టుకొని, వానరులకు ధైర్యము చెప్పి శీఘ్రముగా బయలుదేరెను. 137

మూ. స వానరగణైస్తైస్తు వృతః పరమదుర్జయః,
లక్ష్మణానుచరో వీరః సంప్రతస్థే మహాబలః. 138

ప్ర. అ. పరమదుర్జయః=మిక్కిలి జయింప శక్యము కానివాడు, లక్ష్మణానుచరః=లక్ష్మణుడు అనుచరుడుగా గలవాడు, వీరః=వీరుడు, మహాబలః=గొప్ప బలము గలవాడు అయిన, సః=ఆ రాముడు, తైః=ఆ, వానరగణైః=వానరుల గుంపులతో, వృతః=కూడినవాడై, సంప్రతస్థే=ప్రయాణమాయెను.

తా. ఏ మాత్రము జయింప శక్యము కాని వీరుడైన, మహాబలశాలియైన ఆ రాముడు, లక్ష్మణుడు వెంట రాగా, ఆ వానరగణములతో కలిసి బయలుదేరెను. 138

మూ. స దదర్శ మహాత్మానం కిరీటినమరిందమమ్,
శోణితావృతరక్తాక్షం కుమ్భకర్ణం మహాబలః. 139

ప్ర. అ. మహాబలః=గొప్పబలము గల, సః=ఆ రాముడు, మహాత్మా

శోణితావృతరక్తాక్షమ్=రక్తముచేత కప్పబడిన ఎఱ్ఱని నేత్రములు గలవాడు అయిన, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, దదర్శ=చూచెను.

తా. గొప్ప బలము గల ఆ రాముడు కిరీటమును ధరించినవాడు మహాత్ముడు అయిన కుంభకర్ణుణ్ణి చూచెను. శత్రువినాశకుడైన ఆతని కండ్లు రక్తము కప్పి ఎఱ్ఱగా ఉండెను. 139

మూ. సర్వాన్ సమభిధావన్తం యథా రుష్టం దిశాగజమ్,
మార్గమాణం హరీన్ క్రుద్ధం రాక్షసైః పరివారితమ్. 140

ప్ర. అ. దుష్టమ్=కోపించిన, దిశాగజం యథా=దిగ్గజమువలె ఉన్న వాడు, సర్వాన్=అందరినీ గూర్చి, సమభిధావన్తమ్=పరుగెత్తుచున్నవాడు, హరీన్=వానరులను, మార్గమాణమ్=వెదకుచున్నవాడు, క్రుద్ధమ్=కోపించినవాడు, రాక్షసైః=రాక్షసులచేత, పరివారితమ్=చుట్టబడి ఉన్న వాడు అయిన (కుంభకర్ణుణ్ణి చూచెను).

తా. ఆ కుంభకర్ణుడు కోపించిన దిగ్గజము వలె అందరినీ తరుముచుండెను. కోపముతో వానరులకై వెదకుచుండెను. ఆతని చుట్టూ రాక్షసులు ఉండిరి.

మూ. విన్ధ్యమన్దరసంకాశం కాఞ్చనాఙ్గదభూషణమ్,
స్రవన్తం రుధిరం వక్త్రాద్వర్షామేఘమివోత్థితమ్. 141

ప్ర. అ. విన్ధ్యమన్దరసంకాశమ్=వింధ్యమందరపర్వతములతో సమానుడు, కాఞ్చనాఙ్గదభూషణమ్=బంగారు బాహుపురులు అలంకారములు కలవాడు, వక్త్రాత్=ముఖమునుండి, రుధిరమ్=రక్తమును, స్రవన్తమ్=స్రవించుచున్నవాడు, ఉత్థితమ్=పైకిలేచిన, వర్షామేఘమివ=వర్షాకాలమేఘము వలె ఉన్నవాడు అయిన (కుంభకర్ణుణ్ణి చూచెను).

తా. వింధ్యమందరపర్వతముల వలె ఉన్న ఆ కుంభకర్ణుడు బంగారు బాహుపురులను, అలంకారములను అలంకరించుకొనెను. ముఖమునుండి రక్తము కార్చుచుండెను. పైకి లేచిన వర్షాకాలమేఘమువలె ఉండెను. 141

మూ. జిహ్వయా పరిలిహ్యన్తం సృక్కిణీ శోణితోక్షితే,
మృద్నన్తం వానరానీకం కాలాన్తకయమోపమమ్. 142

ప్ర. అ. శోణితోక్షితే=రక్తముచేత తడపబడిన, సృక్కిణీ=చెలువులను, జిహ్వయా=నాలుకతో, పరిలిహ్యన్తమ్=నాకుచున్నవాడు, వానరానీకమ్=వానరసేనను, మృద్నన్తమ్=మర్దించుచున్నవాడు, కాలాన్తకయమోపమమ్=ప్రలయకాలమందు

తా. అతడు రక్తముతో తడిసిన చెలువులను నాలుకతో నాకుచుండెను. వానరసైన్యమును మర్దించుచుండెను. ప్రలయకాలమునందు జగత్సంహారము చేయుచున్న యముడు వలె ఉండెను. 142

మూ. తం దృష్ట్వా రాక్షసశ్రేష్ఠం ప్రదీప్తానలవర్చసమ్,
విస్ఫారయామాస తదా కార్ముకం పురుషర్షభః. 143

ప్ర. అ. పురుషర్షభః=పురుషశ్రేష్ఠుడైన రాముదు, ప్రదీప్తానలతేజసమ్=ప్రజ్వలించుచున్న అగ్నివంటి తేజస్సుగల, తమ్=ఆ, రాక్షసశ్రేష్ఠమ్=రాక్షసశ్రేష్ఠుణ్ణి, దృష్ట్వా=చూచి, తదా= అప్పుడు, కార్ముకమ్=ధనస్సును, విస్ఫారయామాస=చరచెను.

తా. పురుషశ్రేష్ఠుడైన రాముదు ప్రజ్వలించుచున్న అగ్నివంటి కాంతి గల రాక్షసశ్రేష్ఠుడైన ఆ కుంభకర్ణుణ్ణి చూచి ధనస్సును చరచెను. 143

మూ. స తస్య చాపనిర్ఘోషాత్కుపితో రాక్షసర్షభః,
అమృష్యమాణస్తం ఘోషమభిదుద్రావ రాఘవమ్. 144

ప్ర. అ. తస్య=రామునియొక్క, చాపనిర్ఘోషాత్=ధనస్సుయొక్క ధ్వనివలన, కుపితః=కోపించిన, సః=ఆ, రాక్షసర్షభః=రాక్షసశ్రేష్ఠుడు, తం ఘోషమ్=ఆ ధ్వనిని, అమృష్యమాణదు=సహించనివాడై, రాఘవమ్=రాముణ్ణి గూర్చి, అభిదుద్రావ=పరుగెత్తెను.

తా. రాముని ధనుష్టంకారధ్వనిని వినగానే కోపించిన రాక్షసశ్రేష్ఠుడైన కుంభకర్ణుడు ఆ ఘోషమును సహించక రాముని మీదికి శీఘ్రముగా వెళ్లెను.

మూ. తతస్తు వాతోద్ధతమేఘకల్పం
భుజంగరాజోత్తమభోగబాహుమ్,
తమాపతన్తం ధరణీధరాభ
మువాచ రామో యుధి కుమ్భకర్ణమ్. 145

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రామః=రాముదు, వాతోద్ధతమేఘకల్పమ్=వాయువుచేత ఎగురగొట్టబడిన మేఘముతో సమానుదు, భజంగరాజోత్తమభోగబాహుమ్=ఆదిశేషుని ఉత్తమమైన శరీరమువంటి బాహువులు కలవాడు, ధరణీధరాభమ్=పర్వతమువంటి కాంతి గలవాడు అయిన, యుధి=యుద్ధమునందు, ఆపతన్తమ్=వచ్చిమీద పడుచున్న, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి గూర్చి, ఉవాచ=పలికెను.

మేఘమువలె ఉండెను. ఆతని బాహువులు ఆదిశేషుని ఉత్తమమైన దేహము వలె ఉండెను. పర్వతము వలె ఉన్న ఆతనితో యుద్ధరంగమునందు రాము డిట్లనెను.

మూ. ఆగచ్ఛ రక్షోధిప మా విషాద
మవస్థితోఽహం ప్రగృహీతచాపః,
అవేహి మాం రాక్షసవంశనాశనం
యస్త్వం ముహూర్తాద్భవితా విచేతాః. 146

ప్ర. అ. రక్షోధిప=రాక్షసనాయకా ! ఆగచ్ఛ=రమ్ము. విషాదమ్=విషాదమును, మా=పొందకుము. అహమ్=నేను, ప్రగృహీతచాపః=గ్రహించబడిన ధనస్సు కలవాడనై, అవస్థితః=నిలచినాను. యః త్వమ్=ఏ నీవు, ముహూర్తాత్=క్షణకాలములో, విచేతాః=చైతన్యము లేనివాడవు, భవితా=కాగలవో అట్టి నీవు, మామ్=నన్ను, రాక్షసవంశనాశనమ్=రాక్షసవంశమును నశింపచేసేవానినిగా, అవేహి=తెలిసికొనుము.

తా. రాక్షసనాయకా ! రమ్ము. మరణించనున్నాను అని విషాదము చెందకుము. నేను ధనస్సు ధరించి నిలచినాను. నేను రాక్షసవంశమును నశింపచేయువాడ నని తెలిసికొనుము. ముహూర్తకాలములో నీవు ప్రాణములు విడువగలవు. 146

మూ. రామోఽయమితి విజ్ఞాయ జహాస వికృతస్వనమ్,
అభ్యధావత సంక్రుద్ధో హరీన్విద్రావయన్ రణే. 147

ప్ర. అ. అయమ్=ఇతడు, రామః ఇతి=రాముడు అని, విజ్ఞాయ=తెలుసుకొని, వికృతస్వనమ్=వికృతమైన ధ్వని కలుగునట్లుగా, జహాస=నవ్వెను. క్రుద్ధః=కోపించినవాడై, రణే=యుద్ధమునందు, హరీన్=వానరులను, విద్రావయన్=భయపెట్టుచు, అభ్యధావత=ఎదురుగా పరుగెత్తెను.

తా. ఇతడు రాముడు అని తెలిసికొని ఆ కుంభకర్ణుడు వికృతధ్వనితో నవ్వి, కోపించినవాడై, యుద్ధమునందు వానరులను తరిమివేయుచు రామునకు ఎదురుగా వెళ్లెను. 147

మూ. దారయన్నివ సర్వేషాం హృదయాని వనౌకసామ్,
ప్రహస్య వికృతం భీమం స మేఘస్తనితోపమమ్, 148
కుమ్భకర్ణో మహాతేజా రాఘవం వాక్యమబ్రవీత్.

సర్వేషామ్=సమస్తమైన, వనౌకసామ్=వానరులయొక్క, హృదయాని=హృదయములను, దారయన్నివ=చీల్చివేయుచున్నవాడు వలె, వికృతమ్=వికారముగాను, భీమమ్=భయంకరముగాను, మేఘస్తనితోపమమ్=మేఘముయొక్క ఉరుముతో సమానముగాను, ప్రహస్య=నవ్వి, రాఘవమ్=రాముణ్ణి గూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. గొప్ప తేజస్సు గల ఆ కుంభకర్ణుడు అందరు వానరుల గుండెలు బ్రద్దలుకొట్టుచున్నాడా అన్నట్లు వికృతముగా, భయంకరముగా, మేఘధ్వనితో సమానముగా అట్టహాసము చేసి రామునితో ఇట్లనెను. 148

మూ. నాహం విరాధో విజ్ఞేయో న కబన్ధః ఖరో న చ,
న వాలీ న చ మారీచః కుమ్భకర్ణః సమాగతః. 149

ప్ర. అ. అహమ్=నేను, విరాధః=విరాధుడనుగా, న విజ్ఞేయః=తెలియదగినవాడను కాను. కబన్ధః=కబంధుడుగా, న=తెలియదగినవాడనుగాను. ఖరః=ఖరుడనుగా, న చ=తెలియదగినవాడనుగాను. వాలీ=వాలిగా,న=తెలియదగినవాడను కాను. మారీచః చ=మారీచుడుగా కూడ, న=తెలియదగినవాడను, కాను. కుమ్భకర్ణః=కుంభకర్ణుడను, సమాగతః=వచ్చినాను.

తా. నేను విరాధుడ నని కాని, కబంధుడ నని గాని, ఖరుడ నని కాని, వాలి యని కాని, మారీచుడ నని కాని అనుకొనకుము. వచ్చినవాడను నేను కుంభకర్ణుడను. 149

మూ. పశ్య మే ముద్గరం భీమం సర్వకాలాయసం మహత్,
అనేన నిర్జితా దేవా దానవాశ్చ పురా మయా. 150

ప్ర. అ. మే=నాయొక్క, సర్వకాలాయసమ్=పూర్తిగా ఇనుముతో చేసిన, భీమమ్=భయంకరమైన, మహత్=గొప్పదైన, ముద్గరమ్=ముద్గరమును, పశ్య=చూడుము. అనేన=దీనిచేత, పురా=పూర్వము, దేవాః=దేవతలు, దానవాశ్చ=దానవులు, నిర్జితాః=జయింపబడినారు.

తా. పూర్తిగా ఇనుముతో చేసిన భయంకరమైన పెద్దదైన నా ముద్గరమును చూడుము. దీనితో పూర్వము నేను దేవతలను దానవులను జయించితిని.

మూ. వికర్ణనాస ఇతి మాం నావజ్ఞాతుం త్వమర్హసి,
స్వల్పాపి హి న మే పీడా కర్ణనాసావినాశనాత్. 151

త్వమ్=నీవు, అవజ్ఞాతుమ్=అవమానించుటకు, న అర్హసి=తగవు. కర్ణనాసావినాశనాత్=చెవులూ ముక్కూ పోవుటవలన, మే=నాకు, స్వల్పాపి=స్వల్పమైనను, పీడా=పీడ, న హి=లేదుకదా !

తా. "ఇతనికి చెవులు ముక్కు లేవు కదా" అని చిన్న చూపు చూడకుము. చెవులు ముక్కు పోవుటచేత నాకు ఏ మాత్రము బాధ లేదు. 151

మూ. దర్శయేక్ష్వాకుశార్దూల వీర్యం గాత్రేషు మేఽనఘ,
తతస్త్వాం భక్షయిష్యామి దృష్టపౌరుషవిక్రమమ్. 152

ప్ర. అ. అనఘ=దోషములు లేని, ఇక్ష్వాకుశార్దూల=ఇక్ష్వాకువంశీయులలో శ్రేష్ఠుడా ! మే=నాయొక్క, గాత్రేషు=గాత్రములయందు, వీర్యమ్=నీ పరాక్రమమును, దర్శయ=చూపుము. తతః=అటుపిమ్మట, దృష్టపౌరుషవిక్రమమ్=చూడబడిన పౌరుషము పరాక్రమము గల, త్వామ్=నిన్ను, భక్షయిష్యామి=భక్షించెదను.

తా. దోషరహితుడవైన ఇక్ష్వాకువంశశ్రేష్ఠుడా ! నా అవయవములమీద నీ పరాక్రమమును చూపుము. నీ పౌరుషపరాక్రమములను చూచిన పిమ్మట నిన్ను భక్షించెదను. 152

మూ. స కుమ్భకర్ణస్య వచో నిశమ్య
రామః సపుఙ్ఖాన్ విససర్జ బాణాన్,
తైరాహతో వజ్రసమప్రపాతై
ర్న చుక్షుభే న వ్యథతే సురారిః. 153

ప్ర. అ. సః రామః=ఆ రాముడు, కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, వచః=వచనమును, నిశమ్య=విని, సపుఙ్ఖాన్=పొన్నులతో కూడిన, బాణాన్=బాణములను, విససర్జ=విడచెను. వజ్రసమప్రవేగైః=వజ్రముతో సమానమైన వేగము గల, తైః=వాటిచేత, ఆహతః=కొట్టబడిన, సురారిః=ఆ రాక్షసుడు, న చుక్షుభే=క్షోభ చెందలేదు. న వ్యథతే=వ్యథచెందలేదు.

తా. కుంభకర్ణుని మాటలు విని రాముడు పొన్నులు గల బాణములను ప్రయోగించెను. వజ్రాయుధముతో సమానమైన వేగము గల ఆ బాణములతో కొట్టినా కూడ ఆ రాక్షసుడు క్షోభ చెందలేదు. వ్యథ చెందలేదు. 153

మూ. యైః సాయకైః సాలవరా నికృత్తా

తే కుమ్భకర్ణస్య తదా శరీరం
వజ్రోపమం న వ్యథయాంప్రచక్రుః. 154

ప్ర. అ. యైః=ఏ, సాయకైః=బాణములచేత, సాలవరాః=శ్రేష్ఠములైన సాలవృక్షములు, నికృత్తాః=ఖండించబడినవో, వానరపుంగవః=వానరశ్రేష్ఠుడైన, వాలీ చ=వాలి కూడ, హతః=చంపబడెనో, తే=ఆ బాణములు, తదా=అప్పుడు, వజ్రోపమమ్=వజ్రముతో సమానమైన, కుమ్భకర్ణస్య శరీరమ్=కుంభకర్ణుని శరీరమును, న వ్యథయాంప్రచక్రుః=బాధించలేదు.

తా. ఏ బాణములు సాలవృక్షములను ఛేదించెనో, ఏ బాణములు వానరశ్రేష్ఠుడైన వాలిని చంపెనో ఆ బాణములు అప్పుడు వజ్రమువంటి కుంభకర్ణుని శరీరమునకు బాధ కల్గించజాలకపోయెను. 154

మూ. స వారిధారా ఇవ సాయకాస్తాన్
పిబన్ శరీరేణ మహేన్ద్రశత్రుః,
జఘాన రామస్య శరప్రవేగం
వ్యావిధ్య తం ముద్గరముగ్రవేగమ్. 155

ప్ర. అ. తాన్=ఆ, సాయకాన్=బాణములను, వారిధారాః ఇవ=జలధారలను వలె, శరీరేణ=శరీరముచేత, పిబన్=త్రాగివేయుచున్న, సః=ఆ, మహేన్ద్రశత్రుః=కుంభకర్ణుడు, ఉగ్రవేగమ్=ఉగ్రమైన వేగము గల, తమ్=ఆ, ముద్గరమ్=ముద్గరమును, వ్యావిధ్య=త్రిప్పి, రామస్య=రామునియొక్క, శరప్రవేగమ్=బాణముల వేగమును, జఘాన=కొట్టెను.

తా. కుంభకర్ణుడు ఆ బాణములను జలధారలను వలె దేహముతో త్రాగుచు, భయంకరమైన వేగము గల ఆ ముద్గరమును త్రిప్పి రాముని బాణముల వేగమును అడ్డగించెను. 155

మూ. తతస్తు రక్షః క్షతజావలిప్తం
విత్రాసనం దేవమహాచమూనామ్,
వ్యావిధ్య తం ముద్గరముగ్రవేగం
విద్రావయామాస చమూం హరీణామ్. 156

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రక్షః=ఆ రాక్షసుడు, క్షతజావలిప్తమ్=రక్తముచేత పూయబడినది, దేవమహాచమూనామ్=దేవతలమహాసేనలను, విత్రాసనమ్=భయపెట్టేది, ఉగ్రవేగమ్=భయంకరమైన వేగము గలదీ అయిన, తం ముద్గరమ్=ఆ ముద్గరమును, వ్యావిధ్య=కొట్టి (త్రిప్పి), హరీణామ్=వాన

తా. పిమ్మట ఆ కుంభకర్ణుడు రక్తముచేత పూయబడిన, దేవతల గొప్ప సైన్యములకు భయము కలిగించు, భయంకరమైన వేగము గల ముద్గరమును త్రిప్పుచు వానరుల సైన్యమును తరిమివేసెను. 156

మూ. వాయవ్యమాదాయ తతో మహాస్త్రం
రామః ప్రచిక్షేప నిశాచరాయ,
సముద్గరం తేన జహార బాహుం
స కృత్తబాహుస్తుములం ననాద. 157

ప్ర. అ. తతః=అటు పిమ్మట, రామః=రాముడు, వాయవ్యమ్=వాయవ్య మను, మహాస్త్రమ్=గొప్ప అస్త్రమును, ఆదాయ=గ్రహించి, నిశాచరాయ=రాక్షసునికొరకు, ప్రచిక్షేప=విసిరెను. తేన=దానిచేత, సముద్గరమ్=ముద్గరముతో కూడిన, బాహుమ్=బాహువును, జహార=హరించెను. కృత్తబాహుః=ఛేదించబడిన బాహువు గల, సః=ఆతడు, తుములమ్=వ్యాకులముగా, ననాద=ధ్వని చేసెను.

తా. పిమ్మట రాముడు వాయవ్య మను మహాస్త్రమును సంధించి ఆ రాక్షసునిపై ప్రయోగించెను. దానిచేత ముద్గరముతో కూడిన ఆతని హస్తమును ఖండించెను. బాహువు ఛేదింపబడగానే ఆ కుంభకర్ణుడు వ్యాకులముగా అరచెను.

మూ. స తస్య బాహుర్గిరిశృఙ్గకల్పః
సముద్గరో రాఘవబాణకృత్తః,
పపాత తస్మిన్ హరిరాజసైన్యే
జఘాన తాం వానరవాహినీం చ. 158

ప్ర. అ. గిరిశృఙ్గకల్పః=పర్వతశిఖరముతో సమానమైన, సముద్గరః=ముద్గరముతో కూడిన, రాఘవబాణకృత్తః=రాముని బాణముచేత ఖండించబడిన, సః=ఆ, తస్య బాహుః=వాని బాహువు, తస్మిన్=ఆ, హరిరాజసైన్యే=వానరరాజసైన్యమునందు, పపాత=పడెను. తామ్=ఆ, హరివాహినీం చ=వానరసైన్యమును, జఘాన=చంపెను.

తా. పర్వతశిఖరముతో సమానమైన ఆతని బాహువు రాముని బాణముచేత భేదింపబడినదై ముద్గరముతో సహా ఆ సుగ్రీవుని సైన్యము మీద పడి ఆ వానరసైన్యమును చంపెను. 158

మూ. తే వానరా భగ్నహతావశేషాః
పర్యన్తమాశ్రిత్య తదా విషణ్ణాః,
ప్రపీడితాఙ్గా దదృశుః సుఘోరం

ప్ర. అ. తదా=అప్పుడు, భగ్నహతావశేషాః=విరగగొట్టబడిన వారి కంటె చంపబడినవారి కంటె మిగిలిన, తే వానరాః=ఆ వానరులు, ప్రపీడితాఙ్గాః=పీడింపబడిన శరీరములు గలవారై, విషణ్ణాః=దిగులుచెందినవారై, పర్యన్తమ్=ప్రాంతభాగమును, ఆశ్రిత్య=ఆశ్రయించి, సుఘోరమ్=చాల భయంకరమైన, నరేన్ద్రరక్షోధిపసంనిపాతమ్=రామునియొక్క కుంభకర్ణునియొక్క యుద్ధమును, దదృశుః=చూచిరి.

తా. దేహములు విరిగిపోగా, చావగా మిగిలిన ఆ వానరులు, పీడింపబడిన శరీరములతో దిగులుచెంది ప్రక్కలయందు నిలబడి రామకుంభకర్ణుల ఆ భయంకరమైన యుద్ధమును చూచిరి. 159

మూ. స కుమ్భకర్ణో ఽస్త్రనికృత్తబాహు
ర్మహాసికృత్తాగ్ర ఇవాచలేన్ద్రః,
ఉత్పాటయామాస కరేణ వృక్షం
తతోఽభిదుద్రావ రణే నరేన్ద్రమ్. 160

ప్ర. అ. అస్త్రనికృత్తబాహుః=అస్త్రముచేత ఖండింపబడిన బాహువు గల, మహాసినా=పెద్ద కత్తిచేత, కృత్తాగ్రః=ఛేదింపబడిన శిఖరము గల, అచలేన్ద్రః ఇవ=మహాపర్వతము వలె ఉన్న, సః కుమ్భకర్ణః=ఆ కుంభకర్ణుడు, కరేణ=చేతితో, వృక్షమ్=వృక్షమును, ఉత్పాటయామాస=పెకలించెను. తతః=అటుపిమ్మట, రణే=యుద్ధమునందు, నరేన్ద్రమ్=నరుల ప్రభువైన రాముణ్ణి గూర్చి, అభిదుద్రావ=పరుగెత్తెను.

తా. అస్త్రముచే బాహువు ఖండింపబడగా, మహాఖడ్గముచేత శరీరమును ఖండించి వేసిన మహాపర్వతము వలె ఉన్న ఆ కుంభకర్ణుడు చేతితో వృక్షమును పెకలించి రాముని మీదికి పరుగెత్తెను. 160

మూ. స తస్య బాహుం సహ తాలవృక్షం
సముద్యతం పన్నగభోగకల్పమ్,
ఐన్ద్రాస్త్రయుక్తేన జఘాన రామో
బాణేన జామ్బూనదచిత్రితేన. 161

ప్ర. అ. సః రామః=ఆ రాముడు, ఐన్ద్రాస్త్రయుక్తేన=ఐంద్రాస్త్రముతో కూడిన, జామ్బూనదచిత్రితేన=బంగారముచేత చిత్రింపబడిన, బాణేన=బాణముచేత, తస్య=వానియొక్క, పన్నగభోగకల్పమ్=సర్పశరీరముతో సమానమైన, సముద్యతమ్=ఎత్తబడిన, సతాలవృక్షమ్=తాలవృక్షముతో కూడిన, బాహుమ్=బాహువును, జఘాన=కొట్టెను:

తా. రాముడు బంగారముచేత చిత్రవర్ణమైన బాణముపై ఐంద్రాస్త్రమును సంధించి ఆతడు పైకి ఎత్తిన, సర్పశరీరమువలె ఉన్న బాహువును తాళవృక్షముతో సహ ఖండించెను. 161

మూ. స కుమ్భకర్ణస్య భుజో నికృత్తః
పపాత భూమౌ గిరిసంనికాశః,
విచేష్టమానో నిజఘాన వృక్షాన్
శైలాన్ శిలా వానరరాక్షసాంశ్చ. 162

ప్ర. అ. కుమ్భకర్ణస్య=కుంభకర్ణునియొక్క, గిరిసంనికాశః=పర్వతముతో సమానమైన, సః భుజః=ఆ భుజము, నికృత్తః=ఖండింపబడినదై, భూమౌ=నేలమీద, పపాత=పడెను. విచేష్టమానః=ఇటూ అటూ కొట్టుకొనుచు, వృక్షాన్=వృక్షములను, శైలాన్=పర్వతములను, శిలావానరరాక్షసాంశ్చ=శిలలను వానరులను రాక్షసులను, నిజఘాన=కొట్టెను.

తా. కుంభకర్ణుని ఆ పర్వతము వంటి భుజము ఖండింపబడి నేలపై పడెను. ఇటు అటు కొట్టుకొనుచు పర్వతములతోను, వృక్షములతోను, వానరులతోను, రాక్షసులతోను ఢీకొనెను. 162

మూ. తం ఛిన్నబాహుం సమవేక్ష్య రామః
సమాపతన్తం సహసా నదన్తమ్,
ద్వావర్ధచన్ద్రౌ నిశితౌ ప్రగృహ్య
చిచ్ఛేద పాదౌ యుధి రాక్షసస్య. 163

ప్ర. అ. రామః=రాముడు, ఛిన్నబాహుమ్=ఛేదించబడిన బాహువులు గల, సహసా= శీఘ్రముగా, సమాపతన్తమ్=వచ్చి మీద పడుచున్న, తమ్=వానిని, సమవేక్ష్య=చూచి, యుధి=యుద్ధమునందు, ద్వౌ=రెండు, నిశితౌ=వాడియైన, అర్ధచన్ద్రౌ= అర్ధచంద్రబాణములను, ప్రగృహ్య=గ్రహించి, రాక్షసస్య=ఆ రాక్షసుని యొక్క, పాదౌ= పాదాలను, చిచ్ఛేద=ఛేదించెను.

తా. బాహువులు తెగిపోయిన పిమ్మట శీఘ్రముగా మీదికి వచ్చి పడుచున్న ఆ కుంభకర్ణుణ్ణి చూచి రాముడు వాడియైన రెండు అర్ధచంద్రబాణములతో ఆతని పాదములను ఛేదించెను. 163

మూ. తౌ తస్య పాదౌ ప్రదిశో దిశశ్చ
గిరేర్గుహాశ్చైవ మహార్ణవం చ,
లఙ్కాం చ సేనాం కపిరాక్షసానాం

ప్ర. అ. తస్య=వానియొక్క, తౌ=ఆ, పాదౌ=పాదములు, ప్రదిశః=విదిక్కులను, దిశశ్చ=దిక్కులను, గిరేః=పర్వతముయొక్క, గుహాశ్చైవ=గుహలను, మహార్ణవం చ=మహాసముద్రమును, లఙ్కాం చ=లంకను, కపిరాక్షసానామ్=వానరులయొక్క రాక్షసులయొక్క, సేనామ్=సేనను, వినాదయన్తౌ=ప్రతిధ్వనింపచేయుచు, వినిపేతతుశ్చ=పడినవి.

తా. ఆ కుంభకర్ణుని పాదములు దిక్కులను, విదిక్కులను, పర్వతగుహలను, సముద్రమును, లంకను, వానర-రాక్షస సైన్యములను ప్రతిధ్వనింపచేయుచు క్రింద పడినవి. 164

మూ. నికృత్తబాహుర్వినికృత్తపాదో
విదార్య వక్త్రం వడబాముఖాభమ్,
దుద్రావ రామం సహసాభిగర్జన్
రాహుర్యథా చన్ద్రమివాన్తరిక్షే. 165

ప్ర. అ. నికృత్తబాహుః=తెగగొట్టబడిన బాహువులు గలవాడు, వినికృత్తపాదః=తెగగొట్టబడిన పాదములు గలవాడు అయిన ఆ కుంభకర్ణుడు, వడవాముఖాభమ్=వడబాగ్ని ముఖము వంటి కాంతి గల, వక్త్రమ్=ముఖమును, విదార్య=చాపి, అభిగర్జన్=గర్జించుచు, అన్తరిక్షే=ఆకాశమునందు, రాహుర్యథా=రాహువు, చన్ద్రమివ=చంద్రుణ్ణి వలె, సహసా=శీఘ్రముగా, రామమ్=రాముణ్ణి గూర్చి, దుద్రావ=పరుగెత్తెను.

తా. బాహువులు, పాదములు తెగిపోయిన ఆ కుంభకర్ణుడు వడబాగ్ని ముఖము వంటి ముఖమును తెరచి రాహువు ఆకాశమునందు చంద్రుని మీదికి వెళ్లినట్లు (తొడల సహాయముతో) రామునిమీదికి శీఘ్రముగా వెళ్లెను. 165

మూ. అపూరయత్తస్య ముఖం శితాగ్రై
రామః శరైర్హేమపినద్ధపుఙ్ఖైః,
స పూర్ణవక్త్రో న శశాక వక్తుం
చుకూజ కృచ్ఛ్రేణ ముమూర్ఛ చాపి. 166

ప్ర. అ. రామః=రాముడు, శితాగ్రైః=వాడియైన అగ్రభాగములు గల, హేమపినద్ధపుఙ్ఖైః=బంగారముతో కట్టబడిన పొన్నులు గల, శరైః=బాణములతో, తస్య=వానియొక్క, ముఖమ్=ముఖమును, అపూరయత్=నింపెను. సః=అతడు, పూర్ణవక్త్రః=బాణములతో నిండిన ముఖము గలవాడై, వక్తుమ్=మాటలాడుటకు, న శశాక=సమర్థుడు కాలేదు. కృచ్ఛ్రేణ=కష్టముచేత, చుకూజ=అరచెను.

తా. రాముడు వాడియైన కొనలు గల బాణాలతో ఆతని ముఖమును నింపెను. అతడు నింపబడిన ముఖము కలవాడై మాటలాడలేకపోయెను. అతికష్టముమీద అరచెను. మూర్ఛ చెందెను. 166

మూ. అథాదదే సూర్యమరీచికల్పం
స బ్రహ్మదణ్డాన్తకకాలకల్పమ్,
అరిష్టమైన్ద్రం నిశితం సుపుఙ్ఖం
రామః శరం మారుతతుల్యవేగమ్. 167

ప్ర. అ. అథ=అటుపిమ్మట, సః రామః=ఆ రాముడు, సూర్యమరీచికల్పమ్=సూర్యుని కిరణములతో సమానము, బ్రహ్మదణ్డాన్తకకాలకల్పమ్=బ్రహ్మదండముతోను, మృత్యుదేవతతోను, యమునితోను సమానము, అరిష్టమ్=శత్రువులకు అశుభప్రదము, నిశితమ్=వాడియైనది, సుపుఙ్ఖమ్=మంచి పొన్ను గలది, మారుతతుల్యవేగమ్=గాలితో సమానమైన వేగము గలది, అయిన, ఐన్ద్రం శరమ్=ఇంద్రుని సంబంధమైన బాణమును, ఆదదే=గ్రహించెను.

తా. పిమ్మట రాముడు ఇంద్రునికి సంబంధించిన వాడియైన బాణమును గ్రహించెను. అది సూర్యకిరణము వలె ప్రకాశించుచుండెను. బ్రహ్మదండము వలె, మృత్యుదేవత వలె, యముడు వలె, భయంకరముగ ఉండెను. శత్రువులకు అమంగళకరమైన ఆ శరము వేగముచేత వాయువుతో సమానమై ఉండెను.167

మూ. తం వజ్రజామ్బూనదచారుపుఙ్ఖం
ప్రదీప్తసూర్యజ్వలనప్రకాశమ్,
మహేన్ద్రవజ్రాశనితుల్యవేగం
రామః ప్రచిక్షేప నిశాచరాయ. 168

ప్ర. అ. వజ్రజామ్బూనదచారుపుఙ్ఖమ్=వజ్రములచేతను, బంగారముచేతను అందమైన పొన్ను గలది, ప్రదీప్తసూర్యజ్వలనప్రకాశమ్=ప్రజ్వలించుచున్న సూర్యుని వంటి అగ్ని వంటి ప్రకాశము గలది, మహేన్ద్రవజ్రాశనితుల్యవేగమ్=మహేంద్రుని వజ్రములతోను పిడుగుతోను సమానమైన వేగము గలది అయిన, తమ్=ఆ బాణమును, రామః=రాముడు, నిశాచరాయ=రాక్షసునికొరకు, ప్రచిక్షేప=విసిరెను.

తా. వజ్రములతోను బంగారముతోను అందముగా ఉన్న పొన్ను గల ఆ బాణము ప్రజ్వలించుచున్న సూర్యునితోను అగ్నితోను సమానమైన ప్రకాశముతో మహేంద్రుని వజ్రమువంటి, పిడుగువంటి వేగము కలదై ఉండెను. అట్టి

మూ. స సాయకో రాఘవబాహుచోదితో
దిశః స్వభాసా దశ సంప్రకాశయన్,
విధూమవైశ్వానరభీమదర్శనో
జగామ శక్రాశనిభీమవిక్రమః. 169

ప్ర. అ. రాఘవబాహుచోదితః=రాముని బాణముచేత ప్రేరేపింపబడిన, విధూమవైశ్వానరభీమదర్శనః=ధూమములేని అగ్ని వలె భయంకరమైన దర్శనము గల, శక్రాశనిభీమవిక్రమః=ఇంద్రుని వజ్రమువంటి భయంకరమైన శక్తి గల, సః సాయకః=ఆ బాణము, స్వభాసా=తన తేజస్సుచేత, దశ=పది, దిశః=దిక్కులను, సంప్రకాశయన్=ప్రకాశింపచేయుచు, జగామ=వెళ్లెను.

తా. ధూమము లేని అగ్ని వలె చూచుటకు భయంకరముగా ఉన్న, ఇంద్రుని వజ్రాయుధము వంటి భయంకరమైన శక్తి గల ఆ బాణము రాముని బాహువులచేత విడువబడినదై, తన కాంతిచేత పదిదిక్కులను ప్రకాశింపచేయుచు వెళ్లెను. 169

మూ. స తన్మహాపర్వతకూటసంనిభం
సువృత్తదంష్ట్రం చలచారుకుణ్డలమ్,
చకర్త రక్షోధిపతేః శిరస్తదా
యథైవ వృత్రస్య పురా పురందరః. 170

ప్ర. అ. సః=ఆ రాముడు, మహాపర్వతకూటసంనిభమ్=మహాపర్వత శిఖరముతో సమానము, సువృత్తదంష్ట్రమ్=బాగా గుండ్రముగా తిరిగిన కోరలు గలది, చలచారుకుణ్డలమ్=కదలుచున్న అందమైన కుండలములు కలది అయిన, రక్షోధిపతేః=కుంభకర్ణునియొక్క, శిరః=శిరస్సును, తదా=అప్పుడు, పురా=పూర్వము, పురందరః=దేవేంద్రుడు, వృత్రస్య=వృత్రునియొక్క శిరస్సును, యథైవ=ఎట్లో అట్లు, చకర్త=ఖండించెను.

తా. పూర్వము దేవేంద్రుడు వృత్రుని శిరస్సును ఖండించి నట్లు రాముడు ఆ రాక్షసనాయకుడైన కుంభకర్ణుని పర్వతశిఖరమువంటిది, బాగా గుండ్రముగా తిరిగిన కోరలు గలది, కదలుచున్న అందమైన కుండలములు గలదీ అయిన శిరస్సును ఖండించెను. 170

మూ. కుమ్భకర్ణశిరో భాతి కుణ్డలాలంకృతం మహత్,
ఆదిత్యేఽభ్యుదితే రాత్రౌ మధ్యస్థ ఇవ చన్ద్రమాః. 171

ప్ర. అ. కుణ్డలాలంకృతమ్=కుండలములచేత అలంకరింపబడిన,

ఆదిత్యే=అదితిదేవతగా గల నక్షత్రద్వయాత్మకమైన పునర్వసునక్షత్రము, ఉదితే=ఉద యించిన దగుచుండగా, మధ్యస్థః= మధ్యయందున్న, చన్ద్రమాః ఇవ=చంద్రుడు వలె, భాతి=ప్రకాశించుచున్నది.

తా. కుండలములచేత అలంకరించబడిన పెద్దదైన ఆ కుంభకర్ణుని శిరస్సు రాత్రి ఉదయించిన పునర్వసునక్షత్రము ("పునర్వసు"లో రెండు నక్షత్రములుండును) మధ్య నున్న చంద్రుడు వలె ప్రకాశించుచుండెను. 171

మూ. తద్రామబాణాభిహతం పపాత
రక్షఃశిరః పర్వతసన్నికాశమ్,
బభఞ్జ చర్యాగృహగోపురాణి
ప్రాకారముచ్చం తమపాతయచ్చ. 172

ప్ర. అ. రామబాణాభిహతమ్=రాముని బాణముచేత కొట్టబడిన, తత్=ఆ, పర్వతసంనికాశమ్=పర్వతముతో సమానమైన, రక్షఃశిరః=రాక్షసుని శిరస్సు, పపాత=పడెను. చర్యాగృహగోపురాణి=మార్గమునందలి గోపురములను, బభఞ్జ=విరచెను. ఉచ్చమ్=ఉన్నతమైన, తమ్=ఆ, ప్రాకారమ్=ప్రాకారమును, అపాతయచ్చ=పడగొట్టెను కూడ.

తా. పర్వతమువంటి ఆ కుభకర్ణుని శిరస్సు రాముని బాణముచేత కొట్టబడినదై, క్రిందపడెను. మార్గమునందలి గృహముల గోపురములను విరుగగొట్టెను. ఉన్నతమైన ఆ ప్రాకారమును కూడ పడగొట్టెను. 172

మూ. తచ్చాతికాయం హి మహత్ప్రకాశం
రక్షస్తదా తోయనిధౌ పపాత,
గ్రాహాన్ పరాన్ మీనవరాన్ భుజంగాన్
మమర్ద భూమిం చ తదా వివేశ. 173

ప్ర. అ. తదా=అప్పుడు, అతికాయమ్=పెద్ద దేహము గల, మహ త్ప్రకాశమ్=గొప్ప ప్రకాశము గల, తత్=ఆ, రక్షః=రాక్షసుడు, తోయ నిధౌ=సముద్రమునందు, పపాత=పడెను. పరాన్=పెద్దవైన, గ్రాహాన్=మొసళ్లను, మీనవరాన్=శ్రేష్ఠములైన మీనములను, భుజంగమాన్=సర్పములను, మమర్ద=మర్దిం చెను. తథా=మరియు, భూమిమ్=భూమిని, వివేశ=ప్రవేశించెను.

తా. అప్పుడు పెద్ద దేహము, గొప్ప ప్రకాశము గల రాక్షసుడు సముద్రములో పడి, పెద్దవైన మొసళ్లను, శ్రేష్ఠములైన చేపలను, సర్పములను

మూ. తస్మిన్ హతే బ్రాహ్మణదేవశత్రౌ
మహాబలే సంయతి కుమ్భకర్ణే,
చచాల భూర్భూమిధరాశ్చ సర్వే
హర్షాచ్చ దేవాస్తుములం వినేదుః. 174

ప్ర. అ. బ్రాహ్మణదేవశత్రౌ=బ్రాహ్మణులకు దేవతలకు శత్రువైన, మహాబలే=గొప్ప బలము గల, తస్మిన్=ఆ, కుమ్భకర్ణే=కుంభకర్ణుడు, సంయతి=యుద్ధమునందు, హతే=చంపబడినవా డగుచుండగా, భూః=భూమి, చచాల=చలించెను. సర్వే=సమస్తమైన, భూమిధరాశ్చ=పర్వతములు కూడ చలించినవి. దేవాః చ=దేవతలు కూడ, హర్షాత్=సంతోషమువలన, తుములమ్=వ్యాకులముగా, వినేదుః=ధ్వనిచేసిరి.

తా. బ్రాహ్మణులకు, దేవతలకు శత్రువైన, గొప్ప బలము గల ఆ కుంభకర్ణుడు యుద్ధమునందు చంపబడగా, భూమి, అన్ని పర్వతములూ కూడ చలించినవి. దేవతలు ఆనందముతో అధికముగా ధ్వని చేసిరి. 174

మూ. తతస్తు దేవర్షిమహర్షిపన్నగాః
సురాశ్చ భూతాని సుపర్ణగుహ్యకాః,
సయక్షగన్ధర్వగణా నభోగతాః
ప్రహర్షితా రామపరాక్రమేణ. 175

ప్ర. అ. తతః=అటుపిమ్మట, దేవర్షిమహర్షిపన్నగాః=దేవర్షులు, మహర్షులు పన్నగులు, సురాశ్చ=దేవతలు, భూతాని=భూతములు, సుపర్ణగుహ్యకాః=సుపర్ణులు గుహ్యకులు, సయక్షగన్ధర్వగణాః=యక్షగంధర్వగణములతో కూడినవారై, నభోగతాః=ఆకాశమును పొందినవారై, రామపరాక్రమేణ=రాముని పరాక్రమముచేత, సంతోషితాః=సంతోషింప చేయబడిరి.

తా. అప్పుడు దేవర్షులు, మహర్షులు, పన్నగులు, దేవతలు, ఇతర భూతములు, సుపర్ణులు, గుహ్యకులు, యక్షులు, గంధర్వులు ఆకాశముమీద చేరి రాముని పరాక్రమముచేత మిక్కిలి సంతోషించిరి. 175

మూ. తతస్తు తే తస్య వధేన భూరిణా
మనస్వినో నైరృతరాజబాన్ధవాః,
వినేదురుచ్చైర్వ్యథితా రఘూత్తమం
హరిం సమీక్ష్యైవ యథా మతఙ్గజాః. 176

భూరిణా=గొప్పదైన, మనస్వినః=ఉత్తమమైన మనస్సుగల, తస్య వధేన=వాని యొక్క వధ చేత, వ్యథితాః=వ్యథ చెందినవారై, హరిమ్=సింహమును, సమీక్ష్యైవ=చూడగానే, మతఙ్గజాః యథా=ఏనుగుల వలె, రఘూత్తమమ్=రాముణ్ణి చూచి, ఉచ్చైః=బిగ్గరగా, వినేదుః=ధ్వనిచేసిరి.

తా. ఉత్తమమైన మనస్సుగల ఆ కుంభకర్ణుని ఆశ్చర్యకరమైన సంహారముచేత, రావణుని బంధువులు దుఃఖితులై, సింహమును చూచి ఏనుగులు అరచినట్లు రాముణ్ణి చూచి బిగ్గరగా అరచిరి. 176

మూ. స దేవలోకస్య తమో నిహత్య
సూర్యో యథా రాహుముఖాద్విముక్తః,
తథా వ్యభాసీద్ధరిసైన్యమధ్యే
నిహత్య రామో యుధి కుమ్భకర్ణమ్. 177

ప్ర. అ. సః రామః=ఆ రాముడు, యుధి=యుద్ధమునందు, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, నిహత్య=చంపి, రాహుముఖాత్=రాహువుయొక్క ముఖమునుండి, విముక్తః=విడువబడిన, సూర్యః=సూర్యుదు, తమః=చీకటిని, నిహత్య=తొలగించి, దేవలోకస్య=దేవలోకముయొక్క మధ్యయందు, యథా=ఎట్లో, తథా=అట్లు, హరిసైన్యమధ్యే=వానరసైన్యమధ్యయందు, వ్యభాసీత్=ప్రకాశించెను.

తా. రాముదు కుంభకర్ణుని సంహరించి, రాహుముఖమునుండి విముక్తుడైన సూర్యుదు చీకటిని తొలగించి ఆకాశమధ్యయందు ప్రకాశించినట్లు వానరసైన్యము మధ్య ప్రకాశించెను. 177

మూ. ప్రహర్షమీయుర్బహవశ్చ వానరాః
ప్రబుద్ధపద్మప్రతిమైరివాననైః,
అపూజయన్ రాఘవమిష్టభాగినం
హతే రిపౌ భీమబలే దురాసదమ్. 178

ప్ర. అ. బహవః=అనేకులైన, వానరాః=వానరులు, ప్రబుద్ధపద్మప్రతిమైః ఇవ=వికసించిన పద్మములతో సమానములైన, ఆననైః=ముఖములతో, ప్రహర్షమ్=అధికమైన సంతోషమును, ఈయుః=పొందిరి. భీమబలే=భయంకరమైన బలము గల, రిపౌ=శత్రువు, హతే=చంపబడిన వాడగుచుండగా, ఇష్టభాగినమ్=ఇష్టమును పొందిన, దురాసదమ్=ఎదిరింప శక్యము కాని, రాఘవమ్=రాముణ్ణి, అపూజయన్=పూజించిరి.

తా. వానరు లందరు వికసించిన పద్మములతో సమానములైన

చంపిన, ఎదిరింప శక్యము కాని ఆ రాముణ్ణి పూజించిరి. 178

మూ. స కుమ్భకర్ణం సురసైన్యమర్దనమ్
మహత్సు యుద్ధేషు కదాచనాజితమ్,
ననన్ద హత్వా భరతాగ్రజో రణే
మహాసురం వృత్రమివామరాధిపః. 179

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే సప్తషష్టితమః సర్గః.

ప్ర. అ. సః=ఆ, భరతాగ్రజః=రాముడు, సురసైన్యమర్దనమ్=దేవతాసైన్యమును పీడించినవాడు, మహత్సు=గొప్పవైన, యుద్ధేషు=యుద్ధములయందు, కదాచన=ఎన్నడూ, అజితమ్=జయించబడనివాడు అయిన, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, అమరాధిపః=దేవేంద్రుడు, మహాసురమ్=గొప్ప అసురుడైన, వృత్రమ్ ఇవ=వృత్రుణ్ణి వలె, రణే=యుద్ధమునందు, హత్వా=చంపి, ననన్ద=సంతోషించెను.

తా. సురసైన్యములను పీడించినవాడు, మహాయుద్ధములలో కూడ ఎన్నడూ జయింపబడనివాడు అయిన కుంభకర్ణుణ్ణి యుద్ధమునందు చంపి, రాముడు, మహాసురుడైన వృత్రుణ్ణి చంపిన దేవేంద్రుడు వలె సంతోషించెను. (లేదా దేవేంద్రుడు వృత్రాసురుణ్ణి చంపినట్లు కుంభకర్ణుణ్ణి చంపి రాముడు సంతోషించెను). 179

*"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో అరవైఏడవ సర్గ సమాప్తము.*

అథ అష్టషష్టితమః సర్గః

[కుంభకర్ణవధ విని రావణుడు విలపించుట.]

మూ. కుమ్భకర్ణం హతం దృష్ట్వా రాఘవేణ మహాత్మనా,
రాక్షసా రాక్షసేన్ద్రాయ రావణాయ న్యవేదయన్. 1

ప్ర. అ. మహాత్మనా=మహాత్ముడైన, రాఘవేణ=రామునిచేత, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, హతమ్=చంపబడినవానినిగా, దృష్ట్వా=చూచి, రాక్షసాః=రాక్షసులు, రాక్షసేన్ద్రాయ=రాక్షసరాజైన, రావణాయ=రావణునకు, న్యవేదయన్=తెలిపిరి.

తా. మహాత్ముడైన రాముడు - కుంభకర్ణుణ్ణి చంపివేసి నట్లు చూచి రాక్షసులు ఆ విషయమును రాక్షసరాజైన రావణునకు తెలిపిరి. 1

మూ. రాజన్ స కాలసంకాశః సంయుక్తః కాలకర్మణా,
విద్రావ్య వానరీం సేనాం భక్షయిత్వా చ వానరాన్. 2

ప్ర. అ. రాజన్=రాజా ! కాలసంకాశః=యమునితో సమానుడైన, సః=ఆ కుంభకర్ణుడు, వానరీమ్=వానరుల సంబంధమైన, సేనామ్=సేనను, విద్రావ్య=తరిమివేసి, వానరాన్=వానరులను, భక్షయిత్వా=భక్షించి, కాలకర్మణా=కాలమునకు పరిపక్వమైన కర్మతో, సంయుక్తః=కూడినాడు.

తా. రాజా ! యమునితో సమానుడైన కుంభకర్ణుడు వానరసేనను తరిమివేసి, కొందరు వానరులను భక్షించి, కాలమునకు కర్మ పరిపక్వ మగుటచేత మరణించినాడు. 2

మూ. ప్రతపిత్వా ముహూర్తం తు ప్రశాన్తో రామతేజసా,
కాయేనార్ధప్రవిష్టేన సముద్రం భీమదర్శనమ్. 3
నికృత్తనాసాకర్ణేన విక్షరద్రుధిరేణ చ,
రుద్ధ్వా ద్వారం శరీరేణ లఙ్కాయాః పర్వతోపమః. 4
కుమ్భకర్ణస్తవ భ్రాతా కాకుత్థ్సశరపీడితః,
లగణ్డభూతో వికృతో దావదగ్ధ ఇవ ద్రుమః. 5

ప్ర. అ. తవ=నీయొక్క, భ్రాతా=సోదరుడైన, కుమ్భకర్ణః=కుమ్భకర్ణుడు, ముహూర్తమ్=ముహూర్తకాలము, ప్రతపిత్వా=పరాక్రమము చూపి, రామతేజసా=రాముని తేజస్సుచేత, ప్రశాన్తః=శాంతించినాడు. పర్వతోపమః=పర్వతముతో సమానుడైన కుంభకర్ణుడు, కాకుత్థ్సశరపీడితః=రాముని శరములచేత

పీడించబడినవాడై, అర్ధప్రవిష్టేన=సగము ప్రవేశించిన, కాయేన=దేహముచేత, భీమదర్శనమ్=భయంకరమైన దర్శనము గల, సముద్రమ్=సముద్రమును, నికృత్త నాసాకర్ణేన=ఛేదించబడిన ముక్కు చెవులు గల, విక్షరద్రుధిరేణ చ=స్రవించుచున్న రక్తము గల, శరీరేణ=శరీరముచేత (తలచేత), లఙ్కాయాః=లంకయొక్క, ద్వారమ్=ద్వారమును, రుద్ధ్వా=అడ్డుకొని, దావదగ్ధః=దావాగ్నిచేత కాల్చబడిన, ద్రుమః ఇవ=వృక్షము వలె, వికృతః=వికారముగా నున్నవాడై, లగణ్డభూతః=ముద్దగా అయిపోయినాడు.

తా. నీ సోదరుడైన కుంభకర్ణుడు ముహూర్తకాలము ప్రతాపము చూపించి, రాముని తేజస్సుచేత శాంతించినాడు. రాముని బాణాలచేత పీడింపబడి చూచుటకు భయంకరముగా ఉండు సముద్రమును సగము ప్రవేశించిన మొండెముచేతను, లంకాద్వారమును ముక్కు చెవులు ఖండించుటచే రక్తము స్రవించుచున్న తలచేతను నిరోధించుచు దావాగ్నికి కాలిన చెట్టువలె వికృతమైన ఆకారముతో ఒక ముద్ద వలె అయినాడు.

వి. ఈ నాలుగు శ్లోకాల (2-5) సమన్వయం సరిగా కుదురుట లేదు. ఇవి ప్రాచ్యపాఠంలో లేవు. 3,4,5

మూ. శ్రుత్వా వినిహతం సంఖ్యే కుమ్భకర్ణం మహాబలమ్,
రావణః శోకసంతప్తో ముమోహ చ పపాత చ. 6

ప్ర. అ. రావణః=రావణుడు, సంఖ్యే=యుద్ధమునందు, మహాబలమ్=గొప్పబలము గల, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, వినిహతమ్=చంపబడినవానినిగా, శ్రుత్వా=విని, శోకసంతప్తః=శోకముచేత తపింపచేయబడినవాడై, ముమోహ చ=మోహము చెందెను; పపాత చ=పడిపోయెను కూడ.

తా. గొప్ప బలము గల కుంభకర్ణుడు యుద్ధమునందు చంపబడినాడని విని రావణుడు దుఃఖసంతప్తుడై మూర్ఛ చెంది నేలపై పడిపోయెను. 6

మూ. పితృవ్యం నిహతం శ్రుత్వా దేవాన్తకనరాన్తకౌ,
త్రిశిరాశ్చాతికాయశ్చ రురుదుః శోకపీడితాః. 7

ప్ర. అ. పితృవ్యమ్=పినతండ్రిని, నిహతమ్=చంపబడినవానినిగా, శ్రుత్వా=విని, దేవాన్తకనరాన్తకౌ=దేవాంతకనరాంతకులు, త్రిశిరాః=త్రిశిరస్సు, అతికాయశ్చ=అతికాయుడు, శోకపీడితాః=శోకముచేత పీడింపబడినవారై, రురుదుః=ఏడ్చిరి.

తా. పినతండ్రి మరణించినట్లు విని దేవాంతకనరాంతకులు, త్రిశిరస్సు,

మూ. భ్రాతరం నిహతం శ్రుత్వా రామేణాక్లిష్టకర్మణా,
మహోదరమహాపార్శ్వౌ శోకాక్రాన్తౌ బభూవతుః. 8

ప్ర. అ. అక్లిష్టకర్మణా=శ్రమలేని పనులు గల, రామేణ=రామునిచేత, భ్రాతరమ్=సోదరుణ్ణి, నిహతమ్=చంపబడినవానినిగా, శ్రుత్వా=విని, మహోదర మహాపార్శ్వౌ= మహోదరమహాపార్శ్వులు, శోకాక్రాన్తౌ=దుఃఖాక్రాంతులు, బభూవతుః=అయిరి.

తా. శ్రమపడకుండా కార్యములు సాధించు రామునిచేత సోదరుడైన కుంభకర్ణుడు చంపబడి నట్లు విని అతని సవతితల్లి పుత్రులైన మహోదరమహాపార్శ్వులు దుఃఖాక్రాంతులైరి. 8

మూ. తతః కృచ్ఛ్రాత్సమాసాద్య సంజ్ఞాం రాక్షసపుంగవః,
కుమ్భకర్ణవధాద్దీనో విలలాపాకులేన్ద్రియః. 9

ప్ర. అ. తతః=అటుపిమ్మట, రాక్షసపుంగవః=రాక్షసశ్రేష్ఠుడు, కృచ్ఛ్రాత్=కష్టమువలన, సంజ్ఞామ్=సంజ్ఞను, సమాసాద్య=పొంది, కుమ్భకర్ణ వధాత్=కుంభకర్ణుని వధ వలన, దీనః=దీనుడై, ఆకులేన్ద్రియః=వ్యాకులమైన ఇంద్రియములు గలవాడై, విలలాప=విలపించెను.

తా. పిమ్మట, రావణుడు అతికష్టము మీద సంజ్ఞ పొంది, కుంభకర్ణుని వధవలన దీనుడై, వ్యాకులమైన ఇంద్రియములు కలవాడై విలపించెను. 9

మూ. హా వీర రిపుదర్పఘ్న కుమ్భకర్ణ మహాబల,
త్వం మాం విహాయ వై దైవాద్యాతోఽసి యమసాదనమ్. 10

ప్ర. అ. హా=అయ్యో ! వీర=వీరుడా ! రిపుదర్పఘ్న=శత్రువుల దర్పమును పోగొట్టినవాడా ! మహాబల=గొప్ప బలము గలవాడా ! కుమ్భకర్ణ=కుంభకర్ణుడా ! త్వమ్=నీవు, మామ్=నన్ను, విహాయ=విడచి, దైవాత్=దైవమువలన, యమసాదనమ్=యమలోకమును గూర్చి, యాతః అసి=వెళ్లినావు.

తా. అయ్యో ! వీరుడా ! శత్రువుల గర్వమును అణచేవాడా ! గొప్ప బలము గలవాడా ! కుంభకర్ణా ! నీవు నన్ను విడచి, దైవయోగముచేత, యమలోకమునకు వెళ్లిపోతివి ! 10

మూ. మమ శల్యమనుద్ధృత్య బాన్ధవానాం మహాబల,
శత్రుసైన్యం ప్రతాప్యైకః క్వ మాం సన్త్యజ్య గచ్ఛసి. 11

ప్ర. అ. మహాబల=గొప్ప బలము గలవాడా ! మమ=నాయొక్క,

కుండగా, శత్రుసైన్యమ్=శత్రుసైన్యమును, ప్రతాప్య=పీడించి, ఏకః=ఒక్కడవే, మామ్=నన్ను, సంత్యజ్య=విడచి, క్వ=ఎక్కడికి, గచ్ఛసి=వెళ్లుచున్నావు ?

తా. గొప్ప బలము గలవాడా ! నీవు నా మనస్సులోను బంధువుల మనస్సులోను ఉన్న దుఃఖశల్యమును తొలగించకుండగానే శత్రుసైన్యమును పీడించి, నన్ను విడచి ఒంటరిగా ఎక్కడికి పోవుచున్నావు ? 11

మూ. ఇదానీం ఖల్వహం నాస్మి యస్య మే దక్షిణో భుజః,
పతితో యం సమాశ్రిత్య న బిభేమి సురాసురాత్. 12

ప్ర. అ. యస్య మే=ఏ నాయొక్క, దక్షిణః భుజః=కుడి భుజము, పతితః=పడిపోయినదో, యమ్=దేనిని, సమాశ్రిత్య=ఆశ్రయించి, సురాసురాత్=సురాసురుల నుండి, న బిభేమి=భయపడనో, అహమ్=అట్టి నేను, ఇదానీమ్=ఇప్పుడు, నాస్మి ఖలు=లేను కదా !

తా. నేను దేనిని ఆశ్రయించుకొని సురాసురులనుండి భయపడుటలేదో అట్టి నా కుడి భుజము పడిపోయినది. అందుచేత నేను కూడా లేనట్లే. 12

మూ. కథమేవంవిధో వీరో దేవదానవదర్పహా,
కాలాగ్నిప్రతిమో హ్యద్య రాఘవేణ రణే హతః. 13

ప్ర. అ. దేవదానవదర్పహా=దేవదానవుల దర్పమును తొలగించినవాడు, కాలాగ్నిప్రతిమః=ప్రళయకాలాగ్నితో సమానుడూ అయిన, ఏవం విధః=ఇట్టి, వీరః=వీరుడు, అద్య=నేడు, రణే=యుద్ధమునందు, రాఘవేణ=రామునిచేత, కథమ్=ఎట్లు, హతః=చంపబడినాడు ?

తా. దేవదానవుల గర్వమును హరించినవాడు, ప్రళయకాలాగ్ని వంటివాడు అయిన ఇట్టి వీరుణ్ణి ఈనాడు యుద్ధములో రాముడు ఎట్లు చంపగలిగినాడో కదా ! 13

మూ. యస్య తే వజ్రనిష్పేషో న కుర్యాద్వ్యసనం సదా,
స కథం రామబాణార్తః ప్రసుప్తోఽసి మహీతలే. 14

ప్ర. అ. యస్య=ఏ, తే=నీకు, వజ్రనిష్పేషః=వజ్రముచేత నలగకొట్టుట, సదా=ఎల్లప్పుడూ (ఎన్నడూ), వ్యసనమ్=వ్యసనమును, న కుర్యాత్=చేయదో, సః=అట్టి నీవు, రామబాణార్తః=రాముని బాణములచేత పీడితుడవై, మహీతలే=నేలమీద, కథమ్=ఎట్లు, ప్రసుప్తః అసి=నిద్రించితివి.

తా. వజ్రప్రహారము కూడ ఎన్నడూ నీకు దుఃఖము కలిగించేదికాదు కదా;

మూ. ఏతే దేవగణాః సార్ధమృషిభిర్గగనే స్థితాః,
నిహతం త్వాం రణే దృష్ట్వా నినదన్తి ప్రహర్షితాః. 15

ప్ర. అ. ఏతే=ఈ, దేవగణాః=దేవగణములు, ఋషిభిః సార్ధమ్=ఋషులతో కూడ, గగనే=ఆకాశమునందు, స్థితాః=ఉన్నవారై, రణే=యుద్ధమునందు, నిహతమ్=చంపబడిన, త్వామ్=నిన్ను, దృష్ట్వా=చూచి, ప్రహర్షితాః=సంతోషించుచున్నవారై, నినదన్తి=ధ్వనిచేయుచున్నారు.

తా. ఈ దేవతలు, ఋషులు ఆకాశమునందు నిలచి, యుద్ధములో చంపబడిన నిన్ను చూచి చాల సంతోషించుచు ధ్వని చేయుచున్నారు. 15

మూ. ధ్రువమద్యైవ సంహృష్టా లబ్ధలక్షాః ప్లవంగమాః,
ఆరోక్ష్యన్తీహ దుర్గాణి లఙ్కాద్వారాణి సర్వశః. 16

ప్ర. అ. లబ్ధలక్షాః=పొందబడిన లక్ష్యము గల, ప్లవంగమాః=వానరులు, సంహృష్టాః=సంతోషించినవారై, అద్యైవ=ఇప్పుడే, సర్వశః=నలువైపులనుండీ, ఇహ=ఇక్కడ, దుర్గాణి=ప్రవేశింప శక్యము కాని, లఙ్కాద్వారాణి=లంకాద్వారములను, ఆరోక్ష్యన్తి=ఎక్కగలరు; ధ్రువమ్=నిశ్చయము.

తా. వానరులు తమ లక్ష్యమును సాధించుటచే సంతోషించుచు ఇప్పుడే, ప్రవేశింప శక్యము కాని లంకాద్వారములమీదికి, అన్ని వైపులనుండి ఎక్కగలరు.

మూ. రాజ్యేన నాస్తి మే కార్యం కిం కరిష్యామి సీతయా,
కుమ్భకర్ణవిహీనస్య జీవితే నాస్తి మే మతిః. 17

ప్ర. అ. మే=నాకు, రాజ్యేన=రాజ్యముచేత, కార్యమ్=పని, నాస్తి=లేదు. సీతయా=సీతతో, కిం కరిష్యామి=ఏమి చేయుదును ? కుమ్భకర్ణవిహీనస్య=కుంభకర్ణునితో శూన్యుడనైన, మే=నాకు, జీవితే=జీవితమునందు, మతిః=బుద్ధి, నాస్తి=లేదు.

తా. నాకు రాజ్యముతో పనిలేదు. సీతవలన ఏమి ప్రయోజనము ? కుంభకర్ణుడు లేని నాకు జీవితమునందు కూడ ఆసక్తి లేదు. 17

మూ. యద్యహం భ్రాతృహన్తారం న హన్మి యుధి రాఘవమ్,
నను మే మరణం శ్రేయో న చేదం వ్యర్థజీవితమ్. 18

ప్ర. అ. అహమ్=నేను, భ్రాతృహన్తారమ్=నా సోదరుని చంపిన, రాఘవమ్=రాముణ్ణి, యుధి=యుద్ధమునందు, న హన్మి యది=చంపకపోయినట్లయితే, మే=నాకు, మరణమ్=మరణము, శ్రేయః నను=శ్రేయస్కరము కదా

తా. నా సోదరుణ్ణి చంపిన రాముణ్ణి నేను యుద్ధములో చంపకపోయినచో నాకు మరణమే మంచిది కాని వ్యర్థముగా జీవించి ఉండుట మంచిది కాదు.

మూ. అద్యైవ తం గమిష్యామి దేశం యత్రానుజో మమ,
న హి భ్రాతౄన్ సముత్సృజ్య క్షణం జీవితుముత్సహే. 19

ప్ర. అ. మమ=నాయొక్క, అనుజః=తమ్ముడు, యత్ర=ఎక్కడున్నాడో, తం దేశమ్=ఆ దేశమును గూర్చి, అద్యైవ=ఇప్పుడే, గమిష్యామి=వెళ్లెదను. భ్రాతౄన్= సోదరులను, సముత్సృజ్య=విడిచి, క్షణమ్=క్షణకాలమైనా, జీవితుమ్=జీవించుటకు, న ఉత్సహే=ఇచ్ఛయించను.

తా. నా తమ్ము డున్న ప్రదేశమునకు ఇప్పుడే వెళ్ళెదను. సోదరులను విడచి క్షణకాలమైనా జీవించుటకు కోరను. 19

మూ. దేవా హి మాం హసిష్యన్తి దృష్ట్వా పూర్వాపకారిణమ్,
కథమిన్ద్రం జయిష్యామి కుమ్భకర్ణ హతే త్వయి. 20

ప్ర. అ. పూర్వాపకారిణమ్=పూర్వము అపకారము చేసిన, మామ్=నన్ను, దృష్ట్వా=చూచి, దేవాః=దేవతలు, హసిష్యన్తి హి=నవ్వగలరు కదా! కుమ్భకర్ణ=కుంభకర్ణా ! త్వయి=నీవు, హతే=చంపబడినవాడ వగుచుండగా, ఇన్ద్రమ్=ఇంద్రుణ్ణి, కథమ్=ఎట్లు, జయిష్యామి=జయించగలను ?

తా. పూర్వము అపకారము చేసి ఉన్న నన్ను చూచి దేవత లందరూ నవ్వగలరు. కుంభకర్ణుడా ! నీవు మరణించిన తరవాత నేను ఇంద్రుణ్ణి ఎట్లు జయించగలను ? 20

మూ. తదిదం మామనుప్రాప్తం విభీషణవచః శుభమ్,
యదజ్ఞానాన్మయా తస్య న గృహీతం మహాత్మనః. 21

ప్ర. అ. అజ్ఞానాత్=అజ్ఞానమువలన, మహాత్మనః=మహాత్ముడైన, తస్య=ఆ విభీషణునియొక్క, యత్=ఏ వచనము, మయా=నాచేత, న గృహీతమ్=గ్రహింపబడలేదో, తత్=అట్టి, ఇదమ్=ఈ, శుభమ్=శుభమైన, విభీషణవచః=విభీషణుని వాక్యము, మామ్=నన్ను, అనుప్రాప్తమ్=చేరినది.

తా. మహాత్ముడైన విభీషణుడు చెప్పిన ఏ మాటలు నేను అజ్ఞానమువలన ఆనాడు వినలేదో అట్టి శుభమైన విభీషణుని మాటలే ఇపుడు నాకు సంప్రాప్తించినవి. 21

మూ. విభీషణవచో యావత్కుమ్భకర్ణప్రహస్తయోః,

ప్ర. అ. కుమ్భకర్ణప్రహస్తయోః=కుంభకర్ణప్రహస్తులయొక్క, దారుణః=దారుణమైన, అయమ్=ఈ, వినాశః=వినాశము, యావత్=ఎప్పటినుండి (ఎప్పుడు), సముత్పన్నః=కలిగినదో, అప్పటినుండి, విభీషణవచః=విభీషణుని వచనము, మామ్=నన్ను, వ్రీడయతి=సిగ్గుకలవానినిగా చేయుచున్నది.

తా. కుంభకర్ణప్రహస్తులు దారుణముగా నశించినప్పటినుండీ, విభీషణుడు పలికిన మాటలు నాకు సిగ్గు కలిగించుచున్నవి. 22

మూ. తస్యాయం కర్మణః ప్రాప్తో విపాకో మమ శోకదః,
యన్మయా ధార్మికః శ్రీమాన్ స నిరస్తో విభీషణః. 23

ప్ర. అ. ధార్మికః=ధార్మికుడు, శ్రీమాన్=శోభాయుక్తుడు అయిన, సః=ఆ, విభీషణః=విభీషణుడు, యత్=ఏ కారణమువలన, మయా=నాచేత, నిరస్తః=అవమానించబడినాడో, తస్య కర్మణః=ఆ కర్మయొక్క, శోకదః=దుఃఖమును కలిగించు, అయమ్=ఈ, విపాకః=విపాకము, మమ=నాకు, ప్రాప్తః=వచ్చినది.

తా. ధార్మికుడు శ్రీమంతుడు అయిన విభీషణుణ్ణి నేను అవమానించుటచే ఆ కర్మకు ఫలముగా నాకు ఈ శోకము సంప్రాప్తించినది. 23

మూ. ఇతి బహువిధమాకులాన్తరాత్మా
కృపణమతీవ విలప్య కుమ్భకర్ణమ్,
న్యపతదపి దశాననో భృశార్త
స్తమనుజమిన్ద్రరిపుం హతం విదిత్వా. 24

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే యుద్ధకాణ్డే అష్టషష్టితమః సర్గః.

ప్ర. అ. దశాననః=రావణుడు, ఇన్ద్రరిపుమ్=ఇంద్రుని శత్రువైన, తమ్=ఆ, అనుజమ్=తమ్ముడైన, కుమ్భకర్ణమ్=కుంభకర్ణుణ్ణి, హతమ్=చంపబడినవానినిగా, విదిత్వా=తెలిసికొని, ఆకులాన్తరాత్మా=వ్యాకులమైన మనస్సు కలవాడై, ఇతి=ఈ విధముగా, అతీవ=మిక్కిలి, కృపణమ్=దీనముగా, బహువిధమ్=అనేకవిధములుగా, విలప్య=విలపించి, భృశార్తః=చాల పీడితుడై, న్యపతత్ అపి=పడిపోయెను కూడ.

తా. ఇంద్రుని శత్రువైన తన తమ్ముడు కుంభకర్ణుడు చంపబడి నట్లు వినిన రావణుడు వ్యాకులమైన చిత్తముతో అనేక విధములుగా చాల దీనముగా ఇట్లు విలపించి, చాల దుఃఖార్తుడై మూర్ఛిల్లి నేలపై పడెను.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
యుద్ధకాండలో అరువదిఎనిమిదవ సర్గ సమాప్తము.

శ్రీః శ్రీః శ్రీః